శ్రీరస్తు

పాండురంగమాహాత్మ్యము

తెనాలి రామకృష్ణకవికృతము

శ్రీబులుసు వేంకటరమణయ్యగారిచేత గూర్చినది.



చిన్నపుస్తకాలు

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము

1952

All Rights Reserved

294.592
RAM

CZ

శ్రీరస్తు

పాండురంగ మాహాత్మ్యము

తెనాలి రామకృష్ణకవికృతము

శ్రీబులుసు వేంకటరమణయ్యగారిటీకతో గూడినది.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10110

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10110

చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే
ప్రకటితము
1952

All Rights Reserved]

[Rs. 6—8—0

2
592
RAM

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS
Madras.—1952

AOUA-102-B147

ప్రకాశకుల విజ్ఞప్తి

ప్రౌఢాంధ్ర ప్రబంధములలో తెనాలి రామకృష్ణకవి రచించిన పాండురంగ మాహాత్మ్యము ముఖ్యమైనది. ఇదివఱకును శ్రీ చిన్నయసూరిగారు తొలుత దీనిలోని మొదటిమూఁడాశ్వాసములను బ్రకటించిరి. మేము నొకసారి ఆమాత్రమే ప్రకటించితిమి. పిదప లఘుటీకతోఁగూడ నీ గ్రంథమును శ్రీతెన్నేటి శ్రీరంగాచార్యులుగారు ప్రకటించియున్నారు. కాని మూలగ్రంథమున అపపాఠములత్యధికమగ నుండుటవల్లను, లఘుటీక మూలార్థావగతి కనుకూలముగ లేనందునను, దీనిని పరిష్కరింపఁజేసి, వ్యాఖ్యతోఁగూడఁ బ్రకటింపవలెనను సంకల్పము మాకుఁ గలిగినది. సంస్కృతాంధ్రములందు పండితులగు శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు మిగుల పరిశ్రమించి దీని సంస్కరించి, టీకనుకూడ వ్రాసినసంగతి మాకుఁ దెలిసి, ప్రకటనార్థము పంపవలసినదని కోరితిమి. మేము కోరినవెంటనే, ఆయన దీనిని మా కొసఁగిరి.

శ్రీవేంకటరమణయ్యగారు పాండురంగమాహాత్మ్యమును సంస్కరించి టీకను వ్రాయుటయే కాక శ్రీరామకృష్ణకవి కవిత్వతత్త్వమును వెల్లడించుచు విపులమగు పీఠికను పద్యసూచికను గూడ వ్రాసి యిచ్చిరి. ఇట్లు మాసంకల్పమున కనుకూలముగ గ్రంథము తయారగుటచే వ్యయప్రయాసములకోర్చి మే మీ గ్రంథము నిపుడు ఆంధ్రలోకమున కర్పించుచున్నాము.

తండయార్‌పేట
చెన్నపట్టణము
30-4-1952

ఇట్లు,
వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్.

గ్రంథపరిచయము

గ్రంథము-కర్త.—

గ్రంథనామమునుబట్టి 'పాండురంగమాహాత్మ్యము' తక్కిన మాహాత్మ్యముల వంటి సామాన్యగ్రంథమని తలఁపరాదు; ఇది ప్రాచీనకాలపు ప్రౌఢప్రబంధములలో ఎన్నికకెక్కినది; ఆంధ్రపంచకావ్యముల పట్టికలో పద్దు వేయించుకొన్నది. ఈప్రబంధమును కృతిపొందిన విరూరి వేదాద్రిమంత్రి గ్రంథకర్తలో బల్లికినట్లుగా చెప్పఁబడిన—

సీ. తగ సంస్కృతము తెలుంగుగఁజేయఁ దెనుఁగు సంస్కృతముగఁజేయఁగ జతురమతివి;
నలుదెఱఁగుల నెన్నఁగల కావ్యధాటుల ఘనుఁడ వాశువునందుఁ గరముమేటి;
వఖిలభూమీపాలకాస్థానకమలాకరోదయతరుణ సూర్యోదయుఁడవు;
శైవవైష్ణవపురాణావళీ నానార్థములు నీకుఁ గరతలామలకనిభము;
గీ. లంద్రభూమీకుచాగ్రహారాభమైన, శ్రీలెనాల్యగ్రహార నిర్జేత; వగ్ర
శాఖికా కోకిలమవీవు; సరసకవివి, రమ్యగుణకృష్ణ! రామయరామకృష్ణ!
క. కౌండిన్య సగోత్రుఁడ వా, ఖండలగురునిభుఁడ వఖిలకావ్యరససుధా
మండన కుండలుఁడవు భూ, మండలవినుతుఁడవు లక్ష్మీవరతనుజా!
క. యశము గలిగించు నీ మృదు, విశదోక్తులఁ బౌండరీకవిభుచరితఁ జతు
ర్దశ భువనవిదితముగ శుభ,వశమతి నాపేర నుడువు వరతత్త్వనిధీ! [పాండు. ఆ. ౧. ప. ౨౩-౨౫]

అను పద్యములను బట్టియు,

"ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబయిన—"

అను నాశ్వాసాంతగద్యభాగములంబట్టియు ఈ ప్రబంధమును తెనాలిరామకృష్ణకవి రచియించెనని స్పష్టపడుచున్నది.

రామలింగఁడే రామకృష్ణుఁడు.—

ఉద్భటారాధ్యచరిత్రమును రచించిన తెనాలి రామలింగకవియు, ఈ రామకృష్ణకవియు నభిన్నులని కొందఱీమతము. భిన్నులనికొందఱితలంపు. ఈ కవినామము తొలుత రామలింగఁడనియు, అప్పుడీతఁడు శైవుఁడనియు, కొంతకాలమున కీతఁడు వైష్ణవము పుచ్చుకొని తనపేరు రామకృష్ణుఁడని మార్చుకొనెననియు ప్రతీతి కలదు. శ్రీవీరేశలింగముపంతులుగారు మున్నగు కొంద ఱీ యైతిహ్యమును నమ్మిరి.

కొందఱు భేదవాదులు తమవాదమునకు బలకరముగా క్రింది యంశములను చూపుదురు.

(i) పాండురంగమాహాత్మ్యపుగద్యమునకు విలక్షణముగ 'ఉద్భటారాధ్య చరిత్రమున గద్య' "ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్య చరణారవిందషట్చరణ సకలకళా భరణ రామనార్యసుపుత్ర సుకవిజనమిత్ర కుమారభారతిబిరుదాభిరామ రామలింగయ ప్రణీతంబైన" అనియున్నది.

(ii) రామలింగనికి గల 'కుమారభారతి' అను బిరుదము పాండురంగకృతికర్తకు లేదు. అందు కృతిపతి కవినిగూర్చి "శారద నీరూపము" అని సంబోధించినట్లున్నది.

(iii) రామలింగనిగురువు ఏలేశ్వరుఁడు; పాండురంగకృతికర్తగురువు భట్టరు చిక్కాచార్యులు.

కాని, కొంత విమర్శించి చూచినచో పయి కారణములు భేదవాదమునకు సమర్థకములు కాఁజాలవని తోఁచుచున్నది. తొలుతఁజెప్పఁబడిన ఐతిహ్యమునుబట్టి యీ కవి శైవుఁడుగా నున్నపుడు రామలింగఁడైయుండెననియు, నప్పుడితని గురువు ఏలేశ్వరుఁడైయుండెననియు, నీకవి వైష్ణవుఁడైనపిదప రామకృష్ణుఁడని తనపేరు మార్చుకొనెననియు, చిక్కాచార్యులను గురువుగా గ్రహించెననియు చెప్పికొనవచ్చును. ఉద్భటారాధ్యచరిత్ర మీతని పిన్నవయసున రచింపఁబడినదగుటచే నప్పుడితనికి 'కుమారభారతి' అను బిరుద ముండెననియు, పాండురంగకృతి రచనాకాలమునాఁటికి కవి వయసుమీఱినవాఁడగుటచే దానికి బదులు కవి శారదాస్వరూపుఁడే యగుట 'శారద, నీరూపము' అని కృతిభర్తచెప్ప వలనుపడెననియు గ్రహింపనగును.

కవికులగోత్రాదులఁబట్టి చూచినయెడల వీరిరువురును అభిన్నులనియే చెప్ప వలసి వచ్చుచున్నది.

ఉద్భటకృతికర్త	పాండురంగకృతికర్త
కౌండిన్యగోత్రుఁడు	కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది	శుక్లయజుర్వేది
తండ్రి రామయ	తండ్రి రామయ
తల్లి లక్ష్మమ	తల్లి లక్ష్మమ

తెనాలి రామభద్రకవికృతమగు 'ఇందుమతీపరిణయము'న

ఉ. "……కవితా ఘనతామహు మత్పితామహుల్
రామయ రామకృష్ణకవిరాజుఁ దలంచి, నుతించి మ్రొక్కెదన్.

గీ. తదనుసంభవమణిని సుదక్షిణా పరిణయ ముఖకావ్యరచనాధురీణు నాంధ్ర
కవికదంబములోనఁ బ్రఖ్యాతిఁగన్న, యన్నయకవీంద్ర ధీసాంద్ర నభినుతింతు.

… … … …

సీ. ప్రౌఢి మీ పెదతాత పాండురంగాదిసత్కృతులు చేసెను రామకృష్ణ సుకవి
అనుజుఁ డన్నప్ప మీ పినతాత రచియించెఁ బరఁగ సుదక్షిణాపరిణయంబు

మా తాత శ్రీగిరి చాతురీవిఖ్యాతి శ్రీశైల మాహాత్మ్యకృతి యొనర్చె
కడిమి మాతండ్రి యిమ్మడి రామకృష్ణాఖ్యు,డనఁ గీర్తిఁగనె సంస్కృతాంధ్రములను
గీ. జోర యనిపించె మాయన్న వీరరాఘు, వాఖ్యకవి సర్వకవితామహత్త్వమునను
ని న్ననూచాన సంతాను నెన్నఁదరమె?, ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి."

అని యున్నది. దీనినిబట్టి చూడఁగా పాండురంగ మాహాత్మ్యాదులను రచించిన తెనాలి రామకృష్ణకవియును, సుదతీపరిణయమును రచించిన తెనాలి అన్నయకవియును అన్నదమ్ములని యేర్పడుచున్నది. ఏతదనుకూలముగనే సుదతీపరిణయమున-

గీ. "నవ్యసుగుణాభిరామ తెనాలిరామ, పండితాగ్రణి సత్పుత్ర భవ్యమిత్ర
హరపదాంభోజ సౌముఖ్య, నన్న పాఖ్యు,నన్న బిలిపించి యాదరోన్నతి వహించి.
... ...
గద్యము. ఇది శ్రీమత్తెనాలి రామేశ్వర శాశ్వత కృపాకటాక్షలక్షితకవితాభిరామ రామయపండిత కుమార సహజశైవాచారసంపన్న ధీమదన్నయనామధేయ ప్రణీతంబైన సుదతీపరిణయము నందు—"

అని యున్నది. ఈ పయిభాగమువలనఁగూడ రామకృష్ణుఁడును, అన్నయయును అన్నదమ్ములగుట సుస్పష్టము. ఇరువురును రామయపండితుని కుమారులే! తెనాలి వారే!!

మఱియు అన్నయ 'పాలగుమి భీమగురుని సద్భక్తిఁగొలుతు' అని చెప్పుటచే తెనాలివారు సహజముగా శైవులనియు, పాలగుమివారి శిష్యులనియుఁ దెలియుచున్నది. ఉద్భటారాధ్యచరిత్రరచనాకాలమునాఁటికి రామలింగకవి పాలగుమివారి (పాలగుమి లేశ్వరుని) శిష్యుఁడగుట ప్రసిద్ధముకదా!

తెనాలి యన్నయ తనగ్రంథమున తనయన్నయగు రామకృష్ణుని స్తుతింపలేదు. అంతమాత్రమున వీరిరువురి సోదర్యవిషయమున సందేహింపఁబనిలేదు. అన్న మతాంతరస్వీకరణ మొనరించెనన్న అనాదరమున సుదతీపరిణయకర్త రామకృష్ణునిఁ బేర్కొనక యుండవచ్చును. రామభద్రకవి స్పష్టముగ వీరిరువురును సోదరులే యని వివరించియే యున్నాఁడు. రామకృష్ణకవి తన మతమును మార్చును తెలుపుకొనకున్నను, పాండురంగమాహాత్మ్యమునఁ జెప్పఁబడిన. 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనాపటిష్ఠైకరమ్యమతివి' అను భాగమునుబట్టి యాతనిశైవప్రబంధరచనా పాటవమునుకూడ వ్యక్తమగుటయు, సతని మతాంతరస్వీకృతి విశదమగుటయు సహృదయవేద్యములు.

ఉద్భటారాధ్యచరిత్రమును, పాండురంగమాహాత్మ్యమును ఏకకర్తృకములని చెప్పుట కీ రెండుగ్రంథములకును గల పోలికలు ప్రమాణము కాఁదగును. అందుఁ గొన్నిమాత మిచట చూపఁబడును—

మ. కవులుఁ బాఠకులుఁ బ్రధానులు సుధీగణ్యుల్ పురాణజ్ఞులుఁ
వివిధార్థుల్ సఖులుఁ బురోహితులు సర్వేనాథులుఁ జోస్యులుఁ
ధవళాక్షుల్ గొలువంగ నిండుకొలువై డై వారు హర్షంబుతో
నవధానంబుననుండి శంకరకథా వ్యాసక్తి భాసిల్లుచున్. [ఉద్భటా. ౧-౨౩.]

మ. కవులుఁ బాఠకులుఁ బ్రధానులు నలంకారజ్ఞులుఁ బ్రాజ్ఞులుఁ
ధవళాక్షుల్ భజియింప నిండుకొలువై తారేందు తారావళీ
ధవళంబైన సువర్ణకుంభయుత సౌధంబందు నాస్థానమై
వివిధామ్నాయ పురాణ గుంభనకథల్ వించున్ బ్రమోదంబునన్. [పాండు. ౧-౭౧]

గీ. ....., ...
లబ్జముఖి.....ందఁజేయు, బ్రహ్మవిద్యా విదూరుఁడై బ్రాహ్మణుండు. [ఉద్భటా. ౨-౧౭౪.]

గీ. ....., ...
నిగమ ఘంటాపథైకాధ్వనీనబుద్ధి, బ్రహ్మవిద్యానవద్యుండు బ్రాహ్మణుండు. [పాండు. ౨-౬.]

చ. వ్రతములుచేసి పెక్కు లుపవాసములుక్ మఱి పెక్కు లుప్పిఁడుల్
ధృతి నొనరించి కూర్మిఁ బరదేసులఁ దల్లియపోలెఁ బ్రోచి మా
నితగతి మింటిదయ్యముల నేలకుఁ దెచ్చి కుమారుఁగాంచెఁ ద
త్పతి.....రగుఁ జామపత్నివ్రత సంతసంబునన్. [ఉద్భటా. ౫-౭౧.]

తే. ఆమహీసురులేమకు నతులనిష్ఠ నింగివేల్పుల నేలకు నేలవేల్పు
కొలము నింగికిఁదెచ్చుచుఁ గొలువఁ బుత్త్రు, డొక్కఁడుదయించెఁ దత్కృపాభ్యుదయమహిమ.
[పాండు. 3-౫.]

సీ. నెరవెండ్రుకలు దువ్వి నిలుకొప్పు ఘటించి కుసుమదామము మీఁద గుస్తరించి
నుదుట గందపుఁజుక్క నూల్కొల్పి నీలాల పోగంట్లు చెలిదోయిఁ బొందుపఱిచి,
తరళమై బంగారుతాయెత్తు గల ముత్తెముల పేరు పేరురంబున ధరించి,
కటిఁ దాళిగోణాముకడచుంగు ధరఁ జీర పట్టుదట్టీ ద్రిండుగట్టి నడుమ
గీ. కేల డాఁపలిచిటికెన వ్రేలియందు, నలఁతిపగడాలయుంగర మనువుకొలిపి
గౌరవంబీని కలికిసింగార మొదవ, నారజంబుగఁ జరియించు నతఁడు మఱియు
ఉ. బోఁడికెమూఁపుపైఁ గరము పొందగఁజేసి కరంబు మ్రోయు నం
బాడిగ లోలి మెట్టి కరపద్మము గ్రొవ్వి రిచెండు మాటికిఁ
వేడుకఁ బారమీటుచు నవీననఖాంకవిలాసలక్ష్మితోఁ
గూడినమేను పమ్ముకొనఁ గ్రమ్మరుచుండు నతండు వీథులన్. [ఉద్భటా. ౩-౧౩౧. ౧౩౬.]

చ. తలగడు గంగమర్దనము ధౌతపటావరణంబు సంస్కృతో
జ్జ్వలకలమాన్నభోజనము చందనచర్చ ప్రసూనదామకం
బులు కపురంపుటీడ్యమును భూషణపంక్తులు గల్గి నిచ్చలుఁ
బులుకడుగంగఁబడ్డ నునుముత్యముఁబోలుచు వాలుచుం బురిన్.

సీ కలదు, లేదను వాదములకోర్చి మీనుమీసమువంటి యొంటిజంధెము మెఱవఁగ
బహుసంకుమదపంక పాణింధమంబైన తాళిగోణప్రఁజుంగు నేల జీరఁ
గడలేని వీడ్యంపుఁగప్పచుందురుకావి మోవి పల్లొత్తులముసుగుదన్న
సానతాఁకులు గల్గు సూనాస్త్రశంఖంబుగతి నఖరేఖాంకగళము దనర

తే. సఖులు పనివాసకులు వెంటఁ జనఁగ యువతి,భుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁ డగుచు
నగరఘంటాపథంబున నగుచు: దిరుగు,నొఱపుగల శీవి జాతిమాత్రోపజీవి. [పాండు. 3-ఉ. ౧౦.]

ఉ. "శోకకుఁ గూటికై యొకనిఁగొల్చి తదీరిత వాక్యపద్ధతిఁ
గైకొని.....
[ఉద్భటా. ఆ. 2-౯౧.]

క. పలువకుఁ గూటికిఁనై నీ,చులవేడం బోడచొరవఁజొచ్చు నతఁడు—"
..... [పాండు. 3. ౨౧.]

ఉ. మానితలీల సజ్జనునిమాడ్కి మహీసురుఁ డప్పురంబులో
మానవపంక్తిలోఁ గలసి మచ్చికయై తలలోని నాల్కయై
ధీనిధి యాతఁడే యనఁగఁ దేకువఁ దేజముగాంచి యుండెఁ బెం
పూనఁగఁ గొన్ని వాసరము.....తటన్. [ఉద్భటా. ఆ-౧౪౧.]

క. తలలోపల నాలుక పూ,సలలో దారంబు, పాలఁ జల్లిన నీరుం
బలె వెలియెఱుఁగక మనసులు,గలసి, యభేదముగఁ గాఁపురుకడ నతఁడుండెన్. [పాండు. 3-౫౯.]

ఉ. ఆరయఁ బాలవంటి కుల మాఱడిఁబోవఁగనిచ్చి వీటిలో
నారజమై చరించు వసుధామరనందనుఁ డిట్టివారు నె
వ్వారును జీరికిం గొనక,.....జుల్కఁగా
నీరసవృత్తిఁ జూచి; రతినింద్యుఁడు వీఁడని యేవగింపుచున్. [ఉద్భటా. ఆ-౧౩౪.]

గీ. కాఁపురము నాకుఁ గడుఁబెద్ద కంచియంత,యిల్లు శ్రీధాన్యకటకమై హెచ్చు....."
[ఉద్భటా. ఆ-ఆ౫౩.]

తే. కాఁపుఁగోడలు కంచంత కాఁపురంబు,పాలవంటికులంబు గాడ్పఱిచి చనియె-
..... [పాండు. 3-౯౧.]

క. భజనచెడి దానిపాత్తున,భుజియించెను మధువ్రఁద్రావఁ బోల యంటె, వెసన్
ద్యజియించెఁ దగిననడవడి,కుజనుండై ధరణిసురుఁడు కుత్సితబుద్ధిన్. [ఉద్భటా. ఆ-౩౧౧.]

తే. ఎన్నిజన్మంబులేనియుఁ జన్నపిదపఁ,గాని ప్రాపింపరాని ధరానిలింప
జాతి గడెలోన నప్పాపజాతి తొఱఁగి,కల్లుపెల్లాను, వేఁటాడుఁ గఱచు నెఱచి.
[పాండు. 3-౯౪.]

ఉ. కేతువు నీటముంచి తమకించి ధనుర్లత మల్లఁబెట్టి వి
ఖ్యాతబలంబుఁ బెట్టులనుగట్టి గుణంబునఁగల్గు పఱుముల్
వే తరలించి యంపగమివేఁడక మూలకుఁద్రోచి, యమ్మనో
జాతుఁడు తత్పురిం గలుగు శైవులపైఁజన లోఁగునెంతయున్. [ఉద్భటా. ౧-౧౫౮.]

సీ. నిలువున నొలిపించె విలువంగడమునెల్ల శరములమాయంబుఁ బొరయు టుడిపెఁ
దగ శబ్దమాత్రపాత్రముఁజేసె గుణలత మ్రాఁకునఁగట్టించె మూలబలముఁ
గంచుకివశము గావించె సేనానాథుఁ గమరించె సహచరుఁ గటికియెండఁ
బ్రతిపక్షభావసంగతుఁడని హితుఁజూచె వరకేతనముకీర్తిభరము డులిపె
తే. ధర్మనిర్మలబుద్ధి సుశర్మగదిసి, గెలువఁగాలేక చని కోపగించి మదనుఁ
డుఱిక; తనవార లతనికి నోడునిరె? పతికిఁగీడాట బంట్లపాపంబుకాదె! [పాండు. ఆ. ౫-౯౮.]

ఇట్టి వింక నెన్నియేని కలవు. ఈ రీతినే రామకృష్ణకవికృతమగు ఘటికాచల మాహాత్మ్యమునకును, ఉద్భటారాధ్యచరిత్రమునకును చాల పోలికలు కలవు. మచ్చు నకు రెండు మాత్ర మిట నీయఁబడుచున్నవి.

సీ. మొకరితేఁటులు మూతి ముట్టవు లేనియల్ శ్రీమధుశాసి కర్పించికాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱుకవు శ్రీవనమాలి కర్పించికాని
లేఁబచ్చికల్ కబళింపవు హరిణముల్ శ్రీనీలమూర్తి కర్పించికాని
ఫలభుజిక్రియలకుఁ జిలుకలు దలఁపవు శ్రీమాధవునకు నర్పించికాని.
గీ. యితరజంతువులును హరిమతిఁ దలంచి, కాని యే వర్తనమునకుఁ బూన వనిన
నా తపోవనమాహాత్మ్య మభినుతింప, నలవియే వేమొగంబుల చిలువకైన. [ఘటికాచలమాహాత్మ్యము.]

సీ. అచలసుతాభర్త కర్పించిమఱి కాని మృగములు లేఁబూరి మేయ వచట
నసమలోచనునకు నర్పించిమఱి కాని యళులు క్రొవ్విరిలేనె లూన వచట
అంధకధ్వంసికి నర్పించిమఱికాని కోయిల లిగురాకు కొఱుక వచట
నంగజారాతికి నర్పించిమఱికాని చిలుకలు పండ్లు భుజింప వచట.
గీ. తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని, యుచితవర్తనములఁ గోరి యుండవచట
వదనములు వేయుఁగలయంతవానికైన, నా యరణ్యంబుఁ గొనియాడ నలవియగునె?
[ఉద్భటారాధ్యచరిత్ర]

మ. శుకముల్ ప్రామినుకుల్ గుణించు; గణియించుం ధర్మమర్మేతిహా
సకథల్ శారిక; లీరికల్ గొనుమనీషా శేషభాషావిశే
షకళాశాస్త్ర ముపన్యసించు; బకముల్ సాత్రాజితీప్రాణనా
యకనామాళి; నళుల్ పఠించు సకలోద్యద్దీతికాచాతురిన్. [ఘటికాచలమహాత్మ్యము.]

ఉ. సామగుణంబుఁ గోల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్;
ప్రేమ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్;
కోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్;
గామవిరోధిఁ బాడు నధికంబుగ నచ్చట భృంగపోతముల్. [ఉద్భటారాధ్యచరిత్రము.]

ఇంటిపేరు.—

రామకృష్ణకవియింటిపేరు 'తెనాలివా' రని పాండురంగమాహాత్మ్యమునందలి 'శ్రీతెనాల్యగ్రహారనిర్ణేతవు' అనుదానినిబట్టి తెలియుచున్నది. అంతకుఁ బూర్వమున ఆ వంశమువారియింటిపేరు 'గార్లపాటివా'రని ప్రసిద్ధము. శ్రీగురుజాడ శ్రీరామ

మూర్తిగారును, శ్రీవీరేశలింగముగారును అట్లే చెప్పియున్నారు. తెనాలిలో శ్రీ రామలింగేశ్వరస్వామివారి యాలయమున నొక యుత్సవవిగ్రహము పీఠము మీఁదఁ గల

శ్లో. "శ్రీ తెనాలినగరే వ్యరాజయ,ద్గార్లపాటిపుర రామపండితః.
శుక్లమాఘసితపంచమీగురౌ రామలింగ ముమయోత్సవాకృతిమ్."

అను శ్లోక మీ యంశమును బలపఱచుచున్నది. గార్లపాటి రామయపండితుఁడు తెనాలినగరమున శ్రీరామలింగేశ్వరస్వామియొక్కయు, శ్రీపార్వతీదేవియొక్కయు ఉత్సవవిగ్రహములను ప్రతిష్ఠించె నని మీఁది శ్లోకమున కర్థము. ఈ రామయపండితుఁడే రామకృష్ణుని తండ్రి. ఈ రామయ గొప్ప శివభక్తుఁడని యీ శ్లోకమే విశదపఱచుచున్నది.

కవికాలము - గ్రంథరచనాకాలము.—

ఉద్భటారాధ్యచరిత్రపు కృత్యవతరణికనుబట్టి యీ గ్రంథము కొండవీడు దుర్గాధ్యక్షుఁడుగా నుండిన నాదెండ్ల గోపమంత్రికడ ముఖ్యోద్యోగిగా నున్న యీ రె దేచమంత్రికి కృతిగా నీయఁబడినట్లు తెలియుచున్నది. గోపమంత్రి శ్రీకృష్ణదేవరాయలమంత్రి యగు సాళువ తిమ్మరుసుమంత్రికి మేనల్లుఁడు. శ్రీ కృష్ణదేవరాయలు క్రీ. శ. 1515-వ సం॥ న కొండవీటిదుర్గమును జయించినపిదప, దానిని పాలించుటకు తిమ్మరుసు తన మేనల్లుఁడగు నీ గోపమంత్రిని నియమించెను. ఈ గోపమంత్రి సుప్రసిద్ధుఁడు. ఇతఁడు దేచమంత్రికి క్రీ. శ. 1517-వ సం. న ఒక యగ్రహారమును దానమొర్చెను.

దేచమంత్రి శైవాచారపరాయణుఁడు. ప్రోలనారాధ్యుని వంశస్థుఁడగు చంద్రశేఖరవాచంయమునియొక్కయు, మహావిద్వాంసుఁడగు *లొల్ల లక్ష్మీధర పండితునియొక్కయు శిష్యుఁడు. లక్ష్మీధరపండితుని యనుగ్రహమున పాండిత్యమును సంపాదించి ఈ దేచమంత్రి 'శివపంచస్తని'కి వ్యాఖ్య రచించెను. ఈ యంశమును

శ్లో. "స చాయం దేచయామాత్యో మహిమస్తవపంచికాం,
లక్ష్మీధరకటాక్షేణ కురుతే గురుతేజసా."

అను శ్లోకము చాటుచున్నది. దేచమంత్రి గోపమంత్రివలన అగ్రహారాదిసమ్మానములను పొంది, ప్రసిద్ధుఁడైన పిదపనే ఉద్భటారాధ్యచరిత్రమును కృతినంది యుండును. ఆ కాల మించుమించుగా క్రీ. శ. 1535 అని తలఁచవచ్చును. ఉద్భటారాధ్యరచనాకాల మిదియే యై యుండవచ్చును. ఈ మీఁది విషయమునుబట్టి రామకృష్ణకవి శ్రీకృష్ణదేవరాయలకాలమున - ఆతనిసభలో నుండె నన్న లోకప్రతీతి యథార్థమే గాని, కల్పితము కాదని స్పష్టమగుచున్నది.

---

* శ్రీశంకరాచార్యకృత సౌందర్యలహరికి వ్యాఖ్య వ్రాసిన విద్వాంసుఁడు.

పాండురంగమాహాత్మ్యమును కృతిపొందిన విరూరివేదాద్రిమంత్రి కందాళ అప్పలాచార్యుల శిష్యుఁడు; మంగయగురువరాజు కుమారుఁడగు పెదసంగభూపాలు నొద్ద ప్రాయసకాఁడు. చిత్రభారతకృతిపతి తండ్రి పెదతండ్రులును, వైజయంతీ విలాసకర్తయగు సారంగు తమ్మకవియు ఈ కందాళ అప్పలాచార్యులకు శిష్యులు. క్రీ. శ. 1542-పరాభవసంవత్సరమున గండికోటప్రభువు కందాళ అప్పలాచార్యులకు భూదానమొసఁగిన శాసనమొకటి కలదఁట!

రామకృష్ణకవి తనగ్రంథమున 'భట్టరు చిక్కాచార్యులు' తనగురువని చెప్పి యున్నాఁడు. ఈ చిక్కాచార్యులకుఁ బెక్కురు శిష్యులుండిరి. చాతుర్వాటికా మాహాత్మ్యము, ఆనందకానన మాహాత్మ్యము మున్నగు గ్రంథములను రచించిన లింగమగుంట రామకవియును [తెనాలి రామకృష్ణుని అల్లుఁడు], అతని తమ్ముఁడగు లింగమగుంట తిమ్మకవియును ఈ చిక్కాచార్యులకు శిష్యులు. రామకృష్ణకవు లచే 'కామందకము'ను కృతిగొన్నవాఁడును, కొండ్రాజు తిమ్మరాజుకుమారుఁడును, పెదసంగభూపాలుని మేనల్లుఁడును అగు వేంకటాద్రియును చిక్కాచార్యుని శిష్యుఁడే. ఈ వేంకటాద్రి క్రీ. శ. 1584 వ సం. న కామందకమును కృతిఁబొందెను. కాన పాండురంగమాహాత్మ్యరచనము అంతకంటె కొన్నియేండ్లు ముందుగా జరిగియుండ వచ్చును.

పైయంశములనుబట్టి రామకృష్ణుఁడు శైవుఁడుగా నున్నప్పుడు క్రీ. శ. 1535 ప్రాంతమున ఉద్భటారాధ్యచరిత్రమును రచించి దేచమంత్రికి కృతియొసఁగెననియు, తర్వాత వైష్ణవుఁడుగా మాఱినపిదప 'ఘటికాచలమాహాత్మ్యము'ను రచించెననియు, ఉద్భటచరిత్రరచనయైనపిదప రమారమి ముప్పదియేండ్లకు - అనఁగా (క్రీ. శ. 1565 ప్రాంతమున) పాండురంగమాహాత్మ్యమును రచించెననియు చెప్పవీలగుచున్నది. పాండురంగమాహాత్మ్యమున (పుట 268) 'గిరికానుష్ణబుద్ధి నుషరిచరునింబోలు' (ఆ. 4. ప. 242) అని వసుచరిత్రవిషయమును, 'గురుభీతమతికి నాముక్తమాల్యదకు నెన యగుచున్' (ఆ. 4. ప. 244) అని యాముక్తమాల్యదయును సూచింపఁబడినందున, పయిగ్రంథద్వయము రచింపఁబడిన పిదపనే యియ్యది ప్రాయఁబడినట్లు వ్యక్తమగుచున్నది. ఆముక్తమాల్యద శ్రీకృష్ణదేవరాయలరచన యగుటచే ప్రాచీనమగుట యుక్తమే. కాని వసుచరిత్రవిషయమునఁ గొంత సందేహము కలుగవచ్చును. కాని అది 1560-70 ప్రాంతమున పెనుగొండను పాలించిన తిరుమలదేవరాయల కంకితమగుటచేత దానిరచన యంతకుఁ బూర్వమే జరిగియుండ వలెను. పాండురంగమాహాత్మ్యమును ఇంచుమించుగ నాకాలపుదే యగుట నివి రెండును సమకాలీనములనియు, అట్టియెడ నొకదానిలో నింకొకటి సూచింపఁబడుట దోషముకాదనియు గ్రహింపనగును. ఇంతకును - ఉపరిచరవసువు వృత్తాంతము మహాభారతమున నున్నదే కాని క్రొత్తది కాదు. కావున దానినే రామకృష్ణకవి సూచించెననియుఁ జెప్పవచ్చును.

కాఁగా రామకృష్ణకవి శ్రీకృష్ణదేవరాయల యాస్థానమున నుండుట యసం భావ్యము కానందుననను, వసుచరిత్రవృత్తాంతప్రశంస యసంగతముకానందుననను, ఇతఁడు క్రీ. శ. 16-వ శతాబ్దిప్రారంభమున (1505 ప్రాంతమున) జన్మించి, 1575--80 ప్రాంతమువఱకును జీవించియుండెనని నిశ్చయముగాఁ జెప్పవచ్చును.

కృతులు - ముద్రితములు, అలబ్ధములు.—

రామకృష్ణుఁడు రచించిన గ్రంథములు మూఁడుమాత్ర మింతవఱకు లభించి నవి. ఆ మూఁడును ముద్రితములు. ఉద్భటారాధ్య చరిత్రము ముక్త్యాలలోని సరస్వతీపత్రికలో ప్రకటింపఁబడి, పిదప ప్రత్యేకగ్రంథరూపమును దాల్చినది. ఘటికా చలమాహాత్మ్యము ౧౮౯౭-వ సం. న కళావతీముద్రాక్షరశాలలో ముద్రింపఁబడి నది. పాండురంగమాహాత్మ్యము తొలుత శ్రీనివర్తివారిచేతను, శ్రీవావిళ్లవారి చేతను కొంతభాగము ముద్రింపఁబడి, పిదప శ్రీమాన్ శ్రీతెన్నేటి శ్రీరంగాచార్యులు గారి లఘుటీకతోఁగూడ పూర్తిగముద్రింపఁబడి, ఇందనుక ఐదుకూర్పులను పొందినది.

తెనాలి రామలింగకవికృతులగు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము అను ప్రబంధములనుండి కొన్ని పద్యములు ప్రబంధరత్నావళియందు ఉద్ధరింపఁబడి నవి. ఆగ్రంథములుమాత్ర మింతవఱకును దొఱకలేదు. "పాండురంగవిజయము" అను వేఱొకగ్రంథము నీ కవి రచించినట్లు ప్రతీతి. అది పాండురంగమాహాత్మ్యమే యై యుండునేమో! 'పాండురంగవిజయము'లోనివని ఉదహరింపఁబడిన పద్య ములు మాత్రము పాండురంగమాహాత్మ్యమునఁ గానరాకున్నవి.

రామకృష్ణునిఁగూర్చిన కథలు.—

తెనాలి రామలింగని కథలని దక్షిణదేశమునందంతటను ప్రసిద్ధములయి కొన్ని కథలు ప్రచారమున నున్నవి. అందుఁ జాలవఱకును శ్రీకృష్ణదేవరాయల కును, అతని యాస్థాన విద్వత్కవులకును సంబంధించి యున్నవి. వీనిని శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారు తమ 'కవిజీవితముల'లో ఇచ్చియున్నారు. రామకృష్ణకవి రాయలకాలమున లేఁడని తలఁచిన విమర్శకులు కొంద ఱీ కథలన్నియుఁ బుక్కిటి పురాణములని తలంచిరి. కాని యీవఱకు నిర్ణయింపఁబడిన కవికాలమునుబట్టి యీ కవి రాయలసభలో ఉండుటకు ఆక్షేపణ లేదు. కొందఱు పరిశోధకులు, విమర్శ కులును ఈ యంశమును గ్రహించి శ్రీశ్రీరామమూర్తిగారు వ్రాసిన కథలు కొన్ని యథార్థములే యని నమ్ముచున్నారు. అన్నియుఁగాకున్నను, కొన్నియైనను నమ్మఁ దగియే యున్నవని చెప్పక తప్పదు. ఆ కథలు సాధారణముగా భట్టుమూర్తి, అల్ల సాని పెద్దన, ముక్కు తిమ్మన, ధూర్జటి మున్నగు కవులను వెక్కిరించు గాథలతో నిండియున్నవి. వానికిఁదగిన చాటువులును కలవు. శ్రీకృష్ణదేవరాయలకాలమునాఁటికి రామకృష్ణకవి యువకుఁడు; స్వభావముచేతనే స్వతంత్రుఁడును, వికటస్వభావము కలవాఁడును అగుటచే ఈతఁడు ఇతరకవులను—సమయానుసారముగ అధిక్షేపిం చుట అసంభవ మెంతమాత్రమును కాదు.

రామకృష్ణుఁడు తన చరమదశలో తరణోపాయముగను, తనకవిత్వపరీక్షకు నికషోపలగను ప్రౌఢప్రబంధమగు పాండురంగమాహాత్మ్యమును రచించెను. అందు హాస్యమున కెట్టి యవకాశమును - అందును అట్టి వయసున - లేదు. అట్లయ్యును ఈతఁడు, తన స్వభావమును పూర్తిగ విడువలేక అందందు తన కొంచెతనమును వ్యక్తముచేయుచునే యున్నాఁడు. మచ్చునకు రెండు పద్యము లుదాహరింపఁబడు చున్నవి.

అతులనిష్ఠతో తపస్సుచేసిన పుండరీకమహాముని కి భగవంతుఁడు ప్రత్యక్షముకాఁగా ముని ఆతనిని పెక్కువిధముల స్తుతించెను. అందు దశావతారస్తుతిలో బౌద్ధావతారవర్ణన మిట్లు క్రిందిరీతి నున్నది:—

చ. 'ప్రతిదిన కేశలుంచనపురాయిడి నెట్టన బట్టగట్టి పైఁ
ఋతపుతమంచునున్న కుఱుబోడతలఁ ధరియింప నోడియుఁ
సతమగు సొమ్ముగాన విడఁజాలవుగా శిఖిపించవల్లి, సౌ
గతమతధుర్య! దానిఁ గటిఁ గట్టుము; పుట్టము మిన్న కేటికిన్.' [పాండు. ద్వితీయా. ౬౮]

నెమిలిపించెము శ్రీకృష్ణునకు వీడరాని కేశాలంకారము. బౌద్ధావతారసమయమున బట్టకట్టి నున్ననైన తలపై దానిని ధరింప నెట్లును వీలులేదు. సతమగు నగను వీడుట కును వలను కాదు. కావున మొలకుఁ గట్టిన బట్టను విప్పివేసి, ఆ వస్త్రమునకు బదు లుగా శిఖిపించమును ధరించుట మేలు. అట్లు చేయుటవలన వస్త్రధారణఫలమును సిద్ధించును. మొల కట్టనలసిన బట్ట, తలయే కట్టుటచే - (బట్టతల యగుటచే) వేఱే వస్త్రధారణ మనావశ్యక మని భావము.

పయి వర్ణనమున రామకృష్ణుఁడు తన స్వభావసిద్ధమగు హాస్యమును వెల్లడించె ననుట స్పష్టము. ఈ వర్ణనము ప్రత్యక్షమైన భగవంతునిఁ గొనియాడుచు పుండరీ కునివంటి ముని చేయుట వికటమేకదా!

సహజదుర్బుద్ధియగు నిగమశర్మ తనయక్కచేసిన హితబోధకు లోఁబడి సాను కూలుఁడై మంచిదారిని పడినట్లు నటించియు నొకనాఁటిరాత్రి యందఱును నిద్రిం పఁగా వారి నగలను దొంగిలి పరారి యయ్యెను. మఱునాఁటివఱువాత అతనిబంధు వులు పోయిన తమ నగలఁగూర్చి విచారించు సందర్భమున నీ క్రిందిపద్య మున్నది.

సీ. 'శోకించు వృద్ధభూసురుఁ డాత్మపితృదత్త దర్భముద్రికకుఁ జిత్తంబు కలఁగ
నత్తగారిచ్చిన హరిసుదర్శనపుఁ బేరునకు ముత్తయిదువ వనటఁబొందుఁ
గ్రొత్తగాఁ జేయించుకొన్న ముక్కఱకునై యడలు దుర్వారయై యూఁడుబిడ్డ
జామాత వెతఁబొందు వ్యామోహియై నవగ్రహకర్ణవేష్టన భ్రంశమునకు
తే. నెంత దుర్బుద్ధి! యెంత దుర్భ్రాంతి! యహహా!, సర్వధనములు నద్దురాచారశీలుఁ
డూచుముట్టుగ నిలుదోఁచి యటికిచనుట, యెఱుఁగరోకాక, యవ్వేళయెఱుక గలదె!

[పాండు. తృతీయా. ౫౦]

చెడుతిరుగుడులు తిరుగుచు, సర్వనాశన మొనర్చుచున్న నిగమశర్మను దారికిఁదెచ్చు టకై ఆతనియక్క ఐదారు కోసుల దూరమున నున్న తమయూరినుండి కాఁపురమె త్తి పెట్టి పుట్టింటికి భర్తతోను, బిడ్డలతోను వచ్చినది; నిగమశర్మకు నయమునను, భయమునను హితబోధచేసి అతనిని మంచిదారికి త్రిప్పినది. అతఁడును వెనుకటిరీతి మర్యాదగా ప్రవర్తింపసాగెను. ఇట్టి మార్పునకుఁ గారణము ఆమెయే. తన బుద్ధి చాతుర్యమున కామె గర్వింపవలసినది; అందఱిచేతను పొగడికలను పొందవలసి నది. ఇట్టియెడ నిగమశర్మ యొక యర్ధమరేయి అందఱినగలను ఊచముట్టుగ దోఁచు కొనిపోయినపుడు బందుగు లందఱును తమతమ యాభరణములకై విలపించుచుం డఁగా ఈమెయు తన ప్రయత్నము వమ్ముగుటకుఁ గాక, నగకొఱకు విలపించుటయు, అందును అత్యల్పమూల్యమగు ముక్కఱకు వాపోవుటయు, అందఱును సామాన్య ముగ విలపించుచుండఁగా ఈమె దుర్వారయై యడలుటయు రామకృష్ణకవివికట తను విశదము చేయుచున్నవి.

గ్రంథనామము.—

పాండురఁగక్షేత్రమాహాత్మ్యమును ప్రతిపాదించు నీప్రబంధమునకు'పాండు రంగమాహాత్మ్యము'అను పేరున్నట్లు ఆశ్వాసాంతగద్యములనుబట్టి తెలియుచున్నది. దీనికి 'పాండరీకమాహాత్మ్యము' అను నామాంతరమున్నట్లు 'అభ్యుదయ పరంపరాభి వృద్ధిగా నాయొనర్పంబూనిన పాండరీకమాహాత్మ్యంబునకు—' అను గ్రంథారంభ గద్యావలన తెలియుచున్నది. ద్వైవమునుబట్టి పాండురంగమాహాత్మ్యమనియు, భక్తుఁ డగు పుండరీకుని కారణమున పాండరీకమాహాత్మ్యమనియు దీనికి పేళ్లు గలిగినవి. కాని పాండురంగమాహాత్మ్యమను పేరే ఆంధ్రలోకమున ప్రసిద్ధమై యున్నది.

మూలము.—

కృతిపతి యగు వేదాద్రిమంత్రి రామకృష్ణునితోఁ బల్కిన

ఉ. "స్కందపురాణసీరనిధి కౌస్తుభమై ప్రభవించు దేవకీ
నందను సత్కథోద్యమును నవ్యకవిత్వకళాకలాపమ
గ్గుందనమున్ ఘటించి కడుఁగొత్తగు సొమ్మొనరించి, విష్ణుసే
వం దులకించు నప్పరమ వైష్ణవకోటి నలంకరింపుమా!" [పాండు.ఁ-అఁ.-]

అను పద్యమునుబట్టి యీ ప్రబంధమునకు స్కందపురాణమునందలి కథ మూలమని తెలియుచున్నది.

'పాండురంగమాహాత్మ్య'మను నొక క్షేత్రమాహాత్మ్యము గీర్వాణభాషలోఁ గూర్పఁబడినది కలదు. అది తొమ్మిది యధ్యాయముల చిన్న గ్రంథము. స్కాందపురా ణాంతర్గతమఁట! దానిమాతృక పూనాలోని భండార్కర్ పరిశోధనాలయమునఁ గలదు. దాని ప్రతియొకటి కాకినాడలోని 'ఆంధ్రసాహిత్యపరిషత్తు'లోఁ గలదు. గ్రంథములోనివిషయమునుబట్టిచూడ, అయ్యది రామకృష్ణకవి యాంధ్రప్రబంధము

ననుసరించి వ్రాయఁబడినట్లు తోఁచుచున్నది. అయ్యదియే మూలమని ప్రచారము చేసి, తన్మూలమున రామకృష్ణునిప్రతిభను, శక్తిని కొంచెపఱచుట కెవ్వరో యిట్లు మూలమును కల్పించి, అయ్యది ప్రచారము పొందునట్లుచేసి యుండవలెను. తెలుఁగునకు సంస్కృతమూలము కల్పింపఁబడుట శ్రీకాళహస్తిమాహాత్మ్యము నెడను కాననగును.

ఆ మూలగ్రంథముయొక్క యాద్యంతభాగములివి—

ప్రారంభము— "పాండురంగమాహాత్మ్యమ్

స్కంద ఉవాచ.—

శ్లో. మాహాత్మ్యం కథితం సమ్యగ్దీనానా ముత్తమోత్తమం,
గంగాదీనాం మునిశ్రేష్ఠాः కిమన్యచ్ఛ్రోతు మిచ్ఛథ

మునయ ఊచుఃమ—

శ్లో. సరోత్తమం యది క్షేత్రం తీర్థం చైకత్ర విద్యతే,
ఉత్కృష్టం దైవతం చాపి తన్నో వద మహామునే!

సూత ఉవాచ:—

శ్లో. అగస్త్యాదిమహర్షీణాం వచఃశ్రుత్వాథ షణ్ముఖః,
ధ్యాత్వా తాదృగ్విధం క్షేత్రం తీర్థం దైవం న దృష్టవాన్.

స్కంద ఉవాచ:—

శ్లో. నాహం తథావిధం క్షేత్రం తీర్థం దైవత మేవ చ,
ధ్యాయన్నస్యామి మునయ స్సరోత్కృష్టం సుదుర్లభమ్.
తదాగచ్ఛత గచ్ఛామో గిరిజావల్లభం భవమ్,
ద్రష్టుమేతం మహాపద్మంకైలాసనిలయం పృథక్.
ఆశ్చర్యం ను మమాప్యత్ర ప్రశ్నార్థాధిగమే మహాన్,
జాయతే మునిశార్దూలాः స హి నో వక్ష్యతే శివః.

గ్రంథాంతము:—

నవమోఽధ్యాయः

ఈశ్వర ఉవాచ—

శ్లో. స చచార మహావిష్ణోర్మందిరోపరి గంధధీः, తం దృష్ట్వా క్షేత్రపాలోఽసౌచుకోప చ ననాద చ.
ఉత్థపాత మహావేగాత్ స్తేనవత్ ఖచరः స్వయమ్, ఆరురోహ్యా(?) విమానంతు బభం జ నిపపాత హ.
తం గృహీత్వా మహాసత్వో నిపాత్య ధరణీతలే, విచకర్ష మహాబాహుः సర్పరాజం యథా ఖగः.
మరణాభిముఖం దృష్ట్వా భైరవేణార్దితం ప్రభుः, విద్యాధరం దేవయోనిం మహావిష్ణుర్భవా.....

ఇతి శ్రీస్కందపురాణే ఉమామహేశ్వరసంవాదే ఉత్తరసంహితాయాం
పాండురంగమాహాత్మ్యే నవమోఽధ్యాయः.
పాండురంగమాహాత్మ్యం సంపూర్ణమ్.

ఆంధ్రపాండురంగమాహాత్మ్యమునఁ గల నిగమశర్మోపాఖ్యానము, రాధికా వృత్తాంతము, సుశీల మున్నగువారి కథలు, సుశర్మో పాఖ్యానము, అయుత నియుతుల వృత్తాంతములును సంస్కృతమున లేవు; మిగిలిన వృత్తాంతములు సంగ్రహముగఁ జూపఁబడినవి.

ఆంధ్రప్రబంధమునఁ గల పదములు సంస్కృత మూలమునఁ గానవచ్చుచున్నవి. కాని దానింబట్టి సంస్కృతమూలమున కిది యనువాదమనుట యుక్తి దూరము. ఆంధ్రమునందు 'తద్ఘోరతా, డనవేగంబున భగ్నమయ్యెఁ గటివేల్లత్తుల్లకా శిక్యమున్.' (పుట 331) అని యుండఁగా-దానిని సరిగా అర్థముచేసికొనక మూలమున 'తులుకానాం చ శిక్యం చ భగ్నమద్యాపిదృశ్యతే' అని కూర్పఁబడినది, ఇట్టివి చాల కలవు. విస్తరభీతి నవి విడువఁబడినవి.

క థా సా ర ము—

ప్ర థ మా శ్వా స ము

శౌనకాది మహాములులు సూతుంజూచి క్షేత్ర - దైవత - తీర్థములు మూఁడును సమప్రధానములైయుండు స్థలముఁగూర్చి తెల్పుమని కోరఁగా నతఁడిట్లు వచించెను.

'తొల్లి యగస్త్య మహాముని లోపాముద్రతోఁగూడ క్షేత్రరాజమగువారాణసియందు వసించుచుండ సూర్య చంద్రాదుల గమనమును నిరోధించుచుండు వింధ్య పర్వతము గర్వము నణంపవలెనని దేవత లా మహాముని ని ప్రార్థించిరి. అగస్త్యుఁడు వారి ప్రార్థనము నంగీకరించి శిష్యులు వెంట రా బయలుదేరి వెళ్లి వింధ్యపర్వతము గర్వము నణఁచి దక్షిణముగాఁ బోయి కొల్లాపురిలోని మహాలక్ష్మిని సేవించెను.పిదప నా దేవియానతి ననుసరించి తుంగభద్రను దాఁటి స్వామిమలకుఁ బోయి కుమారస్వామిని సేవించెను. అతనిం గొనియాడి, యా గుహానివలన సమస్తక్షేత్రమాహాత్మ్యములను దెలిసికొని యగస్త్యుఁ డిట్లనెను - 'స్వామీ! మీదయవలన పుణ్యస్థల మాహాత్మ్యముల నన్నింటిని దెలిసికొంటిని. తీర్థ - దైవత - క్షేత్రములు మూఁడును మేళవించి యున్నచోటేదైనఁ గలదా? దానిం గూర్చి తెల్పుఁడు.' అని యడుగఁగా కుమారస్వామి సుదీర్ఘముగ నాలోచించియు నట్టి స్థలమును కానలేక 'మహామునీ! నీ వడిగిన యర్థము నాకు గోచరము కాలేదు. మన యీ సందేహమును దీర్చ పరమేశ్వరుఁడే సమర్థుఁడు; మనము కైలాసమునకేఁగి యాతనిని దర్శించి మన సందియముఁ బాపికొంద'మని పల్కి మునిగణముతోను, పరివారముతోను బయలుదేరి కైలాసనగమున కరిగెను. అంతకు ముందుఁ బార్వతియు శివు నిదేప్రశ్న యడుగఁగా నతఁడట్టి స్థలముఁ గూర్చి తెలుప సిద్ధముగా నున్నందున మునులతోఁగూడ వచ్చిన కుమారునకును పార్వతితోపాటు క్షేత్ర - దైవత - తీర్థములు కలిసియుండు స్థలమును దెలుప నెంచి, తొట్టతొలుత వెన్నునిఁ దన మనస్సులో ధ్యానించి యిట్లు చెప్ప మొదలిడెను.

ద్వితీయాశ్వాసము

ఘర్మవీరానది భైమీనదిలోఁ గలిసినచోట దక్షిణతీరమునఁ గల తీర్థ, క్షేత్రములు పౌండరీకములని ప్రసిద్ధములు కలవు. అచట దేవదేవుఁడగు లక్ష్మీ వల్ల భుఁడు పాండురంగనామమునఁ బ్రసిద్ధుఁడై యుండును. అయ్యదియే భీమ రథిల షించిన యుత్తమ స్థలము.

ఆదికల్పమునందలి పదునెనిమిదవ ద్వాపరము కడపట పుండరీకుఁడను మునియచ్చోట ఘోరతపం బొనరింప శ్రీకృష్ణుఁడు ప్రత్యక్షమై కావలసిన వరమడుగఁగోరెను. పుండరీకుఁ డాదేవుని, ఆ లలితరూపముతోనచటనే యుండునట్లును, అచటి తీర్థక్షేత్రములు తనపేరిట పౌండరీకములయి యుండునట్లును వరము ప్రార్థించెను. శ్రీకృష్ణుఁ డట్లేయగుఁగాక యని వరమొసఁగెను.

ఆక్షేత్రమును గూర్చి మఱియు నిట్లు శివుఁడు వివరించి పలికెను:—

ఆక్షేత్రము లోకోత్తరమైనది. దానికి నాలుగు లోవాకిళ్లు గలవు. తూర్పు వాకిట సరస్వతియు, దక్షిణద్వారమున నారదుఁడును గలరు. దక్షిణదిశ నైదు కోట్లి నాగకన్యక లారతులిచ్చుచుందురు. పడమటి వాకిట భువనేశ్వరీదేవియు, నుత్తర ద్వారమున దుర్గాదేవియు నున్నారు.

ఇట్టి క్షేత్రము క్షేత్రాంతరములకంటె నుత్తమోత్తమము.

తొల్లి త్రిదంష్ట్రుఁడను రాక్షసుఁడు కోపముతో గదనెత్తి పాండురంగని యెడమ ప్రక్కపై ప్రేయఁగా ఆ దేవుఁడు దానిని తూలించి, యా రాక్షసునిఁ జంపెను. ఆ గదా వేగమునకు పాండురంగని మొలనున్న జాలెసంచి తెగిపోయి యిప్పటికి నచ్చటనే పడి యున్నది.

ఆక్షేత్రమునకుఁ బడమటి పద్మతీర్థమును, శంఖ - పద్మనిధులును గలవు. అచటనే పిప్పలాకారమున నరనారాయణు లున్నారు.

పాండురంగని కీశాన్యదిశను కుండలతీర్థము కలదు. అచట అశ్వత్థ రూపమున నరసింహుఁడున్నాఁడు. గోపిక యొకర్తె యచట శ్రీకృష్ణునిఁగూర్చి తపస్సు చేయఁగా నా దేవుఁడు ప్రత్యక్షమయ్యెను. అప్పటి తత్తరపాటులో నామె కేశ బంధము వీడెను; నీవి కొంత జాఱెను. ఆమె శ్రీకృష్ణునియడుగులను గట్టిగాఁ బట్టుకొని ఆనిధముగానే అచట నుండునట్లు వరమడుగఁగా అతఁడట్లే వర మొసఁగెను. ఆ స్థలమే ముక్తకేశినీక్షేత్రము.

ఆ దిక్కుననుండియే భైమీనది పొంగి పొరలుచు క్షేత్రముపైకి వచ్చుచుండఁగా, పాండురంగఁడు తన పాదములపైనుండి ప్రవహించునట్లాజ్ఞాపించెను. అదియే భైమీతీర్థమని ప్రసిద్ధమై యున్నది.

0

నరసింహుఁడచట ముప్పదిరెండు బాహువులతో నున్నాఁడు. అగస్త్య - గాణాపత్యము లను తీర్థములు నచటనే గలవు. గాణాపత్యతీర్థమునకుఁ దూర్పున సంకర్షణతీర్థమును, దానికిఁ దూర్పున జాబాలితీర్థమును, దానితరువాత బ్రహ్మతీర్థ మును గలవు. బ్రహ్మతీర్థముకడ బ్రహ్మయు, సరస్వతియు వసింతురు. వారికి దక్షిణ మున కలశతీర్థమును, దానికి దక్షిణమున పితృతీర్థమును, దానికి దక్షిణముగా చక్రతీర్థమును, దానికి దక్షిణమున లక్ష్మీతీర్థమును, దానికి దక్షిణమున కౌమోదకీ, పద్మ, శంఖ, చక్ర తీర్థములును గలవు. లక్ష్మీతీర్థాదు లయిదును శక్తిపంచక మనఁ బడుచున్నవి.

విష్ణువు సంగముఁడను రాక్షసుని చంపినచోట సంగతీర్థము కలదు. అచట పుష్పావతి యను నది సంగమించును. దానికిఁ బిదప రామ, దేవ-సూర్య - సరస్వతీ తీర్థములు కలవు.'

పరమశివుఁ డీ రీతిని మునులకును, కుమారునికి, నుమకును దెల్పెనని సూతుఁడు శౌనకాదుల కెఱిఁగించెను. వా రీ క్షేత్రతీర్థాది మాహాత్మ్యములను విని మిగుల సంతసించిరి. పిదప శౌనకుఁడు సూతుం జూచి 'మహాత్మా! విష్ణు వేల యదుకులమున నందునిపట్టియై పుట్టెను? అతని చరిత్ర మెట్టిది? రాధ యెవ్వతె? రాధాకృష్ణులసంబంధ మెట్టిది? శివునిదేహమునుండి భైమి యెట్లొదవెను? విష్ణుని మంత్రరహస్య మెయ్యది? ఈ యంశములన్నియు మాకు వినిపింపవలయు'నని ప్రార్థింపఁగా సూతుఁడిట్లనెను—

'తొల్లి శంకరుఁడు నారదునకు పుండరీకముని చరిత్రమును వివరముగాఁ దెల్పెను. దానిని మీకు వినిపింతును. అది వినిన మీ సందేహము లెల్లను తీరును.' సూతుఁడిట్లు పలుకుచు మున్ను తాను వేదవ్యాసునివలన వినినదాని నిట్లు చెప్ప సాగెను.

'ఇదివఱకుఁ జెప్పినట్లు కుమారుఁడు మునులతోఁగూడఁ దన సందేహములను తీర్చుకొని పోవుచుండఁగా-శివునిసన్నిధికు వచ్చుచున్న నారదుఁడు వారిని జూచి తనలో 'కుమారుఁడును, మునులును పరమశివునియొద్ద కిప్పు డేకారణమున వచ్చిరో? వీదే నొక గొప్ప సందియముఁ దీర్చుకొన వచ్చి, తమపని నెఱవేర్చుకొని మఱలుచుండ వచ్చును'అని యనుకొని వేవేగ శివుని దర్శించి, యతనిఁ బలుతెఱంగులఁ గొనియాడి యిట్లు ప్రార్థించెను—'దేవా! కుమారాదు లిటనుండి పోవుచుండుట చూచితిని. వారు మిమ్మేమి ప్రార్థించిరి? మీరేమి సమాధాన మిచ్చితిరి? ఆ యంశమును నాకు వివరముగాఁదెల్ప వేడుకొనుచున్నాను.' అప్పుడు శివుఁడు పార్వతియుఁ, కుమారుఁ డును, మునులును కోరిన యర్థమును దెల్పఁగా నారదుఁడు తనకు నట్టియుత్త మోత్తమస్థలమును దెలిసికొను కోరికకలదు; కాన వివరింపఁగోరఁగా శివుఁ డాతనికి పాండురంగక్షేత్ర వృత్తాంతమును దెల్ప మొదలిడి యచటి నరసింహక్షేత్రము గొప్పతనముం దెల్పుచు తదనుబంధముగ నొకయితిహాసము నిట్లని చెప్పఁదొడఁగెను.

తృతీయాశ్వాసము

కళింగదేశమునందలి పీఠికాపురమున వేదవేదాంగవేత్తయు, నుత్తమశీలుఁడును అగు సభాపతియను బ్రాహ్మణోత్తముఁ డుండెను. నిగమశర్మ అతని పుత్రుఁడు. నిగమశర్మ చిన్నవయస్సుననే సమస్తవిద్యలను నేర్చి విద్వాంసుఁడైనను, పోకిరియయి తిరుగుచు, ఇంటఁగల వస్తువుల నన్నింటిని విక్రయించుచు, భూములను గుదువ బెట్టుచు సంపదను నాశనముచేయుచుండెను. ఇంటిగడప త్రొక్కుటయే యరుదుగ నుండెను. వానికి బుద్ధిచెప్పి, దారికిఁదీసికొని రాఁదలఁచి యతనియక్క భర్తతోను, బిడ్డలతోను తన పుట్టినింటికి వచ్చి, చుక్కతెగిపడినవడువున నొకప్పుడింటికి వచ్చిన తమ్ముని జూచి మాటలాడి, నిలిపి, సముస్తోపచారములు నొనర్చి హితము నుపదేశించెను. నిగమశర్మయును ఆమెహితమును విన్నవానివలె నటించి కొలఁదిదినములు వినయ, విధేయతలతో మెలఁగుచు నొకనాఁటిరాత్రి అందఱును నిదురించుచుండఁగా వారి ఆభరణముల నన్నింటిని అపహరించి యడవిదారిని పోవుచుండెను. అడవిలో నొకదొంగలగుంపు నిగమశర్మ నడ్డగించి, అతనిని చావఁగొట్టి యతనికడనున్న యాభరణముల నన్నింటిని తీసికొనెను. కదలలేక - మెదలలేక పడియున్న నిగమశర్మ నొకకాఁపు తనయింటికిఁ దీసికొనిపోయి తగినచికిత్స చేయించి, గాయములు మాన్పి కాసాడెను. ఆ యింటఁగల అందకత్తెయగు నొకకాఁపు పడఁతి నిగమశర్మను మరులు కొని, అతనిని మరులుకొలిపెను; అతఁడు ధర్మమును దలఁపక రహస్యముగ నామెతోఁ గ్రీడించుచుండెను. ఇట్లు కొన్నిరోజులుచన నాతఁడాపడఁతిని లేవఁదీసికొని యెటకేని పోవఁ దగినయదను నరయుచుండెను. ఒకప్పుడాయూర జరిగిన జాతరలోఁ బాల్గొని నడురేయి నందఱును గాఢనిద్రలో మున్గి యుండఁగా నిగమశర్మయు, నతని ప్రియురాలగు నా కాఁపుపడఁతియు నిలువీడిపోయిరి. వారొక యడవికిఁబోయి, అచ్చటి బోయజాతిలోఁ గలిసిపోయిరి. నిగమశర్మ కిరాతుఁడయి వేఁటాడి యాహారము సంపాదించుచుండెను. వారిరువురును అచటఁ గొంతకాలము గడపినపిదప నా కాఁపుపడఁతి మరణించెను. పిదప నిగమశర్మ యొక చండాలవనితం గూడి యామెవలన సంతానముంగూడఁ బడసెను. ఒకనాఁడతఁడు వేఁటకుఁబోయి యుండఁగా అతని గుడిసె కాలిపోయెను. అందుండిన యతని భార్యాపుత్రులు మరణించిరి. అతఁడదిగాంచి, మిగుల వాపోయి, మతిచెడి, యాహారనిద్రలనుజ్జగించి దేశములఁ గ్రుమ్మరుచుఁ దుదకు శ్రీనరసింహుఁడున్న క్షేత్రముంబ్రవేశించి ప్రాణములు విడిచెను. యమదూత లాతనిని కట్టి, కొట్టుచు ఘోరముగఁ బాధించుచుఁ దమ లోకమునకుఁ దీసికొని పోవుచుండఁగా-వారు పెట్టుబాధలకుఁ దాళఁజాలక నిగమశర్మ గట్టిగా నఱచెను. అంతకు మున్ను విష్ణువుచే రక్షార్థమచట నుంచఁబడిన చక్రము అతని మొఱ విని తొందరగా వచ్చి యమదూతలను దఱిమి, నిగమశర్మ బంధములను త్రెంచెను. అంత విష్ణుదూతలు వచ్చి నిగమశర్మను సగౌరవముగ శ్వేతద్వీపమునందలి పరమపదమునకుఁ దీసికొనిపోయిరి. అతఁడు వైకుంఠమున కుముదుఁ

డను పరమభాగవతుఁడయి యున్నాఁడు, అతఁడు పాతకియయ్యును నరసింహ క్షేత్ర మున మరణించుటచే నట్టి యుత్తమోత్తమపదవిని పొందెను. ఆ క్షేత్రమునకు దక్షిణ భాగమున నేను నివసింతును. ఎట్టి మహాపాతకము లొనరించినవాఁడైనను సరే, అచ్చట మరణించినచో ఇంద్రపదవిని పొందుదురు.

శివుఁడిట్లు తెల్పఁగా విని సంతసించి నారదుఁడు తీర్థ - క్షేత్ర - దైవతములను గూర్చి తెలుపఁగోరఁగా నిట్లు తెల్పెను - 'నృసింహ క్షేత్రము నెదుట చంద్రభాగా నది కలదు. ఇంద్రుఁడు మున్నచట తపంబొనరించి యింద్రభోగముల ననుభవించెను. ఆనృసింహ క్షేత్రము చేరువనే పొండరీక క్షేత్రమున్నది. దాని మాహాత్మ్య మిట్టిది, అట్టిదని వర్ణింపనలవికాదు. దానికిఁ దూర్పుభాగమున సరస్వతియుఁ, బడమట భువనేశ్వరియుఁ జివటిభాగములుకాఁగా ఆక్షేత్రమను ధనుస్సునుచేతధరించి శార్ఙ్గ పాణియగు విష్ణువు తీర్థము లను బాణములను దొడిగి పాపములను లక్ష్యములను బడఁగొట్టి భక్తులఁ గాపాడుచుండును. ఆక్షేత్రమునడుమ పాండురంగఁడను పేర శ్రీకృష్ణుఁడు వెలసియుండును.'

శివుఁడిట్లు పలుకఁగా నారదుఁడు 'నిఖిల జగద్బరితుండగు విష్ణువు ఆ స్థలమున వెలయుటకుఁ గారణమే'మని ప్రశ్నింపఁగా పరమేశ్వరుఁ డిట్లు చెప్పఁదొడంగెను.

'పూర్వము పుండరీకుఁడను మహాముని యచ్చోట ఘోరమగు తపస్సుచేయు చుండఁగా, దానివలనఁ గల్గిన తాపమునకు లోకము లట్టుడికిన ట్లుడికిపోవుచుండ - బ్రహ్మ యా సంగతిని విన్నవింప విష్ణువుదరి కేఁగెను. ఆ సమయమునందే దుష్టజనులను మోయఁజాలని భూదేవి తనస్థితిని వెన్నునకు విన్నవించుటకు క్షీరాబ్ధిమధ్యమునం దలి శ్వేతద్వీపములోని వైకుంఠమునకేఁగి యచట దేవదేవుని దర్శించి, స్తుతించి తన గోడు వెళ్లఁగ్రక్కెను. విష్ణు వామె సంగతినివిని తాను మాయామానుషమూర్తి యై భూలోకమున నవతరించి, రాక్షసప్రాయులగు రాజులను సంహరించి, భూభా రము మాన్పెదనని భూదేవి కభయమిచ్చి, పుండరీకునికిఁ బ్రత్యక్షమయి వరమొసంగి యాతనితపస్సును మాన్పెదనని బ్రహ్మకును వాగ్దానముచేసి పంపివేసెను. పిదప శ్రీహరి యాదవకులమున దేవకీవసుదేవుల తపఃఫలముగఁ గృష్ణుఁడయి పుట్టి ఘోర రాక్షసులను, దుష్టనృపాలురను పెక్కురను సంహరించి బాల్యాది అనేకాద్భుత కృత్యముల నొనర్చుచుండెను.

ఆ రీతి నవతరించిన శ్రీకృష్ణుని సంతోషమునకై బ్రహ్మ యొక శక్తిని పంపఁగా నది నందుని మఱఁదియగు శతగోపుని పుత్రికయై లోకోత్తర సౌందర్యమున రాధ యను నామమున వర్ధిల్లుచుండెను. ఆ రాధాకృష్ణులహృదయములలోఁ బరస్పరము ప్రేమ యంకురించెను.

చతుర్థాశ్వాసము

మాధవుఁడే తనకు భర్త కావలెనని రాధ గోవర్ధనాచలసమీపమునఁ గల ఋణవిమోచనతీర్థమున ఆ యాఋతువులననుసరించి ఘోరనియమమునఁ దప మాచ

రించుచుండెను. శరత్కాలమున విష్ణు వామెకుఁ బ్రత్యక్షమై యామెకోరిక నీడే ర్చెను.

పుండరీకుఁడు ఘోరతపము చేయుచుండఁగా బ్రహ్మ యాతనికిఁ బ్రత్యక్ష మయి 'విష్ణువు నేఁడో రేపో యతనికిఁ బ్రత్యక్షమగు'నని తెల్పెను. పుండరీకుఁడు తపముచేయుచున్నక్షేత్రము దేవర్షినరగణ సేవితమగుననియు, దేవుఁడు ముక్తికొసఁ గుననియుఁ దెల్పెను. ఆముని బ్రహ్మమాటఁ దలఁచుకొనుచు భగవంతుని ధ్యానించు చుండఁగా మూఁడవనాఁడు విష్ణు వాతనికి ప్రత్యక్షమయ్యెను. దేవునియద్భుత తేజ మును గని బెదరి యటిచుచుఁ బుండరీకుఁడు పాటిపోవుచుండఁగా కృష్ణుఁడు నవ్వెను. పుండరీకుఁడు వెనుకకు మరలి దేవునిఁగని వేయి విధములఁ గొనియాడెను. విష్ణువు వెనుకనే వచ్చిన మే మందరమును పుండరీకుని గుణములను బ్రశంసించితిమి. శ్రీ కృష్ణుఁడు నతనిభక్తిని బ్రశంసించి వరములు వేఁడఁగోరెను. పుండరీకుఁడు వేఱేమియుఁ గోరక 'ఈక్షేత్ర - తీర్థములు గొప్పగా నుండవలెను. నీదర్శనమిచట భవభయకర్మ నంబయి జనులకు లభించుఁగాక! ఈతీర్థక్షేత్రములు నాపేరితోవెలయుఁగాక!' అని ప్రార్థింపఁగా విష్ణు వట్లే వరము లొసఁగెను.

విష్ణు వా తీర్థమునఁ బశ్చిమాభిముఖుఁడై రెండుచేతులను గటిపై నుంచుకొని వెలసెను. ప్రాగభిముఖుఁడయియు నుండును. ఇట్లు రెండుమూర్తులతోవెలసెను. ఫణి భర్త యాతని పాదపీఠము. లక్ష్మీదేవి - హ్రీ శ్రీరూపముల రెండుకడల నతనిని సేవించుచున్నది. ఎదుట గరుడుఁడుండును. దక్షిణభాగమున సనకాదులును, బ్రహ్మ యును-ఎడమవైపు నేనును, రుద్రులును—ఇంద్రాదులు వెనుకభాగమున నుందుము. నారదా! వెన్నునివాత్సల్యమును నీవునెఱుఁగుదువు. ఆ దేవుఁడు దిగంబరుఁడయి పంచాబ్దంబుల యీఁడువాఁడై యుండును. వాసవాదులు తన్నుగొల్వఁగా శేషపీఠము నధిష్ఠించి, రెండుకాళ్లనడుమను గోయష్టి నిరికించుకొని యుండును. అతఁడు నాల్గు బాహ్యద్వారములును, నాలు గంతర్ద్వారములును గల మహాసౌధమున నుండును. ఆదేవదేవుని దర్శించినచో ఎట్టి పాతకములైనను నశించును. తొల్లి గోవు, కాకి, హంస, చిలుక, పాము, తేనెటీఁగయును ఆదేవుని సేవించి యుత్తమజన్మములనొంది చివఱ ముక్తిఁబడసినవి. నీకావృత్తాంతములఁదెల్పెదను వినుము.

పాండురంగఁడు భీమరథీతీరమున మురళీగాన మొనర్చుచుండఁగా దానిని విని పరవశమైన గోవొకటి పాలు స్రవించెను. ఆదుగ్ధబిందువొకటి యెగిరి శ్రీకృష్ణుని శిరస్సునైఁ బడెను. అందువలన నాధేనువునకు దేవునకు క్షీరాభిషేక మొనరించిన సుకృతము కలిగెను. ఆధేనువు ముదుసలియై మరణించి మఱుజన్మమున సుశీలయను పేరితో నొక విష్ణుభక్తునకుఁ బుత్రికగా జన్మించెను. యుక్తవయస్సున నామె లోభియుఁ గ్రూరుఁడు నగు నొక బ్రాహ్మణునకిచ్చి పెండ్లిచేయఁబడెను. భర్త యెన్ని బాధలుపెట్టిన నామె సహించుచు గొప్ప పతివ్రత యని పేరుమోసెను. ఒకనాఁడామె భర్త గ్రామాంతరమున కేఁగిన సమయమున శ్రీకృష్ణుఁ డొక పొట్టివడుగు

వేసమున నతిథియై వచ్చెను. అతఁడు తనకాఁకలి యొక్కువగా నున్నదనియు, వంట యగువఱకును వేచి యుండఁజాలననియుఁ జెప్పి చల్దియన్నమునే తినుటకు సిద్ధపడెను. ఆమె పెట్టినయన్నము అతనికిఁ జూలనందున సుశీల - భర్తయేమిచేసినఁ జేయనిమ్మని సాహసించి - అతఁడు కానరాకుండ దాచియుంచుకొనిన భక్ష్యముల నతిథికిఁ బెట్టెను. అందుననను వటువునకుఁ దృప్తికలుగలేదు. సుశీల మిగుల నాశ్చర్య పడుచు నాయతిథి సామాన్యమానవుఁడు కాఁడనియు, భగవంతుఁడే యా రూపమున వచ్చెననియు భావించి కావలసిన వంటకములను సిద్ధముచేయ నగ్నిదేవునిఁ బ్రార్థించెను. అతని ప్రభావమునఁ బెక్కు రకముల వంటలు తయారైనవి. అపుడామెభక్తికి మెచ్చి, వటువు కృష్ణుఁడుగా మాఱి యామెకుఁ బ్రత్యక్షమయి, యామె వెనుకటి జన్మవృత్తాంతమును తెల్పి యిట్లనెను - 'నీభక్తికి సంతసిల్లితిని. నిన్ను పరీక్షింపఁ దలఁచియే యిట్లు వచ్చితిని. నీభర్తయు కఠినుఁడుగా నుండుటకును నేనే కారణము. పూర్వ మకృతసత్కర్మయుఁడను బ్రాహ్మణుఁడు పాపాత్ముఁ డొకఁడుండెను. ఒకప్పుడతఁ డుత్సవసమయమున నాకు నివేదించిన యన్నమును గాంచెను. ఆ సుకృతలేశమున నతఁడుత్తమ బ్రాహ్మణవంశమునఁబుట్టి విద్యల నభ్యసించి నిన్నువివాహమాడెను. నిన్ను పరీక్షింపఁగోరియే అతనిని లోభిగను, కఠినునిగ నొనర్చితిని. నేఁటినుండియు నతఁడుత్తమురాలవు. నీకేపురు పుత్రులుత్తములు కల్గుదురు. నీవు నూఱేండ్లు జీవించి పిదప భర్తతోఁగూడ మోక్షము పొందఁగలవు.'విష్ణు విట్లుపల్కి యంతర్హితుఁ డయ్యెను. పిదప సుశీలభర్త యుత్తమరీతిఁ బ్రవర్తించెను.

కాకి యొకటి పాండురంగని దేవాలయముచేరువఁ గల రావిచెట్టుపయి వసించుచు, నొకప్పుడు విట్ఠలాలయాంగణమునఁ గల బలిపీఠముపై వేసిన మెతుకులు తినుటకై చెట్టునుండి యెగురుచురాఁగా, దాని తొక్కులవలనిగాలిచే దుమ్ము పోయి, కాకికి దేవాలయము తుడిచిన పుణ్యములభించెను. ఆకాకి మరుజన్మమున సుశీల కొక పుత్రుఁడై జన్మించెను.

ఒకహంస యా దేవాలయసమీపమున వసించుచు నొకప్పుడు మండుటెండకుఁ దాళఁజాలక యచట తటాకమున మునిగి, యా గుడిలోఁ బ్రవేశించి, తొక్కులల్లార్పఁగా, వానివలన రాలిన నీటితుంపరలు అచ్చోటఁ బడినవి. గాలికి దుమ్ము నెగిరిపోయెను. అందువల్ల హంసకు గుడిని అలికిన పుణ్యము లభింపఁగా నదియు సుశీల కొకపుత్రుఁడై పుట్టెను.

ఒకహరిదాసి చిత్రవర్ణములుగల చిలుక నొకదానిం బెంచుచుండెను. ఒకనాఁ డది పంజరమునుండి తప్పించుకొని, ఆ హరిదాసిముత్యాలహారమును ముక్కునఁ గఱచుకొని యెగిరిపోయెను. ఆమెయు నామెచెలికత్తెలును చిలుకం బట్టుకొన నెంత యత్నించినను లాభములేకపోయెను. చిలుక గుడిలోపలి యొక దండెముపై వ్రాలి ముత్యములను ముక్కుతోఁబొడువఁగా నవి క్రిందరాలెను. కానఁ జిలుకకుఁ పాండు

రంగనిగుడిలో ముత్యాలముగ్గులు పెట్టిన పుణ్యము లభించి, అవి సుశీల కొక కుమారుఁడై పుట్టెను.

ఎచటినుండియో పాము యొకటి విట్టలాలయమును బ్రవేశింప, అందున్న యెలుక యొకటి భయపడి దేవునిపాదపీఠముక్రింద దూరెను. పాము అచటికి వచ్చి, విట్టలుని పాదములపై నున్న యొక మొగలిపూవులోనిపుప్పొడి నాఘ్రాణించెను. అందువల్ల పామునకు ఆనందము కల్గి అది పడగ విప్పెను. అప్పుడు అందున్నమణి ప్రకాశించి పామునకు దీపారాధన మొనర్చిన పుణ్యము లభించి, అదియు సుశీల కొక కొడుకయి పుట్టెను.

దేవాలయ సమీపోద్యానమున తేనెటీఁగలగుం పొకటి తిరుగుచుండఁగా నం దొక యాఁగ భగవంతునికి పూజింపఁబడిన యర్ఘ్యాంబువు కల పుష్పము లోని మధువును గ్రోలఁగా-దానికి భగవత్పాదతీర్థముఁ ద్రాగిన ఫల మబ్బి-అదియు సుశీల కొక పుత్రుఁడయి పుట్టెను. సుశీల యా పుత్రులను బెంచి, భగవద్భక్తిని బోధించి, ముదుసలియైనపిదప ముక్తిఁబొందెను.

విట్టలున కీశాన్యదిశను క్షేత్రపాలుఁడగు కాలభైరవుఁ డుండును. ఒకప్పుడు గంధర్వుఁడొకఁడు గర్వించి విమానమెక్కి గుడిపైనుండి పోవుచుండఁగా, భైరవుఁడు కోపించి పైకెగిరి, వానిని క్రిందికీడ్చి చంప సిద్ధపడెను. దయామయుఁడగు పాండురంగఁడతనిని వారించి, గంధర్వునిఁగాపాడెను. గంధర్వుఁడు విట్టలుని మిగులఁ గొనియాడి తన యిచ్చఁబోయెను. భక్తులు తొలుత క్షేత్రపాలుని, ఆపిదపనే పాండురంగనిఁ జూడవలెను.

పంచమాశ్వాసము

పరమేశ్వరుఁ డిట్లు చెప్పఁగా విని నారదుఁడు మిగుల సంతసించి 'దేవా! ఆ క్షేత్రమునకుఁగల ద్వారము లేవి? ఆయాయియెడల నెవ్వ రెవ్వరున్నారు? ఆ యా స్థలవిశేషము లేవి? వానిని వివరింపవలె'నని కోరఁగా శివుఁడిట్లు చెప్పెను - 'సుఖ మాలికా, భీమరథులు కలిసినచోటు ముఖ్యమైన తీర్థము. ఆ క్షేత్రమునకుఁ దూర్పు ద్వారముగ సరస్వతియు, సిద్ధేశ్వరమను శివలింగమును కలవు. పుష్పావతీ, సంగమ తీర్థములు దక్షిణద్వారము.

బోయ యొకఁడొక జింకను దఱుముచు దానిగుండెకు గాఢముగఁ దాఁకు నట్లొక వాఁడిబాణమునేసెను. ఆ జింక యా బాధతోఁ బరుగెత్తుచు సంగమతీర్థమున మునిఁగి, మరణించి విద్యాధరరాజయి మింటికెగసెను. అది చూచి యాశ్చర్యపడుచు, నాబోయయు అందు స్నానముచేసి, నీరు క్రోలి, నిష్పాపుఁడై శరీరము విడిచి, దివ్యత్వము పొందెను.

తొల్లియచ్చోట సంగముఁడను రక్కసి రాతిక్రింద దాఁగియుండఁగా విష్ణు వాతనిని బయటి కీడ్చి చంపెను. పశ్చిమద్వారమున భువనేశ్వరియు నుత్తరద్వారమున మహిషాసురమర్దని యను దుర్గయు నున్నారు. అచ్చట తరణియు, భైమియును గలి

యును. అచట స్నానముచేసిన సమస్త కలుషములు పోవును. ఈ నాలుగు నంత ర్ద్వారములు. ఇవిగాక నాల్గు బహిర్ద్వారములు కలవు. పశ్చిమమున కరవీరపురము, భద్రకాళిక, కోటీశ్వరలింగము, పుణ్యజలనది, నారాయణీదేవియుఁ గలరు. దక్షిణ ద్వారమున కృష్ణానదియొడ్డున శూర్పలాఖ్యతీర్థమును, శివుఁడును గలరు. తూర్పు ద్వారమునఁ బుష్కరిణీనది తన కుత్తరముగాఁ బ్రవహింపఁగా త్రివిక్రముఁ డుండును. ఉత్తరద్వారమున నృసింహుఁ డుండును.

పూర్వము బ్రహ్మపుత్రుఁడగు సనందనుఁడు శిష్యసహితముగ హస్తిపురి కేఁగి ధర్మరాజును దర్శింపఁగా, నారాజు మునిని మిగుల గౌరవించి బంధుమిత్రాదివధవలనఁ గల్గిన పాపము నశించు మార్గముఁ దెల్పఁగోరఁగా ఆ ముని పౌండరీక క్షేత్రమునకు వెళ్లఁగోరెను. ధర్మరా జట్లొనర్చి, తన పాపములను బోనడిచెను.

పాండురంగని కుత్తరముగా ౧౦౦ విండ్లు దూరమున బోధిద్రుమరూపమున నృసింహుఁ డున్నాఁడు. అఁట కుండలతీర్థ మున్నది. అందు మునిఁగి నృసింహుని దర్శించువారికి రాజసూయఫలము లభించును. వేలకొలఁది దేవకన్యక లచట నృసింహునకు నీరాజన మిచ్చుచుందురు. అఁట మరణించువారు ముక్తులగుదురు. అట్లగుటకుఁ గప్పయైన యమునపుత్రుఁడే తారకాణము.

విష్ణలునికిఁ బడమట పద్మతీర్థము కలదు. త్రిదండ్రుఁడను రాక్షసుని చంపుట కయి మున్ను వెన్నుఁడచ్చట పద్మాయుధమును దాఁచియుంచెనఁట! అందు స్నాన మాడినవారికి ముక్తి గలుగును.

సుశర్మ యను క్రూరకిరాతుఁ డొకనాఁడు సపరివారముగ వేఁటకేఁగి దప్పిగొని పద్మతీర్థమునఁ దానమాడి, యా నీరు త్రాగెను. కొంతకాలమున కతనికి మృత్యువు రాఁగా - చిత్రగుప్తుఁడు తా నదివఱకు వ్రాసియుంచిన సుశర్మపాపముల పట్టికను తెప్పించి చూడఁగా నం దొకటియు లేకపోయెను - అతఁడచ్చెరువంది యమునికి యం శము తెల్పఁగా నతఁడు మఱలశ్రద్ధగా ప్రతిపుటయు పరిశీలింపఁగోరెను. చిత్రగుప్తుఁడు పరిశీలించి యొకయెడ తన వ్రాతకు బదులుగ 'ఈతఁడొకనాఁడు పద్మతీర్థమున మున్ని నందున నీతని పాపములన్నియు నశించినవి' అను విష్ణునివ్రాతఁ గనుగొని యమునికిఁ దెల్పెను. పద్మతీర్థప్రభావమును యముఁడును గొనియాడి సుశర్మను గౌరవించెను. సుశర్మ స్వర్గమునకేఁగి భోగము లనుభవించి, తిరిగి భూలోకమున నుత్తమకుటుంబ మునఁబుట్టి, పాండురంగనిగుడి నూడ్చుచు సుఖముగఁ బెక్కండ్లు గడపెను. ఆ సుకృతమునఁ జంద్రలోకమున కేఁగి పెక్కుసుఖము లనుభవించి, పిదప సుకీర్తి యను రాజుగాఁ బుట్టి గొప్పభక్తుడై నిండువయస్సుననే సన్యసించి యవసానమున మోక్షము పొందెను.

కృతయుగమున నొక్క కోరయు, త్రేతలో రెండుకోరలును, ద్వాపరమున త్రిదుష్ట్రులును గల్గిన మూయావి యగు నొక రాక్షసుఁ డుండెను. వాఁడు కృతయుగ మున హిరణ్యకశిపునకు పార్ష్ణిగ్రాహి యనుపేరఁ బుత్రుఁడై నృసింహునిచేఁ జంపఁ

బడెను. త్రేతాయుగమున అతికాయుఁడను రాక్షసుఁడై పుట్టి రామునిచేఁ జంపబడెను. వాఁడే ద్వాపరమున త్రిదంష్ట్ర నామమునఁ బుట్టి పాండురంగని క్షేత్రమునకు వచ్చి దేవునిపైఁ గోపించి గదనెత్తి యతనిని గొట్టగా, పాండురంగఁడు దానిని తూలించి త్రిదంష్ట్రుని సంహరించెను. ఆ గదావేగమునకు కృష్ణునిమొలనున్న జారెసంచి తెగి, పడెను. అది యిప్పటికి నచ్చట కానవచ్చుచున్నది. విష్ణువు తన హృదయమున దాఁచిన సిద్ధమంత్రమును నాకే తెల్పియున్నాఁడు.'

అని తెల్పఁగా నారదుఁడా మంత్రరహస్యమును తెల్ప శివునిఁ బ్రార్థించెను. మహాభక్తుఁడగు నారదునకు శివుఁడు 'కృష్ణాయ నమః' అను నా మంత్రమును సాంగోపాంగముగ నుపదేశించి యిట్లనెను.

'నారదా' సిద్ధేశ్వరనామముతో నీ వుండు దక్షిణద్వారమున నీ మంత్రము జపించువారలకు కోరిన కోరికలు సిద్ధించును. తొల్లి బలరాముఁడిచ్చటికి వచ్చి యిందలి చిత్రంబులఁ గాంచుచు, ఈ మంత్రరహస్యము నెఱుఁగఁజాలక, దాని దెలిసికొనఁ గోరి ఘోరతపం బొనర్పఁగా, సంతసించి శ్రీకృష్ణుఁడు తనయన్న కీమంత్రరహస్యముఁ దెల్పెను. రుక్మిణీదేవి యీ మంత్రమును జపించుటవలననే మన్మథుని బుత్రునిగాఁ బడయఁగల్గెను. మన్మథుఁడు ముల్లోకములను పూవుటమ్ములచే జయించుట కీమంత్ర బలమే కారణము.

మున్ను నేను త్రిపురములను దహించునపుడు నా దేహమునుండి వెడలిన చెమ్మటనీరు నదియై పారెను. భీముఁడ నగు నావలనఁ గలుగుటచే అది భైమి, భీమ రథి యను పేళ్ళఁబరఁగెను. ఆ నది పొంగిపారలుచు క్షేత్రమువీఁదికి వచ్చుచుం డఁగాఁ జూచి క్షేత్రవాసులు భయపడి మొఱపెట్టఁగా క్షేత్రపాలుఁడు మహాక్రోధ మున దాని నడ్డెను. భైమి విష్ణుని శరణువేడగా అతఁడభయమొసఁగి తనపాదముల పయినుండి ప్రవహింపఁజేసెను. అట్లుప్రవహించిన తీర్థమునకు నరసింహతీర్థమని పేరు.

విష్ణువు ప్రత్యక్షమైన యా చోటికి దక్షిణమున ఒక యిసుకతిన్నె కలదు. అచ్చట నొక గోపిక కృష్ణునిఁగూర్చి ఘోరతపస్సు చేయఁగా నతఁడు ప్రత్యక్ష మయ్యెను. అప్పుడు కలిగిన తొందరలో ఆమెకేశబంధమును, నీవియు శిథిలము లయ్యెను. ఆమె కృష్ణునిపాదములను తనకరములతో గట్టిగాఁ బట్టుకొనెను. గంగ ఆమె ప్రేమ్ణమీఁదుగ ప్రవహించెను. అదియే ముక్తకేశినీతీర్థము.'

శివుఁడిట్లు తెల్పఁగా విని, నారదుఁడు 'సుశీలపుత్రు లేరీతిగ ముక్తిబొందిరి? ప్రయుతపుత్రుఁ డెవ్వఁడు? అతఁడేరీతిని నృసింహదేవుని కృపఁగాంచెను?' అని ప్రశ్నింపఁగా శివుఁ డిట్లు తెల్పెను.

సుశీలపుత్రులు, తమ తలిదండ్రులు గతించినపిదప పాండురం గని భక్తులై పెక్కుసుఖము లనుభవించి యంతమందు సశరీరస్వర్గము పొంది' రని తెల్పఁగా నారదుఁడు 'మహాత్మా! సంసారసముద్రమున మున్గుచు, తేలుచునుండు

వారికి ముకుందుఁడు మోక్షమెట్లిచ్చెను? సంసారులే ముక్తులైనచో సన్న్యాసము వలనఁ బ్రయోజనమేమి?' అని యడుగఁగా శివుఁడిట్లుత్తర మిచ్చెను.

'ముక్తి సంసారులవశమైనది. గృహస్థధర్మముకంటె వేఱగు నుత్తమ ధర్మము లేదు. ఈ విషయమున నొక గాథకలదు. దానిని వినినచో నీసందేహము లన్నియుఁ దీఱిపోవును.

ప్రయుతుఁడను మునికి అయుత, నియుతులను పుత్రులుకలరు. వారగస్త్యుని కంతేవాసులు. వారిపైనగస్త్యునికి మక్కువ యెక్కువ. వారికి గురుభక్తియు, విద్యాసక్తియు మెండు. విద్యాపూర్తి యైనపిదప వారికిఁ దగిన కన్యకల నిచ్చి వివాహముచేయఁదలఁచి యగస్త్యుఁడు బ్రహ్మలోకమునకేఁగి యతని పుత్రికలను గాయత్రి, సావిత్రి అనువారిని దెచ్చెను. అయుతుఁడు గురుని దిరస్కరించి సంసారము నొల్లనందున నియుతునికే వారినిద్దఱిని వివాహముచేసి, యగస్త్యుఁడు తన యాశ్రమమునుండి యయుతునిఁ దరిమివేసెను. అయుతుఁడు ఘోరముగఁ దపస్సు చేయుచుండఁగా, అతనితపస్సునకు విఘ్నమొనర్పఁదలఁచి యింద్రుఁడు వృద్ధవాన ప్రస్థనివేషమున, రూపాంతరమునసున్న కామధేనువు, శచి, తక్కుంగలవారును వెంటరా నయుతుఁడున్న యడవికి వచ్చి, గృహస్థాశ్రమము స్వీకరింపవలెనని అయుతున కనేకవిధముల హితము నుపదేశించెను. కాని ప్రయోజనము లేకపోయెను. ఇంద్రుఁడు కోపించి, అతనిని నిందించి, కార్యసాధనార్థము ముసలియావురూపున నున్న కామధేనువు నఁట విడిచి పోయెను. అది చావ సిద్ధముగా నున్నట్లు నటింపఁగా అయుతుఁడు జాలిపడి దానికి సంరక్షణ చేయఁగడంగెను. అతని కాలము చాల వఱకు దాని సంరక్షణతోనే కడచుచుండెను. అయుతుఁడది గ్రహించి యది యచట నున్న తనతపస్సు మంటఁ గలియునని యెఱిఁగి దానిమెడలో నొక తుండుఁట్టి చేతఁ గట్టిపట్టి, బలవంతముగ బానిని వనాంతరమునకుఁ దఱుమసాగెను. ఆ యావు పరుగు లెత్తుచు తీవ్రతపోనిష్ఠలోనున్న వాధూలమునిని త్రొక్కెను. తపోభంగమునకుఁ గుపితుఁడై ఆ ముని వెనుకకుఁ జూడఁగా, గోవును దఱుముకొని వచ్చుచున్న అయుతుఁడు కనఁబడెను. ముని యాతనిం దిట్టి కప్పయగునట్లు శపించెను. అయుతుఁడు తన వృత్తాంతము నంతను దీనముగా తెలుపఁగా, నాముని తనతొందరపాటునకు వగచి నృసింహదేవుని సేవింపవలెననియు, దర్భరాంగనయందు సంతానము పొంది, పిత్యాణ విముక్తినిచేసి, ముక్తిసిపొందఁగలవనియును తెలిపెను. కామధేనువు తనపని నెఱవేర్చి స్వర్గమునకుఁ బోయెను. అయుతుఁడును పాండరీకక్షేత్రమునకు వచ్చి, నృసింహుని దర్శించి, సేవించి మునిశాపమున చిత్రవర్ణములు గల కప్పయ్యెయున్నను, పూర్వజన్మవాసనను విడువక భగవద్ధ్యానతత్పరుఁడై హరిదాసమనుపేరఁ బరఁగుచు నచటనే యుండెను. ఇట్లు కొన్నియేండ్లు గడవఁగా నొకప్పుడు కాన్యకుబ్జ రాజపుత్రిక తన చెలికత్తెలతోఁగూడ పాండురంగనిసేవింపవచ్చి చిత్రవర్ణముగు హరిదాసమును జూచెను. ఆమెయు, చెలికత్తెలును దానిని మిగుల చీకాకుపఱిచి, కప్పకువెఱ

చిన యొక బ్రాహ్మణునిపయిఁ బడవేయఁగా నతఁడు కోపించి వారి నందఱిని దర్దురాంగ
న లగునట్లు శపించెను. వారట్లే యూఁడుకప్పలై హరిదాసమును మోహించి దానివలన
సంతానవంతులైరి. పిదప నయుతుఁడు శాపవిముక్తుఁడై ముక్తుఁడయ్యెను. కాన
గృహస్థధర్మమును దిరస్కరించువారు దుఃఖభాగులగుదురు. ఈ యంశమును నాకు
ముకుందుఁడే తెలిపెను.' ఇట్లు శివుఁడు తెల్పఁగా నారదుఁడు మిగుల హర్షించి, యత
నికి నమస్కరించుచు, పాండరీకమునకేగి, భైమిలో స్నానమొనర్చి విష్ణువును సేవిం
చెను. అతఁడిప్పుడు దక్షిణద్వారమున నున్నాఁడు.'

ఈ విధముగ సూతుఁడు శౌనకాదులకుఁ బాండురంగమాహాత్మ్యమును వివ
రించి చెప్పెను.

రామకృష్ణుని విశిష్టత.—

రామకృష్ణునికాలమునను, అంతకుఁబూర్వమునను వెలసిన కవులు తమ కృతు
లను ప్రభువులకును, గొప్పసంపన్నులకును అంకితమిచ్చి తన్మూలమున ధనమును
సంపాదించి సుఖజీవనము గడపుట కలదు. బమ్మెరపోతనవంటి కొందఱు తమ గ్రంథము
లను నరాంకితముల నొనరింపక భగవదర్పితముల నొనర్చి తమ భక్తిప్రపత్తులను వెల్ల
డించుటయుకలదు. రామకృష్ణకవి యీ రెండింటికంటెను విలక్షణమగు పద్ధతి ననుస
రించెను. పాండురంగమాహాత్మ్యము నీతఁడు పిఠాపురి వేదాద్రిమంత్రి కంకితమిచ్చెను.
ఈవేదాద్రిమంత్రి మంగయగురవరాజు పుత్రుఁడగు పెదసంగభూపాలునియొద్ద
వ్రాయసకాఁడు. ఇట్టి కృతిపతివలనఁ గృతిభర్తకు సమృద్ధిగ ధనము లభించుట కవ
కాశము లేదు. మైత్రిని బురస్కరించుకొనియో, లేక ఇతరకవులకంటె విలక్షణముగఁ
గృతినాయకు నేర్పఱుపఁదలఁచియో రామకృష్ణకవి యిట్లొనర్చియుండవలెను.
ఇతఁడు తన 'ఉద్భటారాధ్య చరిత్రము'ను దేచమంత్రికిఁ గృతియిచ్చుటయునియొక్క
గమనార్హము.

సామాన్యముగఁ బ్రబంధములను రచించు కవులు కొంతవఱకు ప్రయత్న
పూర్వకముగా తమ శక్తిని ప్రదర్శించి, యాపిదప నట్టి యత్నమును సడలింతురు.
కావుననే మనుచరిత్రము, వసుచరిత్రము, పారిజాతాపహరణము మున్నగు ప్రబంధ
ములలోఁ గొన్నియాశ్వాసము లే రసవంతములుగ నుండి, తక్కినభాగము సామాన్య
పద్ధతిని కానవచ్చును. కాని పాండురంగమాహాత్మ్యము తొలుతనుండి కడవఱకు నొకే
పద్ధతిలో నున్నది. హృదయంగమములగు వర్ణనములును, కథలును, ఆశ్వాసము
లన్నింటను గలవు. మొదటియాశ్వాసమున అగస్త్యముని కుమారవృత్తాంత
ములును, ద్వితీయాశ్వాసమున పుండరీకవృత్తాంతమును, మూఁడవ యాశ్వాసమున
నిగమశర్మోపాఖ్యాన రాధికావృత్తాంతాదికములును, చతుర్థాశ్వాసమున రాథాత
పశ్చరణ సుశీలాదివృత్తాంతములును, ఐదవయాశ్వాసమున సుశర్మోపాఖ్యానము,
అయుతనియుత వృత్తాంతమును చాల చక్కగఁ గూర్పఁబడినవి. ప్రతివృత్తాంత
మునను ప్రత్యేకత కలదు. కొన్నివిషయములు చర్వితచర్వణములే యైనను, క్రొత్త
దనము కలిగి, పాఠకులకు విసువు కల్గింపక ఆసక్తినే కూర్చుచుండును.

రామకృష్ణునిరచన విశిష్టమైనది. పద్యములు ధారాళముగసాగి, సులభముగా నున్నట్లు కన్పించుచున్నను, చాలచోట్ల గూఢార్థభూయిష్టములయి, కొఱకరాని కొయ్యలయి యుండును. పద్యములోని పద మొక్కటి యర్థము కానియెడల - ఆ పద్యము నట్లుంచవలసినదే! స్వయముగఁ గొన్నిపదములను - వ్యుత్పత్తి ననుసరించి గాని - జాతీయముగఁగాని - కల్పించుట యితనికిఁ బరిపాటి. అట్టి పదములు నిఘుంటువులందును దొరకుట దుర్లభము. ఈ గ్రంథమున సీసపద్యములు మిక్కిలిగా నున్నను - ఒకదాని నింకొక పద్యము పోలియుండక - విలక్షణతను గలిగి యున్నవి. వర్ణనములు స్వభావసిద్ధములయి, క్రొత్తపోలికలతో నలరారుచు, మనస్సు నాకర్షించు చుండును. గతానుగతికపద్ధతి ననుసరింపక క్రొత్తకల్పనలంగూర్చి చక్కని లోకోక్తులతో చమత్కారముగఁ గవిత్వముచెప్పు కవులు ప్రేక్షపయి లెక్కపెట్టఁదగి యున్నారు. అట్టివారిలో తెనాలి రామకృష్ణకవి యగ్రగణ్యుఁడు. పయివానికిట సంగ్రహముగ ఉదాహరణము లీయఁబడును.

I. క్రొత్తపదములు కల్పించుటకు, మాఱుమూలపదములవాడుకకు నుదాహరణములు కొన్ని—కద్రూజాంగదుఁడు = శివుఁడు (పుట 2) సేనముదలియాఁడి=సేనాధిపతి(3)తత్తాద్భక్ = సాటిలేని(3, 20, 198)నీటికెంపు=కౌస్తుభము. (5) గాంగేయుఁడు, బ్రహ్మగర్భుఁడు, కుక్కుటధ్వజుఁడు = కుమారస్వామి. (42) నెల=చోటు(45) మరుత్ఫలము=వాయుఫలము - ఇంద్రధనుస్సు (47)కొమ్ముతేజు=వృషభము(48) త్రిముఖాస్త్రము = త్రిశూలము(48)వాకతాల్పుఁడు = గంగాధరుఁడు - శివుఁడు (58) ధేనుదండము = పసులఁద్రోలు కఱ్ఱ(68) బుట్టి = బుట్ట (78) చుట్టుంగత్తి = చక్రము (72) ఉత్పిబము = చాతకము (82) ఉగ్ర శత్రువు = మన్మథుఁడు (83) భుజాభోజనము = విందుభోజనము(95,210)కాసూధరుండు = కుమారస్వా(113) కపిలపనుఁడు, కపివదనుఁడు = గజాననుఁడు (115) ఆదికపి = ఆదిదేవుఁడు (116) వీణాముని = నారదుఁడు (128) ఉతోకచుండు = దిట్ట - గడసరి. (129) వీటిప్రోగు = దుర్వ్యసని - పోకిరి. (131) త్రాటిగట్టు = జన్నిగట్టు - బ్రాహ్మణుఁడు (146) రూపాజీవ=వేశ్య (153) రసవతి = వంటయిల్లు (163) జనాంతికపదంబు = అంతఃపురము (169) ప్రస్తుతంబు = విశేషము (241) నెట్టికసీల = అడ్డిగసీల - చిన్నవాఁడు - పొట్టిహాఁడు (248) భుక్తము = అన్నము (253) ముయ్యాడు = యువకుఁడగుట (273) వార్ష్ణి = నీటికెంపు - కౌస్తుభము (293) శాంబరీగోపాలుఁడు = మాయగొల్లఁడు-శ్రీకృష్ణుఁడు (297) తూనిఁగ = తూనీఁగ (297) తుల్లకాశిక్యము = జాలెసంచి (311) నీటిడొంకలు = నీటిపైయలలు (323) సానాధ్యంబు = కూడిక (326) ఫలాయతనము = స్వర్గము (333) పోలఁంబోలములు = కార్యాకార్యములు (359) గోఁచికట్టు = బ్రహ్మచారి (343) కూకులుపత్తులు = కలవరపాటు. (345) ఫలోదయము = స్వర్గము (350) వరుణదంతావళము = కప్ప (361) రాతిగొడుకు = కప్ప (362) ముయ్యాడు=పరిపూర్ణత (368) గరిగంటి = హద్దు - లేక హద్దుకలది. (364)

కొన్నిపదములు చమత్కారముగఁ గూర్పఁబడినవి. అట్టివానికిఁ గొన్ని ఉదాహృతులు - (1) మందప్రోయాంద్రకూరిమి మ్రానిపండు = శ్రీకృష్ణుఁడు (68) (2) పసిగాఁపుపవయసాకె = గోపిక (99) (3) గొనజంబ్రాయపు తేజాకూన = యౌవనపు తేజస్సుగల చిన్నవాఁడు (129) (4) తొలుకారుకలఁకపులుగు మావురావుత్తు = బ్రహ్మ (213) (5) చక్షుఃశ్రోత్రకన్యల్ = నాగకన్యకలు (238) (6) పొటిపొటి తల పోఁతలు = లేనిపోని యాలోచనలు (299)

కొన్ని లోకోక్తులు, సామెతలు:—

అడుగులకు మడుగులొడ్డుచు (70) తనకుఁబోదు, నాకుఁ బోదని (71) కంపలఁ బడ్డ కాకినై (111) కాళుల దోవతియయ్యె (122) చుక్కతెగి పడినవడువున (134) తేనెపూసినకత్తి (140) శాకాయ లవణాయ వా (241) ధూళిః పరగృహాదపి(241) ఈఁగకుకాటు, పామునకు బలి (141) అభ్యాగతః స్వయం విష్ణువనఁగ (243) కూటి బీద తోడుతప్పును (243) తన ప్రాణము నిలుపుకన్న ధర్మము కలదే! (244) ఈరు తివియఁ జేను రాకున్నె (245) కుప్పఁ జిచ్చిడి పేలాలు కొఱుకఁదివురు (253) తన మొగంబుఁజూడు, తనుజూడుము (278) ఏనుంగుమీఁద నున్నవాని, మేరమీఱి, సున్నమడుగఁ జూచుచున్నారు (278) పతికిఁ గీడాట బంట్లపాపంబుగాదె! (308) ప్రకృతిమధురంబులకు వేషరచనలేల?(320)మడుఁగు సగము మైలయు సగమే! (339)

రామకృష్ణుని కవితలో స్వతంత్రపదప్రయోగము చాలచోట్లఁ గానవచ్చుచున్నది. అట్టి పదములు కొన్ని:—

మాద్రి = మాదిరి (18) 'పల్కాల్వంటి = పలుకులవంటి (8) లక్ష్మ ఘనుఁడు = లక్ష్మణ ఘనుఁడు (17) కలకాళాస్తి = కలకాళహస్తి(19)నిర్వేద = నిఱువేద(2,25) కొల్నిలో = కొలనిలో (27) వసవల్పు = వసవలపు (42) తిరువారాధానము (70) చతుర్ముఖవంచితధూర్త కీర్తి = వంచితచతుర్ముఖ ధూర్త కీర్తి (71) బోర్తలుపు = బోరుతలువు (73) ఎడ్మ = ఎడమ (94) కుచరజ = కుచరజో (93) అర్పభాగ = అర్చాభాగ (96) పొల్తుక = పొలఁతుక (96) తొడ్విన = తొడిగిన (98) వల్పు = వలచు(122)ప్రేలడములు = ప్రేలుటలు (139) తెల్పు = తెలచు (235) కొన్నినిసి = కొన్ని, గినిసి(240,నిలుపుకన్న=నిలుపుటకన్న (244)మ్రొల్పే పట్టు = మ్రొలచేపట్టు(245) తిరుమేనికప్పు (225) మోడ్పునఁగేలు=మోడ్పుఁగేలు (227) నుయి దాఁటేవానికిన్= నుయ్యి దాటువానికి (247) పోర్మహిషున్ = పోరు మహిషున్ (298) వెన్కదియ్యక = వెనుక దీయక (296) సుధామత్తల్లులు = సుధామతల్లులు (340)

ఇఁక వ్యాకరణవిశేషములు:—

(1) సంస్కృతాంధ్రమిశ్రసమాసములు.—

ప్రాయసప్రవృత్తి (పుట 7) దినవెచ్చము (11) కనకక్రోవి (198)

(2) అకారసంధి:—

10. కందాళప్పగారు (కందాళ+అప్పగారు)

37. చెంగావివలువందు (చెంగావివలువ+అందు) 83. ఇచ్చుటనుడు = (ఇచ్చుట+అనుడు) 145. బంగారుకుండంచు (బంగారుకుండ+అంచు) 134 చెలులిండ్లు = చెలుల+ఇండ్లు 210 గురువులిండ్లు గురువుల+ఇండ్లు.

(3) అకారసంధి చేయకుండుటకు:—

(19) కందాళయప్పగారు. (243) పోకయంత. (277) చింతయాకు.

(4) ఇకారసంధి కుదాహరణములు:—

16. అమ్మాజమ్మ ('అమ్మాజి+అమ్మ) (అమ్మాజియమ్మ'అని సంధి లేని రూపము కూడ వాడబడినది. 17.) 30. అరమానిసాత్మవిస్తారము (అరమానిసి+ఆత్మవిస్తారము) 90. కూడాడుజూమీ. (కూడి+ఆడుజూమీ) 118. ప్రోదిడి (ప్రోది+ఇడి) 123. ఒక ర్తెఱుంగు (ఒక ర్తి+ఎఱుంగు) 149. కంచంత (కంచి+అంత.) 241. కోమటిండ్లు (కోమటి+ఇండ్లు) 247. ఆకలింతయ్య (ఆకలి+ఇంతయ్య) 270. వసుమతినుండేతెంచెన్ (వసుమతినుండి+ఏతెంచెన్.)

(5) ఇతరప్రయోగములు:—

42. కావుకావనుట. (కావుము+కావుము+అనుట) (ఇచట అచ్చు పరమగునపుడును మధ్యమపురుష'ము',లోపించినది)

56. 'హిమనగాత్మజయుం, గంజారి రవిశిఖినయనుఁడుప,చారంబులు - ఇచట 'నయనుఁడు నుపచారంబులు' అని సముచ్చయ ముండవలెను. అది లేదు.)

165, 292. వెండిన్. (ఇచట 'వెండియ్' అని 'యు'ఉండవలెను.)

2. జోదుచే - భద్రమయాత్తుచే - నలుమోములవేలుపుచే. 46. ఇందుధరు చేత నెఱుఁగంగవలయు (ఇట'వలన' అను పంచమ్యర్థమున తృతీయ.)

341. పంటికి. ('పండు'పోపవిభక్తికాంతముగా వాడబడినది.)

131. బచ్చింట. (ఇచట'బచ్చు నింట'అని ద్రుతము రావలసినది. అది రాలేదు.)

60. దేవుఁడేనియు నటువంటి తీర్థమేని, నట్టి సుక్షేత్రమేని - (ఇచట'ఏని' సముచ్చయార్థకముగ నున్నది.)

242. మాడుకలిగెఁ, బులిసినది కల్లెనన్నంబు (ఇచట 'ఏని' లోపించినది.)

118. కాళరాత్రీశుఁడగు నీకు...పుండరీకాభుఁడగు నీకు...సత్కృపాంబోధి యగు నీకు...71. నీవాదిభూతుఁడగుట-(ఇట యుష్మద్విశేషణములకు కలుగ వలసిన 'వు' ఆగమము విడువఁబడినది.)

275. 'నిర్బంధమునందుఁ బొపుమీ (ఇచట 'ఉండి'కి బదులు 'అందు' వాఁడ బడినది.)

వర్ణనములు:—

రామలింగకవియే రామకృష్ణుఁడని నిరూపించిన సందర్భమునఁ గొన్ని వర్ణనము లుదాహరింపఁబడినవి. అవికాక మఱికొన్ని యిచటఁ జూపఁబడును.

గీ. 'పద్మరాగమణీమయ పాదలబ్ధి, స్ఫురిత గైరికశిఖర చంచూ సమృద్ధి
గంధవతి యను నొక్క పంకజమునడుమ, మించు నక్కొండ కొదమ రాయంచఁబోలి.'

[ఆశ్వా. I. ప. 175.]

ఇచట భూమి యొక తామరపూవువలెను, కైలాసము రాజహంసము వలెను, కైలాసప్రత్యంత పర్వతములు - పద్మరాగములతోఁగూడినవి - హంస కాళ్లవలెను గైరికాదిధాతువులచే నెఱ్ఱనైన కైలాసశిఖరములు హంసముక్కువలెను ఉన్నట్లు వర్ణన చక్కగనున్నది. ఇందలి యుపమ అసాధారణము.

గీ. 'పూవుఁదేనియఁ దడిసిన మావిచిగురు, మోదసంటి చరించు తుమ్మెద తలిర్చు
సమయమగుటయు నసినెయ్యి సమరి మరుఁడు, త్రుప్పవోఁదోము నీలంపుఁదునుకయనఁగ.'

[ఆశ్వా. I. ప. 182.]

ఇచటఁ దేటి ఆఁకుమీఁది తేనెను గ్రహించుటకు సమర్థముకాక, దానిని విడువను మనసురాక - ఆచిగురునంటియే యిటునటు తిరుగుచుండుట ఎంత హృదయంగమముగ నుత్ప్రేక్షింపఁబడినదో చదువరు లూహింపకపోరు.

సీ. మును మీనగుటఁ బట్ట మునులువైచిన బత్తి వలఁబోలెఁ జిక్క మోదలఁ దలిర్ప,
వెలితిగాఁ జవిగొన్న వెన్నముద్దయుఁబోలె శంఖంబు వామహస్తమునఁ దనర,
జగదండవహ కాలచక్ర భ్రమణహేతు దండమై నిజధేనుదండ మమర,
సంచిఁబట్టినఁ బద్మజాతాండముల లీల వలకేల గ్రచ్చకాయలు ఘటిల్ల
గీ. కలయఁబూచిన కల్పవృక్షంబుచాయ, సరస వనపుష్పమాలికాభర సమగ్ర
విగ్రహముతోడ విలసిల్లు విప్రునెదుట, మందపోయాంద్ర కూరిమి మ్రానిపండు.

[ఆశ్వా. 2. ప 14.]

పుండరీకుని హృదయమునఁ బ్రతిబింబించు శ్రీకృష్ణుని స్వరూప మిచట ఎంతయు స్వభావసిద్ధమై యున్నది.

అక్క, తమ్ముఁడు నిగమశర్మ తమ్ముజూడ రానందులకెట్లు నిష్ఠురములాడు చున్నదో గమనింపుఁడు:—

శా. 'ప్రారంభించిన వేదపాఠమునకుఁ బ్రత్యూహ మూనంచునో
యేరా! తమ్ముఁడ! నన్ను జూడఁ జనుదే వెన్నాళ్లనోయుండి; చ
క్షూరాజీవయుగంబు వాచె నిసుగన్గోకున్కి; మీబావయుఁ
నీరాకల్ మదిఁగోరుఁ జంద్రుపొడుపుఁ నీరాకరంబుంబలెన్.' [ఆశ్వా. 3. ప. 33.]

ఇందు 'ఏరా తమ్ముఁడ! చక్షూరాజీవయుగంబు వాచె' అనునవి ఎంత స్వాభావికముగాఁ బడినవో గమనింపఁదగును.

నిగమశర్మ అక్క—

'చేటికానీతపీఠికాసీన యగుచుఁ, బద్మకర్ణికఁ గొలువున్న పద్మవోలె'.

ఉన్నదనుట ఆమెతీసిని, హితోపదేశముపట్లు ఆమెకుఁ గల సామర్థ్యమును వ్యక్తముచేయుచున్నది.

శ్వేతద్వీపములోని వైకుంఠపురములోని వనితలు ప్రళయకాలపు విష్ణువును సాకిన విధమును గనుఁడు.

సీ. 'జలధివీచీ వాత్యఁ జలిదాఁకెగా యని యక్కల నందంద యలమి యలమి
ప్రామట్టియా కొత్తి రాయిడిఁ బొందెఁగా యని సన్నపొత్తుల నునిచి యునిచి
వాపోయి వాపోయి వసివాడి యాఁకటఁ బెగడెఁగా యని యుగ్గు పెట్టి పెట్టి
పెనుదీకటులు గ్రమ్మ పెక్కైట వసియించి వెఱచెఁగా యని పుల్ల విఱిచి విఱిచి
గీ. మంచి లక్షణముల పుట్టుమచ్చవాఁడు, నేత్రములు విప్పనట్టి యీ నెత్రుగందు
వరద నేతెంచె నెవ్వారివాఁడొయనుచు, విలయహారిఁదెచ్చి పెనుతు ర్వీటిసతులు.

[ఆశ్వా. 3. ప. 156.]

మధుమదక్షీబ యగు నొక యువతిచేష్టితము నవలోకింపుఁడు.

సీ. దామోదరుఁడు యశోదాస్తన్య మానెడు నని మ్రొక్కి విరిగుత్తి నళి భ్రమింపఁ
బ్రోస్తులుసొచ్చెఁ గద్రూదేవి కిపుడని ప్రియమందు వేఱుగర్భిణిగుఱించి
పావనిగద నొచ్చె ఫణికేతు తొడలని నడలు నేనుఁగుచేత నరటు లొరుగ
బడబాగ్ని జడధి వెల్వడియెడునని చూపుఁ గానఁ బూచిన కింశుకము చెలులకు
గీ. శేషవృత మేరుశిఖరమనీషఁ బొగడు నంచకొఁగిట నున్న హేమాంబుజంబు
పూర్వమగు విన్కి మదివెడ వొడముదేర, మధుమదక్షీబ యగు నొక్క విధునిభాస్య.

[ఆశ్వా. 5. ప. 299.]

ఇట్టి వర్ణనల నెన్నింటినైనఁ జూపవచ్చును. గ్రంథము నామూలాగ్రముగఁ బరిశీలించినవారికి అవి అనగతములగును. మానవుల స్వభావమును, దేశ - కాల సంప్రదాయములను, కుటుంబపరిస్థితులను, నాగరకుల మనుకొనువారి నడవడులను, పెద్దలయెడఁ బాటింపవలసిన మర్యాదలను వర్ణించుటలో రామకృష్ణకవి యద్వితీయుఁడని చెప్పఁదగియున్నది. ఇతఁడు, వీతద్రచనమునకు మున్నే వైష్ణవుఁడుగా మాఱుటవలన నిందు ఎడనెడ వైష్ణవ సంప్రదాయములఁను కానవచ్చుచున్నవి.

గృహస్థాశ్రమపుటుత్కర్ష, వేదాంతవిద్యయొక్క యథార్థ స్వరూపము ఇందు లెస్సగా నిరూపింపఁ బడినవి.

పోలికలు.—

కవి యేదైన గ్రంథమును రచించినపుడు తనకంటెఁ బూర్వులగు కవుల ననుకరించుటగాని, అనుసరించుటగాని సహజము. శ్రీరామకృష్ణుని కవితయందు నట్టి పోలిక లుండవచ్చును. కాని అట్టి విందు మిక్కిలి స్వల్పము. గ్రహింపఁబడినవికూడఁ గ్రొత్తదనముతో విలసిల్లుటచే నవి అనుసరణములని చెప్పుటకు వలనుపడదు. ఇతఁడీ గ్రంథమున కవిస్తుతిలో వ్యాస, వాల్మీకి, నన్నయభట్టులనే పేర్కొనెను. కావున నాంధ్రకవులలో నొక్క నన్నయ్యభట్టే యీతనికి స్తుతిపాత్రమయ్యెననుట గ్రాహ్యము. కావున నీతని కే కవిరచనయెడ అభిమానమో వ్యక్తముకాకున్నది.

క. పాపటతెఱువున నడి నా, సాపుట ముక్తాఫలప్రచారంబై రా
థా పృథు వక్షోరుహముల, పైపైఁ బ్రథమోదబిందుపటలము నిగిడెన్. [ఆశ్వా. 4. ప. 27.]

అను పద్యము మహాకవి కాళిదాసు రచించిన కుమారసంభవములోని

'స్థితాః క్షణం పక్ష్మసు తాడికాధరాః పయోధరోత్సేధనిపాతచూర్ణితాః.
వలీషు తస్యాః స్ఖలితాః ప్రపేదిరే చిరేణ నాభిం ప్రథమోదబిందవః.

అను శ్లోకము ననుసరించుచున్నది. మూలముకన్న తెలుఁగున వర్ణనము విలక్షణముగ నున్నది. రాధసీమంత మొక మార్గమువలె నున్నదనియు, ముక్కొనను జాఱిన నీటిబిందువు ముత్యమువలె నున్నదనియు నిందలి విశేషములు.

మ. సురకర్మంది హిరణ్యదైత్యసుతు వ్యాసున్ శౌనకున్ శ్రీపరా
శరు రుక్మాంగదు నంబరీషు సరమాజానిన్ వసిష్ఠున్ బురం
దరపుత్రున్ శుకు దాల్భ్యు భీష్ము వెఱఁగొందంజేయు సద్భక్తిత
త్పరుఁ డీ పుణ్యుఁడు పుండరీకుఁ; డితనిన్ బాలింతు మేలీవులన్.' [ఆశ్వా. 4. ప. 104.]

అను పద్యము

శ్లో. 'ప్రహ్లాద నారద పరాశర పుండరీక వ్యాసాంబరీష శుక శౌనక భీష్మదాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వసిష్ఠ విభీషణాద్యాన్ పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి'

అను శ్లోకమున కనువాదమనుట స్పష్టము.

'ప్రకృతి మధురంబులకు వేషరచన లేల? [ఆశ్వా. 5. ప. 150.]

అనుదానికి 'కిమివహి మధురాణాం మండనం నాకృతీనాం' అను శాకుంతలములోని పద్యపాద మాధారము కావచ్చును.

'నిమ్నాభిముఖమైన నీటి నెవ్వాఁడోపు: ద్రిప్పి యొప్పగుచోటఁ దిరుగుజేయ? [ఆశ్వా.5. ప. 229.]

అనుదానికి, కుమారసంభవమునందలి

'క ఈప్సితార్థస్థిరనిశ్చయం మనః పయశ్చ నిమ్నాభిముఖం ప్రతీపయేత్?'

అనునది మూలము.

'అస్త్యేత దన్యసమాధి భీరుత్వం దేవానాం-' అను శాకుంతలమునందలి వచనము ననుసరించియే

'.....తపముఁ గావించువారిఁ గనిన తలయేర్చుఁగాదె యాఖండలునకు.'

[ఆశ్వా. 5. ప. 231.]

అని కూర్పఁబడినట్లు తెలియుచున్నది.

ఆంధ్రకవులలో శ్రీనాథకవి సార్వభౌముని పోలిక లిందు కొన్ని కానవచ్చు చున్నవి. ఇందలి నిగమశర్మోపాఖ్యానము శ్రీనాథుని సుకుమారచరిత్రఁబోలియున్నది.

సీ. 'చటివోని గడితంపుఁజఱుత చౌకంబుల తొగరుఁబుట్టము కచ్చుఁదొడివి కట్టి'

[క్రీడాభిరామము. పుట. 44.]

పైదానిని రామకృష్ణుఁడు 'కట్టిరి చిఱుతచౌకముల క్రొంబుట్టములో' [పాండు. ఆ. 3. ప. 74] అని గ్రహించినాఁడు.

'తాను నెట్టిక సీలుతగాని లేదు' [క్రీడాభిరామము. పుట. 48.]

పొట్టి నెట్టికసీల దిట్టపడుచు' [పాండు. ఆ. 4. ప. 179.]

".....గుడిలోనుండియు, గుడిపాలను దీసె వీఁడు....." [క్రీడాభిరామము. పుట. 82.]

'గుడినుండి గుడిపాళ్లు తీయుకరణి' [పాండు. ఆ. 3. ప. 68.]

'ముదిత చన్నులు పొగలేని మూర్ఖరములు' [క్రీడాభిరామము. పుట. 86.]

పొగలేని మూర్ఖరంబులు, మగువల పాలింట్లు భోగమహనీయఁబుల్' [పాండు. ఆ. 4. ప. 9.]

శ్రీనాథుని 'పంచారించు' పదము (పాండు. ఆశ్వా. 3. ప. 179.] 'మిసిమిం తుఁడు' అనునదియు [పాండు. ఆ. 2. ప. 29] ఇందును గానవచ్చుచున్నవి.

అల్లసాని పెద్దనామాత్యుని 'అచటఁబుట్టిన చిగురుఁగొమ్మైనఁ జేవ' (మనుచరి త్రము) అనునది 'చిగురుఁ గొమ్మయుంజేగయ్యె' (పాండు. ఆశ్వా. 4. ప. 2.) అని యిండుగ్రహింపఁబడినది. పరికించినకొలఁది నిట్టి పోలికలు కానవచ్చుచుండును.

గ్రంథసంస్కరణము:—

పాండురంగమాహాత్మ్యము వ్యాఖ్యానాపేక్షగల ప్రౌఢప్రబంధమై యున్నను, ఇంతవఱకును శ్రీమాన్ తెన్నేటి శ్రీరంగాచార్యులుగారి టుప్పీక తప్ప వేఱొక టీక వెలువడలేదు. శ్రీరంగాచార్యులుగారు తమటీకతోఁ బ్రకటించిన గ్రంథముతప్ప వేఱు పూర్తి ముద్రణము వెలువడలేదు. ఆ గ్రంథమైదు కూర్పులు పొందినది. తొలికూర్పున నేరితినున్నదో చివఱికూర్పునను అట్లే యున్నది. గ్రంథ మునఁ గల పద్యములలో సగమునకుఁ బైగా అపపాఠములతోఁగూడి యుండు టచే సమన్వయము కుదురకున్నది. టీకయు నట్టి మూలము ననుసరించియే వ్రాయఁ బడుటవలన దానివలనఁ గవిహృదయము నెఱుఁగుట కవకాశము లేకున్నది.

ఒకప్పుడీప్రబంధమునందలి యొక ఘట్టమును మన్మిత్రులును, భారతీ పత్రికా భూతపూర్వ సంపాదకులును అగు శ్రీగన్నవరపు-సుబ్బరాయశర్మగారు నాయెదుట చదువుట తటస్థించినది. శ్రీరామకృష్ణకవి కవితాలహరి మమ్మానంద రసమున ముంచి వైచినది. ఈగ్రంథమునెడ నాకు గొప్పగౌరవమేర్పడినది.

అంతకుఁ గొలఁది దినములక్రిందటనే నేను వ్రాసిన కావ్యాలంకార సంగ్రహటీకను శ్రీసుబ్బరామయ్యగారు చూచుట జరిగినది - కాన, ఆ విధముగనే పాండురంగమాహాత్మ్యమునకుఁ గూడ టీక వ్రాయవలెనని వారు సమయమునఁ బ్రోత్సహించిరి. మూలమునఁ దప్పులు చాల ఉన్నవనియు, మూలమును సంస్కరించినఁ గాని టీక వ్రాయుట అసాధ్యమనియు తెల్పితిని. పిదప శ్రీసుబ్బరామయ్యగారి సాయమునఁనే ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని మూఁడు వ్రాఁతప్రతులతో ముద్రితప్రతిని సరిపోల్చి పాఠములు సేకరించితిని. కాని కొన్ని యాటంకములవలన కొన్నియేండ్లపా టా ప్రస్తావనయే లేకపోయినది.

ఒకప్పుడు నేను వేసవిసెలవులను శ్రీకాకుళముజిల్లాలోని నరసన్నపేటలో గడపవలసి వచ్చినది. అపుడీ పాండురంగ మాహాత్మ్యమును ముద్రితప్రతి ననుసరించియే సమన్వయము చేసికొనుటకు యత్నించితిని. వ్రాఁతప్రతులలోని పాఠముల నెక్కించుకొన్న ప్రతియు నా సమయమున నాయొద్ద లేదు. నా యీప్రయత్నమున కప్పుడాయూర నుండిన ఆప్తమిత్రులు, సంస్కృతాంధ్ర భాషావాజ్మయ నిష్ణాతలు శ్రీసామవేదుల సీతారామశాస్త్రిగారును, విద్వాన్ శ్రీ కట్టి వేంకటసుబ్బరావుగారును మిగుల సాయపడిరి. పెక్కుచోట్ల శ్రీరంగాచార్యులుగారిచ్చిన యర్థములు కుదురకపోవుటయేకాక విపరీతమగు నర్థముల నిచ్చుటయుఁ గానవచ్చెను. పిదపఁ జెన్నపురికి వచ్చి వ్రాఁతప్రతులలోని పాఠములను సంప్రతించుచు మూలమును సంస్కరించి, శుద్ధప్రతిని వ్రాయఁ దొరకొంటిని. ఈ విషయమున క-చ-ట-త-అను ప్రతులలోని పాఠములను, ఆ యా సందర్భముల ననుసరించి గ్రహించి, పాఠాంతరముల నధస్సూచికయందు ఇచ్చితిని. ఇందు క. గుర్తుగలది శ్రీవేంకటేశ్వరము వారు ప్రకటించిన ముద్రితప్రతి. మిగిలినవి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము నందలి వ్రాఁతప్రతులు. మఱియు నియ్యెడ విసుగుచెందక శబ్దరత్నాకరమునుండియు, సూర్యరాయాంధ్రనిఘంటువునుండియు పాండురంగమాహాత్మ్యమునుండి గ్రహించిన గ్రంథభాగములను పరిశీలించి, ఆ పాఠములను సంప్రతించితిని. ఇట్లొనర్చి మూలమును సరిచేసి టీకను వ్రాయ దొరకొంటిని. తొట్టతొలుత, నేఁజేసిన పరిశ్రమను కొంచెము లోకమునకు వెల్లడించుటకై 'పాండురంగమాహాత్మ్యము - పాఠపరిశీలనము' అను శీర్షికతో నొక వ్యాసమును వ్రాసి ప్రకటనార్థము 'భారతి'కిఁ బంపితిని. నేను పయి గ్రంథమునకు టీక వ్రాయుచున్నట్లు అందు తెలిపితిని. సంపాదకులు నా వ్యాసమును దయతో ప్రకటించిరి (భారతి తారణ - శ్రావణసంచిక.)

కాని కొంతభాగమును—అనఁగా నేను టీక వ్రాయుచున్నసంగతి మున్నగు విషయములు కలదానిని విడిచివేసిరి. వారట్లొనర్చుటకుఁ గారణము తెలియదు. కాని ఆ వ్యాసము ప్రకటింపఁబడినపిదప - పాండురంగ మాహాత్మ్యమునకు టీక: వ్రాయవలెనని జాబులు వ్రాయుచుఁ గొందఱు నన్ను ప్రోత్సహించిరి. ఇట్టి ప్రోత్సాహముల మూఁతగాఁ గైకొని టీకను పూర్తిచేసితిని.

టీకారచన:—

ఇయ్యది పెద్ద గ్రంథము; మఱియు ప్రౌఢ ప్రబంధము; వైష్ణవసంప్రదాయ విషయములతో వెలయు నుద్గ్రంథము. నిఘంటువులలో లేని పదములు ఇందుఁ జాలవఱకును గలవు. వేదాంత విషయములు, మంత్ర శాస్త్రవిషయములు నెడనెడఁ గలవు. చాల పద్యములు గూఢార్థములతో నిండి యున్నవి. ఇట్టి గ్రంథమునకు టీకను వ్రాయుట సామాన్యకార్యము కాదు. అయినను సాహసించి యీ పనికి దొరకొంటిని. కొంతవఱకును వాఙ్మయమునఁ బరిశ్రమ చేసినవారే యీ గ్రంథమును పఠింతురు కావున అట్టివారి కుపయుక్తమగు రీతిని టీక సంగ్రహముగాఁ గూర్పఁబడినది. చివఱఁ బద్యసూచికయుఁ జేర్పఁ బడినది. అవసరమని తోఁచినపట్ల మాత్రము టీకలో పదముల కర్థము, తాత్పర్యము నీయఁబడినవి. కొన్నియెడల శబ్దార్థముకాక, భావార్థము చూపఁబడినది. అభిప్రాయభేద మున్నపట్ల టీకలో శ్రీరంగాచార్యులుగారి టీకాభాగము, కొన్నియెడల అందలి యౌచిత్యానౌచిత్యములు చూపఁబడినవి. టీక కొన్ని యెడల అన్వయముఖమున నున్నది. కొన్ని యెడల శబ్దముల కవి యున్నవిధము ననే అర్థ మీయఁబడినది. కావలసిన గ్రంథములు లభింపనందున బీజాక్షరములను వివరించు మంత్ర శాస్త్ర విషయములు వివరింపఁబడ లేదు. కొన్నిచోట్ల సందేహాములుండియే పోయినవి. 'అలవోక' అను పద్యవిషయము (పుట 69) 'లోనింటి బోన మూసి' (పుట 242) 'ఉడ్డపొడలు' (301) 'దీప్యన్మూర్తులై తత్తనూగ్రామం బెక్కిరి' (పుట 324) 'కసరి పైవచ్చు రాళ్లపై గాలివాన' (పుట 349). ఇట్టి వానిని సహృదయులు విమర్శించి నిర్ణయింతురు గాక!

గ్రంథరచన యెంత కష్టమో, దానిని ప్రకటించుట అంతకంటె పదిరెట్లు శ్రమము. అందును కాగితపుకఱవు - పనివాండ్రకొఱత-ఎక్కువగా నున్న యీ కాలములో ఇట్టి పెద్దగ్రంథమును ప్రకటించుట అసాధ్యము. అయినను శ్రీవావిళ్ల సంస్థవారి గ్రంథమును మేలుకాగితములపై చక్కఁగా ముద్రింపఁ బూనుకొనుట ప్రశంసనీయము. ఈయుద్గ్రంథము విషయమున నేను చేసిన పరిశ్రమను విని, పయి సంస్థకధిపతులు, భాషోద్ధారకులును, విద్వద్వతంసులు నగు శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులు గారు నాయం దాదరము చూపి దీనిం బ్రకటింపఁబూనినందులకు, వారి కనేక ధన్యవాదములు.

భాషాసేవకుఁడు
బులుసు వేంకటరమణయ్య
ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు,
కొల్లేటి హైస్కూళ్లు, ట్రిప్లికేను.

చెన్నపురి
28-4-52

వి ష య సూ చి క

విషయము.		పుట.
ప్రథమాశ్వాసము	...	1—63
శ్రీకృష్ణప్రార్థనాదికము	...	1
కృతిపతి వంశావతారాభివర్ణనము	...	9
షష్ట్యంతములు	...	22
కథా ప్రారంభము	...	24
కాశీపుర వర్ణనాదికము	...	24
అగస్త్యమహాముని సభార్యుఁడై సామిమలకు వెడలుట	...	32
ద్వితీయాశ్వాసము	...	64—127
శివుఁడు పార్వతీకుమారులకుఁ బౌండరీకక్షేత్రమాహాత్మ్యంబుఁ దెల్పుట	...	64
పుండరీకమహాముని చరిత్రము	...	65
తృతీయాశ్వాసము	...	128—196
నిగమశర్మోపాఖ్యానము	...	129
శ్రీకృష్ణావతారచరిత్రము	...	183
శ్రీరాధాదేవీచరిత్రము	...	185
చతుర్థాశ్వాసము	...	197—287
కాకము-హంస-చిలుక-పాము-తేనెటీఁగ-ఆవు మోక్షమునొందినకథ	...	237
సుశీల యను పతివ్రతచరిత్రము	...	239
పంచమాశ్వాసము	...	288—366
ధర్మరాజు తమ్ములతోఁగూడఁ బౌండరంగక్షేత్రమునకుఁ బోయినకథ	...	295
సుశర్మోపాఖ్యానము - పద్మతీర్థప్రభావము	...	304
అయుత, నియుతులను మునికుమారుల చరిత్రము	...	325
పద్యసూచిక	...	
సువర్ణములు	...	

శ్రీరస్తు

పాండురంగమాహాత్మ్యము

ప్రథమాశ్వాసము

శ్రీకృష్ణప్రార్థనము

కాంతామణిఁ గన్గొంఁగి మది ధాత్రిక [1]మంచిన [2]దద్రుచి శ్రీకాదంబిని మీఁది కుబ్బె ననఁగా శ్రీ[3]వత్సముం దాల్చి ము ల్లోకంబుల్ [4]పొదలించు కృష్ణుఁడు దయాళుం డేలు శ్రీవైష్ణవ స్వీకారార్హ విరూరిపట్టణపతిక వేదాద్రిమంత్రీశ్వరున్. 1

టీక. శ్రీకాంతామణిక = లక్ష్మీదేవిని; కన్గొంఁగి = వంచించి; మదిక = హృదయమున; ధాత్రిక = భూదేవిని; మంచినక = (ఉంచి) గౌరవింపఁగా; తద్రుచిశ్రీకాదంబిని = మేఘమాల వలె నల్లనైన ఆ భూమియొక్క కాంతిపుంజము; మీఁదికి = ఎదపైకి; ఉబ్బెననఁగాక = పొంగెనో యనునట్లు. [విష్ణువుయొమ్ముపైనున్న పుట్టుమచ్చ, అతఁడు హృదయములో దాచి యుంచిన భూదేవి కాంతిపుంజమో యనునట్లున్నదని ఇచ్చట ఉత్ప్రేక్షింపఁబడినది.] పొదలించు = వృద్ధిఁబొందించు; శ్రీవైష్ణవస్వీకారార్హక = శ్రీవైష్ణవులచే (సమానగౌరవమర్యాదలతో) స్వీకరింపఁదగినవానిని.

[ఈ గ్రంథమునవతారికఁబట్టి వేదాద్రిమంత్రివంశీయులు తొలుత నియోగిబ్రాహ్మణులైనట్లును, వైష్ణవమును పుచ్చుకొన్నట్లును తెలియుచున్నది.]

[పూర్వటీకలో ఇచట 'తత్క్షితిశ్రీకాదంబిని = ఆ భూమియొక్క కాంతిసంపద యనెడి మేఘపఙ్క్తి' అని యున్నది.]

లక్ష్మీప్రార్థనము

సీ. అవతార[5]మునందె నేయఖిలైకజనయిత్రి కలశరత్నాకరగర్భసీమఁ
దోఁబుట్టు వయ్యె నేతులితకాంచనవర్ణ వెలఁదివెన్నెలకాయు వేల్పునకును
బాయకయుండు నే పరమపావనమూ[6]ర్తి చక్రిబాహామధ్యసౌధవీథి
నభిషేకమాడు నేయభివర్ణితాచార దిగ్గజానీతమా తేటనీట
తే. నవనిధానంబు [7]లేదేవి [8]జవళి సరకు, లమ్మహాదేవి శ్రీదేవి యాదిలక్ష్మి
సరసశుభదృష్టి రామానుజయ్యసుతుని, నాదరించు విరూరి వేదాద్రినాథుఁ. 2

టీక. కలశరత్నాకరము=పాలసముద్రము; తులితకాంచనవర్ణ = పుటము పెట్టిన బంగారుచాయ కలది. వెలఁదివెన్నెల = స్వచ్ఛమైనవెన్నెల; చక్రిబాహామధ్యసౌధవీథిక = విష్ణువుభుజములనడుమ

---

1. చ. నించినన్. ట. మించినన్. త. మించెనా. 2. క. దత్క్షితి. చ. దద్రుచి. త. దదృగి (ధృతి?) 3. ట. శ్రీపత్రమున్. 4. త. మొదలించు. 5. ట. మంద. 6. ట. మూర్త్య. 7. ట. లైదివి 8. చ. జవళి. క. జవణి.

నుండు ఱొమ్మునియెడు భవనప్రదేశమున; అభివర్ణితాచార = కొనియాడఁబడిన యాచారముకలది; నవ, నిధానంబులు = మహాపద్మము, పద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, వరము నను తొమ్మిది నిధులును; జవళిసరకులు = అంగడివస్తువులు. ఇందు లక్ష్మీదేవి సౌభాగ్యము వర్ణింపఁబడినది; కాన ఉదాత్తాలంకారము.

బ్రహ్మస్తుతి

ఉ. మాద్రికి మీరు నంచవెలిమావుపయిన్ [1]మురువైన జోదుచే
భద్రమయాత్మచే భువనపాలనఖేలనుచే సరస్వతీ
ముద్రితవక్త్రచేత నలుమోమువలేలుపుచే విరూరివే
దాద్రిచమూవిభుండు గను నాయువు శ్రీయు నిరంతరాయమున్. 3

టీక. మాద్రికిన్, మీరు = మాదిరినతిక్రమించు - అనగా సాటిలేని; అంచవెలిమావుపయిన్ = తెల్లని హంసవాహనముపయి; మురువైన, జోదుచేన్ =సుకుమారియైన యోధుఁడగు బ్రహ్మవలన; భువన పాలనఖేలనుచేన్ = లోకములను పాలించుట యను ఆటలనాడువానివలన; చమూవిభుండు = సేనాధిపతి; నిరంతరాయమున్ = విఘ్నములు లేనట్లుగ; కనున్ = పొందును (గాత.)

ఇచట పంచమ్యర్థమున 'చేన్'అని తృతీయావిభక్తి వాడఁబడినది.

సరస్వతీస్తుతి

శా. కద్రూజాంగదుతోడఁబుట్టువు శరత్కాదంబినీచంద్రికా
[2]జిద్రూపాంచిత పద్మగర్భముఖ[3]రాజీవావళీహంసి వ
ర్ణద్రాక్షాఫలకీరి శారద కృపన్ రామానుజామాత్మ్యవే
దాద్రిస్వామికి నిచ్చు నిచ్చలును విద్యాబుద్ధివాక్సిద్ధులన్. 4

టీక. కద్రూజాంగదుతోడఁబుట్టువు = పాములు భుజకీర్తులుగాఁ గల శివునికిఁ దోఁబుట్టువు; (శివుఁడు, సరస్వతి బ్రహ్మకు అపత్యములు.) శరత్కాదంబినీ, చంద్రికా, జిద్రూపాంచిత = శరత్కాల మేఘమును, వెన్నెలను అతిక్రమించు తెల్లనిరూపమున నొప్పారునది - సరస్వతీదేవి సర్వశుక్లయని ప్రసిద్ధి. పద్మగర్భముఖరాజీవావళీహంసి = పద్మము తల్లిగాఁగల బ్రహ్మయొక్క ముఖములనెడి తామరల గుంపున విహరించు ఱేడుహంస; వర్ణద్రాక్షాఫలకీరి=వర్ణములనెడి ద్రాక్షాఫలములకు చిలుక; అలం: రూపకము.

ఇఁట పూర్వటీకలో 'చిద్రూపాంచిత = జ్ఞానస్వరూపముచేత ఒప్పునది' అని యున్నది. ఆ పాఠము, అర్థమును సరికావు.

శివస్తుతి

ఉ. ఈచిగురాకు నీప్రసవ మీపువుదేనియ యెంత యొప్పెడిన్
జూచితిరే యటంచుఁ దనచుట్టు శుకాదులు గొల్వఁగాఁ గప
ర్దాచితచంద్రగాంగజలమైన శివాహ్వాయకల్పశాఖి వే
దాచలమంత్రికీర్తికలశాబ్ధిని వెన్నెలమాడ్కిఁ జూచుతన్. 5

---

1. త. మురవైన. 2. క. చిద్రూపాంచిత. చ. త. జిద్రూపాంచిత. 3. ట. రాజీవాళీ హంసంబు.

టీక. ప్రసవము = పుష్పము; ఒప్పెడిన్ = బాగున్నవో; శుకాదులు = చిలుకలు మొదలగు పక్షులు, శుకుఁడు మొదలగు మునులును; కపర్దాచితచంద్ర గాంగజలము = జటాజూటముచేఁ గప్పఁబడిన చంద్రుఁడు, గంగాజలము కలది. శివాహ్వయకల్పశాఖి = శివుఁడనెడి కల్పవృక్షము; వేదాచలమంత్రి కీర్తికలశాబ్ధిని = వేదాద్రిమంత్రియొక్క కీర్తి యనెడి పాలసముద్రమును; [కీర్తి తెల్లని దగుటచే దానికి పాలకడలితోడి సామ్యము.] వెన్నెలమాడ్కిన్ = చంద్రకాంతితో సమానముగా - ఆదరపూర్వకముగా ననుట. చంద్రాదులు పాలకడలిలోఁ బుట్టుట వ్యక్తము. అలం. క్రమము, రూపకము.

పా ర్వ తీ స్తు తి

ఉ. చిద్రసవేది యా మొదమచిల్కకు విష్ణుసహస్రనామముల్
ముద్రతి [1]మోవి మోవి నిడి ముక్కుచు గోరున మేన దువ్వుచున్
భద్రనిధానమై వెలయు పర్వతకన్య విరూరిమంత్రి వే
దాద్రికి విష్ణుభక్తి మహిమాతిశయం బనయంబు నీవుతన్. 6

టీక. చిద్రసవేది=చిదానందసారము నెఱింగినది; ముద్రతిన్=సంతోషముతోడి యాసక్తితో; మోవి, మోవి నిడి = తనపెదవిని దాని ముక్కుపై నుంచి; ముక్కుచున్ = మాటలు నేర్చుచు; భద్రనిధానమై = శుభములకు గనియై; విష్ణుభక్తిమహిమాతిశయంబు = విష్ణుభక్తియొక్క గొప్పతనమును; (దానివలనఁ గల్గు నైహికాముష్మికఫలములననుట.]

విష్వ క్సే న ప్రా ర్థ న ము

సీ. సూత్రవతీదేవి సొబగుపాలిండ్లపై మలుపచ్చిగంధంపు [2]వలపుతోడ
శిరసులు వంచు నిర్జరకోటిఁ బనిగొను తపనీయవేత్రహస్తంబుతోడఁ
బని యేమి యని విన్నపము సేయు సుమనోహ[3]రములైన దివ్యాయుధములతోడ
బ్రహ్మాండకోటుల పాలుపత్తెములెల్లఁ గనియు[4]న్న నిద్దంపుమనసుతోడ
తే. శార్ఙ్గి రెండవమూర్తియై జగము లేలు, మునిమనోహారి శ్రీసేనము[5]దలియారి
చేయుపనులెల్ల సఫలముల్ చేయుఁగాత, [6]మలరి రామానుజయ్య వేదాద్రిపతికి.7

టీక. సొబగు = అందమైన; మలుపచ్చిగంధంపువలపుతోడన్=కొంచెము తడియారిన చందనపుఁ బరిమళముతోను; విష్వక్సేనుని భార్య సూత్రవతీదేవి; ఆమెపాలిండ్లపై పూయఁబడిన చందనము ఆలింగన సమయమున నాతని వక్షమున కంటుకొని పరిమళించుచున్నదని భావము. పనిగొను = ఆజ్ఞాపించు; నిర్జరకోటి = దేవతలగుంపు; తపనీయవేత్రహస్తంబు = బంగారు బెత్తమును పట్టుకొనిన హస్తము; పాలుపత్తెములు = అధికారములు; కనియున్న = గ్రహించిన; నిద్దంపు=నిర్మలమైన; శార్ఙ్గి = విష్ణువు; సేనముదలియారి = సేనాధిపతి - విష్వక్సేనుఁడు; అలరి = సంతసించి.

గ రు డ స్తు తి

శా. మోదం దారధరాధరంబు గల యా మేరున్న గంజాలి త
ద్వాదృక్తుండరుచిం దలిర్చు ఖగయూథస్వామి హేమప్రభా

---

1. క. మోము. చ. మోవి. 2. చ. వలువతోడ. 3. క. మనోరథములయిన. చ. మనోరథ ములా. 4. క. కనియున్కి. చ. కనియున్న. 5. త. మొదలియారి. 6. ట. యలరి.

ప్రాదుర్భావశుభప్రభుండు మనుచుఁ రామానుజామాత్య శ్రీ
వేదాద్రీశు విరూరిమందిరు జగద్విఖ్యాతకీర్తీశ్వరున్. 9

టీక. మీఁదట = మీఁదిభాగమున; తారధరాధరంబు = వెండికొండ - కైలాసము; నగంజాలి= తిరస్కరింపఁగలిగి - సరిపోలి; తత్తాదృక్తుండరుచిఁ = సాటిలేనిముక్కుసొరుచే; తలిర్చు = ప్రకాశించు; ఖగయూథస్వామి = పక్షిగుంపునకు రాజు - గరుత్మంతుఁడు; హేమప్రభాప్రాదుర్భావశుభప్రదుండు = బంగరుకాంతివలనఁ గలుగు శుభములనిచ్చువాఁడు. [గరుడదర్శనమువలన మేల్లు కలుగునని ప్రసిద్ధి] గరుడుఁడు బంగరుచ్ఛాయవాఁడు; అతని ముక్కుమాత్రము తెల్లగానుండును.

పూర్వటీకలో 'తత్తాదృక్తుండరుచిఁ = దానిని పోలిన ముక్కుయొక్కప్రకాశముతో' అని అర్థమాయఁబడినది; అది సరికాదు. తత్తాదృక్శబ్దమునకు 'సాటిలేని'దని యర్థము. ఈ పద మీగ్రంథమున చాలసార్లు వాడఁబడినది. అలం. ఉపమ.

అనంతస్తుతి

సీ. ధరణీభరమునఁ [1]దాల్చు తన [2]చేవ యంతయు భుజపరిష్వంబులఁ బొంకపఱచి
మునుమిన్కుగని యైన తనప్రజ్ఞ యంతయు మతివిశేషమునందు మస్తరించి
వైకార్యివళమైన తనచిత్తమంతయు [3]నియమగౌరవమున నిష్పటించి
[4]తనుపు వెన్నెల గాయు తన [5]మూర్తియంతయుఁ గీర్తివైభవమునఁ గీలుకొలిపి

తే. శేషుఁ డఖిలప్రపంచ విశేషశాలి, నిత్యముక్తుల కాద్యుఁడై నిలుచు మేటి
చారుచారిత్ర రామానుజయ్యపుత్రుఁ, గరుణ వేదాద్రిమంత్రిశేఖరుని మనుచు.

టీక. ధరణీభరము, తాల్చు = భూభారమును వహించు; చేవ = బలము; భుజపరిష్వంబులఁ = అడ్డుగడియలవంటి భుజములయందు; పొంకపఱచి = జతపఱచి; మునుమిన్కుగని = వేదముల కునికిపట్టు; మస్తరించి = ఐక్యముచేసి; నివ్వటించి = వ్యాపింపఁజేసి; కీలుకొలిపి = లగ్నము చేసి; తనుపు వెన్నెల = నిండువెన్నెల; నిత్యముక్తులు = నిత్యులు, ముక్తులును; అనంతుఁడు, గరుడుఁడు, విష్వక్సేనుఁడు మొదలగువారు నిత్యులు; సంసారమునుండి విడువడి మోక్షమును పొందినవారు ముక్తులు; ఆద్యుఁడు = మొదటివాఁడు.

కవిస్తుతి

క. పుట్టకుఁ బుట్టెడు వేళం, దిట్టపు [6]నునుపచ్చి పుట్టతేనియచవితోఁ
[7]బుట్టె నన నమృత ముట్టెడు, పుట్టనిసువుసత్కవిత్వములు వర్ణింతున్. 10

టీక. పుట్టకుఁ బుట్టెడు వేళఁ = పుట్టనుండి పుట్టినపుడు; నునుపచ్చి = మిక్కిలిపచ్చిగానున్న; అమృతము, ఉట్టెడు=తేనెలొలుకు; పుట్టనిసువు = వాల్మీకి. అలం. ఉత్ప్రేక్ష.

క. ఇట్టాడరాని యాగము, [8]ఘట్టమునకు నడవ యచ్చుకట్టిన మునిరా
ట్పట్టాభిషిక్తుఁ దపముల, [9]పుట్టిన నెలవయిన వ్యాసమునిని [10]నుతియింతున్. 11

---

1. చ. తాళు. 2. చ.చేగ. 3. క. నినుచుగౌరవమున. 4. క. తనువు. చ. తనుపు. 5. చ. కీర్తి. 6. చ. గోనుపచ్చి. త. గోపచ్చి. 7. చ. బుట్టి. 8. చ. గట్టుపలుకు. 9. చ. పు. 10. క. వర్ణింతుఁ; చ. నుతియింతున్.

టీక. ఇట్టాడరాని = చెప్పటకు శక్యముకాని; ఆగమఘట్టమునకుఁ = వేదము లను రేవునకు; నడవ = (దిగుటకు వీలగు)మార్గము; అచ్చుకట్టిన = ఏర్పఱచిన; నెలవు = చోటు.

వ్యాసమహర్షి ఆమ్నాయములసారమును సర్వజనసుగమముగ భారతమున వివరించెనని భావము.

తే. వ్యాసవాల్మీకి ముఖసూ క్తివైభవముల, నేర్పు మీఱంగ నిజకావ్యదర్పణముల
సరసమానసముల నేఱుపఱచు కీ ర్తి, ధవుల నన్నయభట్టాదికవులఁ దలఁతు[1]. 12

టీక. వ్యాస...వముల్ = వ్యాసుఁడు, వాల్మీకి మొదలగువారి కవితాచమత్కారములను; నిజకావ్యదర్పణముల్ = అద్దములవలె నున్న తమకావ్యములపలన (కావ్యములమూలమున); సరస మానసముల్ = రసికుల మనస్సులందు; కీర్తిధవుల్ = కీర్తికాంతకు భర్తలైనవారిని. అద్దములందు ప్రతిఫలించిన వస్తువులు మనకు బాగుగ కన్పించినట్లు నన్నయాదిమహాకవులు తమకావ్యములందు వ్యాసాదికవుల కవితాచమత్కారములను ప్రతిఫలింపఁజేయఁగా, అవి రసికుల మనస్సులందు బాగుగ నిరవుకొనునని భావము.

'కావ్యదర్పణముల' అనుటచే 'వ్యాసవాల్మీకిముఖ' అనుచోట తదనుగుణముగ 'ముఖ'పదము చమత్కరింపబడినది. అలం. రూపకము.

సత్కవిప్రశంసాదికము

ఉ. చాటుకవిత్వతత్త్వరససాగరపారగులయ్యు సత్కవుల్
పాటిగఁ బట్టి విందు రొకపాటివి కా [2]వన కన్యకావ్యముల్
కైటభవైరి యీవతశిఖామణి [3]శ్రీసతిఁ [4]బేరురంబునన్
[5]మాటియు నీటికెంపు బహుమానము[6]నం బతకంబు సేయఁడే[7]. 13

టీక. చాటు...పారగులు = ఇంపైన కవిత్వతత్త్వపు రసమనెడు సాగరముయొక్క అంతము చూచినవారు-సరసకవిత్వమర్మముల నెఱిఁగినవారు; పాటిగఁబట్టి=తక్కినవానితో సముగాఁబోల్చిజూచి; ఒకపాటివి = సామాన్యమైనవి; కైటభవైరి = విష్ణువు; యీవతశిఖామణి = యువతీసమూహమున శ్రేష్ఠురాలు; మాటియున్ = మఱుగుపఱచియుం-నిత్యానపాయినిగా నుంచుకొనియుఁ; నీటికెంపున్ = కౌస్తుభమణిని; బహుమానమునన్ = గౌరవముతో; పదకంబుఁజేయఁడే = హారమునడుమ నుండెడు బిళ్ళగాఁ జేయలేదా? అలం. దృష్టాంతము.

తే. తప్పు గలిగినచోటనే యొప్పుగలుగు, [8]సరసకవితావ [9]శోక్తులసరణియందుఁ
[10]గప్పు కలిగిన నీహారకరునియందు, నమృతధారాప్రవాహంబు లడరుఁగాదె. 14

టీక. సరసకవితావశోక్తుల సరణియందున్ = రసపంతమగు కవిత్వమును జెప్పుచుండు ధోరణిలో; కప్పు = నలుపు-మచ్చ; నీహారకరునియందున్ = చంద్రునియందు; అడరుఁగాదె = వ్యాపించి యుండునుగదా!

[ఈపద్యమున 'సరసకవితావశోక్తులసరణియందు' అనుటకు మాఱుగా 'అరసికావళికవితల యవగుణముల' అని దిద్ది కుకవులుండుటఁబట్టియే సుకవులకుఁ బేరు ప్రతిష్ఠలు కలుగుచున్నవని కొందఱర్థము

---

1. చ. దలచి. 2. చ. గాదనక. 3. త. శ్రీపతి. 4. క. పేరురంబు. త. బేరురంబు. వీ. చ. మాట. 6. క. గం. చ. నం. 7. క. సేయరే. చ. సేయఁడే. 8. త. నరసికావలె కవితలయవగుణములు. 9. చ. వచోక్తుల. 10. త. సరసకవితావశోక్తులసరణియందు.

చెప్పుచున్నారఁ. కాని అట్టిపాఠాంతరము ముద్రితప్రతులలోఁ గానరాకున్నది; అయ్యది పద్యపూర్వోత్తర భాగమునుబట్టి పొందుపడునట్లును తోఁచదు.] అలం. దృష్టాంతము.

తే. కాన దోషాత్ము లయిన దుష్కవులకతన
గరిమ వహియించుఁ [1]గవిరాజు కావ్యమహిమ
బహుళపక్షంబు చీఁకటి బహుళ మగుటఁ
జాయవెన్నెల తరితీపుసేయుకరణి. 15

టీక. గరిమ = గొప్పతనము; బహుళపక్షంబుచీఁకటి = కృష్ణపక్షమందలి చీఁకటి; బహుళ మగుటఁ = ఎక్కువయగుటచేత; చాయవెన్నెల = పండువెన్నెల; తరితీపుచేయుకరణిఁ = ప్రీతిని కలిగించునట్లు. అలం, ఉపమ.

వ. అని నిఖిలభువన [2]ప్రాథాన్యధన్యంబులగు [3]మాన్య [4]ద్వైవతంబుల [5]ప్రభావం బులు గొనియాడి, రూఢిమెఱయు కవివృషభుల [6]నభినుతించి, యుదంచితంబగు కవిత్వాతత్త్వంబునం గల[7]గరిమంబుఁ బరిశీలించి, వంచకులగు కొంచెపుంగవుల రవళి యదలించి, పంచాశత్కోటివిస్తీర్ణం బగు నర్ణవమేఖలావలయంబునం గల పరమవైష్ణవరత్నంబులకుఁ బ్రయత్నపూర్వకంబుగ నభివందనం బాచరించి. 16

టీక. వంచకులు = మోసగాండ్రు; కొంచెపుంగవుల = కుకవులయొక్క; రవళి = ధ్వని-అఱపు; రూఢి = ప్రసిద్ధి; అర్ణవమేఖలావలయంబు = భూమండలము; అభివందనంబు = నమస్కారము.

క. వాక్కాంతాశ్రయు[8] భట్టరు, చిక్కాచార్యుల మహత్తు శ్రీగురుమూర్తిన్
నిక్కపు భక్తి భజించెద, నిక్కావ్యకళాకలాప మీడేఱుటకున్. 17

టీక. వాక్కాంతాశ్రయుఁన్ = సరస్వతి కాశ్రయమగువానిని - గొప్ప విద్వాంసుని; కావ్య కళాకలాపము = కావ్యకళాగ్రథనము; ఈడేఱుటకున్ = నెఱవేఱుటకు; భజింతున్ = సేవింతును.

క. శ్రవణింతు నొక్కశ్రీభా, గవతచరిత్రంబుఁ బరమకల్యాణసము
ద్భవ[9]భవనంబుఁ జతుర్దశ, భువనమహారత్నసూత్రముగఁ దగు సరణిన్. 18

టీక. శ్రవణింతున్ =వినెదను; శ్రీభాగవతచరిత్రంబున్ = గొప్పభగవద్భక్తుని చరిత్రమును; కల్యాణ...భవనంబున్ = శుభములకుఁ బుట్టినిల్లగుదానిని; చతుర్దశ...సరణిన్ = పదునాల్గులోకము లను రత్నములను గూర్చు సూత్రపద్ధతిని-సమస్తలోక సారమును తెల్పుదానినిగా;

[లోకములు 14. ఆవి-భూర్లోకము, భువర్లోకము, స్వర్లోకము, మహర్లోకము, జనర్లోకము, తపోలోకము, సత్యలోకము, అతల, వితల, సతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళలోకములు అనునవి.]

వ. అని యిట్లభినవప్రబంధనిర్మాణ కౌతూహలాయత్తచిత్తుండ నయి యేనున్న సమయంబున. 19

---

1. క. కవిరాజ. చ. కవిరాజు. 2. క. ప్రధాన. చ. ప్రాథాన్య. 3. చ. లేదు. 4. క. ద్వైవతం బులం. 5. క. లేదు చ. ప్రభావంబులు. 6. చ. వినుతించి. 7. చ. గరిమంబులు. 8. క. తాశ్రయ. చ. తాశ్రయు. 9. చ. హృద్యంబు.

సీ. తన కులాచారవర్తన వైష్ణవాచార పర్యాయముల [1]కొజ్జబంతి గాఁగఁ
దన సూనృతము పురాతనసత్యనిధుల యున్నతికిఁ బునఃప్రతిష్ఠితముగాఁగఁ
దన బుద్ధి నీతిశాస్త్రరహస్యములు తెల్లముగఁ దెల్పు వ్యాఖ్యానముద్రగాఁగఁ
దన వ్రాయు [2]గంటంబు మొనవాడి విశ్వంభరాప్రజలకుఁ బ్రాణరక్షగాఁగ
తే. వెలయు మంగయగురువ భూవిభుని పెద్ద, సంగభూపాలమణి [3]వ్రాయసప్రవృత్తి
జయయుతుండైన రామానుజయ్యసుతుఁడు, [4]భద్రగుణసీరి విరురివేదాద్రిశౌరి.

టీక. వైష్ణవాచారపర్యాయములకున్ = శ్రీవైష్ణవుల యాచారక్రమములకు; ఒజ్జబంతిగాఁగన్ = ఉపాధ్యాయుఁడు చూపిన పద్ధతి-వరువడి (మేలుబంతి) కాఁగా; తెల్లముగన్ = స్పష్టముగా; వ్యాఖ్యాన ముద్ర = వ్యాఖ్యానాక్షరపంక్తి; వ్రాయసప్రవృత్తిన్ = లేఖనము [ఈ సమాసము విలక్షణము.] నందు; భద్రగుణసీరి = మేలిగుణములకు బలరాముఁడైనవాఁడు.

మ. కవులుం బాఠకులున్ బ్రథానులు నలంకారజ్ఞులుం బ్రాజ్ఞులున్
ధవళాతుల్ [5]భజియింప నిండుకొలువై తారేందుతారావళీ
ధవళంబైన సువర్ణకుంభయుత సౌధంబందు [6]నాస్థానమై
వివిధామ్నాయపురాణగుంభనకథల్ వించున్ బ్రమోదంబునన్. 21

టీక. తారేందుతారావళీధవళంబైన = వెండి, చంద్రుఁడు, హారములవలె తెల్లనైన; ఆస్థానమై= కొలువుతీర్చి; గుంభనము = కూర్పు.

క. నను రామకృష్ణకవిఁ గవి, జనసహకారావళీవసంతోత్సవ సూ
క్తినిధిఁ[7] బిలిపించి [8]యర్థా, సనమునఁగూర్చుండఁ బనిచి చతురత ననియెన్. 22

టీక. కవిజన.....క్తినిధిన్ = కవీశ్వరులనెడి తియ్యమామిడిచెట్లచాలునకు వసంతకాలము వలె వేడుకకల మంచిమాటలకు గనియైనవానిని; చతురతన్ = నేర్పుతో. అలం. రూపకము.

సీ. [9]తగ సంస్కృతము తెనుంగుగఁ జేయఁ దెనుఁగు సం
స్కృతముగఁ జేయంగఁ జతురమతివి
[10]నలుదెఱంగుల నెన్నఁగల కావ్యథారల
ఘనుఁడ వాశువునందుఁ గరము మేటి
వఖిలభూమీపాలకాస్థానకమలాక
రోదయ [11]తరుణసూర్యోదయుఁడవు
శైవవైష్ణవపురాణావళి నానార్థ
[12]రచనాపటిష్ఠికరమ్యమతివి[13]

తే. [14]ఆంధ్రభూమీశుచాగ్రహారాభ మైన, శ్రీతెనాల్యగ్రహారనిర్ణేత వగ్ర

---

1. చ. కోజ. శ. ర. పా. కొజ్జబంతియనఁగ. 2. చ. గంటంపు. 3. చ. రాయస. 4. చ. సిరిశ్రీ 5. చ. భజియించ. 6. క. నానాసమై. చ. ఆస్థానమై. 7. చ. నిధిని. 8. క. యర్థా. చ. బిలిపించర్థా. 9. త. పాదము లేదు. 10. త. జగతిసొబగులనెన్నఁగఁగావ్యథారల 11 చ. తగుణ. 12. క. ములు నీకుఁ గరతలామలకనిభములు. 13. త. నాల్గవపాదము లౌకికవైదికలక్షణచాతుర్య ధైర్యప్రభారూఢకారచణుఁడ-(ఎత్తుగీతి) వరయ్య. 14. క. అంధ్ర. చ. ఆంధ్ర.

శాఖకా[1]కోకిలము వీవు సరసకవివి,రమ్యగుణకృష్ణ! రామయ రామకృష్ణ. 23

టీక. నలుచెఱింగుల, నెన్నఁగల కావ్యధారలన్ = ఆశు, మధుర, చిత్ర, విస్తర భేదంబులచే నాలుగు విధములైన కవిత్వములచే; ఆశువునందున్ = వడిగాఁ గవిత్వముచెప్పుటయందు; ఆంధ్రభూమి కుచాగ్రహారాభము = భూదేవియొక్కస్తనములపై నుండెడి ముత్యాలపేరును పోలినది; అగ్రశాఖి కాకోకిలము = ప్రథమశాఖయనెడి వృక్షమునకు కోయిల యైనవాఁడవు; రమ్యగుణకృష్ణ! = మనోహరములైన గుణములయందు కృష్ణుఁడైనవాఁడా!

క. కౌండిన్యసగోత్రుఁడ వా,ఖండలగురునిభుఁడ వఖిల[2]కావ్యరససుధా
మండనకుండలుఁడవు భూ,మండలవినుతుఁడవు లక్ష్మమావరతనయా. 24

టీక. ఆఖండలగురునిభుఁడవు = బృహస్పతితో సమానుఁడవు; కావ్యరససుధామండనకుండలుఁడవు = కావ్యరసమనెడి అమృతమే అలంకారమయిన కుండలములు కలవాఁడవు - అనఁగా కావ్యామృతమే కర్ణభూషణమని యర్థము. లక్ష్మమావరతనయుఁడు = లక్ష్మమ్మపుత్రులలో శ్రేష్ఠుఁడైనవాఁడు.

క. యశము గలిగించు నీమృదు,విశదోక్తులఁ బొండరీకవిభుచరితఁ చతు
ర్దశభువనవినుతముగ శుభ,వశమతి నాపేర నుడువు వరతత్త్వనిధీ. 25

టీక. మృదు, విశదోక్తులన్ = సుఖోచ్చారణమును, తేటదనమునుగల మాటలతో.

ఉ. స్కందపురాణనీరనిధి కౌస్తుభమై ప్రభవించు దేవకీ
నందను సత్కథోద్యమము నవ్యకవిత్వకళాకలాపమున్
కుందనమున్ ఘటించి కడుఁ గ్రొత్తగుసొమ్మొనరించి విష్ణునే
వం దులకించు నప్పరమవైష్ణవకోటి నలంకరింపుమా! 26

టీక. నీరనిధి = సముద్రము; తులకించు = ప్రకాశించు; అలం. రూపకము.

మ. ఉదయం బస్తనగంబు నేతువు హిమవ్యూహంబునుం జుట్టి రా
విదితంబైన మహిన్ మహాంధ్రకవితావిద్యాబలప్రౌఢి నీ
కెదురేరీ సరసార్థబోధఘటనాహేలాపరిష్కారశా
రద నీరూపము రామకృష్ణకవిచంద్రా! సాంద్రకీర్తీశ్వరా! 27

టీక. ఉదయంబు = తూర్పుకొండ; అస్తనగంబు = అస్తాద్రి; హిమవ్యూహంబు = హిమాలయము; ప్రౌఢి = నేర్పు; సరసార్థ...పరిష్కార = రసవంతమగునర్థమును బోధించు పొందికయనెడి విలాసచేష్టయే ఆభరణముగా కలది; శారద = సరస్వతి; అలం. రూపకము.

వ. అని సంభావించి కనకాంబరాభరణంబులం బ్రసాదించి యాప్రధానపంచాననుండు.

టీక. సంభావించి = గౌరవించి; ప్రసాదించి = ఇచ్చి; ప్రధానపంచాననుండు = మంత్రి సింహము-మంత్రిశ్రేష్ఠుఁడు.

మ. పలుకుందొయ్యలి [3]మోవికాంతి కెనయా బాగాలు నయ్యంతిచె
క్కులఁబోలుం దెలనాకు లయ్యవిదపల్లవ్వంటి కప్రంపుఁబ
ల్లులతోఁగూడిన వీడియం బొసఁగె నాకుం బద్మనాభార్చనా
కలనాపావనహస్తకంకణఘృణత్కారంబు తోరంబుగన్. 29

---

1. చ. కోకిలము నీవు. 2. చ. స్ఫురణాకుండలి. 3. క. మూళి. చ. మేని. ట. మోవి.

టీక. పలుకుం...కాంతికిన్ =సరస్వతీదేవి పెదవులకాంతికి; ఎనయా=సాటియైన; బాగాలు = వక్క-పలుకులు; పల్క-ల్వంటి=మాటలఁబోలిన-కమ్మనైన; తెలనాకులు=పండుతమలపాకులు; వీడియంబు= తాంబూలము. [సరస్వతీదేవి సర్వశుక్లయనిప్రసిద్ధి.] పద్మనాభా...ర్చణత్కారంబు=శ్రీవిష్ణువుపూజా కరణముచేఁ బవిత్రములగు చేతులయందలి కంకణముల గలగలధ్వని; తోరంబుగన్ = అతశయింపఁగా; అలం. ఉపమ.

వ. ఇట్లు లోకోత్తరగుణోత్తరుండగు నాప్రథానశేఖరుండు పరమపురుషపరికర చరిత్రంబునకు నధీశ్వరుండగుట తీర్థంబును స్వార్థంబును, [1]జాదులుం దేవర ప్రసాదంబును, బుణ్యంబునుం బురుషార్థంబును నయ్యె [2]నియ్యభ్యుదయంబునకుం గల్యాణాచారంబుగాఁ గృతిపతివంశావతారం బభివర్ణింపం బూని. 30

టీక. లోకోత్తరగుణోత్తరుండు = లోకమునందు మేలైన గుణములచే గొప్పవాఁడు; పరమ... నకున్ = భగవంతుని పరివారమగు భక్తుల చరిత్రంబునకు; అధీశ్వరుండు = నాయకుఁడు; జాదులుం, దేవరప్రసాదంబును = దేవతాప్రసాదమగు జాజిపూవులను స్వీకరించుట పుణ్యసాధనము; అంతేకాక అవి సువాసనగల వగుటచే వానిస్వీకరణమువలన ఆనందము; పరమభాగవతుని చరిత్రమును రచించుట వలనఁ బుణ్యమును, ఆ చరిత్రమును వేదాద్రిమంత్రికిఁ గృతియిచ్చుటవలన-ఫీతన్యాలముగా అతనివలన లాభము పొందుటవలన పురుషార్థమును సిద్ధించినవని యభిప్రాయము. అభ్యుదయంబు=మేలు; కల్యాణాచారంబుగాన్ = శుభసూచకపద్ధతిని.

కృతిపతివంశావతారాభివర్ణనము

సీ. [3]మిగులఁ గన్నొదవిన బిగువ యొక్కుడుగాని[4]కరుణాకటాక్షవీక్షణమువాఁడు
దంష్ట్రావిటంకవర్ధనమ యొక్కుడుగాని[5] ముద్దుఁజిందురు నేలు మోమువాఁడు
నరమృగదేహ విస్ఫురణ మెక్కుడుగాని బహుకోటిమదనరూపంబువాఁడు
వైత్యు దండించు నుద్ధతియొ యొక్కుడుగాని[6]శ్రితజనావళుల రక్షించువాఁడు
తే. నాఁగ గరుడాద్రిసింహాసనముననుండి, యెల్లజగముల నేలు లక్ష్మీశ్వరుండు
శ్రీయహోబలనరసింహనాయకుండు, శరమశరణగోత్రమంత్రిరక్షణ మొనర్చు. 31

టీక. మిగుల...ఎక్కువ, కాని=ఔప్పలకు మించిన(మిడిగ్రుడ్లుగల)చూపుయొక్క గాంభీర్యమే ఎక్కువ కానవచ్చును, కాని; దంష్ట్రావిటంకవర్ధనమ = ఎత్తయిన కోఱల పెంపే. ['ఇంటి ముంజూరు నందలి పావురాగూండ్లవలెఁ గానవచ్చెడి కోఱల పెంపే' అని పూర్వటీక.] విస్ఫురణము = ప్రకాశము; ఉద్ధతి = ఆర్భాటము. నాఁగన్ = అనురీతిని; గరుడాద్రిసింహాసనముననుండి = సింహాసనరూపమగు గరుడాచలమునుండి. అలం. విశేషోక్తి.

చ. జఠరవసత్పిపంచసురసత్తమతుల్యుఁడశేషయోగిరా
ణ్మఠహృదయుండు మానిజనమాన్యుఁడు ధన్యుఁడు ముక్తికామినీ
కఠినకుచద్వయీ[7]నిహితకాంచనమాలిక హేళికల్పుఁడా
శరమశరణ్యశేఖరుఁ బ్రశంస యొనర్పుఁ దగున్ జగంబులన్. 32

టీక. జఠర...తుల్యుఁడు=కుక్షియందు నివసించు లోకములుకల విష్ణుదేవునితో సమానుఁడు; అశేష...యుండు = ఎల్లయోగులకును గృహమైన మనసుకలవాఁడు; నిహిత = ఉంచఁబడిన; హేళికల్పుఁడు = సూర్యునిఁబోలినవాఁడు; అలం. ఉపమ, రూపకము.

---

1. చ. గలదందు. 2. క. నయ్యభ్యు. చ. నియ్యభ్యు. 3. చ. మిగులుగన్నొదవిన. 4. చ. కారుణ్యమొలుకు. 5. చ. ముందు. ట. ముదురు. 6. చ. మంచిభక్తులను. 7. చ. నిచిత.

శా. [1]ఆవిర్భావమునొందఁ దత్కులమునం దవ్యాహతైశ్వర్యల
క్ష్మీవంతుండు విరూరికర్త సచివశ్రేష్ఠుండు విద్యాహయ
గ్రీవుం డన్నయమంత్రి; యవ్విభుని సత్కీర్తుల్ విజృంభించు నీ
ద్యావాపృథ్వ్యవకాశపుంఖిత నిజవ్యాపారపారీణతన్. 33

టీక. ఆవిర్భావము = పుట్టుక; అవ్యాహతైశ్వర్య లక్ష్మీవంతుండు = ఎడతెగని సిరి, సంపదలు కలవాఁడు; విరూరికర్త = విరూరుగ్రామాధిపతి; విద్యాహయగ్రీవుండు = విద్యలందు వాని కధిదేవత యగు హయగ్రీవుఁడైనవాఁడు; ద్యావా...పారీణతన్ = భూమ్యాకాశముల మధ్యభాగమును సందు లేనట్లు నింపిన తన పనులనేర్పుచేతను; అలం. రూపకము.

ఉ. ఆసచివావతంసముకులాంగన చెల్వగు లక్ష్మమాంబ గౌ
రీసతియో యరుంధతియొ రేవతియో [2]యల యాదిలక్ష్మియో
వాసవురాణియో యనఁగ[3]వాసియువన్నెయుఁగల్గి కీర్తుల
జేసినమూర్తిమేలు పతిచిత్తమువచ్చిన సచ్చరిత్రలన్. 34

టీక. సచివావతంసము = మంత్రిశ్రేష్ఠుఁడు; కులాంగన = భార్య; వాసియు, వన్నెయున్ = గొప్పదనమును, చక్కదనమును; సచ్చరిత్రల = మంచి నడతలచేత; చెల్వగున్ = పొగడొందును. అలం. ఉత్ప్రేక్ష, సందేహము.

ఉ. ఆన్నయలక్ష్మమాంబసుతు లర్థినిధానము తిప్పరాజు, సం
పన్నుఁడు రంగరాజుఁ, బ్రతిభానిధి గుండమరాజుఁ బొల్చి రా
సన్నుతభాగ్యవర్ధనుల [4]సన్మతి శౌర్యము [5]ధైర్యము న్నయా
భ్యున్నతి నీతిరీతి జయ మొప్పును నేర్పును నెన్న శక్యమే? 35

టీక. అర్థినిధానము = యాచకులకు నిధి; నయాభ్యున్నతి = నీతిశాస్త్రమందలి గొప్పతనము (నేర్పు). అలం. రూపకము.

క. ఆమువ్వురిలో రంగసు,ధీమణి దీపించె వంశతిలకం బగుచున్
శ్రీమహిత గంగమాంబా, రామారమణీయరాగరసరంజితుఁడై. 36

టీక. సుధీమణి = పండితశ్రేష్ఠుఁడు; దీపించెన్ = ప్రకాశించెను; వంశతిలకంబు = వంశమునకు వన్నెదెచ్చువాఁడు; రామా = స్త్రీ.

క. ఆరంగరాజుకీర్తులు, శ్రీరంగనివాసహాస [6]సితకరలక్ష్మిం
జేరంగఁ దిగుచు; నహితులఁ, బారంగా నెగుచు నతని బాహాసి [7]యనిన్. 37

టీక. శ్రీరంగ...లక్ష్మిన్ = శ్రీరంగపతి యగు విష్ణుని చిరునవ్వుయొక్కయు, చంద్రునియొక్కయు శోభను-అనగా - తెల్లఁదనమును; తిగుచున్ = ఆకర్షించును. అహితులన్ = శత్రువులను; పాఱంగా, నెగుచున్ = పరుగిడునట్లు తఱుమును; బాహాసి = చేతిలోని కత్తి.

సీ. శ్రీమదష్టాక్షరీసేవైకనిపుణుండు గీతార్థసారసంకేతవేది
పరిచితదివ్యప్రబంధసంథానుండు మహితసౌదర్శనమనువిదుండు

---

1. త. ఆవాచంయమవంశసాగరమునందవ్యాహతైశ్వర్య. 2. చ. యిల. 3. త. వన్నెయువాసి యయు. 4. చ. సన్నుతి. 5. క. మన్నయా. త. మున్నయా. చ. మన్వయా. 6. క. శివకర. చ. సితకర. త. సితశర. 7. త. యనన్.

[7]నవ్యవైష్ణవపురాణచతుష్టయజ్ఞుండు నిజసమయావననిపుణబుద్ధి
సరసరామాయణసప్తకాండజ్ఞాత యాళువందారు స్తవాభిశోభి

తే. సలిలనిధిజాలజంఘూల *బలవిశాల, ధూళిపాళీభరాళీక ధూమ భూమ
శంకితాత్మ[9]ప్రతాపవైశ్వానరుండు, గంగమాప్రాణవిభుఁ డొప్పు రంగరాజు. 8

టీక. అష్టాక్షరి = 'ఓం నమో నారాయణాయ' అను మంత్రము; సంకేతవేది = ఏర్పాటు నెఱిఁగినవాఁడు; పరిచితదివ్యప్రబంధసంధానుండు = అలవఱచుకొనిన వైష్ణవమత ద్రావిడప్రబంధముల అధ్యయనముకలవాఁడు. మహిత...విదుఁడు = గొప్పదైన సుదర్శనమంత్రము నెఱిఁగినవాఁడు; ['ఓం. నమో భగవతే శ్రీసుదర్శనాయ' అనునది సుదర్శనమంత్రము.] నవ్య...జ్ఞుండు=విష్ణు, వరాహ, వామన, వాయుపురాణములు నాల్గు నెఱిఁగినవాఁడు; నిజ...నిపుణబుద్ధి = తనమతమును రక్షించుకొనుటయందు నేర్పుకల బుద్ధికలవాఁడు; సలిలనిధి...వైశ్వానరుండు, సలిలనిధిజాల = సముద్రములసమూహమును; జంఘూల=మిక్కిలివడిగా దాటునట్టి; బల=సేనలవలని; విశాల, ధూళి, పాళీ, భర=ఎక్కువైన దుమ్ముచాలు యొక్క, అతిశయమునెడి; అళీకధూమభూమ = అబద్ధపు, పొగయొక్క ఆధిక్యముచే; శంకిత = సందేహించిన; ఆత్మప్రతాప=తనప్రతాపముకల; వైశ్వానరుండు = అగ్నికలవాఁడు.

వేదాద్రిమంత్రి సేనలను నడిపించుకొని పోఁగా వానివలన పుట్టిన దుమ్ము సప్తసముద్రములను దాటి పోయినది; ఆదుమ్ము పొగవలె నుండగా దానిని చూచి అగ్ని తనప్రతాపమువలన లోకములు మండి పొగ వ్యాపించినదేమో యని భ్రాంతిపడుచున్నాఁడని భావము.

ఈపద్యమున 'జలవిశాల' అను ముద్రితపాఠమును, దాని ననుసరించిన టిప్పణియును కుదురవు.

తే. దశరథేశ్వరు భార్యయై ధన్యమహిమ, మున్ను కౌసల్య శ్రీరాముఁ గన్నకరణి
రంగయామాత్యసతియైనగంగమాంబ, మతిమరున్మంత్రి శ్రీరామమంత్రిఁ గనియె.

టీక. మతిమరున్మంత్రిక్ = బుద్ధియందు బృహస్పతియైనవానిని. అలం. ఉపమ, రూపకము.

క. ఆరామరాజు వాహిని, [10]వారాకర మొకటి దాఁటె వసుమతి ము; న్నీ
శ్రీరామరాజువాహిని, వారాంనిధు లేడు దాఁటి వర్తిలు [11]నవులన్. 40

టీక. వాహిని = సేన, వాగ్ధాటి; వారాకరము = సముద్రము; వారాంనిధులు = సముద్రములు.
అలం. వ్యతిరేకము.

సీ. పుడమిపై నడ నేర్చి యడుగుఁబెట్టెడునాఁడె ధర్మంబు నాల్గుపాదముల నిలిపె
జిలిబిలిపలుకులు వలుక నేర్చిననాఁడె సత్యభాషాహారిశ్చంద్రుఁ డయ్యె
[12]ప్రాలమ్మీఁదటి వ్రాలు వ్రాయ నేర్చిననాఁడె కమిచి దిక్కుల జయాంకములు వ్రాసె
ముఖ్యవ్రతస్ఫూర్తి ముండిఁ గట్టెడునాఁడె కవులఁ బ్రోచుటకుఁ గంకణము గట్టె

తే. అంబమాంబికఁ గల్యాణ మైననాఁడె
వాసిగల కీర్తి లక్ష్మికి [1]నేసపట్టె
ధైర్య హేమాద్రి ప్రజ్ఞా శాంతనవుమాద్రి
రంగయామాత్యవరుని శ్రీరామమంత్రి. 41

---

1. చ. విత్తప్రభాతీతవిజ్ఞాన కోవిదా. త. వి...కోవిదు. ట. వి...ప్రభాసిత...కోవిద.
* క. జల. 2. త. భవాళీన. 3. చ. త. ప్రభావ. 5. త. వారాంనిధులేడు. 6. నవలక్. 7. క. వరు
సమీఁదటి. చ. ప్రాలమీఁదటి. 9. క. సేసపెట్టె. చ. సేసపట్టె.

టీక. నడ నేర్చి = నడవనేర్చి; జిలిబిలిపలుకులు = వచ్చీరానిమాటలు - ముద్దుమాటలు; ప్రాల మీదటిప్రాలు = [అక్షరాభ్యాససమయమున] బియ్యముపై వ్రాయఁబడిన యక్షరములు; వ్రాయనేర్చిన నాఁడె = దిద్దుటకు మొదలుపెట్టినపుడే; కమిచి = ఆక్రమించి; ముఖ్యవ్రతస్ఫూర్తి = ఉపనయనవ్రతప్రకాశమానముగ - ఉపనయనసమయమున; ముంజి = దర్భతోఁ జేయఁబడిన మొల నూలు; కంకణముగట్టెఁ = వ్రతము పూనెను; సేస, పట్టెఁ =తలఁబ్రాలు పోసెను; ధైర్యహేమాద్రి= ధైర్యమున మేరుపుపర్వతము; శాంతనవుమాద్రి = భీష్మునిసాటి. అలం. అనుప్రాసము, ఉపమ, రూపకము, అతిశయోక్తి.

సీ. సం[1]హతాంహస్స్ఫూర్తి సింహాసనుండు నృసింహావిక్రముఁడు నృసింహశౌరి
త్రయ్యంతవాసనా[2]గ్రహబుద్ధి నొయ్యారి యొయ్యారి రామానుజయ్యగారు
గంగాతరంగసారంగలాంఛనదీప్తిఁ బొంగు కీర్తికి రాజు రంగరాజు
శరణాగతత్రాణకరుణాచరణకేళి వరదరాజులఁబోలు వరదరాజు

తే. నవఁగ [3]శ్రీరామవిభునికి నంబమకును, గలిగి రాచంద్రతారార్క[4]గతిఁ బ్రశస్తి
నలువు రాత్మజు లౌదార్యసలిలనిధులు, భుజగశాయికి నాలుగు భుజము లట్లు.42

టీక. సంహతాహంస్ఫూర్తిసింహాసనుండు = నశింపఁజేయఁబడిన పాపముల ప్రకాశమనెడి సింహాసనముకలవాఁడు; త్రయ్యంత...బుద్ధిఁ = వేదాంతవాసనకుఁ బడుకటిల్లయిన బుద్ధియందు; ఒయ్యారి=నేర్పరి; ఒయ్యారి=చక్కని; గంగా...దీప్తిఁ = గంగయలలతోను, చంద్రునితోను సాటియగు (తెల్లని)కాంతితో; శరణా...కేళిఁ =శరణుఁజొచ్చినవారిని రక్షించుట యను కరుణతోడియాట యందు; ఆచంద్రతారార్కగతిఁ = చంద్ర, సూర్య, నక్షత్రము లున్నంతకాలమును; ఔదార్యసలిల నిధులు = దానసముద్రులు; అలం. అనుప్రాసము, ఉపమ, రూపకము.

తే. అందు నగ్రజుఁ డఖిలవిద్యావినోది, శ్రీనృసింహాఖ్యసన్మంత్రిసింహ [5]మమిత
లీల లక్ష్మమ్మ తనకు నిల్లాలు గాఁగఁ, జెలగె లక్ష్మీనృసింహావిశేషముద్ర. 43

టీక. మంత్రిసింహము = మంత్రిశ్రేష్ఠుఁడు; లక్ష్మీనృసింహావిశేషముద్రఁ = శ్రీలక్ష్మీనృసింహ రహస్య(మంత్రము)ముచే.

క. శ్రీనరసింహుని లక్ష్మీ, మానవతికి వెంగళాఖ్యమంత్రీశ్వరుఁడున్
గోనప్పయు ననఁదగు వి,ద్యానిధు లిరువురును బుత్రులై మని రవనిన్. 44

టీక. మంత్రీశ్వరుఁడున్ = మంత్రిశ్రేష్ఠుఁడును.

క. నయవినయంబులకైవడి, జయతేజములట్లు విభవశమములక్రియ న
వ్యయయశులు వెంగళయ కో, నయ లిరువురు వెలసి రవనినాథార్చితులై. 45

టీక. అవ్యయయశులు = గొప్పకీర్తికలవారు. అలం. మాలోపమ.

క. ఆవెంగళమంత్రీశ్వరు, దేవికి శ్రీయాబళాఖ్యతిలకవతికి రా
ధావిభుదేవేరియు నల, కావేరియు నీడుజోడు గౌరవకళలన్. 46

టీక. బళాఖ్యతిలకవతికిన్ = ఓబళమ్మయను పేరిటి సుమంగళికి; రాధావిభుదేవేరి = విష్ణువుపట్టపురాణియగు లక్ష్మీదేవి; ఈడుజోడు = సమానము. అలం. ఉపమ.

---

1. క. సంహృతా...చ. సంహతా...2. చ. త. శయ్యాగ్రహద్బుద్ధి. 3. చ. విభుభార్యయం బమకును. 4. చ. గతి (లేదు). 5. క. మలరు. చ. మమిత.

క. గానకళాతుంబురుఁ డనఁ, గా నయవిద్యావివేకగౌరవలక్ష్మీ
జాని యనంగా నిద్ధరఁ, గోనప్రభుఁ డొప్పు మంత్రికులతిలకంబై. 47

టీక. లక్ష్మీజాని = లక్ష్మీదేవి భార్యగా కలవాఁడు - విష్ణువు; అలం. రూపకము.

తే. ఆవిదేహాధిపతిపుత్రి యాత్మభార్య, గాఁగ విఖ్యాతిఁ బొందు రాఘవునికరణి
రాఘవాంబోధినాథుఁడై శ్లాఘ మీరు, శ్రీనృసింహుని కోనప్ప సిరులకుప్ప. 48

టీక. విదేహాధిపతిపుత్రి = విదేహదేశపురాజగు జనకుని పుత్రిక - సీత; అధినాథుఁడు = భర్త. అలం. ఉపమ.

ఉ. సామజరక్షణుం గొలిచి సన్నుతికెక్కిన భాగ్యశాలి శ్రీ
రామచమూపశేఖరుని రంగనమంత్రి ననంతమాంబికా
స్వామి నుతింతు మన్మథభుజానతపుష్పధనుర్మధూళి థా
రామధుకోక్తిగుంభనభరస్ఫురణా[1]పరిణాహిచాతురిన్. 49

టీక. సామజరక్షణుఁ = గజేంద్రుని రక్షించిన విష్ణుమూర్తిని; శ్రీరామ ..చమూపశేఖరునిఁ = శ్రీరామమంత్రియను సేనాధిపతిశ్రేష్ఠుని; మన్మథ...చాతురిఁ -మన్మథ = మన్మథునియొక్క; భుజ = బాహువుచే; ఆనత = వంచఁబడిన; పుష్పధనుర్మధూళిధారా = పూలింటితేనెవెల్లువవలె; మధుర = తియ్యనైన; ఉక్తిగుంభనభర = మాటలకూర్పుయొక్క అతిశయమువలని; స్ఫురణా = ప్రకాశము యొక్క; పరిణాహిచాతురిఁ = మిక్కుటపునేరుపుతో. అలం. ఉపమ.

చ. ఉరుమతి రంగమంత్రితనయుల్ విలసిల్లిరి ఫుల్లమల్లికా
హరదరహాసహీరహిమహారపటీరయశోధురంధరుల్
వరదయ గల్గువారు గుణవంతులు శాంతులు కాంతిచంద్రముల్
వరదయమంత్రిపుంగవుఁడు వాసవతుల్యుఁడు రాఘవయ్యయున్. 50

టీక. ఉరు...యుల్ = గొప్పబుద్ధికల రంగమంత్రియొక్కపుత్రులు; ఫుల్ల...ధరుల్ - ఫుల్ల మల్లికా = వికసించిన మల్లెపువ్వువలెమ; హర = శివునివలెను; దరహాస = మందహాసమువలెను; హీర = వజ్రమణివలెను; హిమ = మంచువలెను; హార = ముత్యాలపేరువలెను; పటీర = చందనమువలెను; ఉన్న - (తెల్లని) యశోధురంధరుల్ = కీర్తిని, వహించినవారు; కాంతిచంద్రముల్ = కాంతియందు చంద్రులైనవారు; వాసవతుల్యుఁడు = ఇంద్రసమానుఁడు; అలం. ఉపమ.

క. రంగయ వరదామాత్య వి,హంగమవిభుగమనభజనహంసధ్వజు సా
రంగధర హారనిభ[2]వా, గ్గంగాశృంగారితాస్యకమలు నుతింతున్. 51

టీక. విహంగమ.....ధ్వజుఁ = గరుత్మంతుఁడు వాహనముగాఁ గల విష్ణుని సేవించుట యందు బ్రహ్మయైన (నేర్పుగల)వానిని, లేదా-హంసధ్వజుఁడను గొప్ప భక్తుని. సారంగ...కమలుఁ = చంద్రునితోను, ముత్యాలహారముతోను సరియైన (స్వచ్ఛమై) వాక్ ప్రవాహముచే అలంకరింపఁబడిన ముఖపద్మము కలవానిని.

సీ. సమకూర్పఁగా నేర్చు సకలవైష్ణవశాస్త్ర సిద్ధాంతశుద్ధాంతసిద్ధి గరిమ
హావణింపఁగా నేర్చు నఖిలావనీచక్రసామ్రాజ్యపూజ్యవిశాలలక్ష్మీ

---

1. క. పరిణాహా. చ. పరిణాహి. 2. చ. వాంగంగా.

వలపింపఁగా నేర్చు వాలారుఁజూపుల [1]కోపులు చూపు చకోరదృశలఁ
బాలింపఁగా నేర్చు బాంధవకవిగాయకార్థార్థి నివహంబు ననుదినంబు
తే. దండనాథునిమాత్రుఁడె దశదిశావ, కాశసంపూర్ణవిజయప్రకాశశాలి
రంగయామాత్యవరదయ్య ప్రకటశౌర్య,[2]ధారి వాచాధరాధరధారిశయ్య.52

టీక. సకల...గరిమన్ = వైష్ణవమతసిద్ధాంతరహస్యసిద్ధియొక్క గొప్పతనమును; హవణింపఁగాన్ =చక్కఁబఱిచఁగా; వాలారుఁజూపులకోపులు=దీర్ఘనులయిన చూపుల యందములు; చకోరదృశలు = స్త్రీలు. ప్రకట శౌర్యధారి = గొప్ప శౌర్యముకలవాఁడు; వాచాధరాధరధారిశయ్య = మాటలచేత విష్ణువాహనమైన శేషుఁడైనవాఁడు.

క. [3]తిమ్మాంబ యక్కమయు వర,దమ్మయు వరదప్పభార్యలై వెలసిరి తే
జమ్మున శక్తిత్రయమువి,ధమ్మున సకలోన్నతప్రథాప్రథితమతిన్. 53

టీక. సకలో...మతిన్ = అన్నిటను గొప్పఖ్యాతిచేఁ బ్రసిద్ధమగునట్లు.

ఉ. మున్నొకరాఘవుండు తలమోచి భజించు విభీషణాదులన్
మన్ననఁ బ్రోచెఁ గాచె నను మాటలెకాని గుణప్రసన్నతన్
బ్రన్నఁదనంబుఁ జూపఁగల రంగయరాఘవమంత్రి నిచ్చలున్
వన్నెకుఁదెచ్చు నిచ్చు నభివాంఛితవస్తువు లర్థికోటికిన్. 54

టీక. తలమోచి = (ఆజ్ఞ) శిరసావహించి; ప్రన్నఁదనంబు = మనోజ్ఞత; నిచ్చలున్ = ఎల్లపుడును; అభివాంఛితవస్తువులు = కోరిన ద్రవ్యములు. అలం. వ్యతిరేకము.

క. తేజమున రాఘవుని యం,భోజేక్షణ తిమ్మమాంబ పోల్పందగు నా
రాజీవసదన శారద,రాజార్ధకిరీటపూర్ణరాజనిభాస్యన్. 55

టీక. రాజీవసదన = లక్ష్మి; శారద = సరస్వతి; రాజార్ధ...నిభాస్య=చంద్రవంక కిరీటముగాఁగల శివుని భార్య పార్వతి. అలం. ఉపమ.

క. శ్రీరామమంత్రివరదసు,ధీరత్నముకులవధూటి దీపించు యశో
దా[4]రమణిరమణ విష్ణు, శ్రీరంజిత కొండమాంబ [5]చిరపుణ్యమునన్. 56

టీక. కులవధూటి = ధర్మపత్ని; యశోదారమణిరమణన్ = యశోదాదేవిరీతిని; విష్ణుశ్రీరంజిత= విష్ణువునందు భక్తికలది.

క. ఆదంపతులకుఁ గలిగిరి, గాదిలిసత్పుత్రవరులు గనుగొండనయున్
శ్రీదనరు నౌబళయ్యయు, వేదస్మృతిజాయమానవినయనయగతిన్. 57

టీక. గాదిలి = ప్రియమైన-ముద్దులొలుకు; వేద...గతిన్ = శ్రుతిస్మృతుల యథ్యయనము వలనఁ గలుగు వినయ, నీతులవలె. అలం. ఉపమ.

క. కనుగొండ యితనిధైర్యము, పెనుగొండగు [6]నితని నెదిరి భీతిఁ [7]బగలు వే
చనుఁ గొండల కనఁగాఁ దగు, కనుగొండయ నాగమాంబికావల్లభుఁడై. 58

టీక. పెనుగొండగున్ = పెద్దకొండ యగును. పగలు = శత్రువులు.

---

1. చ.కొప్పులు. 2. చ. ధార్య. 3. చ. తిమ్మాజి. 4. చ. రమణీమణిజిష్ణు 5. క. పుణ్యములన్. త. పుణ్యమునన్. 6. క. నతని. చ. నితని. 7. క. బరఁగ. చ. పగర.

ఆ. అతనిసోదరుండు మతికళాజంభారి
గురుఁడు బంధులోకసురభి వెలయు
నౌబళాఖ్యమంత్రి యీ బళా ! యీతని
జయము నయము [1]నసుచు జనులు పొగడ. 59

టీక. మతి...గురుఁడు = బుద్ధియందు ఇంద్రగురువగు బృహస్పతి; సురభి = కామధేనువు. అలం. రూపకము.

ఉ. ఇమ్మనవద్యహృద్యసముదీర్ణగుణాళికిఁ, గల్పపృథుపుం
గొమ్మ నవీనదానగుణగుంభనసంభృతిఁ, బద్మనాభుఁ గ
న్నమ్మ నరామరస్తుతజయస్థితి కౌబళమంత్రిభార్యయీ
నమ్మమ [2]యమ్మదద్విరదయానకు నేసతు లీడు థారుణిన్. 60

టీక. ఇమ్ము = స్థానము, ఆశ్రయము; అనవద్య...గుణాళికిన్ = దొసఁగులులేనివియు, మనోహారములును, గొప్పవియు నగు గుణములకు; గుంభనసంభృతిన్ = కూర్చుటయందు; పద్మనాభుఁ గన్నమ్మ = విష్ణువుతల్లియగు దేవకీదేవి; నరా...స్థితికిన్ = దేవతలచేతను, మనుష్యులచేతను గొనియాడఁబడు గొప్పస్థితికి; అలం. రూపకము.

వ. ఏవంవిధాన్వాయ పయఃపారావారంబునకుఁ దారకాకమనాకృతి యగు కృతి
పతి తెఱుం గెట్టి దనిన. 61

టీక. తారకాకమనాకృతి = నక్షత్రేశుఁడగు చంద్రునిఁబోలువాఁడు.

ఉ. [3]మానితరాజితద్యుతి సముంచితమోహనమూర్తి వైష్ణవ
జ్ఞానపరాయణుం డమృతసాగరరాజగభీరుఁ డర్థిసం
తానసుపద్రుమం [4]బితఁడు దా నన సానతశాత్రవుండు రా
మానుజమంత్రి వర్ధిలు మహామహుఁడై నిజవంశకర్తయై. 62

టీక. మానిత...మూర్తి = గొప్పకాంతితో ఒప్పుచున్న మనోహరమైన దేహము కలవాఁడు; అమృతసాగరరాజగభీరుఁడు = పాలసముద్రముయొక్క గాంభీర్యమువంటి గాంభీర్యము కలవాఁడు; ఆనతశాత్రవుండు = లొంగిన శత్రువులు కలవాఁడు; అలం. ఉపమ. రూపకము.

సీ. కతపత్ర మిడవచ్చుఁ గల గాంచు నప్పుడైనఁ గోరికఁ బరకాంతఁ గోరఁ డనుచు
ముడియ వైవఁగవచ్చు మొన దాకసించిన శూరత్వమున వెన్ను చూపఁ డనుచు
దిబ్బె మెత్తఁగవచ్చు నబ్బురం బగుకల్మి మేరమీరినరీతి మెలఁగఁ డనుచుఁ
[5]జేయిసాఁపఁగవచ్చు శివుమీఁదనేనియుఁ బూనికతోఁ బల్కి బొంకఁ డనుచు

తే. జలధివలయితవసుమతీస్థలవతంస, భాసు[6]రాంస సమాశ్రితప్రౌఢకీర్తి
[7]శరమథనగోత్రభవమంత్రిచక్రవర్తి, యైన రామానుజయ్యకునై కడంగి. 63

టీక. కతపత్రము = ప్రమాణపత్రము; ముడియ = పందెము; మొన, దాకసించినన్ = సేనలు మీదికిరాఁగా; దిబ్బెము = దీపము; మేర = హద్దు; జలధి...కీర్తి-జలధివలయిత = సముద్రముచేఁ జుట్టుకొనఁబడిన; వసుమతీస్థలవతంస = గొప్పభూమండలముచే; భాసుర = ప్రకాశించు; అంస = భుజములయందు; సమాశ్రిత = ఆశ్రయించిన; ప్రౌఢకీర్తి = గొప్పకీర్తికలవాఁడు.

---

1. క. నంచుచ. నసుచు. 2. చ. నమ్మన. 3. చ. మానుజరాజిత. త. మానితరాతిత. 4. క. బతఁడు. త. బితఁడు. 5. క. చేసాఁపగా. చ. చేయిసాఁపఁగ. 6. త. అంశ. 7. శరమథన.

ఇందు 'కతపత్రమిచ్చుట, పందెమువేయుట, దీపమెత్తుట, శివునితలపైఁ జేయిచాచుట' అనునవి ప్రతిజ్ఞార్థముపయోగింపఁబడుట ప్రసిద్ధము.

శా.రాధానాథ పదాబ్జభృంగ మగు నా రామానుజామాత్య తే
జోధారావళిభాను భాను[1]నుపమంజూపట్టు మిత్రాంబుజో
ద్బోధంబుం బ్రతిపక్ష[2]కైరవనిరుద్బోధంబు [3]నర్హక్రియా
సాధుత్వంబు వహింప దుర్దమతమస్సంబాధముల్ [4]పాఱఁగన్. 64

టీక. రాధానాథపదాబ్జభృంగము = పాండురంగని పాదపద్మములందు తుమ్మెద అయినవాఁడు; తేజోధారావళి; భానుభానునుపమన్ = కిరణములవలె ఎడతెగని తేజఃపుంజములచే సూర్యుని పోలికను; మిత్రాంబుజోద్బోధంబున్ = పద్మములవంటి మిత్రులను ఉల్లసిల్లఁజేయుటను; ప్రతిపక్షకైరవనిరుద్బోధంబున్ =కలువలఁ బోలు శత్రువుల సంకోచమును; దుర్దమ ..బాధముల్ = చీఁకటులవంటి అంటరాని అజ్ఞానపు భయములు; పాఱఁగన్ = పరుగెత్తిపోఁగా.

సూర్యుఁడు తేజోవంతములగు కరములతో ప్రకాశించుచు చీఁకట్లను బోఁగొట్టి, కలువలకు వికాసములేకుండఁ జేసి, కమలములను వికసింపఁజేయును; అట్లే తేజోవంతుఁడగు రామానుజమంత్రి శత్రువులను దురపిల్లఁజేసి, మిత్రులకు సంతసముఁగూర్చి యజ్ఞానమును తఱిమివేయునని భావము.

క. కామగవీ సురతరువులు, వేమాఱును నిచ్చోదవులు విడిబేరముగా
రామానుజయ్యదాన, ప్రామాణికముద్ర కొంగుబంగార మగున్. 65

టీక. కామగవీసురతరువులు = కామధేనువును, కల్పవృక్షమును; తవులువిడిబేరముగాన్ = (పిసినిగొట్టు) కొసరుబేరముగా; వేమాఱును = (ఒకేసారి యీయక) పెక్కుసారులుగా; ఇచ్చున్; ['తగులువిడిబేరము = అంటీఅంటని వ్యాపారము' అని పూర్వటీక] రామా...ముద్ర = శ్రీరామానుజయ్యగారి కరారైన మాట - ప్రతిజ్ఞావాక్యము; కొంగుబంగారము = కొంగున కట్టుకొన్న బంగారమువలె సులభసాధ్యమైనది; రామానుజయ్య మాట యిచ్చినఁజాలును; తిరుగనేఱఁడు; పెక్కుసారులు త్రిప్పక ఒక్కసారిగా ఆశ్రితులకోరికలను నెఱవేర్చునని భావము.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువులో 'తవులువి (వ?)డిబేరము = విడువకుండు బేరగాని నెట్లో విడిపించుకొనుటకై చేయు బేరము'అని అర్థమాయఁబడి దానికి ఈ పద్యము ప్రమాణముగఁ జూపఁబడినది. మఱియు "కామధేనువు, కల్పవృక్షము యాచకులు పీడించునపుడు వారిని తప్పించుకొనుటకై కోరినది యిచ్చి పంపివేయును; రామానుజయ్య కోరకయే యర్థులకోర్కెలు తీర్చుచుండును'అని భావము" అని పద్యముభావము నీయఁబడినది. ఇచట నిఘంటుకారు లిచ్చిన భావమునకును, తవులువిడిబేర మను పదము నర్థమునకును పొందిక కుదురలేదు. కామగవీసురతరువులు 'కోరినది యిచ్చి' పంపివేసినచో 'వేమాఱును' అను పదము నిరర్థకము.

శా.ఆరామానుజమంత్రిచంద్రుఁడు వివాహం బయ్యె నెయ్యంబుతో
భారద్వాజపవిత్రగోత్రనిధికిన్ బల్వాటి కన్నయ్యకున్
గారామైన కుమారికాతిలకమున్ గౌరీధరాశారదా
మారామా [6]ప్రతిమప్రసిద్ధమతి నమ్మాజమ్మఁ దేజంబునన్. 66

టీక. నెయ్యంబుతోన్ = ప్రీతితో; గారామైన=ప్రీతిపాత్రయైన; మారామా = లక్ష్మీదేవి; ప్రతిమప్రసిద్ధమతి = సమానమైన గొప్ప బుద్ధికలది;

---

1. త. నుపముం. 2. త. కైతవ. 3. చ. నర్హక్రియా. క. నిర్హంక్రియా. 4. క. బాఱఁగన్. చ. బారఁగన్. త. బారగన్. 5. త, దగులువిరి. 6. క. పరమప్రసిద్ధ. చ. ప్రతిమప్రసిద్ధ.

సీ. తొడవులు పెక్కులు [1]తొడివియుండెనెగాని సత్యంబు తనకు [2]నిజానఁ దొడవు
చుట్టాలసురభియై సొబగు నొందెనెకాని నెనరైనచుట్టంబు తనకుఁ గీర్తి
కులదైవతం బహోబలనాథుఁ [3]డనేఁగాని పతిమూర్తి పరమదైవతము తనకుఁ
జక్కఁదనంబులు సహజంబు[4]లనేఁగాని తనచక్కఁదనము వర్తనమునంద

తే. యనఁగ [5]విలసిల్లె నఖిలవిద్యారహస్య, పరమవిజ్ఞానసాండిత్యభద్రమూర్తి
విప్రసురశాఖిరామానుజప్రధాన, మౌళియర్థాంగలక్ష్మీయమ్మాజియమ్మ. 67

టీక. తొడవులు = నగలు; తొడివి = ధరించి; నిజానఁ దొడవు = నిజమైన నగ; నెనరైన = ప్రియమైన; వర్తనము = మంచినడత; నిఖిల...పాండిత్య = అన్నివిద్యల మర్మముల నెఱుఁగుట యందును పాండిత్యము కలది. (ఈపద్యమున 'అన్మాజియమ్మ'అనుచో సంధిచేయఁబడలేదు; సంజ్ఞావాచక ములకును సంధి బహుళమని దీనివలన గ్రాహ్యము.)

క. ఇమ్మహిఁ రామానుజవిభు, నమ్మాజమ్మకు జనించి రబ్జభవముఖా
బ్జమ్ములఁబోలిన సుతర, త్నమ్ములు నలువురు నుదారతాజితశరధుల్. 68

టీక. అబ్జభవముఖాబ్జమ్ములు = బ్రహ్మయొక్క (నాల్గు) ముఖపద్మములు; ఉదారతాజిత శరధుల్ = త్యాగమున సముద్రనిమించినవారు. (ఇందు 'అమ్మాజమ్మ'అనుచో సంధిచేయఁబడుట గమనింపఁదగు.

సీ. మద్రేశనిభసమున్నిద్రశౌర్యోద్రేకవిద్రావితారి వేదాద్రిశౌరి
విష్ణుపదధ్యాననిష్ణాత విజ్ఞాన కృష్ణుండు శ్రీరామకృష్ణమంత్రి
శరశరచ్చంద్రికాహారహారహిరోమహీర కరకీర్తి వరశయ్య తిరుమలయ్య
పక్ష్మలితత్యాగలక్ష్మీకరోద్యోగలక్ష్మలక్షితమూర్తి లక్ష్మణుండు

తే. ననఁగ వెలసిరి రామానుజయ్యనుతులు, దశరథక్ష్మోణిపాలనందననమృద్ధి
దైవతేశమదావళదంతరేఖ, నురగపర్యంకనిజచతుర్వ్యూహలక్ష్మి. 69

టీక. మద్రేశ...తారి-మద్రేశనిభ = శల్యునితో సరియైన; సమున్నిద్రశౌర్యోద్రేక = గొప్ప పరాక్రమ విజృంభణమున; విద్రావితారి = తరిమివేయఁబడిన శత్రువులు కలవాఁడు; నిష్ణాత = ఆఱితేఱినవాఁడు; విజ్ఞానకృష్ణుండు = గొప్పజ్ఞానమున కృష్ణపరమాత్మ; శర...శయ్య = రెల్లు, శరత్కాలపు వెన్నెల, శివుఁడు, హారము, మంచు, వజ్రమణికిరణకాంతి - అనువీనితో సమమగు కీర్తికి తగిన శయ్య; అనఁగా సత్కీర్తి కలవాఁడని యర్థము.పక్ష్మలిత...మూర్తి, పక్ష్మలిత=(ఆనందభరమున) కన్నులుమూసిన; త్యాగలక్ష్మీకర = త్యాగలక్ష్మిని సృజించు; ఉద్యోగలక్ష్మలక్షితమూర్తి=వ్యాపారచిహ్నముతోఁ గూడిన వాఁడు - త్యాగశీలుఁడు; లక్ష్మణుఁడు=లక్ష్మణయ్య యనుట. దైవతేశ...రేఖ = ఇంద్రగజమగు ఐరావతముయొక్క నాల్గు దంతములవలె; ఉరగ...లక్ష్మి = శేషశాయి యగు విష్ణుని నాలుగు మూర్తులవలె; [వాసుదేవుఁడు, సంకర్షణుఁడు, ప్రద్యుమ్నుఁడు, అనిరుద్ధుఁడు అని విష్ణువుమూర్తులు నాలుగు.] అలం. మాలోపమ.

ఉ. ముద్రితవైరివక్త్ర లగు మువ్వురు తమ్ములుఁ బంపుసేయ వే
దాద్రి విరూఢమందిరుఁ డహార్పతితేజుఁడు రాజిలుఁ యళో
భద్రుఁడు రామభద్రుని ప్రభావనయుఁ గురుభక్తియుం బ్రతా
పద్రవిణప్రసిద్ధియును బంధుజనంబుప్రియంబు సేయఁగన్. 70

---

1. త. తొడవి 2. క. నిజాల. 3. త. అని. 4. త. లనికాని. 5. చ. విలసిల్లి. 6. త. మాహిరకకీ.

టీక. మ్రుగ్రితవైరివక్త్రులు = మూఁతలుపడిన శత్రువుల నోళ్లుకలవారు; పంపు = ఆజ్ఞ; యశోభద్రుఁడు = కీర్తిచే మేలైనవాఁడు; ప్రభావన = ప్రతిభ; ప్రతాప...ప్రసిద్ధి = పరాక్రమధనము యొక్క ప్రసిద్ధి.

సీ. [1]పట్టె వట్రువయునుఁ బరిపుష్టి తలకట్టు గుడిసున్న కియ్యయు సుడియు ముడియు
నైత్వంబు [2]నేత్వంబు నందంబు మందంబు [3]గిలుకయు బంతులు నిలుపు పొలుపు
నయము నిస్సందేహతయు నొప్పు మురువును ద్రచ్చివేసినయట్ల తనరుటయును
షడ్వర్గశుద్ధియు జాతియోగ్యతయును వృద్ధి [4]ప్రియత్వంబు విశదగతియుఁ

తే. గీలుకొన [5]వ్రాయసంబులు వ్రాయ వ్రాయ
గొంకు కొసరును జేతప్పు గొనక[6]యుండు
లలితముక్తాఫలాకారవిలసనమున
మతిమరున్మంత్రి వేదాద్రిమంత్రివరుఁడు. 71

టీక. పట్టె = గీత; వట్రువ = గుండ్రన; పరిపుష్టి = నింపు; కియ్య = యావత్తు; సుడి = వట్రువసుడి; ముడి = మూముడి, తామూడి - మావత్తు, తావత్తు; మందంబు = దిట్టము; గిలుక = వలపల గిలుక; త్రచ్చి = చెక్కి; షడ్వర్గశుద్ధి = హల్లుల పరిశుద్ధి; [స్పర్శము లైదువర్గములు-య-ర-ల-వ మొదలగునవి ఆరవ వర్గము.] చేతప్పు గొనకయుండున్ = వ్రాతతప్పుచేయకుండును. మతిమరున్మంత్రి = బుద్ధియందు (ఇంద్ర గురువగు) బృహస్పతి.

తే. మాద్రి మీఁటు విరూరి వేదాద్రిరాజు, దానథారార్థ మఖిలప్రథాననదుల
వెచ్చపెట్టుటఁ దలఁకియో విబుధతటిని, తరుణశశిమౌళిజడలలో దాఁగియుండు. 72

టీక. థానథారార్థము = దానమిచ్చునపుడు నీటిధారను విడుచుటకయి; వెచ్చపెట్టుటన్ = ఖర్చుపఱచుటచే; తలఁకియో = భయపడినదో యనునట్లు; విబుధతటిని = గంగానది; తరుణశశిమౌళి = శివుఁడు. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. [7]చేతులు ద్రిప్పుచున్ [8]బ్రభులచెంతల నూరక దుర్వినీతులై
యేతులఁ బోవుచుం దిరుగు [9]నిప్పటిమంత్రులు తంత్రు [10]లిందఱున్
భూతలకల్పవృక్షముఁ బ్రభూతగుణాఢ్యుని సర్వలోక వి
ఖ్యాతు వినీతు వేదగిరిఁ గాతరచిత్తులు పోలనేర్తురే ? 73

టీక. దుర్వినీతులు = దుర్మార్గులు; ఏతులఁబోవుచున్ = విఱ్ఱవీగుచు; ప్రభూతగుణాఢ్యుఁడు = గొప్పగుణములు కలవాఁడు; వినీతుఁడు = వినయము కలవాఁడు; కాతరచిత్తులు = పిఱికిగుండె కలవారు.

సీ. కరుణించి చూచెనా కవిగాయకార్థార్థి నివహగేహాంబుల నెఱయు సిరులు
కోపించి చూచెనా కొండతో నెనవచ్చు ననవచ్చు నతఁడైన నవని దూఱు
మెచ్చి మన్నించెనా [11]మెదుకపాలసుఁడైన దొరతనంబున నిల్చి పరిఢవించుఁ
బొందు గావించెనా భువి నెట్టి ఖలునకు నాదట కరుణాప్రసాద మొసఁగు

తే. మంత్రిమాత్రుండె దుర్మంత్రి మథనకథన, చారు [12]చర్చాచమత్కారచక్రవర్తి
యద్రినిభుఁడు విరూరి వేదాద్రి రామ, భద్రపాదసరోరుహాబంభరంబు. 74

---

1. చ. పట్ట. 2. చ. నెత్వంబు. 3. త. గిలక. 4. క. ప్రియంబును. చ. ప్రియత్వంబు. 5. చ. రాయసంబుల. 6. చ. యుండ. 7 త. చేతుల. 8. చ. లేదు. 9. త. నప్పటి మంత్రుల. 10. చ. లిద్దఱున్. 11. మెద. 12. చ. చర్యా.

టీక. కవి...గేహంబులన్ = కవులయు, సంగీతవే త్తలయు, యాచకులయు గృహములందు; నెఱి యయన్ = నిండియుండును. అవని, దూఱున్ = పాతాళమున కడఁగిపోవును; మెదుకపాలసుఁడు = మందుఁడైన మూర్ఖుఁడు; పరిభవించున్ = అతిశయించును; పొందు = స్నేహము; ఆదట = మనసార.

దుర్మంత్రి.....చక్రవర్తి - దుర్మంత్రి మథన కథన = దుష్టమంతులను మర్దించు ప్రసంగము యొక్క; చారు = చక్కని; చర్చా = విచారణ విషయమైన; చమత్కారచక్రవర్తి = చమత్కార మునం దాఱితేఱినవాఁడు; బంభరంబు = తుమ్మెద. అలం. రూపకము.

శా. జలజాతాంఘ్రిసరోజషట్పదము విశ్వామిత్రగోత్రోద్భవుం
డలఘుప్రాభవుఁ డర్థిలోకసులభుండై కీర్తిఁ బెంపొందు నా
కల[1]కాళా స్తితనూభవన్ సుగుణ[2]లక్ష్మీ దిర్మలాంబన్ బ్రభల్
వెలయంగాఁ గులకాంతఁజేసి వెలసెన్ వేదాద్రి భద్రోన్నతిన్. 75

టీక. జల.....షట్పదము = విష్ణువుపాదపద్మములయందలి తుమ్మెద; అలఘుప్రాభవుఁడు = గొప్ప అధికారముకలవాఁడు; అర్థిలోకసులభుండు = యాచకులకు స్వాధీనుఁడు; కలకాళా స్తి తనూభవన్ = కలకాళహస్తియనునాతని పుత్రికను. (వాడుక ననుసరించి 'కాళా స్తి' అని చెప్పఁబడినది.)

సీ, వృషభేంద్రగమనుఁ డీవేదాద్రినాథుండు గిరిరాజతనయ యీతిరుమలాంబ
[3]వేదనిశ్వాసుఁ డీవేదాద్రినాథుండు ధృతి శారదాంబ యీతిరుమలాంబ
విహగేంద్రగమనుఁ డీవేదాద్రినాథుండు శరధితనూజ యీతిరుమలాంబ
విబుధాధినాథుఁ డీవేదాద్రినాథుండు ధర శచీదేవి యీతిరుమలాంబ
తే. యనఁగ ననుకూలదాంపత్య వినుతవహిమ
హారువు దీపించె నౌర! వేదాద్రివిభుఁడు
హరియశుఁ డైన కలకాళహస్తితనయ
తిరుమలాంబయు నిత్యపరిష్వులక్ష్మి. 76

టీక. వృషభేంద్రగమనుఁడు = శివుఁడు; వేదనిశ్వాసుఁడు = వేదములు ఊర్పులుగాఁ గల బ్రహ్మ; శరధితనూజ = లక్ష్మీదేవి; విబుధాధినాథుఁడు = ఇంద్రుఁడు; హారువు = మనోజ్ఞత; అలం. రూపకము.

సీ. వేదమార్గప్రతిష్ఠాపైవతజ్యేష్ఠుఁ డభ్యస్తషడ్దర్శనార్థరాశి
యతిరాజరచితభాష్యగ్రంథనిర్ణేత యఖిలపురాణేతిహాసకర్త
బంధురదివ్యప్రబంధానుసంధాత పంచసంస్కారప్రపంచచణుఁడు
వాధూలమునిచంద్రవంశవర్ధనమూర్తి సకలదేశాచార్య నికర[4]గురువు
తే. పట్టమేనుంగు శ్రీరంగపతికి [5]నన్న, గారిగర్భాంబురాశి నీహారరశ్మి
[6]సరససాహిత్య సౌహిత్యశయ్య నేటి, యాళువందారు కందాళయప్పగారు. 77

టీక. వేద.....జ్యేష్ఠుఁడు = వైదికమతమును నిలుపుటయందు బ్రహ్మ; అభ్యస్త..... రాశి = అభ్యసించిన షట్ శాస్త్రములు కలవాఁడు; [తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము అని శాస్త్రము లాఱు అని శబ్దరత్నాకరము. కాని సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, మీమాంసా, వేదాంతములని దర్శనము లాఱని చెప్పవలెను.]

---

1. చ. కాళ్హాస్తి. 2. చ. లక్ష్యున్. 3. క. వేదనిశ్వాసుఁడు. చ. వేదనిశ్వాసుఁడీ. 4. చ. గురుఁడు. 5. త. నన్న. 6. క. సర్వస్వ. త. సౌహిత్య.

యతి.....నిర్జేత = శ్రీరామానుజయతిచే రచింపఁబడిన శ్రీభాష్యమున కర్థమును నిర్ణయించువాఁడు; బంధుర...సంధాత = గొప్ప దివ్యప్రబంధములగు ముదలాయిరము, తిరువాయ్‌మొళి ఇయట్పా, తిరుముళి అను నాల్గు ద్రావిడామ్నాయగ్రంథముల ననుసంధానము చేయువాఁడు; పంచ... చణుఁడు = తాప, పుండ్ర, నామ, మంత్ర, యాగము లను నైదు సంస్కారముల నొనర్చుటయందు నేర్పరి; పట్టమేనుంగు = పట్టపుటేనుఁగు; [శ్రీరంగపతికి వాహకుఁడనుట.] నీహారరశ్మి = చంద్రుఁడు; అణ్ణాచార్యులపుత్రుడనుట; సార.....శయ్య = సాహిత్యసారమునకు తృప్తికరమగు పడక; [సాహిత్య సారజ్ఞుఁడని యర్థము.] నేటియాళువందారు = ఈకాలమున వెలసిన ఆళువందారను పరమభక్తుఁడు; కందాళ యప్పగారు = కందాళ-అప్పలాచార్యులుగారు.

శా. తత్తాదృగ్విభవప్రభావనిధిఁ గందాళప్పగారిన్ దయా
యత్తస్వాంతు నితాంతశాంతియుతు లోకాచార్యవర్యున్ సుధీ
చిత్తాంభోరుహభానుఁ గొల్చుచుఁ దదాశీర్వాదలబ్ధోన్నతిన్
హత్తెన్ [7]మీఁదటి విరూరిమంత్రిమణి వేదాద్రీశుఁ డుద్యద్రుచిన్. 73

టీక. తత్తాదృగ్విభవప్రభావనిధిన్ = సాటిలేని సంపదకు, ప్రతిభకు నిధియైనవానిని; సుధీ... భానున్ = విద్వాంసుల మనస్సులనెడి కమలములకు సూర్యుఁడైనవానిని; హత్తెన్ = పొందెను; ఉద్యద్రుచిన్ = గొప్ప ప్రకాశమును.

(ఇచట 'కందాళ+అప్పగారు' అనుచో 'కందాళప్పగారు' అని సంధిచేయఁబడినది; వెనుకటి పద్యములో ఈ సంధి చేయఁబడలేదు.] అలం. రూపకము.

వ. వెండియు నవ్వేదాద్రిమంత్రీశ్వరుండు [8]కవికులతిలకుండును, రణరంగధీరుండును, నంబునిధిగభీరుండును, భట్టరభావాంకుండును, నకలంకుండును, [9]నవత్తారు [10]మండలికరగండండును, నుద్దండ భుజాదండుండునై, పరనారీ సహోదరుండయ్యును నితరసముపార్జితవధూవల్లభుండును, గోపికాగోవిందుండయ్యు నీశ్వరలక్షణలక్షితుండును, [11]పొన్నంబలదేవ దివ్యశ్రీపాదపద్మారాధకుండయ్యును బ్రతిష్ఠాపితపరమవైష్ణవ [12]కుటుంబవిశేషుండు నైన ఘనుఁడు. 79

టీక. కవికులతిలకుండు = కవులలో శ్రేష్ఠుఁడు; భట్టరుభావాంకుండు=భట్టరు చిహ్నకలవాఁడు; నవత్తారు...గండఁడు=ఆ బిరుదముకలవాండు. పరనారీసహోదరుండయ్యున్ = పరవనితలకు సోదరుఁడయినను; ఇతర...వల్లభుండు = (ఇతరులు సంపాదించుకొన్న) ఇతరులచే సంపాదింపఁబడిన స్త్రీలకు ప్రియుఁడైనవాఁడని విరోధము; శత్రువులనుండి లాగికొనఁబడిన రాజ్యలక్ష్మి యను స్త్రీకి భర్త యని ఆభాసము. గోపికాగోవిందుఁడయ్యును = గొల్లపడుచులకు శ్రీకృష్ణుఁడయినను [అంతఃపురస్త్రీలకు శ్రీకృష్ణునిపలె విలాసపురుషుఁడైనవాఁడయినను]. ఈశ్వరలక్షణలక్షితుండు = శివునిలక్షణములతోఁ గూడినవాఁడు అని విరోధము. ప్రభుత్వలక్షణములు కలవాఁడని తదాభాసము. పొన్నంబల..... రాధకుండయ్యును = నటరాజస్వామిపాదపద్మములను సేవించువాఁడయినను; ప్రతిష్ఠా..... విశేషుండు = విష్ణుసంబంధదేవతలను ప్రతిష్ఠించినవాఁడని విరోధము; వైష్ణవకుటుంబముల కాధారముమ కల్పించి, వానిని నిలిపినవాఁడని తదాభాసము.

ఇవియన్నియును పెదసంగభూపాలునికి విశేషణములు. అలం. విరోధాభాసము.

---

7. క. డాను. చ. మీఱు. 8. క. రవి. చ. కవి. 9. త. నవత్తార. 10. క. మండలీ. చ. మండలి. 11. క. పొన్నాంచారుదేవీ. చ. పొన్నంబరదేవ. త. పోలన్నాంబరదేవ. 12. క. కుటుంబినీ.

తే. గుఱుతు గల రాజు మంగయ గురువరాజు
పుత్రుఁ బెదసంగభూపాలు శత్రుజైత్రు
భానుసమతేజు విద్యావధానభోజుఁ
గొల్చి వేదాద్రి నిత్యలక్ష్ములఁ దలిర్పు. 80

టీక. గుఱుతు = ప్రసిద్ధి, కీర్తి; విద్యావధానభోజున్ = విద్యాపరిశ్రమయందు భోజమహారాజైనవానిని; తలిర్చున్ = ఒప్పుచుండును.

మ. విభవేంద్రుండు విరూరిశాసనమహావిఖ్యాతి రామానుజ
ప్రభువేదాద్రి లిఖించు [1]వ్రాయసము లౌరా! పెద్దసంగావనీ
విభుచిత్తంబు నెఱింగి గంటమురవల్ విద్యావధూనూపుర
ప్రభవప్రౌఢరుళంరుళారభటిసౌభాగ్యంబు కల్పింపఁగన్. 81

టీక. విభవేంద్రుండు = వైభవమునం దింద్రుఁడు; విరూరిశాసనమహావిఖ్యాతి = విరూరి గ్రామాధికారమున కీర్తికలవాఁడు; వ్రాయసములు = ఆజ్ఞాపత్రికలు; విద్యా...భాగ్యంబు - విద్యావధూ = సరస్వతీదేవియొక్క; నూపుర = కాలియందెలవలన; ప్రభవ = పుట్టిన; ప్రౌఢ = ఎక్కువైన; రుళంరుళారభటిసౌభాగ్యంబు = రుళంరుళమను ధ్వనియొక్క గొప్పతనమును; లిఖించున్.

చ. అతనిసహోదరుల్ వెలసి రార్యగుణాఢ్యులు రామకృష్ణుఁ డా
యతభుజశౌర్యుఁడౌ తిరుమలయ్య విచక్షణభవ్యసత్కళా
చతురుఁడు లక్ష్మణయ్యయు రసాతలనూతనకామధేనువుల్
[2]చతురుపథావిధాననయసాంద్రులు చంద్రులు కాంతిసంపదన్. 82

టీక. సహోదరుల్ = తమ్ములు; ఆర్యగుణాఢ్యులు = ఉత్తరగుణములు కలవారు; విచక్షణ... చతురుఁడు = విద్వాంసులు కొనియాడఁదగిన గొప్ప కళలయందు నేర్పరి; రసాతల నూతనకామధేనువుల్ = భూమండమునందలి (క్రొత్త) కామధేనువులు; [మహోదాతలని యభిప్రాయము.] చతురు...సాంద్రులన=నాల్గువిధములగు నుపాయముల విధానపు నీతియందు సమర్థులు; [సామ దాన భేద దండోపాయములు నాలుగు.]

ఇచట మూలమున 'చతురపథావిధాననయసాంద్రులనియు, దానిటీక 'నేర్పరుల మార్గములను విధించునట్టి నీతియందు అధికులు' అనియుఁ గలదు. అవి సరికావని సహృదయు లెఱుఁగకపోరు.

తే. ధర్మనిర్ణేత వేదాద్రికూర్మతల్లుఁ, డైన శ్రీరామకృష్ణప్రధాని వెలసె
లక్ష్మమాంబాధినాథుఁడై లక్ష్మితోడి, యాదినారాయణునికృప ననుదినంబు. 83

టీక. ధర్మనిర్ణేత = ధర్మములను నిర్ణయించువాఁడు.

క. ఇంతిం దిరుమలమంత్రియ,నంతమఁ గొనియాడవలయు హరిహయనగర
ప్రాంతోపవనలతాంతా,నంతమరంద స్రవంతికాంచితసూక్తిన్. 84

టీక. తిరుమల...తమన్ = తిరుమలమంత్రిభార్య యగు అనంతమ్మను;హరిహయ...సూక్తిన్ = ఇంద్రుని నగరమగు నమరావతి చేరువ పూఁదోఁట [నందనవనము]లోని పుష్పముల మకరంద ప్రవాహముతో సమానమగు మాటలు కలదానిని; కొనియాడవలయున్.

క. ఆలక్ష్మణమంత్రీశ్వరు, లీలావతి వెంగళాంబ లేఖవిభువధూ
పాలితనానావిధల,క్ష్మీలక్షణశోభివిభవకీర్తుల వెలసెన్. 85

---

1. ఉ. రాయసము. 2. క. చతురపథా. చ. చతురుపథా.

టీక. లేఖ...కీర్తులక్ = ఇంద్రుని దేవి యగు శచీదేవి పొందిన వివిధములగు శుభలక్షణములచేఁ బ్రకాశించు సంపదతోను, కీర్తితోను.

క. సోదరులు సుతులు సతులును, వేదోదితమార్గచర్య వినయము నయమున్
శ్రీదాంపత్యము నెసఁగఁగ, వేదాద్రిమహాప్రధాని వెలయుం గృతులన్. 86

టీక. వేదోదితమార్గచర్యక్ = యథాశాస్త్రముగ; ఎసఁగఁగక్ = అతిశయింపఁగా. అలం. క్రమము. (యథాసంఖ్యము.)

షష్ఠ్యంతములు

క. ఏవంవిధగుణమణిఖని, కావిర్భవదురుకృపాకటాక్షజనికి ల
క్ష్మీవల్లభచరణాంబుజ, సేవాహేవాకశీలశీలనమునికిన్. 87

టీక. ఏవంవిధగుణమణిఖనికిక్ = ఇట్టి గుణములనెడి రత్నములకు గనియైనవానికి; ఆవి...జనికిక్ = పుట్టుచున్న గొప్పదయారసమొలికెడి చూపుగలవానికి; లక్ష్మీ...మునికిక్ = విష్ణుపాదపద్మముల సేవాప్రౌఢత్వమనెడి స్వభావమును పరిశీలించుటలో ముని యగువానికి. [అనఁగా విష్ణుపాదసేవయందత్యంతాసక్తి కలవానికని భావము.]

క. అంధకరిపుగంధద్రుమ,గంధాంధద్వీపవిపక్షగరుడత్రోటీ
బాంధవబంధురకీర్తి సు,గంధిలభువనత్రయునకు ఘనవినయునకున్. 88

టీక. అంధక...త్రయునకుక్ —అంధకరిపు = శివుఁడు; గంధద్రుమ = చందనవృక్షము; గంధాంధద్వీపవిపక్ష = కటికచీఁకటి యను నేనుఁగునకు విరోధియగు సింహము—చంద్రుఁడు; గరుడత్రోటీ = గరుడునిముక్కు;(అను వీనికి) బాంధవ = మిత్రమైన-సమానమైన; బంధురకీర్తి = గొప్పకీర్తిచేత; సుగంధిత = పరిమళించుచున్న - వ్యాపించుచున్న; భువనత్రయునకుక్ = స్వర్గ, మర్త్య, పాతాళలోకములు కలవానికి. అలం. ఉపమ.

క. చతురుదధివలయవలయిత, కుతలభరణకరణభుజునకును సుజనునకున్
నుతశౌరికి జితవైరికి, హితకారికి సమదగమనహేలాకరికిన్. 89

టీక. చతురు.....భుజునకును = చుట్టును నాల్గు సముద్రములు గల భూమిని భరింపఁగల భుజములు కలవానికి; నుతశౌరికిక్ = స్తుతింపఁబడిన విష్ణువు కలవానికి; జితవైరికిన్ = జయింపఁబడిన శత్రువులు కలవానికి; సమదగమనహేలాకరికిక్ = విలాసముతోఁగూడిన గమనముచే ఏనుఁగైనవానికి;

క. వాణీనఖముఖముఖరిత,వీణానిక్వాణపల్లవితనూత్నసుధా
ప్రాణసఖలేఖనీకల,రాణున కాచరితభూసురత్రాణునకున్. 90

టీక. వాణీ...రాణునకుక్ - వాణీనఖముఖముఖరిత = సరస్వతీదేవి గోటికొనలచే మీటఁబడిన; వీణానిక్వాణ = వీణాధ్వనిచే; పల్లవిత = చిగిర్చిన; నూత్నసుధాప్రాణసఖ = సరికొత్తయమృతముఁబోలిన; లేఖనీకలరాణునకుక్ =గంటముయొక్క మధురధ్వని కలవానికి; [వేదాద్రి గంటముతో వ్రాయుంచున్నపుడు కలిగిన ధ్వని సరస్వతీదేవి వీణను మీటు ధ్వనివలె మధురమై యుండునని భావము.] ఆచరితభూసురత్రాణునకుక్ = బ్రాహ్మణులను రక్షించుటానికి - బ్రాహ్మణులను పోషించువానికి.

క. సంధారఘుపతికి వృషస్కంధున కైదంయుగీనకర్ణునకు సమి
స్తాంధాతకు బాంధవశుభ,సంధాతకు [4]దాతకును వృషభగమనునకున్. 91

---

1. చ. కారికి. 2. క. ధాతకు. చ. దారతకు. త. తారతకు.

టీక. సంధారఘుపతికిన్ = ప్రతిజ్ఞయందు రాముఁడగువానికి; వృషస్కంధునకున్ = ఎద్దు మూఁపురముఁబోలు అంసములు కలవానికి; ఐదంయుంగీనకర్ణునకున్ = (దానమునందు) ఈ యంగపు కర్ణుఁడైనవానికి; సమిన్మాంధాతకున్ = యుద్ధమున మాంధాతృచక్రవర్తి యైనవానికి; బాంధవశుభ సంధాతకున్ = బంధువులకు మేల్జ కూర్చువానికి; దాతకును = త్యాగికి; వృషభగమనునకున్ =వృష భముయొక్క గమనమువంటి (తీవియైన) నడక గలవానికి.

క. భీమక్రోధాంధవిమత, సీమంతవతీలలామసీమంతమణి
స్తోమాపాకరణపటు, శ్యామలకరవాలజయ సహాయభుజునకున్. 92

టీక. భీమ...భుజునకున్ - భీమక్రోధాంధ = భయంకరమైన కోపముచేఁ గన్ను కానని; విమత= శత్రువులయొక్క, సీమంతవతీలలామ = ఇల్లాండ్రయొక్క; సీమంతమణిస్తోమ = పాపటలయందలి మణులగుంపును; అపాకరణ = పోఁగొట్టుటయందు - అనఁగా - శత్రువీరులను సంహరించుటయందు; పటు = సమర్థమైన; శ్యామలకరవాల = నల్లనికత్తివలన; జయసహాయభుజునకున్ = జయముతోఁ గూడిన భుజము(చేయి) కలవానికి.

క. రవికిరణరుచికి మతిభా,రవికి విమతసచివగళితరవపదభూషా
రవికి భుజాంతరమణిహా,[1]రవికిని రుచిరాకృతికి [2]ధరాభృతికృతికిన్. 93

టీక. రవికిరణరుచికిన్ = సూర్యకిరణములవంటి కాంతి కలవానికి; మతిభారవికిన్ = బుద్ధి యందు భారవికవి యగువానికి; విమత...రవికిన్ = శత్రురాజుల మంత్రులయొక్క జారిన రవముకల కాలియందెమ్రోఁత కలవానికి, [శత్రురాజుల మంత్రులు తామే గొప్ప యాలోచన గలవారమని భావించి, ఔద్ధత్యముతో కాలికి బిరుదుకడియములు ధరించియుండిరి; కాని వేదాద్రిమంత్రిబుద్ధిబలము ముందర వారి బుద్ధిబలము తీసికట్టయి, వారిప్రభువుల కపజయము కలిగినది; కాన వారు తమ ప్రగల్భ ములకు సిగ్గుపడి తమ బిరుదుకడియములను దీసివేయుచుండఁగా అవి ధ్వనిచేయున్నవని భావము.] భుజాంతరమణిహార, వికిన్ =వక్షస్థలముపైఁ గల హారముయొక్క మణుల ప్రకాశము కలవానికి; రుచిరా కృతికిన్ = చక్కని ఆకారముకలవానికి-సుందరునకు; ధరాభృతికృతికిన్ = భూమిని భరించునేర్పరికి.

క. [3]రామానుజయ్యసుతునకు, శ్రీమంతున కర్థిసార్థజీమూతహయ
[4]స్తోమోన్నతికి విరూరి, శ్రీమద్వేదాద్రిమంత్రిసింహంబునకున్. 94

టీక. అర్థిసార్థ...న్నతికిన్ = యాచకుల విషయమున జీమూతవాహనుని స్థైర్యముఁబోలిన గొప్ప స్థైర్యము కలవానికి; ఇచట 'జీమూతహయస్తోమోన్నతికి' అను మూలపాఠమును, '—జీమూత వాహన సమూహముయొక్క గౌరవము కలవానికి-యాచకులకు ఇష్టవస్తువులనిచ్చుటయందు జీమూత వాహనునివంటివారిని అనేకులను పోలినవానికి అని అర్థము.' అను టీకయు పూర్వముద్రితప్రతులందు కనఁబడుచున్నవి; అవి సరికావు. జీమూతవాహనుఁడు శంఖచూడుని ప్రాణముఁ గాపాడుటకు తన ప్రాణము నిచ్చుస్థైర్యము కలిగియుండెనని ప్రసిద్ధము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన పౌండరీకమాహాత్మ్యంబు
నకుం గథావిధానం బెట్టిదనిన. 95

---

1. చ. కిర. 2. చ. శృతి. 3. ట. జార్య. 4. క. స్తోమోన్నతికి. చ. స్థేమోన్నతికి. 5. చ. కానింపం.

కథాప్రారంభము

మ. తులితోఁఋధ్వజసూతుఁడై వెలయు సూతుం గాంచి మున్ శౌనకా
దులు క్షేత్రంబును వేల్పుఁ దీర్థము బుధస్తుత్యప్రభావంబులై
దళితైనస్తిమిరంబులై యిహపరార్థప్రాప్తిమూలంబులై
యిలపై నొక్కెడఁ గల్గెనే ననఘమూర్తీ! తెల్పవే నావుడున్. 96

టీక. తులితోఁఋధ్వజసూతుఁడు = సరిపోల్పఁబడిన (శివుని సారథియగు) బ్రహ్మ కలవాఁడు. బుధస్తుత్యప్రభావంబులై = విద్వాంసులచేఁ గొనియాడఁబడిన గొప్పతనము కలవై; దళితైనస్తిమిరంబులై = నశింపఁజేయఁబడిన పాపము లను చీఁకటులు కలవై; ఇహపరార్థప్రాప్తిమూలంబులై = ఐహిక, పార లౌకికసుఖములను పొందుటకు కారణములై.

క. ఆబుషులప్రశ్న మంగీ,కారం బొనరించి పలుకుఁ [1]గథకుఁడు శ్రీనా
థారాధనహితచర్యక్, బారాశర్యం దలంచి ప్రాంజలి యగుచున్. 97

టీక. అంగీకారంబొనరించి = (జబాబు చెప్పుటకు) గ్రహించి; కథకుఁడు = కథలు చెప్పు సూతుఁడు; శ్రీనాథా...చర్యక్ = విష్ణుదేవుని యారాధన మను మేలిపనిచేయువానిని; పారాశర్యక్ = వ్యాసుని; ప్రాంజలి, యగుచున్ = చేతులుజోడించి [ప్రాసమునందువాల్లులకేనియమముకాన - తొలి పాదమున 'ఋ' ప్రాసమందుండుట దోషముకాదు].

వ. మహోత్తులారా! యీ[2]పురావృత్తంబు త్రిరావృత్తంబుగా నుత్తమశ్లోకుం డగు కృష్ణద్వైపాయనువలన ము న్నెఱింగినయది కల దత్తెఱం గఖిలంబులకు వచ్చు నట్లుగా విన్నవించెద వినుం డని సూతుం డి ట్లనియె. 98

టీక. పురావృత్తంబు = తొల్లిటికథ; త్రిరావృత్తంబుగాన్ = మూడుసారులుగా; ఇందును ముమ్మాఱు చెప్పఁబడుట సూచితము. ఉత్తమశ్లోకుండు = గొప్పకీర్తికలవాఁడు.

కాశీపురవర్ణన

శా. శీతాహార్యసుతాళిసీవికచరాజీవంబు విశ్వేశ్వర
జ్యోతిర్లింగవిశుద్ధరత్నఖని మోక్షోపాయదుర్గాబ్ధివే
లాతీరావని [4]డుంఠినామకగజాలానంబు గంగామృత
స్రోతోనిస్స్రుతిచంద్రగోళ [5]మన మించుం గాశి శ్రీరాశియై. 99

టీక. శీతా...వంబు - శీతాహార్యసుతా = హిమవత్పర్వతపుత్రిక యగు పార్వతి యను; ఆళినీ = ఆఁడుతుమ్మెదకు; వికచరాజీవంబు = వికసించిన తామరపువ్వు; విశ్వేశ్వర.....ఖని = విశ్వేశ్వరజ్యోతిర్లింగ మను స్వచ్ఛమైన రత్నమునకు నిధియైనది; మోక్షో.....వని = మోక్షసాధనమగు పాలసముద్రమునకు ఒడ్డు; డుంఠి...లానంబు = డుంఠి యను పేరుగల గజమునకు (వినాయకునకు) గజబంధనస్తంభము; గంగా...గోళము = గంగ యను నమృతప్రవాహము స్రవించుటకు చంద్ర మండలము; శ్రీరాశి = సంపదల రాశి; అలం. రూపకము.

శా. ప్రాలేయాచలకన్యకా వదనశుంభత్పద్మ సౌరభ్యముక్
గ్రోలంగల్గియుఁ [6]దృష్టి లేక మునిహృత్కోకాబ్జసౌగంధ్యలీ

---

1. చ. నాతఁడు. 2. చ. పురాతన. 3. చ. ముక్తాబ్ధి. 4. క. దుండి.చ. దుంఠి. 5. చ. చంద్రగోళి. 6. చ. దృష్టి.

లాలాలిత్యముఁ గోరు నొక్క సితరోలంబంబు నైజాకృతిఁ
డాలొందించుఁ బరాసులఁ భ్రమరకీటన్యాయరీతిఁ బురిన్. 100

టీక. ప్రాలేయా.....సౌభ్యముఁ=మంచుకొండపుత్రికయగు పార్వతియొక్క ముఖ మను వికసించుచున్న పద్మముయొక్క పరిమళమును; క్రోలంగల్గియుఁన్ = అనుభవింపఁజాలియు; తుష్టిలేక = తనివితీరక; ముని...లాలిత్యముఁ = మునుల హృదయములలోపలి పద్మముయొక్క పరిమళవిలాసవు మనోజ్ఞతను [మనోజ్ఞమైన మునుల హృదయకమల పరిమళముననుట]. సితరోలంబంబు= తెల్ల తుమ్మెద; (శివుఁడని భావము.) నైజాకృతిఁ = తన యాకారముతో; డాలొందించుఁ=ప్రకాశింపఁజేయును. [హృత్+కంజ = హృదయములోపలి భాగమయిన కమలముయొక్క-అని పూర్వటీక.]

భ్రమరకీటన్యాయము = తుమ్మెద యొక కీటకమును దెచ్చి తనగూటిలో నుంచి, రొదచేయుంచు, ఆ గూటిచుట్టును తిరుగుచుండును. కొంతకాలమున కా కీటకముకూడ భ్రమరమగునఁట; అట్లే మునిహృత్కమలములఁ జరించు శివుఁడు వారికందరికిని సారూప్యసిద్ధిని కలిగించునని భావము. అలం. రూపకము.

సీ. ఒకనాఁడుఁ [1]దీర్థోపయోగి కాని శఠుండు నోఁదల ధరియించు నభ్రగంగ
నాప్రొద్దు పోయి రాఁజనట్టి నిర్వేదయు భోగించు నైశ్వర్యము లేనిమిదియుఁ
బుష్కరాక్షులపొంతఁ బోని వర్షధరుండు దేహార్ధమునఁ దాల్చుఁ [2]దిగఁబోఁడి
నాయుధప్రభఁ గాంచి యలఁగు భీరువుఁ బూను వాఁడిమువ్వోములవేఁడియలుగు
తే. మలినవర్తనుఁడును సుధాలలితమూర్తి, మించి వర్తించు; మతిలేనిమేదకుండు
మౌనివర్యులఁ జదివించు మఱ్ఱినీడఁ, బంచముఖువీట మే నోసరించెనేని. 101

టీక. తీర్థోపయోగి = పుణ్యతీర్థమున స్నానము చేసినవాఁడు; శఠుఁడు = మూఢుఁడు; నోఁదలన్ = తలపైని; ఆప్రొద్దు = ఆరోజు; పోయి రాజనట్టి = కూటికిలేనట్టి; నిర్వేద = [నిరుపేదయనుటకు క్లుప్తరూపముగా స్వతంత్రించి యిది వాడఁబడినది] మిక్కిలి బీదవాఁడు; ఐశ్వర్యము లేనిమిదియుఁన్ = అష్టైశ్వర్యములను. (అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము ననునవి ఐశ్వర్యములు.)

పుష్కరాక్షులపొంతఁ=(తామరపూలవంటికన్నులు గల) స్త్రీలపైపు; వర్షధరుండు = నపుంసకుఁడు; దేహార్ధమునఁ=ఆఁడుమేనఁ; ఆయుధప్రభఁ = ఆయుధములకాంతిని; అలఁగు = వెనుదీయు; వాఁడి.....యలుగుఁన్ = వాఁడియైన మూఁడుమొనలు గల తీక్ష్ణమగు నాయుధమును-త్రిశూలమును; మలినవర్తనుఁడును = చెడునడత కలవాఁడును; సుధాలలితమూర్తిఁ=అమృతమువలె స్వచ్ఛమైనదేహము కల చంద్రుని; మించి = అతిక్రమించి; మేదకుండు = స్థబ్ధుఁడు-సోమరి; పంచముఖువీటఁ = శివుని పట్టణమగు కాశియందు; మేను, ఓసరించెనేనిఁ = శరీరమును విడిచినయెడల.

మీఁదిపద్యమునఁ జెప్పఁబడిన శివసారూప్యమే యిందు విపులముగా వర్ణింపఁబడినది.

క. ఆనందకాననంబున, నానందకపాణి కేశవాహ్వాయమునఁ బెం
పానం దగు ముక్తిప్రమ,దానందితహారనీలతరళోపముఁడై. 103

టీక. ఆనందకాననంబునఁ = కాశియందు; ఆనందకపాణి = నందకమను ఖడ్గము కరమునఁ గల విష్ణువు; కేశవాహ్వాయమునఁ = కేశవుఁడను పేర; పెంపు, ఆనఁ, తగుఁ = అతిశయముఁ బొందఁదగియుండును; ముక్తి...సముడై = ముక్తికాంతను తృప్తిపఱిచిన హారమునందలి నల్లనైన మధ్యమణిని పోలినవాఁడై. అలం. అనుప్రాసము. ఉపమ.

---

1. క. తీర్థోపయోగి. 2. తీఁగఁబోణి. చ.

సీ. శ్రీకరోదయవధూలోకానన ప్రభానాటిత[1]బహుచంద్ర [2]నాటనంబు
సమ్మర్దగళిత[3]భూషారత్నమంజరీ [4]యోజితరథ్యాప్రపూజనంబు
కైలాసశైలసంకాశసౌధనివేశ కౌముదీకవచితగగనతలము
విస్తీర్ణవిపణివిన్యస్తవస్తుప్రజప్రకటితరత్నగర్భజఠరము
తే. విపులపవమానతాండవవేపమాన, లాంఛనధ్వజపట్టపల్లవలలామ
మాళిరచితోత్కకళాకృత్యహేళిహాయము, దీపితం బగు శ్రీకాళికాపురంబు. 103

టీక. శ్రీక...నంబు-శ్రీకరోదయ=సంపదనుగలిగించు నుదయము కల-కళలనీను; వధూలోకానన= స్త్రీలసమూహముయొక్క ముఖములయొక్క; ప్రభా = కాంతిచే; నాటిత = నాట్యముచేయఁబడిన; బహుచంద్రనాటనంబు = పెక్కురు చంద్రుల నటన కలది; అచటిస్త్రీల ముఖములు కళలఁజేలఁగుచు చంద్రులవలె నున్నవనియు, స్త్రీలిటునటు కదలుచుండఁగా పెక్కుమంది చంద్రులు నాట్యముచేయుచున్నట్లవి ప్రకాశించుచున్నవనియును భావము.

సమ్మర్ద...పూజనంబు-సమ్మర్ద = జనుల ఇఱుకటముచే; గళిత = జాఱిన; భూషా = నగలయందలి; రత్నమంజరీ = రత్నములచేతను, ముత్యములచేతను, యోజిత = కూర్పఁబడిన; రథ్యాప్రపూజనంబు = రాజవీథియొక్క పూజకలది; జనుల యెరయికవలన నగలలోని రత్నములు, ముత్యములు రాలి, అవి రథ్యను పూజించుచున్నట్లున్నవని భావము. [మంజరీ = గుత్తులతోడ అని పూర్వటీక.]

కైలాస...తలము - కైలాసశైలసంకాశ = కైలాసపర్వతముతో సమానమైన - తెల్లనైన; సౌధనివేశకౌముదీ = మేడల (కాంతి యనెడు) వెన్నెలచే; కవచితగగనతలము = ఆక్రమింపఁబడిన (ఆవరింపఁబడిన) ఆకాశముగలది; ఆ యూరిమేడలు కైలాసములవలె తెల్లగా నున్నవనియు, వానికాంతి గగనమెల్లెడల వ్యాపించెననినియు భావము.

విస్తీర్ణ...జఠరము - విస్తీర్ణవిపణివిన్యస్త = విశాలములైన అంగళ్లయందు ఉంచఁబడిన (పేర్చఁబడిన); వస్తుప్రజ = వస్తుసముదాయముచే; ప్రకటిత = వెల్లడిచేయఁబడిన; రత్నగర్భజఠరము = భూగర్భము కలది; కాళియందలి విశాలములైన యంగళ్లలో వివిధములగు రత్నములు అమ్మకమునకు పేర్చఁబడఁగా, అవి రత్నగర్భయగు భూమి లోపలిభాగ మిట్టిదని ప్రకటించుచున్నట్లున్నదని భావము.

విపుల...హాయము - విపులపవమానతాండవ = ఎక్కువైన గాలియొక్క నాట్యము (కదలిక)చే; వేపమాన = కదలుచున్న; [వేపమాన = చలింపఁజేయఁబడుచున్న అని పూర్వటీక.] లాంఛనధ్వజ = చిహ్నమైన ధ్వజముయొక్క-జెండాయొక్క; పట్టపల్లవలలామమాళి = వలివెపుఁబట్టువస్త్రముతోనైన పెక్కుపుఁ జివఱిభాగముచే; రచిత = చేయఁబడిన; కళాకృత్య = (కొరడాతో) త్రోలుట గల; హేళిహాయము = సూర్యుని గుఱ్ఱములు కలది; ఆ పట్టణమునఁగల జెండాగుడ్డల చివఱిభాగములు గాలి కెగురుచు, సూర్యుని గుఱ్ఱములను కొరడాతో కొట్టి త్రోలుచున్నట్లున్నవని భావము; ఆ జెండాలు సూర్యమండలమువఱకు వ్యాపించి యున్నవనుట. అలం. ఉదాత్తము, ఉత్ప్రేక్ష, ఉపమలు.

చ. జలజపరాగరాగరస సంగతమౌ పరిఖాజలంబులో
పలఁ బ్రతిబింబితంబు లగు బంగరుకోటకుఁ బెట్టినట్టి కొ
మ్మలచెలువంబునం బురిరమారమణీమణి యొప్పు రావియా
కులమొలనూలు పెట్టెననఁ గోరి కనుంగొనువారు మెచ్చఁగన్. 104

---

1. ట. బహురత్న. 2. క. నాటనంబు. చ. నాటకంబు. త. నాటికంబు. 3. చ. భూషణ. 4. త. యోజక. 5. త. కళా.

టీక. జలజ...సంగతమా = తామరపూవుల పుప్పొడి రంగు నీటితోఁగూడిన; పరిఖాజలంబు లోపల=అగడ్తనీటిలో; కొమ్మలచెలువంబునన్ = కోటకొమ్మల చక్కఁదనముచే; పురిరమారమణీమణి = నరగశోభ యను స్త్రీ.

అగడ్తనీటిలో నందలి తామరపూవుల వుప్పొడి పడి నీరు పచ్చనయ్యెను; అందు బంగరు కోట కొమ్మలు ప్రతిఫలింపఁగా అవి రావియాకులవలె నున్నవి; వానిశోభను చూచువారికి 'నగరయనులక్ష్మి నాఁడుది రావియాకులమొలనూలు కట్టుకొన్నదేమో; అన్నట్లు తోఁచుచున్నదని భావము. అలం. ఉత్ప్రేక్ష.

క. పెరిగిన త్రివిక్రమేశ్వరు, చరణతులాకోటి యతఁడు సంహృతదేహ
స్ఫుర[6]ణుం డగునపు డూడిన, కరణిం బురికోట యొప్పుఁ గనకమయంబై. 105

టీక. త్రివిక్రమేశ్వరు = త్రివిక్రమనియొక్క; చరణతులాకోటి = కాలికిఁదొడిగిన బంగరు టందె; సంహృతదేహస్ఫురణుండు = తగ్గింపఁబడిన శరీర ప్రకాశముకలవాఁడు - తగ్గించుకొన్న దేహముకల వామనుఁడు; ఊడినకరణిన్ = జాఱిపడినట్లుగా; కనకమయంబై = బంగారుమయమై.

త్రివిక్రముఁడు దేహమును పెంచి, ఒకపాదమును స్వర్గమునకుఁ బ్రసరింపఁజేసెను; అపుడా పాదమున బంగరుటందె యుండెను. అతఁడు పొట్టివాఁడుగ మాఱి పాదమును పొట్టిదిగా జేయఁగా వదులయిన అందె జారి నేలపైఁ బడినదఁట! ఆ బంగరుటందెవలె కాశిపట్టణపుఁగోట కనకమయమయి యున్నదని భావము. అలం. కల్పితోపమ.

చ. [7]పరిఖ నిజాశ్రయాంబుపరిపాటిఁ దలిర్పఁ బదాఱువన్నెబం
గరువున నైన *రాజగృహకల్పన కర్ణికగాఁగ గంధసిం
ధురములు తేఁటులై మొరయఁ దోరపుఁగొమ్మలు తేకు లట్లుగా
ధరయను కొల్నిలో [8]మొలచు తామరపూవనఁ గోట మీఱుగున్. 106

టీక. పరిఖ = అగడ్త; నిజాశ్రయాంబుపరిపాటిన్ = తనకు ఆధారమగు నీటిక్రమమును; తలిర్పన్ = ప్రకాశింపఁగా; రాజగృహకల్పన = రాజగృహపుఁగూర్పు; కర్ణికగాఁగన్ = తామర పూవులోని దుద్దుకాఁగా; గంధసింధురములు = మదపుటేనుఁగులు; మొరయన్ = ధ్వనిచేయఁగా; తోరపుఁగొమ్మలు = చక్కనికొమ్మలు; కొల్నిలో = కొలనిలో; [కొలనిలో అనుటకు 'కొన్నిలో' అనునది స్వతంత్రప్రయోగము.] మీఱుగున్ = అతిశయించి యుండును.

'భూమి యను కొలనిలో కోటయను తామరపూవు మొలచినది; అగడ్త దానికి చుట్టునుగల నీటి మేరవలె నున్నది. కోటకొమ్మలు ఱేకులవలె నున్నవి. బంగారురాజగృహము పూవులోని దిమ్మవలె నున్నది. ఆ పువ్వమున ఏనుఁగులు తుమ్మెదలయి రొద చేయుచున్న'వని భావము. అలం. ఉత్ప్రేక్ష.

క. పురిరాకొమరుల కీర్త్యం, బరవాహిని భుజగపురికిఁ బలువిడిఁ జని యం
[9]దిరవుకొన నెడము చాలమి, మరలినతటి బుగ్గలన నమరు సౌధంబుల్. 107

టీక. పురిరాకొరురుల = పట్టణములోని రాజపుత్రులయొక్క; కీర్త్యంబరవాహిని = కీర్తి యను నాకాశగంగ; భుజగపురికిన్ = నాగలోకమునకు - పాతాళమునకు; బలువిడిఁజని = మిక్కిలి పరాక్రమము (ఆర్భాటము)తో పోయి; ఇరవుకొనన్ = నిలుచుటకు - ఉండుటకు; ఎడము, చాలమిన్ = స్థలము చాలనందున; మఱలినతటిన్, బుగ్గలు = మఱల వెనుకకుఁ దిరుగునపుడు పుట్టిన నీటిబుడగలు; సౌధంబుల్ = మేడలు; అమరున్ = ఒప్పును. అలం. ఉత్ప్రేక్ష.

---

6. ఱుండగునప్పు శ. రం. 7. క. పరిఖ. *రాజ్య. సూర్య. 8.చ. మొలచు. 9. చ. ఇరువుకొన.

ఉ. నాకనదీప్రదీప్తపులినంబుల నిచ్చలు నిల్చి సన్మునుల్
సైకతలింగపూజనము [1]సల్పుతఱిన్ తపణించుఁ †దత్పతా
కాకలకింకిణీరవము ఘుంటలు మ్రోఁగుట ధూపధూమముల్
పైకొలుపుక [2]సమర్హగతిఁ బర్వెడు గుగ్గులుధూపధోరణిన్. 108

టీక .నాక...నంబులక్ = గంగానదియొక్క ప్రకాశించు (స్వచ్ఛమైన) యిసుకతిన్నెలయందు; నిచ్చలు = ఎల్లవేళల; సన్మునుల్ = గొప్పఋషులు; సైకతలింగపూజనమున్ = ఇసుకతోఁజేయఁబడిన శివలింగముల పూజ; సల్పుతఱిన్ = చేయునపుడు; తత్పతాకాకలకింకిణీరవము = అచటి జెండాలకుఁ గట్టబడిన చిఱుమువ్వల మధురధ్వని; ఘుంటలు మ్రోఁగుటన్ = (పూజాసమయమునందలి) ఘుంటానాదమును; తపణించున్. = పోలుననుట. ధూపధూమముల్ = పొగలవలెవ్యాపించు నావిరి; సమర్హగతింబర్వెడు = తగినరీతిని, వ్యాపించు; గుగ్గులుధూపధోరణిన్ = గుగ్గిలపుధూపపురీతిని; పైకొలుపుక = కలుగఁజేయును; [ఇచట 'తపణించు = కలుగఁజేయునట్టి' అని పూర్వటీకలో 'తపణించు' అనునది కింకిణీరవమునకు విశేషణముగా, జెప్పఁబడినది.] అలం. ఉపమ.

చ. చదువులపుట్టినిండ్లు శమసంపద [3]యిక్కలు పుణ్యలక్ష్మికిన్
[4]మొదలి దివాణముల్ సురసమూహమునాఁకటిపంట లంచితా
భ్యుదయనిసర్గబంధువులు ప్రోడతనంబుల [5]ఠాణముల్ పురిన్
బొదలెడు[6]భూసురోత్తముల భూరిపవిత్రశరీరవల్లరుల్. 109

టీక. శమసంపదయిక్కలు = శాంతిసంపదకు స్థానములు; మొదలిదివాణముల్ = ప్రధానములయిన కొలువుకూటములు - చోట్లు; సురసమూహమునాఁకటిపంటలు = దేవత్రలయాఁకలికి పంటలయినవి - యాగాదులొనర్చునవి; అంచితా...బంధువులు = ఒప్పుచున్న శ్రేయస్సునకు దగ్గఱిచుట్టములు; ప్రోడతనంబులఠాణముల్ = నైపుణ్యములకు స్థానములు; భూసురో.....వల్లరుల్ = బ్రాహ్మణుల పరమపవిత్రములైన తీగలవంటి దేహాములు; పురిన్, బొదలెడున్ = వృద్ధిపొందును.

అచట బ్రాహ్మణులు విద్య, శాంతము, పుణ్యము, యాగాభిలాష శ్రేయస్సు, నైపుణ్యము, పవిత్రత కలిగి వర్ధిల్లుచున్నారని భావము. [ఈ పద్యము మొదలుకొని నాలుగు పద్యములలో వరుసగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర లను చాతుర్వర్ణ్యము వర్ణింపఁబడుచున్నది.]

ఉ. పుట్టిననాఁటినుండియును బుణ్యులు సత్ఫల [7]మొందునంతకున్
బట్టినకార్య మీశ్వరుఁడు పట్టిన నీని దృఢప్రతిజ్ఞ లే
పట్టున [8]ధర్మముల్ విడని ప్రాజ్ఞులు తద్జ్ఞులపాలివేలుపుం
జెట్టులు పోర నైదుపదిసేయని శూరులు వీటిరాసుతుల్. 110

టీక. సత్ఫలము = తగినఫలము - కోరినకోరిక; పట్టినకార్యము = తలపెట్టిన పనిని; ఈశ్వరుఁడు, పట్టినన్ = శివుఁడు వచ్చి, పట్టుదలపట్టి అడిగినను; ఈని = ఈయని - విడువని; దృఢప్రతిజ్ఞులు = గట్టి పట్టుదల కలవారు; ఏపట్టునన్ = ఏయెడలను; ధర్మముల్, విడని = విండ్లను విడువని, న్యాయములను విడువని; ప్రాజ్ఞులు = సమర్థులు; తజ్జ్ఞుల.....జెట్టులు = తత్త్వజ్ఞులపాలిటి కల్పవృక్షములు - తత్త్వజ్ఞు లేమి యడిగినను వానినెల్ల ఇచ్చువారు; పోరన్ = యుద్ధమున; ఐదుపదిసేయని = చేతులు జోడించుకొనని - శత్రువులకు లొంగని ['ఐదుపదిసేయని = చేతులుజోడించుకొని పాఱిపోని' అని పూర్వటీక.] వీటిరాసుతుల్ = పట్టణములోని రాజపుత్రులు.

---

1. చ. తలిన్. † తత్పతాక. 2. చ. సమార్హగతి. 3. త. యిక్కులు. 4. చ. మొదటి. 5. చ. ఠాణెముల్, 6. క. బొదలెడి. చ. బొదలెడు. 7. త. మందు. 8. ధర్మమ్ములాడని. త.

గీ. [1]బలయు రత్నాకరములు సంచులుగఁజేసి, పొదిలినిధు లెల్లఁగొనిసంచి మొదలుచేసి
బేరమాడెడుపాటి యుదారలక్ష్మి, బచ్చు లప్పారి నున్నారు పెచ్చుపెరిగి. 111

టీక. బలయు = (భూమిని) చుట్టుకొని యుండు - భూమినావరించిన; రత్నాకరములు = సముద్రములను; పొదివి = ఆక్రమించి; నిధులెల్లఁగొని = మహాపద్మము, పద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, వరము అను నవనిధులను గ్రహించి; సంచిమొదలుచేసి = మూలధనముగాఁజేసి-అసలుగా నుంచి; బేరమాడెడుపాటి = బేరమాడఁగల; ఉదారలక్ష్మిక = గొప్ప సంపదలతో; బచ్చులు = వైశ్యులు.

క. హరమౌళిహార మచ్యుత, చరణాబ్జమరందధార జాహ్నవి లోకే
శ్వరి తమసోదరి [2]యగునఁట, పురివెలమల భాగ్యమహిమఁ [3]బొగడఁగవశమే?

టీక. హరమౌళిహారము = శివునితలపైఁగల వజ్రమణి; అచ్యుత ..ధార = విష్ణువుపాద పద్మమునందలి మకరందపుధార; [గంగ విష్ణుపాదోద్భవ యని ప్రసిద్ధి] జాహ్నవి = గంగ; పురివెలమలభాగ్యమహిమ = పట్టణములోని వెలమలు అను ఒకశూద్రజాతివారి గొప్పభాగ్యము; శూద్రులు విష్ణుపాదోద్భవులగుట గంగానదికి సహోదరులగుదురని యభిప్రాయము. [పూర్వటీకలో 'వెలమల = శూద్రులయొక్క' అని యర్థము వ్రాయఁబడినది. వెలమపదము శూద్ర సామాన్యబోధకముకాదు; విశేషవాచకము.]

ఉ. భూమియు నాకసంబు తమపొంకమునన్ బిగియించు తత్పురీ
సామజకోటియున్నతికి సర్వజగంబులఁ గల్గు నున్నతుల్
భూమము డింది వామనతఁ బూనఁగ దక్షిణదిక్కు నేనుఁగున్
వామన మంచు వాడఁదగవా? దగవాడరుగాక భూజనుల్. 113

టీక. పొంకమునన్ = పొందికచేత - ఆకారముచేత; బిగియించు = బిగిసికొనునట్లుచేయు - ఇఱికించు; తత్పురీ...యున్నతికిన్ = ఆపట్టణములోని ఏనుఁగుల ఎత్తునకు; భూమము, డింది=ఆధిక్యము, అణఁగి (పోయి); వామనతన్, పూనఁగన్ = పొట్టితనమును, పొందఁగా-పొట్టివి కాఁగా; ఆడఁదగవా?= పలుకుట న్యాయమా? భూజనుల్ = ప్రజలు; తగవాడరుగాక! = న్యాయము పలుకరుగదా!

"దక్షిణపుదిగ్గజమునకు వామనమని పేరు; అది పొట్టిదగుటచే ఆపేరు దానికి కలిగియుండ వలెను. కాని అది సరికాదు. ఏలయన - కాళిలోని ఏనుఁగులతో సరిపోల్చి చూచినచో తక్కిన యేనుఁగు లన్నియు వామనములే యగుచున్నవి; ప్రజల న్యాయముగ పాపము! దక్షిణదిగ్గజమునకు మాత్రము వామనమని పేరుపెట్టినారు" అని భావము. అలం. నిరుక్తి, అర్థాంతరన్యాసము.

చ. కెరలక క్రమ్మరింప [4]నడుగెంటనె నిల్చు నొకింత నూకినన్
శరనిధు లేడు[5]దాఁటు మెయి చాచి చివుక్కునఁ దుక్కుమీరి సం
గరమున గాయమైన పతిఁ గాచుఁ జలింపక తత్పురీహారుల్
హరిహయుపూవు ముక్క డిగిన యంబుధి రేవున వచ్చెనో సుమీ! 114

టీక. కెరలక = సంభ్రమింపక; క్రమ్మరింపన్ = మళ్లింపఁగా; అడుగెంటన్ = అడుగుపడిన మాత్రమునసే; ['అడుగు+ఎఁడు'] ఒకింత = కొంచెము; నూకినన్ = త్రోలినను; శరనిధులు = సముద్రములు; మెయి = దేహము; చివుక్కునన్ = తటాలున; ఉక్కుమీఱి = ఎక్కువ శౌర్యము పొంది; సంగరమునన్ = యుద్ధమునందు; గాయమైన; పతిన్ = గాయపడిన యజమానుని; తత్పురీహారుల్ =

---

1. చ. జలియు. ట. బలియు. 2. క. యానట. చ. యగుననుట. 3. క. పొగడఁగ.
4. చ. నడి. 5. త. దాటి.

ఆ (కాశీ) పట్టణములోని గుఱ్ఱములు; హరిహయుఁమావు = ఇంద్రునివాహనమైనయుచ్చైశ్శ్రవము; మున్, డిగిన = పూర్వము దిగివచ్చిన; అంబుధిరేవునన్ =(పాల) సముద్రపురేవునుండి; వచ్చెనోసుమీ = వచ్చెనో యేమో! ఆయూరి గుఱ్ఱములు ఉచ్చైశ్శ్రవమువలె పాలసముద్రమునఁ బుట్టి వచ్చెనో యన్నట్లు మేలిగుణములు కలిగి యున్నవని భావము. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. సారథి ఛాందసుండు బడి సాగదు చక్రయుగంబు ప్రాతపం
చారపుగుఱ్ఱముల్ రథియు శౌర్యమునం దరమాని సాత్త్వి
స్తారము [1]ఖండఖండములు తానఁట మాసరి యంచుఁ దత్పురిం
దేరులు నవ్వు శంకరునితేరిని గేతనకింకిణీధ్వనిన్. 115

టీక. ఛాందసుండు=వేదజడుఁడు - నేర్పులేనివాఁడు; బడిన్ = క్రమముగా; ప్రాఁతపంచారపు గుఱ్ఱముల్ = ప్రాఁతవ్యాపనముగల - (మార్పులేని) ప్రాఁతరీతినడకగల గుఱ్ఱములు; అఱమానిసి = సగము వీరుఁడు అర్ధనారీశ్వరుఁడు; (లేక) సగమాఁడుది; ఆత్మవిస్తారము = తనవిరివి-తన స్వరూపమంతయు; ఖండఖండములు = (అతుకులువేసిన) ముక్కముక్కలు- [శతాంగముకాన.] తేరులు = రథములు; శంకరునితేరిని = (త్రిపురాసురసంహారమునకు బయలువెడలినపుడు) శంకరునికి రథమైన భూమిని; కేతనకింకిణీధ్వనిన్ = తమజెండాకుఁ గల చిఱుగంటలధ్వనిచే; శివుఁడు త్రిపురాసురసంహారమునకు బయలు దేరినపుడు భూమి యాతని రథమయ్యెను; బ్రహ్మ సారథిగను, సూర్యచంద్రులు చక్రములుగాను, వేదములు గుఱ్ఱములుగను మాఱినవని పురాణగాథ. బ్రహ్మ ఛాందసుఁడనఁగా వేదములు చదువుకొన్నవాఁడనియును, రథచక్రములు సూర్యచంద్రులగుటచే ఒకడానితఱువాత నింకొకటి నడుచునుగాని, రెండు చక్రములును ఒకసారిగా నడువవనియు, నాలుగు వేదములును గుఱ్ఱము లగుటచే అవి నాఁటినుండి, నేఁటివఱకును ఎట్టిమార్పును లేక వెనుకటిపద్ధతిలోనే యున్నవనియు, రథముయజమాని శివుఁడగుటచే అతఁడర్ధనారీశ్వరుఁడగుట సగముమగతనము (పౌరుషము) కలవాఁడనియుఁ, భూమి రథమగుటచే నది ఖండఖండములుగా నుండును (నడుమ నీరు, కొండలుమొదలగునవి యుండుట) గాని ఒకేచోట పూర్తిగ ఉండదనియు [ఖండములన భాగములనియు చెప్పవచ్చును] నర్థమును గ్రహింపవలయును.

సాధారణముగ రథము అతుకులులేక యుండును; సారథి నేర్పరి కావలెను; రెండు చక్రములు సరిగా సాగవలెను; గుఱ్ఱములు నూతనరీతుల నడకలను నేర్వవలెను; రథికుఁడు పూర్తిపౌరుషము కలిగి యుండవలెను. ఆయూరిలోని రథము లిట్లున్నవని భావము. 'ఈపథ్యమున 'అరమానిసాత్మవిస్తారము' అని ఇకారముమీఁద సంధి చేయఁబడినది; అది స్వతంత్రప్రయోగము.

[వెనుకటి టీకాకారులు 'ప్రాఁతపంచారపు = మిక్కిలి ప్రాతవైన - బహుకాలమునాటివైన = మిక్కిలి ముసలివైన -'అని అర్థమును వ్రాసియున్నారు. అందుల కాధారము మృగ్యము. ఇచట అన్ని యును వయసుమీఱినవేకదా !] అలం. వ్యతిరేకము.

క. వేటాఱుతునియలుగ నరి,పాటన [2]మొనరించు బాహుపాటవగరిమన్
మేటు లగు పోటుమగ ల,వ్వీటన్ విహరింతు రుగ్రవిక్రము లగుచున్. 116

టీక. వేటు, ఆఱుతునియలుగన్ = ఒక్కవ్రేటునకు ఆఱు తునక లగునట్లుగా; అరిపాటనము, ఒనరించు = శత్రువులను నఱుకుట చేయు- శత్రువులను సంహరించునట్టి; బాహుపాటవగరిమన్ = గొప్ప భుజబలసామర్థ్యముచేత; మేటులగు = అధికులైన; పోటుమగలు = యుద్ధవీరులు: ఉగ్రవిక్రము లగుచున్ = భయముగొల్పు శౌర్యముకలవారై. మీఁది నాల్గు పద్యములలోను వరుసగా ఏనుఁగులు, గుఱ్ఱములు, రథములు, కాల్బలము అను చతురంగబలము వర్ణింపఁబడినది.

---

1. చ. చూడఖండములు. 2. క. మొనరించి. చ, మొనరించు.

సీ. మొలకచీఁకటి జలజలరాల్వఁగా రాదె నెఱులు మించిన వీరికురులయందు
కెరలించి యమృతంబు [1]గిలకొట్టఁగా రాదె ముద్దు*చూపెడివీరి మోవులందు
పచ్చబంగారు కుప్పలు సేయఁగా రాదె గబ్బిమీఱిన వీరిగుబ్బలందు
పండువెన్నెలతేటఁ బరఢవింపఁగ రాదె నగవు [2]గుల్కెడి వీరి మొగములందు

తే. నారా! కరవాఁడిచూపుల †యూఘళంబు, బాపురే! భూరికటితటీభారమహిమ
చాఁగు! మదమందగమనలక్షణము లనఁగ, నేరుపుల మింతు రప్సరివారసతులు.

టీక. మొలకచీఁకటి = అంకురించిన (దట్టమైన) చీఁకటి; రాల్వఁగారాదె! రాలునట్లు చేయవచ్చునుగదా! నెఱులుమించిన = వంకరలుతిరిగిన; కెరలించి = రేఁపి; మోవులందున్ = పెదవులయందు; గిలకొట్టఁగారాదె = వ్రేళ్లతోఁ జిలుకరాదా? కుప్పలు = ప్రోఁగులు; గబ్బిమీఱిన = మదించిన-నిక్కిన బాఱియున్న; గుబ్బలందున్ = స్తనములందు; పరిఢవింపఁగరాదె! = ధరించునట్లు (కలుగునట్లు) చేయవచ్చునుగదా! నారా! = అహా! (ఆశ్చర్యసూచకము) కర.....యూఘళంబు=మిక్కిలి వాఁడిచూపుల ప్రసారము; బాపురే! = సెబాసు! భూరి...మహిమ = పెద్దపిరుదులగొప్పతనము; చాఁగు! = భళీ!; మద...లక్షణములు=మదముచే మెల్లనైన నడకలు; అప్సరివారసతులు=ఆపట్టణములోని వెలయాండ్రు.

వారస్త్రీల కురులు చీఁకట్లవలె నల్లనివనియు, మోవి యమృతపుగనియనియు, గుబ్బలు బంగారు కుప్పలవలె నున్నవనియు, ముఖకాంతులు వెన్నెలరీతి నున్నవనియు, వారు సరస్సులపై వాఁడిచూపులను ప్రసరింపఁజేయుచు, పెద్దవైన పిరుదులబరువున మెల్లమెల్లన నడచుచుందురనియును, వారు మిక్కిలి నేర్పులుకలవారనియు భావము.

కురుల ముడి విప్పఁగా చీకఁట్లు జలజల రాలుననియు, మోవిని (పంట నొక్కి రేపఁగా) నమృతము లభించుననియు, గుబ్బలను నొక్కి బంగారు కుప్పలుగా చేయవచ్చుననియు, మోమున మోముఁజేర్చి యా తేఁటును పొందవచ్చుననియు గూఢమగు చమత్కారము.

సీ. మారుతాహతి రాలు నారికేళఫలాళి[3]నిడిసి [4]జల్లించుపుండ్రేక్షురసము
చిలుకపోటులచేతఁ [5]జిరిగిన సహకారఫలములఁ [6]దొరఁగెడి పచ్చితేనె
చిక్రోడ[7]దంష్ట్రలు చెక్కు సుగంధియనంటిపండ్లనుగాటు నవ్యసుధయుఁ
బాకవేగారంభపరిపాటిఁ దమయంతఁ బగిలిన పనస*గొబ్బండ్లబేస

తే. [8]మేకమై కాలువలుగట్టి యేఁ[9]హేలఁ, బరఁగ నందలిక్రియ్యూట పసిమితేటఁ
బండు నవ్వీట ముక్కారుఁ బసిఁడిగారు,సరసధాన్యంబు మించిరాజనపు[10]జేల.

టీక. మారుతాహతిన్ = గాలిదెబ్బచే; రాలు = రాలి, క్రిందపడిన; నారికేళఫలాళిన్ = కొబ్బరిబొండ్లములచే; ఇడిసి = చీలి; జల్లించు = కాఱు; పుండ్రేక్షురసము = (నామాల) ఎఱ్ఱచెఱకుల రసము; [అనఁగా కొబ్బరిచెట్లఁ బండిన బొండ్లములు గాలికి రాలి క్రిందనున్న చెఱకుతోఁటపైఁ బడఁగా-ఆదెబ్బకు చెఱకుగడలు చీలిరసమును స్రవించుచున్నవనుట.]

చిరిఁగిన = తూట్లువడిన; సహకారఫలములన్ = తీయమామిడిపండ్లనుండి; దొరఁగెడి = కారుచున్న; పచ్చితేనె = క్రొత్తరసము; చిక్రోడదంష్ట్రలు = ఉడుతకోరలు; చెక్కు = గీరు; సుగంధి

---

1. చ. గిలుకొట్టు. *జూపెడి శ. ర. 2. చ. లీనెడు. † యవఘుళంబు. శ. ర. 3. త నిడిసిరి. 4. క. జల్లించు. చ. జల్కించు. 5. త. జిరిదిన. 6. దొరుగెడి. చ. 7. చ. దంష్ట్రలఁజెక్కు. ట. దంష్ట్రలు చెక్కుగుద్దినయ. *క్రొంబండ్ల. క. గొబ్బండ్ల. శ. ర. సూ. 8. చ. యేకమై. 9. చ. హేళి. 10. త. జేలు.

యనంటిపండ్లను = కప్పురపుటనఁటిపండ్లనుండి; నవ్యసుధ = క్రొత్త యమృతము; పాకవేగారంభపరిపాటిక్ = వేగముగాఁ బండఁబ్రారంభించు క్రమమున - వేగముగాఁ బండినదనుట; పనసగొబ్బండ్లపేసము = గొప్పపనసపండ్ల గుజ్జు; ఏకమై = కలిసి; ఏకహేలక్ = ఒక్కమొగిని; పఱిపన్ = ప్రపహింపఁగా; క్రియ్యాటక్ = క్రిందియాటచేత; పసిమితేటక్ = బంగారు (పచ్చని) కాంతితో; ముక్కారుక్ = మూఁడు కాలములును - మూఁడు పంటలును; పసిఁడిగారు = బంగారమువంటి; రాజనవ్వఁజేలన్ = మేలురకపు పంటచేలలందు; పండున్.

ఆయూరి పంటపొలములకుఁ గల కాలువలందు చెఱికురసము, మామిడిపండ్లరసము, అనఁటిపండ్లగుజ్జు, పనసపండ్లగుజ్జు ప్రవహించి చేలను నిండి సారవంతముల చేయుటచే వత్సరమునకు మూఁడు పంటలును సమృద్ధిగాఁ బండునని భావము.

చ. తెలతెలవాఱ నొయ్య నరుదెంచి నితాంతరతాంతతాంతలా
చెలువల కింపుగా మెలఁగి చెక్కులఁగూరిన చూర్ణకుంతలా
వళి సరళంబుగా జడిసి వాడినసెజ్జలమీఁదిప్రావిరుల్
దొలఁగఁ బ్రభాతవాయువులు దోఁచుఁ బురిం బరిచారికాకృతిన్. 119

టీక. ఒయ్యన్ = తిన్నఁగా; నితాంతరతాంతతాంతలు = వేకువజామునందలి భోగమైన వెనుక అలసిపోయినవారు; చెలువలకున్ = స్త్రీలకు; ఇంపుగాన్ = ఆనందము కల్గునట్లు; మెలఁగి = సంచరించి; చెక్కులఁ గూరిన = చెక్కులను పొందిన - చెక్కులపై జాఱిన; చూర్ణకుంతలావళిన్ = ముంగురులను; జడిసి = మీఁదికి తొలఁగఁద్రోసి. వాడిన = వాడిపోయిన; సెజ్జలమీఁది ప్రావిరుల్ = పడుకల మీఁది ప్రాఁతపువ్వులు; తొలఁగన్ = తొలఁగి క్రిందఁ బడిపోవునట్లుగా; పరిచారికాకృతిన్ = సేవకురాండ్రవలె; ప్రభాతవాయువులు, తోచున్ = (ప్రాతఃకాలవాయువులు) - పిల్లగాలులు, ఉండును.

ఉదయమున వీఁచు పిల్లవాయువులు రతాంతమున-మిగుల శ్రమఁజెందిన స్త్రీల యాయాసము పోవునట్లు వీఁచును. చెక్కులపై జాఱిన ముంగురులను వెనుకకుఁ ద్రోసి సరిచేయును; శయ్యలపై వాడియున్న పూవులను త్రోసివేసి, పడుకలను శుభ్రపఱచును; ఇట్లువి పరిచారికలవలె నాయువిదలను సేవించును. ఆలం. ఉపమ.

అగస్త్యమహర్షి సభార్యుండై సామిమలకు వెడలుట

సీ. ఏవంవిధఖ్యాతి నెసఁగు [1]శ్రీవారాణసీపట్టణంబున సిద్ధతటిని
పొంత సిద్ధాశ్రమంబు ఘటించి యందులోపాముద్రయునుదానుఁ బ్రభయుఁదరణి
యునుబోలెఁ బాయనియనుకూలదాంపత్యమునఁ బొల్చి మునికోటి తను భజింపఁ
దారకబ్రహ్మవిద్యారహస్యజ్ఞాత చుళుకితామ్భోరాశి కలశసూతి

తే. బ్రహ్మనిభమూర్తి పెక్కు [2]కల్పంబు లుండి, విబుధయూథంబు ప్రార్థింప వింధ్యశిఖరి
విక్రమాటోప మడఁప నవ్వీడు వెడలెఁ, బరవిపత్ప్రతికారతత్పరులు ఘనులు.

టీక. ఏవంవిధఖ్యాతిన్, ఎసఁగు = ఇట్టి గొప్పతనమున నతిశయించునట్టి; వారాణసీపట్టణమునన్ = (వరుణ, అసి యను రెండు చిన్ననదుల నడుమఁగల) కాశీపట్టణమున; సిద్ధతటినిపొంతన్ = గంగగట్టున; సిద్ధాశ్రమంబు = యోగులు వసించు స్థలము; ఘటియించి = ఏర్పఱచి; ప్రభ = ప్రకాశము - కాంతి; తరణి = సూర్యుఁడు; అనుకూలదాంపత్యమునన్ = భార్యాభర్తల పరస్పరము నచ్చిన దంపతులధర్మములచే; పొల్చి = ఉండి; మునికోటి = మునులగుంపు; తను, భజింపన్ = తన్ను సేవింపఁగా; తారకబ్రహ్మవిద్యారహస్యజ్ఞాత = (నరులను సంసారమునుండి) తరింపఁజేయు తత్త్వవిద్యా

---

1. వారణా 2. చ. గల్పంబు

రహస్యము నెఱిఁగినవాఁడు, చుళికితాంభోరాశి = పుడిసిట నుంచఁబడిన సముద్రము కలవాఁడు; కలశసూతి = కలశమునఁ బుట్టిన అగస్త్యుఁడు; బ్రహ్మనిభమూర్తి = బ్రహ్మతో సమానుఁడు; పెక్కుకల్పములనుండి = పెక్కువేల యుగములనుండి; విబుధయూథంబు = దేవతలసమూహము. [ఇచట విబుధయూథమనుట యప్రసిద్ధము; పశువులగుంపు 'యూథము' అనుట ప్రసిద్ధము.] వింధ్య...పము = వింధ్యపర్వతముయొక్క విక్రమనిజృంభణమును; ఆడఁపఁ = అణఁచివేయుటకు; అవ్వీడు, వెడలెఁ = ఆ కాశీపట్టణమునుండి బయలుదేరెను. ఘనులు = గొప్పవారు; పర...రులు = ఇతరుల ఆపదలకు ప్రతీకారముచేయుటయందు ఎక్కువ ఇష్టముకలవారుకదా!

[పూర్వము వింధ్యపర్వతము మేరువుపై నసూయపడి సూర్యచంద్రుల మార్గము నరికట్టుచు రోజుకు రోజు ఎత్తుగా పెరుగుచుండెను; అపుడు దాని గర్వము నడఁపనలె నని దేవతలు సమర్థుఁడగు నగస్త్యునిఁ గోరిరి. అతఁడు ఉత్తరపుదిక్కునుండి దక్షిణమునకు వచ్చుచు దారిలో వింధ్యమును డానెను; ఆ కొండలజేఁడు మునికి సాష్టాంగనమస్కార మొనరించెను; 'నేను మఱలి వచ్చువఱకును నీ విట్లే యుండవలెనని యగస్త్యుఁ డా కొండ నాజ్ఞాపించి దక్షిణమునకుఁ బోయెను; ఇది పురాణగాథ.] అలం. ఉపమ.

తే. అబ్ధితోఁగూడ మును గ్రోల నౌర్వవహ్ని, యుదరబిలమున నొకచోట నుండియుండి
జటిలవరునకుఁ గద్రూజకటకకటక, విరహతాపమిషంబున వెడలె నపుడు. 121

టీక. అబ్ధితోఁగూడఁ = సముద్రముతోఁ గలిపి; మును గ్రోలునౌర్వవహ్ని = పూర్వము గ్రహించిన బడబాగ్ని; ఉదరబిలమునఁ = పొట్టయందు; జటిలవరునకుఁ = మునిశ్రేష్ఠునకు - అగస్త్యునకు; కద్రూజ.....మిషంబునఁ = పాములు కడియములుగాఁ గల శివునినెలవగు కాశిని విడుచుట వలనఁ గలిన తాపమునెపమున; వెడలెన్ = బయలువెడలెను.

[అగస్త్యుఁడు సముద్రమునంతను పుడిసిటఁబట్టి త్రాగెనని పురాణగాథ.] అలం. అపహ్నుతి.

చ. పుడిసిటఁ[1]బట్టి నేతపసి పొంగు పయోనిధి నిల్వలానుజుఁ
కడుపున వ్రేల్చె నేతపసి గాఢతపోనిధి నయ్యగస్త్యునిఁ
బొడఁగని వింధ్యభూధరము పొంకము బింకము దక్కఁ [2]నేలలో
నడఁగె [3]బిలాంతరస్థలి భయాహతిఁ[4] జొచ్చు కుళీరమో యనన్. 122

టీక. ఇల్వలానుజుఁ = ఇల్వలుని తమ్ముఁడగు వాతాపి యను రాక్షసుని, వ్రేల్చెను = ఆహుతిగాఁ జేసెను; గాఢతపోనిధిఁ = గొప్ప తపస్వి యగువానిని, పొడఁగని = చూచి; వింధ్యభూధరము = వింధ్యపర్వతము, పొంకముబింకము, దక్కఁ = గరువపు బిగువును విడిచి; బిలాంతరస్థలిఁ = రంధ్రపులోపలిభాగమును; భయాహతిఁ = ఎక్కువభయమున; చొచ్చు = ప్రవేశించు - దూరు; కుళీరమో యనఁ = ఎండ్రియో యననట్లు.

అగస్త్యునిఁజూచి వింధ్యాద్రి గర్వముడిగి, భయపడి నేలలో లీనమైనదని భావము. అలం. ఉత్ప్రేక్ష

శా. ఆ వింధ్యాచల మట్లు వంధ్యనిజగర్వారంభమై యుండ న
గ్గోవిందాభుఁ డభంగురోదయనిధిం గొల్లాపురీలక్ష్మి ర
క్షోవిద్వేషిభుజాంతరాళపదవీ శుద్ధాంతసైరంధ్రికఁ
సేవించె స్మృతియించె నాగమకళాసిద్ధాంతశుద్ధోక్తులన్. 123

టీక. వంధ్యనిజగర్వారంభమై = వ్యర్థమైన తన గర్వపు వడిగలదై; అగ్గోవిందాభుఁడు = ఆ గోవిందుని దీప్తివంటి దీప్తికలవాఁడు - అగస్త్యుఁడు; అభంగురోదయనిధిఁ = గొప్ప అభ్యుదయ

---

1. చ. బెట్టె. 3. ట.భీతితో. 3. చ. నిలాంతర. 4. చ. నీగు.

మనకు ఊనికిపట్టయినదానిని, కొల్లాపురీలక్ష్మిక = కొల్లాపురమందలి లక్ష్మీదేవిని; రక్షో...సైరంధ్రికక = రాక్షసులకు శత్రువైన విష్ణుదేవుని వక్షఃస్థలమనెడి యంత్రపురమునకు రక్షకురాలగుదానిని, ఆగమ..... క్తులక = వేదప్రతిపాదిత సిద్ధాంతముల పరికుర్వాక్యములచే, నుతియించెద = స్తోత్రముచేసెదను; అలం. ఉపమ, రూపకము.

క. ఆపరమేశ్వరి తను నా,జ్ఞాపింపఁగ సామిమలకు షణ్ముఖపదసే
వాపరతఁ జనియెఁ నమ్మని, లోపాముద్రయును శిష్యులును నేనింపన్. 124

టీక. ఆపరమేశ్వరి = ఆ (లక్ష్మీ)దేవి; సామిమలకున్ = (కుమారస్వామి యుండు) స్వామి శైలమునకు; షణ్ముఖపదసేవాపరతక = కుమారస్వామిపాదసేవయందలి యాసక్తిచే; లోపాముద్ర = అగస్త్యునిభార్య.

వ. అట్లు చనునవసరంబున. 125

టీక. చనునవసరంబునక = వెళ్ళునప్పుడు.

సీ. కొనలఁ జుట్టినతీఁగె వెనచేఁ[1]జమరవాలపరికరంబుల[2] జుట్టు పట్టి తిగిచి
కమ్మ [3]సంపంగిమొగ్గల నిరుగడరాయు[4]జేగురుఁదిరికలఁ జెంపఁబెట్టి
[5]లేఁడికి నొడియు శిలీముఖశ్రేణిచే మేలివూ[6]గుత్తుల [7]రాల రువ్వి
[8]కబళనత్వరమాణకరటి[9]తుండములచేఁగదళికాతరువులఁ గాళ్లఁ దాఁచి

తే. నెఱికురులుఁ జారునాసలు నిబ్బరంపు,గుబ్బచన్నులుఁ దొడల పెక్కువయుఁగలుగు
మృగవధాజీవశుద్ధాంతమీాననయున, లర్చనలుచేసి కొలిచి [10]రయ్యాలుఁగల.

టీక. ఆటవికస్త్రీలను వర్ణించు నీ సీసపద్యపు నాలుగు పాదములందును వరుసగా వారి కురులకు, ముక్కులకు, గుబ్బలకుఁ, దొడలకు గల యుపమానములు చూపఁబడి, సరికావని తిరస్కరింపఁబడినవి. కొనలఁజుట్టినతీఁగెవెనచేక = చివఱిలందుఁ బెనవైచిన తీగలవలన; చమర.....జుట్టుపట్టి = చమరమృగముల తోఁకలయందున్న జుట్టును (వెండ్రుకలను) పట్టి (కట్టి;);: తిగిచి = ఆకర్షించి-లాగి; ఇచట తీగలును, చమరమృగములతోఁకవెండ్రుకలును చెంచెతల కురులకు ఉపమానములు; ఆ కురులతోడి సామ్యమునకు ఆ రెండును పెనఁగులాడుచుండఁగా అందొకదానిచే నింకొకదానిని బాధింపఁ జేసి, (తుదకు ఆరెండిటిని) అవమానించుట యిందు వర్ణితము; ఈ పద్ధతి యిందలి నాల్గుపాదములందును కనఁబడుచున్నది. [చమరవాలములవెండ్రుకలకు తీగలను జుట్టి, లాగి వానిని బాధించెనని భావము.]

ఇఁక నీ నాల్గు పాదములందును సహార్థమున 'తోడ'కు బదులుగ 'చేన్' వాడఁబడినదని గ్రహించిన యెడల 'తీగలవెనతోఁగూడ చమరమృగవాలచికురములను లాగి బాధించి యవమానించెనని చెప్పవచ్చును.

[పంచమ్యర్థమునను, సహార్థమునను 'చే'వాడుట రామకృష్ణునికవితయందుఁ బెక్కుచోట్లఁ గలదు.]

తీగలను వెండ్రుకలను లాగుట ప్రసిద్ధమేకదా!

కమ్మసంపంగిమొగ్గలక = కమ్మనైన సంపెగమొగ్గలవలన; ఇరుగడరాయు=ముక్కునకు రెండు ప్రక్కలను - రెండుచెంపల నొరసికొను; జేగురుఁ దిరికలక = ఎఱ్ఱనిచిగుళ్లను; చెంపఁబెట్టి = చెంపపై నొక్కఁ పెట్టు పెట్టి;

---

1. చ. పెనచేఁజమర. 2. చ. జుంచు. క. జుట్టు 3. క. సంపెగల. చ. సంపంగి. 4. క. జేగురుఁదిరికలు. చ. జిగురుటాఁరికలచే. ట. జిగురుబేరికలచే. 5. చ. లెడెనకొ. ట. లెనసెలోడియు. త. వెరసెలోడియు. 6. క. గుత్తులు. చ. గుత్తుల. 7. చ. రాలురువ్వి. 8. త. కబళస. 9. మండలము. త. 10. రయ్యాలి మగని. చ.

సంపంగిమొగ్గలును, జేగురుఁదిరికలును నాసిక కుపమానములు; నాసికాసామ్యమునకయి పరస్పరము పెనఁగులాడు నారెంటిలో సంపంగిమొగ్గలచే తిరికలకుఁ జెంపపెట్టు పెట్టించెనని యర్థము. ఆ రెండును అవమానింపఁబడిన వనుట గతార్థము. "మొగ్గలన్" అనుచో సహార్థమును గ్రహించి వెనుకటిరీతిని 'సంపఁగిమొగ్గలతోఁగూడ జేగురుఁదిరికలకు చెంపపెట్టు లభించెనని చెప్పవచ్చును.

లేడికి నొడియు = జింక నాకర్షించు - జింకలను కొట్టు; శిలీముఖశ్రేణిచేఁ = మిట్టకోలలవలన; మేలిపూగుత్తులఁ; రాల, రువ్వి = రాలి పడిపోవునట్లు కొట్టి, రాల్లతోకొట్టి;

బంతివలె గుండ్రముగా నుండు మిట్టకోలల చివఱిభాగములును, పూలగుత్తులును స్తనముల కుపమానములు; స్తనసామ్యము నాకాంక్షించిన యారెంటిలో-మిట్టకోలలచేత పూలగుత్తులు రాలునట్లు కొట్టి కొంచెపఱిచెనని యర్థము. 'శిలీముఖశ్రేణిచే'అను తృతీయాంతమునకు సహార్థమును గ్రహించినపుడు మిట్టకోలలతోఁబాటు పూలగుత్తులను రాలిపడునట్లు చేసెనని చెప్పవచ్చును. మిట్టకోలలయగ్రభాగములు బంతులవలె నుండుటవలన వానిని ప్రయోగించినయెడల లక్ష్యము చెబ్బతినునుగాని; దానికిఁగ్రుచ్చుకొని పోదు. కావుననే తోళ్లఁగోరినవారు జింకలఁ జంపుట కిట్టి బాణములనే యుపయోగింతురు. మిట్టకోలలు (తిరిగి) క్రిందఁబడుటయు, పూగుత్తులు రాలి పడుటయు స్వాభావికములు.

కబళిన...చేఁ = కబళించుటయందు వేగిరపాటు కల ఏనుఁగులతొండములవలన; కదళికాతరువులఁ = అరటిబోదెలను; కొల్లఁదాఁచి = మొదలంట పడఁద్రోసి; ఏనుఁగుతొండములు, అరటిబోదెలును తొడలకు ఉపమానములు; తొడల సామ్యమును గోరు నా రెంటిలో ఏనుఁగుతొండములచేత అరటిచెట్లమొదళ్లను పట్టించి పీకించెనని భావము. ఇచటి' 'తుండములచే' అను తృతీయాంతమునకు సహార్థమునంగీకరించినచో 'ఏనుఁగుతొండములతోఁబాటు(వానిని తన్నినట్లే) అరటిబోదెలను తన్ని'అని యర్థమును చెప్పవచ్చును.

నెఱికురులు=అందమైన కేశములు; చారునాసలు=చక్కనిముక్కులు; నిబ్బరంపు గుబ్బచన్నులు= సడలని - గట్టివైన గుండ్రని చన్నులు; తొడలపెక్కువయుఁ = తొడల అతిశయమును; మృగ... నయనలు = మృగములను చంపి జీవించు బోయవాండ్రయాడువారు; అర్చనలుచేసి = పూజించి; అయ్యాలుమగలఁ = భార్యాభర్తలైన యా లోపాముద్రాగస్త్యుల నిరువురను; కొలిచిరి = సేవించిరి.

ఆబోయతల కురులు తీగలవలెను, చమరవాలపువెండ్రుకలవలెను గలవనియు, వారినాసికలు సంపెఁగమొగ్గలవలెను,ఎఱ్ఱనిచిగుళ్లవలెను ఉన్నవనియు, స్తనములు మిట్టకోలలచివరిభాగములను, పూలగుత్తులను బోలుచున్నవనియుఁ, తొడలు ఏనుఁగుతొండములకును, అరటికంబములకును సరియనియు భావము.

ఆస్త్రీలు తమకేశములందు సవరములను కూడఁ బెట్టుకొన్నారనియు, జేగురుఁదిరికలను చెంపలకు అలంకారములుగ పెట్టుకొన్నారనియు, మేలిపూగుత్తులను వక్షములపై నదిమి అలంకరించుకొన్నారనియుఁ, వారు కదళికాండములను కాళ్లతోఁదన్నుచు, చమత్కారముగా నడచి వచ్చుచుండిరనియు చమత్కారము స్ఫురించుచున్నది. అలం. వ్యతిరేకము, క్రమము.

వ. [1]ఇట్లు ప్రతిదినప్రయాణంబుల నమ్మిథునంబు కుంతలదేశప్రాంతంబు గదిసిన. 127

127. ప్రతిదినప్రయాణంబులఁ = రోజు, రోజుమెల్లగా చేయుప్రయాణములచేత; అమ్మిథునంబు = ఆ దంపతులు; ప్రాంతంబు = చేరువ; కదిసిన = సమీపింపఁగా.

క. పంపాతరంగరింఖణ, ఝంపాసం[2]పాద్యమానజలకణరేఖా
సంపాతశీతలానిల, సంపద [3]వొదలించెఁ బరమశైవోత్తంసున్. 128

128. పంపా.....సంపద-పంపాతరంగ = పంపానదిలోని యలలయొక్క; రింఖణ = పొరలికలతోడి; ఝంపా = దూకుళ్లచేత; సంపాద్యమాన = పుట్టింపఁబడుచున్న: జలకణరేఖా = నీటి

---

1. క. ఇట్టులను. చ. కట్లుప్రతి. 2. క. పాత్య. చ. పాద్య. 3. చ. కొదవించె. త. వోషించె.

తుంపరలగుంపుయొక్క; సంపాత = పాటువలన; శీతల = చల్లనైన; అనిల = వాయువుయొక్క; సంపద=కలిమి; పరమశైవోత్తంసున్ = పరమశివభక్తులలో శ్రేష్ఠుడగు నగస్త్యుని; పొదలించెన్ = సంతోషపెట్టెను.

పంపానదిలోని ప్రవాహవేగమున అలలనుండి నీటితుంపరలు పుట్టగా, వానిపైనుండి వీచు చల్లని గాలి అగస్త్యమహాముని కి హాయిని కల్గించెనని భావము.

సి. నఖరాగ్రలూనాననస్వేదకోరకం బర్ధకషాయదృగంచలంబు
ప్రబలనిశ్శ్వాససౌరభతర్పితమదాళి శోషితశ్రవణశిరీషయుతము
దర్శితమధ్యవృత్తస్రస్తమృదునీవి [1]యప్రమత్తపయోధరాంబరంబు
సంతప్తశర్కరాసహాపదన్యాసంబు నచలరజోధూమలాలకంబు

తే. సరణితరుణతరుచ్ఛాయ శమితఖేద,మలసమృదులాంగకంబు నై యరుగుదెంచు
నన్నిజపరిగ్రహాముఁగూర్మి నాద[2]రించి, పలుకు వింధ్యాద్రినిర్బంధబాంధవుండు.

టీక. [ప్రతిదినప్రయాణంబుల నలసటఁ జెందిన లోపాముద్రాదేవి యిందు వర్ణింపఁబడు చున్నది.]

నఖరా.....కోరకంబు = గొనగోటిచే మీటఁబడిన మొగమునందలి చిఱుచెమటలు కలది; అర్ధ...లంబు = సగమెఱ్ఱవాఱిన కనుఁగొలుకులు కలది; ప్రబల...మదాళి = దట్టమైన నిట్టూర్పుగాలి పరిమళముచేఁ దృప్తి పొందింపఁబడిన గండుతుమ్మెదలు కలది; శోషిత...యుతము = వాడిపోయిన చెవి యందలి తిరిసెనపూవుతోఁ గూడినది; దర్శిత...నీవి = చూపఁబడిన (ప్రకటింపఁబడిన) బొడ్డుననుండి జారిన వదులైన పోకముడి గలది; [ఇచట పూర్వటీకలో 'వృత్త = వట్రువైన;-' అని అర్థము వ్రాయఁ బడినది; అది సరికాదు: మధ్యవృత్త మనఁగా నాభి.] అప్రమత్తపయోధరాంబరంబు = అజాగ్రత్త లేకుండఁ సవరించు స్తనములపై వస్త్రము కలది - జాఱు పైఁట కలది; సంతప్త...న్యాసంబు = కాలిన గులకరాళ్లకు నోర్వని పాదవిన్యాసము - (నడక) కలది; అచల...లకంబు = కొండయందలి దుమ్ము చేత ఎరుపుకలిసిన బూడిదరంగు కల ముంగురులు కలది; సరణి...ఖేదము = బాటయందలి మొక్కల నీడలచే శాంతి పొందింపఁబడిన బడలిక కలది; అలసమృదులాంగకంబునై = బడలిన మృదువగు దేహము కలదియునయి; అరుగుదెంచు = (తనవెంట) వచ్చుచున్న; అన్నిజపరిగ్రహామున్ = తన ధర్మపత్నియగు నా లోపాముద్రను, వింధ్యాద్రి...వుండు = వింధ్యపర్వతముయొక్క నిర్బంధమునకు బంధువైన యగస్త్యుడు; పలుకున్.

ఎడతెగని ప్రయాణములచే లోపాముద్రాదేవి మిగుల శ్రమపడెను; ఆమె ముఖమునుండి కాఱు చెమటబిందువులను కొనగోటితో మీటుకొనుచుండెను; కనుగొలుకులు సగమెఱ్ఱఁబారెను; నిట్టూర్పులను విడుచుచుండెను; ఆమె కర్ణావతంసమైన శిరీషపుష్పము వాడిపోయెను; ఆమె వదులుగా పోకముడి వేయుటచే కట్టువస్త్రము కొంత జాఱి బొడ్డు కన్పించుచుండెను; ఆమె ప్రయత్నించి జారిన పైఁటను సరిచేసికొనుచుండెను. కాలిన గులకరాళ్లపై వేయలేక,వేయలేక అడుగులు వేయుచు నామె నడుచుచుండెను; కొండనుండి ఎగిరిపడు దుమ్ముచే నామెముంగురులు ధూమ్రవర్ణమును పొందెను; దారిలో నున్న చిన్నచిన్న వృక్షములనీడఁ గూరుచుండి యామె బడలికను తీర్చుకొనుచుండెను; ఆమె మృదుశరీరము మిగుల అలసిపోయెను; అట్టి భార్యకు మంచి మాటలతో శ్రమను పోగొట్టి - యామెను గారవించుచు నగస్త్యుఁ డిట్లు పలుకుచున్నాఁడని భావము అలం. స్వభావోక్తి.

---

1. చ. యప్రమత్త. క.అప్రయత్న- 2. చ. రింప.

మ. వనితా! చూచితె మాల్యవంతము ప్రభావంతంబు నానామణీ
జనకోదంచితసానుకాంతము మరుత్సంపూర్ణచంద్రాననా
జనకేళీపదచంద్రకాంతము నభస్సంబాధకృత్కూటవ
ర్ధనదుర్దాంతము సర్వపర్వతకథాప్రాగ్వర్ణితోదంతమున్. 130

టీక. ప్రభావంతంబునక = కాంతికలదానిని; నానా.....కాంతమునక = అనేకవిధ ములగు మణులగుంపుయొక్క పుట్టుచోట్లయి యొప్పునట్టి చరియలచేఁ జక్కనగుదానిని; మరుత్ ..... కాంతమునక - మరుత్సంపూర్ణచంద్రాననాజన = నిండుచంద్రునివంటి ముఖము కల దేవతాస్త్రీలకు; కేళీపద = క్రీడాస్థానమయిన; చంద్రకాంతమునక = చంద్రకాంతపురాభ్ర కలదానిని నభస్ ..... దుర్దాంతమునక - నభస్సంబాధకృత్ = ఆకాశమును ఒరయుచున్న; కూటవర్ధన = శిఖరముల పెరుగు దలచే: దుర్దాంతమునక = అణఁపరానదానిని; సర్వ.....దంతమునక -సర్వపర్వతకథా = (తక్కిన)పర్వ తముల ప్రస్తావనముకంటె, ప్రాక్ =ముందుగా; వర్ణిత = వర్ణింపఁబడిన; ఉదంతమునక =వృత్తాంతము కల దానిని; - పర్వతములఁగూర్చి ప్రసంగించునపుడు అన్నింటికంటెను ముందుగ ఎన్నఁబడు వృత్తాంతము కలదానిని, చూచితె = చూచితివా?

మాల్యవంత మను పర్వతము ప్రకాశము కలది: దాని చఱియలయందు విలువగల మణు లనేకములు కలవు; అచటి చంద్రకాంతశిలలపయి దేవతాస్త్రీలు ఆడుకొనుచుందురు; దానిశిఖరములు ఆకాశము నొఱయుచుండును; అది పర్వతము లన్నింటను పేరెన్నిక గన్నది అని భావము. అలం. అనుప్రాసము, ఉదాత్తము.

సీ. ఇవె యూపవృత [4]శాఖ లివె లూనమృఖదర్భసందర్భ వేశంతనైకతంబు
లివె శబ్దసహామృగయువయుగంబులు వీరె చలకాకపక్షిమస్తకులు బ్రహ్మ
చారులు నిజహోమసౌరభేయీతర్ణకముల నీడల నిల్పి కాచియున్న
వార; సామోదితస్వరసంశయమునొంది చిలుక కోయిల నిచె [1]తెలియ నడిగె
తే. భసలకలభకులాకృష్టకుసుమవిసర, మసృణమకరందమయమైన మావిమోక
కిసలయచ్ఛవిపునరుక్తి [2]నసలుమసలు, ఋషుల చెంగావివలువందు నిందువదన.

టీక. యూపవృతశాఖలు=యూపస్తంభములకయి వేఱుగా నుంచఁబడిన కొమ్మలు; [యూపవృత శాఖలు=యూపస్తంభములచేత ఆవరింపఁబడిన వృక్షములు - అని పూర్వటీక.] లూన...సైకతంబులు= కోయఁబడిన దర్భల కూడికకల (కోసిన దర్భలమొదళ్లకల) బురదగుంటలతోఁ గూడిన ఇసుకదిబ్బలు, శబ్ద ...యుగంబులు = శబ్దమును సహించునట్టి - బెదరని-జంకల జింకలు; చలకాకపక్షిమస్తకులు = చలించుచున్న పిల్లజుట్లు - జుట్టుపాలు తలపై కలవారు; నిజ.....కములక = తమహోమధేనువుల దూడలను; సామో.....యమునక = సామగానమనందలి స్వరమునొక్క సందేహమును; భసల... ...మయమైన - భసలకలభకుల = కొదమతుమ్మెదల సమూహముచేత, అస్పృష్ట=బాగుగా తాకఁబడిన; కుసుమవిసర = పుష్పసముదాయమువలని; మసృణ = చిక్కని; మకరందమయమైన = తేనెతోఁగూడినవి మావిమోక = గున్నమావిడి; కిసలయచ్ఛవిపునరుక్తిక = చిగుళ్లకాంతిఁబట్టింపును; ఋషులచెంగావి వలువందునక = మునుల కావివస్త్రములందు; అసలుమసలునక = ఒప్పెను. [అసలుమసలునక = బుదద గొనును - అతిశయించును - అని పూర్వటీక.)

మాల్యవంతప్రాంతాశ్రమభూము లిందు వర్ణింపఁబడుచున్నవి. అఁట యూపములకొఱకు చెట్టు కొమ్మలు కొట్టి భద్రపఱుపఁబడినవి; ఇసుకదిబ్బలయందుఁ గల బురదగుంటలయొడ్డునఁగల దర్భలు కోయఁ

---

1. క. శాఖు. చ. శాఖ. 2. చ. తెలియనడిగి. 3. క. నసలుమసలు. సూర్య. చ. నసలుగొల్పు.

బడుటచే మొదళ్లుమాత్రము కనఁబడుచున్నవి; ధ్వని కలవాటుపడిన లేళ్లు బెదరక నిలిచియున్నవి; పిల్ల జుట్లుకల బ్రహ్మచారులు చెట్లనీడల నిలిచి యావుదూడలను కాచుచున్నారు; సామగానమున తనకుఁగలిగిన స్వరసంశయమును చిలుక కోకిల నడుగుచున్నది; [అచటి పక్షులును వేదము నభ్యసించినవనుట.] గండు తుమ్మెదల గట్టితాకుడువలన మావిపూగుత్తులనుండి కారిన తేనె చెట్లకు ఆరఁగట్టిన కావిగుడ్డలపయి పడి, మామిడిచిగుళ్ల కాంతిని ఆ నస్త్రములకుఁ గలిగించుచున్నది.

[వలువయందు'కు బదులు 'వలువందు' అన్న స్త్రీసమముమీఁది అకారసంధితోఁగూడిన రూపము.] అలం. స్వభావోక్తి.

క. నిర్ధూతపాతకములు హ, విర్ధూమలతాగ్రలాస్యవిలసనశిక్షా
ధూర్ధములు నిజభజనవి, వర్ధితసుకృతంబు లిచటివాయువు లబలా! 132

టీక. నిర్ధూతపాతకములు=పూర్తిగాఁ దుడిచివేయఁబడిన పాపములు కలవి; హవి.....ధరములు - హవిర్ధూమలతాగ్ర = లతలవంటి హోమధూమములకొనలయొక్క; లాస్యవిలసనశిక్షా = విలాసపునాట్యముయొక్క యభ్యాసముయొక్క; ధూర్ధరములు = భారమును వహించునవి - అనఁగా హోమాగ్నినుండి వెలువడిన పొగల చివఱిభాగములు తీగలవలె మీఁదికి, ప్రక్కకు వ్యాపించుచుండఁగా, అవి నాట్యము నభ్యసించుచున్నట్లుండెనని భావము. [హవిర్ధూమ = హోమపుపొగ యనెడి; లాస్యవిలసన=నాట్యపుచతురత్వమును, ధూర్ధరములు=భారమువహించునవి అని పూర్వటీక.] నిజ..... సుకృతంబులు = తమ్ము సేవించుటవలన వృద్ధిపొందింపఁబడిన పుణ్యము కలవి.

ఉ. ఓలలితాంగి! యిందు సుఖ ముండు మృకండుకణాదగాధివా
ధూలముఖాతిరిక్తచరితుండు మతంగమహాతపస్వి ని
ష్కాలగళుండు నిర్వ్యవతిగాత్రుఁడు నిర్నిటలేక్షణుండు ని
ర్వ్యాళవిభూషణుండు నగు నంబరకేశుఁ డనంగఁ [1]బెంపునన్. 133

టీక. లలితాంగి! = మనోజ్ఞములగు నవయవములుకల లోపాముద్రా! మృకండు..... చరితుండు = మృకండువు, కణాదుఁడు, గాధి, వాధూలుఁడు మొదలగు మునుల నడవడిని మించిన నడవడి కలవాఁడు; మతంగమహాతపస్వి = మతంగుఁడను పేరి గొప్ప ముని; నిష్కాలగళుండు = నల్లఁదనములేని మెడ కలవాఁడు: నిర్వ్యవతిగాత్రుఁడు = ఆఁడుఱూపు (సగము) శరీరమున లేనివాఁడు; నిర్నిటలేక్షణుఁడు = నొసటఁ (మూఁడవ) కన్ను లేనివాఁడు; నిర్వ్యాళవిభూషణుండు = పాములు నగలుగా లేనివాఁడు; అంబరకేశుఁడనంగన్ = వ్యోమకేశుఁడగు శివుఁడో యనునట్లు; పెంపునన్ = గొప్పతనమున; ఇందున్; సుఖముండున్ =సుఖముగా నివసించుచుండును. అలం. వ్యతిరేకము,ఉత్ప్రేక్ష.

తే. హోమధూమాసితప్రభ సీమమీఱ్ఱు, నాశ్రమం బొప్పు నీయద్రియంతికమున
వలుదయై మించు నప్పంటవలఁతివెలఁది, చంటికడ నంటు మృగనాభిచర్చవోలె.

టీక. హోమధూమాసితప్రభన్ = హోమముయొక్క పొగచే నైన నల్లని కాంతివలన; ఈయద్రియంతికమునన్ =ఈ కొండచేరువను; వలుదయై మించు = వట్టువయై ప్రకాశించు; అప్పంట..... కడన్ = పంటలు పండించు నేర్పు కల - భూమియను స్త్రీయొక్క చంటిదగ్గఱ; మృగనాభిచర్చవోలెన్ = కస్తురిపూఁతవలె.

మాల్యవంతము భూమియను స్త్రీయొక్క స్తనమువలె ప్రకాశించుచున్నది; అపర్వతముచేరువఁగల మతంగాశ్రమము హోమధూమములచే నల్లనికాంతి గల్గి యా స్తనముకడ నంటిన (నల్లని) కస్తూరిపూఁతవలెఁ బ్రకాశించుచున్నదని భావము. అలం. ఉపమ.

---

1. క. బెంపగున్. త. పెంపు నన్.

ఉ. భూరితరాభ్రవిభ్రమము పుష్కరరమ్యకరంబు దానల
క్ష్మీరుచిరంబు సత్త్వగుణకీర్తితమూర్తిము [1]వాలిసాలసం
హారవిహారకారణము నౌ రఘుకుంజరభర్త మున్ను సం
చార మొనర్చె నీయచలసానుతలంబున నంబుజాననా! 135

టీక. మాల్యవత్సానుతలమున శ్రీరాముఁడును, వీనుఁగులరాయఁడును సంచార మొనర్చిరని యీ పద్యమున శ్లేషమూలమునఁ జెప్పఁబడుచున్నది.

శ్రీరామునిపక్షమున - భూరితరాభ్రవిభ్రమము = దట్టమైన మేఘమువంటి చక్కఁదనముకలది-నీలమేఘశ్యామమైనది; పుష్కరరమ్యకరంబు = తామరపూవువలె చక్కనైన హస్తముకలది; దానలక్ష్మీరుచిరంబు = ఈవికలిమిచేఁ బ్రకాశించునది; సత్త్వగుణకీర్తితమూర్తియుఁ = మహాపరాక్రమముచేఁ గొనియాఁడబడిన దేహము కలది; వాలిసాలసంహారవిహారకారణము = వాలియను కోఁతియొక్క నాశన మను విహారమునకుఁ గారణమైనది; రఘుకుంజరభర్త = రఘువంశశ్రేష్ఠుఁడైన శ్రీరాముఁడు. [ఇచట 'కుంజరభర్త -' అనుటచే తదనుగుణముగ విశేషణముల చివఱ 'ము' వర్ణకము చేర్చఁబడినది.] గజపక్షమున - భూరి.....మము = దట్టమైన మేఘముయొక్క కాంతివంటి కాంతికలది. నల్లనిది; పుష్కర...రంబు = (తొండముయొక్క)కొన (అంగము) చే చక్కనైన తొండముకలది; దాన..... రంబు = మదసంపదచేఁ బ్రకాశించునది: సత్త్వ.....మూర్తియుఁ = బలముచేఁ బొగడఁబడినదియు; వాలి, సాలసంహారవిహారకారణము = మ్రొగ్గి - పూని, వృక్షములను విరిచి నాశనముచేయునట్టి యాటకు కారణమైనది; రఘుకుంజరభర్త = రఘువువంటి (గొప్ప) వీనుఁగులరాజు; [రఘువంశస్థుఁడైన వీనుఁగులరా'జని పూర్వటీక.] ఈ యచలసానుతలంబునఁ = ఈ కొండచఱియలందు; అంబుజాననా! = పద్మమును బోలిన ముఖముకల లోపాముద్రా! అలం. శ్లేష, ఉదాత్తము.

సీ. పద్మినీపద్మాతపత్రంబు శిథిలపత్రాగ్రమై రాయంచ [2]యాశ్రయించెఁ
దాలుస్రవత్ఫేనజాలంబుతోఁ ఘోణి పంచలరొంపిఁగలంచి యాడె
దూరోద్గమద్ధావ[3]ధూమంబు ఘనబుద్ధి నెమ్మి లోపొదరింట నిక్కచూచె
జలరస్థజలము నాసానాళమునఁ బీల్చి సామజం బిరుప్రక్కఁ [4]జల్లుకొనియె

తే. సరసిపై నీరు సలసల తెరలె విపిన, సకలవీథులు నిర్మృగోచ్ఛ్వయములయ్యె
మట్టమధ్యాహ్నమిదిసుధామధురవాణి, యర్హమిచ్చోటఁబథశ్రమ [5]మపనయింపఁ.

టీక. మధ్యాహ్నసమయవర్ణన మీ పద్యమునఁ గలదు. పద్మినీపద్మాతపత్రంబుఁ = తామర తీగయందలి గొడుగువంటి తామరపూవును; శిథిలపత్రాగ్రమై = సడలిన రెక్కలకొనలుగలదై; [తూఁట్లుపడిన] రెక్కకొనలుగలది' అని పూర్వటీకఁ] తాలుస్రవత్ఫేనజాలంబుతోఁ = దవుడలనుండి కాఱు నురుగు తెట్టెలతో; ఘోణి = పంది; పంచలరొంపిఁగలంచి = ప్రక్కలనున్న బురదను కెలికి; దూరోద్గమద్ధావధూమంబుఁ =దూరమున నెగసిన కార్చిచ్చుపొగను; ఘనబుద్ధిఁ =మేఘమను భ్రాంతిచే; నెమ్మి = నెమలి; లోపొదనుండి = పొదయొక్క లోపలిభాగమునుండి; జలరస్థజలమునఁ =చెఱువులోపలి నీటిని; నాసానాళమునఁ = గొట్టమువంటి తొండముతో; సామజంబు = వీనుఁగు; ఇరుప్రక్కలఁ = రెండుపైపులను; సరసిపై నీరు = సరస్సుపైనున్న నీరు; సలసల తెరలెఁ = సలసల ఉడుకు (కాఁగు) చుండెను; విపిన, సకలవీథులు = అడవిలోని ప్రదేశము లన్నియు; నిర్మృగోచ్ఛ్వయములు = మృగముల విజృంభణ - సంచారము లేనివి; [మృగసమూహములు లేనివి అని పూర్వటీక.]

---

1. చ. నైనవాలిసం. 2. చ. యాశ్రమించె. 3. క. ధూమమంబుద-చ. ధూమంబుఘన-4. చ. జల్లి. 5. చ. శ. ర. శ్రమంబప-

సుధామధురవాణి! = అమృతమువలె మధురములైన మాటలు కలదానా! పథశ్రమము = దారి బడలిక: అపనయింపక = పోగొట్టుటకు. అలం. స్వభావోక్తి.

వ. అనుచు సభార్యుండై వింధ్యాహార్యస్తంభయిత[6]సంతాపరోగంబున నిగిడి చని.

టీక. సభార్యుండై = భార్యతో కూడుకొని; వింధ్యాహార్యస్తంభయిత = అడ్డులేకుండ వింధ్యము నరికట్టినవాడు - అగస్త్యుడు; సంతాపరోగంబునక = విచారవ్యథతో; నిగిడి = వేగిరపడి.

క. నటనోద్భటుఁడైనమహా,నటుని జటాజూటమురిలినం దొరఁగు మరు
త్తటకనది యిది యనుచుఁ జని, యటఁగనియెఁ దుంగభద్ర [1]నఘముఖముద్రన్.

టీక. నటనోద్భటుఁడైన = నాట్యమొనర్చుటయందు గొప్పవాఁడైన; మహానటుని = మహా నటుఁడైన శివుని; జటాజూటము = కపర్దము; ఊరిలినక = వీడఁగా; తొరఁగు = స్రవించునట్టి; మరుత్తటకనది = ఆకాశగంగ; అఘముఖముద్రక = పాపములనోటికి ముద్ర-తాళమైనదానిని - పాప ములను నశింపఁజేయుదానిని; తుంగభద్రక, కనియెన్.

శా. గంగాసంగమ మిచ్చగించునె మదిక్ గావేరి దేవేరిగా
నంగీకార మొనర్చునే యమునతో నానందమున్ బొందునే!
రంగత్తుంగతరంగహస్తముల నా రత్నాకరేంద్రుండు నీ
యంగం బంటి సుఖించునేని గుణభద్రా! తుంగభద్రానదీ! 139

టీక. గంగాసంగమమున్ = గంగానదిపొందును; దేవేరిగాక = పుట్టపుదేవిగా - భార్యగా; రంగత్.....ములక = చలించుచున్న ఎత్తయిన అలలనెడి చేతులతో; ఆ రత్నాకరేంద్రుండు = సముద్రరాజు; గుణభద్రా! = మంచిగుణములు కలదానా! (ఇచటి 4-వ పాదమునప్లుతయతి) అలం. అనుప్రాసము.

క. [2]ఓపుక భూపరిధిం గల,యాపగ లవి బాహ్యతాప మాపఁగ; నీవే
యోపుదుగా యంతర్గత,తాపత్రయ మడఁప నోయువన్యాన్హిళా! 140

టీక. ఓపుక = సహించును; భూపరిధిం, గల = భూమండలమందున్న; ఆపగలు = నదులు; బాహ్యతాపము = బయటికిఁదెలియుఁ వేడిమిని; అంతర్గత తాపత్రయము = లోపలి తాపములగు ఆధ్యాత్మిక - ఆధిదైవిక - ఆధిభౌతికము లను మూఁడింటిని; ఓ యువన్యాన్హిళా! = సముద్రునకు భార్యవగు నో తుంగభద్రా!

చ. అని కొనియాడి యన్నది మహావినయంబునఁ దీర్థమాడి బో
రన భవరోగజాడ్యములు క్రాఁగఁ దదుజ్జ్వలకబ్బరాబ్జగం
ధసుచితమా రసౌషధముఁ ద్రావి తటస్థితపూజ్యపూజనం
బు నడపెఁ గాశికావిరహభూరివిషాదము సాద మొందఁగన్. 141

టీక. అన్నదిక = ఆయేటియందు; మహానియమంబునక = గొప్పనియమముతో; తీర్థమాడి = స్నానముచేసి; బోరనక = వేగముగా; భవరోగజాడ్యములు = పుట్టుక యను రోగమువలని మాంద్యములు; క్రాఁగక = కాలిపోఁగా - నశింపఁగా; తదుజ్జ్వల.....నిచితమా = ఆ నదియందలి బంగారు తామరపూల పరిమళముతోఁ గూడిన; రసౌషధముఁ ద్రావి = జలరూపమైన మందు త్రాగి; తటస్థితపూజ్యపూజనంబు = ఒడ్డుననున్న పూజింపఁదగినవారి పూజను; నడపెక = జరిపెను; కాశికా... విషాదము = కాశీనగరమును విడుచుటవలనఁ గల్గిన గొప్ప విచారము; సాదమొందఁగక = నశించిపోఁగా.

---

1. క. సంభృతానురాగంబున. చ. సంతాపరోగంబున. 2.చ. నఖ. 3. క. ఓపును. చ. ఓపున్.

రోగముచే బాధపడువారికి ఔషధమట్లే జన్మదుఃఖముచే బాధపడువారికి ఈ నదీజలము దుఃఖమును పోఁగొట్టి యానందమును కల్గించునని భావము అలం. రూపకము.

వ. ఇవ్విధంబునఁ ద్రిభువనపవిత్రీకరణసమర్థచరిత్రం బగు నమ్ద్యుదధికళత్రంబున[1]ససతీ
చాత్రుండై యుచితకృత్యంబు లాచరించి యా[2]నీవారముష్టింపచుండు తద్వారి
పూరంబు వినిర్గమించి మించుబోఁడియుం దానును బంచాక్షరీగుహాహార్యక్షం
బగు విరూపాక్షు నుక్షధ్వజు దాక్షాయణీవిభు వళక్షమయూఖరేఖామకుటు
భ్రుకుటిమాత్ర విద్రావితత్రిపురనిశాటు హేమకూటనివాసు వాసుకివలయు
వలయు తెఱంగునఁ బ్రస్తుతించి సమస్తకలుషనిరసన లలితమూర్తియై చనిచని
ముందట నమందమణికందళసందోహదంతురంబయి మహీమందగమనకేళీకందు
కంబునుంబోలె నుత్తాలంబగు స్వామిశైలంబు నధిరోహణంబుచేసి [3]యక్కుధర
మ్మునందు. 142

టీక. త్రిభువన...చరిత్రంబు = మూఁడు లోకములను పవిత్రములుగఁ జేయఁదగిన ప్రవర్తన కలది; [స్వర్గ, మర్త్య, పాతాళము లని లోకములు మూఁడు] ఉదధికళత్రంబునక్ = సముద్రునకు భార్యయగు నా నదియందు, ససతీచాత్రుండై = భార్యతోను, శిష్యులతోను కూడుకొన్నవాఁడై; ఉచితకృత్యంబులు = స్నాన, సంధ్యాద్యనుష్ఠానంబులు; ఆచరించి = చేసి; ఆ నీవారముష్టింపచుఁడు = పిడికెఁడు నెవ్వరిధాన్యము మాత్రము వండి తినువాఁడు - ఋషి - అగస్త్యుఁడు; [ఇచట ముద్రిత ప్రతిలో 'నీవారముష్టిం బాచవారంబులుండి' అనియున్నది; దాని టీక 'నీవారముష్టిక్ = పిడికెఁడు నివ్వరిధాన్యము నాహారముగాఁ జేసికొనుటచేత; పంచవారంబులు = ఐదు వారములు - నలువది దినములు' అని యున్నది.] తద్వారిపూరంబు = ఆ నీటిప్రవాహమును; వినిర్గమించి = దాటి (ఆయేటిని దాటి); మించుబోఁడియుక్ = వనితయు - భార్యయు; పంచాక్షరీగుహాహార్యక్షంబు = 'ఓం నమశ్శివాయ' అను పంచాక్షరీమంత్రమను గుహకు సింహమైనవాఁడు; విరూపాక్షుక్ = మూఁడు కన్నులు కలవానిని: ఉక్షధ్వజుక్ = వృషభము కేతనముగాఁ గలవానిని; దాక్షాయణీవిభుక్ = దక్షుని పుత్రికయగు సతీదేవికి భర్త యైనవానిని; వళక్షమయూఖరేఖామకుటుక్ = చంద్రరేఖ కిరీటముగాఁ గలవానిని; భ్రుకుటి.....నిశాటుక్ = బొమముడిమాత్రముచేతనే ఓడింపఁబడిన త్రిపురరాక్షసులు కలవానిని; హేమకూటనివాసుక్ = హేమకూటపర్వతమున నివసించువానిని; వాసుకివలయుక్ = సర్పరాజు కంకణముగాఁ గలవానిని; వలయు తెఱంగులక్ = తగినరీతుల; సమస్త...మూర్తియై = ఎల్ల పాపములను తొలఁగించుకొనుటచేత ఇంపైన ఆకారము కలవాఁడై; ముందట = ఎదుట, అమంద... దంతురబు = ఎక్కువైన మణుల యంకురముల సమూహముచే ఎచ్చుతగ్గులు కలిగినది (మిట్టపల్లములు కలది); మహీ .....కంబునుంబోలెక్ = భూమియను స్త్రీయొక్క ఆఁటబంతివలె; ఉత్తాలంబగు = ఉన్నతమైన; స్వామిశైలంబును = కుమారస్వామియున్న కొందను; అధిరోణంబుచేసి = ఎక్కి; అక్కుధరమ్మునందుక్ = ఆ కొండయందు.

క. షణ్ముఖు శిఖిసంతప్తహి, రణ్మయనిభవర్ణుఁ గేకిరాడ్ధ్వజుఁ గొలిచెన్
పాణ్డాతురుఁ దపసి తురా, పాణ్ముఖసుఖదప్రభావు సతియుం దానున్. 143

టీక. షణ్ముఖుక్ = ఆఱు ముఖములు కల కుమారస్వామిని; శిఖిసంతప్తహిరణ్మయనిభవర్ణుక్ = అగ్నియందు వుటము పెట్టఁబడిన బంగారుయొక్క కాంతివంటి చాయ కలవానిని; కేకిరాడ్ధ్వజుక్ =

---

1. చ. సచ్ఛాత్రుండై. 2. క. నీవారముష్టింబంచ వారంబులుండి. చ. నీవారముష్టింపచవారంబు. 3. చ. కుధరంబునందు.

నెమిలిరాజు టెక్కెమునందుఁ గలవానిని; పాణ్మాతురక్ =ఆర్గురు తల్లులు కలవానిని; తపసి=అగస్త్యుఁడు; తురాషా... ప్రభావుక్ = ఇంద్రునికి సుఖమును కలిగించు మహిమ కలవానిని; కొలిచెక్ = సేవించెను. [ఇచట 'తపసి తురా...ప్రభావుక్ = ముఁలు, దేవేంద్రుఁడు మొదలగువారికి ముఖము నిచ్చునట్టి మహిమకలవానిని–'అని పూర్వటీకలో కర్తయైన తపసిశబ్దము తురాషాణ్ముఖ - అనుసమస్త పదముతోఁ జేర్పఁబడి, తదనుకూలముగ నర్థము వ్రాయబడినది.]

క. కొలిచి నుతించెం గ్రౌంచా,చలవిదళననిపుణ బాహుసారుఁ గుమారున్
గలశసుతుండుం బలుకుల, మొలకలు పుష్పోప[1]హారములచెలు వొసఁగన్. 144

టీక. క్రౌంచా.....సారుక్ = క్రౌంచపర్వతమును భేదించుటయందు సమర్థమైన బాహు బలము కలవానిని; కలశసుతుండుక్ = అగస్త్యుఁడును; పలుకుల మొలకలు = మృదువులగు మాటలు; పుష్పోపహారముల చెలువు = పూవులకానుకల యందమును; ఒసఁగక్ = కలిగింపఁగా; నుతించెక్ = స్తోత్రముచేసెను. అలం. ఉపమ.

సీ. కావు కావనుట రక్కసులమూకనెకాని ననిచె నీయొడ సింహనాదవిహృతి
పొత్తులు తొలువేలుపులగంటులనెకాని హత్తె నీమేన వజ్రాంగిబోడు
వసవల్పు వైత్యులవ్రయ్యగుండెనెకాని నినుఁ గప్పె వీరచందనపుఁదావి
యంగుళీచర్వణం బసురులందునెకాని గెలుపుచిందము మోవి నిలిచె నీకు
తే. నీవు తలమావి వీడని నిసువువయసు, నాఁడె జేజేల దళవాయినాయఁకరపుఁ
బట్టమున నిల్చి తారకుఁ గిట్టి ప్రౌఢ, తరరణక్రీడ యొనరించుతఁ మహాత్త! 145

టీక. ఈ పద్యమున అగస్త్యుఁడు సుబ్రహ్మణ్యస్వామిని నుతించుచున్నాఁడు. మహాత్త! కావు, కావనుట = కావు, కావుమని యఱచుట, రక్షింపుము, రక్షింపుమని వేడుకొనుట; [కావు కావుమనుట కిది స్వతంత్రప్రయోగము. అది శ్లేషకును అనుగుణము.] రక్కసుల మూకనెకాని=రాక్షసుల గుంపునందే కాని; సింహనాదవిహృతి = సింహనాదముయొక్క విహారము. ననిచెక్ = అతిశయించెను; రక్కసుల నీచత్వము, కుమారునిమహత్త్వము ఇందు వ్యక్తము. వారు కావుకావని శిశువుల వలె యేడ్చుదురు కాని, నీవు సింహనాదమును జేయుదువని భావము. ఈ వ్యతిరేకము నాల్గుపాదములందును గమనింపఁదగినది.

పొత్తులు = బిడ్డల ప్రక్కల వేయు మెత్తనిగుడ్డలు; తొలువేలుపుల = రాక్షసులయొక్క; గంటులనెకాని = గాయపుఁదూఁట్లయందే కాని నీమేనక్ = నీదేహమున; వజ్రాంగిబోడు = వజ్రమయకవచము; హత్తెక్ = అంటెను. వసవల్పు = వసవలపు - వసకంపు; వైత్యులవ్రయ్యగుండెనెకాని = చీలిన రాక్షసులవక్షఃస్థలములందే కాని; వీరచందనపుఁదావి = వీరులు పూసికొను ఎఱ్ఱచందనపుఁబరిమళము; నినుక్, కప్పెక్ = నీయందు వ్యాపించెను; అంగుళీచర్వణంబు = వ్రేళ్ళను చీకుట; అసురులందునెకాని = రాక్షసులందే కాని; నీకుక్, మోవిక్ = పెదవిపై; గెలుపుచిందము = జయశంఖము; నిలిచెక్; తల...నాఁడె = తలను కప్పియున్న మావి కూడ డొడని శిశుప్రాయమునందే - పుట్టిన వెంటనే; జేజేల = దేవతలయొక్క; దళవాయినాయకరపుఁబట్టమునక్ = సేనాధిపతులకు నాయకుఁడగు పట్టమును గట్టుకొను నధికారమున; కిట్టి = సమీపించి. ప్రౌఢ.....క్రీడ = మిక్కిలి నేర్పుగల యుద్ధమనెడు నాట.

కుమారస్వామి శిశువై యున్నపుడు 'కావు కావు' మని యఱచుచు, పొత్తిగుడ్డలపైఁ బరుండుచు, వసవాసన కొట్టుచు, వ్రేళ్ళు చీకుచు, ఆటలాడుకొనుచు నుండవలసియున్నది. ఏలయన-ఇట్లుండుట శిశువులకు సహజము. కాని యితఁడట్లుండక, ఆడుటకు బదులు తారకాసురునితో యుద్ధముచేసి, తనకు

1. క. హారములు. చ. హారముల.

ఉండవలసినవాని నన్నిటిని ఓడిపోయిన పగతుర కొసఁగెను. కాఁగా వారు 'రక్షింపు'మని అఱచుచు, గాయములకు గుడ్డలు కట్టుకొని, వసకంపు (మెదడుకంపు) కొట్టుకొనుచు, వ్రేళ్లుకఱచుకొనుచు నుండిరి. కుమారస్వామి సింహనాదమొనర్చెను, వజ్రకవచము ధరించి, చందనపుఁబరిమళము గుబులుకొనఁగా జయశంఖమును పూరించెను; దేవసేనకు సర్వాధికారపదవి నొందెను. అలం. పరిసంఖ్య, వ్యతిరేకము.

ఆ. అహితగోత్రహృద్వ్యథారోపకృతి నీదు, శక్తి కుగ్రబాహుశక్తికిఁ దగు
[1]ఘనవివృద్ధిఁ బేర్చి గర్వించుటలు నీదు, శిఖికి సత్పతాపశిఖికి నమరు. 146

టీక. అహిత.....కృతి = శత్రువులవంశమునకు మనోవ్యథను కలుగఁజేయునట్టి పని; శత్రువైన (క్రౌంచ) పర్వతమునకు మనోవ్యథను కలిగించు బాణవ్యాపారము; నీదుశక్తికిన్ = నీయాయుధమగు శక్తికి; ఉగ్రబాహుశక్తికిన్ = భయముగొల్పు భుజబలమునకు; తగున్ = తగియుండును. ఘనవివృద్ధిన్ = మేఘములయొక్క సమృద్ధిచేత, అధికముగా విజృంభించుటచేతను; పేర్చి = అతిశయించి; నీదుశిఖికిన్ = నీ (వాహనమైన) నెమలికిని; సత్పతాపశిఖికిన్ = గొప్పప్రతాపమనెడియగ్నికిని; అమరున్ = తగును.

కుమారుని యాయుధము శత్రువులను నశింపఁజేయఁగా భుజబలము క్రౌంచమును భేదించెను; అతని వాహనము మేఘములఁజూచి అతిశయింపఁగా, ప్రతాపము ఇతరుల విజృంభణమును చూచి అతిశయించును. అలం. శ్లేషము, తుల్యయోగిత.

వ. అని యమ్మునికులచక్రవర్తి వెండియుం గార్తికేయుం డాశ్రితార్తిహరుం డనియును, శరవణభవుండు పరమపురుషార్థప్రవణుం డనియును, మహాసేనుండు దీనజనమందారుం డనియును, శాశ్వద్బాలుండు కృపావిశాలుం డనియును, షడాననుండు కీడువలనఁ బాచి [2]ప్రోచు ప్రోడ యనియును, నీలదంష్ట్రుండు జయశ్రీలాభంబులకు మూలం బనియును, గాంగేయుండు [3]ముంగిటిపెన్నిధానం బనియును, కుక్కుటధ్వజుండు మ్రొక్కుటకుం దగిన వేల్పనియును, బ్రహ్మగర్భుండు నిర్భరబ్రహ్మవిద్యోపదేశదేశికుం డనియును, విశాఖుండు కుశాగ్రబుద్ధి యనియును, సుబ్రహ్మణ్యుం డదభ్రగుణరత్న [4]ఖని యనియును, శిఖివాహనుండు సాధుసఖుం డనియును, పార్వతీనందనుండు సచ్చిదా[5]నందుం డనియును, బాహులేయుండు మోహమహీధరవ్యూహ మేఘ[6]వాహుం డనియును, తారకారాతి యకారణసుకృతి యనియును, శక్తిధరుండు భుక్తిముక్తికరుం డనియును, స్వామి యోగక్షేమభూమి యనియును, స్కందుండు జగత్సందోహావనపరిస్పందుం డనియును, క్రౌంచదారణుండు పంచాననాపరావతారుం డనియును, గుహుండు నిరవగ్రహశుభావహుం డనియును, గుమారుం డమరచమూసముద్ధరణ నిర్వికారుం డనియును, షాణ్మాతురుండు తురాషాణ్ముఖసుఖప్రదుం డనియును, బ్రమదరసనిమగ్న [7]మనస్కుండై యగ్నిభవుం బ్రణుతించి, యసాదంబగు తదీయప్రసాదంబు వడసి, కతిపయదినంబు లుచితగతిం గడపి తద్విరచిత మహాస్కాంద గ్రంథసందర్భంబునం బూర్వభాగంబు విని తదాశయావబోధసుధాధునీవిని మజ్జనంబునం గాశీవియోగజనితక్లేశంబుఁ దీసివైచి యందలి యుత్తరభాగంబున.

---

1. చ. ఘనకవృద్ధి. 2. చ. ప్రోచుటకు. 3. చ. (ముంగిటి - లేదు.) 4. చ. నిధి. 5. చ. నందంబు. 6. చ. వాహనుండు. 7. చ. మనస్కుండు.

టీక. అమ్మునికులచక్రవర్తి = గొప్పముని-అగస్త్యుఁడు; కార్తికేయుండు=కృత్తికలకుమారుఁడు; ఆశ్రితార్తిహరుండు=ఆశ్రయించినవాని బాధలను పోఁగొట్టువాఁడు; శరవణభవుండు=రెల్లుఅడవియందు పుట్టినవాఁడు; పరమపురుషార్థప్రవణుండు = మోక్షాసక్తుఁడు; మహాసేనుండు = గొప్ప సైన్యము కలవాఁడు; దీన...రుండు = దీనులకు కల్పవృక్షమగువాఁడు; శాశ్వద్బాలుండు = ఎల్లపుడును బాలుఁడుగ నుండువాఁడు; షడాననుండు = ఆఱు ముఖములు కలవాఁడు; పాచి = తప్పించి; ప్రౌడ = నేర్పరి; నీలదంష్ట్రుండు = నల్లని దంతములు కలవాఁడు; జయశ్రీలాభంబులకున్ = జయమునకు, సంపదకును; గాంగేయుండు = గంగకొడుకు; ముంగిటి పెన్నిధానంబు = ఇంటిముంగిటనున్న పెద్దనిధి; కుక్కుటధ్వజుండు = నెమలి ధ్వజముగాఁ గలవాఁడు; బ్రహ్మగర్భుండు = శివపుత్రుఁడు, నిర్ఝర..... దేశికుండు = మేలైన బ్రహ్మవిద్య నుపదేశించుగురువు; విశాఖుండు=విశాఖానక్షత్రమున పుట్టినవాఁడు; సుబ్రహ్మణ్యుండు=గొప్ప బ్రహ్మభావము కలవాఁడు; అదభ్రగుణరత్నఖని = గొప్పరత్నములవంటిగుణములకు గని; శిఖివాహనుండు = నెమలి వాహనముగాఁ గలవాఁడు; సాధుసఖుండు = మంచివారికి మిత్రుఁడు; బాహులేయుండు = బహుమాతలకు పుత్రుఁడు; మోహా...వాహుండు = అజ్ఞానమనెడి కొండలసమూహమునకు ఇంద్రుఁడు;తారకారాతి = తారకవైరి; అకారణసుకృతి = కారణము లేకయే సత్కార్యములుచేయువాఁడు; శక్తిధరుండు = శక్తి యను నాయుధమును ధరించినవాఁడు; భుక్తిముక్తి కరుండు = భోగ, మోక్షములను కలుగఁజేయువాఁడు స్వామి = కుమారస్వామి; యోగక్షేమభూమి = అపూర్వవస్తువులకును, మేలికిని స్థానము; స్కందుండు = శత్రువులను శోషింపఁజేయువాఁడు జగ... స్పందుఁడు = లోకములను రక్షించుటయందు స్థిరుఁడు; క్రౌంచ దారణుండు = క్రౌంచపర్వతమును భేదించినవాఁడు; పంచ.....తారుండు = శివుని మాఱురూపు, గుహుండు = స్వసేనారక్షకుఁడు; నిరవగ్రహశుభావహుండు = కఱవులేని - కొఱతలేని శుభముల నిచ్చువాఁడు; కుమారుండు= ఎల్లపుడును శిశువుగా నుండువాఁడు;అమర.....నిర్వికారుండు=దేవసేనల నుద్ధరించుటయందు వికారము పొందనివాఁడు; పాణ్మాతురుండు = ఆర్గురు తల్లులు కలవాఁడు; తురాషాణ్ముఖసుఖప్రదుండు= ఇంద్రుఁడు మొదలగువారికి సుఖమును కలుగఁజేయువాఁడు; ప్రమదరసనిమగ్నమనస్కుండై=సంతోషమున మునిఁగిన మనస్సు కలవాఁడయి; అగ్నిభవుఁ = అగ్నిపుత్రుఁడైన [అగ్నిభార్యలగు షట్కృత్తికలును కుమారస్వామికిఁ దల్లులు కాన అగ్ని తండ్రి యగును.] కుమారస్వామిని; ప్రణుతించి=స్తుతించి; అసాదంబు = నాశము లేనిది; తదీయప్రసాదంబు = అతని (కుమారుని) యనుగ్రహమును; కతిపయదివసంబులు = కొన్నిరోజులు; తద్రచిత.....ర్భంబునఁ=అతనిచే కూర్పఁబడిన గొప్ప స్కాందపురాణ గ్రంథమునందు; పూర్వభాగంబు = మొదటిభాగమును; తదాశ.....నంబునఁ = దాని యర్థమును తెలిసికొనుట యను అమృతప్రవాహమున మునుఁగుటచే-ఇంపైన యా కథను వినుటవలన; కాశీ..... క్లేశంబును = కాశిని విడుచుటవలనఁ గలిగిన దుఃఖమును; ఉత్తరభాగంబునఁ =ఆపై(రెండవ)భాగమందు.

సీ. మిన్నేటిపాటియుఁ బెన్నయున్నతియు విపాశవాసియుఁ జంద్రభాగచేగ
యును శరావతిభూతియును వేత్రవతిచరిత్రము బాహుదయుదారతయును గృష్ణ
వేణి యగణ్యాభివృద్ధియుఁ గావేరీవిభవుఁ గపిశలీలావిభవము
వంజీరమంజువారై శ్వభవంబును భవనాశనిక్లేశనిర్మాణకృతియుఁ

తే. దుంగభద్రప్రసంగముత్తుంగభద్ర,రాజి రాజిల్లు గౌతమి యోజ మఱియు
వార్త కెక్కిన తీర్థప్రవర్తనములు, స్వామి వినిపించె వింధ్యసంస్తంభయితకు.148

టీక. మిన్నేటిపాటియుఁ = గంగానది ప్రమాణమును; పెన్నయున్నతి = పెన్నగౌరవము, విపాశవాసియుఁ = విపాశానదిమేలిమియు; చేగయును = సత్తయు-శ్రేష్ఠత్వమును; భూతియును = సంపదయును; చరిత్రము=నడవడి; ఉదారతయును = ఘనతయును; కృష్ణ...వృద్ధియును = కృష్ణానది యొక్క లెక్కలేని పెంపును; ఠీవి = భాగు(దర్జా); లీలావిభవము = విలాససంపద; మంజువారైశ్వభ

వంబును = మధురమైన జలసమృద్ధిని; క్లేశనిర్మూలకృతియుఁ = క్లేశములపేరు లేకుండఁ జేయుట యును; ప్రసంగము = ప్రస్తావము; ఉత్తుంగభద్రరాజిఁ, రాజిల్లు = అధికమైన శుభముల పరంపరచేఁ బ్రకాశించు; గౌతమియోజఁ = గోదావరివిధమును; వార్తకెక్కిన = ప్రసిద్ధికెక్కిన; తీర్థప్రవర్తనములు = తీర్థముల చరిత్రములు; స్వామి = కుమారుఁడు; వింధ్యసంస్తంభియుత్తకుఁ = వింధ్యపర్వతమునఁచినయగస్త్యునికి; వినిపించెన్.

క. ఆకుంభజుతోఁ మఱియుం, గేకిధ్వజుఁ డనియె మౌనికేసరి! వినుమిం
కే కథ వినియెదు సకలము, నీ [1]కెఱిఁగించితినెకా ధునీచరితంబుల్. 149

టీక. కుంభజుతోఁ = అగస్త్యునితో; కేకిధ్వజుఁడు = కుమారస్వామి; మౌనికేసరి! = మునిశ్రేష్ఠుఁడా! ధునీచరితంబుల్ = నదులచరిత్రములను.

క. ఈగంగా[2]దికతీర్థము,లీఁగంగా నీవు తమ సమిద్ధాంబువులఁ
దోఁగెడువారల గనగనఁ, గ్రాఁగెడు నంగారసింధుకల్లోలములన్. 150

టీక. ఈ గంగాదికతీర్థములు = గంగ మొదలైన మీఁది తీర్థములు; తమ సమిద్ధాంబువులఁ = మిక్కిలి పవిత్రములైన తమ జలములయందు; తోఁగెడివారలఁ = మునుగువారిని; గనగన గ్రాఁగెడు = గనగనమండుచున్న; అంగారసింధుకల్లోలములఁ = నిప్పుటేటియలలయందు; ఈగంగానీవు = ముఱుఁగ నీయవు - అనఁగా గంగాది తీర్థములందు మునుఁగువారికి నరకలోకములోని నిప్పుటేళ్లలో మునిఁగి బాధ పడవలసిన యసరము లేదని భావము. ఈ మీఁది తీర్థములందు మునుఁగువారికి పుణ్యము కల్గును. అలం. పర్యాయోక్తము.

క. వివిధక్షేత్రచరిత్రలు, వివిధ[3]సుపర్వానుభావవిలసనములుఁ దీ
ర్థవిశేషశ్రవణముతఱిఁ, జెవికిం జవి యొసఁగెనే విశిష్టవిచారా! 151

టీక. వివిధ.....నములు = పెక్కు విధములైన దేవతాప్రభావవిలాసములు; చవి=రుచి; విశిష్టాచారా! = ఉత్తమాచారము కల మునీ!

చ. అనుడు నగస్త్యుఁ డిట్లనియె హైమవతీసుతతోడఁ దోడి స
న్తును లలరంగ నోయనఘమూర్తి! సమస్తముఁ గ్రిందుచేసి మిం
చిన బలువేల్పుఁ దీర్థమును క్షేత్రము నొక్కెడఁ గూడియుండెనే
ని నిరుప[4]మాదృతిం దెలిపి నీవు మముం గరుణింపఁగాఁదగున్. 152

టీక. హైమవతీసుతతోడఁ = హిమవంతుని పుత్రికయగు పార్వతి యొక్క పుత్రునితో; తోడిసన్తులు = తనతోఁగూడ వచ్చిన గొప్పమునులు; అలరంగఁ = సంతోషింపఁగా; క్రిందుచేసి = తక్కువచేసి - అతిక్రమించి; బలువేల్పు = గొప్పదేవత; ఒక్కెడఁ = ఒక్కచోటు; నిరుపమాదృతిఁ = సాటిలేని యాదరముతో.

క. అని పలుకు కలశభవముఖ,మునిజనముల ప్రశ్నవాక్యములు విని పురభి
త్తనయుఁడు తత్త్రివిధము నొ,క్క[5]నెలం గుమికూడి యునికిఁ గనజాలమికిన్. 153

టీక. కలశ.....ముల = అగస్త్యుఁడు మొదలుగాఁగల మునులయొక్క, పురభిత్తనయుఁడు = త్రిపురసంహారియగు శివునికి పుత్రుఁడు; ఒక్కనెలఁ = ఒక్కచోటనే; గుమికూడి = చేరి, ఉనికిఁ = ఉండుటను.

---

1. చ. పలికితిన. 2. చ. (దిక - లేదు). 3. చ. సుపర్ణా. 3. చ. మాకృతిం. 4. శ. రం నెలన. చ. నేల.

వ. మహూర్తమాత్ర విచారడోలారూఢనిజస్వాంతుండై [1]యాయాశ్రమవిశ్రాంతులంగూర్చి యిట్లనియె. 154

టీక. మహూర్త.....స్వాంతుండై = క్షణకాలము ఆలోచన యనెడి యుయ్యాలయం దూఁగుచున్న మనస్సు కలవాఁడై - ఆలోచనవలన నిలుకడలేని మనస్సు కలవాఁడై; ఆయాశ్రమవిశ్రాంతులంగూర్చి = ఆ మహర్షులతో.

క. ఏతత్త్రితయము నొకచో, భూతలమున మేళవించి పొగడొందుట మ
చ్చేతోగతిఁ దోఁపదు సము, పేతావృతి ముకురకుక్షి నిభమునుబోలెన్. 155

టీక. ఏతత్త్రితయమున్ = ఈ మూటిని; మేళవించి, పొగడొందుట = కలిసి, పేరుపడియుండుట; మచ్చేతోగతిన్ = నామనోమార్గమందు - మనస్సున; సముపే.....కుక్షిన్ = ఆవరణ (కప్పు) తోఁ గూడిన యద్దమందు; ఇభమునుబోలెన్ = ఏనుఁగువలె, తోఁపదు.

అద్దమునకు మూఁత లేనపు డెంత చిన్నవస్తువైన నందు ప్రతిఫలించును; మూత యున్నపుడు ఏనుఁగంత పెద్ద జంతువైన నందు కనఁబడదు. ఆలం. ఉపమ.

తే. చిత్త మాశ్చర్యరసమున జొత్తిలంగఁ, జేయు నీప్రశ్న మతికాక్షిచేయుచేత
నిందుధరుచేత హారుచేత నెఱుఁగవలయు, రండు పోదము మునులార! రజతగిరికి.

టీక. చిత్తము = మనస్సును; ఆశ్చర్యరసమునన్ = ఆశ్చర్యమను ద్రవమున; జొత్తిలంగఁ జేయు = తడియయినట్లు చేయు - మనస్సును హత్తుకొనఁజేయు; అతికాక్షిచేయుచేతన్ = (మూఁడవ) కన్ను ఆయుధముగాఁ గల శివునివలన; ఇందుధరుచేతన్ = చంద్రుని ధరించినవానిచేత - శివునివలన; (పంచమ్యర్థమున తృతీయ) రజతగిరికిన్ = కైలాసపర్వతమునకు, పోదము; రండు.

క. పొడమిన సందేహంబుల, జడిసిన మందేహులం బ్రసన్నులఁ జేయన్
మృడునకుఁ బని గావున మన, మడిగిన యర్థంబు నతఁడ యాదేశించున్. 157

టీక. పొడమిన = కలిగిన; సందేహంబులన్ = సందేహములచేత; జడిసిన = చలించిన; మందేహులన్ = నిదానము చెడినవారిని; ప్రసన్నులన్ = వికాసమునొందినవారినిగా; మృడునకున్ = శివునకు; ఆదేశించున్ = ఉపదేశించును - తెలియఁజేయును.

క. అని కృతనిశ్చయమతి న, మ్మునులం గొని రజతశైలమున కేఁగఁదలం
చిన గుహుఁ బొగడెడు క్రియ బో, రన మ్రోసెఁ బ్రయాణభేరి ప్రసభారభటిన్.

టీక. కృతనిశ్చయమతిన్ = నిశ్చయింపఁబడిన మనస్సుతో; బోరనన్ = వేగముగా; ప్రసభారభటిన్ = ఎక్కువ ధ్వనితో. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. ఆసమయంబునన్ ధృతనిజాయుధు లాదృతభూషణుల్ మహో
ల్లాసలసన్ముఖుల్ వివిధలాంఛనలక్షితు లాసురాన్వయ
త్రాసకరుల్ విమానగులు దైవతవీరులు తారకారిపై
న్మోసలమ్రోల నిల్చి రొకముప్పదికోటులు మూఁడుకోటులున్. 159

టీక. ధృతనిజాయుధులు = ధరింపఁబడిన తమతమ ఆయుధములు కలవారు; ఆదృతభూషణుల్ = ఆదరింపఁబడిన - ధరింపఁబడిన నగలు కలవారు; మహోల్లాసముఖుల్ = గొప్ప సంతోషముతోఁ గూడిన (వికసించిన) ముఖములు కలవారు; వివిధలాంఛనలక్షితులు = పెక్కు విధముల చిహ్నములతోఁ గూడినవారు; ఆసురాన్వయత్రాసకరుల్ = రాక్షసుల వంశమునకు భయముగొల్పు

---

1. యావాన్త. ట. యశ్రాంతమాశ్ర.

వారు; విమానగులు = విమానములపై నున్నవారు; దైవతవీరులు = దేవవీరులు; తారకారివెక్కోసల క్రౌలక్ = కుమారస్వామిమొగసాలయెదుటను; నిల్చిరి.

మ. పనితప్రక్రియ నల్దెఱంగు లెసఁగ బ్రస్థానసైపథ్యశో
భనముం గైకొని బ్రహ్మగర్భుఁడు వహత్పల్యాణకల్యాణమై
ఘనగర్జన్ [1]సకిలించువావురము నెక్కంబోవుచోఁ బర్వె సం
జనితాశాకరికర్ణసంజ్వరభరాంచత్కంచుకీథ్వానముల్. 160

టీక. పనితప్రక్రియ = పొగడఁబడిన (గొప్ప) విధము; నల్దెఱంగులు, ఎసఁగ = నాల్గు దిక్కులను వ్యాపింపఁగా; ప్రస్థానసైపథ్యశోభనముల్ = ప్రయాణమునకుఁ దగిన వస్త్రాభరణాదులను; బ్రహ్మగర్భుఁడు = శివునిపుత్రుఁడు - కుమారస్వామి; వహత్పల్యాణకల్యాణమై = మోయుచున్న జీనిచేత మేలయినవై; ఘనగర్జన్ = మేఘగర్జనతో - గొప్పధ్వనితో; వావురమున్ - వారువమును - వాహనమును; సంజని.....థ్వానముల్ = పుట్టిన - దిగ్గజముల కర్ణములను బొదిఁచు (బ్రద్దలు చేయు) కంచుకులయొక్క అఱపులు; పర్వె = వ్యాపించినవి.

సీ. ఆటకు మెచ్చి బలారి యీఁగొను మరుత్ఫల మిది యన బర్హ్మభార మమర
హరుఁ గుత్తుకనకాక శిరసునఁ బోలఁ దాల్చిన జటాచ్ఛటలీల శిఖ వెలుంగ
క్షితి శిరోభూషావిశేషనిర్మితికిఁ బాల్పడు పడియచ్చుల ట్లుడుగులు దగ
ధాతృవాహనభుక్తిఁ దా నభ్యసింప బిసము మ్రింగుభంగి దష్టఫణి క్రాలఁ
తే. గంఠగంభీరనినదంబు ఖచరయువతి, గానవిద్యకు షడ్జసంధాన మొసఁగ
నెసఁగు దెలికన్నుగోనల యెక్కిరింత, నెక్కె బలుకొండఁ దూఁటువో నేయుమేటి.

టీక. బలారి = ఇంద్రుఁడు; ఈఁగొను=ఈయఁగా, గ్రహించు; మరుత్ఫలము = వాయుఫలము-ఇంద్రధనుస్సు; [మరుత్ఫలము = దేవతలవలని లాభము అని పూర్వటీక. అది తప్పు.] బర్హ్మభారము, అమరన్ = పించము ప్రకాశింపఁగా; హరున్ = శివుని; కుత్తుకనకాక = కంఠముచేతచే కాక; శిరసునన్ = శిరస్సుచేతనుగూడ; తాల్చిన = ధరించిన; జటాచ్ఛటలీలన్ = జడలగుంపువలె; శిఖ, వెలుంగన్ = జుట్టు, ప్రకాశింపఁగా; [శివుఁడు నీలకంఠుఁడు, నెమలియు నీలకంఠము-ఆ నీలగళత్వమే కాక జటిలత్వము కూడ శివ, మయూరములకు సామాన్యధర్మమని యర్థము.] క్షితి.....నిర్మితికిన్ = భూమియొక్క శిరోభూషణవిశేషములను నిర్మించుటకు; పాల్పడు = పూనుకొనునట్టి-ఏర్పఱుపఁబడునట్టి; పడియచ్చులట్లు = కరువులవలె - ముద్రసాధనములవలె; తగన్ = ఒప్పి యుండఁగా; ధాతృవాహన భుక్తిన్ =బ్రహ్మవాహనమైన హంసముయొక్క ఆహారపద్ధతిని-తామరతూండ్లను దినుటను; బిసము మ్రింగు భంగిన్ = తామరతూడుతినునట్లు; దష్టఫణి=(నోటఁ) గఱచిన పాము; క్రాలన్ = ప్రకాశింపఁగా; కంఠగంభీరనినదంబు = గంభీరమైన కేకాధ్వని; ఖచరయువతిగానవిద్యకున్ = గంధర్వస్త్రీలయొక్క సంగీతమునకు; షడ్జసంధానము = షడ్జస్వరపు కూర్పును; [నెమలియఱపు షడ్జస్వరము కలదని సంగీత శాస్త్రము.] ఒసఁగన్ = కలుగఁజేయఁగా; ఎసఁగు = ప్రకాశించునట్టి; తెలియకన్నుగోనల యెక్కిరింతన్ = తెల్లని కనుఁగొలకులు కల వాహనమైన నెమలిని; బలుకొండఁదూటువోనేయుమేటి = గొప్ప కొండను (క్రౌంచమును) చిల్లులుపడునట్లు కొట్టిన వీరుఁడు - కుమారస్వామి; ఎక్కెన్.

కుమారుని వాహనమైన నెమలి యొక్క పించము దానియాటకు మెచ్చి యింద్రుఁడిచ్చిన యింద్రధనుస్సువలె రంగురంగులు కలిగి యున్నదనియు, జుట్టు శివునిజడలవలెను, అడుగులు భూమియను స్త్రీ తలపై ధరించు నగలు కరువుబోయు నచ్చులవలెను, నోటితో పట్టుకొన్న పాము బిసమువలెను ఉన్నదనియు, దాని కనుగొలుకులు తెల్లనివనియు, కేక షడ్జస్వరయుక్తమనియు తాత్పర్యము. అలం.ఉత్ప్రేక్ష.

---

1. చ. సగిలించు.

క. అది సజ్జస్యందనమై, మదకరియై తత్తదుచితమార్గంబుల నే
రొదవ నొకకొంత చని పా,రద నిభశుభమూర్తి నశ్వరత్నం బగుడున్. 162

టీక. అది = ఆ నెమలి; సజ్జన్యందనమై = సిద్ధముచేయఁబడిన రథమై; మదకరియై = మదపుటేనుఁగై; తత్తదుచితమార్గంబులన్ = ఆ యా రీతులకుఁ దగినట్లు; పారదనిభశుభమూర్తిన్ = పాదరసముతో సమానమగు స్వచ్ఛమైన దేహముతో; అగుడున్ = కాఁగా-మాఱఁగా ననుట.

ఆనెమిలి కొంతదనుక రథమువలెను,ఏఁగువలెను నడిచి, తుదకు అశ్వమువలె పరుగిడెనని భావము.

క. శితికంఠసుతుఁడు ఖచర,స్తుతుఁడై [1]యాయిచ్ఛరూపు†తురికిన్ నాస్కం
దిత ధౌరితక స్లుతరే,చితవల్గితగతులఁ దటుచేసిన నదియున్. 163

టీక. శితికంఠసుతుఁడు = శివపుత్రుఁడు - కుమారస్వామి; ఖచరస్తుతుఁడై = దేవతలచేఁ గొనియాడఁబడినవాఁడై; ఆ యిచ్ఛరూపుతురికిని = కోరినరూపముధరించు నావాహనమును; ఆస్కందిత .....గతులన్ = ఆస్కందితాది గమనములచేత; [ఆస్కందితము = మిక్కిలివేగమును, మిక్కిలి మందమును గాని గమనము; ధౌరితకము = మోది గమనముకంటెఁ గొంచెము వడిగల నడక; ప్లుతము = అతివేగముగా దాఁటుచు పోవుట; రేచితము = వంకరగాఁ దిరుగక వడిగాఁబోవు గమనము; వల్గితము= మోదికి కాళ్లెత్తి కదలించుచు వడిగాఁ బోవు గమనము.] తరటుసేయఁగాన్ = కొరడాతోఁగొట్టి నడిపింపఁగా.

క: మురళి గొనియు రవణమునన్, బరువడి గోమూత్రికాది భంజళులఁ గడున్
గెరలి చతుర్విధధావిత,పరిపాటీపాటవమునఁ బతి మెప్పించెన్. 164

టీక. మురళి, రవణము, పరువడి, భంజళి అను నాలుగును గుఱ్ఱము దొడుతీయుటయందలి భేదములు; అందు మిక్కిలి వడిగాఁ బరుగెత్తుట (పరుగు+వడి) పరువడి; పామువలె వంకర, వంకరగా నడుచుట భంజళి; గోమూత్రికము భంజళిలో నొక విశేషము; ఇట్లు పూర్వటీక. కెరలి = రేఁగి ; చతు.....పాటవమునన్ =నాల్గువిధముల ధావనపద్ధతుల నేర్పుచే; పతిన్ =యజమానుని; మెప్పించెన్.

సీ. బలుపాపతలచుట్టు లలవరించినవారు లేత[2]చందురులఁ దాల్చినవారు
పున్నకతమ్మంటులఁ బొలుచు వీనులవారు [3]నొసలి మిక్కిలిచూపు లెసఁగువారు
[4]బూదువా అఁగ మేన బూదిఁ బూసినవారు త్రిమూఖాస్త్రములు కేలఁ ద్రిప్పువారు
పులితోలుహొంబట్టుపుట్టముల్ గలవారు కొమ్ముతేజుల నెక్కి గునియువారు
తే. ఘోరతపముల హరుఁ దక్కఁగొన్నవారు, కరటిదై తేయకుంభముక్తాలలామ
హారిభుజమధ్యములవారుదారయశులు, ప్రమథవీరులు *గొలిచిరా బాహులేయు.

టీక. శివుని రూపములతో నున్న ప్రమథగణములు ఇందు వర్ణింపఁబడెను బలు పాపతలచుట్టలు = పెద్దపాముల తలపాగలు; అలవరించినవారు = ధరించినవారు; పున.....వారు = తలపుట్టెలచేఁ జేయఁబడిన కుండలములచేఁ ప్రకాశించువారు; నొసల...వారు = నొసట మూఁడవ కన్ను కలవారు; బూదువారఁగన్ = బూఁజుపట్టినట్లు; బూది = భస్మము; త్రిముఖాస్త్రములు = త్రిశూలములు; హొంబట్టుపుట్టముల్ = బంగారు పట్టువస్త్రములు; కొమ్ముతేజులన్ = వృషభవాహనములను; గునియువారు = కులికెడివారు; హరున్ = శివుని; తక్కఁగొన్నవారు = స్వాధీనముచేసికొన్నవారు; కరటి.....మధ్యములవారు = (శివునిచేఁ జంపఁబడిన) గజాసురునియొక్క కుంభస్థలమునందలి మంచి ముత్యములచే సొగసైన వక్షములు కలవారు; ఉదారయశులు=

---

1. క. యచ్ఛరూపు. † తురికిని. శ. ర. 2. చ. చంద్రులను. 3. క. నొసల. చ. నొసలి. 4. ట. బూజు. క. బూదు. బూఁదు. శ. ర. * గొల్చి. సూర్య.

గొప్ప కీర్తికలవారు; ఆ బాహులేయుఁడ = పెక్కుమంది తల్లులు గల ఆకుమారస్వామిని; కొలిచిరి = సేవించిరి.

శా. క్షోణీరేణుకృతంబు లంజన రజోగుచ్ఛాసితంబుల్ తమ
శ్రేణుల్ దూషితపూష[1]భూషణగతిఁ జృంభించియుఁ దూలె న
క్షీణోత్తంభితశక్తి భృద్భటశిరస్సీమాకిరీటస్ఫుర
న్మాణిక్యాతపపల్లవస్తబకసామగ్రీహృతాగ్రంబులై. 166

టీక. క్షోణీరేణుకృతంబులు = నేలనుండి లేచిన దుమ్ముచే ఏర్పడినవి; అంజన...తంబుల్ = కాటుకపొడికుప్పలవలె నల్లనైనవి; తమశ్రేణుల్ = చీఁకట్లు; దూషిత.....గతిఁ = దూషింపఁబడిన (కొఱతచేయఁబడిన) సూర్యునికి భయము కల్గునట్లుగా; (సూర్యునితిరస్కరించి, అతనికి భయము కల్గునట్లుగా.) జృంభించియుఁ = విజృంభించియు - వ్యాపించినను; అక్షీణో.....గ్రంబులై - అక్షీణ = తక్కువవి కానివియు; ఉత్తంభిత = మీఁదికి వ్యాపించినవియు నగు; శక్తిభృద్భటశిరస్సీమా కిరీట = కుమారస్వామి భటుల తలలపై నున్న కిరీటములందు; స్ఫురత్ = ప్రకాశించుచున్న; మాణిక్యా తపపల్లవస్తబకసామగ్రీ = కెంపులవెలుగుల గుంపుల సామగ్రిచే; హృతాగ్రంబులై = పోఁగొట్టఁబడిన కొనలుగలవై; తూలెఁ = చెదరిపోయినవి.

సేనల రాపిడివలన నేలనుండి నల్లనిదుమ్ము వ్యాపించి లోకమును చీఁకట్లలో ముంచినను, వీరుల కిరీటములందలి మాణిక్యముల కాంతిచే ఆ చీఁకట్లు నశించినవని భావము.

క. స్మరశశితటిదజపవమా,నరవిసుధాసలిలమునిజనక్ష్మారిష్టా
సురమృత్యుజ్వలనజ లగు,సురవేశ్యలు గొలిచి రపుడు సుబ్రహ్మణ్యున్. 167

టీక. స్మర.....జ్వలనజలు = (క్రమముగా) మన్మథుఁడు, చంద్రుఁడు, మెఱుపు, బ్రహ్మ, వాయువు, సూర్యుఁడు, అమృతము, నీరు, మహర్షులు, భూమి, (దక్షపుత్రికయగు) అరిష్ట, దేవతలు, మృత్యువు, అగ్ని - అనువారివలనఁ బుట్టినవారు - పదునాల్గు తెగలవారు; సురవేశ్యలు = అప్సరసలు.

క. శైవతభటభుజశిఖర,వ్యావల్గన్నవ కృపాణవల్లిక లలరెఁ
శైవపథవారినిధిసలి,లావిష్కృతవిషమషీమహార్చ్ఛలుపోలెన్. 168

టీక. శైవత.....వల్లికలు = దేవవీరుల మూఁపులయందు తళతళలాడుచు చలించుచున్న తీగలవంటి సానపట్టిన కత్తులు; శైవ.....హార్చ్ఛలువోలెఁ = ఆకాశమను సముద్రపు నీటినుండి వెడలిన విషముయొక్క నల్లని మంటలవలె; అలరెఁ = ప్రకాశించెను. అలం. రూపకము, ఉపమ.

క. నయనత్రిభాగ[2]వృతహా,సయుతంబుగ సాధ్యసతులు చల్లిన లాజల్
నయసాయుధ తనయాయుధ,చయలతికావళుల కుసుమసమత వహించెన్. 169

టీక. నయన.....తంబుగఁ = కనుగొలుకులయం దావరించిన నవ్వుతోఁగూడునట్లు; లాజలు = ఆచారార్థము చల్లిన పేలాలు; నయనా.....వళుల = శివుని పుత్రుఁడగు కుమారస్వామి యొక్క ఆయుధచయములను లతలయందలి; కుసుమసమతఁ = పూవులతోడి సామ్యమును; వహించెఁ = పొందెను. అలం. ఉత్ప్రేక్ష.

తే. వివిధదివిషద్వధూముక్తదివిజవిటపి, కుసుమకేసరలసిదంసకూటుఁ డగుచు
వేల్పు బడవాలు కడువాలు విరియఁబడిన, కందమునఁ బొల్చు దుర్గకంఠాళ మనఁగ.

టీక. వివిధ.....కూటుఁడు = దేవతాస్త్రీలచేత విడువఁబడిన పెక్కు విధములగు కల్పవృక్ష పుష్పకేసరములచేఁ బ్రకాశించు శిఖరములవంటి మూఁపురములు కలవాఁడు; వేల్పుఁబడవాలు = దేవతల

1. చ. భూషణ. 2. దరహాస. చ. 3. లసదున.

సేనాధిపతి - కుమారస్వామి; విరియఁబడిన కందమునక్ = వికాసమును వహించిన మూఁపురముచేత; పొల్చు = ప్రకాశించునట్టి; దుర్గకంఖాణమనఁగన్ = దుర్గకు వాహనమైన సింహమో యనునట్లు; కడున్ = మిక్కిలి; వాలున్ = అతిశయించెను. అలం. ఉత్ప్రేక్ష.

తే. విబుధమధురాధరాభుజావీజ్యమాన
విమలచామరబహుసహస్రములు వొలిచె
స్వామియిరుగడఁ బుష్పవర్షములఁ దలఁకి
సురవిమానమరాళముల్ దెరలె ననఁగ. 171

టీక. విబుధ.....సహస్రములు = దేవతాస్త్రీలచేతులచే వీచఁబడుచు చక్కనై వేల కొలఁదిగనుండు వింజామరలు; స్వామియిరుగడన్ = స్వామికి రెండు వైపులను; పుష్పవర్షములన్ = పుష్పవర్షములవలన; తలఁకి = భయపడి; సురవిమానమరాళముల్ = దేవతల విమానములైన హంసలు; తెరలెనఁగన్ = తొలఁగిపోయెనో యనునట్లు; పొలిచెన్ = ప్రకాశించెను. వర్షమును జూచి హంసలు పాఱిపోవుట సహజము; కాన పుష్పవర్షములకుఁ దలఁ విమానమరాళములు తెరలెనని వర్ణితము. అలం. రూపకము, ఉత్ప్రేక్ష.

తే. సామిమలనుండి రాజతాచలముదాఁక, సేతు వెత్తినగతి మహాసేనసేన
రోదసీరంధ్రనీరంధ్రరూప మగుచు, నడచె గిరిసింధువన[1]సృష్టి పుడమి నడఁగ.

టీక. సామిమలనుండి = (కుమార)స్వామి పర్వతమునుండి; రాజతాచలముదాఁకన్ = కైలాసమువఱకును; సేతువు, ఎత్తినగతిన్ = వారధి కట్టినట్లు; మహాసేనుసేన = కుమారస్వామిసైన్యము; రోదసీరంధ్రనీరంధ్రరూపము, అగుచున్ =భూమ్యాకాశముల మధ్యభాగమున సందులేనిదై - (క్రిక్కిరిసి); పుడమిన్ = భూమిపై; గిరిసింధువనసృష్టి = కొండలయు, నదులయు, అడవులయుం సృష్టి; అడఁగన్ = అణఁగిపోవునట్లు; నడచెన్. దక్షిణముననున్న స్వామిమలమొదలుకొని ఉత్తరమున నున్న కైలాసమువఱకును వ్యాపించి' కుమారస్వామిసైన్యము నడచుచుండఁగా కొండలు పిండియై, నదులు (దుమ్ముతోఁగలసి) నిర్జలములయి, అడవులు నేలమట్టమై పేరులేకుండఁ బోవుచున్నవని భావము. అలం. ఉపమ.

ఉ. పుట్టినమోములై శిఖరముల్ వెలుఁగొంద, నితంబమండలిం
గట్టిన కృత్తియై నిబిడకాననరేఖ దలిర్ప, లోనఁ జూ
పట్టిన విశ్వమై వెలుఁగు ప్రాణికులం బలరన్, గిరీశుఁ డ
ప్పట్టికిఁ గానిపించినప్రభం గలధౌతనగంబు తోఁచినన్. 173

టీక. కైలాసపర్వతము తనతండ్రియగు శివునివలెఁ గుమారస్వామికిఁ గానిపించెనని యీపద్యమున వర్ణింపఁబడుచున్నది. శిఖరముల్ = కొండకొనలు; పుట్టిన మోములై=సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానములను (శివుని) పంచ ముఖములయి; వెలుగొందన్ = ప్రకాశింపఁగా; నిబిడకానన రేఖ = దట్టమైన అడవులవరుస; నితంబమండలిన్ = నడుమున; కట్టిన = ధరించిన; కృత్తియై =తోలై; తలిర్పన్ = ప్రకాశింపఁగా; లోనన్ = కుక్షిలో; చూపట్టిన = కనఁబడిన - ఉన్న; విశ్వమై = ప్రపంచమై; వెలుగు = ప్రకాశించు; ప్రాణికులంబు, = జీవజాలము; అలరన్ గిరీశుఁడు = శివుఁడు; అప్పట్టికిన్ = ఆ కుమారునికి; కానిపించిన ప్రభన్ = కనిపించునట్లుచేసిన రీతిని; కలధౌతన గంబు = కైలాసము; తోఁచినన్ = కనఁబడఁగా.

---

1. చ .పుష్టి.

క. జైవాతృకబింబము నిజ, జీవాతువుఁ గాంచి ప్రాప్తజీవము లగుచున్
జీవంజీవము లలరెడు, భావంబున బాహులేయుబలములు పొదలెన్. 174

టీక. నిజజీవాతువున్ =తమ జీవనౌషధమగు; జైవాతృకబింబమున్, కాంచి=చంద్రబింబమును చూచి; ప్రాప్తజీవములు, అగుచున్ = (పోనున్న) ప్రాణములు వచ్చినవై; జీవంజీవములు = చకోరములు; అలరెడు భావంబునన్ = సంతోషించునట్లు; బాహులేయుబలములు = కుమారునిసేనలు; పొదలెన్ = సంతోషించెను. అలం. ఉపమ.

తే. పద్మరాగమణీమయపాదలబ్ధి, స్ఫురితగైరికశిఖరచంచూసమృద్ధి [బోలి.
గంధవతి [1]యను నొక్కపంకజమునడుమ, మించు నకొ్కండ కొదమరాయంచఁ

టీక. పద్మ.....లబ్ధిన్ = పద్మరాగమణులను పొందుటచేతను - (కాళ్లను పొందుటచేతను, దగ్గఱనుండు చిన్న కొండలను పొందుటచేతను); స్ఫురిత.....సమృద్ధిన్ = ప్రకాశించుచు, గైరికాది ధాతువు(రంగు)లతోఁగూడిన శిఖరములను ముక్కుల సమృద్ధిచేతను; గంధవతియను = భూమి యనునట్టి; పంకజమునడుమన్ =తామరపూవు మధ్యయందు; కొదమరాయంచఁబోలి = జవ్వనముగల రాజహంసమువలె; అకొ్కండ; మించెన్ = ప్రకాశించెను.

భూమి యొక తామరపూవువలెను, అందున్న కైలాసము (తెల్లనికొండ) ఒక రాజహంసవలెనున్నవి. పద్మరాగమణులుగల (ఎఱ్ఱని) కైలాసప్రత్యంతపర్వతములు హంస కాళ్లవలెను, గైరికాది ధాతువులచే నెఱ్ఱనైన కైలాసశిఖరములు హంసముక్కువలెను ఉన్నవని భావము. అలం. రూపకము, ఉపమ.

తే. నీలగళవాహరింఖాఖనిత్రనిహతి, నింగి కెగసిన వెండిరానేలదుమ్ము
ప్రాంతవర్తిష్ణు సప్తర్షిపరివృఢులకు, [2]నొసఁగు నిర్యత్నభసితవిలసిత మచట. 176

టీక. నీల.....నిహతిన్ = శివునివాహనమగు వృషభముయొక్క గిట్టలను గొడ్డళ్లదెబ్బల వలన; నింగికి = ఆకాశముపైకి; ఎగసిన = ఎగిరిన; వెండిరానేలదుమ్ము = వెండిరాళ్ల తెల్లదుమ్ము; ప్రాంత ...పరివృఢులకున్ = దగ్గఱనున్న సప్తర్షిమండలమునకు; [కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, వసిష్ఠుఁడు, జమదగ్ని అను నేడ గురును సప్తర్షులు.] నిర్యత్నభసితవిలసితము = ప్రయత్నమక్కఱలేని భస్మధారణమును; అచటన్; ఒసఁగున్.

నందీశ్వరుఁడెగురఁగొట్టిన తెల్లని వెండిదమ్ము సప్తర్షులదేహములపైఁ బడి, వారు వేఱే శ్రమపడి బూడిద పూసికొననక్కఱలేకుండ చేయుచున్నదని భావము.

వ. కట్లు నిజబలనిఖలనిరీక్షణని స్తంద్రచంద్రికా[3]ధీనం బగు నగ్గట్టుఱేని వైమానికసే
నాని మానధనుం డగు నధికుండు నిజపురుషకారంబునుంబోలె నధిరోహించి.177

టీక. నిజ.....ధీనఁబు = తన సేనల చూపులకు (దృష్టికి) తక్కువకాని వెన్నెలకు లొంగినది - నేత్రములకు వెన్నెలవలె చల్లదనము కలిగించునది - ఆనందకరమైనది; (ఇచట 'చంద్రికాధీనంబు' అను నమహత్తు మహద్విశేషణముగా వాడబడినది.) గమ్యస్థానముచేరినందులకుమార్గాయాసపరిశ్రాంతము లగుసేనలు మిగుల సంతసించిన వనుట. వైమానికసేనాని = దేవసేనాపతి - కుమారస్వామి; నిజపురుషకారంబునుంబోలెన్ = తనప్రయత్నమువలె; అధిరోహించి = ఎక్కి. అలం. ఉపమ.

క. వాహనము డిగి గగనచర, వాహినిఁ దక్కుధరసవిధవనవిహరణకాం
క్షాహృతహృదయ నటి యటి, మోహో నిలు మనుచు నిలిపి యుల్లం బలరన్.

---

1. చ. యును. 2. చ. వొసఁగు. 3. క. ధీనంబు. చ. ఘేనంబు.

టీక. గగనచరవాహినిక్ = దేవసేనను; తత్కుధర...హృదయక్ =ఆకొండచుట్టుప్రక్కలఁ గల వనములందు విహరించు వేడుకలతోడి మనస్సులు కలదానిని; ఉల్లంబు = మనస్సు; అలరక్ = సంతోషింపఁగా.

ఉ. ఆ రవి వాలఖిల్యయుతుఁడై విధుగర్భము దూఁతెనో యనక్
దారకవైరి సంయమికదంబయుతంబుగ నేఁగుదెంచి ము
[1]క్తారుచిరుంద్రమైన వసుధారథు గేహముఁ జొచ్చునప్డు మా
రారియు నిష్కుటాంతరవిహార ముమాన్వితుఁడై యొనర్పఁగన్. 179

టీక. రవి=సూర్యుఁడు; వాలఖిల్యయుతుఁడై=వాలఖిల్యులను మునులతోఁ గూఁడి; విధుగర్భముక్ = చంద్రునిగర్భమును; తారకవైరి = కుమారస్వామి; సంయమికదంబయుతంబుగక్ = మునులసమూహ ముతోఁగూడ; ముక్తారుచిరుంద్రమైన = స్వచ్ఛమైన) ముత్యములకాంతిచే (అతిశయించిన; వసుధారథ గేహముక్ = శివుని యిల్లయిన కైలాసమును; మారారియుక్ = శివుఁడును; ఉమాన్వితుఁడై = పార్వతితోఁ గూడి; నిష్కుటాంతరవిహారము = ఇంటినంటియున్న తోఁట (గృహారామ) మధ్యమున విహరించుటను; ఒనర్పఁగన్.

తే. మందిరోద్యానఖేలనానందవిభవ, [2]మవధరించెడు తారావిటార్ధమౌళిఁ
[3]జివురుగుత్తులవిరులఁ బూజించుటకునొ,యాఁటుబుతువులు సన్నిధి యయ్యెనచట.

టీక. మంది.....విభవము = ఇంటిపూఁదోఁటలో విహరించుటవలని ఎక్కువ ఆనందమును; అవధరించెడు = చిత్తగించునట్టి - పొందునట్టి; తారావిటార్ధమౌళిక్ = అర్ధచంద్రునిఁ దలపై ధరించిన శివుని; విరులక్ = పూవులతో; పూజించుటకునొ = పూజించుటకో యనునట్లు. అలం. ఉత్ప్రేక్ష.

సీ. మరువంపువలపుఁ బల్మఱు క్రోలిక్రోలి కన్ [4]మ్రాన్చి యూరక మేనుమఱచుఁ గొన్ని
యరవిచ్చు తెలిమొల్లవిరులమూతులు సాచి పొదిగూడి తెక్కలఁ బొదువుఁ గొన్ని
గురువిందపూఁదేనె [5]పెరలకై తమలోనఁ బొత్తువోవక సారెఁ బోరుఁ గొన్ని
పక్వంబు లగుదాఁకఁ బాటించి మల్లికా కలికానికాయంబుఁ గాచుఁ గొన్ని
తే. భోగివశమైన గేదంగిపూవునకును, వగచు మదిఁ గొన్ని బంధుజీవకలతాంత
గుచ్ఛములలోన నొకకొన్ని కొలువుసేయుఁ, దేటులఖిలర్తుమయవనీవాటి గమిచి.

టీక. తేఁటులు; (1) మరువంపువలపుక్ =మరువముయొక్క పరిమళమును; క్రోలి=త్రాగి-అనుభవించి, కన్ మ్రాన్చి = కన్నులమూసి, [ఇందు వసంతర్తువు గోచరము.] (2) అరవిచ్చు = సగము వికసించిన; తెలిమొల్లవిరులక్ = తెల్లనిమల్లిపువ్వులను; పొదిగూడి = గుమికూడి; తెక్కలక్, పొదువు = తెక్కలతో కప్పును. [ఇందు శిశిరర్తువు వ్యక్తము] (3) గురు.....పెరలకై = గురువిందపూల తేనెతెట్టెకయి; పొత్తువోవక = వంతు కుదురక; సారెక్ = మాటిమాటికి; [ఇందు హేమంతఋతువు సూచితము.] (4) పాటించి = ప్రతీక్షించి - ఎదురుచూచి - కనిపెట్టియుండి; [పాటించి = పొంది - చేరియుండి అని పూర్వటీక.] మల్లికా.....నికాయంబుక్ = మల్లెమొగ్గలగుంపును; కాఁచుక్ = కాపాడును. [ఇందు గ్రీష్మర్తువు సూచితము.] (5) భోగివశమైన = పామునకు స్వాధీనమైన-అనుభవించు వేరొకనికి స్వాధీనమైన; గేదంగిపూవునకును = మొగలిపువ్వునకయి; వగచుక్ = విచారించును; [ఇందు వర్షర్తువు గ్రాహ్యము] (6) బంధు.....గుచ్ఛములలోనక్ = మంకెనపూవు గుత్తులలో; అఖిల.....వాటిక్ = సమస్తర్తువులతోఁగూడిన వనమున; [ఇందు శరదృతువు జ్యోతితము.] కమిచి = ఆక్రమించి.

---

1. చ. రంధ్ర. 2. చ. నవధరింప. 3. చ. జిగురు. 4. చ. మ్రాల్చి. 5. చ. తెరల.

తే. పూవుఁదేనియఁ [1]దడిసిన మావిచిగురు
మీఁద నంటి చరించు తుమ్మెద తలిర్చు
సయ్య [2]మగుటయు [3]నసినెయ్యి సయ్యరి మరుఁడు
త్రుప్పువోఁ దోము [4]నీలంపుఁదునుక యనఁగ. 182

టీక. పూవుఁదేనియఁ=పూఁదేనెతో; అంటి = అనుసరించి; అసిఁ = కత్తిపయి; నేయిచమరి= నేయిరాచి; త్రుప్పువోఁ = త్రుప్పు - ఇనుమువీఁది ముఱికి (పింపిరి) పోవునట్లు; నీలంపుఁదునుక యనఁగఁ = నల్లఁతాముక్కయో యనునట్లు; తలిర్చుఁ = ప్రకాశించును.

మామిడిచిగురు మన్మథునికి ఆయుధము (కత్తి) వంటిది. అది పూవుఁదేనెతో తడియఁగా, తేనెపై నాసగల తుమ్మెద ఆకుఁవీఁది తేనెను గ్రహింపలేకను, దానిని విడువను మనసురాకను ఆ చిగురు పైనే యిటునటు తిరుగుచుండెను; అప్పుడు ఆ మన్మథుఁడు విరహులపై దాడివెడలఁదలఁచి, తన కత్తికి నేయిరాచి, నల్లఁతాముక్కతో దానికి పదునుపట్టుచున్నట్లుగా వర్ణింపఁబడినది. ఇనుట చిగురు కత్తితోను, తేనె నేతితోను, తుమ్మెద సానఁతాముక్కతోను పోల్పఁబడినవి. అలం. ఉత్ప్రేక్ష.

తే. గంధవిరహిత మను బుద్ధిఁ గనక తేఁటి, మూతి విచ్చిన మోదుగు మొగ్గఁ దగిలి
సౌరభాకాంక్షఁ [5]జొచ్చి చెన్నారెఁ గీర, తుండవశమైన నేరేడుపండుపోలె.

టీక. గంధవిరహితము = పరిమళము లేనిది; అను బుద్ధిఁ గనక = అను జ్ఞానమును పొందక - అను జ్ఞానము లేక; తేఁటి = తుమ్మెద; మూతి, విచ్చిన = చివఱిభాగము విడిన; తగిలి = లగ్నమయి; సౌరభాకాంక్షఁ జొచ్చి = పరిమళము నాస్వాదించు కోరికను పొంది; కీరతుండవశమైన = చిలుక ముక్కునకు స్వాధీనమయిన.

కొంచెము వికసించిన మోదుగుపూవు చిలుకవలె నున్నదనియు, దానిచివఱి నంటి నిలిచిన తుమ్మెద నేరేడుపండువలె నున్నదనియును భావము. అలం. ఉపమ.

క. ఖరకరకరహతి సలసలఁ, దెరలెడు [6]మల్లీమరందదీర్ఘికచుట్టున్
దిరుగునళి యనుభవమునకుఁ, జొర [7]దతిలోభాంధబుద్ధి సొమ్మరయు క్రియన్. 184

టీక. ఖరకరకరహతిఁ = వేఁడికిరణములు గల సూర్యుని కిరణములు సోఁకుటవలన; సలసలఁ దెరలెడు = సలసల క్రాగుచున్న; మల్లీమరందదీర్ఘికచుట్టున్ = మల్లెపూఁదేనె గల దిగుడుబావిచుట్టును; తిరుగునళి=తిరుగుచున్న తుమ్మెద; అతిలోభాంధబుద్ధి = గొప్ప పిసినిగొట్టు; సొమ్ము, అరయు క్రియఁ = (తన) ధనము చూచుకొనునట్లు; అనుభవమునకుఁ, చొరదు = అనుభవించుటకు సిద్ధపడదు - సాహసింపదు. అలం. ఉపమ.

క. [8]నలువదితొమ్మిదిరూపం,బులు గొనియుం బుష్పగంధములు మోవఁగ లే
కలసియుఁ [9]దెమ్మెరలానుం, బలుమఱు యువజనము మేని పలుచనిచెమటల్. 185

టీక. తెమ్మెరలు = గాలులు; నలువదితొమ్మిది రూపములు, గొనియున్ = 49 రూపములు ధరించినను; [ఆవహము - ప్రవహము - సంవహము - ఉద్వహము - వివహము - పరివహము - పరావహము అని వాయువులు ఏడు; ప్రళయకాలమున నీ యొక్కొక్కటియు ఏడేసి విధము లగుచున్నవి.] పుష్పగంధములు = పూలవాసనలను; ఆనున్ = క్రాగును.

---

1. వడిసిన. శ. ర. 2. మగుటను. శ. ర. క. మాటయుం. చ. మగుటయుం. 3. క. మసి. చ. నసి. శ. ర. నసి. 4. ఖడ్గంబుతునుక. 5. చ. బొంచి. 6. చ. మల్లి. మకరంద. 7. దళి. 8. చ. నలుపది. 9. చ. తుమ్మెద.

పుష్పపరిమళములు మోవఁగలేనంత అధికములగుటచే, నలువది తొమ్మిది విధములుగా నున్న వాయువులును వానిని మోయలేక అలసి - డప్పిగొని, యువజనుల మేని పలుచని చెమటలను త్రాగుచున్న వని భావము.

చ. విమలమయూఖరేఖయు నవీనతరోత్పలపత్రముక్ర బ్రవా
ళమణియు నొక్క[1]తీవ [2]యబలాప్రతిఁ దాల్చెనటన్న వించు వి
భ్రమశిథిలాంగియయ్యెఁ గుచభారనితంబకపోలగోపన
క్రమకలనాకులాత్మయయి కన్నుల నీశు నదల్చె గౌరియున్. 186

టీక. విమలమయూఖరేఖయున్ = చంద్రవంకయును; అర్ధచంద్రమను పేరుగల నఖక్షత మును; నవీనతరోత్పలపత్రమున్ = క్రొత్తదగు నల్లకలువఱేకును, కుముదపత్రమను నఖక్షతమును; ప్రవాళ మణియున్ = పగడమును, ప్రవాళమణి యను దంతక్షతభేదమును; ఒక్క తీవ = ఒక్కతీగ - (ఇవన్ని యును చేరి) అబలాప్రతిఁదాల్చెనటన్నన్ = ఒక్క స్త్రీయొక్క సామ్యము ధరించెనని పలుకఁగా; విభ్రమ శిథిలాంగి, యయ్యెన్ = విలాసముగా శిథిలములగు అవయవములు కలదైనను; గౌరియున్ = పార్వ తియు; కుచ.....లాత్మయయి = స్తనములను, పిరుదులను, చెక్కిళ్ళను కప్పిపుచ్చుటయందు తొందర పాటుగల మనస్సుకలదయి; ఈశున్ = భర్తయైన శివుని; అదల్చెన్ = బెదరించెను.

ఉద్యానవిహారమున నుండుటచేతను, తన మగఁడు తప్ప వేఱువ్యక్తు లచట లేకుండుటను పార్వతి విలాసముగ - తన యవయవములను అఱచాటుగఁ జేసి తీవిగ కూర్చుండి యుండెను. అపుడు శివుఁడు ఆమె కపోలములందలి ప్రవాళమణి దంతక్షతమును, స్తనముపైఁగల అర్ధచంద్రనఖక్షతమును, నితంబ మునఁగల కుముదపత్రనఖక్షతమును జూచి యన్యాపదేశముగ (లత యొకటి ప్రవాళమణిని, చంద్ర రేఖను, ఉత్పలపత్రమును ధరించి స్త్రీవలె నున్నదని) పలుకగా విని, పార్వతి సంగతి గ్రహించి, వెం టనే తనచెక్కిళ్ళను, ఉరమును, పిరుదులను దాఁచుచు, వానిని చూచినందులకు శివుని వాఁడిచూపులతో బెదరించెనని భావము. అలం. ప్రస్తుతాంకురము.

తే. ప్రావృషేణ్యపయోధరపటలిచేత, గాడ్పు నీహారకరరేఖఁ గప్పుకరణి
ధరణిధరకార్ముకుఁడుశైలతనయఁ బొదివెఁ, బచ్చడంబునఁబొల్చు పూఁబచ్చడమున. 187

టీక. గాడ్పు = గాలి; ప్రావృషేణ్యపయోధరపటలిచేత్ర్ = వర్షాకాలపు మబ్బుల గుంపుచేత; నీహారకరరేఖన్ = చంద్రవంకను; కప్పుకరణిన్ = కప్పినరీతి; ధరణిధరకార్ముకుఁడు = కొండ (మేరు పర్వతము) విల్లుగాఁగల శివుఁడు; పచ్చడంబునన్ = పచ్చని కాంతిచే; పొల్చు = ప్రకాశించు; పూఁ బచ్చడమునన్ =పూవుల పచ్చడముచేత; శైలతనయన్ =పార్వతిని; పొదివెన్ =కప్పెను. అలం. ఉపమ.

చ. పొదుపు పరాగఘృష్టి మొగమున్, శ్రమవారిని మేను, భానుదీ
ప్తి దవుల హెచ్చు చన్గడలుఁ, దేజము [1]దాల్చెనె కాని యొప్పుగుం
దదు నగపుత్రి కప్డు భసితంబున వర్షముచేత నగ్నిపైఁ
గదురుట నద్దమున్ లతయుఁ గాంచనకుంభములున్ [4]బెడంకునే? 188

టీక. పొదుపు = ఆక్రమించిన; పరాగఘృష్టిన్ = పుప్పొడికాంతిచేత; శ్రమవారిని = చెమట నీటిచే; భానుదీప్తి, దవులన్ = సూర్యుని కాంతి తగులఁగా; హెచ్చుచన్గడలున్ = ఉన్నతస్తనసన్ని వేశములను; తేజముదాల్చెనె, కాని = ప్రకాశించెనే కాని; ఒప్పు = బాగు; కుందదు = తగ్గదు; నగ పుత్రికిన్ = పార్వతికి; భసితంబునన్ = భస్ముచే; అగ్ని; పైఁగదురుటన్ = వ్యాపించుటచేత; బెడం కునే = చలించునా?

---

1. క. తీవి. చ. తీవ. 2. క. యబలాదృతి. చ. యబలాప్రబలాధృతిదాల్చెనన్న. ట యబ లాప్రబలాధృతిదాల్చెనన్న. 3. చ. దాల్చెన. 4. చ. బెడంగులై.

ఇందు పార్వతీదేవి ముఖము, శరీరము, స్తనములు ఉపమేయములు; అద్దము, లత, బంగరుకుండలు నుపమానములు. బూడిదవంటి పుప్పొడి పార్వతి ముఖమునఁ బడినది; విహారమువలని స్వేదజలము శరీరమున వ్యాపించినది; వేఁడియైన సూర్యకాంతి యామె స్తనములపయిఁ బడినది; అట్లయినను ఆమె చక్కఁదనము హెచ్చెనే కాని తగ్గలేదు. ఏలయన అద్దముపై బూడిద పూసిన (పూసి, తోమిన) అది తళుకెక్కును; వర్షమున మేను తడిసిన పరిశుభ్రమయి అది రాణించును; కాంచనకుంభముల నగ్నిపయి నుంచి (మెరుగుపెట్టి)న నవి తళతళమని ప్రకాశించును. అలం. క్రమము, రూపకము.

మ. బొమ లెక్కిఁంచిన విల్లు వంచు ననుఁజూపుల్ చంచలాచంచల
క్రమరేఖ న్నిగిడింప శాతవిశిఖౌఘంబుల్ మెఱిన్నించు నె
య్యమునం బల్కఁగ నల్కమీఱి చటులజ్యాఘోషమఁజేయు న
య్యమప్రాపొంది రతీశ్వరుండు హరు బిట్టోడింప [1]నుట్టాడుచున్. 189

టీక. రతీశ్వరుండు = మన్మథుఁడు; హరున్ = శివుని; బిట్టు = శీఘ్రముగా; ఓడింప నుట్టాడుచున్ = ఓడింప సంభ్రమించుచు; ఉమప్రాపు, ఒంది = పార్వతి నాశ్రయించి; బొమ, లెక్కిఁంచినన్ = ఆమె కనుబొమలను వైకి ఎత్తఁగా-నిక్కిఁంచఁగా; విల్లువంచున్ = తన చెఱకువింటిని వంచును; ననుఁజూపుల్ = కటాక్షములను; చంచలాచంచలక్రమరేఖన్ = మెఱుపు మెఱిసినట్లు; నిగిడింపన్ = వ్యాపింపఁజేయఁగా; శాతవిశిఖౌఘంబుల్ = వాఁడిబాణముల మొత్తములను; మెఱిన్, నించున్ = శివుని దేహముపై పడునట్లు చేయును; నెయ్యమునం బల్కఁగన్ = ఆమె సరసపుఁబల్కులను పలుకఁగా; అల్కమీఱి = (తాను) శివునిపైఁ గోపించి; చటులజ్యాఘోషమున్, చేయున్ = చలించుచున్న అల్లెత్రాటిధ్వనిని చేయును.

పార్వతి తనపక్షమున కనుకూలయయి, శివునిపై వలపులను ప్రసరింపఁజేయుటచేత మన్మథుఁడు ధైర్యమును పొంది తన వెనుకటి పగ సాధించి, శివు నోడించుటకు మన్మథుఁడు తొందరపడుచున్నాఁడని భావము. పార్వతి కనుబొమలు మన్మథుని విండ్లవలెను, ఆమెచూపులు బాణములవలెను, పలుకులు శింజినీధ్వనివలెను ఉన్నవని గ్రహింపఁదగును. అలం. వ్యంగ్యోపమ.

చ. చిగురులు దేరఁజేసి విరిచిక్కనిచక్కనిపువ్వుగుత్తులన్
బిగువుచనుంగవం [2]బొదివి వ్రేలెడుచిల్కలఁ జోపి [3]తేనియన్
బొగపిన పల్కులం బొగడి భూతపతిన్ బతి మెచ్చఁజేసె న
య్యగజ తదుద్యమార్హవినయానునయాభినయానుకూలతన్. 190

టీక. తేరఁజేసి = కలుగఁజేసి - తెచ్చి; విరిచక్కనిచిక్కనిపూవుగుత్తులన్ = పూలు దట్టముగాఁ గల చక్కని పూగుత్తులను; బొదివి = కప్పి; వ్రేలెడు = వ్రేలాడు - అంటిపెట్టుకొని యున్న; చోపి = తఱిమి; తేనియంబొగపిన = తేనెతో పక్వముచేసిన; తేనెవంటి మధురములైన; పల్కులన్ = మాటలతోను, గింజలలోని విత్తులతోను; అయ్యగజ = ఆపార్వతి; తదుద్య .....కూలతన్ = ఆయన ప్రయత్నమునకుఁ [కోరికకు] దగిన వినయము, ఊరట, అభినయము లనుకూలపడునట్లు; భూతపతిన్ = ప్రాణులకు ప్రభువైనవానిని, భూతములకు ప్రభువైనవానిని; పతిన్ = భర్తయైన శివుని; మెచ్చఁజేసెన్ = మెప్పించెను.

పార్వతి చిగుళ్లను, పూగుత్తులను కోసి తెచ్చి అలంకరించుకొని, చిలుకలవలె తేనెలొలుకు పలుకులు పలుకుచు, వినయానునయాదులఁ జూపుచు తన భర్తను మెప్పించెను. భూతములవలని చెడుగు రాకుండుటకయి భూతపతికి బలియన్నముల నిచ్చుట సంప్రదాయము; ఇచట పూగుత్తులు అన్నము,

---

1. చ. నూటాడుచున్. 2. చ. బొదలి. 3. చ. జోప.

చిగుళ్లు వ్యంజనములు, చిలుకలను తఱిమి తెచ్చిన-తేనియం బొగపిన పలుకులు మధురపదార్థములు అని తాత్పర్యము.

క. ఈరీతి ప్రమదవిపినవి, హారం బొనరించి హిమనగాత్మజయుం గం
జారిరవిశిఖినయనుఁ డుప,చారంబులు సమదయువతిజన మొనరింపన్. 191

టీక. ప్రమదవిపినవిహారంబు = ఉద్యానవనవిహారమును; కంజారిరవిశిఖినయనుఁడు = చంద్ర సూర్యాగ్నులు కన్నులుగాఁ గల శివుఁడును; [ఇచట సముచ్చయముండవలెను; అది మూలమునలేదు.] సమదయువతిజనము = యౌవనముతోఁ గూడిన యువతులు; ఉపచారంబులు; ఒనరింపన్ = సేవింపఁగా.

ఉ. నాకవిభూపలోత్కరకనచ్ఛిఖరావృతమైన యొక్కప
ద్మాకరతీరకేళికనకాద్రిసుఖస్థితి నుండునంతఁ బుం
జీకృతతారహారముగ శేషవిభూషణు నంఘ్రికిన్ నమో
వాక మొనర్చి యిట్లను శివాకలకంఠి సమంజసోక్తులన్. 192

టీక. నాక.....వృత్తము = ఇంద్రనీలమాణిక్యసముదాయముచేఁ బ్రకాశించు నగ్ర (శిఖర) ములతోఁ (గూడినది) నావరింపఁబడినది; ['నాక.....వృతము = ఇంద్రనీలమణుల సముదాయము చేత ఆవరింపఁబడినది' అని పూర్వటీక] పద్మాకరతీరకేళికనకాద్రిన్ = సరస్సుయొక్క యొడ్డున నున్న బంగారు క్రీడాపర్వతమునైని; సుఖస్థితిన్ = సుఖముగా; శివాకలకంఠి = పార్వతి; పుంజీకృతతార హారముగన్ = రాశిగాఁ జేయఁబడిన ముత్యాలపేరులు కలుగునట్లుగా; [పార్వతి పరమేశ్వరుని పాద ములకు వంగి నమస్కారము చేయునపుడు ఆమెమెడలో నున్న ముత్యాలహారములు ముత్యాలపోక పోసినట్లు రాశిగాఁ నేలఁబడినవని భావము.] శేషవిభూషణు నంఘ్రికిన్ = శివునిపాదములకు; నమో వాకము = నమస్కారమును; ఒనర్చి = చేసి; సమంజసోక్తులన్ = ఉచితములైన మాటలతో; ఇట్లనున్.

సీ. విజ్ఞానమయ! మహాప్రాజ్ఞ! యో సర్వజ్ఞ! ప్రార్థితు [1]ని నొక్కయర్థమేను
నిర్వాణఫలదమై నీ కున్కిపట్టైన క్షేత్రంబు దేవతాసింధుముఖ్య
తీర్థంబుల జయించు తీర్థంబు నత్యుత్కటప్రభావంబుల దీప్రమైన
వైవతంబునుగూడి దర్శనస్నానపూజనములఁ [2]గలుషభంజన మొనర్పఁ
తే. జాలునిమ్మూఁడు నొకచోట మేళవించి, యుండునోకాక *వేర్పడియుండునొక్కొ!
దీనిచందంబు సకలంబుఁ దేఁటపడఁగ, హృదయగమ్యంబుచేసి న న్నేలుమనుడు.

టీక. విజ్ఞానమయ! = విశేషమగు జ్ఞానము స్వరూపముగాఁ గలవాఁడా! మహాప్రాజ్ఞ! = గొప్పపండితుఁడా! సర్వజ్ఞ! = అన్నియుం నెఱిఁగినవాఁడా! ఏను = నేను; అర్థము = విషయమును; నిర్వాణఫలదమై = మోక్షఫలము నిచ్చునదయి; నీకు, ఉన్కిపట్టైన = నీకు నివాసమైన; క్షేత్రంబు= పుణ్యస్థలము; దేవతా.....తీర్థంబులన్ = గంగానది మొదలగు పవిత్రతీర్థములను; జయించు = అతి క్రమించునట్టి; అత్యుత్కటప్రభావంబులన్ = మిక్కిలిగొప్ప మాహాత్మ్యములచేత; దీప్రము = ప్రకా శించునది; దర్శన, స్నాన, పూజనములన్ = (క్షేత్రముయొక్క) దర్శనమునను, (తీర్థమున) స్నానముచేతను, (దేవతయొక్క) పూజచేతను; కలుషభంజనము = పాపములను నశింపఁజేయుటను; మేళవించి = కలిసి; వేర్పడి = వేర్వేఱుగా; దీనిచందంబు = దీనిరీతి; హృదయగమ్యంబు = మనస్సున కెఱుకపడునది.

---

1. చ. నినొక. 2. క. కలుష. *ఏర్పడి శ. ర.

మ. లవలీపల్లవపాండురంబు లగు గల్లక్షోణులం జంద్రికా
లవలీలం దరహాస మించెసఁగఁ [1]గేలన్ వైళ మ[2]గ్గోలఁ బే
లవలీలం గొనితెచ్చి యంకకదళాలంకారముం జేసి బా
లవిధూత్తంసుఁడు పల్కు మాధవకథాశ్లాఘాసుఖాసక్తుఁడై. 194

టీక. లవలీపల్లవపాండురంబులగు = వెన్నెలతీగల చిగుళ్లవలెఁ దెల్లనివైన; గల్లక్షోణులన్ = చెక్కిలిప్రదేశములందు - చెక్కిళ్లపయి; చంద్రికాలవలీలన్ = లేతవెన్నెలరీతిని; దరహాసము = చిఱునవ్వు; ఇంపెసఁగన్ = సొగసుఁగూర్పఁగా; అగ్గోలన్ = ముగ్ధురాలైన ఆపార్వతిని; [అగ్గోల=ఆముగ్ధస్త్రీయొక్క అని పూర్వటీక.] కేలన్ = చేతితో (పట్టుకొని); వైళము = శీఘ్రముగా; పేలవరీతిన్ = మృదువుగా; [లవరీతిన్ = లేశమువిధమున అని పూర్వటీక.] గొనితెచ్చి=తీసికొనివచ్చి; అంకకదళాలంకారముంజేసి = అరఁటిబోదెవంటి తొడపైఁ గూర్చుండఁబెట్టుకొని; బాలవిధూత్తంసుఁడు = లేఁత చంద్రుఁడు తలమానికముగాఁగల శివుఁడు (కర్త); మాధవ.....సక్తుఁడై = విష్ణుదేవునియొక్క కథలను గొనియాడుటవలనఁ గలుగు సుఖమునం దిష్టముకలవాఁడై - విష్ణుకథలఁజెప్పుటయం దిష్టము కలవాఁడై; పల్కున్.

శివుఁడు చిఱునవ్వు నవ్వుచు పార్వతిని మెల్లగాఁ దన తొడపైఁ గూర్చుండఁబెట్టుకొని యామె కోరిన సంగతిని చెప్పఁదలచెనని భావము. [గల్లశబ్దము గ్రామ్యమని ఆలంకారికులు. 'కదళీ'శబ్ద మకారాంతముగా ఇందు ప్రయోగింపఁబడినది. ఇది కవి సమ్మతము.]

క. కించిద్వ్యలగ్న! మిక్కిలి, మంచిది నీప్రశ్న మిది సమర్మముగా వి
న్పించెద ననుఁ నాలోనన, కంచుకు లరుదెంచి ఘటితకరకిసలయులై. 195

టీక. కించిద్వ్యలగ్న! = సన్నిని నడుము కల పార్వతీ! మంచిది = బాగున్నది; సమర్మముగాన్ = రహస్యములతోఁగూడ; విన్పించెదన్ = చెప్పెదను; అనునాలోనన = అనునంతలోనే; కంచుకులు = సేవకులైన బెత్తాలవారు - అంతఃపురసేవకులు; అరుదెంచి = వచ్చి; ఘటితకరకిసలయులై = జోడించిన చిగుళ్లవంటి చేతులు కలవారై - నమస్కరించి.

క. దేవ! యగస్త్యాదికముని, సేవితుఁడై వచ్చినాఁడు సేనాని భవ
త్సేవార్థి యగుచు నతఁ డిట, రావచ్చునొ యనుడు రాగరసభరితమతిన్. 196

టీక. సేనాని = దేవసేనాధిపతి - కుమారస్వామి; భవత్సేవార్థి = మీసేవను కోరినవాఁడు; రాగరసభరితమతిన్ = (శివుఁడు) ఎక్కువ ప్రేమతో నిండిన మనస్సుతో.

వ. దేవీసహితుండై యద్దేవదేవుండు తదాగమనం బనుమతించుటయు వల్లె యని [3]సౌవిదల్లనికరంబు నిజకరంబులఁ బుత్తడిబెత్తంబు లంబురుహచుంబిత[4]తరుణతరణికిరణంబులం బురణింప మరల పఱచి శరవణప్రభవునకు భవానీపతి [5]యనుగ్రహించుట తెలియ విన్నవించుటయు నతండు. 197

టీక. అనుమతించుటయున్ = అంగీకరింపఁగా; వల్లె = సరియే; సౌవిదల్లనికరంబు = కంచుకుల గుంపు; పుత్తడిబెత్తంబులు = బంగారుబెత్తములు. అంబు.....కిరణంబులన్ = పద్మములను ముద్దుగొనుచున్న (తాఁకుచున్న) లేఁతసూర్యుని కిరణములను; పురణింపన్ = అనుకరింపఁగా; [అనఁగా కంచుకుల కరములు పద్మములవలెను, చేతులందున్న బెత్తములు లేఁతసూర్యునికిరణములవలెను ఉన్నవనుట.] పఱచి = పరుగెత్తి; శరవణప్రభవునకున్ = కుమారస్వామికి; భవానీపతి = శివుఁడు.

---

1. నేలన్ వేళ. చ. 2. క. గోలచే. చ. గోలజే. 3. చ. సౌవదల్ల. 4. చ. (తరుణ, లేదు)
5. చ. యనుగ్రహంబెఱిగించుటయు.

సీ. వీడియం బెడలించి విధురత్నకనకాలుకాంచితాంబువు పుక్కిలించి యుమిసి
యుదిరిబంగరువ్రాత హొంబట్టునలెవాటు సడలించి వెసఁ గటిస్థలిని జుట్టి
యనుయాయి పృథుకహస్తాంతరన్యస్తోపదోచితార్థము తానె యుద్వహించి
యంగుళీసంజ్ఞసంయములఁ బ్రత్యేకంబు మునుమున్ను లోనికిఁ జన నొనర్చి

తే. ద్వారపార్శ్వస్థవేదికావలుల జరఠ,రక్షీవర్ణంబు టంక్రియారభటి[1]వరల
వలయమకుటాదికంబుగ నిలిచి మ్రొక్కఁ, నగవుఁ జూపులఁ జూచుచు నగరుసొచ్చి.

టీక. వీడియంబు ఎడలించి = నోటనున్న తాంబూలము నుమ్మివైచి; విధు.....బువు = చంద్రకాంతమణులతోఁజేయఁబడిన గిండియందలి నీటిని; ఉదిరి .....వలెవాటు = మేలిమి బంగారు పనితనముగల పచ్చపట్టు పైవస్త్రమును; సడలించి = తీసి; వెసఁ = వేగముగా, కటిస్థలిని; జుట్టి = మొలను బిగించి; అనుయాయి .....తార్థము = తన్ననుసరించి వెనుక వచ్చుచున్న పిల్లవానిచేతియందున్న బహుమానోచితవస్తువును; ఉద్వహించి = పట్టుకొని; అంగుళీసంజ్ఞఁ = చేతివ్రేలి సైఁగచే; ప్రత్యేకంబు = వేఱుగా; మునుమున్న = మొట్టమొదట; లోనికిఁ జననొనర్చి = లోనికి పంపి; ద్వార పార్శ్వస్థవేదికావలులఁ = ద్వారములకు రెండుప్రక్కల నుండు తిన్నెలయందు; జరఠరక్షీవర్ణంబు= ముసలికావలివాండ్రగుంపు; టంక్రియారభటిన్, వఱలు = ధనుష్టంకారధ్వనిరీతిని, ఒప్పునట్టి; వలయ మకుటాదికంబుగఁ = కడియములు; కిరీటములు (తలపాగలు) కలుగునట్లు, [తాను లోనికి వెళ్లునపుడు ద్వారములకు ప్రక్కనున్న ముసలిసిపాయీలు అరుగులనుండి తొందరగా లేవఁగా, వారిచేతి కడియములు, నమస్కరించునపుడు కిరీటములకుఁ దగిలి ధ్వనించినవనుట.] నగవుఁజూపులఁ = నవ్వులొలుకు చూపులతో.

[పెద్దల దర్శనమునకుఁ బోవునపుడు అవలంబింపవలసిన పద్ధతు లిందు వర్ణింపఁబడినవి.] కుమార స్వామి అంతవఱకు నోటనున్న తాంబూలము నుమ్మివేసి, పుక్కిలించి యుమ్మివైచెను; పైమోఁదివస్త్రమును తీసి, మొలకు చుట్టుకొనెను; తాను తండ్రికీయఁదలఁచిన బహుమానము నింతవఱకు మోసికొనివచ్చుచున్న పిల్లవాని చేతినుండి తీసికొని, తానే పట్టుకొనెను. ముందుగా పెద్దలగు మునులను లోనికిఁ బంపి, తాను వారివెనుక నేఁగెను. తన్నుజూచి ద్వారములప్రక్కనున్న వేదికలనుండి లేచి నిలిచిన, ముసలి పారావాండ్రను నవ్వుగుల్కు చూపులతో గౌరవించి నగరికిఁ బోయెను. అలం. స్వభావోక్తి.

ఉ. వచ్చి పయోజపత్రముల వ్రాలెడు తుమ్మెదదొమ్మిమూఁకలన్
దచ్చెన సేయుచుఁ బిత్పపదంబులఁ గూకటు లంట దర్శనం
బిచ్చుట మున్నుగాఁగ [2]నుతియించుచు మ్రొక్కుఁడుఁ గేలుసాచి వే
గ్రుచ్చి కపుంగలించి వలిగుబ్బలిపట్టియు *వాఁకదాల్పుఁడున్. 199

టీక. పయోజ...కలన్ = తామరపూవుజేకులపయి, సందడిచేయు తుమ్మెదగుంపులను; తచ్చనసేయుచున్ = ఎగతాళిచేయుచు; పితృపదంబులన్ = తండ్రిగారిపాదములపయి; కూఁకటులు, అంటన్ = పిల్లజుట్లు తాకునట్లు; దర్శనంబిచ్చుట = కన్పించుట - (చూడననుమతించుట); మున్ను గాగన్ = మొదలుకొని; [దర్శనంబు = కానుక అని పూర్వటీక.] మ్రొక్కుఁడున్ = నమస్కరింపఁగా; కేలుసాఁచి = చేయిచాచి; వలిగుబ్బలిపట్టియున్ = హిమవత్పర్వతము కూఁతురు - పార్వతియును; వాఁకదాల్పుఁడున్ = గంగానదిని (తలపై) ధరించిన శివుఁడును; గ్రుచ్చి = గట్టిగా అదిమి; శివునిపాదములు తామరపూవు రేకులవలెను, కుమారుని పిల్లజుట్లు తుమ్మెదలవలెను ఉన్నవని భావము. అలం. ఉపమ.

---

1. చ. పఱర. 2. చ. యింపుచు. * వాఁకతాలుపున్. శ. ర.

తే. సమ్మదా శ్రులు కనుఁగవఁ గమ్ముదేర, నాఱుమోములబొలు నిజాంతరమున
నిలుప నతఁడొప్పె రోహిణీజలజవిహిత, మధ్యమునసున్న తారాకుమారుఁ[1]బోలి.

టీక. సమ్మదాశ్రులు = ఆనందబాష్పములు; కనుగవన్ = రెండు కన్నులయందును; క్రమ్ముదేరన్ = వ్యాపింపఁగా; ఆఱుమోములసామిన్ = కుమారస్వామిని; నిజాంతరమునన్; నిలుపన్ = తమయిరువుర మధ్యను నిలుపఁగా; రోహిణీ; జలజవిమతమధ్యమునన్ = రోహిణీ, చంద్రుల నడుమ; తారాకుమారుఁబోలి = బుధునివలె; ఒప్పెన్ = ప్రకాశించెను. అలం. ఉపమ.

క. నిటలాక్షువలన నప్పుడు, ఘటసంభవముఖ్యమునులు గని రెంతయు ము
చ్చటఁ బిలిచి పీఁట యిడి యు,త్కటకృపతో నొసఁగు పరమగౌరవ [2]మంతన్.

టీక. ఘటసంభవముఖ్యమునులు = అగస్త్యుఁడాదిగాఁగల మహర్షులు; నిటలాక్షువలనన్ = శివునివలన; ముచ్చటన్ = మక్కువతో; ఉత్కటకృపతోన్ = ఎక్కువ దయతో; ఒసఁగు = ఇచ్చునట్టి; పరమగౌరవము = గొప్పమర్యాదను; కనిరి = పొందిరి; అంతన్ = ఆపిదప; [ముందుపద్యమున కన్వయము.]

సీ. అలవోకఁ [3]గనకాద్రి సెలయుచో విరిగిన హరివరాహాము దంష్ట్ర నవతరించె
నెద్ది మున్నపరంజి యిసుక రానేలలఁ జరియించు గంధర్వపరివృఢునకుఁ
జిత్రాశ్వునకు నెద్ది చేకూరె నెద్ది తచ్చిత్రాంతకామినీసురతఖేద
మపనయింపఁగఁజాలెఁ దపవాసరంబుల నంచయై గరుదంచలానిలముల

తే. నెద్ది ప్రాపించె నాఖేచరేంద్రు గెలుపు, గొన్న తారకునకు వాని గుహుఁడు దునిమి
తెచ్చెఁ దా నెద్ది [4]యమ్మృత్యు మిచ్చె నచల,సుతకు శితికంధరునకు నిచ్చుటయు నలరి.

టీక. అలవోకన్ = అవలీలగా; కనకాద్రిన్ = మేరుపర్వతమును; సెలయుచోన్ = (ఎగఁ) చిమ్మునపుడు; హరివరాహాము దంష్ట్రన్ = వరాహావతారమూర్తియొక్క కోరనుండి; ఎద్ది; యవతరించెన్ = ఏది పుట్టెనో; మున్న = పూర్వము; అపరంజియిసుకరానేలలన్ = బంగారపుటిసుక రాతినేలలయందు; గంధర్వపరివృఢునకున్ = గంధర్వరాజైనవానికి; తచ్చిత్రాంతకామినీ సురతఖేదము = ఆ చిత్రాశ్వుని యంతఃపురస్త్రీయొక్క సురతక్రీడయందలి యాయాసమును; అపనయింపఁగఁజాలెన్ = పోఁగొట్టఁగలిగెనో; తపవాసరంబులన్ = వేసవిదినములందు; అంచయై = హంసయయి; గరుదంచలానిలములన్ = రెక్కలచివఱిలవలన పుట్టిన వాయువులచే; అపనయింపఁగఁజాలెన్ = పోఁగొట్టఁగలిగెనో; ప్రాపించెన్ = లభించెనో; ఖేచరేంద్రున్ = గంధర్వుని; గెలుపుగొన్న = గెలిచిన; గుహుఁడు = కుమారస్వామి; తునిమి = చంపి; అమ్మృత్యువు = ఆమృత్యువును; అచలసుతకున్ = పార్వతీదేవికిని; శితికంధరునకున్ = శివునికిని; [వీరిరువురికిని]. అలరి = సంతోషించి.

చ. హరుఁడు శిరంబునం జెవిఁ గరాంబురుహంబునఁ దాల్పఁ జంద్రికాం
కురపరభాగమై యురగకుండలమై స్ఫటికాక్షసూత్రమై
గిరిజకరాళిఁ గర్ణమునఁ గేల వహింపఁ బ సూనమాలికా
కరిరదపత్రవిభ్రమశుకంబులు నై మణి యుల్లసిల్లుచున్. 203

టీక. కరాంబురుహంబునన్ = పద్మమువంటి చేతియందును; తాల్పన్ = ధరింపఁగా; చంద్రికాంకురపరభాగమై = వెన్నెలయంకురమువలె ఉత్కృష్టగుణములు కలదై; ఉరగకుండలమై = పాముచేఁజేయఁబడిన కుండలమువలె నున్నదై; స్ఫటికాక్షసూత్రమై = స్ఫటికజపమాలికయయి; గిరిజ

---

1. చ. బోలి. క. బోలె. 2. ట.మొప్పున్. 3. క. కనకాద్రి. 4. యమ్మృత్తె.

కచాళిక్ = పార్వతికొప్పవయి; ప్రసూన.....శుకంబులునై = పూలమాలిక, దంతపత్రము, విలాసార్థమయిన చిలుకయు నయి; మణి; ఉల్లసిల్లుచుక్ = ప్రకాశించుచు.

శివుఁ డామణిని తలపై ధరింపఁగా చంద్రవంకవలెను, చెవిని పెట్టుకొనఁగా కుండలమువలెను, చేతిలో నుంచుకొనఁగా జపమాలవలెను ప్రకాశించెను; పార్వతి దానిని తలపై ధరింపఁగా పూలమాలవలెను, చెవిని పెట్టుకొనఁగా చెవికమ్మవలెను, చేతిపై నుంచుకొనఁగా చిలుకవలెను ప్రకాశించెను. అలం. క్రమము, ఉపమ.

వ. వెండియు నక్కొండరాచూలియు ఖండపరశుండునుం డెందంబుల నెద్ది యభిలషించి రయ్యిరూపంబు లాపరమరత్నంబు ధరియించి [1]తదాదరణచరితార్థంబయ్యె నంత. 204

టీక. కొండరాచూలి = హిమవంతునికూఁతురు - పార్వతి; ఖండపరశుండు = శివుఁడు; అయ్యిరూపంబులు = ఆయీరూపములను; ధరియించి = పొంది; తదాదరణచరితార్థంబు = వారు (తన్ను) గౌరవించుటచే సార్థమైన పుట్టుక కలది.

క. మత్సామీప్యమునకు నీ,సత్సంయమివరులు నీవుఁ జనుదెంచుటకో
వత్సా! యెయ్యది కత మని, వాత్సల్యము గదురఁ బంచవదనుఁడు పలుకన్.205

టీక. మత్సామీప్యమునకున్ = నావద్దకు, ఈ; సత్సంయమివరులున్ = ఈ గొప్ప మహర్షులును; చనుదెంచుటకు = వచ్చుటకు; ఓవత్సా! = ఓకుమారా! కతము = కారణము; వాత్సల్యము కదురన్ = ప్రీతికలుగునట్లుగా; పంచవదనుఁడు = ఐదు ముఖములుకల శివుఁడు. [శివుని పంచవదనములును ౧౭౩-వ పద్యవివృతిలోఁ జెప్పఁబడి యున్నవి.]

సీ. తనతండ్రిఁ బలుకుఁ గ్రౌంచనిషూదనుఁడు చంద్రపరిషన్నిరుద్ధనీరరుహాముకుళ
భాతి మోడుపుఁగేలు ఫాలాగ్రవీథికి విలసిల్లి యలర నోవృషభగమన!
నాపేర స్కాందంబునాఁదగు నొక పురాణము [2]నీదు కరుణకలిమి రచించి -
యిమ్మునీంద్రులకెల్ల నెఱిఁగింప నందు వీరలు సుక్షేత్రతీర్థములకథలు
తే. చాల విని విని సర్వాతిశాయి యైన,దేవుఁ డేనియు నటువంటి తీర్థమేని
నట్టిసుక్షేత్ర మేని భోగాపవర్గ,దాయి కలదేని యెఱిఁగింపు తడయ కనిన. 206

టీక. క్రౌంచనిషూదనుఁడు = కుమారస్వామి; చంద్ర...భాతిక్ = చంద్రులసమూహముచే అరికట్టఁబడిన (ఆక్రమింపఁబడిన) తామరమొగ్గలవిధమున; [అతఁడు రెండు చేతులను జోడించి నమస్కరింపఁగా - ఆమోడ్పుఁజేతులు తామరమొగ్గవలెను, వ్రేళ్ళగోళ్లు (౧౦) చంద్రులగుంపువలెను ఉన్నవనుట. తామర చంద్రునికి దాయ యగుటవలన అది వికసింపకుండ చంద్రులరికట్టినట్లున్నదని భావము.] మోడుపుఁగేలు = ముకుళించిన హస్తములు, ఫాలాగ్రవీథికి విలసిల్లి; యలరన్ = నొసటిపై నుండి ప్రకాశింపఁగా; తనతండ్రిన్ = తనతండ్రినిగుఱించి; పలుకున్; ఓ వృషభగమన! = ఓ నంది వాహనుఁడా! స్కాందంబునాఁదగు=స్కాందమను పేరుకల; సర్వాతిశాయియైన=అన్నింటిని మించిన; దేవుఁడేనియున్ = దేవుఁడును; [ఇచట 'ఏని' సముచ్చయార్థకముగా ప్రయోగింపఁబడినది.] తీర్థమేని = తీర్థమును; సుక్షేత్రమేని = గొప్పక్షేత్రమును; భోగాపవర్గదాయి = భుక్తిముక్తులను రెండింటిని ఒసఁగునది; కలదేని = ఉన్నయెడల; తడయక = ఆలస్యముచేయక; ఎఱిఁగింపు = తెలుపుము. అలం. ఉపమ.

వ. సరోత్కృష్టంబు లగు తీర్థక్షేత్రదైవతంబుల మహాప్రభావంబు మదీయభావదర్పణంబునం బ్రతిఫలింపమిం జేసి. 207

---

1. చ. పదాచరణ. 2. చ. నీకరుణకల్మినయ.

టీక. సరోత్కృష్టంబులు = అన్నింటిని మించినవి; మదీయభావదర్పణంబునన్ = నామనస్సనెడి యద్దమునందు; ప్రతిఫలింపమిం జేసి = తోఁపకపోవుటచేత.

క. నీవలన [1]నకడముట్టిన, దైవతమహిమయును క్షేత్రతత్త్వము తీర్థ
శ్రీనిభవము శ్రుతిమార్గసు,ధావిష్కృతిగాఁగ వినుటకై ముదమొదవన్. 208

టీక. నీవలనన కడముట్టిన = నీవలనసిద్ధించిన; దైవతమహిమయును = దేవతామాహాత్మ్యమును; క్షేత్రతత్త్వము = ప్రధానక్షేత్రస్వరూపము; తీర్థశ్రీవిభవము = పుణ్యతీర్థసంపద; శ్రుతి...విష్కృతిగాఁగన్ = చెవియందమృతముపోయువిధమున - కర్ణపేయముగా; ముదమొదవన్ = వేడుక పుట్టఁగా.

ఉ. ఈ కలశోద్భవప్రముఖు లేనును వచ్చితి మీహితార్థల
క్ష్మీకర! దీని మాకు నెఱిఁగింపు మనంబున నున్న సంశయో
త్సేకము మానిపింపు కృపఁదేలెడుచూపులఁ జూడుమన్నఁ దా
రాకమనార్ధమౌళి మధురంబుఁ బ్రియంబునుగాఁగ నిట్లనున్. 209

టీక. ఈ కలశోద్భవప్రముఖులు=అగస్త్యుఁడు మొదలుగాఁగల యీ మునులును; ఈహితార్థలక్ష్మీకర! = కోరినవానిని పొందఁజేయువాఁడా! - కోరికలను నెరవేర్చు నో తండ్రీ! సంశయోత్సేకమున్ = గొప్ప సందేహమును; మానిపింపు = పోఁగొట్టుము; కృపఁదేలెడు = కృపారసమొలుకునట్టి; రాకాకమనార్ధమౌళి = అర్ధచంద్రుఁడు తలపైఁ గల శివుఁడు. ఇట్టనున్.

మ. మము నీయర్థమ వేడుచున్నయది యుష్మన్మాత యోపుత్ర! యీ
యుమకు న్నీకు నెఱుంగఁ జెప్పెద వినుం డూహించి యేతచ్ఛరి
త్రము సర్వంబు కరోదరస్ఫటికరత్నశ్రీఁ బ్రకాశింప గో
ప్యము సేయందగు దీని విన్నపిదపఁ బ్రాణంబుగా దాఁచుచున్. 210

టీక. ఈయర్థమ = ఈసంగతినే; యుష్మన్మాత=మాతల్లి - పార్వతి; ఊహించి = ఆలోచించి; కరోదరస్ఫటికరత్నశ్రీఁ = అఱచేతియందలి స్ఫటికమనోభను - స్పష్టముగా; చెప్పెదఁ, గోప్యము, చేయందగున్ = రహస్యముగా (దీనిని) ఉంచవలెను.

తే. శఠమతికి నాస్తికునకుఁ బాషండునకును
గర్హముగుఱించి యాచించు గర్హితునకు
నీపరమగోప్యమోపుత్ర! యోపురంధ్రి!
తప్పిదారియు నెఱిఁగింపఁ దగవుకాదు. 211

టీక. శఠమతికిన్ = మూర్ఖునకును; నాస్తికునకున్ = వేదప్రామాణ్యములేనివానికిని; [దేవుఁడు లేడు అనువానికిని - అని పూర్వవ్యాఖ్య.] పాషండునకును = వేదవిరుద్ధాచారములు కలవానికిని; గర్హితునకున్ = నిందితునకును - హేతువాదికిని; పురంధ్రి = స్త్రీ; తప్పిదారియున్ = పొరపడియైనను; తగవు = న్యాయము - ధర్మము.

క. అని నిజతనూభవునకును, దనమగువకుఁ దీర్థదైవతక్షేత్రము లో
కనెలవు నన భువనత్రయ, వినుతిఁ గనుటఁ దెలుప[2]గడఁగి విధుమౌళి మదిన్.

టీక. భువనత్రయిన్ = ముల్లోకములను, విధుమౌళి = చంద్రమౌళి - శివుఁడు.

సీ. వెడఁదకన్నులవాని వెయినామములవాని ప్రేతల వలపించు వెరవువానిఁ
జిప్పకూఁకటివానిఁ జిన్నినవ్వులవానిఁ జెరివిన మంచి పించియమువానిఁ

---

1. క. నకడ. చ. నడక. 2. చ. దొడగె.

బులుగుతత్తడివానిఁ బొడవులతుదవానిఁ బొక్కిట వెలిదమ్మిపూవువాని
మినుకుటూర్పులవాని మిసిమిమేఁతలవాని మెఱుఁగుఁ*జామనిచాయమేనివాని

తే. దిస్స మొలవానిఁ బసిఁ గానఁ ద్రిప్పువాని
మురళి[1]గలవాని మువ్వంకమురువువాని
విట్టలాధీశుఁ దలచి తద్విపులమహిమ
[2]నొడువుఁ బ్రాఁవట్టి క్రీనీడ విడిదిప్రోడ. 213

టీక. వెడఁదకన్నులవాఁడు = విశాలలోచనములు కలవానిని; వెయి = వేయి-సహస్రము; ప్రేఁతల ఁలపించు వెఱవువాఁడు = గొల్లపడుచ్చులు తన్ను ప్రేమించునట్లు చేయునుపాయము ఎఱిఁగిన వానిని; చిప్పకూఁకటివాఁడు = పిల్లజుట్టుకలవానిని; చిన్ననవ్వులవాఁడు = ఇంపైననవ్వులుకలవానిని; చెరివిన = దోపిన; మంచిపించియమువాఁడు = చక్కని (వెమలి) పింఛము కలవానిని; పులుగుతత్తడివాఁడు = పక్షి వాహనముగాఁ గలవానిని; పొడవులతుదవాఁడు = ఉన్నతమైనవాని చివఱినుండువానిని - ఉన్నతములకంటెను ఉన్నతుఁడైనవానిని; పొక్కిటఁడు = నాభియందు; వెలిదమ్మిపూవువాఁడు = తెల్లతామరపూవు కలవానిని; మినుకుటూర్పులవాఁడు = వేదములు నిశ్శ్వాసములుగాఁ గలవానిని, మిసిమిమేఁతలవాఁడు = వెన్నతినువానిని; మెఱుఁగుఁజామనచాయమేనివాఁడు = మెఱుఁగారు నల్లనిచాయ గల దేహము కలవానిని; దిస్సమొలవాఁడు = దిగంబరుని; పసిఁడి = ఆవులగుంపును; కానఁ = అడవియందు (మేఁతకయి); మురళి = పిల్లనగ్రోవి; మువ్వంకమురువువాఁడు = మూఁడు వంక లేర్పడునట్లు నిలుచుటచే అందముగూర్చువానిని; [మువ్వంక = త్రిభంగి అని ప్రసిద్ధము] తద్విపుల మహిమఁడు = ఆ విట్టలునిగొప్పమహిమను; ప్రాఁవట్టిక్రీనీడ = ప్రాంతమట్టిచెట్టుక్రింది నీడ; విడిదిప్రోడ= విడిది (నివాసము) గాగల శివుఁడు; నొడువుఁడు = చెప్పును.

శా. సారాచారవిచార! చారణవధూసంస్తూయమానప్రథా
థారోదారవిహార! హారసుషమాధన్యస్ఫురత్కీర్తి క
ర్పూరాలంకృతదిక్క! దిక్కరికరాభోగస్ఫురద్బాహుశా
ఖారారజ్యదశేషభూభరణదక్ష! దక్షిజ[3]ద్వైభవా! 214

టీక. సారాచారవిచార! = ఆచారముల సారమును విచారించువాఁడా! చారణ..... విహార!! = చారణులను దేవజాతిస్త్రీలచేఁ గొనియాడఁబడుచున్న ప్రఖ్యాతికి ఆధారమగు ఔదార్యము యొక్క విహారముకలవాఁడా! (వేదాద్రిమంత్రిగారి దానమహిమను చారణస్త్రీలు పాటలుకట్టి పాడుచున్నారని భావము.] హార.....దిక్క!-హారసుషమా = ముత్యాలపేరులయొక్క ప్రకాశము వంటి కాంతిచే; ధన్య = ధన్యమయి; స్ఫురత్ = ప్రకాశించునట్టి; కీర్తికర్పూరాలంకృతదిక్క! = కర్పూరమువలె తెల్లనయిన కీర్తిచే అలంకరింపఁబడిన దిక్కులు కలవాఁడా! [ఇతనికీర్తి హారములవలెను కర్పూరమువలె తెల్లనయి నలుగడలను వ్యాపించినదని భావము.] దిక్కరి.....దక్ష! దిక్కరికరాభోగ = దిగ్గజముల తుండమువలె పరిపూర్ణమయి; స్ఫురత్ = ప్రకాశించుచున్న; బాహుశాఖా = శాఖలవంటి భుజములచే; రారజ్యత్ = మిక్కిలిప్రకాశింపఁ (సంతోషింప)జేయు; అశేష = సమస్త మైన; భూ =భూమిని; భరణ = భరించుటయందు, దక్ష! = సమర్థుఁడగువాఁడా! [ఇతనిబాహువులు ఏనుఁగుతుండములవలెను, శాఖలవలెను ఢృండి; సమస్తభూమిని భరించుటకుఁజాలి యున్నవని భావము.] దక్షిజద్వైభవా! = ఐశ్వర్యమునందు దక్షిశత్రువగు శివుఁడైనవాఁడా! ఇది ముక్తపదగ్రస్తము. అలం. అనుప్రాసము, ఉపమ.

---

* చామనచాయ. శ. ర. 1. చ. గతివాని. 2. చ. నొడవు. 3. చ. దిగ్వైభవా!

క. నారాయణపదసేవా, పారాయణ! జంధులోకపాలనదీక్షా
ప్రారంభకల్పభూరుహ!, భారతరామాయణాదిపరమార్థజ్ఞా!. 215

టీక. నారాయణ.....పారాయణ! = విష్ణునిపాదసేవయందు ఆసక్తికలవాఁడా! బంధు .....భూరుహ! = బంధుసమూహమును పాలించు డీక్షయొక్క ప్రారంభమునకు కల్పవృక్షమైన వాఁడా! [వేదాద్రిమాత్రి బంధుసముద్రుఁడయి వారిని సదా ప్రోచుచుండునని భావము.] భారత... జ్ఞా!=భారత, రామాయణాదులగు పురాణముల తత్త్వమును ఎఱిఁగినవాఁడా! అలం. అనుప్రాసము.

మాలిని. సకలసుజనవర్యా! శాంభవాహార్యధైర్యా!
సుకవివినుతకీర్తీ! శుద్ధతత్త్వప్రవర్తీ!
ముకురనిభకపోలా! ముగ్ధలక్ష్మీవిశాలా!
ఏకుబధిపసమానా! గౌరవశ్రీనిధానా! 216

టీక. సకలసుజనవర్యా! = సుజనులందఱిలోను శ్రేష్ఠుఁడగువాఁడా! శాంభవాహార్యధైర్యా!= శివసంబంధమగు కైలాసగిరివలె చలింపని ధైర్యముకలవాఁడా! [అహార్యము = పర్వతము] శుద్ధతత్త్వ ప్రవర్తీ! = పరిశుద్ధ స్వభావమున వర్తించువాఁడా! ముకురనిభకపోలా! = అద్దములవంటి చెక్కిళ్లు కలవాఁడా! ముగ్ధలక్ష్మీవిశాలా! = మనోజ్ఞమగు గొప్ప సంపద కలవాఁడా! ఏకుబధిపసమానా! = దిక్పాలురతో సమానుఁడగువాఁడా! గౌరవశ్రీనిధానా! = గౌరవసంపదకు నిధి యగువాఁడా! అలం. అనుప్రాసము.

గద్యము. ఇది శ్రీమత్పరమపదనాథనిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథప్రణీతం బైన పాండురంగమాహాత్మ్యం బను పరమభాగవత చరిత్రమునందుఁ బ్రథమాశ్వాసము. 217

టీక. పరమ.....ప్రణీతంబు - పరమపదనాథ = మోక్షాధిపతియగు విష్ణువుయొక్క; నిరవధికకృపా = అంతములేని దయయొక్క; పరిపాక = పంటకు; పరిచిత = వాడుకపడిన; సరసకవితాసనాథ = సరసకవిత్వముతోఁ గూడిన; [భగవంతుని నిరవధికకరుణకు ఫలముగా ఈకవికి సరసకవిత యబ్బిన దనుట.] రామకృష్ణ కవినాథ = రామకృష్ణకవిశ్రేష్ఠునిచే; విరచితంబు = కూర్పఁబడినది; పాండురంగమాహాత్మ్యంబు = పాండురంగ విట్ఠలదేవుని గొప్పతనము (అను నర్థమిచ్చు పేరుగల ప్రబంధము) పరమభాగవతచరిత్రము = పేరుపడిన భగవద్భక్తుల చరిత్రము.

ఇది శ్రీగౌతమసగోత్రపవిత్ర బులుసూపనామక సీతారామస్వామ్యుపధానిసుపుత్ర, సకల విద్వజ్జనవిధేయ వేంకటరమణనామధేయగ్రథితంబైన పాండురంగమాహాత్మ్య టీకయందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు
పాండురంగమాహాత్మ్యము
ద్వితీయాశ్వాసము



దయితచరణసేవా
ప్రాదుర్భవదఖిలవిభవభాసుర! సరసా
హ్లాదక! వితరణవిద్యా
వేదీ! రామాను [1]జేంద్రవేదాద్రీశా! 1

టీక శ్రీదయిత.....భాసుర! = విష్ణునిపాదసేవవలనఁ గలిగిన సమస్తైశ్వర్యములతోఁ బ్రకాశించువాఁడా! సరసా.....వేదీ! = రసికులను సంతోషింపఁజేసెడి త్యాగ(దాన) విద్య నెఱిఁగినవాఁడా!

వ. ఆకర్ణింపు మాగోకర్ణకుండలుండు సకుమారంబుగాఁ గొండరాచూలిం గనుంగొని.

టీక. గోకర్ణకుండలుండు = పాములు కర్ణాభరణములుగాఁగల శివుఁడు; సకుమారంబుగాఁ = కుమారస్వామితోపాటు; కొండరాచూలి = పార్వతి.

శివుండు పార్వతీకుమారులకుఁ బౌండరీకక్షేత్రమాహాత్మ్యంబుఁ దెల్పుట

సీ. శైలజ! వినువినుషట్కుంభ! కరవీరకుశపల్లవంబులఁ గొమరుమిగులు
ఘర్మవీరానది కలసె నెచ్చట నట్టి భీమిదక్షిణతీరభాగమునకు
యోజనంబున సమస్తోన్నతం బగు తీర్థమును క్షేత్రమును జాలఁ బొగడువడయుఁ
బౌండరీకము లన భాసిల్లు నచట నద్దేవతోత్తముఁడు ల[2]క్ష్మీవిభుండు

తే. భక్తరక్షణదాక్షిణ్యసక్తబుద్ధి, యఖిలనిగమాఘగిరిగుహాహారిపృథుకము
[3]పాండురంగండు సాకృతిబ్రహ్మలీల,నిలిచియున్నాఁడు భువనవర్ణితవిభూతి. 3

టీక. షట్కుంభ! = ఆఱుమెడలుకల కుమారుఁడా! సమస్తోన్నతంబు = అన్నింటను గొప్పది; దాక్షిణ్యసక్తబుద్ధి = దయాళుఁడు; అఖిల.....పృథుకము = వేదములను కొండగుహాయందుండు సింహపుఁబిల్ల, సాకృతిబ్రహ్మలీల = దేహముదాల్చిన పరతత్త్వమువలె; వేదములు గిరిగుహాగాను, పాండురంగఁడు సింహపుఁబిల్లగను వర్ణింపఁబడుటచే నిందు అలంకారము రూపకము.

వ. ఆదికల్పంబునందలి పదునెనిమిదవ ద్వాపరంబు కడకందువ శతానందాది బృందారక సందోహ [4]శిరశ్శేఖరశిఖర మణిగణమయూఖచ్ఛటాటోపారోప మహనీయచరణనఖరశిఖరుం డగు పుండరీకాక్షుండు పాండురంగాహ్వాయమునం బుండరీకుం డను నొక్క భూసురపుండరీకునకుఁ బ్రత్యక్షుంబై భక్తపక్షపాతంబునఁ

---

1. క. జేంద్ర. చ. జేంద్ర. 2. క. వరుండు. ట. విభుండు. 3. చ. పాండురాంగుండు.
4. క. శిరశ్శిఖర. చ. శిరశ్శేఖరశిఖర.

దత్తీర్థతీర్థంబులకుఁ బొండరీకంబు [1]లను నామకల్పనం బొచరించి యా చతు
ర్భుజుండు నేఁడు నచ్చోటన యున్నవాఁడు. అవ్వోన్నునిచరిత్రంబు మీకు
శ్రోత్రరసాయనంబు చేసెద వినుండు. ఇది మీ యిద్దరిప్రశ్నంబులకు నుత్తరం
బయ్యెడు నని మృడుండు మునిసన్నిధానంబునఁ గుమారుండు వినుకొన గిరి
కుమారిం గటాక్షించి ద్రాక్షారస [2]సపక్షంబు లగు నక్షరవిక్షేపంబు లొలయ
నిట్లనియె. 4

టీక. కడకందుప = చివటికాలము; శతానందాది = బ్రహ్మమొదలగు; శిరశ్శేఖరశిఖర=కిరీటాగ్ర
ములయందలి; మయూఖచ్ఛటాటోపారోప = గొప్పకాంతిసమూహము వ్యాపించుటచే; మహనీయ =
పూజ్యునగు; చరణనఖరశిఖరుఁడు = పాదముల కొనగోళ్లు కలవాఁడు; భూసురపుండరీకునకున్ =బ్రాహ్మణ
శ్రేష్ఠునకు; నామకల్పనము బొచరించి = పేరుపెట్టి; శ్రోత్రరసాయనంబు చేసెదన్ = వీనులవిందొనర్చె
దను; ఉత్తరంబు = సమాధానము; వినుకొనన్ =జాగ్రతతో వినఁగా; కటాక్షించి = చూచి; ద్రాక్ష
రస సపక్షంబులు = ద్రాక్షారసమునకు సమానమైనవి; అక్షరనిక్షేపంబులు = పలుకులు.

పుండరీకమహాముని చరిత్రము

చ. అలికులవేణి! విస్తు రచితాఖిలపుణ్యఁ డశేషగణ్యఁ డ
త్యలఘువివేకపాకఖని యార్యజనస్తవనీయ[3]చర్యఁ డు
జ్జ్వలగుణ రత్నరత్ననిధి సత్యదయార్జవశాంతిదాంతిమాం
సలగతి పుండరీకుఁ డను సన్ముని పొల్పు నొకండు పెంపునన్. 5

టీక. అత్యలఘువివేకపాకఖని=ఆటి లేటిన తెలివికి నిధియైనవాఁడు; ఉజ్జ్వలగుణరత్నరత్ననిధి =
ప్రకాశించుగుణములనెడి రత్నములకు సముద్రమగువాఁడు; (అలం. రూపకము.) సత్య.....గతి =
సత్యము, దయ, తిన్నఁదనము, శాంతి, దాంతి - అనువానిచే పెంపొందిన వర్తనముకలవాఁడు.

సీ. చలిచీమనేనియుఁ జూఁడ్రొక్క- శంకించుఁ బలుకఁ డెన్నఁడు మృషాభాషణములు
కలుషవర్తను లున్నపొలముపొంతఁ జనండు కలిమికుబ్బఁడు లేమిఁ [4]గలఁగ డాత్మఁ
దలయొత్తి చూడఁ డెవ్వలనఁ బరస్త్రీల ధైర్యంబు విడఁ డెట్టి [5]దర్దఱుటల
నొరులసంపదకునై యుపతపింపఁడు లోన నిందింపఁ డెంతటి[6]నీచునైన
తే. మిన్నకయ చూడఁ [7]డాఁకలిగొన్నకడుపు
సర్వభూతదయోదయోత్సవ మొనర్చు
నిగమఘుంటాపథైకాధ్వ[8]నీనబుద్ధి
బ్రహ్మవిద్యానవద్యుండు బ్రాహ్మణుండు. 6

టీక. చాఁడ్రొక్కన్ =చావఁడ్రొక్కుటకు; పొలముపొంతన్ =చోటిపొలిమేరకు; కలఁగఁడు=
కలఁతపడఁడు; ఎవ్వలనన్ = ఏవంకను; దర్దఱులులన్ = ఒడుదొడుకు సమయంబులయందును; సంపద
కునై = సొత్తుకొఱకు; విడఁడు = వీడఁడు - విడువఁడు; ఉపతపింపఁడు = అసూయపడఁడు; ఆఁకలి
గొన్నకడుపున్ = ఆఁకలిచే బాధపడువానిని; నిగమ.....బుద్ధి = వేదమార్గము ననుసరించి నడుచు
వారిలో ప్రధానుఁడు; బ్రహ్మ.....వద్యుండు=వేదాంతశాస్త్రవేత్త; ఇందు పుండరీకుని గొప్పతనము
వర్ణింపఁబడినది;

---

1. క. లన. 2. క. పక్షంబులగు. చ. సపక్షంబులగు. 3. చ. ధైర్యుఁడు. 4. క. కలఁగ.
5. తత్తఱముల. శ. ర. చ. దర్థరముల. 6. ట. నీచునేని. 7. క. కన్న. చ. గొన్న. 8. చ. నినదవృత్తి.

చ. హరిహయదేశికాభుఁడగు నమ్మహిదైవతమౌళియందు బం
గరువునకుఁ మృగీమదసుగంధము సంధిలుభాతి నంబుజో
దరచరణారవిందసతతస్మృతిలోలుపయైన బుద్ధియుఁ
బరిణతిఁ గాంచె సంపదలపై మతియుం జనియించు సంపదల్. 7

టీక. హరిహయదేశికాభుఁడగు = ఇంద్రునిగురువగు బృహస్పతితో సమానుఁడైన; బంగరు... భాతిఁ = బంగారమునకు కస్తూరిపరిమళ మబ్బినట్లు; అంబుజో.....లోలుప = విష్ణుదేవుని పాద పద్మముల నెల్లపుడును స్మరించుటయందలి వ్యసనము కలది; పరిణతిఁ = పరిపాకమును. అలం. అర్థాంతరన్యాసము.

సీ. మొదలఁ గామక్రోధములు బరాబరిచేసి సత్యవాజ్నియముంబు [1]సంఘటించి
సాత్త్వికస్వల్పభోజనలబ్ధిఁ గ్రొవ్వాఁగి యష్టాంగకాసక్తి హావణుపఱిచి
[2]తరిచి ముప్పదిరెండు తత్త్వంబు లూహించి మది [3]సత్త్వసంపద మస్తరించి
తెలిసి ముద్రాసనంబులమేని పనిగొని పాపపూరుషుఁ [4]బటాపంచుఁజేసి

తే. యతఁడు మూలాలవాల గహ్వారకరండ, కుండలీస్థానగోకర్ణకులకలాప
తత్త్వదర్శనవర్ణాధిదైవతదళ, నిర్ణయం బెంత యంతయు నిజము గాంచి. 8

టీక. బరాబరిచేసి = చెదరిపోఁగొట్టి-ఆణఁచి; నత్యవాజ్నియమంబుఁ = యథార్థమును మితము నగురీతి ప్రసంగమును; క్రొవ్వు, ఆఁగి = క్రొవ్వునడ్డగించి - ఆఁపి; అష్టాంగకాసక్తి = యమ, నియ, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, మనన, సమాధులను యోగములందు అభిరతిని; హావణుపఱిచి= సమకూర్చి; ముప్పదిరెండుతత్త్వంబులు=ప్రకృతి, మహత్తు, అహంకారము, 11 ఇంద్రియములు, పంచ భూతములు, పంచ విషయములు, జీవుఁడు, పరమాత్మ, షట్చక్రములు అనునవి. మస్తరించి = స్వాధీన పఱుచుకొని; మేనిపనిగొని = శరీరమును శ్రమపెట్టి; పటాపంచుచేసి = తఱిమి నశింపఁజేసి; మూలాల వాల.....నిర్ణయంబు = మూలాధారమగు గుహారూపమగు బరిణె యగు కుండలీస్థానమందలి శేషుని తత్త్వమును; విష్ణుతత్త్వమునకు మూలములగు బీజాక్షరములు, అధిదేవతలు, దళములు అనువాని తత్త్వ మును బాగుగ నెఱిఁగెనని భావము.

చ. మనుహరరాజయోగములమర్మ మెఱింగి తదర్థసిద్ధి నె
మ్మనము[5]దలిర్ప [6]హృజ్జలజమాసరసౌరభషట్పదంబు న
ర్జునరథభూషణంబు వెలిఁ జూడనినిద్ధపునిట్టచూపునన్
[7]మునుకొని చొక్కు లోన నిజమూర్ధగళత్సుధసేవదేర్పఁగన్. 9

టీక. మను. మంత్రములయొక్కయు, హరరాజయోగముల=హరయోగముయొక్కయు, రాజ యోగముయొక్కయు; మర్మము = రహస్యము; తదర్థసిద్ధిన్ =అవి నెఱవేఱుటచే; హృజ్జలజమాసరసౌరభ షట్పదంబు=హృదయకమలమున దట్టముగా వ్యాపించియుండు పరిమళమునకు తుమ్మెదయైనవాఁడు; అర్జున రథభూషణంబు = అర్జునునకు సారథియైనవాఁడు; వెలిఁజూడని = బాహ్యప్రపంచమును చూడని; నిద్దపునిట్టచూపునన్ = చలింపని ప్రేమమయదృష్టిచేత; మునుకొని = పొంగిపొరలి; చొక్కున్ = పరవశమగును; నిజమూర్ధగళత్సుధ = తనశిరస్సునుండి జాఱుచున్న అమృతము; సేదఁదేర్పఁగన్ = శ్రమనుపోఁగొట్టఁగా. అలం. రూపకము.

---

1. క. సంగ్రహించు. చ. సంఘటించు. 2. చ. తరసి. 3. చ. తత్త్వసంపద. 4. క. పటాపంచ. చ. పటాపంచు. 5. క. తలిర్చి. చ. తలిల్చి. 6. క. హృజ్జలజమానస. చ. తజ్జలజమాసర. 7. క. మునుకొని. చ. మును, గని.

మ. శతపత్రాక్షము శిక్యసఖ్యభృతిచంచన్మౌళిసన్నాహ ము
న్నతనాసాముకుళంబు పూర్ణతరచంద్రస్నిగ్ధముద్భావనం
బతసీసూనసవర్ణవర్ణ మతిసౌమ్యం బబ్జనాభంబు శ్రీ
శ్రితవక్షంబు మహామహం బొకఁడు పర్వెం దన్మనఃపేటికన్. 10

టీక. శతపత్రాక్షము = పద్మమువంటికన్నులుకలది; శిక్య.....సన్నాహము = తలమీఁద చిక్కముకలది; ఉన్నతనాసాముకుళంబు=పొడవై మొగ్గవలెనున్న ముక్కుకలది; అతసీసూనసవర్ణవర్ణము= నల్ల అవిసెపూవుతో సరియగు దేహకాంతికలది; మహామహం బొకఁడు = ఒక గొప్ప తేజస్సు; తన్మనఃపేటికన్ = పెట్టెవలె దిట్టమగు నతని (పుండరీకుని) మనస్సునందు; పర్వెన్ = వ్యాపించెను. ఇచట విష్ణుని లోకోత్తరస్వరూపము పుండరీకుని మనస్సున ప్రకాశించెనని గౌణముగ చెప్పఁబడుటచే ఉదాత్తాలంకారము.

సీ. సనకసనందనాదినిఖలాంతర్వాణిహృల్లీలభావంబు సల్లపెట్టి
విశ్వంభరాభోగ వివిధమూర్త్యంతరస్ఫురితానుభావంబు బుజలువైచి
శింశుమారాకృతి స్వీకృతి వైకుంఠషట్కవిహారంబు జారవిడిచి
క్షీరోదమధ్యస్థలీరత్ననగగుహా గర్భనివాసంబు కచ్చువదలి
తే. పుండరీకేక్షణుండు శిఖండిబర్హా, మండితశిఖండకుఁడు నతాఖండలుండు
పుండరీకునిమానసాంభోజపీఠి, మిండతుమ్మెదయై యుండు నిండుకొలువు. 11

టీక. సనకసనంద.....భావంబు = సనకుఁడు, సనందనుఁడు మొదలగు విద్వాంసుల మనస్సులయం దణఁగియుండు (నివసించియుండు)టను; సల్లపెట్టి = విడిచి; విశ్వంభరా.....నుభావంబు= లోకోద్ధారకములు, గొప్పవియు నగు అవతారములు ఎత్తు మహిమను; బుజలువైచి = సున్నలుపెట్టి - విడిచిపెట్టి; శింశుమారాకృతిస్వీకృతిన్ =మీనరూప-(జలచరరూప)మును ధరించుటచేత; వైకుంఠషట్కవిహారంబున్ = జ్ఞాన, శక్తి, బల ఐశ్వర్య, వీర్య, తేజోరూపములగు నాఱువైకుంఠములందును విహరించుటను; క్షీరోద.....కచ్చున-' క్షీరోదమధ్యస్థలీ = పాలసముద్రము మధ్యమునందలి; రత్ననగగుహా గర్భనివాసంబుకచ్చున = రత్నాద్రిగుహయందు నివసించు కోరికను; శిఖండిబర్హా మండితశిఖండకుండు = నెమిలి పింఛముచే అలంకరింపఁబడిన జుట్టు కలవాఁడు; నతాఖండలుండు = (తనకు) నమ్రుఁడైన ఇంద్రుఁడు కలవాఁడు; మిండతుమ్మెదయై=గండుతుమ్మెదయై. (అలం. రూపకము)నిండుకొలువు, ఉండున్.

ఉ. అన్వహమున్ [1]ప్రవృద్ధ మగు నంబుజనాభపదారవిందభ
క్తి న్వహి కెక్కుచున్ వసుమతీసురవంశవతంస మెల్లవా
రు న్వినుతింపఁ బెంపెసఁగుఁ[2] బ్రోది యొనర్చుచుఁ దల్లిఁ దండ్రి [3]నే
దు న్వివిధానురూపతనుదోహదభోజనపూజనాదులన్. 12

టీక. అన్వహమున్ = ప్రతిదినమును; ప్రవృద్ధమగు = వృద్ధిపొందు; వహికెక్కుచున్ = ప్రసిద్ధికెక్కుచు; వసుమతీసురవంశవతంసము = బ్రాహ్మశ్రేష్ఠుఁడు; పెంపెసఁగున్ = గొప్పతనమును పొందును; ప్రోదియొనర్చుచున్ = పోషించుచు-కాపాడుచును; అనురూప.....నాదులన్ = తగినట్లు దేహమును కాపాడుట కనుకూలములగు భోజనము, పూజనము మొదలగువానిచే, ఏదున్ = పోషించును.

క. హరిభక్తియు గురుభక్తియు, సురభక్తియుఁ బుటముగాఁగ యోగీంద్రశిఖా
భరణము ముక్తామయతా,స్ఫురణము భువనప్రశస్తముగ జిగి మీఱెన్. 13

---

1. చ. ప్రవృద్ధమగ. 2. క. ప్రోది. 3. క. నెందున్. చ. నేదున్. పెఁపొసఁగఁ బ్రోది. శ. ర.

టీక. గురుభక్తి = పెద్దలయందుభక్తి; ఉరురక్తి = ఎక్కువైనప్రేమ పుటముగాఁ = అధికముకాఁగా; యోగీంద్రశిఖాభరణము = యోగులకు తలమానికమగువాఁడు-మిగులశ్రేష్ఠుఁడు; ముక్తామయతాస్ఫురణము=ముత్యములచే అలంకరింపఁబడుట-లావణ్యము, విడువఁబడినరోగభావమును; భువన ప్రశస్తముగన్ = ప్రసిద్ధముగా; జిగి = కాంతి; మీఱెన్ =అతిశయించెను.

సీ. మును మీనగుటఁ[1]బట్టి మునులువైచిన బత్తి వలఁబోలెఁ జిక్కఁ మోదలఁ దలిర్ప
[2]వెలితిగాఁ జవిగొన్న వెన్నముద్దయుఁబోలె శంఖంబు వామహస్తమునఁ దనర .
జగదండవహాకాలచక్రభ్రమణహేతుదండమై నిజధేనుదండ మమక
సంచిఁబట్టిన పద్మజాతాండములలీల వలకేల గ్రచ్చకాయలు ఘటిల్ల

తే. కలయఁ బూచిన కల్పవృక్షంబుచాయ, సరసవనపుష్పమాలికాభరసమగ్ర
విగ్రహముతోడ విలసిల్లు విప్ర నెమట, మందప్రోయాంద్రకూరిమిమ్రానిపండు.

టీక. మీనగుటన్ = మత్స్యరూపమును ధరించుటచే; పట్టన్ = పట్టుకొనుటకు; బత్తివల=భక్తియనువల; చిక్కము = చలిదిచిక్కము; మొదలఁ దలిర్పన్ = తలపై ప్రకాశింపఁగా; వెలితిగాఁ జవిగొన్న = కొంతకొఱికిన; జగదండ.....దండమై = బ్రహ్మాండభాండమును మోయు కాలచక్రము తిరుగుటకు కారణమగు కట్టియై; నిజధేనుదండము=తన పసులనుతోలెడికట్టి; వలకేలన్ =కుడిచేతియందు; కలయఁబూచిన = బాగుగాఁబూచిన; మందప్రోయాంద్రకూరిమిమ్రానిపండు = గొల్లపడుచులప్రేమ ఫలము - శ్రీకృష్ణుఁడు. అలం. ఉదాత్తము, స్వభావోక్తి, ఉపమ.

క. నియమాంతంబున సత్యా,ప్రియరూపముతోడఁ గూడఁ బెనచిన యంత
ర్నయనము సడలించి పితృపా,దయుగార్చాధీనబుద్ధిఁ దహతహ వెలుఁగన్. 15

టీక. నియమాంతంబునన్ = సమాధి ముగిసినపిదప; సత్యాప్రియరూపముతోడన్ = (సాక్షాత్కరించిన) శ్రీకృష్ణుని స్వరూపముతోఁగూడ; అంతర్నయనము = లోపలిచూపు - యోగదృష్టి; సడలించి = విడుచునట్లుచేసి; పితృ...బుద్ధిన్ =తలిదండ్రుల పాదసేవకు లొంగిన బుద్ధిలో; తహతహ = తమకము.

ఉ. పావనదృగ్విలాసములు బాహ్యగతిం బచరించి చంద్రికా
శ్రీవిభవంబులం బలుచనేయు ముఖప్రభ లుల్లసిల్లఁగా
మై వదలించి [3]పూర్వమగుమట్టును గాడ్పును సాగనిచ్చి పైఁ
గావలియిడ్డ శక్తుల సగౌరవదృష్టిఁ బరిగ్రహించుచున్. 16

టీక. పావనదృగ్విలాసములు = పవిత్రములగు తళుకుఁజూపులను; బాహ్యగతిన్, పచరించి = బాహ్యప్రపంచమున వ్యాపింపఁజేసి; చంద్రికాశ్రీవిభవంబులన్ = నిండువెన్నెలసొబగును; పలుచ సేయు = తేలికచేయు - తిరస్కరించునట్టి; ముఖప్రభలు = ముఖకాంతులు; మై, వదలించి = దేహమును ఆసనబంధమునుండి తప్పించి; పూర్వమగుమట్టునున్ =(సమాధికి) పూర్వపు సంకోచమును; కావలియిడ్డ శక్తులన్ = లోనికి రాకుండ ఆటంకపఱచి యుంచిన యిచ్ఛాది శక్తులను; సగౌరవదృష్టిన్ = మర్యాదతో; పరిగ్రహించుచున్ = తిరిగి తీసికొనుచు. ముందునకన్వయము.

సీ. తనువుతోఁ జరియించు ధర్మదేవతఁబోలె మెలఁపున వనవాటిఁ గలయఁ దిరిగి
గణనమీఱిన శార్ఙ్గిగుణములు హృదయసంపుటి నించుక్రియ విరుల్ [4]బుట్టిఁబెట్టి

---

1. చ. బట్ట. క. బట్టి. 2. చ. వెలితివి. 3. క. మట్టున. ట. మట్టున. 4. ట. జుట్టి.

తనకుఁ బవిత్రవర్ధనమె కృత్యం బనుకరణి నూతనకుశోత్కరముఁగూర్చి
యపవర్గఫలసిద్ధి హాదనైనఁజేపట్టుకైవడి బహుఫలోత్కరము [1]లొడిసి
తే. యోగయాగంబు సలుపుచో నూర్మిపశువి
శసన మొనరించుటకు యూపసమితిఁ దెచ్చు
భాతి [2]సమిధలఁ గొని మహాప్రాజ్ఞుఁ డతఁడు
వచ్చు లేఁబగటికి నిజావాసమునకు. 17

టీక. మెలపునక్ = మెలకువతో; గణనమీఱిన = లెక్కకు మిక్కిలియైన; హృదయసంపుటిక్ = మనస్సనెడి పెట్టెయందు; బుట్టిక్ = బుట్టయందు; కుశోత్కరమున్ = దర్భలసమూహమును; ఒడిసి = కోసి; అపవర్గఫలసిద్ధి = మోక్షప్రాప్తి; హాదను = అదను - తఱి; ఊర్మిపశువిశసనము = షడూర్ములు అను పశువులను చంపుట; [స్థూలశరీరము నాశ్రయించిన జరామరణములును, సూక్ష్మశరీరము నంటియున్న క్షుత్పిపాసలును, కారణశరీరము నాశ్రయించిన శోకమోహములును ఆఱు ఊర్ములు,] [పూర్వటీకలో ఇచట "ఊర్మిపశువిశసనము = శ్వాసమనెడి పశువును చంపుటను" అని యున్నది. అది తప్పు.] యూపసమితిక్ = యజ్ఞపశువులను కట్టెడి స్తంభములగుంపును; లేఁబగటికిన్ = తెల్లవాఱి ఎక్కువకాలము కాకమును పే; నిజావాసమునకున్ = తనయింటికి. అలం. ఉపమ, రూపకము.

క. విహితమతిం బరిచారక,సహస్రమయి పిత్యయుగంబు సంభావించున్
గృహమేధివతంసము నిజ,మహిళామణి యప్రతీపమతిఁ దోడ్పడఁగన్. 18

టీక. విహితమతిక్ = అనుకూలించుబుద్ధితో; పరిచారకసహస్రమయి = తానొక్కఁడే వేయిమంది సేవకులపెట్టయి; పిత్యయుగంబున్ = తలిదండ్రులిద్దఱిని; గృహమేధివతంసము = గృహస్థులలో ఉత్తముఁడు; నిజమహిళామణి = తనభార్య; అప్రతీపమతిక్ = ఎదురుతిరుగనిబుద్ధితో.

సీ. ఆపాదమస్తంబు నంటు నూనియగాచి న్వయముగా నుద్వర్తనం బొనర్చు
జలకమార్చు నఖంపచస్వచ్ఛజలములఁ దడియొత్తుఁ గడుమెదుగుదులఁ [3]బొదివి
లఘుధౌతవసనపల్లవములు గట్టించు శిరసార్చు మృదుళీల సురటి విసరి
చేయూఁత యొసఁగి వేంచేయించు లోనికి ద్వారావతి [4]గలంతిఁ దానె యొసఁగుఁ
తే. దెలుపు సంధ్యాసమాధివిధిప్రయుక్తి, నగ్ని వేల్పించు విష్ణుసహస్రనామ
పాఠ మొనరించుతఱిఁ దోడుపడుగురునకు, [5]గవలువోకుండఁబుత్రుఁడోకలువకంటి.

టీక. ఆపాదమస్తంబు = నఖశిఖాపర్యంతము - దేహమంతయుఁ; నయముగాక్ = ఒద్దికతో; ఉద్వర్తనంబొనర్చున్ = నలుగు పెట్టును; జలకమార్చున్ = స్నానముచేయించును; నఖంపచస్వచ్ఛజలములన్ = గోరువెచ్చని తేటనీటితో; మెరుగుదులన్ = మెత్తనిగుడ్డలతో; పొదివి = కప్పి; లఘు.....వములు = తేలికయై నిగనిగలాడు మడతవస్త్రములు; సురఁటి = వీవన; ద్వారావతి గలంతిన్ = జారీ చెంబును; కవలువోకుండన్ = క్రమముతప్పకుండునట్లు; కలువకంటి! = కలువలవంటికన్నులుగల పార్వతీ!

తే. చూపు చాలమి వివిధరూపోపకరణ,వితతిఁ దడవాడు జనకునానతి శిరమునఁ
దాల్చి నిద్దంపుబుద్ధిఁ దద్ధారకుండు, చక్రహస్తార్చనమున కుపక్రమించు. 20

టీక. వివిధరూపోపకరణవితతిన్ = పెక్కువిధములగువస్తువులసమూహమును; తడవాడు = తడవుకొను, - వెదకు; నిద్దంపుబుద్ధిన్ = ప్రేమతో; తద్ధారకుండు = అతనికొడుకు; చక్రహస్తార్చనకున్ = విష్ణుని పూజించుటకు; ఉపక్రమించున్ = ప్రారంభించును.

---

1. క. ఒడిచి. శ. ర. ఒడిసి. 2. క. సమిధలు. 3. క. పొదవి. 4. ట. గరంచి. 5. క. కవలు.

సీ. అభిషేక మొనరించు నాకాశవాహినీజననకారణపాదజలరుహానకు
వైచుఁ దో[1]మాలియ వైజయంతీకాంతివలయితవక్షఃకవాటునకును
గౌశేయ మర్పించుఁ గాంచనమయ[2]పటీ పల్లవారుణాకటిబంధురునకుఁ
జందనం బలఁదు నీళేందిరాకుచకుంభసంగికుంకుమపంకిలాంగునకును

తే. రత్నహారంబు సాతు నిర్యత్న[4]సిద్ధ,కౌస్తుభోదర్చిరభిరామకంధరునకు
ధూపకల్పన ముచ్చుగా దీప మిచ్చుఁ, దెఱవ! యాతఁడు త్రైలోక్య[5]దీపకునకు.21

టీక. ఆకాశ.....జలరుహానకున్ = గంగపుట్టుటకుఁ గారణమగు పాదపద్మములు కలవానికి; తోమాలియ = వనమాల; వైజ.....వాటునకును = వైజయంతి యను పూలమాలయొక్క కాంతిచే నావరింపఁబడిన, తలుపువంటి యొమ్ము కలవానికి; కౌశేయము = పట్టువస్త్రము; కాంచన.....రునకున్ = చిగురువంటి బంగరువస్త్రముచే నెట్టనైన మొలచే చక్కనగువానికి; అలఁదున్ = పూయును; నీళేందిరా.....నకును = నీళాలక్ష్మీదేవులకుచములయందలి కుంకుమ మంటిన దేహము కలవానికి, చాతున్ =సమర్పించును; నిర్యత్న.....రునకున్ = అప్రయత్నముగా లభించిన కౌస్తుభమణియొక్క కాంతి పుంజముచే ఇంపైన మెడ కలవానికి; మున్నుగాన్ = మొదలుచేసి - అనఁగా - మొదట ధూప మిచ్చి; తెఱవ ! = పార్వతీ !

క. నిడుదచిగురనఁటియాకున, నిడి వివిధాన్నములు భూసురేశ్వరుఁ డొసఁగన్
[6]బడి ఘుంట మొరయఁ జేయుచు, జడనిధితల్పునకుఁ బూర్ణసంకల్పునకున్. 22

టీక. నిడుదచిగురనఁటియాకునన్ = పొడవైన లేఁతయరఁటియాకులో; బడిన్ = వరుసఁగా - వెంబడిని; మొఱవఁ చేయును = వాయించును; జడనిధితల్పునకున్ = సముద్రముపడుకగాఁ గలవానికి - విష్ణునకు.

క. భూమిసురసూతి సాల, గ్రామశిలావారి కంబుగర్భస్థము ది
వ్యామోదశ్రీతులసీ,కోమలదళసురభితంబు గురునకు నొసఁగున్. 23

టీక. కంబుగర్భస్థమున్ = శంఖములో పోయఁబడినదానిని; గురునకున్ = తండ్రికి.

మ. తిరువారాధన మిట్లొనర్చి ధరణీదేవాన్వయశ్రేష్ఠుఁ డా
హరి కర్పించుటఁ బావనంబు లగు శాల్యన్నంబులు న్నేతులున్
వరుగుల్ [7]చారులు పప్పులప్పడములున్ దాలింపులుం [8]బూపముల్
పరమాన్నంబులుఁ బెట్టు నెట్టన భుజింపం దల్లికిం దండ్రికిన్. 24

టీక. తిరువారాధనము = దేవతార్చన; ధరణీ.....శ్రేష్ఠుఁడు=ఉత్తమబ్రాహ్మణుఁడు; అర్పించుచుటన్ = నైవేద్యము పెట్టుటవలన; పావనంబులు=పవిత్రములు; తాలింపులన్ = తాలింపుచేసినకూరలను; పూపముల్ = అప్పములు - పిండివంటలు; నెట్టనన్ = సమృద్ధిగా.

వ. ఇట్లతివృద్ధులు శిథిలబుద్ధులు నగు జనయిత్రీజనకులం గని మని నడరుచు నడుగులకు మడుగు [9]లొడ్డుచు నడుగునెడఁ బలిజున్నేనియుం దెచ్చి యిచ్చుచు నిచ్చుఁ గ్రొత్తయగు మచ్చికం గచ్చు వదలక గోము మెఱసి యోమనగాయలంగా నోమువుఁ గాలో[10]చితంబులగు నోములు నోమించుచు నద్ధరామరనందనుండు జగదభినందితుండై యుండి వెండియు.

---

1. ట. మాలిక. 2. క. పట. చ. పటీ. 3. కటీ. 4. చ. సిద్ధి. 5. ట. దీపమునకు. 6. చ. పిడి.
7. క. చేరులు. ట. చారులు. 8. చ. లాపూపముల్. 9. చ. లొత్తుచు. 10. చ. చితంబులుగా.

టీక. శిథిలబుద్ధులు = బుద్ధిపటుత్వము తగ్గినవారు; మనినడచుచుఁ = వసించుచు; అడుగు..... లొడ్డుచుఁ = ఉత్తనేలపైఁ నడిపింపక - గౌరవముగా; మచ్చికఁ = ప్రేమచేత; కచ్చు, వదలక = ప్రీతివిడువక; ఓమనగాయలంగాఁ =ఓమనగుంటలాడుగింజలనుగా - చేతులమీఁదనే తిరుగునట్లుగా; ఓముచుఁ = పోషించుచు; ధరామరనందనుండు = బ్రాహ్మణపుత్రుఁడు; జగదభినందితుండై = లోకుల మెప్పునుపొంది.

క. పరలోకావాససుఖా, దరపరతం జనిన తల్లిదండ్రుల కొసఁగెఁ
గురుభక్తి నిగుడు కొడు కతి, కరుణామతి గంగ నస్థి గయఁ బిండంబున్. 26

టీక. పరలోకావాససుఖాదరపరతంజనిన = లోకాంతరమునకేఁగిన - మరణించిన; ఒసఁగుఁ = అర్పించును.

క. ప్రేయసివలనఁ బ్రబోధవి, ధేయ[1]మతుల సుతులఁ గాంచి తీర్చెఁ బిత్ర్యాణం
బాయయ్య తదీయం బగు,ప్రాయపుఁబ్రొద్దంతఁ గొంత పడమర దిరిగెన్. 27

టీక. ప్రేయసివలనఁ =ధర్మపత్నివలన; ప్రబోధవిధేయమతులఁ =విశేషజ్ఞానము, అడఁకువ కలవారిని; పిత్ర్యాణము=పితృదేవతలఋణమును; "జీవతో ర్వాక్యకరణాత్పుత్రసంపాదనేన చ, గయాయాం పిండదానేన త్రిభిఃపుత్రస్యపుత్రతా." అనుపెద్దలమాటను పుండరీకుఁడు సార్థకపఱిచినాఁడని భావము.

క. భాషావిభునిభుఁ డమ్మని, [2]యీషణదూషణ మొనర్చి యిలు మఱిచి మఱిఁ
శేషఫణిశయనుఁ గను నభి, లాషోన్నతిఁ జేయుఁ దప మిలాధరతనయా! 28

టీక. భాషావిభునిభుఁడు = బ్రహ్మతోసమానుఁడు; ఈషణదూషణమొనర్చి = భార్యాపుత్రులయందును, ధనమునందుగల వ్యామోహమును విడిచి; ఇలాధరతనయా! = పార్వతీ!

సీ. మిసిమింతు డనుగాక వసియించుఁ గుత్తుకబంటినీరను బుండువంటి చలిని
మోముదమ్మికిఁ దేటిమొ త్తమ్మి పొగ పర్వ్ వ్రేలుఁ గ్రిందలగాఁగ వృక్షశాఖ
వేరువెల్లఁకి శాయగూర పండని కోరకుదరాగ్ని గాడ్పుచే నుజ్జగించు
నేచి యీచెవిగాడు పాచెవిఁ [3]బోవంగ నుబ్బి లింగమువోలె నుండు నెండ
తే. నంతరాయాంధకారంబు లలమికొనిన,నడఁచు నిజధైర్యసూర్యోదయంబుచేత
దానవారిని [4]గుఱిచేసి తనకుఁ బోదు,నాకుఁ బోదని నమ్మి సుశ్లోకుఁ డగుచు. 29

టీక. మిసిమింతుఁడనుగాక = అలసిపోక; పుండువంటి = శరీరమునుబాధించునట్టి క్రిందల గాఁగఁ = తలక్రిందుగ; ఉదరాగ్నిఁ = ఆఁకలిని; గాడ్పుచేఁ = వాయువుచే; ఉజ్జగించుఁ = పోఁగొట్టును - అణఁచివేయును; ఏచి = బాధించి; లింగమువోలెఁ = స్థాణువువలె; అంతరాయాంధకారంబులు = విఘ్నములనెడి చీఁకట్లు; తనకుబోఁదు, నాకుఁబోదు, అని = తపము చేయక తనకుఁ దప్పదు, వర మీయక దేవునికిని తప్పదని; నమ్మి=ఆ విష్ణువునే నమ్మి. [పయిది లోకోక్తి.] సుశ్లోకుఁడు= సత్కీర్తికలవాఁడు.

ఉ. ఓగజరాజగామిని! మహోగ్రపునోములు నోఁచుచున్న య
ద్యోగివరేణ్యునేమమున నుల్లము వెన్నవలెం *గరంగె హృ
ద్రాగసమగ్ర[5]గోపవనితాజనతాపరిరంభసంభ్రమో
ద్యోగకళాప్రవర్తికిఁ జతుర్ముఖవంచితధూర్తకీర్తికిన్. 30

---

1. చ. నుతుల. 2. చ. యీషద్దూషణ. 3. చ. బోయంగ. 4. చ. న, గరుచేసి. ట. న, గురిచేసి. *గరంగి. శ. ర. కీ. చ. కోప.

టీక. మహోగ్రపు=మిక్కిలిదుస్సాధ్యములగు; నోములు నోచుచున్న=వ్రతములుచేయుచున్న; నేమమునన్ = నియమమువలన; ఉల్లము = మనస్సు; హృద్రాగ.....ప్రవర్తికిన్ = మించిన ప్రేమతో గోప కన్యకలను కౌగిలించుటలో నేర్పుకలవానికి; చతుర్ముఖవంచితధూర్తకీర్తికిన్ =బ్రహ్మను వంచించిన కీర్తికలవానికి, [ఇట - 'వంచితచతుర్ముఖ - 'అనుటకు మాఱుగా 'చతుర్ముఖవంచిత - ' అను సమాసము - ఆహితాగ్ని వంటిది.] వస్త్రాపహరణసమయమున బ్రహ్మను కృష్ణుడు వంచించుట ప్రసిద్ధము

సీ. యతి మనోగృహదీపికాంకూర మగులీల గోవర్ధనాచలగుహా మెలఁగుచు
గిరికూటతటరటత్కేకిరాజమురీతి రాధ చన్గవమీఁద వ్రాలి నగుచుఁ
జిత్రాభ్రముల నేలు సుత్రాముకైవడి బలువన్నెయాలమందల మెలఁపుచు
కమలకాననమధ్యకల[1]హంసవిభుభాతిఁ గూర్మినెచ్చెలిపిండు గొని చెలఁగుచుఁ
తే. జంద్రబింబంబునకు మృదుస్వనము గఱపు,రచనసంజ్ఞార్థశంఖ మూఁదుచు నొనర్చు
నాఁట లన్నియుఁ జాలించి యరిగెఁ దపసి,పర్ణశాలకు దేవకీతర్ణకంబు. 31

టీక. యతిమనోగృహదీపకాంకూరము = యతుల మనస్సు లను గృహములందలి దీపకళికలు; గిరి...రీతిన్ = కొండచరియప్రదేశములందు కేకలువేయు నెమిలిరాజువలె; వ్రాలి = ఒఱిగి; [ఇట రాధచన్గవ కొండలతోఁ బోల్పఁబడినది.] చిత్రాభ్రములనేలు = రంగురంగుల మేఘములను పాలించు; సుత్రాముకైవడిన్ = ఇంద్రునివలె; కూర్మినెచ్చెలిపిండున్ = తోడి మిత్రులసమూహమును; మృదుస్వనమున్ = మధురధ్వనిని; కఱపురచనన్ = నేర్పరీతిని; సంజ్ఞార్థశంఖము = తత్తత్సంకేతమును బోధచేయు శంఖము; [ఇచట కృష్ణునిముఖము చంద్రబింబమువలెనున్నదనియుఁ, నతఁడు శంఖమును పూరింపఁగా చంద్రబింబమునకు మధురధ్వని యబ్బినట్లున్నదనియు పోలిక.] దేవకీతర్ణకంబు = దేవకీదేవిబిడ్డ - శ్రీకృష్ణుఁడు; అలం. ఉపమ.

చ. లలితశిరీషపుష్పమృదులంబులు నీచరణంబు లక్కటా!
యిల యిది రూక్షమిట్టు లలయించుట [2]గా దని ప్రార్థనామృదూ
క్తులు సెలగంగ [3]వెఱ్ఱి పొదివి తొల్చదువుల్ తగు విన్నపంబులం
బలుమఱుఁ జేయుచందమున బంగరుటందియ లుగ్గడింపఁగన్. 32

టీక. లలిత.....లంబులు = చక్కనితిరిసెనపూవువలె మెత్తనివి; నీచరణంబులు = నీపాదములు; ఇల = నేల; రూక్షము = కఠినము; ఇట్టు లలయించుట కాదు = (ఆ పాదములను) ఇట్లు కష్టపెట్టుట తగదు; అని; ప్రార్థనామృదూక్తులు = ప్రార్థించు నొప్పిదపుమాటలు; చెలఁగంగన్ = ప్రకాశింపఁగా; వెఱ్ఱి పొదివి = వెంటనంటి; తొల్చదువుల్ = వేదములు; పలుమఱు = పెక్కుసారులు; ఉగ్గడింపఁగన్ = మ్రోఁగఁగా; శ్రీకృష్ణుఁడు పరుగిడి పుండరీకుని యొద్దకుఁ బోవునపుడు కాలియందెలు మధురముగ ధ్వని చేయుచుండెను; ఆ చప్పుడు'కఠినమైన నేలఁమీద మెత్తని నీయడుగు లిడుట న్యాయము కాదని వేదములు వెంటఁబడి మొఱపెట్టుచున్నట్లున్నదని ఊత్పే)క్ష.

క. మెత్తఁగ నూఱిన[4]చుట్టుం, గత్తిక మధుకైటభోరుకంఠము లలనాఁ
డొత్తిన హత్తిన చెన్నుం, దిత్తులక్రియఁ దొడలయడ్డతిత్తులు వ్రేలన్. 33

టీక. మెత్తగనూఱిన = చక్కఁగా సానఁబట్టిన; చుట్టుంగత్తిక = చక్ర మను నాయుధముచే; మధు.....ములు = మధుకైటభు లను రాక్షసుల గొప్ప కంఠములను; అలనాఁడు = పూర్వము; ఒత్తినన్ = ఖండింపఁగా; హత్తిన = అంటుకొన్న; చెన్నుందిత్తులక్రియన్ = సొగసైన సంచులవలెనున్న; తొడలయడ్డతిత్తులు = తొడలప్రక్కలనున్న గ్రచ్చకాయల సంచులు, [చక్రముచే మధుకైట

1. చ. హంసము విభాతి. 2. చ. గాదెవి. 3. చ. శ. ర. వేపొదలి. 4. చ. మట్టుం.

భుల కంఠములను తెగవ్రేయునపుడు ఆ భాగములందున్న తిత్తులు చక్రమున కంటుకొని రాఁగా, వానినే కృష్ణుఁడు గ్రచ్చకాయల సంచులఁగాఁ జేసికొన్నాఁడని వర్ణింపఁబడినది.] అలం. ఉపమ.

క. మాయావృతుఁ డగు నాత్మని, సోయగమునఁ [1]దెగడి తీగసోగలు ముచ్చు
ట్టై యునికి సంగరహితం, [2]బయ్యె; గాకున్న జఘన మభిరాము మగున్. 34

టీక. మాయావృతుఁడగు = మాయచే ఆవరింపఁబడిన; సోయగమునన్ = చక్కఁదనముచేత; తెగడి = తిరస్కరించి; ముచ్చుట్టై = మూఁడుచుట్టులుకలవై; ఆత్మ మాయచే ఆవరింపఁబడియుండును; శ్రీకృష్ణునికటిని మాయనుబోలిన వసనము ఆవరించియుండలేదు, [అతఁడు దిగంబరుఁడు.] అది ఈ కటిని ఆవరింపకుండునట్లు మూఁడు చుట్లుగా తీఁగ కట్టఁబడియున్నది. కాన మాయావృతాత్మను శ్రీకృష్ణకటి మీఱియున్నదని వర్ణితము. అలం. వ్యతిరేకము.

క. ఇట నభ మిట భూవలయం,బిట బలిసద్మంబు నుండు నిరవు లని యనఁ
బటువు లగు వళులచెలువునఁ,బుటపుటనై యున్నచిన్ని బొజ్జ గదలఁ[3]గన్. 35

టీక. భూవలయంబు = భూగోళము; బలిసద్మంబు = పాతాళము; ఇరవులు = చోటులు; బటువులగు = గుండ్రని; వళులచెలువునన్ = ముడుతల (త్రివళుల) యందముచేత; పుటపుటనై యున్న = వృద్ధిపొందియున్న. అలం. ఉత్ప్రేక్ష.

చ. తులసికిఁ బచ్చరాకుదురు తోయదవాహనరత్నవేది యం
కలిమి మెఱుంగుఁబోఁడికిని గౌస్తుభఘర్మగభస్తికిఁ నభ
*స్థలమునఁనంగఁబొల్చి నిరతంబు కృపావిభవంబు[4]నింటి బో
ర్తలుపుఁ దలంపుసేయుచు నురంబు గరంబు పరిస్ఫురింపఁగన్. 36

టీక. పచ్చరాకుదురు = పచ్చలు తాచిన కుదురు; తోయదవాహనరత్నవేది = ఇంద్రనీలముల తిన్నె; కౌస్తుభఘర్మగభస్తికిన్ = కౌస్తుభ మను వేఁడివెలుంగు (సూర్య)నట్టి, నభస్థలము = ఆకాశ ప్రదేశము; పొల్చి = ప్రకాశించి; నిరతంబున్ = ఎల్లపుడును; కృపా.....లుపున్ = దయాసంపద యను నింటియొక్కవీథి (పెద్ద)తలుపును; తలంపుసేయుచున్ = సరిపోలుచు; కరంబు = మిక్కిలి; పరిస్ఫురింపఁగన్ = ప్రకాశింపఁగా. అలం. రూపకము.

క. కలుషఖ[5]గవధవిధానా, కలితఘటికలనఁగ గ్రచ్చకాయలు వలచే
నెలకొను నల జిలిబిల వ, న్నెల వన్నెలసంచి నిండి యింపలరారన్. 37

టీక. కలుష.....ఘటికలు = పాపము లను పిట్టలనుచంపుటకుసంగ్రహించినగుండ్లు; జిలిబిలి వన్నెల = ముద్దుముద్దురంగులుగల; వన్నెలసంచి = అందమైనసంచి. అలం. ఉత్ప్రేక్ష.

క. లలిత నిజ[6]వామకరతల, కలిత[7]కనత్కంబుకాంతి కలకల నవ్వన్
గలువలచెలిగిలిగింతల, నలువగు హాలన బిసాళినలువగుహాలన్. 38

టీక. లలిత.....కాంతి=అందమైన తన యెడమచేతియందుండి ప్రకాశించు శంఖముయొక్క కాంతి; కలువల.....హాలన్ = చంద్రకాంతిప్రసారమున ఒప్పిదములగు చంద్రకాంతములను; పిసాళి, నలువ గుహాలన్ = ప్రకాశించునట్టి హంసలను; కలకలనవ్వన్ = తిరస్కరింపఁగా. అలం. ఉపమ. యమకము.

క. నిజధైర్యాదార్యములను, గజములకుం బొడమ నిడుదకరములుఁ బోలెన్

1.చ. దెగడి. 2. చ.బయ్యున్. 3.చ. గాన్. *స్థలము. 4. చ. నిట్టిచో. 5. చ. జగ. 6. చ. థామ. సూర్య. 7. చ. కరత్కం.

భుజములు పోషితభక్త, వ్రజములు కరవిజితపుష్కరజములు పొదలన్. 39

టీక. పొడము = పుట్టిన; నిడుదకరములఁబోలెఁ = పొడవైన తొండములవలె; పోషిత..... ములు = భక్తులసమూహమును పోషించు (రక్షించు)నవి; కరవిజితపుష్కరజములు = తామరపూవులను జయించు (తామరపూలను మించు) అఱచేతులు కలవి. అలం. ఉపమ.

క. వదనైకస్తంభకనక, సదనము [1]సిరికొఱ కొనర్చు స్రష్ట నిలుపు న
మ్మొదలింటి శంఖశంకువొ, యిది యనఁగాఁ గంబుకంఠ మింపు వహింపన్. 40

టీక. వదనైకస్తంభకనకసదనముసిరికొఱకున్ = ముఖమను నొంటికంబపు బంగారుమేడకోభకయి; స్రష్ట = సృష్టిచేయువాఁడు - బ్రహ్మ; మొదలింటిశంఖశంకువొ = మొదటి శంకుస్థాపనచేయుటకొఱకగు శంఖమువంటిమేకో; కంబుకంఠము = శంఖమువలెనున్నమెడ. అలం. ఉత్ప్రేక్ష.

క. బింకపు [2]వ్రేఁతల వాలెఱు, మంకెనపూఁదేనెతేట మానక పై[3] పై
నింకఁగ నింకఁగఁ *బల్మఱుఁ, బంకించుటఁబోలె మోవి బచ్చెన హెచ్చెన్. 41

టీక. బింకపు - తేట = బింకమైన గొల్లఁతల ఎఱ్ఱనిపెదవులందలి మంకెనపూఁదేనెవంటి అమృతము; పంకించుటఁబోలెఁ = పూయుటచేతనో యనునట్లు; బచ్చెన = రంగు - ఎఱుపురంగు. అలం. ఉత్ప్రేక్ష.

క. తళుకు మొగము నెలపదకము, నెలవున నిడుతీరుగాఁగ నిలిపిన యాఖం
డలనీలకళిక క్రియ ని,ట్టలమై స్ఫుటనాసికాపుటము దీపింపన్. 42

టీక. తళుకు...నెలవులన్ = ప్రకాశించు ముఖమను నెలపదకమునందు; ఇడుతీరుగాఁగన్ = నెలకొల్పుపద్ధతిగా; నిలిపిన = ఉంచిన; ఆఖండలనీలకళికక్రియన్ = ఇంద్రనీలపుమొగ్గవలె; నిట్టలమై= హెచ్చుగానుండి; నాసికాపుటము = ముక్కు. అలం. ఉపమ.

తే. తళుకుఁజె[4]క్కుల మకరకుండలకలాప, మరకతద్యుతిరించోళి వారిణా[5]లక్ష్మ
మండలంబుల లాంఛనమంజిమములు, గానిపించువిధంబునఁ గలయఁ బ్రాశ. 43

టీక. మకర...రించోళి = చెవులయందలి మకరకుండలములందలి మరకతమణుల కాంతిసమూహము; హరిణమండలములన్ = చంద్రబింబములందు; లాంఛనమంజిమములు = చిహ్నములమనోజ్ఞతలు; కలయఁబ్రాకన్ = అంతటను వ్యాపింపఁగా. చెక్కిళ్లు చంద్రబింబములవలెను, వానిపై వ్రేలాడు మకరకుండలములలోని మరకతమణులు చంద్రునిలోని మచ్చలవలెను ఉన్నవని భావము. అలం. ఉపమ.

చ. తరళమసారసారనిభతారకముల్ సితపద్మపత్రబం
ధురములు రాధికాహృదయతోయజకోరకబోధనక్రియా
తరుణతరార్కరుగ్విలసితస్ఫుటరక్తిమ సక్తకోణభా
స్వరములు సూక్ష్మపక్ష్ములు వాలికకన్నులు చెన్ను మీఱఁగన్. 44

టీక. తరళ.....కముల్ = చలించు నింద్రనీలములవంటి కనుపాపలు కలవి; సిత.....ధుర ములు = తెల్లతామరఱేకులవలె ఒప్పిదమైనవి; రాధికా.....భాస్వరములు = రాధయొక్క హృదయ మనెడి తామరమొగ్గను వికసింపఁజేయుటకైన లేఁతయెండయొక్క ప్రకాశమువలె స్ఫుటమైన ఎఱ్ఱని కాంతితోఁ గూడిన కనుగొలుకులచేఁ బ్రకాశించునవి; వాలికకన్నులు = వెడఁద లగు కన్నులు; చెన్ను మీఱఁగన్ = ప్రకాశింపఁగా. అలం. ఉపమ, రూపకము.

---

1. చ. కిరికోర. 2. వ్రాఁతల. క. వ్రేఁతల. శ. ర. 3. పైపై. క. * బలుమఱు. శ. ర. 4. క, క్కులు. 5. క. లక్ష్మి. చ. లక్ష్మ.

తే. అలకతిమిరంబు తనుఁగప్పుననుఁ భయమున
ముఖసుధాసూతి సునువెల్లు ములికిఁ గూర్చి
సవదరించిన సింగిణిచాయ నొసలి
వంకచూపునఁ [1]దగెఁ గఱివంకబొమలు. 45

టీక. అలకతిమిరంబు = ముంగురులనెడి చీఁకటి; ముఖసుధాసూతి = ముఖచంద్రుఁడు; సునువెల్లుములికిక్, కూర్చి = లేతవెన్నెల యను బాణమును సంధించి; సవదరించిన=పట్టిన; సింగిణిచాయక్ = వింటివలె; వంకచూపునక్ = ఓరచూపున; కఱివంకబొమలు = నల్లనై, వంకరగనున్న కనుబొమలు; తగెక్ = ప్రకాశించెను. అలం. రూపకము, ఉపమ.

క. బలభిదుపలాద్రిమాళిక, బలపలగాఁ బొదువు ముదిరపటలముపగిదిక్
లలితోత్తమాంగతలమున, జిలుగుం [2]దెలిక్రొత్తచలిదిచిక్కము దనరన్. 46

టీక. బలభిదుపలాద్రిమాళిక్ = ఇంద్రనీలములకొండకొమ్మున; పలపలగాక్ = విరళముగా; పొదువు = వ్యాపించు; ముదిరిపటలముపగిదిక్ = మేఘములగుంపువలె; లలితోత్తమాంగతలమునక్ = మనోజ్ఞమగుతలపైని; ఉపమ.

శా. దిగ్వాసుం డురుపించలాంఛితశిఖోదీర్ణుండు వర్షాపయో
ముగ్వర్ణుండు నవాంబుజాహితలతాముక్తాంగదుండుక్ సుధా
రుగ్వక్త్రేరమ ఖుం డనంగ శతజిద్రూపాధికుం డగ్రభూ
[3]వాగ్వర్గోద్భవభూమి శ్రీవిభుఁడు శ్రీవత్సాంకవక్షుండునై. 47

టీక. దిగ్వాసుండు = దిగంబరుఁడు; వర్షాపయోముగ్వర్ణుండు = వానకాలపుమేఘమువలె (నల్లని) రంగు కలవాఁడు. నవాంబు.....గదుండుక్ = లేతనెలవంకవంటిముత్యాలభుజకీర్తికలవాఁడు; సుధారుగ్వక్త్రేరమఖుండు = చంద్రునివలె వికాసముకలముఖము కలవాఁడు; అనంగ శతజిద్రూపాధికుండు = వందఁకొలదిగ నుండు మన్మథులను మించిన చక్కఁదనము కలవాఁడు; అగ్ర.....భూమి = తొలి పలుకులగు వేదములు పుట్టుటకు కారణమైనవాఁడు; [పూర్వటీకలో "అగ్రభూవాగ్గర్వోద్భవభూమి = బ్రాహ్మణుల మాటగర్వమునకుఁ బుట్టినచోటు" అని కలదు. ఆ మూలము, వ్యాఖ్యానము అయుక్తములు.] అలం. ఉపమ.

క. *నొడువుల పడఁతుక మగనికిఁ, బొడచూపని తనదురూపు పొడగనిపించెక్
జడనిధిశయనుఁడు కొంగున, [4]ముడిచినమణి గాదె భక్తముఖ్యుల కెల్లన్. 48

టీక. నొడువుల.....మగనికిక్ = సరస్వతికి భర్తయగు బ్రహ్మకు; పొడసూపని = చూపని; పొడగనిపించెక్ = కనుపడునట్లు చేసెను - చూపెను; జడనిధిశయనుఁడు = సముద్రమున నిద్రించు విష్ణువు; అలం. కావ్యలింగము.

క. నిగనిగని విదళకదళి,యుగళిన్నగి జిగిదొలంకు నూరులఁ గని చొ
క్కు గదురఁజేయు జగత్పతిఁ, దగిలి కనుంగొనుచు మునిమదావళ మెలమిన్.

టీక. నిగనిగని = తళతళలాడు; విదళకదళీయుగళిక్ = ఆఁకులు లేని రెండనఁటి బోదెలను; నగి = నవ్వి - తిరస్కరించి; జిగి, దొలంకు = కాంతులనీను; చొక్కుక్ =పరవశతను; కదురఁజేయుక్ = కల్గించును; మునిమదావళము = మునిశ్రేష్ఠుఁడు; ఎలమిక్ = ప్రీతితో; ["చొక్కుఁగదురక్ = పరవశత్వము కలుఁగగా" అని పూర్వటీక. అది యనుచితము.]

---

1. క. దగ. చ. దగెఁ. 2. క. దళుగొత్తు. చ. దొలుక్రొత్త. దెలిక్రొత్త. శ. ర. ళి. క. వాగ్గర్వో. చ. వాగ్వర్గో. *నుడువు. శ. ర. 4. చ. ముడి.

తే. విపులవీక్షణశక్తిచే [1]వెండి కుండ,లీంద్రతలిమాంగరుచిసుధ యొత్తి గ్రోలి
సంతతవ్రతకల్పనాజాయమాన, దుస్తరక్లేశమంతయుఁ దొలఁగఁ ద్రోచి. 50

టీక. వెండి = మఱుల; కుండలీంద్రతలిమాంగరుచి సుధ = శేషశాయియగు విష్ణుని దేహకాంతి యను నమృతమును. పుండరీకుఁడు తనివితీఱ శ్రీకృష్ణుని దివ్యతేజమును తిలకించెనని భావము.

ఉ. ఆవు నదల్చు పచ్చవెదు రంఘ్రియుగాంతరవీథి నూఁది య
గ్రావనిఁ దేజరిల్లు కటిహస్తసమన్వితుఁ గౌస్తుభాంకు నిం
దీవిభు నింద్రనీలనిభదేహుఁ గనుంగొని హర్షవర్షధా
రావిలమానసుం డగుచు నమ్మని కృత్యవిమూఢబుద్ధియై. 51

టీక. పచ్చవెదురుక్ = ఆకుపచ్చని పచ్చివెదురుకట్టను; అంఘ్రియుగాంతరవీథిక్ = రెండు కాళ్లకును నడుమను; ఊఁది = గట్టిగా ఇరికించి; అగ్రావనిక్ = ఎదుటిభాగమున; ఇందీవిభుక్ = లక్ష్మీదేవికి భర్తయైనవానిని - విష్ణుని; హర్ష .....మానసుండగుచుక్ =సంతోష మను వర్షధారచేఁ దడుపఁబడి ఉక్కిరిబిక్కిరియైన మనస్సుకలవాఁడై; కృత్యవిమూఢబుద్ధియై = స్తంభించినవాఁడై. అలం. స్వభావోక్తి.

చ. విలిఖితమో శిలాకృతియొ విస్మృతి రూపువహించెనో యనఁ
జలనవిదూరుఁడయ్యుఁ దొలుసావిపయోధరధారఁ దోఁగున
య్యలఁదలయెత్తు క్రొత్తపులు నేపున వే పులకల్ తనూలతఁ
మొలవఁగ నున్న నవ్వి యదుముఖ్యుఁడు తాపసముఖ్యు ని ట్లనున్. 52

టీక. విలిఖితమో = వ్రాయఁబడినదో - చిత్తరువో; శిలాకృతియొ = జాతివిగ్రహమో; విస్మృతి, రూపువహించెనో = మూర్తీభవించిన మఱపో; చలనవిదూరుఁడయ్యుక్ = కదలిక లేనివాడైనను; తొలుసావిపయోధరధారక్ =తొలుకరి వర్షధారలచేత; తోఁగు = తడియు; ఇలక్ =భూమిపై; తలయెత్తు = మొలచు; క్రొత్తపులు నేపునక్ = చిగురుగడ్డిసొరుగు; పులకల్ = గగుర్పాటు; అలం. ఉత్ప్రేక్ష, ఉపమ.

ఉ. నిచ్చలు నిచ్చలోఁ బొదలు నీపితృభక్తికి జ్ఞానశక్తికిఁ
మెచ్చితి నిచ్చితిం గరము †నీయెడ నీయెడ యేల? వేఁడుకొ
మ్మిచ్చెదఁ జెచ్చెరక్ వలయునీప్సితముల్ శతమేని దీననే
పొచ్చెము నొచ్చెముం జొరదు భూసురకేసరి! నమ్ము నావుడున్. 53

టీక. నిచ్చలు = ఎల్లపుడు; ఇచ్చలోక్ = మనస్సునందు; కరము = అభయహస్తము; ఎడ= ఎడము-జాలము, భేదము; శతమేని = నూఱైనను; పొచ్చెము = లోపము; ఒచ్చెము=అనుమానము. అలం. అనుప్రాసము.

శా. భస్మోద్ధూలనపాండురాంగము రమాప్రాణేశుపాదద్వయిన్
విస్మేరాంబుజగామిహంస మిది నాచే వ్రాల్పుచున్ లేచి 'దే
వాస్మాకం శరణం త్వమేవ; గతి రన్యో నాస్తి; దుర్వాసనా
పస్మారం హర' యంచుఁ బల్కు మతియున్ భక్తుండు భక్తిస్పృహన్. 54

టీక. భస్మో.....గము = బూడిదపూసికొనుటచే తెల్లనైన దేహము; విస్మేరాంబుజగామి, హంసము = వికసించుపద్మమునుగూర్చిపోవు హంస; నాక్ = అనునట్లు; వే = వేగముగ; వ్రాల్చు

1. ట. వేడు. క. వెండి * క. తళుకొత్తు, శ. ర. తలయెత్తు. † సియ్యెడ నియ్యెడ. శ. ర.

చుఁ = పడవేయుచు; దేవాస్మాకం శరణం త్వమేవ = దేవా! మాకు నీవే దిక్కు; గతి రన్యోనాస్తి= వేఱుగతి లేదు; దుర్వాసనాపస్తారం హర = చెడ్డవిషయములయందలి కోరికయను పిచ్చిని పోఁగొట్టుము; భక్తిస్పృహఁ = భక్తియందలి ఇచ్ఛచేత - భక్తితమకముచేత; ['దేవాస్మాకం'అని సంబుద్ధిపయి సంధి.]

సీ. పొదలు నీపొక్కిటిపువ్వుకాన్పునఁ గదా పెనుమాయ పిల్లలఁ బెట్టుఁబెల్లఁ
బొడము నీమొదలియూర్పులనేర్పులనకదా చదువుసంధ్యలు గల్గి జగము మనుట
కెరలు నీయడుగుఁబాముర లతేసియఁగదా పాపంపుఁబెసురొంపి [1]పలుచనగుట
పొసఁగు నీతెలిచూపుపసగదా యిది రాత్రి యిది పగలనుమేర లెఱుఁగఁబడుట

తే. భవనఘటనకు మొదలికంబమునుబోలె, భువనములకెల్ల నీవాది[2]భూతుఁడగుట
నిట్టనిలుచున్కిచేఁగాదె నెట్టుకొనియె, గెంటుగుంటును లేక లక్ష్మీకళత్ర! 55

టీక. పొదలు = వర్ధిల్లు; కాన్పున = ప్రసవముచేత; ఊర్పులు = నిశ్శ్వాసములు; కెరలు= అతిశయించు; తెలిచూపు = తేట తెల్లమగు దృష్టి; భవనఘటనకు = ఇల్లుకట్టుటకు; ఆదిభూతుఁడు = మొదటివాఁడవు - ప్రథానుఁడవు; నిట్టనిలుచున్కిచే = నిటారుగా నిలుచుండుటచేత; నెట్టుకొనియె = అతిశయించెను - తేటపడియెను; గెంటు, గుంటును, లేక = కదలిక, తగ్గులేక - నిరాటంకముగ. [ఇచట 'నీవాదిభూతుఁడవగుట' అనుటకు బదులు 'నీవాదిభూతుఁడగుట' అని ప్రయోగింపఁబడినది.]

విష్ణుని నాభికమలమునఁ బుట్టిన బ్రహ్మ సృష్టిఁజేయఁబూనెననియు, విష్ణుని తొలియూర్పులే వేదములయి జనుల విద్యాబుద్ధుల కవకాశము కలిగించెననియు, విష్ణువుపాదములనుండి గంగానది యుద్భవిల్లి ప్రజలపాపములను పటాపంచలుచేసి, వారికి పుణ్యాతులను కలిగించుచున్నదనియుఁ, విష్ణుని కన్నులగు సూర్యచంద్రులవలనే యహోరాత్రములను విభజింప వీలగుచున్నదనియు, విష్ణువు భువనములకెల్ల మూల మనియు నభిప్రాయము. అలం. ఉపమ.

చ. ముదమున సోమకాసురుఁడు మ్రుచ్చిలి యచ్చలమారఁగొన్న ప్రాఁ
జదువులు తెచ్చి తజ్జఠరసాంద్రత[3]రాంత్రము లంట నంటు బల్
[4]గదురు దొలంగఁ గీర్తియను గంగఁ దొలంచి విధాతృవిస్ఫుర
ద్వదనసరోజగంధలలితంబులు చేసితిగా జగన్నిధీ! 56

టీక. మ్రుచ్చిలి = దొంగిలించి; అచ్చలమార, కొన్న = పూనికతో అపహరించిన; ప్రాఁ జదువులు = వేదములను; తెచ్చి; తజ్జఠరసాంద్రతరాంత్రములు = అతనిపొట్టలో ఎక్కువగనుండు ప్రేవులు; అంట = అట్టకట్టఁగా - అంటుకొనఁగా; అంటు బల్ గదురు = వ్యాపించిన ఎక్కువైన కంపును; తొలఁచి = కడిగి; విధాతృ.....తంబులు = వికసించిన కమలములవంటి బ్రహ్మముఖములందలి పరిమళముచే సువాసనగలవి. అలం. రూపకము. (ఇది మత్స్యావతారవర్ణనము)

ఉ. కోపనశాపనవ్యశిఖిఁగోల్పసఁగం గసుగంది మ్రంది త
త్తాపము నాఁపలేక తిమిథామజలభ్రమిఁగూలి తూలు జం
భాపహరాజ్యలక్ష్మి వెరవాటిగఁ దెల్పవె యీతకాయరా
వై పృథుకర్పరం బమర నాశ్రితరక్షణదక్షిణేక్షణా!

---

1. చ. పలచన. 2. చ. భూతివగుచు. 3. చ. గాత్రము. రాంత్రములు=పేగులు. 4. చ. గదురు. 5. క. గోర్పస. చ. గొల్పస. సూర్య. కోల్పస. 6. చ. మగంథ.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R NARLA & C.P.R.I. Acc. No.

టీక. కోపన శాపనవ్యశిఖిక్ = కోపస్వభావముకల దుర్వాసునిశాపమనెడి కనకనలాడు నిప్పుచే; కోల్మసఁగక్ = వెన్నుకాలునట్లుగా [గోర్మసఁగక్ = మిక్కిలిరేఁగఁగా అని పూర్వటీక.] కసుగంది= మిక్కిలి తపించి; క్రందిన = సోలి; తిమి...భ్రమిక్ = జలచరములకు నివాసమగు సముద్రపు సుడులలో; కూలు = పడు; జగత్ప్రభూరాజ్యలక్ష్మిక్ = జంభునిఁజంపిన యింద్రుని రాజ్యసంపదను; వెఱవు; ఆరఁగక్ = ఉపాయమున; ఈఁతకాయరూపై = ఈఁదుటకు అనుకూలమగు సొరకాయరూపు కలదయిన; పృథుకర్పరంబు = గొప్పవీఁపుచిప్ప; అమరక్ = అనుకూలము కాఁగా; తేల్పవె=తేలునట్లు చేయలేదా? ఆశ్రిత.....ఋణా! = ఆశ్రితులను రక్షించుటలో దయతోడి చూపుకలవాఁడా! [ఇది కూర్మావతారవర్ణన] అలం. ఉపమ.

ఉ. ఆపెనువెల్లిఁ ద్రెళ్లుమకరాకరమేఖల నీవు దేర్చి య
ష్టాపదటంకవిభ్రమవిడంబినియౌ నిజదంష్ట్రఁ గూర్చు త
ద్రూపము దీపితం బగు సరోరుహలోచన! సప్తజిహ్వాజి
హ్వోపరిభాగధూమనలయోపమమై విజయోపలబ్ధులన్. 58

టీక. ఆ పెనువెల్లిక్ = ఆ(ప్రళయకాలపు) పెద్దప్రవాహమున; త్రెళ్లు = పడిన; మకరాకర మేఖలక్ = సముద్రము మొలనూలుగాఁగల భూమిని; అష్టాపదటంకవిభ్రమవిడంబినియౌ = బంగారు పిడి యొక్కవిలాసము ననుకరించునట్టి [ఇచటఁ 'బంగారును నఱికినట్టి యులియొక్క విలాసమును పోలినది' అని పూర్వటీకయందు కలదు. అది సరికాదు.] నిజదంష్ట్రక్ = నీకోఱయందు; తద్రూపము= అప్పటి భూమిరూపము; విలయోపలబ్ధులక్ = ప్రళయకాలములందు; సప్త...పమమై = అగ్నిజ్వాలల చివఱలందు వలయాకారమున నుండు పొగలగుంపును పోలినదై; దీపితంబగుక్ = ప్రకాశించును. (ఇది వరాహావతార వర్ణనము) అలం. ఉపమ.

చ. అలఘు జగద్ద్విషద్ద్విషటాంకుశశాతనఖాంకురాగ్రలాం
గలముల మున్ను సీవసురఘస్మర! వైరి భుజాంతరాళజాం
గలమహిఁ జాలుపట్టి పయిఁ గ్రమ్మెడునెత్తురు నీరువెట్టి యం
దలుకవె కీర్తిపూర్తికలమాంకుర మింద్రరమాఫలార్థివై. 59

టీక. అలఘు.....లాంగలములక్ - అలఘు = గొప్ప; జగద్ద్విషద్ద్విషటా = లోకశత్రువులగు రాక్షసులనెడి ఏనుఁగుల గుంపునకు; అంకుశ = అంకుశమువైన; శాతనఖాంకురాగ్రలాంగల ములక్ = వాఁడిగోళ్లకొనలనెడి నాఁగళ్లచేత; అసురఘస్మర! = రాక్షసులను నశింపఁజేయువాఁడా! వైరి.....మహిక్ = శత్రువుల తొమ్ములనెడి అడవినేలను; చాలుపట్టి = చాళ్లు ఏర్పడునట్లు దున్ని; కీర్తిపూర్తికలమాంకురము = గొప్పకీర్తి యను వరిమొలకను; ఇంద్రరమాఫలార్థివై = ఇంద్రుని సంపదను నిలుపఁదలఁచి; అలుకవె = నాఁటవా. అలం. రూపకము.

నాఁగేళ్లతో తొలుత పొలముదున్ని, చాలుపట్టి, నీరుపెట్టి, విత్తనములు చల్లుట, అవి ఫలించుట లోకపరిపాటి. ఇందు నృసింహావతారము వర్ణితము.

క. దండితబలివై జగములు, నిండఁ బెరుగుచున్న వేళ నీయడుగున భూ
మండల మతిసూక్ష్మాకృతిఁ, గొండికమచ్చయును బోలెఁ గొమరొందు హరీ! 60

టీక. దండితబలివై = బలిని దండించి; కొండికమచ్చయును బోలెక్ = చిన్నమచ్చవలె; కొమరొందుక్ = ప్రకాశించును. అలం. అధికము, ఉపమ. ఇది వామనావతారవర్ణనము.

ఉ. మాత్యకిరోరకంఠబిలమార్గగళద్రుధిరారుణాననం
బై తళుకొత్తు దోఃపరశుహాంసికి మేఁత యొసంగవే రిపు

క్ష్మాతలనాథమేచకకచాకుచహారమృణాళనాళ సం
ఘాతము నూతనైణమదకర్దము వర్ధనసంప్రభూతమున్. 61

టీక. మాతృ...ననంబై = తల్లియొక్కగట్టికంఠముకుండి కాఱుచున్న నెత్తుటిచే ఎఱ్ఱనైన ముఖముకలవై; (అంచుకలదయి యని పరశువిషయమున గ్రహించునది.) తళుకొత్తు = ప్రకాశించు; దోఃపరశుహింసికిన్ = చేతిలోని గండ్రగొడ్డలియను నాఁడుహింసకు; [హింసముఖము ఎఱ్ఱగానుండునని కవిసమయము.] రిపు.....సంఘాతమున్ - రిపుక్ష్మాతలనాథ = శత్రురాజులయొక్క; మేచకకచా = నల్లనిజుట్టుగల స్త్రీలయొక్క - వారి భార్యలయొక్క; కుచహార = కుచములపైవ్రేలాడు హారములనెడు; మృణాళనాళసంఘాతమున్ = తామరతూండ్లగుంపు; నూతనైణమద.....భూతమున్ = క్రొత్త కస్తురియను మురదయందు పుట్టి పెరిగినదానిని; [పరశురాముఁడు తండ్రియాజ్ఞచొప్పున తల్లికత్తుకను నఱకెనియు, తనతండ్రిని రాజు చంపిన కారణమున రాజుల నందఱిని ఇరువదియొక్కసారి సంహరించెనియు పురాణగాథ.] ఇది పరశురామావతారవర్ణనము.

శత్రురాజులు సంహరింపఁబడఁగా వారిభార్యలు కస్తురి నలఁదుట మానిరనియు, మెడలలోని హారములను దాల్చుటయు విడిచిరనియు భావము. [హింసలు తామరతూండ్లను తినునని కవిసమయము.] అలం. రూపకము.

ఉ. దారుణబాణపాతమదధారలు గాఁగఁ గ్రాలు దోర్ధను
ర్వ్వారణరాజుఁ గొల్వి దశవక్త్రముఖాంబుజవాటిఁ గూల్చి బృం
దారకహృత్సరోజములు దాననచేసి వికాసమాసరా
కారత నొందఁజేసిన ప్రగల్భత నీక తగున్ దగున్ హరీ! 62

టీక. దారుణ.....ధారలు = క్రూరములగు (వాఁడి) బాణములుపడుటయనెడి మదజలధారలు, కాఱుఁగన్ = ప్రవహింపఁగా; క్రాలు = ప్రకాశించు; దోర్ధనుర్వ్వారణరాజున్ = హస్తమందలి ధనుస్సను గజరాజును; కొల్వి = పురికొల్పి; దశవక్త్రముఖాంబుజవాటిన్ = రావణుని ముఖములను పద్మములను; దాననచేసి = ఆ కారణముననే - రావణుని ముఖములను పద్మములను కూల్చుటచేతనే; బృందారకహృత్సరోజములు = దేవతల హృదయము లను పద్మములను; వికాసమాసరాకారతన్ = వికాసమయొక్క సారమైన ఆకారము కల్గుటను; ప్రగల్భత=నేర్పు; హరీ! = విష్ణుదేవుఁడా! - (సింహమా) నీక = నీకే; తగున్, తగున్. అలం. రూపకము. ఇది రామావతారవర్ణనము.

మ. వికటోత్తుంభితసీరభోగపటలీ విస్ఫూర్తిమస్మూర్తి కం
చుక నిర్ముక్తభయానకంబు వికృతాశుశ్వేళ మగ్నిచ్ఛటా
వికిరక్రూరనిరీక్షణంబు నగు నీవేషంబు శేషానుకా
రికళన్ గ్రాలదె క్రోలదే సముదవైరిప్రాణహాతూలముల్. 63

టీక. ఇందు బలరామావతారము వర్ణింపఁబడుచున్నది.గా అత్రఁ డిందు శేషుఁడు వర్ణింపఁబడెను. వికట.....మూర్తి = వంకరగా ఎత్తఁబడిన నాఁగేళ్లను పడగలగమిచే ప్రకాశించు దేహముకలదని బలరాముని పక్షమున అర్థము; వంకరగా ఎత్తఁబడిన నాఁగేళ్ళవంటి పడగలగుంపుచే ప్రకాశించు దేహము కలదని శేషునిపక్షమున అర్థము. కంచుకనిర్ముక్తభయానకంబు = కంచుకము విడుచుటచే భయంకరమైన దని బలరామపక్షమునను, చొక్కావంటి కుబుసమువిడుచుటచే భయంకరమైనదని పాముపక్షమునను అర్థము.

[కంచుకనిర్ముక్తభయానకంబు = కుబుసమువిడుచుటచేత భయంకరమైనది - అని పూర్వటీక. ఈ టీకలో పాముపక్షమునసే గాని; బలరాముని పక్షమున అర్థము కుదురదు. కాన నిది అగ్రాహ్యము.] వికృతాశుశ్వేళము = వికారమై వడిగల సింహనాదము కలదని బల-పక్షమునను, వికారమై, వేగము

గల విషము కలదని పామునకును అర్థము; అగ్ని.....నిరీక్షణంబు = నిప్పులను వెదచల్లు వాడి చూపులు కలది; (రెండు సర్పములందును ఒకే యర్థము) అగు; నీవేషంబు; శేషానుకారికళత్ = శేషుని అనుకరించురీతిని; క్రాలదె! = ప్రకాశింపదా? సమద.....వాతూలముల్ = క్రొవ్విన శత్రువుల ప్రాణవాయువును; క్రోలదె! = త్రాగదా? [పాము వాయువును భక్షించునని గ్రాహ్యము.] అలం. ఉపమ. రూపకము, శ్లేషము.

చ. ప్రతిదినకేశ[1]లుంచనపు[2]రాయిడి నెట్టిన బట్టకట్టి పై
బుతపుత మంచు నున్న కుఱుబోడతలన్ ధరియింప నోడియున్
సత [3]మగుసొమ్ముగాన [4]విడ జాలవుగా శిఖిపించవల్లి సౌ
గతమతధుర్య! దానిఁ గటిఁ గట్టుము పుట్టము మిన్న కేటికిన్. 64

టీక. ప్రతిదినకేశలుంచనపురాయిడిన్ = ప్రతిదినము వెండ్రుకలను పీకివేయుటచేనైన యంపద్రవమున; నెట్టనన్ = మిక్కిలి; పుతపుతమంచున్ = పుతపుతలాడుచు - బాధవలన దిమ్మెక్కి; కుఱుబోడతలన్ = కురుచయైన బోడితలపైని; ధరియింపనోడియున్ = ధరింపసాధ్యముకాకున్నను; సతమగు, సొమ్ముగానన్ = (నీకు) శాశ్వతమగు నగ యగుటచే; శిఖిపించవల్లిన్ = నెమిలిపురిని; విడఁజాలవుగా!= విడువలేవుగదా! సౌగతమతధుర్య! = బుద్ధుఁడా! దానిన్ = ఆపించమును; కటిఁగట్టుము = (వస్త్రమునకు బదులుగా) మొలచు ధరింపుము; మిన్నక = అనావశ్యముగ; పుట్టము, ఏటికిన్? = వస్త్రమేల? [వస్త్రముకట్టుకొనుట మాని, పించమునే కట్టుకొనుమని భావము. తల బట్టకట్టుటచే మొల బట్ట అక్కఱ లేదని శ్లేషరూపమున చమత్కారము.] ఇందు బౌద్ధావతారవర్ణితము.

చ. కలి హిమవేళ శోభనపుఁగమ్మవిరుల్ సకలంబు డుల్చి భూ
వలయవనంబుఁ గప్పికొని వర్తిలు జాడ్యపుటీఁద పర్వఁగా
నలరులకారులీల భవదాగమనం బటుఁగల్గ రోషపా
టల మగు నీకనుంగడలడాలు నగున్ బిగురాకుసాకృతిన్. 65

టీక. కలిహిమవేళన్ = కలికాలమను చలికాలమున; శోభనపుఁగమ్మవిరుల్ = చక్కఁదనము (శోభ) అను పరిమళయుతపుష్పములు; ['శోభనపుఁగమ్మవిరులు = మేలులనెడి సువాసనతోడి పువ్వులు' అని పూర్వపుటీక.] సకలంబున్ = అన్నిటిని; డుల్చి = రాల్చి; భూవలయవనంబున్ = భూమండలమను అడవిని; కప్పికొని = ఆవరించి; జాడ్యపుటీఁద = మందత్వమనెడి గాలి; పర్వఁగాన్ = వ్యాపింపఁగా - వీవఁగా; అలరులకారులీలన్ = వసంతకాలమువలె; భవదాగమనంబు = నీ (కల్కియొక్క) యొక్కరాక; అటుఁగల్గన్ = అంతటఁగల్గఁగా; రోషపాటలమగు = కోపముచే నెఱ్ఱనయిన; నీకనుంగడలడాలు = నీకడకన్నులకాంతి; చిగురాకుసాకృతిన్ = చిగుళ్ళయొక్క (ఎఱ్ఱనయిన) ఆకారమును; నగున్ = పరిహసించును—పోలును. అలం. రూపకము; ఉపమ.

సీ. నీటిలోఁ జిక్కుక నిలిచి [5]క్రుమ్మరుపూన్కి [6]కఠినకర్పరపుఁ [7]జుక్కాను బిగువు
దంష్ట్ర నెత్తిన మహీతలపుగాడుపుఁజీర యురుదారుకలనయం దుదయ మగుట
పరులకుఁ దనకట్లబలిమి చూపువిధంబు పులిమిన నెత్రుగు గ్గిలపునూనె
ద్వీపాంతరమునకుఁ దెగువమైఁ జను[8]పెంపు చేమొట్టునాగంటి [9]జీనితగులు

---

1. క. లుంచన. 2. చ. రాయణి. 3. క. ముగ. చ. మగు. 4. క. నిడ. త. విడ. 5. క. క్రమ్మరు. శ. ర. చ. క్రుమ్మరు, 6. క. గఠిన. 7. చ. జక్కాను. 8. చ. తెంపు. 9. క. జీను. చ. జీని.

తే. సౌగతాగమమూలిమిశాస్త్రసరణి,వల్గువల్గన చిత్రథావనము గల్గు
నిన్నుఁ దరిచేసి భవవార్ధి నిస్తరించి,దరిఁ దటీయకున్నఁ గలదె మోదము మురారి!

టీక. ఈ పద్యము దశావతారముల సంగ్రహవర్ణనరూపము; ఇచ్చట విష్ణుమూర్తి యొక పడవ వలె వర్ణింపఁబడినాఁడు; సంసారజలధిని దాఁటి మోక్షమును పొందుటకు ఆ తరియే యాధారమని వర్ణింపఁబడియున్నది. ఇందు విష్ణుని దశావతారములును పడవపరికరములుగా వర్ణింపఁబడియున్నవి.చివుకక= తడిసిపోవుటచే సారహీనముగాక; క్రుమ్మఱు పూన్కి=తిరుగుచుండు పట్టుదలయు - ప్రయత్నము. [ఇఁట మత్స్యావతారము సూచితము. చేఁప నీటిలోఁ ఎంతకాల మున్నను చివుకక స్వేచ్ఛగా తిరుగును.] కఠిన.....బిగువు = మోటైన వీఁపుఁబిప్పయనెడి చుక్కాను బలము. [ఇందు కూర్మావతారము వ్యక్తము.] దంష్ట్రనెత్తిన = కోఱతో నీటినుండి బయటకు తీయఁబడిన; మహీ.....ధీర = భూమియను తెఱచాప; [ఇందు వరాహావతారము గ్రాహ్యము. వరాహమూర్తి ముట్టెతో సముద్రమునుండి పైకి ఎత్తఁబడిన భూమి తెఱచాపవలె నున్నదని భావము.] ఉరుదారుకలనయందుఁ = గొప్పమ్రాని కూర్పునందు; ఉదయమగుట = పుట్టుట; [ఇందు నృసింహావతారమును గ్రహించునది. పడవ దారువు లచేఁ జేయఁబడినది; విష్ణువు దారుస్తంభమునందు పుట్టెను.] పరులకుఁ = శత్రువులకు, ఇతరులకు; తన కట్టబలిమి చూపువిధంబు = తన్ను (పలకలు దగ్గఱదగ్గఱగాఁ జేర్చి) కట్టిన బలమును చూపుపద్ధతి - అని పడవపక్షమున అర్థము. (ఇందు వామనావతారము సూచింపఁబడుటచే) పగవారియెడ తాను వారిని (బలిచక్రవర్తి సూచింపఁబడెను) నిర్బంధించు శక్తిని చూపు విధము అను నర్థాంతరము గ్రాహ్యము. పులమిన.....నూనె = (పడవలో నీరు చొరకుండ, కట్టకు) రాచిన గుగ్గిలపునూనె - అనియు, (పరశురామావతారపక్షమున) శత్రువులను సంహరించి గుగ్గిలపునూనెవలె చిక్కనయిన నెత్తురు భూమివయి పులుముట అనియు నర్థము. ద్వీపాంతరమునకుఁ =(పడవపక్షమున) వేఱొకదీవికి; రామావతారపక్షమున) లంకకు; తెగువమై=సాహసమున; చను, పెంపు = పోవునట్టి గొప్పతనము; చేముట్టు.....తగులు=పని ముట్టయిన నాఁగటివంటి లంగరు తగుల్చుటయని పడవ పక్షమునను, ఆయుధమయిన లంగరువంటి నాఁగటి యందలి ఆసక్తి యని బలరామునిపక్షమునను అర్థములు. సౌగతా...సరణి=బౌద్ధాగమమనెడి పడవ నడపుశాస్త్రపద్ధతి; [ఇట బౌద్ధావతారము సూచితము.] వల్గువల్గనచిత్రథావనము=చక్కనైనవల్గితమనెడి విచిత్రమగు శీఘ్రగమనము. [ఇట కల్కిమూర్తియవతారము సూచితము.] తరి = పడవ; దరి=ఒడ్డు; తటీయకున్నఁ = చేరనియెడల; మోదము కలదె! = సంతోషము లేదు. అలం. ఉపమ, రూపకము.

చ. లలితకళావతీ మృదుపలాశపరీతసుధామరందపి
చ్ఛిలసుషమాప్రబోధగుణ జృంభితపూర్ణసుధాంశు బింబపు
ష్కలసితపుష్కరాయతన! షట్చరణేంద్ర [1]నవేంద్రనీల క
జ్జలజలజాప్తజాజల నిజద్యుతివంచక కాంతి[2]కంచుకా! 67

టీక. లలిత.....రాయతన!-లలితకళావళీ = చక్కని కళలసమూహమనెడి; మృదుపలాశ= మెత్తనిదళములచే (ఱేకులతో); పరీత = కూడుకొని; సుధామరందపిచ్ఛిల = అమృతమనెడి పూఁదేనె చిక్కఁదనముకలిగి; సుషమా = కాంతియను; ప్రబోధగుణజృంభిత = పరిమళముతో వికసించిన; పూర్ణ సుధాంశుబింబ = నిండుచంద్రుఁడను; పుష్కలసితపుష్కర = ప్రకాశించు తెల్లతామరపువ్వు; ఆయతన! = నివాసముగాఁ గలవాఁడా!

ఇందు పద్మము చంద్రునిగా రూపింపఁబడినది. చంద్రకళలకును, తామరపూవుఱేకులకును రూపకము; అట్లే అమృతమునకును పూఁదేనెకును, కాంతికిని, వికాసమునకును రూపకము.

---

1. చ. మహేంద్ర. 2. పంచకా!

[లలిత.....ఆయతన = ఒప్పిదమైన కళలసమూహమునెడిమెత్తని యాకులచేతచుట్టబఁడి, యమృతమునెడి పూఁదేనెమీఁగడయొక్కమేలైన కాంతివిశేషమును తోఁపించెడిగుణముచేత రేఁగిన నిండుచంద్రునిబింబముయొక్క కొఱఁతలేని తెల్లనైన జలప్రదేశమును (పాలసముద్రము)ఇల్లుగా కలవాఁడా!'అని పూర్వటీక. ఇందు కొంతవఱకును రూపణము చూఁపబడి పిదప విడువఁబడినది.]

షట్చర..... కంచుకా! - షట్చరణేంద్ర = గండుతుమ్మెదను; మహేంద్రనీల = ఇంద్రనీల మణిని; కజ్జల = కాటుకను; జలజాప్తజాజల = సూత్రపుత్రియగు యమునానదిజలమును; నిజద్యుతి= స్వకీయమైన కాంతిచే; వంచక = తక్కువపఱచుచున్న; కాంతి = దేహకాంతియే; కంచుక! = కవచముగాఁ గలవాఁడా! అలం. రూపకము, ఉపమ.

క. ఉత్పత్తిస్థితివిలయా,ర్థోత్పాదక! విట్ఠలాహ్వయోన్నత! సత్రా
జిత్పుత్రికాసతృష్ణదృ,గుత్పిబసుఖదాపఘనపయోధరశాలీ! 68

టీక. ఉత్పత్తి.....త్పాదక! = ఉత్పత్తి, స్థితి, నాశనములను కలిగించువాఁడా! - ఉత్పత్త్యాదులకు కారణమైనవాఁడా!; విట్ఠలాహ్వయోన్నత! = విట్ఠలుఁడను పేరిచే గొప్పవాఁడైనవాఁడా! సత్రాజి.....శాలీ! సత్రాజిత్పుత్రికా = సత్యభామయొక్క; సతృష్ణ = దప్పితోఁ (ఆశతోఁ)గూడిన; దృగుత్పిబ = చూపు లను చాతకపక్షులకు; సుఖద = సుఖమును కల్గించు; అపఘనపయోధరశాలీ! = దేహ మను మేఘముచేత ఒప్పినవాఁడా! [ఉత్పిబశబ్దమునకు ఇచట పూర్వటీకలో 'నిక్కపానముచేయుట వలని'అనునర్థ మీయఁబడినది. అది పొరపాటు. ఉత్పిబము = (నీటిని త్రాగి జీవించునది) చాతకము అని యర్థము.] అలం. రూపకము.

స్రగ్విణి. అండజాధీశవాహా! జగద్దేహ! దో,ర్దండచండారినిర్ధారితారీ! నతా
ఖండలా! గండరింఖన్మణీకుండలా! పుండరీకేక్షణా! ప్రోవు నన్ సుక్షణా! 69

టీక. అండజాధీశవాహా! = గరుడుఁడు వాహనముగాఁ గలవాఁడా!; జగద్దేహ! = ప్రపంచమే గృహముగాఁ గలవాఁడా!; దోర్దండ.....తారీ! = చేతియందలి వాఁడియైన చక్రాయుధముచే నఱుకఁబడిన శత్రువులు కలవాఁడా!; నతాఖండలా! = విధేయుఁడగు ఇంద్రుఁడు కలవాఁడా!; గండరింఖన్మణీకుండలా! = చెక్కిళ్లయందు నటించుచున్న రత్నకుండలములు కలవాఁడా!; పుండరీకేక్షణా!= తెల్లతామరలవంటి కన్నులు కలవాఁడా!; సుక్షణా! = మంచి యుత్సవము కలవాఁడా!

చ. అళికులభాగకుంతలము [1]లద్దపుముద్దుమొగంబుఁ జేరలన్
గొలుపఁగవచ్చు కన్నులుఁ జిగుర్నగుమోవి మెఱుంగుఁజెక్కులన్
వలమరియట్టు లేమొసలిహాగఁడపోఁగులు లోఁతుపొక్కిటన్
మొలచిన తెల్లదమ్మి బలుమూఁపులు నీలవినీలదేహమున్. 70

టీక. అళికులభాగ కుంతలములు = తుమ్మెదలయొక్కకాంతిని పొందిన - సామ్యమును పొందిన ముంగురులు; అద్దపుముద్దుమొగంబున్ = అద్దమువలె సొగసైన ముఖమును; చిగుర్నగుమోవి = చిగురును నవ్వుచున్న - చిగురుతో సమానమైన పెదవి; మెఱుంగుఁజెక్కులున్ = తళుకుచెక్కిళ్లు; వలమఱియట్టు = దక్షిణావర్తశంఖమువంటి మెడ; లేమొసలిహాగఁడపోఁగులు = సరికొత్తమకరకుండలములు; లోఁతుపొక్కిటన్ = గంభీరనాభియందు; బలుమూఁపులు = గొప్పభుజములు; నీలవినీలదేహమున్ = ఇంద్రనీలమువలె నల్లనైన శరీరమును— అని ముందుపద్యమున కన్వయము. అలం. ఉపమ.

చ. కలిగినవానిఁ [2]బ్రాఁబలుకు కమ్మనియూర్పులవాసి [3]నెందు నే
వెలుఁగునుగాని పెన్వోలుఁగు వెంబడినిం [4]జనువాని నంతటన్

---

1. క. లందపు. చ. లద్దపు. 2. క. నిప్రాఁబ. 3. క యెందు. 4. చ. నిమ్మగు.

వెలసినవాని నిఁ గనని వెంబరపుట్టువు రాతిపుట్టువుం
బలెఁ గతిఁ గానలేఁడు యతిమానసహంసక ! కంసహింసకా ! 71

టీక. ప్రాఁబలుకు.....వానిఁ = వేదములు పరిమళించు నిట్టూర్పులుగాఁ గలవానిని; పెన్వేలుఁగు = గొప్పతేజస్సు; వెంబడినిం జనువానిఁ = తనవెనుకనుండువానిని; [విష్ణువెచట నున్నను, అతనివెంట గొప్ప తేజస్సు ఉండునని భావము.] నిఁగనని = నిన్నుచూడని - ఎఱుఁగలేని; వెంబర పుట్టువు=దుర్మార్గుఁడు [వెంబర = దుష్టునియొక్క అని పూర్వటీక. దానినంగీకరించినచోఁ 'కానలేఁడు' అనునది కుదురుట దుర్ఘటము.] యతిమానసహంసక! = యతులమనస్సు అనెడు మానససరోవరమునకు హంసయగువాఁడా! (శ్లిష్టపరంపరితరూపకము) ['యతులయొక్క మనస్సునకు హంసయైనవాఁడా!'అని పూర్వటీక.] అలం. ఉపమ, రూపకము.

ఉ. ఛత్రితశేష! నాయెడఁ బ్రసన్నుఁడ వయ్యెదవేఁ గృతోగ్రశ
త్రుత్రప మైన యీ లతితరూపముతో నిచటఁ వసింపు మే
క్షేత్రము నెట్టితీర్థమును జెందని యున్నతిఁ బొందుఁగాక యీ
క్షేత్రము తీర్థముఁ గడుప్రసిద్ధి మదాహ్వాయలబ్ధిఁ బొందుచున్. 72

టీక. ఛత్రితశేష! = గొడుగుగాఁ జేయఁబడిన శేషుఁడు కలవాఁడా! [శేషుఁడు విష్ణునితల్పము కాఁగా, అతని పడగలు విష్ణునికి గొడుగయినవని భావము.] ప్రసన్నుఁడవు, అయ్యెదవేఁ = అనుగ్రహముకలవాఁడ వైనయెడల; కృతోగ్రశత్రుత్రపమైన = శివునికి విరోధియగు మన్మథునికి సిగ్గు కలిగించెడు - మన్మథునతిక్రమించెడు; ['కృతోగ్రశత్రుత్రపము = చేయఁబడిన క్రూరశత్రువుల భయము కలది - క్రూరులైన శత్రువులకు భయము కలుగఁజేయునది'అని పూర్వటీక. అది పొరపాటు.] ఈ లలితరూపముతోఁన్ = ఈ చక్కనిరూపుతో; చెందని = పొందనట్టి; ఉన్నతిఁ = గొప్పతనమును; మదాహ్వాయలబ్ధిఁ, కడుప్రసిద్ధి, పొందుచుఁ = నాపేరఁ బ్రసిద్ధమగుచు, అలం. ఉపమ.

తే. క్షేత్రకులరాజమైన యీ క్షేత్రమునకుఁ
దీర్థకులరాజమైన యీ తీర్థమునకు
నిఖిలసురనాథ !కర్తృత్వనియతిఁ బొడవి
యీవిట వసించుటయ వరం బిచ్చు టనుడు. 73

టీక. క్షేత్రకులరాజము = అన్నిక్షేత్రములలోను ప్రధానమైనది; నిఖిలసురనాథ! = దేవతాగణమునకు ప్రభువవైన భగవంతుఁడా!; కర్తృత్వనియతిఁ, పొదలి = యాజమాన్యతను పొంది; ఈవు = నీవు; ఇచ్చటనుడు - అనుచో స్త్రీసమముపయి అకారసంధి.

సీ. అనుకంప పెనుమోపుగను సొంపునకు వింత చెలువంబు మొలపింపఁ జిగురుమోవి
పవడంపుఁగొన దంతపంక్తిప్రభలు పుష్పితముగాఁగ హరిపల్కు ధరణిదివిజ
నివహావరేణ్య నోనిఖిలధర్మధురీణ ! యగు నట్లు భవదాహ్వాయము వహించు
నీ తీర్థమున వసియించెద నడుచక్కి నీకుఁ [1]జేతఃప్రీతి నెలకొనంగ
తే. భీమఘుర్ణాంబుసంభూతభ్రేమి నీదు, క్షేత్రమును దీర్థమును నిజోత్కృష్టసలిల
వేణి సంప్లావి[2]తములు గావింపఁగలదు, నాకు నెంతయు నిష్ట మొనర్పఁ గడఁగి.

టీక. అనుకంపపెనుమోపు = పెద్దమోపుగా - ఎక్కువగా నుండు దయ; కనుసొంపునకుఁ = కన్నులచక్కఁదనమునకు; వింతచెలువంబుఁ = క్రొత్తయందమును; మొలపింపఁ = కలుగఁజేయఁగా;

---

1. చ. చిత్త. 2. క. తమ్ము. చ. తములు.

చిగురు మోవిపవడంపుఁగొనఁ = లేత పెదవియను పగడపుఁజివఱి; దంతపంక్తిప్రభలు = పలువరుస కాంతులు; పుష్పితముగాఁగఁ = పుష్పములవలె ప్రకాశింపఁగా - వికసింపఁగా; [ఎఱ్ఱని పెదవులు విప్పఁగా వెడలిన దంతకాంతి ప్రవాళముచివఱి పూవు పూచిన ట్లుండముగా నున్నదని భావము.] ధరణిదివిజనివహవరేణ్యుఁ = బ్రాహ్మణులలో శ్రేష్ఠుఁడగు పుండరీకునిఁగూర్చి; హరి, పల్కుఁ = దేవుఁడిట్లు పలికెను; ఓనిఖిలధర్మధురీణ! = అన్నిధర్మములందును ఆఱితేఱినవాఁడా! భవదాహ్వాయము = నీపేరు; నడుచక్కిఁ = మధ్యభాగమున; చేతఃప్రీతి, నెలకొనంగఁ = మనస్సంతోషము కలుగునట్లుగా; భీమఘుర్మాంబుసంభూత = శివుని చెమటనీటివలన పుట్టినదైన; నిజోత్కృష్టసలిలవేణిఁ = తన గొప్పనీటిప్రవాహముచే; సంప్లావితములఁ = బాగుగాఁ దడుపఁబడినవానినిగా; [ఇట పూర్వటీకలో 'నిజోత్కృష్టసలిలవేణిసంప్లావితమ్ము' అని సమస్తపదము గ్రహింపఁబడినది.] ఇష్టము, ఒనర్పఁగడఁగి = ఇష్టమును కలిగింపఁబ్రయత్నించి. అలం. ఉపమ.

వ. ప్రకట[1]గుప్తాకారంబునం బశ్చిమాభిముఖుండనై సరోత్తమత్వంబు నిర్వ[2]హింపుచు నే నిచ్చట ముచ్చటం దవిలి వర్తించెద. సకలక్షేత్రతీర్థోత్తమంబులగు నీక్షేత్రతీర్థంబులఁ బొండరీకంబులై పాండురంగాహ్వాయుండ నగు నాకు నెక్కాలంబును శ్వేతద్వీపసుధాసాగరంబులకంటె: బ్రియంబులై నిత్యనివాసంబులై యత్యంతవిభవంబుల నభిరామంబు లయ్యెడు; నీకోరినయట్లు యిచ్చితి నని యచ్చతుర్భుజుండు పుండరీకునిఁ జేకొనియెఁ. 75

టీక. ప్రకటగుప్తాకారంబునఁ = ప్రసిద్ధమైనగుప్తమగురూపుతో; [ఇచట 'సుప్త = నిద్ర పోయినవాని'అని పూర్వటీక.] పొండరీకంబులై = పుండరీకసంబంధములకలవయి; అభిరామంబులు = మనోహరంబులు; చేకొనియెఁ = ఆదరించెను.

శా. శితాహార్యకుమారి! విన్మిటులు లక్ష్మీజాని వాచంయమి
వ్రాతశ్రేష్ఠునకుఁ వరం బొసఁగి సాంద్రప్రీతి నచ్చోనమ
ధ్యేతీర్థంబున నున్నవాఁ డిపుడు భుక్తిఁ ముక్తి నీఁజాలు వి
ఖ్యాతిం దాల్చి విచిత్రరత్నచయరమ్యస్వర్ణహార్మ్యంబునన్. 76

టీక. శితాహార్యకుమారి! = హిమాచలపుత్రికవగు పార్వతీ!; లక్ష్మీజాని = విష్ణువు; వాచంయమి వ్రాతశ్రేష్ఠునకుఁ = మునులసమూహమున శ్రేష్ఠుఁడగు పుండరీకునకు; సాంద్రప్రీతిఁ = ఎక్కువైన ప్రేమతో; మధ్యేతీర్థంబునఁ = తీర్థమునకు నడుమ; భుక్తిఁ = ఇహలోకసుఖమును; ముక్తిఁ = మోక్షమును; ఈఁజాలు = ఈయఁదగిన; విచిత్ర.....హార్మ్యంబునఁ = విచిత్రములగు మణులు తాపఁబడిన బంగరుమేడలోపల; ఉన్నవాఁడు.

చ. నలువమొగంబు లెట్లు సృజనప్రథమాహామునం దలిర్చు న
న్నలువున సిద్ధసాధ్యనరనాగసురద్వరయోగిమండలీ
కలకలగుంభితంబులయి కాంచనచారువు లైన నాల్గువా
కిళుల వెలుంగు నున్నతనికేతనరాజమునం బ్రసన్నుఁడై. 77

టీక. ఎట్లు=ఏరీతిని; నలువమొగంబులు=బ్రహ్మయొక్కముఖములు; సృజనప్రథమాహామునఁ = సృష్టియొక్కమొదటిదినమున; తలిర్చుఁ = ప్రకాశించునో; అన్నలువునఁ = ఆవిధమున; సిద్ధ..... తంబులయి = సిద్ధులు, సాధ్యులు, నరులు, నాగులు, దేవతలు, యోగులు - అనువారి సమూహము యొక్క కలకలధ్వనితోఁ గూడినవయి; కాంచనచారువులైన = బంగారుతోఁజేయఁబడి చక్కఁగానున్న;

1. క. సుప్తా. ట. గుప్తా. 2. క. హింప. చ. హింపుచు.

వెలుంగు=ప్రకాశించునట్టి; ఉన్నతనికేతనరాజమునన్ = సౌధమునందు; - తరువాతిపద్యముతోసమన్వయము. విష్ణువునివసించుసౌధమునకు నాల్గుబంగరువాకిళ్లు కలవనియు, నవి బ్రహ్మయొక్కనాల్గుముఖముల వలె నున్నవనియు బ్రహ్మముఖములు వేదఘోషతో నిండినట్లు ఈ ద్వారము లెల్లపుడును సేవార్థమరుదెంచిన సిద్ధసాధ్యాదుల కలకలధ్వనితో నిండియుండుననియును భావము. అలం. ఉపను.

తే పుండరీకుండు క్షేత్రపాలుండు గొలిచి
[1]యుండ నవ్యక్తముఖ్యసంయుక్తుఁ డగుచుఁ
బాండు[2]రంగండు భక్తకల్పద్రులీల
విష్ణుఫలసిద్ధిఁ దోరహత్తించు నింతి ! 78

టీక. క్షేత్రపాలుండు=క్షేత్రమును కాపాడువాఁడు - అధికారి యగువాఁడు; అవ్యక్త... ...యుక్తుఁడగుచున్ = అవ్యక్తస్వరూపాదులతోఁ గూడినవాఁడై; పాండురంగండు = విష్ణువు(కర్త); భక్తకల్పద్రులీలన్ = భక్తులకు కోరినికోరికల నొసఁగు కల్పవృక్షమువలె; ఇష్టఫలసిద్ధిన్ = కోరిన కార్యములు సిద్ధించుటను; తోరహత్తించున్ = వృద్ధిపొందఁజేయును. అలం. ఉపమ.

క. ఆ కంబులలితకరు బుధ, కోకంబులపాలిహేళిఁ గొలుతు రబల ! ము
ల్లోకంబులవారలుఁ బరి, పాకంబుల నాత్మ సుకృతపరికర మొప్పన్. 79

టీక. ఆ,కంబులలితకరున్ = శంఖముచేత సొగసైన కరముగల ఆ విష్ణుని; బుధకోకంబులపాలి, హేళిన్ = విద్వాంసులనెడి చక్రవాకపక్షులకు సూర్యుఁడైన వానిని; ముల్లోకంబులవారలున్; ఆత్మ సుకృతపరికరము = తాము చేసికొన్న పుణ్యోపకరణము; పరిపాకంబులన్, ఒప్పన్ = ఫలింపఁగా; కొలుతురు; అలం. రూపకము.

వ. అర్ధయోజనవిస్తారంబును, దదర్ధాయామసంయుతంబునునై కంబుకంధరునకు నాకుం బ్రియజనకంబై సనకసనందనాదిసజ్జనచింతితార్థప్రదంబై సరోత్తమంబై యమ్మహాక్షేత్రరాజంబు పుష్కరంబునకంటెఁ ద్రిగుణంబును, కేదారంబునకంటెన షడ్గుణంబును, వారణాసికంటె దశగుణంబును, శ్రీశైలంబునకంటె ననంతంబును నైన పుండరీకునివేరం బొండరీకంబన మహీమండలమణికుండలం బగుచు నుండు నప్పరమధామంబు నేనధిష్ఠించి. 80

టీక. అర్ధయోజనవిస్తారంబును = రెండుక్రోశముల పొడవుగలదియు [యోజనమనఁగా నాల్గు క్రోశములు.] తదర్ధాయామసంయుతంబును = అందుసగము [ఒకక్రోసు] వెడల్పుగలదియు; కంబుకంధరునకున్ = శంఖమువంటి మెడగల విష్ణునకు; నాకున్ (శివునకు); పుష్కరంబునకంటెన్ = పుష్కరక్షేత్రమునకంటె; త్రిగుణంబును = మూఁడురెట్లును; షడ్గుణంబును = ఆఱింతలును; వారణాసికంటెన్ = కాశీక్షేత్రమునకంటె; దశగుణంబును = పదింతలును; అనంతంబును = హద్దులేనిదియు; మహీ..... కుండలంబు = భూమండలము [అనుస్త్రీ] కర్ణకుండలము; పరమధామంబు = గొప్పస్థలమును; అధిష్ఠించి= ఆశ్రయముగాఁ జేసికొని.

ఉ ఆ యసుభర్త నాహలధరానుజు నానవనీతచోరు నేఁ
బాయనిభక్తితోఁ గొలుతుఁ బ్రత్యహమున్ గృహదైవతంబుగా
నో యరవిందకోరకసహోదరచారుపయోధరాధ్య ! ని
శ్శ్రేయసకాంక్షుఁ దక్కొరులు చేరి భజింతు రనంగ నేటికిన్. 81

---

1. చ. యుండు. 2. చ. రంగుండు.

టీక. ఓ,యరవింద.....రాధ్య! = తామరమొగ్గలతో సమానమైన చక్కని స్తనములు కల పార్వతీ!; ఆ యదుభర్త = యాదవులకు ప్రభువగు నా దేవునిని; హలధరానుజున్ =బలరాముని తమ్మునిని; నవనీతచోరున్ = వెన్నదొంగను; ప్రత్యహమ్ =ప్రతిదినమును; గృహాద్రవతంబుగాన్ = ఇలువేల్పుగా; నిశ్శ్రేయసకాంక్షన్ = శుభాకాంక్షతో; పాయనిభక్తితోన్ = విడువనిభక్తితో; కొలుతున్ = సేవింతును; తక్కొరులు = మిగిలినవారు. అలం. కావ్యార్థాపత్తి.

క. ఇతరక్షేత్రస్థితదై,వతపూజలఁ గలుగు ఫల మవశ్యము గలుగున్
శతదశకగుణితమై యూ,ర్జితమతిఁ దత్క్షేత్రపూజఁ జేయు నరునకున్. 82

టీక. ఇతర.....పూజలన్ = మిగిలిన క్షేత్రములందున్న దేవతలయొక్క పూజలవలన; అవశ్యము = తప్పక; శతదశకగుణితమై = వేయిరెట్లయి; ఊర్జితమతిన్ = స్థిరబుద్ధితో.

క. నరుఁ డరువదివేలేఁడు లి,తరద్రవతదర్శనమునఁ దాఁ గను ఫలమున్
బొరయు నలవోకవలె శాం,కరి! యాక్షేత్రోత్తమంబుఁ గనుగొన్నంతన్. 83

టీక. కను ఫలమున్ = పొందు, మేలిని; అలవోకవలెన్ = అనాయాసముగా; పొరయున్ = పొందును; శాంకరి! = పార్వతీ!

క. సకలక్షేత్రావాసము,నకంటె నం దునికి యొప్పు నరునకు మృగడిం
భకనయన! యేకదినవా,సకృతికి వే దొరకుఁగాన సాయుజ్యంబున్. 84

టీక. మృగడింభకనయన! = జింకపిల్లకన్నులవంటి కన్నులుకలదానా!-పార్వతీ!; ఏకదినవాసకృతికిన్ =ఒక్కదినము నివసించిన నేర్పరికి; సాయుజ్యంబున్ = మోక్షముకూడ, నరునకున్; అందునికి = ఆక్షేత్రమున నివసించుట; ఒప్పున్ = తగినది.

సీ. దొరకుజన్మమునకుఁ బరమభైషజ్యమా మాతృశుశ్రూషాసమాధి యొకటి
చిలువాయనపువేల్పుఁగొలముఁ గొల్వక వాసుదేవు నారాధించు తెలివి యొకటి
దుర్వాసనలఁబెట్టు దొసఁగులు [1]విడదన్ని యధ్యాత్మవాసన నలరు టొకటి
యుర్వీజీవులకెల్ల నుదయించి యుదయించి తుది మర్త్యుఁడై పుట్టు పదవి యొకటి
తే. కాలమున వచ్చునర్థులకాంక్ష యొఱిఁగి
తృప్తి నొందింపఁగలుగంగఁ దిరుగు టొకటి
దుర్లభం బెట్టు లట్లతిదుర్లభంబు
మగువ! తత్క్షేత్రవాసంబు మానవులకు. 85

టీక. దొరకుజన్మమునకున్ = కలుగఁబోవు పుట్టుటకు; పరమభైషజ్యమా = గొప్పమందైన; మాతృశుశ్రూషాసమాధి = తల్లిసేవయందలి యాసక్తి; [ఈ జన్మమున తల్లిని సేవించినయెడల తిరిగి జన్మించుటయను దుఃఖము కలుగదని భావము.] చిలు.....గొలమున్ = చిల్లర (క్షుద్ర) దేవతల గుంపును; ఆరాధించుతెలివి = పూజించు జ్ఞానము; దుర్వాసనలన్, పెట్టు = చెడ్డవయిన విషయాపేక్షలకు లాగు; దొసఁగులు = ఆపదలను; విడఁదన్ని = తప్పించుకొని - త్రోసి; అధ్యాత్మవాసనన్ =తత్త్వవిచారాపేక్షచేత; అలరుట = ఆనందించుట; ఉర్వీజీవులకెల్లన్ = భూమియందలి ప్రాణులకన్నిటికిని; ఉదయించి = పుట్టి; తుది = చివఱ; మర్త్యుఁడై = మనుష్యుఁడై; పదవి = గొప్పభాగ్యము; కాలమునన్ = యుక్తసమయమందు; అర్థులకాంక్ష = యాచకులకోరికను; ఎఱిఁగి = తెలిసికొని; దుర్లభంబు; ఎట్టులు = ఏరీతి కష్టమో.

---

1. చ. వీడగదన్ని.

పునర్జన్మము లేకుండఁజేయం తల్లిసేవ యొనర్చు బుద్ధిపుట్టుట కష్టము; చిల్లరదేవతలను విడిచి విష్ణుని సేవించు బుద్ధియు పుట్టుట అసాధ్యము; విషయసుఖములనుగూర్చిన విచారమును విడిచి పరమాత్మతత్త్వమును విచారించుటయు దుర్లభము; ఎన్నో నీచజన్మము లెత్తియెత్తి తుదకు మనుష్యుఁడుగా పుట్టుటయు కష్టము; వేళకు వచ్చిన అతిథిని గౌరవించి అతని కోరిక యీఁడేర్చుట కష్టము; మోఁదివానివలెను - అంత కంటె ఎక్కువగను దుర్లభమైనది పాండురంగక్షేత్రనివాసము; ఎంతో అదృష్టము చేసికొనినఁగాని అది లభింపదు.

చ. వినవె [1]యజస్రముఁ గుతపవేళ క్షుధార్తులకోటిఁ గూర్చి నే
త నెసరు వెట్టి వండు కలధౌతపుఁగూడు పసిండిపప్పు భో
జన మిడి యొండుచోఁ బడయఁజాలెడు పుణ్య మగణ్యమై ఘటి
ల్లు నెలఁత! పాండరీకమహిలో మెదు కొక్కటి పెట్టువానికిన్. 86

టీక. అజస్రమున్ = ఎల్లప్పుడును; కుతపవేళన్ = అపరాహ్ణసమయమున - ప్రొద్దు రెండు జాములు తిరిగినవెనుక; క్షుధార్తులకోటిఁగూర్చి = ఆఁకలిచే బాధపడువారినిగూర్చి - (వారికొఱకయి అనుట); నేతన్ = నేతితో; కలధౌతపుఁగూడు = వెండియన్నము; [తెల్లనియన్నము]; పసిండిపప్పు = బంగారు (పచ్చని) పప్పు; [అనఁగా మిక్కిలి విలువగు భోజనమనియు భావము.] ఒండుచోన్ = వేఱొక చోట; పడయఁజాలెడు = పొందఁగలిగిన; అగణ్యమై = లెక్కలేనంత; ఘటిల్లున్ = కలుగును.

ము నియతిం బాతికయెత్తు కాంచనముగానీ వెండిగానీ జగ
త్త్రయపూజ్యం బగు పాండురంగవసతిన్ దానంబు గావించు పు
ణ్యాయుతుం డుండు నఖండలీలఁ గలధౌతాహార్యవర్ణాత్మక
ప్రియగేహంబులలో భవాంతరమునన్ బృథ్వీధరేంద్రాత్మజా! 87

టీక. నియతిన్ = నియమముతో; పాతికయెత్తు; కాంచనముగానీ = (ఇచట 'ఇమ్ము'నకు 'ఈ' ఆదేశము.) బంగారమైనను; జగత్త్రయపూజ్యంబగు = మూఁడు లోకములకును పూజింపఁదగిన; పాండురంగవసతిన్ = పాండురంగని నివాసమగు పాండరీకక్షేత్రమున; అఖండలీలన్ = గొప్పనిలాసముతో; భవాంతరమునన్ = మలిజన్మమున; కలధౌ.....గేహంబులలోన్ = వెండికొండలవలె శ్రేష్ఠములయిన తమ యిండ్లయందు; ఉండున్; పృథ్వీధరేంద్రాత్మజా! = పర్వతరాజపుత్రికవగు పార్వతీ! అలం. ఉపమ.

శా. ప్రావారాజినరాజిఁ గంబళతతిన్ బట్టాంబరాళిన్ దయా
ప్లావస్నిగ్ధమతిన్ జలిన్ గృపణవిప్రశ్రేణిపైఁ గప్పుఁబో
నేవాఁడేనియుఁ బాండరీకమహిం వాఁ డిందుప్రభాకందళ
శ్రీవిభ్రాజియశంబులం బొదువు ధాత్రీదిఙ్ముభస్సీమలన్. 88

టీక. ఏవాఁడేనియున్ = ఎవ్వఁడయినను; ప్రావారాజినరాజిన్ = పైమోఁదివస్త్రముల యొక్కయు, జింకమొదలగువానితోళ్లయొక్కయు గుంపును; ["తోలుఉత్తరీయపుసమూహమును" అని పూర్వటీక.] కంబళతతిన్ = ఉన్నికంబళ్లను; పట్టాంబరాళిన్ = పట్టువస్త్రముల సమూహమును; దయాప్లావస్నిగ్ధమతిన్ = మిక్కిలి దయతోఁగూడిన స్నేహబుద్ధితో; చలిన్ = చలికాలమునందు; కృపణవిప్రశ్రేణిపైన్ = దరిద్రులయిన బ్రాహ్మణులపయి; కప్పుఁబోన్ = కప్పునో; వాఁడు; ధాత్రీదిఙ్ముభస్సీమలన్ = భూమ్యాకాశదిగ్భాగములందు; ఇందు.....యశంబులన్ = వెన్నెలమొలకల కలిమివలెఁ బ్రకాశించు కీర్తులను; పొదువున్ = కలిగించును. ['ఇందు ప్రభాకందళశ్రీవిభ్రాజియశంబులన్ = వెన్నెలమొలకలకలిమిచేత వెలుగునట్టి కీర్తులచేత' అని పూర్వటీక] అలం. ఉపమ.

---

1. చ. వనుఘుస్రమున్.

ఉ. వృత్రవిరోధిముఖ్యు లగు వేల్పులుఁ బుట్టుదలంతు రో లతా
గాత్రి! త్రివిష్టపస్థితి సుఖంబులు గావని కర్మభూమిపైఁ
బత్రరథాధినాథురథుఁ [1]బాండవవత్సలుఁ బొండరీకసు
క్షేత్రపతిఁ భజించి తమ[2]చెన్నటిపుట్టువు నీఁగుకోరికన్. 89

టీక. ఓలతాగాత్రి! = తీగవంటి దేహముగల యో పార్వతీ! వృత్రవిరోధిముఖ్యు లగు = ఇంద్రుఁడు మొదలయిన; వేల్పులు = దేవతలు; త్రివిష్టపస్థితిఁ = స్వర్గమునందలియునికిచేత; సుఖంబులు గావని = సుఖంబులు కలుగవని; తమచెన్నఁటిపుట్టువుఁ = నిందింపఁదగిన - నీచమైన - తమ జన్మమును ['చెన్నఁటి = వ్యర్థమైన' అని పూర్వటీక.]; నీఁగుకోరికన్ = విడుచుకోరికతో; పత్ర రథాధినాథరథుఁ = గరుత్మంతుఁడు వాహనముగాఁ గలవానిని; పాండవవత్సలుఁ = పాండవులపయి ప్రేమకలవానిని - శ్రీకృష్ణుని; భజించి = సేవించి; కర్మభూమిపైఁ =కర్మలకు స్థానమగు భరతఖండము మీఁద; పుట్టుదలంతురు.

సీ. పితరు లుబ్బుదురు హృద్గతుల నాత్మకులోద్భ
వుం డెవ్వఁడేనియుఁ బొండరీక
మునకు నేగకయున్నె యని, యందు నొసఁగు హ
వ్యముఁ గవ్యము నమేయమై ఫలించు
సవదరించఁగలేరు సాత్త్వికం బగు భావ
మేనొక్కఁడునుదక్క నివల నవల
భక్తు లెవ్వారు రజఃప్రకృతిఁ దాల్తురే కాని
పొండరీకేశు శాంబరికతమునఁ

తే. దలఁప మానసమునఁ గల్గు కలుష మడఁగుఁ
[3]బొగడ మాటల నగు దోషములు తొలంగుఁ
[4]గనుఁగొనఁగఁ జేతఁబట్టు [5]నఘంబు లుడుగు
నమ్మహాక్షేత్రమునకు నెయ్యది సమంబు? 90

టీక. పితరులు = పితృదేవతలు; హృద్గతుల్ = మనస్సులందు; ఆత్మకులోద్భవుండు = తమ వంశమునఁ బుట్టినవాఁడు; ఏఁగకయున్నె = వెళ్లకపోవునా? అందున్ = ఆ క్షేత్రమునందు; ఒసఁగు= ఇచ్చునట్టి; హవ్యమున్ = దేవతలకిచ్చు నన్నమును; కవ్యమున్ = పితృదేవతల నుద్దేశించి చేయు పిండ ప్రదానమును; అమేయమై = ఇంత యనిచెప్ప వీలుకానివయి; సవదరింపఁగలేరు = పొందలేరు; ఇవల నవల్ = ఇటువైపు, నటువైపును - ఇప్పుడు, నప్పుడును; పొండరీకేశు = క్షేత్రపతియగు విష్ణుని యొక్క; శాంబరికతనున = మాయవలన; రజఃప్రకృతిన్ = రజోగుణభావమును; తలఁపన్ = ఆ క్షేత్రమును తలఁచిన; మానసమునన్ = మనస్సున; కలుషము = చెడ్డ తలఁపు; అడఁగున్ = నశించును; పొగడన్ = నోనియాడఁగా; కనుఁగొనఁగన్ = చూడఁగా; చేతఁబట్టు = చేతివలనఁగల్గు - కాయమువలనఁగల్గు; అఘంబులు = పాపములు; ఉడుగున్ = నశించును. [ఇచట మనోవాక్కాయములవలనఁగల్గు పాపములు - త్రికరణజన్యములు - నశించునని భావము.]

సీ. కుటుచలై గుమురులై [6]గొనబులై లేఁబాఁపకొమ్మఁజుట్టిన జడల్ గుమురుకొనఁగ
మెఱుపులై మిట్టలై మిక్కిలి బటువులై గ్రాలుకన్నులచెన్ను గబ్బుదేరఁ

---

1. క. బాంధవ. చ. బాండవ. 2. చ. చన్నది. 3. క. పొగడ 4. క. కనుగొనఁగ. 5. చ. నఖంబు. 6. చ. గొమరులై.

జిక్కనై చెలువమై [1]చిన్నారియై యొప్పు మోము దంష్ట్రాటంకములఁ దలిర్ప
నీలమై నిబిడమై నిద్దమై నింగ్రిందుగ నున్నబలుమేని[2]పొగరు మెఱయఁ
తే. బత్రిపతికేతనునిపుగఃక్షేత్రమూఁది, యున్నశ్రీక్షేత్రపాలకు యోగిలోక
రమణు ముప్పదిరెండక్షరములమంత్ర, రాజము జపించి కొల్వ దొరకు శుభములు.

టీక. కుఱుచలై=పొట్టివై; గుమురులై=గుమురుగానున్నవై; గొనఁబులై=అందమైనవై; లేఁబావ కొమ్మక=చిన్నయాఁడుపామువే; గుమురుకొనఁగ = దట్టమైయుండఁగా; మెఱపులై = ప్రకాశించు నవై; మిట్టలై=ఎత్తయినవై - ఊబికినవయి; మిక్కిలిబటువులై=మిక్కిలిగుండ్రనివయి; క్రాలు = ప్రకా శించు; కన్నులచెన్ను=కన్నులకాంతి; గబ్బుదేఱ=మదించియుండఁగా-ఎక్కువైయుండఁగా; చిక్కనై= సన్నలేనివై; చెలువమై = అందమైనవై; దంష్ట్రాటంకములక = ఊలులవంటి కోఱలచేత; తలిర్పక = ప్రకాశింపఁగా; నీలమై = నల్లనివై; నిబిడమై = దట్టమైనవై; నిద్దమై = నునుపైనవై - నిగనిగలాడు నవై; బలుమేనిపొగరు = గొప్పదేహముయొక్క ఉద్ధతి; మెఱయక = ప్రకాశింపఁగా; పత్రిపతి కేతనుని = గరుడధ్వజుఁడగు విష్ణునియొక్క; పురఃక్షేత్రము = ఎనుటిప్రదేశము; డాఁది = ఆక్రమించి; శ్రీక్షేత్రపాలకుక = క్షేత్రపాలకుఁడగు పుండరీకుని; యోగిలోకరమణుక = యోగులలో శ్రేష్ఠుని; దొరకు = లభించును.

ఉ. చేరి చతుశ్చ్రుతుల్ చిలుకచేఁ [3]జదివించుచు నక్షమాలికా
ధారిణియై తనుప్రభలు దట్టపు[4]వెన్నెలపంట పండగాఁ
దూరపువాకిటక వెలయు తోయజగర్భనిరాణి వాణి నీ
హారమయూఖజిన్ముఖ దశాక్షరమంత్రమయిం గనందగున్. 92

టీక. చేరి = సమీపించి; చతుశ్చ్రుతుల్ = నాలుగు వేదములను; అక్షమాలికాధారిణియై = జపమాలను ధరించినదయి; తనుప్రభలు = తనదేహకాంతులు; తోయజగర్భనిరాణిక = బ్రహ్మదేవుని భార్యయగు; వాణిక =సరస్వతిని; నీహారమయూఖజిన్ముఖ =వెన్నెలను జయించినముఖముకల-చంద్రుని వంటి చక్కని ముఖము కలదానిని; దశాక్షరమాత్రమయిక = పదియక్షరముల మాత్రము కలదానిని; తూరుపువాకిటక, కనందగుక. అలం. ఉపమ.

ఉ. శ్రీరమణీయనోరమణు చేతఁ బ్రతిష్ఠితుఁ డౌట దక్షిణ
ద్వారమునందు లింగతనువైభవ మొప్ప షడక్షరీవిధుల్
గోరి భజించువారలకుఁ గొంగుధనంబయి వేణుముద్రతో
నారదుఁ డున్నవాఁడు రదనచ్ఛదభర్త్రితవిద్రుమద్రుమా ! 93

టీక. శ్రీరమణీమనోరమణుంచేతక = లక్ష్మీదేవికి భర్తయగు విష్ణునిచే; ఔటక = అగుటచేత; లింగతనువైభవము = విగ్రహరూపవైభవము; ఒప్పుక = ప్రకాశింపఁగా [విగ్రహరూపుఁడగుచు నని భావము.] షడక్షరీవిధుల్ = 'ఓం నమోనారదాయ'అను తన షడక్షరమంత్రపద్ధతులను; కోరి; భజించు వాలకుక = సేవించువారికి; కొంగుధనంబయి = కొంగునఁగట్టిన బంగారమై; రదన.....ద్రుమా! = పెదవికాంతిచే తిరస్కరించఁబడిన పగడపుచెట్టు కలదానా! - పార్వతీ! నారదుఁడు; ఉన్నవాఁడు; అలం. ఉపమ.

---

1. క. చిన్నది. చ. చిన్నిరి. 2. చ. పొగను. 3. చ. చదివింపుచు. 4. క. వెన్నెలపండు. ట. వెన్నెలపంట.

ఉ శౌరి భజించుచుఁ భుజగసద్మమునఁ విహరించు [1]తన్మనో
హారిణు లైదుకోటులు మహామహిమా[2]న్విత [3]లర్థి దక్షిణ
ద్వారమహిఁ విహారరతి వర్తిలి యవ్విభుఁ జేరి యెన్నఁడో
యారతు లిచ్చినారఁట! తదాయతధూపము నేఁడుఁ బర్వెడున్. 94

టీక. శౌరిఁ భజించుచుఁ = విష్ణుని సేవించుచు; భుజగసద్మమునఁ = పాతాళ (నాగ) లోకమున; విహరించు = తిరుగుచున్న; వాఙ్మనోహారిణులు = చమత్కారముగ మాటలాడు నాగ కన్యలు; మహామహిమాన్వితలు = గొప్ప ప్రాభవముతో కూడియున్నవారు; అర్థిఁ = కోరికతో; దక్షిణద్వారమహిఁ = దక్షిణద్వారప్రదేశమునందు; విహారరతిఁ, వర్తిలి = విహారపుటాసక్తిచే ఉండి; తదాయతధూపము = వారిచ్చిన యారతుల గొప్పపొగ; నేఁడుఁ, పర్వెడుఁ = ఇప్పటికిని వ్యాపించుచునే యున్నది.

నాగకన్యకలు ఎప్పుడో వచ్చి దక్షిణద్వారముననిల్చి పాండురంగనియెడఁ గల భక్తిప్రేమలతో హారతులిచ్చినారఁట! ఆధూపము ఇప్పటికిని వ్యాపించుచున్నదని భావము అలం. భావికము.

క. చేడియ! యాద్వారమె యదు,చూడామణి క్రీడలాడుచో టగ్గహితా
క్రీడ[4]నకస్థలి హరిఁ [5]గూ,డాడుఁ జుమీ యమరవల్లభావళి నేఁడున్. 95

టీక. చేడియ! = వనితా! - పార్వతీ! ఆ ద్వారమె = దక్షిణభాగద్వారమే; యదుచూడామణి = శ్రీకృష్ణుఁడు; క్రీడలాడుచోటు = ఆటలాడు స్థలము; అగ్గహితా క్రీడనకస్థలిఁ = ఆ గొప్ప ఆటస్థలమున; ['అగ్గహితా క్రీడనభూస్థలిఁ = లెస్సగాఁ క్రీడించుటకుఁదగిన ఆ పూజ్యమయిన ప్రదేశమునందు'అని పూర్వటీక.] హరిఁగూడి = విష్ణువుతోఁగలిసి; అమరవల్లభావళి = దేవతాస్త్రీల సమూహము; నేఁడుఁ; ఆడుఁజుమీ! 'హరిఁగూడియాడుఁజుమీ' 'అనుటకు' హరిఁగూడాడుఁజుమీ'అని క్వాథైకారసంధి; అలం. భావికము.

ఉ. నేచనముఖ్యకర్మములనేఁతకు నూతన మైన యచ్చటఁ
శ్రీచరణంబు లున్నయవి సింగము వెన్నున నంటి; వానికిఁ
వే చని మ్రొక్కి పూజనము నేమముతో రచియించెనేని శీ
తాచలపుత్రి! పూరుషుఁ డిహంబుఁ బరంబుఁ గరంబునం గొనున్. 96

టీక. నేచన.....నేతకుఁ = తడుపుట మున్నగు పను లొనర్చుటచే; నూతనమైన = క్రొత్తదయిన - శుభ్రమైన - [అది పాండురంగని క్రీడనకస్థలమగుటచే దానిని పరిశుభ్రముగా నొనరింతురని భావము.] సింగము వెన్ననగంటి = సింహాముపీఁపుపయిని; శ్రీచరణంబులు = శ్రీ(విష్ణుని) పాదములు; వే = వేగముగా; చని = వెళ్లి; నేమముతో=నియమముతో; శీతాచలపుత్రి! = పార్వతీ! కరంబునం గొనుఁ = చేతియందు (సులభముగా) గ్రహించును.

చ. మరలఁగఁ బట్టఁగట్టఁగ సమస్తమరుత్కరిఁ దన్నుఁగూర్చి యొ
చ్చరిక ధరింపఁబోలునన శాతముఖాంకుశపాశముల్ వికా
స్వరరుచిఁ దాల్చి పశ్చిమపు వాకిట హ్రీంకృతిమంత్రరూపభా
స్వర భువనాధినాయిక లసద్రస[7]నాయిక [8]యొప్పు నెప్పుడున్. 97

టీక. మరలఁగఁబట్టఁ = తిరిగి పట్టుకొనుటకు; కట్టఁగఁ = (తన్ను) కట్టుటకును; సమస్తమరుత్కరిఁ = సమస్తదేవతలలోను ఏనుఁగైన - ప్రధానదేవతయైన; తన్నుఁగూర్చి = పాండురంగనిఁగూర్చి

---

1. క. వాఙ్మనో. ట. దన్మనో. 2. క. న్వితు. ట. న్విత. 3. చ. లట్టి. 4. క. నభూస్థలి. చ నకస్థలి. 5. ట. గోడాడు. 6. మరుద్గవి నన్ను. శ. ర. 7. చ. సాయక. 8. ట. మొప్పు.

ఎచ్చరికక్, ధరింపఁబోలుననక్ = జాగరూకతతో గమనించ సిద్ధముగ నున్నదో యనునట్లు; శాతముఖాం కుశముల్ = వాఁడిమొనలుగల యంకుశమును, పాశమును; వికస్వరరుచిక్ = స్ఫుటరీతిని; హ్రీంకృతి... భాస్వర = హ్రీంకారమంత్రమున ప్రకాశించుచున్న; భువనాధినాయక = భువనేశ్వరి; లసద్రసనాయిక!=ప్రకాశించు, శృంగార-నాయికా!పార్వతీ! పాండురంగని దుండగములనుండి మరలించుటకు బెదరించునట్లు అచట భువనేశ్వరీదేవి యున్నదని భావము. [లసద్రసనాయిక = ఒప్పిదములైన రసములకు నాయకురాలు - సరస్వతి' - అని పూర్వటీక; కాని సరస్వతీదేవి యిదివఱకే తూర్పువాకిట నున్నట్లు వర్ణింపఁబడినది ఆమె విష్ణుని బెదరించుటయు అసంభవము.]

ఉ. [1]హారపదాధిరూఢమహిషాసురకీకసవర్ణ దుర్గ నా
గారిమహోపవాహ్య సదశాక్షరమంత్రవిశేష యుత్తర
ద్వారమునందు నుండు నిరతంబును [2]దా ఫలపూపపాయసా
హారములం దనుం [3]దెలఁచు [4]నయ్యలదొడ్డికి వేల్పుగిడ్డియై. 98

టీక. హార.....వర్ణ = హారస్థానమున నుంచఁబడిన మహిషాసురుని ఎముకలగుంపు కలది - మహిషాసురుని ఎముకలను హారముగా ధరించినది; [పూర్వటీకలో 'హారిపథాధిరూఢ-' అను పాఠము ననుసరించి 'హారి = మనోహరమయిన' అని అర్థము వ్రాయఁబడినది.] నాగారిమహోపవాహ్య = గొప్ప సింహవాహనము కలది; సుదశాక్షరమంత్రవిశేష = పదియక్షరముల మంత్రము కలది; దుర్గ = కాళి; నిరతంబును = ఎల్లప్పుడును; తాఁ = తాను; ఫలపూపపాయసాహారములఁ = పండ్లు, పిండివంటలు, పాయసములు మొదలగు నాహారముచే; తెలచు = తృప్తిపొందించు; అయ్యలదొడ్డికిఁ = ఉత్తముల పసులకొట్టమునకు; ['ఉత్తమజనులసమూహమునకు' అని పూర్వటీక.] వేల్పుగిడ్డియై = కామధేనువై - కోరినకోరికలనిచ్చునదయి; ఉండున్. అలం. రూపకము, ఉపమ.

క. ఇవి నాలుగు ద్వారంబులు, భవశేక్షణ! ద్వారదేవతలు నల్వారు వీ
రవధానబుద్ధి నేతత్సవిశేషార్చన మొనర్ప సంపద లొదవున్. 99

టీక. ద్వారదేవతలు నల్వారు = తూర్పున సరస్వతి, దక్షిణమున నారదుఁడు, పశ్చిమమున భువనేశ్వరి, ఉత్తరమున దుర్గ యనువారు; అవధానబుద్ధిఁ = హెచ్చరిక కల్గునట్లు; ఏతత్సవిశేషార్చనము= నియమముతో వీరిని పూజించుటను; ఒదవుఁ = కల్గును.

తే. సమరసన్నద్ధరక్షోనిశాతహేతి,పాతోజాతక్షత వ్రాతభూతిఁ దనరు
పరమపదనాథు నెమ్మేనఁ బరఁగు వర్ణ,రాజి యఖిలంబు శ్రీమంత్ర రాజ మబల!

టీక. సమర.....భూతిఁ = యుద్ధమునకు సిద్ధపడిన రాక్షసులయొక్క వాఁడియైన యా యుధముల పాటువలన కలిగిన గాయములసమూహముయొక్క కలిమివలన; తనరు = ఒప్పునట్టి; పరమ పదనాథునెమ్మేనఁ = శ్రీవిష్ణునిశరీరమున; పరఁగు = ప్రకాశించు; వర్ణరాజి = అక్షరములపంక్తి; అఖిలంబు = సమస్తము; శ్రీమంత్రరాజము = శ్రీమదష్టాక్షరీమంత్రము.

మ. అహరారంభమునందు రక్తుఁడయి మధ్యాహ్నంబునఁ శుభ్రుఁడై
గ్రహరాడస్తమయంబునం దసితుఁడై గాయత్రియుంబోలి య
య్యహిపర్యంకుఁడు మూఁడుమూర్తులకు నిమ్మై యొప్పఁ బూజింతు ర
న్వహముం గోవలి! మూఁడుమంత్రముల నిత్యానందకాంక్షఁ మునుల్. 101

---

1. క. హరిపథా. చ. హారపదా. 2. చ. సిరాశల. 3. చ. దలఁచు. 4. చ. నయ్యల. 5. చ. జాతాక్షర. 6. చ. పథ.

టీక. అహరారంభమునందుఁ = ప్రాతఃకాలమున; రక్తుఁడయి; ఎఱ్ఱనివాఁడయి; శుభ్రుఁడై = తెల్లనివాఁడయి; గ్రహరాడస్తమయంబునందుఁ =సూర్యాస్తమయకాలమున; అసితుఁడై=నల్లనివాఁడై; గాయత్రియంబోలి=గాయత్రీదేవివలె-[ఆమెయు త్రిసంధ్యలందు మువ్విధముగా నుండును] అయ్యహిపర్యంకుఁడు = శేషశాయి యగు నావిష్ణువు; ఇమ్మై = ఉనికిపట్టయి; ఒప్పఁ = ప్రకాశింపఁగా; అన్వహమున్ = ప్రతిదినమును; మునుల్; నిత్యానందకాంక్షఁ = శాశ్వతానందమును పొందు తలఁపున; పూజింతురు. అలం. ఉపమ.

క. మూర్తిత్రితయమయత్వ,స్ఫూర్తిఁ వర్తించు చిహ్నములు మంత్రము శ్రీ
భర్తకృప నే నెఱుంగుదుఁ, గార్తికరాకాసుధాంశుకమనీయముఖీ ! 103

టీక. మూర్తి.....స్ఫూర్తిఁ = మువ్విధములగు మూర్తుల తోపికచేత; చిహ్నములు = లక్షణములు; శ్రీభర్తకృపఁ = విష్ణునిదయవలన; కార్తిక.....ముఖీ! = శరత్కాలమునందలి నిండు చంద్రునివలె చక్కని ముఖముకల పార్వతీ ! అలం. ఉపమ.

మ. గద సారించి త్రిదంష్ట్రనామాఁ డగు రక్షఃపాలుఁ డొక్కండు బి
ట్టదరుల్ వాఱి మురారియెడ్డ బరివ్రేయఁ దాన నద్దిక్కు నొ
చ్చె దళింపంబడియెఁ దదుగ్రహతిగాసిఁ జుల్లకాశిక్యముఁ
మృదుసంరంభముతోడ నవ్వుచును దున్మెఁ వాని నద్దేవుఁడున్. 103

టీక. త్రిదంష్ట్ర)నామాఁడగు = త్రిదంష్ట్రుఁడను పేరు కల; రక్షఃపాలుఁడు = రాక్షసరాజు; గద, సారించి = గదను చాఁచి-ఎత్తి; బిట్టు = అధికముగా; అదరుల్ వాఱి = నిప్పురవలు రాలఁగా; మురారియెడ్డ బరిఁ =విష్ణుని యెడమప్రక్కను; [ఎడమ-కు 'ఎడ్డ' స్వతంత్రప్రయోగము.] వ్రేయఁ = కొట్టఁగా; దానఁ = ఆదెబ్బవలన; అద్దిక్కుఁ = ఆఎడమప్రక్క; తదుగ్రహతిగాసిఁ = ఆదెబ్బవలని బాధచేత; జుల్లకాశిక్యముఁ = చిన్నచిక్కము - జాలెసంచి (గ్రచ్చకాయలసంచి) యును; దళింపంబడియెఁ = కొట్టఁబడెను - చించఁబడెను; వానిఁ = ఆరాక్షసుని; అద్దేవుఁడుఁ = ఆవిష్ణువును; నవ్వుచును; మృదుసంరంభముతోడఁ = సులభమైన ప్రారంభమున - సులభప్రయత్నమున - అనాయాసముగ; తున్మెఁ = చంపెను.

సీ. ధాత్రీధరాత్మజ! క్షేత్రాత్మ యనఁగఁ దీర్థాత్మ యనంగ మూర్త్యాత్మ యనఁగఁ
ద్రివిధమూర్తులుదాల్చిదీపించునతఁడు [1]మూన్నెలవులయెడఁబూజనీయుఁ[2]డగుటఁ
గంబళకౌశేయకలధౌతకాంచన గంధసింధురతురంగమశతాంగ
కర్ణికాగ్రైవేయ కటకకన్యాగంధ కాశ్మీరకస్తూరికా[3]గవాజ్య
తే. ధాన్య[4]వాసాదిబహుహృద్యార్థంబు లచటఁ,బేదలకు వేదవిదులకుఁ బ్రీతి నొసఁగ
క్షేత్రమయమూర్తి యగుదేవకీసుతునకుఁ,బాండురంగాధిపతి కతిప్రమద మొదవు.

104. ధాత్రీధరాత్మజ! = పార్వతీ! మూన్నెలవులయెడఁ = మూఁడుస్థానములందును - క్షేత్ర, తీర్థ, మూర్తులందుచోట్ల; కంబళ.....పదార్థంబులు - కంబళ = కంబళ్లు; కౌశేయ = పట్టువస్త్రములు; కలధౌత = వెండి; కాంచన = బంగారము; గంధరసింధుర = మదపుటేనుఁగులు; తురంగమ= గుఱ్ఱములు; శతాంగ = రథములు; కర్ణికా=చెవిపోఁగులు; గ్రైవేయ = హారములు; కటక = కడియములు; కన్యా = కన్యకలు; గంధ = చందనము; కాశ్మీర = కుంకుమపువ్వు; కస్తూరికా = కస్తూరి; గవాజ్య = ఆవునేయి; ధాన్య = ధాన్యము; వాసాదిబహుహృద్యార్థములు = గృహము మొదలగు అనేక వస్తువులను; వేదవిదులకుఁ =వేదముల నెఱిఁగినవారికిని; ప్రమదము =సంతోషము; ఒదవుఁ =కలుగును.

1. చ. ము న్నెలవుల. 2. చ. డగచు. 3. చ. గరాజ. 4. చ. దవాసాది.

ఉ. చేడియ! తీర్థమూ ర్తికడఁ జేయఁదగున్ మనుజుండు నేచనా
క్రీ డనములో మహీదివిజకేసరులన్ బరమాన్నశర్క రా
పూడబగోళ్ళు తేఁటిరస శాకములన్ ఫలపానకాదులన్
వీడెములన్ బ్రమోదపదవీమదలిప్సఁ జెలంగఁజేయుచున్. 105

టీక. చేడియ! = పార్వతీ! తీర్థమూ ర్తియగు పాండురంగనియొద్ద - భైమియను తీర్థముదగ్గఱ; మనుజుండు = మనుష్యుఁడు; మహీదివిజకేసరులన్ బ్రాహ్మణశ్రేష్ఠులను; పరమాన్న.....శాకము లన్ = క్షీరాన్నము, చక్కెఱ, పులుసులు, ఆవునేయి, చెఱకురసము, కూరలు - అనువానితోను; ఫల పానకాదులన్ = ఫలములు, పానకములు మొదలగువానితోను; వీడెములన్ = తాంబూలములతోను; ప్రమోదపదవీమదలిప్సన్ = సంతోషమార్గమున కైపు ఎక్కిన కోరికను; చెలంగఁజేయుచున్ = పొందఁజేయించు; [అనఁగా - వారిని మీఁదివానిచే కైపెక్కినట్లుచేయించు] నేచనాక్రీడనముల్, చేయఁదగున్ = స్నానవిధులు ఒనర్పవలయును.

క. ప్రణుతమతి నర్ఘ్యపూజా,ర్పణమునఁ దత్తీర్థమూ ర్తి భజియించు సుధీ
మణులకు నభిముఖమతి బ,ర్హ్మాణబర్హ్మాకల్పుఁ డొసఁగు నిహమున్ బరమున్. 106

టీక. ప్రణుతమతిన్ = ఉత్తమబుద్ధితో; తత్తీర్థమూ ర్తిన్ = తీర్థస్వరూపుఁడగు విష్ణుని; అర్ఘ్యపూజార్పణమునన్ = తగినపూ జ అర్పించుటచే; భజియించు = సేవించునట్టి; సుధీమణులకున్ = బుద్ధిమంతులకు - విద్వాంసులకు; బర్హ్మా బర్హ్మాకల్పుఁడు = నెమిలిపించము ఆభరణముగాఁగల కృష్ణు డు; అభిముఖమతిన్ = అనుకూలబుద్ధితో; ఇహమున్ = భుక్తిని; పరమున్ = ముక్తిని; ఒసఁగున్ = ఇచ్చును.

వ. అని మూ ర్త్యర్చనవిధానకథనోన్ముఖుండై పంచముఖుండు శిఖరినందనతో నిట్లనియె.

టీక. పంచముఖుండు = ఐదుముఖములు (1-173) కల శివుఁడు; శిఖరినందనతోన్ = పార్వతితో.

సి. మంత్రపూతముగాఁగ మజ్జనం బొనరించి ప్రస్ఫుని శుభ్రాంబరములుగట్టి
ఘనసారమిశ్రితగంధసారమలంది పరిమళం బుడివోని విరులు ముడిచి
[1]సిగరలతోడ గోక్షీరపూరముతోడ బహువిధంబగు ఫలప్రతతితోడ
పిండివంటలతోడఁ [2]గండచక్కెఱతోడ నేతులతోడఁ దేనియలతోడ

తే. దధులతో[3]గూడఁదగునివేద్య[4]ములఁజూపి, వనధివనధామఁబీతాంబరునిరమాకు
[5]చరజవినిల్పు శిఖిబర్హ్మాధరు ముఖాంశ,భోక్తఁ బూజింపఁదగుఁజైత్రమున శుభాంగి!

టీక. మంత్రపూతముగాఁగన్ =మంత్రములచేఁబవిత్రమగునట్లుగా - సమంత్రకముగ; మజ్జనం బొనరించి=స్నానముచేసి; ప్రస్ఫుని = మనోజ్ఞమైన; శుభ్రాంబరములు=తెల్లనివస్త్రములను; ఘన..... సారము = కర్పూరముకలిపిన మంచిగంధమును; అలంది=పూసికొని; పరిమళంబుడివోని=సువాసన తగ్గని - మంచి పరిమళము కల; విరులు = పూవులను; సిగరలతోడన్ =తాలింపుచేసిన తియ్యమజ్జిగలతోను; ఫల ప్రతతితోడన్ = పండ్లసమూహముతోను; దధులతోఁగూడన్ =పెరుగులతోఁగూడ; నివేద్యములన్ = ఆరగింపువస్తువులను; చూపి = ఇచ్చి; చైత్రమునన్ = వసంతర్తుసంబద్ధమగుచైత్రమాసమునందు; [ఈ పద్యము మొదలు క్రమముగా ఆఱు పద్యములందును ఆ యా ఋతువులందు పాండురంగని మూర్త్య ర్చనము చేయు విధానము చెప్పఁబడుచున్నది.] వనధివనధామున్ = సముద్రమందలి జలము నివాస

---

1. చ. శిఖర; 2. క. ఖండశర్కర. చ. కండచక్కెర. 3. చ. తొడ. 4. చ. ములు. 5. చ. చరని.

ముగా: గలవానిని; పీతాంబరునిక్ = పచ్చపట్టుబట్ట ధరించువానిని; రమా.....వినిలిప్తున్ = లక్ష్మీదేవి స్తనములమోదిగందపు రేణువులచేత పూయఁబడినవానిని; [ఇచట 'రజస్' శబ్దమునకు 'రజ' అని స్వతంత్ర ప్రయోగము.] శిఖిబర్హాధరున్ = నెమిలిపించెము ధరించువానిని; మఖాంశభోక్తన్ = యజ్ఞభాగమును భుజించువానిని - విష్ణువును; పూజింపఁదగున్;

సీ. గంగఁ గాటుకకొండఁ గప్పు నొప్పిదమున దళ్ళొక్కత్తనావులపాల నోలలార్చి
బలితంపునురువుజొంపము ధాత్రరాష్ట్రంబుఁ జుట్టిన క్రియఁ దెల్లపట్టుఁగట్టి
ముదురువెన్నెలయొప్పు మున్నీటిఁ గమిచి పట్టినలీలఁ [2]గ్రాలఁ జందనముఁ బూసి
వడగండ్లుపాదువు శాద్వలమహిఁ బొల్చు పొల్పుగ మల్లెపువ్వులఁ బూజచేసి

తే. మండువేసవి వాసవి మనుపుకాఁపు, విబుధతతిపాలి వీడర వెల్లమ్రాఁకు
భక్తసులభునిఁ దెలచి పూరోక్తభూరి,భక్ష్యభోజ్యాదు లర్పింప భద్ర మొదవు.

టీక. గంగన్ = గంగచే; కాటుకకొండన్ = అంజనాద్రిని; కప్పు నొప్పిదము = కప్పిన రీతి; తళ్ళొక్కత్తన్ = ప్రకాశింపఁగా; ఓలలార్చి = అభిషేకముచేసి; నల్లని శ్రీకృష్ణునికి, తెల్లని ఆవుల పాలతో అభిషేకము చేయఁగా - స్వచ్ఛమైన గంగాప్రవాహముచే నల్లని యంజనాద్రిని కప్పినట్లున్న దని భావము. బలితంపునురువుర్రొంపము = పెద్దనురుగుమొత్తము; ధాత్రరాష్ట్రంబుఁజుట్టినక్రియన్ = నల్లని కాలు, ముక్కులుగల హంసను చుట్టుకొన్నట్లు; [కృష్ణుఁడు ధాత్రరాష్ట్రమువలెను, అతనికిఁగట్టిన తెల్లపట్టువస్త్రము నురుగుజొంపమువలెను ఉన్నవనుట:] ముదురువెన్నెలయొప్పు = పండువెన్నెలతేట; మున్నీటిన్ = సముద్రమును; కమిచి = ఆక్రమించి; చందనమున్ = మంచిగంధమును. [పాండురంగఁడు సముద్రమువలె నల్లఁగను, అతనికిఁ బూసిన చందనము సముద్రమునై వ్యాపించిన పండువెన్నెలవలెను ఉన్నవని భావము.] వడగండ్లు పొదువు = వడగండ్లు వ్యాపించిన - పడిన; శాద్వల మహిన్ = పచ్చికనేలను; పొల్చుపొల్పుగన్ = అనుకరించురీతిని; [కృష్ణుఁడు పచ్చికబయటివలెను, మల్లెపూలు వడగండ్లవలెను ఉన్నవని భావము.] వాసవిమనుపుకాఁపున్=అర్జున రక్షణము సేయువానిని-అర్జునునికాపాడువానిని; విబుధతతిపాలి వీడర వెల్లమ్రాఁకున్ = దేవతలపాలిటి ముంగిటికల్పవృక్షమును; తెలచి = తృప్తిపొందించి; పూరోక్తభూరిభక్ష్యభోజ్యాదులు = వెనుకఁ జెప్పఁబడిన ఆరగింపులను; అర్పింపన్ = ఈయఁగా - నివేదనచేయఁగా; భద్రము = శుభము; ఒదవున్ = కల్గును. అలం. ఉపమ.

సీ. వృష్టిగా శుద్ధాంబువేణి మజ్జనమార్చి శిఖరిమేఘముగ [4]మంజిటి ఘటించి
కరకపాతంబుగ విరిగొజ్జెఁగలఁ బూన్చి తుమపంకిలతగఁ గుంకుమముఁ బూసి
[5]మఘవగోపములుగా మణిహార మర్పించి పలుమెఱుంగులుగ [6]దీపమ్ము లెత్తి
గర్జితంబులుగ శంఖధ్వాణములు చూపి పచ్చికగా ధూపపటలిఁ బెనిచి

తే. యుత్పిబంబులు భుక్తిగా నుష్ణశైల,శక్వగుడమిశ్రపిష్టసూపపరమాన్న
రాసులొసఁగంగదగుఁగారురాకహరికి, నట్టి ఋతుధర్మములుచూపునంద మొంద.

టీక. వృష్టిగాన్ = వర్షముగా; శుద్ధాంబువేణిన్ = తేటనీటిధారచే; మజ్జనమార్చి =స్నానము చేయించి; శిఖరిమేఘముగన్ = కొండపైనున్న మేఘముగ - మేఘమట్లు; మంజిటిన్, ఘటించి = నీల వస్త్రమును కట్టి; [ఇచట 'మంజిడి = పీతాంబరము' అని పూర్వటీకయందు అర్థమాయఁబడినది; ఈ యర్థము నిఘంటువులలో లేదు; ప్రకృతమునకును సరిపడదు.] కరకపాతంబుగన్ = వడగండ్లుపడుటగా; విరిగొజ్జెఁగలన్, పూన్చి = వికసించిన పన్నీటిపువ్వులను ధరింపఁజేసి; తుమపంకిలతన్ = నేల

---

0. చ. ళొక్కత్తు .2. చ. గాఁగ. 3. చ. వీదర. 4. క. మంజిడి. చ. మంజిటి. 5. చ. మఖవ. 6. చ. దీపకము.

ఱదగా; మఘవగోపములుగాఁ = ఇంద్రగోపములుగా - ఆరుద్రపురుగులుగా; [ఇచట 'పట్టుపురుగులు' అని పూర్వటీక.] పలుమెఱుంగులుగఁ = పెక్కుమెఱుపులుగా; దీపమ్ములు, ఎత్తి = దీపము లుంచి; గర్జితంబులుగఁ = ఉఱుములుగా; శంఖక్వాణములు, చూపి = శంఖములను ధ్వనింపఁజేసి - పూరించి; ధూపపటలిఁ = ధూపములగుంపును; పెనిచి = వృద్ధిపొందించి; ఊత్సిబాబులభుక్తిగాఁ = చాతకములకాహారమగు వాననీటిగా; ఉష్ణ.....రాసులు = కాచినచూనెయందు వండఁబడిన బెల్లము కలిపిన పిండివంటలు, పప్పు, పరమాన్నములసమూహములను; హరికిఁ = విష్ణువునకు, కారురాకఁ = వర్షాకాలమువచ్చునపుడు; చూపునందము, ఒందఁ = కన్నులపండువు కలిగింపఁగా; ఒసఁగంగదగుఁ = ఈయఁదగును. అలం. రూపకము.

సీ. మహి నాలపాఁడి ముమ్మరముగాఁ బ్రభవింప నవనవోజ్జ్వలదధిస్నానవిధియు
శుభ్రాభ్రపటలంబు లభ్రంబుపైఁ బర్వ లఘుధౌతవిమలచేలములకప్పు
[1]సితకుశేశయకాశ[2]సితకరద్యుతి హెచ్చ దొరకిన యుచితంపువిరులపూజ
శాలిపాకస్ఫూర్తి [3]గ్రాల గోరోచనాసమ్మిశ్రచర్చిక్యసంఘటనము

తే. ప్రజ భుజాభోజనములు క్రొంబంటవంట,కములు గావింప గోధూమఖండఖండ
శర్కరాధ్యసుపక్వభోజ్యములు నెరపి, విష్ణుఁ బూజింపఁదగుశరద్వేళయందు.111

టీక. ముమ్మరముగాఁ = సమృద్ధిగా; ప్రభవింపఁ = కలుగఁగా; నవ.....విధియుఁ = మిక్కిలిక్రొత్తదై (అప్పుడే చేసి) ప్రకాశించు పెరుగుతో స్నానముచేయించుటయుఁ; శుభ్రాభ్రపటలంబులు = తెల్లనిమేఘములగుంపులు; అభ్రంబుపైఁ = ఆకాశముపయిని; పర్వఁ = వ్యాపింపఁగా; లఘు.....కప్పు = తేలికయై తెల్లనైన మడుగుబట్టలచేఁ గప్పుటయును; సిత.....ద్యుతి = తెల్లతామరపూవు, రెల్లు, చంద్రులయొక్కకాంతివంటి కాంతి; హెచ్చఁ = ఎక్కువకాఁగా; దొరకిన = లభించిన; ఉచితంపువిరులపూజ = తగినపూవులతో పూజించుటయు; శాలిపాకస్ఫూర్తి = వరిపంటయొక్క ప్రకాశము; క్రాలఁ = ప్రకాశింపఁగా; గోరోచనా.....సంఘటనము = గోరోచనముతోఁగూడిన మైపూఁతపూయుటయును; ప్రజ = జనము; భుజాభోజనములు = మృష్టాన్నభోజనములు - బువ్వపుబంతిభోజనములు; క్రొంబంటవంటకములు = క్రొత్తగా వండిన పంటలతోఁ దయారుచేసిన వంటలు; కావింపఁ = చేయఁగా; గోధూమ.....భోజ్యములు = గోధుమనూక, కండచక్కెరలు కలిపి బాగుగా వండిన పిండివంటలు; నెరపి = అధికముగా అర్పించి; శరద్వేళయందుఁ = శరదృతువున; విష్ణుఁ బూజింపఁదగున్.

సీ. పాథోధివిహ్రాతిసంభవతనూజాడ్యంబు సంతప్తగోష్ఠృతస్నపనరచన
దులసి దండయకాని కలుగనితక్కువమరువకకుందకుట్మలసమృద్ధి
కఠినకచ్చర[1]పీతకాశేయనిర్బంధ ముభిరామచిత్రాంబరార్పణమున
ముదురువెన్నెలఁజేయు నుదరపోషణవృత్తి నవ్యదివ్యాన్నపానప్రశస్తి

తే. నుజ్జగింపించి డెందాన కుబ్బొనర్చి, నిశలఁ గుంకుమ[2]మగులు మైనిండ నలఁది
గేహమునధూపధూమమెక్కించికుధర,ధరుని హేమంతమునఁగొల్వుదొరకుముక్తి.

టీక. పాథోధి.....జాడ్యంబుఁ = సముద్రమున విహరించుటవలన పుట్టిన దేహముయొక్కమందత్వమును, నీటిస్వభావమును (శైత్యమును); సంతప్త .....రచనఁ = కాఁచిన ఆవునేతితో స్నానముచేయించుటచేతను; కలుగని = ఎక్కువదొరకని; తక్కువఁ = లేమిని; మరువక.....సమృద్ధిఁ = మరువము, మల్లెమొగ్గలు అనువానిసంపదచేతను; కఠిన.....నిర్బంధము=ముదుకయై

1. శత. 2. చ. శశధర. 3. చ. గ్రాలు.

ముఱికియైన పచ్చపట్టుబట్టకట్టుటకు; అభిరామచిత్రాంబరార్పణమునకు = మనోహరమైన చిత్రవర్ణ వస్త్రముల నిచ్చుటచేతకు; ముదురవెన్నెలకు = ముదిరినవెన్నెలతో - అమృతముతో; ఉదరపోషణ వృత్తికి = పొట్టనింపుకొనుట; నవ్య.....ప్రశస్తికి = కొత్తవైమనోజ్ఞములైన అన్నపానముల అర్పణమునకు; ఉజ్జగింపించి = విడుచునట్లుచేసి; డెందానకు = మనస్సునకు; ఊఱ్ఱు = సంతోషముకు; ఒనర్చి = కల్గించి; నిశలకు = రాత్రులకు; అగరు = అగరుగంధముకు; మైనిండకు = శరీరమంత టకు; అలది = పూసి; గేహమునకు = దేవాలయమునకు; ఎక్కించి = వ్యాపింపఁజేసి; కుధరధరునికి = గోవర్ధనపర్వతమునెత్తిన విష్ణుని; ముక్తి = మోక్షము; దొరకుకు = లభించును.

క. శిశిరాగమవాసరముల, యశోద గారాబుపట్టి నర్చింపఁదగున్
శశిముఖి! తత్కాలోచిత,కుశకుసుమపటాంగరాగకూర్పాసాదిన్. 113

టీక. శిశిరా.....రములకు = శిశిరర్తుదినములందు; తత్కా.....సాదికి = ఆకాలమునకు తగిన కుశలు, పూలు, వస్త్రములు, గంధము, చొక్కాయి మొదలగువానిచే.

క. ఋతువుల నాటిట నీక్రియఁ, బ్రతిదినము భజింపఁ బరమపదనాథుఁడు వాం
ఛితశతము లొసఁగి భక్త,ప్రతతుల మన్నించు భక్తసరతంత్రుండై. 114

టీక. ఈక్రియకు = ఈరీతిని; పరమపదనాథుఁడు = విష్ణువు; వాంఛితశతములు = నూరుల కొలఁది కోరికలను; ఒసఁగి = నెరవేర్చి; భక్తపరతంత్రుండై = భక్తులయెడ ప్రేమకలవాఁడయి; భక్త ప్రతతులకు = భక్తులసమూహములను; మన్నించుకు = గౌరవించును.

తే. మురవిభంజను శ్రీక్షేత్రమూర్తి తీర్థ,మూర్తి మూర్తులకడ నేమమున నొనర్చు
నర్చభాగవిశేషంబు లానుపూర్వి, వినుము వినిపింతుఁ బరమాణువిభవమధ్య!

టీక. మురవిభంజను = మురాసురుని సంహరించిన శ్రీవిష్ణునియొక్క; శ్రీక్షేత్ర..... కడకు = క్షేత్ర, తీర్థ, మూర్తిరూపములయొద్ద; నేమమునకు = నియమముతో; ఒనర్చు = చేయునట్టి; అర్చభాగవిశేషంబులు = పూజాభాగవిశేషములను; [అర్చా - అనుటకు అర్చయనునది స్వతంత్రప్రయోగము; ఆనుపూర్విక = క్రమముగా; పరమాణువిభవమధ్య! = పరమాణువువంటి నడుము - సన్నని నడుముగల పార్వతీ!

తే. పరమపదనాథుఁ దిరిగిరా నిరువదేను,చేతుల ప్రమాణమునఁ గల్గు[1]భూతలంబు
ముక్తికరియైన శ్రీక్షేత్రమూర్తియందు, నర్చభాగమ్ము సుమ్ము చంద్రార్ధనిటల!

టీక. చంద్రార్ధనిటల! = అర్ధచంద్రునివంటి నుదురుకల పార్వతీ! పరమపదనాథుకు =విష్ణుని; తిరిగిరాకి = చుట్టితిరిగి - ప్రదక్షిణముచేసి వచ్చుటకయిన; ఇరువదేనుచేతుల = ఇరువదియైదుమూరల; ప్రమాణమునఁగల్గు = వెడల్పుగల; భూతలంబు = ప్రదేశము.....అనఁగా విష్ణువునకుఁ బ్రదక్షిణము చేయుటకనువైన యిరువదియైదు మూరలవెడల్పుగలస్థలము అంతయును; ముక్తికరి = మోక్షమిచ్చునది; అర్చభాగంబుసుమ్ము! = పూజింపఁదగిన భాగమగునుసుమా! పాండురంగని యాలయముచుట్టునుగల ఐదు మూరలప్రదేశమున నెచట పూజించినను అది అతనిక్షేత్రమూర్తిని పూజించినట్లే యగును.

క. సకలోత్కృష్టోన్నతిఁ బా,యక యెయ్యది కీర్తినడయు న త్తీర్థము పా
ల్తుక! యర్చాభాగంబై, యకుటిలమతిఁ దీర్థమూర్తియందు వెలుంగున్. 117

టీక. సకలోత్కృష్టోన్నతికి = తీర్థములన్నిటియందును మిక్కిలిగొప్పతనమును; పాయక= విడువక; కీర్తిపడయుకి = పేరుపొందునో; అకుటిలగతికి = వక్రముకాని - ఋజువైనపద్ధతిని; పాల్తుక! = పార్వతీ! [పాలఁతుకయనుట కిది స్వేచ్ఛాప్రయోగము.]

---

1. చ. పీఠ. 2. క. మగలు. చ. మగులు. 1. చ. శ్రీజలంబు.

క. ఏ నేల మూ ర్తియం ద, ర్చానియమవిభాగమునఁ బ్రశ స్తంబగు నా
స్థానము నర్చింపక యె, వ్వానికిఁ దాఁ జేయు పూజ వమ్ముగుఁజుమ్మీ ! 118

టీక. ఏనేల = ఏచోటు; మూ ర్తియందుఁ = పాండురంగనిస్వరూపమున; ఆ స్థానమున్ = ఆ ప్రదేశమును—పాండురంగనినివాసస్థలమును; వమ్ము = వ్యర్థము.

వ. కావున క్షే త్రమూ ర్తి, తీర్థమూ ర్తి, మూ ర్తిమూ ర్తులయందలి యర్చాభాగంబు లెఱింగి [1]యర్చించుచు ననుచితా[2]చరణంబులకు విముఖుండగు పుణ్యనిధికి సుము ఖుండై [3]పాండురంగం డఖండానందం బొపాదించు నని యా పరమేశ్వరుండు పార్వతితో వెండియు నిట్లనియె. 119

టీక. అనుచితాచారములకుఁ, విముఖుండగు = తగని - దురాచారములపొంత పోని; పుణ్యనిధికిఁ = పుణ్యాత్మునకు సుముఖుండై = అనుకూలుఁడై; ఆపాదించును = కలుగఁజేయును.

మ. హరిపశ్చాద్దిశ నూఱువిండుల ప్రమాణాస క్తికల్గి శుభో
[4]త్కరసద్మంబగు పద్మతీర్థ మను తీర్థం బొప్పు నచ్ఛోన సు
స్థిరతఁ శంఖము పద్మమన్నిధులు వ ర్తించుం దపోదీపితుల్
నరనారాయణు లున్నవా రచట బొలా ! పిప్పలాకారులై. 120

టీక. హరిపశ్చాద్దిశఁ = పాండురంగనికి పడమటిదిక్కున; నూఱువిండుల ప్రమాణాస క్తికల్గి = నూఱువిండ్లలోతుకలిగి: శుభోత్కరసద్మంబగు = శుభములకు స్థానమైన; ['శుభోత్కర పద్మంబు = శుభసమూహాములనెడి పద్మములుకలది' అని పూర్వటీక;] సుస్థిరతఁ = స్థిరముగా; శంఖము, పద్మమఁ, నిధులు = నవనిధులలోనివైన శంఖము, పద్మము అనునవి. [మహాపద్మము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, వరము అనునవి తక్కిన నిధులు.] తపోదీపితుల్ = తపస్సుచే ప్రకాశించుచున్నవారై; పిప్పలాకారులై = రావిచెట్టురూపు ధరించినవారై.

సీ. సమధికజ్ఞాన విభ్రమముతోఁ గూడంగ హరిమేన నవతార మైనవారు
మదము [5]మోపని నిండుమనసుతోఁ గూడంగ బ్రహ్మచర్యము చిక్కఁబట్టువారు
పరపురుషార్థసంపదతోడఁ గూడంగ ధనురాదిశస్త్రముల్ దాల్చువారు
దుష్టనిగ్రహవిధాధురతోడఁ గూడంగ బుధరక్ష [6]తిన్నఁగాఁ బూనువారు
తే మహితగాంభీర్యధైర్యసామగ్రితోడఁ, గూడ సౌజన్యరమఁగూడి యాడువారు
ఘ్రప్రతిబింబనిభులు సహస్రకవచ, కవచనిర్భేదనులు వారు ధవళనయన ! 121

టీక. నర, నారాయణులను మునీశ్వరు లీ పద్యమున వర్ణింపఁబడుచున్నారు. సమధికజ్ఞాన విభ్రమముతోఁ = మిక్కిలి యెక్కువైన జ్ఞానముయొక్క విలాసముతో; హరిమేనఁ = విష్ణువు దేహమునుండి; అవతారమైనవారు = అవతారపురుషులుగా వచ్చినవారు; [నరనారాయణులు కృష్ణార్జునులనియు, వారు భగవంతుని అవతారములనియు పురాణగాథ] చిక్కబట్టువారు = పూర్తిగా పరిగ్రహించినవారు; పరపురుషార్థసంపదతోడఁ = ఉత్తమపురుషార్థమగు మోక్షపుసంపదతో దుష్ట... ...తోడఁ = దుష్టులను శిక్షించుటయను (బాధ్యత) బరువుతో; కూడంగఁ = కలిసి; బుధరక్ష; తిన్నఁగాఁ = యుక్తముగా; పూనువారు=వహించువారు; సౌజన్యరమఁ = మంచితనపుకలిమిని ఘ్రస్ర

1. చ. యర్చింపుచు. 2. క. చరణవిముఖుండగు. చ. చరణంబునకు విముఖుండగు. 3. పాండురాంగుం. 4. క. తర్కపద్మం చ. త్కరసద్మం. 5. క. వోవగ. చ. బోవగ. ట. మోపని. 6. తిన్నగా. శ. ర. సూర్య. ణోన్నతి. క.

పతిబింబనిభులు = సూర్యబింబమును బోలినవారు; సహస్రకవచకవచనిశ్ఛేదనులు = కర్ణునికవచమును ఛేదించినవారు - కర్ణునికి శత్రువులు; అలం. సహోక్తి, ఉపమ.

క. ఏపట్టునఁ జూపట్టుదురు, రాపట్టున మూఁడుకోటు లమరాంగన ల
ష్టాపదపాత్రనిహితమణి,దీపకళిక లగుచు శ్రీపతి భజించుటకై. 122

టీక. ఆపట్టునన్ = అక్కడ; ఏపట్టునన్ = ఏవైపుచూచినను; అమరాంగనలు = దేవతాస్త్రీలు; అష్టాపద.....కళికలు = బంగారుపళ్లెరములయం దుంచఁబడిన మణిదీపములు కలవారు; చూపట్టుదురు = కన్పించుదురు.

ఉ. దోశ్శమితాది శౌరి తనతొడ్కొనకుండముల్ నిజక్షమాం
తశ్శిలలోన దాఁపఁ బ్రమదా! యొకతీర్థము కుండలాఖ్యమై
దుశ్శకునాదిసంజనితదోషశతంబు హతంబుసేయు నం
భశ్శుచితన్ బ్రసిద్ధముగుఁ బన్నగశాయికి నీశుదిక్కునన్. 123

టీక. ప్రమదా! = పార్వతీ! దోశ్శమితారి = భుజశక్తిచే నణింపఁజేయఁబడిన శత్రువులు కలవాఁడైన; తనతొడ్కొన=తాను ధరించిన; [తొడవిన - అనుటకు 'తొడ్కొన' స్వతంత్రప్రయోగము.] నిజ.....లోనన్ = తన నివాసభూమిలోని రాతినడుమ; కుండలాఖ్యమై = కుండలతీర్థమను పేరు కలదై; దుశ్శకు.....శతంబున్ = చెడ్డశకునము మొదలగువానివలనఁ గలుగు నూరులకొలఁది దోషములను; అంభశ్శుచితన్ = తీర్థజలపరిశుద్ధిచేత; ఈశుదిక్కునన్ = ఈశాన్యభాగమున.

క. వరసింహమధ్య! యచ్చో,నరసింహుఁడు కుంజరాశనతఁ దాల్చుట [1]య
చ్చెరు వద్దేవుఁడు నిజమం,త్రరాజపూజైకతానతాయుతుఁ బ్రోచున్. 124

టీక. వరసింహమధ్య! = సింహరాజముయొక్కమధ్యమువంటి మధ్యముకల పార్వతీ! కుంజరాశనతఁ దాల్చుట = రావిచెట్టురూపుధరించుటయు, ఏనుఁగును భుక్తిగాగ్రహించురూపమును (సింహరూపమును) ధరించుటయు;) [ఇచట 'కుంజరాశనతన్ = అశ్వత్థముచేత' అని పూర్వటీక; అది సరికాదు.] అచ్చెరువు = ఆశ్చర్యము. నరసింహుఁడు సింహస్వరూపుఁడగుటచే గజభోక్తృత్వమును పొందుట సహజమేకాని యాశ్చర్యము కాదు; ఇచట విరోధము; అయినను 'కుంజరాశనతఁ దాల్చుట = రావిచెట్టురూపుదాల్చుట' అను శ్లేషమూలకార్థాంతరమును గ్రహించుటవలన ఆ విరోధము పోవును. అద్దేవుఁడు = ఆనరసింహుఁడు; నిజ.....తాయంతున్ = తన మంత్రమును పూజించుటయందు ఏకాగ్రత(పట్టుదల) కలవానిని; పోచున్ = కాపాడును. అలం. విరోధాభాసము.

క. ఓరాజవదన! యచటన, నీరాజన *మబ్జనాభునికి నీనున్నా
రేరాళము హరివల్లభ; లారామలఁ గొల్వవలయు నయకాములకున్. 125

టీక. ఓరాజవదన!=చంద్రునిఁబోలు ముఖము కల పార్వతీ! నీరాజనలు=హారతులు; ఏరాళము=లెక్కకుమిక్కిలిగా; హరివల్లభలు = విష్ణుప్రియలు; ఈనున్నారు = ఈయ సిద్ధముగనున్నారు. ఆరామలన్ = ఆస్త్రీలను; అయకాములకున్ = శుభములుకోరువారికి; [కోరువారని యభిప్రాయము.] కొల్వవలయున్.

శా. అంశేందూద్వహదేవి! హ్రీంకృతిధృవంబై యున్న [2]యచ్చోటికిన్
ద్రింశచ్చాపమితోర్వి [3]నుత్తరమునం దీపించు తీర్థంబు మున్

---

1. క. నచ్చేరువ. చ. యచ్చెరువద్దే. * శ. ర. మబ్జ. క. లబ్జ. 2. క. నచ్చో. ట. యచ్చో. 3. ట. యంతోర్వి.

భ్రంశం బొందక వెన్కఁ దత్సలిలధారఁ గూడెఁ బుష్పావళీ
సంశుద్ధాంబువు; లాయెడం దగు జపస్నానార్హదానక్రియల్. 126

టీక. అంశేందూద్వహదేవి! = చంద్రకళను వహించిన శివునికి (నాకు) భార్యవైన పార్వతీ! హ్రీంకృతిధ్రువంబై = హ్రీంకారబీజముతో స్థిరమై; త్రింశచ్చాపమితోర్విన్ = ముప్పదివింట్లదూరమున; తీర్థంబు = ఒకానొకతీర్థము; దీపించుఁ = ప్రకాశించును; భ్రంశంబు, ఒందక = పాడైపోక; వెన్కఁ = పిదప; తత్సలిలధారఁ = ఆ తీర్థపునీటిప్రవాహముతో; పుష్పావలీసంశుద్ధాంబులు = పూలతో పవిత్రమైన జలములు; ఆ యెడఁ = అచ్చోట; జపస్నానార్హదానక్రియల్ = జపము, స్నానము, తగినదానములు మొదలగు పనులు; తగుఁ = చేయఁదగును.

సీ. భరమానుతఱిఁ దోడుపడ వచ్చుగతిఁ గేలితోఁ గరమూలజద్యుతులు సాఁగ
నెలకులంబులచల్వ నేర్చు నవార్కాంశు లనఁ గపోలముల దీపాంశు లంటఁ
గొడిఁబట్టుకాళిమాంకురపుమేఘములకు మెఱుఁగులై చూపుఁగ్రొమ్మించు లలర
స్నేహంబు పాత్రనిష్ఠ [2]మగుట కుబ్బుపగిదిఁ బాలెండ్లు నిబ్బరము[3]నిక్క
తే. [4]హరికిఁ బలువంకలను దగ నగ్రవీథి, నిలిచి శతకోటిసంఖ్యల నియమపరత
నారతు లొసంగు దివ్యకన్యకలు ధన్య,మతులు క్రీడింతు రయ్యుత్తమస్థలమున. 127

టీక. భరము, ఆనుతఱిఁ = ఆరతిప్పళ్ళెరముల బరువును మోయునప్పుడు; కేలితోఁ = విలాసముతో; కరమూలజద్యుతులు = చంకల నిగ నిగని వెలుఁగులు; సాఁగఁ = వ్యాపింపఁగా; నెలకులంబులచల్వ = చంద్రసమూహముల చల్లఁదనమును; నేర్చు = అభ్యసించు; నవార్కాంశులనఁ = క్రొత్త (ఉదయకాలపు) సూర్యకిరణములో యనునట్లు; కపోలములఁ = చెక్కిళ్లపయి; దీపాంశులు = ఆరతిచ్చు దీపములకాంతులు; అంటఁ = అంటుకొనఁగా; కొడిఁబుట్టు = దీపపు చివఱిభాగమున పుట్టు; కాళిమాంకురపు మేఘములకుఁ = నల్లఁదనపు మొలకలనెడి మేఘములకు; మెఱుఁగులై = మెఱుపులై; చూపుఁగ్రొమ్మించులు = చూపు లను క్రొత్తమెఱుపులు; అలరఁ = ప్రకాశింపఁగా; స్నేహంబు = నూనె, మైత్రియు; పాత్రనిష్ఠమగుటకుఁ = తగిన ప్రమిదయందుంచుటకును, తగినవారియెడ నుంచుటకును; ఉబ్బుపగిదిఁ = పొంగునట్లు; నిబ్బరమునిక్కఁ = మిక్కిలియబ్బఁగా; హరికిఁ = విష్ణువునకు; పలువంకలను = అన్నివైపులను; అగ్రవీథిఁ = ఎదుటను; నియమపరతఁ = నియమమందలి ఆసక్తితో; ఆలం. ఉపమ.

ఉ. [5]గోపిక యోర్తు తొల్లి హరిఁ గూర్చి తపం బొనరింప దాని ని
ష్ఠాపరతఁ బదిం గరఁగి శార్ఙ్గియుఁ దోఁచినఁ జూచి వేడ్కతో
నా పసిగాఁపుపూపవయసాకె త్రిలోకవిమోహనక్రియా
రోపనిరూపణం బగు సరోరుహలోచనురూపుఁ జూచుచున్. 128

టీక. ఓర్తు = ఒకతె; తొల్లి = పూర్వము; దానినిష్ఠాపరతఁ = ఆమెనియమమునందలి ఆసక్తివలన; మదిఁ, కరఁగి = మనస్సున జాలిపొంది; తోఁచినఁ = ప్రత్యక్షము కాఁగా; ఆ, పసిగాఁపుపూపవయసాకె = పసులనుగాచు చిన్నివయలాడి - గొల్లపడుచు; త్రిలోక.....నిరూపణంబగు = మూఁడులోకములను మోహింపఁజేయుటను రూపించు; సరోరుహలోచనురూపుఁ = విష్ణునిస్వరూపమును; చూచుచున్; తరువాతిపద్యముతో సమన్వయము.

---

1. చ. బుట్ట. 2. క. మాటకునుబ్బు. 3. చ. సిక్క. 4. చ. హరిసెలవంకబలువంక. ట. హరికి సెలవంక. 5. చ. గోపిని.

తే. వైషమేషవవిషమేషుశోషణమున, వేష మొకరీతిగా నిర్ని మేషనయన
యగుచునెరగొంటఁ గదలనిపొగరుమీను,దోయిఁజూపట్టు సుప్తసింధువునుబోలె.

టీక. వైషమే.....శోషణమునక = బేసిసంఖ్యబాణములుగల మన్మథుని బాధను కలిగించు బాణములవల్ల చిక్కిపోవుటచేత; [విషమేషు=బేసిబాణములవలని' అని పూర్వటీక;] వేషము=(తన)రూపు; ఒకరీతి, కాక = వేఱుగా మాఱిపోఁగా; నిర్ని మేషనయన, అగుచున = ఱెప్పపాటులేని కన్నులు కలదగుచు; ఎర, గొంటక = ఆహారము తీసికొనుటచే; కదలని = నిలుకడగల; పొగరుమీనుదోయిన = మత్తుగొన్న రెండుచేఁపలతో; చూపట్టు = కన్పించు; సుప్తసింధువునుబోలెన =కదలికలేని నదివలె.

ఆ గొల్లపడుచు విష్ణునిజూచి, మోహపరవశమయి రెప్పవాల్పక చూచుచు నట్లే యుండిపోయెను; అప్పుడామె కన్నులు కదలికలేని రెండు చేఁపలవలెను, ఆమె చలనములేని నదివలెను ఉండెనని భావము. (ముందుపద్యముతో అన్వయము.) అలం. ఉపమ.

తే. క్లేశపాశంబుతోఁగూడఁ గేశపాశ, [1]మురల బ్రహ్మావతంసుండు కరుణ నిచ్చు
నీవి యెఱుఁగక యొక్కింత నీవి జాఱఁ, దచ్చరణములు మది నంట మచ్చెకంటి.

టీక. క్లేశపాశంబుతోఁగూడన = కష్టములనెడి త్రాళ్లతోఁగూడ; కేశపాశము = వెండ్రుకల ముడి; ఉరలన = వీడగా; ['ఉరులన = జాఱఁగా' అని పూర్వటీక.] మచ్చెకంటి = చేఁపలవంటి కన్నులు కల యా గోపిక; బ్రహ్మావతంసుండు = నెమిలిపించము అవతంసముగాఁ గల కృష్ణుఁడు; కరుణన = దయతో; ఇచ్చు, ఈవి, యెఱుఁగక = ఇచ్చు దానము (వరము)ను తెలిసికొన లేక; ఒక్కింత = కొంచెము; నీవి, జాఱన = పోకముడి జాఱిపోఁగా; తచ్చరణములు = శ్రీకృష్ణుని పాదములు; మది నంటన = మనసునందు నిలువఁగా; ముందుపద్యమున నన్వయము.]

ఆ గొల్లపడుచు శ్రీకృష్ణునిఁజూచి పరవశయగుటచే ఆమె జుట్టుముడి వీడిపోయెను; కట్టువస్త్రము పోకముడి కొంత జాఱిపోయెను. ఆమె కృష్ణునిపాదములను మనమున ధ్యానించుచు నట్లే నిలిచిపోయెను. అలం. సహోక్తి, అనుప్రాసము.

సీ. ఊరకుండినఁ జూచి యొక్కింత నగి కృష్ణుఁ డిదియేమి నీవన్న నిందువదన
కుంచితావయవభంగురవృత్తిఁ దత్పాదబిసరుహాంబులు కేల బిగియఁబట్టి
మచ్చిత్తహారము లో మధువైరి! నీపాదవనరుహాంబులు వీని పదలఁజాల
వీనిలావణ్య మీవేష[2]భూషణముగా నస్మత్కరార్దితం బగుట నడుగుఁ

తే. గవ యిది సలాంఛనం బగుఁగాత యనుడు, నట్ల యగుఁగాక ! సర్వంబు నతివ! నీవ
నంబరవు ముక్తకేశివి నఖిలభూష,ణాంచితాంగివినై యుండు మనియె శౌరి !131

టీక. ఒక్కింత, నగి = కొంచెము నవ్వి - చిఱునవ్వునవ్వి; ఇదియేమి నీవు?, అన్నన = నీవిట్లూరకుండి యుంటివేమి? అనిపల్కి; ఇందువదన = చంద్రునివంటి ముఖముకలగోపిక; కుంచితా... వృత్తిన =ముడుచుకొనిన అవయవములతో వంగు పద్ధతిని; ['వంపఁబడిన అవయవములయొక్క వంకర తోడివ్యాపారముతో అని పూర్వటీక.] తత్పాదబిసరుహాంబులు = శ్రీకృష్ణునిపాదపద్మములను; కేలన, బిగియఁబట్టి = చేతులతో గట్టిగా పట్టుకొని; ఓ మధువైరి! = ఓశ్రీకృష్ణా! నీపాదవనరుహాంబులు = నీ పాదపద్మములు; మచ్చిత్తహారములు = నామనస్సును ఆకర్షించునవి; వీనిలావణ్యము = ఈపాదముల చక్కదనము; ఈవేషభూషణముగాన = ఈవేషమే అలంకార మగునట్లు; అస్మత్కరార్దితంబగుటన = నాచేతులతో పీడింపఁబడుటచేత; అడుగుఁగవ, యిది=ఈ నీ పాదద్వయము; సలాంఛనంబు = చిహ్నలతోఁగూడినది; అనంబరవున = వస్త్రములేనిదానవును; ముక్తకేశివి = జుట్టు విరియఁబోసికొన్న

---

1. చ. మురుల. 2. చ. భూషణముగ నా కస్మ.

దానవు; అఖిల.....తాంగివిశై = నగలన్నింటితో నలంకరింపఁబడిన దేహము కలదానవును అయి; ఉండుము.

తే. అదియు నట్ల యగుచు నభిరామమూ ర్తియై, తనపసిండిజడలు దలఁగఁ ద్రోచి
యానతార్థ[1]మూ ర్తియై క్షేత్రమునకు నీ, శాన్యమున వసించుఁ [2]జంద్రవదన !

టీక. అదియుఁ = ఆ గోపకన్యయును; అభిరామమూ ర్తియై = మనోహరమైన దేహముకల దయి; తనపసిండిజడలు = తనజడగంటలు (జడవేసికొనునప్పుడు ఉపయోగించునవి) తలఁగఁ ద్రోచి = విడిచిపెట్టి; ఆనతార్థమూ ర్తియై = సగముశరీరమును వంచినదై - వంగి యున్నదై.

క. ఆమహనీయ క్షేత్రశి,ఖామణిపైఁ బివడఁ బర్వోఁ గామిని! నానా
భూములను నిగిడి మదగజ,భ్భైమి బహుళలహరిగహనభయదాకృతియై. 133

టీక. ఆ, మహ.....మణిపైఁ = క్షేత్రరాజమగు నా పాండురంగక్షేత్రముపై; నానా భూములను = అన్నిభూముల (ప్రదేశముల) యందు; నిగిడి = చొచ్చి; మదగజభ్భైమి = మదించిన ఏనుఁగులకును భయముకొల్పునది - భ్భైమినది; బహుళలహరి గహనభయదాకృతియై = ఎక్కువైన ప్రవాహములను నడవిచే భయమును కల్గించు నాకారముకలదయి; పర్వెఁ = వ్యాపించెను.

సీ. జడధి చల్లిన గంధవొడి నేత్రములఁ బడ్డగతిఁ [3]దామరల పరాగంబు గ్రమ్మఁ
[4]దదితరక్షేత్రముల్ తమయందు నిలుపున్న నొడ్డించుటలువోలె [5]నూర్మ్తు లెసఁగఁ
బంకదంభమునఁ బొప[6]ముల మ్రింగిన నీటి పెద్దనవ్వులలీల ఫేన [7]మలరఁ
బెలివాహినులమీఁదఁ బెరిగిన ఋత్సరావేశంబు లన గ్రాహవికృతు లడర
తే. [8]భానుభూమైక జనిభూమి భ్భైమి నడచి, యమ్మహాక్షేత్ర మటఁ డాసి యధికభీతిఁ
జొరక గిరిరుద్ధగతి యైనకరణి ఘూర్ణ,నంబు నొందుడు శ్రీజగన్నాథుఁ డెఱిఁగి.

టీక. జడధి=జలధి-సముద్రము; పరాగంబు=పుప్పొడి; తమయందుఁ, నిలుమన్నఁ=తామున్న చోట్లయందు నిలువవలెనని బలిమాలఁగా, ఒడ్డించుటలువోలెఁ = దాఁటిపోవుటలువలె, [ఒడ్డించుటలు= చాఁగించుటలు అని పూర్వటీక.] ఊర్మ్తులు = అలలు; ఎసఁగఁ = ప్రకాశింపఁగా, పంకదంభమునఁ = బురదయొక్కఁ బొద్ధత్యమున; నీటిపెద్దనవ్వులలీలఁ = నీటియొక్క అట్టహాసములవలె; ఫేనము, అలరఁ = నురుగు ప్రకాశింపఁగా; ఋత్సరావేశంబులు = ఈర్ష్యయొక్క ఆక్రమణములు - ఈసు కలుగుటలు; గ్రాహవికృతులు = జలచరముల వికారములు; అడరఁ = వ్యాపింపఁగా; భానుభూమి = శివుని స్థానము జన్మస్థలముగాఁగలది - శివునివలన పుట్టినది. ['సూర్యునియొక్క (లేక) ప్రకాశములయొక్క ఆధిక్యమునకు ముఖ్యమయిన జన్మస్థానము' అని పూర్వటీక.] నడచి = కదలి - ప్రయాణముచేసి; అధికభీతిఁ = మిక్కిలి భయముతో; చొరక = (క్షేత్రమును) ప్రవేశింపక; గిరి రుద్ధగతియైనకరణిఁ = కొండచే అడ్డుకొనఁబడినదానిరీతిని; ఘూర్ణనంబుఁ, బొందుడుఁ = తిరుగుడుఁ బాటును (వెనుకకు మళ్లుటను) పొందఁగా; శ్రీజగన్నాథుఁడు=విష్ణువు: ఎఱిఁగి=తెలిసికొని; అలం.ఉపమ.

ఉ. వీటిఁ గుఱించి పల్కఁ బిను మేటికి నీభయ మో శుభాంగి ! యె
ప్పాట భవత్సమాన మగుపాటి సరిన్నికరంబు లేదు ; వాఁ
పాటప మొప్ప మత్పదముపైఁ బ్రవహింపు మదాజ్ఞ నన్న న
చ్చోట సపాటమై కడలిజోటియుఁ గొల్వె నిజప్రవాహమున్. 135

---

1. చ. ట. ధాత్రి. 2. చంద్రవదన. 3. చ. దామెర. 4. క. తదిత. 5. చ. నొరుగు. 6. చ. ములు. 7. క. మమర. చ. మలర. 8. చ. భామ.

టీక. ఎప్పాటక్ = ఏవిధమునను; భవత్సమానమగుపాటి = నీతోసరియగు ప్రమాణముగల; సరిన్నికరంబు = నదీసమూహము; లేదు; మదాజ్ఞక్ = నా ఆజ్ఞవలన; మత్పదమువైక్ = నా అడుగు పయి; వాశిపాటవము, ఒప్పక్ = జలసమృద్ధి ప్రకాశింపఁగా; సపాటమై = మట్టమయి; కడలిజోటి యుక్ = సముద్రమునకుభార్యయగు భైమీనదియు; నిజప్రవాహముక్ = తనపారుదలను; అచ్చోటక్ = ఆవిష్ణుపాదమున; కొల్పెక్ = వ్యాపింపఁజేసెను.

తే. క్షేత్రమున భైమి కల్పి పొల్చినప్రదేశ,మున జనాభీష్ట[1]దము నాద్యమును జతుర్ముఖాదిసేవ్యంబు నగు నృసింహాఖ్యతీర్థ, మమరుఁ [2]త్రింశద్ధనుఃప్రమాణమున మెఱసి.

టీక. జనాభీష్టదము = జనులకోరికలను నెఱవేర్చునది; ఆద్యమును = మొదటిదియు - ప్రధానమైనదియు; చతు.....సేవ్యంబుక్ = బ్రహ్మాదులచే సేవింపఁబడునదియు; త్రింశ..... ప్రమాణమునక్ = ముప్పదివిండ్లలోఁతున; మెఱసి = ప్రకాశించి; అమరుక్ = వెలయును.

సీ ఉక్కుఁగంబము [3]వ్రచ్చి యుదయించె నేదేవుఁ డరణి నుద్భవ [4]మొందు నగ్నికరణి
వాలారుగోరు [5]పెక్కగాలాముచేసె నే జేజే*హిరణ్యాసుశిశుకమునకు
భక్తిపృద్ధుఁడుగాఁగఁ బాటించె నేవేల్పు ప్రహ్లాదుఁ గడుఁ బాలపండ్లనాఁడ
నిజసింహాతకుఁ దగ సుజనహృద్గుహాలందుఁ గ్రీడించె నే త్రిలోకీ నియంత

తే. యా నృహార్యక్షవర్యుండు యక్షపతీ, ఖచరగంధర్వకిన్నరగ్రామణీశి
రోమణి [6]నిఘృష్టచరణసరోజుఁ డందు, నుండు ముప్పది రెండు [7]బాహువులు గలిగి.

టీక. ఉక్కుఁగంబము = ఉక్కుతోఁజేయఁబడిన - లేదా - ఉక్కువలెగట్టిదగు స్తంభమును; వ్రచ్చి = చీల్చుకొని; ఏదేవుఁడు = ఏనృసింహుఁడు; ఆరణిక్ = నిప్పుకల్గించుకట్టెనుండి; ఉద్భవ మొందు = పుట్టునట్టి; అగ్నికరణిక్ = అగ్నివలె; ఉదయించెక్ = పుట్టెనో; వాలారుగోరు = వాఁడి మొనగల గోరిని; ఏజేజే = ఏదేవుఁడు; హిర.....మునకుక్ = హిరణ్యకశిపుని ప్రాణ మను చేఁప పిల్లకు; పెన్గాలాము, చేసెక్ = పెద్దగాలాముగా నొనరించెనో; ఏవేల్పు = ఏదేవుఁడు; కడుక్, పాలపండ్లనాఁడ = మిక్కిలి పాలదంతముల పిన్నవయస్సుననే; ప్రహ్లాదుక్; భక్తిపృద్ధుఁడుగాఁగక్ = భక్తిచే ముసలివాఁడగునట్లు; పాటించెక్ = కలిగించెనో - కూర్చెనో; నిజసింహతకుక్ = తన సింహత్వమునకు; తగక్ = తగునట్లు; సుజనహృద్గుహాలందుక్ = సుజనులహృదయము లను గుహాలందు; ఏ, త్రిలోకీనియంత=మూఁడులోకములను ఆజ్ఞాపించు ఏవిష్ణువు; క్రీడించెక్ =ఆఁటలాడెనో; ఆనృహార్యక్ష వర్యుండు = ఆనృసింహదేవుఁడు; యక్ష.....సరోజుఁడు = యక్షులు, పక్షులు, ఖచరులు, గంధర్వులు, కిన్నరులు మొదలగువారిలో శ్రేష్ఠుల శిరస్సులందలి మణులచేత ఒఱియఁబడిన పాదపద్మములు కలవాఁడు. ['ఘృష్టి = వెలుఁగులు గల' అని పూర్వటీక.] అలం. ఉపమ, రూపకము.

శా. ఆకుంభప్రభవుం డొకానొక తపం బత్యుగ్రతం జేసి ము
న్నో కుంభస్తని! యాజలాంతరమునం దున్పంగ నే దివ్యలిం
గాకారంబున [8]నిల్తు; నట్టిదె యగస్త్యఖ్యాతతీర్థంబు త
ద్వ్యాకోచాకృతి సప్తసప్తతికరాయామావృతిం జెన్నగున్. 138

టీక. ఆ కుంభప్రభవుండు = ఆ యగస్త్యుఁడు; ఓకుంభస్తని! = కడవలవంటి స్తనములుకల ఓ పార్వతీ! ఆ జలాంతరమునందుక్ = ఆ నృసింహతీర్థజలమధ్యమున; ఉన్పంగక్ = ఉంచఁగా;

---

1. క. దమనా. చ. దమునా. 2. క. త్రింశద్ధను. 3. చ. నందు. 4. చ. మందు. 5. చ. మేల్. *హిరణ్యాక్షి. శ. ర. 6. క. మణీఘృష్టిచరణ. చ. మణినిఘృష్టచరణ. ట. ఘృణీఘృష్టచరణ. 7. క. బాహులనుహువులు. బా చ. 8. క. నిల్చు. చ. నిల్తు. 9. చ. ఖ్యాంక.

ఏక్ = నేను; తాల్తున్ = ధరింతును; అగస్త్యాఖ్యాకతీర్థంబు = అగస్త్యతీర్థమను పేరుగల తీర్థము; తదాఖ్యోచాకృతి = దాని విస్తరించిన యాకారము; సప్త.....వృతిక్ = డెబ్బదియేడు చేతుల విరివిగల యావణముచేత; చెన్నగున్ = ప్రకాశించును.

మ. నవనీతప్రియుఁ గొల్చి విష్ణుపతి తన్మంత్రాంగతం దాల్చి యే
యవధింబోని గణాధిపత్యపదవిం బ్రాపించి యద్దానిచెం
త వసింపంగఁ దదాహ్వాయంబునన గాణాపత్య మౌనట్టి తీ
ర్థవతంసంబు నగస్త్యతీర్థమున కాద్యం బంద్రు విద్యాధికుల్. 139

టీక. విష్ణుపతి = గణాధిపతి; నవనీతప్రియుఁక్ = శ్రీకృష్ణుని; తన్మంత్రాంగతక్, తాల్చి = అతని మంత్రమున కంగమగుటను పొంది; అవధిం బోని = అంతము(హద్దు)లేని; గణాధిపత్యపదవిక్ = గణములకు అధిపతియగుటను; ప్రాపించి = పొంది; అద్దానిచెంతక్ = ఆ తీర్థముసమీపమున; తదాహ్వాయంబునన = అతనిపేరితో; ఆద్యంబు = మొదటిది - ప్రధానమైనది.

సీ. నగపుత్రి! యట్టి గాణాపత్యతీర్థంబునకుఁ బూర్వమై మజ్జనం బొనర్చి
వారికి మఱి వారివారికిని నపవర్గవర్గంబు నీఁజాలు వారి గలిగి
యచట సంకర్షణాహ్వాయతీర్థరాజంబు వెలయు; నచ్చోట మున్ను హలధరుండు
తీర్థయాత్ర యొనర్చు [1]త్రిమ్మటమై వచ్చి యవగాహవేళఁ బ్రత్యక్షమైన
తే. పాండురంగాధిపతికృపఁ [2]బడసి [3]తద్వ, రాప్తి నిజనామ మత్తీర్థ మధిగమింపఁ
జేసి కార్తార్థ్యమును బొందె; శ్రీసఖుండు,నంద యంతర్హితుండయ్యె నద్భుతముగ.

టీక. నగపుత్రి! = పార్వతీ! పూర్వమై = తూర్పుననున్నదై; వారివారికిక్ = వారిబంధువులకును; అపవర్గవర్గంబుక్ = మోక్షసమూహమును; వారి, గలిగి = నీరు కలిగి; హలధరుండు = బలరాముఁడు; త్రిమ్మటమైక్ = శ్రమతో; అవగాహవేళక్ = స్నానసమయమున; తద్వరాప్తిక్ =అతని వలని వరమును పొందుటవలన - అతనిదయవలన; నిజనామము = సంకర్షణము తనపేరు; అధిగమింప జేసి; పొందఁజేసి; కార్తార్థ్యముంబొందెక్ = కృతార్థతను పొందెను; శ్రీసఖుండుక్ = విష్ణువును; అంద = అక్కడనే.

శా. ఆ సంకర్షణతీర్థరాజమున కాద్యంబై నమద్వేదని
శ్వాసంబై తనదైర్ఘ్యమంతయును బంచాశద్ధనుర్హేయమై
భాసిల్లన్ నిజవారి మజ్జదఖిలప్రాణిప్సితత్యాగదీ
క్షాసన్నద్ధ మనం బ్రసిద్ధి వడయున్ జాబాలితీర్థం బిలన్. 141

టీక. ఆ సంకర్షణతీర్థరాజమునకుక్ = ఆ, బలరామునితీర్థమునకు; ఆద్యంబై = మొదటిదయి - తరువాతిదయి; నమద్వేదనిశ్వాసంబై = నమస్కరించు బ్రహ్మకలదయి; తన దైర్ఘ్యము, అంతయుక్ = తన పొడవంతయును; పంచాశద్ధనుర్హేయమై = ఏబదివిండ్ల కొలంత గలదయి; భాసిల్లన్ = ప్రకాశింపఁగా; నిజ.....సన్నద్ధము = తన నీటియందు మునుఁగుచుండు సమస్తజీవులకోరికలను నెఱవేర్చు నియమమునకు సిద్ధపడునది - తనలో మునుఁగువారి కోరికలను నెఱవేర్చునది; అనన్ =అనఁగా; ఇలన్ = భూమిపై.

క. అత్తీర్థము సంతరమున, వృత్తస్తని! బ్రహ్మతీర్థ[4]విభు వభినుతిసం
పత్తి విలసిల్లు శతదో,ర్వృత్తాకృతి [5]క్రొత్త దానివృత్తం బెల్లన్. 142

---

1. చ. తిమ్మట. 2. క. వడసి. చ. బడసి. 3. చ. త్వద్వ. 4. చ. విభవభి. 5. క. కాంత. చ. క్రొత్త;

టీక. వృత్తస్తని! = గుండ్రని స్తనములు కల పార్వతీ! అతీర్థమునంతరమునన్ = ఆ జాబాలి తీర్థమునకు చేరువను; [అంతరమునన్ = నడుమ - అని పూర్వటీక. అది సరికాదు.] బ్రహ్మతీర్థవిభువు= తీర్థరాజమైన బ్రహ్మతీర్థము; శతదోర్వృత్తాకృతి=నూఱుచేతులకైవారము కలది; దానివృత్తంబెల్లన్ = దాని చరిత్రమంతయును; క్రొత్త=వింతయయినది. ['వృత్తము = ఊనికి' అని పూర్వపుటీక; అది సరికాదు.]

క. అందు వసియించు యదుకుల,నందనసేవావిధాన నందన్మతియై
కుందవిశదరదన! శతా,నందుఁడు [1]వాణీవధూసనాథుం డగుచున్. 143

టీక. కుందవిశదరదన! = మల్లెలవలె చక్కని దంతములుకల పార్వతీ! శతానందుఁడు = బ్రహ్మ; వాణీవధూసనాథుండగుచున్ = సరస్వతీదేవితో కలిసినవాఁడగుచు; యదు.....న్మతియై = శ్రీకృష్ణునిసేవవలన సంతోషించు మనస్సుకలవాఁడై. అలం. అనుప్రాసము.

తే. బ్రహ్మతీర్థంబునకు దండపాణియాశ, కులశిఖరిపుత్రి! దీపించుఁ గలశతీర్థ
మేనుబారల నిడుపున [2]దీను మిగిలి, యదియ యమ్మృతామహాదేవి కాస్పదంబు.

టీక. కులశిఖరిపుత్రి! = పార్వతీ! దండపాణియాశన్ = యమునిదిక్కున - దక్షిణమున; ఏనుబారలనిడువునన్ = అయిదుబారలపొడవున; దీనుమిగిలి=చక్కఁదనముకల్గి; ఆస్పదంబు = నివాసము

తే. బ్రహ్మతీర్థంబుఁ, గలశతీర్థంబుఁ బొగడ, నేర రెవ్వారు చంద్రికాగౌరమయ్యెఁ
[3]దత్పయోధార ముక్తినిధానమునకు, నంజనచ్ఛాయయై తోఁచు టద్భుతంబు.

టీక. చంద్రికాగౌరమయ్యెన్ = వెన్నెలవలె తెల్లనిదయి యున్నను; తత్పయోధార = ఆతీర్థముల నీటిధార; ముక్తినిధానమునకున్ = ముక్తి యను నిధికి; అంజనచ్ఛాయయై = కాటుక వంటి నల్లనికాంతికలదయి - కాటుకయైనదయి; తోఁచుట = కనఁబడుట; అద్భుతంబు = ఆశ్చర్యము. తెల్లగానుండు పయోధార అంజనచ్ఛాయ గలిగి నల్లగా నుండుట అద్భుతము; ఇట్లుండుట విరుద్ధము; అయినను అది ముక్తియను నిధిని కనిపెట్టుటకు కాటుక యగునని రూపింపఁబడుటచే మోఁది విరోధము అపాస్తమగుచున్నది. అలం. విరోధాభాసము.

ఉ. తామరసాక్షి! యందునకు దక్షిణదిక్కున సప్తదోర్మితా
యామ మయాతయామగుణమై యెసఁగున్ బితృతీర్థ మచ్చటన్
దా మొనరించు దానములుఁ దానములఁ [4]గయఁ జేయు సత్క్రియా
స్తోమములై పితృప్రియముఁ జొన్ప సుఖింపుదు రెల్లవారలున్. 146

టీక. తామరసాక్షి! = తామరపువ్వులవంటి కన్నులు కల పార్వతీ! అందునకున్ = దానికి-ఆ కలశతీర్థమునకు; సప్తదోర్మితాయామము = ఏడు చేతుల పొడవుగలది; అయాతయామగుణమై = ఆభుక్తములగు - అభినవములైన గుణములు కలది; పితృతీర్థము; ఎసఁగున్ = ప్రకాశించును - ఉండును; తానములున్ = స్నానములును; సత్క్రియాస్తోమములై = ఉత్తమకార్యముల గుంపులుగా అయి; పితృప్రియమున్ = పితృదేవతలకు ప్రీతిని; చొన్పన్ = కలిగింపఁగా.

ఉ. దానికి దక్షిణాశ వసుధాధరనందన! యొప్పు బ్రహ్మవి
ద్యానిధిసేవితంబు నగహస్తసుమితం బగు చక్రతీర్థ మ
చ్ఛోనలవోకయుంబలె విశుద్ధజలంబులఁ గ్రుంకి మాధవ
ధ్యానముసేయు మానులకు నబ్రములే యపవర్గదుర్గముల్. 147

---

1. చ. వాగ్దేవతా. 2. చ. దేను ట. వీను. 3. క. పయోధర. చ. పయోధార. 4. చ. దగ.

టీక. వసుధాధిపనందన! = పార్వతీ! దక్షిణాశన్ = దక్షిణపుదిక్కున; బ్రహ్మవిద్యానిధిసేవి తంబున్ = బ్రహ్మవిద్య (వేదాంతవిద్య) యం దాతితేటిన పండితులచే సేవింపఁబడినది; నవహస్త మితంబు = తొమ్మిదిచేతుల నిడివి కలది; అచ్చోన్ = అక్కడ; అలవోకయుంబలెన్ = అశ్రమముగ-స్వేచ్ఛగా; క్రుంకి = స్నానముచేసి; మాధవధ్యానము = శ్రీకృష్ణుని ధ్యానమును; అపవర్గదుర్గముల్ = ప్రవేశింపసాధ్యముకాని మోక్షములు; అబ్రములే! = వింతలుకావు; మోక్షములు సుగమములని భావము.

క. చక్రస్తని! తజ్జలములఁ, జక్రాలంకృత శిలానిచయ ముదయించున్
శక్రముఖాఖిల[1]మఖభు, క్చక్రము కొనియాడుఁ దత్పశస్తగుణంబుల్. 148

టీక. చక్రస్తని! = జక్కవలఁబోలు చన్నులు కల పార్వతీ! చక్రాలంకృతశిలానచయము = చక్రముల చిహ్నములు కల రాళ్ల సమూహము; ఉదయించున్ = పుట్టును; శక్ర.....చక్రము = ఇంద్రుఁడు మొదలుగాఁగల దేవతల సమూహము; తత్పశస్తగుణంబుల్ = చక్రతీర్థపు గొప్పగుణములను; కొనియాడున్.

శా. ఆ తీర్థంబునకుం గృతాంతదిశ నాద్యం బార్తివైద్యంబు ల
క్ష్మీతీర్థంబున నొక్కతీర్థము ప్రకాశించున్ రమాదేవి వీ
తాతంకస్థితి నచ్చటం దపము సేయన్ నేర్చికా తొల్లి యా
వైతేయారిభుజాంతరాళమణిసౌధం బెక్కుఁ బెన్మక్కువన్. 149

టీక. కృతాంతదిశన్ = దక్షిణదిక్కున; ఆద్యంబు = తరువాతిది; ఆర్తివైద్యంబు = మనో రోగమునకు మందైనది; రమాదేవి = లక్ష్మీదేవి; వీతాతంకస్థితిన్ = పోయిన సందేహము కలుగునట్లు = సందేహము పోవునట్లు; నేర్చికా = నేర్చియేకదా - నేర్చుకొనుటచేతనేగదా! పెన్మక్కువన్ = మిక్కిలి ప్రేమతో; వైతేయా.....సౌధంబు = రాక్షసవిరోధియగు విష్ణుని వక్షఃస్థలమను మణులు తాఁపిన మేడను; ఎక్కున్. అలం. రూపకము.

సీ. [2]ధూతాఘమైన లక్ష్మీతీర్థమునకు దక్షిణమునఁ గౌమోదకియును బద్మ
మును శంఖమును జక్రమును నిజనామచిహ్నములుగా వెలయుతీర్థములు పొలుచు
మెలఁత! యానాల్గు లక్ష్మీతీర్థ[3]మునుగూడి శక్తిపంచకనామసంప్రయుక్తిఁ
దళుకొత్తు వీనివిస్తారంబు షష్టిహస్తప్రమా[4]ణంబునఁ జాలియుండుఁ
ఆ. బరమపావనంబు పాతకనిర్మూల, నైకకర్మకంబు లోకనుతము
తత్పభావ మసురదమనున కీ యేను, ప్రాణధనము లగుచుఁ బ్రణుతి వడయు.

టీక. ధూతాఘమైన = పాపములను నశింపఁజేయునట్టి; నిజనామచిహ్నములుగాన్ = తమ పేళ్లతోఁ గూడినవిగా; వెలయు = ప్రకాశించు; పొలుచున్ = ఉండును; శక్తి.....యుక్తిన్ = శక్తిపంచకము అను పేరుకలిగి; తళుకొత్తున్ = సొగసుమీఱును; విస్తారంబు = నిడివి; షష్టి..... ణంబునన్ = అఱువదిచేతుల ప్రమాణమున; పరమపావనంబు = మిక్కిలి పవిత్రమైనది; పాతక నిర్మూలనైకకర్మకంబు = పాపములను నశింపఁజేయు ప్రధానమగు పని కలది; లోకనుతము = లోకులచే కొనియాడఁబడునది; అసురదమనునకున్ = రాక్షసులను మర్దించు విష్ణువునకు; ఈ యేను = లక్ష్మీ, కౌమోదకీ, పద్మ, శంఖ, చక్రతీర్థము లను ఐదు తీర్థములును; ప్రణుతివడయున్ = కొనియాడఁబడును.

ఉ. ఆ మధువైరిదివ్యతనువై సకలోన్నతమూర్తియై దశ
వ్యామవిశాలమై పరమమై భువనత్రితయాభిగమ్యమై

---

1. క. మఘు. చ. మఖ. 2. చ. భూతా. 3. క. మున. చ. మును. 4. క. ణంబున. చ ణంబున.

యీ మును విన్న తీర్థముల కెక్కువ చూపుచుఁ బొండరీక మ
హామగుణాభిరామ మనఁగా వినఁగా గనఁగాఁ దగుం[1]దగున్. 151

టీక. ఆనుధు.....తనువై = ఆ విష్ణుని తీర్థస్వరూపమయి; సకలోన్నతమూర్తియై=అన్నిం టను గొప్పస్వరూపము కలదై; దశవ్యామవిశాలమై=పదిబారల నిడివికలదై; భువనత్రితయాభిగమ్యమై= మూఁడు లోకములను పొందఁదగినదయి; ఈ మును విన్న తీర్థములకున్ = ముందు నీవు విన్న యీ తీర్థములన్నింటికంటెను; ఎక్కువ = గొప్పతనమును; అహామగుణాభిరామము = తక్కువకాని గుణ ములచే ఇంపైనది.

సీ. నిడువాలుగనుచూపు నిగిడినచో నెల్ల [2]బీఱెండ రేయెండఁ బెండ్లియాడ
నిశ్వాసపవనంబు నెలకొన్నచో నెల్లఁ బ్రామిక్కునెత్తావు లాముకవియఁ
బొక్కిటితమ్మిపుప్పొడి యొల్కుచో నెల్ల బ్రహ్మాంకురంబులు పాదుకొనఁగ
నడుగులేఁజిగురాకు లంటినచో నెల్ల వివిధతీర్థశ్రేణి వెల్లివొడువ

తే. బర్హ్మామణిబంధ మావెల్చు పచ్చవెదురు, గ్రచ్చకాయలతిత్తియుఁ గంబుశక్తి
గలిగి విహరించుఁ బొండరీకంబునందు, నందులేఁబట్టి ప్రాలేయనగముపట్టి ! 152

టీక. నిడువాలుగనుచూపు =మిక్కిలి వాఁడియైన చూపు; నిగిడినచోట, ఎల్లన్ = వ్యాపించిన ప్రతిస్థలమునందును; బీరెండ = తీక్ష్ణమగునెండ; రేయెండన్ = వెన్నెలను; పెండ్లియాడన్ = కలిసికొనఁగా; [విష్ణువు సూర్యచంద్రనేత్రుఁడగుటవలన అతని చూడ్కులు ప్రసరించినచో ఎట్టిటెండ యయిన, వెన్నెలయయిన కలికొనినవని భావము.] నిశ్వాసపవనంబు = నిట్టూర్పువాయువు; నెలకొన్నచోటు, ఎల్లన్ =నిలిచిన - వ్యాపించిన ప్రదేశమంతయును; ప్రామిక్కునెత్తావులు=వేదవాసనలు; ఆముకవియన్ =ఎక్కువగా ఆవరించుకొనఁగా; [విష్ణువునకు వేదములే నిట్టూర్పువాయువు లగుటవలన వాని వాసన నలు గడలను వ్యాపించినదని భావము.] పొక్కిటి.....చోటు, ఎల్లన్ = బొడ్డుతామరయొక్క పుప్పొడి పడిన ప్రదేశ మంతయును; బ్రహ్మాంకురంబులు = బ్రహ్మలయొక్క మొలకలు - పెక్కుమంది పిల్ల బ్రహ్మలను; వెల్లివొడువన్ =వ్యాపింపఁజేయఁగా. ['ప్రవహింపఁగా' అని శ. ర. అనుసరించి పూర్వటీక.]

[విష్ణువునాభికమలమున బ్రహ్మవుట్టెను; కావున నాభీకమలవుపుప్పొడి పడిచినచోట్లను పెక్కురు బ్రహ్మలసృష్టి జరుగుచున్నదని భావము.]

బర్హ్మామణిబంధము = నెమిలిపురి యను మణులుతాపిన నగ; ఆవెల్చు = ఆలనుత్రోలు; పచ్చ వెదురు = ఆకుపచ్చని (పచ్చి) వెదురుకఱ్ఱ; కంబు, శక్తి=శంఖరూపమగు ఆయుధవిశేషము; నందులేఁ బట్టి = నందుని ముద్దుకుమారుఁడగు కృష్ణుఁడు; ప్రాలేయనగముపట్టి! = పార్వతీ!

వ. అఖిలతీర్థరాజంబగు నమ్మహాతీర్థంబునకు జముదిక్కు [4]నధిక్కృతావిముక్తంబగు ముక్తకేశితీర్థం బఖిలార్థప్రదంబై యుండు. మున్నట్లు వెన్ను నివలను [5]దీర్థాధి పత్యంబును ముక్తిదాయిత్వంబునుం గాంచిన యమ్ముక్తకేశియు నచ్చోట నచ్చ వెన్నెలఁ [6]దొచ్చెంబుచేసి యెసఁగునిసుకదిన్నెలపై నున్నయది యట్లగుటఁజేసి.

టీక. జముదిక్కునన్ = దక్షిణదిశను; ధిక్కృతావిముక్తంబు = (గొప్పతనమున) అవిముక్త క్షేత్రమును తిరస్కరించునది; అఖిలార్థప్రదంబై = కోరిన కోరికల నన్నింటిని నెఱవేర్చునదయి; వెన్ను నివలన = విష్ణువువలన; తీర్థాధిపత్యంబును = తీర్థములకన్నింటికిని యాజమాన్యంబులు; ముక్తి

---

1. ట. మహిన్. 2. చ. బేరెండ. 3. క. వేల్పు. 4. చ. నాధిక్కృతా. 5. క. దీర్థాపత్యం. చ. తీర్థాధిపత్యం. 6. చ. దుచ్ఛంబు.

దాయిత్వంబును = మోక్షమునొసంగుటను; కాంచిన = పొందిన; అచ్చవెన్నెలన్ = పండువెన్నెలను; తొచ్చెంబుచేసి = తిరస్కరించి;

క. పులినోపరితలగత నా,తలోదరిని శిథిలవసనథమ్మిల్ల మహో
జ్జ్వలభూషణభూషిత ని,శ్చలపదవీప్రద భజింపఁజను గుహాజననీ ! 154

టీక. పులినోపరితలగతన్ = ఇసుకతిన్నెపయి నున్నదానిని; తలోదరిన్ = సూక్ష్మమధ్యయగు స్త్రీని; శిథిలవసనథమ్మిల్లన్ = వీడిపోయిన కేశబంధము, పోకముడియు కలదానిని; మహోజ్జ్వలభూషణ భూషితన్ = మిక్కిలి ప్రకాశించు నగల నలంకరించుకొన్నదానిని; నిశ్చలపదవీప్రదన్ = మోక్షపదవి నిచ్చుదానిని - ముక్తకేశిని; గుహాజననీ! = కుమారస్వామికి తల్లివగు పార్వతీ!

శా. భక్తుం డెవ్వఁడు ముక్తకేశికఁ[1]బయఃపానంబు గావించి ని
ర్ముక్తక్లేశకు ముక్తకేశికిఁ [2]గరంబుల్ మోడ్చి సత్యామన
స్సక్తుం గన్గొను, వాఁడు గన్నయదివో జన్మంబు [3]మైదాల్చియున్
ముక్తుం డాతఁడు భావికాలజనవంబుల్ వానికిం బూజ్యముల్. 155

టీక. ముక్తకేశికన్ = ముక్తకేశితీర్థమున, పయఃపానంబు; గావించి = నీరు గ్రోలి; నిర్ముక్త క్లేశకున్ = క్లేశములను నశింపఁజేయునట్టిదానికి; కరంబుల్ మోడ్చి = చేతులుజోడించి - నమస్కరించి; సత్యామనస్సక్తున్ = సత్యభామకు ప్రియుఁడగు శ్రీకృష్ణుని,కన్గొనున్ = చూచునో; వాఁడు; కన్నయదివో = ఎత్తినదేకదా ! మైదాల్చియున్ = శరీరమును ధరించియున్నను; ఆతఁడు, ముక్తుండు= ఆతఁడు మోక్షమును పొందినవాఁడేయగును; వానికిన్ = అట్టివానికి, భావికాలజననంబుల్ = పునర్జన్మములు; పూజ్యముల్ = పూన్యములు - కలుగవని యర్థము.

చ. హరి మును సంగమాహ్వాయ[4]మహాసుర నాసురవృత్తిఁ ద్రోచి పే
[5]రురవడి వానిపై నడుగు లూఁదఁ దదంకము లెట్టిచోట గో
చరముగుచూడ్కి కా స్థలముసన్నిధి [6]పెన్నిధి; వాని పేరిటం
బరఁగెడు[7] తీర్థ మొప్పుఁ గలభాషిణి! యీషణశోషణస్థితిన్. 156

టీక. హరి=కృష్ణుఁడు; మును=పూర్వము; సంగమాహ్వాయమహాసురున్ = సంగముఁడను పేరి గొప్ప రాక్షసుని; ఆసురవృత్తిన్, ద్రోచి = క్రూరముగా పడఁద్రోసి; పేరురవడిన్ = మిక్కిలి వేగముగా; అడుగులు, డోఁదన్ = పాదములను మోపగా; చూడ్కికిన్ = చూపునకు; తదంకములు= ఆ పాదముల చిహ్నములు; ఎట్టిచోటన్, గోచరమగున్ = కనఁబడునో; ఆ స్థలముసన్నిధి = ఆస్థలము యొక్క సాన్నిధ్యమే; పెన్నిధి = పెద్దనిధియైనది; వాని పేరిటన్, పరఁగెడు=ఆ సంగమాసురుని పేరిట నున్న; ఈషణశోషణస్థితిన్ = దారేషణ, ధనేషణ, పుత్రేషణ యను మూఁడు ఈషణ(కోరిక)లను నశింపఁజేయునట్టిరీతిని; ఒప్పున్ = ప్రకాశించును.

క. ప్లావితభూతల యగు/పు,ష్పావతి యను నేఱు [8]గలియఁ బావనమై యో
దేవీ! సంగమతీర్థం, బావిర్భూతాఖిలాద్భుతార్థత వెలయున్. 157

టీక. ప్లావితభూతల = ఆవరింపఁబడిన భూప్రదేశము కలది - భూమియందు వ్యాపించినది; కలియన్ = తనతోఁజేరఁగా; పావనమై = పవిత్రమై; ఆవి.....ర్థతన్ = సమస్తములగు నద్భుతములను పుట్టించురీతిని; వెలయున్ = ప్రకాశించును.

---

1. క. పయఃి. చ. బయఃి. 2. క. కిగరం. 3. క. మేఁ. ట. మై. 4. చ. సమరాసుర. 5. చ. రురువడి. 6. చ. సన్నిధి. 7. చ. గినతీ. 8. క. గలయు.

గాక్, డిగి=కర్ణప్రదేశమార్గమున లోనికి దిగి; బోధభూజసేచనము, ఒనరించుటక్=జ్ఞానమను వృక్షమును తడుపుటచేత; సఫలసంభ్రములై = తీరిన సందేహము కలవారయి; సమయూరరాజవాహనమునగక్ = నెమలి వాహనముగాఁ గల కుమారస్వామితో కూడుకొన్నట్లుగా - కుమారస్వామితోఁ గూడ; అబ్ధి జలము, అను = సముద్రపునీటిని త్రాగు; ఘనంబులలీలక్ = మేఘములవలె; అలం. ఉపమ.

సీ. జాలపాదము నంఘ్రిఁ గీలితంబగు సితాబ్జముభాతిఁ గుంచె హస్తమునఁ [1]గ్రాల
బిరుదంబుఁ బొగడుశ్రీశ్వరుశంఖ మనఁజాలి తన్నామముఖరతం ధర దనర్ప
రజతాద్రికూటగర్జత్కాళికాకృతి బృహదంసమున నిడ్డ మహాతి పలుక
నిగిడి సుషుమ్న యీనిన పిల్లవెలుఁగులవడువున నెఱిసంజజడలు నిక్కఁ
తే. దెగినచుక్క ధరణికి నేతెంచుకరణిఁ, దరణిజిత్ప్రభతో మేఘసరణి డిగ్గి
నందనీట శతానందనందనుండు, మజ్జనంబాడి బాలేందుమౌళిఁబాడి. 172

టీక. జాలపాదమునంఘ్రిక్ = హంసపాదమునందు; కీలితంబగు = లగ్నమై యున్న; కుంచె= చామరము; సితాబ్జముభాతిక్ = తెల్లతామరవలె; క్రాలక్ = ప్రకాశింపఁగా; [నారదుని యెట్టినిచేతి యందు తెల్లని చామరము కలదనియు, అది హంసపాదమున చిక్కుకొనియున్న తెల్లతామరభూవువలె ప్రకాశించుచున్నదనియు భావము.] బిరుదంబుక్, పొగడు = సామర్థ్యమును, కొనియాడు; శ్రీశ్వరు శంఖము, అనఁజాలి = విష్ణుని పాంచజన్యమనఁదగి; తన్నామముఖరకంధర = ఆవిష్ణునామస్మరణచేఁ బ్రతిధ్వనించు కంఠము; [నారదుఁడు విష్ణునామస్మరణ చేయుచుండఁగా అతనికంఠము పూరింపఁబడిన పాంచజన్యమువలె ప్రకాశించుచున్నదని భావము.] రజతాద్రికూటగర్జత్కాళికాకృతిక్ =కైలాసపర్వతము చరియయందు ఊఱుముచున్న కాఱుమబ్బువలె; బృహదంసమునక్ = గొప్పమూఁపుపయిని; ఇడ్డ=ఉంచిన; మహాతి, పలుకక్ = మహతియను వీణ ధ్వనిచేయఁగా; [నారదుఁడు కైలాసమువలెను, అతనిమూఁపు చరియవలెను, మేళవించిన వీణ, ఊఱుముచున్న కాఱుమబ్బువలెను ఉన్నవని భావము.] నిగిడి = విజృంభించి; సుషుమ్న = సుషుమ్న యను నాడి [నాడులు మూఁడు - అవి ఇడ, పింగళ, సుషుమ్న అనునవి. సుషుమ్న యిడా, పింగళల నడుమనుండునది.] ఈనిన = ప్రసవించిన; పిల్లవెలుఁగులవడువునక్ = చిన్నకాంతులవలె; నెఱిసంజజడలు = సంధ్యాకాలమువలె ఎఱ్ఱనైన జడలు; నిక్కక్ = వ్యాపించఁగా; [నారదుని దేహముపై తలనుండి వ్రేలాడు జడలు సుషుమ్ననాడి పిల్లలను పెట్టినట్లు ఎఱ్ఱని కాంతులతో ప్రకాశించుచున్నవని యర్థము.] తరణిజిత్ప్రభతోక్ = సూర్యుని మించు కాంతితో; మేఘసరణిక్ = మేఘమండలపుదారినుండి; శతానందనందనుఁడు = బ్రహ్మకుమారుఁడైన నారదుఁడు; నందనీటక్ = కనందానదిజలమున; మజ్జనంబాడి = స్నానముచేసి - బాలేందుమౌళిక్ = చంద్రశేఖరుఁడగు శివుని; పాగడి = కొనియాడి. అలం. ఉపమ.

చ. తటపుటబిల్వభూరుహవితానలతానవపుష్పనిష్పత
జ్జటిలమధూళిధూళిభవసారభమార! భ్రమింపఁజొచ్చె ని
చ్చట వనదేవతోద్ధతకుచద్వితయశ్రితయక్షకర్దమ
చ్ఛటలఁ [2]దటాలునక్ వెడలు సారపుఁ [3]దావులత్రోవ లాగుచున్. 173

టీక. తట.....సారభము = ఒడ్డులయందు (ప్రక్కలయందు) న్న మారేడుచెట్లగుంపు యొక్క తీగలనున్న పూవులనుండి రాలుచు, ధారారూపమగు తేనెతుంపులపరిమళము; వన..... చ్ఛటలక్ = వనదేవతల నిక్కిన చనుగవలయందలి యక్షకర్దమముఁబోలిన కాంతులతో; [కర్పూరము, అగరు, కస్తూరి, తక్కోలములు కలిపి నూరిన అంగరాగము యక్షకర్దమము.] [1]తటాలునక్, వెడలు =

1. శ. ర. వ్రేల. 2. ట. దటిల్లనన్. చ. దటాలనన్. 3. క. దావులద్రో. చ. దావులత్రో.

అకస్మాత్తుగా వ్యాపించునట్టి; సారపుతావుల గ్రోవలు = గాఢమైన పరిమళములతోఁ గూడిన దారులందు; ఆగుచుక్ = నిలుచుచు; భ్రమియింపఁజొచ్చెక్ = తిరుగఁజొచ్చినవి! - ఔర! = ఎంతఆశ్చర్యము! (అని నారదుఁ డనుకొనుచున్నాఁడు. ముందు అయిదు పద్యములును నారదకృతవర్ణనరూపములే.] అలం. ఉపమ.

తే. ఉచితనేపథ్యయుతలయ్యు నురగసతులు, సిగ్గునిజమౌళిమణిఘ్ణిఘృణివిఘ్నులబ్ధి
నభికసంకేతములకు రే లరిగి యరిగి.తిరుగు మొగమైన చిక్కులతెరువు లివిర!

టీక. ఉరగసతులు = నాగయువతులు; ఉచితనేపథ్యయుతలయ్యుక్ = (అభిసరణమునకు) అనుకూలమగు వేషముతోఁ గూడినవారయినను; రేలు = రాత్రులు; అభికసంకేతములకుక్ = తమ ప్రియుం లేర్పఱచిన రహస్యస్థలమునకు; అరిగి, యరఁగి = పోయి, పోయి; నిగ్గు.....లబ్ధిక్ = (తమ్ము) తెలియఁజేయు శిరోమాణిక్యముల కాంతులవలన; ఆటంకము కలుగుటచే; తిరుగుమొగమైన = వెనుకకు తిరిగిపోయిన; చిక్కులతెరువులు = చిక్కయినదారులు; ఇవిర! = ఇవికదా! [ఇచట నిగ్గు= స్వాధీనమ్మై యుండెడి' అని పూర్వటీక, అది సరికాదు.] అలం. విషాదనము.

ఉ. వ్యాళకరాళకుంభములు వ్రచ్చుట [1]గ్రుచ్చుటఁబోలెఁ బచ్చిము
క్తాశ్రేలు నఖాగ్రథారలకు నాభరణాచరణం బొనర్ప నీ
శైలగుహాగృహాస్థలులఁ జల్వెడు నిద్దురలౌర! గట్టురా
చూలి వయాళివావురము సూడుకుఁబట్టు మహోగ్రసింహముల్. 175

టీక. గట్టు.....వావురమున్ = పార్వతీదేవికి వాహనమగు సింహమును; సూడుకుఁబట్టు = విరోధించు; మహోగ్రసింహముల్ = మిక్కిలి భయంకరములగు సింహములు; వ్యాళకరాళకుంభములు= దుష్టగజములయొక్క విశాలములగు కుంభస్థలములను; వ్రచ్చుట = చీల్చుట; గ్రుచ్చుటఁబోలెక్ = గ్రుచ్చుకొన్నట్లుగా; నఖాగ్రథారలకుక్ = గోటికొనలమొదలకు; ఆభరణాచరణంబు, ఒనర్పక్ = నగయగుటను పొందింపఁగా; శైల.....స్థలులక్ = మంచుకొండగుహలనెడు ఇండ్లయందు; నిద్దురలు, సల్పెడుక్ = నిద్దురపోవుచున్నవి! ఔర! = ఎంతయాశ్చర్యము! అలం. ఉపమ.

సీ. కాఁబోలు నివి గణగ్రామణి కల్పితానల్పవిహారగేహాంగణములు
కాఁబోలు నివి చరత్కచరచారుస్తనీ సమ్మర్దగళితభూషాస్రజములు
కాఁబోలు నివి దక్షకన్యాంఘ్రివిన్యాస ధన్యాసకృత్కేళిమాన్యగుహాలు
కాఁబోలు నివి మోదకప్రియప్రబలదంతవ్రాతనిర్భిన్నధాతుఖనులు

తే. తెలియఁ గాఁబోలు నివి వహ్నితిలకచలక, పర్ణనిర్ఘోషసురసరిద్బహుళలహరి
గహనకుసుమాయమానశీకరని[2]హత, శీతలస్ఫాతలోత్థద్రుపోతకములు. 176

టీక. గణ.....హాంగణములు = ప్రమథగణశ్రేష్ఠులు ఎక్కువగా విహరించు నిండ్లముంగిట్లు; చరత్.....స్రజములు = తిరుగుచున్న గంధర్వస్త్రీలరాయిడినల్ల రాలిన అలంకారములగు హారములు; దక్ష.....గుహాలు = పార్వతీదేవి అడుగులుపెట్టుటచేత కృతార్థములును, పెక్కుసారులు క్రీడించుటచే గౌరవింపఁబడినవియు నగు గుహాలు. [ఇచట పూర్వటీకలో 'ధన్యాసకృత్కేళి అనుచెడ సకృత్కేళి అని విడఁదీసి 'ఒకానొకప్పుడు క్రీడించెడి శ్లాఘ్యమయిన గుహాలు' అని అర్థము వ్రాయఁబడినది.] మోదక.....ఖనులు=వినాయకుని బలిష్ఠములగు దంతము లను నీఁటెలచే పొడువఁబడిన జేగురు మొదలగు వాని గనులు; [పూర్వటీకలో ఈపద్యము తొలిపాదమున 'గణగ్రామణి=గణాధిపతి' అని అర్థము వ్రాయఁబడినది; ఈ యర్థమునట గ్రహించిన నీ పాదము పునరుక్తప్రాయమగును.] వహ్ని.....పోత

1. చ. గ్రచ్చు. 2. చ. వాత.

కములు-వహ్నితిలక = అగ్ని తిలకముగాఁ గల శివునియొక్క; చల = కదలుచున్న; కపర్ద = జటా జూటమునందలి; నిర్దోష = దోషములేని - పవిత్రమైన; సురసరిత్ = గంగానదియొక్క; బహుళ = ఎక్కువైన; లహరి = ప్రవాహములనెడి; గహన = అడవియందు. [ఇట ప్రాఁతటీకలో 'ప్రవాహము నందలి అడవిలోని' అని కలదు.] కుసుమాయమాన = పూవులుగా చేయఁబడిన; శీకర = తుంపరల యొక్క; నిపాత = పడుటచే; శీతల = చల్లనైన; క్ష్మాతల = భూమియందు; ఉత్థ = పుట్టిన; ద్రుపో తకములు = మొక్కలు. [శివుని జడలలోని గంగయొక్క తుంపరలు పూలవలె నేలరాలగా, అచ్చటి భూమి చల్లబడెననియు, అచట చిన్నచిన్న మొక్కలు లేచినవనియు నభిప్రాయము.] అలం. ఉపమ.

తే. రాజతాహార్యగోత్రరాజమునకుఁ,జంద్ర శేఖరవరకుచ్చారువునకు
నీ మహాసింధు వుపకంఠసీమ నిగిడి, డాలు దీపించె నిదె గంగడోలుఁబోలె. 177

టీక. రాజితా ..రాజమునకుఁ=కైలాసపర్వతము అను వృషభమునకు; చంద్ర.....చ్చారు వునకుఁ = శివుఁడను మూఁపుచే చక్కనగుదానికి; ఈ మహాసింధువు = గొప్పనదియైన యీ గంగ; ఉపకంఠసీతుఁ = కంఠసమీపప్రదేశమున; నిగిడి=వ్యాపించి; గంగడోలుఁబోలెఁ, డాలుదీపించెఁ = ప్రకాశించెను. అలం. రూపకము, ఉపమ.

ఉ. ఈ పృథివీధరంబున నిభేంద్రతటోల్1కటదానధారలై
ద్వీపవతీతరంగతట విస్ఫుటశైవలకందళంబులై
తాపసబాలికాశ్రవణ దత్తయవాంకురభూషణంబులై
రేపు దమంబుసేయు శబరీ కబరీ నిబరీసనీలిమల్. 178

టీక. ఈ పృథివీధరంబునఁ = ఈపర్వతమందు; శబరీ.....నీలిమల్ = బోయఁపడుచుల జుట్టుయందలి దట్టమగు నలుపులు; ఇభేంద్ర.....ధారలై = గొప్పయేనుఁగుల చెక్కిళ్లయందలి గొప్ప-మదధారలగుచు; ద్వీపవతీ.....కందళంబులై = గంగానదియొడ్డున ప్రకాశించు నాచుమొలకలగు చును; తాపస.....భూషణంబులై = మునికన్యలచెవ్వులకుఁబెట్టఁబడిన గడ్డిమొలకలనగలగుచును; రేపు= పగలు; తమంబుసేయుఁ = చీఁకటిని కల్గించును. అలం. ఉల్లేఖము.

క. ఇటు లనుచుఁ దోర్చి చని ముం
దట ముని గనుఁగొనియె వేల్పుదళములు గొలువన్
ఘటవటుకప్రముఖమహా
జటిలులతో వచ్చు నాభుజగభుగ్వాహనున్. 179

టీక. తోర్చి = ముందుగా సాగి; వేల్పుదళములు = దేవసేనలు; కొలువన్ = సేవింపఁగా; ఘట.....జటిలులతోన్ = అగస్త్యుఁడు మొదలగు గొప్ప మునులతోఁగూడ; ఆ భుజగభుగ్వాహున్ = పాము లాహారముగాఁగల నెమలిని ఎక్కిన కుమారస్వామిని.

మ. కని యేకారణ మేఁగుదెంచిరొకో యీ3కాసూధరుం డీమునుల్
కనఁ జిత్రంబగుఁ గంటిఁ4గంటి; స్వకృతస్కాందోక్తియం దావహి
ల్లిన సందేహముఁ దండ్రిచేఁ దెలియ హళిన్ వీరిఁ దోకొంచుఁ గ్రౌం
చనగోద్భేదియు వచ్చె నిట్లగుటకున్ శంకింప నింకేటికిన్. 180

టీక. ఏకారణము = ఎందులకు; కాసూధరుండు = కుమారస్వామి - శక్తిని ధరించినవాఁడు; ['కాసు' కుమారుని యాయుధము పేరు] కంటిఁగంటిన్ = చూచితి, చూచితిని - ఎఱిఁగితిని;

---

1. క. దిత. చ. త్కటు. 2. టు. తండము నిలువన్. 3. క. కామాధరుం. టు. తారాసూదనుం. 4. క. కంటి.

స్వకృతస్కాందోక్తియందున్ = తాను రచించిన స్కాందపురాణమునందు; ఆవహిల్లిన = కలిగిన; తండ్రిచేన్ = తండ్రివలన; తెలియుహోళిన్ = తెలిసికొనునాసక్తిచేత; వీరిన్ = ఈమునులను; తోకొంచున్ = తోడుతెచ్చుకొనుచు; క్రొంచనగోద్భేదియున్ = క్రొంచవిదారకుఁడగు కుమార స్వామియును.

క. శరవణభవయుతు లగు నీ,[1]పరమమునులు శ్రోతలఁట ! యపారప్రజ్ఞా
కరుఁడు నిశాకరశిఖ శే,ఖరుఁడు హరుఁడు వక్తయఁట ! యగమ్యము గలదే? 181

టీక. శరవణభవయుతులగు = కుమారస్వామితోఁ గూడియున్న; అపారప్రజ్ఞాకరుఁడు = అంతులేనిప్రతిభకు నిధి; నిశా.....శేఖరుఁడు = బాలచంద్రుఁడు తలమానికముగాఁ గలవాఁడు-హరుఁడు; వక్త = చెప్పువాఁడు; అగమ్యము = తెలియరానిది.

తే. అతిరహస్యంబు శుద్ధంబు నాజవంజ,వార్తిహరణంబు నగు నెద్ది యడిగెనొక్కొ?
కొడుకు సర్వజ్ఞువిజ్ఞానకుశలు ధర్మ,మర్మనిర్ణయవాజ్మయమహితుఁ దండ్రి. 182

టీక. ఆజవంజవార్తిహరణంబు = సంసారదుఃఖమును హరించునది; ధర్మ...మహితున్ = ధర్మరహస్యములను నిర్ణయించు జ్ఞానమున గొప్పవానిని; తండ్రిన్ = శివుని.

మ. మును పుట్టెం బ్రకృతిం దమంబును రజంబున్ సత్త్వము న్నాఁగ; నం
దు[2]నిలింపారులు తామసాత్మకులు; మర్త్యుల్ రాజసుల్; సాత్వికుల్
దనుజద్వేషణు; లందుఁ బూజ్యులు నితాంతఖ్యాతి నా*నిర్జరుల్
ఘనుఁ డందింద్రుఁ [3]డతీంద్రుఁ డీశుఁ డమరుల్ గా రెవ్వరుం దత్సముల్. 183

టీక మును = తొలుత; నిలింపారులు = దేవశత్రువులు - రాక్షసులు; తామసాత్మకులు = తమోగుణప్రధానులు; మర్త్యుల్ = మనుష్యులు; రాజసుల్ = రజోగుణముకలవారు; సాత్త్వికుల్ = సత్త్వగుణప్రధానులు; దనుజద్వేషణులు = రాక్షసులను ద్వేషించు దేవతలు; అందున్ = మువ్విధముల వారియందు; నితాంతఖ్యాతిన్ = గొప్పకీర్తియందు; నిర్జరుల్ = దేవతలు; ఘనుఁడు = గొప్పవాఁడు; అతీంద్రుఁడు = ఇంద్రుని మించినవాఁడు; ఈశుఁడు= శివుఁడు; తత్సముల్ = అతనితో సమానమైనవారు.

ఉ. దక్కిన విష్ణుభక్తియు దృఢంపువిరక్తియుఁ గల్గు నమ్మరు
ద్భక్కటకున్ భజించు మతి పుట్టక కంపలఁబడ్డ కాకినై
యక్కట ! మోసపోయితిఁగదా ! పెనుత్రిమ్మట నెంతవారికిన్
దక్కునె ! ముఖ్యసౌఖ్యము విశిష్టజనంబుల[4]సఖ్య మందమిన్. 184

టీక. దక్కిన = దక్కిన - లభించిన; దృఢంపు విరక్తియున్ = దృఢమైన వైరాగ్యమును; అమ్మరుద్భక్కటకున్ = గాలి ఆహారముగాఁగల పాములు కడియములుగా కల శివుని; భజించు, మతి = సేవించుబుద్ధి; కంపలఁబడ్డ కాకినై = అనావశ్యముగ త్రిమ్మరువాఁడనయి; పెనుత్రిమ్మట్ = పెద్ద త్రిప్పుటవలన - శ్రమవలన; ముఖ్యసౌఖ్యము = ప్రధానమగు సుఖము - భగవత్సేవ; విశిష్టజనంబుల సఖ్యము = గొప్పవారితోడి చెలిమి; ఒందమిన్ = పొందకుండఁగ; అలం. అర్థాంతరన్యాసము. లలితము.

స్రగ్ధర. ఐనం గానిమ్ము న న్నీయతిగురుఁడు విడం డాప్తభృత్యుండుగా స
న్మానాధీనుండుగా వైష్ణవసుఖదుఁడుగా మత్కృపాపాత్రభూతుం

---

1. చ. వరమ. 2. క. నిలింపాదులుదా. చ. నిలింపారులు. *నాజానుజుల్. క. 3. క. డుపేం
ద్రు. చ. డతీంద్రు. 4. ట. సఖ్యమున్ మహిన్.

డా నంచుం బ్రోచి గోప్యం బగునది తెలుపుఁ బ్రార్థితుండై మురారి
ధ్యానానూనాశయుల్ తుల్యదృశులు దమశిష్యాళి భావింతు రెందున్. 185

టీక. యతిగురుఁడు = యతు (యోగు)లకు గురువైనవఁడు - శివుఁడు; విడండు = విడువఁడు; ఆప్తభృత్యుండుగాఁ = ఆప్తుఁడగు సేవకునిగాను; సన్మానాధీనుండుగాఁ = గౌరవపాత్రునిగాను; వైష్ణవసుఖదుఁడుగాఁ = విష్ణుభక్తులకు సుఖమును కలిగించువానినిగా; మత్కృపాపాత్ర భూతుండు = నేను దయతలఁపఁదగినవాఁడు; గోప్యంబగునది = రహస్యమైనదానిని; మురారిధ్యానానూనాశయుల్ = విష్ణుధ్యానముచే గొప్ప మనసుకలవారు; తుల్యదృశులు = పక్షపాతములేక, సమదృష్టికలవారు; భావింతురు = ఆదరింతురు. అలం. అర్థాంతరన్యాసము.

క. కావున శరణము వేఁడెద, నావైష్ణవసార్వభౌము నడిగెద నాకున్
గావలసిన యర్థము లా, దేవుండును దెలుపుఁ [1]దేట తెల్లముగాఁగన్. 186

టీక. వైష్ణవసార్వభౌమున్ = విష్ణుభక్తులలో శ్రేష్ఠుని; తేటతెల్లముగాఁగన్ = స్పష్టముగా.

క. అని నిశ్చలతరనిశ్చయ, మున నారదుఁ డరిగె సురసమూహావాసం
బునకుం గైలాసమునకు, ననుబింబితశాంభవాట్టహాసంబునకున్. 187

టీక. నిశ్చలతరనిశ్చయమునన్ = చలనములేని అభిప్రాయముతో; సురసమూహావాసంబునకున్ = దేవతలగుంపునకు నివాసమగుదానింగూర్చి; అనుబింబిత.....హాసంబునకున్ = శివుని అట్టహాసము(పెద్దనవ్వు)ను బోలినదానింగూర్చి - తెల్లనైన దానింగూర్చి యనుట. అలం. ఉపమ.

సీ. నగధన్వివాహానం బగు గోవృషము ఱంకెలనఁ బొల్చు ఘంటామహాక్వణములు
హరశిరశ్శశిరేఖయపరాపతారంబు లనఁబొల్చు సేవాగతాబ్జముఖులు
కాద్రవేయాకల్పకంఠమూలచ్ఛాయ లన బొల్చు నగరుధూపా[2]యతంబు
లీశానభూషణాహిస్ఫటామణికాంతు లనఁబొల్చు రత్నదీపాంకురములు

తే. ఖండపరశుతనుప్రభాఖండదుగ్ధ, జలధిజలశీకరము లనఁబొలుచు వేల్పు
[3]టేలికలు చల్లుపూవుదోయిళ్లుగల్గు, [4]నగముమునిముఖ్యునకుఁదృగానంద[5]మొసఁగె. 188

టీక. నగధన్వివాహనంబగు = కొండ (మేరుపర్వతము) విల్లుగాఁ గల శివుని వాహనమైన; ఘంటామహాక్వణములు = ఘంటానాదములును; హర.....తారంబులు = శివునితలమానికమగు చంద్రకళయొక్క రూపాంతరములు; సేవాగతాబ్జముఖులు = శివునిసేవింపవచ్చిన స్త్రీలును; కాద్రవేయా.....చ్ఛాయలు = పాములు ఆభరణములుగాఁ గల శివుని కంఠకాంతులు; అగరుధూపాయతంబులు = ఎక్కువైన ధూపములును; ఈశాన...కాంతులు = శివునినగలగు పాములపడగలయందలి మణుల కాంతులు; ఖండపరశు.....శీకరములు = శివునిదేహకాంతి యను అఖండమగు పాలసముద్రపు నీటితుంపరలు; వేల్పుటేలికలు = దేవతాప్రభువులు; పూవుదోయిళ్ళు = పుష్పాంజలులును; నగము = కైలాసపర్వతము; దృగానందము = కన్నులపండువును; ఒసఁగెన్ = కలిగించెను. అలం. ఉత్ప్రేక్ష.

సీ. ఆకొండ నెత్తాన హైహుసాలావళీవేల్లితంబగు [6]బలువీడు గాంచె
*నావీటి నడుచక్కి నభిరామశుభవిభాథగధగాయిత మొక్కనగరు గాంచె
నామహాప్రాసాద మల్లనల్లన డాసి వాకిట నొక [7]కపివదనుఁ గాంచె
నాకపి[8]లపనుచే ననుమతుండై చొచ్చి చని యొక్కముత్యాలచవికఁ గాంచె

---

1. క. తేట. చ. దేట. 2. చ. యంతంబు. 3. ట. టేరికలు. 4. చ. నగరు. 5. చ. మొదవె
6. చ. బత్తి. * శ. ర. నవ్వీటి. 7. క. కీళ. చ. కపి 8. ట. లవదనుచే

తే. నందు విధుకాంతవేదికాభ్యంతరమున, ద్వీపిచర్మోపరిస్థలదీపితార్క-
కోటినిభమైన యొక నిరాఘాటనిగ్ధు,నిరుపమప్రభఁ గాంచె నిర్నిమిషదృష్టి. 189

టీక. ఆకొండసెత్తానక్ = ఆకైలాసమందలి విశాలమగు సమప్రదేశమున; హైమసాలావళీ వేల్లితంబగు = బంగరుప్రాకారములచే చుట్టుకొనఁబడిన; ['వేల్లితంబు = ప్రకాశించునది' అని పూర్వ టీక.] బలవీడు = గొప్పపట్టణమును; ఆవీటినడుచక్కిక్ = ఆపట్టణపుమధ్యస్థలమున; అభిరామశుభ విభాధగధగాయితము = ఇంపై మేలయి తళతళమనిప్రకాశించు; నగరు = సౌధము; ఆ మహాప్రాసాద మున్ = ఆగొప్పసౌధమును; అల్లనల్లనన్ = మెల్లమెల్లఁగా; డాసి = సమీపించి; కపివదనున్ = గజాస్యుని; కపిలపనుచేన్ = వినాయకునిచే; ముత్యాలచవికన్ = ముత్యాలమండపమునకు విధు..... .....తరమునన్ = చలువరాతితెన్నెనడుమను; ద్వీపి .....నిభము = పులితోలిపై కోటిసూర్య ప్రభలతో ప్రకాశించునది; నిరాఘాట.....ప్రభన్ = మీరఁజాలనిదియు, దోషములేనిదియు, సాటి లేనిదియు నగు కాంతిని; నిర్నిమిషదృష్టిన్ = ఱెప్పపాటులేని చూపుతో; కాంచెన్ = చూచెను.

ఉ. కాంచి విరించినందనుఁడు కన్నులు బిమ్మిటినొంద డింది యెం
క్కించుక కొంకుదేటి కనియెన్ దదుదగ్రమహోగ్రదీప్తిలోఁ
బంచముఖున్ శిఖోక్షణవిభాసిలలాటు మరుజ్ఝరీధరున్
సంచితసత్కృపారసవశంవదు నాదికపిన్ వృషాకపిన్. 190

టీక. విరించినందనుఁడు = బ్రహ్మకొడుకు - నారదుఁడు; బిమ్మిటినొందన్ = సంకోచము పొందగా - జిగేలుమనఁగా; డింది = తొట్రుపడినవాఁడై; కొంకుదేటి = సంకోచము వీడి; తదుగ్ర మహోగ్రదీప్తిలోన్ = మిక్కిలి భయంకరమగు నా తేజస్సులో; పంచముఖున్ = ఐదుముఖములు కలవానిని; శిఖో.....లలాటున్ = నిప్పుకంటిచేఁ బ్రకాశించు నుదురు కలవానిని; మరుజ్ఝరీధరున్ = ఆకాశగంగను దాల్చినవానిని; సంచిత - వశంవదున్ = కూడఁబెట్టిన కర్మము (పుణ్యము) నకు దయచే వశమగువానిని; ఆదికపిన్ = ప్రధానచైతన్యమైనవానిని; వృషాకపిన్ = శివుని; కనియెన్. అలం. పరికరము.

చ. విడువని వైరవృత్తిఁ దటివేచి రతీశుఁడు చేతికత్తి నె
క్కుడురభసంబునన్ శిరసు గ్రుద్దిన నయ్యలుఁ గెల్లఁబోయి లో
నడఁగ బహిఃస్థతత్ త్సరు[1]పదార్పితసూకరదంష్ట్రకైవడిన్
జడముడిఁ జంద్రరేఖ వెదచల్లఁగఁ జల్లని చిన్ని వెన్నెలల్. 191

టీక. వైరవృత్తిన్ = పగచే; తటి = సమయము; రతీశుఁడు = మన్మథుఁడు; ఎక్కుడు; రభసంబునన్ = ఎక్కువతొందరతో; అయ్యలుఁగెల్లన్ = ఆ యాయుధము (కత్తి) అంతయును (పూర్తిగా); పోయి = లోనికి చొచ్చి; లోన్, అడఁగన్ = శిరస్సులో అణఁగిపోఁగా; బహిఃస్థ..... కైవడిన్ = బయట కానవచ్చుచున్న దాని పిడిగా, పందికోరవలెనున్న; వెదచల్లఁగన్ = వ్యాపింపఁ జేయఁగా, అలం. ఉపమ.

ఉ. కుంకుమపంకశోణ యగు కొండలమండలనాథుపట్టి వా
మాంకము దాకొనన్ ఘణఘణారవభూరికపాలమాలికా
లంకృతు లోంకృతుల్ నొడువులా గడరన్ దటవిద్రుమద్రుమ
శ్రేంకృతికారి సారసపరీతసుధానిధిరీతిఁ గ్రాలుచున్. 192

---

1. క. పథార్పిత. చం. టం. పదార్పిత.

టీక. కుంకుమపంకళోభి, యగు = కుంకుమకర్దమముచేఁ బ్రకాశించు; కొండలమండలనాథు పట్టి = పార్వతి; వామాంకము, దాకొనఁ = ఎడమతొడను; చేరఁగా; ఘణ.....లం కృతులు = ఘణఘణమని ధ్వనిచేయు పునుకలనగలు; ఓంకృతుల్ = ఓంకారములను; నొడువులాగు, అడరఁ = పలుకునట్లు ప్రకాశింపఁగా; తట.....సుధానిధిరీతిఁ = ఒడ్డుననున్న పగడపుచెట్లపై క్రేంకారములు చేయించున్న చాతకపక్షులు గల పాలసముద్రమువలె; క్రాలుచుఁ = ప్రకాశించుచు. [ఇచట పూర్వటీకలో "సారసపరీత = తామరచేత చుట్టఁబడిన; సుధానిధిరీతిఁ = చంద్రునివిధమున" అనియున్నది. అది సంగతముగా లేదు.] శివుఁడు పాలసముద్రమువలెను, పార్వతి కుంకుమకోణ యగు టచే పగడపుమ్రానివలెను, పునుకలధ్వని చాతకములక్రేంకారములవలెను ఉన్నవని అర్థము. అలం. ఉపమ.

చ. ఉమ [1]పసుపాడి మోమునతడి యొత్తిన హత్తిన తన్నిశాంకద్మ
కమలద[2]ళాంజనాంకకలకంబుగ [3]నింబగుచేలఁ గేలి వి
భ్రమగతిఁ [4]గప్పినాఁ డనఁగఁ బచ్చనినల్లనిచారలఁ మనో
రమ మగు ద్వీపిరాడజినరత్నము యత్నము మీఱఁ బాల్చుచున్. 193

టీక. ఉమ = పార్వతీదేవి; పసుపాడి = పసుపుపూసికొని, స్నానముచేసి; మేనితడి యొత్తి నఁ = దేహముపైనుండు తడిని ఒత్తగా; హత్తిన = అంటుకొనిన; తన్నిశాంక.....కంబుగఁ = ఆ పసపుగుఱుతులతోడి తామరలవంటి కన్నులయందలి కాటుకగుఱుతులకు మేలిమిగా; ఇంబగు = ఇంపైన; చేలఁ = వస్త్రమును; కేలివిభ్రమగతిఁ = ఆటయందలివిలాసపుఁగోరికచేత; మనోరమమగు= మనోహరమైన; ద్వీపిరాడజినరత్నమున్ = మేలయిన పులిచర్మమును; అలం. ఉపమ, ఉత్ప్రేక్ష.

ఉ. దండనమస్క్రియాభిరతిఁ దండములై బలభిన్ముఖామరుల్
తండసువర్ణదండమఖతాడనభిన్నకిరీటులయ్యెఁ బెఁ
జండితనంబునఁ మిగుల సందడిసేయుచుఁ జొచ్చిరాఁ గృపం
బండిన నిండుఁజూపుసయిఁ బర్వఁగ వారల గారవించుచున్. 194

టీక. దండనమస్క్రియాభిరతిఁ = దండప్రణామము నాచరించుకోరికతో; తండములై = గుంపుగాఁ గూడినవారై; బలభిన్ముఖాసురుల్ =ఇంద్రుఁడాదిగాఁగల దేవతలు; తండ.....లయ్యుఁ = శివకింకరుఁడగు నందియొక్క బంగారుబెత్తముచే; కొట్టుటవలన పడిన కిరీటములు కలవారైనను; పెఁ, చండితనంబునఁ = పెద్ద మూర్ఖతచేత; కృపఁ, పండిననిండుఁజూపు = దయ కలచూపు; పయిఁ, పర్వఁగఁ = వారిపై, వ్యాపింపఁగా; గారవించుచుఁ = గౌరవించుచు.

తే. చరణపీఠోపకంఠనిషణ్ణవృషభ,రాజకకుదర్పితాంఘ్రిసరోజుఁ డగుచు
నిండుకొలువున్న దేవతామండలేశు, నీశు డగ్గతి మ్రొక్కి యోగీశ్వరుండు. 195

టీక. చరణ.....సరోజుఁడు = పాదముల సమీపమునఁ గూర్చున్న నందీశ్వరునిమూఁపుపై నుంచఁబడిన పద్మములఁబోలు పాదములు కలవాఁడు; దేవతామండలేశుఁ = దేవతలకు ప్రభువగు వానిని; డగ్గతి = సమీపించి.

క. కనదధరకాంతిపల్లవ,మును దశనద్యుతి లతాంతమునుగా వాకొ
జన మొనరించె బురారికిఁ, దనివిసనక [5]మానికులవతంసుఁడు వేడ్కన్. 196

---

1. చ. ట. పసపాడి. 2. చ. శాబ్జ. 3. క. నిమ్మగు. చ. నింబగు. 4. గట్టినా. ట. గట్టినా. 5. ట. సనకమానితమ్ముఁడు.

టీక. కనదధరకాంతి = ప్రకాశించుపెదవికాంతి; పల్లవమును = చిగురును; దశనద్యుతి = దంతకాంతి; లతాంశమునుగాఁ = పుష్పమును కాఁగా; వాఙ్మూజనము = స్తుతించుటయనుపూజను; తనివి, చనక = తృప్తితీఱక; ఒనరించెఁ = చేసెను. అలం. రూపకము.

తే. కాళరాత్రీశుఁ డగు నీకుఁ గడిఁదితమము
పుండరీకాభుఁ డగు నీకు భూరిరజము
సత్కృపాంభోధి యగు నీకు సత్త్వభృతియు
[1]ననుగుణంబులు మూర్తిత్రయైకనిలయ! 197

టీక. మూర్తిత్రయైకనిలయ! = సత్త్వరజస్తమోగుణాత్మకములగు మూఁడుమూర్తులకును నిలయమవగు నో పరమేశ్వరుఁడా!; కాళరాత్రీశుఁడగు = దుర్గాదేవికిభర్తవగు; కడిఁదితమము = అసాధ్యమగు - దట్టమైన, తమోగుణము; (రాత్రిపక్షమున చీఁకటి). పుండరీకాభుఁడగు = తామరపూవుతోసమానమగు కాంతి గల; భూరిరజము = ఎక్కువైన రజోగుణము = (పూవుపక్షమున పుప్పొడి); సత్కృపాఁభోధియగు = గొప్పదయాసముద్రుఁడవగు; సత్త్వభృతియుఁ = సత్త్వగుణము(సముద్రపక్షమున జలచరములు) కలిగియుండుటయు; అనుగుణంబులు=యుక్తములు. అలం. శ్లేష, కావ్యలింగము.

ఉ వేదవివాదగోష్ఠిఁబడి వృద్ధుల బుద్ధులఁ [2]గొల్వవచ్చు శ్రీ
గాదిలియై [3]మెలంగఁ గలకాలము గ్రాలఁగవచ్చు నిచ్చ[4]యుం
బ్రోదిడు నవ్యభవ్యసుఖముల్ మఖమూల్యము లొందవచ్చుఁగా
కే దొరకేటికిం దొరకు నీవు విషాగ్నుల [5]నాజ్ఞఁబెట్టుటల్. 198

టీక. వేదవివాదగోష్ఠిఁ, బడి = వేదచర్చలయందు మునిఁగి; వృద్ధులఁ = పెద్దలను; బుద్ధులఁ = మనస్సులందు; కొల్వవచ్చుఁ = సేవింపవచ్చును; [బ్రహ్మవేదచర్చలందు మునిఁగి - కష్టములేక యున్నాఁడని ధ్వని.] శ్రీ = సంపద; గాదిలియై = ప్రేమగలదై; మెలంగఁ = చరింపఁగా; కలకాలము = శాశ్వతముగా; గ్రాలఁగవచ్చుఁ = ప్రకాశింపవచ్చును. [విష్ణువు కష్టమెఱుఁగక కలకాలము శ్రీదేవితోఁగూడి యున్నాఁడని ధ్వని.] ఇచ్చకుఁ, ప్రోదిడు = కోరికలను వృద్ధిపొందించి నెఱవేర్చు; [ప్రోది+యిడు = ప్రోదిడు - ఇకారసంధి.] నవ్యభవ్యసుఖముల్ = కొత్తవైన మేలి సుఖములను; మఖమూల్యములు = యజ్ఞములకు వెలలైనవానిని; [ఇంద్రుఁడు ఏకష్టములులేక యజ్ఞముల నొనర్చి సమస్తభోగములను అనుభవించుచున్నాఁడని ధ్వని.] విషాగ్నుల్ = కాలకూటవిషజ్వాలలను; ఆనఁబెట్టుటల్ = విజృంభింపకుండ ఆటంకపఱచుటలు. [కాలకూటాగ్నిని అడఁచి యజ్ఞపెట్టుట శివునకేగాని వేఱొకరికి సాధ్యపడలేదని భావము.]

క. అని పలుకు సిద్ధసంయమిఁ, గనుఁగొని కృపమీఱి నీలకంఠుఁడు రా ర
మ్మని కూర్చుండుటకుం దగ, ననుజ్ఞఁ గావించె హాస[6]సార్థాధరుఁడై. 199

టీక. సిద్ధసంయమిఁ = సిద్ధమని యగు నారదుని; హాససార్థాధరుఁడై = చిఱునవ్వుతోడి పెదవికలవాఁడై.

క. కలహాశనమని చెన్నగు, నలికేక్షణు సవిధసుధ నాసీనుండై
వలిమలపురోధరిత్రిఁ, మొలచినప్రత్యంతకుధరమునకుఁ దరంబై. 200

---

1. క. నలు. చ. ట. నను. 2. క. గొల్పవచ్చు. చ. ట. గొల్వవచ్చు. 3. చ. ట. మెలంగు. 4. క. లుం. చ. ట. కుం. 5. క. నానఁ. చ. ట. నాజ్ఞఁ. 6. . క. సాంద్రా. చ. సార్థా.

టీక. కలహాశనముని = నారదుఁడు; అలికేక్షణుసవిధవసుధక్ = నొసటఁ గన్నుగల శివుని సమీపప్రదేశమున; వలిమలపురోధరిత్రిక్ = హిమాలయపుటెదటిభూమియందు; ప్రత్యంతకుధరమునకుక్ = దగ్గఱిచిన్నకొండకు; తరంబై = సమానమై; చెన్నగుక్ = ప్రకాశించెను. అలం. ఉపమ.

చ. హరుకృప నిట్లు కన్గొని తదాననదత్తనిరీక్షణాబ్జుఁడై
సురముని పల్కఁ నో పురనిషూదన! నీయనుజీవి నేను మీఁ
దరయక మోసపోయితి గుహాన్వితులై మును లర్థి వేఁడ సు
స్థిరమతి మీరు తత్త్వమును దెల్పెదుచో నిఁట [1]నుండఁగల్గుమిన్. 201

టీక. హరుకృపక్ = శివునిదయను; కన్గొని = పొంది; తదాననదత్తనిరీక్షణాబ్జుఁడై = ఆ శివునిముఖముపై నుంచిన పద్మములవంటి చూపులు కలవాఁడై; ఓపురనిషూదన! = త్రిపురములను నశింపఁజేసిన ఓ హరుఁడా! మీయనుజీవిక్ = మీసేవకుఁడైనవాఁడను; మీఁదు, అరయక = ముందు గానక; గుహాన్వితులై = కుమారస్వామితో కలిసి వచ్చినవారై.

ఆ. సాధుజనులతోడి సంసర్గ[2]మురివిన, హాని భయము క్లేశ మావహిల్లు
నెంతవారి[3]కైన నిది నిక్క మనుమాట, నన్ను మోచివచ్చి నాగహార! 202

టీక. సంసర్గము = కూడియుండుటను; ఉరివినక్ =విడిచినచో; ['విడిచినను' అని పూర్వటీక.] ఆవహిల్లుక్ = కలుగును; నన్ను మోచి = నన్ను వహించి - నేను తార్క్ష్యాణముగ; నాగహార! = పాములు హారములుగాఁగల హరుఁడా!

తే. దండితానంగ! నీదండ నుండియుండి, యిపుడు నేఁ జన్న యంతలో ఋషులువచ్చి
యొద్ది ప్రార్థించిరో మీర లేవిధమున, నుత్తరం బిచ్చితిరో వారియుక్తులకును.

టీక. దండితానంగ! = శిక్షింపఁబడిన మన్మథుఁడు కల శివుఁడా! నీదండక్ = నీసమీపమందు.

క. కాలీఁచవడఁ జరింపుదు, నీలోకమునందు నెల్ల నీహితబోధ
శ్రీలాభబుద్ధి నెవ్వరుఁ, బోలరు తత్త్వంబుఁ దెలుపు పొలుపున నిన్నున్. 204

టీక. కాలు; ఈఁ చపడక్ = నిస్సత్త్వముకాఁగా - శక్తిలేనివికాఁగా; నీహితబోధశ్రీలాభ బుద్ధిని = హితముఁదెలిపి, మేలుపొందఁజేయునట్టినీ గొప్పమేధయందును; పొలుపునక్ = పద్ధతియందును.

ఉ. కావునఁ గ్రౌంచభేదియు నగస్థ్యుఁడు డక్కుములుల్ త్రిలోకర
క్షావశబుద్ధి నిన్నడిగి కాంచిన యర్థము లానతిచ్చి నన్
బ్రోవఁగఁ బాడి; యట్లగుటఁ బోష్యులు శిష్యులు నైనవారలక్
దేవరవంటివా [7]రలఁతదీర్చి కృపారసదృష్టిఁ దేల్పరే ? 205

టీక. క్రౌంచభేదియుఁక్ = కుమారస్వామియును; అర్థములు = విషయములను; పాడి = న్యాయము. అలఁతక్, తీర్చి = శ్రమను పోఁగొట్టి.

క. అని పలికి యూరకుండిన, మునిముఖ్యునినయ వాక్యముల కలరి మనం
బునఁ గృష్ణు నిలిపి పురమ,ర్దనుఁ డిట్లనుఁ దత్కథాకథనలాలసుఁడై. 206

టీక. అలరి = సంతోషించి; పురమర్దనుఁడు = శివుఁడు; తత్కథాకథనలాలసుఁడై = ఆ విష్ణుని కథలను చెప్పుటయందు ఆసక్తికలవాఁడై.

---

1. చ. యుండ. 2. చ ట. ముడివిన. 3. ట. కేని. 4. క. నిత. ట. యంత. 5. ట. కాలిచ్చ. 6. చ. రలుత.

చ. వినుమునినాథ! నఁ బుషులు వేఁడిన యర్థమబోధతీర్థ మ
త్యనఘ మనంతపుణ్యఫలదాననిదాన మనశ్వరంబు వి
శ్వనుతము దీనిపెంపు గనజాలరు తక్కినవార లెవ్వరుఁ
దనుజరిపుప్రసాదజనితప్రతిభానిధి నేన [1]చక్కఁగన్. 207

టీక. అబోధతీర్థము = ఎఱుకలేని మాహాత్మ్యముకలది; అత్యనఘము = మిక్కిలి పుణ్యమైనది; అనంత.....నిదానము = సాటిలేని పుణ్యఫలములనిచ్చుటకు మూలకారణము; అనశ్వరంబు = నశింపనిది - చెడనిది; విశ్వనుతము = లోకముచే కొనియాడఁబడినది; దనుజ.....నిధిని = విష్ణువు యొక్క దయవలనఁ గలిగిన ప్రతిభకు నిధియైనవాఁడను.

సీ. తరిత్రాడు*సీద్రంపు బొరలంటి గాలిచే జడియుచందమున నంచలు భ్రమింప
సురలు బంతులుసాగిసుధమిథఃస్పృహఁ [2]ద్రాగు తీండ్రఁదేటులుపూవుఁదేనె లాన
నా మహావిషకూను నామూర్తులన జంబుఫలములం [3]దెల్ల చిల్కలు భుజింప
నాశ్రితాభ్రము లభ్రమతిని గూఁకలువెట్టుక్రియ మయూరంబులు కెరలి పలుక
తే. నబ్ధి మధియింప నొక్కట నవతరిల్లు, నాఁటిసిరి వొల్చుచాపమ్మున నవనవర్తు
లక్ష్మీ దిలకింప మదికి నుల్లసన మొసఁగు,మందరంబున ము న్నే నుమయునుగూడి.

టీక. తరిత్రాడుసీద్రంపుఁబొరలు = కవ్వపుత్రాడయిన నాగరాజుయొక్క పొరలు; జడియుచందమునన్ = చలించురీతిని; అంచలు = హంసలు; సురలు = దేవతలు; బంతులుసాగి = వరుసలు తీర్చి; సుధన్ = అమృతమును; మిథఃస్పృహన్ = అన్యోన్యాసక్తితో; తీండ్రన్ = తీవ్రవాంఛతో; [తేంట్లు ఒకదానికంటె నింకొక్కటి ముందుగాఁదేనె లానుచున్నవి; అట్లుండుట - ఒకరికంటె వేఱొకరు ముందుగ నమృతపానముగోరు దేవతలచొరవపాటుతో సమానముగనున్నదనుట.] ఆను = త్రాగు; జంబుఫలములన్ = నేరేడుపండ్లను; ఆశ్రితాభ్రములు = మేఘములనాశ్రయించిన; అభ్రమతిని = వేఱే మబ్బులనుబుద్ధిఁ; కూఁకలుపెట్టుక్రియన్ = ఊఁబుమురీతిని; కెరలి=విజృంభించి; పలుకన్ = కేకలు వేయఁగా; అబ్ధిన్ = సముద్రమును; ఒక్కటన్ = ఒక్కసారిగా; అవతరిల్లు = పుట్టు; నవనవర్తులక్ష్మిన్ = కొంగ్రొత్తబుతుశోభను; ఉల్లసనము, ఒసఁగు = ఉల్లాసమును కలిగించు.

ఇందు మొదటిపాదమున శరత్కాలమును, ద్వితీయపాదమున వసంతమును, తృతీయ, చతుర్థ పాదములందు వర్షర్తువును సూచింపఁబడుచున్నవి. అలం. ఉపమ.

ఉ. లాలితలీల నైందవశిలాస్థలి నాస్థలిగుర్వఁ గ్రాలుచో
నా లలితాంగిఁ జూచి వినుమద్రిజ! నామదిఁ గూలముద్రుజం
బై లలి నిల్చె నీదగువిహారము తోరముగాఁగ; వేఁడు మి
వ్వేళ వరంబు లిత్తు నిదె వేళమ[4] నావిని దేవి యిట్లనున్. 209

టీక. లాలితలీలన్ = ఒప్పిదమైన విలాసముతో; ఐందవశిలాస్థలిన్ = చంద్రకాంతవేదికపయి; ఆస్థలిగుర్వన్ = కోరికతీరికలెత్తఁగా; కూలముద్రుజంబై = గట్టులనొరయునదై - అధికమైనదయి; నీదగువిహారము = నీవు నాతో విహరించురీతి; లలిన్ = ఇంపుగా; తోరముగాఁగన్ = ఆధికము అగునట్లు; వేళమ = త్వరితముగా.

---

1. క. నేను. చ. నేన. * శ. ర. సీద్రంబుపొర. 2. చ. త్రావు. 3. చ. (లేదు). ట. నెల్ల. 4. చ. వేళయ

ఉ. సేవకకల్పభూరుహము శిష్టసుధాంబుధి భక్త[2]రోహణ
గ్రావము దేవముఖ్యుఁ డనఁగాఁ దగు[3]వేల్ప! యనల్పర క్తి నీ
సేవకురాలి కిట్లు దయచేసిన యావర మిప్పు డొల్ల నే
గావలె నన్నఁ డొసఁగఁగాఁ దగు నాదగు విన్నపంబునన్. 210

టీక. సేవకకల్పభూరుహము = సేవించువారిపాలిటి కల్పవృక్షము; శిష్టసుధాంబుధి = శిష్టుల పాలి పాలసముద్రము; భక్తరోహణగ్రావము=భక్తులపాలి రోహణ (రత్న)పర్వతము;' దేవముఖ్యుఁడు= ప్రధానదేవత; వేల్ప! = ఓదేవుఁడా! అనల్పర క్తి = ఎక్కువప్రేమతో; అలం. రూపకము.

క. అని పలికి కొంతకాలము, చన నే డుపవనవిహారసమయమునందున్
మును నాకడ నున్నవరమ, కొని వేఁడెఁ గుమారజనని గురుతత్త్వనిధీ! 211

టీక. కుమారజనని = కుమారస్వామితల్లి - పార్వతి; గురుతత్త్వనిధీ = గొప్పతత్త్వములకు నిధియగు నారదుఁడా!

సీ. కాశి గుహాటవి గయ కురుక్షేత్రంబు సైంధవంబును నైమిశంబు పుష్క-
రంబును దండకారణ్యంబు [4]చంపకారణ్యంబు గాంచనారణ్యకంబు
కేదార[5]మను మహాక్షేత్రంబు గంగ యమున సరస్వతి గూడి [6]మొనసి మెలఁగు
నెలవును మొదలుగాఁగల క్షేత్రములు వేనవే లుర్వీ భాగడొందు; వీనిలోనఁ
తే. గాఁపురముసేయఁ గొన్నింటఁ గలుగు మేలు
మహిమఁ గొన్నింటఁ జేకుఱు మై దొఱంగ
నిట్టి క్షేత్రంబులకు నెక్కు డెట్టి యొద్ది
[7]మును పరం బిచ్చు నే క్షేత్రమునకి నీకు? 212

టీక. మొనసి = కలసి; మెలఁగునెలవు = ఉండు స్థానమును - త్రివేణీసంగమమును - ప్రయాగయును; వేనవేలు = వేలకొలఁదిగ; మై, దొఱంగక=దేహమును విడువఁగా - మరణింపఁగా; పరంబు= మోక్షమును; నీకుక్ ఉనికి = నీకు, నివాసమై యుండునది.

సీ. నీరజగర్భుండు నీవు నింద్రుండు భాస్కరుఁడు చంద్రుఁడు బృహస్పతియు దక్ష
ముఖ్యప్రజేశసమూహంబు మన్వాదిచక్రవర్తులు మునుల్ సాధ్యసిద్ధ
మనుజమహోరగదనుజ సరీసృప పశుకీట [8]మృగపక్షి పరికరంబు
స్థావరజంగమాత్మక మగు భౌతికం బెవ్వనిచేఁ బుట్టు నెవ్వనిక్రియ
తే. నిలుచు నెవ్వని కినుకచే విలయ మొందు,నమ్మహాశక్తిసంపన్నుఁ డమ్మహాత్ముఁ
డమ్మహానందుఁ డెచోట్ల నధివసించు, నెట్టివాఁ డమ్మహావిష్ణుఁ డిందుమకుట! 213

టీక. నీరజగర్భుండు = బ్రహ్మ; దక్ష.....సమూహంబు = దక్షుఁడు మొదలగు ప్రజాపతుల గుంపు; మహోరగ = నాగులు; సరీసృప = పాములు; ఎవ్వనిచేక్ = ఎవ్వనివలన; ఎవ్వని కినుకచేక్ = ఎవ్వనికోపమువలన; విలయమొందుక్ = నశించునో; ఇందుమకుట! = చంద్రుఁడు కిరీటముగాఁగల ప్రభూ!

---

1. చ. హవిశి. 2. క. రోహిణ. 3. క. వేల్పవ. చ. వేల్పయ. 4. చ. చన్పకా. 5. చ. మును. 6. చ. యెనసి. 7. క. గన. ట. మును. 8. చ. పితృమాతృ.

క. గంగాదితీర్థమహిమ మ,హిం గాదను తీర్థ మెద్ది? యిమ్మూఁడు [1]మిథఃసంగతి నెచ్చోఁ నుండు న,నంగాహిత! దీని నెఱిఁగి యూనతియీవే? 214

టీక. గంగాదితీర్థమహిమక్ = గంగాదికములగు పుణ్యతీర్థముల మాహాత్మ్యమును; కాదను = తిరస్కరించు - అతిశయించు; ఇమ్మూఁడుక్ = క్షేత్ర దైవత తీర్థములు మూఁడును; మిథఃసంగతిక్ = ఒకదానితో నింకొకటి కలసి; అనంగాహిత! = మన్మథునికి శత్రుఁడవగు నీశ్వరుఁడా!

మ. అని దాక్షాయణి వేడ నుత్తరము నెయ్యం బొప్ప నీ నున్నయం
త నగస్థ్యాదులు గొల్వ వచ్చె శిఖిమూఁదం బొల్చి సేనాని; యే
ననుపక్ స్కందపురాణ మమ్మునులకున్ [2]వ్యాఖ్యాతముం జేయ ముక్
[3]జని వారల్ [4]శ్రుతతీర్థులై యదియ గాంక్షన్ వేఁడఁ దాఁ గానమిన్. 215

టీక. దాక్షాయణి=పార్వతి; శిఖిమూఁదంబొల్చి = నెమిలిపైనెక్కి ప్రకాశించి; శ్రుతతీర్థులై= వినఁబడిన తీర్థములు కలవారై; అదియ = మీఁది తీర్థ, దైవత, క్షేత్రము లొక్కచోనుండు విషయమునే; కాంక్షన్ = ఆసక్తితో; తాన్, కానమిన్ = తాను, చూడనందున - తనకు దెలియనందున.

తే. వచ్చి శ్రీక్షేత్రతీర్థదైవతచరిత్ర,మున్ముఖంబున మౌనిసమన్వితముగ
నెఱిఁగి వారలుఁ దా నిప్పు [5]డిట్టె యరిగె,నంత నీ వేఁగుదెంచితి వజతనూజ!

టీక. మున్ముఖంబునక్ = నావలన; మౌనిసమన్వితముగన్ = మునులతోఁగూడ; అజతనూజ! = నారదా!

ఉ. నావిని శంకరుం బలుకు నారదుఁ డో మదనారి! భూరికా
ర్యావహబుద్ధిఁబోలె భువనాళిని హాళిఁ జరింతు భ్రాంతియన్
కావిరివావిరిం దగిలి కాళుల [6]దోవతి యయ్యె క్షేత్రమున్
దేవుఁడు తీర్థ మొక్కఁకడఁ దీవ్రతరప్రభ నిల్చు టేఁగనన్. 217

టీక. మదనారి! = మన్మథుని శత్రువగు హరుఁడా! భూరి .....వోలెక్ = ఎక్కువ పనిని నెఱవేర్చుబుద్ధికలవానివలె; భువనాళినిక్ = లోకములను; హాళిక్ = ఆసక్తితో; చరింతున్ = తిరుగుదును; భ్రాంతియన్ కావిరి = భ్రాంతియను నలువు-చీఁకటి - అజ్ఞానము; వావిరిక్ = క్రమముతో; కాళులన్ = కాళ్లయందు; దోవతియయ్యెన్ = అడ్డముగా పంచ అయ్యెను. కాళ్లలో కట్టుబట్ట పడినట్లయ్యెను. నిష్ప్రయోజనముగాఁ దిరిగితి ననుట. అలం. లలితము.

తే. క్షేత్రదైవతీర్థచారిత్ర మెపుడు
గరళకంధర! యొకచోటఁ గలసి యునికి
యూనతి యొసంగి నన్నుఁ గృతార్థుఁజేయు
మనుడుఁ గలహాళిఁ బలుకు నమ్మనసిజారి. 218

టీక. గరళకంధర! = శివుఁడా! మనసిజారి=శివుఁడు; కలహాళిక్ =నారదునిఁగూర్చి; పలుకున్.

చ. తనమది [7]వల్చు భ్రామినికి దక్కిన నిక్కపుమోహిఁబోలె నే
మనుజుఁడు బుద్ధి నిల్పు మురమర్దనదివ్యకథానుభూతిపై
ననిశము మత్ప్రియుం డతఁడ యట్లగుటన్ వినిపింతు నీకు నేఁ
గని విని యున్నగోప్యము నగమ్యమునైన [8]యదఃప్రపంచమున్. 219

---

1. క. సదా. చ. ట. మిథ. 2. క. వ్యాఖ్యాన. చ. ట. వ్యాఖ్యాత. 3. క. చని. 4. చ. శ్రుతి. 5. క. డిట్లు. చ. డిట్టె. 6. క. థావతి. చ. దోవతి. 7. చ. గల్చు. ట. గెల్చు. 8. క. యథఃట. చ. యద

టీక. తనమది = తనమనస్సు; పల్చు = పలచు - ప్రేమించు; భామినికిన్ = స్త్రీకి; నిక్కువ మోహిఁబోలెన్ = నిజముగాఁ మోహించువానినిబోలె; మురమర్దను దివ్యకథానుభూతిపైన్ = శ్రీకృష్ణుని దివ్యకథలను వినుటయందు; బుద్ధిన్; అనిశము=ఎల్లపుడు; నిల్పున్ =నిల్పునో; గోప్యమున్ = రహస్యమును; అగమ్యమున్ = దుర్లభమైనదియు; అదృప్రపంచమున్ ఈ వృత్తాంతమును; ['అధృ ప్రపంచమున్ = కడచిన సమాచారమును' అని పూర్వటీక.]

ఉ. ఈ సముదగ్రతత్త్వపద మే నొకరుండ నెఱుంగుదున్ సరో
జాసనుఁ డొక్కరుం డెఱుఁగు నబ్ధితనూజ యొకర్తెఱుంగు న
వ్వాసవుఁ డొక్కరుం డెఱుఁగు వాజ్ఞ[1]నుభోగిపతార్ తుల్యులాత్తఁ బ్రా
గ్వాసనమై నెఱుంగుదురుగాని తదన్య లెఱుంగ రెవ్వరున్. 220

టీక. సరోజాసనుఁడు = బ్రహ్మ; అబ్ధితనూజ = లక్ష్మీదేవి; వాసవుఁడు = ఇంద్రుఁడు; వాజ్ఞను, భోగిప, తార్ తుల్యులు = సరస్వతి, మనువు, ఆదిశేషుఁడు, గరుత్మంతుఁడును; ప్రాగ్వా సనమైన్ = తమ పూర్వజన్మ వాసనచేత; ఎఱుంగుదురు.

తే. దాఁపఁదగువాని మిక్కిలి దాఁపఁగలిగి, క్షేత్రముల కెల్లఁ బరమమై కీర్తివడయు
నిమ్మహాక్షేత్ర రాజంబు నెఱుఁగఁజాలు, ప్రాజ్ఞుఁ డగువాఁడు మునుఁగఁడు పాపజలధి.

టీక. పరమమై = ఉత్తమమై.

క. పుడమికి వితస్తిమాత్రపుఁ, బొడువున నా క్షేత్ర రాజము విరాజిల్లున్
నడుమన జ్యోతిర్యానము, వడువునఁ దేజోమయాభి[2]వర్తితమూర్తిన్. 222

టీక. వితస్తిమాత్రపుఁబొడువునన్ = పండ్రెండంగుళముల ఎత్తున - జ్యోతిర్యాగము వడు వునన్ = విమానమువలె: తేజోమయాభివర్తితమూర్తిన్ = ప్రకాశించుచున్న రూపముతో.

క. ఆక్షేత్రమునకు సురస, ద్మక్షితి పాతాళముల సమంబై బుధలో
కక్షేమంకర మగునది, యే క్షేత్రము గాక యుండు నిద్ధవిభూతిన్. 223

టీక. సురసద్మ, క్షితి, పాతాళములన్ = స్వర్గ, భూ, పాతాళలోకములలో; సమంబై = సమానమైనవై; ఇద్ధవిభూతిన్ =ప్రకాశించుసైశ్వర్యమునందు; బుధలోకక్షేమంకరము = పండితసమూ హమునకు మేలు కూర్చునది.

క. ఏవంవిధబహుమహిమై, కావాసంబైన యమ్మహాక్షేత్రమునం
దే వసియింపుదు విను వసు, దేవసుతార్చా విధేయధీయోగమునన్. 224

టీక. ఏవం.....వాసంబు = ఇట్టి పెక్కుమహిమలకు ముఖ్యమగు నునికిపట్టు; ఏన్ = నేను; వసుదేవ.....యోగమునన్ = శ్రీకృష్ణుని పూజించు బుద్ధితో;

సీ. సహ్యాపాదోద్భూతసరిదన్వయమునకు నేను ధాతయును లక్ష్మీశ్వరుండు
నభిమానులముగాన నందుఁ గృష్ణుఁడు కృష్ణ బ్రహ్మ గౌతమి నేను భైమిఁ [3]గాంచి
యధివసింతుము దండకాటవి మొదలు పంపతుదగాఁగల క్షేత్ర పటుల మెల్ల
నజునకు హరికి నాకాయత్తమై హత్తు భైమి విష్ణుక్షేత్రభూమిఁ బఱచి

తే. వైష్ణవి యనంగఁదగు నందువలన నాదు
క్షేత్రమున నిల్చి శైవినా ధాత్రి వెలయుఁ

---

1. చ. న. 2. క. వర్ణిత. ట. వర్తిత. 3. చ. ట. గాంచి.

దామరససంభవక్షేత్రతలము[1]నందు
బ్రాహ్మియై యొప్పు నిప్పాటబ్రహ్మపుత్ర ! 225

టీక. సహ్య.....యమునకున్ = సహ్యపర్వతముదగ్గఱి చిన్నకొండలందుఁ బుట్టిన నదుల సముదాయమునకు; ఆయత్తమై = స్వాధీనమై; హత్తున్ = చేరును; పఱచి = పాఱి; తామరస..... నందున్ = బ్రహ్మ యుండు క్షేత్రమున; ఇప్పాటన్ = ఈరీతిని;

తే. పుణ్యగుణగణ్య పాతకారణ్యహేతి, బహుళపుణ్యద్విజవ్రజపిహితకూల
దీపితాకృతి బుధలోకదీపకళిక, యఖిలలోకవిపచ్ఛాంతి యాస్రవంతి. 226

టీక. పాతకారణ్యహేతి = పాపములను నడవికి (ఖండించు) ఆయుధము - గొడ్డలి; ['పాపములను అడవికి కొఱివి' అని పూర్వటీక.] బహుళ.....కూల = ఎక్కువగా నుండు పుణ్యాత్ములగు బ్రాహ్మణుల చేతను, ఉత్తమములగు పశువుల చేతను కప్పఁబడిన [వ్యాపింపఁబడిన] ఒడ్డులు కలది; దీపితాకృతి = ప్రకాశించు నాకారము కలది; బుధబోధదీపకళిక = పండితుల తెలివికి దీపజ్వాల యైనది; ఆస్రవంతి = ఆయేఱు భూమినది; అఖిలలోకవిపచ్ఛాంతి=జనులందఱి పాపములను పోఁగొట్టునది; అలం. రూపకము;

తే. నడచి భగవంతుక్షేత్రంబు [2]నడుమఁ జొచ్చి
విరజ యనుసింధు వెచ్చోట విడిసియుండు
నృహరి ప్రత్యక్షమై యుండు నెట్టిచోట
[3]నట్టిచోటను వైష్ణవి యనఁగఁ బరఁగు. 227

టీక. సింధువు = నది; విడిసియుండున్ = ప్రవహించియుండునో; నృహరి = నరసింహస్వామి.

తే. కృష్ణవేణి ప్రకాశిం[4]చు నెంతమేర
నంతమేర మదీయయై యతిశయిల్లు
భూమి; యట మున్న జలజసంభవునియదియ
కాన మూ[5]ర్తిత్రితయమయాకార[6]యయ్యె. 228

టీక. కృష్ణవేణి = ఒకనది. కృష్ణానది; ['నల్లనినీటిపాయ' అని పూర్వటీక.]

సీ. చలిదిచిక్కఁబుజిల్లు[6]సాలుములాఁకుపై నొయ్యారముగఁ బించ మొయ్యఁ జెరివి
భాస్కరాంశులు దూఱి పాఱు వ్రేల్వీనుల వెలలేని మకరకుండలము లునిచి
మోచేతివంపుగా ముడిచి పట్టినకేల వరదాభయంబు లావటముచేసి
పొరలేని యరఁటుల నిరసించు మృదులోరుయమళమధ్యమున గోయష్టి నిలిపి
తే. నిగమనూపురములు మ్రోయ నిరుకుళముగ, సిగ్గువాసిన కటి ప్రకాశింప నురము
కెంపు లేయొండఁ గ్రక్కఁ జెక్కిళ్లు నగవు, మొలవ నత్తీర్థమున నిల్చి పొల్చుఁ జక్రి.

టీక. చవిది.....కాసుపైఁ = నగిషీ, పట్టుపనితనముకల చలిదిచిక్కపుటల్లికపయి; ఒయ్యారముగఁ = సొగసుగా; ఒయ్యఁ = బాగుగా; చెరివి = దోపి; భాస్కరాంశులు = సూర్యకిరణములు; దూఱిపాఱు = (కన్నులద్వారమున) ప్రవేశించు-వ్యాపించు; వ్రేల్వీనులఁ = వ్రేలాడుచున్నచెవుల యందు; ముడిచి = వంచి; ఆవటముచేసి = పొందుపఱచి; పొరలేని - పొరలేవక నున్నగా నున్న; నిర

---

1. క. నంటి. చ. నందు. 2. చ. నడుము. 3. చ. ట. నంత. 4. చ. చొకింత. 5 చ. మయ్యె. 6. చ. సాళుసాళుపై.

సించు = తిరస్కరించు; మృదులోరుయమళమధ్యమునక్ = సుకుమారమైన రెండు తొడలనడుమను; గోయష్టిక్ = పశువులఁగాచు చేఁతికఱ్ఱను; నిగమనూపురములు = వేదము లను కాలియందెలు; ఇరుకుళముగక్ = అడ్డము లేక; సిగ్గువాసినకటి = దిస్సమొల; ఉరమఁకెంపు = వక్షఃస్థలముపై ప్రేలాడు మాణిక్యము; లేయెండక్ = ఉదయభానునికాంతిని; చక్రి = విష్ణువు; పొల్చుక్ = ప్రకాశించును. అలం. స్వభావోక్తి, ఉపమ.

తే. తీర్థహారంబునకు వాసు[1]దేవుమూర్తి, నీలతరళాకృతిస్ఫూర్తి నెలవుకొనఁగ
నత్తొడవునకు సంగమాఖ్యాకతీర్థ,తలము దళుకొత్తు హత్తిన [2]కొలికిఁబోలె. 230

టీక. తీర్థహారంబునకుక్ = తీర్థమనెడి హారమునకు; వాసుదేవుమూర్తి = శ్రీకృష్ణుని విగ్రహము; నీలతరళాకృతిస్ఫూర్తిక్ = నాయకమణియగు నీలముయొక్కప్రకాశముతో; నెలవు కొనఁగక్ = ఉండఁగా; అత్తొడవునకుక్ = హారరూపమగు ఆ నగకు; సంగమాఖ్యాకతీర్థతలము = సంగమమను తీర్థము; హత్తిన = చేరిన; కొలికిఁబోలెక్, తళుకొత్తుక్ = ప్రకాశించును. అలం. రూపకము, ఉపమ.

చ. ఖరనఖరాగ్రనిర్దళిత కర్బురరాజభుజాంతరుండు శ్రీ
నరహరి యుండు సంగమమునం జలమాడి నృసింహు నంఘ్రిపం
కరుహయుగంబు గాంచి తనకల్గినమాత్రము దాన మిచ్చు నే
నరుఁ డొకపూఁట వాఁడును గనంగలఁ డాదిమవిష్ణుధిష్ణ్యమున్. 231

టీక. ఖర.....రుండు = వాడిగోళ్లకొనలచే భేదింపఁబడిన హిరణ్యకశిపునిరొమ్ముకలవాఁడు; శ్రీనరహరి = నృసింహస్వామి; ఉండు = నెలకొనియున్నట్టి; ఆదిమవిష్ణుధిష్ణ్యమున్ = విరాట్పురుషుని స్థానమువ - వైకుంఠమును; కనంగలఁడు.

క. కలుష[3]వనప్లోషదవా,నలకీలావలయమైన నరహరిక్షేత్ర
స్థలపుణ్యమహిమ లెన్నిన, గలుగుఁ [4]గురుక్షేత్రముఖ్యగమనఫలంబుల్. 232

టీక. కలుష.....వలయమైన = పాపములను అడవిని కాల్చునట్టి కార్చిచ్చువంటల ఆవరణము కలదైన; ఎన్నినక్ = కొనియాడినచో; కురు.....ఫలంబుల్ = కురుక్షేత్రము మొదలగు ప్రధానక్షేత్రములకు వెళ్లఁగాఁ గలుగు పుణ్యములు; కలుగున్.

తే. అపునరావృత్తి శాశ్వతవిపులసౌఖ్య
సిద్ధి ప్రహ్లాదునికి దయచేసినట్టి
యానృహర్యక్షవిభుక్షేత్ర మధిగమించు
జనుఁడు పాపంబువలన మోచనముఁ గాంచు. 233

టీక. అపున.....సిద్ధి = పునర్జన్మలేని శాశ్వతమోక్షసిద్ధిని; నృహర్యక్షవిభుక్షేత్రము = నరసింహక్షేత్రమును; అధిగమించు, జనుఁడు = చేరిన మనుష్యుఁడు; మోచనముఁగాంచుక్ = విడుదలను పొందును - ముక్తుఁడనుగు.

శా. ఆక్షేత్రస్థలి క్రోశపంచకమితంబై యుండుఁ దత్రత్యలక్
వీక్షించుం దివినుండి వేల్పుగమి దిగ్వేదండశుండాకృతా
రక్షుద్రేతరదోశ్చతుష్టయులఁగా రాజీవరాజీవస
చ్ఛకూరమ్యులఁగా హిరణ్మయపటీసక్తోరులంగా మహిన్. 234

---

1. క. దేవ. చ. దేవు. 2. చ. కలికి. 3. చ. దవప్లోష. ట. వనదోషదావా. 4. క. గుక్షు క్షేత్ర. ట. గుఁగురుక్షేత్ర. 5. శ్రుతో. చ. 6. చ. పటా.

టీక. ఆ క్షేత్రస్థలి = ఆ నృసింహక్షేత్రపువైశాల్యము; క్రోశపంచకమితంబై = ఐదు క్రోశములు కలదై; తత్రత్యులన్ = అచ్చటనుండువారిన; దివినుండి = స్వర్గమునుండి; వేల్పుగమి = దేవతలసమూహము; దిగ్వేదండ.....యులఁగాన్ = దిగ్గజముల తొండములవలెనుండి,, తొందర పాటును, గొప్పతనమును గల నాల్గుచేతులుకలవారినిగాను; ['దిగ్గజముల తొండములకుఁ గలుగఁజేయఁ బడిన వడిగల విశాలములయిన నాలుగుచేతులు కలవారినిగాను'అని పూర్వపుటీక.] రాజీవ.....రమ్యులఁగాన్ = తామరపూలవలెను, మత్స్యములవలెను సొగసైన చక్కని కన్నులు కలవారినిగాను; ['తామరలపంక్తికి ఊనికిపట్టులగు కన్నులచేత అందగించువారినిగను' అని పూర్వటీక.] హిరణ్మయపటీ సక్తోరులంగాన్ = బంగారు(పచ్చని)వస్త్రమును తొడలపై దాల్చినవారినిగను; అనఁగా - విష్ణుస్వరూపులనుగా నని అర్థము. మహిన్ = భూమియందు (ఉన్నవారిని); వీక్షించున్.

ఉ. వంచన యింతలేక బహువారము లెంతయుఁ గ్రూరచిత్తుఁడై
పంచజనుండు పంచవిధపాతకముల్ ముసు చేసెనేనియున్
బంచత శ్రీనృసింహకుడిభాగమునం గను పుణ్య మొక్కఁడున్
గాంచినఁ జాలు విష్ణుదపగామి యగున్ గులకోటితోడుతన్. 235

టీక. వంచన = అరమర; ఇంత = కొంచెమైనను; బహువారములు = పెక్కుసార్లు; పంచజనుండు = మనుష్యుఁడు; పంచవిధపాతకముల్ = బ్రహ్మహత్య, సురాపానము, స్వర్ణస్తేయము, గురుతల్పగమనము, మీఁదివానిని చేసినవారితోడి సహవాసము అను నైదు ఘోరపాపములను; పంచతన్ = మరణమును; కను=పొందు; ఒక్కఁడున్ =ఒక్కటియును; విష్ణుపదగామి=వైకుంఠమును పొందినవాఁడు.

ఉ. దేవునివామభాగమున దేహము నూడ్చిన సార్వభౌముఁడౌ
దేవునివెన్క [1]మేల్కొనని త్రేనుపు గైకొన నాకవాసియౌ
దేవుని మ్రోల దక్షిణపుదిక్కున నీల్గినయేని ముక్తుఁడౌఁ
గావున మానవుం డెపుడుఁ గాఁపుర మాయెడఁ జేయఁగాఁదగున్. 236

టీక. వామభాగమునన్ = ఎడమవైపు; ఊడ్చినన్ = విడువఁగా; సార్వభౌముఁడు = చక్రవర్తి; మేల్కొననిత్రేనుపు = తిరిగి తెలివిరానిత్రేఁపు - మరణము; గైకొనన్ = గ్రహింపఁగా - పొందఁగా; నాకవాసియౌన్ = స్వర్గనివాసి యగును; నీల్గినయేనిన్ =మరణించినయెడల; ముక్తుఁడు= మోక్షమును పొందినవాఁడు.

క. యతిపతి! యేతత్ క్షేత్రో,ర్జితచరితం బ్రకటనంబు సేయఁగఁదగు న
య్యితిహాస మొకటిగల దది,శ్రుతి[2]పేయంబు విను మనుచు రుద్రుఁడు పల్కున్.

టీక. యతిపతి! = గొప్పమునీ! ఏతత్.....చరితన్ = ఈ నృసింహక్షేత్రమయొక్క గొప్పచరితమును - మాహాత్మ్యమును; ప్రకటనంబు = వెల్లడి; ఇతిహాసము = ఉదంతము - కథ; శ్రుతిపేయము = కర్ణామృతము.

శా. అంభోరాశిగభీర! భీరహితచిత్తాఽఽభోగ! భోగావళీ
సంభారామరరాజ! రాజకృతపూజాయోగ్య! యోగ్యర్థిమి
త్రాంభోజాహిమధామ! ధామహితనిత్యావాసలక్ష్మీసము
జ్జృంభాలంకృతవక్ష! వక్త్రభిముఖశ్రీమద్గణప్రాభవా! 238

---

1. క. మేల్కనిన. చ. మేల్కొనని. త్రేనుట. ట. మేల్కొనన. త్రే. 2. క. పేయముచేయుఁ. చ. పేయంబువిను. ట. ప్రియముచేయుఁ.

టీక. ఇదిముక్తపదగ్రస్తము. అంభోరాశిగభీర! = సముద్రవలె లోతైన(మనసు)వాఁడా! భీరహితచిత్తా!=భోగ! = భయములేని పరిపూర్ణమైన మనస్సుకలవాఁడా! భోగావళీసంభారామరరాజ!= భోగముల ననుభవించుటలో నింద్రుఁడైనవాఁడా; [ఈ పద్యము ముక్తపదగ్రస్తమని గమనింపకయో, యే మో టీకాకారులు 'భీరహితచిత్తా!' అనియు 'ఆభోగభోగావళీసంభారామరరాజ' అనియు పదచ్ఛేదముచేసి 'భీరహితచిత్తా!=భయములేని మనసుకలవాఁడా! ఆభోగ.....రాజ=విశేషములయిన భోగములను అనుభవించుటయందు ఇంద్రుఁడా!' అని యర్థమిచ్చి యున్నారు.] రాజ.....యోగ్య!= రాజులు చేయుగౌరవమునకు తగినవాఁడా! యోగ్య-...ధామ! = యోగులు, యాచకులు, మిత్రులు ననెడి తామరలకు సూర్యుఁడా! ధామ.....వక్త్ర! = ఇంటికి మేలయి యెల్లప్పుడును వసించునట్టి లక్ష్మియొక్క విజృంభణముచే అలంకరింపఁబడిన ముఖము కలవాఁడా! వక్త్రభి...ప్రాభవా! = వక్తలకు అనుకూలమగు సంపద్గుణములతోడి అధికారము కలవాఁడా!

క. శతమఖన[1]వంశవర్ధన!, కఠినకుఠారాగ్రదళితగర్వితవిద్వ
జ్జఠరమునితుల్య! వితరణ,పఠనకళాభ్యాసవిభవపారీణమతీ! 239

టీక. కఠిన.....వితరణ! = కఠోరమైన గండ్రగొడ్డలిమొనచేత భేదింపఁబడిన గర్వించిన శత్రువుల కడుపులు గల మునియైన పరశురాముని తోఁ బోల్పఁదగిన వాఁడా! వితరణ.....మతీ = త్యాగము పఠించుటయను కళ నభ్యసించుటకగు సంపదయం దాటి తేటిన బుద్ధికలవాఁడా!

మాలిని. కవిశుకసహకారా! కల్పవృక్షావతారా!
సవినయనిజమూర్తీ! సర్వది[2]గ్గాహికీర్తీ!
భువనహితచరిత్రా! పుణ్యదాక్షిణ్యమిత్రా!
నవరసికవతంసా! నవ్యసూక్తిప్రశంసా! 240

టీక. కవి.....సహకారా! కవులనెడి చిలుకలకు తీయమామిడిచెట్టయినవాఁడా! సవినయనిజమూర్తీ! = వినయముతోఁగూడినవాఁడా! సర్వ.....కీర్తీ! = అన్నిదిక్కులందును వ్యాపించినకీర్తి కలవాఁడా! ['సర్వదిగ్గా)హికీర్తీ! = ఎల్లదిక్కులను గ్రహించునట్టి కీర్తి కలవాఁడా!' అని పూర్వటీక.] భువనహితచరిత్రా!=లోకమునకు హితవైన చరిత్రముకలవాఁడా! పుణ్యదాక్షిణ్యమిత్రా! = ['ధర్మము, మోమోటమి యనెడి మిత్రులు కలవాఁడా!' అని పూర్వటీక.] న్యాయము, దయ అను మిత్రులు కలవాఁడా! నవ.....వతంసా! (తొమ్మిది రసములను గ్రహించు) నూతనరసికులలో శ్రేష్ఠుఁడగు వాఁడా; నవ్యసూక్తిప్రశంసా! = శ్లాఘ్యమైన మంచిమాటలపొగడ్తకలవాఁడా!

గద్యము. ఇది శ్రీపరమశివదసనాథనిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన పాండురంగమాహాత్మ్యంబను పరమభాగవత చరిత్రంబునందు ద్వితీయాశ్వాసము.

టీక. ప్రథమాశ్వాసగద్యమునకువలెనే గ్రహించునది.

ఇది శ్రీగౌతమసగోత్రపవిత్ర ఋలుసూపనామక సీతారామస్వామ్యవధానిసుపుత్ర సకలవిద్వ జ్జనవిధేయ వేంకటరమణనామధేయగ్రథితంబైన పాండురంగమాహాత్మ్య టీకయందు ద్వితీయాశ్వాసము.

---

1. చ. గోత్ర. 2. క. గ్గ్రాహి. చ. గ్గాహి. 3. చ. పథ.

శ్రీరస్తు

పాండురంగమాహాత్మ్యము

తృతీయాశ్వాసము



రమ్యచరణతలలా
క్షారసరాగాభిరమ్యశంకావహదృ
గ్ధార! సమారాధితరఘు
వీరా! రామానుజయ్యవేదాద్రీశా! 1

టీక. శ్రీరమ్య.....గ్ధార! = లక్ష్మీదేవియొక్క రమ్యములగు పాదము[illegible]దలి లత్తుకయొక్క యెఱుపుయొక్క చక్కఁదన మను శంకను బొందు కన్నులలోని ఎఱ్ఱజీరలుకలవాఁడా! [illegible]రాధితరఘు వీరా! = పూజింపఁబడిన శ్రీరాముఁడు కలవాఁడా! - శ్రీరాముని పూజించువాఁడా!

వ. ఆకర్ణింపు మా యర్ణవతూణీరుండు వీణాముని గనుంగొని యిట్లనియె. 2

టీక. అర్ణవతూణీరుండు = సముద్రము అమ్ములపొదిగాఁగల శివుఁడు; వీణాముని = నారదుని.

ఉ. [1]ప్రాసఁగువిత్తునంటి నెఱపాఱుకొలంబునఁబుట్టి వేదముల్
వోసినగాదె శాస్త్రములు పుట్టిన యిల్లు కళాకలాపముల్
డాసిన రచ్చ యంచు [2]నఖిలంబుఁ దనుం గొనియాడ నొప్పు ను
ద్భాసితభాసితద్యుతి సభాపతినా నొకఁ డాహితాగ్నియై. 3

టీక. ప్రాసఁగువిత్తువంటి = రాజసపువరివిత్తుఁబోలిన; నెఱ, పాఱుకొలంబున = ఉత్తమబ్రాహ్మణ వంశమునందు; కళాకలాపముల్ = కళలసమూహములు; డాసిన = సమీపించిన - చేరిన; రచ్చ = సభ; అఖిలంబు = అందఱును; ఉద్భాసిత, భాసితద్యుతి = విజృంభించు (ప్రకాశించు) కాంతికి చంద్రుఁడైనవాఁడు - చంద్రునికాంతివంటి కాంతికలవాఁడు; ఆహితాగ్నియై = ఎల్లపుడును అగ్నిహోత్రములఁజేయువాఁడై. అలం. ఉపమ, రూపకము.

వ. అతండు కళింగదేశాభరణంబగు పీఠికాపురం బధిష్ఠించి సకలమహీసురపర్వశ్రేష్ఠుండై వెలయునంత. 4

టీక. పీఠికాపురంబు, అధిష్ఠించి = పిఠాపురమున నివసించి; సకల.....శ్రేష్ఠుండై = బ్రాహ్మణులందరిలోను ఉత్తముఁడై.

తే. ఆ మహీసురులేమకు నతులనిష్ఠ
నింగివేల్పుల నేలకు, నేలవేల్పు
కొలము నింగికిఁ దెచ్చుచుఁ గొలువఁ బుత్రుఁ
డొక్కఁ డుదయించెఁ దత్కృపాభ్యుదయమహిమ. 5

---

1. చ. ప్రాసుగువిత్త. 2. ట. సకలంబు.

టీక. అతులనిష్ఠ = గొప్పనియమముతో; నింగివేల్పులన్ = దేవతలను; నేలకున్ = భూమికిని; నేలవేల్పుకొలమున్ = బ్రాహ్మణులగుంపును; నింగికిన్ = (సంతోషపెట్టి) ఆకాశమునకును; కొలువన్ = సేవింపఁగా. [సభాపతిగారిభార్య గొప్పపూజలను చేసి, దేవతలు భూమికి వచ్చునట్లు చేయును; బ్రాహ్మణులను సంతోషపెట్టి, వారు ఆనందమున నాకాశము నందుకొనునట్లు చేయునని భావము.] ఆ మహీసురులేమకున్ = ఆ బ్రాహ్మణుని భార్యకు; తత్కృపాభ్యుదయమహిమన్ = ఆ నింగి, నేలవేల్పుల గొప్పదయవలన.

నిగమశర్మోపాఖ్యానము

మ. వనితామానససూనసాయకుఁడు జీవత్తాతపాదుండు భూ
జనసన్మాన్యవిశుద్ధవర్తనుఁ డుదంచిత్త్యాగశీలుండు చం
ద్రునిపెన్నిద్ది సమగ్రకాంతిమహిమన్ నూనూఁగుమీసాలలే
గొనబుం బ్రాయపుఁదేజికూన యతఁ డుత్కోచుండు వాచాలతన్. 6

టీక. వనితా.....కుఁడు = యువతుల మనస్సులకు (వాని నాకర్షించుటలో) మన్మథుడైనవాఁడు; జీవత్తాతపాదుండు = జీవించియున్న తండ్రికలవాఁడు; భూజన.....నుఁడు = ప్రజలచే గౌరవింపఁబడిన పరిశుద్ధస్వభావము కలవాఁడు; ఉదంచిత్త్యాగశీలుండు = గొప్ప వితరణబుద్ధికలవాఁడు; సమగ్రకాంతిమహిమన్ = పరిపూర్ణమైన కాంతియందు; చంద్రునిపెన్నిద్ది = చంద్రునికి సమానమైనవాఁడు; గొనబుంబ్రాయపుఁదేజికూన = యౌవనపుతేజస్సుకల చిన్నవాఁడు; వాచాలతన్ = అధికప్రసంగమున; ఉత్కోచుండు = దిట్ట; ['ఉత్కోచుండు = అధికుఁడు' అని పూర్వటీక].

వ. అజ్జగతీసుపర్వసంభవునకుం బిత్రదత్తంబగు నిగమశర్మాభిధానంబు ప్రసిద్ధంబైయుండు వెండియు. 7

టీక. అజ్జ.....నకున్ = ఆ బ్రాహ్మణపుత్రునకు; పిత్రదత్తంబగు = తండ్రిపెట్టిన; నిగమశర్మాభిధానంబు = నిగమశర్మయను పేరు.

తే. అతఁడనూచానసంతతి నవతరిలియు, సగలనిగమశిఖారహస్యములు గనియు
మనసుఁ దార్తీయపురుషార్థము[1]నకె తార్చె, దైవఘటనావశంబున [2]నోవశీంద్ర!

టీక. అనూచానసంతతిన్ = వేదాధ్యయనసంపన్నుల శిష్టవంశమున; అవతరిలియిన్ = పుట్టినను; సకల.....ములు = సమస్త వేదాంతరహస్యములను; కనియిన్ = గ్రహించినను; దైవ.....నన్ = తనవిధికి లొంగియుండుటవలన; తార్తీయపురుషార్థమునకె = మూఁడవపురుషార్థమగు కామమునకే; మనసున్, తార్చెన్ = చేర్చెను. ఓ వశీంద్ర! ఇంద్రియనిగ్రహము కల ఓ నారదమునీ!

చ. తలగడు గంగమర్దనము ధౌతపటావరణంబు సంస్కృతో
జ్జ్వలకలమాన్న భోజనము చంచనచర్చ ప్రసూనదామకం
బులు కపురంపు*వీడ్యమును భూషణపఙ్క్తులకల్గి నిచ్చలున్
వులుగడుగంగఁబడ్డ [4]నునుముత్యముఁబోలుచు వాలుచుం బురిన్. 9

టీక. తలగడుగు = అభ్యంగస్నానము; అంగమర్దనము = శరీరమును మర్దింపించుకొనుట - శరీరసంవాహనము; ధౌతపటావరణంబు = మడుగువస్త్రముకట్టుకొనుట; సంస్కృ.....భోజనము=పక్వముచేయఁబడి మిలమిలలాడు వరియన్నము; చందనచర్చ = గంధపుఁబూఁత; ప్రసూనదామకంబులు = పూలమాలలు; కపురంపువీడ్యమును = కర్పూరపుతాంబూలమును; భూషణపంక్తులు = నగలగుంపులు; పులుగడుగంగఁబడ్డ = (ముత్యములపైనుండు) ముఱికి కడుగఁబడిన; నునుముత్యముఁబోలుచున్ = స్వచ్ఛమైన

1. చ. నక. 2. చ. తాపసేంద్ర. 3. క. ఱను. * విద్యములు. శ. ర. 4. చ. తెలిముత్తెము.

ముత్యమువలెనుండి; పురిక్ = పట్టణమునందు; వాలుచుక్ = మీఱుచు - అతిశయించుచు; [ముందు పద్యమున కన్వయము.]

సీ. కలదు లేదనువాదమున కోర్చి మీనుమీ, సమువంటి యొంటిజందెము మెఱవఁగ
బహుసంకుపదపంకపాణింధమంబైన, తాళిగోణపుఁజుంగు నేల జీరఁ
గడలేని*వీడ్యంపుఁ గప్పురంజందురుకావి, మోవి పల్లోత్తుల ముసుగుదన్న
సానతాఁకులుగల్గు సూనాస్రుశంఖంబుగతి నఖరేఖాంకగళము దనర
తే. సఖులు పరిహాసకులు వెంటఁజనఁగ యువతి, భుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁడగుచు
నగరఘుంటాపథంబున నగుచుఁ దిరుగు, నొఱపుగల[1]తీని జాతిమాత్రోపజీవి. 10

టీక. బహు.....మంబైన = ఎక్కువైన జవ్వాదిబురదచే దట్టమైన; తాళిగోణపుఁజుంగు = ప్రక్కగోచియొక్క చెంగు; నేలఁ, జీరఁ = నేలపై రాయుచుండఁగా; కడలేని = హద్దుమీఱిన; వీడ్యంపు = తాంబూలమువల్లకలిగిన; కప్పు = గారగల; చందురుకావిమోవి = సిందూరపురంగుగల పెదవి; పల్లోత్తుల = దంతక్షతములచేత; ముసుగుదన్నఁ = ఆవరింపఁబడఁగా; సూనాస్రుశంఖంబుగతిఁ = మన్మథునిశంఖమువలెనున్న; నఖరేఖాంకగళము = నఖక్షతములతోఁగూడిన మెడ; తనరఁ = ప్రకాశింపఁగా; యువతి.....యుక్తుఁడు = యువతులను అనుభవించుటచే మలినమైన కట్టువస్త్రము కలవాఁడగుచు; జాతిమాత్రోపజీవి = బ్రాహ్మణుఁడనని చెప్పికొని జీవించువాఁడు - నిగమశర్మ; ఒఱపుగల తీవిఁ = చక్కదనముతోడి దర్జాతో; నగుచుఁ; నగరఘుంటాపథంబులఁ = ఆ పట్టణములోని రాచబాటలందు; తిరుగున్. అలం. స్వభావోక్తి.

తే. భార్యపాలింట్లు రిక్తకుంభములు; రోయి
వెలఁదిచనుదోయి నిండుకుండలు; కులంబు
తరుణిఫాలంబు చవితిచందురుఁడు; వేశ్య
సుదురు హానికిఁ బ్రతిపదిందుండు నయ్యె. 11

టీక. రోయివెలఁదిచనుదోయి = బోగముపడతిచనుగవ; కులంబుతరుణిఫాలంబు = భార్యనుదురు; చవితిచందురుఁడు = చూడఁదగనిది; ప్రతిపదిందుండు = పరిశీలించి చూడఁదగినది. అలం. రూపకము.

సీ. ఉష్ణాని హోమాగ్నియూఁద నొల్లఁడుగాని విరహజ్వరా[2]ర్తితో వెచ్చనూర్చ
సంధ్యకుఁ బ్రార్థనాంజలి ఘటింపఁడుగాని [3]యెరఁగు నీర్ష్యాకషాయితల కర్థి
లాగమవాదంబు లొఁగాదనఁడుగాని విటవాదములు తీర్చు వేగి లేచి
కంబుభృత్పాదోదకంబు గ్రోలఁడుగాని యూవతాధరశీధువాని చొక్కుఁ
తే. బుణ్యచిహ్నంబు లపఘనంబున ఘటింప, సిగ్గుపడుఁగాని కరనఖశిఖర[4]లసిత
జాతనూత్నకలాంకముల్ సమ్మతించు, నారజము మీరి యా దుర్విహారహారి.

టీక. విరహజ్వరార్తితోన్ = విరహవ్యధవలనఁగలిగిన జ్వరముచే; ప్రార్థనాంజలిఁ = నమస్కారమును; ఘటింపఁడు = కూర్పఁడు; అర్థిఁ = మక్కువతో; ఈర్ష్యాకషాయితలకుఁ = (ఇతరవనితాసాంగత్యమును) ఓర్వలేక కన్నులెఱ్ఱఁజేసిన స్త్రీలకు; ఎఱఁగుఁ = నమస్కరించును; ఆగమవాదంబులు = వేదచర్చలు; వేగి, లేచి = తెల్లవాఱి, లేవఁగానే; విటవాదములు = గతరాత్రిని విటులకును, విటీజనమునకును కలిగిన కలహాములను; కంబు...కంబుఁ = శంఖమునఁ బోయఁబడిన విష్ణుపాదతీర్థమును;

---

* వీడ్యంబు. 1. చ. రంబున. 2. చ. దీవి. 3. ట. ర్తితో. క. ర్తుఁడై. శ. ర. ర్తితో. 4. ట. యరుగు. ఱ. చ. లిఖన. కలిఖిత. శ. ర. లసిత.

క్రొలఁడు = క్రాగఁడు; యావతాధరశీధువు = యువతీసమూహముయొక్కమోవిలేనెను; అని = క్రాఁగి; చొక్కుక్ = పరవశుఁడగును; అపఘనంబునక్ = దేహమున; పుణ్యచిహ్నములు = తిరుమణి, తిరుచూర్ణము మొదలగునవి; ఘటింపక్ = ధరించుటకు; కర.....ముల్ = (యువతుల) చేతిగోళ్ల వాఁడిమొనలు గ్రుచ్చుటవలనఁగలిగిన క్రొత్తగాయముల గుఱుతులను; ఆరజముమీఱక్ = ఎక్కువ దుర్వ్యాసమున; ఆ దుర్వ్యవహారహారి = చెడ్డనడతకల ఆ పోరికి; సమ్మతించుక్ = అంగీకరించును.

తే. నిగమశర్మాభిధానంబు నేతిబీర, కాయఁగానుబోలె నయథార్థగాధఁ దాల్చి
వైదికాచారదూరప్రవర్తనముల, వీట విహరించుచుండు నవ్వీటిప్రోగు. 13

టీక. నిగమశర్మాభిధానంబు = నిగమశర్మ [వేదవేత్త] యను పేరు; అయథార్థగాధక్, తాల్పక్ = అబద్ధపుకథకాఁగా; వీటిప్రోగు = కొల్లలరాశి - మిక్కిలి దుర్వ్యసనము కలవాఁడు; వైదికా.....నముల్క్ = వేదవిరుద్ధములగు నడతలతో; వీటక్ = నగరమున; విహరించుక్ = తిరుగుచుండును. అలం. ఉపమ.

క. వెడవెడ దుర్వ్యవహారపు, నడవడి గడిదేఱి గురుజనము శిక్షింపక్
గడుసువడి విప్రతనయుఁడు, సడి కోరిచి [1]వంకపోరక చాటుక్ మానెన్. 14

టీక. వెడవెడక్ = మందముగా - కొంచెము కొంచెముగా; దుర్వ్యవహారపునడవడిక్ = చెడ్డనడతయందు; గడిదేఱి = ఆఱితేఱి; గురుజనము = పెద్దలు; గడుసువడి = అసాధ్యుఁడయి - ధీరుఁడై - గడుసుమీఱి; విప్రతనయుఁడు = ఆ బ్రాహ్మణపుత్రుఁడు - నిగమశర్మ; వంకపోరకచాటుక్ = వంకర గడ్డిపోఁచచాటునుకూడ.

తే. తాతముత్తాతతండ్రులతరతరంబు, చీమవలెఁ గూడఁబెట్టి యూర్జితముసేయు
విత్తముడివోయెఁ దత్కరాయత్తమగుచు, నురగదష్టునిమేని నెత్తురునుబోలె.

టీక. తరతరంబు = క్రమక్రమముగా; ఊర్జితముసేయు = భద్రపఱిచఁబడినట్టి; విత్తము = ధనము; తత్కరాయత్తమగుచుక్ = ఆతనిచేతికి చిక్కినదయి; ఉడివోయెక్ = నశించెను. అలం. ఉపమ.

సీ. దినవెచ్చమునకునై తనమేనఁగలసొమ్ము కొదుకక బచ్చింటఁ గుదువ వైచు
నీఁదు గీచినరీతి నించుకించుకచేరిగిలుబొడుఁ దల్లిపైఁగల పసిండి
తండ్రికి నిడ్డ పత్రములు దొంగిలిపోయి పోయినంతకు నిచ్చి పోరయుఁ [2]గొంత
[3]మిండవడ్డికి నోర్చి మృత్యురూపములైన సాహులచే ఋణగ్రాహి యగుచు
తే. [4]గుడ్డవృత్తులు, వృత్తులుఁ గొలుచు గుత్త,చేలు గ్రామాంశములు [5]గాదినేలలెల్లఁ
జనవరుల కమ్మఁజూపు నిచ్చావిహారి,వర్తి వాఁడేమి కానున్న వాఁడొ మీఁద. 16

టీక. దినవెచ్చమునకునై = ప్రతిదినమును చేయు చిల్లరకర్చునకుగాను; ('దినవెచ్చము' అనునది అనింద్యగ్రామ్యము) సొమ్ము = నగను; కొదుకక = సంకోచింపక; బచ్చింటక్ = కోమటింట; ['బచ్చునింట' అనుదానికి బదులు స్వతంత్రప్రయోగము.] కుదువవైచుక్ = తాకట్టుపెట్టును; ఇంచుకించుకచేరి = మెల్లమెల్లగా (తల్లిని) సమాపించి; పసిండిక్ = (నగలరూపముననున్న) బంగారమును; ఈఁదుగీచినరీతిక్ = ఈఁతచెట్టును (మద్యమునకై) గీచినట్లు— [ఈఁతచెట్టును కల్లుకయి గీచినయెడల పెక్కురోజులవఱకును కొంచెము కొంచెముగా నది వచ్చుననిభావము.] గిలుబొడుక్ = అపహరించును; [ఇచట 'ఇందుగీసిన రీతి' అను ముద్రితప్రతిపాఠమును, 'చిల్లగింజరాచినవిధమున' అను దానిటీకయు అననుగతములు.] పోయి

---

1. క. వంకపరక. చ. వంగపోరక. వంగ. శ. ర. 2. ట. విత్త ముద్రితప్రతి అథస్సూచిక. కొంత. 3. క. మిడ్డ. చ. ట. మిండ. 4. చ. గుడ్డవుత్తులువుత్తులు. 5. క. నాధి. చ. ట. గాది.

నంతకుఁ = చెలామణి అగునంతసొమ్మునకు; పొరయుఁ =పొందును; మిండవడ్డికిఁ =ఎక్కువవడ్డికి-చక్ర వృద్ధికి; ఓర్చి = సహించి - అంగీకరించి; సాహులచేఁ =సాహుకారులవలన; ఋణగ్రాహి యగుచుఁ = అప్పుతీసికొనినవాఁడయి; గుడ్డవృత్తులు = వృత్తిసంజ్ఞలుగల పంటచేలు; వృత్తులు = వృత్తిసంజ్ఞలుగల పొలములు; కొలుచు = ధాన్యము; గుత్తచేలు = గుత్తకు తీసికొనిన పంటచేలు; గ్రామాంశములు=గ్రామము మొత్తముగా నిచ్చిన మాన్యములు; గాదినేలలు = పాతఱలు, ఎల్లఁ = అన్నియును; ఇచ్ఛావిహార వర్తి = స్వేచ్ఛగా విహరించువాఁడు - నిగమశర్మ; చనవరులకుఁ = పరిచితులకు - మిత్రులకు; [ఈ పద్యమున 'గుడ్డవృత్తులు = చేనిసేద్యపుఁబనులు' అనియు, 'చనవరులకుఁ = అధికారులకు' అనియు ప్రాఁతటీకయందు అర్థము లీయఁబడియున్నవి; అవి సరికావు.]

క. అతఁడు కళింగోద్భవుఁడగు,కతముననో వ్రేలఁజూపఁ గసుగందక యో
గ్యతమస్వీకారమునకు, నితరుండై యుండె మునికులేశ్వర! వింటే. 17

టీక. అతఁడు = నిగమశర్మ; కళింగోద్భవుఁడు = కళింగదేశమున పుట్టినవాఁడు; వ్రేలఁ, చూపఁ = తన్నందఱును వ్రేలుపెట్టి చూపుచుండఁగా; కసుగందక = కొంచెమైనను జంకక; యోగ్య తమస్వీకారమునకుఁ = గొప్పయోగ్యుల అంగీకారమునకు - యోగ్యులమర్యాదకు; ఇతరుండై = అన్యుఁడై - తగనివాఁడై. కళింగదేశస్థు లనాచారపరులని ప్రాచీనులయోశయము.

ఇచట అర్థాంతరమును గ్రహింపవలసినది. కలింగము (పుచ్చతీగ)నఁ బుట్టినకాయ - పుచ్చ కాయ - వ్రేలితోఁజూపిన మఱిగిపోదు; [తక్కినకాయలు తీగను వ్రేలాడుచుండఁగా; వానిని చూపిన యెడల మఱిగిపోవును.] మఱియు పుచ్చకాయ నిషిద్ధవస్తువుకాన శిష్టులెవ్వరును దానిని ఆహారముగా గ్రహింపరు. ఈపద్యమున నీ యర్థము ధ్వనితము.

తే. పొందుఁబట్టులఁ నప్పులు పొడిచి పొడిచి,దొరతనంబునఁ జుట్టాలఁ దిరిసి తిరిసి
నలఁగి శిశ్నోదరపరాయణత్వమునకుఁ,*బొర మెఱుఁగక తిరుగు నాబ్రాహ్మణుండు. 18

టీక. పొందుఁబట్టులక్ = దొరకినచోట్లలో; పొడిచి పొడిచి = తీసితీసి; దొరతనంబునక్ = దివాణమునందును; చుట్టాలక్ = బంధువులదగ్గఱను; తిరిసి తిరిసి = బిచ్చమెత్తియెత్తి - యాచించి; నలఁగి = బాధపడి; శిశ్నోదరపరాయణత్వమునకుఁ = కూడు, గూటములయెడఁగల ఆసక్తికి; పొరము= హద్దును.

చ. తనచెలు[4]లిండ్లయం దదవద్రావుడు త్రావుచు నింటి కెన్నఁడుఁ
జనక దురోదరార్జితముఁ జౌర్యహృతం బనృతోపపన్నముఁ
జెనఁటి పిసాళివెచ్చములఁ జేర్చుచుఁ దొల్లిటివైభవంబు లె
ల్ల నడఁగ నవ్వెడంగు కడు లాఘవవృత్తికిఁ జొచ్చి నిచ్చలున్. 19

టీక. తనచెలులిండ్లయందుఁ = తనమిత్రులయిండ్లలో ['చెలులయిండ్లయందుఁ' అని యుండ వలెను; ఇది స్వతంత్రప్రయోగము.] అదవద్రావుడు = చెడ్డత్రాగుడు - సురాదికము; త్రావుచుఁ; చనక = వెళ్లక; దురోదరార్జితముఁ = జూదమున నార్జింపఁబడినదియుఁ; చౌర్యహృతంబు = దొంగతనమువలన సంపాదింపఁబడినదియుఁ; అనృతోపపన్నముఁ = అబద్ధములాడి సంపాదించినదియు నగు ధనమును; చెనఁటి పిసాళివెచ్చములఁ, చేర్చుచుఁ = వ్యర్థముగా, దొంగయెత్తులువేయుచు చేయు కర్చుల కుపయోగించుచు; అడఁగఁ = నశింపఁగా; అవ్వెడంగు = వివేకములేని యా నిగమ శర్మ; నిచ్చలుఁ = ఎల్లపుడును; లాఘవవృత్తికిఁ; చొచ్చెఁ = చులకఁదనమును (అవమానమును) పొందెను. ఇందు 'అదవద్రావుడు = స్థిరములేనిత్రాగుట' అనియు, 'లాఘవవృత్తికి = తక్కువవ్యాపారమునకు' అనియుం పూర్వటీకయం దర్థములు ఈయఁబడినవి.

---

* భార.సూర్య. 4. చ. ట. చెలికారునిండ్లనవ.

క. మితి †గడచిన ఋణదాతలు, వెతవెట్టఁగ నూరుచొరక వెలివెలిఁ దిరుగుఁ
దతిఁ గూడు లేక యాఁకటఁ, గుతిలపడు నతండు [1]గువ్వకుత్తుకతోడన్. 20

టీక. మితిగడచినఁ = పెట్టినగడువు తప్పిపోఁగా; వెతపెట్టఁగఁ = బాధింపఁగా; చొరక = ప్రవేశింపక; వెలివెలిదిరుగుఁ = పైపైచోట్లనే తిరుగును; తతిఁ = సమయమునందు; అతండు; గువ్వకుత్తుకతోడకతోడఁ = గువ్వగొంతువంటిహీనస్వరముతో; కుతిలపడుఁ = బాధపడును. అలం. ఉపమ.

క. వలువకుఁ గూటికినై సీ,చుల వేడం బోడచొరవఁజొచ్చు నతఁడు పూ
వులు ముడిచిన యంగళ్లనె, కలకల వీడెల్ల నవ్వఁ గట్టెలు మోసెన్. 21

టీక. వలువకుఁ = వస్త్రమునకు; బోడచొరవఁ = మొండిచొరవను; వీడెల్లఁ = పట్టణ మంతయు; కలకల, నవ్వన్. అలం. లలితము.

తే. పదను [2]దివిసిన కస్తూరి ప్రాఁచి యలరు, పాయఁ[3]బాఁతినకూడు నీర్వట్టు మడుగు
గళితమణి యగు సొమ్మునై కానఁబడియెఁ, దుర్విదగ్ధుండు గౌరవదూరుఁ డగుచు.

టీక. పదనుదివిసిన = తడి యారిపోయిన - వాసనపోయిన; ప్రాఁచియలరు = వాడిపోయిన పూవు; పాయఁబాఁతిన = పాసిపోయినట్టి; కూడు=అన్నము; నీర్వట్టు = నీరువట్టిపోయిన - నీరులేని; మడుఁగు = చెఱువు; గళితమణి = రవలుజాఱిపోయిన; సొమ్ము = నగ; దుర్విదగ్ధుండు = పోకిరి; గౌరవదూరుఁడగుచుఁ = మర్యాదకు దూరమై - మర్యాద లేనివాఁడై; కానఁబడియె. అలం. రూపకము.

క. ఆలో నొకనాఁ డా దు,శ్శీలరతునియక్క యోర్తు శిక్షించెద నీ
బాలిశు నని తనమగనిఁ, బాలుఱఁ గొనివచ్చె మాతృభవనంబునకున్. 23

టీక. దుశ్శీలరతుని = చెడ్డనడతయం దిష్టముకల నిగమశర్మయొక్క; బాలిశుఁ = మూర్ఖుని; మాతృభవనంబునకుఁ = పుట్టినింటికి;

వ. ఇట్లు [4]పంచషయోజనమాత్రదూరంబగు తనయూరినుండి వచ్చి పితృభవనంబు చొచ్చి యచ్చటం గొన్నిప్రొద్దులు గడపి, కొడుకుచెడునడవడికి నడలుకడలిం బడి సుడివడియెడు తల్లిదండ్రులఁ దీండ్రగల వచనరచనాచమత్కారంబుల నుదారముదారోపణకరణోపచారంబులఁ గొంతకొంత వంతకుం దొలంగించుచు, మందిరముకుందారాధనాతిథిసంతర్పణంబులు నేర్పునం బచరింపించుచు జనయిత్రిదర్శితంబగు మూలవిత్తంబు నష్టావశిష్టం బగునది గుప్తంబుసేయుచుఁ బశుశిశుదాసదాసీజనంబులఁ దనవారింగా మెలఁగిం[4]చి నలంకువలకుం దొలంగించుచుఁ బుస్తకభాండాగారంబు నిజభర్తృహస్తాంతరంబున నాశుశుక్షణి శిథిలబంధనయాచకప్రముఖోపద్రవంబులవలనం బాఁచి ప్రోచుచు, విగళిత సన్నాహం బగు గేహంబు యథాపూర్వనిర్వాహణమనోహారంబుగా ననుసంధించి చదువు, [6]సంధ్య సాగించి నడపించుచు నిజానుజు దుర్వ్యసనంబువలన గాసిఁబొందని రాజానుగ్రహాలబ్ధంబులగు [7]నేకభోగగ్రామంబు [8]లాత్మాధీనంబు

---

† కడచిన. శ. ర. 1. క. గు. 2. ట. దివిచిన. 3. చ. వాఱిన. 4. క. పంచయో. చ. పంచషయో. 5. చ. (ంచి. లేదు.) 6. క. సంధింపించి. చ. సంధించి. 7. క. సంత. చ. సంధ్య. 8. ట. నసేక. 9. చ. లనాత్మా.

లుగా నొనరించుచుఁ *దప్పిదారి మడిమట్ర చేమచెట్లున్న పట్లరసి తనపట్టులం గాఁపువెట్టుచు, గుట్టీక నలంగియు నత్తమామలచిత్తంబువచ్చునట్లు భక్తిశక్తులు మెఱసి పాటులంబడు మఱందలి సౌందర్యంబు ననివార్యజృంభణంబగు యౌవనారంభంబును, నవచంద్రికావైభవంబును, [1]వనకేళీపలాశదోహదంబు నగుటకు వగచి వగచి, తెగచి కడుపు చుమ్మలు[2]చుట్టఁ గన్నీరుట్టిపడం బొట్టుపోర లగుచుండునంతం జొక్క తెగిపడినకడుపున నొక్కడసుండియో యాకస్మికంబుగ నింటికిఁ జలిదివంటకంబుఁ గుడువం జనుదెంచి తన్నుఁ గాంచి డెందంబునం గొంచియుం బోరాక చేరి నమస్కరించి తలవంచికొనియున్న తమ్మునిం గని [3]కదిసి కొదమనెలవంక వంకలొత్తుచు నెత్తురులు చిలుకుచుం గుకవిపదబంధంబునుం బోలె నసకలప్రవృత్తంబులయి మదోన్మత్తమత్తకాశినీదత్తంబులగు [4]నఖాంకంబుల కతనఁ గర్కశంబగు నతనిశరీరంబుఁ [5]గౌఁగిలింప నగ్గలించి శంకించి యాసీమంతిని యొక్కింత [6]ఋజుస్వాంతయై యాదుర్వాదగ్ధవిదగ్ధాలాపంబు లొలయ సీమంతపుం బెండ్లికొడుకవు గమ్మని హేతుగర్భితంబుగా నాశీర్వదించి యతండు తమకంబు గమకంబునం బోవ [7]నుంకించిన వానిసోఁకోర్వమి యొతేంగి తరంగితవినయసౌహార్ద మార్దవమధురంబులగు మాటలతేటలం బండిరివెట్టి యిందుబింబాబుసుంబోని సిజనందనుం జిఱుతవాని మేనల్లుని నిందమని చంక కిచ్చి యెచ్చటి కేఁగెదవు మీబావబంతి నారగింతువుగాక [8]రాకపాకంబులు నిమిషంబులోనం గావింతు నని నిలిపి వెనుకదెస నెడగలసియున్న తత్కళత్రంబునకు నేత్రసంజ్ఞ యొసంగుటయును. 24

టీక. పంచ.....దూరంబు = ఐదారు యోజనములు మాత్రము దూరము కలది; (యోజనమనఁగా ఎనిమిదిమైల్లు - ఆమడ.] ప్రొద్దులు = రోజులు; అడలుకడలిక్ = విచారసముద్రమునందు; నుడివడియెడు = తిరుగుడుపడుచున్న - కలఁతపడు; తీండ్ర = చొరవ - ధైర్యము; ఉదార..... చారంబులక్ = మిక్కిలి సంతోషమును కలిగించు నుపచారములచేత; వంతకుక్ = విచారమునుండి; తొలఁగించుచుక్ = తప్పించుచు; మందిర.....ణంబులు = ఇలవేల్పగు విష్ణునిపూజనము, అతిథిపూజలు; పచరింపించుచుక్ = చేయించుచు; జనయిత్రీదర్శితంబు = తల్లిచే చూపఁబడినది; మూలవిత్తము = (కర్చుచేయక) నిలువగా ఉంచినసొమ్ము; నష్టావశిష్టంబు = పోఁగా మిగిలినది; గుప్తంబు చేయించుక్ = భద్రపఱచుచు; మెలఁగించి = సంచరించునట్లుచేసి - తనవైపు త్రిప్పుకొని; నలంకువలకుక్ = కష్టములనుండి; పుస్తకభాండాగారంబుక్ = గ్రంథాలయమును; ['భాండాగారంబు = బొక్కసము'అని పూర్వటీక.] నిజ.....రంబునక్ = తనభర్తస్వాధీనమున; ఆశు.....వలనక్ = అగ్ని, చినిఁగిపోవుట, యాచకులు మొదలగు నుపద్రవములనుండి; పాఁచి = తప్పించి; పోఁచుచుక్ = కాపాడుచు. ['శ్లో. అగ్నే రక్ష, జలాద్రక్ష, రక్ష మాం శ్లథబంధనాత్; పునశ్చయాచకాద్రక్ష యాచనాంతం హి పుస్తక'మ్మని పుస్తకప్రార్థన.]

---

*క. తప్పిదారిన. తప్పిదారి శ. ర. 1. చ. నవకేసిసలాశి. 2. క. చుట్టి. చ. చుట్ట. 3. చ. లోలేదు. 4. చ. నఖాంకురంబు. 5. చ. గౌఁగిలించుచు. 6. చ. భుజస్వాంత. 7. చ. నూకించిన. 8. ట. గాని.

విగళితసన్నాహంబగు = జాతిపోయిన - పోయినవస్తువులు కలిగిన; ['విగళితసన్నాహంబు=తొలఁగిన ప్రయత్నముకలది - చక్కఁబఱుపఁబడినది'అని పూర్వటీక; ఇది పొసఁగదు.] గేహంబున్ = ఇంటిని; యథాపూర్వ.....రంబుగాన్ = పూర్వపురీతిని శోభావంతమైనట్లు; అనుసంధించి = కూర్చి-చక్కఁబఱిచి; గాసిఁబొందని = పాడుకాని; ఏకభోగగ్రామంబులన్ = వేఱు వంతుదారులులేక పూర్తిహక్కుగల గ్రామములను; తప్పి, దారి = పొరపాటున (తమస్థలములనుండి) తప్పిపోయి; ఊన్నపట్లు = ఊన్న చోట్లను; అరసి = తెలిసికొని - అవి యితరులకు చొరకుండునట్లుచేసి; తనపట్టులన్ = తనబిడ్డలను; కాఁపువెట్టుచున్ = కావలియుంచుచు; గుట్టు+ఈక = రహస్యమును బయటపెట్టక; నలుగియున్ = శ్రమపొందియును; మెఱసి = ప్రకాశింపఁజేసి; పాటులంబడు = కష్టములుపడుచున్న; అనివార్య జృంభణంబగు = అడ్డగింపరాని పొంగుగలదైన; యౌవనారంభంబును = క్రొత్తయౌవనమును; వనచంద్రికావైభవంబును = అడవిఁగాచిన వెన్నెలశోభయగుదానిని; వన.....దోహదంబును = అడవి మొక్కలకు చేసిన దోహదక్రియయు; [కాలముకానికాలమున చెట్లు చిగిర్చి, పుష్పించి, ఫలించుటకుఁ జేయు చికిత్సలకు దోహదములని పేరు.] వగచివగచి = మిక్కిలి విచారించి; తెగచి = కలఁతపడి; ['తెగించి'అని పూర్వటీక.] కడుపు చుమ్మలుచుట్టన్ = కడుపు, కలియపెట్టగా; కూటిపడన్ = కాఁఁగా; పొట్టపొరలు, అగుచుండునంతన్ = సంకటపడుచుండఁగా; పడినపడువునన్ = పడినరీతిగా; ఆకస్మికంబుగన్ = తటాలున; కొంచియున్ = సందేహించినను - జంకియు; పోరాక = పోవుటకు సాధ్యపడక; కొదమ.....లొత్తుచున్ = లేతచంద్రవంకలకు తప్పులుదిద్దుచు - లేతచంద్రవంకలతో సమానములయి; కుకవిపదబంధంబునుంబోలెన్ = చెడ్డ కవుల పదములకూర్పులరీతి; అసకలప్రవృత్తంబులయి = అంతటను ప్రచారము పొందనివై - ఆదరమును పొందనివయి; (నఖక్షతములపక్షమున - పూర్తిగా గుండ్రదనమును పొందనివి - అనఁగా వంకరైనవి) మదోన్మత్త.....దత్తంబులు = క్రొవ్విన స్త్రీలచే కూర్పఁ(కలిగింప)బడినవి; నఖాంకంబులకతనన్ = నఖక్షతములమూలమున; కర్కశంబగు = కఠినమైన; అగ్గలించి = ప్రయత్నించి; సీమంతిని = ముత్తయిదువ; ఋజుస్వాంతయై = సరిచేసికొన్న మనస్సు కలదై; దుర్వినగ్గున్ = పోకిరిని; విదగ్ధాలాపంబులు = నేర్పుమాటలు; ఒలయన్ = ప్రకాశింపఁగా; హేతుగర్భితంబుగాన్ = అభిప్రాయముతోఁ గూడియుండునట్లు; తమకంబుగమకంబునన్ = మోహము యొక్క తొందరపాటువలన; ఉంకించినన్ = ప్రయత్నింపఁగా; వానిసోఁకోర్వమి = వాని అనిష్టతను; తరంగిత.....మధురంబులు = పొంగుచున్న వినయ, స్నేహములతో; మృదుమధురములు; పందిరిపెట్టి = అల్లి; ఇందుబింబంబునుంబోలి = చంద్రునివలె చక్కఁగా నున్న; నిజనందనున్ = తన పుత్రుని; ఎడ, గలసియున్న = దూరముగ నున్న; తత్కళత్రంబునకున్ = అతనిభార్యకు; నేత్రసంజ్ఞ = కనుసైఁగ; ఒసంగుటయున్ = చేయఁగా.

క. ఆపైఁదలి ప్రాణేశ్వరు, శ్రీపాదద్వయముఁ గడిగె శీతలవారిన్
వ్యాపృత నిజనిశ్వాసజ, తాపంబునఁ గొంతకొంత తప్తముగాఁగన్. 25

టీక. ఆపైఁదలి = ఆ యిల్లాలు; శీతలవారిన్ = చల్లనినీటితో; ప్రాణేశ్వరు శ్రీపాదద్వయమున్ = భర్తయొక్క రెండుపాదములను; వ్యాపృత.....తాపంబునన్ = వ్యాపింపఁజేయఁబడిన తన నిట్టూర్పుగాలులవలని వేడిమిచేత; తప్తముకాఁగన్ = వేఁడియైనది కాఁగా.

క. వినువేల్పునకును మెచ్చొల, యని బలువిందునకుఁబోలె నఖిలాన్నంబుల్
కనుగీటినంతలోనన, యసుజునకుఁ దదగ్రజాత యమరించి తగన్. 26

టీక. వినువేల్పునకును = దేవునకును; మెచ్చొలయని = మెప్పులేని - దేవునికంటెను గౌరవింపఁదగిన; బలువిందునకున్, పోలెన్ = గొప్పచుట్టమునకువలె; అసుజునకున్ = తమ్మునికి; తదగ్రజాత = అతనియక్క.

చ. తల గడిగించి ధౌతపరిధానము గట్టఁగ నిచ్చి లెస్సఁగా
నలకలయందుఁ గల్గు తడి యాఱిచి క్రొవ్విరులాపటించి మై
మలయజచర్చచేసి గృహమాధవదత్తమనోజ్ఞభోజనం
బు లొసఁగెఁ దల్లి తండ్రి నిజపుత్త్రులు భర్తయుఁ దో భుజింపఁగన్. 27

టీక. తల గడిగించి = అభ్యంజనముచేయించి; ధౌతపరిధానమున్ = మడుఁగుసోవతిని; అలకలయందున్ = తలవెండ్రుకలయందు; క్రొవ్విరులు = అప్పుడు పూచినపూలు; ఆపటించి = ధరింపఁజేసి; మలయజచర్చచేసి = చందనపుఁబూఁత పూసి; గృహ.....భోజనంబులు = ఇలవేల్పగు విష్ణువునకు నివేదించిన మృష్టాన్నములను; తోన్ = నిగమశర్మతోఁగూడ;

ఉ. ఇష్టములైన వంటకము లిట్లు భుజించి యతండు వార్చి సం
తుష్టమనస్కుఁడై తనదు తొయ్యలి వీడ్యముచుట్టి యీ మహా
శిష్టుఁడుఁబోలెఁ దిన్నెపయి చిర్నగ వొప్పఁగఁ గూరుచున్న చోఁ
[1]బుష్టి సమస్తముం గదపి[2]పుచ్చి తదగ్రజ పూర్ణచిత్తయై. 28

టీక. వార్చి = (భోజనానంతరము చేయు) నాచమనము చేసి; తనదుతొయ్యలి = తనభార్య; పుష్టిన్ = ఉత్సాహముతో; ['నిండుకొన్నతనముచేత' అని పూర్వటీక.] పూర్ణచిత్తయై = నిండుమనస్కులదయి. అలం. స్వభావోక్తి.

క. ఇంతలు నంతలు నగు తన,సంతానము చంట వెంట సందడిసేయన్
భ్రాంతమున నిలిచి తమ్ముని, కుంతలబంధంబు విడిచి కుశలాశయయై. 29

టీక. ప్రాంతమునన్ = సమీపమున - చేరువఁగా; కుంతలబంధంబు = జుట్టుముడిని; విడిచి = విప్పి; కుశలాశయయై=సదభిప్రాయము-మంచిమనస్సు కలదయి. అలం. స్వభావోక్తి.

తే. ఎలయు సీత్కారములతోడ నీళ్లు గ్రుక్క-
* యంటునటులు పరికించి యంట్లుఁ [3]బొడిచి
గోరుముక్కల †దిగదువ్వి తూరు పెత్తి
నెఱులఁ గలగిన పేల నన్నింటిఁ ‡దిగిచి. 30

టీక. ఎలయు = కలుగుచున్న; సీత్కారములతోడన్ = 'ఇస్'అను అనుకరణధ్వనులతో; ఈళ్లు = ఈళ్లను,- పేలపిల్లల; క్రుక్కన్ = నొక్కి; అంటునంటులు = అంటుకొనిపోయిన జుట్టుపాయలను; పరికించి = శోధించి; అంట్లన్ = అంటుపేలను; గోరుముక్కులన్ = కొనగోళ్లతో; దిగదువ్వి = క్రిందికి దువ్వి; తూరుపెత్తి=మీఁదికి ఎత్తిపట్టి-దులిపి; నెఱులన్ = తలవెండ్రుకలయందు; తిగిచెన్ = తీసివేసెను. అలం. స్వభావోక్తి.

క. మెడమన్ను నలచి యలకలు, ముడిగొని నిజపాణిపద్మములు గరగరగాఁ
గడిగికొని తనకు మరదలు,విడె మొసఁగుచుఁ బసిమి పసిఁడివీవన వీవన్. 31

టీక. అలకలు = జుట్టు; ముడిగొని = ముడివేసి; నిజపాణిపద్మములు = పద్మములనుబోలిన తన చేతులను; గరగరగాన్ = పరిశుభ్రముగా; పసిమిపసిఁడివీవనన్ = పచ్చని బంగారువిసనకఱ్ఱతో; అలం.. స్వభావోక్తి.

---

1. చ. తుష్టి. ట. దృష్టి. 2. చ. వచ్చి. * శ. ర. అంట్లుసంట్లును. సూర్య. అంటుసొంటులు
3. క. బొడిచె. శ. ర. చి. †డిగ. శ. ర. ‡దిగిచి. శ. ర. క. దిగిచె.

తే. చేటికానీత పీఠికాసీన యగుచుఁ, బద్మకర్ణికఁ గొలువున్న పద్మవోలెఁ
గుడివలన నింత [1]యోరఁగాఁ గొమరు మెఱసి, బిడ్డ చను ద్రావ నిట్లను బిసరుహాక్షి. 32

టీక. చేటికా.....సీన = దాసితెచ్చిన పీఁటపయి కూర్చున్నది; పద్మకర్ణికన్ = తామరపూదుద్దుపయి; పద్మవోలెన్ = లక్ష్మీదేవివలె; కుడివలనన్ = కుడిపైపు; బిసరుహాక్షి = తామరలవంటి కన్నులుకల ఆమె; కొమరుమెఱసి = ఇంపుగులుకుచు; అలం. స్వభావోక్తి. ఉపమ.

శా. ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహ మానంచునో
యేరా తమ్ముఁడ! నన్నుఁజూడఁ జనుదే వెన్నాళ్లనోయుండి చ
క్షూరాజీవయుగంబు వాచె నినుఁ గన్గోకున్కి మీ బావయున్
నీరాకల్ మదిఁ గోరుఁ [2]జంద్రుపొడుపున్ నీరాకరంబుంబలెన్. 33

టీక. ప్రత్యూహము = విఘ్నము - ఆటంకము; చక్షూరాజీవయుగంబు = పద్మములబోలు కనుగవ; నీరాకల్ = నీవు వచ్చుటలను; చంద్రుపొడుపున్=చంద్రోదయమును; నీరాకరంబుంబలెన్ = సముద్రమువలె. (ఏరాతమ్ముఁడ! ఎన్నాళ్లనోయుండి'అసున విచట జాతీయములు.) అలం. ఉపమ.

శా. శ్రీలాలిత్యము నిత్యశుద్ధియు గుణోత్సేకంబునుం గల్గి యు
ద్వేలస్ఫూర్తిఁ దలిర్చు తండ్రి యను నబ్ధిం జంద్రుఁడై తోఁచినన్
బోలుంగాక; భవాదృశుం డితరుఁడై పుణ్యంబులం బాసినన్
సాలగ్రామఖనిం జనించునెకదా జాత్యల్పపాషాణముల్. 34

టీక. శ్రీలాలిత్యము = చక్కని సౌభాగ్యము; గుణోత్సేకంబు = గుణములసమృద్ధి; ఉద్వేలస్ఫూర్తిన్ = ఎక్కువప్రకాశముతో - ఒడ్డులను అతిక్రమించునో యనునట్లుగా; తలిర్చు = అతిశయించునట్టి; భవాదృశుండు = నీవంటివాఁడు; ఇతరుఁడై=మీఁదివానికంటె విభిన్నపద్ధతులు కలవాఁడై-అక్రమప్రవృత్తి కలవాఁడై; సాలగ్రామఖనిన్ = సాలగ్రామములుండు గనియందు; జాత్యల్ప పాషాణముల్ = తక్కువజాతులవైన రాళ్ళు. అలం. నిదర్శన.

క. ఏ నమ్ముడు గడవఁగఁ [3]ద,త్సూనులు కసుగందు లగ్రజుండవు నీవి
ట్లైనతఱి నెంత దుఃఖ మొ, యీనీప్రోపాసపడెడు [4]నీగురువులకున్. 35

టీక. అమ్ముడుగడవఁగన్ = ఇతరులసొత్తు కాఁగా; తత్సూనులు=వారిబిడ్డలు; అగ్రజుండవు = పెద్దవాఁడవు; ఈ నీపోప్పు = నీ రక్షణమును; అసపడెడు = కోరునట్టి; ఈగురువులకున్ = ఈ నీ గురువులయిన తల్లిదండ్రులకు; ఎంత దుఃఖమొ = ఎంత దుఃఖము కలుగునో ఆలోచింపుము.

సీ. పరమేష్ఠినుండి నీతరముదాఁక విశుద్ధతరమైన వంశంబుఁ దలఁపవైతి
తఱిఁ [5]దక్కియున్న యీ తల్లిదండ్రులఁ జాల పఱిచవై సంతోషపఱిచవైతి
[6]నగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన యిల్లాలి నిల్లాలితాకార నొల్లవైతి
ధర్మశాస్త్రార్థ విత్తముల విత్తములచే నలరించి విఖ్యాతి నందవైతి
తే. శీల మఖిలంబు నిది పిల్లిశీల మనుచుఁ, జదువు లివియెల్లఁ జిల్కలచదువు లనుచుఁ
దోడివారలు నవ్వ నాతోడ! యేల, బేల వైతివి? యీగుణం బేల నీకు? 36

టీక. పరమేష్ఠినుండి = బ్రహ్మమొదలుకొని; నీతరముదాఁకన్ = నీపురుషాంతరమువఱకును; తఱిన్, దక్కియున్న = (మరణ)సమయమునకు వశమైయున్న; పఱిచవై = అల్పుఁడవై - నీచుఁ

---

1. చ. వారగా. 2. క. చంద్ర. 3. చ. భవ. 4. క. నిరు. చ. నీ. 5. చ. ద్రొక్కి.
6. చ. వహ్ని.

డవై; ఇల్లాలిక్ = భార్యను; ఇల్లాలితాకార్ = మనోజ్ఞమగు ఆకారముగల యామెను; ఒల్లవైతి = గ్రహింపవైతివి; ధర్మ.....త్తములక్ = ధర్మశాస్త్రముల యర్థమును వివరించు పండితులను; విత్త ములచేక్ = ధనములచే; అలరించి = సంతోషపెట్టి; చిల్కలచదువులు = అర్థజ్ఞానములేని చదువులు; పిల్లిశీలము = కపటమైన నడత; నాతోడ! = నాతమ్ముఁడా! బేలవు = మూఢుఁడవు.

వ. అని తదీయదురాచరణస్మరణసంతప్తస్వాంతయై యక్కంఠీరవమధ్య యమర్షో
త్కంత కలకంఠకులకంఠపాకలీలా[1]పహంబగు నెలుంగు చెలంగం గలంగి
కుంఠితప్రబోధుండగు నా[2]శుంఠం గెరలి పలికియు నలుక మగిడించి యుదంచిత
ప్రయోజనఘటనాపారవశ్యంబున సామరస్యంబు మాఱ నిట్లనియె. 37

టీక. తదీయ.....స్వాంతయై = అతని చెడ్డనడతలను తలఁచుటవలన సంతాపమును పొందిన మనస్సు కలదయి; అక్కంఠీరవమధ్య = సింహమునడుమువంటి నడుము గల యామె; అమర్షో..... పహంబగు = కోపమున గట్టిగా నఱచుటచే, కోకిలలకాకలీధ్వని నతిక్రమించియున్న; ఎలుంగు = కంఠ స్వరము; కలంగి = కలఁతపడి; కుంఠితప్రబోధుండగు = వ్యర్థమైన యుపదేశముకల; ['కుంఠితప్రబో ధుండు = మొక్కపోయిన తెలివిగలవాఁడు'అని పూర్వటీక.] శుంఠునిక్ = మూఢుని; కెరలిబో కోపించి; పలికియుక్ = పలికినను; అలుక, మగిడించి = కోపమును; శాంతింపఁజేసి; ఉదంచిత..... వశ్యంబునక్ = మేలైన ప్రయోజనమును కూర్చు పరవశత్వమున; సామరస్యంబు, మాఱిక్ = ఆను కూల్యము ప్రకాశింపఁగా.

చ. పడఁబడఁబొఱుచుక్ వడుకుపట్టిన తల్లిని దండ్రి [3]నేలలో
వెడలని తమ్ముఁగుఱ్ఱల నవీనకులాంగన నోరులేని యీ
తొడుకుల బంటుఁబైద విడఁద్రోవక ప్రోవఁగ నెందు నీక పా
ల్పడినది; కర్ణ నౌఁదలనె భారతసంహిత నిల్చు చాడ్పునన్. 38

టీక. పడఁబడఁబొఱుచుక్ = మిక్కిలిశ్రమలను పొందుచు; నేలలోక్, వెడలని = భూమిపై నడుగుపెట్టి తిరుగని - మిక్కిలి పసివాండ్రయిన; నవీనకులాంగనక్ = క్రొత్తగాఁ గాఁపురమునకు వచ్చిన భార్యను, తొడుకులక్ = ఆవులను; బంటుక్ = సేవకుని; పైఁదక్ = పసులకుఱ్ఱవానిని; విడఁ ద్రోవక = త్రోసివేయక - విడువక; కర్ణనౌఁదలనె = కర్ణునితలపైనే. అలం. ఉపమ.

ఉ. నాదుసహోదరుండు సుజన[4]స్తవనీయనయప్రసక్తి బ్ర
హ్మోదుల మెచ్చుఁ డే నతని యజ్ఞమునం గడుఁ బూజ్యకాలనై
వేది యలంకరింతు సని [4]వేవురిముందర నాడుకొందు నీ
వేదియు లేక సర్వగుణహీనుఁడ వౌట యొఱుంగఁ దమ్ముఁడా! 39

టీక. నాదుసహోదరుండు = నాసోదరుఁడు; సుజన.....ప్రసక్తిక్ = సత్పురుషులచేఁ గొనియాడఁబడు నీతిపద్ధతియందు; వేదిక్ = యజ్ఞవేదికను; ఆడుకొందుక్ = చెప్పుకొనుచున్నాను;

శా. వీరావేశము దాల్చి సర్వధనముల్ వెచ్చింతుగాకేమి ము
క్కారుం బండు నఖండసేతువృతముల్ కాశ్మీరఖండంపుఁగే
దారంబుల్ తెగనమ్మఁగాఁజనునె నిద్దారుండవే [5]వెన్క నె
వ్వారక్ లేరె సహోదరాదులు? కులధ్వంసంబు నీ కర్హమే? 40

---

1. చ. ట. సహంబగు. 2. క. శుంఠుని. చ. శుంఠం. 3. చ. నేలతో. 4. క. వేవురిలోపల. చ. వేవురిముందర. 5. చ. యెన్న (డెన్న)

టీక. వీరావేశమునన్ = ఎక్కువపౌరుషమును - [నేనే యెక్కువగా వెచ్చచేయుదునను గొప్ప తనమును, పేరునుపొందు నహంకారమును] వెచ్చింతుగాకేమి = వెచ్చముచేసినది యటుండనిమ్ము; [చరాస్తిని ఖర్చుచేసినఁ జేయుదువుగాక!] ముక్కారున్, పండు = మూఁడు పంటలు పండుచున్న; అఖండసేతువృతములన్ = ఎడతెగకపాటు పంటకాలువలు కలవి; కాశ్మీరఖండంపుగేదారంబుల్ = కాశ్మీరదేశపుపొలములు-బాగుగా ఫలించు మేలిరకపుపొలములు; నిర్దారుండవే? = భార్యలేనివాఁడవా? - బ్రహ్మచారివా? అర్హుఁడే? = తగునా?

ఉ. కామవికార మాత్మ నవగాఢత దాల్చినయేని నిర్భర
శ్రీమెఱయంగ రూపగుణశీలకులోన్నతి గల్గు విప్రక
న్యామణులన్ సహస్రమయినన్ వరియించి రమింపరాదె యే
మీ [1]మునులే గృహస్థులు? రమించుట యెగ్గె కులాంగనాతతిన్. 41

టీక. ఆత్మన్ = మనస్సులో; నవగాఢతన్ = క్రొత్తదగు అతిశయమును; నిర్భరశ్రీ = గొప్ప శోభ. ("నిండినసంపద"అని పూర్వటీక.) రూప.....న్నతి = గొప్పచక్కదనము, గుణము కులము, శీలము; ఏమీ గృహస్థులు మునులే? = సంసారులు మునులు కారనుట; కులాంగనాతతిన్ = ధర్మపత్నులసమూహమును; రమించుట = కూడుట; ఎగ్గె = తప్పుకాదు.

శా. లోలత్వంబున మత్తకాశినుల కిల్లుం బొల్లునుం జెల్లఁగా
నేలా? వెచ్చముసేయ నెవ్వలన మస్మీలాఢ్యులుం జాలరే!
[2]కోలాభోఽజనియంచు [3]వేడ నిను వీడ్కో లాభమో తండ్రి! దు
శ్శీలాగారము వారయోవతము నిస్సీ! మేటి పాటించునే! 42

టీక. లోలత్వంబునన్ = చాపల్యమువలన; మత్తకాశినులకున్ = (భోగపు) స్త్రీలకు; ఇల్లున్ = స్థిరాస్తియు; పొల్లునున్ = చరాస్తియును; చెల్లఁగా నేలా? = ఎందులకు నాశముకావలెను? ఎవ్వలనన్ = ఎచ్చోనయినను; మస్మీలు = రాజులు - జమీందారులు; ఆఢ్యులున్ = ధనవంతులును; చాలరే! = తగరే! (వారును పెలయాండ్ర కీరీతిని ఖర్చుచేయ సాధ్యముకాదే!] 'కోలాభోఽజని'యంచున్ = [ఇట్లు ఖర్చుపెట్టుటవలన నీకేమిలాభము కల్గినది? అనిపల్కుచు; వేడన్, నినున్ = నిన్ను, ప్రార్థింపఁగా; వీడ్కోన్, లాభము = వారిని విడిచిపెట్టఁగా లాభమగును; దుశ్శీలాగారమున్ = చెడునడతకు నిలయమైనదానిని; వారయోవతమున్ = వారవనితలగుంపును; మేటి = ఉత్తముఁడు; పాటించునే? = లెక్కింపఁడు.

[ఇందు 'కోలంబో, జనియించు' అను పాఠము గ్రహింపఁబడి ప్రాఁతటీకలో 'కోలంబు = ఆట' అను నర్థము వ్రాయఁబడినది; అది ఉచితము కాదు.]

సీ. నర్మగర్భోక్తులు నక్కటక్కులు వింత నయగారములు బహునాటకములు
పిలుపిచ్చువిద్యలు పీఁక వన్నియలును బెలుచఁదనంబులు ప్రేలడములు
వక్రభావంబులు వలకారిబాగులు వలసి [4]యొల్లములును వట్టిపసలు
కేరడంబులు సాళగింపులు కిల్బిషక్రీడనంబులు నడకించువగలు
తే. బాసపోసనములు విడంబములు భ్రమలు, లేని మచ్చిక లివి యాదియైన వివిధ
దుర్గుణంబుల ప్రోవులు ద్రోహమతులు, వారకాంతలఁ దడవిన వచ్చుఁ గీడు. 43

---

1. క. మునులై. చ. ట. మునులే. 2. క. కోలంబోజనియించు. చ. కోలాభోజనియంచు. 3. క. వేడినను. చ. వెండినిను. 4. చ. ట. యొల్లంబులు.

టీక. నర్మగర్భోక్తులు = అర్థాంతరములతోఁగూడిన చమత్కారపుమాటలు; నక్కటకుక్కలు= అతివినయములు; వింతనయగారములు = వింతలైన కపటపుమెత్తదనములు; బహునాటకములు = వివిధములగు నటనలు; పిలుపిచ్చవిద్యలు = నీచపుపనులు; పీఁకవన్నియలును = పైపెఱుఁగులును; పెలుచఁదనంబులు = కఠినత్వములు; - మొఱటుదనములు; ప్రేలడములు = ప్రేలుటలు; వక్రభావంబులు = వంకరతలఁపులు; వలకారిబొగులు = వలపించునేర్పులు; పలసియొల్లములును = అంగీకారములేని అపేక్షలు; కేరడంబులు = పరిహాసములు; సాళగింపులు = కలగలుపుదనములు; కిల్బిషక్రీడనంబులు= తప్పుడుఆటలు; అడకించు, వగలు = వంచించుకులుకులు; బొసపోసనములు = పొందికగల (పైపెఱుఁగు)మాటలు; విడంబములు = మోసములు, భ్రమలు = భ్రాంతులు; లేని మచ్చికలు = కపటపు ప్రేమలు; ఇవి, యాదియైన = ఈమొదలయిన; తడవినన్ = తాఁకినను; కీడు; వచ్చున్ = కలుగును.

చ. [1]విడు మిఁకనైన నిట్టి యవివేకము, మామకబుద్ధిపద్ధతిన్
నడువుము; నీకుఁ గావలసెనా హరికౌస్తుభమైనఁ దెచ్చెదన్
గడుసరి యచ్చకూళ పలుగాకుల వీడుము చేయి మీఁదుగా
నడచినపూర్ణకాముఁడవు నాయనుజన్ముఁడ విట్లు సేయుదే! 44

టీక. అవివేకము = తెలివిలేమి; మామకబుద్ధిపద్ధతిన్ = నా హితముననుసరించి; హరికౌస్తుభమైనన్ = విష్ణువు ధరించిన కౌస్తుభమణినైనను - అసాధ్యమగువస్తువునైనను; గడుసరి = అసాధ్యులయి; అచ్చమాళపలుగాకులన్ = అచ్చపుఁగుచ్చితములుగల దుష్టులను; చేయి మీఁదుగా = (పైచేయియుండు) నట్లు గొప్పగా; పూర్ణకాముఁడవు=కోరికలు నెఱవేఱినవాఁడవు; నాయనుజన్ముఁడవు = నాతమ్ముఁడవు.

తే. అక్క యీరీతి నయము ప్రియంబుఁ గలుగ,నానతిచ్చిన సద్బుద్ధి యాదరించెఁ
జాలదినములనుండియు మైనపడిన, బడుగు గావున వాఁ డన్నపానకాంక్షి. 45

టీక. మైలపడిన = అశుచిగా నున్న; బడుగు = చిక్కినవాఁడు; అన్నపానకాంక్షన్ =కూడు పైపైని, నీటిపైనిగల ఆశచే.

సీ. రాజాలయమునకు రాకపోకలుసేయు మాసినచదువులు మరలఁ జదువు
నిన్నాళ్ళ నెచ్చెలు లెదురైనఁ దలవంచుఁ [2]గులవధూరత్నంబుఁ గుస్తరించు
నాచార్యజనముఁ [3]బ్రత్యహము సంభావించు నర్చావళికి నుపహార మిచ్చు
నర్చించుఁ [4]గుతపవేళాగతాతిథికోటిఁ బసినేదు దర్శించుఁ బైరుపచ్చఁ
తే. దండ్రియుద్దమనీయంబుఁ దానె యుడుకు,నత్తికాభర్తతో నవ్వు నల్పసరణి
గ్రామకార్యంబుఁ దీర్చు నంగడికివచ్చి,తేనెపూసినకత్తి ధాత్రీసురుండు. 46

టీక. రాజాలయమునకున్ = దివాణమునకు; మాసిన = మఱిచిన; కులవధూరత్నంబున్ = ధర్మపత్నిని; కుస్తరించున్ = ఓఱిడించును; ఆచార్యజనమున్ = గురుజనులను; ప్రత్యహమున్ = ప్రతిదినమును; సంభావించున్ = గౌరవించును; అర్చావళికిన్ = దేవతావిగ్రహములకు; ఉపహారము= నైవేద్యమును; కుతపవేళాగతాతిథికోటిన్ =అపరాహ్ణసమయమున వచ్చిన యతిథిబృందమును; పసిన్ = పసులమందను; ఏదున్ = కాపాడును; దర్శించున్ = గమనించును; ఉద్దమనీయంబున్ = దోవలిని; అత్తికభర్తతోన్ = అక్కపెనిమిటితో; అల్పసరణిన్ = మెల్లఁగా; అంగడికిన్ = రచ్చపట్టునకు; గ్రామకార్యంబున్ = తీర్పుచెప్పుటమొదలగు పనిని; తేనెపూసినకత్తి = మేకవన్నెపులి - కపటనటనాసటుఁడు); ధాత్రీసురుండు = బ్రాహ్మణుఁడు. అలం. స్వభావోక్తి. రూపకము.

వ. అతం డొక్కనాఁడు. 47

---

1. చ లోఈపద్యములేదు. 2. క. కులవధూ. 3. క. ప్రత్యహము. 4. కుతపవేళా.

సీ. గోమేధికోపలాంకుర మానితంబులు [4]పుష్యరాగచ్ఛటాపుంఖితములు
వైడూర్యసంథానవర్ణనీయంబులు హరినీలకీలనాభ్యంచితములు
కురువింద సందర్భగురుతరంబులు చతుర్విధవజ్రదళసమావేల్లితములు
మహానీయతరహరిన్మణిపరీతంబులు నకలుషస్థూలమౌక్తికయుతములు
తే. పద్మరాగపరికంభభాస్వరములు,దంతవిద్రుమకృతసముద్గకభృతములు
మాతృభూషలు నత్తికామండనములు,నిజయువతి దాల్చుసొమ్ములన్నియుహరించి.

టీక. గోమేధి.....తంబులు = గోమేధికమాణిక్యముల పొళ్ళు కూర్పఁబడినవియు; పుష్య... ...తములు = పుష్పరాగముల సమూహముచే పొదుగఁబడినవియుఁ; వైడూర్య.....నంబులు = వైడూర్యములకూర్పుచే బాగయినవి; హరి.....తములు = ఇంద్రనీలములు చెక్కఁబడుటచే మిక్కిలి యొప్పిదమయినవియు; కురువింద.....బులు = కెంపులకూరుపుచే గొప్పవైనవియు; చతు..... తములు = నాల్గు రకముల వజ్రదళములచే బాగుగా ప్రకాశించునవియు; మహా.....తంబులు = గొప్పపచ్చలచే పొదుగఁబడినవియు; అకలుష.....యుతములు = దోషములేని మంచిముత్యములతో కూడినవియుఁ; పద్మరాగ.....ములు = పద్మరాగములు పొదుగుటచే ప్రకాశించునవియు; దంత... ములు = దంతముతోను, పగడములతోను తయారుచేయఁబడిన బరణులందుంచఁబడినవి; అత్తికామండన ములు = అక్కనగలు; (ఈపద్యమున నవ రత్నములవర్ణనయుఁ గలదు.)

క. ఒకనాటిరాత్రి పడు పడు,కకుఁ జెప్పక యిల్లువెడలి గాఢతరతమో
నికరము తన [1]తగుతోడుగ,నొకరుఁడుఁ బే రడవిత్రోవ నూడనిబాడెన్. 49

టీక. పడు = పండుకొన్న; గాఢతమోనికరము = కాఱుగ్రమ్మినచీఁకటియే; తనతగుతోడుగన్ = తనకుఁదగిన సాయము కాఁగా; పేడరవిత్రోవన్ = కాఁడవిదారిని; ఊడనిబాడెన్ = పరుగెత్తి పోయెను.

సీ. [2]శోకించు వృద్ధభూసురుఁ డాత్మపిత్రదత్త దర్భముద్రికకుఁ జిత్తంబు[3]గలఁగి
నత్తగా రిచ్చిన హరిసుదర్శనపుఁబేరునకు ముత్తయిదువ వనటఁబొందుఁ
గ్రొత్తగాఁ జేయించు*కొన్న ముక్కరకు[4]నై యడలు దుర్వారయై యాఁడుబిడ్డ
జామాత వెతఁబొందు వ్యామోహియై నవగ్రహకర్ణ వేష్టనభ్రంశమునకు
తే. నెంత దుర్బుద్ధి యెంత దుర్భ్రాంతి యహహా!
సర్వధనములు నద్దురాచారశీలుఁ
డూచ ముట్టుగ నిలుదోఁచి యుతికి చనుట
యెఱుఁగరోగాక [5]యవ్వేళ యెఱుకగలదె! 50

టీక. వృద్ధభూసురుఁడు = ముసలిబ్రాహ్మణుఁడు - తండ్రి; ఆత్మ.....ముద్రికకున్ = తన తండ్రిగారివలన ఈయఁబడిన దర్భముడియంగరమునకు; కలఁగి = కలఁతపడి; ముత్తయిదువ = తల్లి; వనటన్ = దుఃఖమును! దుర్వారయై = ఇతరులచే నూదార్పరానిదయి; ఆఁడుబిడ్డ = పుత్రిక; అడలున్ = విచారించును. జామాత = అల్లుఁడు; వ్యామోహియై = (ఆ నగపైని) మమతకలనాఁడై; నవ...మునకున్ = నవగ్రహముల చెవిపోగు పోవుటకయి; వెతఁబొందున్ = విచారమును పొందును; దుర్భ్రాంతి=చెడ్డభ్రాంతి; దురాచారశీలుఁడు = చెడ్డనడతకు అలవాటుపడినవారు; ఊచముట్టుగన్ = కొంచెమైనను మిగులకుండ - పూర్తిగా; అవ్వేళ=పోయేకాలము; ఎఱుకగలదె? = తెలియఁగలదా?

---

1. చ. ట. పుష్పరాగ. 2. క. దగు. చ. శ. ర. 3. చ. శోకించ. 4. క. గలగ. ట. శ. ర. గలఁగి. 5. చ. గా. శ. ర. కొనిన. శ. ర. 6. క. యెవ్వేళ. చ. యెవ్వేళ.

ఉ. మోవఁదరంబుకాని ధనముఁ బెనుమోపుగ వాఁడమర్చి యే
త్రోవయుఁ[1]గాని పేరడవి దూఱి హఁటాహఁటి నొక్కరుండు లో
జావున [2]కంగవించి పెలుచం జనుచుండఁగ నొక్కనాఁటి సం
ధ్యావసరంబునం దొక పురాంతికఘోరవనాంతరస్థలిన్. 51

టీక. మోవఁదరంబుకాని = మోయుటకు సాధ్యపడని; పెనుపోపుగఁ = పెద్దమూటగా; అమర్చి = కూర్చి - కట్టి; ఏ త్రోవయుఁ, కాని = దారియు, తెన్నునులేని; పేరడవిఁ = పెద్ద యడవిని; హఁటాహఁటిఁ = మిక్కిలివేగముగా; లోఁ = మనస్సులో; అంగవించి = సిద్ధపడి; సాహసించి - పెలుచఁ = అతిశయముతో; పురాంతిక.....స్థలిఁ = పట్టణమునకు సమీపముననున్న కాఁటడవిలో. [మోఁదిపద్యమున సమన్వయము.]

ఉ. కరుణాదూరులు చోరు లంధతమసాకారుల్ పదార్థాహృతి
త్వరితాంతఃకరణుల్ దురాసదులు విశ్వద్రోహు లుద్బాహులై
తెరువొక్కఁ మ్మడిఁ గ్రమ్మి [3]ఱో మ్మఁగల సందీప్తాశుగశ్రేణి నే
సిరి ధాత్రీసురసూనుఁ గార్ముక[4]రవాశ్లిష్టాశులై యీసునన్. 52

టీక. కరుణాదూరులు = దయలేనివారు; చోరులు = దొంగలు, అంధతమసాకారుల్ = కాటు చీఁకటివలె నల్లనైనవారు; పదార్థా.....కరణుల్ = వస్తువులను అపహరించుటయందు తొందరపడు మనస్సుకలవారు; దురాసదులు = అసాధ్యులు; విశ్వద్రోహులు = ప్రపంచమునకు ద్రోహముచేయువారు; ఉద్బాహులై = చేతులెత్తినవారై; ఒక్కఁమ్మడిఁ = ఒక్కపెట్టున; తెరువు = మార్గమును; క్రమ్మి = ఆక్రమించి; ఱో మ్మఁగల = ఱొమ్ము పగులునట్లుగా - గుండెబ్రద్దలగునట్లు; సందీప్తాశుగశ్రేణిఁ = ప్రకాశించు బాణముల సమూహముచే; ఈసునఁ = కోపముతో; కార్ముకరవాశ్లిష్టాశులై = ధనుష్టంకారముచే కూడిన (మార్మోగిన) దిక్కులు కలవారై; ధాత్రీసురసూనుఁ = బ్రాహ్మణుని; ఏసిరి = కొట్టిరి.

క. కాయంబునఁ బెదపెదపలు, గాయంబులు నేనేఁగాని కడువాడిమిఁ[5]మై
నాయమ్ము లమ్మహీసురు, నాయమ్ములు దాఁకవయ్యె నాయుర్మహిమన్. 53

టీక. కాయంబునఁ = దేహముపైని; పెద.....గాయంబులు = చాల పెద్దపెద్దగాయములు; ఆయమ్ములు = ఆబాణములు; ఆయుర్మహిమఁ = ఆయుస్సుండుటవలన; ఆయమ్ములు = మర్మస్థానములను; తాఁకవయ్యెన్.

క. ఒకనెత్తురుబొట్టున కూ, రక యసురులు వేవు రొడియు క్రమమున దొంగల్
బకనిభు లా పతితుని దో, చికొని రయం బడరఁ జనిరి [6]చెట్టకొకరుఁడై. 54

టీక. డూరక = విడువక; అసురులు = రాక్షసులు; వేవురు = వేయిమంది; ఒడియుక్రమమునఁ = క్రమ్ముకొనెడిరీతిని; బకనిభులు=బకాసురునివంటివారు; పతితుఁ = భ్రష్టుని; రయంబు, అడరఁ = గముగా; చెట్టుకొకరుఁడై = చెట్టున కొక పిట్టఁగా-చెల్లాచెదరై; చనిరి = పోయిరి. అలం. ఉపమ.

క. కాఁపుకొడు కొక్కరుం డా, కాపురుషుం దెచ్చె నింటికడ కనుకంపా
టోపోద్దీపితబుద్ధిఁ ద, దాపద్వినివారణ క్రియాభిముఖుండై. 55

టీక. కాఁపుకొడుకు = ఈద్రుఁడు; కాపురుషఁ = చెడ్డవానిని - నీచుని; అనుకంపా..... బుద్ధిఁ = ఎక్కువ దయచేఁ ప్రకాశించు బుద్ధితో; తదాప.....ముఖుండై = అతని (బ్రాహ్మణుని) యాపదను తొలఁగించునట్టి సనియం దాసక్తుఁడయి.

---

1. చ. గాచి. 2. శ. ర. కంగవించి. చ. కగ్గవించి. 3. ఱొమ్ముగల. 4. చ. రవాశ్లిష్టాసులై. 5. చ. పయిన్. 6. చ. ట. చెట్టొకయుండై.

సీ. పితృపరిత్యాగవర్ధితకిల్బిషమువోవ [1]నొత్తుకైవడి వ్రేళ్ళ నెత్తురొత్తి
కూర్కు ప్రాణముల మేలొక్కలుపుచాడ్పున గంట్ల శాకినీకాండంబు సణపి చూచి
సమయంబుగా దని శమనుదూతలఁ ద్రోయుజాడ [3]మైనాటు నస్త్రములు పెఱికి
పతయాళువగు బొంది పడకుండుటకు [4]గండ్రపురు లిచ్చుగతిఁ జాల పొత్తు లునిచి

తే. వట్టికూడును [5]వేన్నీళ్లు పెట్టి యొట్టి, గలుగు వీడ్యంబు లిప్పించి [6]వలఁతియైన
వెజ్జు నెచరించి యరయించె విప్రసుతునిఁ, [7]గంట వత్తిడుకొని సైరికప్రభుండు.

టీక. పితృ.....కిల్బిషము = తండ్రిని విడుచుటవలన వృద్ధిపొందిన పాపము; కూర్కుప్రాణములన్ = నింద్రించుచున్న (పోవనున్న) జీవములను; శాకినీకాండంబున్ = పెరుగుతోఁటకూరకాడలను; ['వత్తుల సమూహమును' పూర్వటీక.] సణపి = చొప్పించి; సమయంబు = ప్రాణములను గొని పోవుటకుఁ దగిన యదను; శమనుదూతలన్ = యమకింకరులను; మైనాటు = దేహమున నాటుకొని యున్న; అస్త్రములు = బాణములను; పెఱికి = ఊడఁదీసి; పతయాళువు = పడుటకు సిద్ధమయినది; బొంది = శరీరము; గండ్రపురులు = ఊఁతకోలలు; గాయపడినవారికిఁ జేయునొక ఉపచారము; పొత్తులు = పొత్తిగుడ్డలు; వట్టి కూడును = వ్యంజనములు లేని యన్నమును; ఒట్టిగలుగు = కారమైన; వలఁతి = సమర్థుఁడు; వెజ్జున్ = వైద్యుని; ఎచరించి = హెచ్చరించి; సైరికప్రభుండు = కాఁపు పెద్ద; కంట, వత్తిడుకొని = మిక్కిలి జాగరూకతతో; విప్రసుతునిన్ = బ్రాహ్మణకుమారుని; అరయించెన్ = చూచునట్లుచేసెను.

క. నిరనిలసంచారస్థల, మరయిక సుస్నేహపూరమాయుఃస్థితి యా
యిఱుదెఱఁగు బలిమి దుర్దశఁ, బొరయక [8]దీపమ్ముపగిది భూసురుఁ డెసఁగెన్. 57

టీక. నిరనిలసంచారస్థలము = గాలిలేనిచోటు; అరయిక = భద్రముగాఁ జూచుట; సుస్నేహపూరము = పూర్తియగుమక్కువ, మంచినూనె నిండుగా నుండుట; ఆయుస్థితి = ఆయుర్దాయపుటునికి, నిలిచియుండుట; ఇఱుదెఱఁగుబలిమిన్ = రెండువిధములగు బలములచే; - అనఁగా దైవ, పౌరుష ప్రయత్నములు రెండింటిచేతను; [ఇట నిరనిలసంచారస్థలము, ఆయుఃస్థితియు దైవబలములు; అరయికయు, సుస్నేహపూరమును మానుషబలములు.] దుర్దశన్ = చెడ్డస్థితిని; పొరయక = పొందక; భూసురుఁడు = బ్రాహ్మణుఁడు; ఎసఁగెన్ = ప్రకాశించెను.

[ఇచట ప్రాఁతటీకలో 'సుస్నేహపూరము = (మెదటియందలి) మంచిచమురయొక్క సమృద్ధి' అని వ్రాయఁబడినది. అది యుక్తముగాఁ గానరాదు.] అలం. శ్లేష, ఉపమ.

ఉ. తాన ప్రసంగముల్ దిగిచి తత్సరణిన్ దనపెంపుపెద్దగాఁ
బూని వచించు నక్కపటపూరుషు నిక్కమ నమ్మి నెమ్మదిన్
జానపదాగ్రగామి తనజాతియు నాతియుఁ గూడి దేవునిం
గా నిజదేశికోత్తమునిఁగాఁ [9]బరమాప్తునిగాఁ దలంచుచున్. 58

టీక. జానపదాగ్రగామి=పల్లెపట్టులం దుండువారిలో ముఖ్యుఁడు - కాఁపుపెద్ద; తానప్రసంగముల్=అధికప్రసంగము; తిగిచి = విడిచిపెట్టి - అనఁగా తా నా బ్రాహ్మణునితో ఎక్కువ మాటలాడక; తత్సరణిన్ = అధికప్రసంగపద్ధతిని; తనపెంపు = తా నాతనిని రక్షించి, పెంచుట; పెద్దగాన్, పూని= గొప్పగా గ్రహించి; వచించు = మాటాడునట్టి; అక్కపటపూరుషున్ = ఆ కుచ్చితపువానిని;

---

1. క.నెత్తుకైవడి. చ. నొత్తుకైవడి. 2. చ. జాట 3. క. మైనాటుశస్త్రములు. చ. మైనాటు నస్త్రములు. ట. మైనామునస్త్రములు. 4. చ. ఖండ. 5. చ. వేనీరు. 6. చ. వలఁతులైన. 7. క. కంట. 8. దీపకము. చ. 9. చ. పరమాత్మునిగా.

నెమ్మదిన్ = నిండుమనమున; తనజాతియందున్ = తనశూద్రకులమును; నాతియందున్ = భార్యయును; నిజదేశికోత్తమునిగాన్ = తమ గురువువలెను; పరమాప్తునిగాన్ ప్రాణమిత్రునివలెను; నమ్మెన్.

క. తలలోపల నాలుక పూ,సలలో దారంబు పాలఁజల్లిన నీరుం
బలె వెలి యెఱుఁగక మనసులు, గలసి యభేదమునఁ గాపుకడ నతఁ డుండెన్.

టీక. పాలన్, చల్లిన = పాలతోఁగలిపిన; వెలి, యెఱుఁగక = ఎరుసులేక; అలం. మాలోపమ.

క. కల దా శూద్రవసతి శశి,కల దా ననఁజాలు నొకవికారపుఁగోడల్
చలదాలోలకటాక్షౌం,చలదామనిబద్ధతరుణజనఖంజనయై. 60

టీక. ఆ, శూద్రవసతిన్ = ఆకాఁపుటింటియందు; తాన్ = తాను; శశికలయనఁగఁజాలు = చంద్రకళయనఁదగిన; చల .....జనయై = చలించుచు, అంతటను తిరుగుచున్న కడకంటిచూపులనెడి యురిత్రాళ్లచేఁ గట్టివేయఁబడిన యువకులనెడి కాటుకపిట్టలు కలదై; అలం. రూపకము.

ఉ. [2]ఇంటను నడ్డమాఁక యొక యింతయు లేక చరించువా[3]నిఁ జే
నంటినఁ గందుకెందళుకు లంగమునం గలవాని మిక్కిలిం
గంటికి నించువానిఁ దెలికన్నులవానిఁ బసాళిబాఁపనిం
బంటది [4]గోరుఁ జారుకుచపంజరకీరము[5]గా రచింపఁగన్. 61

టీక. అడ్డము = ఎదురు; ఆఁక = ఆటంకము; చేనంటినన్ = చేతితోఁ దాఁకినను; కందు = ఎట్టిఁబడిపోవు; కెందళుకులు = ఎఱ్ఱని (చక్కని) కాంతులు; కంటికిన్, ఇంచువానిన్ = నచ్చిన వానిని; తెలికన్నులవానిన్ = అందమై, విప్పారిన కన్నులు కలవానిని; పిసాళిబాపనిన్ = వంచకుఁడగు బ్రాహ్మణుని; పుటది = కాఁపుపడఁతి; చారుకుచపంచరకీరముగాన్ = చక్కని చన్నులను పంజరమునకుఁ జిలుకయైనవానినిగా; రచింపఁగన్ = చేయుటకు; గోరున్; ['కీరమున్ = చిలుకను' అని పూర్వటీక.] అలం. రూపకము.

సీ. పలువికా[6]రంబుల కలగల్పు[7]చూపుల రాకపోకలు బయల్ ప్రాకఁజేయుఁ
దమకంబు గమకంబుఁ దత్తరంబును హత్తి మనసు సాఁగిన పజ్జఁ జొనుపుఁ గోర్కి
కుదురుపాలిండ్లపైఁ గొంగుజాఱఁగఁ గొప్పువీడ నూఱిక నవ్వు వెల్లినవ్వు
నేరాలిపట్టి బిట్టెత్తి చెక్కిలి నొవ్వఁ గఱచి వాఁ డేడ్చినఁ గౌఁగిలించు
తే. [1]దండసకిమెడఁ బుంజాలదండఁ బెట్టుఁ, దిట్టు మెట్టెలు బిగువంచుఁ దెగి కళాదు
వనిత చిన్నారిపొన్నారి వయసువాని, విప్రనందనుఁ గన్నంత వెకలి యగుచు. 62

టీక. పలు.....పోకలు = ఎక్కువ వికారములకలుపుగోలుతనము గలిగిన చూపులయొక్క రాకపోకలను - [ప్రసారోపసంహారములను]. బయల్ = బయట; ప్రాకఁజేయున్ = వ్యాపింపఁజేయును - అనఁగా వికారపుఁజూపులను ప్రసరింపఁజేయుంచును, చూపులను మరలించుకొనుచుండును; తమకంబుగమకంబు = మోహముయొక్క ఆధిక్యమును; తత్తరంబును = తొందరపాటును; హత్తి = పొంది; సాఁగినపజ్జన్ = వెల్లినవైపున; చొనుపున్ = వ్యాపింపఁజేయును; ఏరాపిపట్టిన్ = తోడికోడలిబిడ్డను; బిట్టు = మిక్కిలిగా; ఎత్తి = మీఁదికెత్తి; చెక్కిలినొవ్వన్ = వాని బుగ్గనొచ్చునట్లు; దండసకిమెడన్ = దగ్గఱనుండు చెలికత్తెమెడలో; పుంజాలదండన్, పెట్టున్ = ఒకవిధమగు కంఠమాలనుంచును - తెగి = సాహసించి; కళాదున్ = కమసాలిని; చిన్నారిపొన్నారివయసువానిన్ = మంచి వయసుకలవానిని; విప్రనందనున్ = బ్రాహ్మణపుత్రుని; వెకలి = ఆసక్తురాలు - మదనవికారముకలది.

---

1. క. ఇంటికి. చ. ఇంట(ను) 2. క. నిచే. 3. క. గోరుచారు. 4. క. గారవింపఁగన్. 5. క. రంబులఁగల. 6. చ. చూపులు. 7. చ. ట. దండసఖి.

క. దుర్లలితాతనువిలసన [1]నిర్లజ్జస్వాంతకాంత నేరుపు మెఱయన్
జెర్లాటమాడు మోహము, లేర్లయి వర్తిల్ల నమ్మహీసురుతోడన్. 63

టీక. దుర్లలితా.....స్వాంత = దుష్టమయిన ఒయ్యారముతోడి మన్మథోద్రేకముచేత సిగ్గు లేని మనస్సుగలది; మోహములు = వలపులు; ఏర్లయి, వర్తిల్లన్ = ఏర్లుగా ప్రవహింపఁగా; చెర్లాట మాడున్ = ఎక్కువ పరిహాసపుటాట లాడును.

తే. దృష్టిపాతంబు నొడిని మైఁ దెరలఁ [2]బెట్టు, ఫాలపట్టిక గనుపట్ట బాల చేల
నిటీయఁ దలఁగట్టి యొకమూల నొఱగు నేల, గ్రుడ్లనీరట్టఁబఱచినకొంగుమాఁద.

టీక. దృష్టిపాతంబు, నొడివి = దృష్టిగొట్టినదని చెప్పి; మైన్ = దేహమును; తెరలఁబెట్టు = క్రాఁగఁజేయుంనట్టి; ఫాలపట్టిక = నుదుటిభాగము; కనుపట్టన్ = కనఁబడఁగా; చేలన్ = వస్త్రముతో; ఇటీయన్ = బికముగా; గ్రుడ్లనీరు = కన్నీరు; ఉట్టన్ = కాఱఁగా; నేలన్; ఒఱగున్ = పడు కొనును.

ఉ. తేలెడు కన్నదోయి వడదేఱెడు ముద్దుమొగంబు సారెఁ గై
వ్రాలెడు గొప్పుకొప్పు వసివాడెడు నన్నువకౌను కాఁకలం
దూలెడు లేతమేను నయి తొట్రి నమ్మగనాలి నాలిబా
గా లఘు వర్తనుం డరసి యంగజబాధితగాఁ దలంచుచున్. 65

టీక. ఆ, లఘువర్తనుఁడు = ఆ, చెడునడతగల నిగమశర్మ; తేలెడుకన్నుదోయి = తేలిపోవు రెండు కన్నులును; వడదేఱెడు = బడలికపడుచున్న; సారెన్ = మాటిమాటికిని; కైవ్రాలెడు = చేతికి వ్రాలిపోవుచున్న - విడిపోవుచున్న; వసివాడెడునన్నువకౌను = మిక్కిలివాడిపోయిన సన్నని నడుము; కాఁకలన్ = తాపములచేత; అమ్మగనాలి, నాలిబాగు=జీవద్భర్తృక యగు (మగఁడు జీవించియున్న) ఆ కాఁపుపడఁతియొక్క కుచ్చితపుబాగును; అరసి = చూచి; అంగజబాధితగాన్ = మన్మథవికారమును పొందినదానినిగా; తలంచుచున్ = ఊహించును.

క. ఎవ్వానికి [3]పలచెనొకో యీ, జవ్వని యని రవ్వ మీఱు సరసోక్తులు లే
నవ్వులు ముడిచిన పువ్వుల, [4]రువ్వులుఁ దనయందె సమధిరూఢము లగుటన్. 66

టీక. ఎవ్వానికిన్ = ఎవ్వనిఁగూర్చి; రవ్వమీఱు = పొంకిరితనముగల; ముడిచినపువ్వుల రువ్వులు = (తలలో) ముడుచుకొన్న పువ్వులను విసరుటలు; తనయందె = విషయమునందే; సమధిరూఢములు, అగుటన్ = బాగుగా ఎక్కినవి - అన్వయించునవి అగుటవలన; [ముందుపద్యముతో అన్వయము.]

మ. బళిరా! తేరకుఁ దేర *దక్కి నిటు లీ బంగారుకుం డంచుఁ జం
కలు దాటించుచుఁ గెంపుమోవి దొడుకంగా గుబ్బపాలిండ్లు బి
ట్టలమంగా ముఖగంధపారణము నేయంగాఁ గటీసీమ ను
త్పలపత్రాళి ఘటింపఁగాఁ దివురు మిత్రద్రోహి మోహాంధతన్. 67

టీక. తేరకుతేరదక్కిన్ = మిక్కిలి సులభముగా (కష్టములేక) చిక్కినది; తాటించుచున్ = (ఆనందమున); ఎగురవేయుచు కెంపుమోవిన్ = ఎఱ్ఱనిపెదవిని; తొడుకంగాన్ = (దంతములతో) ఒడిసి పట్టుటకును; బిట్టు = ఎక్కువఁగా - గాఢముగా; అలమంగాన్ = కౌఁగిలించుటకును; [ఆక్రమింపను - పట్టను' అని పూర్వటీక.] ముఖ.....ణము, చేయంగాన్ = ముఖమునుండి వెలువడు సువాసనను, వాసనచూచుటకును; కటీసీమన్ =పిరుదులపైని; ఉత్పలపత్రాళిన్ = నితంబసీమయందుంచు

---

1. క. నిర్లజ్జా. చ. శ. ర. నిర్లజ్జ. 2. చ. బెట్టు. క. బట్టు శ. ర. మెడఁబుజాలదండవెట్టు
3. చ. గలచె. 4. చ. రవ్వలు. *చిక్కి. శ. ర. 5. ట. పత్రంబు.

కుముదపత్రము'లను వేరిటి నఖక్షతములను; ఘటింపఁగాఁ = కూర్చుటకు - ఉంచుటకు; లివురుఁ = యత్నించును - ఊబలాటపడును.

సీ. తలపుండ్లు గడిగించి తను బ్రతికించెఁగా యడవిఁ జోరాహతుండైనఁ దెచ్చి
కన్నబిడ్డలకన్న గారవంబునఁ జనవిచ్చెఁగా నిచ్చలు నింటిలోన
గ్రాసవాసఃక్లేశ కష్టలత్వ మడంచి యనురక్తిఁ బెనిచెఁగా యనుదినంబు
గురువుగా వేల్పుగాఁ గూర్చుచుట్టంబుగా భావించి కొలిచెగా భక్తియుక్తి
తే. నెవ్వఁ డా[1]రెడ్డియింటికి నెగ్గు చాలఁ, జేయు గుడినుండి గుడి[2]త్రాళ్లు దీయుకరణిఁ
గపటనటనానటుఁడు త్రాటిఁగట్టుబోయ, కాయజా[3]మేయసాయకాఘాతభీతి. 68

టీక. చోరాహతుండు = దొంగలచేఁగొట్టఁబడినవాఁడు; గారవంబునఁ = (ఎక్కువ) గౌరవముతో; చనవు = పరిచయమును; గ్రాస.....త్వము = అన్న, వస్త్రములకయిన కష్టమనెడి నీచత్వమును; అడంచి = పోఁగొట్టి - కూడు, గుడ్డలిచ్చి; అనురక్తిఁ = ప్రేమతో; కూర్చుచుట్టంబుగాఁ = ప్రియమైన బంధువుగా; భావించి; భక్తియుక్తిఁ = భక్తితోఁగూడుకొనునట్లు; ఎగ్గు = హాని - అపకారమును; కపటననానటుఁడు = కపటములను నటించుటయందు నేర్పరి; త్రాటిగట్టుబోయ = చెడ్డ బ్రాహ్మణుఁడు (త్రాటిగట్టు = యజ్ఞోపవీతధారి - పాఱుఁడు) కాయ.....భీతిఁ = మన్మథుని ఎదురు లేని బాణములు = పడుటయను భయమువలన; అలం. ఉపమ, లలితము.

చ. కరఁగిన డెందముల్ విసువు గానని కోర్కులు పారవశ్యమఁ
బొరసిన నిట్టచూపులు గుమురొక్కను ముత్పులకాంకురావళుల్
చిరిగిన సిగ్గులుం గలిగి చీఁకటి[4]వేకటిరేలఁ జాల [5]వ్రా
లిరి తలిరాకుబోఁడియు నళీకవిశిష్టుఁడు దుష్టచేష్టలన్. 69

టీక. కరఁగిన = ద్రవించిన - మెత్తపడిన; డెందముల్ = మనస్సులు; విడుపు, గానని = హద్దు లేని - ఎడతెగని; పొరసిన = పొందిన; నిట్టచూపులు = కదలికలేని చూపులు - ఒకరినొకరు చూచుకొనుటలు; గుమురొక్కను = దట్టమైన; ముత్పులకాంకురావళుల్ = ఆనందమువలనఁగలుగు గగురుపాటు మొలకలగుంపులు; - సంతోషపుజలదంపులు; చిరిగిన=పోయిన; చీఁకటివేకటిరేలఁ = చీఁకటితోనిండిన రాత్రులయందు; తలిరాకుబోఁడియుఁ=చిగురుబోఁడియు - సుందరియుఁ; అళీకవిశిష్టుఁడుఁ=కపటపు యోగ్యతకలవాఁడును - నిగమశర్మయు; దుష్టచేష్టలఁ = చెడునడతలతో - కూడికలతో; వ్రాలిరి = ఒఱిగిరి - పరవశతఁ బొందిరి.

క. మతిఁ బాప మనక ప్రాణ,చ్యుతికరమగు తెగువ కతఁడు చొరఁబడె 'నరకే
సతి కో దోషో మరణే,సతికిం భయ' మన్న చదువు చదువంబోలున్. 70

టీక. మతిఁ = మనసులో; ప్రాణచ్యుకరము = ప్రాణాపాయమును కలిగించునది; తెగువకుఁ = సాహసమునకు; చొరఁబడెను = సిద్ధపడెను; నరకే సతి కో దోషఃనరకమునకు సిద్ధపడఁగా - అంతకుఁగాని తప్పేమున్నది? మరణే సతి కిం భయమ్ = చావునకుఁదెగింపఁగా అంతకంటె భయమేమున్నది? చదువంబోలుఁ = చదివి యుండవచ్చును.

ఉ. అద్దము రేయిదాఁక పొల మారసి మారశిలీముఖాహతిఁ
నిద్దురఁ గాచియున్నమగసిఁ జగినీలిపిసాళిజంత య

---

1. చ. దెట్టి 2. చ. త్రాళ్లుగోయు ట. త్రాళ్ళుదీయు. 3. ట. మయ. 4. చ. ట. వ్రేకటికేల. 5. చ. వ్రాలిరి. క. వాలిరి.

మ్రుగ్గియ సేవసేయ దొక ముచ్చట యాడదు మూఁగఁబోలె నే
సుద్దియు లేక కన్గొగిచి చూచు మనోగతిఁ దోఁచు చెల్వునిన్. 71

టీక. అద్దమరేయిదాఁకక్ = సగముర్రాత్రివఱకును; పొలము, ఆరసి = పొలముపనులు చూచి
ణొని; మారశిలీముఖాహతిక్ = మన్మథునిబాణములవలని దెబ్బలవలన - కామోద్రేకమువలన; మగ
నిక్ = భర్తనుగూర్చి - అతనికొఱకయి; జిగనీలిపిసాళిజంత = మాయలాఁడి యగు ధూర్తురాలు; (అగు)
ఏసుద్దియుఁ = ఏమంచిమాటయును; కన్గొగిచి = కన్నులుమూసి; మనోగతిక్, తోఁచు = మనస్సులో
కన్పించు; చెల్వునిన్ = ప్రియుని - నిగమశర్మను; చూచుక్.

సీ. పొన్నాకు[1]పైఁ దేనె సన్న[2]చెంద్రికమోవి మాధుర్య [3]మనక వేమాఱుఁ బొగడి
యామని బుగబుగ లంగచంపకదామగంధం [4]బనక పెక్కుగతుల నెన్ని
పడనున్నపండ్లసంపదపెంపు పాలిండ్లబీరం బనక సారె సారెఁ దలఁచి
తెలియ నభ్రచ్ఛాయ వలమానకచభర ప్రకటనం బనక మాటికిని మెచ్చి
తే. దినదినంబును గసికాటు [5]చెనకువలన, దప్పితీఱని తమకంబు దెప్పరంబుఁ
బాప సమకట్టి జారుఁ [6]డక్కాఁపుసతిని, నెత్తుకొనిపోవ నిందందు నెడరువేచె. 72

టీక. సన్న...మాధుర్యము = సన్నని యెట్టగనున్న పెదవియందలి తీపి; పొన్నాకుపయిపడినతేనె
వంటిది అస్థిరమైనది; అనక = అని తలఁపక; వేమాఱు = పెక్కుసారులు; అంగచంపకదామగంధంబు=
శరీరమను సంపంగిపూలదండయొక్క సువాసన; ఆమనిబుగబుగ, యనక = వసంతర్తువుయొక్క పరి
మళముయొక్క ప్యాపనమని తలంపక - అస్థిరమనుకొనక; పెక్కుగతులక్ = అనేకవిధములఁ; ఎన్ని =
కొనియాడి; పాలిండ్లబీరంబు = స్తనముల బిగువు; పడనున్న.....పెంపు = పడిపోవుటకు సిద్ధముగా
నున్న పండ్లయొక్క సౌందర్యము - అనిత్యము; సారెసారెక్ = మాటిమాటికిని; తలఁచి = కొనియాడి;
వలమాన కచభర ప్రకటనంబు = గుండ్రముగా చుట్టఁబడుచున్న - సిగచుట్టఁబడుచున్న కొప్పును ప్రకా
శింపఁజేయుట; తెలియక్ = ఆలోచింపఁగా; అభ్రచ్ఛాయ = మేఘకాంతి - కొలఁదికాలముండునది;
కసికాటుచెనకువలనక్ = తగిలీతగలనికాటువలన - తృప్తితీరనిరతివలన; దప్పితీఱని = దాహముతీఱని -
తనివితీరని; తమకంబు = మోహమును; దెప్పరంబుక్, పాపక్ = శక్యమగునట్లుగా - తృప్తితీఱు
నట్లుగా; సమకట్టి = సిద్ధపడి; జారుఁడు = అంకులాఁడు - నిగమశర్మ; ఎడరుక్ = యుక్తసమయమును;
వేచెక్ = ఎదురుచూచెను. ఈ పద్యమునందు మోది తేనెకును-మకరందమునకును, దేహమునకును-సంపంగి
పూవునకును; పాలిండ్లకును - పండ్లకును, కేశభారమునకు - మేఘమునకును సామ్యములు చూపఁబడినవి.
ఉపమ వ్యంగ్యము.

క. ఆ తఱి నన్నగరీపతి, జాతర * సాటించెఁ బశువిసర మనితరసా
ధ్యాతతవాతాయమనిర్ఘాతాహతిఁ దూల గాలిగంగల కెల్లన్. 73

టీక. తన్నగరీపతి = ఆపట్టణపు రాజు; పశువిసరము = పశువులగుంపు; అనితర.....హతిక్ =
ఇతరమార్గములచే సాధింపరాని ఎక్కువైన, గాలిసోఁకుడు రోగము అను పిడుగుదెబ్బచే; తూలక్ =
ఎగిరిపోఁగా - నశింపఁగా; గాలిగంగలకుక్, ఎల్లక్ = గాలిరూపున నున్న క్షుద్రదేవతల కన్నింటి
కిని; జాతర, చాటించెక్ = పండుగను చాటించెను.

సీ. గోర్వెచ్చ [7]చమురంటుకొనిరి మస్తకముల జలకమాడిరి నిశ్వాసమిళితవారిఁ
గట్టిరి చిఱుతచౌకముల క్రొంబుట్టముల్ కాటుకదీర్చిరి కన్నుగవల

---

1. క. పైతేనె. 2. క. చంద్రిక. 3. చ.మునక. 4. చ. బునక. 5. చ. చెనకు. శ. ర. కాటుఁ
జెనకు. 6. క. పాఱుఁడగతి. చ. క్కాపుసతిని. * శ. ర. చాటించె. 7. చ. ట. తెలియంటి.

దిద్దిరి సిందూరతిలకంబు బటువుగా నిక్కుఁగొప్పుల విరుల్ గ్రుక్కి రర్థి
నింబప్రసూనమాల్యంబులు వైచిరి చిట్టి[1]బొట్టు ధరించి రిట్టునట్టు
తే. తరుణధావనధగధగద్దశనమణుల, హత్తుకొలిపిరి లేత†వీడ్యముల డాలు
పర్వదినములఁ బామరప్రమద లుదిత, నియమసంభావనారంభనిభృతబుద్ధి. 74

టీక. పర్వదినములన్ = ఆ పండుగురోజులలో; పామరప్రమదలు = పల్లెటూరికాఁపుపడఁతులు; ఉదిత.....బుద్ధిన్ = ఆ యా నియమములను ఆదరించు ప్రయత్నమునఁగల శ్రద్ధతో; గోర్వెచ్చ చమురు = గోరువెచ్చనినూనెను; మస్తకములన్, అంటుకొనిరి = తలయంటుకొనిరి; నిశామిళితవారిన్ = పసుపుకలిపిన నీటిలో; జలకమాడిరి = స్నానముచేసిరి; చిఱుతచౌకముల కొంబుట్టములన్ = చిన్నచిన్న గడులు గల కొత్తకోకలను; బటువుగాన్ = గుండ్రముగా; దిద్దిరి = తీర్చిరి; అర్థిన్ – ప్రీతితో; క్రుక్కిరి = ముడిచిరి; నింబప్రవాళమాల్యంబులు = వేఁపచిగుళ్ల మాలికలను; వైచిరి = వేసికొనిరి - ధరించిరి; ఇట్టునట్టున్ = వ్యత్యస్తముగా - అనాదరముగా; చిట్టిబొట్టు = చిన్న మంగళసూత్రపు సొమ్మును; [ఇచట పూర్వటీకాకారులు 'చిట్టిపొట్టి' అను పాఠమును గ్రహించి 'చిన్నచిన్నసొమ్ములను' అని అర్థమును వ్రాసిరి.] తరుణ.....మణుల్ = కొత్తగా (అప్పుడే) తోముటచే దగదగలాడు ముత్యాలవంటి పలువరుసను; [ఇచట 'సమయమునందుఁ దోముకోఁబడిన దగదగ ప్రకాశించెడి రత్నములవంటి పండ్లయందు' అని పూర్వటీకాకారులు అర్థమును వ్రాసిరి. అది సరికాదు.] లేతవీడ్యముల డాల్ = లేత తాంబూలపురాగమును; హత్తుకొలిపిరి = కూర్చిరి. అలం. స్వభావోక్తి.

క. ఎడ్డెతనపుఁ గయిసేతల, రడ్డులు [2]నడచిరి పురస్సరద్భార్యముగా
గుడ్డంబుచక్కిఁ గట్టం, బడ్డ మహోక్తిదివ్యభవనంబునకున్. 75

టీక. ఎడ్డెతనపుఁగయిసేతలన్ = మోటుతనపుటలంకారములతో; పురస్సరద్భార్యముగాన్ = ముందు నడచుచున్న భార్యలు కలుగునట్లుగా - తమ భార్యలు ముందుగా నడువఁగా వారివెంట ననుట; గుడ్డంబుచక్కిన్ = (డూరిపొలిమేరను) - డూరిపొలముపైపు; కట్టంబడ్డ = కట్టఁబడిన; మహా..... నకున్ = గ్రామదేవతగుడికి; రడ్డులు = రెడ్లు; నడచిరి.

వ. అస్మహోత్సవ మజప్రధాన మగుట విబుధ[3]సభంబోలియు [4]మహాసురోద్ధారం బును, తమోవికృతివిధేయం బగుట విధుబింబంబునుంబోలియుఁ దారావియోగ ముదితంబును, బహుళధ్వనిపరీతం బగుట సత్కవిత్వంబునుంబోలియు నసాధు వర్ణసంబోధబంధురంబు [5]నయ్యె నయ్యెడ. 76

టీక. ఆస్మహోత్సవంబు = ఆ గ్రామదేవత పండుగు; అజప్రధానంబగుటన్ = మేఁక(వేఁట) ప్రధానముగాఁ గల దగుటచే - అని ఉత్సవపక్షమునను; బ్రహ్మ ప్రధానముగాఁ గల దగుటచే నని విబుధసభపక్షమునను అర్థము. విబుధసభంబోలియున్ = దేవసభవలె నున్నను; మహాసురోద్ధారంబును= గొప్ప మద్యములనుద్ధరించుదని యుత్సవపక్షమున నర్థము; దేవసభపక్షమున 'గొప్ప రాక్షసుల నుద్ధరించున'దని విరోధము; ఏలయన దేవసభ రాక్షసుల నుద్ధరించుట అసంభవము. 'మహాసుర+ఉద్ధారంబును' అను పదవిభాగమువలన 'గొప్పదేవతల నుద్ధరించునది'అని యర్థమును గ్రహించిన మీఁది విరోధము అపాస్తమగును. ఇచట 'అజప్రధానంబు, మహాసురోద్ధారంబు' అను రెండు పదములును ఉత్సవ, దేవసభలు రెండిటికిని సామ్యమును కల్గించుచున్నవి. ఇందు మొదటిది కేవల శ్లేషమూలకము; రెండవ విశేషణము విరోధముతోఁ గూడినది; ఇట్లే తక్కిన విశేషణములయెడను విరోధ, తదాభాసములను తెలియునది.

---

1. ట. బొట్ట. క. పొట్టి. †శ. ర. ఈడ్యము. 2. చ. గడిచిరి. 3. క. సభయుం. చ. ట. సభం
4. క. దారం ట. ద్ధారం 5. క. ఐయ్యె. చ. ట. ఐనయ్యె.

[ఇచట పూర్వటీకలో 'మహాసురోదారంబు = అధికమైన కల్లుచేత హెచ్చినది, గొప్ప యసురులచేత దొడ్డది'అని మాత్రము తెలుపఁబడినది.] తమోవికృతివిధేయంబగుటఁ = తమోగుణవికారమున కునికిపట్టగుటచేతను -'అని మహోత్సవపక్షమునను, చీఁకటిమాటిపోవుటకు లొంగినదగుటచేత - (చీఁకటిని నశింపఁజేయఁగ దగుటచేత)నని విధుబింబపక్షమునను అర్థము. విధుబింబంబునుంబోలియుఁ = చంద్రబింబమువలె నుండియు; తారావియోగముదితంబును = కన్నుగ్రుడ్లయెడఁబాటుచేత సంతోషించునది - అనఁగా (మద్యపానమున)కన్నులు తేలవేయుటచేత సంతోషించునదని మహోత్సవపక్షమున నర్థము; చంద్రబింబపక్షమున 'తారయొక్కఁ వియోగముచేత సంతసించునదని విరోధము; ఏలయన చంద్రుఁడు తారయొక్కఁ కూడికవలన సంతసించునుగాని, వియోగముపలన సంతసింపఁడు; 'తారా+అవియోగముదితంబును'అను పదవిభాగమువలన 'తారయొక్కఁ అవియోగము(కూడిక)వలన సంతసించునది'అని యర్థమును గ్రహించిన మీఁది విరోధము నశించును. ఇచటను వెనుకటివలెనే 'తమోవికృతి విధేయంబు, తారావియోగముదితంబు'అను రెండు సాధారణధర్మబోధక విశేషణములందును మొదటిది శ్లేషమూలకము; రెండవది విరోధవిశిష్టశ్లేషమూలకము.

[ఇచట పూర్వటీకలో 'తమోవికృతివిధేయంబు = తమోగుణవికారమునకు ఱొనికిపట్టయినది; చీఁకటివికారముచేత లోఁకువైనది; .....తారావియోగముదితంబు = కంటిగ్రుడ్లయెడఁబాటుచేత సంతోషించినది - అనఁగా కన్నులు తేలవేయుటచేత సంతోషించినది; తారయెడఁబాటుచేత సంతోషించినది'అని కలదు. ఇది అసంపూర్ణము.]

బహుళధ్వనిపరీతంబగుటఁ = గొప్ప ధ్వనిచేత ఆవరింపఁబడినదగుటచేత నని మహోత్సవపక్షమునను, పెక్కుధ్వనిరూప (ఉత్తమ)కావ్యములతోఁగూడినదగుటచేతనని సత్కవిత్వంబుపక్షమునను అర్థము. సత్కవిత్వంబునుంబోలియుఁ = సత్కవిత్వమును పోలియున్నప్పటికిని; అసాధువర్ణసంబాధబంధురంబును = నీచజాతుల ప్రజల యొఱపిడిచేత ఒప్పిదమైనదని మహోత్సవపక్షమున నర్థము. సత్కవిత్వపక్షమున 'తప్పటక్కరములు ఇఱుకుకొనుటచే (చేరుటచే) చక్కనిదని విరోధము; ఏలయన మంచికవిత్వమునందు తప్పటక్కరము లుండనేరవు; తప్పటక్షరములను బాధించుటచే - చేరకుండఁజేయుటచే చక్కనిదని యర్థమును చెప్పినచో మీఁది విరోధము పోవును. సంబాధశబ్దమునకు మీఁది రెండర్థములును కలవు. [ఇచట వెనుకటి టీకలో సత్కవిత్వపక్షమున అసాధువర్ణసంబాధబంధురంబనుదానికి 'తప్పు అక్షరముల నింపుచేత ఒప్పిదమైనది'అని మాత్ర మర్థము చెప్పఁబడియున్నది.] అలం. శ్లేష, విరోధాభాసము.

సీ. అంభోధరముక్రింద నసియాడు నైరావతియుఁబోలె సిడి వ్రేలఁ దెలిపయోర్తు
చెందమ్మికొలన రంజిల్లునంచయు బోలె నిప్పుచేట [1]నటించె నెలఁతయోర్తు
తోలఁసంజయొండ వర్తిలు జక్కవయుఁబోలె నీఁగేఁ బందిరి [2]గుండమింతి యోర్తు
జలనీలిపై [3]నిక్కుకలువ మొగ్గయుఁబోలె ననఁటాకు [4]నర్తించె నతివ యోర్తు

తే. కాంత యొక్కర్తు మూఁపునఁ గండ [5]లిచ్చె
మాఱుగా [6]లిచ్చె నొక సుధామధురవాణి
లలన యొక్కర్తు నోరి తాళంబు లిచ్చె
శక్తిజాతరఁ [7]దమభక్తిశక్తు లెసఁగ. 77

---

5. క. జరించె. చ. నటించె. 6. చ. కొండనెల్ల. 7. క. నెక్కు చ. ట. నిక్కు. రి. చ.ట. వల్లించె. 1. చ. గండవించె. 2. చ. ట. మాఱుగావించె. 3. క. సద్భక్తి. *చ. ట. తమభక్తి. క. ఘోర. శ. ర. ధార.

టీక. అంభోధదరమ్రుక్రిందక్ = మబ్బుక్రింద; అసియాడు = చలించుచున్న; ఐరావతియనుబోలెక్ = మెఱుపువలె; తెఱవ, యొర్తు = ఒక స్త్రీ; సిడిప్రేలెక్ = సిడిమ్రానియందు ప్రేలాడెను; చెదమ్మికొలనక్ = ఎట్టితామరల చెఱువున; రంజిల్లు = ప్రకాశించునట్టి; అంచయఁబోలెక్ = హంసవలె; నిప్పటేటక్ = నిప్పాల యేటి(ప్రవాహమున)యందు; నెలఁత, యొర్తు = ఒక యాఁడుది; నటించెక్ = నాట్యముచేసెను; తొలుసంజయెండక్ = ప్రాతఃకాలపు లేఁతయెండయందు; వర్తిలు= ఉండు; జక్కవయనుబోలెక్ = చక్రవాకపక్షివలె; పందిరిగుండమున్ = పందిరిలోని నిప్పగుండమును; ఇంతి; యొర్తు; ఈగెక్ = ప్రవేశించెను.

జలనీలిపైక్ = పాఁచిపయి; నిక్కు = విజృంభించి నిలుచు; అనఁటాకుక్ = అరఁటియాఁకుపయి; నర్తించెక్ నాట్యమాడెను. మూఁపునఁ గండలు = (తన మ్రొక్కుబడి ననుసరించి) భుజమునీఁదిభాగములోని కండలను; సుధామధురవాణి = అమృతము వలె మధురములగు మాటలు కల స్త్రీ; మారుఁగాలు = (నాట్యమున) ఇంకొకరి కాలికి బదులు కాలు ఇచ్చుట; లలన = స్త్రీ: శక్తిజాతరక్ = గ్రామదేవతపండుగున; ఎసఁగక్ = ప్రకాశింపఁగా - వానికి తగినట్లు. ఆలం. ఉపమ.

క. బత్తులు నునువాకత్తుల, మొత్తిరి పశుసమజముండములు చండములౌ
నెత్తురు ధారలు*దారవి,పత్తిమిరనవారణప్రభలు ప్రబలం[1]గాన్. 78

టీక. బత్తులు = భక్తులు; [శ. ర. లో కమసాలులని అర్థమీయఁబడినది.] చండములౌ = భయంకరములగు; ఘోర.....ప్రభలు = భయంకరములగు ఆపదలను చీఁకట్లకు క్రొత్తసూర్యకాంతులైనవి; [ఇట పూర్వటీకలో 'భయంకరమయిన యాపత్కాలమునందలి క్రొత్తవియగు ఎట్టినికాంతులు' అని అర్థ మీయఁబడినది. ఇది సరికాదు] నెత్తురుధారలు, ప్రబలఁగక్ = వ్యాపింపఁగా; పశుసమజముండములు = పశువులగుంపుల తలలను; నునువాకత్తులక్ = మిక్కిలివాడియైనకత్తులతో; మొత్తిరి = నఱికిరి. అలం. రూపకము.

తే. పెలుచఁ గలుచొక్కు చెలువలతలకు నెక్కఁ
దోన దిక్కులతల కెక్కఁదొడఁగెఁ దమము
దేవగుడిలోన నొక్కొక్కదివియ దోఁప
దోన నొక్కొక్కచుక్కయుఁ దోఁచె మింట. 79

టీక. పెలుచక్ = అధికముగా; కలుచొక్కు = కల్లుత్రాగుటవలనిమత్తు; చెలువలతలకుక్ = స్త్రీలతలలకు; తోనక్ =దానితోఁగూడ-వెంటనే; తమము=చీఁకటి; దిక్కులతలకుక్, ఎక్కెక్ =దిక్కుల వ్యాపించెను; దివియ=దీపము; మింటక్ = ఆకాశమున; తోఁచెక్ = కన్పించెను. ఆలం. సహోక్తి.

క. ఎడ రగుట దెలిసి పాఱుఁ, [2]బొడవఁడు గొని చనియె మాఱుభూమికి నఁట సం
దడి బొమ్మ*ను పెండ్లాడెడు, వడువునఁ గసుగాఁపు [3]పూఁప వయసుమిటారిన్.80

టీక. ఎడరు = మంచిసమయము - తరుణము; పాఱుంబొడువఁడు = దుష్టబ్రాహ్మణుఁడు - నిగమశర్మ; అఁటక్ = అచ్చట; సందడిక్ = సమ్మర్దమునందు; కసుగాఁపుఁబూపవయసుమిటారిక్ = పసిదియు, పూవువలె మనోజ్ఞమైన వయసుకలదియు నైన కాఁపుపడుచును; బొమ్మను; పెండ్లాడెడివడువునక్ = పెండ్లియాడినరీతిని - అనాయాసముగా - అఱమరలేక; కొని = తీసికొని; మాఱుభూమికిక్ = దేశాంతరమునకు; ఏఁగెక్.

[ఇచట పూర్వటీకలో 'పాఱుంబొడువఁడు = దుష్టబ్రాహ్మణుఁడు'అని అర్థము ఈయఁబడినది; మఱల 'బొమ్మఁడు = బ్రాహ్మణుఁడు'అను నర్థమును అందు కలదు; ఈరీతి టీకయందు పౌనరుక్త్య దోషము కలుగుట స్పష్టము.]

---

1. క. గన్. చ. గాన్. 2. ట. బొడవంబు. * బొమ్మఁ. క. బొమ్మను. ట. 3. చ. బిన్న.

తే. కాఁపుఁగోడలు కంచంత కాఁపురంబుఁ
బాలవంటి[1]కులంబుఁ *గాడ్పఱిచి [2]యుటికె
మగని నటువెట్టి రెండవమగనివెఁట;
నువిదలకు బుద్ధి [3]పెడతల నుండుఁగాదె!

టీక. కాఁపుఁగోడలు = కాఁపుటింటికోడలు - కాఁపుపడుచు; కంచంత కాఁపురంబును 'కంచి' అనుపట్టణమంత(పెద్ద)సంసారమును; [కంచి+అంత = కంచంత; ఇత్వసంధి] పాలవంటికులంబున్ = పాలవలె స్వచ్ఛమైన జాతిని; కాడ్పఱిచి = చెఱిచి; అటువెట్టి = త్రోసి; రెండవమగనివెంటన్ = ఉపపతి(అంకుమగని)వెంట; ఉటికెన్ = పాఱిపోయెను. ఉవిదలకున్ = స్త్రీలకు; పెడతలన్ = తల వెనుకప్రక్కను - తల్లక్రిందుగ; అలం. అర్థాంతరన్యాసము.

ఉ. ఆకుమఱుంగు [4]పిండె [5]యటు లంతిపురంబురీనఁబోలె యున్నరా
కాకుము దప్రియాస్య భయగాఢతరత్వర నేఁగుఁగాని లో
నాఁకలి దప్పియున్ రవికరార్తియు నెన్నదు; మన్మథాస్త్రకీ
లాకులతప్తచిత్తలకు లక్ష్యమె తక్కినయొప్పు లెవ్వియున్. 84

టీక. ఆకుమఱుంగుపిండెయయి = ఆకుమఱుఁగుననున్న పిండెవలె పెద్దలచే సంరక్షింపఁబడి; అంతిపురంబునఁబోలెన్ = అంతఃపురమునందున్నరీతిని; రాకాకుముదప్రియాస్య = పున్నమనాఁటిచంద్రుని వలె చక్కనైన ముఖముకలస్త్రీ; భయగాఢతరత్వరన్ = (తమవారు వెదకి పట్టుకొందురేమో యను) భయముచేత మిక్కిలి హెచ్చయిన వేగిరపాటుచేత; ఏఁగున్ = పోవును; లోన్ = మనసులో; రవికరార్తియున్ = ఎండతాకువలనిబాధను; ఎన్నదు = లెక్కింపదు; మన్మథా.....లకున్ = మన్మథుని బాణములవలని మంటలచేత కలఁతపడి, తపించునట్టి మనస్సు కలవారికి; లక్ష్యమె=లెక్కకురావు. అలం. అర్థాంతరన్యాసము, ఉపమ.

సీ. కఠినకంఠీరవాక్షతనఖక్షతజర త్కరిశిరశ్శుక్తికార్కరిలతలము
[7]లాచాంతజంతుకంఠాసృగుగ్రవ్యాళ్గి ముఖగుహాభ్రాంకారముఖరితంబు
లశ్వద్విషద్విషాణాగ్రనిగ్రహ వహత్పృస్తర ప్రసవసౌరభమయంబు
లజ్జాతరవికరవ్యాపారభూరుహచ్ఛాయానపాయాతిశైత్యఖనులు
తే. గహనఘుంటాపథంబులు గడచి నడచి,యొక్కపక్కణ మీఱించి యూరడిల్లి
యవరవర్ణస్నుషయు బ్రాహ్మణాధముండు,బోయకులమునఁ గలసిరి పొలుపుదక్కఁ.

టీక. కఠిన.....తలములు - కఠిన = వాఁడియైన; కంఠీరవాక్షతనఖ = సింహములయొక్కయొక్కవోని గోళ్లవలని; క్షత = గాయములు కల - దెబ్బతినిన; జరత్కరి = ముసలియేనుఁగులయొక్క; శిరశ్శుక్తి = కపాలభాగములచేత; శార్కరిలతలములు = గులకరాళ్లుగలవైనట్లు చేయఁబడిన చోటులు గలవియు; [ఈ పద్యమున ఎత్తుగీతములోఁగల 'గగనఘుంటాపథంబులు' అనుదానికి ఇది విశేషణము. తక్కిన సీసపాదములు మూఁడును ఇట్లే యని గ్రహింపఁదగినది.] [పూర్వటీకలో ఇచ్చట "శిరః = తలల యందలి శుక్తి = ముత్తెపుఁజిప్పలచేత; శార్కరిల = గులకగలవియయిన' అని యర్థము వ్రాయఁబడినది. గజములకుంభస్థలములందు ముత్తెములుండుట కవిసమయసిద్ధము.....అందుకొఱకు ముత్తెపుఁజిప్పలుకూడ ఉండఁబనిలేదు ఉండవు కూడ.]

---

1. చ. కులము గాడు. * శ. ర. గీడ్పఱిచి. 2. చ. నుటికె. 3. చ తట. 4. చ. టండె. 5. చ. ట. యటు. క. యయి. 6. క. బును. చట. ఱున. 7. చ. లాశాంత.

సింహాములు ఏనుఁగుల కుంభస్థలములను బ్రద్దలుగొట్టగా వాని తలయెముకలభాగములు నేలపైఁబడి కంకరతాళ్లవలె కాలికి గ్రుచ్చుకొనుచున్నవని భావము.

ఆచాంత.....ముఖాతంబులు-ఆచాంత = పీల్చఁబడిన; జంతుకంతాస్రక్ = జంతువుల కంఠము లందలిరక్తము కలవైన; ఉగ్ర = భయంకరములైన; వ్యాఘ్ర = పులులయొక్క; ముఖగుహా = గుహవంటి ముఖమువలని ['ముఖగుహా = నోళ్ళవలన వెడలెడి' అని పూర్వటీక.] భాంకార = బొబ్బరింతల చేత; ముఖరితంబులు = ప్రతిధ్వనించునట్లు చేయఁబడినవియును; అశ్వ.....మయంబులు - అశ్వద్విషత్ = అడవిదున్నలయొక్క; విషాణాగ్ర = కొమ్ముల మొనలచేత; నిగ్రహ = పొడుచుటచేత; వహత్ = వహించుచున్న - పొందుచున్న; ప్రస్తరప్రసవసౌరభమయంబులు = జాతిపుష్పులపరిమళముతోఁగూడినవియును; అజ్ఞాత.....ఖరులు - అజ్ఞాత = తెలియఁబడని; రవికరవ్యాపార = సూర్యకిరణములపని (ఎండ) కల - ఎండ చొచ్చుటకును సాధ్యపడని; భూరుహ = చెట్లయొక్క; ఛాయా = నీడచేత; అనపాయ, అతిశైత్యఖరులు = అపాయములేని ఎక్కువచల్లఁదనమునకు గనులైనవియు; [అగునట్టి] గగనఘుటాపథంబులు = అడవిమార్గములను; కడచి = దాఁటి; ఒక్క పక్కణమునన్ = ఒక్కబోయపల్లెను; ఈక్షించి = చూచి; ఊరడిల్లి = శాంతిని బొంది; అవరవర్ణస్నుషయున్ = కాఁపుకోడలును; పొలుపువడక్కి = ఒప్పిదమును విడిచి అలం. ఉదాత్తము.

తే. ఎన్ని జన్మంబులేనియుఁ జన్నపిదపఁ,గాని ప్రాపింపరాని ధరానిలింప
జాతి [1]గడెలోన నప్పాపజాతి తొఱగి,కల్లు [2]పెల్లాను; వేటాడుఁ; [3]గఱచు నెఱచి.

టీక. చన్నపిదపఁగాని = ఎత్తినతరువాతఁగాని; ప్రాపింపరాని = పొందరాని; ధరానిలింప జాతిన్ = బ్రాహ్మణకులమును; అప్పాపజాతి=పాపాత్ముఁడగు నిగమశర్మ; గడెలోనన్ = గడియలో-నిముసములో; తొఱఁగి = విడిచి; పెల్లు, ఆనున్ = అధికముగా త్రాఁగును; కఱచున్, ఎఱచిన్ = మాంసము కొఱుకును - తినును. ['గరుసు = మేర' అని పూర్వటీక.]

క. స్వఘ్రాణానిలసౌరభ, మాఘ్రాణింపఁగ మదాకులాఖేటరతిన్
[4]వ్యాఘ్రాధికభయదాటవి, శీఘ్రగతిన్ మెలఁగు నసతి చెలువుఁడుఁ దానున్.

టీక. అసతి = దుర్వినీతురాలైన కాఁపుపడుచు; స్వఘ్రాణానిలసౌరభము = (చెలువుఁడు) తన యూర్పుగాలిపరిమళమును; ఆఘ్రాణింపఁగన్ = వాసనచూడఁగా – అనుభవింపఁగా; మదాకులాఖేటరతిన్ = మత్తుచేఁ గూడిన వేఁటతమకముచే; శీఘ్రగతిన్ = వేగముగ; చెలువుఁడున్, తానున్, వ్యాఘ్రాధికభయదాటవిన్ = పెద్దపులులు మున్నగువానిచే మిక్కిలి భయంకరమగు నడవియందు; మెలఁగున్ = తిరుగును.

మ. గతి దుర్వ్యస్తన కుంతల స్తబకవీక్షాగర్వదుర్వార యీ
సతిచే మానమె యూనమయ్యె నిక [5]నిస్సారంపుఁ బ్రాణంబు దా
ల్చు తగుల్ గాదని రోసి యా వృషలివాలుందూపుఁగొమ్మంట కా
కాహంతియా బర్హ్మామృగేంద్రకుంభచమరీయూథంబు నేణంబులున్. 86

టీక. గతి.....దుర్వార = నడక, నడుము, కుచములు, జుట్టు, చూపులు అనువాని (చక్కఁదనము)చే నగు గర్వమువలన అడ్డరానిది - (ఎక్కువ గర్వించునది) అగు; ఈ సతిచే = ఈ స్త్రీవలనఁ మానమె = మనమర్యాదయే; ఊనమయ్యెన్ = తగ్గిపోయినది - నశించినది; నిస్సారంపుఁ బ్రాణంబున్ = సారములేని జీవమును; తాల్చు తగుల్ = ధరించుకోరిక; కాదు = తగదు; రోసి = ఏవగించి; బర్హ్మా... యూథంబున్ = నెమలి, సింహము, ఏనుఁగు (కుంభస్థలముకలది), చమరీమృగములగుంపును; ఏణంబు

---

1. చ. నడె. 2. క. పెల్లాను. 3. క. గరుసునొరసె. చ. ట. కలచుచెఱచి. 4. క. దిక. చ. ధిక. 5. క. స్సారంబు. చ. ట. స్సారంపు.

లుక్ = జింకలును; ఆ వృషలివాలుందూపుఁగ్రొమ్మంటకుక్ = ఆశూద్రస్త్రీయొక్క వాఁడియైన బాణములవలని అగ్నిజ్వాలలకు; ఆహుతి యౌక్ = కాలిపోవును - చనిపోవును.

'ఆ శూద్రస్త్రీయొక్క యవయవము లిదివఱకే తమ మానమును హరించినవి; ఇంకవ్యర్థములగు ప్రాణములుండిమాత్ర మేమి ప్రయోజన'మని తలఁచి యడవిమృగములు ఆమెబాణముల కెఱ యగుచున్నవని భావము. ఆమెనడక నెమలినడకను, నడుము సింహమునడుమును, స్తనములు కరికుంభములను, కేశపాశము చమరీమృగవాలమును, చూపులు లేఁడిచూపులను బోలి యున్నవని కవి వర్ణనము. ఆమె వానిని వేఁటాడుచున్నదనియు నర్థము. అలం. ఉపమ, క్రమము.

సీ. జళుకులువార లెస్సగ దంచి వెదురుబియ్యమును బువ్వులవలె నలఁతిలోవి
వార్చి డించిన క్రొత్త వంటకం బతిమాత్ర ధౌతశరావపాత్రమునఁ జాల
వడ్డించి పలువన్నెవన్యామిషంబులు చుట్టువారఁగ నుంచి చొక్కటముగఁ
గాచిన గురునెయ్యి చేచాఁచఁజాలినంతయుఁ గుమ్మరించి తత్తక్రపూర
తే. మొక యలాబుశలాటుఖండోదరమున, బూన్చి యటు డించి తానును బొత్తుగలసి
సామిదష్టాన్నకబళముల్ సామి[1]కొసఁగు,నగుచుఁ జవు లెచ్చరించుచు నిగురఁబోడి.

టీక. జళుకులువాఱక్ = మెఱుఁగులు కల్లునట్లు - తెల్లనగునట్లుగా; ['జళుకులు = పొట్టు'అని పూర్వటీక. ఈ టీకకు 'సీ. జళుకులువాఱ.....వార్చి. ఇక్కడ జళుకులు అనఁగా పొట్టు అని తోఁచెడి. పాండు. 3. ఆ.' అను శబ్దరత్నాకరము ఆధారమై యుండవలెను.] అలఁతిలోవిక్ = చిన్నవంటకుండయందు; వార్చి=వండి, గంజివార్చి; డించిన = దింపిన - సిద్ధముచేసిన; అతిమాత్రధౌతశరావపాత్రమునక్ = బాగుగా తోమఁబడిన మూఁకుటియందు; పలువన్నెవన్యామిషంబులు = పెక్కువిధముల అడవిమృగముల మాంసములను; చుట్టువాఱఁగక్ = చుట్టును ఉండునట్లు; చొక్కటముగక్ = స్వచ్ఛముగ - బాగుగ; గురునెయ్యి = గవయమృగసంబంధమగు నేయి; [ఆవును బోలియున్న యడవిమృగము గవయము.] కుమ్మరించి = పోసి; తత్తక్రపూరము = ఆగవయమృగమునజ్జిగను; అలాబుశలాటుఖండోదరమునక్ = వెట్టిసొరకాయచిప్పలో; పూన్చి = నిండారఁబోసి; అటు డించి = ఒకప్రక్కనుంచి; పొత్తుఁగలసి = బంతిలోఁగూర్చుండి; ఇగురుఁబోఁడి = చిగురువంటి దేహాముకల కాఁపుపడఁతి; నగుచుక్ = నవ్వుచును; చవులు, ఎచ్చరించుచుక్ = ఆయా రుచులను తెలియఁజెప్పుచు - లేక ప్రశ్నించుచు; సామిదష్టాన్నకబళముల్ = సగముకొఱికిన యన్నపుఁ బిడుచలను; సామికిక్ = భర్తకు-నిగమశర్మకు; ఒసఁగుక్ = ఇచ్చును. అలం. స్వభావోక్తి.

శా. కాపుం గెంజిగురాకుఁబోడి పరలోకం బంత ప్రాపింపుడుక్
వ్యాపాదంబున నాతఁ డొండుగడ రూపాజీవరాజాననం
దాపించచ్ఛదగుచ్ఛసచ్ఛవి మదాంధక్ బంధురశ్రోణి వీ
ణాపాణింధమపాణి నొక్క ప్లవకన్యంగూడి క్రీడింపఁగన్. 83

టీక. అంతక్ = పిదప; కాఁపుం గెంజిగురాకుఁబోఁడి = కాఁపుపడఁతి; పరలోకంబు, ప్రాపింపుడుక్ = మరణింపఁగా; వ్యాపాదంబునక్ = ద్రోహచింతతో - మోసముచేత; ఆతఁడు = ఆ నిగమశర్మ; ఒండుకడక్ = వేఱొకచోట; రూపాజీవక్ = భోగముదానిని; రాజాననక్ = చంద్రముఖిని; [పూర్వటీకలో 'రూపాజీవరాజాననక్ = భోగముదానిని' అని యున్నది. ఆ యర్థము 'రూపాజీవ' పదమునకే చెప్పఁదగియున్నది; 'రాజాననక్' అనునది విశేషణము.] తాపించచ్ఛదగుచ్ఛసచ్ఛవిక్ = చీఁకటిమ్రానియాకుల గుత్తులతో సమానమగు (నల్లని) కాంతి కలదానిని; మదాంధన్ = క్రొవ్విన

1. చ. కొసఁగ.

దానిని; బంధుర శ్రోణిన్ = చక్కని పిరుదులు గలదానిని; వీణాపాణింధర్మన్ = వీణను వాయించు దానిని; ప్లవకన్యన్ = మాలపడుచును; క్రీడింపఁగన్ = రమింపఁగా.

వ. అపవిత్రంబగు పుత్రలాభంబు దత్కళత్రంబు[1]నందు సంభవించె నిట్లా నష్టపూర్వ *ద్విజస్తుండు [2]కష్టమార్గంబున [3]నెలసి నెలఁతయుం [4]దానును బాలుమాలి మృణాళనాళపేశలంబగు [5]ఫణాధరపరివృఢఫణాఫలకతలిమంబున నంటసిలంబడ నెడనెడం బెక్కుపాతకంబు లుపార్జించుచు వర్తించి వర్తించి యొక్కనాఁ డొక్క రుండును గుర్కురకుమారయుగళంబుఁ, గుపితశరభనిభం బగుదాని గళగ్రాయ మాన గళనిగళనియమితంబుగఁ [6]గేలం గీలించి యొంటిపాటున వేఁటవై గల తివుట నూటాడుచు సమీపాటవీమధ్యంబుఁ జొచ్చి యాస్ఫోటించి పిక్క [7]సెదరక [8]దిక్కులు పరిభ్రమించి యదభ్రమదభ్రమభూయిష్ఠంబులగుమృగంబులం దెగఁజూచి యేచి కన్నిచ్చకు [9]వచ్చు పెక్కు నంజుడులు +చేవడించక కావడించి ప్రొద్దస్తమించునంతకు నిజనిశాంతంబునకుఁ బఱతెంచునప్పుడు. 89

టీక. తత్కళత్రంబునందున్ = ఆ భార్యయందు - మాలపడుచునందు; సంభవించెన్ = కలిగెను; నష్టపూర్వద్విజస్తుండు = ఇదివఱకే నశించిపోయిన బ్రాహ్మణుఁడు; కష్టమార్గంబునన్, ఎలసి= చెడునడతఁబ్రవేశించి; నెలఁతయున్ = భార్యయు; పాలుమాలి = లెక్కసేయక; మృణాళనాళపేశలంబు, అగు = తామరతూఁటిలోనిదారమువలె సుకుమారమైన; ఫణాధరపరివృఢ = నాగరాజుయొక్క; ఫణాఫలకతలిమంబునన్ = బల్లపరుపుగానుండు పడగయను తల్పమున; అంటసిలంబడన్ = అంటుకొను నట్లు పడురీతిని - తమ్ము అధఃపాతాళమునకు అణఁచివేయుటకుఁ జాలునట్లుగా; ఎడనెడన్ = నడుమ నడుమ; పాతకంబులు = ఘోరపాపములను; ఉపార్జించుచున్ = సంపాదించుచు; కుర్కురకుమార యుగళంబున్ = కుక్కపిల్లలజంటను; కుపితశరభనిభంబు = కోపించిన శరభమృగముల కీడైనదానిని; గళ.....తంబుగన్ =గళగళమని ధ్వనిచేయు మెడగొలుసులచేఁ గట్టఁబడినదానినిగా; కేలం గీలించి = చేతిలో పట్టుకొని; ఒంటిపాటునన్ = ఏకాంతముగా - రహస్యముగా; తివుటన్ = పట్టుదలతో; ఊటాడుచున్ = సంచరించుచు; సమీపాటవీమధ్యంబునన్ = దగ్గఱనున్న అడవినడుమను; చొచ్చి= ప్రవేశించి; ఆస్ఫోటించి = భుజములు చఱచి; పిక్కసెదరక = పిక్కలబలము తగ్గకుండఁగా; పరిభ్రమించి = తిరిగి; అదభ్రమదభ్రమభూయిష్ఠంబులగు = ఎక్కువ మదవిభ్రాంతి కలవైన - మిక్కిలి మదించిన. ['మిక్కుటమయిన త్రిప్పటచే నిండుకొన్నవి - మిక్కిలి త్రిప్పటచేత అలసినవి'అని పూర్వటీక.] తెగఁజూచి = చంపి; ఏచి = విజృంభించి; కన్నిచ్చకున్, వచ్చు = కంటికి నచ్చిన; పెక్కు నంజుడులు = చాల మాంసములను; చేవడించక = తగ్గించక - ఎక్కువగాఁదీసి; కావడించి = కావడి వేసి - కావడిలోనుంచి, మోసికొనుచు; ప్రొద్దు, అస్తమించునంతకున్ = సూర్యాస్తమయమగుసరికి; నిజనిశాంతంబునకున్ = తనయింటికి; పరతెంచునప్పుడు = రాఁగా.

మాలిని కుపితశమన చక్షుఃక్రూరదుర్వారకీలా
స్ఫుటిత మగు వహ్నిన్ దద్ధివాకీర్తియిల్ మ్రి
గ్గిపడియె మధుపానక్షీబజాయాతనూజా
తపరిజనయుతంబై దైవదుర్భావదృష్టిన్. 90

---

1. క. నందును. చ. ట. నందు. *ద్విజుండు. శ. ర. 2. చ. నష్ట. 3. చ. నెలయ. 4. చ. దానును మోవం. ట. నెలయందును మోవంజాలు. 5. చ. ఫణి. 6. క. గేల. చ. గేలం. 7. చ. (శిథిలము) 8. చ. రిక్క. ట. పెక్కునిక్కలు. 9. ట. పచ్చి. + శ. ర. బ్రావడించక.

టీక. కుపిత.....స్థపుటితము, అగు = కోపించిన యమునికన్నులవలని (కన్నులనుండి పుట్టి) తీక్ష్ణమై, అడ్డులేనివగు మంటలచే ఆక్రమింపఁబడినదైన; తద్దివాకీర్తియిల్ = ఆ మాలవానియిల్లు; దైవ దుర్భావదృష్టిన్ = దైవమయొక్కచెడ్డచూపుచే; మధు.....యుతంబై = కల్లుత్రాగుటచే మత్తు గొన్న భార్య, పుత్రులు, సేవకులతోఁగూడ; మగ్గి, పడియెన్ = కాలి, పడిపోయెను - నశించెను.

చ. తనగృహా మిట్లవత్యపశుదారధనాదులతోడ [1]మగ్గఁగాఁ
గని వెఱగంది కంది కనుఁగ్రంతల మంతలఁబోసి[2]నట్లు బో
రనఁ గడుఁబాష్పపూరములు గ్రమ్మఁగ నేడ్చుచు మూర్ఛనోయి య
ల్లనఁ దెలిసెన్ వినిందితకులవ్యవహార్త మనోబలంబునన్. 91

టీక. తనగృహము = తనయిల్లు; ఇట్లు = ఈరీతిని; అపత్యపశుదార ధనాదులతోడన్ = బిడ్డలు, పశువులు, భార్య, ధనము మొదలగువానితోఁగూడ; మగ్గఁగాన్ = కాలిపోఁగా; కని = చూచి; వెఱగు, అంది = ఆశ్చర్యపడి; కంది = పరితపించి; వినిందితకులవ్యవహార్త = నిందింపఁబడిన దురాచారములు కలవాఁడు - చెడిపోయినవాఁడు - నిగమశర్మ; కనుగ్రంతలన్ = కన్నులరంధ్రముల (కన్నుల)నుండి; మంతలన్, పోసినట్లు = మంతలతోఁ గ్రుమ్మరించినట్లు; బోరనన్ = శీఘ్రముగ; కడున్ = ఎక్కువఁగా; బాష్పపూరములు = కన్నీటిధారలు; క్రమ్మఁగన్ = వ్యాపింపఁగా; మనోబలంబునన్ = ధైర్యమునిలిమిని; అల్లనన్ = మెల్లగా; తెలిసెన్ = తెలివొందెను.

ఁ. ఇలఁ జది[3]కిలఁబడి పలుమఱు, తల[4]దోర్చుచు వికృతమగు వదనమున లాలా
జలములు తీగెలుసాఁగఁగఁ, బలుకు నతం డాలింగుఱిచి పరిచితర్తిన్. 92

టీక. ఇలన్ = భూమిపయి; పలుమఱు = పెక్కుసారులు; తల, దోర్చుచున్ = తల వ్రేల వేయుచు; వికృతమగు = వికారముగనున్న; వదనమునన్ = నోటినుండి; లాలాజలములు = చొంగ నీళ్లు; అతండు = నిగమశర్మ; పరిచితర్తిన్ = ఎక్కువప్రేమతో; ఆలింగుఱిచి = భార్యనుగుఱించి - భార్యను దలఁచి; పలుకున్.

ఉ. ఎల్లరు నెల్లచో ధనము లిచ్చి మృగాక్షులఁ గొండ్రుగాని యో
పల్లవపాణి! యేఁ బరమపావనవంశము నిచ్చి కొంటి నీ
నల్లనిరూపు నిక్కమని నమ్మి; ధ్రువం బదిగాక నేడు వి
ద్యుల్లతికాధికాభినయధూర్వహమాట యెఱుంగ నింతయున్. 93

టీక. ఎల్లరున్ = అందఱును; మృగాక్షులన్ = స్త్రీలను; కొండ్రుగాని = కొందరుగాని - గ్రహింతురుగాని; ఓ పల్లవపాణి!=చిగురువంటి (సున్నితమగు) చేయిగల ఓ ప్రియురాలా! పరమపావన వంశమున్ = మిక్కిలి పవిత్రమగు బ్రాహ్మణజాతిని; ఇచ్చి; నిక్కమని, నమ్మి=నిజమని (శాశ్వతమని) నమ్మి; కొంటిన్; అది = ఆరూపు; ధ్రువంబుగాక = శాశ్వతమైనదికాక; విద్యు.....వహము, ఁబోట= మెఱుపుతీగకంటె ఎక్కువైన అభినయభారమును వహించినది - మెఱుపు మెఱిసినంతలో నశించునది యగుననుటను; ఇంతయున్ = కొంచెమైనను; ఎఱుంగన్.

ఉ. సన్నపుసిబ్బెముల్ గలుగు చన్నులఁ బయ్యెదకొంగు[5]వాలఁగాఁ
గిన్నెరవీణె మోసి శ్రుతి గీలొక్కాన సారెలు చక్క నొత్తి యు
ద్యన్నఖరప్రఘూణములఁ దంత్రులు మీటుచు నాలపించు * నీ
తిన్ననియెల్గు నాచెవులఁ దేనియలొల్కుచవుల్ దలంచెదన్. 94

---

1. చ. నట్లు. 2. చ. నట్లుగా. 3. చ. కెల. 4. చ. ట. దార్చుచు. 5. చ. వాలుగా.

టీక. సన్నపుసిబ్బెములన్ = చిన్న (నల్లని) మచ్చలు - (చూచుకములు) కల; చన్నులన్ = స్తనములపయి; వాలఁగాన్ = జాఱఁగా; కిన్నెరవీణెన్ = (మేలుజాతి వీణను) - ఒకవిధమైన వీణను; శ్రుతి, గీల్కొనన్ = స్వరము కూడఁగా; సారెలు, చక్కన్; ఒత్తి = వీణమెట్లను బాగుగా నొక్కి; ఉద్యన్నఖర్ప్రఘూణములన్ = ఎత్తఁబడినకొనగోళ్లచేత; తంత్రులు=వీణతీగలను; ఆలపించు=ఆలాపన చేయు; నీ తిన్ననియెల్గు = నీ మధురమైన కంఠధ్వని; తేనియలొల్కు చవుల్ = తేనెలుకారు రుచులను; తలంచెదన్. అలం. స్వభావోక్తి.

ఉ. ఈకడజాతినాతి కిహిహీ! మహిదేవుడు చిక్కి నంచు నన్
రాకకుఁ బోకకున్ జనపరంపర కెంపగు చూడ్కిఁ జూచి యం
బూకృత మాచరించుటకు బుద్ధిఁ దలంకఁ [1]గలంకముక్తచం
ద్రాకృతిఁ బొల్చు నీ ముఖమునం దమృతస్థితిఁ గాంచి మించుటన్. 95

టీక. ఈ కడజాతినాతికిన్ = ఈ మాలపడుచునకు; మహిదేవుఁడు = బ్రాహ్మణుఁడు; చిక్కి = దొఱకెను; రాకకున్, పోకకున్ = నా రాకపోకలకు; జనపరంపర=జనులగుంపు; కెంపగుచూడ్కిన్ = ఎఱ్ఱనైన చూపుతో - కోపముతో; అంబూకృతమఁ, ఆచరించుటకున్ = ఉమ్మివేయుటకు; కలంకముక్త చంద్రాకృతిన్ = మచ్చలేని చంద్రునిరూపున; పొల్చు = ప్రకాశించు; అమృతస్థితిన్ = అమృత ముండుటను; కాంచి = చూచి; మించుటన్ = అతిశయించుటచే; బుద్ధిన్, తలంకన్ = నానమ్మిక నుండి చలింపను. [నీయందుఁగల మోహముచే నన్నెవ్వరేమి నిందించినను, నన్ను జూచి యుమ్మివైచి నను గూడ లెక్కచేయనైతినని నిగమశర్మ మాలపడఁతిందలఁచి దురపిల్లుచున్నాఁడు.]

ఉ. పుత్త్రులు లేరె యెవ్వరికి భూమి మదన్వయ[2]వర్ధకుల్ భవ
త్పుత్త్రులవంటివారు మును పుట్టరుగాక తదాస్యకాంతి త
ద్గాత్రవివృద్ధి తద్భుజయుగస్ఫురణంబు తదుక్తిలక్ష్మి త
న్నేత్రసరోజపత్రరమణీయత చూపఱఁ జొక్కఁ[3]జేయవే! 96

టీక. భూమిన్ = ప్రపంచమున; ఎవ్వరికిన్, పుత్త్రులు లేరె? మదన్వయవర్ధకుల్ = నావంశ మును వృద్ధిపొందించువారు - నావంశమును నిలుపువారు; భవత్పుత్త్రులవంటివారు = నీపుత్త్రులఁబోలిన వారు; తదాస్యకాంతి = వారి ముఖకాంతి; తద్గాత్రవివృద్ధి = వారిదేహముల పుష్టి; తద్భుజయుగస్ఫుర ణంబు = రెండు భుజములయొక్క విజృంభణము; తదుక్తిలక్ష్మి = వారిమాటలసొంపు; తన్నేత్రసరోజ పత్రరమణీయత = తామరపూవులవంటి వారి కన్నుల చక్కఁదనము; చూపఱన్ = చూచువారిని; చొక్కఁజేయవే? = పరవశులనుగాఁజేయవా?

క. అని తనయాలినిఁ [4]దనయా,లిని గని మఱికాని కుడవ లేఁ గూడు జలం,
బును ద్రావ లే ననుచు నన,శనమున నతఁ డేఁగఁజొచ్చె జనరహితమహిన్. 97

టీక. అని = ఇట్లు విచారించి; తన, యాలినిన్ =తనభార్యను; తనయాలిని = తనయిల్ల సమూ హమును; కని, మఱికాని = చూచిన తరువాతఁ గాని; కూడు, కుడువలేన్ = తిండి తినలేను; అన శనమునన్ = తిండిలేకయే; అతఁడు = నిగమశర్మ; జనరహితమహిన్ = మనుష్యులులేని భూమి యందు; ఏఁగఁజొచ్చెన్ = పోసాగెను.

క. కాఁగలపుణ్యుఁడు దుఃఖపు,వ్రేగు సహించుటనెపోలె విషమాటవిలోఁ
దూఁగుచుఁ [5]దూలుచు నీరము, లీఁగుచుఁ దలవాంచి యురక యేఁగుచునుండెన్.

---

* శ. ర. సూర్య. నా. 1. క. కలంక. 2. క. వర్ధనుల్. చ. వర్ధకుల్. 3. చ. చేయదే
4. క. తనయా. 5. చ. దూరుచు. 6. చ. బడు.

టీక. కాఁగలపుణ్యుఁడు = ముందు పుణ్యాత్ముఁడు కాఁబోవువాఁడు; దుఃఖపు ద్రేగున్ = దుఃఖముయొక్కబరువును; సహించుటవోలెన్ = సహించియుండురీతిని; [నిగమశర్మ] విమమాటవిలోన్ = కాఅవిడలో; తూఁగుచున్ = డోఁగులాడుచు; తూలుచున్ = తూలిపడుచు; ఈరములు, ఈఁగుచున్ = పొదలలోదూరుచును; తలవాంచి = తలను వంచుకొని, ఉరక = ఊరకయే - పని లేకయే; ఏఁగుచునుండెన్ = పోవుచుండెను. అలం. ఉపమ, స్వభావోక్తి.

తే. నీచమగుమేను పాఱంగవైచుకరణిఁ,[6]బడి సరోరుహానేత్రు నపారకరుణ
నధమలోకంబువిడిచియయ్యమరపథముఁ, జూచుటకు బోలెఁదనుతానలేచునతఁడు.

టీక. పాఱంగవైచుకరణిన్ = పారవేయునట్లుగా; అతఁడు = నిగమశర్మ; పడి=నేలపైఁబడి; సరోరుహానేత్రునపారకరుణన్ = అంతములేనిదైన విష్ణునిదయచే; అధమలోకంబున్ = నరకలోకమును; విడిచి; అయ్యమరపథమున్ = ఆ శ్రీవైకుంఠమును; చూచుటకుఁబోలెన్ = చూచుటకో యనునట్లుగా; తనుతాన, లేచున్ = తనంతట తానే మఱల లేచును.

నిగమశర్మ నేలపైఁ బడుట - అతఁడు నీచదేహమును నేలపై పాఱవేయునట్లును, అతఁడు తిరిగి లేచుట విష్ణునిదయవలన అధమలోకమును విడిచి, వైకుంఠమును జేరఁజూడఁదలఁచినట్లును ఉత్ప్రేక్షింపఁబడినవి. అలం. ఉత్ప్రేక్ష.

వ. ఇట్లనుద్దిష్టప్రయోజనుండై బహుభోజనంబులు నిరోభుజనుండు నిరంబు[1]భజనుండునై యాకుజనుండు పెక్కుదినంబు లాక్రాంతమహాగహనవిహరణుండై [2]యెచ్చోట నిశాటపతి పటుకవాటపుటవిఘటనపటుచటులఘటనఖరముఖరత్నాభరణాయమాన త్రిభువనభరణుండగు నృసింహుండుపసంహృతవైకుంఠనగరనివాసుండై విజయంచేసియుండు నప్పుణ్యప్రదేశంబుం బ్రవేశించి. 100

టీక. అనుద్దిష్టప్రయోజనుండై = ఎట్టి ప్రయోజనమును ఉద్దేశించనివాఁడై; నిరోభుజనుండున్ = తిండిలేనివాఁడును; నిరంబుభజనుండునై = నీరుత్రాగనివాఁడునయి; ఆ, కుజనుండు = ఆ దురాత్ముఁడు; ఆక్రాంతమహాగహనవిహరణుండై = పొందిన గొప్పయడవుల విహారముల కలవాఁడై - పెక్కు కాఅడవులను తిరిగినవాఁడై; ఎచ్చోటన్ = ఏక్షేత్రమునందు; నిశాట.....భరణుండు- నిశాటపతి = రాక్షసుని (హిరణ్యకశిపుని) యొక్క; పటుకవాటపుట = తలుపువంటి యొమ్ముయొక్క; విఘటన = భేదించుటయందు; పటు = సమర్థమైన; చటుల = మనోహరముగా; ఘట = కూర్చుటయందు (తగిన); నఖరముఖ = కొనగోళ్లే; రత్నాభరణాయమాన = రత్నములయలంకారములుగాఁ గల; త్రిభువన భరణుండు = ముల్లోకములను రక్షించువాఁడు; అగు = అయియున్న; ఉప...ండై=వైకుంఠమును విడిచినవాఁడై; విజయంచేసియుండున్ = వేంచేసియున్నాఁడో; అప్పుణ్యప్రదేశంబున్ = ఆనరసింహక్షేత్రమును.

ఉ. చేరువ చేరువై కడుఁ బచేలిమమై తనుఁడాయు పూర్వసం
స్కారతపఃఫలంబున [3]భజదభ్రజనావళినాశకృన్నృకం
తీరవదేవ నిత్యసపనీకృతసంగమతీర్థరాజవా
ర్ధారల నాడి తత్పరమధామపతిక్ బలుమాఱుఁ జూచుచున్. 101

టీక. చేరువచేరువై = మిక్కిలి సమీపించినదై; కడున్ = మిక్కిలి; పచేలిమమై = వరిపక్వమైనదై; తను, డాయు = తన్ను చేరుచున్న; పూర్వసంస్కారతపఃఫలంబునన్ = వెనుకటి జన్మమునఁ జేసికొన్న తపస్సుయొక్క ఫలముచేత; భజత్.....వార్ధారలన్ - భజత్ = సేవించువారియొక్క;

---

1. ట. భోజనుండు. 2. క. యచ్చోట. చ. యెచ్చోట. 3. చ. భవధ్వ.

వృజినావళినాశకృత్ = పాపసమూహములను నశింపఁజేయునట్టి; నృకంఠీరవదేవ = శ్రీనృసింహ స్వామికి; నిత్యసదనీకృత = స్థిరనివాసముగాఁ జేయఁబడిన; సంగమతీర్థరాజవార్థారలక్ = సంగమతీర్థ జలములందు; ఆడి = స్నానముచేసి; [కర్త నిగమశర్మ] తత్పరమధామపతిక్ = ఆ వైకుంఠప్రభువును-నరసింహస్వామిని; పలుమాఱు = పెక్కుసారులు; చూచుచుక్.

సీ. ఒకయింత తెప్పవేయక చూచుఁ బెఱవారిఁ దలకొట్టుకొని దుఃఖజలధిమునుఁగు
[4]బిలము తెఱవుమంచు బృథివిలోఁజొరఁబాఱుసమధిక స్తంభోద్భవముగమించుఁ
[5]దిరియువాఁడునుబోలె దెసలకుఁ జెయిచాఁచుఁ దొరఁగున స్రాంబుధి దొప్పదోఁగు
హా! పోయితే యనియఱచు భార్యగుఱించి [1]బహువిధై రాస క్తి భ్రాంతిఁ బొందుఁ

తే. జేరఁగారాని దర్శనస్థితి వహించు, బొడబసూఫ్ఫ్ర్తి లోఁగొన్నపగిదినుండు
దానవారాతి కాఁబూని తదవతార,దశకమును మున్నె తాల్చెనా ధరణిసురుఁడు.

టీక. ఈ పద్యమునందు నిగమశర్మ చేష్టలు భగవంతుని పది యవతారములతోఁ బోల్పఁబడినవి. ధరణిసురుఁడు = బ్రాహ్మణుఁడు - నిగమశర్మ; దానవారాతి, కాఁబూని = (తాను) విష్ణువు కాఁదలఁచి-తాను విష్ణుసారూప్యమును పొందఁదలఁచి; మున్నె = ముందుగానే; తదవతారదశకమును=ఆ దేవుని పది యవతారములను; తాల్చెనాక్ = ధరించెనో యనునట్లు; పెఱవారిక్ =ఇతరులను; ఒకయింత = కొంచెమైనను; తెప్పవేయకచూచుక్ = తెప్పవ్రాల్పక చూచుచుండును; [ఇఁట మత్స్యావతారము సూచితము; చేప తెప్పవేయక చూచుట సహజము.] తలకొట్టుకొని, దుఃఖజలధిక్ = దుఃఖసముద్రమునందు; మునుఁగుక్; [ఇందు కూర్మావతారము కాననగు. ఆదికూర్మము సముద్రమున మునిఁగియుండుట సాజము.]

బిలము = రంధ్రమును; తెఱువుము = తెఱుచుకొనుము; అంచుక్ = అని పల్కుచు; పృథివిలోక్ = భూమిలో; చొఱఁబాఱుక్ = ప్రవేశింపఁబూనును; [వరాహావతార మిచట ఊహ్యము; వరాహము భూమిలోఁచొచ్చుట ప్రసిద్ధము.] సమధిక స్తంభోద్భవముక్ = మిక్కిలియెక్కువైన కొయ్య బాఱినస్థితిని; గమించుక్ = పొందును. [ఇచట నరసింహావతారము సూచితము. నరసింహస్వామి స్తంభమునుండి పుట్టుట ప్రసిద్ధము.] తిరియువాఁడునుబోలెక్ = బిచ్చమెత్తువానిరీతిని; దెసలకుక్ = నలుప్రక్కలకును; చెయిచాచుక్ = చేతులుచాచును. [ఇఁట వామనావతార మూహ్యము, వామనుఁడు తిరిపమెత్తుట ప్రసిద్ధము.] తొరఁగున స్రాంబుధిక్ = కాఱుచున్న కన్నీటిసముద్రమున; తొప్పఁదోఁగుక్ = ఎక్కువగా మునుఁగును; [పరశురామావతారపక్షమున నిచట 'ప్రవహించుచున్న రక్తసముద్రమున బాగుగ మునుఁగునని యర్థము; అస్రమునకు రక్తమనియు నర్థము.]

(నిగమశర్మ) భార్యగుఱించి హా! పోయితే! అని యఱచును; విష్ణువు శ్రీరామావతారకాలమునను సీతనుగూర్చి యట్లే యఱచెను.

బహువిధైరాసక్తిక్ = పెక్కువిధములుగ దప్పిచే; భ్రాంతినొందుక్ = విభ్రాంతిని పొందును: [బలరామావతారపక్షమున 'పెక్కురకముల మద్యములం దాసక్తి కలుగుటచే మత్తుపొందు'నని యర్థము.] [ఇర = కల్లు, జలము.] చేరఁగారాని = సమీపింపఁగా లేని; దర్శనస్థితిక్ = చూపుయొక్క యుంనికిని-చూపు చెడిపోవుటను; వహించుక్ = పొందును. [బౌద్ధావతారపక్షమున 'దగ్గఱకుఁ జేదఁగారాని మతముయొక్క (బౌద్ధమతముయొక్క) స్థితిని పొందునని యర్థము. దర్శనము = చూపు, శాస్త్రము.] బొడబసూఫ్ఫ్ర్తిక్ = బడబాగ్నియొక్క తోఁపికను; లోక్ = ఉదరములో; కొన్నపగిదిక్ = గ్రహించినరీతిని; ఉండుక్ - బడబాగ్ని కడుపులోఁ ప్రవేశించినరీతిని ఆందోళనపడును. [కల్కిపక్షమున 'గుఱ్ఱముయొక్క స్వరూపమును వహించెననుట. బొడబము = బడబాగ్ని, గుఱ్ఱము.] అలం. రత్నావళి, ఉత్ప్రేక్ష.

---

4. క. బిలము. చ. ట. బిలమా! 5. క. తిరియు. క. బహువిధాసక్తి విభ్రాంతి. 1. చ. ధైరాసక్తి.

క. ఉడుగని పస్తులఁ జెవులను, గడియలుపడ మేను వడఁకఁ గాలము గడవం
బడమిఁ బుడమివేలుపు వడి, చెడి పుడమింబడియెఁ; [1]విగతజీవుఁడు నయ్యెన్. 103

టీక. ఉడుగనిపస్తులన్ = ఎడతెగని ఉపవాసములచే; గడియలుపడన్ = మనివింపకపోఁగా; కాలము = రోజులు; కదవంబడమిన్ = కడవకపోఁగా; పుడమివేలుపు = బ్రాహ్మణుఁడు - నిగమశర్మ;

ఉ. ఈవిధమైనయయ్యధము హీనపుమే నపుడెక్కఁ గాకఘూ
కావలి దావకీలలగు [2]నల్కలు ముంగల మొల్కలెత్త దం
తావళజాలనీలమగు దండధరానుచరాగ్రణీబలం
బావలఁ ద్రోవలాఁచి వెస యాతనపుందనువాఁగి రేగఁగన్. 104

టీక. కాకఘూకావలి = కాకులయొక్కయు, గుడ్లగూబలయొక్కయు గుంపు; దావకీలలగు = దావాగ్నిజ్వాలలగు - దావాగ్నిజ్వాలలను బోలినవైన - ఎఱ్ఱనివైన; అల్కలు = అలుకలు - కోపములు; ముంగలన్ = ముందట; మొల్కలెత్తన్ = అంకురింపఁగా; దంతావళజాలనీలమగు = ఏనుఁగుపిండువలె నల్లనైన; దండ.....బలంబు = యమునియొక్క భటశ్రేష్ఠులగుంపు; త్రోవలు, ఆఁచి = దారులందు అడ్డగించి; యాతనపుందనువు = యాతనాదేహము; ఆఁగి = నిలిపి; రేఁగఁగన్ = విజృంభింపఁగా;

సీ. లలనాజనోష్ఠలాలాజలా[3]విలముగఁ గోరె మద్యము పేరికులమునెల్ల
వావివర్తనలతా[4]వావంత దలఁపక కన్నిచ్చవడ రేఁచెఁ గామవికృతి
జనులు ప్రివ్వఁగఁదిట్ట సడికోర్చి యార్జించెఁ బశ్యతోహారవృత్తిఁ బసిఁడిప్రోగు
కన్నఁ బెట్టియుఁ ద్రోవగాచి కొట్టియుఁ జంపె లెక్కకు మిగులు భూలేఖవరుల
తే. మతియు నీ రీతిఁ గ్రూరుల మైత్రివడసె
నితరపాతకములుచేసె నెన్ని యేని
వీనిఁ బొదువ్వఁడు కట్టుఁడు వ్రేయుఁ డనుచు
జమునిదూతలు బాధింప జడిసి యతఁడు. 105

టీక. లలనా.....ముగన్ = స్త్రీజనముయొక్క- పెదవిచొంగతోఁగూడునట్లుగా; మద్యము పేరికులమునెల్లన్ = రకరకములగు మద్యములన్నింటిని; [వీఁడు కర్త.] కోరెన్; వావివర్తనలతావు = వావివరుసలరీతిని; ఆవంత=(ఆవ+అంత) కొంచెమైనను; కామవికృతిన్ = మన్మథవికారమున; కన్నిచ్చవడన్ = తనకంటికినచ్చునట్లు-తనకంటికి నచ్చిన స్త్రీనిపొంది; రేఁచెన్ = విజృంభించెను; జనులు = ప్రజలు; ప్రివ్వఁగన్, తిట్టన్ = తన్ను పురుగులు కాఱునట్లు తిట్టఁగా; సడికిన్, ఓర్చి = అవమానమును సహించి; పశ్యతోహారవృత్తిన్ = చూచుచుండఁగా దొంగిలించు పద్ధతిని - బందిపోటుదొంగతనపుపద్ధతిని; పసిఁడిప్రోగు = బంగారపు ప్రోకలను; ఆర్జించెన్ = సంపాదించెను; కన్నఁ బెట్టియున్ = (కన్నము 'ము' లోపము) ఇండ్లకు కన్నములు వేసియు; లెక్కకుమిగులు = లెక్కించుటకు ఎక్కువైన - లెక్కలేనంతమందిని; భూలేఖవరులన్ = బ్రాహ్మణశ్రేష్ఠులను; చంపెన్; ఇతరపాతకములు = తక్కిన మహాపాపములను; జమునిదూతలు = యమభటులు; ఆతఁడు = నిగమశర్మ; జడిసి = భయపడి.

క. ఆక్రోశం బొనరించె ది,శాక్రామన్నాదముగ విశంకటగతి నూ
త్నక్రమమగు నామొఱ విని,సక్రోధాక్రమణనిపుణసంభ్రమ మడరన్. 106

టీక. దిశాక్రామన్నాదముగన్ = దిక్కులందు వ్యాపించు ధ్వనికలుగునట్లుగా - దిక్కులు ప్రతిధ్వనింపఁగా; ఆక్రోశంబు, ఒనరించెన్ = మొఱపెట్టెను; విశంకటగతిన్ = గొప్పరీతిని; నూత్న

---

1. చ. జీవుండయ్యెన్. 2. క. వాల్కలు. చ. ట. నల్కలు. 3. క. న్వితముగ. చ. విలముగ.
4. చ. నావంత. 5. చ. ప్రోవు.

క్రమమగు = వింతరీతినున్న; ఆ మొఱ్ఱ = ఆ యాక్రందనమును; సక్రోధ.....మము, అడరక్ = కోపముతోఁగూడ ఆక్రమించుకొను తొందరపాటు అతిశయింపఁగా.

మ. అమరద్రోహివిరోధి మున్నచట రక్షార్థంబుగా నిడ్డ చ
క్రము విక్రాంతి వహించి భాస్కరసహస్రక్రూరమై వచ్చి య
య్యమదూతావళిహావళిం దెరల విప్రాధీనబంధప్రతా
నము ఖండించె నఖండితారశిఖరన్నాహంబు దిగ్గ్రాహిగన్. 107

టీక. అమరద్రోహివిరోధి = దేవతలకు శత్రువులగు రాక్షసులకు విరోధియైన విష్ణువు; మున్ను = పూర్వము; అచటన్ = ఆనృసింహక్షేత్రస్థలమున; రక్షార్థంబుగాన్ = కాఁపుదలగా; ఇడ్డ = ఉంచిన; చక్రము = సుదర్శనాయుధము; విక్రాంతి, వహించి = విక్రమించి; భాస్కరసహస్ర క్రూరమై = వేయిమంది సూర్యులవలె తీక్ష్ణమైనదై, వచ్చి; అయ్యమదూతావళిహావళిన్ = ఆ యమ భటుల యుపద్రవముకూడ; తెరలన్ = తొలఁగఁగా; సన్నాహంబు = (తన)ప్రయత్నము; దిగ్గ్రా హిగన్ = దిక్కులను వ్యాపించునట్లు - ప్రసిద్ధమగునట్లు; అఖండితాశిఖన్ = మొక్కవోని యంచు చేత; విప్రాధీనబంధప్రతానమున్ = బ్రాహ్మణునికి గట్టఁబడిన కట్టులగుంపును; ఖండించెన్ = కోసివేసెను.

క. [2]సీకులును గాందిశీకులు, నై కాలానుగులు గునుక నపు డరుదెంచెన్
శ్రీకాముకపారిషదా, నీకములు సుదర్శనాసి [3]నీరజములతోన్. 108

టీక. కాలానుగులు = యమభటులు; సీకులును = చెదరిపోయినవారును; ['శీకులు = హింస కలవారు' అని టీక.] కాందిశీకులునై = భయపడినవారు నయి; కునుకన్ = తరలిపోఁగా - జాఱిపోఁగా; శ్రీకాముకపారిషదానీకములు = విష్ణుదూతల సమూహాములు; సుదర్శనాసినీరజములతోన్ = సుదర్శనము, నందకము, పాంచజన్యములతోఁగూడ; అపుడు; అరుదెంచెన్ = వచ్చెను ['సుదర్శనాదినీరజ ములతోన్ = సుదర్శనచక్రము లాదిగనవానితోను, శంఖములతోను, అని పూర్వటీక.]

క. అరుదెంచి జముపురికిఁ జను, తెరువున మరలించి తెల్లదీవి తెరువునన్
హరిభృత్యులు నడపించిరి, గరుడాంచితయానమున నిగమశర్మాఖ్యున్. 109

టీక. హరిభృత్యులు = విష్ణుదూతలు; అరుదెంచి = వచ్చి; జముపురికిన్ = యమునిపట్టణ మునకు; చను తెరువునన్ = పోవుదారినుండి; మరలించి = తప్పించి; తెల్లదీవి తెరువునన్ = శ్వేతద్వీపము దారిని; నిగమశర్మాఖ్యున్, గరుడాంచితయానమునన్ = గరుడవాహనముపై (కూర్చుండఁబెట్టి);) నడపించిరి.

సీ. ఉత్తాలఫణిభుగ్గరుత్తాలవృంతానిలాశాంతఘుర్ణాంబు వయ్యో మేను
ప్రత్యగ్రముక్తాతపత్రీభవచ్ఛేషవారితాతపమయ్యెఁ జారుమౌళి
సూత్రవతీశదోర్వీత్రదత్తావకాశాసురంబయ్యెఁ గటాక్షవిహ్వాతి
భృగుభరద్వాజప్రభృతి కృతస్వస్తివాగ్భరముఖరములయ్యెఁ బార్శ్వతలము
తే. లరుణకిరణసహస్రాభ మభ్రగంబు, నగు విమానంబుపై నెక్కి నిగమశర్మ
తీండ్రఁ బుండ్రేక్షుకోదండుతండ్రిఁబోలి, పరమధామంబునకుఁ బోవుపథమునందు.

టీక. నిగమశర్మ; అరుణకిరణసహస్రాభము = వేయిమంది సూర్యులకాంతిగలదియు; అభ్ర గంబున్ = ఆకాశముపైఁ బోవునదియు; ఆగు; విమానంబుపైకి; ఎక్కి; తీండ్రన్ = తేజస్సుచేత; పుండ్రేక్షుకోదండుతండ్రిఁబోలి = చెఱకువిల్లాఁడగు మన్మథునికి తండ్రియగు విష్ణువువలె; పరమ ధామంబునకున్ = వైకుంఠమును; పోవు పథమునందున్ =పోవుదారిలో; మేను=అతనిదేహము; ఉత్తాల

1. చ. శిక. 2. క. శీకులును. 3. క. నాది. చ. నాని. ట. నాశి.

.....బువు - ఉత్తాల = ఉన్నతమైన; ఫణిభుక్ = గరుత్మంతునియొక్క; గరుత్తాలవృంత = ఱెక్క లను విసనకఱ్ఱలవలని; అనిల = గాలిచేత; ఆశాంతఘుర్ష్మాంబువు = బాగుగా శమించిన (పోయిన) చెమటనీరుకలది; అయ్యెక్; గరుడుఁడు అతనికి చెమటపోవునట్లు ఱెక్కలతో విసరుచుండెనని భావము. చారుమాళి = చక్కని శిరస్సు; ప్రత్యగ్ర.....తపము, అయ్యెక్ - ప్రత్యగ్ర = క్రొత్త; ముక్తాత పత్రీభవత్ = ముత్యాలగొడుగుగా అగుచున్న; శేష = ఆదిశేషునిచే; వారితాతపము = పోఁగొట్టఁ బడిన ఎండగలది; అయ్యెను; శేషుఁడు నిగమశర్మకు ముత్యాలగొడుగుగా పడగను విప్పి, అతనికి ఎండ తగులకుండునట్లు చేసెనని భావము. కటాక్షవిహృతి = కడకంటిచూపులవిహారము; సూత్రవతీ..... మరంబు, అయ్యెక్ -సూత్రవతీశ = సూత్రవతీదేవిభర్తయగు విష్వక్సేనునియొక్క; దోర్వేత్ర = చేతి యందలి బెత్తముచే; దత్తావకాశంబు = ఇవ్వఁబడిన ఎడముకల దేవతలుకలది; అయ్యెను; నిగమశర్మ దారి చేయవలెనని క్రేగంటితో సూచింపఁగా విష్వక్సేనుఁడు దేవతలందఱిని తోలఁగించి దేవునియొద్దకుఁ బోవుటకు అతనికి దారి చేసెనని భావము. పార్శ్వతలములు = తన ప్రక్కభాగములు; భృగు..... ముఖరములు, అయ్యెక్ = భృగుభరద్వాజప్రభృతి = భృగువు, భరద్వాజుఁడు మొదలగు మునులచే; కృత = చేయఁబడిన; స్వస్తివాగ్భరముఖరములు = స్వస్తివచనములచేఁ బ్రతిధ్వనించినవి, అయ్యెను.

ఇతని ప్రక్కలఁజేరి భృగువు మొదలగు మునులు స్వస్తిచెప్పుచుండిరని భావము. కాఁగా నిగమ శర్మ భగవత్సారూప్యమును పొందెనని తాత్పర్యము.

సీ. ఆజానుదీర్ఘంబులై హరిన్మణిమయ స్తంభంబులకుఁ గులస్వామి లగుచు
దివ్యగంధముల నుద్రేకించి విద్యుదంకుర రేఖలకు జోడుకోడె లగుచుఁ
దలచుట్టుఁదిరిగి రాఁ గలిగి పాండురపద్మ పత్రంబులకుఁ బ్రాణబంధు లగుచు
సకలంబు వెలిగింపఁజాలి బాలార్కబింబములకు ననుబింబపంక్తు లగుచు

తే. నాల్గుచేతులుఁ గాంచన నలినమాలి
కలు వెడఁదకన్ను లాస్యప్రభలు చెలంగఁ
గుముదుఁ డనుపేరఁ బరమేశుఁ గొలిచి నిలిచి
యున్నవాఁ డాతఁ డిప్పుడు నో మునీంద్ర! 111

టీక. ఈ పద్యమున సీసపాదములు నాలుగింటికిని ఎత్తుగీతలోని మొదటి రెండు పాదములకును క్రమసమన్వయసంబంధము; ఆజానుదీర్ఘంబులై = మోకాలివఱకును వ్రేలుచున్నవై; హరి.....లకుఁ = పచ్చలు తాపిన స్తంభములకు; కులస్వాములు, అగుచుఁ = మాతృకలగుచు - వానిని పోలుచునున్న; - 'నాల్గుచేతులుఁ;' దివ్యగంధములఁ = గొప్పపరిమళములచే; ఉద్రేకించి = విజృంభించి; విద్యుదంకురరేఖ లకుఁ = మొలకమెఱుపులకాంతులకు; జోడుకోడెలగుచుఁ = సమానమగుచున్న; 'కాంచననలిన మాలికలు' = బంగారుకమలముల మాలికలును; తలచుట్టుఁ, తిరిగి రాఁగలిగి = (చెవులను దాటుకొని) తలవెనుకకుఁబోయి మఱలరాఁగలిగి - మిక్కిలి విశాలములయి; పాండురపద్మపత్రంబులకుఁ = తెల్ల తామరరేకులకు; ప్రాణబంధులగుచుఁ = దగ్గఱిచుట్టములఁగుచు - సమానములగుచు నున్న; 'వెడఁద కన్నులు' = విశాలనేత్రములును; సకలంబుఁ = ప్రపంచమునంతటిని; వెలిగింపఁజాలి = వెలుతురుతో నిండునట్లు చేయఁగల్గి; బాలార్కబింబములకుఁ = లేతసూర్యుని బింబములకు; అనుబింబపంక్తులు, అగుచుఁ = ప్రతిబింబములసమూహము లగుచు - వానితో సమానములగుచున్న; ఆస్యప్రభలు=ముఖము యొక్క కాంతులును; వెలుఁగఁ = ప్రకాశింపఁగా; ఆతఁడు = ఆ నిగమశర్మ; ఇప్పుడు; కుముదుఁ డను పేరఁ; పరమేశుఁ = విష్ణుని; కొలిచి నిలిచి, యున్నవాఁడు.

నిగమశర్మ బాహువులు పచ్చలుతాపిన స్తంభములపగిదిని, ధరించిన బంగరుపూలమాలలు మెఱు పులరీతిని. విశాలనేత్రములు తెల్లతామరపూవురేకులవలెను, ముఖము లేతసూర్యునిబింబమువలెను ఉన్న వనిభావము. అలం, క్రమము, ఉపమ.

తే. పుండరీకుండు [1]శంఖకర్ణుండు వాము
నుండు కుముదాక్షుఁడును విజయుండు జయుఁడు
[2]సర్వనేత్రుండు ననుపార్శ్వచరులలోన
హరికిఁ గుముదుండు మాననీయత వహించు. 112

టీక. పార్శ్వచరులలోనన్ = సేవకులలో; మాననీయతన్, వహించున్ = గౌరవమును (ఎక్కువగా) పొందును.

క. అమృతమయమూర్తి బుధహిత, [3]విమలవిభోద్భాసి మసృణవిలసనశుభల
క్ష్మమహితవక్షుఁడు విధుఁ డఁట, కుముదానందప్రదానకుశలుఁడు కాఁడే? 113

టీక. ఈ పద్యమున విష్ణువునకును, చంద్రునికిని శ్లేష చెప్పఁబడుచున్నది.—

విష్ణుపక్షమున - అమృతమయమూర్తి = జలరూపదేహము కలవాఁడు-లేక మృతి గానని రూపు కలవాఁడు; బుధహితవిమలవిభోద్భాసి=విద్వాంసులకు మేలుగూర్చు నిర్మలమగు విశేషకాంతితో ప్రకాశించువాఁడు; మసృణ.....వక్షుఁడు = మెఱుఁగులుదేఱు ప్రకాశముకల్గి శుభకరమగు శ్రీవత్సాంకముచే గొప్పదగు ఱొమ్ము కలవాఁడు; విధుఁడఁట! = దేవుఁడఁట! కుముదానందప్రదానకుశలుఁడు = కుముదుఁ డను పార్శ్వవర్తికి ఆనందమునిచ్చుటలో నేర్పరి; చంద్రునిపక్షమున-అమృతమయమూర్తి = అమృతముచేఁజేయఁబడిన దేహముకలవాఁడు; బుధ.....ద్భాసి = బుధునకు మేలుగూర్చు నిర్మలమగు కాంతితో - వెన్నెలతోఁ బ్రకాశించువాఁడు; మసృణ.....వక్షుఁడు = దట్టముగానుండి ప్రకాశించు చక్కని మచ్చతోఁ గూడిన నడిమిప్రదేశము కలవాఁడు; విధుఁడు = చంద్రుఁడు; కుముదా..... కుశలుఁడు = కలువలకు ఆనందము నిచ్చుటలో నేర్పరి. [ఇట పూర్వటీకలో 'బుధ.....వక్షుఁడు' అని ఏకపదముగా గ్రహింపఁబడి 'బుధ = పెద్దలకు, దేవతలకు; హిత = మేలైన; విమల = నిర్మలమైన; విభా = విశేషకాంతిచేత, ఉద్భాసిత(?) = ప్రకాశించునట్టి; మసృణ = మెఱుఁగులుదేరునట్టి; విలసన= ప్రకాశముగల; లక్ష్మ = చిహ్నముచేత; మహిత = పూజ్యమయిన; వక్షుఁడు = ఱొమ్ముకలవాఁడు' అని యర్థ మీయఁబడినది.] అలం. శ్లేషము.

శా. ఏవంభూతమహాప్రభావనిధి లోకేశుం జితక్లేశు మం
[4]దావిర్భావహసైకమాత్రదళితోద్యద్దైత్యగర్వాంధకా
రావేశున్ నరకేసరిన్ గొలిచి నిత్యప్రీతి సున్నారు వా
గ్దేవీవల్లభముఖ్యనిర్జరులు తత్ క్షేత్రాధికారంబునన్. 114

టీక. ఏవంభూతమహాప్రభావనిధిన్ = ఇట్టి గొప్పప్రభావములకు ఱనికిపట్టగువానిని; జిత క్లేశున్ = జయింపఁబడిన కష్టములు కలవానిని; మం దా.....రావేశున్ = కొంచెముగా పుట్టుచున్న నవ్వుచేతనే - (కేవలమైన చిఱునవ్వుచేతనే - ఆయాస మించుకంతయును లేకయే.) భేదింపఁబడిన గర్వించిన రాక్షసులదైన అహంకారపుటావేశము గలవానిని; నరకేసరిన్ = నృసింహదేవుని; వాగ్దేవీ వల్లభముఖ్యనిర్జరులు = బ్రహ్మ మొదలుగాఁగల దేవతలు.

క. ఆ నెలవుల నర్ధనిశల, వీనులకుం దోఁచు నేచి విధినందన! వై
మానికనాయకకృతఘుం, టానాదము నృహరిబిరుదునగవుంబోలెన్. 115

టీక. ఆ,నెలవునన్ = అచ్చోట - ఆక్షేత్రమున; అర్ధనిశలన్ = అర్ధరాత్రులందు; ఏచి = అతిశయించి; విధినందన! = నారదుఁడా! నృహరిబిరుదునగవుంబోలెన్ = నరసింహుని అట్టహాసము

---

1. చ. శంకు. 2. చ. సర్వ 3. చ. దివో. 4. చ. హనైక.

వలె; వైమానిక.....నాదము = ఇంద్రునిచే చేయఁబడిన ఘంటాధ్వని; వీనులకున్, తోఁచున్ = వినఁబడును. అలం. ఉపమ.

క. ఆ క్షేత్రంబున నృహరికి, దక్షిణదిశ నే వసింతుఁ దత్పరమతి నీ
యక్షులతో నీప్రమథా, ధ్యక్షులతో నీ నగేశ్వరాత్మజతోడన్. 116

టీక. ఆ క్షేత్రంబునన్; నృహరికిన్; దక్షిణదిశన్; తత్పరమతిన్ = మిక్కిలి ఆసక్తితో; ఈ ప్రమథాధ్యక్షులతోన్ = ఈ ప్రమథగణములతోను; ఈ నగేశ్వరాత్మజతోడన్ = ఈపార్వతితోను గూడ.

క. మాతృవధము పితృవధమును, భ్రాతృవధము గురువధంబుఁ [2]బ్రకటించియు నో
భాతృసుత! [3]యిల్లి సురపుర, నేతృతఁ దెలివొందు నెట్టి నీచుఁడు [4]నచటన్.

టీక. ఓ భ్రాతృసుత! = ఓ నారదుఁడా! ప్రకటించియున్ = చేసినను; అచటన్; ఇల్లి = మరణించి; సురపురినేతృతన్, తెలివొందున్ = ఇంద్రపదవిని బొందును.

క. కావున నరులకుఁ దత్ క్షే,త్రావాస మెనర్పఁ నైహికాముష్మికముల్
చేవలఁతు లగుచుఁ [5]దకొ్కను, నావుడు నా మృడుగుఱించి నారదుఁ డనియెన్.

టీక. ఐహికాముష్మికముల్ = ఈ లోకపు సుఖములు, పరలోకసుఖములును; చేవలఁతులగుచున్ = చేతికిఁజిక్కి వశములయి; తకొ్కనున్ = భూనుకొనును - కల్గును.

క. దేవ! భవత్కృప నరమృగ, దేవమహాక్షేత్రమహిమఁ దెలిసితి నస్మ
ద్భావము ప్రమోదమేదుర, భావముఁ గైకొనియెఁ జనియె భ్రమమన దమమున్.

టీక. భవత్కృపన్ = నీదయవలన; తెలిసితిన్ = తెలిసికొంటిని; అస్మద్భావము = నాయాత్మ; ప్రమోదమేదురభావమున్ = ఆనందముచే గొప్పదగు నభిప్రాయమును; భ్రమమున్ = భ్రాంతియు; తమమున్ = అజ్ఞానమును; చనియెన్ = నశించెను.

క. దైవము [4]క్షేత్రము తీర్థము, నా వాచంయములు గుహుఁడు నడిగిన విారల్
భావించి తెలుపు తత్త్వము, నావీనులఁ జొనుపు మనుపు ననుఁ బురవైరీ! 120

టీక. ఆ వాచంయములు = ఆ మునులును; గుహుఁడున్ = కుమారస్వామియును; మనుపు = రక్షింపుము; పురవైరీ! = త్రిపురశత్రువగు శివుఁడా!

తే. అనుడు నుడురాజకుటుఁ డిట్లను నృసింహ, తీర్థమునకు భిదేళిమదిక్కునందు
సిద్ధమానవవినుతప్రసిద్ధి వెలయు, నాద్యమై ఘుర్మవీరామహాస్రవంతి. 121

టీక. ఉడురాజమకుటుఁడు = చంద్రశేఖరుఁడు; భిదేళిమదిక్కునందు - ఎదుటిదైన దిక్కునందు - ఎదురుగా; ఘుర్మవీరామహాస్రవంతి = ఘర్మవీర యను గొప్ప నది; ఆద్యమై = ప్రధానమై; సిద్ధమానవవినుతప్రసిద్ధిన్ = సిద్ధులచేతను, మనుష్యులచేతను గొనియాడఁబడు ప్రసిద్ధితో; వెలయున్ = ప్రకాశించును.

తే. తీర్థ[5]సార్థావతంస మత్తీర్థ మభిము
తార్థదశ్రీలఁ జంద్రభాగాఖ్య నందు
నందుఁ దప మాచరించి మున్నింద్రుఁ డొందె
నమర[1]తతిలోన [7]రుంద్రభోగాతిశయము. 122

---

1. క. తత్పర. 2. క. ప్రకటిం. 3. చ. యిలిగిపుమ్కర. 4. క. తీర్థముక్షేత్రము చ. క్షేత్రము ము. 5. చ. సార్థ. 6. చ. వతి. 7. చ. రుద్ర.

టీక. తీర్థసార్థావతంసము = తీర్థములగుంపునకు ప్రధానము; అయిన; అత్తీర్థము; అభిమతార్థద శ్రీలక్ = కోరిన కోరికలను ఇచ్చు సంపదలచే; చంద్రభాగాఖ్యక్, అందుక్ = చంద్రభాగ యను పేరు పొందును; అమరతతిలోనన్ = దేవతలగుంపులో; రుంద్రభోగాతిశయముక్ = విశేషమగు భోగములను; ఒందెక్ = పొందెను.

ఉ. తైర్థికు లర్థిఁ గొల్వఁదగుదానికి యోజనమాత్రభూస్థలిక్
తీర్థపదాస్పదం బఖిలదివ్య మతివ్యవహారయోగ్య మి
ష్టార్థసమర్థనక్షమమునై [1]తమముక్ విరియించుఁ బాతకా
నర్థము పౌండరీక మనునర్థము దూషితరోష[2]పోషణా! 123

టీక. తైర్థికులు = తీర్థయాత్రాపరులు; అర్థిక్ = ప్రీతితో; కొల్వఁదగు = సేవింపఁదగిన; దానికిక్ = ఆ తీర్థమునకు; తీర్థపదాస్పదంబు = తీర్థ మను పేరు ఉంచుకొనఁదగినది - నిజమైన తీర్థ మగునది; అఖిలదివ్యము = అన్నింటికన్నను శ్రేష్ఠము; అతివ్యవహారయోగ్యము = ఉపయోగించుటకు మిక్కిలి తగినది; ఇష్టార్థసమర్థనక్షమము = కోరిన కోరికలను నెఱవేర్చుటకు మిక్కిలి తగినది; పాతకా నర్థము = గొప్ప పాపములను నశింపఁజేయునది; పౌండరీకమను నర్థము = పౌండరీకమను పేరుగల వస్తువు - తీర్థము; తమమున్ = అజ్ఞానమును; విరియించున్ = పోఁగొట్టును; [అర్థము, తమమును విరియించు ననఁగా - వస్తుయథార్థజ్ఞానము తద్విషయకమగు నజ్ఞానమును నశింపఁజేయు నను విశేషార్థము ఇచట వ్యక్తమగును.] దూషితరోషపోషణా!=దూషింపఁబడిన కోపముకలవారిని - (శాంతము కలవారిని) పోషించువాఁడా! [పూర్వటీకలో 'దూషితరోషభూషణా! = దూషింపఁబడిన కోపముగలవారికి అలం కారమైనవాఁడా! - కోపము నణఁచినవారి నేలువాఁడా!' అని కలదు.]

శా. నక్షత్రంబులకున్ క్షపాధిపతికిన్ నాకున్ త్రియామాచరా
ధ్యక్షద్వేషికి భానుపుత్రికి మరుత్కల్లోలినీవేణికిన్
బక్షిశ్రేణికిఁ బక్షివల్లభునకున్ భాసిల్లు [3]వాసిన్ సము
ద్రక్షేత్రంబులలోన ననూనమగు నేతత్ క్షేత్ర మీక్షింపఁగన్. 124

టీక. అనూనమగు = తక్కువకాని - గొప్పదైన; ఈక్షింపఁగన్ = చూడఁగా; క్షపాధిపతికిన్ = చంద్రునికిని; త్రియామా.....ద్వేషికిన్ = రాత్రించరులగు రాక్షసుల ప్రభువును ద్వేషించు విష్ణునకును; భానుపుత్రికిన్ = యమునకును; మరుత్కల్లోలినీవేణికిన్ = గంగానదికిని; పక్షివల్లభునకున్ = గరుడునకును; వాసిన్ =వాసియును - ఆధిక్యము కూడ; భాసిల్లున్ = ప్రకాశించుననుట.

క. ఇదమిత్థ [4]మ్మని యేనును,మది మితిసేయంగనేర మానీశ్వర! త
ద్వదితప్రభావ మోపిన,విధమున వినిపింతు నీకు వినుదృఢబుద్ధిన్. 125

టీక. ఇదమిత్థమ్మని = ఇది యిట్టిదని - దీని రూపిట్టిదని; మితి సేయంగనేఱక్ = ప్రమాణమును చెప్పలేను; ఓపినవిధమునన్ = (నాకు) శక్తమగునట్లు - తెలిసినంతవఱకును.

తే. జమునిచెలియలు నిర్జరశైవలినియు, బెఱసి మెఱసిన నడుచక్కిఁ బేరు గ్రుచ్చి
ఋషులు తెల్సిన తీర్థము లెల్లఁ బొండ,రీకపోడశకళఁ బోలలేక జరడియు. 126

టీక. జమునిచెలియలు = యముని చెల్లెలు - యమునానదియును; నిర్జరశైవలినియున్ = గంగానదియును; బెఱసి = కూడి; మెఱసిన = ప్రకాశించిన; నడుచక్కిన్ = మధ్యభాగమున; పేరు

---

1. చ. తవమున్. 2. క. భూషణా! చ. భీషణా !ట. పోషణా ! 3. క. దానన్. చ. ట. వాసిన్
4. చ. ంబని. 5. చ. యండు.

గ్రుచ్చి = దండగాఁగూర్చి; ['పేరుచెప్పి'యని పూర్వటీక.] పౌండరీకషోడశకళన్ = పౌండరీకతీర్థము యొక్క పదాఱవవంతు కాంతిని; జడియన్ = తొలఁగును - ఓడిపోవును.

సీ. పాతక వ్రాతభూజాతజాతానలం బాశ్రితాభీష్టపాకావసరము
విషధిరాట్పర్యంకవిహారణస్థానంబు నిఖిలపుణ్యక్షేత్రముఖముకురము
నమదస్మదాదినానామరు[1]న్నాథంబు వర్ణితాఖిలపుణ్యావైజననము
వైత్యభిన్నగరయాత్రాపరస్థానంబు [2]వాఙ్మనసామేయవైభవంబు
ఆ. [3]వంకువామదేవ హాల్కీ వరతంతు,గర్గగాధిపుత్రగౌతమాత్రి
జహ్ను జామదగ్ని జాబాలి జైమిని,ప్రియకరంబు పౌండరీక మనఘ ! 127

టీక. పౌండరీకము = పౌండరీకక్షేత్రము; పాతక...తానలంబు = పాపములగుంపునకు చెట్లనుండి తనంతటపుట్టిన యగ్ని - కారుచిచ్చు; ఆశ్రితాభీష్టపాకావసరము=ఆశ్రయించినవారికోరికలకు పంటకాలము; విషధిరాట్పర్యంకవిహారణస్థానంబు = సముద్రతల్పుఁడగు విష్ణువునకు విహరించుచోటు; నిఖిల.....ముకురము = సమస్తపుణ్యస్థలముల ముఖములకును - (వానిబాగోగులు చూచుచుటకుఁదగిన) అద్దము; నమత్.....నాథంబు = నమస్కారముచేయుచున్న మావంటి దేవశ్రేష్ఠులు కలది; వర్ణితాఖిలపుణ్యావైజననము = కొనియాడఁబడిన సమస్తపుణ్యములను పుట్టించు (కలుగఁజేయు)నది; వైత్య... పరస్థానంబు = విష్ణునగరమునకు (వైకుంఠమునకు) పోవుయాత్రకు పరస్థావమైనది (మజిలీయైనది.) వాఙ్మనసామేయవైభవంబు = మాటలకు, మనస్సునకు అగోచరమగు వైభవము కలది; వంకు..... ప్రియకరంబు = వంకువు మొదలగు మునుల కందఱికిని ప్రీతిని కలిగించునది; అలం. రూపకము.

మహాస్రగ్ధర. కననీ గొడ్రాలు బిడ్డన్ గగనకుసుమముల్ గల్గనీ రాయి మాటల్
వినఁగా ముక్తుండు వెండిన్ విపులఁ బొడమనీ వింటివా పాండురంగా
వనిఁ [4]బొనఁపుణ్య జన్యవ్యవహృతిఁ గన నేవంక దుష్పంకశంకల్
వనరాశిం జొచ్చు నేర్పొవడి*సెడి యడఁగున్ వారిజభ్రూణసూతీ ! 128

టీక. గొడ్రాలు = వంధ్య; బెండిన్ ('యు'లోపము) = వెండియును - మఱియు; విపులన్ = భూమిపై; పొడమనీ = పుట్టనిమ్ము; పొనఁపుణ్యజన్మవ్యవహృతిన్ = మరల మరలఁబుట్టుటచేత - అచట పునర్జన్మములను ఎత్తుటచేత; ఏవంకన్ = ఎవ్విధమునను; దుష్పంకశంకల్ = పాపములసెడి సందేహములు; కనవు = చూడవు - ఉండవు; అవి - వనరాశిన్ = సముద్రమును; చొచ్చు = ప్రవేశించునట్టి;*వడిసెడి = వడిచెడి - వేగముచెడి;]'వడిసడి = వేగముచెడి' అని పూర్వటీక.] అడంగున్ ; వారిజభ్రూణసూతీ! = కమలగర్భుఁడగు బ్రహ్మయొక్క పుత్రుఁడవగు నారదుఁడా! 'కననీ, కల్గనీ' ఇత్యాదులందు ఇమ్మునకు ఈకారాదేశము.

తే. క్షితిఁ గురుక్షేత్రముఖమహాక్షేత్రతలము
లందుఁ జేయ ననశ్వరం బగుచు నిగుడు
దురితతతిఁ గిట్టి నిజశక్తిఁ దునుము గాన,
మేటి యాక్షేత్ర మొక పరిపాటి గాదు. 129

టీక. కురుక్షేత్ర.....లందున్ = కురుక్షేత్రము మొదలగు గొప్పక్షేత్రములందు; అనశ్వరంబు = స్థిరమైనది; నిగుడు = వ్యాపించునట్టి; దురితతతిన్ = పాపములగుంపును; కిట్టి = తాఁకి; తునుమున్ = సంహరించును; ఒక పరిపాటి = ఒక సాధారణమైనది.

---

1. చ. న్నాదంబు. 2. క. వాఙ్మౌన. చ. వాఙ్మన. 3. క. తే. 4. చ. హీనపుణ్యజన్యవ్యవహృతి. * క. సడి.

క. దాన స్నానవిధానవా, పానాదులు [1]నెట్టి యెట్టి ఫలములు పెఱిచో
నే నవి సకలముఁ జేకుఱు, మానవులకు నందు నిమిషమాత్రమునందున్. 130

టీక. దాన.....దులన్ = దానము, స్నానము, మరణము, నీరుత్రాగుట మొదలగువానిని; ఎట్టియెట్టి ఫలములు = ఏయేరీతిఫలములు; పెఱిచోన్ = తక్కిన చోట్లయందు.

శా. భర్మస్తేయము బ్రహ్మహత్యయు సురాపానం బగమ్యారహాఁ
కర్మంబుల్ గృహదాహ ధేనువధవాక్పారుష్యముల్ మున్నుగా
దుర్మార్గుల్ పచరించుపుష్కృతతతుల్ దూలన్ [2]మృగేంద్రధ్వనిన్
మార్మోముల్ వడు లేటిమూఁకలనఁ దన్నామంబు వాక్రుచ్చినన్. 131

టీక. భర్మస్తేయము = బంగారును దొంగిలించుట; బ్రహ్మహత్యయును = బ్రాహ్మణుని చంపుటయును; అగమ్యారహాఁకర్మంబుల్ = పొందరాని స్త్రీలను సంగమించుటయును; గృహ.....ముల్ = ఇల్లుకాల్చుట, గోవధము, తిట్టుట; మున్నుగాన్ = మొదలైన; పచరించు = జరపు - చేయునట్టి; దుష్కృతతతుల్ = పాపపుంజములు; తన్నామంబు = పొండరీకక్షేత్రము పేరు; వాక్రుచ్చినన్ = పలుకఁగా; మృగేంద్రధ్వనిన్ = సింహగర్జనచే; మార్మోముల్, వడు = వెనుకకుఁబాఱిపోవు; లేటి మూఁకలు, అనన్ = జింకలగుంపులో ఁగనునట్లు; తూలున్ = చెదరిపోవును - నశించును. అలం. ఉత్ప్రేక్ష.

సీ. ఉరసిజాదృతవీణ సరసిజాసనురాణి పూర్వ[4]కోటిగ మహాద్భుతచరిత్ర
గజవైరివాహ దుర్గాదేవి పశ్చిమ[5]కోటిగ లస్తకక్రోడసీమ
భువననాయకిగాఁగఁ బొగడొంది యోజనార్ధము విస్తృతియుఁ దదర్ధంబు నిడువు
గలిగిన తత్ క్షేత్రకార్తుకంబు ధరించి జగదేకధన్వి శ్రీశార్ఙ్గపాణి
తే. తీర్థశరములు దొడివి యుదీర్ణకలుష,విషమలక్ష్యపరంపరల్ విఱుఁగనేయుఁ
గాన [1]నదియ శరణ్యమై [2]వీను మిగులు,నైహికాముష్మికాకాంక్షులగు జనులకు.

టీక. మహాద్భుతచరిత్ర = మిక్కిలి యాశ్చర్యకరమగు చరిత్రకలదియు; ఉరసిజాదృతవీణ = స్తనములచే గౌరవింపఁబడిన - (స్తనముల కానించుకొన్న) వీణకలదియు (నగు); సరసిజాసనురాణి = బ్రహ్మభార్య - సరస్వతి; పూర్వకోటిగన్ = వింటియొక్క మొదటిచివఱగను; గజవైరివాహ=సింహము వాహనముగాఁ గలదైన; దుర్గాదేవి = పార్వతీదేవి; లస్తకక్రోడసీమన్ = వింటినడుమైన లోపలి ప్రదేశమునందు; భువననాయకిగాఁగన్ = లోకమునకు నాయకురాలుగా; యోజనార్ధము = వాలుగు మైఱ్ఱు; విస్తృతియున్ = పొడవును; తదర్ధంబు = అందులో సగము; నిడుపున్ = వైశాల్యమును; క్షేత్రకార్తుకంబున్ = క్షేత్రమను వింటిని; జగదేకధన్వి = లోకములన్నింట సాటిలేని విలుకాఁడైన; శ్రీశార్ఙ్గపాణి = శ్రీవిష్ణువు; తీర్థశరములు = తీర్థ మను బాణములను; తొడివి = సంధించి; ['శరములు = జలములనెడి బాణములు' అని పూర్వటీక.] విషమలక్ష్యపరంపరల్ = మిక్కిలి అసాధ్యమైన లక్ష్యముల సమూహములను; విఱుఁగనేయన్ = పడఁగొట్టును; ఐహికాముష్మికాకాంక్షులు = ఈ లోకముసుఖములను, పరలోకసుఖములను గోరువారు; శరణ్యమై = దిక్కయి; వీనుమిగులున్ = ప్రసిద్ధికెక్కును. అలం. రూపకము.

---

1. క. జేయనెట్టి. చ. నెట్టియెట్టి. 2. చ. మృగాం. 4. చ. కోటియు. 5. ట. కోటిగా.
1. చ. యది. 2. క. దీను చ. వీను. శ. ర. వీను,

తే. ఆత్మనామవసచ్చతురక్షరముల,యందుఁ బురుషార్థములు నాల్గు ననఁగి పెనఁగి
తలలు ముదిరిన దురితదంతావళములఁ,బొండరీకంబు హరిలీలఁ జెండివైచు. 133

టీక. ఆత్మనామవసచ్చతురక్షరములయందున్ = తన పేరనున్న నాల్గక్షరములందును; పురుషార్థములు = ధర్మార్థకామమోక్షములు; అనఁగి పెనఁగి = కలసిమెలిసియుండి; తలలు ముదిరిన = బలిసిన తలలు కల - ప్రౌఢియున్న; దురితదంతావళములన్ = పాపములను ఏఁగులను; హరిలీలన్ = సింహమురీతిని; చెండివైచున్ = నఱికివైచును. అలం. రూపకము, ఉపమ

శా. ఆక్షేత్రంబున నుండు నట్టనడుమన్ యక్షాక్షకేళీరతుం
డక్షోభ్యుం డజరుం డనాదినిధనుం [1]డక్షామరక్షామయుం
డీక్షామాత్రకృతాఖిలుండు నవశక్తీశుండు కృష్ణుండు ప్ర
త్యక్షుంబై యనుడున్ మరుస్తుని యుమాప్రాణేశుతో నిట్లనున్. 134

టీక. యక్షాక్షకేళీరతుండు = కుబేరాక్షమను నాట యాడుటయం దాసక్తికలవాఁడు; అక్షోభ్యుండు = కలఁచుటకు సాధ్యపడనివాఁడు; అజరుండు = ముదిమి లేనివాఁడు; అనాదినిధనుండు = పుట్టువు, చావు లేనివాఁడు; అక్షామరక్షామయుండు = తక్కువ కాని-కఱవులేని రక్షణస్వరూపుఁడు; ఈక్షామాత్రకృతాఖిలుండు = చూపుమాత్రముచేతనే సమస్తమును సృజించువాఁడు - చూపుచేతనే సమస్తలోకములను కలుగఁజేయువాఁడు; నవశక్తీశుండు = తొమ్మండుగురుశక్తులకును భర్త; [ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, ప్రభుత్వశక్తి, ఉత్సాహశక్తి; మంత్రశక్తి; సత్త్వశక్తి, రజశ్శక్తి, తమశ్శక్తి అని శక్తులు తొమ్మిది.] మరుస్తుని - దేవముని = నారదుఁడు.

క. అద్భుత మయ్యెడు నిఖిలజ,గద్భరితుఁడు యోగిహృదయగమ్యం డచ్యో
నుద్భవ మొంపుట కీ కథ, సద్భద్రా! నొడువు సుప్రసన్నత నసుడున్. 135

టీక. శద్భద్రా! మంచిమేలుకలవాఁడా! - శుభముల నొసఁగువాఁడా!

ఉ. ఆపురవైరి పల్కుఁ గలహాశిఁ గుశేశయపౌత్ర! విన్ము ముం
ద్వాపర ముజ్జగిల్లుతఱి దాంతుఁడు శాంతుఁడు హృద్విపక్షశి
క్షాపటుశక్తి విష్ణుపదసంభృతభక్తియునై జనించె ని
ష్పాపుఁడు పుండరీకుఁడను బ్రాహ్మణుఁ డొక్కరుఁ డక్కజంబుగన్. 136

టీక. పురవైరి = త్రిపురసంహారి - శివుఁడు; కలహాశిన్ = జగడమే తిండిగా కల నారదుని గూర్చి; కుశేశయపౌత్ర! = పద్మమునకు మనుమఁడైనవాఁడా! [పద్మమునకు బ్రహ్మ పుత్రుఁడు - ఆ బ్రహ్మకు పుత్రుఁడు నారదుఁడు.] ఉజ్జగిల్లుతఱిన్ = తొలఁగునట్టి సమయమునందు - ముగియునప్పుడు; దాంతుఁడు = మనోనిగ్రహముకలవాఁడు; శాంతుఁడు = ఇంద్రియనిగ్రహము కలవాఁడు; హృద్విపక్షశిక్షాపటుశక్తి = హృదయములోని శత్రువులగు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములను శిక్షించుట (అణఁచుట) యందు దృఢమైన శక్తికలవాఁడు; విష్ణుపదసంభృతభక్తియున్ = విష్ణువు పాదములందు పూర్ణమైన భక్తికలవాఁడును; అక్కజంబుగన్ = ఆశ్చర్యముగా.

సీ. పాతకంబులఁ [3]బంచబంగాళముగఁ జేయుఁ గనుగొన్నమాత్ర మోక్షంబు నొసఁగు
†ముస్తగ్గుపుష్కరంబునకు *నల్లగ్గుపంపకు నిది యనఁదగుఁ [4]బ్రకటమహిమ
బిందుసరఃప్రతిబింబమై పర్వి స్వర్గద్వారమునకంకెఁ గరము మేటి
యగుఁ జంద్రభాగామహాపుష్కరిణితటంబునఁ జూతఖర్జూరపనసజంబు

---

1. చ. డక్షామయుం డవ్యయుం. 2. చ. పద. 3. క. పంచ. †శ. ర. ద్గుం. *శ. ర. డుగుం.
4. చ. ప్రౌఢ.

తే. కాంచనయుతంబు నృత్యచ్ఛిఖండికూజ, దిష్టపరిపుష్టగాయదళీంద్రజుష్ట
మలసకల్హారపవననమ్రాగ్రదళము, నైన యాశ్రమ మమరించి యందు నతఁడు.

టీక. పాతకంబులన్ = పాపములను; పంచబంగాళముగన్ = చీలికలయి పాఱునట్లు-చెల్లాచెదరగునట్లు - శూన్యముగా; ముమ్మణ్గు = మూఁడంతలు; నల్మణ్గు = నాలుగంతలు; బిందుసరఃప్రతిబింబమై = బిందుసరస్సునకు సమానమై; పర్వి = వ్యాపించి; చూత, ఖర్జూర, పనస, జంబు, కాంచనయుతంబు = మామిడి, ఖర్జూరము, పనస, నేరేడు, సంపంగులతో, కూడినది; నృత్యచ్ఛిఖండి = నాట్యము చేయుచున్న నెమళ్లుకలది; కూజదిష్టపరిపుష్ట = కూయుచున్న ఇష్టమైన కోయిలలు కలది; గాయదళీంద్రజుష్టము = పాడుచున్న గండుతుమ్మెదలచే సేవింపఁబడినది; అలసకల్హారపవననమ్రాగ్రదళమున్ = మెల్లని సౌగంధికములమీఁది గాలిచేత వంగిన మీఁదియాఁకులుకలదియును; అమరించి = ఏర్పఱచి; అందున్; అతఁడు; ముందుపద్యమున నన్వయము. అలం. ఉదాత్తము.

సీ. నిండుమనంబున ‡నుండు నారాయణుండెఱిఁగించెనో *నీట వఱిలు నునికి
నొసలిలోపలిచక్క నెసఁగు చంద్రుఁడు దిద్దెనోమింట వ్రేలెడు దీమసంబు
మూలాలవాలస్థలీలేలిహానంబు గొలిపెనో పవనంబుఁ గ్రోలు నేర్పు
కమలంబు [1]లిరుమూఁడు కఱపెనో సూర్యావలోకనంబున కాత్మలోఁగని ధృతి

తే. యనఁగఁ దత్తత్క్రియలయందు నలఁతలేక, భూరికైవల్యసామ్రాజ్యభోగకాంక్ష
బాధనిష్ఠానురక్తిఁ దపం బొనర్చుఁ, గుదిసి ముల్లోకములును గగ్గోలుపడఁగ. 138

టీక. నీటన్, వఱిలునునికిన్ = నీటిలో ఉండుపద్ధతిని; లోపలి చక్కన్ = లోప్రదేశము నందు; ఎసఁగు చంద్రుడు = ఉండెడు చంద్రుఁడు; దిద్దెనో = నేర్పెనో; దీమసంబున్ = ఉపాయమును; [నొసలు చంద్రునివలెనున్నదనుట] మూలాలవాలస్థలీ, లేలిహానంబు=మూలమునొక్కపాదున నుండెడి పాము; గొలిపెనో = సరిపఱిచెనో - శోధించెనో; గ్రోలు = పీల్చునట్టి; ఇరుమూఁడు = ఆఱు; [మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత - విశుద్ధ - ఆజ్ఞలు.] కఱపెన్ = బోధించెనో; సూర్యావలోకనంబునకున్ = సూర్యునిమాఁచుటకు; లోఁగని = తగ్గని; ధృతి = ధైర్యమును; అలఁత = అలయఁట; భూరికైవల్యసామ్రాజ్యభోగకాంక్షన్ = గొప్పసామ్రాజ్యము ననుభవించు కోరికతో; బాధనిష్ఠానురక్తిన్ = దృఢమైన నియమమునందలి యాసక్తితో; కుదిసి = అణఁగి; గగ్గోలుపడఁగన్ = కలఁతనొందఁగా; తపంబున్; ఒనర్చున్ = చేయును. అలం. ఉత్ప్రేక్ష.

తే. భక్తిసంయుక్తి యను పోఁతపాల నొయ్యఁ, జెట్టుకట్టుచు మునిశాఖి [2]నిట్టచూప
నిజమనోమార్గసంవసన్నీలవర్ణ, కైతవంబున [3]లోఁజేగ గలయనూరె. 139

టీక. పోఁతపాలన్ = పోసినపాలతో; ఒయ్యన్ = తిన్నగా; చెట్టుకట్టుచున్ = చెట్టుగా నేర్పడుచు - వృద్ధిపొందుచు; మునిశాఖి = మునియనెడి వృక్షము; నిట్టచూపన్ = నిక్కును చూపఁగా; నిజమనోమార్గ సంవసన్నీలవర్ణకైతవంబునన్ = తనమనోమార్గమున నివసించుచున్న విష్ణుదేవుడను మిష చేత; లోఁజేవగలయన్ = లోపలి, చేవ, (సారము) వ్యాపించఁగ; ఊరెను. = అధికమయ్యెను; అలం. రూపకము, అపహ్నుతి.

తే. పుండరీకాఖ్యుఁ డగుటనో పుండరీక, నేత్రభృంగంబు తనలోన నెలవుకొనఁగ
ఋతిసురేంద్రుండు తప మిట్లుచేయుచున్న, కాలమున నేఁగె ధరవిష్ణుఁ గనుగొనంగ

---

‡శ. ర. లోనుండు. *శ. ర. యిట. 1. చ. లీముడు. 2. చ. నెట్టు. 3. చ. జేవ.

టీక. అగుటనో = అగుటచేతఁ గాఁబోలు; పుండరీకనేత్రభృంగంబు = తామరపూవులవంటి కన్నులు కల భగవంతుఁడనెడి తుమ్మెద; తనలోన = తనహృదయమున నివసింపఁగా; క్షితిసురేంద్రుఁడు = బ్రాహ్మణుఁడు; ధర = భూమి (కర్తృపదము) అలం. ఉత్ప్రేక్ష.

తే. డెందమునఁ [1]బుట్టు నలఁత ముకుందువలనఁ
దీర్ప నూహించి చను మహీదేవి కొసఁగెఁ
[2]గలశపాథోనిధానంబు కన్ను [3]గవల
తెలివి లలి[4]తంపు నమృతవర్తియునుబోలె. 141

టీక. మహీదేవికిన్ = భూదేవికి; డెందమునన్ = మనస్సునందు; అలఁతన్ = శ్రమను - ఆయాసమును; కలశపాథోనిధానంబు = పాలసముద్రము; లలితంపునమృతవర్తియునుబోలెన్ = అమృతమమరుగు (పోయిన దృష్టినిచ్చు) కాటుకవలె; కన్నుగవల తెలివిన్ = చూపును; ఒసఁగెన్ = ఇచ్చెను. అలం. ఉపమ.

సీ. నీరజోదరయోగనిద్రా[5]వరణసీమ చతురంబు సితసామజప్రభునకుఁ
[6]బానలుబ్భాబ్ధిప్రపాకల్పనము సూతికానికేతనము పుష్కరసదనకుఁ
గామధు[7]క్సందానసీమధ్యదేశంబు రసవతి దేవతావిసరమునకు
గోత్రభిల్లోకచకోరదృగ్గోత్రంబు మందురాస్థాన మమర్త్యహారికిఁ
తే. [8]గాయమానంబు బలిగృహాంగణవసుధకు, సకలవాహినులకు జనాంతికపదంబు
సారలోహారరము భూభ్రద్వైరిబద్ధ,బుద్ధిఁ జొరఁ బొంచియున్నదంభోళి కబ్ధి. 142

టీక. అబ్ధి = సముద్రము - క్షీరాబ్ధి; నీరజోదరయోగనిద్రావరణసీమ = పద్మము గర్భమందుఁ గల విష్ణువుయోగనిద్ర నావరించు చోటు; - [విష్ణువు పరుండుచోటనుట]; సితసామజప్రభునకున్ = తెల్లయేనుఁగైన ఐరావతమునకు; చతురంబు = గజశాల; [ఐరావతము పుట్టినచోటనుట.] పానలుబ్ధాబ్ధిప్రపాకల్పనము = దప్పిగొన్న మేఘములు చలివేంద్రయైనది; [మేఘములు సముద్రజలమును త్రాగునట.] పుష్కరసదనకున్ = పద్మాసన యగు లక్ష్మికి, సూతికానికేతనము = పురిటిల్లు - పుట్టుచోటు; [లక్ష్మి పాలసముద్రమునఁ బుట్టినదనుట.] కామధుక్సందానిసీమధ్యదేశంబు = కామధేనువునకు గోశాల యందలి మధ్యభాగము; [కామధేనువు పుట్టుచోటనుట.] (ఇచట పూర్వటీకలో 'సందానసీ = దామెన త్రాటిదైన?' అనువ్రాత కలదు; అది తప్పు; సందానని యనఁగా గోవులశాల.) దేవతావిసరమునకున్ = దేవతలగుంపునకు; రసవతి = వంటయిల్లు; [దేవతలు అచటనే తమ కాహారమగు నమృతమును సంపాదించి రనుట.] [ఇచట పూర్వటీకలో 'రసవతి = రసముకలది' అని కలదు; అది తప్పు.] గోత్రభిల్లోకచకోర దృగ్గోత్రంబు = ఇంద్రలోకములోని స్త్రీలకు వంశము - జన్మస్థానము; [అప్సరసలలో నొక జాతి క్షీరోదధికుండి పుట్టినదనుట.] అమర్త్యహారికిన్ = దేవతల యశ్వమునకు - ఉచ్చైశ్శ్రవమునకు; మందురాస్థానము =అశ్వశాల; [ఉచ్చైశ్శ్రవము పుట్టినచోటనుట.] బలిగృహాంగణవసుధకున్ =బలియింటి ముంగిటికి; కాయమానంబు=పందిరి. [సముద్రమును బ్రవేశించి పోయినఁ బాతాళము కనఁబడుననుట.] సకలవాహినులకున్ = నదులన్నింటికి; జనాంతికపదంబు = ఏకాంతభూమి-అంతఃపురము; [నదులన్నియు దీనికి భార్యలనుట.] [పూర్వటీకలో 'జనాంతికపదంబు=రచ్చపట్టు' అని కలదు.] భూభ్రద్వైరిబద్ధబుద్ధిన్ = కొండలశత్రువగు నింద్రునియెడ లగ్నమైన బుద్ధితో; చొరన్ =లోఁబ్రవేశించుటకు; పొంచియున్న =

1. చ. బట్టు. 2. క. కలశ. 3. చ. ట. గవకు. 4. చ. తంబు. 5. చ. పరక. ట. వరక. 6. చ. పాలనబ్ధార్థ. 7. ట. సంధాన. 8. క. కాయమానంబు.

నక్కియున్న; దంభోళికిన్ = వజ్రాయుధమునకు; సారలోహారరము=బలమైన యినుపతలుపు. [వజ్రము తనలోఁ బ్రవేశింపఁబోఁగా నిది పోనీయదనుట.] అలం రూపకము.

చ. అమితపిశాచభర్త త్రిపురాంతకుఁ 1డొందిన రాజశేఖర
త్వముఁ బెనుగొల్లఁ డచ్యుతుఁడు చాలుచు శ్రీపతిభావమున్ మరు
త్కమనులు 2కూటిపేద 3లటుగాక సదా యమృతాన్నభోజులౌ
క్రమము సుధాబ్ధిపుణ్యమునఁ గల్గిన 4వంచు నుతించు లోకముల్. 143

టీక. అమితపిశాచభర్త = సమస్తభూతములకును నాయకుఁడైన; త్రిపురాంతకుఁడు = శివుఁడు; ఒందిన = పొందిన; రాజశేఖరత్వమున్ = చంద్రచూడుఁడగుటయును; పెనుగొల్లఁడు = గొల్లవెద్దయైన; శ్రీపతిభావమున్ = లక్ష్మీవల్లభుఁడగుటయు; మరుత్కమనులు = దేవతలు, వాయుభుక్కులు; కూటిపేదలటుగాక = తిండికి లేక; సదా = ఎల్లపుడును; అమృతాన్నభోజులౌ, క్రమమున్ = అమృతమును భుజించురీతియును; సుధాబ్ధిపుణ్యమునన్ = పాలకడలి యుండుటఁబట్టియే; లోకముల్; నుతించున్. [పాలసముద్రమునఁ జంద్రుఁడు పుట్టఁబట్టియే అతనిని శివుఁడు శిరోభూషణముగా ధరించెను; లక్ష్మి కలుగఁబట్టియే విష్ణు నొక యింటివాఁ డయ్యెను; అమృతము పుట్టుటచేతనే దేవతలు కడుపునిండుగ నింత తిని బ్రతుకుచున్నారని భావము.]

ఉ. ధేనుగజాశ్వరత్నసురతీప్రముఖాఖిలవస్తుకోటి వై
మానికభర్త ము న్లోనియు మచ్చరమార఼ బయోధిలోఁతు గై
కో నెస కొల్వెనో బలుఁ మొగుళ్లవిస్పుష్టకరీషపిండరే
ఖానిభవృత్తి నత్తెఱఁగుగాఁకట నీరవి ద్రావనేటికిన్. 144

టీక. వైమానికభర్త = విమానములపైఁ దిరుగు దేవతలకు ప్రభువగు నింద్రుఁడు; ధేను... ...కోటిన్ = కామధేనువు, ఐరావతము, ఉచ్చైశ్శ్రవము, చింతామణి, అప్సరసలు మొదలగు వస్తువుల సమూహమును; మున్ = మునుపు; కొనియున్ = గ్రహించియు; మచ్చరమార్ = పగ విజృంభింపఁగా; పయోధిలోఁతున్; కైకొన్ = గ్రహించుటకు; విస్పుష్టకరీషపిండరేఖానిభవృత్తిన్ =మిక్కిలి కాల్పఁబడిన ఎండుపేడ పిడుకలవిధమున నున్న; బలుమొగుళ్లన్ = గొప్పమేఘములను; ఎసకొల్వెనో = ప్రేరేపించెనో, యేమో! అత్తెఱఁగుగాక = ఆ విధమేకానిచో; అవి = మేఘములు; ఆఁటన్ = ఆ సముద్రమున; నీరు; త్రావనేటికిన్? అలం. ఉత్ప్రేక్ష, ఉపమ.

శా. అంతర్మగ్నదిగంతదంతికటనిర్యద్దానధారారుణా
క్రాంతంబుల్ నిజవేగభగ్నవపురుగ్రగ్రాహముల్ మేఘఘూ
షాంతేవాసి విశంకటధ్వనులు నాగావాసగాహుల్ పయ
స్సంతానంబులు గ్రాలఁ 7బాలకడలిన్ జాగ్రత్ప్రచారంబులై. 145

టీక. అంతర్మగ్న.....క్రాంతంబుల్ - అంతర్మగ్న = లోపలిభాగమున మున్గియున్న; దిగంతదంతి = దిగ్గజములయొక్క; కట = గండస్థలములనుండి; నిర్యల్ = కారుచున్న; దానధారారుణా క్రాంతంబుల్ = మదజలప్రవాహములచే ఆక్రమింపఁబడినవి - వానిమదజలప్రవాహములతోఁ గూడినవి; [‘రుణ=సెలయేళ్లచేత’ అని పూర్వటీక.] నిజ.....గ్రాహముల్ = తనవేగముచేత పగిలినదేహములుగల తిమింగలములు కలవి; మేఘ.....ధ్వనులు = ఉఱుములకు శిష్యప్రాయములైన గొప్పహోరుధ్వనులు కలవి; నాగావాసగాహుల్ = పాతాళమువఱకును వ్యాపించునవి; అగు; పయస్సంతానంబులు=

---

1. చ నొందిన ప్రభా. 2. చ. ట. కూటిబీద. 3. చ. లట. 4. చ. వచ్చు. 5. చ. ట. మొగుల్గమి. 6. క. కల. చ. కట. 7. క. పాలకడలిన్.

జలముల గుంపులు; ['జలచరముల సమూహాములు' అని పూర్వటీక.] జాగ్రత్ప్రచారంబులై = ఎక్కువ వ్యాప్తి కలవై; పాలకడలిన్ = పాలసముద్రమున; క్రాలున్ = ప్రకాశించును. అలం. ఉదాత్తము.

శా. మాణిక్యంబులు మున్నుగా నిగుడు భాగ్యద్భంగసత్వంబు ల
క్షీణశ్రీగెరలన్ జలద్వీపకరచ్ఛన్న ప్రవాళద్రుమ
శ్రేణీగర్వము డిగ్గి యౌర్వదవసంశీర్ణంబులై కానన
శ్రోణుల్ వోలెఁ దలిర్చు నిచ్చలు సుధాకూపారపారస్థలుల్. 146

టీక. మున్నుగాన్ = మొదలుకొని - వానితోఁగూడ; నిగుడు = వ్యాపించునట్టి; భాగ్యద్భంగసత్వంబులు = అలలయందుఁ దిరుగుచున్న జలచరములు; అక్షీణశ్రీన్ = ఎక్కువైన శోభతో; కెరలన్ = రేఁగఁగా; జల.....గర్వము = నీటియేనుఁగుల తొండములచేఁ బెల్లగింపఁబడిన పగడపుఁ బెట్ల యూద్ధత్యము; డిగ్గి = జాఱి - నశించి; ఔర్వదవసంకీర్ణంబులై = బడబాగ్నియను కాఱుచిచ్చుతోఁ గూడి; కాననశ్రేణుల్ వోలెన్ = అడవిపంక్తులవలె; సుధాకూపారపారస్థలుల్ = పాలసముద్రపు టొడ్డు; నిచ్చలున్ = ఎల్లపుడును; తలిర్చున్ = ప్రకాశించును.

[అడవి అంటుకొనినప్పుడు జంతువులు దారితెలియక తిరుగుచుండును; చిచ్చు వ్యాపించును. ఆ రీతినే పాలసంద్రపుటొడ్డు అలలలోఁ దిరుగుచున్నజలచరములతోఁగూడి, నీటియేనుఁగులు పెల్లగించి విసరిన పగడపు (ఎఱ్ఱని) వ్రాఁకులతో నిండియున్నవని భావము; కార్చిచ్చువలె నిచటి బడబాగ్నియుఁ గలదు.] అలం. ఉపమ.

క. తరుణప్రవాళశోణో,దరతలమై శంఖచక్రధరమై వరపు
ష్కరపుష్కలమై హారికర,సరసీరుహ మనఁగఁ గలశజలనిధి చెలఁగున్. 147

టీక. ఈపద్యమున పాలసముద్రము విష్ణునిచేతితోఁ బోల్పఁబడుచున్నది. విష్ణువుపక్షమున - తరుణ.....తలమై = లేఁతపగడమువలె ఎఱ్ఱనైన లోపలిభాగము (అఱచేయి) కలదై; శంఖచక్రధరమై; వరపుష్కరపుష్కలమై = శ్రేష్ఠమగు తామరపూవువలె చక్కనిదై; చెలఁగున్; కలశజలనిధిపక్షమున - తరుణ.....తలమై = లేఁతపగడములచేత, ఎఱ్ఱని గర్భప్రదేశముకలదై; శంఖచక్రధరమై= శంఖములు, సుడిగుండములు కలదై; వర.....పుష్కలమై = ఉత్తమజలముచేత నిండినదై; [పూర్వటీకలో నిటఁ గొన్నిపదములకు మాత్రమర్థము ఈయఁబడినది; అదియును పాలసముద్రపక్షముననే.]

తే. నూన్నవీచుల సముపోఢరత్న పుష్ప, నికరనిబిరీస మగునీరు నించి తెచ్చి
యబ్ధి [1]వేలాసమాభ్యాగతాతురాచ, లార్థులకు నర్ఘి బాదార్ఘ్య మాచరించు.

టీక. అబ్ధి = సముద్రము; నూత్నవీచులన్ = క్రొత్తయలలచే ['అలలయందు' అని పూర్వటీక.] సముపోఢ.....నిబిరీరసము = మీఁదికి లేవనెత్తిన రత్నములనెడి పుష్పములతో నిండినది; ['సముపోఢ = మంచి పండుపోఁకవఁటి' అని పూర్వటీక.] వేలా.....అర్థులకున్ =ఒడ్డునకు వచ్చిన ఆతురులగు (శ్రమపడిన) కొండ లను అతిథులకు; అర్ఘిన్ = ప్రీతితో: పాదార్ఘ్యము = పాదపూజనమును; ఆచరించున్ = చేయును. [ఇచట ఆలలు చేతులు; రత్నములు పూవులు; కొండలు అతిథులు.] అలం. రూపకము.

తే. వార్ధి నావర్తగర్తప్రవర్తు లగుచు,నుదరరత్నాంశువులు గ్రమ్ము త్రిదశులమర
తరులు నఱుకంగఁ దస్మూలతలములమృత,సేకమున వెండి[2]చిగిరించు [3]చిగురు లనఁగ.

టీక. వార్ధిన్ = సముద్రమునందు; ఉదరరత్నాంశువులు = లోపలనున్న రత్నముల కాంతులు [కర్మపదము.] ఆవర్తగర్తప్రవర్తులు, అగుచున్ = సుడులను గోతులయందు తిరుగుచు; ['ఆవర్త

1. చ. రేలా. 2. చ. నిగురించు. 3. చ. చినుకు.

గర్త = సుళ్ళనెడి బొక్కలయందు' అని పూర్వటీక.] త్రిదశులు = దేవతలు; అమరతరులు = కల్ప వృక్షములను; నఱికంగన్ ; తన్మూలతలములు = ఆచెట్లమొదళ్ళు; అమృతసేకమునన్ = అమృతముతో తడుపుటచేత; వెండి = మఱిల; చిగురులనఁగన్ = చిగుళ్లోయనునట్లు; క్రమ్మున్ = వ్యాపించును.

[పూర్వము దేవతలు పారిజాతవృక్షములను నఱికి తీసికొనిపోఁగా మొదళ్లుమాత్రము గోతులలో నుండినవి; వానిపై అమృతము చిలుకరింపఁబడుటచే నవి చిగిర్చినట్లు సముద్రములోని రత్నముల కాంతులు కన్పించుచున్నవి. అని భావము] అలం. ఉత్ప్రేక్ష.

వ. ఇట్లగణితగుణాభిరామంబగు నమ్మానస్థామంబు సంగ్రామాభీరుండగు శూరుండునుంబోలెఁ బెనువాలుగంటలం గనుపట్టి [1]కుశలభటవిముక్తంబగు విశిఖంబునుంబోలె నెల్లకందువలనుమీఱి, [2]పాటలస్ఫురితంబగు జరఠవిలోచనంబునుంబోలె [3]నీరుపాపలం బొదువుట కలిగి, పేదవడిన పుడమివేలుపుంబోలె బలియింటి వాకిట నడంగి, వీరభద్రగదావిదారితంబగు పూషాక్షవదనగహ్వరంబునుంబోలెఁ బలువరస బిగిదెరల నొరలి, మతంగకులకన్యక[4]యుంబోలె బలుకందగునిలుకడ దాల్చి, విభావరీవిరామసమయంబునుంబోలె [5]వెల్లదీవియల మించుటకుఁ గతీయై, మఱియు నొక్కొక్కచోటఁ గుముదోదరవిశదంబులు, నొక్కొక్కయెడ నీలోత్పలమాలికామేచకంబులు, నొక్కొక్కకడ శుక[6]చంచూపుట పాటలంబులు, నొక్కొక్కచక్కి [7]శుక్తి[8]శబలోదరంబులు, నరుణోపలపట్టంబులం బొట్టవెంచుచు నిట్టలంబుగ మిట్టించు వేలానిలసముద్భూత నూతనశీకరనికరం బులవలన నలినభవాండంబునకుఁ గర్పూరకరండభావంబు నుత్పాదించుచు నుత్తాలకాల[9]స్కంధపలాశకులాసితద్యుతికూలంకషంబులగు బాలశైవాలవల్లీము తల్లికల నల్లిబిల్లికొను నుల్లోలప్రవాళశాఖాశిఖలవలన నుదవాస్లేశంబున [10]నుడ్డుకుడిచి వెలుప*టికిం బుట మెగయుచు, నుద్ధావధూమధోరణీవ్యాజంబునందలలు[11]వీడ [12]నీడాడం బొడసూపు నిబిడబడబానల కీలాకలాపంబులశంక నంకురితంబుసేయుచు, సలిలకరటి చటులతరరదనశిఖర [13]విఘట్టితగర్భగిరిగైరికసంక్రమణారుణంబులగు మృదుసముదితతరంగకిశోరంబులచేతఁ [14]బిహితాపకాశంబై, లక్ష్మీనారాయణశరీరారూఢవిసృమరఘుసృణరజోరంజితంబును, [15]దదీయవిలుంఠనావిర్భూత [16]పీడాపీడనంబు నగు తలిమంబువిలసనంబు వశీకరించుచు, సాత్త్వికుక్రియావిధుజృంభణముదితంబుఁ [17]బంటకారుపగిదింబ్రసన్న [18]శరంబును, సత్యలోకంబునాకృతిం గమల[19]భూయిష్టంబును, విలాసినీకరంబుకరణి వివిధమణికిరణపుంజరంజితోర్మికంబును, [20]బరబ్రహ్మంబు విధంబున నహార్యపదంబునై యొదవునాఁటపకడలి పుడమిముద్దియకుఁ దద్దయుఁ బ్రియంబు పుట్టించె నిత్తెఱంగున. 150

---

1. చ. లో శ లేదు. 2. క. పాటలస్ఫురికంబై. చ. ఫలస్ఫుటితంబై. 3. చ. నిరు. 4. చ. టు. లో క లేదు. 5. చ. లెల్లదీవియర. టు. దివియల. 6. చ. చంచు. 7. క. ముక్తాశుక్తి. చ. శుక్తి. 8. క. శబరో. చ. శబలో. 9. చ. కంద. 10. చ.నుండు. * లికిం. శ. ర. 11. చ. విడ. 12. చ నిడాడం. 13. చ. విఘటిత. 14. క. పిహితా. చ. బిహితా. 15. క. తదీయ. 16. క. వ్రీడా. చ. టు. పీడా. 17 క. పంట. 18. క. శరీరంబు. చ. టు. శరంబు. 19. చ. టు గమత. 20. క. పర.

టీక. అగణిత.....రామంబు = లెక్కలేని గుణములచే మనోహరమైనది; మానధామంబు = సముద్రము; సంగ్రామాభీరుండగు = యుద్ధమున వెనుదివియని; పెనువాలుగంటులం గనుపట్టి = (శూర పక్షమున) పెద్దకత్తులవలని గాయంబులచేఁజూపట్టి; (సముద్రపక్షమున) పెద్దలైన వాలుగలను చేఁపల సంబంధముచేఁ జూపట్టి; కుశల.....ముక్తంబగు = నేర్పరి యగు భటునిచే విడువఁబడిన; విశిఖంబుసుం బోలెక = బాణముపగిది; ఎల్ల, కందువలను = (బాణపక్షమున) అన్ని జాడలను - గుఱులను, (సముద్ర పక్షమున) అన్ని చోట్లను; మాఱి = దాటి; [కందువలను = జాడలచేతను, సంకేతస్థలములచేతను' అని పూర్వటీక.] పాటల.....బై = లేఁతయెఱ్ఱికాంతి గలిగినవై; (సముద్రపక్షమున) ఎఱ్ఱచేఁపలుగలవై; జరఠవిలోచనంబుసుంబోలెక = ముసలివానికంటివలె; నీరుపాపలంబొదువుట గలిగి = (కంటిపక్షమున) నీరు, కంటిపాపలపయి వ్యాపించుట గలిగి, (సముద్రపక్షమున) నీటిబిడ్డలను పెంచుటకల్గి; ['పాటల స్ఫురితంబు = పండఁబాఱుటను తోఁపించునది' అని పూర్వటీక.] పుడమివేలుపుంబోలెక = బ్రాహ్మణుని రీతిని; బలియింటివాకిట నడంగి = (బ్రాహ్మణపక్షమున) అధికారము కలవాని యింటిముంగిట నిలిచి, (సముద్రపక్షమున) బలిచక్రవర్తియింటి (పాతాళపు) వాకిట నుండి; వీరభద్ర.....బగు = వీరభద్రుని (చేతిలోని) గదచే చీల్చఁబడిన; భూషార్క.....బోలెక = భూషార్కుని గుహవంటినోటిరీతిని; పలువరుస బిగిదెరల నొరలి = (భూషార్కపక్షమున) పండ్లవరుస బిగువువదలఁగా, (సముద్రపక్షమున) అనేకములగు వరుసల బిగువుతోడి కెరటములతో ధ్వనించి; మతంగకులకన్యకంబోలెక = మాలపడుచు రీతిని; పలుకందగు నిలుకడదాల్చి = (పడుచుపక్షమున) నిందింపఁదగు నిలుకడను బొంది, (సముద్ర పక్షమున) చెప్పఁదగిన (కొనియాడఁదగిన) నిలుకడఁబొంది; విభావరీవిరామసమయంబుసుం బోలెక = తెల్లవాఱుజాముపగిదిని; వెల్లదీవియలక, మించుటకుక, గుఱియై=(కాలపక్షమున) తెల్లఁబాఱిన దీప ములచే అతిశయించుటకు లక్ష్యమయి, (సముద్రపక్షమున) శ్వేతద్వీపములచే మించుటకు లక్ష్యమై; ['శ్వేతద్వీపమును ఆక్రమించఁ జేయుటకు' అని పూర్వటీక.] కుముదో.....లును = తెల్లగలువపోపలి భాగమువలె మిక్కిలి తెల్లనియు; నీలోత్పల.....లును = నల్లకలువలగుంపువలె నల్లనియుఁను; శుక .....లును = చిలుకముక్కువలె లేఁతయెఱుపురంగు కలవియు; ఒక్కొక్కచక్కక = ఒక్కొక్క చోట; ముక్తా.....బులు = మంచిముత్యములవలె చిత్రవర్ణములుగల లోపలిభాగములు కలవియు; ['శబరోదరంబులు=చేఁపకడుపులు, నీటి లోపలిభాగములు' అని పూర్వటీక.] [ఈపైవన్నియును ముందు రాఁబోవు తరంగకిశోరముల విశేషణములు] అరుణోపలపట్టంబులక = కెంపులపలకలపయి; పొట్ట పెంచుచుక = దేహమును పెంచుచు; ఇట్టలంఘింపక = అధికముగా; మిట్టించు = పైకెగయు; వేలా .....వలనక = ఒడ్డునందలి గాలినుండిపుట్టిన క్రొత్తతుంపురులవలన; నలినభవాండంబునకుక = బ్రహ్మాండమునకు; కర్పూరకరండభావంబుక = కర్పూరపుబరిణెయగుటకును; ఉత్పాదించుచుక = కలిగించుచు; [అలలుఎట్టిని కెంపుపలకకుఁదగిలి మీఁదికి లేవఁగా, ఒడ్డుచుండి వీచినగాలి ఆ యలలపై వ్యాపించి నీటితుంపరల నెగఁజిమ్మఁగా, ఆ తుంపరలు కర్పూరమువలెను, కెంపుపలక భరణివలెను. ఉన్న దని భావము.] ఉత్తాల.....షంబులగు = పొడవైన చీఁకటిమ్రాని యాకుల నల్లనికాంతిచే ఒడ్డు నొరయించున్నవై; బాల.....మతల్లికనక = ప్రశస్తమైన లేఁతనాచుతీగలతో; అల్లిబిల్లికొను = పెనఁగొను; ఉల్లోలప్రవాళశాఖాశిఖలవలనక = మిక్కిలి ఎక్కువగాఁ దిరుగుచున్న పగడపుఁదీగల కొనలవలన; ['ఉల్లోల = పెద్దయలలలోని' అని పూర్వటీక.] ఉదవాసక్లేశంబునక =నీళ్లయందే నివసించుట వలని శ్రమచేత; ఉడ్డుకుడిచి = ఊపిరిత్రిప్పలేక - తికమకలాడి; పుటమెగయించుక = దాఁటుచు; ఉద్దామ.....వ్యాజంబునక = పెద్దపొగవరుసయను మిషచే; ఈడాడక = ఇక్కడక్కడ; పొడ చూపు = కన్పించు; నిబిడ.....శంకక = దట్టమైన బడబాగ్నిజ్వాలలగుం పను సందేహమును; అంకు రితంబు, సేయించుక = కలిగించుచు; ['అంకురితము = మొలచినది' అని పూర్వటీక.] [నల్లనిపాఁచి తీగలు ఎఱ్ఱని పగడపుమ్రానికొమ్మలకుఁ జుట్టుకొనఁగా, ఆకొమ్మలు మిక్కిలి యెక్కువగాఁ గదలాడు

చున్నవి; అట్లుండుట - నీటిలో నివసింపలేక బడబాగ్ని బయటికిరాఁ బ్రయత్నించుచున్నట్లున్నది. పాఁచితీగలు పొగలవలెను, ప్రవాళశాఖలు అగ్నిజ్వాలలవలెను ఉన్నవని భావము.] సలిల.....అరుణంబులు, అగు, సలిలకరటి = నీటియేనుఁగులయొక్క; చటులతర మిక్కిలివాఁడియైన; రదనశిఖర = దంతముల కొనలచే; విఘట్టితగర్భ = భేదింపఁబడిన లోపలిభాగములు గల; గిరి = కొండలయందలి; గైరిక = జేగురు మట్టియొక్క; సంక్రమణ=అంటుకొనుటచే; అరుణంబులు, అగు = ఎఱ్ఱనైన; తరంగకిశోరంబులచేత = పిల్లయలలచేత; పిహితావకాశంబై = కప్పఁబడిన యెడము కలదై - అంతటను వ్యాపించినదయి; లక్ష్మీ.....రంజితంబును = లక్ష్మీనారాయణుల శరీరములందు పూయఁబడిన దట్టనగు కుంకుమపుప్పొడిచే ఎఱ్ఱనైనదియఁను; తదీయ.....పీడనంబు నగు = వారి పొరలికవలనఁ బుట్టిన బాధయే అలంకారముగ గలిగినది యగు; తలిమతలంబువిలసనంబున్ = పడకయొక్కప్రకాశమును; వశీకరించుచున్ = వశపఱచుచు - తాను పడకగా నేర్పడుచు; [పాలసముద్రము విష్ణుని పాన్పనుట] సాత్త్వికుక్రియన్ = సత్త్వగుణముకలవానివలె; విధువిజృంభణముదితంబును = (సాత్త్వికపక్షమున) విష్ణుని విజృంభణము వలన సంతోషించినది, (సముద్రపక్షమున) చంద్రోదయమువలన సంతసించినది; పంటకారుపగిదిన్ = శరత్కాలమువలె; ప్రసన్నశరంబును = (కాలపక్షమున) వికసించిన కెల్లుకలది, (స. పక్షమున) నిర్మలమగు జలముకది; ['ప్రసన్నశరీరము = తేటపాటిన దేహముకలది' అని పూర్వటీక.] సత్యలోకంబు నాకృతిన్ = సత్యలోకమువలె; కమలభూయిష్టంబును = (సత్యలోకపక్షమున) బ్రహ్మకు ఇష్టమయినది. (సముద్రపక్షమున)ఎక్కువనీరు కలది; ["కమలములచేత అతిశయించినది"అని పూర్వటీక.]విలాసినీకరంబు కరణిన్ =విలాసముగలస్త్రీచేతివలె; వివిధ...కంబును = (కరపక్షమున) వివిధములగు మణులకాంతిసమూహముచే ప్రకాశించు ముద్రికలుకలది, (సముద్రపక్షమున) వివిధములగు రత్నముల కాంతిసమూహమున రంజించు అలలుకలది; పరబ్రహ్మంబువిధంబునన్ = పరమాత్మవలె; అహార్యపదంబునై = (బ్రహ్మపక్షమున) చలింపనిస్థితి కలది, (సముద్రపక్షమున) కొండలకు స్థానమైనదియునయి ఒదవు=కలుగు-ఉండు; ఆఱవకడలి = లవణేక్షుసురాసర్పిర్దధిక్షీరజలార్ణవములలో ఆఱవదగు పాలసంద్రము; పుడమిముద్దియకున్ = భూదేవికి; తద్దయున్ = మిక్కిలి.

ఉ. ఎన్నఁగ నింత రత్నచయ మింత గభీరిమ యింత దానసం
పన్నత యింతశుద్ధి యని బ్రహ్మయు నోరు మెదల్పలేని య
త్యున్నతిఁ గన్న పెన్గడలి నుత్థితమై వెలిదీవి చెన్నగున్
వెన్నెలయేటిలోనఁ బ్రభవించిన కప్రపుఁగొండకైవడిన్. 151

టీక. రత్నచయము = రత్నములగుంపు; గభీరిమ = లోఁతు; దానసంపన్నత = వదాన్యత - త్యాగము; నోరు, మెదల్పలేని = వర్ణింపఁజాలని; అభ్యున్నతిన్ = గొప్పతనమును; పెన్గడలిన్ = పెద్దదైన - పాలసముద్రమున; ఉత్థితమై = లేచినదై - పుట్టినదై; వెలిదీవి=శ్వేతద్వీపము; చెన్నగున్ = ప్రకాశించును. అలం. ఉదాత్తము, ఉపమ.

శా. ధ్వాతాతంక మపేతపంకము బుధస్తుత్యంబు నిత్యంబు వి
ఖ్యాతం బాతపశీతవాతసహసాంద్రానందయోగీంద్రసం
కేతం బాతతభూతి భూతిలకలక్ష్మీకారి[1]తోరంబునై
శ్వేతద్వీపము దీపితంబగు జగత్సైవ్యక్తభవ్యోన్నతిన్. 152

టీక. ధ్వాతాతంకము = పోయిన భయముకలది; అపేతపంకము = పోయిన పాపములుకలది; ఆతత.....సుకేతంబు = ఎక్కువయైన చలిని, గాలిని సహింపఁజేసి, ఎల్లపుడును ఆనందముకల్గిన యోగీంద్రులు చేరఁదగిన చోటు; ['సంకేతము = గుఱుతుకలది' అని పూర్వటీక.] అతతభూతి=ఎక్కువ

1. చ. కోరంబు.

సంపదకలది; భూతిలకలక్ష్మీకారి=భూమికి తిలకముయొక్కసంపదను కూర్చునది - భూమి యను పడఁతికి తిలకమైనది; తోరంబు = గొప్పది; జగత్సేవ్యైకభవ్యోన్నతిఁ = లోకముచే సేవింపఁదగిన మిక్కిలి గొప్పగౌరవముతో; శ్వేతద్వీపము, దీపితంబగుఁ = ప్రకాశించును. అలం. పరికరము, రూపకము.

ఆ. వణఁకుగుబ్బలికిని వైడూర్యశృంగంబు, మొలచినట్లు మిన్ను మోచియున్న
తెల్లదీవియందు దీపించు వైకుంఠ,పురము కనకవప్రపరిన్యతంబు. 153

టీక. వణకుగుబ్బలికిని = హిమాలయమునకు; మిన్ను మోచియున్న = ఆకాశమునంటియున్న; తెల్లదీవియందుఁ = శ్వేతద్వీపమున; కనకవప్రపరివృతంబు = బంగరుప్రాకారముతోఁగూడినదైన.

తెల్లని మంచుకొండపయి పచ్చనివైడూర్యశిఖరమున్నట్లు, తెల్లని శ్వేతద్వీపముపయిఁ బచ్చని బంగారుకోటగోడలుకల వైకుంఠనగర మున్నదని యర్థము. అలం. ఉపమ.

ఉ. సారసువర్ణనీరమయసాలవిశాలము నీలవర్ణసం
చారచమత్క్రియాచరణశాలియునై పురి చెన్నుగుఁ మహా
మేరువుకౌఁగిటం బొలుపుమీఱి మహోత్కటకూటసంచర
ద్వారణరాజమై సొబగు దాల్చిన రోహణశైలమో యనన్. 154

టీక. సార...విశాలము=చక్కని బంగారు నీటిపూఁతగల ప్రాకారముచేత విశాలమైనది; నీలవర్ణ ...శాలియునై=విష్ణుదేవునియొక్క సంచారముచే చమత్కారముకలుగునదియుంనైన; పురి=వైకుంఠము; పొలుపుమీఱి = చక్కదనముమీఱి; మహోత్కట.....రాజమై = మిక్కిలిఎత్తయిన శిఖరములపయిఁ సంచరించు గొప్పయేనుఁగుగలదై; సొబగుదాల్చిన = అందగించిన; రోహణశైలమో యనఁ=రోహణాద్రియో అనునట్లు చెన్నుగుఁ = ప్రకాశించును. [ఇచట సాలము మేరువువలెను, పురము రోహణము వలెను, విష్ణువు గజమువలెను ఉన్నట్లు వర్ణింపఁబడినది.] అలం. ఉత్ప్రేక్ష.

సీ. త్రైవిక్రమాంఘ్రి ముఁ [1]దవిలి వీడిన పద్మజాండఖండములీల నలరుఁ గోట
పలుమాఱు గమఠాధిపతి పూని డించు మందరములభాతి సౌధములు వెలయు
నిజవిహారార్థంబు నృహరియై హరిచేయు వసతులో యనఁ గేళివనము లెసఁగు
శాంబరీమత్స్యసంచారోచితాపరశరధుల క్రియఁ [2]బద్మసరసు లమరు
తే. నఖిలభువనాంతరాళపురాధిదేవ,తావితానంబు తత్సేవకై [3]చరించు
సరణిఁ జూపట్టుదురు శరత్సమయపూర్ణ,రాజవదనలు వైకుంఠరాజధాని. 155

టీక. వైకుంఠరాజధానిఁ = వైకుంఠనగరమునందు; కోట; ముఁ = పూర్వము; త్రైవిక్ర మాంఘ్రిఁ = త్రివిక్రమస్వామియగు విష్ణునియొక్క పాదమును; వీడిన=జారిపడిన; పద్మజాండఖండము లీలఁ = బ్రహ్మాండగోళపుతుకవలె; అలరుఁ = ప్రకాశించును పలుమాఱు = పెక్కుసార్లు - అనేక యుగాంతరములయందు; కమఠాధిపతి = ఆదికూర్మము; పూని = ప్రయత్నించి; డించు = తనపైకుండి దించునట్టి; మందరములభాతిఁ = మందరపర్వతములరీతిని; సౌధములు = మేడలు; వెలయుఁ. నృహరియై = నరసింహుఁడై; హరి = విష్ణువు; నిజవిహారార్థంబు = తాను విలాసముగ సంచరించుట కొఱకు; చేయు వసతులో = చేయునట్టి నివాసములో యనురీతిని; కేళివనములు = ఉద్యానములు; శాంబరీ.....క్రియఁ = మాయామత్స్యమగు మత్స్యావతారవిష్ణుని సంచారమునకుఁ దగిన వేఱు సముద్రములరీతిని; పద్మసరసులు = పద్మతటాకములు; ఎసఁగుఁ = ప్రకాశించును. అఖి.....వితా నంబు = సమస్తలోకములలోని పురములలోని అధిదేవతలగుంపులు; తత్సేవకై = విష్ణుని సేవించుటకు;

---

1. క. తవిలి. 2. క. పద్మ. 3. టం. వసించు.

చరించుసరణిక్ = తిరుగుచుండునట్లు; శరత్.....వదనలు = శరత్కాలపు సంపూర్ణచంద్రులవంటి ముఖములు కల స్త్రీలు; చూపట్టుదురు. అలం. ఉదాత్తము, ఉపమ, ఉత్ప్రేక్ష.

సీ. జలధివీచీవాత్యఁ జలిదాఁకెఁగా యని యక్కునఁ నందంద యలమి యలమి
ప్రామట్టియా కొ త్తిరాయిడిఁబొందెఁగా యని సన్నపొత్తుల నునిచి యునిచి
వాపోయి వాపోయి వసివాడి యాఁకటఁ బెగడెఁగా యని యుగ్గు వెట్టి పెట్టి
పెనుఁజీఁకటులుగ్రమ్ము పెక్కైట వసి యుంచి వెఱచెఁగా యని పుల్ల విఱిచి విఱిచి

తే. మంచిలక్షణముల పుట్టుమచ్చవాఁడు
నేత్రములు విప్పనట్టి యీ*నెత్రుగందు
[1]వరద నేతెంచె నెవ్వారివాఁడొ యనుచు
విలయహరిఁ దెచ్చి పెనుతు రవ్వీటిసతులు. 156

టీక. అవ్వీటిసతులు = ఆ పట్టణము (వైకుంఠము)లోని స్త్రీలు; మంచి...వాఁడు = శుభలక్షణములతోఁగూడిన (శ్రీవత్సమను) పుట్టుమచ్చ కలవాఁడు; నేత్రములు విప్పనట్టి = కన్నులయినను తెరవనట్టి; ఈ నెత్రుగందు=ఈ పుట్టుగుడ్డు; వరదక్ = వరదలో - ప్రవాహమునఁగొట్టుకొని; ఎవ్వారివాఁడొ !=పాప, మెవ్వరిపిల్లవాఁడో!; అని; విలయహరిక్ = ప్రళయకాలమందలి విష్ణువును; తెచ్చి; జలధివీచీవాత్యక్ = సముద్రపుకెరటములమీఁది చలిగాలిచే; చలిదాఁకెఁగా యని; అక్కునక్ = ఱొమ్మునక్; అందంద = మఱిమఱి; అలమియలమి=అదిమియదిమి; (ఆ వెచ్చదనముచేఁ జలి పోవునని భావము) ప్రామట్టియాకు, ఒత్తి = ప్రాఁతదైన (శయ్య యగు) పటవస్త్రము మృదుదేహమున కొత్తుకొని; రాయిడిఁబొందెఁగా, యని = ఒరసికొనిపోయెనని; సన్నపొత్తులక్ = మెత్తని పొత్తిగుడ్డలపయి; ఉనిచియునిచి=ఉంచియుంచి; వాపోయి వాపోయి = మిక్కిలిపడ్చి; వసివాఁడి=మిక్కిలి యలసిపోయి; ఆఁకట బెగడెఁగా, యని=ఆఁకలిచే బెంగటిల్లెనని; ఉగ్గు = బిడ్డలకుఁబోయుఁ చనుబాలుకలిసిన ఆముదము, నేయి మొదలగునది; పెనుఁజీఁకటులు గ్రమ్ము = గాఢాంధకారములు వ్యాపించు; పెక్కైటక్ = బట్టబయట; వెఱచెఁగా యని = జడుసుకొనెనని; పుల్లవిరిచి, విరిచి = దృష్టితీసి, తీసి; పెనుతురు = పెంచుదురు. ప్రళయకాలమునందును వైకుంఠనగరమున కెట్టి యిక్కట్టును లేదనియు, నందలి జనులు అపుడును సుఖముగ నుందురనియు భావము. అలం. స్వభావోక్తి, ఉదాత్తము.

వ. ఱఁతెయు నప్పురంబు పలుదెరలు తిరిగివచ్చుట నాఖేటస్థలంబును, నర్తనప్రదేశంబునుం[2]బోలె; లెస్స వారిం గలిగి గజగ్రహణసంవిధానంబును, సుజనునింబోలెఁ; బెక్కుపట్టులఁ గనుపట్టి కురువిందమందిరంబును, కశ్యపమునీశ్వరునింబోలె; హరికి గిరిగుహాయును; మాధవునకు నుపవనవిశేషంబును; [3]జక్రికి శ్రీఖండతరుకోటరంబునై యడరం బుడమినిడువాలుగంటి తడవు మెచ్చుచుం జొచ్చి వియచ్చర సంబాధబంధురంబు నిసర్గశృంగారతరంగితంబు నగు రాజమార్గంబునం జని చని ముందట నేత్రసన్నిహితజగత్త్రయంబునుంబోలె బహువిధజనాకీర్ణంబై యుదీర్ణ వైభవంబున వర్ణింపఁదగి బృందారకద్విరదంబుచందంబున వలభిదారూఢోపరిభాగంబును; జాంగలక్షేత్రంబువైచిత్రి యవనికాగుహితంబును; నాటకసంధానంబుకైవడి శుద్ధమిశ్రవిష్కంభసంభృతంబును; దధీచిశరీరంబుకరణి సురభిగో[4]ము

---

* నెత్రుకందు. శ. ర. 1. క. వఱిల. చ. ట. వరద. 2. చ. బోలి. 3. క. చక్రికి. చ. ఇది మొదలు 'రాజమార్గంబునం'వఱకులేదు. 4. చ. ముస్తాబు.

ళావిద్ధంబునై యొప్పు [1]గూఢపాత్తల్పుదివ్యభవనంబు దఱిసి విరసజనహృదయం
బులం దగులువడని[2] బ్రహ్మవిద్యయుంబోలె నరోజిహ్మప్రకారంబున సప్తకక్ష్యాంత
రంబు లతిక్రమించి ముందట. 157

టీక. (ఁ) పలుదెరలు, తిరిగివచ్చుటఁ = పెక్కు-అడ్డములుదాఁటి వచ్చుటచే; ఆభేటస్థలంబును = వేటాడుచోటును [పురపక్షమున తెరలు = అడ్డువలలు.]; నర్తనప్రదేశంబునుంబోలెఁ = నాట్యరంగము [ఈ యర్థమున తెఱ = తెఱచీర;] నుబోలి; (ఎ) లెస్సవారింగలిగి=(పట్టణపక్షమున) మంచినీటిని గలిగి; గజగ్రహణసంవిధానంబును=ఏనుఁగులను పట్టుకొను పద్ధతిని [ఈయెడ లెస్సవారి = మంచిగొయ్యి-గజ బంధనస్థానము]; సుజనునింబోలెఁ = మంచివానిని [ఇయ్యెడ మంచివారిఁ=మంచిమనస్సుకలజనులను] బోలి; [పూర్వటీకలో నిచ్చట 'సంవిధానము = కబళము, మంచియాజ్ఞగలది' అని యున్నది. అనఁగా నేమో తెలియలేదు.] (3) పెక్కు-పట్టులంగనుపట్టి = (నగరపక్షమున) చాల నివాసస్థానములతో - ఇండ్లతో కనఁబడి; కురువిందమందిరంబును = అద్దపుటింటిని (ఈపక్షమున పెక్కు-పట్టులనఁగా పలు తావులయందు); కశ్యపమునీశ్వరుని (ఈపట్టున పెక్కు-పట్టులంగనుపట్టుట యనఁగా పెక్కు-విధముల బంధుత్వమును కలిగియుండుట - ప్రపంచములోని జీవజాలము లన్నింటికిని కశ్యపుఁడే మూలపురుషుఁడనుట) బోలియుం. [ఇఁకమీఁద వచ్చు మూఁడు పోలికలు వినోధమూలకములు.]

(i) హరికిఁ = విష్ణునకు; గిరిగుహయందుఁ=కొండగుహయైనదియుఁ; [ఇది విరోధము; దానిని పోఁగొట్టుటకు హరిశబ్దమునకు సింహ మను నర్థము గ్రాహ్యము.] (ii) మాధవునకుఁ=లక్ష్మీకిభర్తయగు విష్ణువునకు; ఉపవనంబును = ఉద్యానవనమైనదియుఁ; [ఇది విరోధము; దానింబోగొట్టుటకు మాధవ శబ్దమునకు 'వసంతర్తువు' అను నర్థము గ్రాహ్యము] (iii) చక్రికిఁ = చక్రాయుధముగల విష్ణునకు; శ్రీఖండతరుకోటరంబును = చందనవృక్షపు తొఱ్ఱయైనదియుఁ; [ఇది విరోధము; దానింబోగొట్టుటకు 'చక్రి'కి 'పాము' అను నర్థము గ్రాహ్యము.] అడరఁ = ప్రకాశింపఁగా; పుడమినిడువాలుగంటి=భూమి యను పొడవువాలికకన్నులుగల పడఁతి; తడవు = చాలసేపు; చొచ్చి = ప్రవేశించి; వియచ్చరసంబాధ బంధురంబుఁ = దేవతల సమ్మర్దముచే మనోహరమైనదియుఁ; నిసర్గశృంగారతరంగితంబు నగు = స్వభావ సిద్ధమగు నలంకారములచే నింపుగొల్పునదియుంగైన; నేత్ర...బునుంబోలెఁ = కన్నులయెదుట నుంచఁబడిన మూఁడు లోకములు వలె, నాయకుఁడు లేని ముల్లోకములవలెననియుఁ; బహువిధజనాకీర్ణంబై = అనేకవిధములుగా నున్న జనులతో నిండియున్నదై; [విష్ణుసేవార్థము ముల్లోకముల జనులును వచ్చిరనుట.] ఉదీర్ణవైభవంబునఁ=గొప్పఐశ్వర్యముతో; [ఇఁకమీఁది నాల్గు పోలికలు శ్లేషమూలకములు.] బృందారకద్విరదంబుచందంబునఁ = ఐరావతముపగిది; వలభిదారూఢోపరిభాగంబును = ఇంద్రునిచే [వ-బలకు అభేదమును గ్రహింపవలెను.] అధిష్ఠింపఁబడిన వీఁపు కలది; విష్ణునిభవనము (వలభి+దారు+ఊఢ+ఉపరి భాగంబు =) ముంజూరుపట్టెపయి ఉంచఁబడిన మీఁదిభాగము కలది; లాంగలక్షేత్రంబువైచిత్రిఁ = మెట్టపొలమువిధమున; యవనికామహితంబును = (యవ+నికామ+హితంబును) యవధాన్యముచే మిక్కిలి హితమైనది, లేదా-బ్రహ్మదర్భచే గొప్పదైనదియుఁ; (భవనపక్షమున) యవనికలచే (తెఱలచే) అలంకరింపఁబడినది; ['యవనికామహితంబు=ఓమముచేత పూజ్యమయినది, తెరచీరచేతదొడ్డది' అని పూర్వ టీక.] నాటకసంవిధానంబుకైవడిఁ =నాటకరచనముపగిది; శుద్ధ.....సంభృతంబును=శుద్ధవిష్కంభము, మిశ్రవిష్కంభములతోఁ గూడినదియుఁ; (భవనపక్షమున) శుద్ధముగాను (ప్రత్యేకముగాను) మిశ్రముగాను (వేఱొకదానితోఁగలసియు) నున్న గడెమ్రానిచేఁగూర్పఁబడినది. దధీచిశరీరంబుకరణిఁ = దధీచి మహర్షి దేహముపలె; సురభిగోముఖావిద్ధంబునై = మనోహరమగు సురభిగోముఖాదులచే చూడఁబడినదై, (భవనపక్షమున) మంచి వాసనగలద్రవ్యముచే అలుకఁబడినది. గూఢపాత్తల్పు = పాము పడకగాఁగల

1. క. గూఢపాదతల్పు. చ. గూఢపాత్తల్పు. 2. క. జిహ్వ. చ. జిహ్మ.

విష్ణునియొక్క; తటిసి = సమీపించి; విరసజనహృదయంబులక్ = చెడ్డమనుష్యులమనస్సులందు; తగులువడని = అంటని; బ్రహ్మవిద్యయుంబోలెక్ = పరమాత్మజ్ఞానమువలె; అజిహ్మప్రకారంబునక్ = వంకరలేనిరీతిని - తిన్నని నడకతో; సప్తకక్ష్యాంతరంబులు = ఏడు లోపలినగళ్లను; అతిక్రమించి = దాటి.

సీ. నవసుధాపరిఖాంబునివహ ముబ్బెడుచోట మెఱుఁగుఁబుత్తడికోట మించుచోట
నిగిడి యీఁగులకెంపు నెలకట్టుగలచోటఁ గల్వకావిరి కారుగ్రమ్ముచోటఁ
నలరు ముత్తైనలకట్టావు లూరెడుచోటఁ గెలకులకొలఁకులు దొలఁకుచోట
గంధర్వగాంధర్వ[1]గంధ మింపగుచోట గరుడకేతనములు గ్రాలుచోటఁ
తే. బరమయోగివరేణ్యనిర్భరసమాధి, సౌఖ్యసంపద నిరపాయసంప్రదాయ
సిద్ధిఁ [2]దిలకించుచోట నశేషభవన, వివిధధర్మంబు లావిర్భవించుచోట. 158

టీక. నవ.....నివహము = క్రొత్తదైనయమృతపుటగడ్డలోని జలప్రవాహము; మెఱుఁగుఁబుత్తడికోట = తళతళలాడు బంగారుకోట; నిగిడి = విజృంభించి; ఈఁగులకెంపునెలకట్టు = చింతామణితోఁజేయఁబడిన కట్టడపుఁబని; కల్వకావిరి = కలువలనల్లనికాంతి; కారుగ్రమ్ముచోటక్ = దట్టముగా వ్యాపించుచోట; అలరుముత్తైనలకట్టావులు = పూవులయగ్రభాగములనుండి పెద్దశ్వాసములు (పరిమళయుక్తవాయువులు) ఊరెడుచోటక్ = ఎడతెగక పుట్టుస్థలమున; కెలఁకులకొలఁకులు = ప్రక్కనున్న చెఱువులు; తొలఁకుచోటక్ = తొనుకుచున్న (నీటితోనిండి యందమైన) చోట; గంధర్వ..... గంధము = గంధర్వుల పాటలయొక్క అతిశయము; ['గాంధర్వగంధము = పాటలవలనివాసన' అని పూర్వటీక.] క్రాలుచోటక్ = ప్రకాశించుచోట; పరమ.....సమాధి = గొప్ప యోగీశ్వరుని హెచ్చగు యోగనిష్ఠయొక్క; సౌఖ్యసంపద; నిరపాయసిద్ధిక్ = అపాయములేనట్టి సిద్ధిని; తిలకించుచోటక్ = కనుగొనుచోట. ['తులకించు = ప్రకాశించు' అని పూర్వటీక.] అశేష.....ధర్మంబులు= సమస్తలోకముల ధర్మములన్నియును; ఆవిర్భవించుచోటక్ = (పుట్టు) ఉత్పత్తియగుచోట-(వైకుంఠమున) ముందు పద్యమున అన్వయము. అలం. ఉదాత్తము.

క. బహుయోజనవిస్తీర్ణము, బహునారీజనయుతంబు బహువిధమహిమా
వహము నగు నొక్కకేళి, గృహమున నానందకోరకితమానసుఁడై. 159

టీక. కేళీగృహమునక్ = విలాసమందిరమున; ఆనంద.....మానసుఁడై = సంతోషముచే చిగురెత్తిన మనస్సుకలవాఁడై (కర్త - విష్ణువు.)

మ. కలదోఃకంకణరుంకృతంబుల మరుత్కన్యల్ సుధాబిందు పి
చ్ఛిలనీహారమయూఖ [3]బింబసదృశస్వీనాననశ్రేణి వ
ర్తిల నొయ్యొయ్యన [4]నూఁప నూఁగు ఫణభృత్పర్యంకికాలచ్చిని
[5]ట్టలపుం జన్నవఁ[6]బోలు [7]మున్నొరగు ముక్తాచేసి యుల్లాసియై. 160

టీక. మరుత్కన్యలు = దేవతాస్త్రీలు; సుధా.....శ్రేణి - సుధాబిందుపిచ్ఛిల = అమృతబిందువులచే పేరుకొనిన; నీహారమయూఖబింబ = చంద్రబింబముతో; సదృశ = పోలియున్న; స్వీనాననశ్రేణి=చెమటపట్టిన ముఖముల సమూహము; వర్తిలక్ = ప్రవర్తిల్లఁగా - ఉండఁగా; కలదోఃకంకణరుంకృతంబులక్ = చేతులయందలి కంకణముల గలగలమను మధురధ్వనులతో; ఒయ్యొయ్యనక్ = మెల్లఁగా; ఊఁపక; ఊఁగు = ఊఁగుచున్నట్టి; ఫణిభృత్పర్యంకికాలచ్చిని=పాము అను సుయ్యాలయందు;

---

1. చ. గాంధమంపగు. 2. క. దులకించు. చ. ట. దిలకించు. 3. చ. పించ. 4. చ. ట. యూఁప. 5. చ. ట్టలవుం. 6. చ. ట. పొల్వ. 7. చ. న్నెరుగు.

లచ్చి.....బోలు = లక్ష్మీదేవియొక్క ఎత్తయిన (ఉన్నతమైన) స్తనద్వయమువలెనున్న; మున్నొరగు= ముందుంచుకొను దిండును; ముక్, డా, చేసి = ముందుభాగమున దగ్గఱగా (ఆధారముగా) నుంచుకొని; ఉల్లాసియై = సంతోషించువాఁడై- ఆనందించువాఁడై.

[దేవతాస్త్రీలు సర్పపుటుయ్యాల నూఁపఁగా అందు విష్ణువు ముందటిదిండును ముందుంచి దాని నానుకొని సంతోషమున నున్నాఁడని భావము.] అలం. స్వభావోక్తి, ఉపమ.

క. దీపించువానిఁ ద్రిభువన, దీపకుఁ డగువానిఁ జంద్రదినకరమయ వీ
ప్తాపాతదళితనిజభ, క్తాపద్ధ్వాంతప్రవాహుఁ డనఁదగువానిన్. 161

టీక. దీపించువానిన్ = ప్రకాశించువానిని; త్రిభువనదీపకుఁడు = ముల్లోకములను ప్రకాశింపఁజేయువాఁడు; చంద్ర.....ప్రవాహుఁడు - చంద్రదినకరమయ = చంద్ర, సూర్యులరూపున నున్న; వీప్సా = చూపులయొక్క; పాత = (వ్యాపనమున) పడుటవలన; దళిత = ఛేదింపఁబడిన; భక్తాపద్ధ్వాంతప్రవాహుఁడు = భక్తుల యాపద లను చీఁకటిపరంపరలు గలవాఁడు. అలం. రూపకము.

తే. నగవు నురువులు మణిపూరనలినహంసి
[1]కుండలగ్రాహములు నేత్రకుముదరుచియుఁ
గలుగు తనుకాంతికాళిందిఁ గన్న తరుణ
తరణియును బోని యురమురత్నంబువాని. 162

టీక.]ఈ పద్యమున శ్రీవిష్ణుని నల్లనిదేహము యమునానదిగా వర్ణింపఁబడుచున్నది.]ఈదేవుని తనుకాంతి యను కాళిందికి (యమునకు)] నగవు నురువులు = తెల్లనినవ్వులే నురుగులు; మణిపూరనళిన హంసి = మణులప్రవాహములే (గుంపులే) పద్మములును, హంసలును; కుండలగ్రాహములు = (చెవుల నలంకరించిన) మకరకుండలములే మొసళ్ళు; నేత్రకుముదరుచియుఁ = కన్నులే కలువలకాంతికలవి; (ఇవి) కలుగు, తనుకాంతికాళిందిఁ; కన్న; తరుణతరణియునుబోని = లేఁతసూర్యునివలెనున్న; ఉరము రత్నంబువానిఁ = వక్షఃస్థలమునందలి కౌస్తుభమాణిక్యముకలవానిని - శ్రీవిష్ణుని. ఇందు మణిపూరకమను పద్మమునకు శ్రీకృష్ణుఁడు హంసయగుటయు, కుండలియు సూచితములు.] [ముందుపద్యముతో అన్వయము] అలం. రూపకము, ఉపమ.

తే. పుండరీకతపోజాతభువనపీడ, విన్నపముసేయు నజుసంసవీధిఁగేలు
సాచి హేమాద్రి*కందరాసక్తమేఘు, మాలికంబగు గగనంబుఁ బోలువాని. 163

టీక. పుండరీక.....పీడన్ = పుండరీకుని తపస్సువలనఁగలిగిన ప్రపంచబాధను; విన్నపము చేయునజుసంసవీథిన్ = మనవిచేయుచున్న బ్రహ్మభుజమునపై; కేలుసాచి = చేయివేసి; హేమాద్రి... ...మాలికంబగు=మేరువుపర్వతపు చరియపై వ్యాపించిన మేఘపంక్తులు గల; గగనంబుఁ బోలువానిన్ = ఆకాశమువలె నున్నవానిని; [ముందుపద్యముతో సమన్వయము.] [విష్ణువు ఆకాశమువలెను, అతని బాహువు మేఘములవరుసవలెను, బ్రహ్మ మేరువువలెను ఉన్నట్టు వర్ణితము.] అలం. ఉపమ.

తే. లలితలక్ష్మీనఖాం[2]కూరలాల[3]సమునఁ, గ్రమ్మకల్హారదళగంధగౌరవమున
నతులనైపథ్యరత్నచంద్రాతపమున, నొప్పుమీఱిన నునుసేసకొప్పువాని. 164

టీక. లలిత...లాలసమునన్ =లక్ష్మీదేవి చక్కనికోనగోళ్లతో దువ్వుటచేతను; క్రమ..... గౌరవమునన్ = మనోజ్ఞమగు కల్హార (ఎఱుపుకలిసిన తెలుపురంగు కలిగి మిక్కిలిపరిమళముతో నిండియున్న కలువల)ముల రేకులయొక్క ఎక్కువపరిమళముతోను; అతుల.....తమునన్ = బాగుగా

---

1. క. కుంతల. చ. కుండల. 2. చ. శమన. * క. కంధరాసక్త. శ. ర. 3. క. కుర. చ. కూర.

నలంకరింపఁబడిన రత్నములవలని వెన్నెల (వెన్నెలవంటికాంతి)తోను; ఒప్పుమీఱిన = బాగుగానున్న; నునుసేసకొప్పువానిఁ = చిన్న కొండెసిగగలవానిని; మీఁది పద్యముతో నన్వయము.

[విష్ణునితలను లక్ష్మీదేవి బాగుగా దువ్విజుట్టువేసి, అందు కల్హారదళములను, రత్నములను అలంకరించినదని భావము.]

తే. ఊరుయుగళంబుమీఁదఁ జెల్వారు నడిమి, తానవంబునెపంబున దనుజనదన
నిర్మిత స్తంభసంభవనిజపురాణ, పురుషహరిలీలఁ దెలిపెడు పొలుపువాని. 165

టీక. ఊరుయుగళంబుమీఁదఁ = రెండుతొడలపైని; చెల్వారు = ప్రకాశించు; నడిమితానవంబునెపంబునఁ = మధ్యముయొక్క సన్నదన మను మిషచే; దనుజ.....లీలఁ = రాక్షసుఁడగు హిరణ్యకశిపుని యింటి స్తంభమునుండి పుట్టిన తన పూర్వపుగాథ - (నృసింహావతారచరిత్రము) విలాసమును; తెలిపెడు పొలుపువానిఁ = తెలుపుచున్న అందముకలవానిని; మీఁదిపద్యముతో అన్వయము.

[విష్ణునియూరువులు స్తంభములవలెను, నడుము సింహపునడుమురీతిని ఉన్నవనుట. అలం. అపహ్నుతి.

తే. అభినవాయాతుఁ దనపుత్రు నజునిఁ గాంచి
సంతసంబున నాభివేశంతజలజ
ముబ్బి వెలిగ్రాయు పుప్పొడియొఱపు నెఱపు
[1]హళఁదిపుట్టంబు కటిసీమ [2]నలరువాని. 166

టీక. అభినవాయాతుఁ = అప్పుడే వచ్చిన; ['అభినవాయాతుఁ = క్రొత్తగా వచ్చినవానిని' అని పూర్వటీక.] అజునిఁ = బ్రహ్మను; నాభివేశంతజలజము = (కర్త) నాభియను మడుగునందలి తామరపూవు; ఉబ్బి = పొంగి; వెలిగ్రాయు = వెడలఁగ్రక్కునట్టి; పుప్పొడియొఱపుఁ = పుప్పొడియందమును; నెఱపు = వ్యాపింపఁజేయునట్టి; హళఁదిపుట్టంబు = పసుపువన్నెబట్ట; [ముందున కన్వయము.] విష్ణువు పుప్పొడివలె పచ్చనైన వస్త్రమును ధరించెనని భావము. అలం. ఉపమ.

తే. అడుగునడుగులఁ బొడము చిహ్నంపుమాల, మేనిచిప్పలువోలె నానానిలింప
కనకకోటీర హీరాగ్రఘుర్ష్ణమున, మెఱుఁగువచ్చిన నఖపంక్తి మించువాని. 167

టీక. అడుగునడుగులఁ = అఱిపాదములందు; పొడము = పుట్టిన - ఉన్న; చిహ్నంపుమాల మేని చిప్పలువోలెఁ = చిహ్నములుగా నున్న మత్స్యముల వీఁపులవలె [ఉపమేయము నఖపంక్తి.]; నానా.....ఘుర్ష్ణమునఁ = వివిధదేవతలయొక్క బంగారుకిరీటములందలి వజ్రములయంచులయొరపిడిచేత; మెఱుఁగువచ్చిన; నఖపంక్తిఁ = గోళ్లచే; మించువానిఁ =అతిశయించువానిని. [ముందున కన్వయము.] అలం. ఉపమ, ఉదాత్తము.

తే. ఆద్యుఁ బ్రణవస్వరూపు వేదాంతవేద్యు, మోక్షవిద్యోపదేష్టనిర్ముక్తజనను
విష్ణుఁ బ్రభవిష్ణు నిత్యవర్ధిష్ణుఁ గాంచి, మ్రొక్కె నారీజనోచితంబుగ ధరిత్రి. 168

టీక. ఆద్యుఁ = మూలపురుషుని; ప్రణవస్వరూపుఁ = ఓంకారస్వరూపుని; వేదాంతవేద్యుఁ = ఉపనిషత్తులచే నెఱుఁగఁదగువానిని; మోక్షవిద్యోపదేష్టఁ = ముక్తికొఱకగు విద్యను బోధించువానిని; నిర్ముక్తజననుఁ = విడువఁబడిన పుట్టుక కలవానిని - జన్మరహితుని; ప్రభవిష్ణుఁ = ప్రభువును; సర్వవర్ధిష్ణుఁ = అంతటను వృద్ధిపొందు - (పెరుగు)వానిని; విష్ణుఁ = సర్వవ్యాపకుఁడగు భగవంతుని; ధరిత్రి = భూమి (కర్తృపదము) నారీజనోచితంబుగఁ = స్త్రీలకుఁదగినరీతిగా; మ్రొక్కెన్. అలం. పరికరము.

---

1. ట. హరిది. 2. క. నమరు. చ. నలరు.

క. మ్రొక్కి [1]వినిపించెఁ దనమది, నెక్కొను నెగులెల్ల నేలనెలఁతుక కన్నీ
రొక్కొక్కబొట్టు మెఱుఁగుం, జెక్కుల [2]డిగజాఱఁ గోరఁజిమ్ముచు హరికిన్. 169

టీక. నేలనెలఁతుక = భూదేవి; తనమదిన్ = తనమనస్సులో; నెక్కొను = పాదుకొనియున్న; నెగులెల్లన్ = దుఃఖమునంతటిని.

క. బలువ్రేగు[3]నొప్పి నిమ్మై, నిల పలికిన పలుకుకతన హృదయముగలఁగెన్
నలినోదరునకు విలయా, నలయాతాయాతచలిత నీరధివోలెన్. 170

టీక. బలువ్రేగునొప్పిన్ = అధికభారమునగుబాధచే; ఇమ్మై = యుక్తమై - స్పష్టమై ఇల పలికినపలుకు కతనన్ = భూదేవి పలికిన మాటలవలన; నలినోదరునకున్ = పద్మనాభుఁడగు విష్ణునకు; విలయా.....నీరధివోలెన్ = ప్రళయకాలము గాలియొక్క రాకపోకల (ప్రసారణములన) వలన చలించు సముద్రమువలె, హృదయము; కలఁగెన్ = కలఁతపడెను. అలం. ఉపమ.

వ. ఇవ్విధంబున నమ్మధుమథనుండు వసుంధరమోఁదంగల కనికరంబునం దరంగితం
బగు నంతరంగంబు తదభిరక్షణంబున కభిముఖంబుఁ గావించి యటమున్న
యకాండప్రళయంబగు పుండరీకుతపోదహనంబు దురవగాహంబును, త్రిభువన
[4]దాహదోహళంబు నగునని విన్నపంబుసేసి డాసియున్నవిరించిం గించిత్ప్రహా
సితాననుండై కనుంగొనుచు. 171

టీక. అమ్మధుమథనుండు = మధురాక్షసుని చంపిన ఆ విష్ణువు; తరంగితంబగు = పొంగిపొరలిన; అంతరంగంబు = మనస్సు; అభిముఖంబు = ఎదురైనది - అనుకూలమైనది; అటమున్న = అంతకుఁ బూర్వమే; అకాండప్రళయంబగు = కాలముకానికాలమునఁబుట్టిన ప్రళయమైన; దురవగాహంబును = తెలిసికొన నసాధ్యమును; త్రిభువనదాహదోహళంబును = ముల్లోకములను గాల్చ సమర్థమైనదియు; కించిత్ప్రహసితాననుండై = చిరునవ్వుతోఁగూడిన ముఖము కలవాఁడై.

సీ. శాంబరీకచ్ఛపేశ్వరకంఠసందీప్తతాపించవల్లీమతల్లి యనఁగఁ
బవనపారణపతి స్ఫాటికస్తంభజంభద్విషణ్మణిసాలభంజి యనఁగ
సవనవరాహదంష్ట్రాఖనిత్రప్రోత కనకాక్షి ఘనకాలఖండ మనఁగఁ
గకుబంతకరివరస్కంధసింధుద్వీప సాంసారికాసితహంసి యనఁగ

తే. భూరిభూభృచ్ఛిఖోద్యన్మయూరి యనఁగ, నృగుభగీరథభరతాది నృపభుజాగ్ర
ఘటితకాలాగరుస్థానకం బనంగఁ, దగువసుంధరఁ గృపఁబల్కు దైత్యధేని. 172

టీక. శాంబరీ.....మతల్లి - శాంబరీకచ్ఛపేశ్వర = కపటకూర్మముయొక్క - కూర్మరూపుఁడగు విష్ణునియొక్క; కంఠ = మెడపై; సందీప్త = ప్రకాశించునట్టి; తాపించవల్లీమతల్లి = చీఁకటిమ్రానితెమ్మ; పవన.....సాలభంజిక - పవనపారణపతి=గాలియే ఆహారముగాఁ గల పాములకు రాజైన అనంతుఁడను; స్ఫాటికస్తంభ = స్ఫటికమయమగు స్తంభమునందలి; జంభద్విషణ్మణిసాలభంజిక = ఇంద్రనీలములతో చెక్కిన బొమ్మ; [సాలభంజిక = పుత్తడిబొమ్మ'అని పూర్వటీక] సవన.....ఖండము - సవనవరాహ = యజ్ఞవరాహమూర్తియొక్క; దంష్ట్రాఖనిత్ర = కోరయను గొడ్డలిచేత; ప్రోత = గ్రుచ్చఁబడిన; కనకాక్షిఘనకాలఖండము = హిరణ్యాక్షుని కారిజము; కకుబంత.....హంసి-కకుబంతకరివర = దిక్కుల చివరనుండు గొప్పగజములయొక్క-దిగ్గజములయొక్క; స్కంధ = స్కంధభాగముల నెడి; సింధుద్వీప=

---

1. క. వినుతించె. చ. వినిపించె. 2. క. దిగ. చ. డిగ. 3. చ. నొవ్వి. 4. ట. దోహలంబు. 5. ట. కండ.

ఏఁటిదిల్బబయందలి; సాంసారికాసితహాంసి=కాఁపురముగా నున్న నల్లని యాఁడుహంస; భూరిభూభృత్సి ఖోద్యన్మయూరి=గొప్ప పర్వతముల శిఖరములపైఁ దిరుగు నాఁడునెమలి; [విస్తారమయిన కొండలనెడి శిఖలు పుట్టుచున్న ఆఁడునెమలి' అని పూర్వటీక. ఇది అననుగుణము] నృగు.....స్థానకంబు=నృగుఁడు, భగీరథుఁడు' భరతుఁడు మొదలగు రాజులమూఁపులపయి నున్న నల్లని యగురుమొదలగువానిపూఁత; (ఇవి యన్నియు భూమికి విశేషణములు.) వసుంధరన్=భూమినిగూర్చి; దైత్యభేది=విష్ణువు. అలం. ఉత్పే)క్ష.

శా. ఓ యంభోరుహపత్రనేత్ర! మది నీయుద్యోగమున్ మాను దై
తేయప్రాయనృపాన్వవాయముల మర్దింతున్ భవ[1]ద్భారమున్
బాయం ద్రోయుదుఁ జేయుదున్ సుఖులగా మద్భక్తియుక్తాత్ములన్
మాయమానుషమూర్తినై పొడమి నానావిక్రమక్రీడలన్. 173

టీక. ఓ అంభోరుహపత్రనేత్ర!=తామరపూవురేకులవంటి కన్నులుకల ఓ భూదేవీ! మదిన్=మనస్సులో; ఈయుద్యోగమున్=ఈ యలజడిని; దైతేయప్రాయనృపాన్వవాయములన్=రాక్షస సమానులగు రాజులవంశములను; మర్దింతున్=సంహరింతును; భవద్భారమున్=నీబరువును; ప్రాయం ద్రోలుదున్=పోఁగొట్టుదును; మాయామానుషమూర్తినై=మాయవలన మనుష్యుఁడనుగా; పొడమి=పుట్టి.

సీ. క్రూరాసిధారావిదారితద్విపకుంభకూటముక్తాముక్తిగోస్తనములఁ
బటుగదాపాతనిర్భగ్నసైంధవశిరస్స్రవదస్రకుంకుమ[2]స్థాసకముల
శరలూనరథకేతు సౌవర్ణకింకిణీకుసుమగుచ్ఛచ్ఛటాగుంభనముల
ముసలమర్దితపదాతిసహస్రభూషానవీన రజ[3]పటీవేల్లనముల
తే. విజయలక్ష్మికి నైపథ్య విభవ మొసఁగి, చటులరోషకషాయితాశయవిరోధి
యూథమథనక్రియాహేతుయుద్ధకేళిఁ, దేలి నీకిత్తు నానంద[4]మే లతాంగి! 174

టీక. క్రూరాసి ... గోస్తనములన్-క్రూరాసిధారా=వాడియైనకత్తియంచుచే; విదారిత=నఱకఁబడిన; ద్విప=ఏనుఁగులయొక్క; కుంభ=కుంభస్థలములయొక్క; కూట=శిఖరములనెడి; ముక్తాముక్తి=ముత్యములచిప్పలచేనైన; గోస్తనములన్=నలువదిపేటల ముత్యాలహారములచేతను; పటు.....స్థానకములన్-పటుగదాపాత=బలిష్ఠమగు గదదెబ్బచే; నిర్భిన్న=పగులఁగొట్టఁబడిన; సైంధవశిరః=గుఱ్ఱముల తలలనుండి; స్రవత్=కాఁఁచుచున్న; అస్ర=రక్తమను; కుంకుమస్థాసకము లన్=కుంకుమపుఁబూఁతలచేతను; శర.....గుంభనములన్, శరలూన=బాణములచేఁ గొట్టఁబడిన; రథకేతుసౌవర్ణకింకిణీ=రథములజెండాలకుఁగల బంగారు చిఱుగంటలనెడి; కుసుమగుచ్ఛచ్ఛటాగుంభ నములన్=పూలగుత్తులగుంపుల కూర్పులచేతను; ముసల.....వేల్లనములన్-ముసలమర్దిత=ముసల మను నాయుధములచే మర్దింపఁబడిన; పదాతిసహస్ర=వేలకొలఁదిగనున్న భటులకు; భూషా=నగయైన; నవీనరజః=కొంగొత్తచమ్ము అనెడి; పటవేల్లనములన్=మేలిముసుఁగులచేతను; నైపథ్యవిభ వము=అలంకారసంపదను; ఒసఁగి=ఇచ్చి; చటుల.....కేళిన్=చలించుచున్న రోషముచే శత్రువులగుంపుయొక్క సంహారమునకు కారణమైన యుద్ధవిహారమున; లతాంగి!; ఏన్=నేను; నీకున్; ఆనందమిత్తున్=సంతోషమును గలుగఁజేయుదును. [శత్రువులను సంహరించి నీ బరువు తగ్గించెదననుట.]

---

1. చ. ద్భాగమున్. 2. చ. స్థానకములు. 3. చ. పటా. 4. క. మో లతాంగి. చ. మే లతాంగి.

వ. మత్కృతంబులు, మదీయరచితంబులు నగు నగణితాహవక్రీడనంబుల సక్రోధ విరోధివధం [1]బొనరించి తదీయకంఠనాళకరాళరుధిరధారాసారంబుల నీకుం దాపోపశమనంబొపాదించెదం బొప[2]కారి నిరసనంబు నాకు నవశ్యకృత్యం బగుట యెఱుంగవే! [3]యుత్తరంబగు భవదభ్భారంబు తొలఁగించుటయ కాదు సముత్పాదిత త్రిభువనోపప్లవంబగు పుండరీకతపోదహనవిహారంబు వారించు తలంపు నున్న యది యిన్నలువ యిప్పుడిట మున్న తన్నిమిత్తం బని పనివిన్న వాఁడ, యెన్నిక దినంబుల నిన్నియు శుభోదర్కంబు లయ్యెడు నని పుడమిపడఁతియడలు డిపి సగౌరవంబుగా వీడుకొలిపి [4]యప్పరమపురుషుం డంతర్ధానంబు నొందె; శతానందుండును సానందంబుగ యథాస్థానంబునకుం జనియె నిట్లు. 175

టీక. మత్కృతంబులు = నాచేఁజేయఁబడినవి; మదీయరచితంబులు = నాచేఁదొలుత కల్పింపఁబడినవి; ఆహవక్రీడనంబులన్ = యుద్ధపుటాటలందు; సక్రోధవిరోధివధంబు = కోపముతోఁగూడిన శత్రువుల సంహారమును; ఒనరించి = చేసి; తదీయ.....సారంబులన్ = వారిగొంతుకోవులందలి భయంకరమై ఎడతెగని రక్తధారలచే; తాపోపశమనంబున్ =నీ తాపము (వేఁడిమి) చల్లారుటను; ఆపాదించెదన్ = కలుగఁజేసెదను; పాపకారినిరసనంబు = దుష్టజనశిక్షణము; అవశ్యకర్తవ్యంబు = ప్రధానముగాఁ జేయఁదగినది; ఉత్తరంబగు = మిక్కిలి అధికమైన; భవదభ్భారంబు = నీబరువును; సముత్పాదిత త్రిభువనోపప్లవంబగు = పుట్టింపఁబడిన ముల్లోకముల యుపద్రవము కల; పుండరీకతపోదహనవిహారంబు= పుండరీకమహర్షి తపస్సువలనఁ గల్గిన చిచ్ఛయొక్క వ్యాప్తిని; వారించు = పోఁగొట్టు; ఇన్నలువ = నాలుగుమోములు గల యీ బ్రహ్మ; పనివిన్నవాఁడు = ఆజ్ఞానువర్తియై యున్నవాఁడు; ఎన్నికదినంబులన్ = లెక్కపెట్టఁదగిన రోజులలో - కొలఁదిదినములలోనే; శుభోదర్కంబులు = మేలుకలిగించునవి - సానుకూలములు; పుడమిపడఁతియడలు = భూదేవిదుఃఖమును; ఉడిపి = పోఁగొట్టి; వీడుకొలిపి = పంపి; అప్పరమపురుషుండు = ఆవిష్ణువు; శతానందుండును = బ్రహ్మయును.

ఆ. పుండరీకుతపము భూదేవిభారంబు, ఫలము నందఁజేయఁ దొలఁగఁద్రోయఁ
గోరి మర్త్యుఁడయ్యె శౌరి; పరార్థమై, పురుషవరులు వికృతిఁ [5]బొరయు టొప్పు. 176

టీక. శౌరి = విష్ణువు; మర్త్యుఁడు = మనుష్యుఁడు; పరార్థమై = ఇతరులకొఱకు; పురుషవరులు = మహాత్ములు; వికృతిన్ = వికారమును - మార్పును; పొరయుట = పొందుట; ఒప్పున్ = తగును. అలం. క్రమము, అర్థాంతరన్యాసము.

శ్రీకృష్ణావతారచరిత్రము

సీ. వసుమతీభారనిర్వాపణోద్యక్తుండు వర్ధితయాదవాన్వయపయోధి
దేవకీవసుదేవశేవధి నందమందిర[6]రసాలావాసపరభృతంబు
పూతనాప్రాణసంఘాతవాతూలాహి శకటాంగవిఘటనచటులబుద్ధి
సమదతృణావర్తసంవర్తసమవర్తి పాతితార్జునపాదపద్వయుండు
తే. వత్సహృత్సాయకం బభివ్యధితబకుఁడు, మర్దితాఘుండు కాళియమానభేది
నిష్ఠురానలపారణానైష్ఠికుండు, కృష్ణుఁ డాశ్రితలోకవర్ధిష్ణుఁ డలరు. 177

---

1. చ. బాచ. 2. చ. కార. 3. క. యుత్తరం. చ. యుత్తరంగం. ట. యంతరంగం. 4. క. ఫరమ. చ. యప్పరమ. 5. క. పొరయుఁ. 6. చ. సారసా.

టీక. వసుమతీ.....ద్యక్తుండు = భూభారమును తగ్గించుటయెడఁబ్రయత్నించువాఁడు; వర్ధిత.....పయోధి = యాదవకులవంశ మను సముద్రమును వృద్ధిఁబొందించువాఁడు - యాదవవంశ మను సముద్రమునకు చంద్రుఁడైనవాఁడు; దేవకీవసుదేవశేవధి = దేవకీవసుదేవులకు (తల్లిదండ్రులకు) నిధి యైనవాఁడు; నంద.....పరభృతంబు = నందుని యిల్లను తీయమామిడిచెట్టున నివసించు కోకిలము; పూతనా.....లాహి = పూతన (అను రాక్షసి) యొక్క ప్రాణవాయువులకు పాము; శకటాంగ... ...బుద్ధి = శకటాసురుని దేహమును విరుచుటయందు కదలాడు బుద్ధికలవాఁడు - శకటాసురుని సంహరించినవాఁడు; సమద.....సమవర్తి = మదించిన తృణావర్తుఁడను రాక్షసునికి ప్రళయమునందలి యముఁడైనవాఁడు; పాతితా.....ద్వయుండు = పడఁగొట్టఁబడిన రెండు తెల్లమద్దిచెట్లు కలవాఁడు - వత్సహృత్సాయకంబు = వత్సాసురుని హృదయమునకు బాణమైనవాఁడు; అభివ్యధితబకుఁడు = బకాసురుని బాధించి (చంపి)నవాఁడు; మర్దితాఘుండు = అఘాసురుని చంపినవాఁడు; కాళియమానభేది = కాళియుఁడను పాము గర్వము నడఁచినవాఁడు; నిష్ఠురా.....నైష్ఠికుండు = క్రూరమైన దవనలమును భక్షించునట్టి నియమము కలవాఁడు - ఆశ్రితలోకవర్ధిష్ణుఁడు = తన్నాశ్రయించిన ప్రజలకు వృద్ధిని కలుగఁజేయువాఁడైన; కృష్ణుఁడు = కృష్ణావతారము; అలరుఁ = ప్రకాశించును. అలం. పరికరము.

సీ. కనుగట్టి గాంగేయ[1]గర్భ డాఁగురుమూఁత లాడించె వత్సాపహరణవేళ
నాలకుందలఁ బ్రోవ శైల మెత్తెడి పూన్కిఁ గేలిమై కందుకక్రీడ సలిపెఁ
బాటించెఁ గంబాలయాఁట రాసక్రీడ నాభీరభీరుమధ్యాంకపాళి
వెలయించె [2]యక్షౌఘవిహరణం బలకాధిరాజకింకర శిరోరత్నరాజిఁ

తే. దన్ను బిల్లాడె నంగుష్ఠదళితసర్పతను సుదర్శనామవిద్యాధ[3]రేంద్ర
కఠినజఠరచ్ఛలమున నగ్రజుఁడుఁ దాను, నందసూనుండు బృందావనంబునందు.

టీక. నందసూనుండు = నందుని (పెంపుడు) కొడుకైన శ్రీకృష్ణుఁడు; వత్సాపహరణవేళఁ = దూడలను అపహరించుకొని పోయినపుడు; కనుకట్టి = ఇంద్రజాలవిద్య నుపయోగించి - మాయచేసి; గాంగేయగర్భుఁ = హిరణ్యగర్భుఁడగు బ్రహ్మను; డాఁగురుమూఁత లాడించెఁ = కన్నులుకప్పి ఆడు ఆటను ఆడించెను. [బ్రహ్మ యొకప్పుడు శ్రీకృష్ణునిఁ బరీక్షింపఁగోరి, మందలోని గోవత్సముల నన్నింటిని మాయముచేసెను; అపుడు శ్రీకృష్ణుఁడు తానే గోవులుగను, వత్సములుగను మాఱి బ్రహ్మను విభ్రాంతుని చేసెను.] ఆలమందలలఁ = గోగణమును; శైలము = గోవర్ధనపర్వతమును; కేలిమై=విలాసముగా; కందుకక్రీడసల్పెఁ = బంతియాఁట యాడెను - బంతివలె నా కొండను సునాయాసముగ నెత్తెననుట. [శ్రీకృష్ణుఁడు తన పూజ నాటంకపఱచెనని కోపించి దేవేంద్రుఁడు గొప్ప వానలను కురిపించి గొల్లలను బాధింపఁగా కృష్ణుఁడు గోవర్ధనపర్వతము నెత్తి, దానిక్రింద వా రందఱును సుఖముగా నుండునట్లు చేసి వానిని రక్షించెను.] రాసక్రీడఁ = రాసక్రీడయందు; ఆభీరభీరుమధ్యాంకపాళిఁ = గొల్లపడుచుల కౌగిలింతలయందు; కంబాలయాఁటఁ = స్తంభములనడుమ నాడు నాఁటను; పాటించెఁ = జరిపెను. ఈయాఁటయందు స్తంభములను గౌఁగిలించుకొనుట యుండుట నీతఁడు గోపస్త్రీల కౌఁగిళ్ళఁ దేలియాడెనని గ్రాహ్యము. అలకా.....రాజిఁ = అలకాధిపతియగు కుబేరుని సేవకుని శిరస్సునందలి రత్నములచే; యక్షౌఘవిహరణంబుఁ, వెలయించెఁ = కుబేరాశ్వమును ఆఁట నాడెను; నందసూనుండు = కృష్ణుఁడు - తానును, అగ్రజుఁడుఁ = బలరాముఁడును; బృందావనంబునందుఁ; అంగుష్ఠ.....తనుఁ = కాలిబొటనవ్రేలితోఁ జిమ్మఁగొట్టఁబడిన పాము దేహము కలవాఁడైన; కఠినజఠరచ్ఛలమునఁ = కఠినమైన దేహము మిషతో తన్ను బిల్లాడెఁ = తన్నుబిళ్ళయను నాట నాడెను. [తనుపైకివచ్చిన సుదర్శనుని సంహరించెననుట.]

---

1. ట. గర్భుఁడు గడమూత. 2. చ. నక్షౌఘ. 3. చ. రేంద్ర.

ఈ మొదఁ జెప్పఁబడిన దాఁగిలిమూఁత, బంతియాఁట, స్తంభాలయాఁట, సొగటాలయాఁట, తన్నుబిళ్ళాఁట పిల్లలు చిన్నతనమున నాఁడునట్టివి.

శ్రీరాధాదేవీచరిత్రము

వ. ఇవ్విధంబున నమ్మధుకైటభవిరోధి మాయామానుషవిగ్రహంబు నంగీకరించియు నమానుషంబులగు విక్రమవిశేషంబులం బ్రవర్తించుచుండె నంత నఁట మున్న [1]యవ్వోన్ను నకు మనఃప్రీణనంబుఁ గావింపం దలంచి విరించి నిఖిలభువనమోహినియగు నొక్కశక్తిం [2]బుట్టించుటయు నమ్మత్తకాశిని తదాదేశంబున నందు [3]మఱంది యగు శతగోపుం డను గోపాలునకుం గూరిమిపుత్రియై పెరుగుచుండె నంత దంతావళమరాళశిఖావళగమనంబుల గమకంబు దమకుం దొడ వగుచు నిగుడు నడవడులం బెడంగారి బంగారంపుమెట్టకెందమ్ములకు నెత్తురుంబొత్తుచుట్టంబులనంజూపట్టు చిగురుటడుగులును; దారల[4]గారవంబును, ముత్తియంబుల[5]క్రొందళుకును, [6]జంద్రమండలంబు నఖండలావణ్యంబును నేవగించు చరణ[7]నఖరముకురంబులును; మకరధ్వజశరధిశాలిగర్భగోపుచ్ఛకాహళాసందర్భంబులసౌభాగ్యంబు నావరించుచిఱుతొడలును; [8]వలుదతనంబులు సలపందనంబులఁ [9]నిద్దంపుఁదనంబులు తద్దయుం గలిగి కరికరాకారంబులై కరభనిభంబులై కనకకదళీమృదులంబులునైన పెందొడలును;కరటిశిరఃకఠినంబును రథాంగరమాధురంధరంబును [10]బులినఘనంబు నగు జఘనంబును;[11]నావర్తవర్తులంబును,నితాంత[12]పున్నాగలతాంతకాంతంబును నతిగంభీరంబు నగు నాభిసరోవరంబును;[13]నసితబిలేశయ[14]జాలకంబునకు నేలికయై, చలిచీమచాలునకుం బోలికయై, శైవాలవల్లికిం దల్లియై చెలువారు నూఁగారును; [15]నాగడపలం గడచివై చి వీచీరేఖలం బోఁద్రోచి కుసుమనారాచుకేళాకూళింగల జాళువా[16]సోపానంబులఁ బ్రతిఘటించు త్రివళి[17]విభాగంబును; [18]గమలకోరకకనకకలశకరికుంభప్రముఖంబు[19]లగు నుపమాద్రవ్యంబుల క్రొవ్వడంచి[20]పంచారించి పిక్కటిల్లి పెరిగి నిక్కి కక్కసించి కవజక్కవలఁబెక్కువలలంబెట్టుచుఁ [21]జూపట్టి దోర్దూలకూలంకషంబులగు కుచలికుచంబులును; [22]బ్లక్షపల్లవవల్లభంబును [23]జవేట పుటపరిస్ఫుటంబును నగు వేదీమధ్యనిభమధ్యంబును; ఫణిఫణాఫలకభాసురంబులును [24]దాంబూలీవళితరుణంబులునునై నిగనిగనిపసిండి[25]తగడుందెగడు కరమూలంబులును; [26]గందర్ప[27]కళలచెన్నునం బూవుఱెత్తులయొత్తున సోగతీగలబాగున

---

1. చ. వెన్నునకు. 2. క.బుత్తెంచు. చ. బుట్టించు. 3. చ. నురంది. 4. క. గౌరవ. చ. గారవ. 5. చ. క్రొత్తళుకు. 6. క. చంద్ర. 7. క. నఖ. చ. నఖర. 8. చ. లో ఇది మొదలు 'తొడలును, వఱికులేదు. 9. క. నిద్దంపు. 10. క. పులిన. 11. క. ఆవర్త. 12. చ. 'పున్నాగలతాంత' లేదు. 13. క. అసిత. 14. ట. జాలకం. క. బాలి. 15. క. ఆగడపు. చ. నాగడపు. గదియవై చి). శ. ర. 16. క. సోబనంబు. చ. సోపానంబు. ట. శోభనంబు శ. ర. సోపనం. సూర్య. 17. క. విభాగంబులును. చ. భాగంబును. 18. క. కమల. 19. చ. లకు. 20. క. పచారించి. చ. ట. పంచారించి. 21. క. పట్టు. 22. క. ప్లవ. 23. క. చపేట. 24. క. తాంబూలీ. 25. చ. ట. తగటుం. 26. క. కందర్ప. 27. కశల. చ. ట. కళల. క.

[1]బుజగలిగిన[2]బుజంబులును ; [3]గలువఱేకులచెలువున జోకమీఱు వాలారు కొనగోరులును; [4]బవడంపు జివురులపగిదిఁ గల రక్తాంగుళిప్రవాళంబులునుం గలిగి నెత్తు రుట్టివడు కరతలంబులును ; [5]గంబు [6]బిబ్బోకాపహాంబును [7]గ్రముక[8]ఫల కమనీయంబును [9]గోమలాంశుమత్కపోలముకుళమోహనంబు నగు కంధరాభోగం బును ; సమ్మిశ్రవటఫలద్వయశోభాద్వైతనిబిడం బగు చిబుకంబును ; [10]జక్కఁజల ధిక్కరించి తేనెలంబోనాడి చెఱకురసంబుల నిక్[11]సించుచు మధురిమ నమరు సధర బంధుజీవప్రసూనంబును; మొల్లలనుల్లసంబొడి యాణిముత్తియంబుల నుత్తరించి సుధాబిందువులఁ బలువరుసల[12]సరసంబులాడు పలువరుసయు; సంధ్యారాగరంజితం బగు కళారాజరేఖపొత్తు వడయు నుత్తరోష్ఠపుటంబును; [13]బరిస్ఫుటనాసికా సుగంధనిశ్శ్వాసధారాధోరణీనిశిత మార్గంబునుంబోని యయ్యార్ధోష్ఠబింబ ఫలంబుమీఁది నిమ్నభావంబును; సూనసాయకుదోనివిల్లును [14]బల్లవకరవాలు లాంగలాయుధంబును సామివికసిత [15]చంపకకోరకంబును నువ్వుఁబువ్వును నవ్వుచు నివ్వటిల్లు నుల్లఘీతనాసికాశిఖరంబును; [16]సితమయూఖరేఖాసఖంబగు నొసలును ; నింబకిసలయంబుల [17]కపనయం బొందించు ముక్కును; నరంటి[18]మొక్క మొదలి యాకుఱెక్కలనెక్కసక్కెంబుసేయుచుఁ గాయజు[19]సింగిణులవంగడంబగు నెల వంక కన్నుబొమలకొమలును ; [20]జకోరంబుల ప్రకారంబును జేరలతీరును సార సంబుల[21]దారసంబును మీలమేలును మెఱిపులయొఱిపును మరుతూపులకోపును నుత్పలంబులయొప్పును [22]గైరవంబుల [23]గౌరవంబును నేణనేత్రంబులవైచిత్రియు విసూత్రితంబులు గావించి [24]మించి శ్రవణపుటకూపపతయాళువులగు విలోల విలోచనంబులును ; దర్పణంబులదర్పంబును సరోజంబులయోజయు సుధాకల శంబులవిలసనంబును నంబు[25]రుహబింబంబు మదంబునుం బోషించియు నశేషకళా కలాపపాణింధమస్వరభాస్వరంబగు వదనవలయంబును ; శ్రీకారంబులజోకయుఁ దొమ్మిదింటిలెక్కలయొమ్మికయు మోదుగువిరులసిరు[26]లును [27]బోసరించి వాసివడ యు శ్రుతిశష్కులికలును; నిష్కలంకంబులై నిబిడంబులై నిద్దంబులై [28]నీరంధ్రం బులై నీలంపుగుంపులసొంపు లామతించు మంచినెఱికురులునుం గలిగి వలరాజు నెత్తపలక * తమకునం గనుపట్టు వీఁపున నేపారి యాపారిజాతామోదమేదుర విలాసంబుల [29]భాసిల్లు వెండియు. 179

---

1. చ. భుజ. 2. భుజం. 3. క. కలువ. 4. క. పవడం. 5. క. కంబు. 6. చ. బింబోకా 7. క. క్రముక. 8. క. తరు. చ. ఫల. 9. క. కోమలాం. 10. క. చక్కఁఱి. 11. చ. సించుచు. 12. సరసంబొడుం. చ. ట. సరసంబులాడు. 13. క. పరి. 14. క. పల్లవ. 15. చ. చన్నక. 16. చ. శీత. 17. చ. ట. కపసలం. 18. ట. మొగ్గ. 19 చ. సింగిణివంగడం. 20. క. చకోరం. 21. చ. ట. గౌరవంబును. 22. క. కైరవం. 23. చ. గారవంబును. 24. క. మించు. చ. ట. మించి. 25. చ. రుహంబుమ. ట. బింబంబుమ. క. బింబంబులమ. 26. చ. లను. 27. బ్చోస. 28. చ. లో. లేదు. * శ. ర. తమకు. సూర్య. తళుకు. 29. క. భాసిల్లె. చ. భాసిల్లు.

టీక. అమ్మధుకైటభవిరోధి = మధు, కైటభు లను రాక్షసులకు పగవాఁడగు విష్ణువు; మాయా మానుషవిగ్రహంబుల్ = మాయచేనైన మనుష్యశరీరమును; అమానుషంబులగు = మనుష్యుల కతీతము లగు; అఁటమున్న = అంతకుఁబూర్వమే - అతని యమానుషచర్యలకు ముందుగనే; అవ్వేన్నునకున్ = ఆ విష్ణువునకు; మనఃప్రీణనంబు = మనస్సంతోషమును; విరించి = బ్రహ్మ; నిఖిలభువన మోహిని=సమస్త లోకములను మోహింపఁజేయునది; శక్తిన్ = స్త్రీదేవతను; అమ్మత్తకాశిని = ఆ యుత్తమవనిత; తదాదేశంబునన్ = ఆ బ్రహ్మాజ్ఞవలన; [ఇఁకమీఁద రాధయొక్క యవయవములు వర్ణింపఁబడును.] దంతావళి.....గమకంబు = ఏనుఁగులయము, హంసలయము, నెమిళ్లయము నడకల మనోజ్ఞత; తొడవు = అలంకారము; నిగుడు = వ్యాపించు; నడవడులన్ = గమనములచే; బెడంగారి = అందము నిచ్చి; బంగారంపుమెట్టకెందమ్ములకున్ = నేలపైఁబుట్టిన బంగారుపద్మములకు; నెత్తురుంబొత్తుచుట్టంబు లనన్ = రక్త సంబంధముగల.మిక్కిలిదగ్గఱి (సోదర సంబంధ) బంధువులా! యనురీతిని; చిగురుటడుగులును = చిగుళ్ల వంటి పాదములును; [రాధిక పాదములు చిగుళ్లవలెను బంగారుపద్మములవలెను ఉన్నవనియుఁ, ఆమెనడక గజాదుల నడకతోఁబోలి యున్నదనియు భావము] తారల గారవంబును = నక్షత్రములగొప్పతన మును; ఏవగించు = అసహ్యపడు - తిరస్కరించు; చరణనఖరముకురంబులును = అద్దములవంటి [నిగనిగ లాడు] కాలివ్రేళ్లును; [ఆమెకాలివ్రేళ్లు చుక్కలను, ముత్యములను, చంద్రబింబమును, అద్దమును పోలి యున్నవని భావము.] మకర...సౌభాగ్యంబున్, మకరధ్వజశరధి=మన్మథుని యమ్ములపొది; శాలిగర్భ = వరిపొట్ట; గోపుచ్ఛ=ఆవుతోఁక; కావళ్ళా=బొకా; వీనిసందర్భంబుల=కూర్పులయొక్క సౌభాగ్యంబున్ = చక్కఁదనమును; ఆవరించు=ఆక్రమించుకొన్న; చిఱుతొడలును=పిక్కలును; [రాధికపిక్కలు మన్మథుని యమ్ములపొది మొదలగువానివలెనున్నవనుట] వలుదతనంబులున్ =లావుగా నుండుటలును; సలపందనము లున్ = నిద్దంపుఁదనములు - నున్నగానుండుటలును; తద్దయున్ = మిక్కిలి; కరికరాకారంబులై = ఏనుఁగుతొండములవలె నున్నవయి; కరభనిభంబులై = మనికట్టుమొదలు చిటికెనవ్రేలిమొదటిదాఁకఁగల చేతి వెలుపలిభాగముతో సమానములయి; కనకకదళీమృదులంబులునైన = బంగరుటనఁటిబోదెలవలె మృదువులైన; పెందొడలును = తొడలును; [ఆమెతొడలు లావై, ఇంపై, నునుపుగలవై, ఏనుఁగు తొండములను, బంగారుటనఁటిబోదెలను పోలుచున్నవని భావము.] కరటిశిరఃకఠినంబును = ఏనుఁగు తలవలె కఠినముగ నున్నదియును; రథాంగరమాధురంధరంబును=చక్రమువంటి చక్కదనము కలదియును; పులినఘనంబును = ఇసుకతిన్నెవలె పెద్దదియు; జఘనంబును = పిఱుఁదును; [ఆమెపిరుదులు చక్రమువలె గుండ్రనై, ఇసుకతిన్నెలవలె పెద్దవై, ఏనుఁగుతలలవలె గట్టివై యున్నవనుట.] ఆవర్తవర్తులంబును=సుడివలె గుండ్రమైనదియు; నితాంతపున్నాగలతాంతకాంతంబును = లోకోత్తరమైన పొన్నపువ్వువలె మనోహరమైనదియును; ['పున్నాగలతాంతకాంతంబు = పువ్వువంటి మనోజ్ఞత కలది' అని పూర్వటీక.] అతిగంభీరంబు = మిక్కిలి లోతైనది; నాభిసరోవరంబును = సరస్సువంటి బొడ్డును; [రాధికనాభి సరస్సువలె లోఁతయి, సుడివలె గుండ్రనయి, పొన్నపువ్వువలె మనోజ్ఞమై యున్నదనుట.] ఆసితబిలేశయజాలకంబునకున్ = నల్లనిత్రాచుపాముపిల్లకు; ఏలికయై = పాలకమయి - సమానమై; చలిచీమలచాలునకున్ = చలిచీమలబారునకు; శైవాలవల్లికిన్ = నాఁచుతీగకు; తల్లియై = సమానమై; [ఆమె నూఁగారు నల్లత్రాచుపిల్లవలెను, చలిచీమలబారువలెను, నాఁచుతీగవలెను అందముగా నున్నదనుట.] ఆగడపలక్, గడచివైచి = దొంతిమబ్బులను త్రోసిపుచ్చి - తిరస్కరించి - [వానితో సమానమై]; వీచీరేఖలక్ =అలలవరుసలను; పోఁద్రోచి = తిరస్కరించి - సామ్యమును పొంది; కుసుమనారాచుకేళాకూళింగల = మన్మథుని క్రీడాసరస్సునందుఁగల; జాళువాసోపానంబులక్ = బంగారుమెట్లను; ప్రతిఘటించు= ఎదిరించు - పోలు; త్రివళీవిభాగంబును = కడుపుమీఁది మూఁడు మడతలును; [రాధాదేవివళిత్రయము దొంతిమేఘములను, అలలను, క్రీడాసరస్సునకుఁగల బంగారుమెట్లను పోలి యున్నదని భావము.] కమల.....ప్రముఖంబులు, అగు = తామరమొగ్గలు, బంగారుకలశములు, ఏనుఁగుకుంభస్థలములు

మొదలగు; ఉపమాద్రవ్యంబుల గొవ్వు = సరిపోల్చువస్తువుల గర్వమును; ['పచారించి = వ్యాపించి'అని పూర్వటీక.] పంచారించి = కుదురునిండి నెలవుకొని; పిక్కటిల్లి = కదిసి; కక్కసించి = బాధించి; కవజక్కవలక్ = చక్రవాకపక్షిద్వంద్వమును; పెక్కు వలలక్, పెట్టుచుక్ =చాల వలలలో చిక్కుకొను నట్లు చేయుచు - బాధించుచు; చూపట్టు = కినఁబడు; దోర్మూలకూలలకషంబులగు = చంకలవఱికును వ్యాపించియున్న; లికుచకుచంబులును = గజనిమ్మపండ్లవంటి స్తనములును; [రాధస్తనములు తామర మొగ్గలు, బంగరుకుండలు, ఏనుఁగుకుంభములు, చక్రవాకములు, నిమ్మపండ్లు అనువానిని పోలి కుదురు నిండి చంకలవఱికు వ్యాపించి వ్యామగ్రాహ్యములై యున్నవనుట.] పల్లవపల్లవవల్లభంబును = జువ్విచిగురు వలె మనోహరమును; చపేటపుటపరిస్ఫుటంబును = చాఁచినవ్రేళ్లుగల అఱచేతిలోభాగమువలె ప్రకాశించునదియును; వేదీమధ్యనిభమధ్యంబును = యజ్ఞవేదికయొక్కనడిమిభాగముతో సమమగు నడుమును; ఫణిఫణాఫలకభాసురంబులును = పలకవంటి పాముపడగలవలె ప్రకాశించునవియుఁను; తాంబూలీదళతరుణంబులును = లేతమలపాకులవలె లేఁతవియు - అందమైనవియు; నిగనిగని = నిగనిగలాడు; పసిండితగడుక్ = బంగారు రేకును; తెగడు = తిరస్కరించు - పోలిన; కరమూలంబులును = కక్షచంకలును; [ఆమెకక్షలు పాముపడగలవలెను, తమలపాకులరీతిని, బంగారురేకులవలెను ప్రకాశించుచున్నవనుట.] కందర్పకశలచెన్నుక్ = మన్మథునికొరడాలరీతిని; పూవుటెత్తులయెత్తుక్ = పూలసరములవిధమునను; బుజ, గలిగిన = వట్రువతనము కలిగిన; జోకమీఱు = ఎక్కువ అందముగానుండు; వాలారుంగొనగోరులును=వాఁడియైనకొనలుగల గోళ్లును; రక్తాంగుళిప్రవాళంబులుక్ = ఎఱ్ఱనివ్రేళ్లను చిగుళ్లు; నెత్తురుట్టిపడు = నెత్తురుగ్రక్కుచున్న - ఎఱ్ఱనైన; కరతలంబులును = అఱచేతులును; కంబుబింబోష్ఠకావహంబును = శంఖమునకు అనాదరము కలిగించునదియును - శంఖమును తిరస్కరించునదియును; ['శంఖమునకు అందమును గలిగించునదియును' అని పూర్వటీక.] క్రముకఫలకమనీయంబును = పోఁకకాయవలె అందమైనదియును; ['క్రముకతరుకమనీయంబు=పోఁకమ్రానిమనోహారత్వము కలది'అనిప్రాఁతటీక] కోమలాంశుమత్పాలాముకుళమోహనంబు = మృదువైన యరఁటిమొగ్గవలె చక్కనైనదియును; కంధరాభోగంబును = మెడయొక్క పరిపూర్ణతయును; సమ్మిశ్ర.....నిబిడంబు, అగు = కలిసి - చేరియున్న రెండు మట్టిపండ్ల చక్కఁదనముచే దట్టమైనదగు; చిబుకంబును = గడ్డంబును; మధురిమక్, అమరు = తియ్యదనము కల; అధరబంధుజీవప్రసూనంబును = మంకెనపువ్వువంటి పెదవియును; మొల్లలక్ = మల్లెపువ్వులను; ఉల్లసంబాడి = పరిహసించి; ఆణిముత్తియంబులను = గుండ్రనిముత్యములను; ఉత్తరించి = దాటి-మీఱి; సుధాబిందువులక్ = అమృతపుఁజినుకులను; పలునరసులక్ = అనేకములగు బావ, మామ, మొదలగు వావుల చేత; పలువరుసయు = దంతపంక్తియును; సంధ్యారాగరంజితంబగు = సాయంకాలపు టెట్టినికాంతిచే రంగుపూయఁబడిన; కళారాజరేఖపొత్తు = కళామాత్రపుపూపుగల చంద్రుని స్నేహమును - చంద్రుని పోలికను; పడయు = పొందు; ఉత్తరోష్ఠపుటంబును = మీఁదిపెదవియుఁను; పరిస్ఫుట.....మార్గంబునుంబోని = స్పష్టముగ నున్న ముక్కునుండి వచ్చు సువాసనతోడి యూర్పులవ్యాపనమునకు సమర్థమైన దారివలెనున్న; ['మంచివాసనతోడి యూర్పుల ప్రసరణముయొక్క అడ్డములేని చుఱుకుగల దారి'అని పూర్వటీక.] అయ్యూర్ధ్వోష్ఠబింబఫలంబుమీఁది = దొండపండువలెనున్న ఆ మీఁదిపెదవిపైనున్న; నిమ్నభావంబును = పల్లమును; సూనసాయకు దోనివిల్లును = మన్మథుని అల్పమైన ధనుస్సును; పల్లపకరవాలు = చిగురు కత్తిగాఁ గల మన్మథునియొక్క; లాంగలాయుంధంబును = పుష్పాయుంధంబును; సామివికసితచంపకకోరకంబును = సగమువిచ్చిన సంపంగిమొగ్గను; నివ్వటిల్లు = అతిశయించు; ఉల్లక్షితనాసికాశిఖరంబును = మీఁదికి నిక్కిన ముక్కుమొనయును; సితమయూఖరేఖాసఖంబు = చంద్రరేఖతో సమానమైనది; నింబకిసలయంబులకుక్ = వేపచిగుళ్లకు; అపనయంబు = తోసివేయుట - తిరస్కారము; ఎక్కసక్కెంబుసేయుచుక్ = పరిహసించుచు; కాయజు సింగిణులవంగడంబు = మన్మథుని విండ్ల వంశము; నెలవంకకన్నుబొమలకొమలును = చంద్రవంకలవలెనున్న కన్నుబొమలచివఱులును;

సారసంబులదారసంబును = సారసపక్షుల అతిశయమును - గొప్పతనమును; మెఱిపులయొఱిపు = మెఱిపుల యందమును; మరుతూపులకోపు = మన్మథబాణముల విధమును; ఏణనేత్రంబులవైచిత్రియుఁ = జింకకన్నులచమత్కృతియును; విసూత్రితంబులు = సూత్రములు లేనివి - విఘటిత్రములైనవి - ఒక ఏర్పాటు లేనివి; శ్రవణపుటకూప పతయాళువులగు=చెవులను నూఁతులందు పడు స్వభావముకల; దర్పణంబుల దర్పంబును = అద్దముల గర్వమును, ఓజయుఁ = విధమును; సుధాకలశంబుల = అమృతభాండముల; విలసనంబును=చక్కఁదనమును; (పెదవులందు సుధ యుండుటచే ముఖము అమృతకలశముతోఁ బోల్పఁబడెను.) అంబురుహబింబంబుమదంబును = చంద్రబింబముగర్వమును; అశేష.....భాస్వరంబగు = సమస్తకళాసమూహమును అలపించు వాద్యముయొక్క స్వరముచే ప్రకాశించునట్టి; ["పాణింధమము = ఢోఁదుతిత్తి" అని పూర్వటీక.] వదనవలయంబును = గుండ్రనిముఖమును; జోక = విధము; ఒమ్మికయుఁ = అందమును; పోసరించి = పోత్రరించి - అతిశయించి; వాసివడయు = అందము పొందిన; శ్రుతిశష్కులికలును = చక్కిలములవంటి చెవులును; నిష్కలాంకంబులై = లోపము లేనివై; నిబిడంబులై = నింపుకలిగినవై; నిద్దంబులై = నునుపుగలవయి; నీరంధ్రంబులై = సందులేనివై; నీలంపు గుంపులసొంపులు = ఇంద్రనీలముల మొత్తముల యందములను; ఆమతించు = పూజించునట్టి-పోలునట్టి; నెఱికురులుఁ = నొక్కులుగలజుట్టును; వలరాజునెత్తపలక తలకునఁ = మన్మథుని సొగటాల పలక విధమున; వీఁపునఁ = వీఁపుతోను; ఏపారి = అతిశయించి; ఆ పారిజాతామోద = పారిజాతము వంటి పరిమళముగల యా రాధిక; మేదురవిలాసంబులఁ = అతిశయించిన విలాసములతో; భాసిల్లెఁ = ప్రకాశించెను. [ఇచట 'ఆమోదమేదుర=పరిమళాతిశయముయొక్క'అని పూర్వటీక.అది ఆననుగుణము.]

ఆ. వివిధయువతికోటి వేమఱు సృజియించి, యవ్వధూటిఁజేయ నజుఁడు తలఁచి
కేలుదోయిఁ గడుగ వ్రేళ్ళులతుద నంటు, జలకణంబులేమొ సతి[1]నఖాళి. 180

టీక. అజుఁడు = బ్రహ్మ; వేమఱు = పెక్కుసారులు; వివిధయువతికోటిఁ = పెక్కురకముల స్త్రీలగుంపును; సృజియించి = సృష్టిచేసి - (ఆమోదనే); అవ్వధూటిఁ = ఆ రాధాదేనివి; కేలుదోయిఁ = రెండు చేతులను; సతినఖాళి = రాధవ్రేలిగోళ్లు; అలం. ఉత్ప్రేక్ష.

తే. అంబుజానన పెందొడ లరఁటు లగుట, [2]వానఁ గలిగిన లావణ్యసూనభరము
వలనిపైరేకు లొక రెండు వ్రాలి బోర,గిలఁబడినరీతి మ్రోఁగాళ్ళు లలరు సతికి. 181

టీక. అంబుజాననపెందొడలు = రాధాదేవియొక్క ఊరువులు; అరఁటులగుటఁ = అరఁటి బోదెలగుటచేత; వానఁ = వానినుండి; కల్గిన = పుట్టిన, లావణ్యసూనభరమువలనిపైరేకులు = లావణ్యమను పూగుత్తియందలి దళములు; మ్రోఁగాళ్ళులు = పాదములమీఁదిభాగములు. [ఇచట 'వానఁగలిగిన' అనుటఁబట్టి వానవలన అరఁటులు పుష్పించు నను నర్థమును ధ్వనితమగుచున్నది.] అలం. ఉపమ, రూపకము.

క. మదిరాక్షీజంఘ లంగజు, గదబగు [3]నూహింపఁగావు కాహళు[4]లైన
[5]న్నదుకువడక [6]గిపెట్టక, పదను దివిసి రాగిదేఱి పలుకకయున్నే. 182

టీక. మదిరాక్షిజంఘులు = మదమును కలిగించు - మోహింపఁజేయు చూపులుకల రాధయొక్క పిక్కలు; అంగజుగదలు, అగుఁ = మన్మథుని గదలయి యుండును; ఊహింపఁ = ఆలోచింపఁగా; కాహళులు, కావు = బాకాలు కాఁజాలవు; ఐనఁ = బాకాలయి యుండినయెడ; అదుకు

---

1. ట. సఖాళి. 2. క. దాన.చ. వాన. 3. చ. నూయింప. 4. చ. ట. లై తే. లలియేనడుగు. శ. ర. ళి. చ. నదుకు. 6. చ. ని. ట.గ్గిపెట్టక.

వడక = ఆతుకులు లేక; గీపెట్టక = ధ్వనిచేయక; పదను దివిసి = పరిపాకదశను సారమును ఆకర్షించి; రాగదేఱి = ఎఱుపెక్కి, అనురాగమును పొంది; పలుకకయుండ్నే = (స్వరములను) పలుకకుండునా?

కాహళులు పదనున పడుటకు ఆతుకులు పడును - గీనును; రాగిదేఱునట్లు చేయఁబడును. ఈ రాధికజంఘులకు ఆతుకులులేవు; ఇవి గీపెట్టవు. అయినను పరిపాకదశను పొంది, ఆకర్షణీయములై యున్నవని భావము. అలం. రూపకము, వ్యతిరేకము.

తే. కరికరంబులు త్వగ్దోషకల్మషంబు, నపనయింపంగ సతియూరులై పొడమియుఁ
బుష్కరంబులతగులంబు బూనెఁ [1]జరణ,దంభమునఁ; బూర్వవాసన† తలఁగు నెట్లు?

టీక. కరికరంబులు = ఏనుఁగుతొండములు; త్వగ్దోషకల్మషంబున్ = చర్మమునందలి కాఠిన్యమను పాపమును (లేక - చర్మమునందలి దోషమైన నలుపును); అపనయింపంగన్ = పోఁగొట్టుకొనుటకయి; సతియూరులై = రాధయొక్కతొడలయి; పొడమియున్ = పుట్టియును; చరణదంభమునన్ = పాదములను నెపమున; పుష్కరంబులతగులంబున్ = పుష్కరములతోడి - (తామరపూవుల తోడి) సంబంధమును పొందెనని యూరుపక్షమునను, తొండముచివఱిగల యంగములయొక్క సంబంధమునని తొండములపక్షమునను అర్థము; పూనెన్ = పొందెను - వహించెను. పూర్వవాసన నెనుకటి జన్మపువాసన; తలఁగుట, ఎట్లు? = ఎట్లు తొలఁగిపోఁగలదు? అలం. విషమము. అర్థాంతరన్యాసము.

తే. బిసరుహాననకటిసీమ పృథివి యగుట
నిక్క; మటుగాకయున్నఁ బై నెలవుకొనునె?
కాంచియును మధ్య మాయయుఁ గ్రమ్రనాభి
లక్ష్మియును ద్వారవతియు సలక్షణముగ. 184

టీక. బిసరుహాననకటిసీమను = పద్మముఖియైన రాధయొక్క మొల; పృథివి = భూమి; పైన్ = దానిపైభాగమునందు; కాంచియును = (భూమిపక్షమున) కంచియనుపట్టణమును, (కటిపక్షమున) మొలనూలును; మధ్యమాయయున్ = (భూ. ప.) మధ్యమున హరిద్వారక్షేత్రమును, (క. ప.) మాయయైన ఆకాశరూపమైన నడుమును; క్రమ్రనాభి లక్ష్మియును = (భూ. ప.) చక్కని నడిమిభాగపు శోభయును, (క. ప.) చక్కని బొడ్డుయొక్క అందమును; ద్వారవతియున్ = (భూ. ప.) ద్వారకయను పట్టణమును, (క. ప.); ద్వారముకలదియు సలక్షణముగన్ = బాగుగ; నెలవుకొనునె? = స్థిరమయియుండునా? అలం. రూపకము, కావ్యలింగము.

తే. సకియనాభియముననుండి జవ్వనంపు, బాలకృష్ణుండు వెడలింప బయలుపడిన
కాళియఫణీంద్రుఁ డేమొ రోమాళి మధ్య,విష్ణుపదమున [2]కణఁగినవిధముగలిగె.

టీక. వెడలింపన్ = తఱిమివేయఁగా; బయలుపడిన = బయటకు వెడలిన; కాళియఫణీంద్రుఁడేమొ! కాళియుఁడను పామోయేమో! రోమాళి = నూఁగారు; మధ్యవిష్ణుపదమునకున్ = నడుము అను నాకాశమునకు; విష్ణువుయొక్క పాదములకు; అణఁగినవిధము = లొంగినరీతి-నమస్కరించు పద్ధతియు; కలిగెన్ = ఏర్పడెను. అలం. రూపకము, ఉత్ప్రేక్ష.

భా. మానవతీలలామతనుమధ్యమ మన్ గజవైరి కుల్క త
ద్ధ్యానమరున్మదావళము యౌవనపుంబొదరిల్లు దూఁగఁ [3]బై
గానఁగవచ్చుకుంభములు కావుగదా కుచకుంభయుగ్మకం!
బౌ; నటులైన వల్లభ[4]నఖాంకుశరేఖలు [5]గల్గు మీఁదటన్. 186

---

1. క. చరణ. †నఁదలఁగు. సూర్య.2. చ. నడిగి. డ. కడగిన. 3. క. గా. చ. ట. బై. 4. చ. నఖాంకుర. క. గల్గి. క. నణఁగి. ట. నఖాంకుశయోగ్యతగల్గు. 5. క. మీటగున్. చ. ట. మీఁదటన్.

కటీ. మానవతీలలామతనుమధ్యమమ్మ = రాధికయొక్క సూక్ష్మమైన (సన్నని) నడుము అను; గజవైరికిన్ = సింహమునకు; [మధ్యమునకు సింహసామ్యము కవిసమయసిద్ధము.] ఉల్కి = భయపడి; తద్యానమరున్మదావళము = ఆమె గమన (నడక) మను దేవతలయేనుఁగు - ఐరావతము; యౌవనపుంబొదరిల్లు = యౌవనమనెడి పొదరుటింటిని; దూఱి = ప్రవేశింపఁగా-అందు దాఁగుకొనఁగా; కుచకుంభయుగ్మకంబు=కుంభమువంటి స్తనములు; వైరి=(ఆమోఁదగా)ఆమోఁదుగా-బయటికి; కానఁగవచ్చు= కనఁబడుచున్న; కుంభములు, కావుగదా! = (ఏనుఁగు) కుంభస్థలములేమో! పోక = అగును - అవి కుంభస్థలములే; అటులైనన్ = అట్లగుటవలన; మోదటన్ = ముస్తుందు; వల్లభనఖాంకుశరేఖలు = ప్రియునియొక్క గోళ్లనెడి యంకుశముల చిహ్నములు - నఖక్షతములు; కల్గున్; ఆలం. రూపకము.

తే. వలలు లావణ్యవారిధివలన నిగుడు, వీచిలతికలు కాఁబోలు వెలఁదికేలు
విపులకంకణమంగుళివిద్రుమంబు, మత్స్యరేఖాంకితము నగు మహిమకలిమి. 187

టీక. వెలఁదికేలు = రాధయొక్కహస్తములు; వరలు = ప్రకాశించు; లావణ్యవారిధివలనన్ = తళుకుదనమను సముద్రమునుండి; నిగుడు = వ్యాపించు - పుట్టు; వీచిలతికలు, కాఁబోలున్ = తీగలవంటి అలలు కాఁబోలును; విపులకంకణము = విస్తారమగు జలకణము; గొప్పదైన చేతికడియమును; అంగుళీవిద్రుమంబున్ =వ్రేళ్లను పగడములును; ['విద్రుమంబు = చిగురు, పగడము' అని పూర్వటీక. ఇట చిగురు అప్రసక్తము.] మహిమ, కలిగి; మత్స్యరేఖాంకితమున్ = చేపలచాలు (వరుస)తోగూడినది, చేప రేఖలతోఁగూడినదియును. అగున్; ఆలం. ఉత్ప్రేక్ష, ఉపమ.

తే. ముదితకరమూలముల యొప్పు మ్రుచ్చిలించి
యీకయుండిన నొక్కొక్క నాళీకభవుఁడు
[1]ఫణిగణంబులఁ దదోభగపద్మరాగ
యోగమున జాలు మోపించుచున్న వాఁడు. 188

టీక. ముదితకరమూలములయొప్పున్ = రాధయొక్క చంకల చక్కదనమును; మ్రుచ్చిలించి = (కర్త - ఫణిగణము) దొంగిలించి; ఈయకుండిననొక్కొక్క! = ఈయకపోవటచేతఁగాబోలును; నాళీకభవుఁడు = బ్రహ్మ; ఫణిగణంబులన్ = పాములగుంపులచేత; తదోభగపద్మరాగయోగమునన్ = వాని పడగలయందు మణులు కూర్చుటచేత; జాలు = జాల్లను; మోపించుచున్న వాఁడు = మోయునట్లు చేయుచున్నాఁడు. దొంగలకు జాల్లమోయునట్టి శిక్ష ప్రసిద్ధము. అలం. ఉత్ప్రేక్ష, లోకోక్తి.

ఆ. కంబుపాణి తనకుఁ గాంతుండుగాఁగల్గు,నెటేఁగి కంఠకంబు నింతి దాల్చె
నొక్కొక్క! యొప్పుగాదె యుత్తమసతులకుఁ,బతులు పూనినట్టివ్రతము దాల్ప.189

టీక. కంబుపాణి = శంఖము చేతియందుఁ గల విష్ణువు; కాంతుండు = భర్త; కాఁగల్గుట = కాఁబోవుటను; ఇంతి = స్త్రీ - రాధ; కంఠకంబున్ = శంఖమువంటి కంఠమును; తాల్చెనొక్కొక్క! = కలిగియుండెనా యేమి? అలం. అర్థాంతరన్యాసము, ఉత్ప్రేక్ష.

తే. సోమబింబాస్య [2]దశనవాసోమతల్లి, †యొప్పుఁజంద్రిక నెఱి[3]డాలు గుప్పళించి×
జిలుగుఁబలుచనివాసోవిశేషములకుఁ,జెన్నొసఁగుఁగాదె యొటువంటి [4]వన్నెకలిమి.

టీక. సోమ.....మతల్లి = రాధయొక్క మేలైన పెదవి; చంద్రికనెఱిడాలు = వెన్నెలయొక్క చక్కనికాంతిని - కుసుంభా వర్ణమును; గుప్పళించి = పుట్టించి; ఒప్పున్ = వెలయును; వాసోవిశేషములకున్ = వస్త్రములకు; వన్నెకలిమి = రంగుయొక్క సంపదయు; చెన్ను = కాంతిని;

---

1. చ. క. ఫణంబులు. 2. చ. వదన. శ. ర. కొప్పు. 3. చ. వాలు. 4. క. కన్నె. చ. వన్నె. చెన్ను. శ. ర.

ఒసఁగుఁగాదె! = కలుగఁజేయును. గదా! ['కన్నెకలిమి = నూతనసంపద' అని పూర్వటీక.] అలం. దృష్టాంతము.

తే. అలరుఁదేనియ నానిచి మొలకగట్టి,శర్క-రాబీజములు* సుధాశాదభూమి
భావజుఁడు విత్తమొలచినపైరు[1] నెఱపె,రదవిలాసంబు పూఁబోఁడిపెదవిపదవి.

టీక. భావజుఁడు = మన్మథుఁడు; అలరుఁదేనియన్, నానిచి = పూఁదేనెయందు నానవేసి; [అట్లు నానవేసిన మొలక లెత్తుట సులభము.] శర్క-రాబీజములు = చక్కెరమొలకలను; సుధాశాద భూమిన్ = అమృతముచే పదనుచేసిన నేలపయి; విత్తన్ = నాటఁగా; పైరు = పంటయే; రదవిలా సంబు = దంతముల శోభను; పూఁబోఁడిపెదవిపదవి = రాధయొక్క పెదవియొక్క సౌభాగ్యమును; నెఱపెన్ = వ్యాపింపఁజేసెను. అలం. ప్రౌఢోక్తి.

తే. దాడిమీబీజరాజికెందళుకు మొల్ల,మొగ్గలపిసాళమును [2]ముత్తెముల సుపాణి
తమ్మి[3]పూవింటఁ గొలువున్న నెమ్మి వడయు,దంతురాలకసుస్నిగ్ధదంతపంక్తి. 192

టీక. దంతు.....పంక్తి = నొక్కులతోఁగూడిన ముంగురులు కల రాధయొక్క పలు వరుస; దాడిమీబీజరాజికెందళుకు = దానిమ్మగింజల యెఱ్ఱనికాంతియు; మొల్లమొగ్గల పిసాళమును = మల్లెమొగ్గలకాంతియు; ముత్తెములసుపాణి = ముత్యముల స్వచ్ఛమైన మెఱుఁగును; తమ్మిపూవింటకొలు వున్న నెమ్మిన్ = సద్మమను సద్మమున కింజల్కముల చక్కఁదనమును; పడయున్ = పొందును.

[రాధ దంతములు దానిమ్మగింజలయు, మల్లెలయు, ముత్తియములయు పద్మములకింజల్కముల ముత్యములయు కాంతిపలెను ఉన్నవనుట.] అలం. ఉపమ.

తే. క్షీరకంఠంబు * లని బ్రహ్మవారువముల
గెంటసం బాడు నడగల్లు కిసలయోష్ఠి
సుస్వరము లెక్కగనునోటు! †సూడ నిత్య
పల్లవగ్రాహిపాండిత్య*పరభృతముల. 193

టీక. బ్రహ్మవారువములన్ = బ్రహ్మకు వాహనములైన హంసలను; క్షీరకంఠంబులని=ఇంకను పాలు త్రాగుచున్నవని - పసివని - నేర్పులేనివని; [హంసములు క్షీరమును త్రాగునవనుట ప్రసిద్ధము.) గెంటసంబాడు = పరిహాసముచేయునట్టి - అతిక్రమించునట్టి; నడగల్లు = నడక కలిగిన; కిసలయోష్ఠి సుస్వరము = చిగురువంటి పెదవిగల ఆ రాధాదేవియొక్క చక్కని గొంతుక; చూడన్ = ఆలో చింపఁగా; నిత్య.....తములన్ = ఎల్లపుడును పూర్తిగాఁగాక, చివఱ నందుకొను పాండిత్యముగల కోకిలములను; [కోకిలములు ఎల్లపుడును పల్లవములను (చిగుళ్లను) గ్రహించి (తిని) పాండిత్యమును పొందుచుండుట ప్రసిద్ధముకదా!] లెక్కసేయునోటు ! లెక్కచేయునా? - చేయదు.

[రాధికనడక హంసనడకను, స్వరము కోకిలస్వరమును అతిక్రమించి యున్నవని భావము.]

[ఇచట 'ఓటు = ఓటమి - అపజయము; పల్లవగ్రాహి = చిగుళ్లను గ్రహించునది - విటులను గ్రహించు నది' అని పూర్వటీక. అది అననుగుణము.]

క. వదనారవిందదళమున, మృదుగతిఁ జను మందహాసమిషచంద్రిక ల
వ్వదదంతావళగమనకు, నుదధిశయన దృక్చకోరయుగహర్షదముల్. 194

---

* శ. ర. ముల. 1. చ. రెల (ర) - ట. నేర. క. పేర, వెద శ. ర. నెఱపె, రద. 2.క. ముత్యముల. చ. ముత్తెముల. 3. క. పువ్వింట. చ. ట. పూవింట. †క. సూపి. * క. పరభృతములు.

టీక. వదనారవిందదళమునన్ = ముఖమనెడి తామరపూవు యొకుపయి; మృదుగతిన్ = మెల్లగా; చను = నడుచు - వ్యాపించునట్టి; మందహాసమిషచంద్రికలు = చిఱునవ్వులనెడి నెపముగల వెన్నెలలు; ఉద.....హర్షదముల్ = విష్ణుని రెండు కన్నులు అను చకోరములకు సంతోషమును కలిగించునవయి; అమ్మదదంతావళగమనకున్ = గజయాన యగు నా రాధకు; [అమరునని శేషము.] అలం. ఉపమ, రూపకము, అపహ్నుతి.

తే. యువమనోజాంగలక్షేత్ర [1]మొత్తరించి
గరుసువడ దున్ను మదనలాంగలికు హాలము
కామినీమణిముక్కుగాకయున్న
నాసికాభరణపుఁ[2]గట్టు నాటునోటు. 195

టీక. యువ.....క్షేత్రము = యువకుల మనస్సనెడు మెరకనేలను; ఒత్తరించి=ఆక్రమించి - (మొక్కలు మొదలగువానిని కొట్టివేసి) సరిచేసి; గరుసువడన్ = అనుకూలమగునట్లు - మెత్తపడఁగా అనుట; దున్ను = దున్ననట్టి; మదనలాంగలికు హాలము = మన్మథుఁడను కర్షకుని నాఁగలియే; కామినీ మణిముక్కు = రాధికముక్కు; నాసికాభరణపుఁగట్టు = అడ్డిగయను నాఁగటినక్కును; నాటునోటు?= నాటునాయేమి? అలం. రూపకము, కావ్యలింగము.

క. బిసరుహారజమునఁ బైకం, దుసిమిన [3]ధగధగ వెలుంగు నుడురాజు క్రియన్
[4]కిసలయపాణిముఖాంబుజ, మసమాయుధు [5]సౌధకుంభ మై జృంభించున్. 196

టీక. బిసరుహారజమునన్ = తామరపుప్పొడితో; పైకందు = పైనున్న నలుపును; (మచ్చను); ఉసిమిన్ = (తోమి) తుడువఁగా; ఉడురాజు క్రియన్ = చంద్రునివలె; కిసలయపాణిముఖాం బుజము = రాధముఖపద్మము; అసమా.....కుంభమై = మన్మథుని భవనముమీఁది కలశమయి; జృంభించున్ = విజృంభించును - ప్రకాశించును. అలం. ఉపమ.

క. ఆవృ[6]త్తోన్మీలితరా, జీవముఁకు మరుపతాకజీవంబులకున్
జీవంజీవంబుల కా, జీవంబులు చెలువకన్నుసిరులమెఱుంగుల్. 197

టీక చెలువ.....మెఱుఁగుల్ = రాధికన్నులకాంతులు; ఆవృత్తోన్మీలితరాజీవములకున్ = వర్తులమయి, విరిసిన తామరపూవులకును; మరుపతాకజీవంబులకున్ = మన్మథుని ధ్వజములగు చేఁప లకును; జీవంజీవంబులకున్ = చకోరములకును; ఆజీవంబులు = బ్రతుకుతెఱువులయినవి - ఆశ్రయింపఁ దగినవి. అలం. ఉపమ.

తే. [7]వాసుదేవ నానాశ [8]క్తివైభవంబు
రుక్మిణీసత్యభామల[8]రూపరేఖ
యిదియె [9]వహియించునని నల్వ యిడిన[10]పదునొ
కొంటి లెక్కనఁ గనుబొమ్మ లువిద కమరు. 198

టీక. వాసుదేవ.....వైభవంబున్ = భగవంతుని తొమ్మిదిశక్తుల సంపదలును - [శక్తులు 9. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, ఉత్సాహశక్తి, ప్రభుత్వశక్తి, మంత్రశక్తి, సత్త్వశక్తి, రజశ్శక్తి, తమశ్శక్తి] ఇదియె = ఈ లెక్కయే; నల్వ = బ్రహ్మ; ఇడిన = ఉంచిన - ఏర్పఱిచిన; పదునొకొంటి లెక్కన్ = ఏకాదశ (౧౧) సంఖ్య యనునట్లు; ఉవిదకున్ = రాధకు; అమరున్. అలం. ఉల్లేఖ.

---

1. ట. శ. ర. మొత్తరించి. 2. చ. ట. గీర్తి. 3. దగదగ. 4. క. బిసరుహ. ట. శ. ర. కిసలయ 5. క. యుష్క. చ. యుష్కు. 6. క. త్తోర్మిలులిత. చ. త్తోన్మీలిత. 7. క. వాసుదేవాదినవ చ. వాసుదేవ నానా. ట. వాసుదేవ్యాది. 8. చ. రూపు. 9. చ. వసియించు. 10. చ. పదనొ.

మ. పడఁతి[1]ముఖాంశునిష్కములు భాసురవర్ణలలాటపత్రకం
బిడి ఋణలీలఁ గైకొనియె నిందుఁడు నద్దము సాక్షిగాఁగ నె
న్నఁడొ; జలజాత మప్పు జతనంబుగఁ దీర్పనిబల్మి నొక్కొ! పే
రడుసున నీట నెండ నిల నాఁగిన దూఁగిన నోర్చుచుండుటల్. 199

టీక. జలజాతము = పద్మము; ఎన్నఁడొ = ఎప్పుడో - చాలకాలముక్రిందటనే; పడఁతి ముఖాంశునిష్కములు = రాధముఖకాంతులనెడు నాణెములను; ఇందుఁడున్ = చంద్రుఁడును; అద్దమున్, సాక్షిగాఁగన్; భాసుర.....పత్రకంబు, ఇడి=ప్రకాశించు వర్ణములు కల [వర్ణములు = అక్షరములు (పత్రకపక్షమున) (చందనాదికముల పూఁతలు అని లలాటపక్షమున అర్థములు.] నుదురు అను పత్రమును, వ్రాసి; ఋణలీలన్ = అప్పుగా; కైకొనియెన్ = తీసికొనెను; అప్పు = ఆ యప్పును; జతనంబుగన్ = ప్రయత్నముతో - ప్రయత్నించి; తీర్పనిబల్మి నొక్కొ! = తీర్పకపోవుటచేతనైన బలవంతముచేఁగాఁబోలు! పేరడుసునన్ = పెద్దఱొదలోను; నీటన్; ఎండన్; ఆఁగినన్ = (ఱొదయందు) ఆఁటంకపఱచినను - నిలిపినను; దూఁగినన్ = (నీటియందు) ముంచినను; ఓర్చుచుండుటల్ = సహించుటలు; [ఇట్టివన్నియును అప్పుతీర్చనివారికిఁజేయు శిక్షలని గ్రాహ్యము.] అలం. రూపకము, ఉత్ప్రేక్ష.

తే. సితకరశ్రీఁ బయోరుహశ్రీని జేయుఁ, గాంత[2]మొగ మని శ్రుతిపుటకైతవమున
నలువ వ్రాసిన శ్రీకారములయుగంబు, వర్ణనాతీతరుచి మించు కర్ణయుగళి. 200

టీక. కాంతమొగము = రాధముఖము; సితకరశ్రీన్ = చంద్రుని'శ్రీ'ని - శోభను; పయోరుహశ్రీని = పద్మముల'శ్రీ'ని-సొగసును; చేయును+అని; నలువ = బ్రహ్మ; శ్రుతిపుటకైతవమునన్ = కర్ణములను నెపమున; వ్రాసిన; శ్రీకారములయుగంబు = (రెండుప్రక్కల) రెండు శ్రీకారములుగా; కర్ణయుగళి; వర్ణనాతీతమయి = వర్ణింప నసాధ్యమయి; ఒప్పున్ = ప్రకాశించును అలం. ఉత్ప్రేక్ష.

సీ. ముఖమంబురుహామని ముమ్మరంబుగ నప్పళించుతేనియ[3]దిండి [4]లెంక లనఁగ
నాననచంద్రుని యంకకర్దమ మొకకడ కోసరించిన పొడ వనంగ
నధరసుధాపూరితాస్యహేమకలశి మూసిన నీలంపుమూఁకు డనఁగ
వదనపద్మనిధిపై వ్రాలిన యువవనో మోహాంధకారసమూహ మనఁగఁ
ఆ. గఱకుఁదనముఁ జాలఁ దఱచుఁదనంబును, నెరులసిరులు గలిగి విరులపేరి
కీ[5]ర్తి బుగులుకొనఁగఁ గిసలయాధర గొప్ప, కొప్పుకప్పు మీఱి [6]యెప్పటొప్పు

టీక. అంబురుహాము, అని = పద్మమని; ముమ్మరంబుగన్ = దట్టముగా; అప్పళించు = కప్పునట్టి; తేనియదిండిలెంకలు = తుమ్మెదబంట్లు; ఆనన.....కర్దమము = ముఖచంద్రుని మచ్చయను ఱొదను; ఓసరించిన = త్రోసివేసిన; పొడవు = రూపు; అధర.....కలశిన్ = పెదవియందలి అమృతము గల ముఖమను బంగారుచెంబును; వదనపద్మనిధిపైన్ = ముఖమను పద్మరూపనిక్షేపముపయి; యువ.....సమూహము = యువకుల మనస్సులోని ప్రేమరూపమగు నజ్ఞానపుగుంపు; కఱకుఁదనమున్ = కఠినత్వమును; తఱచుఁదనంబును = దట్టముగా నుండుటయు; నెరులసిరులున్ = పెండ్లికలసంపదలును; విరులపేరికీర్తి = పూవులనెడి కీర్తి - కీర్తివలె తెల్లనైన పూలు; బుగులుకొనఁగన్ = వ్యాపింపఁగా; కప్పుమీఱి = నలుపును అతిశయించి. అలం. ఉత్ప్రేక్ష.

క. వలరాజు కేలివాలుం, బలకయు బలె నలరు వేణి పాణింధమ్మై
లలితాంగి వెన్నుపట్టియ, *తళతళ మను కుందనంపుఁ [7]దగడున్ దెగడున్. 202

---

1. చ. ముఖంబుశుమ్మ. 2. చ. ముఖమని. 3. చ. దండిలేగలనఁగ. 4. శ. ర. లేకలనఁ
5. చ. బులుగు. 6. చ. యిప్పుడొప్పు. *క.ధళధళ.శ. ర. తళతళ. 7. చ. తగడన్.

టీక. వేణి= రాధజుట్టు; వలరాజుకేలివాలుంబలకయుఁబలెన్ = మన్మథునిచేతిలోని కత్తి, డాలు వలె; కుందనంపుఁదగడున్ = బంగరు రేకును; తెగడున్ = తిరస్కరించును. అలం. ఉపమ.

శా. ఈధారన్ భువనైకమోహనకళాహేలావిలాసంబులన్
రాధాకన్యక ధన్యశాంతిఁ దనరారన్ దద్వశాశ్చారతిన్
గోధుగ్బాలకదివ్యమూర్తి యగు శ్రీగోవిందుఁ డంభోజినీ
మాధుర్యంబున కగ్గలించు నళిసమ్రాడాకృతిం గైకొనున్. 203

టీక. ఈధారన్ = ఈవిధమున; భువనైక.....విలాసంబులన్ = లోకములను మోహింపఁ జేయు కళావిలాసములచే; తనరారన్ = ప్రకాశింపఁగా; తద్వశాశ్చారతిన్ = ఆమెయెడఁగల కోరిక యందలి ఆసక్తిచే; గోధుగ్బాలకదివ్యమూర్తి = గొల్లపిల్లవానిరూపున అవతరించినవాఁడు - కృష్ణుఁడు; అంభోజినీమాధుర్యంబునకున్ = పద్మమకరందమునకు; అగ్గలించు = ఉత్సహించునట్టి; అళిసమ్రాడాకృతిన్ = తుమ్మెదరాజునాకారమును; కైకొనున్ = గ్రహించును. అలం. ఉపమ.

క. ఆ రాధామాధవులకుఁ, గోరిక లన్యోన్యహృదయకోటరముల నం
కూరితము లయ్యె దినముఖ, వారిజగర్భముల నుబ్బు వాసనలక్రియన్. 204

టీక. అన్యోన్యహృదయకోటరములన్ = పరస్పరమును చెట్టుతొఱ్ఱలవంటి మనస్సులలో; అంకూరితములు = పుట్టినవి; దినముఖవారిజగర్భములన్ = ప్రాతఃకాలమునందలి పద్మముల గర్భము లందు; ఉబ్బు = పొంగు; వాసనలక్రియన్ = పరిమళములవలె. అలం. ఉపమ.

శా. చాణక్య[2]ప్రతిభావభావ! సుషమాసర్వస్వపుష్పాస్త్ర! శ్రీ
వాణీనిత్యనివాసనేత్రముఖ! సేవాసావధానాఖిల
క్షోణీనాథ! చమూపనందన! భుజాకోదండలంకారి! య
క్షోణోదర్క జితార్క! సూనృతలతాశృంగార చైత్రాగమా! 205

టీక. చాణక్యప్రతిభావభావ! = చాణక్యునితో సమమగు స్వభావము కలవాఁడా! సుషమా సర్వస్వపుష్పాస్త్ర! = పరిపూర్ణమగు శోభకు మన్మథుఁడైనవాఁడా! శ్రీవాణీనిత్యనివాస నేత్రముఖ!= సంపదయు, సరస్వతియు నెల్లప్పుడును నెలకొనియుండు నేత్రములు, నోరు కలవాఁడా! [కన్నులందు సిరియు, నోట విద్యయుం కలవాఁడవనుట.] సేవా.....నాథ! = సేవించుటకు వచ్చిన సమస్తభూపాలు రును కలవాఁడా! చమూపనందన! = సేనాధ్యక్షునికిఁ బుత్రుఁడవైనవాఁడా! భుజాకోదండలంకారి! = భుజశక్తిచే శ్రీరాముఁడైనవాఁడా! అక్షీణోదర్కజితార్క! = తక్కువకాని ఫలములచే జయింపఁబడిన యింద్రుఁడు కలవాఁడా; ['అక్షీణోదర్క! = తక్కువకాని భవిష్యత్ఫలములు కలవాఁడా! జితార్క! = (తేజస్సుచేత) జయింపఁబడిన సూర్యుఁడు కలవాఁడా!' అని పూర్వటీక.] సూనృత... ...గమా! = సత్యమను లతకు శృంగారమైన వసంతర్తువయినవాఁడా!

క. సకలాస్థానసరోవర, నికరమరాళాయమాన! నిజకీర్తివిభా
ముకుర ప్రతిఫలితదయా, సుకృతవితరణప్రతాపశుభముఖ్యగుణా! 206

టీక. సకలా.....మరాళాయమాన! = సమస్తములగు నాస్థానము లను సరోవరములకును హంస యగువాఁడా! నిజ...గుణా! = స్వకీయమగు కీర్తియొక్క విశేషకాంతి యను అద్దమునందు ప్రతిబింబించు దయ, సుకృతము, త్యాగము, ప్రతాపము మొదలగు ప్రధానములైన శుభగుణములు కలవాఁడా! ఆలం. రూపకము.

---

1. చ. కారతిన్. 2. క. ప్రథిత. చ. ప్రతిభావ.

మాలిని. వితరణరణదక్షా! [1]వేదపద్యాసపక్షా!
చతురమతివిశేషా! సారసంగీతపోషా!
క్రతుభు[2]గధిపభోగా! కార్యదత్తానురాగా!
ప్రతిభయభుజగర్వా! భక్తికాభ్యాసశర్వా! 207

టీక. వితరణరణదక్షా! = త్యాగమునను, యుద్ధమునను సమర్థుడగువాఁడా! వేదపద్యాస పక్షా! = వేదమార్గమునకు మిత్రుడగువాఁడా! క్రతుభుగధిపభోగా! = ఇంద్రభోగము కలవాఁడా! ప్రతి.....గర్వా! = శత్రువులకు భయముగొల్పు భుజదర్పము కలవాఁడా! భక్తికాభ్యాసశర్వా! = సేవకుల తరిబీతున శివుఁడైనవాఁడా!

గద్యము. ఇది [3]శ్రీమత్పరమపదసనాథనిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన పాండురంగమాహాత్మ్యంబను పరమభాగవత చరిత్రంబునందుఁ దృతీయాశ్వాసము.

టీక. ప్రథమాశ్వాసపు గద్యమునకువలెనే.

ఇది శ్రీ గౌతమసగోత్రపవిత్ర బులుసూపనామక సీతారామస్వామ్యవధానిసుపుత్ర విద్వజ్జన విధేయ వేంకటరమణనామధేయగ్రథితంబైన పాండురంగమాహాత్మ్యటీకయందుఁ దృతీయాశ్వాసము.

---

1. ట. వేదవేద్యా. 2. క. గధిప. చ. గధిక. 3. క. శ్రీపరమ చ. శ్రీమత్పరమ.

శ్రీరస్తు

పాండురంగమాహాత్మ్యము

చతుర్థాశ్వాసము



ద్యుతి సువర్ణరేఖా
విదోద్యోతిత సదననికష! విద్వదనీక
ప్రద్యోతను సుత! గుణశత
వేద్యా! రామాను[1]జేంద్ర వేదాద్రిశా! 1

టీక. శ్రీద్యుతి.....నికష! సంపదయొక్క కాంతి యను బంగారుగీటుచే ప్రకాశింపఁజేయఁబడిన సౌధమను గీటురాయి కలవాఁడా! [గీటురాయి బంగారపు గీటుచే ప్రకాశించునట్లు నీ సౌధము సంపదలతోఁ బ్రకాశించుచున్నదనుట.] ['నికష=సానరాయియైన' అని పూర్వటీక.] విద్వ.....సుత!= పండితసమూహామునకు (దానముచే) సూర్యపుత్రుఁడగు కర్ణుఁడైనవాఁడా! గుణశతవేద్యా! = వందల కొలఁది గుణములచే తెలియఁదగినవాఁడా! - శతాధికగుణములు కలవాఁడా! అలం. రూపకము.

వ. ఆకర్ణింపు మా సిలింపనదీకిరీటుండు హాటకగర్భసంభవునితో నిట్లనియె [2]నట్లు దిన దినప్రవర్ధమానంబగు వనురాగంబు చిగురుం[3]గొమ్మయునుం జేగయ్యె గొనసాగు చునికిం దనికి రాధ మాధవుం దనకు నధినాథుంగాఁ గోరి గోవర్ధనాచలసమీప వర్తి యగు ఋణవిమోచనతీర్థంబునం దపంబు సేయంగడంగి. 2

టీక. నిలింప.....టుండు = గంగానది కిరీటముగాఁగల శివుఁడు; హాటకగర్భసంభవునితోఁ = నారదునితో; దినదినప్రవర్ధమానంబు = రోజురోజునకు వృద్ధిపొందునది; చిగురుంగొమ్మయునుంజేగయ్యె= లేత - క్రొత్తదయినను సారవంతమయి; కొనసాగుచునికిఁ =విజృంభించుచుండుటకు; తనికి = తపించి; ['ప్రకాశించి'యని పూర్వటీక.] మాధవుఁ = శ్రీకృష్ణుని; అధినాథుఁగాఁ = భర్తఁగా; కడంగి = ప్రారంభించి.

సీ. ననలక్రొం[4]దొడిమ యొత్తినఁ గంటగిలు మస్తకం *బెట్టులోర్చెనో కఱకుజడలు
కస్తూరితిలకంబు [5]గాలివాఱిననేర్చు నొస లెట్లు ననిచెనో భసితమునకు
వజ్రాలనూలు నోర్వని కటీతటి యొట్లు తాళెనో పటుదర్భదామకాంచి
జిలుగుదువ్వలు వింత [6]బెళకిన గరు[7]దాల్చు తను వెట్టు లోర్చెనో ధాతువస్త్ర
తే. భరణమున కంచు జనము లచ్చెరువు నొందఁ
గొమ్మ గావించెఁ దప మట్టి క్రూరనిష్ఠఁ
[8]గడలి కంపించు క్రియ జగం బడలి [9]వణఁకఁ
దత్సమయజాత హేమంతతరుణవాత్య. 3

---

1. క. జేంద్ర. చ. జేంద్ర్ర. 2. ట. ట్లనుదిన. 3. క. గొమ్మనుం. 4. చ. తొడమె. *బెట్టు మోచెనో. శ.ర.ల్.చ. గాలుపా. 6.చ. వెళకిన. 7.చ. ట. ద్రాల్చు. 8. క. కడలి. 9. చ. ట. వణకె.

టీక. ననలకొందొడిమ=పూవులలేఁతతొడిమ; ఒత్తినక్ =ఒత్తుకొనఁగా; కంటగిలు మస్తకంబు= బాధపొందు తల; కఱకుజడలక్ = మోటుగానుండు జడలకు; గాలివాఱినక్ = తడియిగిరిపోఁగా; ఏర్చు = మండునట్టి; భసితమునకుక్ = విభూతికి; ననిచెనో = ఇష్టపడెనో? వజ్రాలనూలుక్ = వజ్రాలుతాపిన మొలత్రాటినిగూడ; ఓర్వని = సహింపలేని; కటీతటి = మొల; పటుదర్భదామకాంచిక్ = బిఱుసైన దర్భత్రాటిమొలనూలిని; తాళెనో = సహించెనో? జిలుగుదువ్వలువ = సన్ననిచీర; ఇంత = కొంచెము; బెళికినక్ = ఒరసికొన్నను; గరుదాల్చు తనువు = గగుర్పాటుపొందు దేహము; ధాతువస్త్ర భరణమునకుక్ = కావిగుడ్డను కట్టుటకు; అచ్చెరువునొందక్ = ఆశ్చర్యపడఁగా; కొమ్మ = స్త్రీ - రాధ; తత్సమయ.....వాక్యక్ = ఆసమయమునఁబుట్టిన హేమంతర్తువునందలి దట్టమైన చలిగాలిచేత; కడలి, కంపించుక్రియక్ = సముద్రము గడగడలాడునట్లు; జగంబు = లోకము; అడలి = భయపడి; అట్టి క్రూరనిష్ఠక్ =మీఁదిరీతిని కఠినమగు నియమమున; తపము, కావించెక్ =తపస్సుచేసెను. అలం. విషమము.

శా. తత్తాదృజ్మదజృంభమాణ తరుణీతారుణ్యసంపద్దశా
ప్రోత్తుంగస్తన[1]నిస్తలోష్మకవచంబుల్ పూనఁగా నో[2]చుటక్
[3]జిత్తానందము కల్గు భోగులకు సిస్త్రింశోగ్రసంపాతమై
యుత్తాలంబగు సీతకందువ కరం బుద్వేగ మొందింపఁగన్. 4

టీక. తత్తాదృజ్.....కవచంబుల్ - తత్తాదృజ్మద = సాటిలేని పొంకముచే; జృంభమాణ = విజృంభించుచున్న; ['తాదృజ్మదజృంభమాణ = దానివంటిమదముచే విజృంభించుచున్న' అని పూర్వ టీక.] తరుణీ = యువతులయొక్క; తారుణ్యసంపద్దశా = యౌవనసంపదచే; ప్రోత్తుంగ = మిక్కిలి యున్నతములైన; స్తన = కుచములపైని; నిస్తలోష్మకవచంబుల్ = గుండ్రఁదనముగలిగి, వేఁడిమిని కలిగించు అవికలను;-పామువక్షమున 'గుండ్రమై, వేడిమిని గలిగించు కుబుసములను; పూనఁగా, నోఁచుటక్ = ధరించినకారణముచే; చిత్తానందము, కల్గు = (అంతఃపుర్మున్న) మనస్సున నానందము పొందిన; భోగులకుక్ = భోగపురుషులకు, పాములకును; ఉత్తాలంబగు = అధికమైన; సీతకందువ = చలికాలము; నిస్త్రింశోగ్రసంపాతమై = గట్టి కత్తివ్రేటైనదై - కత్తివ్రేటువంటిబాధను కలిగించునదై; కరంబు = మిక్కిలి; ఉద్వేగము, ఒందింపఁగక్ = ఆందోళనమును కల్గింపఁగా. భయముగొ.

"ఇంతకుఁబూర్వము స్త్రీలు చలి లేనందున కంచుకములను ధరింపకపోఁగా, వారిప్రియులు యువతులస్తనములను కౌఁగిలించుకొని ఎక్కువ ఆనందమును పొందుచుండిరి. కాని యిప్పుడు శీతకాలమగుటఁ జలిచే యువతులు వెచ్చని అవికలను ధరింపఁగా, యువకులకు ప్రత్యక్షముగా వారి స్తనాలింగన భాగ్యము దొఱకలేదు" అని భావము. ఆఁడుపాములును పొరలతో నుండుటచే నాగములకును వానితో అనఁగి పెనఁగి యుండుట కవకాశము లేకపోయినదనియు భావము. అలం. శాబ్దలింగము, శ్లేషము.

తే. చంద్రబింబాస్య కుచశైలజన్మభూమి, గాన రా[†]రూపువోలె నక్కడిఁదిచలికి
నించుకంతయుఁ గంపింప దివముకొనుచు, ముజ్జగంబులు పచరింప మూటిలెక్క.

టీక. చంద్రబింబాస్య = చంద్రబింబమువంటిముఖముకల రాధ; కుచశైలజన్మభూమి, కానక్ = స్తనములను కొండలకు పుట్టిన చోటు - భూమి యగుటచే; ఇవముకొనుచుక్ = చలిఁగొనుచు; ముజ్జగంబులుక్ = ముల్లోకములును; మూటిలెక్క, పచరింపక్ = మూఁడంకెవేసినట్లు ముడుచుకొని పరుండఁగా; రారూపువోలెక్ = ఱాతిబొమ్మవలె; ఇంచుకంతయుక్ = కొంచెమైనను; కంపింపదు = చలింపదు. అలం. ఉపమ, రూపకము.

---

1. క. నిస్తులోష్ణ. చ. ట. నిస్తులోష్మ. 2. క. చుటల్. 3. క. చిత్తా. † రూపువోలె. శ. ర. రూపుఁబోలె. క.

తే. పారదంబునఁ దోఁచిన వసిఁడితీగ,పగిది రాజిల్లె రాధ చంపక[1]సవర్ణ
వర్ణ మగుమేను కుముదధవళతుషార,పటలకంచుక వేల్లనఘుటనకలిమి. 6

టీక. చంపకసవర్ణవర్ణము=సంపంగిపూవుతో సమాన కాంతి గలది; మేను=శరీరము; కుముద... కలిమిక్ = తెల్లకలువవలె తెల్లనైన మంచుసమూహ మమ అవికను ధరించినశోభచే; రాధ=రాధాదేవి; పారదంబునక్ = పాదరసమునందు; తోఁచిన = ముంచిన; పసిఁడితీగపగిదిక్ = బంగారుతీగవలె; రాజిల్లెక్ = ప్రకాశించెను. అలం. ఉపమ, రూపకము.

తే. నవ్యకాలాగరూద్వర్తనముల సతుల,చన్నుఁగొండల [2]నూష్మాగ్ని సంభవించె
మతిసమగ్రులు ధూమానుమానకలన, నగ్ని సాధింతు రచలంబులందు నెపుడు.

టీక. నవ్యకాలాగరూద్వర్తనములక్ = క్రొత్తకస్తూరిపూఁతవలన; ['ఉద్వర్తనము=నలఁగు' అని పూర్వటీక.] సతులచన్నుఁగొండలక్ = కొండలఁబోలు స్త్రీలచన్నులమీఁద; ఊష్మాగ్ని = వేఁడిమియను నగ్ని; సంభవించెక్ = కలిగెను; మతిసమగ్రులు = బుద్ధిమంతులు - పండితులు; ధూమానుమానకలనక్ = పొగయొక్క అనుమానమువలన; అచలంబులందుక్ = కొండలపయి; అగ్నిక్ = అగ్నిని; సాధింతురు= నిశ్చయింతురుకదా! పర్వతముపయి వ్యాపించియున్న పొగను చూచి తార్కికులు ఆ పర్వతముపయి అగ్ని యున్నదని నిశ్చయింతురు. అట్లు నిశ్చయించుటయే అనుమితి; అగ్ని లేనిచోట ఉండని ధూమము అక్కడ ఉండుటవలన పర్వతముపయి అగ్ని యుండితీరుననియే వారి యూహ. ఆ సిద్ధాంతము రాధవిషయమున రూపకమూలమున సిద్ధింపఁబడినది. ఇచట కాలాగరు ధూమముగాను, ఆమె స్తనములు కొండలుగను, వేఁడిమి అగ్నిగాను రూపింపఁబడినవి. అలం. రూపకము.

తే. సురలు కళలెల్లఁ గ్రోలిన సోము తనువు,కప్పురము గ్రుమ్మరించినకనక క్రోవి
పువ్వుఁదేనియ చనిన యం[4]భోరుహంబు, ననఁగ మంచింకి బ్రహ్మాండ మగలెఁ జలికి.

టీక. సురలు = దేవతలు; కళలెల్లక్ = సమస్తకళలను; క్రోలిన=పీల్చివేసిన ['క్రోలి = త్రాగి; అని పూర్వటీక.] సోమతనువు = చంద్రబింబము; కప్పురము గ్రుమ్మరించిన = ఎక్కువగా ఒలుకఁబోసిన; కనకక్రోవి = బంగారు బరణి; [మిశ్రసమాసము] చనిన = పోయిన; అంభోరుహంబుక్ = తామర పువ్వును; అనఁగక్ = అనునట్లుగా; మంచు; ఇంకి; బ్రహ్మాండము = ప్రపంచము; చలిని = చలి కాలమున; అగలెక్ = భేదిల్లెను. అలం. ఉత్ప్రేక్ష.

క. [5]అగరుం గుంకుమపువ్వును, దొగరుంజేలలును సీతు: క్రోవంగలవే?
పొగలేని మ్రుగ్గురంబులు, మగువల[6]పాలిండ్లు భోగమహానీయంబుల్. 9

టీక. అగలుక్ = అగరును;|తొగరుంజేలలును = ఎఱ్ఱని చీరలును; సీతుక్ = చలిని; క్రోవంగలవే? = పోఁగొట్టఁగలవా? పొగలేని, మ్రుగ్గురంబులుక్ = పొగలేనట్టి ఊకకుంపట్లును; మగువల పాలిండ్లుక్; భోగమహానీయంబుల్ = (చలికాలమున) అనుభవింపఁదగినవి. 'హసంతీం చ హసంతీం చ హసంతీం వామలోచనాం, హేమస్తే యే న సేవంతే తే నరా వైవంచితాఃా' అని అభియుక్తోక్తి.

క. పైఁగురియు మంచు[7]తువ్వర, వానలచేఁ దడిసి కమలవనలక్ష్మి హరి
ధ్యాననిమీలితలోచన,యౌ నలరాధావధూటి కమగల మయ్యెన్. 10

టీక. కమలవనలక్ష్మి = (కొలఁకులలోని) తామరసంపద; మంచుతువ్వరవానలచేక్ = మంచు బిందువులవర్ష ముచే; తడిసి = (తడిసి - మూసికొనిపోయి.) హరి.....లోచనయౌ = విష్ణుధ్యానమున

---

1. క. సువర్ణ. చ. ట.సపర్ణ. 2. నుష్ణాగ్ని. చ. ట. నూష్మాగ్ని. 3. చ. కనప. ట. కనర. 4. క. భోరువాంబొయన. చ. ట. భోరువాంబునన. 5. క. అగలుం. చ. అగరుం. 6. క. పాలిండ్లు. చ. పాలిండ్ల. 7. చ. తుంపర. ట. తుప్పర. శ. ర. మంచుఁదువ్వర.

కన్నులుమూసికొనియున్న; రాధావధూటికిన్ = రాధాదేవికి; అనుగలము, అయ్యెన్ = సమానమయ్యెను - ఆమెను పోలియుండెమ. ['అనుగలము = అనుకూలము' అని పూర్వటీక.] అలం. ఉపమ.

తే. కాలుఁగాలును గేలునుగేలు మోవి, మోవియును దార్చి భోగిసమూహ మమరె;
నూహసేయంగ భోగిసమూహమునకుఁ, బొసఁగ మసకంపుఁబెనకువ లెసఁగుఁగాదె.

టీక. తార్చి = దగ్గరగా కూర్చి - చేర్చి; భోగిసమూహము = యువతీయువకుల గుంపు; భోగిసమూహమునకున్ = పాములగుంపునకు; మసకంపుఁబెనకువలు = సంభోగమునందలి యిచ్చచే పెనఁగులాటలు; ఎసఁగుఁగాదె! = కలుగునుగదా! అలం. అనుప్రాసము శ్లేషము.

క. శ్యామలకాలాగురు నవ, ధూమ మెసకు సుఖ మొనర్పఁ దోరపుఁగన్నుల్
వే మొగుచుకరణి సౌధ, స్తోమ మమరెఁ గప్పఁబడిన సౌరణగండ్లన్. 12

టీక. శ్యామల.....ధూమము = నల్లని కస్తూరి ధూపపుఁబొగ; ఎదకున్ = హృదయమునకు; తోరపుకన్నుల్ = విశాలనేత్రములను; వే = వేగముగా; మొగుచుకరణిన్ = (సుఖపారవశ్యమున) మూయురీతిని; కప్పఁబడిన = మూయఁబడిన; సౌరణగండ్లన్ = గవాక్షములచేత; సౌధస్తోమము = మేడల వరుస; అమరెన్ = ఒప్పెను. అలం. ఉత్ప్రేక్ష.

క. అంత వసంతము జితహే, మంతము దీపించె మత్తమధురకకలభా
క్రాంత మురుపుష్పరసవే, శంతము సకలద్రువులఁ [1]బిసాళము [2]చెలఁగన్. 13

టీక. జితహేమంతము = గెలువఁబడిన చలికాలముకలది - చలికాలమును త్రోసి, వచ్చినది; మత్త...క్రాంతము = మదించిన కొదమతుమ్మెదలచే ఆక్రమింపఁబడినది; ఉరుపుష్పరసవేశంతము = అధికమైన పూవుఁదేనెవడియలుకలది; అగు - వసంతము = వసంతర్తువు; సకలద్రువులన్ = అన్ని వృక్షములందును; పిసాళము = వికాసము; చెలఁగన్ = అతిశయింపఁగా; దీపించెన్ = ప్రకాశించెను.

ఉ. కెంజిగురాకుడాలు దులకించినధాతుపటంబు[3]చాయఁ జే
యం [4]జదు కెక్కపుప్పొడుల నంటిన[5]తేఁటులు భూతిభృజ్జటా
పుంజముఁబోలఁగా విపినభూములలో మధులక్ష్మి పొల్చె నీ
లాంజనవర్ణుఁ గోరి తప మట్లొనరించు మృగాక్షికైవడిన్. 14

టీక. కెంజిగురాకుడాలు=ఎఱ్ఱనిలేఁజిగురుకాంతి; తులకించిన ధాతుపటంబుచాయన్, చేయన్ = ప్రకాశించినకావిబట్టకాంతిని పొందఁగా; చదుకెక్కు = రాలిన; ['బురదలుదేఱునట్టి' అని పూర్వటీక.] పుప్పొడులన్, అంటిన = పుప్పొళ్లను తాఁకిన - తమపైఁ బుప్పొడిని అంటించుకొన్న; తేఁటులు = తుమ్మెదలు; భూతిభృజ్జటాపుంజమున్, పోలఁగాన్ = బూడిద పూసికొనిన జడలగుంపువలె నుండఁగా; మధులక్ష్మి = వసంతశోభ; విపినభూములలోన్ = అడవినేలలందు; నీలాంజనవర్ణున్, గోరి = నల్లనికాటుకవన్నెకల వానిని - కృష్ణుని; మృగాక్షికైవడిన్ = రాధాదేవివలె; పొల్చెన్ = ప్రకాశించెను.

వసంతశోభకు కెంజిగురాకుకాంతి కావివస్త్రమువలెను, పుప్పొడియంటిన తుమ్మెదలు విభూతి పూసికొన్న జడలవలెను ఉండుటవల్ల ఆ వసంతలక్ష్మి తపస్సుచేయుచున్న రాధతోఁబోలుచున్నదని భావము. అలం. ఉపమ.

క. ఆవిర్భవించె నీల, గ్రీవాలికకీలికీలకేవలసఖమై
పూవులకా రుడివోవం, గా వేసవి హాసవిపులఖరకర మగుచున్. 15

---

1. చ. లపిసాళము. 2. ట. చెలఁగున్. 3. చ. చేతఁజాయం. 4. చ. ట. చదుకెక్కు. 5. చ. తేఁటుల. 6. క. బోలెపద్మినీ.

టీక. పూవులకారు = వసంతఋతువు; ఉడివోవంగాఁ = ఉడిగిపోఁగా - పోఁగా; నీల... సఖమై = శివునినొసటి యగ్నిజ్వాలలకు ముఖ్యమిత్రమయి - వానితో సమానమయి; హాసవిపుల ఖరకర మగుచుఁ = ఆనందముచే అతిశయించిన సూర్యుఁడు కలవాఁడై; వేసవి; అవిర్భవించెఁ = వచ్చెను.

వ. అప్పు డప్పటుగభస్తి హస్తియుంబోలెఁ బద్మినీప్రమోదావహకరప్రచారుండై, దవదహనంబు కురుమహీవిభుండునుంబోలె స్వగోత్రనిర్భేదననిపుణంబై, మల్లి యలపెల్లు కన్నడకవితావితానంబునుంబోలె షట్పదవృత్తవిలాసభాసురంబై, సర సులు సరసులుంబోలె వనితావిహారమహనీయంబులై రహివహించె. అంచలంచలఁ జంచలాచవలంబులును, విపులంబులు నగు పడమటిపవనంబులు పొరుగుల [1]యుప వనంబులం బెరుగు కరువలివారువంబులకు గమనాధ్యయనగురువులుంబోలె వడి మెఱసి సుడిసి, యసిత యుగు వసుధఁగాఁడి, నెఱియలువాఁతినం దదుదరవిస్ఫురి తాంత్రలతామతల్లికల*పెల్లనం బాతాళవ్యాళంబులు గానవచ్చె. పెచ్చుపెరుగు ఖరకరకరనిపాతంబుల [2]నాతప్తంబులగు నెలవులం దొరఁగి [3]పరఁగు వెలఁది [4]వెన్నెలల నీర్వట్టువెన్నెలపిట్టలు పొట్టలు నిండ నాస్వాదించె [5]రక్కెసజవ్వనులు మద్వంపుమచ్చికల నిచ్చలుఁ గ్రీడింప నా క్రీడావతుల యతులనాభీవివరంబుల నింకినవియుంబోలె నదులయుదకంబు లింకె. విచికిలమాలికాలంకృతమౌళిభా గులును, నారంజితధాతు[6]పట పరభాగులు నగు భోగులబాగున గ్రుడ్డు[7]మోచు నెఱచీమలచాలు [8]చెమ్మయిమ్ములం గ్రుమ్మరందొడం[9]గె. [10]వ్యావహారికసత్యంబు ప్రకటించు ప్రపంచంబుచేత వంచితులగు నెఱుకలేని కఱటులకరణి హరిణంబులు మరీచికావీచికాపానవివశంబులై దిశలఁ బరిభ్రమించె. ముంచుకొను సంపెఁగల సౌరభంబునకుం [11]దాళని రోలంబులలీల పయోగి[12]లోకంబులు విషయవిము [13]ఖంబు లయ్యె. ఇసుక [14]మెదువునెలవులం బన్నిన పసుపుటాఁకుంజప్పరంబుల లోనం గుప్పలించిన కప్పురంబుతోడి [15]కుసుమరేపరికుళం[16]బులును, జాజివిరులవల పును, వట్టివేళ్లవాసనలుంగల ప్రపాపాలికా[17]పఘనవర్జితంబులగు కలశోదకంబులు గ్రోలి సేదదేఱి తెరువరులు తాలవృంతానిలంబుల బలుపు కొలిపి మున్ను పరిక్షీ ణంబులగు ప్రాణపవనంబులం [18]బోసరింపం జేసిరి; తత్కాలంబున. 16

టీక. పటుగభస్తి = వాఁడికిరణములు గల సూర్యుఁడు; హస్తియుంబోలెఁ = ఏనుఁగుపోలిక; పద్మినీ.....ప్రచారుండై = పద్మలతకు సంతోషము కలుగఁజేయు కిరణముల వ్యాపనముకలవాఁడై; [ఏనుఁగు పద్మినికి (ఆఁడుయేనుఁగునకు) సంతసముఁ కలిగించు తుండప్రసరణముకలదని శ్లిష్టమగు నర్థము. ఈ యర్థము పూర్వటీకలో లేదు.] దవదహనంబు = కాఱుచిచ్చు; కురుమహీవిభుండునుంబోలెఁ = దుర్యోధనునివలె; స్వగోత్రనిర్భేదననిపుణంబై = తనదగు వనమును (తానాశ్రయించిన వనమును)

---

1. చ. యుపవనంబులును పొరు. ట. లో ఈపదము లేదు. * క. పెల్లునం. 2. చ. నతప్తం. 3. చ. వరుగు. 4. క. వెన్నెల. చ. వెన్నెలల. 5. చ. కక్కసు. 6. క. పటల. చ. పట. 7. చ. మ్రోచు. ట. నోచు. 8. చ. చెమ్మల. 9. చ. గి. 10. చ. వ్యాపహా. 11. ట. తాళక. 12. చ. లోకంబు. 13. ఖంబయ్యె. 14. చ. మెదవు. శ. ర. మెదువు. 15. చ. కును. 16. చ. బునుబొదిరి. ట. బుబొదిరి. 17. చ. పవర్జి. 18. చ. బొసరిం.

దహించుటయందు నేర్పుకలవై; దుర్యోధనుఁడు స్వగోత్ర-తన వంశపువారిని - (సోదరులను) నశింపఁ జేయుటయందు నేర్పు కలవాఁడని శ్లిష్టార్థము. మల్లియలపెల్లు = మల్లెపూలసంపద; కన్నడకవితావితానంబునుంబోలెఁ = కన్నడభాషయందలి కవిత్వపు పరంపరవలె; షట్పదవృత్తవిలాసభాసురంబై = తుమ్మెదల యొనికివలని విలాసముచేత ప్రకాశించునవై; కన్నడకవిత షట్పదము అను వృత్తముయొక్క విలాసమున ప్రకాశించునదని శ్లేషార్థము. సరసులు = చెఱువులు; సరసులుంబోలెఁ = రసికులపగిది; వనితావిహారమహనీయంబులై = స్త్రీలవిహారముచేత గొప్పవయి; రసికులపక్షమున-స్త్రీలతోడి విహారముచే గొప్పవారనుట; రహిఁ, వహించెఁ = బాగుమీఱెను. అంచలంచలఁ = ప్రతిపార్శ్వమున్ను; చంచలాచలంబులును = మెఱుపులవలెఁ జలించునవియు; విపులంబులు = ఎక్కువైనవియును; అగు; పొరుగుల యుపవనంబులఁ = ప్రక్కనుండు ఉద్యానవనములందు; కరువలివారువంబులకుఁ = గాలికి వాహనములైన జింకలకు; గమనాధ్యయనగురువులుంబోలెఁ = నడకను నేర్పు గురువులవలె; వడిమెఱసి = వేగముగలిగి; నుడిసి = చుట్టిచుట్టిపీఁచి; అసితయగు = నల్లనైన; వసుధఁ = భూమిపైని; కాఁడి=నాఁటి; నెఱియలు వాఱినఁ = బీటలుపడఁగా; తదుద.....పెల్లనఁ = దానికడుపులో (లోపలిభాగమున) ప్రకాశించునట్టి పెద్ద ప్రేగుల యాధిక్యమో (సంపదయో) యనునట్లు; పాతాళవ్యాళంబులు=పాతాళలోకములోని పాములు; [పెల్లునఁ = అతిశయముచేత' అని పూర్వటీక.] పెచ్చుపెరుగు = మిక్కిలి ఎక్కువైన; ఖరకరకరనిపాతంబులఁ = సూర్యుని (వాఁడి) కిరణములవలన; ఆతప్తంబులగు=బాగుగా తపింపఁజేయఁబడిన; నెలవులఁ = చోట్లయందు; తొరఁగి = ప్రవహించి; పరఁగు = ఒప్పిదమైన; వెలఁదివెన్నెలలఁ = స్వచ్ఛములగు చంద్రకాంతులను – (అందలి మంచును); నీర్వట్టు = దప్పిగొన్న; వెన్నెలపిట్టలు = చకోరపక్షులు; ఆస్వాదించెఁ = త్రాగెను. రక్కసజవ్వనులు = రాక్షసయువతులు; మవ్వంపుమచ్చికలఁ =ఎక్కువ వేడుకలతో; క్రీడింపఁ = జలక్రీడ లాడఁగా; ఆక్రీడావతుల, అతుల నాభీవివరంబులఁ =ఆ స్త్రీల లోఁతైన నాభీరంధ్రములందు; ఇంకినవియుంబోలెఁ = ఇంకినవో యనునట్లు; విచికిల.....భాగులును = మల్లెపూలమాలలచే అలంకరింపఁబడిన సిగలు కలవారును; ఆరంజిత ధాతుపటపరభాగులును = అంతట ఎఱ్ఱనైన బట్టలచే ప్రకాశించువారును; భోగులబాగునఁ = విలాసపురుషులరీతి; ఎఱచీమలచాలు=ఎఱ్ఱచీమలబారు; చెమ్మయిమ్ములఁ = చెమ్మగల చోట్లయందు; వ్యావ.....సత్యత్వంబు = లేని యథార్థమును - మోసపుసంగతులను; ప్రకటించు = వెల్లడించు; వంచితులు = మోసగింపఁబడినవారు; ఎఱుకలేని = జ్ఞానములేని; కఱటులకరణిఁ = మూఢులరీతిని; హరిణంబులు = జింకలు; మరీ.....శంబులై = ఎండమావుల ప్రవాహమును త్రాగ నిచ్చగించినవై; దిశలఁ =దిక్కులందు; పరిభ్రమించెఁ = తిరిగెను. ముంచుకొను = దట్టమై వ్యాపించు; సౌరభంబునకుఁ = సువాసనకు; తాళని = సహింపలేని; రోలంబంబులలీలఁ = తుమ్మెదలపగిదిని; వియోగిలోకంబులు = విరహుల గుంపులు; విషయవిముఖంబులయ్యెఁ = భోగముల కిష్టపడనివయ్యెను; ఇసుకమెదువుసెలవులఁ = ఇసుకచే మెత్తనైన నేలలందు; పన్నిన = వేసిన; పసుపుటాకుంజప్పరంబులలోనఁ = పచ్చనిపందిళ్లయందు; గుప్పళించిన = చల్లిన; ('నిండించిన' అని పూర్వటీక.) వలపును = వాసనయు; ప్రపా.....తంబులగు= చలిది పందిరులందుండుపడుచుల అవయవములనుండి; (చేతులనుండి) విడువఁబడినవైన; ['దేహములనుండి' అని పూర్వటీక.] క్రొలి = త్రాగి; తెరువరులు = బాటసారులు; తాలవృంతానిలంబులఁ = వీవనల గాలులవలన; బలుపుకొలిపి = వృద్ధిపొందఁజేసి; మున్ను = (శ్రమతీర్చుకొనుటకు) పూర్వము; పరిక్షీణంబులగు = క్షీణమునైయున్న; ప్రాణపవనంబులఁ = ప్రాణవాయువులను; పోసరింపఁజేసిరి = విజృంభింపఁజేసిరి - తెప్పరిలఁజేసిరి.

క. ఆ పద్మిని దినకరకర, తాపమునకు నోర్చి ఘోరతప మొనరిం[1]చెఁ
శ్రీపతి యడుగులగొడుగుల, ప్రాపొద[2]వినవారిఁ దాపభర మేలంటున్ ? 17

టీక. పద్మిని = పద్మినీజాతిస్త్రీయగు రాధ, తామరతీగయును; దినకరకరతాపమునకున్ = సూర్యుని కిరణములవేఁడిమికి; శ్రీపతి.....ప్రాపు=శ్రీవిష్ణువుయొక్క పాదము లను గొడుగుల యాశ్ర యము; ఒదవినవారిన్ = కలిగినవారిని; ఏల, అంటున్ ? = అంటుకొనదు.

తే. ఇట్టు లత్యుగ్రమగు గ్రీష్మ మేసరేఁగి[3]
కాలవశమునఁ దనుదాన దీలుపడియె
పెచ్చుపెరు గెట్టిదియు [4]హెచ్చి పేర్చుటెల్ల
స్రగ్గుటకె యని లోకోక్తి చాటుఁగాదె. 18

టీక. ఇట్టులు = ఈరీతిని; అత్యుగ్రమగు = మిక్కిలి భయంకరమగు; గ్రీష్మము = వేసవి; ఏసరేఁగి = మిగుల విజృంభించి; తనుదాన = తనంతతానే; తీలుపడియెన్ = క్షీణించెను; (దీలు పడియె' అని పూర్వటీక.) పేర్చుట = అతిశయించుట; స్రగ్గుటకె = తగ్గుటకే; అలం. అర్థాంత న్యాసము.

క. దీప [5]ముడుగఁ జీకటియును, గోప ముడుగ శాంతగుణముఁ గోల్కొనుక్రియ నా
టోపోద్భట మగువేసవి, కైపు [6]సడిలఁ దోఁచెఁ గారుకాలము దళమై. 19

టీక. దీపము, ఉడుగన్ = దీప మారిపోఁగా; ఉడుగన్ = నశింపఁగా; కోల్కొనుక్రియన్ = వర్ధిల్లునట్లు; ఆటోపోద్భటము = మిక్కిలి ఆర్భాటము కలది; వేసవికైపు=వేసవివిజృంభణము; సడిలన్ = తగ్గిపోఁగా; కారుకాలము = వర్షాకాలము; దళమై = దట్టమై; తోఁచెన్ = పచ్చెను. అలం. ఉపమ.

క. ఆకాశతత్త్వతనుఁడగు, కాకోలగ్రీవుకంఠకాళిమ యనఁగాఁ
గోకిలనీలము జలధర, పాకము పర్యాయవృద్ధిఁ బ్రబలఁదొడంగెన్. 20

టీక. ఆకాశ.....తనుఁడు = ఆకాశతత్త్వదేహుఁడు; కాకోలగ్రీవుకంఠకాళిమ = గరళము కంఠమునందుఁ గల శివుని కంఠముయొక్క నలుపు; కోకిలనీలము = కోయిలవలె నల్లనైనది; జలధర పాకము = పిల్లమేఘము; పర్యాయవృద్ధిన్ = క్రమక్రమాభివృద్ధిచే; ప్రబలఁదొడంగెన్ = పెరుఁగ సాగెను. అలం. ఉత్ప్రేక్ష, ఉపమ.

సీ. ధళుధళుక్కన నింగిఁ దాటించెఁ బలుమారు [7]నీరాళ్ల గొందిఁ గన్నియమెఱుంగు
పౌలస్త్యపవనసంపాతజాత[8]ప్రీతి నివిరిన మ్రాఁకుల కెలమి వచ్చెఁ
బ్రథమోదబిందుసంభారంబు మందునూనియ యయ్యెఁ బగిలిన నేలమేని
కుఱుము మంతురసానియునుబోలెఁ గనుపించెఁ దోరంపుమణులవిదూరభూమిఁ

తే. గెరలి సకిలించె షణ్ముఖిమఱునవూవు, పరిమళము చూచెఁ గరి శుష్కపల్వలంబు
గడిమి చిగిరించె [10]గ్రాజవంగడము ననిచె, నఖిలహిత మైన మేఘూోదయంబునందు.

టీక. నింగిన్ = ఆకాశమున; నీరాళ్లగొందిన్ = ఈశాన్యదిగ్భాగమున; [అని. సూర్య. ని] కన్నియమెఱుంగు = క్రొత్తమెఱుపు; తాటించెన్ = తాఁకునట్లు (కొట్టునట్లు) చేసెను; పౌలస్త్య..... ప్రీతిన్ = ఉత్తరపుగాలి సోఁకుటవలనఁ బుట్టిన ప్రీతిచేత; ఇవిరిన మ్రాఁకులకున్ = ఎండిపోయిన చెట్లకు; ఎలమి = వికాసము; వచ్చెన్ = కలిగెను; ప్రథమోదబిందుసంభారంబు = తొలుకరివాన చిను

---

1. చ. ట. చున్. 2. చ. ట. నయేని. 3.ట. మెసగరేగి. 4. చ. ట. హెచ్చి. 5. క. మణఁగ. చ. ముడుగ. 6.చ. సడలి. 7. ట. నీరాళ. 8. చ. స్ఫూర్తి. 9. ట. మఱుత. 10.చ.క్రాజ. ట. క్రొంజ

కుల సమూహము; మంతురసానియునుబోలెన్ = మంత్రసానివలె; తోరంపునుణుఁలవిదూరభూమిన్ = పెద్ద మణులుగల విదూరపర్వతప్రదేశమున; కనుపించెన్; కెరలి = విజృంభించి; షణ్ముఖుమఱువమావు = కుమారస్వామియొక్క మూఁగగుట్టుమయిన నెమలి; శుష్కపల్వలంబు = ఎండిపోయిన బురదగుంట; గ్రౌంజవంగడము = గ్రౌంజజాతిచెటవంశము; ననిచెన్ = పూచెను; మేఘోదయంబునందున్ = వాన కాలమున. అలం. స్వభావోక్తి.

తే. కారుచిచ్చును భృగురాముకారణమునఁ, బెటిలి నిర్వంశమైన భూభృత్కులంబు
క్షేత్రముల వంశవృద్ధి రాజిల్లె మఱియు, జలధరోదయవిప్రప్రసాదలబ్ధి. 22

టీక. కారుచిచ్చు = దావాగ్ని; భృగురాముకారణమునన్ = పరశురాముఁనికతమున; పెటిలి = కాలి, బ్రద్దలయి; నిర్వంశమైన, భూభృత్కులంబుక్షేత్రముల్ = (దావాగ్నిపక్షమున) వెదురులు నశించిన కొండలగుంపులపొలములందు; (పరశురామపక్షమున) వంశములు నశించిన రాజుల భార్యలయందు; మఱియున్ = మఱల - తిరిగి; జలధరోదయవిప్రప్రసాదలబ్ధిన్ = వానకాల మను బ్రాహ్మణుల యనుగ్రహమును పొందుటవలన; వంశవృద్ధి = (కాలపక్షమున) వెదుళ్లసమృద్ధి, (బ్రాహ్మణపక్షమున) రాజవంశపువృద్ధి; రాజిల్లెన్ = ప్రకాశించెను. అలం. రూపకము, శ్లేష.

తే. [1]ప్రబలువడగండ్లు నింద్రగోపములు జంబు
ఫలములును బొల్చెఁ బచ్చికపట్టులందు
వనధినీరాన[2]దొరలు నమ్మణులనెల్ల
నంబుదంబులు వెలిగ్రాసె నఱుగకనఁగ. 23

టీక. ప్రబలు = ఎక్కువైన; ఇంద్రగోపములు = ఆరుద్రపురుగులు; జంబుఫలములున్ = నేరేడుపండ్లును; పచ్చికపట్టులందున్ = పచ్చని పచ్చికబయళ్లయందు; అంబుదములు = మేఘములు; వనధినీరు = సముద్రపునీటిని; ఆనన్ = త్రాగఁగా; దొరలు, నమ్మణులనెల్లన్ = (నీటితో) కలిసియున్న తెల్లని, ఎఱ్ఱని, నల్లనిమాణిక్యముల నన్నింటిని; ('తెరలు = బయలువెడలు' అని పూర్వటీక.) అరుగక; వెలిగ్రాసెననఁగన్ = వెడలఁగ్రక్కినవో అనునట్లుగా; పొల్చెన్ = ఒప్పెను. అలం. ఉత్ప్రేక్ష.

తే. మోవిచెలువంబు గేదంగిపూవుఱేకు, సోయగము నూపుఁగన్నులసొబగుఁ జికుర
బర్హిబర్హప్రభయుఁ జూపి ప్రతిఘటించె, నంబుధరకాలసౌభాగ్య మంబుజాక్షి. 24

టీక. అంబుధరకాలసౌభాగ్యము = వర్షకాలపుశోభ; మోవిచెలువంబున్ = మోవియను చెట్టు సొరును, పెదవిసొరును; గేదంగిపూవుఱేకుసోయగమున్ = మొగలిఱేకునందమున; ఱోఁపుఁగన్నుల సొబగున్ = చలించుచున్న నేత్రములచక్కదనమును; [ఇచట పూర్వటీకలో 'చలింపఁజేయఁబడునట్టి నెమలిపురికన్నులయొక్క యందము' అని అర్థాంతరమును వ్రాయఁబడినది. అది ప్రకృతానునుగుణముగ తోఁచుచున్నది.] చికురబర్హిబర్హప్రభయున్ = కేశములవంటి నెమలిపించెపుకాంతిని; నెమలిపించెము వంటి=చికురముల కాంతిని; చూపి; అంబుజాక్షిన్ = రాధాదేవిని; ప్రతిఘటించెన్ = ఎదురుకొనెను.

ఇచటఁగల మూఁడు పోలికలలోను మొదటిది శ్లేషరూపము; రెండవది వ్యస్తము; మూఁడవది సమస్తమయి రూపకోపములతోడి శ్లిష్టము.

క. సలిలంపువృద్ధజలధర,ములు పూనిన యూఁతకోలమొత్తముల క్రియన్
దొలువానకాళ్లు లెసఁగెన్, గలహంసకులంబు లెల్లఁ గలఁకంబడఁగన్. 25

టీక. సలిలంపువృద్ధజలధరములు = నీటితో నిండిన కారుమబ్బులు; పూనిన = పట్టుకొనిన; (ముసలితనమున నడుచుట కనుకూలముగా ధరించిన) ఊఁతకోలమొత్తములక్రియన్ = ఆధారరూపము

---

1. చ. ప్రజల్బ. 2. క. చెరలు. చ. ట. దొరలు.

లగు కట్టలవలె; కలహంసకులంబులెల్లన్ = హంసలమొత్తము లన్నియు; కలఁగంబడఁగన్ = బెదరు పాటు పొందఁగా; తొలువానకాళులు = తొలుకరి వానచినుకుల ధారలు; ఎసఁగెన్ = ప్రకాశించెను. అలం. ఉపమ.

శా. అద్రిగ్రావము లుర్వి రాల [1]బలిభూతోషాడంబరంబుల్ వియో
గిదోగ్రిహం [2]బొనరింప వారినిధి కెంగే లంటఁగా వాహినుల్
భద్రేభప్రతిమానమూర్తి యగుచుఁ [3]బాథోధరశ్రేణి కుం
భదోగ్రిణంబులు గుమ్మరించె విమలాంభఃపూరధారావళిన్. 26

టీక. పాథోధరశ్రేణి = మేఘములగుంపు; భద్రేభప్రతిమానమూర్తి, యగుచుఁ = భద్రజాతి (గొప్ప) గజమును పోలినదగుచు; అద్రిగ్రావములు = కొండలబాళ్లు; ఉర్వి = భూమిపై; రాలన్ = దొర్లిపడఁగా; బలిభూతోషాడంబరంబుల్ = గొప్పబలము కల ఊఱుముల ఆర్భాటములు; వియోగి ద్రోహంబు = విరహులకు కష్టమును; ఒనరింపన్ = కలిగింపఁగా; వాహినుల్ = నదులు; వారినిధి కెంగేలు = సముద్రపుహస్తమును; అంటఁగాన్ = గ్రహింపఁగా - అనఁగా నదులు సముద్రముతోఁ గలిసికొనఁగా; విమలాంభఃపూరధారావళిన్ = నిర్మలజలప్రవాహపూరమును; కుంభద్రోణంబులు = కుండలు, తూములునుగా - కడవలతోఁ గుమ్మరించినట్లుగా; కుమ్మరించెన్ = ఎక్కువగా వెడలఁ గ్రక్కెను. అలం. స్వభావోక్తి, ఉపమ.

క. పాపటతెఱువున డిగి నా,సాపుటముక్తాఫలప్రచారంబై రా
ధాపృథునఖీరుహాముల,పైపైఁబ్రథమోదబిందుపటలము నిగిడెన్. 27

టీక. ప్రథమోదబిందుపటలము = తొలుకరిమొదటివానచినుకులగుంపు; పాపటతెఱువునన్ = సీమంతమార్గమున; డిగి = దిగి - జాఱి; నాసాపుటముక్తాఫలప్రచారంబై = ముక్కుచివఱి, ముత్యముల వలె నున్నదయి; రాధాపృథువక్షోరుహాములపైపైన్ = రాధాదేవియొక్క పెద్దస్తనములమీఁదు మీఁదుగా; నిగిడెన్ = వ్యాపించెను.

ఈ వర్ణనమునకుఁ గాళిదాసమహాకవి కుమారసంభవమున కూర్చిన "స్థితాఃక్షణం పక్ష్మసు తాడితాధరాఃపయోధరోత్సేధనిపాతచూర్ణితాఃవళీషుతస్యాఃస్ఖలితాఃప్రపేదిరే, చిరేణనాభిం ప్రథమోదబిందవః" అను ప్రసిద్ధశ్లోక మాధారముగాఁ గన్పడుచున్నది. అయినను ఆ వర్ణన మిందు చాల వఱకు మాఱిసది. పాపటతెఱువనుటచే సీమంతము, ఒక మార్గమును పోలియున్నదనియు, ముక్కుకొనకు జాఱిన నీటిబిందువు ముత్యమువలె నున్నదనుటయు, ఉన్నతములగు స్తనముల పైపైఁబడుటయు రమణీయములగు కల్పనములు. అలం. స్వభావోక్తి, ఉపమ.

సీ. పెరిగి సూచీముఖాభేద్యంబులగు నంధకారధారాచ్ఛటల్ గాఱుకొనినఁ
గర్ణజ్వరాపాదకంబులై దంభోళి గంభీరరవములు గడలుకొనిన
ముజ్జగంబుల ముచ్చమునిగింపఁగాఁజాలు నీదగాడుపులు బిట్టెదురుకొనిన
దుర్దమకర్దమస్తోమసంఛన్న [4]భూముల సోనవానలు ముంచుకొనినఁ
తే. జెదర [5]కజికాలఁ గన్నువచ్చినవిధాన, నాథసంకేతముల కేఁగు నడికిరేలు
కాయసంభవబాధానహాయ మగుచు, సైర్వరిణీకోటి నిర్భయసైర్వరథాటి. 28

టీక. పెరిగి = దట్టములై; సూచీముఖాభేద్యంబులు=సూదిమొనచేతఁగూడ భేదింపరానివి-సూది మొనమోపుటకును సందులేనివి; అంధకారధరాచ్ఛటల్ = చీఁకటులతెరల గుంపులు; కారుకొనినన్ =

---

1. క. బల. చ. ట. బలి. 2. చ. ట. బునొనర్ప 3. క. పాథో. 4. చ. ట. ములు. 5. చ. కటుకాళ్లు. (తే. లో ఁ, ఁ పాదములు వ్యత్యస్తములు.)

వ్యాపించినను సరే; దంభోళిగంభీరరవములు = గొప్పపిడుగుల ధ్వనులు; ['వజ్రాయుధముయొక్క వెలితిలేని ధ్వనులు' అని పూర్వటీక.] కర్ణజ్వరాపాదకంబులై = చెవులకు బాధను కలిగించునవై - చెవులు బ్రద్దలుచేయుచున్నవై; కడలుకొనినన్ = దిక్కులన్నిటవ్యాపించినను సరే; ముజ్జగంబులు=మూడు లోకములను; ముచ్చముడిగింపఁగాఁజాలు = మిక్కిలి ముడుఁగుకొనునట్లు (చలికి కాళ్లు దగ్గఱగా ముడుచుకొనునట్లు) చేయునట్టి; ఈఁదగాడుపులు; = చలిగాలులు, బిట్టు = వేగముగా; ఎదురుకొనినన్ = ఎదురుగా వీచి, బాధించినను సరే; సోనవానలు = ముసురువానలు; దురమ.....భూములన్ = ఎక్కువైన బురదగుంపులచే కప్పఁబడిన నేలలపయి; ముంచుకొనినన్ = ఎక్కువగా వ్యాపించి వను సరే; బెదరక = జడియక; అఱికాలన్, కన్నువచ్చినవిధానన్ = అఱికాలిలో కన్ను ఉన్నట్లుగా - దారితప్పిపోకుండునట్లు; నడికిరేలు = అర్ధరాత్రులందు; శ్వేరిణీకోటి = కులటలగుంపు - (ఇది కర్తృపదము) కాయ.....సహాయము = మన్మథబాధయే సహాయముగాఁగలది; అగుచున్; నిర్భయస్వైరథాటిన్ = భయములేని స్వేచ్ఛాగమనమున; నాథసంకేతములకున్ = ప్రియులు ఉన్న తావులకు; ఏఁగున్. అలం. విశేషోక్తి, లోకోక్తి.

క. త్రిదశగురుప్రతిమానులు, నిది పగలిది రాత్రి యనుచు నేఱుపఱుపలే
రు దళితహరినీలమణి, చ్ఛదనీలము మొగులు సూర్యచంద్రుల మ్రింగన్. 29

టీక. దళిత.....నీలము = కోఁతకోయఁబడిన ఇంద్రనీలమణికాంతివంటి కాంతి కల్గిన దయిన; మొగులు = మేఘము; మ్రింగన్ = కప్పివేయఁగా; త్రిదశగురుప్రతిమానులున్ = (బుద్ధియందు) బృహస్పతితో సమానులును; వేఱుపఱుపలేరు = నిర్ణయింపలేరైరి. అలం. ఉపమ.

క. తరణిలయానంతరమున, గర మమరు దిగంతములను ఖద్యోతంబుల్
మరలఁగఁ దైజససృష్టికిఁ, బరమాణుచయంబు గూడఁబడుచందమునన్. 30

టీక. తరణిలయానంతరమునన్ = సూర్యాస్తమయమునకుఁ దరువాత; ఖద్యోతంబుల్ = మిణుఁగురుఱురుగులు; మరలఁగన్ = తిరిగియు; తైజససృష్టికిన్ = తేజస్విసృజింపఁబడుటకు; పరమాణుచయంబు = తేజఃపరమాణుపుంజము; కూడఁబడుచందమునన్ = దగ్గఱదగ్గఱగాఁ జేరుచున్నట్లుగా; దిగంతములను = దిక్కులకొనలందు; కరము = మిక్కిలి; అమరున్ = ఉండును - ప్రకాశించును. అలం. ఉత్ప్రేక్ష.

సీ. ఇంద్రచాపంబు గా దిది మౌళిత[1]లమున సవరించు బర్హాపించంబుగాని
భిదుర[2]ఘోషంబు గా దిది పాంచజన్యసంజాతగంభీరఘోషంబుగాని
యాశ్రయించిన బలాకావళి గా దిది హారిముక్తాహారయష్టిగాని
యిది కోలమెఱుఁగుగా దుదిరిబంగారంపుఁబసిమి గ్రమ్మెడు పచ్చపట్టుగాని

తే. వృష్టిగా దిది కరుణాంబువృష్టిగాని, నీలమేఘుంబు గా దిది నీలవర్ణుఁ
డౌర! నామ్రోలఁ బ్రత్యక్షమయ్యె ననుచు, హర్షపులకితతనువయ్యె నవ్వధూటి.

టీక. రాధాదేవి సదా విష్ణుధ్యానతత్పరయై యుండుటచే వర్షకాలపు విలసనమున్నియు నామెకు విష్ణువిలసములుగనే కన్పడిన ట్లిందు వర్ణింపఁబడుచున్నది. ఇంద్రచాపంబు = ఇంద్రధనుస్సు; మౌళితలమునన్ = శిరస్సుపై; సవరించు = అలంకరించిన; బర్హాపించంబు = నెమిలిపించెము; భిదురఘోషంబు= పిగుడుచప్పుడు; పాంచ.....ఘోషంబు = పాంచజన్యమను పేరిటి శంఖమునుండి పుట్టిన గొప్పధ్వని; బలాకావళి = కొంగలగుంపు; హారిముక్తాహారయష్టి = మనోహరమైన ముత్యాలహారముయొక్క పేట; కోలమెఱుఁగు = పంకరలేని మెఱుపు; ఉదిరి బంగారంపుఁబసిమి = మేలిమిబంగారపుకాంతి; క్రమ్మెడు=

1. చ. తటమున. 2. చ. ఘాతంబు.

వ్యాపించునట్టి; వృష్టి = వర్షము; కరుణాంబువృష్టి = దయయను వర్షము; అవ్యధూటి = ఆస్త్రీ - రాధాదేవి; హర్షపులకితతనువు = సంతోషమున గగుర్పాటుపొందిన దేహము కలది. అలం. అపహ్నుతి.

వ. ఇట్లనవరత ధ్యానధారాప్రవాహమగ్నహృదయ యగు నా గగనావలగ్నకు నిఖిలజగద్వలయంబును విష్ణుమయంబై తోఁచె; నంత భక్తవత్సలుం డగు శ్రీవత్సవక్షుండు. 32

టీక. అనవరత.....హృదయ = ఎడతెగని ధ్యానమను ప్రవాహమున మునిగిన మనస్సుకలది; గగనావలగ్నకుఁ = ఆకాశమువంటి (శూన్యమగు) నడుము గల రాధాదేవికి; నిఖిలజగద్వలయంబును= సమస్తభూమండలమును; శ్రీవత్సవక్షుండు = శ్రీవత్సమను మచ్చ ఱొమ్మున కలవాఁడు - శ్రీకృష్ణుఁడు.

సీ. అరచంద్రులోని చిహ్నాంశకంబునుబోలె నుదుటఁ గస్తురిబొట్టు పదనుకొనఁగ
గగనంబునందలి ఖరమరీచియుఁబోలె సురమునఁ గౌస్తుభం బొఱపుమీఱి
సురభూజశాఖలఁ జుట్టు తేఁటులుఁబోలెఁ గేలఁ బచ్చలకడియాలు మెఱయఁ
గొదమ సంపెఁగ మొగ్గతుదఁ బొన్నవిరిబోలె ముక్కున ముంగఱముత్తె మమర

తే. నీలగిరిఁ గప్పు వెన్నెలనిగ్గుబోలె, నవకమగుమేన హరిచందనంబు వొనరు
వివిధమణిభూషణప్రభల్ వెలయ ఫలిత, కల్పతరులీల రాధయగ్రమున నిలిచి.

టీక. అరచంద్రులోని = చంద్రవంకలోని; చిహ్నాంశకంబునుబోలి = చిన్నమచ్చవలె; పదనుకొనఁగఁ = చెమ్మగిల్లఁగా; కృష్ణునినుదురు చంద్రవంకవలెను, అందలి నల్లని కస్తురిబొట్టు మచ్చవలెను ఉన్నవనియు, చంద్రునిలోని యమృతమువలన మచ్చ చెమ్మగిల్లినట్లు, చెమర్చుటచే కస్తురిబొట్టు చెమ్మగిల్లినదనియు భావము. ఖరమరీచియుఁబోలెఁ = సూర్యునివలె; ఒఱపుమీఱి = అందగింపఁగా; [గగనవక్షములకును, సూర్యకౌస్తుభములకును సామ్యము.] సురభూజశాఖలఁ = కల్పవృక్షపుఁగొమ్మలను; చుట్టు = చుట్టుకొనియున్న; కేలఁ = హస్తములందు; (బాహువులు శాఖలవలెను, గరుడపచ్చల కడియాలు తుమ్మెదలవలెను గలవనుట;) కొదమసంపెఁగమొగ్గతుదఁ = లేతసంపగిమొగ్గచివఱ; ముంగర ముత్తెము=నాసామణియైన ముత్యము; (ముక్కు సంపెఁగమొగ్గవలెను, ముత్యము పొన్నపుష్పువలెను ఉన్నవని భావము.) కప్పు = ఆక్రమించిన; వెన్నెలనిగ్గువోలెఁ = లేఁతవెన్నెలవలె; నవకమగు = మృదువైన; మేనఁ = శరీరమున; హరిచందనంబు = పచ్చని గంధము; పొదువఁ = క్రమ్మఁగా; ఫలితకల్పతరులీలఁ = పండిన కల్పవృక్షమువలె, [పండిన కల్పవృక్షమున రంగురంగుల పండ్లుండునను.] రాధయగ్రమున్ = రాధయెదుట. అలం. ఉపమ.

ఉ. శ్రీదనరఁ గృపారసము చిల్కఁ దపోఽనలజాయమానహృ
త్ఖేదము మానిపించి తనకేలను గేల్దెమలించి నిర్భరా
హ్లాద మెలర్ప నయ్యువతి నర్ధశరీరము నట్లు ప్రోచె న
య్యాదవరాజవంశమణి యద్రిజ నేలిన శూలిపోలికన్. 34

టీక. శ్రీ, తనరఁ = శోభ, ప్రకాశింపఁగా; కృపారసము = దయ; చిల్కఁ = ప్రసరింపఁగా; అయ్యాదవరాజవంశమణి = యాదవరాజులలో శ్రేష్ఠుఁడయిన శ్రీకృష్ణుఁడు; తపోఽనల...ఖేదమున్ = అగ్నివంటి తపస్సువలన కలిగిన శరీరాయాసమును; మానిపించి = పోఁగొట్టి; తనకేలను = తనచేతితో; కేల్, తెమలించి = రాధచేతిని కదలించి; నిర్భరాహ్లాదము = అంతములేని సంతసము; ఎలర్పఁ = అతిశయింపఁగా; అయ్యువతిఁ = ఆరాధను; అర్ధశరీరమునట్లఁ = తనదేహములోని సగభాగమునట్లు—

---

1. క. అంశంబునుం. చ. అంశకంబును 2. చ. బచ్చని. 3. చ. తుది. 4. క. ముత్య. చ. ట. ముత్తె.

(భార్యనుగాఁజేసికొని); అద్రిజ = పార్వతీదేవిని; శూలిపోలిక = శివునివలె; ప్రోచె = కాపాడెను - బాధలేకుండ రక్షించెను. అలం. ఉపమ.

క. రాధాసంగము ముదితుని, మాధవుఁ గని యోటుపడినమాడ్కిఁ దెరలె శం
పాధరము తనదువర్ణము, బాధిత మగునేని వెలుకఁబాఱు ఘనుండున్. 35

టీక. రాధాసంగముదితునిక = రాధచేరికచే సంతోషించినవానిని; మాధవున్క = శ్రీకృష్ణుని; ఓటువడినమాడ్కిక = జయింపఁబడినట్లు; శంపాధరము = మేఘము; తెరలెక = కలఁతపడెను; తనదువర్ణము = తనరంగు, తనజాతియు; ఘనుండుక = మేఘమును, గొప్పవాఁడును కూడ; వెలుకఁబాఱుక = వెలవెలపోవును; (ఘనుఁడు వెలివేయఁబడుననియు గ్రాహ్యము.) జాతిభ్రష్టుఁడు వెలివేయఁబడుట ఆచారసిద్ధము. [శరద్వర్ణనము.] ['తెరలెక =చలించెను' అని పూర్వటీక.] అలం. ఉత్ప్రేక్ష, శ్లేష.

క. నీలాంజనవర్ణుఁడు రా, ధాలీలావతిఁ [1]బెనంగి తనరెడుకరణిన్
గాలము శరత్సమాగము, హేలాసౌభాగ్యమహిమ నేపు వహించెన్. 36

టీక. నీలాంజనవర్ణుఁడు = నల్లకాటుకకాంతి కల శ్రీకృష్ణుఁడు; పెనఁగి = కలసిమెలసి; తనరెడు కతనక = అతిశయించునట్లుగా; కాలము = ఆ సమయము; శరత్...మహిమక = శరత్కాలపురాక యొక్క విలాసపుగొప్పతనముచే; ఏపుక = ఆధిక్యమును; వహించెక = పొందెను. అలం. ఉపమ.

సీ. కలఁకనీ రెంతయు గతకల్మషముఁజేసె, గతకాఫలమురీతిఁ గలశసూతి
పాపటదీర్చె భూభాగంబు [2]నాశ్యాన, శాదంబు శకటౌఘచక్రధార
శిఖి తాండవము *కళాసిగఁ జేసి సడలించెఁ గఱకుటీఁకలపేరి కాసెబిగువు
లుడిగిన జడివాన లుదయించె వెండియుఁ గరిఘటామదవృష్టికైతవమున
తే. తెల్లు శోభిల్లె మంకెన లుల్లసిల్లెఁ, గాలకంధరవాహంబు గర్జు[3]రేఁగె
ముదిత[4]శతగోపకన్యకావదనతులిత, లలితరుచిఁ బొల్చె రాకాకళాధరుండు. 37

టీక. కలశసూతి = అగస్త్యుఁడు; కలఁకనీరు = బురదనీటిని; కతకాఫలమురీతిక = ఇండుగవలె; గతకల్మషముక = మురికిలేని దానిని - పరిశుద్ధమైనదానినిగా; ఆశ్యానశాదంబుక = ఎండినబురదగల; భూభాగంబుక = భూమిని; శకటౌఘచక్రధార = బండ్లచక్రములఅంచులు; పాపటదీర్చెక = పాపట. ఏరుపడునట్లుచేసెను-(ఎండిన బురదనేలలపయి బండ్ల వరుసగా నడువఁగా, చక్రములచాళ్లు ఏర్పడెననుట.) శిఖి = నెమలి; తాండవముక = నృత్యమును; కళాసిగఁజేసి = అలసిపోవునట్లు - విపరీతముగఁజేసి; కఱకుటీఁకలపేరికాసెబిగువులు = బిఱుసువెండ్రుకలకు దట్టిబిగువు; సడలించెక = జాఱి విడిచెను-రాల్చెను. [ఇచట'కళాసిక'అను పాఠము ప్రకారము 'కళాసికఁజేసి=నాట్యక్రియావిశేషముచేత' అని పూర్వటీకయందును, 'కళాసిక = తాండవాదులచివఱఁ గావించు కృత్యవిశేషము? అని కొంత సందిగ్ధముగ సూర్యరాయాంధ్రనిఘంటువునను అర్థ మీయఁబడినది. కాని శిఖి కళాసిగక తాండవము, చేసి, కఱకు.....బిగువులు, సడల్చెక' అని యుండుటచే మోది యర్థము లనుగుణములు కావని తెలియకపోదు.] ఉడిగిన = ఆగిపోయిన; కరి.....వమునక = ఏనుఁగుగుంపులయొక్క మదవర్షపునెప మున; వెండియుక = మఱల; ఉదయించెక = పుట్టెను - ప్రారంభమయ్యెను. కాలకంధరవాహంబుగర్జు= నీలకంఠుని వాహనమగు వృషభముయొక్క మదము; రేఁగెక = విజృంభించెను. రాకాకళాధరుండు= సంపూర్ణచంద్రుఁడు; ముదిత.....రుచిక = సంతోషించిన రాధాదేవి ముఖకాంతితో సమానమగు కాంతితో; పొల్చెక = ప్రకాశించెను. అలం. ఉపమ, స్వభావోక్తి.

---

1. క. తినిపెనఁగి చ. తిబెనంగి. 2. చ. నాస్యసస్యాదం. *క. కళాసిక. సూర్య. కళాసిక. చ. కళాసిగ 3. చ. వెగె. 4. చ. శత.

క. చనుమొలకలు గల కన్యా,జనములఁ [1]బురుడించెఁ బద్మసర[2]సీరేఖల్
ననవిలుతు మిట్టకోలలు,వనరుహాముకుళములు గానవచ్చుటకతనన్. 38

టీక. ననవిలుతు మిట్టకోలలు = పూవులు విండ్లుగాఁ గల మన్మథుని మిట్టకోలలయిన; [చివఱ కొంచెము గుండ్రముగా, మొద్దుగా నుండు బాణములు మిట్టకోలలు; ఇచట పూర్వటీకాకారులు 'మిట్ట= తీక్ష్ణము' 'మిట్టకోల' అను శబ్దరత్నాకరము ననుసరించి 'కఱకుబాణములు' అను నర్థమును గ్రహించిరి. అది సరికాదు.] వనరుహాముకుళములు = తామరమొగ్గలు; కానవచ్చుటకతనన్ = కనఁబడుటచేత; పద్మసరసీరేఖల్ = తామరకొలఁకులు; చనుమొలకలు, గల = మొలకచన్నులు కల; పురుడించెన్ = అనుకరించెను'- పోలెను. అలం. ఉపమ.

చన్నులకు మిట్టకోలలతోడి సామ్యము ప్రథమాశ్వాసమునను చెప్పఁబడి(ప. 126) యున్నది.

క. అలరాధికాధరాధర, [3]దళమున యదుభర్త [4]నినుచు దంతక్షతరే
[5]ఖలువోలెఁ గ్రొత్త మంకెన, యలరులపైఁ దేఁటు లమరె నా సమయమునన్.39

టీక. అల = ప్రసిద్ధమైన; రాధికాధరాధరదళములన్ = రాధయొక్క క్రిందిపెదవిపయి; యదుభర్త = శ్రీకృష్ణుఁడు; నినుచు = నింపు - ఉంచు; దంతక్షతరేఖలువోలెన్ = పంటికాటుల చిహ్నములవలె; క్రొత్తమంకెనయలరులపైన్ = అప్పుడు పూచిన మంకెనపూలపయి; తేఁటులు = తుమ్మెదలు; అమరెన్. అలం. ఉపమ.

తే. పాంచజన్యంబు రాధికాచంచలాక్షీ, [6]కంధరకునోడి రొచటనో క్రాఁగిపోవఁ
దద్గతధ్వని తద్భర్తదాయ యనియొ,చేరె వృషభంబుకంఠకుటీరవాటి. 40

టీక. పాంచజన్యంబు = విష్ణువుశంఖము; రాధికాచంచలాక్షీకంధరకున్ = రాధయొక్క మెడకు; క్రాఁగిపోవన్ = క్రాఁగగా -నశించిపోఁగా; ['క్రాఁగి = తపించి' అని పూర్వటీక.] తద్గతధ్వని= పాంచజన్యపుధ్వని; తద్భర్తదాయ యనియొ = రాధభర్తయగు కృష్ణుని శత్రువగు కారణముచేతనో ఏమో; వృషభంబుకంఠకుటీరవాటిన్ = వృషభముయొక్క కంఠమను గుడిసెచాటున; చేరెన్ =దాఁగు కొనెను. రాధకంఠము ఆకారమున పాంచజన్యము నోడించుటచే ఆ రెండిటికిని శత్రుత్వము ఏర్పడెను. కావున రాధమగఁడగు కృష్ణుఁడును శత్రువయ్యెను. అందువలన శంఖముయొక్క ధ్వనియు కృష్ణునకు పగయగుటచే అతని శత్రువగు వృషభమును శరణుజొచ్చెను. [కృష్ణునకు వృషభాసురుఁడు పగవాడఁగుట ప్రసిద్ధము.] రాధమెడ పాంచజన్యమువలె నున్నదనియు, ఆ శరత్కాలములోని యెద్దులమంకెలు పాంచ జన్యధ్వనిని పోలుచున్నవనియు తాత్పర్యము. పగవానికోడిన దాయ, ఆ పగవానికి పగవాఁడగువానిని ఆశ్రయించుట రాజనీతి. శత్రువుయొక్క శత్రువు మిత్రుఁడగునుకదా!

తే. పుండరీకుని రక్షింప భూమిభార, నణఁప నవనీతలంబున నవతరిలిన
యల్లునిగఁతంచి వచ్చు దుగ్ధాబ్ధి యనఁగఁ,జంద్రికాపాండు జలధరచ్ఛాయలొదలె.

టీక. అవనీతలంబునన్ = భూమిపై; అవతరిలిన = పుట్టిన; అల్లునిగుఱతించి = అల్లుఁడగు విష్ణువు కొఱకయి; దుగ్ధాబ్ధియనఁగన్ = పాలసముద్రమో యనునట్లు; చంద్రికా.....చ్ఛాయ = వెన్నెల వలె తెల్లనైన మేఘములకాంతి; పొదలెన్ = వ్యాపించెను. శరదృతువున మేఘములు వెల్లనగుట స్వభావము. అలం. ఉత్ప్రేక్ష.

---

1. చ. బురణించె. 2. చ. సరసిజ. 3. చ. దళమున. క. దళముల. 4. క. నిలుచు. చ. నినుచు. 5. క. ఖలుబోలె. 6. చ. కందరకు.

సీ. కలుగకుండిన నేమి కడిమిపువ్వులతావి ననిచిన మరున మెంతటికి' నోప?
దొడవకుండిన నేమి మదకేకినటనంబు చాలదె యంచల సంభ్రమంబు?
[1]మెఱవకుండిన నేమి మెఱుఁగులపొలప మేతన్మాత్రములె శాలిధళధళములు?
సుడియకుండిన నేమి సోనవానలపెల్లు గజదానవృష్టికిఁ గడమ కలదె?

తే. కారుకాలానఁ గలిగిన గౌరవంబు, చౌకయ్యె తోఁచె శరదృతుసౌష్ఠవమున
[2]నురిలి తొల్లిటి యధికారి యోసరిలిన, వెనుక యధికారియవికావె విభవకళలు.

టీక. ననిచిన = చిగిరించిన; ఎంతటికిఁ = దేనికి? ఓపదు? = తగదు? మదకేకినటనంబు=మదించిన నెమళ్ళనాట్యము; ఒదవకుండినఁ, ఏమి? = కలుగకపోయిన (నష్టము) ఏమి? మెఱుఁగులపొలపము = మెఱుపులకాంతి; శాలిధళధళములు = శాలిధాన్యపుఁజేల తళతళకాంతులు; ఏతన్మాత్రములె? = సామాన్యమైనవా? (సాటిలేనివని భావము.) సోనవానలపెల్లు = జల్లువానలమొత్తము; సుడియకుండిన నేమి? = చుట్టిచుట్టి రాకున్న ఏమి నష్టము? గజదానవృష్టికిఁ =ఏనుఁగుల మదజలవర్షమునకు; కడమ, కలదె? = హద్దు లేదు. శర.....వమునఁ = శరత్కాలపు సంపదవలన; కారుకాలానఁ = వర్షర్తువున; గౌరవంబు = గొప్పతనము; చౌకయ్యె = తేలికయ్యె; తోఁచెఁ; ఏలయన - శరదృతువు తన ధర్మములను కలిగియుండియు, వర్షకాలపు ధర్మములనుగూడ చూపఁజాలియుండుటచే ఈ ఋతువు ముందు వర్షర్తువు తీసికట్టయ్యెనని భావము. ఉరిలి = (తనయధికారమును) విడిచి; ఓసరిలినఁ = తప్పుకొన్నచో - (అధికారమును విడిచి) పోఁగా; విభవకళలు=ఐశ్వర్యపుకళలు - అధికారములు; వెనుకయధికారియవికావె !=అతనిక్రింద నుండిన అధికారివేకదా! పెద్దయధికారి యొకఁడు విశ్రాంతిదీసికొని వివరింపఁగా అట్టుపైని అధికారమంతయును క్రిందియధికారిదే కదా ! అలం. విభావన, అర్థాంతరన్యాసము.

ఉ. పాఁడియుఁ బంటయుం గలిగి పంకవిహీనమనోహరాంబువుల్
[3]వేఁడినచోట నెల్లఁ బ్రభవింపఁగ, భానుఁడు శీతభానుఁడుఁ
గాఁడినమేఘకాళిమవికారము దూరముసేయు నెంతయుఁ
గాఁడెమిచూపె శారదదినంబులు నిర్మలమౌక్తికాకృతిన్. 43

టీక. పంకవిహీనమనోహరాంబువుల్ = బురదలేని స్వచ్ఛజలములు; వేఁడినచోటనెల్లఁ =కోరిన స్థలములన్నింటను; ప్రభవింపఁగఁ = పుట్టఁగా - కలుగఁగా - ఊరఁగా; భానుఁడుఁ = సూర్యుఁడును; శీతభానుఁడుఁ = చంద్రుఁడును; కాఁడిన = నాఁటుకొన్న; మేఘకాళిమవికారముఁ = మేఘముల యొక్క వికారపునల్లరూపును; శారదదినంబులు = శరత్కాలపురోజులు; నిర్మలమౌక్తికాకృతిఁ = స్వచ్ఛములగు ముత్యములవలె - నిర్మలయి యనుట; కాఁడెమిచూపెఁ = గొప్పతనమును చూపెను; [ముద్రితప్రతిలో ఇట 'వేఁడినచోట నెల్లఁ' అనుపాఠము కలదు; టీకాకర్తలు 'వేఁడినఁ = కోరినను.' అని అర్థమును వ్రాసిరి.]

సీ. రతిగట్టిరి మహీరమణు లశ్వములకు భూరినీరాజనపూర్వకముగ
ఫలకగ్రహణముఁ జౌపదములగరిమంబుఁ బరఁగె బాలకులకు గురువులిండ్లఁ
దుమికి చిచ్చుఱితోరణములు దూఱినవారు దూఱిరై కృతాంతుతోరణములు
భుజియించెఁ బ్రజ భుజాభోజనంబులు సిగబంటిగాఁ [4]దొలుక్రొత్తవంటకములు

తే. నఖిలదిగ్జయకాంక్షుఁ బుష్పాయుధుండు, వెలిగుడారంబులో వచ్చి విడిదిచేసె
మురళి మ్రోయించెఁ ద్రిభువనమోహనముగ, రాధ కింపుగ నాదినారాయణుండు.

---

1. చ. ట. మఱువ. 2. చ. నురివి. 3. క. నెల్లచోట. చ. ట. చోటనెల్ల. 4. క.తొలి. చ.తొలు

టీక. మహీరమణులు = రాజులు; భూరి.....కముగ్గ = గొప్పహారతులిచ్చుటతోఁగూడ - తొలుత హారతుల నిచ్చి; రక్షగట్టిరి = రక్షణమునకైన మూలికాదికమును కట్టిరి; గురువులిండ్లన్ =గురువుల గృహాములందు; ఫలకగ్రహణమున్ =పలకలు పట్టుకొనుటయు; చౌపదములగరిమంబున్ =(గీతికల) గిలకలపద్యముల గొప్పతనమును; పరఁగెన్ = జరిగెను; ["చౌపదముల = చిందులు త్రొక్కుటల యొక్క" అని పూర్వటీక.] దుమికి = గంతులువేసి; చిచ్చఱతోరణములు = జ్వాలాతోరణములను; [ఎండుటరఁటియాకులు మొదలగువానిని తోరణములుగఁ గట్టి, వానికి నిప్పు అంటించి, అవి జ్వలించుచున్నపుడు వానిక్రిందినుండి పోవుట కుపయోగించు తోరణములు; ఈ యుత్సవము కార్తికపూర్ణిమ నాఁడు. (శరదృతువున) వచ్చును.] ['చిచ్చఱతోరణములు = నిప్పగుండములచాళ్లు" అని పూర్వటీక.] కృతాంతతోరణములు = యమునిచే ఏర్పఱుపఁబడిన దుర్గమములగు తోరణములను; దూరవైరి = ప్రవేశింపవైరి; ఈ లోకమున జ్వాలాతోరణములక్రిందనుండి పోవువారికి యమలోకమున తోరణములను దూరు బాధ లేదని భావము. ప్రజ = జనము; భుజాభోజనంబులు = విందుభోజనములుగా - తేరగా వచ్చిన భోజనములుగా; తొలుత్రొత్తవంటకములన్ = అప్పటికప్పుడు తయారయిన ఆహార వస్తువులను; సిగబంటిగాన్ = తలమునుఁగ - సమృద్ధిగా; భుజియించెన్; [ఈ 'భుజాభోజనములు' 'భుగాభోజనములు'గా వాడుకలో నున్నది.] పుష్పాయుధుండు = మన్మథుఁడు; అఖిల దిగ్జయకాంక్షన్ = అన్నిదిక్కులను జయించు కోరికతో; వచ్చి; వెలిగుడారంబులోన్ = బయటి (పొలిమేర పన్నిన) గుడారములో; విడిదిచేసెన్ = బసచేసెను - రాధకు సమీపమునసే పొంచి యుండెననుట; ఆదినారాయణుండు = విష్ణువు; త్రిభువనమోహనముగన్ = ముల్లోకములు పరవశము లగునట్లు; మురళిన్ = పిల్లనగ్రోవిని; మ్రోయించెన్. - ప్రత్యక్షమై యామెకోరిక నీడేర్చెననుట. అలం. స్వభావోక్తి, ఉదాత్తము.

వ. ఇట్లు నిజజలనిమజ్జజ్జంతుజాలంబులకు ఋణత్రయమోచనహేతువగు నా ఋణవిమోచనతీర్థంబునం దపంబు నేసి రాధ కృతార్థ యయ్యె, నయ్యాదవకి [1]శోరుండును గృష్ణోదరీసహాయుండై మాయాశబలితుండగు జీవపురుషుని [2]పరుసున వివిధభోగపరాయణుండై [3]ప్రవర్తించుచుండె .నయ్యెడఁ బుండరీకుని ప్రకారం బాకర్ణింపుము. 45

టీక. నిజ.....జాలంబులకున్ =తన నీటియందు మునిగిన ప్రాణులకు; ఋణత్రయవిమోచన హేతువగు=దేవఋణము, ఋషిఋణము, పితృఋణము అను మూఁటిఋణముల ఋణములను తీర్చుకొనుటకు కారణమైన; [జప, పూజా, హోమాదులవలన దేవఋణమును, వేదాధ్యయనమువలన ఋషిఋణమును, పుత్రసంతానమువలన పితృఋణమును తీర్పవలెనని పెద్దలందురు.] అయ్యాదవకిశోరంబును = ఆ గోపబాలకుఁడగు కృష్ణుఁడును; కృష్ణోదరీసహాయుండై = ఆ రాధతోఁగూడి; మాయాశబలితుండగు=మాయచే ఆవరింపఁబడిన; జీవపురుషునిపరుసునన్ = జీవాత్మవిధమున; వివిధభోగపరాయణుండై = అనేకములగు భోగముల ననుభవించువాఁడై.

క. ఉపమింపఁగరాని తప, స్తపమునఁ గడువాఁడి మీఱు [4]ధరణీసుమన
స్తపనుఁడు కమలవికాసం, బెపుడును నుడివోనితావి నింపుపహింపన్. 46

టీక. ఉపమింపఁగరాని = సాటిలేని; తపస్తపమునన్ = తపస్సనెడి వేసఁగియందు; వాఁడి మీఱు = విజృంభించుచున్న; ధరణీసుమనస్తపనుఁడు = బ్రాహ్మణుఁడైన (పుండరీకుఁడను) సూర్యుఁడు;

---

1. క. కిశోరంబును. చ. కిశోరుండును. 2. చ. పరుసన. 3. క. పరంగు. చ. ట. ప్రవర్తించు.
4. చ. ధారుణి.

ఎపుడును = ఎల్లపుడును; ఉడివోని తావిక్ = మానని - విడువని పరిమళముచేతను, పరమాత్మసాక్షాత్కార రూపపరిమళముచేతను; కమలవికాసంబు = తామరపూవులు వికసించుట, హృత్కమలము వికసించుట యును. అలం. శ్లేష.

క. ఆద్యశివాధిష్ఠితమై, యుద్యద్భ్జ్యోతిర్విలాసయుతమై స్వశిరః
[1]పద్మోద్భవమై కడు నన, పద్యమునౌ దశశతారసనజమునందున్. 47

టీక. ఆద్యశివాధిష్ఠితమై = పరమాత్మకు ఉనికిపట్టయి; ఉద్యత్.....యుతమై = బయలు దేఱుచున్న కాంతుల విలాసముతో కూడినదై; ["ఉద్యత్ = వెలుఁగుచున్న"అని పూర్వటీక.] స్వశిరః.....వమై = తన శిరోమార్గమునందు పుట్టినదయి; కడున్ = మిక్కిలి; అనవద్యమునౌ = దోషరహితమును అయిన; దశ.....నందున్ = సహస్రదళపద్మమునందు; అలం. పరికరము.

చ. జొటజొట ధారగా వడియుచుం గడలెత్తు సుధారసంబు [2]గ్రుం
గుటగుట నప్పటప్పటికిఁ గ్రోలుచు నాలుగు రెండుమూలలన్
గుటిలత దాల్చు భోగిని గగుర్పొడవించుచు దక్షిణశ్రవ
స్తటవిసరత్ప్రమోదనినదంబునఁ జొక్కుచు మబ్బు[3]గ్రక్కుచున్
ఉ. విచ్చిన కన్నుదమ్ములకు విందులు పెట్టు వెడందకన్నులన్
బచ్చనిపట్టుఁబేరురముఁ బ్రాఁకిన మచ్చయుఁ బీలి నెట్టెమున్
బచ్చికచాయయుఁ జిఱుత[4]పాయము గల్గు వెలుంగు నిచ్చలో
రచ్చ యొనర్ప నందలి పరాకునఁ దేఱుచు వేడ్క నేలుచున్. 49

టీక. = విచ్చిన = విప్పిన; కన్నుదమ్ములకున్ = పద్మములఁబోలు కన్నులకు; విందులు పెట్టు = ఆనందమునుకలుగఁజేయు; వెడందకన్నులన్ = విశాలనేత్రములును; పచ్చనిపట్టున్ = పీతాంబరమును; పేరరమున్ = విశాలవక్షముపయి; ప్రాఁకిన = వ్యాపించిన; మచ్చయున్ = శ్రీవత్సాంకమును; పీలినెట్టెమున్ = పికిలిపిట్టయీఁకలతలపాగయును; పచ్చికచాయయున్ = పచ్చికవలె శ్యామలమైన రంగును; వెలుంగున్ = కాంతి-దివ్యజ్యోతియు; ఇచ్చలోన్ = మనస్సునందు; రచ్చయొనర్పన్ = కొలువు తీర్చియుండఁగా - భగవంతుఁడు మనస్సున తోఁచగా; అందలిపరాకునన్ = అందలి ఆసక్తి యందు; తత్పరత్వమునందు; అలం. పర్యాయోక్తము.

చ. గురుజనభక్తియుం గపటగోపకుమార[5]పదాబ్జభక్తియున్
[6]దరులుగఁ బాపభూరుహవితానము [7]లీనముగాఁ జెలంగు భా
స్వరతరయోగసింధువున సౌఖ్యము నొందుచుఁ జిద్విసాంకురా
హరణ మొనర్చి భూమిసురహంసము చాలఁ బ్రశంస నొందఁగన్. 50

టీక. కపట.....సక్తియున్ = శ్రీకృష్ణావతారమెత్తిన భగవంతుని పాదములయెడఁ గల ఆసక్తియును; దరులుగన్ = ఒడ్డులుగను; [ఇచట పూర్వటీకలో 'తరలఁగన్ = చలింపఁగా' అని

---

1. చ. ప్రద్యుద్భవమై. 2. చ. ట. గ్రగ్గుటుకున. 3. చ. ట. వ్రక్కుచున్. 4. ట. ప్రాయము. 5. చ. కుమారు. 6. క. దరలఁగ. చ. శ. ర. ట. దరులుగ. 7 వినీలము.

యున్నది; అది తప్ప.] పాపభూరుహవితానము=పాపములనెడి వృక్షముల గుంపు; లీనముగాక=మునిగిపోవునట్లుగా - నశించునట్లుగా; చెలంగు = ప్రకాశించు; భాస్వరతరయోగసింధువునక = మిక్కిలి ప్రకాశించు యోగమను నదియందు; చిద్బిసాంకురాహరణము, ఒనర్చి = జ్ఞానమనెడి తామరతూండ్లఅంకురములను తిని; భూమిసురహంసము = బ్రాహ్మణుండను (పుండరీకుండను) హంసము; అలం. రూపకము.

సీ. తనయోగంబులు ప్రాఁతఖినుకుమూనికముల గము లుద్భవిల్లెడు కనులుగాఁగఁ
దన కమండలువారి దనుజారిపాదార్ఘ్యమ్ము [1]కూటచెలమగాఁగఁ
దనమది నెద్దిదోఁచిన నది యొక్కొక్కరూపాంతరంబునఁ బ్రోదిపడయఁ
దన కట్టునజినరత్నము సృష్టిదీక్షకై [2]కట్టినయదివోలెఁ గప్పుదేర

తే. వీఁచు వీవన చేఁబూని వెనుకఁ దనకు
చిఱుతచనుదోయి యెఱగుగాఁజేసి పలుకుఁ
జెలువ కొలువంగఁ దొలుకారు [3]కలఁకపులుఁగు
మూవురావృత్తు నిలిచె బ్రహ్మాణునిమ్రోల. 51

టీక. ప్రాఁత.....గములు = వేదములనెడి రత్నములగుంపులు; ఉద్భవిల్లెడు = పుట్టునట్టి; కమండలువారి = కమండలములోని జలము; దనుజారిపాదార్ఘ్యము = విష్ణువునకు కాళ్లుకడుగుటను; ఆలవరించుటకుఁ = కూర్చుటకు; తనమదిఁ = తనమనస్సునందు; ఎద్ది, తోఁచినఁ = ఏది (చేయుటకు) తోఁచినను; అది = అయ్యది; ఒక్కొక్కరూపాంతరంబునఁ = వేఱువేఱు రూపున; ప్రోది, పడయఁ = రచనను పొందఁగా; తనకట్టునజినరత్నము = తాను కట్టుకొన్న శ్రేష్ఠమయిన చర్మము; సృష్టిదీక్షకై = సృష్టిచేయవలెనను దీక్షకొఱకయి; కప్పుదేఱఁ = నలుపెక్కఁగా - దీక్షావస్త్రము చాల రోజులవఱకును విడువరాని దగుటచే అది ముఱికికలదయి నలుపెక్కినదనుట; ఒఱగుగాఁజేసి = అనుకూలనుదిండుగాఁజేసి; పలుకుఁజెలువ = సరస్వతీదేవి; తొలుకారు.....రాహుత్తు = వర్షాకాలమున కలఁతపొందు పక్షియగు హంస వాహనముగాఁగల బ్రహ్మ. అలం. ఉదాత్తము, పర్యాయోక్తము.

చ. నిలిచి నిలింపలోకతటినీతటనీరజహేమనీరజో
జ్జ్వలబిసనాళఖాదనమువంకన పొంకము [4]మీఱు క్రొవ్వునఁ
గళము గదల్పలేని తురగంబుఁ దటాలున డిగ్గి నమ్రతా
కలితశరీరునిం దిగిచి కౌఁగిటఁజేరిచెఁ బుండరీకునిన్. 52

టీక. నిలింప.....వంకన - నిలింపలోకతటినీ = స్వర్గంగానదియొక్క; తట = ఒడ్డునఁగల; నీరజ = నీటిలోఁబుట్టిన; హేమనీరజ = స్వర్ణకమలములయొక్క; ఉజ్జ్వల = మిక్కిలిప్రకాశించు; బిసనాళఖాదనమువంక = తామరతూండ్లకాఁడలను తినుటయందే; పొంకముమీఱు = అతిశయించు; క్రొవ్వునఁ = మదముచే; గళమునఁ = మెడను; తురగంబునఁ = వాహనమైన హంసనుండి; నమ్రతాకలితశరీరునిఁ = వినయముతోఁగూడిన - వంచఁబడిన దేహముకల; పుండరీకునిన్; తిగిచి = చేరఁదీసి; కౌఁగిటఁ, చేరిచెఁ = కౌఁగిలించెను. అలం. ఉదాత్తము.

ఉ. చేరిచి నేమమే? సితకుశేశయలోచనగోచరాత్మ! నీ
వారికి నీకు నన్న విని వారిరుహాసనుఁ బల్కఁ నమ్మహో
దారుఁడమేయభద్రసముదాయ[5]నిదానము నీవు వచ్చుటఁ
బారసగర్భ! యింకఁ గొనసాఁగుఁజుమీ కుశలంబు [6]మాదెసన్. 53

---

1. చ. కూటు. 2. క. కప్పి. చ. కట్టి. 3. శ. ర. కలుగు. 4. క. మీరు. చ. మీఱు. 5. క. నిదానము. చ. నిదానమ. 6. చ. మీదెసన్.

టీక. సిత.....రాత్మ! = తెల్లదామరలవంటికన్నులుగల విష్ణువు గోచరమగు మనస్సుకల పుండరీకుఁడా! వారిరుహాసనుఁ = బ్రహ్మనుగూర్చి; సారసగర్భ! = ఓబ్రహ్మ! అమేయభద్రసముదాయ నిదానము = సాటిలేని శుభములగుంపునకు మూలకారణమైనవాఁడవు.

క. అని పరమాసన మిడి [1]తా, ననిమిషు లర్చించి[2]నట్లు యర్చించె జగ
జ్జననస్థితిలయకారణ, జని సజునిఁ సుజనమతిరజనిరజనీశుఁన్. 54

టీక. పరమాసనము, ఇడి = గొప్ప ఆసనమును వేసి; తాను = పుండరీకుఁడు; అనిమిషులు = తెప్పపాటు లేని దేవతలు; అర్చించినట్లు = పూజించువిధమున - గొప్పగా; జగత్.....జనిఁ = లోకములఉత్పత్తి, స్థితి, లయములకు కారణమగువానిని; సుజన...రజనీశుఁ = మంచివారిమనస్సు అనెడి రాత్రికి చంద్రుఁడైనవానిని; అజునిఁ = బ్రహ్మను; [ముందుపద్యముతో సమన్వయము.] అలం. పరికరము.

క. అర్చించి నిలిచి చేతులు, గూర్చి పురఃస్థలికిఁ జాఁచి గోవిందపదా
బ్జార్చారసపాకవిధుఁ డ,నర్చిత తదితరుఁడు, శ్రీతిసురాగ్రణి పల్కున్. 55

టీక. చేతులు కూర్చి=చేతులు జోడించి; పురఃస్థలికిఁ = ముందునకు; గోవింద.....విధుఁడు= శ్రీవిష్ణుపాదారవింద పూజయను రసపాకమునకు చంద్రుడైనవాఁడు; అనర్చితతదితరుఁడు = పూజింపని యితరులు కలవాఁడు - ఇతరదేవతలను పూజింపనివాఁడు; శ్రీతిసురాగ్రణి = బ్రాహ్మణుఁడు - పుండరీకుఁడు. అలం. రూపకము, పరికరము.

సీ. విజ్ఞానవంద్యుఁ డీవిశ్వనిర్మాత యాత్మారాముఁ డీత్రిలోకాధికారి
భ్రూమధ్యజనితరుద్రుం డీమహామతి యజ్ఞాతచర్యుఁ డీప్రాజ్ఞతముఁడు
సర్వావయవజప్రజా వ్రజుం డీవేల్పు ముఖ్యాత్ముఁ డీత్రయీమూలభూతి
దక్షాదికప్రజోద్భవహేతు వీయయ్య కర్మైకసాక్షి యీనిర్మలుండు
తే. శాశ్వతుం డీతఁ డద్భుతైశ్వర్యుఁ డితఁడు
శాంతుఁ డీతఁడు వాఙ్మనఃకాంతుఁ డితఁడు
ననఁగ వెలుగొందు నీవు నా కతిథి వైతి
వేను [4]దొలిమేనఁ జేసిన దెట్టి నోమొ! 56

టీక. విజ్ఞానవంద్యుఁడు-విజ్ఞాన=విశేషజ్ఞానము కలుగుటచే (కలవాఁడగుటచే); వంద్యుఁడు=నమస్కరింపఁదగినవాఁడు; విశ్వనిర్మాత = లోకసృష్టికర్త; త్రిలోకాధికారి = ముల్లోకములకును ప్రభువు; ఆత్మారాముఁడు = ఆత్మయందు క్రీడించి ఆనందించువాఁడు; మహామతి = గొప్పబుద్ధికలవాఁడు; భ్రూమధ్యజనితరుద్రుండు = కనుబొమలనడుమపుట్టిన శివుఁడు కలవాఁడు; ప్రాజ్ఞతముఁడు = ప్రాజ్ఞులలో శ్రేష్ఠుఁడు; అజ్ఞాతచర్యుఁడు = తెలియరాని చిత్రచర్యకలవాఁడు; వేల్పు = దేవత; సర్వా..... వ్రజుండు = (తనయొక్క) అన్ని అవయవములనుండియు పుట్టిన ప్రజల సమూహము కలవాఁడు; ముఖ్యాత్ముఁడు = ప్రధానమైనవాఁడు; త్రయీమూలభూతి = వేదములకు మూలకారణము; దక్షాదిక ప్రజోద్భవహేతువు = దక్షుఁడుమొదలగు ప్రజాపతులపుట్టుకకు కారణమైనవాఁడు; కర్మైకసాక్షి = (మనముచేయు)కర్మలకు ముఖ్యసాక్షి; వాఙ్మనఃకాంతుఁడు = సరస్వతీదేవికి భర్త.

ఉ. అరుణావిష్కృతి భాస్కరోదయముఁ బద్మామోద మంభోరుహా
కరముఁ వేలుపువిల్ ప్రవర్షణము నోంకారంబు మంత్రాక్షర

---

1. తన్నమి. 2. క. నట్టుల. చ. ట. నట్లయ. తే. క. పాన. చ. ట. పాక. 4. క. తొలు.

స్ఫురణంబుక్ బ్రకటింపఁగా మొదల నుద్భూతంబు లైనట్టు [1]శ్రీ
శ్వరుఁ డేతెంచుటకుక్ ద్వదాగమ[2]మహా! సంసూచకం బయ్యెడున్. 57

టీక. అరుణావిష్కృతి = అనూరునిపొడుపు; భాస్కరోదయమున్ =సూర్యోదయమును; పద్మా మోదము = తామరలపరిమళము; అంభోరుహాకరమున్ = పద్మసరస్సును; వేలుపువిల్ = ఇంద్రధనుస్సు; ప్రవర్షణముల్ = ఎక్కువవర్షమును; ప్రకటింపఁగాక్ = తెలియఁ జేయుటకు; ఉద్భూతంబులు, ఐనట్టు = పుట్టినట్లు; త్వగామమము = నీరాక; శ్రీశ్వరుఁడు = విష్ణువు; ఏతెంచుటకుక్ = వచ్చుటకు; ఆహా! = ఎంతసంతోషము! సంసూచకంబు, అయ్యెడున్ = తెలియఁజేయునట్లైయున్నది. అలం. మాలోపమ.

ఉ త్వాదృశులందు నందకము [3]దాలుచు వేల్పు వసించు[4]నట్టు ల
ర్చాదుల నూఁదియుండఁ డని యాడుదు; రట్లగుటక్ సమస్తవ
స్తూదయ హేతుభూతి వెలుఁగొందెడు మీరిట కిట్లు వచ్చుటక్
శ్రీదయితాగమంబు కడుఁ జేరువయా నని నిశ్చయించితిన్. 58

టీక. త్వాదృశులందుక్ = నీవంటివారియందు; నందకము దాలుచు వేలుపు = నందకమను పేరిటి కత్తిని ధరించు విష్ణువు; అర్చాదులక్ =పూజమొదలగువానియందు; ఊఁది = పూని; ఆడుదురు= పలుకుదురు. సమస్తవస్తూదయ హేతుభూతి = అన్నిపదార్థముల అభ్యుదయమునకును కారణభూతుఁ డైనవాఁడపు - బ్రహ్మవు; శ్రీదయితాగమంబు = శ్రీవిష్ణుదేవునిరాక.

క. నావిని నగుమొగమున న, ద్దేవజ్యేష్ఠుండు వాసుదేవప్రియు సం
భావించి సజలజలధర, రావనిభగభీర[5]కంధరాధ్వనిఁ బలుకున్. 59

టీక. దేవజ్యేష్ఠుండు = దేవతలకుపెద్ద - బ్రహ్మ; వాసుదేవప్రియుక్ = విష్ణుభక్తుని - పుండరీకుని; సంభావించి = గౌరవించి; సజల...ధ్వనిక్ = సజలజలధర = నీటితోఁగూడిన మేఘముయొక్క; రావ = ధ్వనితో; నిభ=సమానమైన; గభీరకంధరాధ్వనిక్ = గంభీరమైనకంఠస్వరముతో. అలం. ఉపమ

చ. ఒసఁగెద [6]వేఁడు నీకు వరమో పరమవ్రత! యొద్దికేనియుక్
మసలక యన్న నన్నయసమన్వితుఁ డిట్లను నట్టి [7]దేనియుక్
బిసరుహగర్భ! దుర్భవవిభేదనుపైఁ దలఁపుం దదీయసం
గసుఖ మఖండధర్మపరికర్మము గూర్మి నొసంగు నాకొగిన్. 60

టీక. పరమవ్రత! = గొప్ప నియమముకలవాఁడా! (పుండరీకుఁడా!) మసలక = ఆలసింపక; అన్నయసమన్వితుఁడు = ఆ నీతిమార్గయుక్తుఁడగు పుండరీకుఁడు; బిసరుహగర్భ! = బ్రహ్మ! దుర్భవవిభే దనుపైక్ =చెడ్డవైన పుట్టుకలను నశింపఁజేయు విష్ణువుపయి; తదీయసంగసుఖము = అతనిఁజేరుటవలనఁ గల్గు సుఖమును; అఖండధర్మపరికర్మము=అడ్డులేని ధర్మమార్గప్రవర్తనమును; ఒగిక్ =బాగుగా-ప్రీతితో.

చ. అనవుడు నట్ల యిచ్చి కమలాసనుఁ [8]డా శమశాలిఁ బల్కఁ నో
మునివర! నీవుసేయుతపమున్ జపమున్ బెర రేఁప నెల్లి నేఁ
టన భవదగ్రవీథికిఁ గడారపటుం డిటు వచ్చు; మున్నె యా
యన నిను నేలినాఁడు చరితార్థుఁడ వీవు చతుర్థసంపదన్. 61

---

1. క. లీ. చ. ట. శ్రీ. 2. క. ముహా. చ. మహా. 3. చ. దాల్పుచు. 4. చ నట్ల. 5. క. కంధర. చ. ట. కంధరా. 6. క. నీకువేడు. చ. వేడునీకు. 7. చ. లేనియన్. 8. చ. డద్దమ.

టీక. కమలాసనుఁడు = బ్రహ్మ; శమశాలిక్ = శాంతగుణముచే ఒప్పు మునిని - పుండరీకునిఁ గూర్చి; పెరరేపక్ = ప్రేరేపింపఁగా - ప్రోత్సహింపఁగా; కడారపటుఁడు=కపిలవర్ణముగల వస్త్రమును ధరించినవాఁడు - పీతాంబరుఁడు - విష్ణువు; ఎల్లి, నేటన = నేఁడురేపులలో; భవదగ్రవీథికిక్ = నీయెదుటికి; ఈవు = నీవు; చతుర్థసంపదక్ = మోక్షసంపదచేత; చరితార్థుఁడవు= కృతార్థుడవయితివి.

క. నీ యాత్మక్షేత్రము నో ముని, నాయక ! దేవర్షి[1]నరగణ ప్రార్థితని
శ్రేయసవదాన్య మగు నని, పోయెఁ బయోజాతసూతి; పోయిన నతఁడున్. 62

టీక. దేవర్షి .....వదాన్యము = దేవతలు, మునులు, నరులు మొదలగువారి సమూహముచే కోరఁబడిన శుభములనొసఁగునది; పయోజాతసూతి = కమలోద్భవుఁడు - బ్రహ్మ.

ఉ. ధాతఁ దలంచి మ్రొక్కి యవదాతసరోజదళాక్షుఁ[2] గాంచు లో
బ్రాంతి [3]పెనంచి యన్నలువపల్కులు సత్యములొక్కొ వాక్కథా
[4]ప్రోత ముకుందుఁ [5]డెందు ననుబోటికి దక్కునె? దక్క కేమి? భ
క్తాతురతాపహారి దనుజారి యనా వినమే బుధోక్తులన్. 63

టీక. ధాతక్ = బ్రహ్మను; అవదాతసరోజదళాక్షున్ = తెల్లదామరలవంటి కన్నులుగల విష్ణుని; కాంచు = చూచునట్టి; లోబ్రాంతి = మనస్సులోని ఆసక్తిని; పెనంచి = పెనచుకొని - అతిశయింపఁజేసికొని - విష్ణుఁజూచు ఆతురత ఎక్కువ కాఁగా-అని భావము; అన్నలువపల్కులు = ఆబ్రహ్మమాటలు; వాక్కథాప్రోత=వాక్కులచేతను, కథలచేతను కూర్పఁబడినవాఁడు - కొనియాడఁబడినవాఁడు; ముకుందుఁడు=మోక్షదాత; దనుజారి=రాక్షసులకు శత్రువగు విష్ణువు; భక్తాతురతాపహారి=భక్తులయొక్కయు, విపన్నులయొక్కయు బాధను పోఁగొట్టువాఁడు. [క్రిందిపద్యముతో సమన్వయము.] అలం. అనుప్రాసము.

సీ. అవచూడ బర్హాబర్హమున నొండొంటి [6]సిక్కము లంటి చల్దిచిక్కము దలిర్పఁ
బంటకార్వేలిదమ్మి[7]దంట గెంటసమాడు వెడఁదకన్నులకాంతి [8]వెల్లివొడువ
మెఱుఁగుఁజెక్కులమీఁద మిట్టించి మొసలివాగడమద్దికాయల[9]కళుకు లమర
వక్షఃస్థలమున శ్రీవత్సకౌస్తుభవైజయంతు లిందిరతోడి వంతు వడయ
తే. నిమ్ననాభియుఁ ద్రివళి[10]వల్లితజఠరము
కరకలితచిత్రభస్త్రశంఖములు నమర
[11]మన్మనస్సీమ నేప్రొద్దు మలయుచున్న
ధూర్తబాలుఁడు నామ్రోలఁ దోఁచునొక్కొ ! 64

టీక. అవచూడబర్హాబర్హమునక్ = సిగయందలి నెమిలిపించమున; ఒండొంటి...లంటి = ఒకదానియల్లిక నింకొకటి చిక్కుకొని; అమరక్ = అమరియుండఁగా - తగినట్లుండఁగా; పంటకార్వేలిదమ్మి జంటక్ = శరత్కాలమునందలి మేలైన తెల్లతామరలను; గెంటసమాడు = తిరస్కరించు; వెడఁద = విశాలమైన; వెల్లివొడువక్ = వ్యాపింపఁగా; మిట్టించి = మీఁదికెగిరి - విజృంభించి; మొసలివాగడమద్దికాయలకళుకులు = మకరకుండలముల తళుకులు; ఇందిరతోడక్ = లక్ష్మీదేవితోఁగూడ; వంతు వడయక్ =వంతుచేసికొనఁగా - లక్ష్మితోఁబాటు అవియును వక్షఃస్థలమున ఉండఁగా; నిమ్ననాభియుక్ = లోతైన బొడ్డును; త్రివళివల్లితజఠరము=మూఁడు మడతలతోనుకూడిన కడుపు; కర...శంఖములు = చేతిలోని రంగులసంచియు, శంఖమును; మలయుచున్న = తోఁచుచున్న - తిరుగుచున్న; ధూర్తబాలుండు = అల్లరిపిల్లవాఁడైన శ్రీకృష్ణుఁడు. అలం. స్వభావోక్తి, ఉదాత్తము.

---

1. చ. సుర. 2. క. గాంచి. చ. ట. గాంచు. 3. చ. ట. వెనంచి. 4. చ. పోతు. 5. చ. ట. నంద. 6. చ. సిద్ధము. 7. ట. దంటు. 8. చ. లోలేదు. 9. క. తళుకు. చ. కళుకు. 10. చ. వర్ధిత. 11. క. మన్మనంబున. చ. ట. మన్మనస్సీమ.

క. అని యీగతి మీమాంసా,వని మానసమృగముఁ ద్రిప్పు వైష్ణవరత్నం
బునకు నిజదక్షిణేక్షణ,వనజచ్ఛద మదరె శుభనివహాపిశునంబై. 65

టీక. ఈగతిఁ = ఈరీతిని; మానసమృగముఁ = మనస్సను జింకను; మీమాంసావనిఁ = సందేహమను అడవియందు; నిజ...చ్ఛదము = తామరపూవురేకువంటి తన కుడికన్ను; శుభనివహాపిశునంబై =శుభసమూహమునకు సూచకమై; అదరెఁ; కుడికన్ను దరుట మగవారికి శుభసూచకమని సంప్రదాయసిద్ధమగు సిద్ధాంతము.

తే. నాఁడు మఱునాఁడు నవ్విప్రనందనుండు, ధాతమాటలచందంబు బూనవారి
తనకడకు[1]వచ్చురాములుదలఁచితలఁచి, ముచ్చటలయేటితరఁగలమునిఁగి మునిఁగి.

టీక. అవ్విప్రనందనుండు = ఆబ్రాహ్మణకుమారుఁడు - పుండరీకుఁడు; దానవారి = రాక్షసులకు శత్రువగు విష్ణువు. అలం. రూపకము.

వ. మూఁడవనాఁడు యథాకాలప్రబుద్ధుండై పూర్వాశ్రితసిద్ధాశ్రమంబున బద్ధ
పద్మాసనాసీనుండై. 76

టీక. యథాకాలప్రబుద్ధుండై = యుక్తకాలమున మేల్కొన్నవాఁడై; బద్ధపద్మాసనాసీనుండై = పద్మాసనబంధము వేసికొని కూర్చున్నవాఁడై.

క. కరివదనదేవతామిళ,దరుణాభచతుర్దళాఢ్య వాదిమసాంతా
క్షరయుత మగు నాధారాం,బుజహంబునఁ గలుగు వలపు బుగులుకొనంగన్, 63

టీక. కరి...యుతము - కరివదనదేవతామిళత్ = విఘ్నేశ్వరుఁడు దేవతగాఁగలదియు; అరుణాభ = ఎఱ్ఱనికాంతి గలదియు; చతుర్దళాఢ్య = నాలుగు జేకులు కలదియు; వాదిమ, సాంతాక్షరయుతము=వకారము మొదలు సకారమువఱకుఁగల అక్షరములు - వశషస-అను నక్షరములు కలది; అగు; ఆధారాంబురుహాంబునఁ = మూలాధారకమలమునందు; కలుగు వలపు = ఉన్న పరిమళము; బుగులుకొనంగఁ = నిండుకొనఁగా.

క. [2]పూనఁ దటిత్ప్రభ షడ్దళ,మై నలువ వసింప బాది లాంతాక్షరసం
స్థానస్ఫుట మగు స్వాధి,ష్ఠానాబ్జమునందు వెడల సత్సౌరభముల్. 69

టీక. తటిత్ప్రభ = మెఱుపుయొక్క కాంతివంటికాంతితో; షడ్దళమై = ఆఱు జేకులుకలదయి; నలువ వసింపఁ = బ్రహ్మ అధిష్ఠానదేవత కాఁగా; బాదిలాంతాక్షరసంస్థానస్ఫుటము=బ మొదలుకొని ల వఱకుఁగల–(బభమయరల - అను) నక్షరములకూర్పుచే ప్రకాశించునది; స్వాధిష్ఠానాబ్జమునందుఁ = స్వాధిష్ఠానపద్మముఁడి; సత్సౌరభముల్ = మంచిపరిమళములు; వెడలఁ = బయట వ్యాపింపఁగా.

క. డాద్యము ఫాంతిమమును నీ,ల ద్యుతియుఁ బురాణపురుషలాలితము సుధీ
వేద్యము నగు దశపత్ర స,ముద్యన్మణిపూరకమున మొలవఁగఁ దావుల్. 70

టీక. డాద్యము = డకారము మొదటఁగలది; ఫాంతికము = షకారము చివఱఁగలది - అనఁగా; డఢణతథదధనపఫ అని నక్షరములుకలది; నీలద్యుతియుఁ = నల్లనికాంతియు; పురాణపురుషలాలితము = విష్ణుదేవతచే లాలింపఁబడినది - ఇంపైనది;–విష్ణువధిదేవత యగుటచే చక్కనిదనుట. సుధీవేద్యము = పండితులచేఁ దెలియఁదగినది; దశపత్రసముద్యన్మణిపూరకమునఁ = పదిజేకులచే వెలుగు మణిపూరకకమలమునందు; తావుల్ = పరిమళములు; మొలవఁగఁ = పుట్టఁగా.

క. శైవము ద్వాదశదళరే,ఖావళితకఠంబు కమ్రకనకచ్ఛాయా
శ్రీవహము నౌ ననాహత, మేవేళం జెడని గంధ మిగురొత్తింపన్. 71

---

1. 'వారి' అని ఒకప్రతిపాఠమని. శ. ర. 2. చ. ఊన.

టీక. శైవము = శివుఁడు దేవతగాఁ గలదియము; ద్వాదశ...కము = పండ్రెండు జోడుచేతఁ జుట్టఁబడిన క మొదలు ఠ వఱకుఁగల - క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ - ఱను పండ్రెండక్షరములు కలది; కమ్రకనకచ్ఛాయాశ్రీవహము = ప్రకాశించు బంగారువన్నెకలిమిని వహించినది - బంగారువన్నెకలిగి ప్రకాశించునది; అనాహతము = అనాహతకమలము; ఏవేళఁ = ఎల్లప్పుడును; చెడని గంధము = చెడిపోని గొప్పపరిమళమును; ఇగురొత్తింపఁ = చిగుర్చునట్లు చేయఁగా - అతిశయింపఁజేయఁగా.

క. పదియాఱుజోడులందును, బదియాఱుసారంబు లుండఁ బరమజ్యోతి
ష్పదమై సురమునివశితఁ, బొదలు విశుద్ధమునఁ బొంకమునఁ బరిమళమ్మల్. 72

టీక. పదియాఱుసారంబులు = స్వరములగు పదునాఱచ్చులును - అ - ఆ - ఇ - ఈ - ఉ - ఊ - ఋ - ౠ - ఌ - ౡ - ఏ - ఐ - ఓ - ఔ - అం - అః అనునవి; పరమజ్యోతిష్పదమై = గొప్ప వెలుఁగునకు స్థానమై; సురమునివశితఁ = నారదుఁడు అధిదేవతగాఁ గలదగుటచేత; విశుద్ధమునఁ = విశుద్ధకమలమునందు; పొంకమునఁ = పొందికగానుండఁగా; - పొందికకాఁగా.

క. దళయుగమున హాంక్షుంబులు, పొలుపొందఁ జిదంశ మగుచు భూరిమణివిభా
వలిఁ దగు నాజ్ఞాపురమునఁ, గలవాసన లేసరేఁగి కడలుకొనంగన్. 73

టీక. దళయుగమునఁ = రెండుజోడులందు; ['రెండుజోడులచేత'అని పూర్వటీక.] పొలుపొందఁ = ప్రకాశింపఁగా; చిదంశమగుచుఁ = జ్ఞానాంశమైనదగుచు; భూరిమణివిభావళిఁ = ఎక్కువైన మణుల కాంతిపంక్తులచే; తగు = తగియున్న; ఆజ్ఞాపురమునఁ = ఆజ్ఞాచక్రమయిన కమలమునందు; వాసనలు = పరిమళములు; ఏసరేఁగి = మిక్కిలిరేఁగి; కడలుకొనంగఁ = వ్యాపింపఁగా.

ఉ. ఇంతకు నూర్ధ్వమై శిరసు నిక్కి నధోముఖమూర్తిఁ బొల్చి య
త్యంతవికాసశాలియయి [1]యాద్యశివాశ్రయమై సహస్రప
త్రాంతరచిత్సుధారసమహోఝరదుర్దిన మాచరించు న
ద్రోంతరపువ్వునం గలుగు తోరపుఁగంపులు పెంపుమీఱఁగన్. 74

టీక. ఇంతకుఁ, ఊర్ధ్వమై = ఈ యాఱుకమలములకును మీఁదుగానుండి; శిరసునిక్కి = శిరస్సను స్థానమున - శిరోభాగమున; అధోముఖమూర్తిఁ = క్రిందుగానుండుముఖముగలరూపుతో - తలక్రిందుగా; పొల్చి = ప్రకాశించి; అత్యంతవికాసశాలి, యయి = మిక్కిలిప్రకాశించుచున్నదయి; ఆద్యశివాశ్రయమై = మొదటివాఁడైన - మూలపురుషుఁడైన భగవంతునికి (పరమాత్మకు) నివాసమయి; సహస్ర.....దుర్దినము- సహస్రపత్ర = వేయిజోడులు గల సహస్రారకమలమునొక్క; అంతర = లోపలనున్న; చిత్సుధారస మహోఝర = జ్ఞానామృతరసమునొక్క గొప్పప్రవాహముచే; దుర్దినము= (మేఘములుకప్పిన) వర్షాకాలపుదినమును; ఆచరించు = చేయు - కలిగించు; అద్రోంతరపువ్వునఁ = సహస్రారమున; తోరపుఁగంపులు = ఎక్కువైన పరిమళములు.

మీఁదియాఱు కమలములకును మీఁదుగా శిరోభాగమున సహస్రారపద్మమున్నదనియు, అది పరమాత్మకు నివాసమనియు అందుండి చిదానందామృతము వెల్లువలయి పాఱుచుండుననియు, అట్టి పద్మముపరిమళములు నలుగడల వ్యాపించుననియు భావము.

చ. కనదరుణప్రభావిభవగర్వ మఖర్వముగా నొనర్చుచుం
దనువు తళుక్కునఁ మెఱిసఁ దత్సరసీరుహపంక్తిపేరి ని
చ్చెన వడి నెక్కి నిక్కి నిజజిహ్వికఁ జూచి లలాటమధ్యసం
జనిత సుధామయూఖసుధ సర్పపురంధ్రిక క్రోలి సోలఁగన్. 75

---

1. చ. యాద్యఁ.

టీక. కనద.....గర్వము = ప్రకాశించు ఎట్టినికాంతి సంపదయొక్క అతిశయమును; అఖర్వముగాక = ఎక్కువగా (తక్కువకాని దానినిగా); ఒనర్చుచుక = చేయుచును; తత్సరసీరుహ పంక్తిపేరి నిచ్చెనక = మీఁది కమలములసమూహమునెడి నిచ్చెనను; నిజజిహ్వికక = తననాలుకను; లలాట.....సుధక = నొసటిమధ్యమునఁ (సహస్రారమున) బుట్టిన చంద్రునియందలి అమృతమును; సర్పపురంధ్రిక = ఉత్తమజాతినాగుఁబాము; క్రోలి = త్రాగి; సోలగక = పరశముకాఁగా.

క. హృన్మణి సూత్రాకృతి యగు, చిన్మూర్తిఁ బురాణపురుషు [1]శేషావాసుం
గన్మొగిచి లోనిచూపున, సన్మాన్యుఁ డతండు చూచు సమయమునందున్. 76

టీక. సన్మాన్యుఁడు = గొప్పవారిచే పూజింపఁదగినవాఁడు; (అతఁడు = పుండరీకుఁడు); హృన్మణి సూత్రాకృతి = హృదయమనుమణియందు సూత్రముయొక్క ఆకారముకలవానిని - సూత్రమైనవానిని; చిన్మూర్తిక = జ్ఞానస్వరూపుని; పురాణపురుషక = మిక్కిలిప్రాచీనుఁడైన పురుషుని - ఆదిపురుషుని; శేషావాసుక = శేషునిపై నుండువానిని - శేషతల్పమున శయనించువానిని; కన్మొగిచి = కన్నుమూసి; లోనిచూపునక = అంతర్దృష్టితో.

దండకము. కడిఁది [2]యసురధేనుకుక ధేనుకుత్కల దంభోళి [3]సంస్తంభిదోస్తనంభ
సంభూతశౌర్యాగ్నిచేఁ గ్రాఁచి గోలోకముం గాచి గోవర్ధనక్ష్మోణి భృత్కందర
క్ష్మోణి గ్రీడించు విన్నాణి - పెన్నాటకంబైన క్రాల్గన్నులం గల్గుపెందళ్కులక
[4]నల్గడం జిల్కు నెమ్మోముజాబిల్లి శోభిల్ల, నుత్ఫుల్ల గల్లద్వయిక హత్తి మత్తిల్లి
వర్తించుచుక మాకరాకారరేఖాభిరామంబులౌ కుండలంబుల్ సమగ్రప్రభా
మండలంబుల్ చలింపక, నిలింపాశుగాసాకృతిక మాసరంబైన మాయూర
పింఛంబుతోఁ నైక్యముం బొందు చిక్కంబుచే గొప్పయై కొప్పు గన్పట్టఁ, గన్ప
ట్టఁగారాని వేడ్కక మహాఫాలపట్టంబుపై నెట్టుకో నిగమకమలగంధముల్
సంధిలం జేయు నాసావుటిక ప్రస్ఫుటస్ఫూర్తి వర్తింప దృష్ట్యర్ధసుస్సంపదల్
పెంపుమీఱంగ, రంగద్రుచిక శాక్వరస్కంధబంధుత్వగంధంబు రూపించు
మూఁపుల్ పురాయింప, నింపారురేఖత్రయీమైత్రి నేత్రప్రియం బిచ్చుచుక
గంబు [6]పాకంబుపాకంబునక బంధురంబై వలక్కంధరం బొప్పఁ, గప్పెక్కు నీలం
పుఁగంబంబులంబోలు బల్లేలు లీలావిభూషావళిం జాల భాసిల్ల, నుల్లోకసౌందర్య
ధుర్యస్థితిక విస్తృతంబౌ నురస్సీమ జీమూతమై హారవర్షోపలశ్రేణి రాణించు
మించుం బురాణింపఁగాఁజేయు నచ్ఛోన యుచ్ఛాన [7]భానుచ్ఛవిం దుచ్ఛముంజేసి
కంజాతవాసాంఘ్రికంజాతలాక్షాంకశంకావహంబైన పంకేజరాగం బిగుర్వంగ,
శ్రీచరణ[8]యుగళవాటకంబై కన[9]ద్ధాటకోద్యత్తులాకోటు లూటాడుచుక జాటు
వాచాటతక [10]జాటి ముప్పేటగాఁ జుట్టినక దీఁగచుట్టుల్ గటిక సంఘటిల్లక,
దటిల్లేఖ లేఖర్షభుం జేరి రంజిల్లునా సుల్లలాక్కాంతిగోయష్టి యుత్కృష్టమై
హెచ్చుగా నిచ్చకుక వచ్చుచుక గ్రచ్చకాయల్ కరాధిష్ఠితాజాండపుండంబు

---

1. ట. చింతింపుచుఁదా. 2. క. యసురు. చ. ట. యసుర. 3. చ నస్తాభ. ట. సస్తంభ. 4. చ. ట. నల్గడం. క. నల్గడల్. 5. చ. గోరి. 6. క. లో మొదటి 'పాకంబు' లేదు. చ. ట. లలో ఉన్నది. 7. క. భాను. చ. ట. భాను. 8. చ. యుగళీ. 9. చ. ధాటకో. 10. చ. జాటు.

లోనాఁ గడుఁ జిత్రభస్త్రంబునఁ [1]నిల్పినం బొల్పుగాఁ గల్పక స్వచ్ఛకుచ్ఛంబు సతాఁ్యర్థమై నిత్యముం గ్రొత్తగాఁ బూనియున్నాఁడనఁ భవ్యశంఖంబు సవ్యాగ్ర హస్తంబునం [2]దిమ్ముగా దివ్యభూషావిశేషార్భటుల్ గ్రమ్మ, లేఁదెమ్మెరల్ గ్రమ్మఁగా నమ్రదిక్పాలకమ్రస్తుతుల్ స్వస్థలం బంటఁగా, నంటఁగా రాక రాకా సుధాభాను భానూజ్జ్వలజ్జ్వాల కీలాకుల ప్రౌఢ[3]రిఢా కృదారూఢగాఢత్విడౌఘంబు మోఘంబుగా [4]మేఘువీథిం [5]ధరాధోజగద్ధోరణిఁ [6]దోరణుల్ గట్ట, యాదవ రమణుండు నాభిసంజాతకంజాతజాతుం డఖండాప్రిపీఠిభవద్విశ్వవిశ్వంభరా భాగుఁ డాభోగనద్భోగి భోగాసనుం డాసవామోదమాధుర్యధుర్యాసు స్త్రీ కపోలద్వయీ పత్రరేఖాపకార క్రియాక్రూరచక్రాంకుఁ డోంకారసర్వస్వనిర్వా హకుం దుర్విచే దుర్వహోంగప్రభాగుర్విచే నోషధుల్ గన్న పృథ్వాఖ్యపృథ్వీశ ముఖ్యుండు పుండ్రేంక్షుకోదండలక్ష్మీభుఁ డంచద్ధరస్థైరసారుం డుదారుండు [7]దారోత్తమల్ నీలయా బాలకుఁ లక్ష్మియఁ పద్మాలాక్షీశిరోరత్నముఁ భూమియఁ భామయఁ బ్రేమఁ గామించి వెన్నాడఁగా మించి పంచాబ్దుఁ డయ్యుం గడుం బ్రోడలౌ బోడలుం జూడఁగాలేని పెన్నిక్క నిక్కంబ యావి ష్కృతిం జూపి దీపించి యుండన్.

77

టీక. కడిందియసురుఁ = అసాధ్యుఁడైన రాక్షసుఁడగు; ధేనుకుఁ = ధేనుకుఁడనువానిని; ధేను.....కార్యాగ్నిచేఁ, ధేనుకుతీక్ష్ణదంభోళి = గోవర్ధనపర్వతమను పిడుగును; సంస్తంభి=అడ్డు కొను - పడకుండఁజేయు; దోఃస్తంభ = స్తంభములఁబోలు భుజములనుండి; సంభూత = పుట్టిన; కార్యాగ్నిచేన్ = పరాక్రమమను అగ్నిచే; క్రాఁచి = దహించి - అనఁగా ధేనుకాసురుని సంహరించి; [ధేనుకుతీక్ష్ణల = గోవర్ధనపర్వతముచేత, అని పూర్వటీక.] గోలోకముంగాచి = గోవులగుంపును రక్షించి; గోవర్ధన.....ర్ణిఁ = గోవర్ధనపర్వతపు గుహాప్రదేశమున; క్రీడించు = ఆటలాడు; విన్నాణి = నేర్పరి - శ్రీకృష్ణుఁడు; వెన్నాటకంబైన = మిక్కిలి చలించుచున్న; - నటించుచున్న; క్రాల్గన్నులఁ, కల్గు = ప్రకాశించుకన్నులనుండి వెలువడు; వెఱదళ్కులఁ = ఎక్కువైన కాంతులను; నల్గడన్ = నాల్గుదిక్కులను; చిల్కఁ = చిమ్మఁజేయు - ప్రసరింపఁజేయు; నెమ్మోముజాజిల్లి = ముఖచంద్రుఁడు; శోభిల్లఁ = ప్రకాశింపఁగా; ఉత్పుల్లగల్లద్వయిఁ = ప్రకాశించు రెండు చెక్కిళ్ళయందును; హత్తి = అంటుకొని; మత్తిల్లి = మదించి; మకరాకారరేఖాభిరామంబులౌ = మొసలియొక్క రూపమువంటి రూపముచే ఇంపయినవైన; సమగ్రప్రభామండలంబుల్ = నిండు వెలుఁగుల సముదాయము కలవి; చలింపఁ = కదలాడఁగా; నిలింపాశుగాసాకృతిఁ = ఇంద్రధనుస్సుయొక్క ఆకారమున; మాసరంబైన = అతిశయించి యున్న; నూయూరపించంబుతోఁ = నెమలిపించెముతో (నెమలిపించెము కృష్ణునికి శిరో ఒలంకారమనుట); ఐక్యముంబొందు = కలిసియుండు = కూడియుండు; కొప్పు = జుట్టు; కన్పట్టగా రాని = చూడగా రాని - హద్దుమీఱిన; వేడ్కఁ = మక్కువతో; మహాఫాలపట్టంబుపైఁ = విశాల మగు నుదుటిపయి; గట్టకొఁ; నిగమకమలగంధముల్ = వేదములను పద్మముల పరిమళములను; సంధిలంజేయు = కలిగించు - వ్యాపింపఁజేయు; నాసాపుటిఁ = నాసికయందు; ప్రస్ఫుటస్ఫూర్తి = మిక్కిలిస్ఫుటమగు ప్రకాశము; దృష్య.....దల్ = గొప్పవైన విండ్లకోభలు; పెంపుమీఱంగఁ = అతి

---

1. క. నిల్చినం. చ. 2. నిల్పినం. ట. చ. బొల్పుగా. 3. చ. లీఢా. 4. చ.ఖవిరి. 5. చ. ట. ధరాభో. 6. చ. దోరణుల్. 7. చ. రోత్తముల్.

శయింపఁగా; రంగద్రుచిక్ = నాట్యముచేయుకాంతితో - తొలుకాడు కాంతితో; శాక్వరస్కంధ బంధుత్వగంధంబుక్ = ఎద్దుమూఁపురము బంధుత్వవాసనను - ఎద్దుమూఁపురపుఁబోలికను. ['శాక్వర... ...గంధంబునక్ = ఎద్దుమూఁపురమునుబోలి నిక్కుగల గర్వమును'అని పూర్వటీక.] రూపించు = ప్రకాశింపఁజేయు; మూఁపుల్ = భుజములు; పురాయింపక్ = వర్ధిల్లఁగా - విజృంభింపఁగా; ఇంపారు రేఖత్రయీమైత్రిక్ = చక్కనైన మూఁడుగీతలకూడికచే; కంబుపాకంబుపాకంబునక్ = చిన్న శంఖమువిధమున; బంధురంబై = నిమ్నోన్నతములు కలదై - ఒప్పిదమై; పలత్కంధరంబు, ఒప్పక్ = గుండ్రనిమెడ ప్రకాశింపఁగా; కప్పెక్కు = నల్లని; నీలంపుఁ గంబంబులంబోలు = ఇంద్రనీలముల స్తంభములవలెనున్న; బల్లేలు = గొప్పచేతులు; లీలావిభూషావళిక్ = విలాసార్థమయిన నగలసమూహ ముచే; చాలక్ = ఎక్కువఁగా; భాసిల్లక్ = ప్రకాశింపఁగా; ఉల్లోకసౌందర్యధుర్యస్థితిక్ = లోకాతీతమయిన (గొప్ప) సౌందర్యమును వహించుస్థితితో; విస్తృతంబౌ = విశాలమయిన; ఉరస్స్థిమ = వక్షఃస్థలము; జీమూతమై = మేఘమై; హారవర్షోపలశ్రేణి= ముత్యాలహారము లను వడగండ్లు; రాణించు మించుక్ = ప్రకాశించు మెఱుపును; పురాణింపగాఁజేయు = వృద్ధిపొందఁజేయునట్టి; అచ్ఛోన = ఆప్రదేశమునందే - వక్షమునందే; ఉచ్ఛానభానుచ్ఛవిక్ = (దట్టమయిన) సూర్యకాంతిని; తుచ్ఛముం జేసి = అణఁగఁద్రొక్కి - తిరస్కరించి; కంజాత.....వహంబు = లక్ష్మీదేవియొక్క లత్తుకగుఱుతు లనెడి సందేహామును కలిగించునది; పంకేజరాగంబు = పద్మరాగము - కౌస్తుభమణి; ఇగుర్వంగక్ = చిగిరింపఁగా - ప్రకాశింపఁగా; [విష్ణువువక్షముమీఁది కౌస్తుభమాణిక్యము ఎఱ్ఱనిదగుటచే-లక్ష్మీదేవి అతనిని పాదముతో తాఁకుటవలన ఆ పాదమందలి లత్తుకగుఱుతు అచట అంటుకొన్నట్టున్నదని వర్ణితము.] చరణ యుగళహాటకంబై=పాదములకుఁద్రిళూలమై-అనఁగా-బంధించునదై;కనద్ధాటకోద్యత్తులాకోటులు=ప్రకా శించు బంగారుమయమగు అందియలు; డోటాడుచుక్ =కదలాడుచు; చాటువాచాటతక్, చాటి=చాటు గరోక్తులను పలికి-చమత్కారయుక్తముగా మాటనేర్పును వెల్లడించి; ముప్పేటగాక్ =మూఁడు పేట లుగా-మూఁడు చుట్లు వచ్చునట్లుగా; కటిక్ =మొలయందు; సంఘటిల్లక్ =కూర్పఁబడఁగా - ఉండఁగా; [ఇచట "చాటు = చాటించు; వాచాటతక్ =మాటకారితనమును" అని పూర్వటీక.] తటిల్లేఖ=మెఱుపు తీగ; లేఖర్షభుక్ చేరి = ఇంద్రునిజేరి; రంజిల్లునాక్ -ప్రకాశించునోయనునట్లు; ఉల్లసత్కాంతి = తళతళ మనుకాంతు లీనుచున్నది; గోయష్టి = ఆవులను తోలెడి కఱ్ఱ; ఇచ్చకుక్, వచ్చుచుక్ =మనస్సు నాకర్షించుచు; కరా.....లోనాక్ = చేతియందుంచుకొనఁబడిన బ్రహ్మాండగోళములసమూహములో యనునట్లు; చిత్రభస్త్రంబునక్ = రంగురంగుల సంచియందు; పొల్పుగాక్ =అందముగా; కల్పకస్వచ్ఛ గుచ్ఛంబు = పారిజాతపుఁబూగుత్తి; సత్యార్థమై = సత్యభామకిచ్చుటకొఱకు; భవ్యశంఖంబు = గొప్ప శంఖము - పాంచజన్యము; నవ్యాగ్రహస్తంబునందుక్ = ఎడమయఱచేతియందు; ఇమ్ముగాక్ = భద్రముగా ఉండఁగా; దివ్య.....టుల్ = గొప్పగొప్పనగల ఆర్భాటములు; క్రమ్మక్ =వ్యాపింపఁగా; లేఁదెమ్మెరల్ = లేతవాయువులు; నమ్ర.....స్తుతుల్ = వినతులగు దిక్పాలకులపొగడ్తలు; స్వస్థలంబు = స్వర్గమును; అంటఁగా = అంటుకొనఁగా - స్వర్గమున వ్యాపింపఁగా; రాకా..... ఘుంబు - రాకాసుధాభాను = నిండుచంద్రునియొక్క; భాను = కిరణములనుండి; ఉజ్జ్వలజ్వాల = ప్రకాశించుచున్న జ్వాలయొక్క; కీలాకుల = మంటలచేత కలఁతనొంది; ప్రౌఢోద్ధాకృత్ =ఎక్కువ అవమానపఱచుచున; ఆరూఢ = మీఁదికిలేచుచున్న; గాఢత్విడ్ఘోషంబు = అధికకాంతిసమూహము; మోఘుంబుగాక్ = వ్యర్థమగునట్లు; మేఘవీథిక్ = గగనమార్గమునందును; ధరాధ్యోజగద్ధోరణిక్ = క్రిందిలోకమునందును; యాదవవరమణుండు = యాదవులకు ప్రభువగు శ్రీకృష్ణుఁడు; నాభి..... జాతుండు = నాభికమలమున పుట్టిన బ్రహ్మకలవాఁడు; అఖండాం.....భాగుఁడు = (తనకు) గొప్ప పాదపీఠముగాఁజేయఁబడిన సమస్తభూభాగములను కలవాఁడు; ఆభోగవద్భోగిభోగాసనుండు = పరి పూర్ణమైన శేషనిడేవము పీఠముగాఁ గలవాఁడు; ["ఆభోగవత్ = పరిపూర్ణత్వమువంటి" అని పూర్వ స్వస్థలంబు = స్వర్గమును; అంటఁగా = అంటుకొనఁగా - స్వర్గమున వ్యాపింపఁగా; రాకా..... ఘుంబు - రాకాసుధాభాను = నిండుచంద్రునియొక్క; భాను = కిరణములనుండి; ఉజ్జ్వలజ్వాల = ప్రకాశించుచున్న జ్వాలయొక్క; కీలాకుల = మంటలచేత కలఁతనొంది; ప్రౌఢోద్ధాకృత్ =ఎక్కువ అవమానపఱచుచున; ఆరూఢ = మీఁదికిలేచుచున్న; గాఢత్విడ్ఘోషంబు = అధికకాంతిసమూహము; మోఘుంబుగాక్ = వ్యర్థమగునట్లు; మేఘవీథిక్ = గగనమార్గమునందును; ధరాధ్యోజగద్ధోరణిక్ = క్రిందిలోకమునందును; యాదవవరమణుండు = యాదవులకు ప్రభువగు శ్రీకృష్ణుఁడు; నాభి..... జాతుండు = నాభికమలమున పుట్టిన బ్రహ్మకలవాఁడు; అఖండాం.....భాగుఁడు = (తనకు) గొప్ప పాదపీఠముగాఁజేయఁబడిన సమస్తభూభాగములను కలవాఁడు; ఆభోగవద్భోగిభోగాసనుండు = పరి పూర్ణమైన శేషనిడేవము పీఠముగాఁ గలవాఁడు; ["ఆభోగవత్ = పరిపూర్ణత్వమువంటి" అని పూర్వ

టీక.] ఆసవా.....చక్రాంకుఁడు = ఆసవామోద = మద్యపరిమళముయొక్క; మాధుర్య = తియ్యదనమును; ధుర్య = వహించిన; అసురస్త్రీ = రాక్షసస్త్రీలయొక్క; కపోలద్వయీ = రెండుచెక్కిళ్ళయందలి; పత్రరేఖా = మరికలకు; అపకారక్రియా = అపకారముచేయుటయందు; క్రూర = కఠినమైన; చక్రాంకుఁడు = చక్రాయుధము చిహ్నముగాఁగలవాఁడు, దుర్వ.....గుర్వీచేక = మోయరాని దేహముకాంతిచే బరువైన; ఉర్వీచేక = భూమివలన; కన్న = కనఁజేసిన - సంపాదించిన; పృథ్వాఖ్య పృథ్వీశమఖ్యుండు = పృథువను పేరుగల రాజురూపమునఁ బుట్టినవాఁడు; పుండ్రేక్షు కోదండలక్షాభుఁడు = లక్షమంది మన్మథులను పోలినవాఁడు; అంచద్దరస్థైరసారుండు = ఒప్పిదమైన చిరునవ్వుసారము కలవాఁడు; దారోత్తమల్ = ఉత్తమభార్యలు; పద్మాలాలాక్షీశిరోరత్నమున్ = శ్రేష్ఠురాలయిన ఉవిదయు; పంచాబ్దుఁడు = ఐదేండ్లవయసువాఁడు; ప్రోడలు = ప్రౌఢులు; బోడలు = మునులు; పెన్నిక్క = గొప్ప ఆశ్రయము - ఆశ్రయమైనవాఁడు ఆవిష్కృతిక, చూపి = ప్రత్యక్షమయి.

క. కనుదెఱచి తనదు[1]లోనం, గను[2] తేజము మ్రోలఁ గాంచి కమలాసనుఁ డా
డినయట్లు నిక్కమయ్యెనె, వినఁ గన నిది క్రొత్త యనుచు వెసనుత్థితుఁడై. 78

టీక. తనదులోనక = తనహృదయమునందు; మ్రోలక = ఎదుటను; వెసక = వేగముగా; ఉత్థితుఁడై = లేచినవాఁడై.

సీ. చామరధ్వజశంఖ చాపప్రముఖ చిహ్నలలితపదార్పణాలంకృతమహి
దళితోపరిత్వగుజ్జ్వలదంశు మత్స్థలా స్తంభాభిరామోరుచండయుగళు
వరదానముద్రాబ్జభరణభూషితకటిన్యస్తకుంచితసమున్నతభుజాఢ్యు
సింహావలగ్నలక్ష్మీపరిహాసి [3]తోయజగర్భగర్భవృత్తావలగ్ను
తే. జలదసంకాశు నిర్వ్రీడజఘనదేశుఁ, గోటికందర్పలావణ్యగుణశరణ్యు
విష్ణు నిజభక్తవర్ధిష్ణుఁ గృష్ణుఁ గాంచి, పఱచె సాక్రోశుఁ డగుచు నా బ్రాహ్మణుండు.

టీక. చామర.....మహిక = చామరము, కేతువు, శంఖము, విల్లు మొదలగు చిహ్నములు కల పాదములుంచుటచే - (అట్టిపాదములతో నడచుటచే) (వానిచే) అలంకరింపఁబడిన భూమికలవానిని; దళితో.....యుగళక - దళిత = ఒలువఁబడిన; ఉపరిత్వక = మీఁదితోలు కలదగుటవలన; ఉజ్జ్వలత్ = ప్రకాశించుచున్న; అంశుమత్స్థలాస్తంభ = అరఁటికంబములవలె; అభిరామ = మనోహరమైన; ఊరుదండయుగళక = దండమువంటి రెండు తొడలును కలవానిని; వర.....భుజాఢ్యక - వరదానముద్రాబ్జధరణ = వరము, దానము, ముద్ర, పద్మము అను వానిని ధరించుటచే; భూషిత = అలంకరింపఁబడి; కటిన్యస్త = మొలయందుంచఁబడినదయి; కుంచిత = వంపఁబడిన; సమున్నతభుజాఢ్యక = మిక్కిలి పొడవైన భుజములు కలవానిని. [శ్రీకృష్ణుఁడు వరాదులనుధరించి, ఒయ్యారముగ మొలపయి చేతులు వేసికొన్నాడని భావము.] సింహా.....వలగ్నక - సింహావలగ్నలక్ష్మీపరిహాసి = సింహము నడుమునందమును నవ్వుచున్నదయి; తోయజగర్భగర్భ = బ్రహ్మకుపుట్టువుకారణమయి; వృత్త = వర్తులమైన - గుండ్రమైన; అవలగ్నక = నడుముకలవానిని; జలదసంకాశక = మేఘమువంటివానిని - మేఘశ్యాముని; నిర్వ్రీడజఘనదేశక = సిగ్గులేని కటికలవానిని - దిగంబరుని; కోటికందర్పలావణ్యక = కోటిమంది మన్మథులచక్కఁదనము కలవానిని; గుణశరణ్యక = గొప్పగుణములు కలవానిని; విష్ణుక = సర్వవ్యాపకుని; నిజభక్తవర్ధిష్ణుక = తనభక్తులను వృద్ధిపొందించువానిని; ఆ బ్రాహ్మణుండు = ఆ పుండరీకుఁడు; సాక్రోశుఁడగుచుక = (రక్షణకొఱకు) అఱచుచున్నవాఁడగుచు; పఱచెక = పరుగిడిపోయెను. [ఇట 'సాక్రోశుఁడు = తిట్టుటతోఁగూడినవాఁడు' అని వెనుకటి వ్యాఖ్య కలదు. అది అత్యంతానుగుణము.] అలం. ఉదాత్తము, ఉపమ.

---

1. ట. లోలన్. 2. క. దేజము. 3. చ. తోషిత.

చ. పఱిచిన దేవకీసుతుఁడు పక్కున నవ్వినఁ [1]గ్రమ్మఱిల్లి మై
దఱిచుగ రోమహర్షణ ముదంచితభక్తిభరాలసత్వ మే
ర్పఱిచుచుఁ గేల్మొగిడ్చి [2]పలుపల్కుల తళ్కులసన్న వెన్నెలల్
బఱపుచుఁ బ్రస్తుతించె ముని బంధవిభంజను భక్తరంజనున్. 80

టీక. క్రమ్మఱిల్లి = మరలివచ్చి; మైఁ = దేహమున; రోమహర్ష ణము = గగుర్పాటు; ఉదంచిత.....సత్వము = ఎక్కువయిన భక్త్యతిశయమువలని కలఁతపాటు; పలుపల్కులతళ్కులఁ = ఎక్కువమాటలకాంతులచే; ['తళ్కుల = తళతళలాడుచున్న' అని పూర్వటీక.] సన్నవెన్నెలల్ = సన్ననివెన్నెలలవంటికాంతులను; పఱపుచున్ = వ్యాపింపఁజేయుచు; బంధవిభంజను = సంసారబంధములను నశింపఁజేయువానిని; భక్తరంజను = భక్తులను సంతోషపఱుచువానిని - శ్రీకృష్ణుని; ముని = మునియైన పుండరీకుఁడు; ప్రస్తుతించెఁ = కొనియాడెను.

మాలిని. విధి శివ సనకాదుల్ వేదముల్ గూడి నిన్నో
మధుమథన! యితం డిమ్మాడిక్కవాఁ డంచు నెన్నఁ
విధురు లయిన చోటఁ నేర్చునే గాఢమోహాం
బుధి వడిఁ బడుచు న్నాబోఁటి నీవాట మెన్నన్. 81

టీక. మధుమథన! = మధువను రాక్షసుని సంహరించినవాఁడా! ఇమ్మాడిక్కవాఁడు = ఈరీతినుండువాఁడు; ఎన్నఁ = గుర్తెఱుఁగుటకు; విధురులు = వికలత్వమునొందినవారు - నిష్ప్రయోజకులు; గాఢమోహాంబుధిఁ = దట్టమైన అజ్ఞానసాగరమున; నీ వాటము=నీ మహిమను; నాబోఁటి = వాఁవంటివాఁడు; నేర్చునే! అలం. అర్థాపత్తి.

తరల. హరిహయోపలభూధరాకృతి నంద మొందినయట్టి నీ
యురుభృగుస్తుతిపాత్రముఁ గటకోజ్జ్వలంబు [3]నఖౌఘర
త్నరుచిమిత్రము నైన పాదమునం జనించిన గంగ ని
ర్వ్యరతిఁ బూని తలంతుఁ దాపనిదాఘవృత్తినివృత్తికిన్. 82

టీక. హరి.....కృతిఁ = ఇంద్రనీలమణిపర్వతాకారమున; ఉరుభృగుస్తుతిపాత్రముఁ = గొప్పచరియలచేఁ గొనియాడఁదగినది, గొప్పవాఁడగు భృగుమహర్షి చేఁ గొనియాడఁబడినదియును; కటకోజ్జ్వలంబుఁ = కొండమీఁది చదరపునేలచేఁ బ్రకాశించునది, కడియముచేఁ బ్రకాశించునదియును; నఖౌఘరత్నరుచిరంబుఁ = గోళ్లవంటిరత్నములపొందిక కలదియు గోళ్లనెడి రత్నములపొందికకలదియు; జనించిన = పుట్టిన; తాప..... నివృత్తికిఁ = తాపత్రయమనెడి వేసవికాలపుఁబ్రవర్తనము పోవుటకయి; తలంతున్. [వేసవితాపము పోవుటకు వర్షమావశ్యకము; ఆ వర్షమునకు సహాయకారణమయినది పర్వతము; కాన తద్ధ్యానమిట శ్లేషచే సమర్థితము; తాపత్రయనాశనమునకు విష్ణుపాదభజనమే శరణ్యమని భావము.] అలం. శ్లేష, రూపకము.

భుజంగప్రయాతము.—

స్ఫురన్నాభిగర్భప్రభూతాంబుజాతో, ధరణ్యోణిలో [4]వేల్పుతాతన్ విధాతన్
నిరాతంకసర్గైకనిర్ణేతఁ గంటన్, హరీ! తాతకుం ధాతవై యుంట యొప్పున్. 83

టీక. స్ఫురత్.....ణిలోఁ = ప్రకాశించు నాభియను గోతియందు పుట్టినతామరపూవు గర్భభాగమునందు; వేల్పుతాతన్ = దేవతలకు తాత అయినవానిని; విధాతన్ = బ్రహ్మను; నిరా...

1. చ. గ్రుమ్మఱిల్లిపై. 2. చ. ట. పలుబల్కు. 3. చ. నఖౌఘ.

...నిర్జేత్ర = అడ్డులేనిపృష్టికి నిర్ణాయకుఁడైనవానిని; కంటి = కనుటచే - పుట్టించుటచే; తాతకున్ = తండ్రికి; బ్రహ్మకు; తాతవై = తండ్రివయి; అలం. కావ్యలింగము.

ప్రగ్వాణి.—

నీతిమై వైన్యభూనేతవై రత్నసం,ఘాతదివ్యౌ[1]షధి గ్రామముల్ భూతహృ
త్ప్రీతిఁ [2]గన్పట్టవే స్ఫీతహర్షోత్కటన్, భూతధాత్రీగవిన్ బూతనాఘాతనా! 84

టీక. వైన్యభూనేతవై = వేనుఁడనురా జనియొక్క పుత్రుఁడగు పృథుచక్రవర్తివయి; ['వైన్యభూనేత=వైన్యుఁడనురాజు-పృథుచక్రవర్తి అని పూర్వటీక] రత్నసంఘాతదివ్యౌషధిగ్రామముల్ =రత్నములసమూహాములు, ఓషధులసమూహాములును; భూతహృత్ప్రీతిన్ = ప్రాణులమనస్సులకు సంతోషము కలుగునట్లుగా; స్ఫీతహర్షోత్కటన్ = అధికసంతోషమున మించినదానిని; భూతధాత్రీగవిన్ = భూమియను ఆవును; కన్పట్టవే! = కనుపడునట్లు చేయలేదా! పూతనాఘాతనా!=పూతనయను రాక్షసిని చంపినవాఁడా! పూర్వము పృథుచక్రవర్తి భూమిని గోవుగాను, హిమవంతమును దూడగాను, మేరువును (పాలు)పిదుకు గొల్లవానినిగాను జేసి, రత్నములను, ఓషధలను పిదికించెనని గాథ. ఆ చక్రవర్తి వేనుని కొడుకు; భగవంతుని అవతారము.]

లయగ్రాహి.—

ఆగమసముద్ధరణరాగరసలంపట! సుధాగమనియామక! రసాగరిమకారీ!
భోగపదవీనిహితభాగవత! భూగగన భాగపరిపూర్ణపరభాగవపురగ్రా!
త్యాగగుణధుర్య! మునియాగపరిరక్షక! హలాగతసమిద్విజయ! సౌగతమతార్హో
ద్యోగ!కలికాలకలుషాగకులిశాంక!కొనసాగినకృపన్ మనుపు యోగిహిత!మమ్మున్.

టీక. ఆగమ.....లంపట! = వేదములనుద్ధరించుటయందలి ప్రేమ యను రసమున (నీరమున) తగిలియున్నవాఁడా! [ఇందు మత్స్యావతారము సూచితము.] సుధాగమనియామక! = అమృతప్రాప్తిని నియమించినవాఁడా-కూర్మమూర్తీ! [ఇందు కూర్మావతారము గోచరించుచున్నది.] రసాగరిమకారీ! = భూమికి గొప్పతనమును కలిగించినవాఁడా? ఆపన్నమగు భూమిని రక్షించినవాఁడా! [ఇట వరాహావతారము గ్రాహ్యము.] భోగపదవీనిహితభాగవత! = ఐశ్వర్యమార్గమున ఉంచఁబడిన (గొప్పభోగముల నొసంగిన) గొప్పభక్తుఁడు (ప్రహ్లాదుఁడు) కలవాఁడా! [ఇట నృసింహావతారము ఊహ్యము.] భూ... వపురగ్రా! = భూమ్యాకాశములు నిండిన మహోత్కృష్టమైన పాదములుకలవాఁడా! [ఇందు వామనావతార మూహ్యము.] [ఇచట పూర్వటీకలో "వపురగ్రా = దేహముకొన గలవాఁడా!" అని యున్నది.] త్యాగగుణధుర్య! = గొప్పగా దానముచేయుగుణముచే పేరుపడినవాఁడా! [ఇందు పరశురామావతారము సూచితము. పరశురాముఁడు రాజులను చంపి సంపాదించిన భూమిని కశ్యపునకు దానము చేసెననుట.] ముని...రక్షక! = మునియైన విశ్వామిత్రుని యాగమును రక్షించినవాఁడా! [ఇట రామావతారము స్పష్టీకృతము.] హలాగతసమిద్విజయ! = నాగటివలన వచ్చిన యుద్ధవిజయము కలవాఁడా! [ఇందు బలరామావతారము స్పష్టము; అతనికి హలము ఆయుధము.] సౌగతమతార్హోద్యోగ! = బౌద్ధమత మునకుఁదగిన ప్రయత్నముకలవాఁడా! [ఇచట బౌద్ధావతారము గ్రాహ్యము.] కలి.....శాంక! = కలికాలమునందలి పాపములనెడి పర్వతములకు వజ్రాయుధమైనవాఁడా! [ఇందు కల్క్యవతారము సూచితము; ఇట్లీపద్యమున దశావతారములును వర్ణితములు.] మనుపు = రక్షింపుము. అలం. రూపకము.

---

1. షధ. క. షధి. చ. 2. చ. గన్పట్టి.

మ. రవిధామంబులు సిద్ధమంత్రములు చంద్రజ్యోత్స్నికల్ సన్మణి
ప్రవరశ్రేణులు భవ్యభేషజతతుల్ పాథోధరంబుల్ సుధీ
భవనిస్తారక! నేను మిచ్చి జగమున్ బాలించు మర్యాద నీ
యవతారంబు లశేషలోకహితచర్యాధుర్యసంచారముల్. 86

టీక. ఈ పద్యమునం దవతారంబుల యూత్కృష్ట్యము రూపకమూలమున రూపింపఁబడుచున్నది. రవిధామంబులు = సూర్యునితేజస్సులు; చంద్రజ్యోత్స్నికల్ = చంద్రుని వెన్నెలలు; సన్మణిప్రవర శ్రేణులు = ఉత్తమమాణిక్యముల (చింతామణుల) గుంపులు; భవ్యభేషజతతుల్ = గొప్పమందుల సమూహములు; పాథోధరంబుల్ = నీటిని ధరించు మేఘములు; సుధీభవనిస్తారక! = విద్వాంసులను (తత్త్వవేత్తలను) జన్మమునుండి తప్పించి కాపాడువాఁడా! అశేష.....సంచారముల్ = సమస్తజీవుల మేలికొరకు ప్రవర్తించునట్టివైన; [ఈ పదమును సూర్యకాంతులు మొదలగువాని కన్నింటికిని విశేషణముగా గ్రహింపనగును.) నీయవతారంబులు; నేమమిచ్చి; మర్యాదన్ = మర్యాదతో; జగమున్; పాలించున్. అలం. రూపకము.

ఉ. అంజనపుంజనవ్యతరమై తగు నీ తిరుమేనికప్పు క
ల్మిం జులుకంగఁ జేకుఱుఁజుమీ కమలేక్షణ! సూక్ష్మదృక్కు[1]లా
కంజభవాదివృద్ధులకు గాఢతరాక్షరలక్ష్మి [2]యొందుఁ గా
నం జనుఁగాదె కప్పుకతనన్ మును దోఁపని యక్షరస్థితుల్. 87

టీక. అంజన.....తరమై = కాటుకకుప్పవలె మనోజ్ఞమయి; తిరు...కల్మిన్ = శుభప్రద దేహమునలుపుశోభవలన; చులుకంగన్ = సులభముగా; సూక్ష్మదృక్కులు=సూక్ష్మదృష్టి కలవారు - బుద్ధిమంతులు; కంజ.....వృద్ధులకున్ = బ్రహ్మ మొదలగు పెద్దలకు; గాఢ.....లక్ష్మి = ఉత్కృష్టమును నాశము లేనిదియు నగు (మోక్ష)సంపద; చేకురుఁజుమీ! = కలుగునుగదా! కప్పుకతనన్ = నలుపువలన - నల్లనిరంగు పూయుంటవలన; మును, దోఁపని = పూర్వము (మొదట) కనఁబడని; అక్షరస్థితుల్ = అక్షరములపోలికలు; ఎందున్; కానంజనుఁగాదె! = కనవీలగునుగదా! [(తాళ)పత్రములపయి వ్రాయఁబడిన యక్షరములపోలిక తొలుత తెలియకపోఁగా, దానిపై నల్లనిరంగు పూయుందురు; అపుడు అక్షరములన్నియు స్పష్టముగా కన్పడును.] అలం. దృష్టాంతము.

క. కమిచి యణురేణుతృణకా,ష్ఠములం బరిపూర్ణవృత్తి సమకూరిన నీ
యమిత మహామహిమాబ్ధికిఁ, గమలభవప్రముఖు లెన్నఁగా బుద్బుదముల్. 88

టీక. కమిచి = గ్రహించి - లోపలనణఁచుకొని; అణు.....ములన్ = అణువులు, రేణువులు, గడ్డి, కట్టి, మొదలగువానివలన; సమకూరిన = ఏర్పడిన; అమితమహామహిమాబ్ధికిన్ = హద్దులేని మాహాత్మ్యమను సముద్రమునకు; కమలభవప్రముఖులు, ఎల్లన్ = బ్రహ్మ మొదలగు దేవత లందఱును; ఎన్నఁగాన్ = లెక్కింపఁగా; బుద్బుదముల్ = నీటిబుగ్గలు. అలం. రూపకము.

పృథ్వి. జగత్పతి! భవత్పదాబ్జయుగభక్తిసంయుక్తి [4]లో,
గనుర్వొడువ నన్యథా గతి యొనుంగ కేవ్వాఁడు నీ
యగణ్యగుణకీర్తనం బధిగమించుటన్ మించెనే,
నగాధభవసాగరం బతఁడు దాఁటు నొక్కెత్తునన్. 89

---

1. క. లాఁగంజ. 2. చ. యంద. 3. క. కూరెను. చ. ట. కూరిన. 4. క. తో. చ. ట. లో.

టీక. జగత్పతి! = లోకప్రభువగు విష్ణువా! భవత్.....సంయుక్తి = నీరెండు పాదకముల భక్తియుక్తి; లోన్ = హృదయములో; అన్యథాగతి = వేఱొదిక్కు; ఎఱుంగక = తెలిసికొనక - తలంపక; అగణ్యగుణకీర్తనంబు = లెక్కింపరాని గుణముల స్తుతిని; అధిగమించుటన్ = పఠించుటచే; మించెనేన్ = మించినట్లయితే; ఒక్కెత్తున = ఒక్కసారిగా; అగాధభవసాగరంబు = లోతైన సంసార సముద్రమును. డాఁటున్. అలం. రూపకము.

క. భవదంఘ్రిదూరునకుఁ బు,ణ్యావసతి సులభంబె? వెఱతు [1]నన్యభవంబుల్
సవరింప; యుష్మదర్చా,ప్రవణరతిం జేయు [2]నను [3]బరమధామపతీ! 90

టీక. పరమధామపతీ! = పరమపదమగు వైకుంఠమునకు ప్రభువా! భవదంఘ్రిదూరునకున్ = నీపాదములకు దూరమైనవానికి - నిన్నుఁగొలువనివానికి; అన్యభవంబుల్ = వేఱుజన్మములు - పునర్జన్మములు; సవరింపన్ = ఎత్తుటకు; వెఱతున్ =భయపడుచున్నాను; ననున్ = నన్ను; యుష్మ...మతిన్ = నీపూజయం దాసక్తమైన బుద్ధి కలవానినిగా; చేయుం = చేయుము. [ములూపము.]

క. జయ విజయ[4]పూర్వ్వవిభవ! వి,జయ జయకల్పనధురీణ! సమదదనుజరా
జ్జయ! సంరక్షితభువనా!, జయ జయ! సగుణా! గుణాత్మ! జయ శార్జ్గధరా! 91

టీక. విజయపూర్వ్వవిభవ! = విజయము పూర్వముగా (ముందుగా) గల సంపదకలవాఁడా! [నీకెచ్చట విజయము కలిగినను తోడనే సంపదయు లభించుననుట.] జయ! =జయముపొందుము; జయ కల్పనధురీణ! = జయము కూర్చుటయందు బాధ్యత వహించువాఁడా! విజయ! = విజయమును పొందుము; సమద.....జయ! =మదించిన రాక్షసరాజులను జయించినవాఁడా! సంరక్షితభువనా! = రక్షింపఁబడిన లోకములు కలవాఁడా! = సుగుణా! గుణవిశిష్టుఁడా! శార్జ్గధరా! = శార్జ్గమను విల్లు ధరించినవాఁడా!

సీ. నడతు నీక్షేత్రంబునకుఁ; జెయి చాచి యర్చింతు నీ నమ్మినసేవకు[5]లను;
మ్రొక్కుదు నీపాద[6]ములకు; జిహ్వావీథి నీనామములు [7]వక్కణింతు నెపుడు;
నర్పింతు నీసేవకై సర్వదేహంబుఁ; జింతింతు నీలీలఁ జిత్తసరణిఁ;
దనివోక నీచక్కఁదనము సంవీక్షింతు; నీయవధానంబు నెమ్మి విందు;
తే. బ్రహ్మరుద్రాదులకుఁ గానఁబడని నీవు, నేము నామ్రోల నిలిచితి నీలవర్ణ!
వర్ణనాతీతమత్పూర్వ్వజన్మకృత పుణ్యపరిపాక మేరికిఁ బొగడఁదరమె! 92

టీక. వక్కణింతును = పలుకుదును; చిత్తసరణిన్ = మనోమార్గమునందు; తనివోక = తనివి తీరక - తృప్తితీరక; నీయవధానంబున్ = నీ హెచ్చరికను - నిన్నుగూర్చినప్రసంగమును; వర్ణనా... పరిపాకము = వర్ణింపనలవికాని నాపూర్వజన్మకృత పుణ్యములపంట.

ఉ. నిత్యసూచ్యర్తిసనాథులైరి విధిఁ జేకాలముఖ్యుల్ కృత
క్షీత్యానంద! [8]యనాదిమూర్తివగు నీచేఁ దత్సనాథత్వసం
పత్యావిష్కృతి నాకునుం గలుగుఁ దత్పూర్వ్వయుండనే కాన, [9]నీ
మృత్యుక్రూరభయంబుఁ బాసితిని జుమ్మీ నీదయాసంపదన్. 93

---

1. క. నయ్యా. చ. నన్యా. 2. క. నన్ను. చ. ట. నను. 3. క. బరధామ. చ. పరమధామ ట. పరంధామ. 4. క. పూర్ణపార్శ్వ. చ. పూర్యవిభవ. 5. చ. లన. 6. చ. ములక. 7. వకాణింతు శ. ర. వక్కణింతు. 8. చ. యనాథ. 9. చ. ట. యీ.

టీక. కృతక్షిత్యానంద ! = చేయఁబడిన భూమ్యానందముకలవాఁడా ! - భూప్రజలకు ఆనందమును కల్గించువాఁడా ! అనాదిమూర్తివగు = ఆదివేని స్వరూపముగల - అనాదివగు; నీచేఁ =నీవలన; విధి.....ముఖ్యుల్ = బ్రహ్మ, శివుఁడు మొదలగు దేవతలు; నిత్యస్ఫూర్తిసనాథులు, ఐరి = శాశ్వతమైన స్ఫురణతోఁ గూడినవారు - ఎల్లపుడును ఉండువారు - అయిరి; తత్ప్రాప్తియుండనే, కాన=(నేను) వారివంటివాఁడనే యగుటచే - వారివలెనే నేనును నీభక్తుఁడ నగుటచే; తత్.....ఆవిష్కృతి = ఆ నిత్యస్ఫూర్తితోఁ గూడుట యను సంపద ఆవిష్కరించుట; ['ఆ కూడుకొన్నతనపు కలిమియొక్క వెలయుట' అని పూర్వటీక.] కలుగున్.

మ. అని లోకత్రయమోహనుండగు రమాప్రాణేశు నెమ్మోమునం
దన చూడ్కుల్ నిగుడంగ భూమిసురరత్నం బూరకున్నంత[1]నే
మునుగా ధాతృసమన్వితాఖిలమరుస్తుఖ్యుల్ దగన్ మ్రొక్కి మో
డ్పునకే లింపుగ నమ్మునీశ్వరుగుణంబుల్ సారె గీర్తించినన్. 94

టీక. లోకత్రయమోహనుండు = ముల్లోకములను మోహింపఁజేయువాఁడు - ముల్లోకములను చక్కనివాఁడు; రమాప్రాణేశుఁడు=విష్ణువు; ఊరకున్నంతనే = ఊరకయుండఁగా, నేన్, మునుగాన్ = నేనాదిగా; ధాతృ.....ముఖ్యుల్ = బ్రహ్మతోఁగూడి వచ్చిన దేవముఖ్యులు; ఇంపుగన్ = ఇంపుగానుండఁగా; సారె = మాటిమాటికిని.

క. విని ముగ్ధహాసరుచిరా, ననుఁడై తనచుట్టునున్న నానామరరా
జనికాయముతోఁ బలుకున్, దనుజారి మహీసురాస్యదత్తేక్షణుఁడై. 95

టీక. దనుజారి = రాక్షసులకు వైరియగు విష్ణువు; ముగ్ధ.....ననుఁడై = చిరునవ్వుచేఁజక్కని ముఖముకలవాఁడై; మహీ.....క్షణుఁడై = బ్రాహ్మణుఁడైన పుండరీకుని ముఖముపయి ఉంచిన చూపు కలవాఁడై; నానా...నికాయముతోన్ = అనేకులైన దేవతాశ్రేష్ఠులసమూహముతో.

సీ. దాంతుండు సత్య[2]సంధాధురంధరుఁడు మద్భక్తుండు పితృహితోద్యముఁడునైన
యిద్ధరామరసూతి కీప్సితం బొస[3]గ నే వచ్చుచో మీరెల్లవారు నితని
కర్మిలి సా[4]హాయ్య మాచరించుటకునై యేతెంచినారు; నా కెవ్వరేని
హితులు వారలపనులెల్ల మీయవి కాన[5] బరతాపతప్తులు పరము[6]దేక

తే. ముదితు లస్తత్ప్రశంసాభిముఖులునైన, వారు నాభక్తులగువారు; వారియందుఁ
బ్రీతిగలవారి నే నుద్ధరింతుఁ గీడు, వలన; వారలకంటె నవశ్య[7]ముగుట. 96

టీక. దాంతుండు = ఇంద్రియనిగ్రహము కలవాఁడు; సత్యసంధాసురంధరుఁడు = సత్యవాది; పితృహితోద్యముఁడు = తండ్రికి హితమైన ప్రయత్నముకలవాఁడు; ధరామరసూతికిన్ = బ్రాహ్మణపుత్రునకు; ఆర్మిలిన్ = ప్రీతితో; పర.....తాపతప్తులు = ఇతరులబాధచే బాధపడువారు; పరము దేకముదితులు = ఇతరులసంతోషమున సంతసించువారు.

క. సద్భక్తసేవచేతన్, మద్భావము తుష్టిఁగన్నమాడ్కిఁ దరుశిలా
ద్యుద్భూతప్రతిమార్చల, ముద్భరితము గాదు సిక్కముగఁ దలపోయన్. 97

టీక. మద్భావము = నామనస్సు; తరు.....ర్చలన్ = వ్రాను, రాయి మొదలగువానినుండి వీర్పడిన విగ్రహముల పూజలచేత; ముద్భరితము = సంతోషముతోఁగూడినది.

---

1. చ. ట. యే. 2. చ. సందా. 3. చ. గు. 4. చ. హార్య. 5. క. పర. 6. ట. లేక. 7. ట. మగుదూ.

మ. [1]వలనా యేటికి నాశ్రయించి మనఁగా వానీరముఁ నీరముఁ?
దలవెట్టే పచరింప నేటికి సమిద్ధానంబు దానంబు? న
చ్చలమా యేటికి నెత్తిగొట్టుకొనఁగా సన్న్యాసముఁ న్యాసముఁ?
గలిఁ దేఁజాలు మదీయభక్తి రుచి భక్తశ్రేణికశ్రాంతమున్. 98

టీక. వానీరముఁ = నీటిప్రబ్బలిచెట్టును; నీరముఁ = నీటిని; తలవెట్టే = పిచ్చియా? పచరింపఁ, ఏటికిఁ? = చేయనేల? సమిద్ధానంబు = సమిధలనిచ్చుట - హోమము; ఆచ్చలమా? = పట్టుదలయా? సన్న్యాసముఁ = లౌకికసంబంధములను పూర్తిగ విడుచుట; న్యాసము = అంగన్యాసాదికము; అశ్రాంతముఁ = ఎల్లపుడును; కలిఁ = కలికాలమందు; మదీయభక్తి = నాయెడఁగల భక్తి; రుచిఁ = తేజస్సును; తేఁజాలున్ = కలిగింపఁగలుగును.

తే. సర్వధర్మవిహీనప్రచారుఁడైన, నాత్మ మచ్ఛక్తి గలదేని యతఁడ చూవె
నాకు నత్యంతహితుఁడు సుశ్లోకరతుఁడు, నిఖిల ధర్మప్రవర్తననిశ్చితుండు. 99

టీక. ఆత్మఁ = మనస్సున; సుశ్లోకరతుఁడు = మంచికీర్తియం దాసక్తుఁడు; నిఖిల..... నిశ్చితుండు = సమస్తధర్మములను నెఱవేర్చుటలో నిశ్చయముకలవాఁడు.

ఆ. అస్మదంకధారి యగు భక్తవ[1]రుమేరు, నాకుఁ గూర్చినట్లు నాకులార!
వదలకే వసించు వైకుఁఠనగరంబు,నందుఁ గొలుప దంతరంగమునకు. 100

టీక. నాకులార! = దేవతలారా! అస్మదంకధారి = నాచిహ్నములగు శంఖచక్రాదులను ధరించినవాఁడు; కూర్చినట్లు = ఇష్టపడునట్లు; కొలుపదు = సరిపడదు.

క. నాయందు భక్తుఁ డుండుఁగ, బాయక యే నధివసింతు భక్తునియందుఁ
మాయిరువురకుం గలుగుఁ, గాయప్రాణానుకూల్యకౌశల్యంబుల్. 101

టీక. పాయక = విడువక; కాయ..... ..కౌశల్యంబుల్ = దేహమునకు, ప్రాణమునకును గల్గు సంబంధములు.

ఆ. మహితపుణ్యులైన మద్భక్తవరులకుఁ, గానివాఁడు నాకుఁ గానివాఁడు
భాగవతుల నన్ను భావించి [2]యొకటిగాఁ, గన్నవాఁడు నన్ను గన్నవాఁడు. 02

టీక. భాగవతులఁ = భక్తులను; ఒకటిగాఁ = భేదము లేనట్లుగా.

క. మీయెడ మద్భక్తిగుణో,చ్ఛ్రాయముఁ గనుగొంటి నేను సత్యంబు బహా
పాయంబుల మద్భక్తుని,కై యిట [3]కేతెంచుటఁ వియచ్చరులారా! 103

టీక. వియచ్చరులారా! దేవతలారా! మల్.....చ్ఛ్రాయముఁ = నాయెడ భక్తియొక్క ఆధిక్యమును.

మ. సురకర్మంది హిరణ్యదైత్యసుతు వ్యాసుఁ శౌనకుఁ శ్రీపరా
శరు రుక్మాంగదు సంబరీషు సరమాజానిఁ వసిష్ఠుఁ బురం
దరపుత్రుఁ శుకు బాల్భృగు భీష్ము వెఱిగొందంజేయు నుద్భక్తిత
త్పరుఁ డీప్రణుఁడు పుండరీకు;డితనిఁ [4]బాలింతు మేలీవులన్. 104

---

1. చ. రమేశు. 2. క. యొకట. చ ట. యొకటి. 3. చ. యేతెంచు. 4. క. భావింతు. చ. ట. బాలింతు.

టీక. సురకర్మంబిన్ = నారదుని; హిరణ్యదైత్యసుతున్ = ప్రహ్లాదుని; సరమాజానిన్ = విభీషణుని; పురందరపుత్రున్ = అర్జునుని; వెఱఁగు, ఒందఁజేయు = ఆశ్చర్యపడునట్లు చేయు - వాని కంటె గొప్పభక్తినిజూపు; మేలీవులన్ = గొప్పవరములచేతను.

ఈపద్యమునకు 'ప్రహ్లాద నారద పరాశర పుండరీక, వ్యాసాంబరీష శుక శౌనక భీష్మ దాల్భ్యన్; రుక్మాంగ దార్జున వసిష్ఠ విభీషణాదీన్, పుణ్యా నిమాన్ పరమభాగవతాన్ స్మరామి' అను శ్లోకము మూలము.

ఆ. వినుఁడు మీకునేని గవరాని [1]యీప్సితం,బీతపస్వినరుని కిత్తు నేఁడ.
దెచ్చి వేఁడె భక్తుఁ డద్దియ యొసఁగంగఁ, గట్టినాఁడఁ గేలఁ గంకణంబు. 105

టీక. ఈప్సితంబు = అభీష్టము - కోరిక.

క. అని దేవకీకుమారుఁడు, మునివదనముఁ జూచిపలుకు మోదాంబుదగ
ర్జనమునఁ బ్రసాదసాగర;జనితధ్వని యనఁగ నిగుడు సరసారభటిన్. 106

టీక. మోదాంబుదగర్జనమునన్ = సంతోషమేఘముయొక్క ఉఱుమువలన; ప్రసాద..... ధ్వని = అనుగ్రహ మను సముద్రమున పుట్టిన ధ్వని; సరసారభటిన్ =చక్కని వాక్పద్ధతితో; పలుకున్. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. నీపితృభక్తి నీతపము నీవనిశంబు నొనర్చునర్చ యు
ద్దీపితహర్షుఁజేసె జగతీసురవందన! నన్ను, నీకు నా
రూపము భక్తిమత్సదనరోహణశైలము చాల[2]దక్కఁ గాం
క్షాపరిపూర్తిగా వర మొసంగెద వేఁడు యథారుచి[3]ప్రథన్. 107

టీక. అనిశంబున్ = ఎల్లపుడును; ఉద్దీపితహర్షున్ = ఎక్కువ సంతోషముకలవానిని; భక్తి మత్సదనరోహణశైలము = భక్తికలవారి (భక్తుల) ఇండ్లలోని రోహణ (రత్నములుగల) పర్వతము; కాంక్షాపరిపూర్తి = కోరిక నెఱవేఱుట; కాన్ = అగునట్లు; యథారుచిప్రథన్ = నీకోరికకు అనుగుణముగా. అలం. రూపకము.

క. భాగ్యమనై యిహపరపరి, భోగ్యార్థమనై యగణ్యపుణ్యమనై వై
రాగ్యజ్ఞానోన్నతులగు, యోగ్యతములపాల వాలియుండుదుఁ జూడ్మీ! 108

టీక. భాగ్యమనై = సంపదనయి, ఇహ.....ర్థమనై = ఈ లోకమునను, పరలోకమునను కూడ అనుభవింపఁదగిన వస్తువునయి; అగణ్యపుణ్యమనై = లెక్కలేని పుణ్యస్వరూపము కలవాఁడనయి; వైరాగ్య.....న్నతులు = వైరాగ్యముచేతను, జ్ఞానముచేతను గొప్పవారు; వాలి = వంగి; ప్రేమ గలిగి; ఉండుదున్ = ఉందును.

వ. విశేషించి నీయెడం బ్రసన్నుండనై యున్నవాఁడ; నభీష్టవృష్టిఘనాఘనంబగు మదీయకృపాగుణంబునకు భాజనంబవైతివి; జగజ్జాలంబున వస్తుజాలంబు నీకు దుర్లభంబు లేదని పలుకు యదువల్లభుపలనం బ్రబోధితుండై. 109

టీక. ప్రసన్నుండనై = అనుగ్రహించినవాఁడనయి; అభీష్ట .....ఘనంబు = కోరికలను వర్షమునకు వర్షాకాలపుమేఘము; మదీయకృపాగుణంబునకున్ = నాయొక్క దయాగుణమునకు; భాజనంబవు = పాత్రమవు; ప్రబోధితుండై = మెలఁకువ పొందింపఁబడినవాఁడు - ప్రోత్సహింపఁబడినవాఁడు; అలం. రూపకము.

---

1. క. యీహి. చ. ట. యీప్సి. 2. చ. దక్కె. 3. క. ప్రథన్. చ. ట. ప్రథన్.

సీ. పుండరీకుఁడు పల్కఁ'బుద్బుదాభములైన సిరులు నిక్ గామింప, జేరి కల్ప
విటపిఁ గుల్మాషముల్ వేఁడు వెఱ్ఱిగలాఁడె? నిఖిలదుర్లభుఁడగు నీవు నన్నుఁ
గరుణింతు, వరమిత్తు, గాతు, నీడేరుతు ననియున్క భయ మేది? యబ్జతీర్థ
మర్థింతు, నిపుమన్నయట్ల యస్మన్నామచిహ్నితైతన్మహాక్షేత్రతీర్థ.
తే. మధ్యతలమున నిలువ నామనవి జేసి, సకలజనులకు మోక్షరాజ్యము నొసఁగుచు,
నిదియ నాకోర్క జగదేకహితము నిదియ, దీనిమాటిన సిరియొల్ల దేవదేవ!' 110

టీక. బుద్బుదాభములు = నీటిబుగ్గలవంటిని; సిరులు = సంపదలను; కామింప = కోరఁగా; కల్పవిటపిక్ = కల్పవృక్షమును; కుల్మాషముల్ = గుగ్గిళ్లను; కలాఁడె? = ఉండునా? నిఖిలదుర్లభుఁడు= అందఱికిని లభింపనివాఁడవు; అస్మత్.....తలమునన్ = నాపేరితో చిహ్నితములైన (నాపేరుగల) మా క్షేత్రమునొక్కయుం తీర్థమునొక్కయు మధ్యప్రదేశమునందు; నామనవిఁ జేసి = నాప్రార్థన వలన; మిాటిన = అతిశయించిన; ఒల్లక్ = అంగీకరింపను.

వ. అని వెండియు నతండు చాపలాతిశయంబునఁ జర్వితచర్వణంబుగా సర్వసుపర్వ
దుష్ప్రాపం[1]బగు నీ రూపంబు కృపాపరతంత్రం బగుచు నాకు నగపడుటకు
భూతవ్రాతంబులుఁ ప్రభూతాద్భుతరసమస్మరణమానసంబు లగుచు నున్నయవి;
భవదీయంబగు నకారణ[2]సుకృతిత్వంబునకు నియంతయుం గలండె? యుత్తరం
గంబగు సంసారతరంగమాలి మునుంగుచు: బొనుంగుపడి యనంగీకృతవిజ్ఞాన
జ్ఞాన[3]విలాసులై దోసంబులం జేసిన కరువులనందగు నలసులకు వెల సులభంబు నధిక
ఫలంబునగు యుష్మద్దర్శనంబు భవభయకర్శనంబు నుపసర్గజలదవర్గస్పర్శ[4]నంబు
నపవర్గదర్శన నిదర్శ[5]నంబు నగుఁగాక! వీతత్ క్షేత్రంబు నీయాజ్ఞనశేష క్షేత్ర
విశేషోత్తంసం బగుంగాక! ఈ తీర్థంబు నస్మన్నామాంకితసమర్థనంబున నుత్తమం
బగుంగాత[6]మని. 111

టీక. చర్వితచర్వణంబుగాన్ = చెప్పినదానినే మఱలఁజెప్పినట్లుగా; సర్వసుపర్వదుష్ప్రాపఁబు = సమస్తదేవతలకును పొందరానిది; భూతవ్రాతంబులు = జీవరాసులు; ప్రభూత.....మానసంబులు = ఎక్కువ ఆశ్చర్యముచే చిక్కనైన మనస్సుకలవి; సుకృతిత్వంబునకున్ = మేలుచేయు పద్ధతికి; నియంత = నియమించువాఁడు - ఆజ్ఞాపించువాఁడు; ఉత్తరంగంబగు = పైకిలేచు (విజృంభించు) అలలు గల; సంసారతరంగమాలిన్ = సంసారసాగరమున; బొనుంగుపడి = తేజస్సుచెడి; అనంగీ.....లాసులై = గ్రహింపని (ఎఱుఁగని) విజ్ఞాన జ్ఞానముల లీలలు కలవారయి; దోసంబులన్ = దోషములతో - పాపములతో; కరువులు = పోఁతపోయము అచ్చులు; భయభయకర్శనంబు = పునర్జన్మభయమును తీణింపఁజేయునది; ఉపసర్గజలదవర్గస్పర్శనంబు = ఉపద్రవములను మేఘములగుంపునకు గాలియగునది; అపవర్గదర్శననిదర్శనంబు = మోక్షదర్శనమునకు తార్కాణమైనది; అశేషక్షేత్రవిశేషోత్తంసంబు = గొప్పక్షేత్రము లన్నిటియందును ఉత్తమమైనది; అస్మన్నామాంకితసమర్థనంబునన్ = నాపేరిచే చిహ్నితమగునట్లు నెఱవేర్చుట (చేయుట) చేత.

ఉ. ఆనతమౌళియై [7]యిటులఁ బ్రార్థనసేయు మునీంద్రు శాంబరీ
మానుషవేషధారి దయమానమనఃస్థితి [8]బిగ్గ నవ్వుచున్

---

1. చ. బున. 2. క. సుకృతత్వ. చ. టు. సుకృతిత్వ. 3. చ. సంబులై. 4. చ. సంబున.
5. చ. నఁబగు. 6. చ. టు. యని 7. క. యటలు. చ. టు. యిటుల. 8. చ. బిగ్గె.

వీనులఁ దాఁకు గన్నడల వేమఱు చూచుచుఁ బల్కుఁ జిల్కపూఁ
దేనియ సోనవెల్లువలఁ దెప్పలఁదేలెడు మేలిపల్కులన్. 112

టీక. ఆనతమూళియై = వంచిన తల కలవాఁడై; శాంబరీమానుషవేషధారి = మాయామానుష విగ్రహమును ధరించినవాఁడు - శ్రీకృష్ణుఁడు; దయమానమనఃస్థితిక్ = దయతలఁచిన మనోవ్యాపారమున; బిగ్గక్ = గట్టిఁగా; చిల్కు.....వెల్లువలక్ = కారుచున్న పూవుఁదేనెవానవలని ప్రవాహములందు; తెప్పలఁదేలెడు = ఓలలాడెడి; మేలిపల్కులక్ = మంచిమాటలతో; పల్కుక్.

సీ. అతిదుర్లభంబు వేఁడితి దుర్లభుఁడనైన [1]యే నీకుఁ దక్కుట మానివర్య!
త్వత్ప్రియార్థముగ నీ స్థలమునఁ బరివారయుక్తుండనై నిల్చి యున్ననన్ను
సేవించువారెల్లఁ జిరపుణ్యవంతులు నిఃపరసుఖలాభహృష్టమతులు
కలికాలకల్మషగరళకూటాటోపకాళీలకంఠులు [2]గళితభవులు
తే. నయ్యెదరు; సర్వాదివ్యోత్తమాస్పదాజ్ఞఁ
బూని [3]యీ క్షేత్రమును దీర్థమును సమస్త
భువనవర్ణితవిఖ్యాతిఁ బొదలుగాత
[4]మెల్ల పుణ్యస్థలములకు నెక్కుడగుచు. 113

టీక. దుర్లభుఁడను = లభింపనివాఁడను; దక్కుటక్ = ఆధీనుఁడనగుటచే; ఇహా.....మతులు=ఈలోకసుఖములతోను, పరలోకసుఖములతోను సంతోషించిన మనస్సు కలవారు;కలి.....కంఠులు=కలికాలమునందలి పాపము లనెడి విషసమూహములయొక్క విజృంభణమునకు శివులైనవారు-కలికాలపాపములను నశింపఁజేయువారు; గళితభవులు = నశించినజన్మకలవారు - జన్మరహితులు; ఎల్ల పుణ్యస్థలములకుక్ =అన్ని పుణ్యస్థలములకంటె; ఎక్కుడు=గొప్పది; పొదలుఁగాత!=ప్రసిద్ధమగుఁగాత!

క. త్వన్నామచిహ్నితంబగు, నిన్నేలయె తెల్లదీవి; యేనుంగుటకుక్
మన్నించి భక్తవాంఛా,భ్యున్నతు లొసఁగుటయె నాకు యుక్తవ్రతమున్. 114

టీక. ఇన్నేలయె = ఈ క్షేత్రమే; తెల్లదీవి = శ్వేతద్వీపము; మన్నించి = గౌరవించి; యుక్తవ్రతమున్ = తగిన నియమముకూడ.

సీ. వినుతాత్మసుత! యప్పుడనిమిషులనురారి కృపకు నచ్చెరువంది కేలు మొగిచి
'పరమేశ! యో భక్తపరతంత్ర! భావానువర్తి! పరబ్రహ్మ! వరద! నిన్ను
నరచేతిమణిఁజేసి యవనివారలకెల్ల నపవర్గ మొసఁగు నీయయ్య [6]నెట్లు
వోలు విజ్ఞానసాలంబు యాచకకాంక్షితమాత్రాప్తికారణంబు
తే. [7]నీకె తగు నీత[8]నికె తగు నిఖిలగమ్య
పూజ వడయంగఁ బూజించి పొగడువడయ'
నని మురద్వేషిఁ, బుండరీకుని పొగడుచుఁ
జనిరి సగ్గర్వముగఁ నిజ[9]స్థానములకు. 115

---

1. క. నే. చ. ట. యే. 2. చ. కలిత. 3. చ. యా. 4. యెల్ల. 5. చ. ట. ముల్. 6. చ. యెట్లు. 7. చ. నీక. 8. చ. నీక. 9. సదన. ట.

టీక. ధాతృసుత! = నారదుఁడా! అపవర్గము = మోక్షము; విశ్రాణనసాలంబు = ఈఁగి మ్రాను=కల్పవృక్షము; యాచక.....కారణంబు = యాచకులు కోరినకోరికలను మాత్రము ఇచ్చునది - అధికముగా ఈయనివి; మురద్వేషిన్ = విష్ణుని.

ఆ పొగడి రఖిలమునులు జగము లానందించె, నాఁటపాట చూపి రమురరమణు
లా దినంబు నుదిన[1]మయ్యె దుర్దినమయ్యె, విబుధతరులతాంతవృష్టి గురియ. 116

టీక. అమురరమణులు = అప్సరసలు; సుదినము = మంచిదినము - మంచిరోజు; దుర్దినము = చెడ్డరోజు, మేఘములు కప్పుటచే చీఁకటియైన రోజు; విబుధ.....వృష్టి = కల్పవృక్షపు పూలవాన.
అలం. విరోధాభాసము.

సీ. శిఖిపించధారియై చేదోయి కటి నిల్పి హరితీర్థమునఁ బశ్చిమాభిముఖుఁడు
క్షేత్రంబునందుఁ బ్రాగ్దిగభిముఖుండునై రెండు మార్తులు దాల్చుచుండు; నతని
పదపీఠమై యొప్పు ఫణిభర్త; రమ గొల్చు హ్రీ యన శ్రీ యన రెండుగడలఁ
జామరహస్తలై; ఛందోమయాకృతి ఖగలోకనాథుఁ [2]డగ్రమున వెలయు;

తే. దక్షిణంబున సనకప్రధానమునులుఁ, దాను బొగడుచు సేవించుఁ దమ్మిచూలి;
యేను రుద్రులు సేవింతు మెడమవలన;, వెనుక నుండుదు రింద్రాదివిబుధవరులు.

టీక. శిఖిపించధారియై = నెమిలిపురిని (తలపై) ధరించినవాఁడై; చేదోయి = రెండు చేతులు; ప్రాగ్దిగభిముఖుండు = తూర్పుదిక్కునకు ఎదురుగా ఉన్నవాఁడు; ఫణిభర్త = సర్పరాజు - శేషుఁడు; రమ = లక్ష్మీదేవి; రెండుగడలన్ = రెండు దిక్కులందును; ఛందోమయాకృతిన్ = వేదస్వరూపముతో; ఖగలోకనాథుఁడు = గరుడుఁడు; అగ్రమున్ = ఎమట; తమ్మిచూలి = బ్రహ్మ.

వ. వత్సా! శ్రీవత్సలాంఛనుభక్తవత్సలత్వంబు నీవు నెఱింగినయదియకదా! వినుమత్తెఱంగున మెఱుంగుటొల్లియ గొల్లదొర కరకలితచిత్ర[3]భస్త్రజలజశక్తియు, విరచిత వినత [4]ముక్తియుఁ,గుటిలకోమలవినీలకుంతలనికరుండును,నపరిమితకరుణాకరుండును,గటితటఘటితదోఃస్తంభయుగళుండును, జటులనిశాట[5]గళనిగళుండును,మకరకుండలమండితకపోలఫలకుండును, యమళతిలకుండును, ఝుల్లకాశిక్యసఖ్యాభిరామమృదులోరుద్వయుండును, నద్వయుండును, బుండరీకప్రభృతిమునిజనసేవ్యమానుండును, ననూనుండును, నఖండజ్ఞానానందైకవిగ్రహుండును, విగళితజగన్నిగ్రహుం[7]డునునై; పంచాబ్జంబును, [8]బంచశరసహస్రాతిశాయి విలసనసరసంబును, నిచ్ఛాదిగంబరంబును నైన ప్రాయంబును, నవరత్నసానుప్రాయంబును, బాహ్యాభ్యంతరికద్వా[9]రాష్టకవిసృష్టంబు, నదభ్రంబు, నభ్రంకషంబును నగు మహాప్రాసాదంబునందు వాసనవైశ్రవణ[10]వరుణవైవస్వతప్రముఖమఖభుగలఘుకిరీటమణిగణ ఘృణిమంజరీపింజరీకృతంబగు శేషపీఠంబు నధిష్ఠించి, చరణద్వయాంతరాళోపలాలితగోయష్టిలతామతల్లియై భువనత్రితయకామితకల్పవల్లియునైన తన యాకృతి యవికృతభావంబునం బ్రభవింపఁ దత్క్షేత్రతీర్థమధ్యంబుల నంగీకృతాథ్యాసీనుండై వాసుదేవాదివ్యూహంబులు,జ్ఞానక్రియాదిశక్తులు,

---

1. చ. ట. మయ్యె. 2. చ. డుగ్ర. 3. చ. భస్త్రజల 4. చ. యుక్తి. 5. చ. దళ. 6. చ. సిక్య. 7. క. డునై. చ. డునునై. 8. క. పుచ. 9. చ. రాంతక. 10. క. లో 'వరుణ' లేదు.

వసురుద్రాదిత్యాదిమరుద్విశేషంబులు, నశేషనిగమంబులు, నఖిల[7]సిద్ధాంతంబులు, సమస్తతీర్థసార్థంబులు, సకలమంత్రరహస్యంబులు, సర్వ[1]గాంధర్వసర్వస్వంబులు, విశ్వ విద్యాధికైశ్వర్యంబులు, ననశ్వరసంపదలం బొదలి సేవింపఁ బెంపు మెఱసి యుండె నని వెండియుఁ [2]గుండలికుండలుం డిట్లనియె. 118

టీక. శ్రీవత్సలాంఛనుఁడు = విష్ణువు; మెఱుంగు.....దోర = మెఱియంచున్న వస్త్రమును ధరించిన గొల్లరాజు - శ్రీకృష్ణుఁడు; కర.....క్తియుఁ = చేతియం దున్న విచిత్రమైన సంచియు, శంఖమును కలవాఁడును; విరచితవినతముక్తియుఁ =కూర్పఁబడిన నమ్రుల మోక్షము కలవాఁడును; కుటిల .....నికరుండును = వంగినవియు, మృదువైనవియు, నల్లనివియు నగు తలవెండ్రుకలు కలవాఁడును; కటి.....యుగళుండును = మొలపై నుంచిన స్తంభములవంటి రెండు భుజములు కలవాఁడును; చటుల.....నిగళుండును = క్రూరులైన రాక్షసుల మెడలకు సంకెల అయినవాఁడును; ఝల్లకా... ...ద్వయుండును = చిన్నచిక్కపు కూడికచే (జాలెసంచిని కట్టుకొనుటచే) ఇంపయిన మెత్తని రెండు తొడలును కలవాఁడును; అద్వయుండును = తనకు రెండవది లేనివాఁడును; అనూనుండును = తక్కువ కానివాఁడును - గొప్పవాఁడును; అఖండ.....విగ్రహుండును = శాశ్వతజ్ఞానానంద స్వరూపుఁడును; విగళితజగన్నిగ్రహుండును = నశింపఁజేయఁబడిన లోకభయము కలవాఁడును; పంచాబ్దంబును = ఐదేండ్ల వయస్సు కలదియు; పంచ.....సరసంబును=వేయిమంది మన్మథుల నతిక్రమించిన చక్కఁదన ముచే ఇంపైనదియును; ఇచ్ఛాదిగంబరంబును = కోరి వస్త్రమును విడిచినదియుఁ; ప్రాయంబు = వయస్సు; నవ.....ప్రాయంబును = నవరత్నములప్రోఁగు అను కొండకు చరియవంటిదియు; బాహ్య.....విసృష్టంబు = బయటను, లోపలను ఎనిమిది ద్వారములచే విడువఁబడినదియు - (ద్వారాష్టకవిశిష్టంబు - అని యుండునేమో!) - ఎనిమిది ద్వారములు కలదియు; అదభ్రంబుఁ = గొప్పదియు; అభ్రంకషంబుఁ = ఆకాశము నంటుచున్నదియు; మహాప్రాసాదంబునందుఁ = గొప్ప సౌధమునందు; వాసవ ...పింజరీకృతంబు - వాసవ = ఇంద్రుఁడు; వైశ్రవణ = కుబేరుఁడు; వైవస్వత = యముఁడు; ప్రముఖ = మొదలైన; మఖభుక్ = దేవతలయొక్క; అలఘుకిరీట = గొప్ప కిరీటములందలి; మణి గణ = మణుల సమూహముయొక్క; ఘృణిమంజరీ పింజరీకృతంబు = కాంతిసమూహముచే ఎఱుపుకలిసిన పసుపువన్నె కలదిగాఁ జేయఁబడినది; చరణ.....మతల్లియై = రెండుకాళ్ల నడుమ నిఱికించిన సన్ననిగొప్ప నెలకోల (పశువులను త్రోలెడి కఱ్ఱ)కలవాఁడయి; భువన...వల్లియుఁ = మూఁడు లోకములకు కోరిన కోరికల నిచ్చుటకు కల్పవృక్షమును; ఆకృతి = ఆకారము; అవికృతిభావంబునఁ = వికారములేనట్లు - సహజముగా; అంగీకృతాధ్యాసీనుండై = అంగీకరింపఁబడిన ఊనికి కలవాఁడై - స్థిరముగా కూర్చున్నవాఁడై; వ్యూహములు = గుంపులు; మరుద్విశేషంబులు = దేవతలు; అశేషనిగమంబులు = సమస్తవేదములు; సార్థంబులు సమూహములు; సర్వ...సర్వస్వంబులు = సమస్త సంగీత సంపదలు; అనశ్వరసంపదలు=నాశములేని (స్థిరమైన) సంపదలు; కుండలికుండలుండు = పాము కుండల ముగాఁ గల శివుఁడు.

క. నారద! ధృతహేమరసా,సారచ్ఛురితంబు విష్ణుసదనం బది వే
దీరచితారాత్రికతతి, భూరమణీమణికిరీటముం [3]బురుడించున్. 119

టీక. ధృత.....చ్ఛురితంబు = ధరింపఁబడిన బంగారురసప్రవాహముచే పూయఁబడినది - బంగారుపూఁత కలదనుట; విష్ణుసదనంబు = విష్ణునియిల్లు - దేవాలయము; వేదీరచితారాత్రికతతి =

---

7. క. శుద్ధాంత. చ. ట. సిద్ధాంత. 1. క. గంధర్వస్వరసారస్యం. చ. ట. గాంధర్వసర్వస్వం.
2. ట. పుండరీకుం. 3. చ. బురణించున్.

తిన్నెపైఁగూర్పఁబడిన హారతులగుంపుకలది; భూ...కిరీటముక్ = భూమియను స్త్రీయొక్క మణికిరీటమును; పురుడించుక్ = అనుకరించును. అలం. ఉపమ.

క. అల తీర్థస్థలిఁక్షేత్ర,స్థలి లీలావిగ్రహ ద్వితయయుఁతుఁడై భా
సిలు పాండరీకవల్లభుఁ, దలఁచినఁ గనుగొన్నఁగరగతము లిహాపరముల్. 120

టీక. పాండరీకవల్లభుక్ = పుండరీకుని క్షేత్రమునకు ప్రభువగు శ్రీవిష్ణుని; కరగతములు = చేతికి చిక్కినవి.

క. వినఁబడఁడు చెవులఁగన్నులఁ, గనఁబడఁ డత్యుగ్రనారకవ్యథచేతక్
బొనుఁగుపడి జడియు వైష్ణవుఁ, డనవధిదురితప్రవర్తి యయ్యుఁ గుమారా! 121

టీక. అత్యుగ్ర.....చేతక్ = మిక్కిలి భయంకరమగు నరకలోకమందలి బాధచేత; పొనుఁగుపడి = తేజోవిహీనుఁడయి; జడియు = తొలఁగునట్టి; వైష్ణవుఁడు = విష్ణుభక్తుఁడు; అనవధి దురితప్రవర్తియయ్యుక్ = హద్దులేని పాపముల నాచరించినవాఁ డయినను.

చ. ఇరుగడలం ద్వీరూపములఁ గృష్ణుఁడు దైత్యనిరాకరిష్ణుఁ డ
ప్పరుసున నుండ నన్నడిమిభాగమునందు వసింతు రెవ్వ రా
నరులు మనుష్యరూపభరణంబునఁ గ్రీడ యొనర్చు యట్లకి
న్నరగరుడోరగద్యుచరనాథులుగాఁ గొని మ్రొక్కఁగాఁ దగున్. 122

టీక. ఇరుగడలక్ = తూర్పు, పడమరలు రెండుదిక్కులందును; దైత్యనిరాకరిష్ణుఁడు = రాక్షసులను తిరస్కరించువాఁడు - విష్ణువు; అప్పరుసునక్ = ఆరీతిని.

ఉ. ఎయ్యది దివ్యసేవ్యతర మెయ్యది మానినమనోఽభిగమ్యమా
నెయ్యది నీవు నేను భజియింపఁగ నింపగు నెల్లనాఁడు నా
దయ్యపువెల్గు సుమ్ము సతతస్థితి వెల్గెడుఁ [1]బుండరీకవా
గ్థాయ్యలఁ బ్రజ్వరిల్లుచు జగత్త్రయదుష్కృతదాహదక్షమై. 123

టీక. మానినమనోఽభిగమ్యము = మునుల మనస్సులచే పొందఁదగినది; దయ్యపువెల్గు = దివ్యజ్యోతి; సతతస్థితిక్ = శాశ్వతముగా; పుండరీకవాగ్థాయ్యలక్ = పుండరీకమునియొక్క మాటలనెడి హోమసాధకబుక్కులచేత; జగత్.....దక్షమై = ముల్లోకముల పాపములను దహించుటకు సమర్థమై. అలం. రూపకము.

మ. అలసంబుల్ మునిరాట్ప్రణీతములు ప్రాయశ్చిత్తముల్ పాతకం
బుల నిర్జింపఁగ; విష్ణుభక్తియు తగున్ బో దానికిం బూనఁ; బా
ములపల్గాటులు చీరలం దుడిచినం బోనేర్చునే మాంత్రికా
కలితాహిప్రతివీరమంత్రపదరేఖాశ్లాఘచేతంబలెన్. 124

టీక. పాతకంబులక్ = పాపములను; నిర్జింపఁగక్ = జయించుటకు - నశింపఁజేయుటకు; మునిరాట్ప్రణీతములు = గొప్పమునులు ఏర్పఱచినవైన; అలసంబుల్ = మాంద్యముగలవి - అసమర్థములు; దానికిక్ = ఆపాపనాశనమునకు; తగున్, పో = తగియున్నదికదా! మాంత్రిక...బలెక్ = మంత్రగాండ్రు వేసిన విషమునశింపఁజేయం మంత్రపదముల ఉచ్చారణచేతవలె; పాముల పల్గాటులు = పాముల దంతములకాటులు; పోనేర్చునే? అలం. దృష్టాంతము.

---

1. క. పుండ.

సీ. జగదధిష్టానంబు సచ్చిదానందాత్మకము [1]నందనందనాత్మకము క్షేత్ర
తీర్థసితము పృథగ్దీపితంబు నృసింహరామమత్స్యాదివిగ్రహము లెట్టి
యవి యనఁదగియుండు నట్టిద యగు దాని [2]హైతుకు లఘుతమఃప్రోతమతులు
గాంచి యర్చలయం దొకటిగాఁగఁ దలఁచి వికత్థనం బొనరించి గరుసులేక

తే. రౌరవంబుల డింది పారంబులేక, వనరుదురు; గాని విజ్ఞానవంతులైన
వారు శిలగాఁగఁ దలఁచ రెవ్వారు దృష్టి,గోచరబ్రహ్మ మని చూఁచి కొలిచియునికి.

టీక. జగదధిష్టానంబు = జగత్తు స్థానముగాఁగలది - జగమంతటను వ్యాపించినది; సచ్చిదానందాత్మకము = సత్తు, చిత్తుల స్వరూపము ఆనందముగాఁగలది; పృథగ్దీపితంబు = వేఱుగా ప్రకాశించునది; అఘ...మతులు = పాపములను చీఁకట్లచే కుట్టబడిన (ఆక్రమింపఁబడిన) బుద్ధికలవారు - జ్ఞానహీనులు; హేతుకులు = హేతువాదులు; [పూర్వటీకలో 'హేతికులు = ఆయుధములు పూనినవారు' అని కలదు; ఆ మూలము, వ్యాఖ్యానమును అసంగతములు.] వికత్థనంబు = లేనిపోనిపొగడ్త; గరుసు = హద్దు; డింది = మునిఁగి; పారంబు = అంతము; వనరుదురు = దుఃఖింతురు; శిలగాఁగన్ = బొమ్మనిఁగా; దృష్టిగోచరబ్రహ్మము = కనుల కగపడుచున్నపరమాత్మ.

శా. ఆ వాణీరమణుండు ప్రార్థనముసేయన్ దేవకీదేవియం
దావిర్భావమునొంది యేరికి నలభ్యంబైనశేవన్ జగ
జ్జీవాతుస్థితి నుండు నిండుదొర విస్తీరాననున్ నిత్యసం
సేవం దెల్చు జితేంద్రియుండు తమమున్ జించుం గసుం దత్త్వమున్. 126

టీక. వాణీరమణుండు = బ్రహ్మ; ఆవిర్భావమును, ఒంది = జనించి; శేవన్ = సొబగుతో; ['శేవన్ = విధమున' అని పూర్వటీక.] జగజ్జీవాతుస్థితిన్ = లోకము నుజ్జీవింపఁజేయు జీవనౌషధ విధమున; నిండుదొరన్ = పరిపూర్ణుని; విస్తీరాననున్ = చిరునవ్వుతోఁగూడిన ముఖము కలవానిని; నిత్యసంసేవన్ = సదా - నిత్యము సేవించుటచే; తెల్చు = తృప్తిపొందించు; స్తుతించునట్టి; తమమున్ = అజ్ఞానమును; చించున్ = చెదరఁగొట్టును - నశింపఁజేయును.

తే. భక్తిగద్గదరీతివాగ్భరము [4]లొలయ, నటనమునఁగూడి[5] గోపికానాథుమోల
నిలిచి కీర్తించుపుణ్యుండు నళిన[6]బంధు,దళన మొనరించి తత్త్వపదమున కరుగు.

టీక. భక్తి.....రీతిన్ = భక్తిచే గొంతుక హీనమగురీతిని; వాగ్భరములు = మాటలు - స్తుతులు; ఒలయన్ = నటనమునన్ = నాట్యమునందు; నళినబంధుదళనము, ఒనరించి = సూర్యునిభేదించుటనొనర్చి-సూర్యమండలమును బ్రవేశించి; [ముక్తులయాత్మ సూర్యమండలమును భేదించుకొని విరజానదిని దాఁటి పిదప బ్రహ్మపదమును పొందునని శ్రుతి.]

క. హరి సోపహారు లక్ష్మీశ్వరు నెవ్వరు చూతు రట్టివారలు సకలా
మరపూజ్యులు; వారందునఁ, బొరసిన పుణ్యము లగణ్యములు గుణజలధీ! 128

టీక. సోపహారున్ = కానుకతోఁ గూడినవానిని = [ఏదేని కానుక నిచ్చి, హరిని జూడవలెనని భావము.] పొరసిన = పొందిన; అగణ్యములు = లెక్కలేనివి.

క. ఇతిహాసపురాణకథా, [7]శ్రుతిస్మృతులు నందగోపసుతుకట్టెదురన్
సతతము పఠియించు మహా,మతి పరమపదంబు నందు మతిమస్ముఖ్యా! 129

---

1. చ. నందాంగకము. 2. చ. హ్వైతి. ట. హైతి. క. హేతి. 3. ట. సేవన్. 4. చ. లొలియ. 5. చ. ట. గూడ. 6. చ. బంధ. 7. చ. స్మృతి శ్రుతు.

టీక. మతిమన్మఖ్యా! = బుద్ధిమంతులలో ప్రథానుఁడా! పరమపదంబున్ = వైకుంఠమును; అందున్ = పొందును.

క. తీర్థమున నాడి బ్రహ్మో,ద్ధ్యర్చితలీలావతారు భక్తాధారున్
పార్థసఖుఁ గొల్వఁగల మో,క్షార్థులకున్ గలవు సచ్చిదానందంబుల్. 130

టీక. అడి - స్నానమాడి; బ్రహ్మోద్ధ్యర్చితలీలావతారున్ = బ్రహ్మచే పూజింపఁబడిన విలాసార్థపుటవతారము కలవానిని; భక్తాధారున్ = భక్తులకు ఆధారమైనవానిని; పార్థసఖున్ = అర్జునుని మిత్రమును; సచ్చిదానందంబుల్ = శాశ్వతజ్ఞానసంతోషములు; కలవు = కల్గును.

సీ. భ్రూణహుండును సురాపుఁడు బ్రహ్మఘాతియు గురుతల్పగుఁడు స్తేయి గోవధోప
జీవి పితృద్రోహి శిశు[1]హంతపరదార[2]రతుఁడు నిందకుఁడు సర్వస్వభోక్త
[3]సత్పరిత్యక్తుండు సర్వాభిమర్శి[4]హైతుకుఁడు సర్వాపలాపకుఁ డశుచియు
నిజధర్మవిద్వేషి నీచుండు పాషండషండప్రవణుఁడు స్వేచ్ఛావిహారి
తే. కృత మెఱుంగనివాఁడు సూన్నతము లేని
వాఁడు నమ్మినఁ జెడఁ జూచువాఁడు మొదలు
పాపకారులకేనియుఁ బొండరీక
తీర్థహరిమూర్తియుగ మిచ్చు దివ్యపదము. 131

టీక. భ్రూణహుండును = కడుపులోని పిండమును చంపినవాఁడును; సురాపుఁడున్ = మద్యమును త్రాగువాఁడును; బ్రహ్మఘాతియున్ = బ్రాహ్మణహత్య చేసినవాఁడును; గురు.....రతుఁడు = గురుద్రోహి, బంగారము దొంగిలించినవాఁడు, గోవులను జంపి జీవించు కసాయివాఁడు, తలిదండ్రులకు ద్రోహముచేయువాఁడు, బిడ్డలను చంపువాఁడు, పరస్త్రీలయెడ ఇష్టము కలవాఁడు; నిందకుఁడు = ఇతరులను నిందించువాఁడు; సర్వస్వభోక్త = అందఱిసొత్తును భుజించువాఁడు; సత్పరిత్యక్తుండు=మంచివారిచే వెలివేయఁబడిన (విడువఁబడిన) వాఁడు; [పూర్వటీకలో 'సత్యరిక్తుండు = నిజము లేనివాఁడు' అని యున్నది.] సర్వాభిమర్శి = అందఱిని విమర్శించువాఁడు; ['అన్నింటి నంటువాఁడు' అని పూర్వటీక.] హైతుకుఁడు = హేతువాది; సర్వాపలాపకుఁడు = సర్వమును దాఁచుకొనువాఁడు; పాషండ..... ప్రవణుఁడు = నాస్తికులగు పాషండులయందును, నపుంసకులందును ఆసక్తుఁడవాఁడుగు; కృతము=చేసిన యుపకారమును; సూన్నతము = సత్యము; పొండరీక.....యుగము = పొండరీకక్షేత్రమున నున్న విష్ణువుయొక్క రెండు మూర్తులును; దివ్యపదమున్ = మోక్షమును; ఇచ్చున్.

చ. అలఁతి పిసాళినవ్వు మధురాధరబింబఫలంబు తమ్మిజే
కుల నగు సోగకన్నులు ప్రకుంచితకుంతలచారుఫాలమున్
బలుచనిచెక్కులం గలయఁ బర్వినకుండలరత్నకాంతులున్
గల శిఖిపించలాంఛనుమొగంబు గనంగను భూపవేళలన్. 132

టీక. అలఁతిపిసాళినవ్వు = చిన్న, చక్కని నవ్వు; మధురా.....ఫలంబు = దొండపండువంటి మధురమగు పెదవి; ప్రకుంచిత.....ఫాలమున్ = మిక్కిలి వంగియున్న జుట్టుగల (వంకరముంగురులు గల) నుదురును; కలయఁబర్వినన = అన్నియెడలను వ్యాపించిన.

---

1. చ. హంత. హంతృ. క. 2. చ. రతుడు. రతులు. క. 3. క. సత్యరిక్తుండును. చ. సత్పరిత్యక్తుండు. 4. క. హేళికుడు. చ. హైతికుడు.

క. ఋణము ఋణార్థంబైనఁ ద్రిఋణలలితం బగు పయోధిశయనువదన మీ
ఋణ మొనరించు కృతికి నా,ఋణమునఁగల వఖిలసుకృతజాతఫలంబుల్. 133

టీక. ఋణార్థంబు = ఋణములో సగము; త్రీఋణలలితంబు = మూఁడు కన్నులతో అంద ముగనున్న; (ఆక్షేత్రమున విష్ణునకు మూఁడుకన్నులు గలవనుట) పయోధిశయనువదనము = విష్ణుని ముఖమును; ఈఋణము, ఒనరించు = చూచు; కృతికిన్ = కృతార్థునకు.

సీ. మువ్వంకమురువుతో మురళి యొకొక్కవేళ
మోహియించు భువనైకమోహనముగఁ
గ్రీడించు నొకవేళఁ దోడిబాలురఁగూడి
యక్షీణగతిఁ గుబేరాక్షకేళి
సవరించు నొకవేళ జలవిహారము చాలఁ
బ్రేమ భీమరథీగభీరవారిఁ
[1]గొలువుండు నొకవేళ నలినసంభవపుండ
రీకాస్త్రదాదులు ప్రీతిఁ గొలువ

తే. నురగరిపువాహనమున నొకొక్కవేళ, వేడ్క వేంచేసి మెఱయుఁ దిర్వీథులందు
నెన్నికల్పంబు లరిగిన [2]నేనయేండ్లు, వెలయు ప్రాయంబుగలకొయ్య విట్టలయ్య.

టీక. మువ్వంకమురువుతోన్ = మూఁడు వంకలు వచ్చునట్లు నిలిచిన (త్రిభంగి) చక్కఁదనముతో; భువనైకమోహనమునన్ = లోకమునంతటిని మోహమున ముంచునట్లు; అక్షీణగతిన్ = గొప్పరీతిని; కుబేరాక్షకేళి = బాలక్రీడావిశేషమును - వెన్నెలకుప్పయాటను; సవరించున్ = చేయును; భీమరథీగభీరవారిన్ = భీమరథీనదియొక్క లోతైన నీటియందు; ఉరగరిపువాహనమునన్ = గరుడ వాహనముపయిని; ఏనయేండ్లన్ = ఐదేండ్లతోనే; కొయ్య = ఒకరికి లొంగనివాఁడు.

శా. శ్రీరంగంబున ద్వారకన్ గయఁ గురుక్షేత్రంబున న్నైమిశా
ఖ్యారణ్యాంజనశైలపుష్కరమహేంద్రానంతశయ్యా హరి
ద్వారశ్రీపురుషోత్తమంబుల నయోధ్యన్ సేతు [3]గంగాబ్ధిసం
గారూఢస్థలిఁ బొండరీకమున వైత్యారాతి యుండుం గడున్. 135

టీక. గంగా...స్థలిన్ = గంగాసాగరసంగమమున గొప్పదైన చోట; వైత్యారాతి = విష్ణువు.

క. హరియుత్తరభాగంబునఁ, బురుషుఁడు దాఁ బాపమైనఁ బుణ్యం బైనన్
సురకానియంత చేసినఁ, బరిణతమై మేరుకుధరభారముఁ జూపున్. 136

టీక. సురకాని = చిన్నకాని; పరిణతమై = మాఱి - వృద్ధిపొంది; మేరుకుధరభారమున్ = మేరువుపర్వతపు బరువును - (ఎత్తును.) అలం. ఉపమ.

కాకము, హంస, చిలుక, పాము, తేనెటీఁగ, ఆవు మోక్షమునొందిన కథ

సీ. సమ్మార్జనమున ధ్వాంక్షము, నుపలేపనంబున మరాళము, రంగమున విచిత్ర
శుకము, దీపాంకురప్రకటనంబునఁ బాము, పదపద్మతీర్థానుభవముకతన
సరఘుయు, నూధస్యపరిషేచనంబున ధేనువు మోక్షంబు తెరువు [4]గనియెఁ
గాన నేతత్పరికల్పనంబునఁ బొండురంగాధినాథుఁ జేరంగవలయు

---

1. క. కొలువు. 2. క. యేన. 3. క. గంగాభి. చ. ట. గంగాబ్ధి. 4. చ. గలిగి.

తే. ననిన నారదుఁ డిట్లను 'నభవ! జ్ఞాన
విరహితంబులు జడములు, వీని కెట్లు
మనుజకృత్యంబు చేకూరె? మధువిరోధి
యిట్లు వరమిచ్చె' నని వేఁడ సీశుఁ డనియె. 137

టీక. సమ్మార్జనము = తుడుచుట; ధ్వాంక్షము = కాకి; ఉపలేపనంబునన్ = అలుకుటవలన; మరాళము = హంస; రంగమునన్ = మ్రుగ్గువలన; విచిత్రశుకము = రంగురంగుల చిలుక; దీపాంకుర ప్రకటనంబునన్ = చిన్నదీపమును కలిగించుటచే; పద.....కతనన్ = పద్మములవంటి పాద ములవలని జలము ననుభవముచలన; సరఘుయున్ = తేనెటీఁగయు; ఉోథస్యపరిషేచనంబునన్ = పాల యభిషేకముచలన; ధేనువు = ఆవు; కనియెన్ = పొందినది; అభవ! = శివా! మధువిరోధి = విష్ణువు.

ఉ. మూర్తిమదిత్తు కార్తకసముజ్జ్వలకీర్తియుఁబోని చంద్రికా
స్ఫూర్తి వెలుంగఁజేయుచు నభోవనకేసరి చంద్రుఁ డుబ్బఁగాఁ
గార్తికపూర్ణిమన్ యదుశిఖామణి ము న్నొకనాఁడు చూలికా
నర్తితపించగుచ్ఛలసనంబున భీమరథీతటంబునన్. 133

టీక. మూర్తిమత్.....కీర్తియుఁబోని = రూపు ధరించిన మన్మథుని ప్రకాశించుకీర్తిపిలె; చంద్రికాస్ఫూర్తిన్ = వెన్నెలవెలుఁగును; నభోవనకేసరి = ఆకాశమను అడవికి సింహమైనవాఁడు; చూళికా.....లసనంబునన్ = సిగజుట్టున నాట్యమాడు నెమలిపించెముతో మనోహరమగువట్లు; అలం. ఉపమ, రూపకము.

మ. సురలీలావతులున్ నరాంగనలు చక్రుశ్శ్రోత్రకన్యల్ స్మర
జ్వరపీడాశయలై తనుంగొలువ రాసక్రీడఁ [1]బెక్ర్రోడయై
కరలీనోర్మిక లంగుళీచలనరింఖత్కాంతులై క్రాలఁగా
మురళీనాదవినోదకేళిఁ దవిలెన్ మోదం [2]బసాదంబుగన్. 139

టీక. సురలీలావతులున్ = దేవతాస్త్రీలును; చక్రుశ్శ్రోత్రకన్యల్ = నాగకన్యకలు; స్మర జ్వరపీడాశయలై = మన్మథజ్వరముచే పీడింపఁబడిన హృదయములు కలవారై; పెక్ర్రోడయై=గొప్ప నేర్పరియై; కరలీనోర్మికలు = చేతులందలి యుంగరములు; అంగుళీ.....కాంతులై=వ్రేళ్లు కదలుటచే చలించు కాంతులయి; క్రాలఁగాన్ = ప్రకాశింపఁగా; మోదంబు = సంతోషము; అసాదంబుగన్ = ఎక్కువకాఁగా; ['సాదంబుగన్ = గతికాఁగా' అని ముద్రితప్రతియుఁ, దద్వ్యాఖ్యానమును.]

క. ఆనాదము [3]తద్వనజగ,తీనివసన్మౌనిహోమధేను [4]వొకటి సాం
ద్రానంద మొదవ విని తన,మేను మఱచి కురిసె నపరిమితదుగ్ధంబుల్. 140

టీక. ఆనాదము=ఆ ధ్వని; తద్వన...ధేనువు=అచటి వనమున నివసించుచున్న మునిహోమధేనువు; సాంద్రానందము, ఒదవన్ = అధికసంతోషము కలుగఁగా; అపరిమితదుగ్ధంబుల్ =ఎక్కువైన పాలు.

ఉ. కానన గంధవాహవశగం బగుటన్ వెస నొండు [5]తత్పయః
ఫేనకణంబు వచ్చి మురభేదను మాళి నలంకరించె; శ్రీ
జానియుఁ బొటమాని నిజసౌధమునందు సుఖించుచుండె; నా
ధేనువు లెస్సఁగా ముదిసి దేహము నూడ్చి భవాంతరంబునన్. 141

---

1. క. పెక్ర్రోడ. చ. పెక్ర్రోడలై. 2. క. ఋసారంబు. చ. బసారంబు. 3. క, దవ్వున. చ. దద్వన. 4. క. వుకటి. చ. వొకటి. 5. చ. దత్పయ:

టీక. కాననగంధవాహవశగంబు = అడవిలోని గాలికి స్వాధీనమైనది; తత్పయఃఫేనకణంబు = ఆ పాలనురుగుబిందువు; ఒండు = ఒకటి; మురభేదనుమాళిక = విష్ణునితలను; శ్రీజాని = లక్ష్మీభర్త - విష్ణువు; ముదిసి = ముసలిదయి; దేహమును, డొక్కి = శరీరమును విడిచి; భవాంతరంబునన్ = వేఱొక జన్మమునందు.

సుశీల యను పతివ్రత చరిత్రము

క. హరిమాళిపతిత నిజదు,గ్ధరసోర్క్కరఫేనకణకృత పరమసుకృత
స్ఫురణంబున నొక వైష్ణవ,వరునకుఁ దనుజాత యగుచు వసుధం బుట్టెన్. 142

టీక. హరి.....స్ఫురణంబునన్ = విష్ణువుతలపై పడిన తన పాలనురుగుబిందువువలనఁ గలిగిన గొప్ప పుణ్యవిశేషమున; తనుజాత = పుత్రిక; వసుధన్ = భూమిపై.

వ. సుశీలాభిధాన యగు నబ్బాల గుణగణభాస్వరయై యథోచితకాలంబున. 143

టీక. సుశీలాభిధాన = సుశీల యిను పేరు కలది; గుణగణభాస్వర = గుణసమూహముచేఁ బ్రకాశించునది; యథోచితకాలంబునన్ = తగిన సమయమున - యుక్తకాలమున.

ఉ. తాళి విభుండు గట్టినమొదల్ పతిదేవత యా సుశీల పెన్
గోలతనంబునన్ మగఁడు కొట్టినఁ దిట్టిన [1]రట్టుపెట్టినన్
దాళి దినంబుఁ దచ్చరణతామరసంబులు గొల్చు నేలయున్
బోలునె యీపె కంచుఁ గృతబుద్ధులు [2]వృద్ధులు ప్రస్తుతింపఁగన్. 144

టీక. విభుండు = భర్త; తాళి = మంగళసూత్రము; కట్టినమొదల్ = కట్టినది మొదలుకొని; పతిదేవత = భర్తయే దైవమని యెంచునది; పెన్ గోలతనంబునన్ = పెద్ద అమాయకత్వమున; రట్టు పెట్టినన్ = అల్లరిపెట్టినను; తాళి = సహించి; దినంబున్ = ప్రతిదినమును; తచ్చరణతామరసంబులు = అతనిపాదపద్మములు; కృతబుద్ధులు = బుద్ధిమంతులు; ప్రస్తుతింపఁగన్ = కొనియాడఁగా.

సీ. రూపహీనుఁడు మహాక్రోధనుఁ డతిలోభి బద్ధమత్సరుఁ డన్యబుద్ధి మాయి
చంచలస్వాంతుండు సకలబంధువిరోధి బహుశపథోక్తిలంపటుఁడు శఠుఁడు
సంతతావిశ్వాస సస్యప్రరోహుండు గర్వపర్వతమస్తకస్థితుండు
కలహశై[3]నుఁడు కుతర్క్రియాకుశలుండు సంగతోన్మాదోత్తమాంగకుండు

తే. నగునయేనియు నటువంటి మగనితోడఁ
గాఁపురముసేయు సతి దొడ్డగరిత యగుచుఁ[4]
గసిడికోఁతకు నోర్చి లో విసివికొనక
థాత దూఱక తండ్రి[6]నేఁతకు వగవక. 145

టీక. మహాక్రోధనుండు = మిక్కిలి కోపముకలవాఁడు; అతిలోభి = పెద్ద పిసినిగొట్టు; బద్ధమత్సరుఁడు = అసూయాపరుఁడు; అన్యబుద్ధి = వేఱు (చెడ్డ) బుద్ధికలవాఁడు; మాయి = మోసగాఁడు; చంచలస్వాంతుండు = చలచిత్తము కలవాఁడు; బహు.....లంపటుఁడు = (ప్రతివిషయమునకు) ఎక్కువ ఒట్టులు పెట్టుకొనుటయం దాసక్తి కలవాఁడు; శఠుఁడు = మూర్ఖుఁడు; సంతత.....ప్రరో

---

1. క. రట్టుచేసినన్. చ. నడ్డపెట్టినం. ట. రట్టుపెట్టినన్. 2. చ. పెద్దలు. 3. క. నుండుతర్క. చ. ట. నుఁడుకుతర్క. 4. క. యగుచు. 5. క. విసిగి. చ. ఓకివి. శ.ర. విసివి. 6. చేఁతకు. శ. ర.

హుండు = ఎల్లపుడును అపనమ్మిక యను పంటను పండించువాఁడు; గర్వ.....స్థితుండు = గర్వమను పర్వతముయొక్క శిఖరమునఁ గూర్చుండువాఁడు; కలహాశనుఁడు = జగడాలకోరు; కుతర్క్రక్రియా కుశలుండు = చెడ్డ (వంకర) యుక్తులను వేసి మాట్లాడుటలో నేర్పరి; సంగతో.....మాంగకుండు = తలయందు కూడిన పిచ్చి కలవాఁడు - పిచ్చియెత్తినవాఁడు; దొడ్డగరిత = ఉత్తమవనిత; కసిడిఁోత కుఁ = రాపాడుటకు; ధాతఁ = బ్రహ్మను; దూఱక = నిందింపక; తండ్రిసేఁతకుఁ - తండ్రిచేసిన పనికి - ఇట్టివానితోడి వివాహము కూర్చినందులకు; వగవక = విచారింపక.

శా. ఆ తీవ్రాంశుని వేఁడికోర్చి మను ఛాయాదేవియుంబోలె స
ద్ధాతివ్రత్యగుణాభిరామ యగు నా భామాలలామంబు సం
ప్రీతింజేయు నసహ్యదర్శనములం బిర్వీకులం బెట్టు పు
ర్జాతుఁ *వీతదయుఁ [1]ప్రియుఁ దదుచితాచారంబుల న్నిచ్చలున్. 146

టీక. తీవ్రాంశుఁడు = సూర్యుఁడు; మను = జీవించు; భామాలలామంబు = స్త్రీరత్నము; అసహ్యదర్శనములఁ = ఓర్వరానివానిని చూపించుటలచే; పిర్వీకులంబెట్టు = బాధించు; దుర్జాతుఁ = చెడ్డవానిని; వీతదయుఁ = దయలేనివానిని; ప్రియుఁ = భర్తను; తదుచితాచారంబులఁ = వానికి అనుకూలములగు పనులను; ప్రీతిఁ, చేయున్.

ఉ. కొన్నిగొణింగి [2]కొన్నినిసి కొన్నితుటారములాడి మానరా
కెన్నిక నిన్నినాళ్లకివి యిన్నని కూటికిఁ బిచ్చపాటి కొ
మ్మన్న మహాప్రసాదమని హర్షరసోల్లసదాననాబ్జయై
యన్నలినాక్షి భర్తయిడి[3]నన్నియ గైకొను [4]ముక్కథాన్యముల్. 147

టీక. అన్నలినాక్షి = ఆ సుశీల; గొణింగి = మనస్సులో సణిగి; = కొఁ = కొన్ని; కినిసి = కోపించి; తుటారములు, ఆడి = నిందమాటలు ఆడి; మానరాక = (విధిలేక) మానివేయుటకు వలనుగాక; ఎన్నికఁ = లెక్కగా; ఇన్నినాళ్లకుఁ = ఇన్ని రోజులకు; పిచ్చపాటి = తక్కువకొలఁత; కొమ్మన్నఁ = తీసికొనుమని పలుకఁగా; మహాప్రసాదము, అని = చిత్తము అని; హర్ష - అబ్జయై = సంతోషమున కలకలలాడు పద్మమువంటి ముఖము కలదయి; ముక్కథాన్యముఁ = ముక్కిపోయిన (ప్రొఁతగిల్లి, సారముచెడిన) వడ్లను; కైకొనుఁ = గ్రహించును.

సీ. చతురసమ్మార్జనాచరణంబు దొలునాటి [5]ప్రాఁచివన్నియ [6]త్రోపువడుటగాఁగ
గోమయ గోమఖశ్రీ ముంగిట ఘటించుటలు సుఖమజ్జనకలనగాఁగఁ
గమనీయపూర్ణకుంభముల పూజాక్లృప్తి కుచలికుచాకల్పరచనగాఁగ
నన్నసంపాదనాహ్లాగ్నిఁ బుట్టిన ధూమపటలి సంస్కారధూపంబుగాఁగ
తే. విఘటిత కవాటకద్వార విశదనయన, యర్చితాధరగేహళికాధరోష్ఠ
భాండ గోపనయవనికాంబరపరీత, యింతి గృహలక్ష్మి [7]యత్యంతకాంతిఁ దనరు.

టీక. చతుర.....చరణంబు = నేర్పుగా కసవూడ్చుచుట; ప్రాఁచివన్నియ = నిర్మాల్యము; త్రోపువడుటగాఁగఁ = తీసివేయంరీతికాఁగా; గోమయగోముఖశ్రీ = ఆవు పేడతో అలుకునట్టి అలంకారము; ఘటించుటలు = కూర్చుటలు; సుఖ.....గాఁగఁ = సుఖస్నానవిధికాఁగా; కమనీయ...

---

* క. వీతదయామతిన్. చ. వీతదయున్. 1. చ. ట. లలో 'బ్రియున్' కలదు. క. లో లేదు. 2. క. కొన్నినిసి. శ. ర. కొమ్మనిసి. 3. క. యిడున. శ. ర. యిడిన. 4. క. మ్రుక్క. చ. ముక్క. శ. ర. ముక్క. 5. చ. వహ్నియ. 6. చ. తొడుపు. 7. చ. నత్యంత.

...క్షప్తి = చక్కని పూర్ణకుంభముల పూజావిధి; కుచ.....కాఁగన్ = నిమ్మపండ్లవంటి స్తనముల అలంకారముకాఁగా; అన్న.....అగ్నిన్ = అన్నము వండుటకుఁ దగిన యగ్నివలన; విఘటిత..... నయన = కూర్పఁబడిన తలుపులు గల ద్వారములు, స్పష్టములగు కన్నులుకలదియుఁ; అర్చితా..... రోష్ఠ = పూజింపఁబడిన క్రిందిగుమ్ము అను అధరోష్ఠము కలదియుఁ; భాండ - పరీత = కుండలను కప్పుటకుపయోగించు తెరయే చీరగాఁగలది; ['యవనికాంబరపరీత = తెరచీరచే ఆవరింపఁబడినది' అని పూర్వటీక.] ఇంతిగృహాలక్ష్మి = ఆ సుశీల గృహముయొక్క (శోభ); పూజింపఁబడు లక్ష్మీదేవి; అలం. రూపకము.

సీ. 'ప్రస్తుతంబని పదార్థములు రాజుల వేఁడి కొనితెచ్చి యమ్మిం[1]చుఁ గోమటిండ్లు
మూసి ముల్లడిచి గుమ్ములకొల్చు పై మెత్తులూడ్వఁడు పస్తైన నుండుఁగాని
ఎట్టిచుట్టం[2]బేని యింటి కేతేర రెండవ సూతకము దెల్పి యవలఁ [3]జొనుపుఁ
మును[4]ప్రతిశ్రుతము చేసిన పైఁడి రాకున్న ముచ్చిచ్చునను వ్రేఁగు వచ్చుదనుక
తే. వనరు 'శాకాయ లవణాయ వా' యటంచుఁ
బెనఁగు 'ధూళిః పరిగృహోదపి' యను నాస
ముంచి 'యీఁగకుఁ గాటు, పామునకు బలియు
నొసఁగఁ' డని భర్తకై పొక్కు నువిద మదిని. 149

టీక. ప్రస్తుతంబు = వివాహాదికార్యము; మూసి = (ధాన్యపురాసులను) కప్పి; ముల్లడించి = మూఁతలకు మేకులు కొట్టి; గుమ్ములకొల్చుపైన్ = గోఁతులలోని (పాతరలలోని) ధాన్యముపై; మెత్తులు = మెత్తఁబడిన పూఁతలు; డూడ్వఁడు = తీయఁడు; రెండవ సూతకము = మృతాశౌచము; అవలఁజొనుపున్ = బయటికి తరుమును; మును = పూర్వము; ప్రతిశ్రుతముచేసిన = వాగ్దత్తమైన; ['ప్రతిశ్రుతము=ఒకరి యధీనము' అని పూర్వటీక.] పైఁడి = బంగారము - ధనము; ముచ్చిచ్చునను = ఆహవనీయాదులగు మూఁడగ్నులందును; [అగ్నులు 3. ఆహవనీయము, గార్హపత్యము, దక్షిణాగ్ని అని.] శాకాయ, లవణాయవా యటఁచున్ = (ఎవరే మిచ్చినను ఆది కూరకుఁగాని, ఉప్పునకుఁగాని యగుననుచు - తనకుఁ జాలదనుచు; వనరున్ = దేవురించును; 'ధూళిః పరగృహోదపి' అను నాసన్ = ఇతరులయింటినుండి దుమ్మయినను తీసికొని రావలెనను ఆశచే; పెనఁగున్ = బాధపడును.

'ఈఁగకు కాటు, పామునకు బలి' అనునది అసంభవములనుగూర్చిన లోకోక్తి; సుశీలభర్త అట్టి వానినిగూడ అనుకొనరానియని స్థితి నుండునని భావము. ఉవిద = సుశీల; పొక్కున్ = దుఃఖించును.

వ. ఇవ్విధంబున నవ్విధుబింబవదన విధికుటిలాచార చతురుండగు జీవితేశ్వరు నీశ్వరుంగాఁ దలంచుచుఁ దదుపాసనంబు తనకు నిహపరసిద్ధి సంసూచకంబుగ నిండు డెందంబునం గోచరింపఁజేయుచుఁ గీర్తిచరిత్రంబునం బ్రవర్తిల్లుచుండు నంత.

టీక. విధుబింబవదన = చంద్రమండలముఁబోలు ముఖము కల సుశీల; జీవితేశ్వరున్ = భర్తను; ఈశ్వరునిఁగాన్ = దేవునిగా; తదుపాసనంబు = అతనిని సేవించుట; ఇహ.....సంసూచకంబు = ఏతల్లోక, పరలోక సుఖసిద్ధిని సూచించునది; కీర్తిచరిత్రంబునన్ = కొనియాడఁబడిన సత్ప్రవర్తనతో.

క. ఆఁట [5]నొకనాఁ డా భూసుర,కుటుంబినీ సదనమునకుఁ గుహనావటువున్
బటు[6]వై మెజిగిఁ దెగడుం, బటువగు నొక పడుగు పచ్చి భుక్తాపేక్షన్. 151

టీక. ఆఁటన్ = పిదప; భూసుర.....సదనమునకున్ = ఆ బ్రాహ్మణస్త్రీ (సుశీల) గృహమునకు; కుహనావటువున్ = కపటబ్రహ్మచారి యైన వామనుని; పటువగు = మిక్కుటమైన; మెజి

1. క. చుకోమ. 2. చ. బైనని. 3. చ. జొన్పు. 4. క. ప్రతిశ్రితము. చ. ప్రతిశృతము. 5. చ. ట. యొక. 6. క. వగు. చ. వై.

గిక్ = దేహకాంతిచేత; తెగడుంబుటువు = తిరస్కరించు పుట్టువు కలవాఁడు - చక్కనివాఁడు; వడుగు = బ్రహ్మచారి; భుక్తాపేక్ష = భోజనముచేయు కోరికతో; వచ్చెక. అలం. ఉపమ.

వ. వచ్చిన నమ్మచ్చెకంటి గెంటనినెయ్యంబు [1]లియ్యంబగు నంతఃకరణంబున నడలు గడలుకొన గ్రామాంతరాసక్తుం డగు ప్రాణనాథుండు తనుం బిలిచినయట్లయిన [2]లోనింటి బోనమాని తొంగి చూచుతఱిం బొడకట్టి, బొట్టునకు మేదావి [3]మేదు నలవాటునం గందిన యంగుళీద్వితయంబు దేఁటి గుట్టినం బృథగ్వర్ణమూర్తులగు [4]సంవర్తికలు గల జలరుహం బనఁ బ్రశస్తంబగు హస్తంబెత్తి 'స్వస్త్యస్తుతే' యని యాశీర్వదించుటయుఁ గృతనమస్కారయై యా సారసామోద మృదులస్వరంబున నిట్లనియె. 52

టీక. మచ్చెకంటి = చేపలవంటి కన్నులు కల సుశీల; గెంటని = తొలఁగని; నెయ్యంబు లియ్యంబు = స్నేహమున లగ్నమగునది; అడలు=భయము; కడలుకొన = అతిశయింపఁగా - కలుగఁగా; లోనింట = లోపలియిఁట; బోనము? ద్వారమనియుండునేమో! డాని = పట్టుకొని; పొడకట్టి=కనఁబడి; బొట్టునకు; మేదావి = ఔపాసనచేసిన నిప్పు మసి; మేదు నలవాటున = మెదుపునట్టి అభ్యాసమువలన; కందిన = ఎఱ్ఱఁబాఱిన; అంగుళీద్వితయంబు = రెండు వ్రేళ్లు; పృథగ్వర్ణమూర్తులు వర్ణము మాఱిన స్వరూపము కలవి - రంగుమాఱినవి; సంవర్తికలు = కొత్తఱేకులు; 'స్వస్తి, అస్తు, తే = నీకు శుభము కలుగుగాక! కృతనమస్కార = చేయఁబడిన నమస్కారము కలది - నమస్కరించినది; సార సామోద = తామరవాసనవంటి సువాసనగల (దేహము) కలది - సుశీల.

సీ. 'ఎందుండి రాక? యిం దేతేరఁ గత మేమి? గ్రాసార్థిభావంబు గానవచ్చె'
'నగు'నన్న 'నట్లేని మొగసాల నుండుఁ; డాయన యూరలేఁడు; యామార్థమునకె
కావింతు [5]నన్నసంస్కారంబు; మీరారగింతురుగాని వేగిరమె' యనుడు
మాణవకుఁడు పల్కు 'మగువ! నే [6]నేన్నాళ్లనుండియుఁ గుడువఁ గూడొదవకునికి
తే. వేఁడి యగుదాఁక నోరువ; మూఁడుగలిగెఁ, బులిసినది గర్లెనన్నంబు పోఁకయంత
యొసఁగి తిత్తార్పు; వెసఁ [7]జద్ది మెసవనైన, పాప ముడిపించుకొందుఁ దపంబుకలిమి.'

టీక. ఏతేర = రాఁగా; కతము = కారణము; గ్రాసార్థిభావంబు = భోజనమునపేక్షించు అభిప్రాయము; మొగసాల = చావడియందు; ఆయన = (భర్తయనుట); యామార్థమునకె = గంటన్నరలోనే; ఆరగింతురుగాని = తినవచ్చును; మాణవకుఁడు = పటువు; ఏనాళ్ళనుండియుఁ = ఐదు రోజులనుండియు; కుడువ = భుజించుటకు; కూడు, ఒదవకునికి = తిండి దొరకనందున; వేఁడి, యగుదాఁక = వేఁడియన్నము తయారగునంతవఱకును; ఓరువ = తాళలేను; మూఁడు, కలిగె = గిన్నెయడుగున అంటుకొనిన దున్నను; పులిసినది; కర్లెక = చల్దియున్నను; పోఁకయంత = పోఁకకాయయంత-స్వల్పమనుట. తిత్తు=ఆఁకలిని; ఆర్పు = ఆర్పుము-పోఁగొట్టుము; చద్ది మెసవఁ = చద్దన్నము తినుటవలన; తపంబుకలిమి = తపస్సంపదచే.

తే. అనుడు నెలనాగ యిట్లను 'ననఘ! నీకుఁ
జలిది యేనెట్టు లిడనేర్తు? క్షణములోన

---

1. చ వియ్యంబు. 2. చ. లోనింతి పొనరు. 3. చ. ట. మెదవునెల. 4. చ. సంవృత్తికలు. 5. నళనసం. శ. ర. పాఠము. 6. క. దేన్నాళ్లఁ. సూర్యా నేన్నాళ్లఁ. 7. క. చల్ది.

వంట గావింతు; భుజియించి వలయునెడకు
నేగు' నా విని సతిఁ బల్కు భాగవడుగు. 154

టీక. ఎలనాగ = స్త్రీ - సుశీల; వలయునెడకున్ = ఇచ్చవచ్చినచోటికి; భాగవడుగు = భూర్తుఁడైన బ్రహ్మచారి.

తే. త్రోవ గమియించుచోట నోపూవుఁబోఁడి!
యవరవర్ణసమాచారమైనఁ జెడదు
బ్రాహ్మ్యము; మీ తండ వేటికిఁ? బ్రాణరక్ష
నెఱపు మొకయింత మెదు కిన్నినీళ్లు నొసఁగి. 155

టీక. త్రోవన్ = దారియందు; గమియించుచోటన్ = నడచునపుడు - ప్రయాణసమయమున; అవరవర్ణసమాచారమైనన్ = శూద్రుని యాచారమువంటి యాచారమైనను; బ్రాహ్మ్యము = బ్రాహ్మణత్వము; చెడదు; ఈ, తడవు = ఈ యాలస్యము. ['పథి శూద్రవదాచరే'త్తని అభియుక్తోక్తి గ్రాహ్యము.]

తే. వాఙ్మనఃకాయకర్మప్రవర్తనముల
సంభవించిన పాపంబు సంహరించి
యతిథి గృహమేధి కిచ్చు శాశ్వతసుఖములు;
వినవె 'యభ్యాగతః స్వయం విష్ణు' [1]వనఁగ. 156

టీక. అతిథి = అనుకొనకుండ ఇంటికి ఆహారార్థము వచ్చినవాఁడు; వాఙ్మనఃకాయ.....ప్రవర్తనములన్ = మాట, మనస్సు, శరీరము, పని అనువాని నడతలవలన; సంహరించి = నశింపఁజేసి; గృహమేధికిన్ = గృహస్థునకు; అభ్యాగతః స్వయం విష్ణుః = ఇంటికి వచ్చిన యతిథి సాక్షాత్తుగా విష్ణువే; అలం. లోకోక్తి.

తే. అతివ! తీర్థా[2]దరత్వర నరుగుదెంచి
త్రోవ నాఁకటివేళకు దొరకకునికి
[3]కాంతు నీయాన యేఁగూటి[4]కలలె; జఠర
వహ్ని [5]నొక యేన కా; దెట్టివాఁడు నెరియు. 157

టీక. తీర్థాదరత్వరన్ = పుణ్యతీర్థములయెడఁగల మక్కువచేతనయిన తొందరపాటున; నీయాన = నీపై ఒట్టు; జఠరవహ్నికిన్ = ఆఁకటిచిచ్చునకు; ఎరియున్ = మండును - తపించును.

వ. నాతోడం గూడియాడు వడుగులు బడుగులయ్యెను, వడిచెడక కడఁక మెఱసి, యేము సంకల్పించి మున్నే తేర సమకట్టిన పొండరీకంబునకుఁ బాండురంగసేవా సావధానులై చనిరి; నేను కూటిబీద తోడుదప్పినలెఱుంగున నిచ్చటం దడసితి వెండియు వినుము. 158

టీక. వడుగులు = బ్రహ్మచారులు; బడుగులు = చిక్కినవారు - బడలినవారు; కడఁక మెఱసి = ప్రయత్నించి - పూనికకలిగి; సమకట్టిన = సిద్ధపడిన; 'కూటిబీద తోడుతప్పె'ననునది లోకోక్తి. తిండికాశపడినవాఁడు - (వెనుకబడినవాఁడు) తన తోడిప్రయాణికులను తప్పునని దీనిభావము. తడసితిన్ = ఆలసించితిని - నిలిచితిని.

---

1. చ. ట. వనుట. 2. చ. పర. 3. క. కాంచ. చ. కాంతు. 4. క. కలన. చ. కలలెం ట. కలకె. 5. చ. నొకయన.

క. తరుణి! "క్షుధాతురాణాం, నరుచిర్న చకాల" మనుచు నరులాడుట లో
నరసి వివే[1]కింపందకుఁ, [2]దెరువరులకుఁ బాయసంబు తిరిసినఁగలదే? 159

టీక. 'క్షుధాతురాణాం నరుచి, ర్న చ కాలం'=ఆఁకలిచే బాధింపఁబడినవారికి రుచి అక్కఱ లేదు - వేళయు నుండదు - వారి కన్నివస్తువులును రుచికరములే యనియు, అన్నివేళలును యుక్త సమయములే యనియుం భావము. ఆడుట = పలుకుట; లోఁ = మనస్సులో; అరసి = ఆలోచించి; వివేకింపందగుఁ = మంచిచెడ్డల నెఱుఁగఁదగును. తెరువరులకుఁ = బాటసారులకు; తిరిసినఁ = బిచ్చమెత్తఁగా; [కూటికి లేక బిచ్చమెత్తువాఁడు ఏది దొరకినను తృప్తిపడవలెను; పాయసము కావలె ననిన అది యెట్లు లభించును?] అలం. లోకోక్తి.

ఆ. ఎంత భాండశుద్ధి! ఎటువంటి గృహశుద్ధి!, యెట్టి చిత్తశుద్ధి! యిచటఁ [3]జలిది
కూడు [4]దక్కనెడఁ బురోడాశమునకు నో, యమ్మ! సాటివచ్చు; నదియుఁగాక.

టీక. భాండశుద్ధి! = పాత్రశుద్ధి! దక్కనెడఁ = లభించినయెడల; పురోడాశమునకుఁ, సాటి = (పవిత్రమైన) హోమశేషపిష్టమునకు సమానము. అలం. ఉపమ.

క. అనుచితశతము లొనర్చియుఁ, దనువులు రక్షించుకొనరె? దమశమతేజో
ధనులగు గాధిసుతాదులు, తన ప్రాణము నిలుపుకన్న ధర్మము కలదే? 161

టీక. దమ.....ధనులు = ఇంద్రియనిగ్రహము, మనోనిగ్రహములవలని తేజస్సే ధనముగాఁ గలవారు; గాధిసుతాదులు = విశ్వామిత్రుఁడు మొదలగువారు; అనుచితశతములు = వందల కొలఁదియైన తగని పనులను; తనువులు = దేహములను; నిలుపుకన్న = నిలుపుటకంటె. అలం. లోకోక్తి.

తే. తొలుత నే వేఁడినప్పుడు చలిది నీకు, ననఘ! నేనెట్లు లిడుదాన నంటి; గాన
యశనశేషస్థితికి సందియంబువలదు;, చాలుఁ జాలదో యను వృథాశంక వలదు.

టీక. అశనశేషస్థితికిఁ = అన్నము మిగిలి యుండుటకు; సందియంబు = సందేహము; వలదు = లేదు; వృథాశంక = వ్యర్థపుసందేహము.

క. సతి! యాత్మస్తుతి యతిగ, ర్హ్యా[5]త మని నా పెంపు దెలుప; నే నొకఁడ మనో
గతిఁ దృప్తిఁ గనిన భువన, [6]త్రితయమ్మును [6]బరమతృప్తిఁ దిలకించుఁ జుమీ! 163

టీక. సతి! = అమ్మా! ఆత్మస్తుతి = తన్ను తాఁ బొగడుకొనుట; అతిగర్హ్యితము = మిక్కిలి నిందింపఁబడినది; నా పెంపుఁ = వా గొప్పతనమును; మనోగతిఁ = మనస్సునందు; పరమతృప్తి = ఎక్కువతృప్తి; తిలకించుఁజుమీ = కనునుగదా! - పొందునుగదా! [తానే భగవంతుఁడనని ఇందు పటువుసూచించెను.]

వ. అని యంత నిలువక. 164

టీక. అంత, నిలువక = అంతటితో ఊరకయుండక.

క. పెట్టక పో నని యాకటఁ, [7]దొట్టిగిలంబడుచుఁ బడుచు దురదురఁ జని వే
నట్టింటఁ గూరుచుండిన, నెట్టు నసంజాల [8]కమ్మ్యగేక్షణ భీతిన్. 165

టీక. పెట్టక = నీవన్నము పెట్టనిదే; పోను; తొట్టిగిలంబడుచుఁ = తత్తఅపడుచు; పడుచు= బ్రహ్మచారి; దురదురఁ = త్వరత్వరగా.

---

1. క. కిం. పఁగఁదగు. చ. కింపఁగనగు. శ. ర. కింపందగు. 2. క. తెరు. 3. క. చలిది. 4. క. చిక్కఁ. చ. ట. దక్కఁ. 5. చ. త్రితయమునకు. క. త్రితయమ్మునకు. 6. చ. పరమతృప్తి. క. బరితుష్టి 7. శ. ర. తొట్టగిలం. 8. శ. ర. కా మ్యగేక్షణ.

సీ. పరిహారించుట కీడు లెఱవరిఁ బసిబిడ్డ లర్థి నాఁకటిచేత నలయువానిఁ;
బర్యుషితమును నర్పణసేయఁజాలఁ; బొపముఁ రాదె [1]యపచారపరత మెలఁగ;
మిను కొక్క టిచ్చి పొమ్మనినఁ బోవునొ; పోవఁ డధ్వప్రయాసవిహ్వలుఁ డితండు;
చాలునో చాలదో చలిదియు మద్భర్తపాథేయ శేష మల్పంబె యగునటఁ;
తే. జాలకుండిన నగుఁ జెట్ట;బాలుఁ డితఁడు
కొసరి గొంతెమకోరికల్ గోరెనేని
[2]యిడకపోఁబోల దిడఁబోల; దీరు దివియఁ
బేను రాకున్నె? త్రైర్థికుల్ [3]పెళుచులం ద్రు. 166

టీక. పరిహారించుట = విడుచుట - లేదు, పొమ్మనుట; అలయువానిన్ = బాధపడువానిని; పర్యుషితమును = చల్దియన్నమును; అపచారపరతన్ = చెడ్డపనియం దాసక్తితో; మిసుకు = చిన్న మెత్తు బంగారునాణెము; అధ్వ.....విహ్వలుఁడు = దారిబడలికచేత స్వాధీనము తప్పిన అవయవములు కలవాఁడు; మద్.....శేషము = నాభర్తకు దారిబత్తెముగా ఈయఁగా మిగిలినది; చాలకుండినన్ = చాలకపోయినచో; 'చెట్ట = కీడు; అగున్ = కలుగును; గొంతెమకోరికల్ = అసాధ్యమైన (కోరరాని) కోరికలను; పోలదు = తగదు; త్రైర్థికుల్ = తీర్థయాత్రాపరులు; పెళుచులు= మోటువారు - మూర్ఖులు. ['విరసపుమాటలాడువారు' అని పూర్వటీక.] అలం. లోకోక్తి. అర్థాంతరన్యాసము.

తే. వంట యగుదాఁక నుండఁ డీ వడుగు; బండి
మీఁదఁ[4]బోవుచు నున్నాఁడు; మేటిధాటి
నైన దయ్యెడుఁ గాకేమి? యప్పటికిని
మీఁదుగడకట్ట నేలంచు మించుఁబోఁడి. 167

టీక. బండిమీఁదఁ బోవుచున్నాఁడు - అనునది మిక్కిలి తొందరపడుచుండినవానింగూర్చిన లోకోక్తి; బండిమీఁదఁబోవుచుండువాఁడు నిలిచి ఒకచోటనుండుట అసాధ్యముకదా! మేటిధాటిన్ = గొప్పవేగముతో; ఐనవి, అయ్యెడుఁగాక, ఏమి? = ఆమీఁద ఎట్లు జరుగునో యట్ల జరుగనిమ్ము; అప్పటికిని = ఆ జరుగుదానింగూర్చి; మీఁదుగడ, కట్టనేల? = పైపైయాలోచనలేల? మించుఁబోఁడి = మెఱుపువంటి దేహముగల స్త్రీ - సుశీల.

శా. రారయ్యా! యని శుద్ధిమచ్చరణుఁగోత్రాదేవతాపుత్రు వి
స్తే రాగ్నిప్రభుఁ గూరుచుండ నిడి మ్రొ ల్చేఁట్టు గావించి నీ
రారం బండిన ప్రాతరాజనపుదివ్యాన్నంబు నొక్కింత వా
ర్ధారాధౌతముఁ గుండ [6]యీడ్చి యిడియెన్ రంభాపలాశంబునన్. 168

టీక. రారయ్యా! = రండయ్యా! శుద్ధిమచ్చరణున్ = కాళ్లు కడుగుకొన్నవానిని; గోత్రా దేవతాపుత్రున్ = బ్రాహ్మణపుత్రుని; విస్తేరాగ్నిప్రభున్ = వెలుగుచున్న అగ్నివంటి తేజస్సు కల వానిని; మ్రొల్ = (అతని) ముందుండు స్థలమును; చేపట్టు గావించి = చేతితో పట్టుచేసి అలికి, శుద్ధి చేసి; నీరారన్, పండిన = నీటిసమృద్ధివలన బాగుగా పండిన; వార్ధారాధౌతమున్ = నీటిచే బాగుగాఁ గడుగఁబడినదానిని; రంభాపలాశంబునన్ = అరటియాఁకున; ఇడియెన్ = పెట్టెను.

---

1. క. యుపచార. చ. యపచార. 2. చ రాదు యిదిపో. 3. చ. పెలుచ. 4. చ. బొడిపించు చున్నాఁడు. 5. చ. తొడిదైన. 6. చ. యీడ్చి. యిడియెన్. క. యొసఁగెన్.

తే. ఒసఁగి [1]సవ్యంజనంబు దధ్యోదనంబు, నారగింపుఁడు తమిమీఱఁ బనుచుఁ బలికి
ముదిత ముదితాత్మభావసంపదయుఁబోని, సలిలపరిపూర్ణమగు గిండి నిలిపి చనిన.

టీక. సవ్యంజనంబుక్ = పచ్చళ్లతోఁ గూడినది; ['అవ్యంజనంబు = కూరలులేనిది' అని పూర్వటీక.] దధ్యోదనంబుక్ = పెరుగన్నమును; ముదిత = స్త్రీ; ముదితా.....బోని = సంతోషించిన తన మనోభావసంపదవలెనున్న; సలిలపరిపూర్ణము = నీటితోనిండినది; గిండి = చిన్ననోరు గల చెంబు; నిలిపి = (ప్రక్కను)ఉంచి. అలం. ఉపమ.

క. చే నాపోశన [2]మున్పుచు, థ్యానం బొనరించి [3]యతఁడు తగు ననుమతిఁ జం
ద్రాననచేఁ గొని మెసఁగుక్, బ్రాణాహుతి [4]విరహితముగఁ బర్యుషితంబున్.170

టీక. చేక్ = చేతియందు; చంద్రాననచేక్ =ఆ స్త్రీ (సుశీల)వలన; పర్యుషితంబుక్ = చద్దన్నమును; ప్రాణాహుతివిరహితముగక్ = ప్రాణాహుతులను తొలుత గ్రహింపకయే.

తే. తిరిగి చూచినయంత [5]నాద్రిమ్మరీఁడు,సిక్థ మొక్కటియేనియుఁ జిక్కనీక
మ్రింగి మీఁదులు చూచుచు మృదులఫణితిఁ, బిలిచియిట్లనుశరదిందుబింబముఖిని.

టీక. త్రిమ్మరీఁడు = స్వేచ్ఛగా ప్రవర్తించువాఁడు - దేశద్రిమ్మరి; సిక్థము = మెదుకు చిక్కనీక = మిగులనీయక; శరదిందుబింబముఖిని = శరత్కాలచంద్రమండలమువలె చక్కని ముఖముకలస్త్రిని - సుశీలను; మృదులఫణితిక్ = మెత్తని పద్ధతిని. అలం. ఉపమ.

తే.చూపు మీసారి [6]భాండమో శోభనాంగి!,[7]భిస్నటం బొండె దాఁజేతఁప్పినది యొండె
కలుగు; లేకుండ; [8]దూడ్చి తెమ్మలఘుజఠర, జాతవేదంబు హెచ్చె నీస్వల్పభుక్తి.

టీక. ఓ శోభనాంగి! = చక్కనిశరీరముకలదానా ! భాండము = కుండ; భిస్నటంబు + ఒండె= మాఁడు (కుండకంటుకొన్నది)గాని; తాఁజే, తప్పినదియొండె = (నీచేతికిఁజిక్కక) తప్పిపోయినమెదుకుగాని; కలుగుక్ = ఉండును; లేకుండదు = ఉండకపోదు; అలఘు.....జాతవేదంబు = గొప్పజఠరాగ్ని - ఆఁకలిచిచ్చు; ఈ స్వల్పభుక్తిక్ = ఈ కొద్దిపాటిభోజనముచేత; హెచ్చెన్.

చ. అనుటయు సంభ్రమం బడర నంగన తొల్లటినాటియామినిం
దనకని వండి డించికొని నాథుఁడు పల్లియ కేఁగు నెంజలిం
దనికి భుజింపకున్కి భరితంబయి యట్టుక నట్టుకట్టి యొ
ప్పు నభినవౌదనం బొసఁగెఁ బూని [10]తదాజ్ఞ నె శ్రావమూకుటన్. 173

టీక. అనుటయుక్ = అని పల్కఁగా; సంభ్రమంబు, అడరక్ = తొందరపాటు, కలుగఁగా; తొల్లటినాఁటియామినిక్ = కడచినరాత్రియందు; నెంజలిక్ = విచారముచేత; తనికి = సంతాపించి; భరితంబయి = నిండుగనుండి; అట్టుకక్ = మట్టిపాత్రలో. అట్టుకట్టి = అట్టుగా నేర్పడి; శ్రావమూఁకుటక్ = గంజిమూకుటివంటి పాత్రమున - కంచమువంటి పాత్రమున; అభినవౌదనంబుక్ = సరిక్రొత్తయన్నమును - పొడియన్నమును; ఒసఁగెక్ = ఉంచెను.

తే.ఒసఁగి [11]యెడవేర్పులోఁ గాఁగుచున్నయాల,పాలు వడ్డించుటయు మానిపాల! వేళ
మవలివారలచేతికి నందియిచ్చు, వడువున భుజించె వడు వివుర్వ్యంటకంబు. 174

---

1. క. యవ్యంజ. చ. సవ్యంజ. 2. చ. మున్పమ. 3. చ. యపుడు. 4. చ. ట. విరహితముగ క. విరచితముగ. 5. చ. ట. దిమ్మరీఁడు. 6. చ. చేరియో. 7. ట. భిప్పటం. 8. క. నూడ్చి. చ. దూడ్చి. 9. క. వోదనం. చ. ట. వౌదనం. 10. క. తదాజ్ఞను. చ. తదాజ్ఞ నె. 11. చ. యడ.

టీక. ఒసఁగి = ఉంచి; ఎడపేర్పులోఁ = దాలియందు; మానిపాల! = నారదమునీ! (ఇది శివునిమాట) వేళము = శీఘ్రముగ; వడువునఁ = విధమున; ఇవుర్వంటకంబుఁ = పొడియన్నమును; ['ఇగురపెట్టిన యన్న' మని పూర్వటీక.]

క. భుజియించి మతీయుఁ దెమ్మని, గజిబిజిసేయుటయు సతియుఁ గలఁగక వికస
న్నిజవదన యగుచు హాస్యాం,బుజములు మొగిడించి పల్కు భూసురసూతిన్.175

టీక. గజిబిజ = గదబిడ; కలఁగక = కలఁత పాటునొందక; వికసన్నిజవదన = వికసించిన - ప్రసన్నమగు తన ముఖముకలది; మొగిడించి = జోడించి; భూసురసూతిఁ = బ్రాహ్మణపుత్రుని.

శా. అన్నం *బొం డిఁక లేదు చల్ది యది; విన్మధ్వధ్వశ్రమారూఢ! తె
మ్మన్నం దెచ్చెద సాధుగుప్తములు నవ్యంబుల్ కజాయంబు లిం
దెన్నే 1నున్నవి క్రొత్తయట్టికలఁ; గాదే లేచి వార్ష్ణుండు; వే
గ న్నిర్మించెదఁ గూఁడుఁ, గూర మటియుం గైకోలు మేల్బ్భక్తికిన్. 176

టీక. ఒండు = వేఱు; ఇఁకఁ = ఈపైని; ['ఒండొక = కొంచెమైనను' అని పూర్వటీక]. అధ్వశ్రమారూఢ! = త్రోవను నడచి బడలినవాఁడా-ఓబాటసారీ! సాధుగుప్తములు = బాగుగా (జాగ్రతగా) దాఁచఁబడినవి; కజాయంబులు = కజ్జాయంబులు - పిండివంటలు; కాదేఁ = కాదందురేని - అవి అక్కఱలే దందువేని; వార్ష్ణుండు=(చేయికడుగుకొని) యాచమనము చేయుఁడు; భుక్తికిఁ = భోజనమునకు; కైకోలు = (తాము) అంగీకరించుట; మేల్ = మంచిది - మీరంగీకరింపవలెను.

ఉ. నావిని నాతిఁ బల్కుఁ గుహనావటు వోవనితామతల్లి! యో
పావనశీల! తైలపరిపక్వము లెన్నియుఁ దెమ్ము; గాదనఁ
లేవడియైనభుక్తి గొని లేవ 2దిగంబడ దాఁక లింతయున్
ధావన మాచరించుకతనఁ దడవ్రక్ నిలఁబోలదిచ్చటన్. 177

టీక. కుహనావటువు = కపటబ్రహ్మచారి; వనితామతల్లి! = ఉత్తమయైనస్త్రీ! - అమ్మా ! తైల పరిపక్వములు = పిండివంటలు; ఎన్నియున్ = ఎన్నియైనను; లేవడియైన = స్వల్పమైన; భుక్తిఁ = ఆహారమును; లేవఁ = లేచిపోవుటకు; ఇంతయున్ = కొంచెమైనను; దిగంబడదు = తగ్గదు; ధావనము, ఆచరించుకతనఁ = పరిగెత్తిపోవలసియుండుటచేత; తడవ్రక్ = చాలకాలము; నిలఁబోలదు = నిలువ వీలుకాదు.

మహాస్రగ్ధర. అనినఁ వడ్డింపఁబోఁ చ్చెఁ హరిణనయన నిండారు డెందంబుతో వే
గన భావిప్రాణనాథాగ్రహసహమతితోఁ గమ్మనై కారమై నే
తన వండం బొల్చి చేతం దడవినఁ దుమురై తాఱుటల్ లేక సద్యో
జనితంబుల్ వోలెఁ 3జాలం జవులొదవు †సమత్స్యండికాపూపపంక్తుల్. 178

టీక. హరిణనయన = జింకకన్నులవంటి కన్నులు గల సుశీల; నిండారు, డెందంబుతోఁ = నిండుమనస్సుతో - ఆనందముతోననుట; భావి.....మతితోఁ = ముందుఁగల్గఁబోవు ప్రాణనాథుని కోపమును సహించు బుద్ధితో - ప్రాణనాథుఁడు కోపించి యెట్లు శిక్షించినను ఆ శిక్షకు సిద్ధపడు బుద్ధితో; పొల్చి = ఒప్పి; కారమై = ఘాటుళిల్లి; తుమురై = పొడిపొడిగా - చేతికంటుకొనకయుండి; తాఱుటల్, లేక = చెడిపోవుటలులేక - పాడుగాక; సద్యోజనితంబుల్ వోలెఁ = అప్పుడు తయారయినవానివలె;

---

* క. బొండొక. చ. బొండిక. 1. చ. ట. యున్నవి. 2. క. డిగం. శ. ర. దిగం. 3. చ. జాలెం. † క. సమచ్ఛండికా?

సమత్స్యండికాపూపపంక్తుల్ = [మత్స్యండికయన కండచక్కెఅం] కండచక్కెఅపాకమున తయారయిన అప్పముల సమూహాములను; వడ్డింపఁజొచ్చెన్.

వ. [1]ఇట్లు ఋణగ్రహణప్రవణపురుషో[2]పదీకృతంబులు, ప్రాణవల్లభసమ్యగభిరతీతంబులు, తదుపహితగణనావహంబులు, నచ్ఛిద్రముద్రాముద్రితంబులునై సజ్జనవితరణంబులగతి [3]మహితభాజననిహితంబులు, ననురక్తవధూహృదయంబులపగిదినతిస్నేహపిచ్ఛలంబులు, నుపవనంబులయుపమ [4]సురభిష్ఠంబులునైన పిష్టవికారంబులు నిర్వికారుండై భూసురకుమారుండు నిరవశేషంబుగా [5]నాహరించియు, వెండియు నవనతాననం బగు మిథ్యాలజ్జాభినయంబునఁ దన బహుభోక్తృత్వంబు [6]నపశ్లోక[7]కలుషితం బగునని విశంకమానమానసుండునుంబోలెఁగానందగు నాపొట్టి [8]నెట్టికసీల[9]దిట్టపడుచు కడుపునిండమి యొతేంగి తరంగితాద్భుతాంతరంగయై యా కురంగనయన యిట్లని వితర్కించు. 179

టీక. ఋణ.....కృతంబులు = ఋణమును తీసికొనుటయందు నేర్పుగల పురుషునిచే బహుమానముగా నీయఁబడినవి; ['అరుణగ్రహణప్రవణపురుషోపధికృతంబులు = ఎఱుపును అనఁగా కోపమును పొందుటయందు ఆసక్తుఁడైన పెనిమిటిచేత కపటముగా చేయఁబడినవి' అని పూర్వటీక.] తదుపహితగణనావహంబులు = అతఁడుంచిన లెక్కఁగలవి - అతనిచే లెక్కఁపెట్టి యుంచఁబడినవి; అచ్ఛిద్రముద్రాముద్రితంబులు = సందులులేక (స్పష్టమైన) ముద్రలచే ముద్రవేయఁబడినవి; సజ్జనవితరణంబులగతిన్ = ఉత్తము లొసఁగు దానములవలె; మహితభాజన నిహితంబులు=గొప్ప పాత్రలయందుంచఁబడినవి, ఉత్తములగు అర్హుల కీయఁబడినవి. అనురక్త.....పగిదిన్ = ప్రేమించుచున్న స్త్రీలమనస్సులురీతిని; అతిస్నేహపిచ్ఛలంబులు = ఎక్కువ స్నేహముకలవి, చేతిజిడ్డుచే పేరుకొన్నవి; ఉపవనంబుల యుపమన్ =ఉద్యానవనంబులరీతి; సురభిష్ఠంబులు = పరిమళించునవి; పిష్టవికారంబులు = పిండివంటలు; నిరవశేషంబుగాన్ = మిగులకుండ - పూర్తిగా; ఆహరించియున్ = తిని కూడ; అవనతాననంబు = వంచఁబడిన తలగలది; మిథ్యాలజ్జాభినయంబునన్ =అబద్ధపునిగ్గు సటించుటచే; బహుభోక్తృత్వంబు = తిండిపోఁతుఁదనము; అపశ్లోకకలుషితంబు = దృష్టికొట్టఁబడినది; విశంకమానమానసుండునుంబోలెన్ = మిగుల సందేహించుచున్న మనస్సుకలవానివలె; నెట్టికసీల = అడ్డిగసీలయంత చిన్నవాఁడు; ['నైష్ఠికశీలుఁడైన' అని పూర్వటీక.] దిట్టపడుచు = ధైర్యశీలుని - మొండివానిని; తరంగితాద్భుతాంతరంగయై = అతిశయంచిన యాశ్చర్యముతోడి మనస్సుగలది; వితర్కించున్ = ఆలోచించును.

.క ఇసుమంతగాని లేఁ డీ,పసిబాలుఁడు [1]కుడుకగూటి ప్రాయమువాఁ డి
[11]ల్లసరి బహుభక్ష్యరాసులు, మెసఁగెడి; విసువఁడు; ప్రతుష్టి [12]మేకొనఁడుగదే!

టీక. ఈ పసిబాలుఁడు; ఇసుమంతగాని = ఇసుకరేణువంతైనను; లేడు; - (మిక్కిలి చిన్నవాఁడనుట.) కుడుకగూటిప్రాయమువాఁడు = కుడికెఁడన్నము మాత్రము తిను వయస్సుకలవాఁడు; ఎసరి = విజృంభించి; మెసఁగెడిన్ = తినుచున్నాఁడు; విసువఁడు = (తినుటలో) విసుఁగుపొందఁడు; ప్రతుష్టిన్ = సంతృప్తిని; మేకొనఁడుగదే! = పొందఁడుకదా!

---

1. క. ఇట్లరుణ. 2. క. పధికృతంబులు. చ. పదికృతంబులు. ట. పథీకృతంబులు. 3. చ. మహా. 4. చ. సురభిళంబులు. 5. చ. నాహరిం. 6. చ. నుప్లోక. 7. చ. కలుషం. 8. చ. ట. నట్టిక. 9. చ. తిట్టపడుచు. ట. యంతదిట్టపడుచు. 10. క. కూడుగూటి. చ. ట. కుడుకగూటి. శ. ర. కుడువగూటి. 11. చ. ల్లెసగి. 12. చ. మేకొనుడు.

ఉ. మాయపు బిడ్డ యీ నిసువు మానిసిపుట్టువు[1]గాదు; దేవతా
నాయకుఁడో చతుర్ముఖుఁడొ నా భవబంధము లూడ్వనున్న నా
రాయణమూర్తియో యెఱుఁగరా దొకయించుకయున్; బుభుక్షపైఁ
జేయి దొఱంగఁ డప్పములు చెల్లె నమస్తము నంచు నివ్వెఱన్. 181

టీక. ఈ నిసువు = ఈ బిడ్డఁడు; దేవతానాయకుఁడో! = ఇంద్రుఁడో; చతుర్ముఖుఁడొ! = బ్రహ్మయో! భవబంధములు = సంసారబంధములను; ఊడ్వనున్న = త్రెంప సిద్ధముగా నున్న; బుభుక్ష పైన్ = తినునాసపయి; తొఱంగఁడు = విడువఁడు - తీయఁడు; నివ్వెఱ = ఎక్కువ ఆశ్చర్యముతో.

చ. తలఁచు మనంబులోన [2]వసుధాధిపయాజకధర్మపత్ని ని
ర్మలకనకావదాతముఁ గరాళత[3]రాలఘుకీలమాలికో
జ్జ్వలము [4]జగత్క్రియాచరణసాక్షి ముదక్షిముదంగ[5]భాగితా
తిలకితవిభ్రమంబగు [6]నుదీర్ణమహత్త్వము దివ్యతత్త్వమున్. 182

టీక. వసుధా.....పత్ని = రాజులచే యజ్ఞములు చేయించు బ్రాహ్మణుని కులసతి; - సుశీల; నిర్మలకనకావదాతము = పరిశుద్ధమగు బంగారువలె స్వచ్ఛమైన; కరాళ.....జ్జ్వలమున్ = మిక్కిలి భయంకరములయిన గొప్ప జ్వాలల సమూహముచే ప్రకాశించు (మండు) చున్న; జగత్ ..... సాక్షిక = లోకులు చేయు కర్మలకు సాక్షీభూతమైన; ముదక్షి.....విభ్రమంబు = సంతోషముతోఁ గూడిన కన్నుల విలాసము గలది; ఉదీర్ణమహత్త్వమున్ = గొప్ప అద్భుతశక్తి కలదానిని; దివ్యతత్త్వమున్ = పరతత్త్వమగుదానిని; మనంబులోనక = తలఁచు - అగ్నిదేవుని ప్రార్థించెనని భావము. అలం. పరికరము.

క. సతి యీగతి 'శ్రియమిచ్ఛేద్ధుతాశనా' త్తనుట యెఱిఁగి హుతవహు నఖిలే
ప్సితవితరణగుణలీలా,చతురుం బ్రార్థింపఁ దత్ప్రసాదముకలిమిన్. 183

టీక. 'శ్రియమిచ్ఛేత్, హుతాశనాత్' = అగ్నివలన సంపదను కోరవలెను; హుతవహున్ = అగ్నిని; అఖిల.....చతురున్ = సమస్తములగు కోరికలను నెఱవేర్చు గుణవిలాసమున నేర్పరి యగువానిని; తత్ప్రసాదముకలిమిన్ = అతనియనుగ్రహమువలన; ['ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్, శ్రియమిచ్ఛేద్ధుతాశనాత్' అని పెద్దల వచనము.] అలం. పరికరము.

సీ. ఒకకొన్ని వడియంబు లొకకొన్ని వరుగులు నొకకొన్ని తెఱఁగుల యొలుపుఁబప్పు
లొకకొన్ని ద్రబ్బెడ లొకకొన్ని తాలింపు లొకకొన్ని విధముల యొజ్జచేరు
లొకకొన్ని కలకల్పు లొకకొన్ని [7]బజ్జులు నొకకొన్ని రీతుల యూర్పువగలు
నొకకొన్ని [8]సిగరులు నొకకొన్ని యంబళ్లు నొకకొన్ని [9]వహులపూపోత్కరములు

తే. వివిధఫలకందమూలంబు లవియుఁ గొన్ని
యూరుఁబిండులు నొకకొన్ని యొక్కకొన్ని
యూరుఁ[10]గాయలుఁ [11]బచ్చళ్లు నొక్కకొన్ని
పెరుగు పాల్ తేనె నేఁతులు పెచ్చు[12]పెరుగ. 184

---

1. చ. గాడు. 2. క. వసుధామర. చ. వసుధాధిప. ట. వసుధావిబుధాధిప 3. చ. రాలము గీల, ట. రాలఘుకీల. 4. చ. జగత్ప్రియా. 5. క. భాగతా. చ. భాగితా. 6. చ. నదిర్ణ. 7. చ. బజ్జులొక్కొక. 8. చ. శిఖరులు. 9. చ. వగల. 10. క. గాయలు పచ్చ. శ. ర. గాయలుఁ బచ్చళ్లు. 11. చ. పచ్చడు లొక్క. 12. చ. వెరుగ.

టీక. వరుగులు = వేపుళ్లు; తెఱఁగుల=విధముల; ఒలుపుఁబప్పులు = పైతోలు తీసి శుభ్రపఱిచిన పప్పులు; వ్రబ్బేడలు = భక్ష్యవిశేషములు? తాలింపులు = తిరుగుమోత వేసి వండిన వస్తువులు; ఒట్టి చేరులు = కారముగల వ్రవద్రవ్యములు; కలకల్పులు = పెక్కుతెగలకూరలు కలిపి వండిన వ్యంజనములు; బజ్జులు = కొంచెము పలుచని పచ్చళ్లు; ఊరువగలు = పిండిమిరియములవిధములు; శిగరులు = శిఖరులు; అంబళ్లు = కొంచెము చిక్కని పానీయములు; వహుల = విధముల; పూపోత్కరములు = అప్పములగుంపులు; కందమూలంబులు = దుంపలు; ఊరుఁబిండులు = పప్పుపచ్చళ్లు; పెచ్చువెరుగన్ = అధికముకాఁగా;

చ. అమితములై మహానసమునం దపు [1]డుద్భవ మొందుచున్న య
న్నములు సుపక్వగంధముల నందములై యటువోవుచోట న
య్యమరతరుప్రసూనతతు లంగనలైఁ గురియంగఁ బుట్టు గం
ధము లిటు డిగ్గుచోటఁ దగుఁ దద్ధ్వితయారచితోపగూహముల్. 185

టీక. అమితములై = ఎక్కువయి; మహానసమునందున్ = వంటయింటిలో; ఉద్భవ మొందన్ = పుట్టఁగా - తయారుకాఁగా; సుపక్వగంధములన్ = బాగుగా వండుటవలని కమ్మని వాసనలతో; అమరతరుప్రసూనతతులు = కల్పవృక్షపుపూలసమూహములు; అంగనలైన్ = స్త్రీలపై - సుశీలపయి; తద్.....గూహముల్ = ఆ రెండు పరిమళములచేతను కూర్పఁబడిన (చేయఁబడిన) ఆలింగనములు; తగున్ = ఒప్పును; [సుశీలవంటకముల కమ్మనివాసనలు మీఁదికి - ఆకాశమువైపు పోవుచున్నవి; దేవతలు ఆ మెపైఁ గురిపించిన పూవులతావులు క్రిందికి దిగుచున్నవి; ఈరెండును దారినడుమ కలిసికొని పరస్పరాలింగనసౌఖ్యము ననుభవించుచున్నవనుట.]

శా. ఆ లీలావతి నిత్యసత్యశమధైర్యాదార్యసంశుద్ధులం
జాలన్ మెచ్చి వటుత్వముం దొఱఁగి సాక్షాత్కారముం బొందె ను
ద్వేలాలోలకృపాజపాప్రసవకాంతిభ్రాంతికృల్లోచనా
బ్జాళిందాశ్రితరాధికాసురతరాగాంకూరుఁ డా శౌరియున్. 186

టీక. ఆ లీలావతి.....శుద్ధులన్ = ఆ సుశీలయొక్క నిత్యములైన సత్యము, శాంతి, ధైర్యము, త్యాగము, పరిశుద్ధి అనువానిచే; చాలన్ = ఎక్కువగా; వటుత్వమున్, తొఱఁగి = బ్రహ్మచారివేషమును తీసివైచి; ఉద్వేలా...గాంకూరుఁడు - ఉద్వేల = మిక్కిలియైన; ఆలోల = అంతటను చలించుచున్న; కృపా = దయ యను; జపా ప్రసవ = దాసనపుఁబూవుయొక్క; కాంతి=కాంతి యను; భ్రాంతికృత్ = భ్రమను కలిగించుచున్న; లోచనాబ్జ = తామరపూవులవంటి కన్నులయొక్క; ఆళింద = ముంగిటిని; ఆశ్రిత = ఆశ్రయించిన; రాధికాసురతరాగాంకూరుఁడు = రాధాదేవితోడి కేళియందలి ప్రేమయొక్క మొలక కలవాఁడు [ఆతని కన్నులు చలించుచున్నవనియు, దయారసము నొల్కుచు జపాపుష్పమువలె నెఱ్ఱనై యున్నవనియును, ఆ చూపులలో రాధికతోడి కేళియందలి ఆసక్తి మొలకలెత్తుచున్నదనియు భావము.] ఆ, శౌరియున్ = ఆవిష్ణువును; సాక్షాత్కారముఁబొందెన్ = ప్రత్యక్షమయ్యెను. అలం. ఉపమ.

సీ. నీలంబు భక్తానుకూలంబు హరిదంతచేలంబు నవనీత[2]చోర మాది
మూలంబు కరుణావిశాలంబు [3]ధృతజగజ్జాలంబు [4]శ్రీలతావాల మమర
[5]మౌలంబు భవవ[6]నోత్కలంబు తల్పితవ్యాళంబు శిక్యావచూళ మమిత
లీలంబు హృతమరుత్సాలంబు [7]శశిసఖఫాలంబు వరదానశీల మఖిల

---

1. చ. డద్భుతమందు. 2. చ. ట. లోల. 3. క. కృత. చ. ధృత. 4. చ. శ్రీలతావాల. క. శ్రితలతా. 5. క. మేలంబు. చ. ట. మూలంబు. 6. చ. నత్కలంబు. 7. చ. ట. శిఖనఖ.

తే. కాలజంఘూల [1]మశనకృత్ క్ష్వేళ మురిక,రాళ మాపత్పయోదవాతూలము నగు
యదుకులసరోమరాళంబు నతివగాంచి, నతియు నుతియు నొనర్పనన్నగధరుండు.

టీక. అతివ = ఆ సుశీలాదేవి; నీలంబుక్ = నల్లనిదియు ['నీలంబు–'మున్నగునవి యదుకుల సరోమరాళంబు - అనుదానికి విశేషణములు.] హరిదంతచేలంబు = దిగంబరము-దిస్సమొలగలది; ఆది మూలంబు = ప్రధానమూలమగునది; ధృతజగజ్జాలంబు = ధరింపఁబడిన లోకముల గుంపు కలది; శ్రీలతావాలము = లక్ష్మియను లతకు పాదయినది; ['ఆలవాలము = పాదియైనది' అని పూర్వటీక.] ఆమరమూలంబు = దేవతలందఱికిని మూలభూతమగునది; ['అమరమేలంబు = దేవతల కూడికగలది' అని పూర్వటీక.] భవవనోత్కీలంబు = జన్మములనెడి వనమునకు దావాగ్నియైనది - నశింపఁజేయునది; తల్పితవ్యాళంబు = పడకగాఁజేయఁబడిన పాము కలది; శిక్యావచూళము = చలిదిచిక్కముతోడి సిగ గలది; అమితలీలంబు = ఎక్కువ విలాసములు కలది; హృతమరుత్పాలంబు = హరింపఁబడిన వేల్పుచెట్టు (పారిజాతవృక్షము) కలది–[శ్రీకృష్ణుఁడు సత్యభామకోరికపయి స్వర్గమునకేఁగి నందనవనమునందలి కల్పవృక్షమును పెల్లగించి తెచ్చెనను గాథ యిట గ్రాహ్యము.] శశిసఖఫాలంబు = చంద్రునితో సమానమగు నుదురు కలది; వరదానశీలము = వరములను ప్రసాదించు స్వభావము కలది; అఖిలకాల జంఘూలము = ఎల్లకాలములందును పరుగిడునది; అశనకృత్ క్ష్వేళంబు = ఆహారము (అన్నము)గాఁ జేయఁబడిన విషము కలది. [కృష్ణుఁడు బాల్యమున పూతనాస్తన్యమును విషమిళితమును త్రాగెనను కథ యిట గ్రహింపఁదగినది.] అరికరాళము = శత్రువులకు భయంకరమైనది; ఆపత్పయోదవాతూలము = ఆపదలను మేఘములకు సుడిగాలి యైనది; అగు; యదుకులసరోమరాళంబుక్ = యాదవవంశమను సరస్సునకు హంస యగు శ్రీకృష్ణుని; నతి = నమస్కారము; నుతి = పొగడిక; ఆ,నగధరుండు=(గోవర్ధన) పర్వతము నెత్తిన శ్రీకృష్ణుఁడు. అలం. రూపకము.

ఉ. ఆసతిఁ బల్కఁ నీహృదయ మారయఁ గోరియె[2] యిట్లొనర్చితిఁ
గాసి; కుశేశయాననలు గల్గిరయేనియుఁ గల్గనిమ్ము నీ
చేసినభాగ్య మేసతియుఁ జేయదు నీయెదుటఁ మునీశ్వరా
భ్యాసదురాసదం బగు మదాకృతి యీగతి నుల్లసిల్లుటన్. 188

టీక. ఆ సతిఁ = ఆ, సుశీలనుగూర్చి; ఆరయఁగోరియె = పరీక్షింపఁదలఁచియే; ఇట్లు; గాసి, యొనర్చితిఁ = కష్టపెట్టితిని; కుశేశయాననలు = తామరలవంటి ముఖములు కల స్త్రీలు; మునీశ్వరా భ్యాసదురాసదంబు, అగు = మునుల యోగాభ్యాసముచేతఁగూడ పొందరానిది, అయిన; మదాకృతి = నా రూపము; భాగ్యము = అదృష్టము.

క. సుచరిత్ర! నేఁడు నీచే,తిచలిది భుజియింపఁ జాల తృప్తి యొదవెడిం
బచరణగా; [3]దిమ్ముల మును, రుచియింపదు శబరివిందు ద్రోవదివిందున్. 189

టీక. సుచరిత్ర! = మంచినడతకలదానా! సుశీలా! పచరణ = ఇచ్చకపుమాట - అసత్యపు మాట; ఇమ్ముల్ = బాగుగా; ద్రోవదివిందు = ద్రౌపది పెట్టిన విందుభోజనము - పర్యుషితము.

క. అతిమానుష మసిధారా,వ్రతమగు; [4]మను వంట నిప్పువంటి దిది యనఁ
బతిదేవతవై మను [5]నీ,గతి భావారూఢ మయ్యెఁగా [6]జగములకున్. 190

---

1. చ. మసురకృత్ 2. క. గోరియయట్లొ. చ. గోరియె యిట్లొ. 3. ట. దీగతము. 4. క. మను. చ. మన. 5. చ. నివి. 6. చ. జనములకున్.

టీక. అసిధారావ్రతమగు = కత్తిదారుపయి నిలుచుటవంటిదగు - అసాధ్యనియమములు కల; మనువు = బ్రదుకు; అతిమానుషము = మానవులకు అతీతమయినది; అంటక్ = తాకుటకు; అనక్ = అనుటకు; పతిదేవతవై = పతివ్రతవయి; మను = జీవించు; నీ గతి = నీపద్ధతి; జగములకుక్ = లోకములకు; భావారూఢము, అయ్యెక్ = ప్రసిద్ధమైనది - తార్కాణమైనది.

చ. తనుశతకోటులెత్తి బహుధర్మవినిర్మితిఁ బేర్మిగాంచినక్
ననుఁ [1]గనలేని లేఁతలకు నాతి! యభోగ్యము భాగ్య; మీవు ప్రా
గ్జననమునం దొనర్చితి వొకానొకయర్చన నన్నుఁగూర్చి; దా
నన సమకూరెఁజుమ్ము సుజనవ్రజనందితచర్య నీదెసన్. 191

టీక. తనుశతకోటులు, ఎత్తి = వందలసంఖ్య కల కోటిజన్మములు ఎత్తియుండి; బహుధర్మవినిర్మితిక్ = ఎక్కువ ధర్మకార్యాచరణమున; పేర్మిగాంచినక్ = పెంపువహించినను; ననుక్; కనలేని= చూడలేని - గ్రహింపలేని; లేఁతలకుక్ = అజ్ఞులకు; భాగ్యము=నా దర్శనసంపద; అభోగ్యము=లభింపరానిది; నాతి! = అమ్మా! ఈవు = నీవు; ప్రాగ్జననమునందుక్ = వెనుకటిజన్మమున; అర్చన = పూజ; ఒనర్చితివి = చేసితివి; దానన = దానివలననే; సుజనవ్రజనందితచర్య = మంచివారల గుంపుచే నొనియాడఁబడిన పద్ధతి; నీదెసక్ = నీయెడల; సమకూరెఁజుమ్ము.

తే. అతివ! తొల్లింటిపుట్టువునందు నొక్క, మాని వేలిమిజన్నెవై మన్ననాఁడు
నా మధురవేణుగానంబున మది గరఁగి, తొరఁగఁజేసితి సుస్నిగ్ధదుగ్ధరసము. 192

టీక. వేలిమిజన్నెవై = హోమధేనువవయి; మన్ననాఁడు = జీవించియున్నప్పుడు; సుస్నిగ్ధదుగ్ధరసముక్ = మిక్కిలి చిక్కనయిన క్షీరమును; తొరఁగఁజేసితి = స్రవించితివి.

క. ఆ పాలనురువు పవన, వ్యాపారముచేతఁ దెరలివచ్చి నిలిచె లీ
లాపించచ్ఛవిభర్త్సిత, తాపించ మదీయమౌళితటిఁ గుచలికుచా! 193

టీక. పవనవ్యాపారముచేతక్ = గాలి వీచుటచేత; తెరలి = ఎగిరి; కుచలికుచా! = నిమ్మపండ్లవంటి స్తనములు కల సుశీలా! లీలా.....తటిక్ - లీలా = విలాసార్థమయిన; పించ = నెమిలిపించెము యొక్క; ఛవి = కాంతిచే; భర్త్సిత = తిరస్కరింపఁబడిన; తాపించ = చీఁకటిమ్రాఁకుగల; మదీయమౌళితటిక్ = నా తలపయిని; నిలిచెక్.

క. దానఁ బయస్సంతా[2]నపు, దానంబున నన్ను [3]దడపు దానవయితి చం
ద్రానన! తత్ఫలమునఁ గా, దా నీకును [4]డక్కితిక్ ముదము మదిఁ బొదలన్. 194

టీక. దానక్ = ఆ కారణమువలన; పయస్సంతానపుదానంబునక్ = పాలనుదానముచేయుటవలన; దక్కితిక్ = లభించితిని; ముదము = సంతోషము. పొదలక్ = వృద్ధిపొందఁగా.

ఆ. ఒక్కఁ డకృతసత్క్రియుండను విప్రుండు, గలఁడు ఘోరకలుషకఠినబుద్ధి
వసుధయెల్లఁ దిరుగు వసుధాను వసువేరి, పట్టణమున నుండుఁ బట్టువడుగు. 195

టీక. అకృతసత్క్రియుఁడు = మంచిపనులు చేయనివాఁడు; పుట్టువడుగు = ఘోటకబ్రహ్మచారి; వసుధ = భూమి.

సీ. ధనవంతుఁడయ్యు నుద్వాహంబు దొఱఁగి మూఁ
తులు [6]నాకుఁ బెఱవితంతువులఁ దగిలి

---

1. చ. గనరేని. 2. క. నము. చ. నపు. 3. క. దనుపు. చ. ట. దడపు. 4. క. దక్కితిక్ చ. ట. దక్కితిక్. 5. క. కఠినకలుష. చ. ట. కలుషకఠిన. 6. క. నాపె.

కులవంతుఁడయ్యుఁ బెద్దలఁ బాసి విహరించుఁ
బాషండషండానుబంధి యగుచు
మతిమంతుఁడయ్యు నామ్నాయముల్ చెవిఁబెట్టుఁ
డశ్లీలలేఖనవ్యసన మెసఁగి
స్థితిమంతుఁడయ్యు లక్ష్మికిఁగాక [1]త్రిష్మరుఁ
బలుగూడు మరిగి యాఢ్యుల భజించి
తే. తలఁచు బ్రహ్మస్వదేవస్వములకు నెగ్గుఁ,[2]గుప్పఁ జిచ్చిడి [3]పేలాలు కొఱుకఁ దివురు
గ్రహణకాలంబునందు మున్గఁడు జలముల,నెబ్ర[4]చెంచడ మాబ్రాహ్మణబ్రువుండు.

టీక. ఉద్వాహంబు, దొఱఁగి = పెండ్లివిడిచి - పెండ్లి చేసికొనక; పెఱవితంతువులన్ = విధవలయిన ఇతరుల భార్యలను; మూఁతులు, నాకున్ =వారికైయాశించుననుట - లేదా - పెదవులు చప్పరించును. పాసి = విడిచి; పాషండషండానుబంధి = నాస్తికులగుంపుతో చేరినవాఁడయి; విహరించున్ = తిరుగును; ఆమ్నాయముల్ = వేదములు; అశ్లీలలేఖనవ్యసనము = అసభ్యపుమాటలనాడుటయందలి అలవాటు; ఎసఁగి = విజృంభించి; స్థితిమంతుఁడయ్యున్ = కలిగినవాఁడైయున్నను; లక్ష్మికిఁగాక =అనుభవింపక; పలుగూడు, మరిగి = వివిధములగు అన్నములను తిని; [మధుకరవృత్తి నవలంబించి యనియుఁ జెప్పిన చెప్పనగును.] ఆఢ్యులన్ = ధనికులను; భజించి = సేవించి; త్రిష్మరున్ = తిరుగును, బ్రహ్మస్వదేవస్వములకున్ = బ్రాహ్మణుల సొత్తునకును, దేవద్రవ్యమునకును; ఎగ్గున్ = హానిని; తలఁచున్; ఆ బ్రాహ్మణబ్రువుండు = నీచుఁడగు నా బ్రాహ్మణుఁడు; నెబ్రచెంచడము = చెడ్డడేగ - దురాత్ముఁడు; కుప్పన్ = వడ్లగూటియందు; చిచ్చు, ఇడి = అగ్గినుంచి - అనఁగా ధాన్యపుఁగుప్పకు నిప్పంటించి; పేలాలు కొఱుకన్ = పేలాలను తినుటకు; తివురున్ = ప్రయత్నించును - అనఁగా తనకు అత్యల్పలాభము కలుగుటకొఱకయి ఇతరులకు మహాపకారము నొనర్చునని భావము. ["కుప్పన్ = పెంటదిబ్బయందు" అని పూర్వటీక. అది అత్యంతము అసంగతము.] అలం. రూపకము, లలితము.

వ. వాఁడొక్కకందువ నొక్కవెలయాలికిం జిక్కి మహీమండలకుండలంబగు పొండరీకంబునం గొండొకకాలం బుండి యొక్కపెనుఁబండువునఁ గన్నులపండువగు మదీయనైవేద్యప్రకల్పనంబు ధూపోత్సవానంతరంబున నెడముగాచి [5]చూచి, తనవలయుఁజెఱుంగునం జని బహు[6]విధంబగు కాలంబు మని ముదిసి, తనువు విడిచి యత్యుత్తమంబగు ధరామరవంశంబునంబుట్టి పుట్టిననాఁటనుండియుం జదువు చదువు *నన చదురుండై, నిండుప్రాయంబున నిన్నుం జెట్టవట్టించి యిట్లున్న వాఁడు వినుము. 197

టీక. కందువన్ = సమయమునందు; వెలయాలికిన్ = భోగపుస్త్రీకి; మహీమండలకుండలంబగు = భూమండలమునకు కుండలమను నగరమైనది - ప్రధానమైనది; కొండొక = కొంత; పెనుఁబండువునన్ = గొప్ప పర్వదినమునందు; ఎడము, గాచి = అవకాశమును ప్రతీక్షించి; ముదిసి=ముసలియయి; ధరామరవంశంబునన్ = బ్రాహ్మణకులమున; చదువునన = విద్యయందుమాత్రము; చదురుఁడై = నేర్పరియయి; నిండుప్రాయంబునన్ = యౌవనమున; చెట్టపట్టించి = చేయిపట్టుకొనఁజేసి - వివాహమాడి.

తే. తరుణి! [7]మద్భక్తదర్శనోత్సవసుకృతము,పాపవహ్నికి సలిలమై భద్ర మెసఁగెఁ
గాక లేకున్న నితఁడు ప్రాగ్జని నొనర్చు,కల్మషములకు నిష్కృతి కలదె? యిందు.

---

1. క. త్రిష్మరుపలు. 2. క. కుప్ప. 3. శ. ర. ప్రేఁబ్రాలు. 4 ట. చెంజడము. ఏ. చ. కొని. 6. తీర్థంబగు. *చ. లవ. 7. చ. మద్భక్త.

టీక. మద్భక్తదర్శనోత్సవసుకృతము = నా నైవేద్యమును చూచుటయను ఉత్సవమువలని పుణ్యము; పాపవహ్నికిన్ = పాపములను అగ్నికి; సలిలమై = నీరయి; భద్రము, ఒసఁగెగాక = మేలు కలిగించెనుగదా ! ప్రాగ్జనిన్ = వెనుక జన్మమున; ఒనర్చ = చేసిన; కల్మషములకున్ = పాపములకు; నిష్కృతి = ప్రాయశ్చిత్తము. అలం. రూపకము.

వ. అవ్విధంబుగ సోపహారంబగు మదీయరూపంబు నాకస్మికంబ [1]కనుంగొని భస్మ సాత్కృతదుష్కృతనీరసశీయవసరాశియై భూసురకేసరికిశోరంబై వాసి వడసియు నతఁడు, కట్టిఁడి యగుటకుఁ గారణంబు వినుము. 199

టీక. సోపహారంబు, అగు = నైవేద్యముతో కూడిన; భస్మ.....రాశియై = బూడిదగా చేయఁబడిన పాపములను ఎండుగడ్డిమేటయి; భూసురకేసరికిశోరంబై = బ్రాహ్మణశ్రేష్ఠునికి పుత్రుఁడయి; కట్టిడి = క్రూరుఁడు. అలం. రూపకము.

క. నీ, భావశుద్ధి యారయ, శోభనచారిత్ర! [3]యేన సువ్వో యతినిక్
లోభక్రోధముల మనఃక్షోభము గావించి బాలిశుం డనిపింతున్. 200

టీక. శోభనచారిత్ర ! = పరిశుద్ధస్వభావము కలదానా ! నీ భావశుద్ధి = నీ మనశ్శుద్ధిని; ఆరయన్ = పరీక్షించుటకయి; లోభక్రోధములన్ = లోభముచేతను, క్రోధముచేతను; మనఃక్షోభము= మనస్సులో కలఁతపాటును; బాలిశుండు = క్రూరుఁడు; అనిపింతున్ = అనఁబడునట్లు చేసితిని.

క. పతి గొట్టినఁ బతి తిట్టినఁ, బతి నిర్దయుఁ డగుచు నెట్టి పాటుపఱిచినన్
మతి నన్యథాత్వ మొందరు, పతిదేవత లతివ! నీకుఁ బ్రతి యగువారల్. 201

టీక. ఎట్టిపాటు, పఱిచినన్ = ఎట్టికష్టపాటు పెట్టినను; నీకు, ప్రతియగువారల్ = నీకు సమానలయిన; పతిదేవతలు = పతియే దైవముగా ఎంచువారు - పతివ్రతలు; మతిన్ = మనస్సులో; అన్యథాత్వము, ఒందరు = మార్పు పొందరు.

తే. నిష్ఠురత్వంబు తొలఁగించి నేఁటనుండి,నీకు ననుకూలుఁడయ్యెడు నీ విభుండు
మత్పదద్వయభక్తి సమగ్రులైన,సుతుల నేవురఁ గాంచె దూర్జితవిభూతి. 202

టీక. నిష్ఠురత్వంబు = కాఠిన్యము; తొలఁగించి = తప్పించి; ఊర్జితవిభూతిన్ = స్థిరమగు సంపదతో; మత్పదద్వయభక్తిసమగ్రులు = నా పాదద్వయసేవచే నిండినవారు - పరమభాగవతులు; ఏవురన్ = ఐదుగురను; కాంచెదు = పొందెదవు.

ఆ. వెండిఁబైఁడి త్రవ్వి తండంబుగా మేలి, కూడుఁబాడి[4] నింటఁ గొలఁదిమీర
నోములెల్లనోఁచి నూఱేండ్లు బ్రదికి నీ,భర్తతోడఁ బరమపదముఁ గనుము. 203

టీక. పైఁడి = బంగారము; త్రవ్వి తండంబుగాన్ = అపరిమితముకాఁగా; మేలికూడు=మంచి యాహారము; కొలఁదిమీరన్ = హద్దుమీఱి యుండఁగా; పరమపదము = వైకుంఠము.

ఉ. మన్ననచేసినాఁడు మురమర్దనుఁ డంచు సహంకరింప కో
కిన్నరకంఠి! యట్లయినఁ గీడొదవున్; వినుఁ తొంటికన్న న
స్సన్నిహితాంతరంగవయి సత్యసమార్జనశుద్ధిలక్ష్మిన్
వన్నియపెట్టుమీ మహితవర్తనకీర్తులు న్వహింపుచుచున్. 204

---

1. క. కఁబుగఁగను. చ. ట. కంబగను. 2. చ. యవన. 3. క. యేనుఁజువ్వోయ. చ. ట. యేన సువ్వోయి. 4. క. యింట. చ. నింట. ట. పుచున్.

టీక. కిన్నరకంఠి! = కిన్నెరవంటి కంఠముకల సుశీలా ! మురమర్దనుఁడు = విష్ణువు; మన్నన, చేసినాఁడు = గౌరవించినాఁడు; అహంకరింపకు = గర్వింపకుము; కీడు = ఆపద; ఒదవున్ = కలుగును; తొంటికన్నన్ = మునుపటికంటెను ఎక్కువగా; అస్మన్నిహితాంతరంగవు = నాయందు ఉంచఁబడిన మనస్సు కలదానవు; మహితవర్తనకీర్తులు = పేరుపడిన నడతను, కీర్తిని; నిర్వహింపుచున్ = (ఆ రీతినే) నెఱవేర్చుచు; సత్యసమార్జవశుద్ధిలక్ష్మికిన్ = సత్యము; ఋజుభావముల పరిశుద్ధశోభకు; వన్నియ, పెట్టుమీ ! = మెఱుగు పెట్టవలయును.

క. తృష్ణారహితులు [1]మత్పద,నిష్ణాతలు నిత్యసత్యనిరతులు నగు శ్రీ
వైష్ణవులఁ గాంచి ననుఁగా, విష్ణుపదవలగ్న! గారవించి కొలువుమీ! 205

టీక. తృష్ణారహితులు = పేరాసలేనివారు; మత్పదనిష్ణాతలు = నాపాదములయెడ నిష్కల వారు - నాపాదభక్తులు; నిత్యసత్యనిరతులు=ఎల్లపుడును సత్యముపల్కుటయందు ఆసక్తి కలవారు; ననుఁగాన్ = నావలెనే - (నన్ను గాఁదలఁచి) విష్ణుపదవలగ్న !=ఆకాశమువంటి నడుము కలదానా ! (సూక్ష్మ మధ్యా !) గారవించి కొలువుమీ !

క. అని వర మిచ్చి మహీసుర, వనితన్ మున్నించి భక్తవత్సలుఁ డరిగెం
దననెలవునకు సుధారస,మునఁ గుముదినిఁ దేర్చియరుగు పూర్ణేందుఁ డనన్. 206

టీక. మహీసురవనితన్ = బ్రాహ్మణిని: సుధారసమునన్ = అమృతరసముచేత; కుముదినిన్ = కలువతీగను; తేర్చి = తేలించి; పూర్ణేందుఁడనన్ = చంద్రుఁడో యనునట్లుగా అలం. ఉత్ప్రేక్ష.

ఆ. అఁట సుశీలమగఁడు నరుదెంచి యొకకొన్ని, దివసములకు దొరలఁ దిరియు నాస
గోసి తనకులంబువాసియు వన్నెయుఁ, దలఁచుకొనుచుఁ దెలివి మొలకలెత్త. 207

టీక. దొరలన్ = ప్రభువులను; తిరియునాసన్ = యాచించు కోరికను; కోసి = విడిచి; మొలకలెత్తన్ = అంకురింపఁగా.

తే. అతనిఁ దమసొమ్ముచేసి మున్నాఁగియున్న
మోహాముఖులైన జ్ఞాతుల మూలఁ [2]ద్రోచి
సంహృతాసురులైన నిర్జరుల[3]కరణి
మది వివేకాదివర్గ మభ్యుదయ [4]మొందె. 208

టీక. తమసొమ్ముచేసి = తమహక్కుగా చేసి - స్వాధీనపఱచుకొని; మున్ను = మునుపు; ఆఁగియున్న = ఆక్రమించియున్న; మోహాముఖులైన = మోహాము మొదలుగాఁగల; జ్ఞాతులన్ = దాయాదులను - అంతశ్శత్రువులను; సంహృతాసురులు = సంహరింపఁబడిన (నశింపఁజేయఁబడిన) రాక్షసులు కలవారు; నిర్జరులకరణిన్ = దేవతలవలె; మదిన్ = మనస్సులో; వివేకాదివర్గము = వివేకము మొదలగు నుత్తమగుణముల సమూహము.

క. కోపంబు నాఁగి మిక్కిలి, పాపమునకు లోఁగి బుద్ధి పశ్చాత్తాపా
టోపశిఖిఁ గ్రాఁగి కరుణా, ద్వీపవతీలహరిఁ దోఁగి విప్రుఁడు మతియున్. 209

టీక. ఆఁగి = అణఁచి; లోఁగి = వెనుదీసి; పశ్చాత్తాపాటోపశిఖిన్ = పశ్చాత్తాపమను గొప్ప (ఆర్భాటము గల) అగ్నియందు; క్రాఁగి = పరితప్తమయి; కరుణాద్వీపవతీలహరిన్ = దయయనెడి నదీ ప్రవాహమునందు; తోఁగి = మునిఁగి. అలం. రూపకము.

---

1. చ. లో ఇదిలేదు. 2. చ. వైచి. 3. చ. కణిది. 4. క. మయ్యెం. టు. మొందె.

సీ. కాలీచపడ నిండ్లకడ కేగి వనరుచుండెడివాఁడు వైరాగ్యనిష్ఠుఁడయ్యెఁ
[1]గయ్యాలక్రచ్చయై కాలుద్రవ్వుచు సదా మండువాఁడతి[2]శాంతమహితుఁడయ్యెఁ
గసరి యొంగిలిచేతఁ గాకి[3]వ్రేయనివాఁడు సతతాన్నదానప్రశస్తుఁడయ్యె
బ్రహ్మకల్పముదాఁక బ్రతుకాసఁగడకట్టువాఁ డస్థిరముగ విశ్వముఁ దలంచెఁ
తే. బాటిగాఁ గొన [4]కల పద్మభవునినైన, నీరసముసేయువాఁడు వినీతుఁడయ్యె
నొరుల లచ్చికి [5]ముచ్చిరి యుడుకువాఁడు,సర్వసముఁడయ్యె విష్ణుప్రసాదమహిమ.

టీక. కాలు, ఈచవడక = కాళ్ళు కుంటుపోవునట్లు - కాళ్లరగిపోవునట్లు; ఇండ్లకడకుఁ = ఇతరులయిండ్లయొద్దకు; వనరుచుండెవాఁడు = దేవురించెడివాఁడు; వైరాగ్యనిష్ఠుఁడు = వైరాగ్యమున నియమము (ఆసక్తి) కలవాఁడు; కయ్యాలక్రచ్చ = జగడగొండి; కాలుద్రవ్వుచుఁ = జగడమునకు సిద్ధపడుచు; సదా = ఎల్లపుడును; మండువాఁడు = కోపించువాఁడు; అతిశాంతమహితుఁడు = గొప్పశాంతగుణముకలవాఁడు; కసరి = కోపించియైనను; కాకిఁ, వ్రేయనివాఁడు = కాకిని కొట్టనివాఁడు - [అనఁగా ఎంగిలిచేతితోఁగాకిని కొట్టినయెడల - ఆచేతికుండి రాలిన మెతుకులకుతిని కాకి బ్రతికిపోవునేమో యను సందేహముకలవాఁడనుట.] సతతాన్నదానప్రశస్తుఁడు = నిత్యమును అన్నదానముచేయుటచేత పేరుపొందినవాఁడు; బ్రహ్మకల్పముదాఁకఁ = ద్విపరార్ధపరిమితకాలాంతమువఱకును; బ్రతుకాసఁ = జీవించునాశను; కడగట్టువాఁడు = ఒప్పువాఁడు-తనజీవితము శాశ్వతమని యూహించువాఁడు; విశ్వముఁ = ప్రపంచమును; పాటిగాఁగొనక = లక్ష్యపెట్టక; పద్మభవునినైనఁ = బ్రహ్మను కూడ; నీరసముచేయువాఁడు = చులకగా చూచువాఁడు; వినీతుఁడు = వినమ్రుఁడు; లచ్చికిఁ = సంపదకు; ముచ్చిరి = దుఃఖపడి; ఉడుకువాఁడు = తపించువాఁడు - అసూయపడువాఁడు.

ఉ. పాళము మీఱు *పెద్దపెదపాళము[6]లై బలితంపుఁగాఁగులఁ
మూలుగుచున్నప్రాఁబసిఁడి ముంచి ధనార్థుల కిచ్చు; విష్ణుదే
వాలయ[7]సుప్రతిష్ఠలకునై [8]యొసఁగుఁ సతి కేల [9]నించు నా
నాలఘుకర్మనిర్మితికి నగ్రకులేంద్రుఁ డనుగ్రహంబునన్. 211

టీక. పాళముమీఱు = హద్దుమీఱిన; పెద్దపెద్దపాళములై = పెద్దపెద్ద కడ్డీలుగా నున్నవై; బలితంపుఁగాఁగులఁ = మిక్కిలి పెద్దవైన బొనలయందు; మూలుగుచున్న = స్థిరముగా - కదలకయున్న; ప్రాఁబసిఁడి = చాలకాలముక్రిందటి బంగారమును - లేక ధనమును; ముంచి = తీసి; ధనార్థులకుఁ = యాచకులకు; విష్ణుదేవాలయసుప్రతిష్ఠలకునై = దేవాలయములను నిర్మించి, అందు దేవతలను ప్రతిష్ఠచేయుటకయి; ఒసఁగుఁ = ఇచ్చును; అగ్రకులేంద్రుఁడు = బ్రాహ్మణశ్రేష్ఠుఁడు; నానాలఘుకర్మనిర్మితికిఁ = పెక్కు విధములగు పనులు జరుపుటకయి; సతికేలఁ = భార్యచేతిని; నించుఁ = నిండించును - ఆమెకప్పగించును.

క. ఆ యాలుమగలు విష్ణువ,రాయణులై పెక్కుగతుల వ్రతములు తఱితోఁ
జేయుచు నుండఁగ నఁట ని,శ్శ్రేయసపదమైనపాండరీకక్షోణిన్. 212

టీక. ఆలుమగలు = భార్యాభర్తలు; విష్ణుపరాయణులై = విష్ణువునెడ భక్తికలవారై; తఱితోఁ = సమయానుసారముగ; నిశ్శ్రేయసపదమైన = మోక్షస్థానమైన; పాండరీకక్షోణిఁ = పాండురంగక్షేత్రమున.

---

1. చ. కచ్చ. 2. క. శాంతి. శ. ర. శాంత. 3. క. వేయని. చ. కెయ్యని. ట. వ్రేయని. 4. క. కాచుకల. 5. చ. బచ్చెర్లి. *శ. ర. మీఱి బెద్ద 6. చ. లన్. 7. చ. ట. సం. 8. చ. యొసఁగఁ. 9. చ. నెంచు.

మ. యమరాడ్భూతశిఖావతంసము [1]చిరప్రాణంబు దూరప్రియా
గమశంసిస్ఫుటకాకలీకలన మేకప్రక్రియాపాత[2]వీ
క్షము శీతర్తు బలీయ మొక్కబలిభుగ్రాజంబు రాజిల్లు శ్రీ
రమణాగార పురోధరోత్థచలపత్రస్థూలశాఖాశిఖన్. 213

టీక. యమరాడ్భూతశిఖావతంసము = యమునిదూతలలో శ్రేష్ఠమయినదియు - యమదూత లకు తలమానికమైనదియు - [కాకి యరిష్టమగుటచే దానిని చూచువారికి చావుతప్పదని కవిభావము.] చిరప్రాణంబు = చాలకాలము జీవించునది; దూర.....కలనము = దూరప్రదేశమునందున్న యిష్ట జనుల రాకను తెలియఁజేయు స్పష్టమైన ధ్వనికలది; [వెుకటి టీకలో ఈ సమస్తపదము రెండు పద ములుగా విభజింపఁబడి "దూర.....శంసి - దూర = దూరమునందలి; ప్రియ = ఇష్టవస్తువుయొక్క; ఆగమ = రాకను; శంసి = కోరునది; స్ఫుటకాకలీకలనము - స్ఫుట = స్పష్టముగా వినఁబడెడి; కాకలీ= సన్ననికంఠస్వరముతోడ; కలనము = కూడినది" అని వ్రాయఁబడినది. ఈ వ్రాత సరికాదని చదువరు లెఱుఁగకపోరు.] కాకి యిటిపై వ్రాలి యరచినచో చుట్టములు వచ్చుచున్నారని ఆ యఱపు సూచించు చున్నదనుట ఎల్లరకు: దెలిసినవిషయమే గదా! ఏకప్రక్రియాపాతవీక్షము = ఒంటికంటిమాపుకలది; [పూర్వటీకలో ఇచట "ఏకక్రియాపాతదీక్షము" అను పాఠము గ్రహింపఁబడి "ఒకవిధమైన పాటు నందలి దీక్ష (నియమము) కలది" అని యర్థము వ్రాయఁబడుట సరికాదని గ్రహింపనగును] బలిభుగ్రా జంబు = బలిమెతుకులు తిని బ్రదుకునది - గొప్పకాకి; శ్రీరమణా.....శిఖన్ = శ్రీరమణాగార = విష్ణుదేవునిగుడియొక్క; పురోధరోత్థ = ఎదుటనున్న స్థలముపై పుట్టిన; చలపత్ర = రావిచెట్టుయొక్క; స్థూలశాఖాశిఖన్ = లావుపాటి కొమ్మచివఱను, రాజిల్లున్ = ప్రకాశించెను. అలం. పరికరము.

శా. తాతల్తండ్రులు మామలల్లుఁడను ముత్తాతల్ సహాయుల్ సహా
శ్రోతల్ భ్రాతలు సేవకుల్ హితులు మిత్రుల్ పుత్త్ర లోలిం దివా
భీతాభీతములై తనుం గొలువఁగాఁ బె[4]న్మూఁకలై వాయస
వ్రాత[5]శ్రేష్ఠము గ్రాలు రేలు పగలున్ బ్రాంతాగమాంతంబులన్. 214

టీక. సహశ్రోతల్ = సహాధ్యాయులు; ఓలిన్ = క్రమముగా; దివాభీత+అభీతములై = గ్రుడ్లగూబలకు భయపడనివయి; పెన్మూఁకలై = పెద్దగుంపుగా కూడినవయి; తనున్, కొలువఁగా; వాయస వ్రాతశ్రేష్ఠము=కాకులలో ఉత్తమమైనది; ప్రాంతాగమాంతంబులన్ =సమీపవృక్షముల చివఱిభాగము (కొనలందు; రేలుపవలున్ = రాత్రింబగళ్లు; క్రాలున్ = ప్రకాశించును - ఒప్పును.

చ. అది యొకనాఁడు విట్ఠలగృహాంగణభూబలిపీఠవర్తులౌ
మెదుకులు మేయఁ గన్నిడి యమేయగతిన్ బరవన్ దదాయత
చ్ఛదభవభూరిమారుతవశంబున నయ్యెడ ధూళివోవ న
భ్యుదితములయ్యె బాన గుడి యూడ్చినఁ గల్గు నగణ్యపుణ్యముల్. 215

టీక. విట్ఠల...వర్తులౌ = పాండురంగని దేవాలయపు వాకిటనున్న బలిపీఠముపయినున్నవైన; అమేయగతిన్ = శీఘ్రగమనమున; పఱవన్ = ఎగురఁగా; తదాయతచ్ఛదభవభూరిమారుతవశంబునన్ = దాని వెడలై ఎగయుటకు లవలన పుట్టిన పెద్ద గాలివలన; అయ్యెడన్ = ఆచోట; ధూళివోవన్ = దుమ్ము (లేకుండ)పోఁగా; దానన్ = ఆకారణమువలన; అగణ్య పుణ్యముల్ = లెక్కింపరాని పుణ్యములు; అభ్యుదితములు = కలిగినవి; అయ్యెన్.

---

1. చ. నిరప్రాణంబు. 2. క. దీక్షము. చ. ట. వీక్షము. 3. చ. ట. లల్లుఁడులు. 4. చ. ట. న్మూకయై. 5. చ శ్రేష్ఠులు.

వ. ఇట్లుతర్క్యతోపపన్నంబగు పన్నగశయనసదన సమ్మార్జన సముదితసుకృతపరిపాకం
బునఁ గాకంబు నతిలోకం బయ్యె వినుము. 216

టీక. అతర్క్యతోపపన్నంబు = అనుకొనకుండ తటస్థించినది; పన్నగ.....పరిపాకంబునన్ = శ్రీవిష్ణుని దేవాలయమును ఊడ్చుటవలన కలిగిన పుణ్యమునకు ఫలముగ; అతిలోకంబు = లోకోత్తరమైనది - గొప్పది.

క. కలహంస మొకటి యదుకుల, కులహంసముగుడిఁ జరించుఁ గుసుమాయుధకీ
ర్తిలతాగుచ్ఛముకైవడి, జలరుహసంభవమరాళసంకాశగతిన్. 217

టీక. యదుకులకులహంసముగుడిన్ = యాదవకులమున ఉత్తముఁడగు శ్రీకృష్ణుని దేవాలయమున; కుసుమా.....కైవడిన్ =మన్మథునికీర్తి యను లతకు పూవుగుత్తివలెను; జల.....గతిన్ = బ్రహ్మవాహనమైన హంసపోలికను; చరించున్ = తిరుగును. అలం. ఉపమ.

వ. ఇట్లు వర్తించి వర్తించి. 218

టీక. వర్తించి = సంచరించి.

మ. కుతుకం బింకక కుంకుమద్రవమిళద్గోరోచనాపంకని
ర్మితపత్రాంకకలంకితాంబుధికుమారీహారివక్షోరుహా
ద్వితయాస్ఫాలనలాలనోచితపయోవిస్ఫారికాసారసం
తతి నా నీడభవంబు క్రీడ సలుపున్ తద్దివ్యధామంబునన్. 219

టీక. కుతుకంబు = ఉత్సాహము; ఇంకక = తగ్గక; ఆ నీడభవంబు = గూటిలోపుట్టు ఆ హంస; కుంకుమ.....సంతతిన్ - కుంకుమద్రవ = ద్రవరూపమైన కుంకుమతో; మిళత్ = కూడుచున్న; గోరోచనాపంక = ముద్దగా నున్న గోరోచనముచే; నిర్మిత = కూర్పఁబడిన; పత్రాంక = మకరికాపత్ర చిహ్నములచే; కలంకిత = కలంకముకలవిగా - మలినములుగా చేయఁబడిన; అంబుధికుమారీ, హరి, వక్షోరుహద్వితయ = లక్ష్మీదేవియొక్క మనోహరమైన రెండు కుచములయొక్కయు; ఆస్ఫాలనలాలనా= చఱచుటయొక్క విలాసమునకు; ఉచిత=తగిన; పయోవిస్ఫార = ఎక్కువైన నీటితోఁగూడిన; కాసార సంతతిన్ = సరస్సుల సమూహమునందు; తద్దివ్యధామంబునన్ =ఆ పుణ్యస్థలమునందు; ['ఆ దేవాలయమున' అని పూర్వటీక.] క్రీడ సలుపున్ = విహరించును.

ఆ క్షేత్రమునఁ గల సరస్సులలో పాండురంగని దేవేరియగు లక్ష్మీదేవి జలక్రీడలాడుచుండును; ఆమె నీటిలో మునిఁగి తేలుచున్నపుడు అలలవలన ఆ నీరు ఆమెవక్షోజములను చఱచుచున్నట్లుండును. ఆమె తన స్తనములపయి కుంకుమతో కలిపిన గోరోచనముచే మకరికాదుల చిత్రములను చిత్రించుటచే స్నానసమయమున అవి కరఁగి నీటిలో కలియుటచే ఆ నీరు పంకిలమై మనోహరముగ నున్నది; అట్టి గొప్ప సరస్సులందు ఆ హంస విహరించుచు ఆనందించుచుండెనని భావము. అలం. ఉదాత్తము.

సీ, మొన రెండుగాఁగఁ ద్రెవ్విన విద్రుమద్రుకందము నేలు ముక్కునఁ దడవి తడవి
[1]మొగి విచ్చు పసిఁడిగేదఁగిఱేకుగమి మించు విశదచ్ఛ[2]మ్ముల విచ్చివిచ్చి
నగుమొగంబుల దాసనపుఁ గ్రొవ్వీరులనవ్వుచిగురాకు నడుగులఁ జిమ్మి చిమ్మి
నిద్దంపుఁబండువెన్నెలగుత్తి కడకొత్తి మలయుమైముంపులఁ గలఁచి కలఁచి

---

1. క. మొగ. చ. శ. ర. మొగి. 2. క. ములను. శ. ర. మ్ముల.

తే. శార్ఙ్గసౌధప్రఘూణకాసారసార
సారసామోదమేదురవారిఁ దేలి
వచ్చి యా యంచ గుడిలోనఁ జొచ్చె నొక్క
నాఁడు పవలింటి [1]బీఱెండ వేఁడి దలఁకి. 220

టీక. ఆ యంచ, ఒక్కనాఁడు, మొన = చివఱిభాగము; రెండుగాఁగఁ, త్రెవ్విన = రెండుగా చీలిన; విద్రున్నద్రుకందమును. ఏలు = పగడపువృక్షముయొక్క దుంపను, పాలించు - అనఁగా చివఱి రెండుగా చీలిన పగడపుదుంపవలెనున్న; ముక్కునఁ = ముక్కుతో; మొగిచ్చు = మొత్తముగా విరిసిన; ['మొగచ్చు = ముఖభాగము విరియునట్టి'అని పూర్వటీక.] పసిఁడిగేదఁగిఱేకుగమిఁ = బంగారువన్నెకల మొగలిఱేకులగుంపును; మించు = అతిశయించు; విశదచ్ఛదమ్ములఁ = అందమైన ఱెక్కలను; విద్రిచి, విద్రిచి = విదలించి, విదలించి; నగుమొగంబుల = బాగుగా వికసించిన; నిద్దంపు= నునుపైన - తేటయైన; వెన్నెలగుత్తి=వెన్నెలగుంపును; కడకొత్తి = త్రోసివేసి; మలయు = విజృంభించు; మైఁ = దేహమును; ముంపులఁ = మునుఁగుటలచే; కలచి = చలింపఁజేసి; శార్ఙ్గి.....వారిఁ = విష్ణుదేవుని దేవాలయపుమొగసాలయందలి కొలనిలోని చక్కని కమలముల పరిమళములతోఁగూడిన నీటియందు; పవలింటిబీఱెండవేఁడిఁ = మధ్యాహ్నపు మిక్కుటపుటెండయొక్కవేఁడిమిచే; తలఁకి = భయపడి. అలం. ఉపమ, స్వభావోక్తి.

క. అది తనదేహం బచ్చట, విదలింపం బక్షసలిలవిప్రుషములచేఁ
జొదు కొదవించుచు గాడ్పులు, పొదవెట్టు [2]రజోవికారములు దూరముగన్.

టీక. పక్షసలిలవిప్రుషములచేఁ = ఱెక్కలవలని నీటితుంపరలచే; చొదుకు, ఒదవించుచుఁ = చలిని, పుట్టించుచు; గాడ్పులు = గాలులు; రజోవికారములు, దూరముగఁ =దుమ్ముయొక్క వ్యాపించుటలు దూరము; అగునట్లుగా; పొదపెట్టుఁ = కలిగించును - చేయును. ['పొదపెట్టు = కలుగఁజేయునట్టి' అని పూర్వటీక. ఈ టీకను గ్రహించుచో క్రియాపదము లుప్తమైపోవుచున్నది.]

తే. సలిఁఖగమున కేతదాచరణమునన,గలిగె నాకస్మికంబుగఁ గంబుపాణి
గర్భగేహోపలేపసంస్కారసార,సుకృత పరిపాక నిరపాయశోభనంబు. 222

టీక. సలిలఖగమునకుఁ = నీటిపక్షికి - హంసకు; ఏతదాచరణమునన = ఇట్లు చేయఁటచేతనే-ఱెక్కలనీటితుంపరను విదలించినమాత్రమున; కంబుపాణి.....శోభనంబు - కంబుపాణి = శ్రీకృష్ణునియొక్క; గర్భగేహ = గర్భాలయముయొక్క; ఉపలేపసంస్కార = అలుకుటవలని; సార = మేలైన; సుకృతపరిపాక = పుణ్యఫలమువలన; నిరపాయశోభనంబు = అపాయము లేని - నశింపని - శుభము; కలిగెఁ = లభించెను.

క. శుక మొకటి చంచుజితకిం,శుకమై హరిహయశరాససురుచిరవపురం
శుకమై కుసుమాకరకిం,శుక [3]మానందమున నందసుతు గుడిఁ బెరుగున్. 223

టీక. శుకము, ఒకటి = ఒక్కచిలుక; చుంచుజితకింశుకమై = ముక్కుచే జయింపఁబడిన మోదుగుమొగ్గకలదయి - మోదుగుమొగ్గవంటి యెఱ్ఱని ముక్కు కలదయి; హరిహయశరాస, సురుచిర, వపురంశుకమై=ఇంద్రధనుస్సునలె, చక్కని; శరీరముయొక్క, కాంతులు కలదయి; కుసుమాకరకింశుకము= వసంతఋతువునకు మోదుగు అయినది–ప్రధానమయినదనులు; నందసుతుగుడిఁ = పాండురంగని దేవాలయమున; పెరుగున్. అలం. ఉపమ, రూపకము.

---

1. చ. ట. పేరెండ. 2. చ. కపో. 3. చ. ట. మను పేరెసఁగనంద.

చ. అలమి త్రిలోకముల్ గెలుచు న[1]త్తఱి తేరువహించు [2]తోడిచి
ల్కలు దగదొట్టి ముందటికి [3]లాగకయుండినఁ దాన తద్భరం
బెలమి వహింప మెచ్చి మరుఁ డిచ్చు మణీమయమాలికాత్రయిన్
గళమునఁ [3]దాల్చుఁ జిత్రశుకనాథుఁడు రేఖలపేర నిచ్చలున్. 224

టీక. ఆలమి = ఆక్రమించి; త్రిలోకముల్ = ముజ్జగములను; గెలుచునత్తఱి = గెలుచునట్టి యా సమయమున; తేరు, వహించు = రథమునులాగుచున్న; దగ, దొట్టి = దప్పిపొందినవయి; తాన = తానే-ఈచిలుకయే; తద్భరంబు=ఆరథముబరువును; ఎలమిన్ =ప్రీతితో; వహింపన్ = మోయఁగా;మెచ్చి =మొనియాడి; మరుఁడు=మన్మథుడు; ఇచ్చు=బహూకరించునట్టి; మణీమయమాలికాత్రయిన్ = మూఁడు మణిహారములను; చిత్రశుకనాథుఁడు = రంగురంగుల - వన్నెలచిలుక; గళమునన్ = మెడయందు; రేఖలపేరన్ =రేఖలనెపమున; నిచ్చలున్ = శాశ్వతముగ; తాల్చున్ =ధరించును. అలం. అపహ్నుతి.

క. కీర మది యొక్క హరి పరి,చారిక చేరిక వసించుఁ జదివింపఁగ మే
పాసి యొసగ భవనమా,ర్జారాదులపలనఁ దన్ను సంరక్షింపన్. 225

టీక. కీరము = చిలుక; హరిపరిచారికచేరికన్ = విష్ణుభక్తురాలిచనవున; మేపు = ఆహారము-తిండి; భవనమార్జారాదులవలనన్ = పెంపుడుపిల్లి మొదలగువానివలన.

క. దేవాలయమునఁ గొన్ని,నిజావాసమునందుఁ గొన్నియహాము[5]లు దగఁ బై
చే వదలక పాటించుచుఁ, బూవుంబలెఁ బువ్వుఁబోఁడి పులుఁగుం బ్రోచున్. 226

టీక. నిజావాసమునందున్ = తన గృహమున; అహాములు = దినములు; చేవదలక = విడువక; పాటించుచున్ = గమనించుచు; పులుగున్ = పక్షిని - చిలుకను.

మ. పసుపార్చుం దడియొత్తు నెండసెకఁ గంపం బొగి మై దువ్వుచున్
వసయున్ వెన్నయు మేపు మేపు నొసఁగున్ వల్లించు శ్రీరామనా
మసుధామాధురిసాధురీతి [6]గుచకుంభస్థాయిగాఁ జేయుచున్
బిసపుష్పప్రియవాసరాగమములన్ బింబోష్ఠి రాచిల్కకున్. 227

టీక. పసుపార్చున్ = పసుపుపూసి, స్నానముచేయించును; ఎండసెకన్ = ఎండవలని వేడిమి చేతన్; కంపంబు = చలివలనఁగలిగిన వణకును! ఒగి = ఆపి - పొఁగొట్టి; మేపున్ = ఆహారమును; మేపున్ = తినిపించును. శ్రీరామనామసుధామాధురిన్ = శ్రీరామనామాకృతమాధుర్యమును; వల్లించున్ = తెలుపును - బోధించును; బిసపుష్పప్రియవాసరాగమములన్ = వసంతర్తుదినములు ప్రవేశింపఁగా; బింబోష్ఠి = దొండపండువంటి పెదవికల వనిత - ఆ హరిదాసి.

తే. కనకమణిపంజరంబుల నునిచి యునిచి
చక్కెఱయు నుక్కెఱయు [6]సారె గ్రుక్కి క్రుక్కి
యొఱపుఁ బలుకులు పలుమాఱు గఱపి కఱపి
కలికి చిలుకలకొలికి రాచిలుకఁ బెనుచు. 228

టీక. కనకమణిపంజరంబులన్ = మణులు తాపిన బంగారు పంజరములందు; ఉక్కెఱయున్ = బెల్లపుభక్ష్యమును; సారె = మాటిమాటికిని; ఒఱపుఁబలుకులు = చక్కనిమాటలను; కఱపి = బోధించి; కలికిచిలుకలరాలికి = ముద్దుగుమ్మ యయిన ఆ హరిదాసి.

---

1. చ. త్తతి. 2. క. దోడి. 3. చ. లొగక. 4. క. దాల్చు చిత్ర. 5. చ. ట. లరుగఁబై. 6. క. తికుచ. . చ. డాలం

మ. కలహంసోపమయానఁ [1]జక్రకుచఁ [2]బ్రేంఖత్ఖంజరీటాక్షిఁ గో
కిలసారస్వర బర్హ్మబర్హ్మచికురం గీర్ప్రియాలాపఁ దో
య్యలిఁ జాలక మరిగెఁ శుకం బది [3]గరీయఃప్రేమ గావించుచున్
బులుగుం బొందున నంది పొందినగతిఁ బొత్తొత్తులఁ హత్తుచున్. 229

టీక. శుకంబు, అది = ఆ చిలుక; గరీయఃప్రేమ = ఎక్కువ అనురాగమును; కావించుచున్ = కూర్చుచు; కలహంసోపమయానన్ = హంససదృకలవంటి నడకలు కలదానిని; చక్రకుచన్ = చక్ర వాకములవలె గుండ్రనైన కుచములు కలదానిని; ప్రేంఖత్ ఖంజరీటాక్షిన్ = తిరుగుచున్న - కాటుక పిట్టవంటి (నల్లనైన) కన్నులు కలదానిని; కోకిలసారస్వరన్ = కోకిలమువంటి మధురమైన కంఠస్వరము కలదానిని; బర్హ్మబర్హ్మచికురన్ = నెమలిపించెమువంటి చక్కని జుట్టుకలదానిని; కీర్ప్రియాలాపన్ = చిలుకవలె చక్కగా మాటాడుదానిని; తొయ్యలిన్ = స్త్రీని - హరిదాసిని; పులుఁగుంబొందునన్ = పక్షియొక్క చేరికను; అంది, పొందినగతిన్ = అరమరలేక యున్నట్లుగా; పొత్తొత్తులన్, హత్తుచున్ = ఎక్కువ చేరిక, చనవులు కలిగినదయి అనుట; చాలన్, మరిగెన్ = ఎక్కువగా ప్రేమించి వెంట నంటెను.[పయివర్ణనమునుబట్టి హరిదాసియందు పక్షిసామాన్యగుణములే యుండుటవలన, ఆమె యొక వింతపక్షియే యని భావించి, బెదరు లేక చిలుక ఆమెతో కలిసిమెలిసి, ఆమెను విడువకుండెనని భావము.] పయి వర్ణనమునను, పద్యమునఁగల 'శుక' పదమువలనను ఇట్టి చక్కని యువతిని జూచిన, ఇంద్రియనిగ్రహమున గొప్ప పేరు పడసిన శుకుఁడు (మహర్షి) కూడ ఆమెను మోహింపవలసియుండు నని వ్యంగ్యము. అలం. పరికరము.

తే. ఆ శుకద్విజరాజున కంతఁ గొంత,కాల మురుగంగ నొకనాఁడు కలిగె బంధ
మోక్షి ; మాకస్మికం బనిర్వ్యక్తికలిమి,యాశుకద్విజరాజున కద్భుతంబె ! 230

టీక. ఆ శుకద్విజరాజునన్ = ఉత్తమమైన ఆ చిలుకకు; బంధమోక్షిము = పంజరమునుండి విడుదల; ఆకస్మికంబు = అనుకొనకుండఁగ - తటాలున; శుకద్విజరాజునకున్ = శుకుఁడనెడి బ్రాహ్మణ శ్రేష్ఠునకు - మహర్షి కి; నిర్వ్యక్తికలిమి = మోక్షసంపద; అద్భుతంబె? = ఆశ్చర్యముకాదు.

సీ. జనియించెనొకొక్క పచ్చనిమొల్క యను బుద్ధి గ్రుచ్చిన పచ్చలకొమరువలన
సమకూరెనొకొక్క దాడిమఫలోద్భవబీజమతి పద్మరాగసామగ్రివలనఁ
బొడకట్టెనొకొక్క [4]జంబుఫలంబు లను మనోభ్రమ మింద్రనీల విభ్రమమువలనఁ
దోఁచెంచెనొకొక్క మధూకపుష్పము లను నాస హర్యంజిముక్తమలవలన
తే. [5]దాసి యటువెట్టి [6]పసుపాడఁ దలఁగి చనుడు
[7]బరణిమాఁకుట నెలకొన్న బన్నసరముఁ
గనుచికొనిపోయెఁ జిల్క ప్రగల్భవిటుఁడు
బాలికామానసముఁగొను [8]పగిది నఫుడు. 231

టీక. గ్రుచ్చిన = కూర్చిన; పచ్చలకొమరువలనన్ = పచ్చల కాంతివలన; పచ్చనిమొల్క యను బుద్ధి = పచ్చని మొలక యను భ్రాంతి; జనియించెనొకొక్క! = కలిగినదో, యేమో! దాడిమ ఫలోద్భవబీజమతి = దానిమ్మగింజలనెడి భ్రాంతి; సమకూరెనొకొక్క; = కలిగినదో, యేమో! పొడకట్టెనొకొక్క! = కలిగెనేమో! మధూకపుష్పము లను, నాస = ఇప్పపుప్పాలనెడి ఆశ - భ్రాంతి; తోఁచెంచె

---

1. క. చక్ర. 2. క. ప్రేంఖ. 3. క. మహీయఃప్రేమ. చ. గరీయఃప్రేమ. 4. క. జంబూఫలంబును. శ. ర. జంబుఫలంబులను. 5. క. దాది. శ. ర. దాసి. 6. చ. వంటి. 7. చ. భరణి. 8. చ. పగుది.

నొక్కా!=కలిగెనేమో! అటుపెట్టి=అక్కడ, దూరముగా ఉంచి; తలఁగిచనుడున్=తొలఁగి, వెళ్లఁగా; బన్నసరమున్ = రత్నాలహారమును (నానావిధరత్నములనుగూర్చిన హారమును) ప్రగల్భవిటుఁడు = నేర్పరియైన సరసుఁడు; బాలికామానసమున్ = యువతియొక్క మనస్సును; కొనుపగిదిన్ = హరించి, వెడలిపోవునట్లు; చిక్కా; కఱచికొనిపోయెన్. అలం. ఉపమ, ఉత్ప్రేక్ష.

క. బారాదిసొమ్ము లుండఁగ, హారమునే కొనుచుఁ జనియె నండజము ప్రియం
బారఁగ ఫలకాముకు లగు, వారలు గుణవత్ప్రసక్తి వదల విడుతురే? 232

టీక. బారాదిసొమ్ములు = లెక్కలేనన్ని నగలు; అండజము = పక్షి - చిలుక; ప్రియంబారఁగన్ = ప్రియముతో; ఫలకాముకులగువారలు = ఫలమును గోరువారు; గుణవత్ప్రసక్తిన్ = మంచి గుణములు కలవారి సంబంధమును; (చిలుకవిషయమున - క్రాఁటితోఁగల సంబంధమునను) - హారమున రత్నములు దారముతో కూర్చఁబడినవనుట.) అలం. అర్థాంతరన్యాసము.

క. ఆ ధవళకిరణముఖికి న, సాధుశుకాచరణ మపు డసహ్యం బయ్యెన్
గోధుకకృతిసతికి మనో, బాధకమగు కృష్ణధూర్తబాల్యముఁబోలెన్. 233

టీక. ఆ; ధవళకిరణముఖికిన్ = చంద్రునివంటి ముఖము కల ఆ హరిదాసికి; అసాధుశుకాచరణము = ఆ చెడ్డచిలుక చేసిన పని; గోధుకకృతిసతికిన్ = గోపికాస్త్రీకి; మనోబాధకమగు = మనస్సును బాధించునట్టి; కృష్ణధూర్తబాల్యమువోలెన్ = ధూర్తుఁడగు కృష్ణుని చిన్నతనమువలెను; అసహ్యంబు = ఓర్వరానిది - బాధ కలిగించునది; అయ్యెన్. అలం. ఉపమ.

మ. కటిఁ జేలార్ధముచుట్టి, చిక్కనది వేగంజుట్టి పాలిండ్లమీఁ
దట సంధించుచు నార్ద్రదేహలత మాద్యద్వర్ణధారావల
త్తటిదాకారముఁ జూపఁ దోపికొనుచున్ ధమ్మిల్లబంధంబు ముం
గిటికిన్ సుస్తని వచ్చె గోస్తనహారక్రగ్రహావ్యగ్రయై. 234

టీక. కటిన్ = నడుమును; చేలార్ధము = సగముచీర; పాలిండ్లమీఁదటన్ = స్తనములపైగా-అవి కనబడకుండునట్లు; సంధించుచున్ = కూర్చుచు - సరిచేయుచు; ఆర్ద్రదేహలత = (స్నానము చేయుటచే) తడిసిన, తీగవంటి (సన్నని) దేహము; మాద్య.....కారమున్ = దట్టమైన వర్ణధారలచే చుట్టుకొనఁబడిన మెఱుపుయొక్క ఆకారమును; [ఆమె మెఱుపువలెను, ధరించిన చీర వర్ణధారలవలెను ఉన్నవనుట.] ధమ్మిల్లబంధంబు, దోపికొనుచున్ = జుట్టు ముడివేసికొనుచు; ముంగిటికిన్ = ఇంటిముందు భాగమునకు - ఇంటిమొగసాలకు; గోస్తన.....వ్యగ్రయై = రత్నహారమును ఎత్తుకొనిపోవుచున్న చిలుకను పట్టుకొనుటయందు తొందరపాటు కలదై; సుస్తని = చక్కనచన్నులు కల యా పడఁతి; వచ్చెన్. అలం. ఉపమ, స్వభావోక్తి.

తే. వర్ణధారావశేషాన్వవాయయుక్తి, వాయువశమునఁ దెరలు మువ్వన్నె విల్లు
వేడ్క వెన్నాడుశశివోలె వెలఁది చాప,లమునసరమాహరించు కీరముఁదవులుచు. 235

టీక. వర్ణ...యుక్తిన్ = వర్ణము ధారలుగా కురవఁగా మిగిలియున్న (నీటితుంపరల) గుంపుకూడికచే; తెరలు = బయలువెడలిన; మువ్వన్నెవిల్లు = ఇంద్రధనుస్సును; శశివోలెన్ = చంద్రునివలెను - చంద్రుఁడు వెంటనంటినట్లుగా; వెలది = చాన; చాపలమునన్ = భ్రమచేత; సరము, ఆహరించు = హారమును ఎత్తుకొనిపోవునట్టి; తవులుచున్ = వెంబడించుచు; వేడ్కన్; వెన్నాడున్ = వెంటదఱుమును. అలం. ఉపమ.

---

1. క. బారయ. చ. బె రసి. శ. ర. బారఁగ. 2. క. మేనం. చ. ట. వేగం. 3. క. ద్రోసి. ట. దోపి. 4. చ. ట. వ్యగ్రమై. 5. చ. విల్లు. 6. క. శుక. చ. ట. కీర.

మ. గుహమాతృస్ఫటికాక్షసూత్రము సితేక్షుచ్ఛేదగుచ్ఛచ్ఛటా
స్పృహాఁ గైకొన్నశుకంబొ [1]యేయుఱుతఱిక్ జీరాడుపూవాఁగెతో
బహిరుడ్డీనత నొడ్డి నిల్చు రతిరాట్పుట్టాశ్వమో నాఁగ న
మ్మహిళావిభ్రమకీర మొప్పు ముఖసీమాగామిముక్తాళియై 236

టీక. అమ్మహిళావిభ్రమకీరము = ఆ హరిదాసియొక్క పెంపుమిలుక; ఏమఱుతఱిక్ ; గుహమాతృస్ఫటికాక్షసూత్రముక్ = పార్వతీదేవియొక్క స్ఫటికముల జపమాలను; సితేక్షు...స్పృహాక్ = తెల్లచెఱకుతుకలగుదెలయొక్క సమూహమును భ్రాంతిచే; ["సమూహమునందలి యపేక్షచేత"ని పూర్వటీక.] కైకొన్న, శుకంబొ = గ్రహించిన చిలుకా యేమి, యిది? జీరాడుపూవాఁగెతోక్ = వ్రేలాడుచున్న పూవులగుత్తితో; బహిరుడ్డీనతక్ = బయట ఎగురుటయందు; ఒడ్డి = పందెమువేసి; రతిరాట్పుట్టాశ్వమో = మన్మథుని వాహనరాజమగు చిలుకయో; నాఁగక్ = అనునట్లుగా; ముఖ... ళియై = ముక్కునఁ గఱచుకొనిన ముత్యాలహారముకలదయి; ఒప్పుక్ = ప్రకాశించును. ['అమ్మహిళా విభ్రమకీరము = ఆ యాఁడువారి వినోదపుఁజిలుక' అని పూర్వటీక.] అలం. ఉత్ప్రేక్ష.

వ. ఈ చందంబునఁ గందర్పస్యందనంబు వినిందితుం డన మందమంద ప్రచారంబును, మలిమ్లుచుండన దుర్గమప్రవేశనిపుణంబు, నవివేకి యన శిథిలీకృతస్వాపక్షంబును, దనుజ గృహీతజనకజ యన రామానుసరణసముచితంబునునై యున్మత్తపోలికం జంచుచుంబి లలంతికావ్యాజంబున లాలఁగ్రక్కుచుఁ, బుష్పవద్బింబంబు విధంబున శరీరప్రభాదంభంబున నంబోధరంబులచేతం గప్పఁబడుచు, యోగిబాగున విచ్ఛిన్నచరణశృంఖలాచ్ఛలనంబునఁ బాశచ్ఛేదంబుసేయుచుఁ, బరవధూపయోధరంబుపగిదిఁ బట్టరాక, నీతివిదుహృదయంబుగతి దూరదర్శనయోగ్యంబై, కరువలి మురువునం బొడమి యడంగుచు, బరబ్రహ్మంబు చాడ్పున నగోచరం బయ్యును దదీయమాయావిలసితంబునె [4]సకలంబను నిజప్రతిభాసంబున యాథార్థ్యభూమిక నభినయిం[5]చుచు, శశాంకశిలాసౌధవిటంకంబులను నుంకువగొన్నతతి శరన్మేఘవళంవదంబగు [6]సుధాశీర [7]శరాసనశకలంబన మెలంగుచు, నంతరిక్షమహోల్లంఘనకు [8]నతౌమ[9]చంచూపుట ప్రవాళఖండప్రభాహిండనంబునం దొరలి సఫలవిటపలక్ష్మినావహిం[10]చుచుఁ, బ్రమాకవిగళితంబగు నగవిరోధికొలువు వీనన [11]యచ్చరల పచ్చలకడియంబువడువున నిరాలంబనస్థలంబునం బలుమఱు [12]చక్రచంక్రమణచమత్కారంబు సూపుచు, సమీపారామశ్యామలపలాశపటలగర్భంబునందు ముకుందవిగ్రహంబునందు భక్తిసమగ్రుండగు పురుషశ్రేష్ఠుం డనుంబోలె నేర్పఱు పరాక డింపుచు, నందంద జాతిపులుఁగులు మనుజగంధధుంధరం బగుటకు జగడంబు దిగిచినం గినిసి విస్మృమరతనూరుహాదంతుక[13]కపోలాంతరంబును, విషూచ్యనవికృతవీక్షణంబునై క్షణంబు మణివలయవలయితంబగు రతియువతి

1. చ. యేవరు. 2. చ. డనంగా. 3. చ. చుంబిత. 4. క. బుసునైసకలంబును. చ. ట. నెసకంబున. 5. చ. పుచు. 6. క. శునా. సూర్యా. సునా. 7. క. శిలా. చ. ట. శరాసన. 8. క. నఖామ. చ. నఖామ. 9. క. చంచు. చ. చుంచూ. 10. చ. పుచు. 11. చ. యచ్చల. 12. చ. జక్ర. 13. చ. ట. కపోలాంత్రంబును.

ముఁజేతిరీతిం జెలువడరు మెఱ నిగిడించి మగుడఁబడి కాఁపుప్రకారవికారస్వరం
బుగ వాని నిరాకరిం[1]చుచుఁ బటిచు నప్పటిచుఁఱిలుక [2]కలిగినయదివోలె
నయ్యన్ను వెన్నాడం [3]బెన్నాటకంబై బోటిక త్తియ లుత్తుంగకుచోత్సంగసంగత
కురంగలాంఛనకళావలోకనంబున ముసిముసినగవు [4]లెగయ గోరువంక కాన
వచ్చెంగాని కీరంబు దూరం బయ్యెఁగదే యని గర్భోక్తివై దర్భింగూడి
యాఁపుచు బాఁపుచుఁ [5]బంజరంబుచు, జిలుకచాలుతెరయుచు చేరికచేసి యెల
యింప నలయించుచు, నడిఱొక్కగ్రిక్కఱించుచు నొక్కయెడం గాలువొడిచి
ముక్కున నక్కంతహారతరళంబు నొక్కుచుఁ 'జిక్కిం జిక్కి నిక్కడ నిక్కడ
నక్క యక్క' యని చేటికానికరంబు [6]పొలసిన పులుఁగెఱింగి మెఱుంగు[7] మెఱసి
తొలంగిన తెఱంగున డాయ వచ్చి[8]నట్లున మాయంబగు మాయ[9] లేఁటిపాటిఁ
బోవంబోవ దూరంబగుచు నుండునెండమావులమాడ్క దివియ[10]వచ్చుట నటించి
ముగ్ధలోనిరాయిసోయగంబున నొక్కింతవడి పట్టునడుపు పచరించి, ప్రచుర
యంబున ఖచరపుర[11] ప్రాసాదంబులు మోహం బూఁపున నెగసి తిరిగి [12]పెఱతెరు
వునం బఱతెంచి పాండురంగాయతనంబు [13]మధ్యరంగంబు చొచ్చి యచ్చట
నిచ్చం దనయిచ్చనుండు దండియంబుపై [14]వ్రాల నిచ్చట. 237

టీక. ఈ చందంబునన్ = ఈ రీతిని; కందర్పస్యందనంబు = మన్మథునికి రథమైన చిలుక; వినిందితుండనన్ = మిక్కిలి నిందింపఁబడిన జనునివలె; మందమంద ప్రచారంబును = మెల్లమెల్లని నడకలు గలదియుం [వినిందితుఁడు కూడ ఇతరులముఖము చూడలేక జాకుచు మెల్లమెల్లగనే నడచుట స్వభావము.] మలిమ్లుచుండనన్ = దొంగపోలిక; దుర్గమప్రవేశనిపుణంబు = చేర శక్యముకాని ప్రదేశములను ప్రవేశించు నేర్పుకలది; [దొంగకూడ అసాధ్యములగు చోటులకు పోయి దొంగిలించుట స్వభావము.] అవివేకి యనన్ = తెలివిలేనివానిపోలిక; శిథిలీకృతస్వపక్షంబు = సడలఁజేయఁబడిన తన పక్షకలది; [అవివేకి తనతెలివిలేమిచే తనపక్షముకారికుండి విడిపోవుట సంభవించుచుండును.] దనుజగృహీత = రాక్షసునిచే (రావణునిచే) కొనిపోఁబడిన; జనకజ యనన్ = సీతాదేవివలె; రామానుసరణసముచితంబును=(చిలుకపక్షమున స్త్రీచేత అనుసరింపఁబడుటకు తగినదియుం - (సీతపక్షమున) రాముని చే అనుసరింపఁబడుటకు తగినదియుం-[పూర్వటీకలో "శ్రీరాముని ననుసరించుటకు" అనిమాత్రము కలదు.]ఉన్మత్తపోలికన్ = పిచ్చివానిరీతిని; చంచు...ంబునన్ = ముక్కున గఱచుకొన్నహారమను నెపమున; లాలగ్రక్కుచున్ = చొంగలు కార్చుచు; పుష్పవద్బింబంబువిధంబునన్ = సూర్య, చంద్రుల మండలములవలె; శరీరప్రభాదంభంబున్ = శరీరపుకాంతియను నెపమున; యోగిబాగునన్ = యోగివిధమున; విచ్ఛిన్నచరణశృంఖలాచ్ఛలంబునన్ = తెగిపోయిన కాళ్లసంకెలలను నెపముచేత; (ఇది చిలుకపక్షమున) ['కారణముచేత' అని పూర్వటీక.] పాశచ్ఛేదంబు = త్రాటిని తెంచుటను; [యోగిపక్షమున ఆశలను త్రెంచుటను]; పరవనూపయోధరంబుపగిదిన్ = ఇతరస్త్రీయొక్క స్తనమువలె నీతివిదుహృదయంబు గతిన్ = నీతివేత్తయొక్క మనస్సువలె; దూరదర్శనయోగ్యంబై = దీర్ఘాలోచనము

---

1. చ. ట. పుచు 1. కరఁగిన. చ. కలిగిన. 3. చ. బన్నాట. ట. జన్నాట. 4. క. నెఱయ. చ. ట. లెగయ. 5. క. పంజ. 6. చ. ట. నలుసులుగెరింగి. 7. చ. ట. మెఱిచి. 8. చ. నట్లనద. 9. చ. లేఁడిపాటుం. 10. క. నచ్చట. చ. వచ్చట. 11. చ. ప్రసావం. 12. చ. పొఱ. 13. చ. లో'మధ్యరంగంబు'లేదు. 14. చ. వ్రాలిన.

చేయుటకు తగినదయి, (చిలుకపక్షమున) దూరమునుండి చూచుటకుమాత్రము తగినదయి; కరువలిమురువునక్ = గాలిపోలికను; పొడమి, యడఁగుచుక్ = పుట్టి, అణఁగిపోవుచు, (చిలుకపక్షమున) కనఁబడి మాయమగుచు; పరబ్రహ్మంబుచాడ్పునక్ = పరమాత్మవలె; తదీయమాయావిలసితంబునెసకంబును = ఆ బ్రహ్మముయొక్క మాయా రూపమగు ప్రకృతియొక్క కాంతివిలాసమును; నిజప్రతిభాసంబునక్ = తానను తోపికచేత; - తానను భ్రాంతిచేత; యాథార్థ్యభూమికను, అభినయించుచుక్ = నిజమను వేషమును, అభినయించుచు - అనఁగా - నిజమను భ్రాంతిని కలిగించుచు [అని బ్రహ్మముపక్షమున అర్థము.] [ఇఁక చిలుకపక్షమున] అగోచరంబయ్యును = కనఁబడుకున్నను; మాయావిలసితంబునెసకంబను= మోసముయొక్క విలాసము అనునట్టి; నిజప్రభాసంబునక్ = తనసీడచేత; యాథార్థ్యభూమికను, అభినయించుచుక్ = యథార్థమగు వేషమును-పక్షియే యను భ్రాంతినిగొలుపుచు. [పరబ్రహ్మము ఏరీతిని మాయారూపమగు ప్రకృతియందు నిత్యము, యథార్థము నను భ్రమను కలిగించునో, ఆరీతినే ఈ చిలుక యును తన నీడను చూచిన యితరులు ఆ నీడయే చిలుక యని భ్రాంతిపడునట్లు చేయించున్నదని భావము.] శశాంకశిలాసౌధవిటంకంబులక్ = చలువఱాతిమేడల ముంజూరునందలి గూండ్లయందు; ఉనుకువఁగొన్నతఱిక్ = నిలిచియున్న సమయమున; శరన్నీరదవశంవదంబు, అగు = శరత్కాలపు (తెల్లని) మేఘమునం దణఁగియున్న; శునాసీరశరాసనశకలంబనక్ = ఇంద్రధనుస్సుయొక్క తునుకవలె - [ఈ చిలుక యింద్రధనువువలె చిత్రవర్ణములు కలదని తొలుతనే వర్ణితము.] మెలఁగుచుక్ = వెలయించు.

[ఇచట పూర్వటీకాకారులు 'సునాసీర శిలా శకలంబు' అను పాఠమును గ్రహించి, దానికి 'ఇంద్రనీలమణిఖండము' అను నర్థమును వ్రాసిరి; ఆపాఠమును, టీకయు అసంగతములు.]

అంతరిక్షమహాప్లక్షంబునకుక్ = ఆకాశ మను గొప్ప జువ్విచెట్టునకు; ['ప్లక్షంబునకుక్ = జువ్వి పండునకు' అని పూర్వటీక. అది తప్పు.] అక్షామ.....హిండనంబునక్ - అక్షారు = కృశముకాని - చక్కనిదైన; చంచూపుట = ముక్కు అనెడి; ప్రవాళఖండ = పగడపుఁబలుకుయొక్క; ప్రభాహిండనంబునక్ = కాంతియొక్క వ్యాపనముతో; దొరలి = కలసి; సఫలవిటపలక్ష్మిక్ = ఫలముతోఁగూడిన చిగురుయొక్క శోభను; ఆవహించుచుక్ = ధరించుచు - పొందుచు.

[ఇచట ఆకాశము జువ్విచెట్టుగాను, పచ్చనిచిలుక దాని చిగురుగాను, ముక్కు ఫలముగాను రూపింపఁబడినవి. ఎఱ్ఱని పండుతోఁగూడిన పచ్చని చిగురువలె ఎఱ్ఱని పగడపుకాంతిగల ముక్కుతోఁగూడిన పచ్చని చిలుక ప్రకాశించుచున్నదని భావము.]

[పూర్వటీకలో ఈయెడ "అక్షామచంచూపుట = తెల్లఁబాటు లేని ముక్కుపుటము అనెడి... ...దొరలిన = కలసిన; ఫలవిటపలక్ష్మిక్ = పండ్లతోడి కొమ్మకలిమిని" అని వ్రాయఁబడినది; మీఁది పాఠములును, టీకయు ప్రస్తుతార్థానుకూలములని సహృదయు లెఱుఁగకపోరు] ప్రమాదవిగళితంబగు= ప్రమాదముచేత జాఱిపడిన; నగవిరోధిశైలువు వీవనయచ్చరల = పర్వతభేదియగు ఇంద్రుని సేవించుచు, వీవనలను వీచు అప్సరసములయొక్క; పచ్చలకడియంబువడువునక్ = పచ్చలు తాపిన కడియమురీతిని, నిరాలంబనస్థలంబునక్ = నిలుచుటకు ఆధారములేని చోట; పలుమఱు = పెక్కుసారులు; చక్ర చంక్రమణచమత్కారంబు = చక్రమురీతిని గిఱ్ఱున తిరుగుటలోని నేర్పును.

[ఈ చిలుక నిరాలంబమగు ఆకాశమున చక్రమురీతిని గిఱ్ఱున పల్టీలు కొట్టుచుండఁగా, స్వర్గమునందలి యప్సరసల కాలినుండి జాఱి క్రిందఁబడుచున్న పచ్చలకడియమువలె ప్రకాశించెనని భావము.]

సమీపా.....గర్భంబునందుక్ = దగ్గఱితోఁటలయందలి ముదుఱుటాకుపచ్చరంగు గల ఆకుల జొంపములయొక్క లోపలిభాగంబునందు; ముకుందవిగ్రహంబునందుక్ = పరాత్పరుని దేహమునందు; భక్తిసమగ్రుండగు = పరమభాగవతుఁడగు; పురుషశ్రేష్ఠుండునుంబోలెక్ = గొప్పపురుషునివలె; డిందుచుక్ = అణఁగుచుక్ - కలిసిపోవును.

పరమభక్తుఁడు భగవంతునియందు ఐక్యమును పొందినట్లు, ఈ చిలుక ఆకులమురఁగున దూఱి దానితో కలిసిపోవుచున్నదని భావము.

అందంద = అక్కడక్కడ; జాతిపులుగులు = తోడి చిలుకలు; మనుజగంధసురంధరంబు, అగుటకున్ = (ఈ చిలుక) మనుష్య సంపర్కమున కొత్తవాసన కలదగు కారణమున - విజాతీయ మగుట; జగడంబుదిగిచినన్ = పోట్లాటకు దిగఁగా; కినిసి = కోపించి; విసృమర.....లాంత రంబుగు = విస్తరించిన (నిక్కుచున్న) మేనివెండ్రుకలచేత మిట్టపల్లములుగాఁ జేయఁబడిన చెక్కిటి మధ్యభాగము కలదియుగు; విఘూర్ణనవికృతవీక్షణంబుసై=తిరుగుడుపడుటచేత వికారమయిన చూపులు కలదియుం నయి; క్షణంబు = క్షణకాలము; మణివలయవలయితంబు, అగు = మణులుతాపిన కడియ ముతో చుట్టుకొనఁబడిన (కూడిన); రతియువతిముంజేతిరీతిక్ = రతీదేవియొక్క ముంజేతివలె; చెలువు; అడరు = ప్రకాశించుచున్న; మెఱసి, నిగిడించి = మెఱయు ముందునకు చాచి; మగుడంబడి = త్రిప్పి; కాకుప్రకారవికారస్వరంబుగన్ = వికారమగు కాకుస్వరపురీతిని - (బెదరించు భయంకరధ్వనితో); వానిన్ = ఆ పక్షులను; నిరాకరించుచున్ = తిరస్కరించుచు; పరచు = పరుగెత్తు - ఎగురుచున్న.

(ఈ చిలుక మనుష్యస్త్రీచే పెంచఁబడుటచే ఆవాసన కలిగినదైనందున దీనిని జూచి జాతిచిలుకలు వేఱగు చిలుకయని భ్రాంతిపడి జగడమునకు సిద్ధపడినవి. అప్పుడిదియుం కోపించినది; ఆకోపముచే దీని చెక్కిళ్లయందు రోమాంచము కలిగి, వెండ్రుకలు నిక్కుటచే ఆ భాగము ఎత్తుపల్లములు గలదిగా అయినది; గుర్రపులకు త్రిప్పుచు వికారముగ వానిని మాచినది; హారముతోఁగూడిన యియ్యది మణులు తాపిన కంకణమును ధరించిన రతీదేవిముంజేతివలె ప్రకాశించుచుండినది; ఇట్టి చిలుక కాకుస్వరముచే ఆ తోడిచిలుకలను బెదరించి; తిరస్కరించుచు ఎగిరిపోయినది అని భావము.]

అప్పుడుచుఁజిలుకకున్ = ఆ చెడ్డచిలుకఁగూర్చి; అలిగినయదివోలెన్ = కోపించినదానివలె; అయ్యన్ను = ఆ యువతి - హరిదాసి; వెన్నాడన్ = వెంబడింపఁగా; పెన్నాటకంబై = పెద్దయాఁట యయి; బోటికత్తియలు = ఆమె చెలులు; ఉత్తుంగ.....నంబునన్ = ఉన్నతమయిన కుచముల మీఁదిభాగమున వ్యాపింపఁజేయఁబడిన వెన్నెలఁబోలుచూపుచేత; నెఱయన్ = వ్యాపింపఁగా; గోరువంక = ఒక పక్షి, నఖక్షతమును; గరోక్తివైదర్భిఁగూడి = అర్థాంతరముతో గూడిన సుకుమారపద్ధతితోఁగూడి; చిలుకచాలుతెఱియంను = చిలుకలవరుసను చిత్రించిన తెఱను; చేరికచేసి = దగ్గఱకు తెచ్చి; ఎలయింపన్ = ఊంచఁగా; ['దగ్గఱకు రప్పింప' అని పూర్వటీక.] అలయించున్ = అలసిపోవునట్లు చేయించు - బాధించుచు; నడిఱొక్క = ఱొక్కమధ్యభాగమును; క్రిక్కిఱించుచున్ = దగ్గఱగా ఇఱికించుచు - ముడుచుకొనుచు; ఒక్కయెడన్ = ఒక్కచోట; కాలువొడిచి = కాలు నిలిపి; కంఠహారతరళంబున్ = ఆ మణిహారములోని నాయకమణిని; చేటికానికరంబు = చెలికత్తెలగుంపు; పొలసినన్ = సమీపింపఁగా; పులుఁగు = పక్షి - చిలుక; ['జాడ' అని పూర్వటీక.] ఎఱింగి = గ్రహించి; మెఱుంగు = మెఱుపు; డాయవచ్చినట్లున = సమీపించినట్లే కనఁబడి; మాయలేటి పరిపాటిన్ = మాయలేఁడిరీతిని; తివియన్ = తీయఁగా - తీసినయెడల ననుట; వచ్చుట=చిక్కుటను; పచరించి = నటించి; [మువ్వలోని రాయి మువ్వరంధ్రమునుండి తీయుటకు వీలగునట్లు కనఁబడునేగాని ప్రయత్నించినను దానిని తీయుట సాధ్యముకాదు; ఆ రీతినే యీ చిలుకయును.] ప్రచురరయంబునన్ = ఎక్కువ వేగముతో; ఖచరపురప్రాసాదంబులు = అమరావతిలోని భవనములు; మోవన్ = తాఁకునట్లు; పూఁపునన్ = పూనికతో - పట్టుదలతో; ఎగసి = ఎగిరి; పెఱతెరువునన్ = వేఱుమార్గమున; పఱతెంచి=ఎగిరి వచ్చి పాండు.....రంగంబు = పాండురంగని దేవాలయపు మధ్యభాగమును; ఇచ్ఛన్ = తనమనస్సునకు వచ్చినట్లు - స్వేచ్ఛగా; దండియంబుసైన్ = కట్టిపయి; తనయిచ్ఛన్ = తన కోరిక ననుసరించి.

సీ. మదఘూర్ణ[1]దురుసంకుమదమలీమసకుచద్వీపమహోద్ధతిఁ గౌనుఁదీగ నులియ
ఘనసారపుండ్రకగ్లౌబింబనికటఘర్మహిమాప్తి మోముఁదామర చలింప
నాసికానూత్నగంధఫలియూరుపుఁదావి నధరదంతపదమత్తాళి విరియఁ
గింకిణీక్వణనశంకితగర్జితస్రస్తకాంచిచంచల[2]గతి యంచ జడియ

తే. బంధనిర్ముక్తశుకసక్తభావ యగుచు, నలపరాశరసుతుచంద మధిగమించు
మించు[3]ననబోఁడిచందంబు మేలుకనిన, వాఁడు తలపోయు కలలోని వార్తయయ్యె.

టీక. పద.....ద్ధతిక్ - మదఘూర్ణత్ = మదముచే తిరుగుచున్న; ఊరు = గొప్పవైన; సంకుమదమలీమసకుచద్వీప = కస్తూరిచే మలినమైన (నల్లనైన) కుచములను ఏనుఁగులయొక్క; మహోద్ధతిక్ = గొప్ప విజృంభణముచేత; కౌనుఁదీగ = నడుము అను లత; నులియక్ = చలింపఁగా. [ఏనుఁగుయొక్క ఔద్ధత్యమున తీగలు చలించినట్లు, కుచముల విజృంభణముచే ఆమె మధ్యము చలించుచున్నదని భావము.] ఘనసార.....మాప్తిక్ - ఘనసారపుండ్రక = కర్పూరపు తిలకముచే; గ్లౌబింబనికట = చంద్రబింబముయొక్క సమీపమునం దుండుటచే; ఘర్మహిమాప్తిక్ = చెమ్మటయను మంచు వ్యాపించుటచే; మోముదామర=ముఖపద్మము; చలింపక్ = కంపింపఁగా. చంద్రకమలములకు విరోధము స్పష్టము. [ఆమెముఖము చంద్రునివలెనున్నదనియు, ఆయాసమువలనిచెమటచేబొట్టుచెదరిన దనియుభావము.] నాసికానూత్నగంధఫలియూరువుఁదావిక్ =అప్పుడే వికసించిన సంపెఁగపంటి ముక్కుగల యా లేమయొక్క నిట్టూర్పుగాలిసువాసనచే; అధరదంతపదమత్తాళి = పెదవియందలి దంతక్షతమను గండుతుమ్మెద; విరియక్ = చెదరిపోఁగా; [ఇచటను గంధఫలీ, మధుపములకుఁ బరస్పరవిరోధము సూచితము. ఆమెనాసిక సంపెఁగవలెను, అధరముపైఁగల పలునొక్కు తుమ్మెదవలెను ఉన్నవనుట.] కింకిణీక్వణన = చిఱుగజ్జెలధ్వనిచే; శంకిత = సందేహింపఁబడిన; గర్జిత = ఉఱుముకల; స్రస్తకాంచి= జాఱుచున్న మొలనూలు గలదియు; చంచలగతి, యంచ = చలించునడకయనుహంస; జడియక్ = బెదరఁగా: [హంసకును, వర్షర్తువునకును పరస్పరవిరోధము ప్రసిద్ధము. ఇచట మొలనూలిగజ్జెలధ్వని యుఱుమువలెను, ఆమెనడక హంసనడకవలెను ఉన్నదని భావము.] బంధనిర్ముక్తశుకసక్తభావ = పంజరమునుండి విడివడిన చిలుకపయి లగ్నమయిన మనస్సుకలది-(హరిదాసి); సంసారబంధమునుండి విముక్తుఁడయిన (మోక్షార్థియైన) శుకునియెడ లగ్నమగు మనస్సుకలది; పరాశరసుతుఁడు=శుకుఁడు; చందము= రీతిని; అధిగమించు = పొందునట్టి; మించుననబోఁడిచందంబు = సుకుమారము, ప్రకాశమానమునగు దేహముగల యా హరిదాసిరీతి. అలం. రూపకము, ఉపమ, శ్లేష.

తే. కక్కసపువంకగోరులఁ ద్రొక్కి త్రొక్కి, కఱకుముక్కున నందంద [4]గఱచి కఱచి
పూసయొకటియుఁ [5]బోఁగునఁ బొందనీక, చెరిపెముత్యాలపేరు విచ్చికపుఁబులుఁగు.

టీక. కక్కసపువంకగోరులక్ = కఱకైన వంకరగోళ్లచే; పోఁగునక్ = నూత్రమునందు; పొందనీక = నిలువనీయక; విచ్చికపుఁబులుఁగు = చెడ్డపక్షియైన చిలుక; చెరిపెక్ = పాడుచేసెను.

క. బహువిధరచనోజ్జ్వలమగు, మహిళామణిమణిసరంబుమణు లన్నియు న
య్యహిశయను సదనశరధికి, నహీనరత్నాకరత్వ మనుసంధించెన్. 240

టీక. బహువిధరచనోజ్జ్వలము = పెక్కువిధములగు కూర్పులచే ప్రకాశించుచున్నది; మహిళామణిమణిసరంబుమణులు = ఆ స్త్రీరత్నముయొక్క మణిహారమునందలి మణులు; అహిశయను సదనశరధికిక్ = శేషతల్పుఁడగు విష్ణుని గృహమగు సముద్రమునకు; అహీనరత్నాకరత్వము=గొప్పదగు రత్నాకరమను పేరుపొందుటను; అనుసంధించెక్ = కలిగించెను - కూర్చెను.

---

1. చ. ధుర. 2. చ. ట. నడ. 3. చ. ట. నును. 4. చ. ట. నఱికి నఱికి. 5. చ. బొసఁగున.

క. శుకమున కొదవె నయత్న,ప్రకటితమణిరంగవల్లిపరికల్పనకో
రకితసుకృతానుకృతి; దా,నికి మెచ్చెఁ బొండరీక[1]నిలయుం డాత్మన్. 241

టీక. అయత్న.....నుకృతి = అప్రయత్నముగా కూర్చిన ముత్యాలముగ్గులను కల్పించుటచే అంకురించిన పుణ్యసామ్యము; శుకమునకున్; ఒడవెఁ = కలిగెను; పొండరీకనిలయుండు = పాండురంగక్షేత్రవాసి యగు విష్ణువు; మెచ్చెన్.

క. గిరికానుషక్తబుద్ధి ను,పరిచరునింబోలు నొక్కపన్నగ మొకనాఁ
[2]డురవడి నెచ్చటనుండియొ, మురమర్దనుదివ్యభవనమున కేతెంచెన్. 242

టీక. గిరికానుషక్తబుద్ధిఁ = చిట్టెలుకయం దాసక్తమయిన బుద్ధియందు (ఇది పామునకు నర్థము. ఉపరిచరవసువిషయమున - గిరికాదేవియందు లగ్నమయిన బుద్ధిని గ్రహింపవలెను.) పన్నగము = పాము; ఉరవడిఁ = వేగముగా; మురమర్దనుదివ్యభవనమునకుఁ = విష్ణుని దేవాలయమునకు; ఏతెంచెన్. అలం. శ్లేషము, ఉపమ.

వ. ఆసమయంబున. 243

క. యమదండచండమగు భుజ,గమునకు వెఱచఱచి యాఖుకన్యక కమలా
రమణాంఘ్రి జేరె గురుభీ,తమతికి నాముక్తమాల్యదకు నెన యగుచున్. 244

టీక. ఆఖుకన్యక = ఎలుకపిల్ల; యమదండచండము, అగు = యముని చేతికఱ్ఱవలె భయంకరమగు; భుజగమునకుఁ = పామునకు; వెఱచఱచి = భయపడి; గురుభీతమతికిఁ = గురువుపలన భయముపొందిన మనస్సు కలదానికి; ఆముక్తమాల్యదకుఁ = విష్ణుచిత్తుని కుమార్తెయగు గోదాదేవికి; ఎన, యగుచుఁ = సాటియగుచు; కమలారమణాంఘ్రిఁ = విష్ణునిపాదములను; చేరెన్.

[ఇచట ఆముక్తమాల్యదతోడి సామ్యముకొఱకు ఎలుకపిల్ల యనుటకు ఆఖుకన్యక యని గ్రహింపఁబడినది. తనతండ్రియగు పెరియాళ్వారు విష్ణులగ్నమానస యగు తన్ను మానవున కిచ్చి, పెండ్లిచేయునేమో యను భయముచే ఆండాళ్లమ్మ భగవంతుని ధ్యానించి, తపమొనరించి యతనిపాదములనే ఆశ్రయించెనను విషయ మిట అనుసంధేయము.] అలం. ఉపమ.

క. హరిపదపీఠస్థితి గల, సరియను [3]జిట్టెలుక దాఁగె సంవర్తహతిఁ
దెరలి మృకండూద్భవుఁ డా,తురతం దజ్జఠరపేటి దూరినభాతిన్. 245

టీక. హరిపదపీఠస్థితి = విష్ణుని పాదపీఠమున నెలకొనినది; సరియను = సందునందు; సంవర్తహతిఁ = ప్రళయకాలపు దెబ్బచే; తెరలి = ఎగిరి; ఆతురతఁ = ఆప్యాయముతో; తజ్జఠరపేటిఁ = పెట్టెవలె భద్రమయిన ఆ విష్ణుని కుక్షియందు; దూరినభాతిఁ = ప్రవేశించినట్లు.

[మృకండూద్భవుఁడు (మార్కండేయుఁడు) నిత్యజీవియగుటచే ప్రళయకాలమునఁ దక్కిన జీవులతోఁబాటు నశింపక, విష్ణుని కుక్షిలో దూరి సుఖముగా నుండెనను గాథ నిట గ్రహింపనగును. అలం. ఉపమ.

ఆ. వీడిపడినగాజు వెదకంగ వెదకంగఁ, బద్మరాగ మొదవుపగిది నహికి
దొఱికె నెలుకదూఱి తొలఁగినతటి రమా,[4]రమణచరణకైతక ప్రసవము. 246

టీక. గాజు = కాచమును; పద్మరాగము = కెంపు; ఒదవుపగిదిఁ = లభించినరీతిని; అహికిఁ = పామునకు; తొలఁగినతటిఁ = తప్పించుకొన్న సమయమున; రమా.....ప్రసవము = విష్ణుని పాదములపై నున్న గేదంగిపూవు; దొరకెన్. అలం. ఉపమ.

---

1. చ. యుండునాత్మన్. చ. డురుగడి. 3. క. చిట్టెలుక. 4. చ. రమణ.

చ. చరణసరోరుహ ప్రసవశైవలినీనివసద్బిసాంకురా
హరణమనీషఁజేరిన బిసాశనశాబమొనాఁగఁ బొల్చు సా
గరశయపూజనాచరణశైతకకోరకముఁ భజించె ము
త్కరవరకంకణంబు మిహికాఘృణి రాహువు గప్పునొప్పునన్. 247

టీక. చరణ.....మనీషఁ - చరణసరోరుహ = పద్మములవంటిపాదములపైనున్న - లేదా - పాదములలైఁగల పద్మరూపమగు ప్రసవ = పూవులనెడి; శైవలినీ = నదియందు; నివసత్ = ఉన్న; బిసాంకుర = తామరతూండ్లను; ఆహరణ = తీసికొనుటయందలి; మనీషఁ = కోరికతో; బిసాశనశాబ మొనాఁగఁ = చిన్నహంసయో యనునట్లు; పొల్చు = ప్రకాశించు; సాగరశయపూజనాచరణశైతక కోరకముఁ = విష్ణునిపూజకొఱ కుంచఁబడిన గేదంగిని; మత్కరవరకంకణంబు = నా(శివునియొక్క) చేతికంకణమైన పాము; మిహికాఘృణిఁ = మంచు కిరణములందుఁగల చంద్రుని; ['మిహికాఘృణిఁ = మంచువెలుఁగును - చంద్రుని' అని పూర్వటీక.] భజించెఁ = గ్రహించెను. [ఇచట మొగలిపూవు హంసగా ఉత్ప్రేక్షింపఁబడినది. చంద్రుని రాహువు కప్పినట్లు పాము ఆ మొగలిపూవు నాక్రమించిన దని ఉపమ.] అలం. ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకము.

తే. మధురమదిరారసామోదమైత్రి నలరు, పొలఁతి నెమ్మోమువలపాను భోగిఁబోలె
హరిపదాబ్జమధూళిమ[1]యంబుఁగ్రోలె, జాతిగేదంగితావి భుజంగభర్త. 218

టీక. మధురమదిరారసామోదమైత్రిఁ = మధురమైన మద్యముయొక్క రసముయొక్క పరిమళముతోడి కూడికచే; అలరు = ప్రకాశించునట్టి; సుదతినెమ్మోమువలపు = ప్రియురాలియొక్క ముఖపరిమళమును; అను = వాసనచూచుచు; భోగిఁబోలెఁ = విలాసపురుషునివలెనే; హరిపదాబ్జమధూళిమయంబు = శ్రీవిష్ణువుపాదపద్మములందలి తేనెతోఁగూడినదైన; జాతిగేదంగితావిఁ = మేలిమొగలిపూవుపరిమళమును; భుజంగభర్త = సర్పరాజు; క్రోలెన్. అలం. ఉపమ.

క. అలరు నల రుచిరమత్కుం,డలముపయిఁ నిలిపె నవ్యనఖరపదము[2]లై
యలరు నిజకంటకక్షత,విలసన[3]ముల విటునిమేన వేశ్యయుఁబోలెన్. 249

టీక. అలరుఁ = ఆ మొగలిపూవునూడ; అల, రుచిరమత్కుండలముపయిఁ = ప్రసిద్ధమగు (ఆ) నా కుండలముగా ఉండు పాముపయిని; నవ్యనఖర పదములై, అలరు=క్రొత్తగా చేయఁబడిన గోటి నొక్కులుగా ప్రకాశించునట్టి; నిజకంటకక్షతవిలసనములఁ = తన ముండ్లగీఱులయొక్క విలాసములను; నిలిపెఁ = ఉంచెను.

[ఆ మొగలిపూవును పాము భజించుటచే ఆపూవ్రముండ్లు దానికి తగిలి, గాయములుకాఁగా - అవి నఖక్షతములవలెనున్నవని భావము. విటునిమేనిపయి వేశ్య నఖక్షతముల నుంచినట్లు మొగలిఱేకు పాము పయిగీఱులను ఏర్పఱిచెనని భావము.] అలం. ఉపమ.

సీ. సరసిజాకల్యాణ సరుయార్హ్యాజతులక్ష్మి గలిగించుఁ బదనఖాగ్రమునఁ దవిలి
దళుకొత్తుమిన్నేటి తెలినీటిదెమలున ముదురుచెందొవచాలు [4]మొలవఁబెట్ట
సీమంతసీమాంతసిందూరరుచిఁజేయు మ్రొక్కి లేవని నతుశ్శ్రీతిసతులకు
బీతరూపంబునఁ [5]బెట్టి వెట్టిన శేషఫణరత్నఘృణులకుఁ బ్రాకువెట్టుఁ

---

1. చ. యందు. 2. క. పైనలరు. చ. ట. పైనలరు. 3. క. మును. చ. ట. మున. 4. చ. ట. మొలవ. 5. క. పెట్టినశేషని. ఖ. ర. పెట్టిపెట్టినశేషు.

తే. [1]కైటభాంతకపూజనాకైతకప్ర,సవనవామోదపారణాసౌఖ్యముదిత
భుజగరాజస్ఫటాభోగభూరిమణిస,మాజరాజత్ప్రభాపుంజమంజిమములు. 250

టీక. కైటభాం.....మంజిమములు - కైటభాంతక = కైటభాసురుని చంపిన - శ్రీకృష్ణుని యొక్క; పూజనా = పూజొనఱకైన; కైతకప్రసవ=గేదంగిపూవుయొక్క; నవామోదపారణాసౌఖ్య ముదిత = క్రొత్తదైన పరిమళమును భుజించుటవలని సౌఖ్యముచే సంతోషించిన; భుజగరాజ = సర్వ రాజముయొక్క; స్ఫటాభోగ = విశాలమగు పడగయందలి; భూరి = గొప్పవైన; మణిసమాజ = మణులగుంపులయొక్క; రాజత్ = ప్రకాశించుచున్న; ప్రభామంజిమములు = కాంతులయొక్క మనోజ్ఞతలు; పదనఖాగ్రమునన్ = పాదముల గోళ్లచివఱ; తనిలి = లగ్నమయి; సరసిజాకళ్యాణ జతులక్ష్మిన్ = కమలినితోడి వివాహమునకైన పారాణియొక్క శోభను; కలిగించున్; కుళుకొత్తు = ప్రకాశించునట్టి; మిన్నేటితెలినీటితెమలునన్ = ఆకాశగంగయొక్క స్వచ్ఛజలప్రవాహమున; ['తెమలునన్ = చలనమునందు' అని పూర్వటీక.] ముసురుచెందొవచాలు=గాఢమైన ఎఱ్ఱికలువల వరుసను; మొలవఁబెట్టున్ = మొలచునట్లు చేయును; మ్రొక్కి; లేపని = లేపక యట్లే వంగియున్న; చతుశ్శ్రుతి సతులకున్ = నాలుగు వేదము లను స్త్రీలకు; సీమంతసీమాంతసిందూరరుచిన్ = పాపటచివఱిభాగము నందు సిందూరముయొక్క తేజమును; చేయున్; పీఠరూపమునన్ = కూరుచుండు ఆసనమురీతిని; పెట్టెవెట్టిన = చుట్టచుట్టుకొనిన; శేషనిఫణరత్నఘృణులకున్ = ఆదిశేషుని పడగయందలి రత్నమణుల కాంతులకు; ప్రాకువెట్టున్ = (తీగలకుఁబెట్టు) దన్నుకఱ్ఱగా నుండును.

విష్ణుని పాదపీఠమును చేరిన పాముయొక్క పడగయందలి మణిసమూహపుటెఱ్ఱని కాంతులు విష్ణుని కాలిగోళ్లపై వ్యాపించి కాళ్లకుఁబెట్టు లత్తుకయొక్క శోభను, అచటి గంగయందు వ్యాపించి, ఎఱ్ఱి కలువల శోభను, వేదకాంతల పాపటలయందు సిందూరపుశోభను, పీఠమగు శేషుని పడగయందలి మణుల కాంతులకు దన్ను పెట్టుకఱ్ఱలశోభను గల్గి ఉన్నవని భావము.] అలం. ఉపమ, రూపకము.

క. [2]వ్యాపించి తిమిరహరమై, దీపించు నిజోత్తమాంగదివ్యమణిరుచిన్
దీపావళి హరి కిచ్చుచు, నా పుణ్యఫలానుభవము నయ్యహి గనియెన్. 251

టీక. అయ్యహి = ఆ పాము; తిమిరహరమై = చీఁకటిని పోఁగొట్టునదై; దీపించు = ప్రకాశించునట్టి; నిజోత్తమాంగదివ్యమణిరుచిన్ = తన పడగపైనున్న గొప్ప మణుల కాంతిచేత; హరికిన్; దీపావళిన్, ఇచ్చుచున్; ఆ పుణ్యఫలానుభవమున్ = హరికి దీపారాధనము చేయుటవలనఁ గలిగిన పుణ్యముయొక్క అనుభవమును; కనియెన్ = పొందెను.

క. ఆ తఱి నొకకందువ న,వ్వాతాశనశయను కేళివనవసుమతినుం
డే తెంచెన్ సరఘూ సం,ఘాతము తమపెరకుఁ గడు విఘాతం బగుటన్. 252

టీక. ఆ తఱిన్ = ఆ తఱువాత; ఒకకందువన్ = ఒక మాఱుమూలను; ఆ, వ్యాతాశన శయను = ఆ శేషతల్పుఁడగు శ్రీకృష్ణునియొక్క; కేళివనవసుమతినుండి = ఉద్యానవనమునుండి; సరఘూ సంఘము = తేనెటీఁగలగుంపు; తమపెరకున్ = తమ తేనెతెట్టెకు; కడున్, విఘాతంబు, అగుటన్ = గొప్ప అపాయము కలుగుటచే; ఏతెంచెన్. ['వసుమతినుండే తెంచెన్' అని ఇకారసంధి యార్షచ్ఛికము.]

క. కాయద్యుతి జిడ్డుకొనఁగ, నా యీఁగలమొత్త మాశ్రితాఖిలదిశలై
యాయెడఁ [3]బైలశకటాహ,న్యాయం బొనరించె జలధరాధ్వంబునకున్. 253

టీక. ఆ యీఁగలమొత్తము = ఆతేనెటీఁగలగుంపు; కాయద్యుతి = దేహకాంతి; జిడ్డు కొనఁగన్ = మెఱుఁగుదేఱఁగా; ఆశ్రితాఖిలదిశలై = ఆక్రమింపఁబడిన సమస్తదిక్కులును కలదయి-

---

1. క. కైట. 2. క. వ్యాపించు. చ. ట. వ్యాపించి. 3. క. తటాక. చ. కటాహ.

అన్నిదిక్కులకు వ్యాపించినదయి; ఆ యెడన్ = ఆచోట; జలధరాధ్వంబునకున్ = ఆకాశమునకు; తైలకటాహన్యాయంబు, ఒనరించెన్ = తైలకటాహన్యాయము కలదగునట్లుచేసెను. ఒక పెద్దపాత్రలోని నీటిపై ఒక తైలబిందువు పడినయెడల అది కొలఁది కాలమున ఆ పాత్రను నీటి పైభాగమునంతటిని ఆక్రమించుట తైలకటాహన్యాయము. ఆరీతినే యిచట తేనెటీఁగల మొత్తము గగనమంతను వ్యాపించెనని భావము.

శా. [1]ఆమండోద్భవబీజషండరుచి సయ్యాటించుచున్ మక్షికా
స్తోమం బాతతపక్షగుచ్ఛ మగుచున్ దోతేరఁగా శ్మశ్రులం
బై మిన్నొప్పు తదంగసంగతి; మధువ్యామోహముం జేయుఁ దో
డ్తో మర్త్యాలికిఁ దద్విహారకలిత ద్రుస్కంధవీరుచ్ఛిఖల్. 254

టీక. మక్షికాస్తోమంబు = తేనెటీఁగలగుంపు; ఆమండోద్భవబీజషండరుచిన్ = ఆముదపు విత్తుల సమూహపుకాంతిని; ['ఆముదాలరాశివిధమును'అను పూర్వటీక అననుగతము.] సయ్యాటించుచున్ = పరిహసించుచు - తిరస్కరించుచు; ఆతతపక్షగుచ్ఛము, అగుచున్ = విశాలములగు ఱెక్కలు కలదయి; తోతేరఁగాన్ = రాఁగా; తదంగసంగతిన్ = వానిదేహముయొక్క సంపర్కముచే. ['తోతేరఁగాన్ = తోఁచఁగా'అని పూర్వటీక.] శ్మశ్రులంబై = దట్టమైనవై; ['శ్మశ్రులంబు = గడ్డము, మీసములు గలది'అని పూర్వటీక. అది అసంగతము.] మిన్ను = ఆకాశము; ఒప్పున్ = ప్రకాశించును. తద్విహార.....వీరుచ్ఛిఖల్ = ఆ తేనెటీఁగల విహారముతోఁ గూడిన (అవి విహరించిన) చెట్టు మొదళ్లును, లేఁగొమ్మలకొనలును; ['చెట్టుమొదళ్లయందలి చిగురుఁగొమ్మలకొనలు'అని పూర్వటీక.] తోడ్తోన్ = వెంటనే; మర్త్యాళికిన్ = మానవుల సమూహమునకు; మధువ్యామోహమున్ = తేనె (గ్రహించుట)యందలి యాసక్తిని; చేయున్.

[తేనెటీఁగలు గగనమున వ్యాపించుటచే వానికాంతిచే ఆకాశము దట్టమై యున్నదనియు, ఆ యీఁగలు విడిచిన చెట్లమొదళ్లును, కొమ్మలును జనులకు తేనెను గ్రహించుటయందు కోరికను కలిగించుచున్నవనియు భావము.] అలం. ఉపమ.

క. ఆ మధుమక్షికలఁట [2]చని, దామోదరమందిరాగ్రతలగతనిర్మా
ల్యామోదమేదురమధు, వేమాకులబుద్ధిమైఁ జరింపఁగ నంతన్. 255

టీక. ఆ మధుమక్షికలు = ఆ తేనెటీఁగలు; దామోదర.....బుద్ధిమైన్ = శ్రీవిష్ణుని దేవాలయముముందుండిన నిర్మాల్యమగు పుష్పములందలి కమ్మని వాసన గల తేనెను గ్రహించుటయందలి కోరికతో; చరింపఁగన్ = తిరుగఁగా.

క. అందు నొక సరఘు గ్రోలె ము, కుందపదాభ్ర్యంబుబిందుగుంభితసుమనో
మందమకరందశీకర, ముం దీర్థస్వార్థముల్ సమున్నతి వెలయన్. 256

టీక. సరఘు = తేనెటీఁగ; తీర్థస్వార్థముల్ = దేవునిప్రసాదమును, స్వప్రయోజనమును; సమున్నతిన్ = గొప్పఁదనమును; వెలయన్ = ప్రకాశింపఁగా. ముకుంద.....శీకరమున్ - ముకుంద = విష్ణువుయొక్క; పాదార్ఘ్యంబు = పాదోదకముయొక్క; బిందు = బిందువులచే; గుంభిత = కూర్పఁబడిన; సుమనః = పూలయందలి; అమందమకరందశీకరమున్ = ఎక్కువైన తేనెబిందువులను; గ్రోలెన్ = త్రాగెను.[విష్ణువుయొక్క పాద్యమగు జలముతోఁగూడిన పూజార్థపుష్పములమకరందబిందువులను ఆ తేనెటీఁగ త్రాగుటచే దానికి తీర్థ, స్వార్థములు రెండును ఫలించినవని భావము. దేవుని పాదతీర్థపానముచే ముక్తిప్రదమగు తీర్థఫలము లభించినది; దానియందు మిశ్రితమగు మధువును త్రాగుటవలన జున్నివృత్తిరూపమగు స్వార్థమును ఫలించినది.]

---

1. ట. ఆమండూ. 2. క. ఁజని. చ. ట. చని.

క. కలిగె మధుమతీకమునకుఁ, [1]దలఁపనితలఁ పస్మదాదిధార్యము గంగా
జలవలమానము యదుకుల,తిలకాంఘ్రి సరోజదివ్యతీర్థము గ్రోలన్. 257

టీక. తలఁపనితలఁపు = అనుకొనకుండ తటస్థించినరీతి; మధుమతీకమునకున్ = తేనె టీఁగకు; అస్మదాదిధార్యము = మావంటివారిచే (తలపయి) ధరింపఁదగినది; గంగాజలపలమానము = గంగాజలమును పొందుచున్నది; [విష్ణుపాదతీర్థము శివునికి శిరోధార్యమగుటచే; అది శివునితలపైఁగల గంగయందు కలియునని అభిప్రాయము.] యదు.....తీర్థమున్ = శ్రీకృష్ణుని పాదపద్మములు కడిగిన దివ్యతీర్థము; గ్రోలన్, కలిగెన్. అలం. ఉపమ, పరికరము.

ఆ. దాన సంభవించెఁ దేనియయ్యాఁగకు, సోమపానరతుల సుకృతఫలము
భాగ్య మొదవెనేనిఁ బ్రాపించుఁ దనుఁదాన, పుణ్యలక్ష్మి నిధియుఁబోలెఁ బురుషు.

టీక. దానన్ =ఆ పానమువలన; సోమపానరతులసుకృతఫలము = యజ్ఞములు చేసి, సోమపానమును చేసిన సోమయాజులకుఁ గల్గు పుణ్యఫలము; నిధియుఁబోలెన్ = పెన్నిధివలె; భాగ్యము ఒదవెనేనిన్ = అదృష్టము ఉన్నయెడల; పురుషున్; పుణ్యలక్ష్మి; తనుదాన=తనంతతానే; ప్రాపించున్ = పొందున్. అలం. వికస్వరము.

సీ. జనియించె నే సాధ్వి జాతిస్మరత్వసంపదకల్మి నిజకులాభరణ మగుచు
వర్తించె నే పతివ్రత తాటిమ్రాఁదటి తపమైనతనువునఁ దాల్మి [2]మిగిలి
నెలకొల్పె నే యపాంసుల మానసమునందుఁ బరమవైష్ణవధర్మ పాటవంబు
మెప్పించె నే సతి యప్పాండరీకతీర్థవిభు నిష్టాన్న విశ్రాణనమున

తే. నా సుశీలకు నక్కాకహంస [3]చిత్ర
శుకభుజంగమసరఘులు సురథ సులభ
సుముఖ సుప్రత సుకృతినామములు వరుసఁ
దాల్చి జనియించె శుక్తి ముక్తాఫలాలువోలె. 259

టీక. ఏ సాధ్వి = ఏయోగ్యురాలు; జాతిస్మరత్వసంపదకల్మిన్ = పూర్వజన్మజ్ఞానసంపదయుండుటచేత; నిజకులాభరణము = తనవంశమునకు నగయైనది; తాటిమ్రాఁదటి తపమైన, తనువునన్ = తాటిప్రమాణమైన (మిక్కిలి ఉన్నతమైన) తపస్సు చేసిన దేహమున; తాల్మి, మిగిలి = ఎక్కువ ధైర్యము కలిగి; వర్తించెన్ = ప్రవర్తించెనో; అపాంసుల = ఉత్తమురాలు; పరమవైష్ణవధర్మ పాటవంబు = విష్ణుసంబంధములగు గొప్ప ఆచారములందు నేర్పును; నెలకొల్పెన్ = సంపాదించెనో; అప్పాండరీకతీర్థవిభున్ = పాండురంగక్షేత్రపాలకుఁడగు ఆ శ్రీకృష్ణుని; ఇష్టాన్నవిశ్రాణనమునన్ = కోరిన అన్నము నిచ్చుటవలన; శుక్తిన్ = ముత్యపుఁజిప్పయందు. అలం. ఉదాత్తము, క్రమము, ఉపమ.

ఉ. [4]కేసరిశాబశోభిగుహాకీర్తియు భానుమదంశువిస్ఫుర
ద్వాసరలక్ష్మివైభవము వారిధిలగ్నసమగ్రవేల యు
ల్లాసముఁ దాల్చి యొప్పె మహిళాతిలకంబు పతిప్రసాద వి
న్యాసముచేతఁ జేకుఱిన నందను లేవురు నందమందఁగన్. 260

టీక. పతిప్రసాద విన్యాసముచేతన్ = భర్త అనుగ్రహముంచుటచేత; చేకుఱిన = కలిగినట్టి; నందనులు, ఏవురున్ = ఐదుగురు పుత్రులను; మహిళాతిలకంబు = ఉత్తమవనిత యగు నా

---

1. చ. దలఁచని. 2. చ. యుంచి. 3. చ. తీర్థ. 4. చ. లో నీపద్యము లేదు.

సుశీల; కేసరిశాబశోభిగుహకీర్తియుక్ = సింహపుఁబిల్లలచే-(అట్టి గొప్పపుత్త్రులచే) శోభించు గుహయొక్క కాంతిని (గొప్పతనమును); ['శాబశోభి = సింహపుఁబిల్లవలెఁ (స్వచ్ఛముగా) ప్రకాశించునట్టి'అని పూర్వటీక.] [ఆమెకుమారులు సింహపుఁబిల్లలవలెను, ఆమె గుహవలె నున్నారని భావము.] భానుచ్ఛవముక్ =సూర్యుని కిరణములచే ప్రకాశించు పగటిశోభను; [పుత్త్రులు సూర్యకిరణములవలెను, సుశీల వాసరలక్ష్మివలెను ఉన్నారనుట.] వారిధిచ్ఛాయాల్లాసముక్ = సముద్రములతోఁ గూడిన భూమియొక్క సంతోషము (వికాసము)ను; తాల్చి = ధరించి; ఒప్పెన్. [పుత్త్రులు సముద్రములవలెను, ఆమె భూమివలెను ఉన్నట్లు పోల్పఁబడినది.]

క. గోమునఁ బెరుగుచు [1]ముయ్యా,డై మెలఁగుచు గర్భవైష్ణవాగ్రేసరులా
నా ముద్దు[2]గొమరులం గని, కామిని దీపించె [3]దొండ కాచిన[4]భంగిన్. 261

టీక. గోమునక్ = ముద్దుగా; ముయ్యాఁడై=అందమై - (మూఁడవ యీఁడు-జవ్వనము కలిగి) యుంపకులయి; కలిగి గర్భవైష్ణవాగ్రేసరులా = పుట్టుకతోనే విష్ణుభక్తాగ్రగణ్యులయియున్న; కామిని = స్త్రీ - సుశీల; దీపించెన్ = ప్రకాశించెను. అలం. ఉపమ.

క. భూలేఖకులుల కేయే,కాలంబున నెట్టియెట్టి కర్మ మొనర్పం
బోలుం దత్తత్కృత్యము,లోలిం బిత్కృతములయి గుణోన్నతిఁ బెనుపన్. 262

టీక. భూలేఖకులులకున్ = బ్రాహ్మణకులమునఁ బుట్టినవారికి - విప్రులకు; తత్తత్కృత్యములు = ఆ యా సంస్కారములు; ఓలిన్ = క్రమముగా; పిత్కృతములయి = తండ్రిచే చేయఁబడినవై.

శా. శాణోత్తేజితరత్నలక్ష్మి గురుశిక్షావత్కిశోరాకృతిన్
రేణుక్షాళనశాలిమూర్తికలభశ్రీ దోహదోద్యన్నవ
క్షోణీజప్రభ ముక్తకంచుకఫణిస్ఫూర్తిన్ సుధీబాంధవ
శ్రేణిప్రీణనకారణోజ్జ్వలకళోత్సేకాఢ్యులై రేవురున్. 263

టీక. ఏవురున్ = ఆ అయిదుగురు పుత్త్రులను; శాణోత్తేజితరత్నలక్ష్మిన్ = సానపట్టిన మాణిక్యముయొక్క శోభతోను; గురుశిక్షావత్కిశోరాకృతిన్ = గురువుచే విద్యగఱుపఁబడిన బాలుర రీతిని; రేణుక్షాళనశాలిమూర్తికలభశ్రీన్ = (శరీరముపై వ్యాపించిన) దుమ్ము కడుగఁబడుటచే (స్వచ్ఛమైన) దేహములు కల గున్నటేనుఁగులవలెను; దోహదోద్యన్నవక్షోణీజప్రభన్ = దోహదము లిచ్చుటచే క్రొత్తగా అంకురించి వృద్ధిపొందిన చెట్లవలెను; ముక్తకంచుకఫణిస్ఫూర్తిన్ = కుబుసము (పొర) విడిచిన పాములపోలికలను; సుధీ.....కాఢ్యులు = విద్వాంసులయు, బంధువులయు సమూహమును తృప్తిపఱచుట కగు కారణములైన గొప్ప కళలచేత అతిశయించువారు; ఐరి. అలం. మాలోపమ.

చ. ఒకఁడు నిరూఢకృష్ణరుచి; యొక్కఁడు నిర్మలమానసప్రియుం
డొకఁడు ప్రయత్న యోగ్యఫలుఁ; డొక్కఁ డనాద్యతబంధకంచుకుం
డొకఁడు రసానుకూలమతియుక్తుఁడు నై విలసిల్లి రింతిపు
త్త్రకు; [6]లిల నెట్టివారలకుఁ దప్పునె తొల్లిటిజన్మవాసనల్. 264

టీక. ఇంతిపుత్త్రకులు = ఆ సుశీలయొక్క ఐదుగురు కుమారులును; ఒకఁడు, నిరూఢకృష్ణరుచి= ఒకఁడు గాఢమై (కృష్ణునివలె) నల్లని కాంతి కలవాఁడు, గాఢమైన కృష్ణవిషయకమగు కోరిక (భక్తి) కలవాఁడును; [మఱియు కాకి ఈ కుమారుఁడుగ పుట్టినందున - అపక్షమున గాఢమైన నల్లని రంగు

---

1. చ. ముయ్యాడై. 2. చ. ట.గొమరు. 3. క. దోడఁగాచిన. చ. దొండకాచిన. 4. క. భాతిన్. చ. భంగి. 5. క. రంత క. అలరుల. చ. టం. రింతి. 6. క. లఁట. చ. ట. లిల.

కలుగు నా పతీ సూచింపఁబడినది.] ఒక్కఁడు; నిర్మలమానసప్రియుండు=పరిశుద్ధమగు హంస (పరబ్రహ్మ రూపి)య గువాఁడు, తెల్లని రూపము కలవాఁడు, నిర్మలమగు మనస్సున ఇష్టపడువాడు (నిర్మలమగుమనస్సు కలవాడు),నిర్మలమగుమనస్సుకలవారికి ఇష్టుఁడైనవాఁడును; [హంస ఈ పుత్రుఁడుగా పుట్టుటయందు సూచితము.] ఒకఁడు; ప్రయత్నయోగ్యఫలుఁడు=(దేవునిఁగూర్చిన)తన యత్నమునకు తగిన ఫలము కల వాఁడు; [చిలుక ఈ కుమారుఁడుగా పుట్టుటచే ప్రయత్నముననుసరించి సంపాదింపఁబడిన వృక్షఫలము గల ఆ పతీ యిట సూచింపఁబడినది.] ఒక్కఁడు; అనాదృతబంధకంచుకుండు = ఆదరింపఁబడని సంసార బంధమనెడి కవచముకలవాఁడు - [సంసారమున తగుల్కొననివాఁడనుట. పాము ఈ రూపున పుట్టుటచే ఇష్టపడని బంధరూపమయిన కుబుసము (పొర) గల ఆ పాము సూచితము.] ఒకఁడు; రసానుకూలమతియుక్తుఁడును = భూమికి (భూమిమీఁది జనులకు అనుట) అనుకూలమగు ('ఉపకరించు') బుద్ధితోఁ గూడినవాఁడు, పరబ్రహ్మరూపమగు రసమును అనుభవింపఁదగిన బుద్ధితోఁగూడినవాఁడును. ['రసో వై సః' అని శ్రుతి.] [తేనేటిఁగయే యీ రూపున పుట్టుటచే రసమునందు (తేనెయందు) ఇష్టపడు బుద్ధితోఁ గూడిన ఆ మధుమక్షిక మిట సూచితము.] ఐ=అయి; విలసిల్లిరి = ప్రకాశించిరి; తొల్లిటిజన్మవాసనల్ = పూర్వజన్మముల సంస్కారములు; ఎట్టివారలకున్ = ఎట్టి గొప్పవారికిని; తప్పునె. అలం. సమాసోక్తి, అర్థాంతరన్యాసము.

ఉ. లౌకికవైదికాచరణలాలసులై హరిభక్తి నుత్తమ
శ్లోకులు వీ రనందగిరి; సూనృతలక్ష్మికిఁ బట్టుగొమ్మలై
యేకడ సర్వభూతదయయే తమసొమ్ముగ దీనమానస
వ్యాకులతాపనోదనధనాఢ్యులనన్ విలసిల్లి రేవురున్. 265

టీక. ఏవురున్ = ఆ యైదుగురును; లౌకిక, వైదికాచరణలాలసులై = లోకసంబంధములైన పనులను, వేదసంబంధకర్మలను చేయుటయం దాసక్తి కలవారై; హరిభక్తిన్ = విష్ణుభక్తియందు; ఉత్తమశ్లోకులు = గొప్పకీర్తి కలవారు; సూనృతలక్ష్మికిన్ = సత్యసంపదకు; పట్టుఁగొమ్మలై = ఆధారములై; ఏకడన్ = ఎయ్యెడలను; సర్వభూతదయయే=సమస్తజీవులయెడలను కనికరమే; దీన..... నాఢ్యులు, అనన్ = దిక్కులేనివాని మనస్సులందలి కలఁతపాటును పోఁగొట్టు ధనికులు వీరే యను నట్లుగా; విలసిల్లిరి = ప్రకాశించిరి.

క. అత్తొలుకొల మలరులు*సర, మెత్తినక్రియఁ బొలుపొంగు [1]నెన వికసితమా
నెత్తమ్మికొలనిచెలువున, దత్తత్సౌభాగ్య[2]ముల నుదాత్తం బయ్యెన్. 266

టీక. అత్తొలుకొలము = ఆ బ్రాహ్మణవంశము; అలరులు = పూవులు; సరమెత్తినక్రియన్ = మాలగా గ్రుచ్చినట్లును; పొంగునెనన్ = పొంగిన విధమునను; వికసితమా = వికసించియున్న; నెత్తమ్మికొలనిచెలువునన్ = కమలాకరమువిధమునను; తత్తత్సౌభాగ్యములన్ = ఆ యా గొప్పతనములచే; ఉదాత్తంబు = హెచ్చినది - గౌరవము పొందినది.

[ఇందు 'పొలుపొంగునెనన్' అనుచో 'ఎసన్' అను పాఠము గ్రహింపఁబడి పూర్వటీకలో 'అతిశయముతో' అని అర్థము వ్రాయఁబడినది.] అలం. మాలోపమ.

తే. అఖిలకల్యాణగుణశీల యా సుశీల, పెట్టఁ జేమీఁదుగా నెల్లచుట్టములకు
భర్తతోఁగూడ ముత్తాటిపండు దినియె, నెత్తె [3]మునిమన్మగుఱ్ఱల నెందఱేని. 267

టీక. అఖిల కల్యాణగుణశీల = సమస్త శుభలక్షణములతో ఒప్పుచున్నట్టి; చేమీదుగాన్ = తనచేయి మీఁదుగా ఉండునట్లు, (ఇతరులకు దానముచేయునట్లనుట) తాను స్వయముగా; పెట్టెన్ =

---

* క. అలరుల. 1. చ. ట. నిన. 2. చ. ములు. 3. క. మున్మన్మ. చ. మునిమన్మ.

(విందుభోజనములను) పెట్టెను; భర్తతోఁగూడక; ముత్తాటిపండు, తినియెక=[మూఁడు+తాటిపండ్లు] మూఁడుతరముల తాటిపండ్లను తినెను - అనఁగా భర్తతోఁగూడ పెక్కేండ్లు జీవించెను. [ఒక తాటి పండు తిని దానిలోని టెంకను పాతిపెట్టఁగా అది వృక్షమయి ఫలించును; ఆ పండు తిని దానివిత్తు నాటఁగా అది వృక్షమయి ఫలించును; ఈ రీతిని మూఁడు తరముల చెట్ల ఫలములను తినుటకు పెక్కేండ్లు జీవించి యుండవలెనని భావము; ముత్తాటిపండు తినియె' ననుటకు ఇదియే అభిప్రాయము.]

[పూర్వటీకాకారులు ఈ యర్థమును గ్రహింపక 'ముత్తయిదువతనమువలని ఫలము అనుభవించెను' అని వ్రాసిరి; అది తప్పు; ఆ యర్థమును గ్రహించునపుడు 'భర్తతోఁగూడ' అను దానికి సమన్వయ మెట్లో తెలియరాకున్నది. ఇంతకును ఆ పదసమూహమున కా యర్థము ఎట్లు పచ్చినదో దురూహ్యము.] మునిమన్మగుఱ్ఱలక = మనుమలకుఁ గుమారులైన బిడ్డలను; ఎందఱొనిక = పెక్కురను; ఎత్తెక = ఎత్తు కొనెను-పొందెనని భావము. అలం. పర్యాయోక్తము.

ఉ. ఆ నలినాయతాక్షి ప్రసవాపగమంబునఁ బండఁబాఱుచుక
బ్రాణవిభూపలాలనము ప్రాఁకుడుఁగొయ్యగ నిల్చి మన్మసం
తాన మొనర్చు ప్రోది జరదైన్యము [1]నాఁగ నతీతవర్ష సు
ద్యానలతౌషధిప్రవహదంబుసమీపనిరూఢిఁ [2]బోలదే. 268

టీక. ఆ నళినాయతాక్షి = (తామరలవంటి విశాలములగు కన్నులు. కల) ఆ సుశీలాదేవి; ప్రసవాపగమంబునక = కానుపులు ఉడిగిపోవుటచేత (అని స్త్రీపక్షమునను), పూవులు రాలిపోవుటచేత; (అని లతాపక్షమునను.) పండఁబాఱుచుక=ముదుసలియగుచు; ఎండుటకు సిద్ధముగనుండి; ప్రాణవిభూప లాలనము = భర్తయొక్క బుజ్జగింపు; ప్రాఁకుడుకొయ్యగక = తీగ ప్రాఁకుటకు అనుకూలమగు కొయ్య కాఁగా; నిల్చి; మన్మసంతానము = మనుమలు, మునిమనుమలును; ఒనర్చు = చేయునట్టి; ప్రోది = రక్షణము; జర = ముసలితనమును; దైన్యము = అశక్తతయు; ఆఁగక = త్రోసివేయఁగా-పోగొట్టఁగా; అతీతవర్షక = పోయిన వర్షకాలము కల-వర్షములు లేనిదయిన; ఉద్యాన.....నిరూఢిక = ఉద్యా నమునందలి లతలయొక్కయు, ఓషధులయొక్కయుఁ; నీటిపాఱుదలసాన్నిధ్యమునగైన పెంపును; - [నీరు లేక వాడిపోయి పడుటకు సిద్ధముగనున్న ఉద్యానలతౌషధులకు నీటిసౌకర్యమునఁ గలిగిన నిలుకడను అని భావము.] పోలదే? = అనుకరింపదా! - దానికి తులతూఁగుననుట. అలం. శ్లిష్టరూపకము, ఉపమ.

క. సకలాగమజ్ఞ యగు వి, ప్రకులాంగన యొక్కనాఁడు పలుకు నిజకుమా
రకులఁ గని మును మదాలస, శుకతుల్యులఁ గూర్మియాత్మజులఁ బల్కు క్రియన్.

టీక. సకలాగమజ్ఞ = సమస్తధర్మములు తెలిసినది; విప్రకులాంగన = ఉత్తమబ్రాహ్మణి.

మదాలస కువలయాశ్వనిభార్య. విక్రాంత, సుబాహు, శత్రుమర్దన, అలర్కులు ఆమె కుమా రులు. ఆమె వారికి ధర్మతత్త్వమును, బ్రహ్మజ్ఞానమును బోధించెను.

మ. అనుభూతాఖిలభోగఁ బోషితసమస్తార్యం గృతానేకకాం
చనముఖ్యోచితదాన దృష్టిగతయుష్మత్తేమ జీవత్పతిక
జనతామాన్య నశీతివృద్ధ ననుఁ నీ సంసారదుర్వారబం
ధననిర్బంధమునందుఁ బొందుటకు యత్నం బింకఁ జేయందగున్. 270

టీక. అనుభూతాఖిలభోగక = అనుభవింపఁబడిన సమస్త సుఖములు కలదానిని; పోషితసమ స్తార్యక = పోషింపఁబడిన ఉత్తము లందఱును కలదానిని; కృతా.....దానక = చేయఁబడిన సువర్ణదానాదికములగు తగిన దానములు కలదానిని - స్వర్ణదానాది మహాదానములను చేసినదానిని;

---

1. చ. గాఁగ. 2. చ. జాలదే. 3. చ. త్కృతిన్.

దృష్టిగతయుష్మత్ క్షేమక్ = కన్నులఁ బడిన మీ క్షేమములు కలదానిని- మీక్షేమమును కన్నులార చూచినదానిని; [ఇచట వెనుకటి టీకాకారులు 'దృష్టిగత'పదమును విడఁదీసి 'దృష్టిగతక్ = చూపును పొందినదానిని'అని అర్థము వ్రాయుట సరికాదు.] జీవత్పతిక్ = జీవించియున్న భర్తకలదానిని - ముత్తయిదువను; జనతామాన్యక్ = జనుల సమూహముచే గౌరవింపఁబడినదానిని; అశీతివృద్ధక్ = ఎనుఁబదియేండ్ల ముసలిదానిని; సంసార.....నందుక్ =అడ్డుకొనరాని సంసార మను బంధముయొక్క నిర్బంధమునుండి; పావుటకుక్ = తప్పించుటకు. అలం. పరికరము.

క. సభవజ్జనకంబుగఁ జని, ప్రభవజ్జగదండషండపరిపూర్ణతనుక్
శుభదాయిఁ బొండరీక, ప్రభు నారాధించి కాంతుఁ బరమపదంబున్. 271

టీక. సభవజ్జనకంబుగుక్ = మీతండ్రిగారితోఁగూడ; ప్రభవ.....తనుక్ = పుట్టుచున్న బ్రహ్మాండగోళసమూహముతోడి నిండు దేహము కలవానిని - పొట్టలో బ్రహ్మాండముల నిమిడ్చినవానిని; శుభదాయిక్ = శుభముల నొసఁగువానిని; పొండరీకప్రభుక్ =పాండురంగదేవుని; పరమపదంబుక్ = మోక్షమును; కాంతున్. అలం. పరికరము.

క. ఒకబుద్ధి వినుం డొండా, డక సకలాగమమతంబు [1]దక్కఁ దెలిసి మీ
కకుటిలమతి నెఱిఁగింతు జ, నకసనకశుకాదు లెఱిఁగినతెరువుఁ దెలియన్. 272

టీక. ఒండు, ఆడక = ఎదురు పలుకక; ఒక బుద్ధి = ఒక మంచిమాట; వినుండు; సకలాగమ మతంబుక్ = సర్వవేదసిద్ధాంతములను; దక్కఁదెలిసి = అవగాహన చేసికొని - బోధపఱచుకొని; అకుటిల మతిక్ = తిన్నని దారిని - స్పష్టమగురీతిని; జనక, సనక, శుకాదులు = జనకుఁడు, సనకుఁడు, శుకుఁడు మొదలగు యోగులు; ఎఱిఁగిన; తెఱువుక్ = మార్గమును; తెలియక్, ఎఱిఁగింతుక్ = బోధపడునట్లు చెప్పెదను.

సీ. అమితభోగాయతనము దేహమనుసర్వ, మురుగ్రకృత్యము లేల యుడిగియుండు?
ధాతుమయంబు గాత్ర మనుధాత్రీధరం, బదియేల రాగంబు నవలఁ ద్రోయు?
నిచితనానాగుణప్రచుర మీ తనువను [2]పట,మేల చిరుఁగక పదిల మొందు?
నూర్మిపరంపరాయుత మంగమనువార్ధి యెడ, జీవనభ్రాంతి యేల యుడుగు?
ఆ. నార్జవంబు చాల దతికఠినాశయ, మెపుడు మైల విడువ దెందుఁ జివుకుఁ
బటికిడొక్క దీనిఁ బాటింప రెప్పాట, లక్షయేనియును ముముక్షుజనులు. 273

టీక. దేహము, అను, సర్వము; అమితభోగాయతనము = (శరీరపక్షము) ఎక్కువ సుఖముల కాకరమైనది - అమితసుఖములను కోరునది; (పాముపక్షము) పెద్ద పడగ కలది; ఉగ్రకృత్యములు = క్రూరకార్యములు; ఏల ఉడిగియుండున్? = ఏల నళించి యుండును? నళింపవనుట; గాత్రము, అను, ధాత్రీధరంబు = శరీరము అను పర్వతము; ధాతుమయంబు = (శరీరపక్షమున) పంచభూతాత్మకము, (పర్వతపక్షమున) గైరికాది (జేగురు మొదలగు) ఖనిజములతోఁ గూడినది; రాగంబును = (శ. ప) అనురాగమును, (పర్వత ప) ఎఱుపురంగును; ఏల, అవల, త్రోయున్? = ఏల విడుచును? విడువదని భావము. తనువు అను, పటము = దేహ మను వస్త్రము; విరచితనానాగుణ ప్రచురము=(శ. ప.) వ్యాపింపఁబడిన పెక్కు గుణములతో నిండినది, (వస్త్ర. ప.) ఎక్కువఁగా కూర్పఁబడిన దారములతో నిండినది; చిరుగక = చినిఁగిపోక - నళింపక; ఏల పదిలము, ఒందున్? = ఎందులకు భద్రముగా ఉండును? ఊర్మిపరంపరాయుతము = (శ. ప.) జరామరణ.క్షుత్పిపాస - శోక, మోహాములను షడూర్మలతో కూడినది; (సముద్ర. ప.) అలలతోఁ గూడినది; అంగము, అను, వార్ధియెడక్ =శరీర

1- చ. దక్కఁ 2. క. ఫల.

మను సముద్రముపట్లు; జీవనభ్రాంతి=(శ. ప.) బ్రదుకునందలి భ్రమ, (సముద్ర. ప.) నీటియందలి తిరుగుడు-సుడి; ఉడుగుక్? =నశించును? ఆర్జవంబు = తిన్నఁదనము-ఋజువుగ ఉండుట (పాము కావున అది వంకరగతినే ఉండును); అతికఠినాశయము = మిక్కిలి కఠినమగు చోటు కలది (పర్వతమగుట దీనికిఁ గారణము.) మైలక్, విడువదు = కలుషము విడిచిపెట్టదు. [పవిత్రమగుటచే ముఱికిగా ఉండుననుట.] ఎండుక్, చివుకుక్–(సముద్రమగుటచే నని భావము.) లక్షయేనియుఁక్ = 'లక్ష చెప్పినను సరే' అను లోకోక్తి. ముముక్షుజనులు = మోక్షము కోరువారు; దీనిక్ = ఈ దేహమును; పాటింపరు = లెక్కగొనరు - దీనిని అపురూపముగా చూచుకొనరని భావము. అలం. శ్లిష్టరూపకము, క్రమము.

ఉ. మాయయు జీవుఁడుం బె[1]రసి మైత్రి యొకానొకఁ డాచరించుచుం
బాయక యాఁడుఁబాటు మగపాటు వడన్ వివిధత్వ మొంది ప
ల్చా[2]యల పాంచభౌతికపుఁ బైరుదయించి తలిర్ప మ్రోడుగా
మేయు జరామయవ్యసన మృత్యునియుక్త కడంగరీయముల్. 274

టిక. చెరసి = చేరి - కలసికొని; మైత్రి, ఒకానొకఁడు, ఆచరించుచుక్ = ఒకానొక - అనిర్వాచ్యమగు స్నేహమును పొందుచు; పాయక = విడువక - శ్రమపడి; ఆఁడుఁబాటు, మగపాటు, పడక్ = మగపనియు, ఆఁడుపనియు చేసికొనఁగా–[మాయ ఆఁడుపనిని, జీవుఁడు మగపనిని అనుట.] పాంచభౌతికపుఁబైరు = పృథివ్యాది పంచభూతముల పంట; వివిధత్వము, ఒంది = అనేకరూపములఁ దాల్చి; పల్చాయలక్ = పెక్కురకములుగా; ఉదయించి = పుట్టి; తలిర్పక్ = ప్రకాశింపఁగా; జరా .....కడంగరీయముల్ = ముసలితనము, వ్యాధి, వ్యసనము, మృత్యువు అనువానిచే నియమింపఁబడిన పశువులు; మ్రోడుగాక్ = ఆ పంట మ్రోడగునట్లుగా; మేయుక్ = తినివేయును - వానిని నశింపఁ జేయుననుట. [పంచభూతాత్మకమగు శరీరము మాయా జీవుల సంబంధమున పెరుఁగుచుండుననియు, జరాదులవలన ఆ దేహము క్షీణించి తుదకు నశించుననియు, అశాశ్వతమగు నట్టిదానిని నమ్మరాదనియు భావము.] అలం. రూపకము.

శా. అంతర్వాణికుశేశయద్యుమణిఁ బద్మాక్షున్ మదిన్నిల్పి దు
ర్దాంతానంతభవాంధకూపతరణప్రౌఢిన్ దృ[3]ఢస్థేముఁ బా
టింతుర్ పెద్దలు తద్ద నమ్మి; నుయి దాఁటేవానికిన్ జింతయా
కంతైనం గడమేనియుం గడమ గాదా యంచు నూహించుచున్. 275

టీక. పెద్దలు = విజ్ఞులు; తద్ద, నమ్మి = బాగుగా, నమ్మి; అంతర్వాణికుశేశయద్యుమణిక్ = విద్వాంసులు అను తామరపువ్వులకు సూర్యుఁడైనవానిని; పద్మాక్షుక్ = పద్మములవంటి కన్నులు కల విష్ణుని; మదిక్ = మనస్సులో; నిల్పి; దృఢస్థేమక్ = గట్టిపట్టుదలతో; దుర్దాంతా.....ప్రౌఢిక్ = భయంకరమును, అంతము లేనిదియు నగు సంసారాంధకూపమును దాఁటు నేర్పును; పాటింతుర్ = లెక్కింతురు - గమనింతురు. నుయి, దాఁటేవానికిక్ = నూతి యీవలియొడ్డునుండి యావలియొడ్డునకు దాఁటువానికి; చింత.....కడమేనియుక్ = చింతాకంత స్వల్పమైన మిగులు ఉన్నప్పటికిని; కడమ గాదా= కడమ, కడమేగదా యగును. అలం. రూపకము, లోకోక్తి.

క. తల ముచ్చుట్టులు దిరిగిన, [4]దలపోయఁగ నోరిలోనిదయ కడి యన్న
ట్లిల నే తెఱఁగులఁ దిరిగిన, గలుగదు గతి విష్ణుసేవ గావింపకయున్. 276

టీక. తలముచ్చుట్టులు=తలకు ముమ్మాఱు చుట్టివచ్చుటలు; తలపోయఁగక్ = ఆలోచింపఁగా; కడి = అన్నపుముద్ద; నోరిలోనిదయ = నోటిలోనిదే కదా - నోటిలో పడవలసినదేకదా! [అన్నపుముద్ద

1. చ. ట. గలసి. 2. చ. ట. ల్పాయల. 3. చ. దుర. 4. క. తల. ర్. శ. ర. తిరుగుల.

కోటిని విడిచి వేఱొకచోట పడుటకు తలను ముమ్మాఱు తిరిగి వెదకినను దానికి నోరు తప్ప వేఱొక చోటు తగినది లభింపదుకదా! అని భావము.] అన్నట్లు = అనురీతిని; ఏతెఱఁగులన్, తిరిగినన్ = (వేఱు విధముల) నేరీతి తిరిగినను; గతి = మోక్షము. అలం. లోకోక్తి.

మ. పురుషశ్రేష్ఠులు కొంద ఆాత్మచరితంబుల్ జ్ఞానవైరాగ్యభా
స్వరముల్‌గా విహరించుచుం గురుకృపాసంపన్నులై సాధనా
తరమంత్రాంతర [1]దైవతాంతరములన్ దర్కించి క్షీరోదక
స్ఫురణం బొప్ప ముకుందలీనతనులై పొంద[2]ర్పునర్జన్మముల్. 277

టీక. పురుషశ్రేష్ఠులు = ఉత్తమ పురుషులు; ఆత్మచరితంబుల్ = తమప్రవర్తనలు; జ్ఞాన... స్వరముల్‌గాన్ = జ్ఞాన, వైరాగ్యముచేత ప్రకాశించునట్లుగా; విహరించుచున్ = తిరుగుచు; గురు కృపాసంపన్నులై = గురువుల దయను పొందినవారై; సాధనాం.....రములన్ = వేర్వేఱుసాధన ములను, వేర్వేఱు మంత్రములను, వేర్వేఱు దేవతలను; తర్కించి = విచారించి - విమర్శించి [అవి తమకు అననుకూలములని గమనించి.] క్షీరోదకస్ఫురణంబు, ఒప్పన్ = నీరక్షీరపద్ధతి ప్రకాశింపఁగా - పాలు, నీళ్లు ఒకదానిలో నొకటి కలసినట్లు కలియఁగా; ముకుందలీనతనులై = విష్ణువునందు ఐక్యము పొందినవారై; పునర్జన్మముల్, పొందరు = మఱల పుట్టుకను పొందరు - ముక్తులగు వారికి తిరిగి జన్మము లేదనుట.

సీ. విషయాంకురము గిల్లివేయనివారికి, నినుపకచ్చడమున కెంతదవ్వు?
తెగఁ[3]గొని గసటు గడుగనివారికిని ద్రిషవణంబునకు నెన్ని చాళ్లన్ [4]పట్టు?
చింతలన్నియు మ్రోడుసేయనివారికి, బోడయాఁదలలకు [5]నేడకేడ?
యేను తత్త్వంబులు నెఱుఁగనివారికి, నెఱుకకు నేయూరి కేది తెరువు?
ఆ. తమమొగంబుఁ జూడు, తముజూడు; మేనుంగు, మీఁదనున్నవాని మేరమీఱి
సున్న మడుగఁ జూచుచున్నారు హరిభక్తి, గమ్యధామకాంక్షఁ గర్మపరులు.273

టీక. మోక్షమును పొందుటకు హరిభక్తియే ప్రధానకారణ మను సంగతిని గ్రహింపక కొందఱు తదర్థమై కర్మల నాచరించుచుందురు; అట్టి కర్మపరులు ఈ పద్యమున నిందింపఁబడిరి. విషయాంకురము = భోగేచ్ఛ యొక్కమొలకను; గిల్లివేయనివారికిన్ = చిక్కవేయనివారికి - నళింపఁజేయనివారికిని; ఇనుపకచ్చడములకున్ = బలమైన కౌపీనములకును; ఎంత, దవ్వు? = చాల దూరము. [ఎంత గట్టిగా బలమైన గోచులు బిగించుకొనినను, భోగేచ్ఛ అంకురించి యున్నంతవఱకును ప్రయోజనము లేదనుట. ఇట్లే మీఁదను గ్రాహ్యము.] తెగగొని = సాహసించి - పట్టుదలపూని; కసటు = మనోమాలిన్యము - ఎదలోని ముఱికిని; త్రిషవణంబునకును = ముప్పొద్దుల స్నానములకును; ఎన్ని చాళ్లపట్టు? = ఎన్ని వరుసలదూరము;? - మిక్కిలి దూర మనుట. చింతలు = విచారములను; అన్నియున్ = అన్నింటిని; మ్రోడుసేయనివారికిన్ = నళింపఁజేయనివారికిని; బోడయాఁదలలకున్ = బోడితలలకును; ఏడకున్, ఏడ? = ఎక్కడి కెక్కడ? - కలయిక లేదనుట; ఏనుతత్త్వంబులన్ = ఐదు తత్త్వలను (పృథివ్యాది తత్త్వములను); ఎఱుకకున్ = జ్ఞానమునకును; ఏయూరికి, ఏది, తెరువు? = ఏయూరి కే మార్గము? - సంబంధము లేదనుట; తమ.....చూడుము = వారి మొగములకు వారి కీ మోక్షమెట్లుకలుగుననుట. ఏనుఁగుమీఁదన్, ఉన్నవానిని = ఉన్నతస్థితియందు - అందరానిస్థితి యందు ఉన్నవానిని; మేరమీరి = హద్దు మీఱి-మర్యాద దక్కి; సున్నము, అడుగఁజూచుచున్నారు=

---

1. క. దేవ. చ. ట. ద్వైవ. 2. చ. దవ్వు న. 3. చ. తెగలోని 4. చ. ట. పెట్టు. 5. చ. ట. యేడ.

(డున్నతస్థితియందు డున్నవారిని అడుగవలసిన సంపదల నడుగక హీయమైన దానిని అడుగుట నీచము-మన్నమడుగుట నీచతనుసూచించును; హరిభక్తిగమ్య, ధామకాంక్షిత = విష్ణుభక్తిచేతనే పొందదగిన మోక్షమునందలి కోరికతో.]

[అంకురములను గిల్లుట, కసటు కడుగుట, చింతలను మ్రోడుచేయుట వానివానికి తగినవి - ఇవి నాటినుడులు.] అలం. లోకోక్తి.

సీ. పరదారపరధనాహరణవైముఖ్యంబు, [1]వశవర్తిగావించువారు దక్క-
బరగుణ పరమాణుపర్వతీకరణంబు, వ్రతముగాఁ బాటించువారుదక్క-ఁ
బరుఁడైనఁ గొడుకైన మరియాద చెడ సమ, త్వమున శిక్షి యొనర్చువారుదక్క-ఁ
బరమసంపదల నాపద్వేళ సత్యంబు, వదలక భాషించువారుదక్క-
తే. దూర మగు కోర్కిఁ గోరనివారుదక్క-ఁ, గ్రూరకర్మంబు లుడివోవువారుదక్క-ఁ
బూరుషార్థపరతఁ గ్రాలువారుదక్క-ఁ, దక్కువా రెల్ల భవవహ్ని [2]దక్కువారు.279

టీక. పర...వైముఖ్యంబు = పరుల స్త్రీలను, పరుల ధనములను హరించుట కిష్టము లేకుండుటను; వశవర్తిఁగావించువారు, తక్క- = లొంగించుకొన్నవారు, కాక; [అట్టివారిని విడిచి - అనుట; ఇట్లు మున్ముందును.] పర.....కరణంబు = ఇతరుల కొద్దిపాటిగుణములను కొండలంత్రలుగా చేయుట-ఇతరుల గుణములను కొనియాడుట; వ్రతము = తమ నియమము; పాటించువారు = లెక్కించువారు. పరుఁడైన- = ఇతరుఁడైనను; సమద్వేషమున- = సమానముగా - భేదము లేక; పరమసంపదల- = ఎక్కువ ఐశ్వర్య మున్నప్పుడును; ఆపద్వేళ- = కష్టకాలమునందునుగూడ; దూరమగు = హద్దుమీరిన-అసాధ్యమైన; డుడివోవువారు = విడుచువారు; పూరుషార్థపరత- = మోక్షమునందలి ఆసక్తిచే; గ్రాలువారు = ప్రకాశించువారు; తక్కువారు, ఎల్ల- = మిగిలినవారందఱును; భవవహ్ని-, దక్కువారు = సంసారాగ్నిలోఁ బడువారు (అగుదురు.)

క. పలువేల్పులబడి నడవక, యిలువేలుపుగా భజింపుఁడీ మీరలు వి[3]
ట్టలు [4]శిక్యగదధిరసగం, ధిలకేశుం బొండరీకతీర్థాధీశున్. 280

టీక. పలువేల్పులబడి- = పెక్కురు వేల్పుల మార్గమును - పెక్కుమంది దేవతలను కొలుచు పద్ధతిని; నడవక; మీరలు; శిక్యగ, దధి, రస, గంధిల కేశు- = ఉట్టియందున్న పెరుగుచే సువాసనఁ గల జుట్టు కలవానిని; ఇలువేలుపుగా- = ఇష్టదైవముగా; భజింపుఁడీ = సేవింపవలెను.

ఉ. మస్తకిరీటహాటకసముంచితకుంభయుతంబు పీవరో
[5]రస్తటరత్నదీప్తిరుచిరంబు రమా [6]సమసాలభంజికా
సక్తమునైన శార్ఙ్గితనుసౌధము నెక్కి సుఖించు బుద్ధికిన్
నిస్తులభక్తిగౌరవము నిచ్చెనయైచననిచ్చు మీఁదికిన్. 281

టీక. మస్త.....యుతంబు = తలపైఁగల కిరీటము అను బంగారుకలశముతో కూడినది; పీవరో.....రుచిరంబు = బలిసియున్న లొమ్ముప్రదేశమునందలి కౌస్తుభమాణిక్యముచే అందమైనది; రమా.....శక్తము = లక్ష్మీదేవి యను సాటిలేని జంత్రపుబొమ్మచే శ్లాఘ్యమైనది; ఐన = అయియున్నట్టి; శార్ఙ్గితనుసౌధమున- = విష్ణునిశరీరము అను మేడను-ఎక్కి సుఖింపఁదలఁచు మంచిబుద్ధి కల

---

1. చ. వసు. 2. చ. దనుకు. ట. ద్రగ్గు. 3. చ. ట. పిచ్చిల. 4. చ. ట. శిక్యక; 5. క. తటి. చ. తట. 6. చ. సదు.

వానికి; నిస్తులభక్తి గౌరవము = సాటిలేని గొప్ప భక్తి; మీఁదికిఁ = సౌధమువైకి; చననిచ్చుఁ = వెళ్లనిచ్చును - పంపును. [విష్ణుని పరమపదము పొందుటకు భక్తియే ముఖ్యమని భావము. అలం. రూపకము.

క. మీరును గృహస్థధర్మము, మేరకుఁ దలమీఱి చనక మిత్రామాత్యో
దారహితదారదారక, వారకములతోడఁ దీర్థవాసపరులరై. 282

టీక. గృహస్థధర్మము మేరకుఁ = గృహస్థధర్మముయొక్క హద్దునకు; తలమీఱి = అతిక్రమించి; మిత్రా.....తోడఁ = మిత్రులు, మంత్రులు, గొప్పబంధువులు, భార్యలు, సంతానముల సమూహాములతో; తీర్థవాసపరులరై = పుణ్యక్షేత్రమున నివసింపఁ గోరినవారయి; [ముందునకు అన్వయము.]

క. కోమల తులసీపల్లవ, దామాంచిత[1]వత్సలక్ష్మ్యుఁ బయోద
శ్యాముఁ బదద్వ్యయనతసు, త్రాముఁ మన పౌండరీకధాముఁ గొలువుఁడీ! 283

టీక. కోమల.....ధాముఁ = మృదువులగు తులసీదళములమాలలతో ఒప్పుచున్న శ్రీవత్స చిహ్నముతో ప్రకాశించువానిని; పయోదశ్యాముఁ = మేఘముపలె నల్లనికాంతి కలవానిని; పదద్వయ నతసుత్రాముఁ = రెండు పాదములపైని వంగిన - (పాదములపై సాష్టాంగపడిన) ఇంద్రుఁడు కల వానిని; పౌండరీకధాముఁ = పౌండరీకక్షేత్రము నివాసముగాఁ గలవానిని - విష్ణుని; కొలువుఁడీ. అలం. పరికరము, అనుప్రాసము.

క. అనుచుండ నర్కనిభమగు, ననిమిషయానంబుఁ దెచ్చి హరిపార్శ్వచరుల్
కొని చనిరి సభర్తృకముగ, ఘనశీల సుశీల విష్ణుగాథాలోలన్. 284

టీక. హరిపార్శ్వచరుల్ = విష్ణుదూతలు; అర్కనిభము = సూర్యునితో సమానమైనది - ప్రకాశించునది; అనిమిషయానంబుఁ = విమానమును; ఘనశీలఁ = ఉత్తమస్వభావము కలదానిని; విష్ణుగాథాలోలఁ = విష్ణునికథలయం దాసక్త యగుదానిని; సుశీలఁ; సభర్తృకముగఁ = భర్తతో కూడుకొనునట్లుగా - భర్తతోఁగూడ; కొని, చనిరి. అలం. పరికరము.

తే. ఆవు నవనీసురుండు వాయసము నంచ, రాజకీరంబు పాము సరఘువు నిట్లు
ముక్తి కేఁగిన కథ వినుఁ భక్తతతికిఁ, బర్వతాగ్రశిలాబ్జసంభవము భవము. 235

టీక. అవనీసురుఁడు = బ్రాహ్మణుఁడు - సుశీలభర్త; భవము = పునర్జన్మము; పర్వతాగ్ర శిలాబ్జసంభవము = కొండమీఁది బండఱాతిపై తామర మొలుచుట - అసంభవమనుట.

వ, అని వెండియు నిందుధరుండు శతానందనందనునితో నిట్లనియె. 286

టీక. ఇందుధరుండు = నెలతాల్పు - శివుఁడు; శతానందనందనునితోఁ = బ్రహ్మపుత్రుఁడగు నారదమునితో.

సీ. నీలమో కాలాభ్రజాలమో బాలశైవాలమో యీ సిద్ధవరునికాంతి
కెంపులో పవడంపుగుంపులో యీ రెండ సొంపులో యీ మేటిజోగిజడలు
హారమో హరినీహారమో భూరికర్పూరమో యీ యాదిపురుషునగవు
మెఱుపులో వజ్రంపుటొఱపులో శశిరేఖ తఱపులో యీవటూత్తమునికోఱ
తే. లనఁగ ఖార్జికి నాదిక్కునందు నిలిచి, పేతభూతనిశాచరపీడ లడఁచి
క్షేత్రరక్షణదక్షుఁడై క్షేత్రపాలుఁ, డుండువిభునాజ్ఞ తలమోచి యోమునీంద్ర!

1. చ. వషలక్ష్మ. ట. వత్సలక్ష్మి.

టీక. ఈ సిద్ధవరుని, కాంతి = ఈ గొప్పసిద్ధుని తేజస్సు; నీలమో = ఇంద్రనీలమో; కాలాభ్ర జాలమో = కాఱుమబ్బులగుంపో; బాలశైవాలమో = లేతపాఁచియో; ఈ మేటిజోగిజడలు = ఈ గొప్పయోగియొక్క జటలు; ఈరెండసొంపులూ = అరుణకాంతిసొగసులూ; ఈ యాదిపురుషునగవు = ఈ పురుషముఖ్యుని నవ్వు; హారి నీహారమో = మనోహరమగు మంచో; భూరికర్పూరమో = కర్పూరపు కుప్పయో; ఈ వటూత్తమునికోఱలు = గొప్ప బ్రహ్మచారి యగు నీతని దంతములు; వజ్రంపుటొఱపులూ= రవల వెలుఁగులూ; శశిరేఖతఱపులూ = ముదురు చంద్రవంకలూ శార్ఙ్గికిన్ = విష్ణువునకు; నా దిక్కు నందున్ = ఈశాన్యదిశను; క్షేత్రరక్షణదక్షుఁడై = క్షేత్రమును రక్షించుటకు సమర్థుఁడయి; విభు నాజ్ఞ = ప్రభువైన విష్ణునియానతిని; తలమోచి = తలపై ధరించి; క్షేత్రపాలుఁడు = క్షేత్రపాలకుఁడగు కాలభైరవుఁడు; ఉండున్. అలం ఉత్ప్రేక్ష.

క. శిక్యావచూడు నాజ్ఞా,వాక్యార్థము సేయు భోగివలయు ప్రభావా
ధిక్యంబు మీఱి యేరికి, శక్యమె తత్ క్షేత్రమునఁ బ్రచార మొనర్పన్. 288

టీక. శిక్యావచూడునాజ్ఞావాక్యార్థము = చిక్కము - ఉట్టి తలపైని గల విష్ణుని యాజ్ఞాపరిపాలనమును; భోగివలయుప్రభావాధిక్యంబున్ = పాములు కడియములుగాఁ గల కాలభైరవుని గొప్ప ప్రభావమును; మీఱి = దాటి - అతిక్రమించి; తత్ క్షేత్రమునన్; ప్రచారమొనర్పన్ = సంచరించుటకు! శక్యమె? = సాధ్యమా ?

చ. చెడుగుల విష్ణుభక్తి నిరసించు దురాత్ముల మోక్షలక్ష్మి చే
పడుటకుఁ గాని హీనులఁ బ్రభావతిరస్కృతలోకపాలుఁ డా
బుడిబుడితాల్పుఁ డందు నొకపూఁటయు నుండఁగనీక త్రోచి పో
[1]నడచుఁ గలంచు డెందముల నారట పెట్టు మహోగ్రమూర్తియై. 289

టీక. చెడుగులన్ = చెడ్డవారిని; నిరసించు = నిందించునట్టి; మోక్షలక్ష్మి = ముక్తిసంపద; చేపడుటకుఁగాని హీనులన్ = పొంద వలనుపడని నీచులను; ప్రభావతిరస్కృతలోకపాలుఁడు = గొప్ప తనముచే తిరస్కరింపఁబడిన దిక్పాలురు కలవారు; బుడిబుడితాల్పుఁడు = బాలచంద్రుని ధరించిన కాలభైరవుఁడు; అందున్ = ఆ పాండురంగక్షేత్రమునందు; పోనరుచున్ = తఱుమును; కలంచున్ = కలఁతపెట్టును; మహోగ్రమూర్తియై = మిక్కిలి భయంకరమైన స్వరూపము కలవాఁడై; డెందములన్ = మనస్సులను; ఆరటపెట్టున్ = పరితాపపెట్టును.

ఉ. పువ్వును బూఁత పుట్టమును భూషయు దివ్యములై చెలంగ లే
జవ్వను లర్థిఁగొల్వ నొక చక్కని ఖేచరుఁ డొక్కనాఁడు మ
న్నవ్వనమాలికోటకమయావసథోపరివీథిఁ ద్రిమ్మరున్
గ్రొవ్వెసఁగన్ విమానరుచి కోకనదప్రియరోచి [2]నెచ్చఁగన్. 290

టీక. పూఁత=మంచిగంధము మొదలగువానిఁ బూసికొనుట; పుట్టమును = వస్త్రమును; భూషయున్ = ఆభరణమును; లేజవ్వనులు = లేతయౌవనము కల స్త్రీలు; అర్థిన్ = ప్రీతితో; కొల్వన్ = సేవింపఁగా; ఖేచరుఁడు = విద్యాధరుఁడు; అవ్వన.....వీథిన్ = ఆ పాండురంగక్షేత్రమునందలి బంగారు దేవాలయమోఁదిమార్గమున; గ్రొవ్వు, ఎసఁగన్ = గర్వము, అతిశయింపఁగా; విమానరుచి = అతఁడున్న విమానపుఁగాంతి; కోకనదప్రియరోచిన్ = చంద్రునికాంతిని; ఎచ్చఁగన్ = అతిశయింపఁగా; త్రిమ్మరున్ = తిరిగెను. అలం. ఉపమ.

---

1. క. నడుచు. చ. ట. నడచు. 2. క. యెచ్చఁగన్ చ. నెంచగన్. ట. పించగన్.

ఉ. ఏధితయౌవనోత్థమతి నెద్దియు మీఁదెఱుఁగంగలేక వి
ద్యాధరుఁ డాతఁ డాత్మరుచి [1]నాకసముఁ గగనప్రసూనరా
జీధరణాభిరామముగఁ జేయుచుఁ ద్రిమ్మరి క్షేత్రపాలుఁ డు
గ్రోధరసోగ్రమూర్తియయి కోయని యార్చె నభంబుఁ జూచుచున్. 291

టీక. ఆతఁడు, విద్యాధరుఁడు = ఆ విద్యాధరుఁడు; ఏధితయౌవనోత్థమతిక్ = వృద్ధిపొందిన యౌవనవదముచే; మీఁద ఎఱుఁగంగలేక = ముందు సంభవించుదానిని గుర్తెఱుఁగఁజాలక; ఆత్మరుచిక్ = తన (దేహ) కాంతిచే; ఆకసముక్ = దేవాలయముమీఁది గగనస్థలమును; కనక.....రామముగక్ = బంగారుపూవుల సమూహమును (మాలను) ధరించుటను మనోహరమగునట్లుగ; త్రిమ్మరక్ = తిరుగఁగా; క్షేత్రపాలుఁడు = కాలభైరవుఁడు; ఉగ్రోధరసోగ్రమూర్తి యయి = ఎక్కువైన కోపముచే భయంకరమగు రూపు కలవాఁడై; నభంబుక్ = ఆకాశమును; చూచుచుక్; కోయని; ఆర్చెక్.

సీ. కనువిచ్చి చూచుటగాక [2]దిగ్గునలేచె నమితసమాధి[3]స్థితమునికులము [మీఁక
గ్రుడ్డులఁ [4]బొదువు మక్కువలు దక్కుటగాక [5]పొదలాడెఁ జెట్లపైఁ బులుఁగు
పులుమేయు[6]తమకంబు దొలఁగుటగాక విహ్వలబుద్ధియై దాఁటె హరిణకులము
ప్రజ కేలఁ గర్ణరంధ్రములు మూయుటగాక పవిశంక నరనుతిప్రవణమయ్యెఁ
తే. బద్మనాభగృహోపరిభాగసంచ, రిష్ణుఖేచరదర్శనో ద్రిక్తహృదయ
కాలభైరవభైరవోద్వేలకంఠ,కుహరనిష్ఖ్యాతరోషనిర్ఘోష[7]విహృతి. 292

టీక. పద్మనాభ.....విహృతిక్ - పద్మనాభ = విష్ణునియొక్క; గృహ = ఆలయము యొక్క; ఉపరిభాగ = మీఁదిభాగమున; సంచరిష్ణు = తిరుగుచున్న; ఖేచర = విద్యాధరుని; దర్శన = చూచుటచే; ఉద్రిక్తహృదయ = ఉద్రేకము పొందిన మనస్సుగల; కాలభైరవ = కాలభైరవునియొక్క; భైరవ=భయంకరమై; ఉద్వేల, కంఠకుహర = అతిశయించిన గుహవంటికంఠమునుండి; నిష్ఖ్యాత = వెడలింపఁబడిన - బయలుదేరిన; రోషనిర్ఘోషవిహృతిక్ = కోపముతోఁగూడిన ధ్వనియొక్క విహారముచే; అమిత.....కులము = సాటిలేని యోగసమాధియందున్న మునుల సమూహము; కనువిచ్చి = కన్ను విప్పి; పులుఁగుమూఁక = పక్షుల సముదాయము; గ్రుడ్డులఁబొదువుమక్కువలు = గ్రుడ్లను పొదుగుట యందలి యిష్టమును; దక్కుగాక = విడుచుటయేగాక; చెట్లపైక్; పొదలాడెక్ = ఎగురసాగెను; హరిణకులము = లేళ్లగుంపు; పులుమేయుతమకంబుక్ = గడ్డి మేయుటయందలి ఆసక్తిని; తొలఁగుటగాక = విడుచుటయేగాక; విహ్వలబుద్ధియై=కలఁతపడిన మనస్సుగలదయి; దాఁటెక్ = గంతులిడెను. ప్రజ = జనసమూహము; కేలక్=చేతితో; పవిశంకక్=పిడుగు అను భ్రాంతితో; నరనుతిప్రవణము=అర్జునుని కొనియాడుటయం దాసక్తమయినది; అయ్యెక్. [పిడుగు పడినపుడు అర్జునుని పది పేళ్ళను పఠించినచో ఆ పిడుగు తమపైఁ బడదను నమ్మకము జనులకుఁ గలదనుట. ఆ శ్లోకమిది—శ్లో. అర్జునః ఫల్గుణః పార్థః కిరీటీ శ్వేతవాహనః, బీభత్సు ర్విజయః కృష్ణః సవ్యసాచీ ధనంజయః' అలం. ఉదాత్తము.

ఉ. మానని కోప మిట్లు మది మల్లఁడి గొల్వఁగ మింటికిక్ మహా
శ్యేనముపోలె బిట్టెగసి యొక్కుడు నుక్కున నుగ్రవిగ్రహుం
డై నెతితగ్గ నగ్గగనయాయివిమానముఁ ద్రొక్కి భగ్నముం
గా నొనరిం[8]పుడున్ ద్రిదశగాయకనాయకుఁ డుర్వీ[9]గూలినన్. 293

---

1. చ. కాకసమున్. 2. చ. ట. దిగ్గన. 3. క. స్థిర చ. ట. స్థిత. 4. చ. బొడముమంకు. 5. చ. ట. బొడవాడె. 6. చ. ట. గమకంబు. 7. చ. ట. వికృతి. 8. క. చుచున్. చ. ట. పుడున్. 9. చ. కూలుడున్.

టీక. మానని, కోపము = విడువని కోపము; మదిక్, మల్లడిగొల్పఁగక్ = కలఁతపఱుపఁగా; మింటికిక్ = ఆకాశముపైకి; మహాశ్యేనము పోలెక్ = పెద్దడేగవలె; బిట్టు, ఎగసి = వేగముగా ఎగిరి; [కర్తకేత్ర పాలుఁడగు కాలభైరవుఁడు] ఎక్కుడునుక్కునక్ = ఎక్కువ బలముతో; ఉగ్రవిగ్రహుండై = భయంకరమైన స్వరూపము కలవాఁడై; నెఱి, తగ్గక్ = అందము తగ్గునట్లుగా - ఆర్భాటము నశించునట్లుగా; అగ్గగనయాయివిమానముక్ = ఆ విద్యాధరుని విమానమును; భగ్నముంగాక్, ఒనరింపుడుక్ = నశింపఁజేయఁగా; త్రిదశగాయకనాయకుఁడు = దేవతల పాటఁగాఁడైన గంధర్వుఁడు; ఊర్వికి, కూలినక్ = భూమిపైని పడఁగా.

ఉ. కోలు మసంగి మ్రోఁగి బలుగోఱలు దీటుచు గ్రుడ్లు ద్రిప్పుచుక్
క్ష్వేళ లొనర్చుచుక్ మొగము జేవురుముద్దవిధంబునక్ మహా
భీలముగాఁగ వ్యాళవిభుఁ బెన్బలుఁ గీడ్చినమాడ్కి నీడ్చె న
బ్బాలిశుఁ గాలభైరవుఁడు పైకుబుసం బొక పోరు వెత్తఁగన్. 294

టీక. కోలుమసంగి = మిక్కిలి విజృంభించి; మ్రోఁగి = గట్టిగా అఱచి; బలుగోఱలు = పెద్ద కోఱలు; క్ష్వేళలు, ఒనర్చుచుక్ = సింహనాదము లొనరించుచు; మహాభీలముగాఁగక్ = మిక్కిలి భయంకరమైనది కాఁగా; వ్యాళవిభుక్ = పెద్దపామును; పెన్బలుఁగు = గరుడపక్షి; అబ్బాలిశుక్ = ఆ మూర్ఖుని - గంధర్వుని; పైకుబుసంబు = పయితోలు; ఒకపోరువు, ఎత్తఁగక్ = ఒక పోర లేచునట్లుగా; ఈడ్చెక్. అలం. ఉపమ.

క. ఈ[1]వడువున బులిదొడికిన,యావుపసిగ నుసురు[2]వోక కాసన్నుండౌ
నా విద్యాధరు భైరవదేవావృతుఁ గాంచి వాసుదేవుఁడు పల్కున్. 295

టీక. ఈ వడువునక్ = ఈ రీతిని; పులిదొడికిన యావుపసిగక్ = పులి ఆక్రమించిన ఆవు రీతిని; ['ఆవుపసిగక్ = గోవుకాఁగా' అని పూర్వటీక.] ఉసురువోకకుక్ = ప్రాణము పోవుటకు; ఆసన్నుండౌ = సమీపముగా - సిద్ధముగా - ఉన్న; విద్యాధరుక్; భైరవదేవావృతుక్ = భైరవునిచే ఆక్రమింపఁబడినవానిని; వాసుదేవుఁడు = శ్రీకృష్ణుఁడు - పాండురంగఁడు. అలం. ఉపమ.

శా. నాగాకల్ప! [3]యొహో పురే! నిలు విమానభ్రష్టుఁడై నేలపై
నీ గంధర్వుఁడు కూలి దర్పముడివోయెక్ జంపఁగారాదు; గా
ఢాగఃకర్తఁడేనియుక్ జడుపువాఁడైయుండ నర్థిక్ మహా
భాగుల్ చంపమి నీవెఱుంగుదువు; కోపం బాఁపు మీపట్టునన్. 296

టీక. నాగాకల్ప! = పాములు ఆభరణములుగా కల భైరవుఁడా! ఒహో సంబోధనార్థకము; పురే విచారార్థమున ఉపయుక్తము; నిలు = నిలువుము - ఆగుము; విమానభ్రష్టుఁడై = విమానమునుండి జారినవాఁడై; దర్పము, ఉడిపోయెక్ = గర్వ మణఁచుకొనెను; గాఢాగఃకర్తఁడేనియుక్ = గొప్ప అపరాధమును చేసినవాఁడైనను; జడుపువాఁడై = భయపడినవాఁడై; ఉండక్ = ఉండఁగా; అర్థిక్ = ప్రీతితో - దయతో; మహాభాగుల్ = ఉత్తములు; చంపమి = చంపక విడుచుట; ఈ పట్టునక్ = ఈ యెడ; కోపవంబు, ఆఁపుము = కోపమును నిలుపుము - విడువుమనుట.

క. అని శ్రీపతి యానతి యి,చ్చిన [4]ముందల విడిచె నతని సిద్ధవిభుఁడు; వాఁ
డును గులగులలై లా వగ,లిన మై విదలించుకొనుచు లేచెఁ గిదుకుచున్. 297

---

1. చ. ట. విధమున. 2. క. వోపకాసం. చ. ట. వోకకాస...3. క. యహో. చ. ట. యొహో. 4. క. మందల. చ. ట. ముందల.

టీక. శ్రీపతి = విష్ణువు; ఆనతి, ియిచ్చినన్ = ఆజ్ఞాపింపఁగా; మందలన్ = ముందు+తలను; వాఁడును, ఆ విద్యాధరుఁడును; గులగులలై = నలిగిపోయి; లావు, అగలిన, మైన్ = బలము, నశించిన, దేహమును ['లావు = బలము; అగలినన్ = పెల్లగిలగా - నశింపఁగా' అని పూర్వటీక.] కిదుకుచున్ = మూలుగుచు; లేచెన్.

ఉ. లేచి యతండు గాంచెఁ గదళీమృదులోరుయుగున్ హసస్తుఖున్
మేచకమేఘమూర్తి దినమిత్రసమాసమరత్నభూషితున్
లోచనధిక్కృతాంబుజదళున్ శతకోటిసుధాకరాగ్నిరు
గ్వీచిపరంపరోపమనవీనతనుప్రభు యాదవప్రభున్. 298

టీక. లేచి; అతండు = ఆ విద్యాధరుఁడు; కదళీమృదులోరుయుంగున్ = అరఁటిబోదెలవలె మృదువులైన తొడలుగలవానిని; మేచకమేఘమూర్తిన్ = నీలమేఘమువంటి దేహము కలవానిని; దిన ...భూషితున్ = పగలింటి సూర్యునితో సమానమగు (మిట్టమధ్యాహ్నపు సూర్యునివలె ప్రకాశించు) సాటిలేని రత్నాభరణములతో అలంకరింపఁబడినవానిని; లోచనధిక్కృతాంబుజదళున్ = కన్నులచే తిరస్కరింపఁబడిన తామరపూవురేకులు కలవానిని; శత.....ప్రభున్ = శతకోటిచంద్రులయొక్కయు, అగ్నులయొక్కయు కాంతుల సమూహముతో సరియగు వింత దేహకాంతులు కలవానిని; యాదవ ప్రభున్ = శ్రీకృష్ణుని; కాంచెన్. అలం. పరికరము, ఉపమ.

వ. ఇట్లు సచ్చిదానందకందంబగు నచ్చిందంబుదాల్పు ననల్పాద్భుతరస[1]నిమగ్నుండై కనుంగొనుచు నవతీర్ణగర్వవిద్యాధరుండై యవ్విద్యాధరుం డిట్లని వితర్కించు.

టీక. సచ్చిదానందకందంబు, అగు = సదానందమునకు, చిదానందమునకును మూలమైన; అచ్చిందంబుఁదాల్పున్ = శంఖమును ధరించిన శ్రీకృష్ణుని; అనల్పాద్భుతరసనిమగ్నుండై = ఎక్కుడైన ఆశ్చర్యమున మునిఁగినవాఁడై - ఎక్కువ ఆశ్చర్యపడినవాఁడై; కనుఁగొనుచున్ = చూచుచు; అవతీర్ణ గర్వవిద్యాధరుండై = దిగిన (నశించిన) గర్వవిద్య కలవాఁడై - నశించిన గర్వము కలవాఁడై; వితర్కించున్ = ఆలోచించెను.

శా. ఈపుంగ్రామణి యెవ్వఁడొక్కొ! హరి యి[2]ట్లొప్పాఁడె; సందేహమే
లా? పద్మాక్షుఁడె యంచు లోఁదెలిసి 'యో లక్ష్మీశ! యే ద్వన్నివా
సోపర్యభ్రచరద్విమానగుఁడనై యుండుండి యిట్లొక్కయు
త్రోపొదగ్రుఁడు గూల్పఁ గ్రొవ్వ[3]ఱిగి కన్గొంటిన్ సురేశున్నినున్. 300

టీక. పుంగ్రామణి = పురుషశ్రేష్ఠుఁడు; ఒప్పాఁడెన్ = కన్పడెను; పద్మాక్షుఁడు = తామరల వంటి కన్నులు కల విష్ణువు; తన్నివా.....గుఁడనై = నీ దేవాలయపుమీఁదిభాగమున ఆకాశమున తిరుగు విమానమున ఉన్నవాఁడనై; ఉతోప్పొపోదగ్రుఁడు = గొప్పకోపముచే భయంకరుఁడైనవాఁడు; క్రొవ్వు, అఱిగి = గర్వము నశించి; సురేశున్ = దేవతలప్రభువును; కన్గొంటిన్ = చూచితిని.

క. [4]నిర్మదులకుఁ దోఁచినక్రియ, దుర్మదులకుఁ దోఁప వీ వెదుట' [5]ననుచు మనో
మూర్తుర[6]వాపిఁ బడి మనుజ, ధర్మభటుఁడు తత్పదద్వితయ[7]కృతప్రతిభయై. 301

టీక. నిర్మదులకున్ = అహంకారము లేనివారికి; తోఁచినక్రియన్ = కన్పడినట్లు; ఈవు = నీవు; దుర్మదులకున్ = దురహంకారులకు; ఎదుటన్; తోఁపవు = కన్పింపవు; మనోమూర్తురవాపిన్ = మనస్సనెడి (భ్రమ్మబొమ్మలో) ఊకనిష్ప్రయోజనములో; పడి - పశ్చాత్తప్తుఁడై. మనుజధర్మభటుఁడు = కుబేర

---

1. క. నిర్మగ్నుండై. చ. ట. నిమగ్నుండై. 2. చ. ట. ట్టుఁబొందె. 3. చ. ఱియు. 4. చ. నిర్మలు. 5. చ. నగుచు. 6. ట. వ్యాప్తి. 7. చ. మానసుఁడై.

కింకరుఁడు - యమునుఁడు; తత్పదద్వితయకృతమతియై = ఆ విష్ణుని పాదద్వయమున స్థిరమైన మనస్సు గలవాఁడై; (ముందుపద్యముతో సమన్వయము.)

స్రగ్ధర. 'పాపోఽహం పాపకోపప్రవణమతిరహం బాలిశోఽహం సుధీదు
'ష్పాపిష్ఠోఽహం దుష్టకష్టప్రకృతిరహ మహం పామరాత్మాస్మి; నానా
రూపద్రోహోపచారార్బుదనిహితధియం క్రోధినం మా మవ త్వ
చ్ఛ్రీపాదాసక్తియుక్తం శివకర!' యనుచుఁ జిష్ణుం గృష్ణు న్నుతించెన్. 302

టీక. పాపోఽహం = నేను పాపాత్ముఁడను; అహం పాపకోపప్రవణమతిః, = నేను చెడ్డదైన కోపముగల బుద్ధికలవాఁడను; అహం బాలిశః, = నేను మూర్ఖుఁడను; అహం సుధీదుష్పాపిః, = నేనువిద్వాంసులను పొందరానివాఁడను; దుష్టకష్టప్రకృతిః, అహం = నేను దుష్టమును కష్టమునైన స్వభావము కలవాఁడను; అహం = నేను; పామరాత్మా, అస్మి = అజ్ఞాని నైతిని; నానా.....ధియం = పెక్కు విధములగు ద్రోహములయుఁ, అపచారములయు అర్బుదములయందు (అసంఖ్యాకములందు) ఉంచఁబడిన బుద్ధి కలవానిని; క్రోధినం = కోపము కలవానిని; త్వచ్ఛ్రీపాదాసక్తియుక్తం = నీ శ్రీపాద ములయెడ ఎక్కువ ఇష్టముతో కూడినవానిని; మాం = నన్ను; అవ = రక్షింపుము; శివకర! = మేలు కలిగించు ప్రభూ! జిష్ణుక్ = జయశీలుని; కృష్ణుక్; నుతించెన్.

వ. అని మతీయును. 303

చ. యదుకులనాథ! యిప్పు డితఁ డాగ్రహావృత్తి నొనర్చు నిగ్రహం
బిదియు ననుగ్రహంబ యగు, నింద్రియరాజికి [1]బంటుసేయు శ్రీ
మదము నణంచి నీయడుగుమానిసిగా ననుఁజేసెఁగాన; సం
పదగల గర్వి నిర్మమునిమాడ్కి నినుం గని కొల్వఁజాలునే? 304

టీక. ఆగ్రహావృత్తిక్ = కోపముతో; నిగ్రహంబు = శిక్ష; ఇంద్రియరాజికిక్ = ఇంద్రియములగుంపునకు; బంటుచేయు = లొంగునట్లు చేయునట్టి; శ్రీమదమును = సంపదచేతనైన గర్వమును; అడంచి = నశింపఁజేసి; ననుక్; నీయడుగుమానిసిగాక్ = నీపాదసేవకునిగా; నిర్మమునిమాడ్కిక్ = మమత లేనివానివలె.

క. మూఢుఁడ ననుఁబ్రోవు [2]మహా,ద్రిఢకు నిఁక జొరక నామతి వెలయుత దయా
గాఢత్వాజ్ఞ విమానా, రూఢుఁడనై జగములం దిరుగువాఁడ హరీ! 305

టీక. ఇఁకక్; నామతి = నామనస్సు; మహాద్రిఢకుక్ = పెద్దల నవమానించుటకు; చొఱక = ప్రవేశింపక - సిద్ధపడక; దయాగాఢత్వాజ్ఞక్ = ఎక్కువ దయతోడి నీయాజ్ఞచే.

చ. సురసదనంబునందయిన భీకరనిరయంబునందునైన భీ
కరనిరయంబునందయినఁ గర్త్మళంబున నుండు నామదిం
బొరయును గాతఁ గాతరసముద్ధరణోచితకార్యధుర్య! త్వ
చ్చరణసరోరుహద్వితయ సంతతిసంస్మరణానుషంగముల్. 306

టీక. సురసదనంబునందుక్ = అమరావతియందు; (స్వర్గమందు); భీకరనిరయంబునందుక్ = భయమునుగొల్పు నరకమునందు; కాతర.....ధుర్య! భయపడినవారిని రక్షించుపనిని భూనుకొను దేవుఁడా! త్వచ్చరణ.....షంగముల్ = నీ రెండు పాదపద్మములను ఎల్లపుడును స్మరించుటలతోడి కూడికలు; నామదిక్; పొరయునుగాక! = పొందునుగాక!

---

1. చ, బట్టు. 2. ట. మహాద్రీడకు.

క. అని వలగొని యాయదునం,దనునిరుపమదివ్యరూపదర్శనమున లోఁ
దనియుచుఁ జొక్కుచు మ్రొక్కుచు,జనియెన్ విద్యాధరుండు శతధృతితనయా!

టీక. వలగొని = ప్రదక్షిణముచేసి; నిరుపమదివ్యరూపదర్శనమునన్ = సాటిలేని దివ్యరూపమును చూచుటచే; తనియుచున్ = తృప్తిపడుచు; చొక్కుచున్ = పరవశత పొందుచు; చనియెన్; శతధృతితనయా !=నారదుఁడా !

క. మధుమథనునాజ్ఞ నేవం, విధమహిమ దలిర్చు క్షేత్రవిభు భైరవదే
వు ధరాధోభువనస్వర్గధామునుతుఁ గాంచి పిదపఁ గనఁదగుఁ గృష్ణున్. 308

టీక. మధుమథనునాజ్ఞన్ = మధువను రాక్షసుని చంపిన విష్ణుని యానతిచే; ఏవంవిధమహిమన్ = ఇట్టి గొప్పతనముతో; తనర్చు = ప్రకాశించునట్టి; ధరా.....నుతున్ = భూ,పాతాళ, స్వర్గలోకములచే కొనియాడఁబడువానిని.

శా. సాహిత్యాపరకాళిదాస! హరిపూజాగౌరవవ్యాస! గం
గాహల్లోహలవాగ్విలాస! రిపువర్గత్రాసకృత్ప్రాస! కాం
తాహర్షావహదృగ్విలాస! శ్రుతి[1]పద్యాయోజితాభ్యాస! హే
మాహార్యోపమధైర్యధుర్యపదవిన్యాసా! విధేయూరసా! 309

టీక. సాహిత్యాపరకాళిదాస ! = సాహిత్యవిద్యయందు రెండవ కాళిదాసు అయినవాఁడా ! హరి.....వ్యాస ! = విష్ణుని పూజించు గొప్పతనమున వ్యాసుఁడైనవాఁడా ! గంగా...లాస!=గంగా ప్రవాహమువంటి మాటలనేర్పుకలవాఁడా! రిపు.....ప్రాస! = శత్రుసమూహమునకు భయముగొల్పు ప్రాసము (అను ఆయుధము) కలవాఁడా ! కాంతా.....విలాస != స్త్రీలకు సంతోషము కలిగించు చూపులవిలాసము కలవాఁడా ! శ్రుతి.....భ్యాస ! = వేదమార్గమున చేయఁబడిన అభ్యాసము కలవాఁడా ! హేమా.....విన్యాసా ! మేరుపర్వతముతో సమానమైన ధైర్యమున అడుగు ఉంచువాఁడా!-మేరువువంటి ధైర్యము కలవాఁడా! విధేయూరసా!=విధేయులైన కుమారులు కలవాఁడా! (ఇవియన్నియు వేదాద్రిమంత్రికి విశేషణములు)

క. షడ్దర్శనపారగ! కవి, రాడ్డత్తానుగ్రహాభిరమ్య!*మదాంధ
ద్విడ్దంతిసింహ! మహిత, త్విడ్డశశతకిరణ! హృదయధృతహరిచరణా! 310

టీక. షడ్దర్శనపారగ! = ఆరు దర్శనముల అంతము చూచినవాఁడా - షడ్దర్శనములను బాగుగ ఎఱిఁగినవాఁడా ! [షడ్దర్శనములు - సాంఖ్యము - యోగము - న్యాయము - వైశేషికము - పూర్వమీమాంస - ఉత్తరమీమాంస.] కవి...రమ్య ! = కవిరాజుల కీయఁబడిన అనుగ్రహముచే మనోహరుఁడైనవాఁడా ! - కవులను అనుగ్రహించినవాఁడా ! మదాంధ..... సింహ ! = మదించిన శత్రువులను ఏనుఁగులకు సింహమైనవాఁడా ! మహిత.....కిరణ ! = అధికతేజస్సున సూర్యుఁడైనవాఁడా ! హృదయ.....చరణా! = మనస్సులో ఉంచఁబడిన విష్ణు పాదములు కలవాఁడా ! - సదా విష్ణుని ధ్యానించువాఁడా ! అలం. రూపకము, అనుప్రాసము.

మాలిని. వినయనయసముద్రా! [2]విస్తృతోల్లాసముద్రా
జననుతగుణజాలా! శత్రు[3]రాణ్మేనజాలా!
ధనదవదసమానా! ధన్యధీభ సమానా!
ఘనపురినరాగా! కావ్యదత్తానురాగా!

---

1. చ. పేద్య. *క. సధ. చ. వద. 2. క. శ్రు. చ. విస్తృ. ట. 3. చ. ట. రాణ్మా

టీక. వినయనయసముద్రా ! = వినయమునకు, నీతికి సముద్రమైనవాఁడా ! విస్తృతోల్లాస ముద్రా !=ఎక్కువైన సంతోషముతోఁగూడినవాఁడా ! జన.....జాలా ! = జనులచే కొనియాడఁబడిన గుణములగుంపుకలవాఁడా ! శత్రు.....జాలా ! =శత్రురాజు లను చేఁపలకు వలయైనవాఁడా ! ధన ధనదసమానా! = ధనమున కుబేరునితో సమానుఁడైనవాఁడా! ధన్యధీభాసమానా !=గొప్పబుద్ధిచే ప్రకాశించుచున్నవాఁడా ! ఘనవపురినరాగా ! = గొప్ప శరీరమను సూర్యుని వెలుఁగుకలవాఁడా ! - సూర్యుని తేజస్సువంటి తేజస్సు కలవాఁడా ! కావ్యదత్తానురాగా!=కావ్యములయెడ ప్రేమ (ఇష్టము) కలవాఁడా!

అలం. అనుప్రాసము, రూపకము.

గద్యము. ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథప్రణీతంబైన పాండురంగమాహాత్మ్యంబగు పరమభాగవత చరిత్రంబునందుఁ జతుర్థాశ్వాసము.

టీక. ప్రథమాశ్వాసాంతగద్యమునకు వలెనే.

ఇది శ్రీగౌతమసగోత్రపవిత్ర బులుసూపనామక సీతారామస్వామ్యవధానిసుపుత్ర, విద్వజ్జన విధేయ వేంకటరమణనామధేయగ్రథితంబైన పాండురంగమాహాత్మ్య టీకయందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

పాండురంగమాహాత్మ్యము

పంచమాశ్వాసము



షణ్ముఖజననీ మహి
భాషానిభనిజవధూశుభప్రదలీలా!
భూషితకల్యాణోజ్జ్వల
వేషా! రామాఽనుజేంద్ర వేదాద్రీశా! 1

టీక. శ్రీ...లీలా! = శ్రీషణ్ముఖజననీ = పార్వతీదేవితోను; మహి = భూదేవితోను; భాషా = సరస్వతీదేవితోను; నిభ = సమానమైన; నిజవధూ = ధర్మపత్నికి; శుభప్రదలీలా! = మేలొనర్చు విలాసముకలవాఁడా! భూషిత.....వేషా! = అలంకరింపఁబడిన చొక్కపు కాంతిగల అలంకారములు (ఆభరణాంబరాదులు) కలవాఁడా! ['కల్యాణోజ్జ్వల = చొక్కపు బంగారుచే వెలుఁగునట్టి' అని పూర్వటీక.]

వ. ఆకర్ణింపుము. 2

క. అని యాక్రియ నానతి యిచ్చిన హెచ్చిన సంతసంబు చిత్తముతోడం
బెనఁగొన ననిమిషముని యిట్లను నజ్జగదేకనిధికిఁ బ్రాంజలి యగుచున్. 3

టీక. ఆనతియిచ్చినన్ = తెలుపఁగా; సంతసంబు=సంతోషము; చిత్తముతోడన్ = మనస్సుతో; పెనఁగొనఁగాన్ =కలిసిపెనవేసికొనఁగా - మనస్సున ఎక్కువ సంతోషము కలుగఁగా; ప్రాంజలి=చేతులు జోడించినవాఁడు; అనిమిషముని = దేవముని - నారదుడు; అజ్జగదేకనిధికిన్ =ప్రపంచములకు ఒక్కటే యొక్క నిధియైనవానికి - శివునికి;-(పరమేశ్వరునిగూర్చి యనుట.) ఇట్లనున్.

తే. క్షేత్రమాహాత్మ్యమును మహాక్షేత్రపాల, దివ్యచరితంబు నందుండు దేవదేవు
గుణకలాపంబుఁ బుండరీకునిమహిమయు,నింటి భవబంధములు వీడుకొంటి దేవ! 4

టీక. అందుండు = ఆక్షేత్రముననున్న; దేవదేవుగుణకలాపంబున్ = పాండురంగనిగొప్పగుణములను; భవబంధములన్ = సంసారబంధములనుండి; వీడుకొంటిన్ = విడువడితిని. (వానిని వినుటచే నాకు పునర్జన్మరాహిత్య మగునని నారదుఁడు తలఁచె ననుట.]

తే. ఎన్నిద్వారంబు [2]లయ్యాయియెడ వసించు,ద్వారదేవత లెంద ఆస్థలములందుఁ
బ్రబలు[3]క్షేత్రాది పుణ్యావైభవము వేర,నొండుగలదేని యానతియిండు మతియు.

టీక. అయ్యాయియెడన్ = ఆ యా ద్వారములదగ్గఱ; ఆస్థలమునందున్ = ఆ క్షేత్రమున; ప్రబలు = పేరుపొందు; క్షేత్రాది = క్షేత్రాదికము; ఇండు = వేఱైనది.

---

1. చ. నుజయ్య. 2. చ. లయ్యయి. 3. చ. క్షేత్రావి.

క. అని నారదుండు ప్రార్థిం,చినఁ బద్మదళాయతాక్షుఁ జిత్తాంభోజం
బున నిల్పి యతనిఁ [1]బలుకుక్, మనసిజమర్దనుఁడు మధురమధురారభటిన్. 6

టీక. మనసిజమర్దనుఁడు = మన్మథుని మర్దించిన శివుఁడు; చిత్తాంభోజంబునన్ = హృదయపద్మమున; పద్మదళాయతాక్షున్ = తామరఱేకులవలె విశాలములైన కన్నులు కలవానిని - విష్ణువును; నిల్పి = ఉంచి; అతనిన్ = నారదునిగూర్చి; మధురమధురారభటిన్ = మిక్కిలి మధురమైన గంభీరస్వరముతో; పలుకున్.

క. సుఖమాలికాతరంగిణి, సఖియై భీమరథిఁగూడి చను నెచ్చట స
త్పుఖకర మచ్చోటు చతు,ర్ముఖముఖ[2]సుత మాదితీర్థమునునై వెలయున్. 7

టీక. సఖియై = చెలికత్తెయై - తోడఁగూడినదై; చతుర్ముఖముఖసుతము = బ్రహ్మలచేఁ గొనియాడఁబడినది; ఆదితీర్థము = ప్రధానతీర్థము; వెలయున్ = ప్రకాశించును.

క. పూర్వద్వారం బగునది, దర్వీకరసార్వభౌమ[3]తల్పునగరికిన్
సర్వసుపర్వార్చితపద, గీర్వనిత వసించు నచటఁ గృష్ణుని యాజ్ఞన్. 8

టీక. అది = సుఖమాలికాభీమరథుల సంగమస్థలము; దర్వీ.....నగరికిన్ = శేషశాయి యగు విష్ణుని నగరికి; పూర్వద్వారంబు = తూర్పువాకిలి; అచటన్ = ఆచోట; సర్వసుపర్వార్చితపద = సమస్త దేవతలచేతను సేవింపఁబడిన పాదములు కలదైన; గీర్వనిత = సరస్వతీదేవి; వసించున్.

క. శ్రీసహితము సిద్ధేశ్వర, నామాంక [4]మపంకజలసనాథము లక్ష్మీ
కాముకనిహితము ఖచరా, లీమాన్యమునైన శంభులింగముతోడన్. 9

టీక. శ్రీసహితము = సంపదచే గొప్పది; సిద్ధేశ్వరనామాంకము = సిద్ధేశ్వర మను పేరు కలది; అపంకజలసనాథము = బురదలేని (తేఁట)నీటితో కూడినది; లక్ష్మీకాముకనిహితము = విష్ణువుచే ఏర్పఱుపఁబడినది; ఖచరాలీమాన్యమును = దేవతలగుంపునకు గౌరవింపఁదగినదియును; శంభులింగముతోడన్ = శివలింగముతో; [మోఁదిపద్యముతో సమన్వయము.] అలం. పరికరము.

క. తగు దక్షి[5]ణంపువాకిలి, నగధరునగరునకు భీమనందన[6]పొందుం
దగిలినయది యచ్చోటన, యగమ్యపుష్పావతీమహానది యనఘా! 10

టీక. నగధరునగరునకున్ = గోవర్ధనగిరి నెత్తిన విష్ణువుక్షేత్రమునకు; దక్షిణంపువాకిలి; తగున్; అనఘా! = పాపములు లేని నారదమునీ ! అచ్చోటన = ఆ దక్షిణద్వారప్రదేశమునన్; అగమ్య... ... నది = సాటిలేని పుష్పావతి యను పేరి యేఱు; భీమనందనపొందున్ = భీమరథీనది సంగమమును; తగిలినయది = పొందినది.

క. దానస్నానాదిహృతా, జ్ఞానానలదాహమైన సంగమతీర్థం
బానెలవున విఖ్యాతం, బైనది; సుర లుండుదురు శిలాకృతి నందున్. 11

టీక. దాన.....దాహము = దానము, స్నానము మొదలగువానిచేత నశింపఁజేయఁబడిన అజ్ఞాన మను అగ్నిమంట; ఆ,నెలవునన్ = అచ్చోటనే; విఖ్యాతంబు, ఐనది = ప్రసిద్ధమై యున్నది; అందున్; సురలు = దేవతలు; శిలాకృతిన్ = శిలా(విగ్రహ)స్వరూపములతో; ఉండుదురు.

వ. అది భవదీయాశ్రమం బగుట నీ వెఱుంగుదు వదియునుంగాక. 12

టీక. భవదీయాశ్రమము = నీ నివాసము - నారదాశ్రమమనుట.

---

1. చ. బలుకన్. 2. క. నత. చ. నుత. 3. చ. తల్పమగతి. 4. చ. ముపంకమయ. 5. చ, ణంబు. 6. చ. నుబొందుం.

చ. కలఁడొకబోయ తన్నికట కాననభూమి; నతండు విల్లున
మ్ములు ధరియించి కల్మషసమూహము లెత్తినమేనుఁబోలెఁ బే
రలుక వహించెనేని హృదయంబు గలంగు [1]ధరాధరస్థలీ
నిలయవసత్కరీంద్రులకు; నిక్కమ, తక్కుమృగంబు లోర్చునే? 13

టీక. తన్నికటకాననభూమిన్ = దాని చేరువనున్న అడవియందు; కల్మష.....వోలెన్ = శరీరమును దాల్చిన పాపములగుంపులవలె; పేరలుక = ఎక్కువ కోపమును; వహించెనేనిన్ = పొందిన యెడల; ధరాధర.....కరీంద్రులకున్ = కొండగుహలయందు నివసించుచున్న ఏనుఁగులకును; హృదయంబు; కలంగున్ = కలఁతపడును; నిక్కమ = ఇది యథార్థమే; ఓర్చునే? = సహింపఁగలవా? (లేవనుట.) అలం. ఉపమ, అర్థాపత్తి.

చ. అడవికి వేఁటమై నరిగి యాతఁ డొకానొకనాఁ డొకింతయున్
మెడ మలఁగింపలేక తన మేపొడ [2]లొండును రెండు నేకమై
పొడమఁగ [3]బీదకన్నుపడి [4]బూడిదపండునుబోలె బూఁదుపా
రెడు నొక దుప్పికిం గవియఁ బ్రేలి భయజ్వరతప్తచిత్తమై. 14

టీక. మెడ, మలఁగింపలేక = మెడను త్రిప్పలేక; తన, మేపొడలు = తన శరీరమునిండి మచ్చలు; ఏకమై కలసి; పొడమఁగన్ = గోచరముకాఁగా; బీదకన్నుపడి=బెదరుచూపులుగలిగి; బూదు పాఱెడు = బూజుపట్టిన; దుప్పికిన్, కవియన్ = దుప్పిని, ఎదురొ్కనఁగా; ప్రేలి = తపించి; భయ జ్వరతప్తచిత్తయై = (దుప్పి) భయము అను రోగముచే తపింపఁబడిన మనస్సు కలదయి; (ముందున కన్వయము.)

తే. ఆ చమూరువు యూథంబుఁ ద్రోచిపఱిచె,వింట నమ్మేర్చి బోయ [5]వెన్వెంటఁ [6]దఱిమె
లోలజిహ్వాకరాళ[7]విశాలముఖత, [8]నోలి భీతేందుమృగశాబమో యనంగ 15

టీక. ఆ చమూరువు = ఆ దుప్పి; వింటన్, అమ్మున్, ఏర్చి = ధనుస్సున బాణము సంధించి; బోయ; వెన్వెంటన్; తఱుమన్; లోల.....ముఖతన్ = తీటుచున్న నాలుకలచే భయంకరమైన ముఖము కలుగుటను (రాహువున కనుట); ఓలిన్ = క్రమమున; భీతేందుమృగశాబమో అనంగన్ = భయపడినట్టియు, చంద్రునియం దున్నట్టియు జింకపిల్లయో అనునట్లు; యూథంబుఁ ద్రోచి = మందను విడిచి; చనియెన్. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. ఆ రురు వీగతిం బఱిచి యగ్రమహిం బడి లేచి వెండియున్
భూరిరయంబునం జని వపుర్వ్యథ సంగమతీర్థతీరవి
స్ఫారలతానికుంజములు బల్వడి దూఱునెడం గిరాతుఁడున్
క్రూరశిలీముఖంబు దొడి గుండియగాఁడఁగ నేసె; నేసినన్. 16

టీక. ఆ రురువు = ఆ దుప్పి; ఈగతిన్ = ఈరీతిగా; పఱిచి = పరుగెత్తి; అగ్రమహిన్ = ముందున్న నేలపై; భూరిరయంబునన్ = ఎక్కువ వేగమున; వపుర్వ్యథన్ = శరీరమునందలి బాధచే; సంగమ.....కుంజములు = సంగమతీర్థమునందలి విశాలములగు తీగలపొదలను; బల్వడిన్ = మిక్కిలి వేగముతో; క్రూరశిలీముఖంబు = వాఁడిబాణమును; దొడి = సంధించి, గుండియగాడఁగన్ = గుండెలలో నాటుకొనునట్లు; ఏసెన్ = కొట్టెను.

---

1. చ. దదోదర. 2. చ. లొడ్డును. 3. చ. జీత. 4. చ. బూడెదపన్ను. 5. చ. వెన్నంట. 6.క. దఱుమ. చ. దఱిమె. 7. చ. విశాఖ. 8. చ. నోవి.

సీ. ఆశరముఖనిభం బా శర మటుదాఁకఁ బవనాభిహతిఁ దూలు బంధుజీవ
కుంజంబు పువ్వులఁ [1]గూలించువిధమున నవనవతీతజబిందువులు [2]దొరఁగఁ
జేయుచు వివృతాస్యసీమఁ బ్రాణానిలప్రస్థానపటహోగ్రరవ మనంగ
నార్తనాదముగ్రమ్మ నది యేటి తెలిసీటితెమలున నుఱికి దేదీప్యమాన
తే. హాటకవిమాన మెక్కి విద్యాధరేంద్రుఁ
డగుచు లావణ్యపుష్పాస్త్రుఁ డగుచుఁ జంద్ర
సాంద్రతనుకాంతి యగుచు నతీంద్రమహిమ
గగనమున కేఁగెఁ; దొలుమేను కానఁబడదు. 17

టీక. ఆశరముఖనిభంబు = అగ్నిజ్వాలతోసమానమైన; పవనాభిహతిక్ = గాలిదెబ్బచే; తూలు= తూలిపోవు - ఊఁగులాడు; బంధుజీవకుంజంబు = మంకెనచెట్లపొద; ['కుంజము = చెట్టు' అని పూర్వ టీక.] కూలించువిధమునక్ = రాల్చురీతిని; నవ.....వులు = కొంగొత్త రక్తపుబిందువులు; తొరఁగఁజేయుచుక్ = స్రవించుచు; వివృతాస్యసీమక్ = తెఱవఁబడిననోటినుండి; ప్రాణానిల..... రవము, అనంగక్ = ప్రాణవాయువు బయలుదేఱునప్పటి డప్పుల గొప్పధ్వనులో యనునట్లు; ఆర్త నాదము = ఏడుపుధ్వని; క్రమ్మక్ = వ్యాపింపఁగా; అది ఆ దుప్పి; ఏటితెలిసీటితెమలునక్ = నది యొక్కస్వచ్ఛమైన నీటి ప్రవాహమునందు; దేదీప్యమానహాటకవిమానము = మిక్కిలి ప్రకాశించు బంగారువిమానమును; విద్యాధరేంద్రుఁడు = విద్యాధరు లను దేవగణమునకు ప్రభువు; లావణ్యపుష్పాస్త్రుఁడు = చక్కఁదనమున (తళుకున) మన్మథుఁడు; చంద్రసాంద్రతనుకాంతి = చంద్రునివలె దట్టమైన దేహప్రకాశముకలవాఁడు; అతీంద్రమహిమక్ =ఇంద్రుని గొప్పతనమును మాఱిన గొప్పతనముతో; గగనమునకుక్ = స్వర్గమునకు; ఏఁగెక్; తొలిమేను = వెనుకటి (జింక)దేహము. అలం. ఉపమ.

శా. చిత్తం బద్భుత మంద నమ్మృగవధాజీవుండు లోలోనఁ ద
ద్వృత్తంబుక్ బలుమాఱు మెచ్చి నిజదుర్వృత్తిక్ విసర్జించుచుక్
దత్తీరాంబువు నాడి క్రోలి విగతాతంకాత్ముఁడై శుద్ధి ద
ళ్కొత్తక్ ముక్తశరీరుఁడై కనియె దివ్యుల్ మెచ్చ నుచ్చస్థితిన్. 18

టీక. అమ్మృగవధాజీవుండు = ఆబోయవాఁడు; చిత్తంబు = మనస్సు; అద్భుతము, అందక్ = ఆశ్చర్యమును పొందఁగా; లోలోనక్ = మనస్సునందే; తద్వృత్తంబుక్ = ఆ జరిగినదానినంతటిని - (తాను దానిని చూచి వెంబడించి, కొట్టఁగా, అది విద్యాధరుఁడగుట మున్నగుదానిని] ['వృత్తంబుక్ = వృత్తిని'అని పూర్వటీక.] నిజదుర్వృత్తిక్ = తనచెడ్డవృత్తిని - జంతువులను జంపు పనిని; విసర్జించుచుక్ = విడుచుచు; తత్తీర్థాంబువులు, ఆడి = ఆ తీర్థపుజలమున స్నానమాడి; క్రోలి = ఆ నీటిని త్రాగి; విగతాతంకాత్ముఁడై = నిర్విచారమైన మనస్సు కలవాఁడై; తళుక్కొత్తక్ = ప్రకాశింపఁగా; ముక్త శరీరుఁడై = (ఎరువఁబడిన) ముక్తిసిపొందిన - దేహముకలవాఁడై; దివ్యుల్ = దేవతలు; ఉచ్చస్థితిక్ = గొప్పస్థితిని; పొందెన్.

క. కావునఁ దత్తీర్థంబున, నేవలనఁ బరాసులగు విహీనమతులకుక్
గైవల్యసిద్ధి యగునన, నీవలె నతిశుద్ధమతుల నేటికి నెన్నన్? 19

టీక. ఏవలనన్ = ఏవైపునను - ఏవిధముననైననుసరే; పరాసులు = మరణించినవారు; విహీన మతులకుక్ =బుద్ధిలేనివారికిని - మూర్ఖులకును; కైవల్యసిద్ధి = మోక్షసిద్ధి; అగుక్ = కలుగును. అలం. అర్థాపత్తి.

---

1. చ. గూరించు. 2. చ. ట. దొరుగ.

సీ. సంధ్యల [1]మూఁట నిచ్చ [2]నివాళు లిచ్చుచు బిరుదాంకమాలికల్ పేరుకొనుచు
లోచూపు దివుట నాలోకించి చొక్కుచుఁ బులకాశ్రుగాద్గద్యములఁ బొరయుచు
శ్రుతు లెట్టు లట్ల సంస్తుతు లాచరించుచు [3]వీనులఁ దక్కథా[4]వితతి వినుచుఁ
గరతాళగతులఁ [5]జొక్కటముగా నాడుచు [6]నావేశమూర్ఛల నలఁతఁ గనుచు

తే. విష్ణు సేవింతు రచట నవ్వీబుధవల్ల,భాజనంబులు తత్కృపాభాజనంబు
లమ్మహాక్రీడనస్థలి నాచరించె, లంఘనాక్రీడనము దొల్లి లచ్చిమగఁడు. 20

టీక. సంధ్యల, మూటక్ =మూఁడు సంధ్యలయందును; నిచ్చ = ఎల్లప్పుడు; నివాళులు = హారతులు; పేరుకొనుచుక్ = పఠించుచు; లోచూపుక్ =అంతర్దృష్టిని; దివుటక్ = పూనికతో; చొక్కుచుక్ = పరవశమగుచు; పులకాశ్రుగాద్గద్యములక్ = గగుర్పాటు, కన్నీరు, గొంతుమూడి మాటరాకుండుటలను; పొరయుక్ = పొందును. శ్రుతులు = వేదములు; ఎట్టు = ఎట్లు వర్ణించునో; సంస్తుతులు, ఆచరించుచుక్ = కొనియాడుచును; తత్కథావితతిక్ = ఆ విష్ణుని కథలను; కరతాళగతులక్ = చేతులతో తాళములను వేయుచు - చప్పట్లు చఱచుచు; చొక్కటముగాక్ = చక్కఁగా; ['చొక్కటము = స్వచ్ఛము' అని పూర్వటీక.] ఆవేశమూర్ఛలక్ = పరవశతచేతను తెలివితప్పుటచేతను; అలఁతక్, కనుచుక్ = అలసటపొందుచు; ఆవ్వీబుధవల్లభాజనంబులు = ఆదేవతాస్త్రీలు, తత్కృపాభాజనంబులు= ఆ విష్ణుని దయకు పాత్రము లగువారు; తొల్లి = పూర్వము; లచ్చిమగఁడు = విష్ణువు; అమ్మహాక్రీడనస్థలిక్ = ఆ గొప్ప యాఁటలాడుచోట; లంఘనాక్రీడనముక్ = గంతులాఁటను; ఆచరించెక్ =చేసెను.

మ. వినుమా శౌరికి నోడి సంగమమరుద్వ్యేషి యొచ్చో[7]టికో
చని వెండిం జనుదెంచి యచ్చట శిలాసంచన్న దేహంబుతో
డ నిలాగర్భమునందు డాఁగఁ గని [8]గాఢక్రోధుఁడై దేవకీ
తనయుం డాశిల గ్రొచ్చి వైచి [10]మెదిపెక్ దద్దైత్యుఁ జూర్ణంబుగన్. 21

టీక. సంగమమరుద్వ్యేషి = సంగముఁడను రాక్షసుఁడు; వెండిక్ = మఱల; శిలాసంచన్న దేహంబుతోడక్ = రాతిచే కప్పఁబడిన దేహముతో; ఇలాగర్భమునందుక్ = భూమిలోపలిభాగమున; గాఢక్రోధుఁడై = ఎక్కువ కోపము కలవాఁడై; గ్రొచ్చివైచి = తొలఁచి, పగులఁగొట్టినైచి; తద్దైత్యుక్ = ఆ రాక్షసుని; చూర్ణంబుగాక్, మెదిపెక్ = పిండి యగునట్లుగా నలిపెను.

క. పువ్వీలఁతుతండ్రి యచ్చట, మువ్వంకమురువున మురళి మ్రోయించె మనం
[11]బువ్వీళ్లూరఁగ శ్రుతులకు, నవ్వీధ[12]ము తదీయపదయుగాంకము [13]దెలుపన్. 22

టీక. పువ్వీలఁతుతండ్రి = మన్మథునితండ్రియగు విష్ణువు; మువ్వంకమురువునక్ = త్రిభంగీపద్ధతితోనుండి; శ్రుతులకుక్ =చెవులకు; తదీయపదయుగాంకము = అతని రెండుపాదముల గుఱుతులు.

క. మహి నేవంవిధచిత్ర,వహుగు నద్దక్షిణంపువాకిట[14]మహిమల్
బహువిధముల వినుతింపఁగ, నహిపతియుం జాలఁ డనిన నన్యులవశమే? 23

---

1. మూఁడు. 2. చ. నివారువిచ్చు. 3. చ. విష్ణునిం. 4. చ. వినుతి. 5. శ. ర. మిక్కుటము. 6. చ. నావేశ. 7. చ. టికిం. 8. చ. బాధ. 9. చ. సిల. 10. మెదపెన్. 11. క. బువ్వీళ్లూ. చ. టు. శ. ర. ఖవ్వీళ్లూ. 12. శ. ర. మఁదది. 13. చ. దెలుపున్. 14. చ. మహితుల్.

టీక. మహిక్ = భూమిపై; ఏవంవిధచిత్రావహము = ఇట్టి విచిత్రములు గల్గించునది - చిత్ర వంతమా; బహుముఖములక్ = పెక్కుగొంతుల; వినుతింపఁగక్ = కొనియాడుటకు; అహిపతియుక్ = శేషుఁడును; చాలఁడు = తగఁడు; అలం. అర్థాపత్తి.

సీ. తనకటాక్షములు సంతానచింతారత్ననిర్మాణపరిమాణనికర మన గఁ
దనవిలాసంబు మద్వైరిశంబరనిషూదనపాలితపురఃపతాక యనఁగఁ
దన మనస్సగసి సంతత చిదానందవైభవమరాళము కున్కిపట్టనంగఁ
దనప్రసాదంబు భక్తవరేణ్యదుర్గతిక్షాళనోచితచంద్రగోళి యనఁగ

తే. వెలయు నేదేవి యాదేవి విద్రుమద్రు,కద్రునిర్ణిద్రతనుకాంతిభద్ర పరమ
మాయ భువనేశ్వరి [1]వసింప మధువిరోధి,[2]ధామమునఁ గల్గు పశ్చిమద్వార మమరు.

టీక. తనకటాక్షములు = తనకడకంటి చూపులు; సంతాన.....నికరము = కల్పవృక్షము యొక్కయు, చింతామణియొక్కయు సృష్టికొఱకైన పరమాణుసమూహము; (భువనేశ్వరీదేవి కటాక్షములు కోరిన కోరికల నొసంగునవి యనుట). మద్.....పతాక = నా శత్రువైన మన్మథుఁడు పాలించుపతాక-బిరుదైనది; మనస్సరసి = మనస్సనెడి సరస్సు; సంతత.....మరాళమునకున్ = శాశ్వతమగు చిదానందవిభవమను హంసకు; ఉన్కిపట్టు = నివాసము; తనప్రసాదంబు = తన యనుగ్రహము; భక్త.....చంద్రగోళి = ఉత్తమభక్తుల దుర్గతిని కడిగివేయుటకుఁ దగిన వెన్నెల [వెన్నెల వలని మంచువలన కడుగఁబడినట్లు ఈ దుర్గవలన దుర్గతులు కడిగివేయఁబడుననుట.] విద్రుమ..... కాంతి = పగడపుఁజెట్టుయొక్క పింగళవర్ణపు దేహకాంతి కలది; పరమమాయ = మహామాయాస్వరూపిణి; మధువిరోధిధామమునక్ = మధురాక్షసునికి శత్రువగు విష్ణుని నివాసమగు పాండురంగక్షేత్రమున; అమరుక్ = వెలయుచుండును. అలం. ఉల్లేఖ, రూపకము, ఉదాత్తము.

ఉ. పోర్మహిషుక్ నిజాంఘ్రిఁగల బొట్టనవ్రేల్తుద[3]మట్టి పట్టి ముక్
జేర్మిఁ దదంగముక్ [4]మెదిపి పెట్టిన నెత్తురుబొట్టు[5]బోలె జ్యో
తిర్మయవీక్షణం బలిక[6]దేశమునం గల దుర్గస్వర్గదక్
[7]వార్మణిధారి [8]యుత్తరపువాకిట నిల్పినవాఁడు కాపు[9]గాన్. 25

టీక. పోర్ = పోరు - యుద్ధముచేయునట్టి; మహిషుక్ = మహిషాసురుని; నిజాంఘ్రిఁగల = తన పాదమునందున్న; మట్టి, పట్టి = త్రొక్కిపట్టి; ముక్ = తొలుత; జేర్మిక్ = ప్రీతితో; తదంగముక్ = ఆ యసురుని దేహమును; మెదిపి = నలిపి; జ్యోతిర్మయవీక్షణంబు = తేజోమయమగు (అగ్ని రూపమగు) కన్ను; అలికదేశమునక్ = నొసటియందు; దుర్గక్ = కాళిని; స్వర్గదక్ = మోక్షము నిచ్చుదానిని; కాఁపుగక్ = రక్షణగా; వార్మణిధారి = నీటియందు పుట్టిన కౌస్తుభమణిని ధరించిన విష్ణువు; ["వార్మణధారి = కవచసమూహములను ధరించినవఁడు - విష్ణుఁడు" అని పూర్వటీక.] అలం. ఉపమ.

క. తరణియు భైమియును బర,స్పర మచ్చటఁగూడి నిగుడఁ బావనమగు త
త్సరిదంబువునం దాడిన,నరునకు నవ్వారి చరణనఖమున వెడలున్. 26

టీక. తరణియుక్ = ఆ పేరుగల నదియును; నిగుడక్ = వ్యాపింపఁగా - ప్రవహింపఁగా; పావనమగు = పవిత్రమైన; తత్సరిదంబువునందుక్ = ఆ నీటిలో; ఆడిన = స్నానముచేసిన; నరు

---

1. చ. వసించు. 2. చ. వామ. 3. చ. మట్ట. 4. చ. మెదటి. 5. చ. వోలె. 6. క. దేహము. చ. దేశము. 7. క. వర్మణ. చ. వర్మణి. 8. క. నుత్త. చ. యుత్త. 9. క. గన్. చ. గాన్.

నకున్; అవ్వారి = ఆ నదీజలము; చరణనఖనముకున్ = కాలిగోటియందు; (అందు స్నానముచేసిన వారు విష్ణువు లగుదురు - అనఁగా వారికి విష్ణుసారూప్యము కలుగుననుట.]

క. ఎవ్వఁడు వ్యాధిగ్రస్తుం, డెవ్వఁడు భయవిహ్వలాత్ముఁ డెవ్వం [1]డధనుం
డవ్వాఁ డచ్చటి దుర్గం, బువ్వలఁ [2]బూజించి యిష్టభోగము లొందున్. 27

టీక. భయవిహ్వలాత్ముఁడు = భయముచే చలించిన మనస్సు కలవాఁడు; ఇష్టభోగములు = కోరిన సుఖములను.

వ. ఇన్నాలుగు నంతర్ద్వారంబు లింక బహిర్ద్వారంబుల ప్రకారం బాకర్ణింపు మని గోకర్ణకుండలుం డాకర్ణనవశంవదాశయుండగు కుశేశయాసనసూతి కిట్లనియె. 28

టీక. అంతర్ద్వారంబులు = లోపలి ద్వారములు; బహిర్ద్వారంబులు = బయటి ద్వారములు; గోకర్ణకుండలుండు = శివుఁడు; ఆకర్ణనవశంవదాశయుండు = వినుటయందు ఆసక్తమగు మనస్సు కల వాఁడు; కుశేశయాసనసూతికిన్ = కమలాసనుఁడగు బ్రహ్మకుమారుఁడగు నారదునిఁగూర్చి.

సీ. కఱికురక్కసుని నొక్కరుని [3]జిక్కఁగఁ [4]ద్రొక్కి భద్రకాళిక [5]యెందుఁ బ్రస్ఫురించు
నిందుండువిధమున నెందు నే వసియింతు నఱలేక కోటీశ్వరాహ్వయమునఁ
బ్రవహించు నెందు నభ్రంకషోర్ములఁ బుణ్యజల యను జలధియోషామతల్లి
నతజగత్త్రితయ శ్రీనారాయణీదేవి వర్తించు నెందేని వార్త కెక్కి
తే. యట్టి [6]యట్టాలతోరణ[7]హట్టకుట్టి, మస్ఫురద్గోపురై డూకమణిమయోరు
హర్మ్యరమ్యంబు కరవీరమను పురంబు, పశ్చిమద్వారమగు జగత్పతినగరికి. 29

టీక. కఱికురక్కసునిన్ = క్రూరరాక్షసుని; చక్కగన్ = బాగుగా; ప్రస్ఫురించున్ = ప్రకాశించునో; ఆఱ = భేదము ('కొఱఁత'అని పూర్వపుటీక.) అభ్రంకషోర్ములన్ = ఆకసము నంటు ఎత్తగు అలలతో; జలధియోషామతల్లి = సముద్రమునకు భార్యయగు గొప్పనది; నతజగత్త్రితయ = వంగియున్న (లొంగిన, మూఁడులోకములు-(స్వర్గ, మర్త్య, పాతాళములు) కలది; వార్తకున్, ఎక్కి= ప్రసిద్ధికెక్కి; అట్టాల.....రమ్యంబు=బురుజులు, తోరణములు, ఆంగడిపీఠులు, తిన్నెలు, ప్రకాశించు గోపురములు, దడిగోడలయిండ్లు, మణులుతాపిన మేడలు మున్నగువానిచే చక్కనిది; జగత్పతినగరికిన్ = పాండరంగక్షేత్రమునకు. ["ఏడూక = లోపల యెముకలు పేర్చి మెత్తినగోడ'అని పూర్వటీక. ఏడూక మన దడిగోడ - ఐడూకము దడిగోడల యిల్లు.]

తే. ధరణిఁ గృష్ణానదీతీర భూర్వలాఖ్య,తీర్థరాజాధివాసినై తీర్థచరణ
ధామమణి సౌధదక్షిణద్వారమేను,జాగరూకతఁ బాలింతు యోగినర్య ! 30

టీక. ధరణిన్ = భూమిపయి; కృష్ణా.....వాసినై = కృష్ణానదీతీరమున నున్న భూర్వల మను ప్రధానక్షేత్రమున నివసించువాఁడనై; తీర్థచరణధామమణిసౌధదక్షిణద్వారము = తీర్థము పాదమునఁగల విష్ణుని నివాసమగు మణిసౌధముయొక్క దక్షిణద్వారమును.

శా. గర్వోద్రిక్తతరంగసంఘముల వీక్షణ బుష్కరిణ్యాపగా
వార్వేణుల్ దనయుత్తరంపుదెసఁ బర్వంగా గదాపాణియై
సర్వాలంకృతశాలియై వెలయుఁ గంసధ్వంసనాగారరా
ట్పూర్వద్వారమునం ద్రివిక్రముఁడు మై పొంగన్ బయోదచ్ఛవిన్. 31

---

1. క. డధముం. చ. ట. డధనుం. 2. చ. బూజించు. 3. చ. ట. జక్కగ. 4. చ. ద్రొక్క. 5. చ. ట. యందు. 6. చ. యిటల. 7. చ. పట్ట.

టీక. గరోద్రిక్తతరంగసంఘములవీఁకన్ = పొంగిపొరలుచున్న తరంగముల విజృంభణముచే; పుష్కరిణ్యాపగావార్వేణుల్ = పుష్కరిణి యను నదియొక్క నీటిప్రవాహములు; పర్వంగాన్ = ప్రవహింపఁగా; సర్వాలంకృతశాలియై = బాగుగ అలంకరింపఁబడినవాఁడై; కంస.....ద్వారమునన్ = కంసుని చంపిన కృష్ణుని గొప్పసౌధముయొక్క తూర్పుద్వారమున; మై = దేహము; పయోవచ్ఛవిన్ = నీలమేఘకాంతితో; వెలయున్.

క. [1]ఖరనఖరదళితరక్షుఁ,పరివృఢవక్షోఽరుణాంబు పరిచితదీప్తా
త్యురుకేసరదోహదుఁడగు, నరకేసరి యుత్తరంబున గవనిఁ గాచున్. 32

టీక. ఖర.....దోహదుఁడు - ఖరనఖర = వాఁడిగోళ్లచే; దళిత = చీల్పఁబడిన; రక్షఃపరివృఢ = రాక్షసరాజైన హిరణ్యకశిపునియొక్క; వక్షస్ = లొమ్మునందలి; అరుణాంబు = రక్తద్రవముచే; పరిచిత = సంబంధముపొందిన; దీప్తాత్యురుకేసరదోహదుఁడు = ప్రకాశించుచు, మిక్కిలి గొప్పవైన వెండ్రుకల (జూలు) దోహదము (ఎరువు)కలవాఁడు; నరకేసరి = నరసింహుఁడు; ఉత్తరంబునగవనిన్ = ఉత్తర ద్వారమును.

క. లోనాలుగు వెలినాలుగు, నైన మహాద్వారభూము లపవర్గశ్రీ
నీనఁగ నీనగరాడ్ధరు, శ్రీనగరగణితవిభూతిఁ జెందు మునీంద్రా! 33

టీక. అపవర్గశ్రీన్ = మోక్షసంపదను; ఈనఁగన్ = కలుగఁజేయఁగా - ఇచ్చుటకు; ఈ, నగరాడ్ధరు = ఈ కృష్ణునియొక్క; శ్రీనగరగణితవిభూతిన్ = క్షేత్రముయొక్క గొప్ప సంపదను.

వ. అని మఱియు నక్కఱియవేల్పుననల్పగుణప్రకటనపరుండై హారుం డిట్లనియె. 34

టీక. కఱియవేల్పుననల్పగుణప్రకటనపరుండై = ఆ కృష్ణుని గొప్పగుణములను తెల్పుటయం దాసక్తుఁడై.

ధర్మరాజు తమ్ములతోఁగూడఁ బాండుగంగక్షేత్రమునకుఁ బోయినకథ

చ. అభిముఖతత్త్వశాలి సుకృతాఢ్యుఁడునౌ చతురాస్యమానస
ప్రభవుఁడు శిష్యసంఘము లపారము గొల్వఁగఁ దొల్లి యొక్కనాఁ
డిభపురనాథుఁ గౌరవకులేశ్వరు ధర్మజుఁ గానఁబోవ భూ
విభుఁ డతఁ డాతనిం [2]దెలిచె వేయివిధంబుల సాధుపూజలన్. 35

టీక. అముఖతత్త్వశాలి = అవగాహితమగు భగవత్తత్త్వము కలవాఁడు; సుకృతాఢ్యుఁడు = గొప్ప పుణ్యాత్ముఁడు; చతురాస్యమానసప్రభవుఁడు = బ్రహ్మమానసపుత్రుఁడైన సనందనుఁడు; అపారములు = అంతములేనివి; ఇభపురనాథున్ = హస్తినాపురాధిపతిని; భూవిభుఁడు, అతఁడు = ఆరాజు-ధర్మజుఁడు; అతనిన్ = మునిని; సాధుపూజలన్ = లెస్సగా నుండు పూజలచే-మర్యాదలచే; తెలిచెన్ = తృప్తిపఱిచెను.

క. అహితాహితకారణ[3]వి, గ్రహులును సదనుగ్రహప్రగల్భులు [4]నగు నా
గహనగృహావాసచర్య, మహితతపోధనులసంగమము పొగడొందెన్. 36

టీక. అహితాహితకారణవిగ్రహులును = (రాజుపక్షమున) శత్రువులకు అహితమునొనరించుటకునైన విరోధముకలవారు, (మునిపక్షమున) హితముకానిదానికి (చెడ్డదానికి) అహితము నొనర్చు

---

1. క. కర. చ. ట. ఖర. 2. చ. దలఁచె. 3. చ. దుష్ప్ర)హులు. 4 చ. నగరా.

టకునైన దేహము కలవాఁడు; (అనిష్టములను నశింపఁజేయ నవతరించిన వాఁడగుట) సవసుగ్రహప్రగల్భులు= (రాజుపక్షమున -) మంచివారిని పీఁటయందు ప్రతిభకలవాఁడు, (మునిపక్షమున) గొప్పయనుగ్రహము (దయ) నందు ప్రతిభకలవాఁడు; గహన.....సంగమము = గహనము నివాసముగాఁ గల మునియొక్కయు, గృహము నివాసముగాఁగలిగి తపస్సుచేయు (రాజయోగి)రాజుయొక్కయు కలిసికొనుట; పొగడొందెఁ = కీర్తింపఁబడెను. అల్. శ్లేష, క్రమము.

ఉ. తమ్ములుఁ దాను నప్పుడు పృథాప్రథమాత్మజుఁ డంతరంగముఁ
గ్రమ్మినశోకవహ్నిహతిఁ గందుచుఁ గేలు మొగిడ్చి బ్రహ్మచి
త్తమ్మునఁ గల్గు సాయమివతంసముఁ బల్కఁ ఖరాంశుతాపత
ప్తమ్ముగు తేనియం జినుకు తమ్ములఁబోల సబాష్పనేత్రముల్. 37

టీక. పృథాప్రథమాత్మజుఁడు = కుంతిపెద్దకొడుకు - ధర్మరాజు; అంతరంగముఁ = మనస్సును; క్రమ్మిన = వ్యాపించిన; శోకవహ్నిగతిఁ = శోకాగ్నియొక్క దెబ్బచే; కందుచుఁ = తపించుచు; కేలు, మొగిడ్చి = చేతులుజోడించి; సబాష్పనేత్రముల్ = నీళ్లతో నిండియున్న కన్నులు; ఖరాంశుతాపతప్తమ్ము = సూర్యుని వేఁడిమిచే వాడినది; అగు = అయిన; తేనియం, జినుకు = తేనెను స్రవించుచున్న; తమ్ములఁ = పద్మములను; పోలఁ = పోలఁగా; బ్రహ్మచిత్తమ్మునఁగల్గు = బ్రహ్మమనస్సునుండి పుట్టిన; సాయమివతంసముఁ = మునిశ్రేష్ఠునిఁగూర్చి - బ్రహ్మమానసపుత్రుఁడగు సనందనునిగూర్చి. అలం. ఉపమ.

క. ఏ భీరువనై వేఁడెద, నోభద్రప్రద! ప్రసాద మొసఁగుము నాకున్
మీభావంబునఁ బొడమని, దీ భువనత్రయమునందు నింతయుఁ గలదే? 38

టీక. భీరువనై = భయస్వభావుఁడనయి; భద్రప్రద! = శుభములొసఁగూర్చువాఁడా! ఇంతయున్ = కొంచెమును - అణుమాత్రమును.

శా. చింతాకంతయు వెన్కఁదియ్యక కురుక్షేత్రంబునన్ బాపసం
క్రాంతస్వాంతుఁడనై సుహృత్సుతపితృభ్రాతృలం జంపి య
త్యంతద్రోహ మొసర్చియుం దిరిగెదన్ బ్రాణంబుతో మత్సముం
డంతర్వాణివతంస! యెవ్వఁడు గలం డాహా! వితర్కింపఁగన్. 39

టీక. పాప.....స్వాంతుఁడనై = పాపముచే ఆక్రమింపఁబడిన మనస్సు కలవాఁడనై; మత్సముండు = నావంటివాఁడు; అంతర్వాణివతంస! = జ్ఞానిశ్రేష్ఠుఁడా!

క. వంగడపువెదురుఁ గోపపు, టింగలమున నేర్చి కనిన యీసిరి నిందా
సంగతిఁ బొగ[1]చూరెను; ద, దభంగురమౌక్తికము; [2]దీనఁ బసిమియుఁ గలదే? 40

టీక. వంగడపువెదురుఁ = వంశము అను వెదురును; కోపపుటింగలమునఁ = కోపాగ్నిచే; ఏర్చి = కాల్చి; కనిన = సంపాదించిన; ఈసిరి = ఈ రాజ్యసంపద - రాజ్యలక్ష్మి; నిందాసంగతిఁ = నిందయొక్క సంపర్కముచే; తదభంగురమౌక్తికము = భంగశీలమైన ఆ వెదురులోని ముత్యము; పొగచూరెను = మలినమయ్యెను; దీనఁ = ఈ ముత్తియమువలన; పసిమియుఁ = కాంతియు; అలం. రూపకము.

---

1. చ. ట. సూరిన 2. చ. దీని.

మ. అసిధారా[1]దళితాత్మబంధుభుజమధ్యస్థైర్యనిర్య[2]ద్వస
మసనై పుట్టిన యిమ్మహాదురితమున్ [3]మన్వోట్టియున్ [4]వాజిమే
ధసమిద్ధానలభూతిచే నుసిమియున్ దప్పింపలేనైతి; నీ
కస నె[7]ప్పాటఁ దొలంగు? నెట్లు లగుదున్ గల్యాణకల్యాత్ముఁడన్? 41

టీక. అసి.....వస = వాఁడికత్తిచే సంహరింపఁబడిన స్వీయ బంధువుల భుజమధ్యమున నుండి స్వేచ్ఛగాఁ (పెల్లుగా) కారుచున్న ద్రవరూపమైన క్రొవ్వుచేత; మసనై = మలినమై-ముఱికియై; ఇమ్మహాదురితమున్ = ఈ గొప్ప పాపమును; మన్వోట్టియున్ = భూమిని దానముచేసియును; వాజిమేధసమిద్ధానలభూతిచే = అశ్వమేధయాగసమయమున ప్రజ్వలించు నగ్నియొక్క సంపదచేతను - గొప్ప అశ్వమేధయాగము నొనర్చియు; ఉసిమియున్ = తుడిచియును; తప్పింపలేనైతిన్ = పోఁగొట్టఁజాలనైతిని. ఏదైన వస్తువుయొక్క ముఱికి పోవుటకు మన్ను పెట్టియు, బూడిదపెట్టియుం తోముట సహజము; అట్లు తోమిననెడల ఆ ముఱికి పోవును. కాని యీ పాప మను ముఱికి ఎట్లుచేసినను పోలేదు. [మన్వోట్టుట = మన్ను పెట్టుట - భూమిదానము చేయుటయు; భూతి = సంపద, బూడిదయు;] [పూర్వటీకలో 'అసిధారావధిత' అను పాఠము గ్రహింపఁబడి 'వధిత = చంపఁబడిన' అను నర్థము ఈయఁబడినది.] ఈకసటు = ఈ పాపము, ఈ ముఱికి; [పూర్వటీకలో 'పాపము' అనిమాత్ర మున్నది;] ఎప్పాటన్ = దేనివలన - ఏరీతిని; తొలంగున్? = నశించును? కల్యాణకల్యాత్ముఁడన్ = శుభములచే ఒప్పువాఁడను; ఎట్టులగుదున్? అలం. రూపకము, శ్లేష.

క. కర్మము కర్మాంతరహృ, త్కర్మఠ మగుదానిఁ బూనఁ గానము; నిరయాం
తర్మజ్జనాభిముఖు నీ, దుర్మదుఁ బడనీక నిలుపు ద్రుహిణప్రభవా! 42

టీక. కర్మాంతరహృత్కర్మఠము, అగు = వేఱొక (చెడ్డదైన) కర్మమును నశింపఁ జేయునట్టి పనికలది; అగునుదానిన్ =అగునట్టి కర్మనాశకమగు;కర్మము= పనిని; పూనన్, కానము=పూనుటకు చూడ లేకున్నాము; నిరయాంతర్మజ్జనాభిముఖున్ = నరకమునందు మునుఁగుటకు సిద్ధముగా ఉన్నవానిని; దుర్మదున్ = దురహంకారిని; పడనీక = నరకమున పడనీయక; నిలుపుము = నిలువఁబెట్టుము - ఉద్ధరింపుము. [పడనున్నవానిని పడకుండ నిలుపుట మేలని భావము.] ద్రుహిణప్రభవా! = బ్రహ్మకుమారుఁడా!

క. మావంటివారలకుఁ బా, పావిలదృక్కులకు ధర్మ మారయని యస
ద్భావులకు భవాదృశులగు, శ్రీవైష్ణవవరులె దిక్కు చిత్పూర్ణమతీ! 43

టీక. పాపావిలదృక్కులకున్ = పాపముచేత కలఁగిన చూపుకలవారికి; అసద్భావులకున్ =సదభిప్రాయము లేనివారికి; శ్రీవైష్ణవవరులె = ఉత్తములగు విష్ణుభక్తులే; దిక్కు = శరణు; చిత్పూర్ణమతీ! = జ్ఞానముచే నిండిన బుద్ధికలవాఁడా!

సీ. అని యుధిష్ఠిరుఁడు పల్కిన సనందనుఁ డాత్మ నలరి యిట్లను నమ్మహాత్ముతోడ
'నీపాల శాంబరీగోపాలుఁడు గలాఁడు పరమవైష్ణవధర్మపరత మెలఁగు
నీమోముఁ గనుఁగొన్న నిఖిలాఘము[5]లు వోవు నెగదాఁకి యడఁగు[6]తూనిగలలీల
హరిభక్తి యను గంగ కడ్డమే? కలుషపుటిసుకచేఁ గట్టిన యసదు[7]కట్ట

---

1. క. వధితా. శ. ర. దళితా. 2. శ. ర. ధ్వనిన్. 3. క. మన్వెట్టి. చ. శ. ర. మన్వెట్టి. 4. చ. వాసి. 7. చ. పాల. 5. క. లుఁబోవు. చ. లువోవు. 6. క. తూలిక. చ. తూనిక. ట, మాలిక. 7. క. గట్ట. చ. కట్ట.

తే. దురితరాశి మునింగి శ్రీవరునిభటుఁడు, తోయపద్మదళచ్ఛాయఁ బూయఁబడఁడు
రేయుఁబగలు వృథా చింతసేయనీవు, ప్రాకృతుండవె?భూలోక[1]పాకవిమత! 44

టీక. నీపాలక్ = నీపక్షమున; శాంబరీగోపాలుఁడు = మాయగొల్లఁడు - గోపాలుఁడుగా అవతరించిన విష్ణువు; కలాఁడు = ఉన్నాఁడు; పరమవైష్ణవధర్మపరతక్ = ఉత్తములగు విష్ణుభక్తుల యాచారములయెడ నాసక్తితో; మెలఁగు = సంచరించుచున్న; నిఖిలాఘములు = సమస్తపాపములును; సెగదాఁకి = అగ్నిని తాఁకి; అడఁగు = నశించునట్టి - మాడిపోవునట్టి; తూనిగలలీలక్ = తూనీఁగల (పతంగముల)వలె; 'పతంగవద్వహ్నిముఖా వివిక్షుః' అని కుమారసంభవమున కాళిదాసు. ['తూలికల లీలక్ = దూదియేకుల విధమున' అని పూర్వటీక.] కలుషపుటిసుకచేక్ = పాపము అను ఇసుకతో; అసదుకట్ట = చిన్నఆనకట్ట; తోయపద్మదళచ్ఛాయక్ = నీటిలోనున్న తామరాకురీతిని; వృథాచింత = పనికిమాలిన విచారము; ప్రాకృతుండవె? = మూఢుఁడవా? భూలోకపాకవిమత! = భూలోకమునకు ఇంద్రుఁడైనవాఁడా! - ధర్మరాజా! అలం. ఉపమ, రూపకము.

ఉ. కర్తవు గావు హర్తవునుగా వభిరక్షివి గావు నీవు స
త్కీర్తిధురీణ! యింతకును గృష్ణుఁడె మూలము గాన పుణ్యవి
స్ఫూర్తియుఁ బాపవైకృతముఁ బూరుషుఁ బొందునె? యస్వతంత్రతక్
వర్తిలుచున్కిఁ; ద్రెడ్డునకు వచ్చునె పాకగుణాగుణావలుల్. 45

టీక. కర్తవు = సృష్టికర్తవు - చేయువాఁడవు; హర్తవు = నశింపఁజేయువాఁడవు; అభిరక్షివి= రక్షించువాఁడవు; సత్కీర్తిధురీణ! = గొప్పకీర్తికలవాఁడా! పుణ్యవిస్ఫూర్తియుఁ = పుణ్యముల ప్రకాశమును; పాపవైకృతమున్ = పాపముల వికారమును; అస్వతంత్రతక్ = స్వాతంత్ర్యము లేకుండునట్లు; వర్తిలుచున్కిఁ = ప్రవర్తించుచుండుటచే; పూరుషునిఁ = మనుష్యుని; పొందునె? [పుణ్యపాపములు కర్మానుసారములనియు, పురుషుఁడు నిమిత్తమాత్రుఁడనియుం భావము.] పాకగుణాగుణావలుల్ = వంటయొక్క మంచిచెడ్డలు - రుచులు; త్రెడ్డునకున్ = అబకకు; వచ్చునె? = రావుగదా! అలం. దృష్టాంతము.

క. పరులకతంబుననేనియు, హరి నొకమరి దలఁప భద్రమగు ఖలులకుఁ; దన్
నిరతస్మరణాచరణ, స్మరణాఢ్యులు నిత్యపదవిఁ బొందుట యరుదే? 46

టీక. ఖలులకున్ = దురాత్ములకు; పరులకతంబుననేనియున్ = శత్రువులకారణముచేతనైనను; తన్నిరతస్మరణాచరణస్మరణాఢ్యులు = అతనిని ఎల్లపుడును స్మరించుటచే సంపన్నులగువారు - ఎల్లపుడును భగవంతుని స్మరించువారు; నిత్యపదవిన్ = మోక్షమును; అరుదే!=ఆశ్చర్యమా!-కష్టమా! అలం. అర్థాపత్తి.

తే. [4]ధారుణీవల్లభులకంటెఁ దక్కచోట, నశ్వమేధంబు నిష్ఫలంబగు విధమున
నర్థవంతంబు గాదు సత్యాకళత్ర, [5]సేవ కిలఁ బూని సేయు పాచితమునశతము. 47

టీక. తక్కచోటన్ = మిగిలినయెడ; పాచితమునశతము = నూఱు ప్రాయశ్చిత్తములు; అర్థవంతంబు = ప్రయోజనకారి - ఉపయుక్తమైనది. అలం. ఉపమ.

క. భ్రాతృవధపితృవధాదుల, పాతకములు రావు విష్ణుపదభక్తులకున్;
పైతేయసూను లిరువురు, నేతద్వ్యవహారసాఱు లిభపురనాథా! 48

---

1. చ. ట. పాకవినుత ! క. పాలవినుత. 2. చ. ణుఁడిం. 3. చ. చరణా. 4. శ. ర. ధారణీ.
5. శ. ర. సేవకుల.

టీక. ఇభపురనాథా! = హ స్తిపుర ప్రభువగు ధర్మ జా! దై తేయసూనులు = రాక్షసకుమారులు-ప్రహ్లాద, విభీషణులు; ఏతద్ వ్యవహారసాక్షులు = ఇట్టిపనికి సాక్షిభూతులు. (విభీషణుఁడు భ్రాతృవధ మునకును, ప్రహ్లాదుఁడు పితృవధమునకును సాక్షులు.)

శా. ఆ కంసారిప్రశంస నీమది నుదీర్ణావిష్కృతిం దాల్పఁ బె
ల్లాకంపించి తొలంగుఁగాక, నిను డాయన్నేర్చునే పాతకా
నీకంబుల్? రవిఁగప్పు చీఁకటుల నెందేఁ గంటిమే? వింటిమే?
శ్లోకాంతాధిప! లోకసంగ్రహమనీషం జేసి తీ ప్రశ్నమున్. 49

టీక. ఉదీర్ణావిష్కృతిన్ = మిక్కిలి వెల్లడియగునట్లుగా; పాతకానీకంబుల్ = పాపముల గుంపులు; పెల్లు = ఎక్కువగా; ఆకంపించి = వణఁకిపోయి; ఈ ప్రశ్నమున్ = ఇట్లు నన్ను పృచ్ఛ చేయఁటను; లోకసంగ్రహమనీషన్ = జనులు తరించుమార్గముకొఱకగు కోరికతో; చేసితి = చేసితివి. అలం. దృష్టాంతము.

క. అటులేనియుఁ జెప్పెద నీ, పాటిపాటి తలపోఁతలెల్లఁ బోవనడువు; మా
రట మొడుగు; నెమ్మనము నె,క్కటిగా నొనరించి గట్టిగా వినుమధిపా! 50

టీక. అటులేనియన్ = అట్లయినయెడల - లోకసంగ్రహార్థ మడిగినయెడల-నీపాటిపాటితల పోఁతలు = నీచిన్నచిన్న ఆలోచనలు - కొంచెపుటాలోచనలను; పోవనడువుము = పోఁగొట్టుము; ఆరటము = కలఁతపాటును; ఒడుగుము = విడువుము; ఒక్కటిగాన్ = చలనములేక - స్థిరముగా.

సీ. తలఁపించు నేదేవుతనువునం దఖిలాండములు పయోనిధిభంగవిలసనముల
నేదేవుమహిమకు నింతయు [1]దంతిప్రపదలగ్నతదితరపదసమాన
మేదేవు నిజమాయ నెవ్వాఁడు గడచననేరండు తనమేనిసీడఁ [2]బోలె
నేదేవుఁ డింతకు నింతయై యంతకు నంతయై గుఱిలేక యతిశయిల్లు
తే. నా జగత్కర్త దుష్టసంహారణబుద్ధి, విట్టలుండన ధర నుద్భవించె, క్షేత్ర
పాలుఁడును బుండరీకుండుబలసికోలువ,నుండు తీర్థంబునకు నేఁగు ముదయకాంక్ష.

టీక. ఏదేవుతనువునఁదున్ = ఏ విష్ణుని శరీరములో; అఖిలాండములు = సమస్తలోకములు; పయోనిధిభంగవిలసనములన్ = సముద్రములోని అలల సొంపును; తలఁపించున్ = తలఁపునకు తెచ్చునో; (లోకము లతని కుక్షిలో సముద్రమున అలలు ఉన్నట్లుండుననుట.] మహిమకున్ = గొప్పతనమునకు, దంతిప్రపదలగ్న తదితరపదసమానము = ఏనుఁగు అడుగులో ఇణఁగియుండు తక్కినవాని అడుగులతో సమానమనునో; (ఏనుఁగు అడుగుజాడలో తక్కిన జీవులయడుగుజాడలిముడునట్లు-విష్ణుని మహిమ తక్కిన దేవతలమహిమను మిక్కిలిగా అతిక్రమించునని భావము.] నిజమాయన్ = సొంతమైన మాయను; కడసననేరఁడు = మాఱుజాలఁడో - [ప్రతివ్యక్తియు తన తన నీడను విడువనిరీతిని, విష్ణుమాయకును లొంగియుండుననియు, దానిని తప్పించుకొనఁజాలఁడనియును భావము] ఇంతకునింతయై = స్వల్పము కంటె స్వల్పమై; అంతకునంతయై = గొప్పదానికంటె గొప్పవాఁడై; గుఱిలేక = మేఱమీఱి; అతిశయిల్లున్ = ప్రకాశించునో - ['ఆణో రణీయాన్, మహతో మహీయాన్' అని ఉపనిషద్వాక్కు.] క్షేత్రపాలుండు = క్షేత్రపాలుఁడగు భైరవుఁడును; బలసి = పరివేష్టించి - చుట్టుకొని; ఉండు; తీర్థంబునకున్; ఉదయకాంక్షన్ = అభ్యుదయముకొఱకైన కోరికతో; ఏఁగుము. ['ఉదయకాంక్షన్ = గౌరవాభిలాషచేత' అని పూర్వటీక.] అలం. ఉపమ, ఉదాత్తము.

---

1. క. దంతీంద్ర. చ. దంతిప్ర. 2. క. పోలె. చ. టు. ఁబోలె.

క. వేఁగి మహానదివారిం, దోఁ[1]గి హరిం గొలువు; నిఖిలదురితశ్రేణుల్
కాఁగిన యిను మామిష మని, మూఁగికొనిన మక్షికాసమూహంబు లగున్. 52

టీక. మహానదివారిక్ = భైమినీటిలో; తోఁగి = మునిఁగి; కొలువు = సేవింపుము; నిఖిలదురిత శ్రేణుల్ = సమస్తపాపసమూహములు; ఆమిషమని = మాంసమను భ్రాంతితో; మక్షికాసమూహంబులు = ఈఁగలగుంపులు; అగున్. అలం. నిదర్శన.

తే. బ్రాహ్మణునిఁ దల్లిఁ దండ్రిని భ్రాత దాత
గురుజనంబుల [2]హింసించు క్రూరుఁడైన
[3]శీధుపానాభిరతుఁడు దుశ్శీలుఁడైనఁ
[4]బొండురంగాధిపతిఁ గాంచి పరము నొందు. 53

టీక. భ్రాతక్ = సోదరుని; దాతక్ = ఇచ్చువానిని; శీధుపానాభిరతుఁడు = మద్యపానమున ఆసక్తికలవాఁడు; పరమున్ = పరమపదమును.

క. నావిని ధౌమ్యాదిమహీ, శ్వైవతములుఁ దమ్ముగమియుఁ దను గొలువఁగ శో
కావహమతి భవదగ్రజు, దీవనగొని చనియె నయ్యుధిష్ఠిరుఁ డెలమిన్. 54

టీక. ధౌమ్యాదిమహీశ్వైవతములు = ధౌమ్యుఁడు మున్నగు బ్రాహ్మణులు; తమ్ముగమి = సోదర సమూహము, శోకావహమతి = విచారముతోఁ గూడిన మనస్సుకలవాఁడై; భవదగ్రజుదీవన = నీ అన్న యగు సనందనుని యాశీస్సు; ఎలమిన్ = ప్రీతితో.

ఉ. ఆ కుముదాప్తవంశవిభుఁ డంతఁ గనుంగొనియెన్ వసుంధరా
నాకము నాకుపాకశుకనాసశుకాదిక సన్మునిస్తుత
శ్లోకము శోకకర్దమవిశోషణలోకహితప్రభాసము
త్సేకముఁ దాపవహ్నిజలశీకరసేకముఁ బొండరీకమున్. 55

టీక. కుముదాప్తవంశవిభుఁడు=చంద్రవంశపురాజు; వసుంధరానాకమున్ = భూలోకస్వర్గమును; నాకుపాక.....శ్లోకమున్ = వాల్మీకి, శుకనాసుఁడు, శుకుఁడు మున్నగు మునులచే కొనియాడఁబడిన గొప్పకీర్తి కలదానిని; శోక.....త్సేకమున్ = విచార మను బురదను ఎండించునట్టి సూర్యకాంతి (ఎండ)చేత హెచ్చైనదానిని; తాప.....సేకమున్ = తాపాగ్నిని చల్లార్చుటకు చల్లని నీటితుంపరులఁ జల్లుట యగుదానిని; పొండరీకమున్; కనుంగొనియెన్. అలం. పరికరము, రూపకము.

లయగ్రాహి. కంబువు నరాళచికురంబులుఁ గటీకృతక
రాంబురుహాయుగ్మ మళికాంబకము నగ్న
త్వంబుఁ బసి రొప్పు వెదురుం బెరుగు నుడ్డపొడ
లుం బదములం [5]బలుకుచుం బొదలు మువ్వల్
జంబుఫలజిద్రుచిభరంబు మకరాకృతిఁ గ
రం బమరుఁగుండలములుం బరఁగఁ బంచా
బ్జంబులఁ దలిర్చు నిసువుం బతి భజించెఁ ద్రిజ
గంబులకు రోహణనగంబగు నగణ్యున్. 56

---

1. చ. గిన హరి. 2. క. హింసించి. చ. ట. హింసించు. 3. చ. సీధు. 4. క. పాండు. 5. చ. బలుకు.

టీక. కంబువు = శంఖము; అరాళచికురంబులు = దట్టపుతలవెండ్రుకలు; కటీ..... యుగ్మము=మొలపై ఉంచుకొనిన రెండు చేతులును; అళికాంబకము = నొసటి కన్ను; నగ్నత్వంబున్ = దిగంబరత్వమును; పసిన్ = ఆలమందను; రొప్పు = త్రోలు; వెదురున్; ఉడ్డ = నాలుగు; పొడలు(?) పలుకుచున్ = ధ్వనిచేయుచు; పొదలు = ప్రకాశించునట్టి; జంబుఫలజిద్రుచిభరంబు = నేరేడుపండుకాంతిని జయించు గొప్ప కాంతియును; మకరాకృతిన్ = మొసలిరూపుతో; కరంబు, అమరు = మిక్కిలి ఒప్పిదమైయున్న; పరఁగన్ = ఒప్పఁగా - ప్రకాశింపఁగా; పంచాబ్జంబులన్ = ఐదేండ్లయీడుతో; నిసువున్ = బిడ్డను; రోహణనగంబు, అగు = రత్నపర్వతమైన; అగణ్యున్ = లెక్కింప సాధ్యము కానివానిని; పతి = రాజు - యుధిష్ఠిరుఁడు; భజించెన్. అలం. స్వభావోక్తి, ఉపమ.

క. పుష్కరిణిఁ దీర్థమాడియుఁ, బుష్కరదళనయనుమూర్తిఁ బూజించియు నా
విష్కృతశుభోన్నతియు నతి, నిష్కల్మషమతియు నయ్యె నృపతి మునిపతీ! 57

టీక. పుష్కరిణిన్ = తటాకమునందు - తీర్థమున; తీర్థరూడియఁన్ = స్నానముచేసియు; పుష్కర.....మూర్తిన్ = తామరరేకులవంటి కన్నులు కల శ్రీకృష్ణుని; ఆవిష్కృతశుభోన్నతియన్ = ప్రకటింపఁబడిన (వెలువరింపఁబడిన) గొప్ప శుభములు కలవాఁడును.

క. దానంబునఁ బితృగురుసఖి, దానంబున నైన కీడుఁ దలఁగి హరికృపా
దానంబు [1]నందెఁ గురుపతి, దానం బునరుద్భవంబు దానికిఁ గలదే? 58

టీక. పితృ.....దానంబునన్, ఐన = తండ్రులయు, గురువులయు, మిత్రులయు చంపుటచేఁగలిగిన; కీడు = పాపము; తలఁగి = తొలఁగించి - పోఁగొట్టి; కురుపతి = ధర్మజుఁడు; హరికృపా దానంబున్ = విష్ణుని దయను స్వీకరించుటను; దానన్ = అందువలన; పునరుద్భవంబు = పునర్జన్మము; దానికిన్ = దానము చేయువానికి, కలదే? = లేదు. అలం. అనుప్రాసము.

తే. ఆ యతీంద్రుండు ఋత్విజుఁ డయ్యె; వేది,యయ్యె శ్రీపాండరీకమహాస్థలంబు
పాపపశువుల విశసించి భక్తిచరువు, పాండురంగాగ్నిలో వేల్చు పాండవునకు.

టీక. పాపపశువులన్ = పాపములను పశువులను; విశసించి = నఱికి; భక్తిచరువున్ = భక్తియను హోమార్థమగు నన్నమును; పాండురంగాగ్నిలోన్ = పాండురంగఁడను అగ్నిలో; వేల్చు = హోమము చేయునట్టి; పాండవునకున్ = ధర్మరాజునకు; ఆ యతీంద్రుండు = ఆ సనందన మహా ముని; ఋత్విజుఁడు = యాగము చేయించువాఁడు; వేది = యజ్ఞముచేయు స్థలము. అలం. రూపకము.

వ. ఇవ్విధంబున నవ్విధువంశనతంసంబు కంసమర్దనసాక్షాత్కారదర్శనంబు నిజదురిత కర్మ[2]నంబు నాపాదించుటఁ గృతార్థుండై పాండరీకవాస్తవ్యులగు పుండరీకాది విద్వత్పుండరీకంబుల నొండొండఁ గీర్తించుచుం [3]బ్రవర్తించి కతిపయదివసప్రచా రుండై యచ్చటనుండి నిజానుజద్విజసనాథంబుగా గజపురంబునకుం జనుదెంచి సుఖంబుండె నట్లగుటం జేసి, 60

టీక. విధువంశవతంసంబు = చంద్రవంశమున శ్రేష్ఠుఁడగు ధర్మరాజు; నిజదురితకర్మనంబునన్ = తన పాపముల నాశనమును; ఆపాదించుటన్ = కలుగఁజేయుటచే; విద్వత్పుండరీకంబులన్ = ఉత్తమ విద్వాంసులను; కతిపయదివసప్రచారుండై = కొన్నిరోజులు మెలఁగినవాఁడై - నివసించినవాఁడై; నిజానుజద్విజసనాథంబుగాన్ = తన సోదరులతోను, బ్రాహ్మణులతోను కూడుకొని; గజపురంబునకున్ = హస్తినాపురమునకు.

---

1. చ. సెండె. 2. చ. నంబొ. 3. క. బ్రవర్తిత. చ. బ్రవర్తించి.

క. [1]అదియొ మహాఫలమని తన, హృదయంబునఁ బొండరీక మెవ్వఁ డెఱుఁగఁ డా
మె[4]దుక చను [1]నిదియ ముక్తి, ప్రద మని [2]పెరతీర్థమునకు బహునిగమనిధీ! 61

టీక. మహాఫలము = గొప్పఫలమైనది; మెదుక = తెలివిమాలినవాఁడు - మూర్ఖుఁడు; పెఱతీర్థమునకున్ = వేఱొక పుణ్యస్థలమునకు; బహునిగమనిధీ! = పెక్కు శాస్త్రముల నెఱింగిన నాదరమునీ!

క. వాలిన దప్పి వియజ్ఝర,కూలంబున నుయ్య ద్రవ్వు కుమతి గలిగినఁ
శ్రీలలనావిభుఁ డుండని,నేలయు క్షేత్రమని [3]యరుగు నీచుఁడు గలుగున్. 62

టీక. వాలినదప్పిన్ = అతిశయించిన దప్పికతో; వియజ్ఝరకూలంబునన్ = గంగానదియొడ్డున; కుమతి = చెడ్డబుద్ధికలవాఁడు - నీచుఁడు; శ్రీలలనావిభుఁడు = సిరిమగఁడగు విష్ణువు.

చ. మసనమునందునైనఁ బురమార్గమునం బడియైన నింటనై
న సకలగర్హితస్థలమునం బ్లవగేహమునందునైన నా
కసమున నీట నేలపయిఁ గంకటిమీఁదనునైన మానవుం
డసువులఁ బాసి నిష్కలుషుఁడై హరి దానగు నమ్మహాస్థలిన్. 63

టీక. మసనమునందునైనన్ = శ్మశానమందైనను; సకలగర్హితస్థలమునన్ = అందరిచేతను నిందింపఁబడిన చోటనైనను; ప్లవగేహమునందున్ = మాలవాని యింటియందు; కంకటిమీఁదను = ముంచముపైని; నిష్కలుషుఁడై = పాపములు లేనివాఁడై; తాన్ = ఆ మరణించినవాఁడు.

క. వినుఁ పతితుఁ డైనఁగానీ, చని తత్క్షేత్రంబునందుఁ జా[4]నోచి పున
ర్జననంబు గనఁడు గావున, జనులకు నా స్థలమునందుఁ జనుఁ దను వూడ్వన్. 64

టీక. పతితుఁడు = చెడిపోయినవాఁడు; చానోపి = మరణించి; తనువు = దేహము; ఊడ్వన్, చనున్ = విడువఁదగును.

ఉ. అద్రిభృదుత్తరాశ శతహస్తమితావని నున్నవాఁడు బో
ధిద్రుమమూర్తియై నృహరి తీర్థనివాసులఁ గాఁచు పూన్కి, నో
భద్రవిచార! యా భువనభర్తకు నుత్తరభాగ మూఁది య
క్షుద్రసుఖోన్నతిన్ వెలయుఁ గుండలతీర్థము తీర్థరాజమై. 65

టీక. అద్రిభృదుత్తరాశన్ = గోవర్ధనధారి యగు కృష్ణునకు ఉత్తరపుదిక్కున; బోధిద్రుమమూర్తియై = రావిచెట్టురూపు కలవాఁడై; ఱోఁది = అంటి; అక్షుద్రసుఖోన్నతిన్ = తక్కువకాని మేలి సుఖములతో;

క. విందుఁ దన తొడుగు మణిమయ,కుండలయుగ మచట దాఁచెఁ గొండ గొడుగుగా
నుండు నతఁ డనఁగఁ దద్గుణ, కుండలపరిపూర్ణకర్ణకుహరుఁడ నగుచున్. 66

టీక. తనతొడుగు = తాను ధరించుచున్న; గొండ.....నతఁడు = గోవర్ధనగిరిని గొడుగుగా ఎత్తిపట్టిన కృష్ణుఁడు; తద్గుణ.....కుహరుఁడను, అగుచున్ = ఆ విష్ణుని గుణము లను కుండలములచే నిండిన చెవులు కలవాఁడ, నగుచు; విందున్ = వినుచుందును.

---

1. శ. ర. అదియ. 2. చ. మెదక. 3. క. నిదియు. చ. ట. నిదియ. 4. శ. ర. పెఱ. 7. చ. యొఱుఁగు. 4. క. నోపి. చ. ట. నోచి.

సీ. ఆ కుండలాఖ్యతీర్థాంబుధారల నాడి నరకేసరి భజించు నరుఁడు రాజ
సూయఫలం బొందుఁ జూవె! యా వేలుపుటేలికఁ జుట్టిరా నేను చేతు
ల వెడల్పు నేల వాలాయంబుగాఁ గస వ్రూడ్చి యల్కి [1]భజించుచున్న జనుల
చేతఁ బూజలు గొను పూతనాభూతనారీహర్త బహుజనశ్రేణులందు

తే. వారు ముక్తులు ధర జీవవంతులయ్యు, వారి పితరులు తృప్తులై వఱలువారు;
వారు చరియించుచున్న యుర్వరయ తెల్ల, దీవి; వారలపలుకులు దేవకథలు. 67

టీక. ఒందుఁజూవె! = పొందును సుమా! వేలుపుటేలికఁ = దేవతావిభుని - నరసింహుని; వాలాయంబుగాఁ = నిరంతరముగా; పూతనాభూతనారీహర్త = పూతన యను రాక్షసస్త్రీని చంపిన కృష్ణుఁడు; వారు = అట్లు సేవించువారు; ఉర్వరయ = స్థలంబే; తెల్లదీవి = శ్వేతద్వీపము.

తే. ఆ నృకేసరి భజియింతు రమరకన్య, లెన్నఁ బెక్కండ్రు హారతు లిచ్చి యిచ్చి
వారిఁ గొల్వక గర్వించువారు క్షేత్ర, మండలమున సుఖస్థితి నుండ లేరు. 68

టీక. అమరకన్యలు = దేవకన్యకలు.

ఉ. ఆ నరసింహు మ్రోల మృతులై కులకోటిసమన్వితంబుగా
మానవు లూర్ధ్వలోకసుఖమగ్నతఁ జొక్కుదు రెల్ల కాలమున్;
దానికిఁ [2]గప్పయైన †ప్రయుతప్రియపుత్రుఁడె సాక్షి; యచ్చటఁ
గానితెఱంగులఁ మెలఁగు కష్టమతుల్ నిరయైకసంగతుల్. 69

టీక. కులకోటిసమన్వితంబుగాఁ = లెక్కలేని వంశములతోఁ గూడుకొనునట్లుగా; ఊర్ధ్వలోకసుఖమగ్నతఁ = స్వర్లోకసుఖములందు మునుగుటచే; చొక్కుదురు = పరవశు లగుదురు. ప్రయుతప్రియపుత్రుఁడు = ప్రయుతునిఁ కుమారుఁడగు అయుతుఁడు; కానితెఱంగులఁ = చెడ్డ దారులను; నిరయైకసంగతుల్ = నరకమునే పొందువారు (అగుదురని భావము.)

ఉ. పంకజపత్రనేత్రునకుఁ బశ్చిమదిక్కున నుండు నానమ
త్పంకరుహాసనాద్యమరపాల మలోలము పద్మతీర్థ మో
పంకవిదూర! కేలఁగల పద్మము నచ్చట దాఁచినాఁడు చ
క్రాంకుఁడు మున్ ద్రిదంష్ట్రమనుజాశననాశనహేతుకంబు [3]గాన్. 70

టీక. పంకజపత్రనేత్రునకున్ = తామరరేకులవంటి కన్నులు కల కృష్ణునకు; ఆనమత్...
...పాలము = నమ్రులగు బ్రహ్మాదిదేవతలచే సేవింపఁబడునది; అలోలము = చలనము (కదలిక) లేనిది; త్రిదంష్ట్ర)...నాశకంబుగాన్ = త్రిదంష్ట్రుఁడను పేరిటి రాక్షసుని నాశమునకు హేతువగునట్లుగా.

క. ఆ తీర్థతనువునకు ల,క్ష్మీతరుణీవల్లభుండు జీవము వృజనో
పేతుఁడు ననవధి సవనో, ద్భూత ఫలం బందు నందు బొంది విడిచినన్. 71

టీక. ఆ తీర్థతనువునకున్ = తీర్థరూపముగనున్న దేవుని శరీరమునకు; జీవము = ప్రాణము; వృజనోపేతుఁడును = పాపములతో కూడుకొన్నవాఁడును; అందున్ = అచ్చోట; బొంది = శరీరమును; అనవధిసవనోద్భూతఫలంబు = హద్దులేని యాగముల ఫలమును; అందున్ = పొందును.

---

1. చ. భుజించు. 2. క. గర్వి. చ. ట. గప్ప. † క. యయుత. 3. క. గన్: చ. గాన్.

ఉ. పాపదురాపరూపమగు పద్మసమాహ్వాయతీర్థమాళినీ
రే పురుషుండు గ్రోలు నొకయించుక యొన్నఁడునేని వానికిఁ
బాపము లభ్రపుష్పములు; బంధనముల్ శశశృంగముల్;
తాపవికారముల్ మరుజలంబులు పుట్టువు లశ్మతైలముల్. 72

టీక. పాపదురాపరూపము = పాపాత్ములచే పొందరాని రూపుకలది; ఎన్నఁడునేనిఁ = ఎప్పుడైనను; అభ్రపుష్పములు = గగనకుసుమములు - లేనివనుట; శశశృంగముల్ = కుందేటిపిల్ల కొమ్ములు (లేనివి). మరుజలంబులు = మరుభూమిలోని నీళ్లు (లేనివి.) అశ్మతైలముల్ = కొతిలోని నూనెలు. (లేనివి.) అలం. నిదర్శన.

సుశర్మోపాఖ్యానము-పద్మతీర్థప్రభావము

క. ఒకఁడు సుశర్మాఖ్యుఁడు ఘూ,తుకుఁడు గలఁడు; కల్లుద్రాగు; దునుము ధరామ
ర్త్యకులుల; నఱి దలచుఁ గురు,నకుఁ; గనకము దొంగిలుఁ దినము నజపుత్రా! 73

టీక. సుశర్మాఖ్యుఁడు = సుశర్మ యనుపేరు కలవాఁడు; ఘూతుకుఁడు = క్రూరుఁడు; ధరామర్త్యకులులఁ = బ్రాహ్మణులను; దునుముఁ = చంపును; అఱి = ద్రోహము (కీడు).

క. ఆ వృషలీపతి యావ, జ్జీవంబుఁగ నంతనంతఁ జేసిన నానాం
హోవిసరంబులు పటమునఁ, గోవలు వడ వ్రాసి చిత్రగుప్తుఁడు దాఁచెన్. 74

టీక. వృషలీపతి = శూద్రస్త్రీభర్త - శూద్రుడు; అంతనంతఁ = క్రమక్రమమున; నానాంహోవిసరంబులు = పెక్కులైన పాపముల గుంపులు; చిత్రగుప్తుఁడు = యమునిలేకరి; పటమునఁ = గుడ్డకాగితముపయిని ; కోవలుపడఁ = పూసగ్రుచ్చినట్లు - పంక్తులు తీర్చి; ['కోవలు = దొంతులు' అని పూర్వటీక.]

శా. ఆ నీచుం డొకనాఁడు వాఁడిమి జతుర్వ్యాథాన్వితుండై పెనుం
గానం దెర్వ్వలు గట్టి యేఁగు ప్రజలం [1]గట్టిండియై దోఁచి నీ
రానఁ రోయుచు నుండె[2]దప్పిగొని మధ్యాహ్నాతపాపాతజ
గ్లానిం దత్పమయార్తకాసరముఁ బోలంజాలి [3]నల్దిక్కులన్. 75

టీక. వాఁడిమిఁ = శౌర్యముతో; చతుర్వ్యూథాన్వితుండై = నల్గురు వేటకాండ్రతో (అనుచరులతో) కూడినవాఁడై; పెనుంగానఁ = పెద్ద యడవిలో; తెర్వ్వలుకట్టి = దారులు అడ్డగించి; ఏఁగు = ప్రయాణముచేయుచున్న; కట్టిండియై = క్రూరుఁడై - నిర్దయుఁడై; నీరానఁ; మధ్యాహ్నాతపాపాతజగ్లానిఁ = మండుటెండ పైఁ బడుటవలనఁ గల్గిన బడలికవలన; తత్పమయార్తకాసరముఁ = అట్టి మండుటెండలో బాధపడు దున్నపోతును ; పోలంజాలి = పోలఁగలిగి; ఆనఁ = త్రాగుటకు; నీరు; రోయుచునుండెఁ = వెదకుచుండెను.

ఆ. అంతఁ బద్మతీర్థమఁట వాఁడు గని యందుఁ, జెమట వాయ మునిఁగి విమలవారిఁ
గ్రోలి రావిమొదలఁ గూర్చుండి యొకయింత, నిలిచి యింటి కరిగె వలయురీతి.

టీక. విమలవారిఁ = నిర్మలోదకమును; రావిమొదలఁ = క్షేత్రములోని రావిచెట్టు నీడను; వలయురీతిఁ =ఇచ్చవచ్చినట్లు.

క. ఆ విషము మేన నూని త,దావిర్భవదఘచయంబు నరుగఁగ రాచెఁ
బోవక నలసంక్రాంతము, శూవిషధరవిషము కలిలయము చేయు క్రియన్. 77

---

1. చ. గట్టాడి. ట. గప్పిండి 2. చ. డప్పి. 3. చ. యాదిక్కులన్.

టీక. విషము=నీరు; తదావిర్భవదఘచయంబుక్ =వాఁడు చేసిన పాపముల సమూహమును; కరఁగఁగక్ = కరఁగిపోవునట్లు; పోవక = విడువక; నల.....విషము = నలునియంను ప్రవేశించిన కర్కోటకుని విషము; కలిలయంబును = నలునియందలి కలిని నశింపఁజేయుటను. అలం. ఉపమ.

ఆ. అంతఁ గొంతకాల మరుగంగ మృత్యుగో, చరత నున్నయా సుశర్మకడకు
లిఖితతత్కృతాఘ లీపియైన పటముఁ దెప్పించి చిత్రగుప్తుఁ డెంచి చూచి. 78

టీక. మృత్యుగోచరతక్, ఉన్న = చచ్చుటను పొందిన - మరణించిన; లిఖిత.....లిపి = వ్రాయఁబడిన వానిచే (సుశర్మచే) చేయఁబడిన పాపముల లిపి కలది; పటముక్ = గుడ్డకాగితమును.

క. దురితశతకోటులం ద, క్షుర మొకటియుఁ గానలేక కంపవికృతిభం
గురతాయుతుఁడై జముకడ, కరిగి [1]తగం బలుకు నతఁడు ప్రాంజలి యగుచున్.

టీక. దురితశతకోటులందుక్ = వందలకోట్ల (లెక్కలేని) పాపములందు; కంఠ..... యుతుఁడై = గొంతులోని స్వరహీనతాయుక్తుఁడై - గద్గదస్వరము కలవాఁడై; ప్రాంజలి = చేతులు జోడించినవాఁడు - నమస్కరించినవాఁడు; జముకడకుక్ = యమునియొద్దకు.

ఉ. '[2]డక్కఁగ వ్రాసితిక్ ముసు పటమ్మునయందు సుశర్మపాపముల్;
లెక్క యొఱుంగరాదు లవలేశము; [3]వానికి నట్టివ్రాఁతయం
దక్కజ మిప్పు డొక్కటియు నక్షరరూపము లేదు దేవ! నేఁ
డక్కడితంబు గట్టి యిడినట్టుల యున్నది కప్పుదేఱుచున్. 80

టీక. డక్కఁగక్ = స్థిరమగునట్లు; ['అనుభవమునకుఁ దగినట్లు' అని పూర్వటీక.] అక్కజము= ఆశ్చర్యము; అక్కడితంబు = ఆ గుడ్డకాగితము; కప్పుదేఱుచుక్ = నలుపురంగు తేఱుచు; గట్టియిడి నట్టులక్ =రంగుపూఁతపూసినట్లు-క్రొత్తదానియట్లు.

ఆ. హతలతాంతమైన యారామమునుబోలె, విగతతారమైన విన్నఁబోలె
గళితవర్ణమైన కడితంబు; దీనికి, మీఁరె తెలియవలయుఁ గారణంబు.' 81

టీక. హతలతాంతము = నశించిన పువ్వులు గలది; ఆరామము=తోఁట; విగతతారము = అస్తమించిన చుక్కలు కలది; విన్ను = ఆకాశము; గళితవర్ణము = జారిన - నశించిన అక్షరములు కలది; కడితంబు = గుడ్డకాగితము. తెలియవలయుక్ =ఊహింపఁదగును. అలం. మాలోపమ.

క. అని పల్కి నమ్మహామతిఁ, గని జముఁ డిట్లనియె 'నీదుకవిలియ నీవ్రా
సిన లిపి యున్నదొ లేదో, కనుఁగొను మీసారి లెస్సఁగా గణకవరా!' 82

టీక. మహామతిక్ = గొప్పబుద్ధి కలవానిని - చిత్రగుప్తుని; నీదుకవిలియక్ = నీకడితమున - నీగుడ్డకాగితపు లెక్కలపుస్తకమున; లెస్సగాక్ = బాగుగా; గణకవరా! =గొప్పలేకరీ!

ఆ. ఆనుడు నట్లకాక యని చిత్రగుప్తుండు, దండధరునియాజ్ఞ వెండి నేఁగి
పటము ప్రతిస్పటంబుఁ బరికించి యందు వీక్షించెఁ జక్రపాణి చేతివ్రాత. 83

టీక. దండధరునియాజ్ఞక్ = యమునియంత్తరువుచే; వెండిక్ = తిరిగి; చక్రపాణిచేతి వ్రాతక్ = విష్ణుని స్వహస్తలేఖనమును; వీక్షించెన్.

---

1. చ. తరం. 2. చ. దక్కఁగ. 3. క. దానిని. శ. ర. సూర్యా వానికి.

ఉ. ఈతఁడు పద్మతీర్థమున కేఁగి యొకానొకనాఁడు తత్పయో
ధౌతనిజాంగుఁడై చనుకతంబున విప్ర[1]వధాదిపాతక
వ్రాతముఁ దొంటిపుట్టువులఁ బ్రాప్తములైన యఘుంబులున్ మరు
ద్ధూతఘనాఘనావలులతో సరియై సరిపోయె నన్నియున్. 84

టీక. తత్పయోధౌతనిజాంగుఁడై = ఆ తీర్థపునీటిచే కడుగఁబడిన దేహము కలవాఁడై - అందు స్నానముచేసినవాఁడై; విప్ర.....వ్రాతము = బ్రాహ్మణహత్య మొదలగు పాతకముల సమూహము; తొంటిపుట్టువులన్ - వెనుకటి జన్మములందు; ప్రాప్తములైన = సంభవించిన; అఘుంబులున్ = పాపములును; మరుద్ధూతఘనాఘనావలులతోన్ = గాలిచేఁ జెదరఁగొట్టఁబడిన వానకాలపు మేఘముల వరుసలతో; సరిపోయెన్ = (పూర్తిగా) నశించెను. అలం. ఉపమ.

క. అనునర్థంబులు గల లిపిఁ, గని చని జముఁ బల్కఁ నతఁడు 'గానఁబడదు నే
మును వ్రాసినయది; యన్యము, కనుపట్టెడు [2]యల్లిఖిత మొకాని వినఁదగున్. 85

టీక. అన్యము = వేఱైనది; యల్లిఖితమొ, కాని = ఎవరు వ్రాసినదో, యేమో!

ఉ. ఈతఁడు పద్మతీర్థమున కేఁగి యొకానొకనాఁడు తత్పయో
ధౌతనిజాంగుఁడై చనుకతంబున విప్రవధాదిపాతక
వ్రాతముఁ దొంటిపుట్టువులఁ బ్రాప్తములైన యఘుంబులున్ మరు
ద్ధూతఘనాఘనావలులతో సరియై సరిపోయె నన్నియున్. 86

టీక. చూ. పద్యము. 84. టీక.

సీ. అని యొప్పు కౌతుకజనకాక్షరశ్రేణి వీక్షించి వచ్చితి విద్వదింద్ర!
యిది మీర లెఱిఁగింపు డేనాఁట సకృదవగాహనంబున మహాకలుషరాశి
వలనఁ బూరుషుఁ జేరఁదలఁగు పుణ్యపుఁదీర్థ మెన్నండుఁ గన విన సీమదు ప్త
లిపిపంక్తి నేకవారపయో[4]విమజ్జనమాత్రచే నణఁచిన మహిమ గలుగు
తే. దివ్యతీర్థంబువైభవ మవ్యయప్ర,సాదమేదురమానసౌజ్జ్వల్యకల్య
వచనరచనల వివరింపవలయు నప్ర,పన్నజైత్యలతాదాత్ర! భానుపుత్ర!' 87

టీక. కౌతుకజనకాక్షరశ్రేణిన్ = వేడుకను కలిగించు యక్షరములవరుసను; విద్వదింద్ర! = గొప్పవిద్వాంసుఁడా! సకృదవగాహనంబునన్ = ఒక్కసారి మునుఁగుటచేత; మహాపాపరాశివలనన్ = మహాపాతకముల గుంపునుండి; చేరఁదలఁగు = చేరఁదప్పించు; ఈ, మదుత్తలిపిపంక్తిన్ = ఈ,నాచే వ్రాయఁబడిన యక్షరపంక్తిని - సుశర్మపాపముల పట్టికను; ఏకవారపయోవిమజ్జనముచేన్ = ఒక్కసారి స్నానముచేయుంటచే; అణఁచిన = నశింపఁజేసిన; మహిమ = గొప్పతనము; అవ్యయ - రచనలన్ - అవ్యయ = తగ్గిపోని; ప్రసాద = అనుగ్రహముచే; మేదుర = అతిశయించిన; మానసౌజ్జ్వల్యకల్య = మనఃప్రకాశత్వపు నేర్పుకల; వచనరచనలన్ = మాటలపొందికలతో; అప్రపన్న.....దాత్ర! = శరణార్థులు కాని రాక్షసులనెడి తీగలకు కొడవలియైనవాఁడా! భానుపుత్ర! = సూర్యుని కుమారుఁడవగు యమధర్మరాజా! వివరింపవలయును-ఆలం. రూపకము.

వ. అనిన నప్పద్మమిత్రపుత్రుండు చిత్రగుప్తున కిట్లనియె. 88

టీక. పద్మమిత్రపుత్రుండు = సూర్యపుత్రుఁడు - యముఁడు.

---

1. చ. వధాతి. 2. క. నేలిఖితమొ. చ. ట. యల్లిఖితమొ. 3. చ. మదుక్తి. ట. మదుప్త.
4. క. భిమజ్జన. చ. విమజ్జన.

శా. ప్రాశస్త్యంబు వహించు దండకమహారణ్యంబు పుణ్యార్థి పం
చాశతోత్కటివిశాలభూమి ఖలదుష్ప్రాపప్రభావోదయ
శ్రీశుద్ధుల్ గను; దాన గౌతమి గుణోత్సేకంబుకల్గి హృషీ
కేశావాసము పౌండరీకనిలయం బీరెంటి గెల్చుం దుదిన్. 89

టీక. పుణ్యార్థి.....భూమి = పుణ్యములుకోరునట్టి ఏఁబదికోట్ల జనులుండు విశాలస్థలము; ప్రాశస్త్యంబువహించున్; ఖలదుష్ప్రాప=దుర్జ్ఞరులకు పొందరానిది, ప్రభావోదయశ్రీశుద్ధుల్ = గొప్ప మాహాత్మ్యముసంపద, పరిశుద్ధులు; కను = పొందునట్టి; దానన్ = ఆ దండకకంటెను; గౌతమి = గోదావరీనది; ప్రాశస్త్యంబున్, వహించున్. గుణోత్సేకంబుకల్గి = అతిశయించు గుణసంపదచే; హృషీకేశావాసము = విష్ణువునకు నివాసమగు; పౌండరీనిలయంబు = పాండురంగక్షేత్రము; తుదిన్ = కడపట; ఈ రెంటిన్ = దండకా, గోదావరులను.

సీ. అర్కుండు వెలుఁగుట యనిలుండు వీచుట యింద్రుండు వర్షించు టిల జలముల
మునుఁగక తిరమౌటయు నెసంగు నే విష్ణునాజ్ఞ ప్తిచే నెవ్వఁ డఖిలజగము
బ్రహ్మయై సృజియించుఁ బద్మాక్షుఁడై ప్రోచు మదనారియై త్రుంచు మత్ప్రిభృతుల
లోకపాలకుల నే లోకేశకరుణాకటాక్షంబె యధికృతియందు నిలుపు

తే. నా విభుం డెందు నుండు మర్త్యమునఁబుట్టి
భూతకోటి ననుగ్రహంబునఁ [1]బెనుచుచు
నెందుఁ గ్రుంకి సుశర్మయుఁ జెందె ముక్తి
దాని కెనవచ్చు తీర్థ మీధరణిఁగలదె ? 90

టీక. అర్కుండు = సూర్యుఁడు; అనిలుండు = గాలి; తిరము, పౌటయున్ = స్థిరముగా నిలుచుటయును; ఎసఁగున్ = కలుగునో; పద్మాక్షుఁడై = విష్ణువయి; మదనారియై=శివుఁడయి; త్రుంచున్ = నశింపఁజేయునో; మత్ప్రిభృతులన్ = నేను మొదలుగాఁగల; లోకపాలకులన్ = దిక్పాలురను; ఏ లోకేశకరుణాకటాక్షంబె = ఏ ప్రభుని దయగల క్రేఁగంటిచూపే; అధికృతియందున్=అధికారమునందు; మర్త్యమునన్ = భూలోకమునందు; భూతకోటిన్ = జీవరాశిని; పెనుచుచున్ = పెంచుచు-పోషించుచు; దానికిన్ = ఆ పద్మతీర్థమునకు; ఎనవచ్చు = సాటియగు; ధరణిన్ = భూమిపయి; కలదె? = లేదు. అలం. ఉదాత్తము.

వ. అని పద్మతీర్థంబు తీర్థచరణవిహరణచరితార్థం బగు, దాని నానాగుణంబులు నగణిత ప్రభావంబులని కొనియాడి. 91

టీక. తీర్థచరణవిహరణచరితార్థంబు = విష్ణుని విహారముచేత కృతార్థమైనది; అగణితప్రభావంబులు = లెక్కలేని గొప్పతనములు కలవి.

క. పెనుగృప సుశర్మఁ గనుఁగొని, తనువు నిమిరి యాదరించి దండధరుఁడు చం
ద్రునిలీలఁ జల్ల [2]నగు చం,దనభూషణవసనమూల్యతర్పితుఁ జేసెన్. 92

టీక. పెనుకృపన్ = ఎక్కువదయతో; నిమిరి = ప్రేమతో తడవి; దండధరుఁడు=యముఁడు; చందన.....తర్పితున్ = గంధ, ఆభరణ, వస్త్రమూల్యములచే తృప్తిపొందింపఁబడినవానిని. అలం.ఉపమ.

క. ఈగతిఁ గృతాంతుకృపఁ గని, సాగి చనియె నతఁడు గగనచరయానమునన్
నాగనరయక్షసురపు,న్నాగానీకములు గొలువ నాకంబునకున్. 93

---

1. క. పెనుపుచు. ట. ననుచుచు. 2. చ. ట. నై.

టీక. కృతాంతుకృపన్ = యమునిదయచు; కని=పొంది; గగనచరయానమునన్ = విమానము పయిని; నాగ.....నీకములు = నాగులు, నరులు, యక్షులు, దేవతలు మొదలగుజాతుల పురుష శ్రేష్ఠులు; కొలువన్ = సేవింపఁగా; నాకంబునకున్ = స్వర్గమునకు; చనియెన్.

మ. అమరాధీశుఁడు గౌరవం బెసఁగఁ దన్నర్ధాసనాసీనుఁ జే
య మరుద్భోగములెల్లఁ గాంచి ధరయం దగ్రాన్వయోద్భూతుఁడై
కమలావల్లభుఁ బాండరీకపతి సాక్షాద్బ్రహ్మమున్ గొల్చి ని
ర్మ్మముఁ దన్మందిరరాడలంకృతియె చేయం[1]జాలె నేలెక్ ధృతిన్. 94

టీక. అమరాధీశుఁడు = దేవతలప్రభువు - ఇంద్రుఁడు; ఎసఁగన్ = కలుగఁగా; అర్ధాసనాసీనున్ = తనతోఁగూడ తన సింహాసనమున్పైఁ గూర్చుండఁబెట్టుకొనువానినిగా; మరుద్భోగములు = దివ్యసుఖములను; అగ్రాన్వయోద్భూతుఁడై = బ్రాహ్మణకులమునఁ బుట్టినవాఁడై; కమలావల్లభున్ = లక్ష్మీదేవిభర్తను; సాక్షాద్బ్రహ్మమున్ = ప్రత్యక్ష పరబ్రహ్మస్వరూపుని; తన్మందిరరాడలంకృతియె=ఆ దేవుని గొప్ప యాలయమును అలంకరించుటయే. చేయంజాలెన్ =చేయఁగలిగెను; వేఱొపనిచేయలేదనుట.

శా. ఆపంచత్వముగాఁగ నిట్లు హరిగేహాక్షోణిసమ్మార్జనం
బాపాదింప ఘటిల్లు పుణ్యమునఁ జంద్రావాసముం జొచ్చి హా
రాపూర్ణస్థితిఁ బెక్కుభోగములఁ బెక్కబ్దావళుల్ గాంచి ధా
త్రీపాలోత్తముఁడై సుకీర్తి యన నుర్విం బెంపునం బుట్టుచున్. 95

టీక. ఆపంచత్వముగాఁగన్ = చచ్చువఱకును; హరిగేహాక్షోణిసమ్మార్జనంబు = విష్ణుదేవాలయ భూమి నూడ్చుటను; ఆపాదింపన్ = చేయఁగా; ఘటిల్లు = కలిగిన; చంద్రావాసమున్ = చంద్రలోకమును; అబ్దావళుల్ = అనేకసంవత్సరములు; ధాత్రీపాలోత్తముఁడై = గొప్పరాజై; పెంపునన్ = గొప్పతనముతో.

క. అతఁడధికభక్తితో నా,యత కీర్తి స్ఫూర్తివర్తియై వెలసి జగ
త్పతి నుచితపూజనంబులఁ, బ్రతి ఘస్రము [2]డెలఁచు [3]భక్తిపరతంత్రుండై. 96

టీక. ఆయతకీర్తిస్ఫూర్తియై = గొప్ప కీర్తితో ప్రకాశించుచున్నవాఁడై; ప్రతిఘస్రను = ప్రతిదినమును; తెలచున్ = సేవించును.

ఆ. అతఁడు సన్యసించె నఖిలభోగంబులు, నిండువయసునాఁడ యుండియుండి
నందనందనాంఘ్రినాళీకసేవోప, యోగరాగభోగ మొకటి దక్క. 97

టీక. సన్యసించెన్ = విడిచెను; నిండువయసునాఁడ=యౌవనమునందే; నంద.....భోగము= నందునిపుత్రుఁడగు శ్రీకృష్ణుని పాదపద్మములను సేవించుటకుపయుక్తమగు భక్తిరూపమగు భోగము.

సీ. నిలువున నొలిపించె నిలుపంగడమునెల్ల, శరములయాయంబుఁ బొరయు టుడిపెఁ
దగశబ్దమాత్రపాత్రముచేసె గుణలత, [4]మ్రాఁకులఁ గట్టించె మౌలబలము
గంచుకివశము గావించె సేనానాథుఁ,[5] గమరించె సహచరుఁ గటికియెండఁ
బ్రతిపక్షభావసంగతుఁ డని హితుఁ జూచె, వరకేతనము కీర్తిభరము డులిపె

తే. ధర్మనిర్మలబుద్ధి సుశర్మఁ గదిసి, గెలువఁగాలేక చని కోపగించి మదనుఁ
[6]డురక తనవార లతనికి నోడు మనిరె?, పతికిఁ గీడౌట బంట్లపాపంబుగాదె!. 98

---

1. చ. ట. జాలె. 2. చ. దెలుచు. 3. ట. భక్త. 4. క. 'మ్రాఁకున. చ. మ్రాఁకుల. 5. క. గట్టించె. చ. ట. గమరించె. 6. క. డుఱుక. చ. డురక.

టీక. ధర్మనిర్మలబుద్ధిన్ =యోగిధర్మముచే పరిశుద్ధమగు బుద్ధికలవానిని; సుశర్మన్; కదిసి=సమీపించి; మదనుఁడు=మన్మథుఁడు; ఊఱక=మాటలాడక - నిష్కారణముగనే; విలుపంగడమును, ఎల్లన్ = విండ్లవంశముల నన్నింటిని - చెఱుకుగడలనన్నిటిని; [మన్మథునికి చెఱుకు విల్లు; దానిని నిలువున ఒలిపించుట సహజము. మఱియు ఎవరు తప్పుచేసిరో - వారినే కాక - కోపము గల యజమానుఁడు, తద్వంశజుల నందఱిని శిక్షించుటయు స్వభావము] శరములన్ =రెల్లును, బాణములను; ఆయంబుఁబొరయుట= (పుష్పపక్షమున) వృద్ధిని పొందుటను, (బాణపక్షమున) మర్మస్థానములఁబొందుటను; ఉడిపెను = పోఁగొట్టెను. [పూవులు మన్మథునికి బాణములు; అవి వికసించినపిదప వృద్ధినిపొందుటకు బదులు వాడి రాలిపోవుట సహజము. వృద్ధిని పొందకుండ, ఆయువుపట్టు లేకుండ అనిష్టుని శిక్షించుట సహజము.] గుణలతన్ = తీగవంటివింటినారిని; తగన్ = తగునట్లుగా; శబ్దమాత్రపాత్రము, చేసెన్ = వినఁబడుటకు మాత్రము తగినట్లు చేసెను. [మన్మథునికి నారి తుమ్మెదలగుంపు; అది యెప్పుడును శబ్దమునే చేయును; అట్లే గుణమెప్పుడును వినఁదగినదే కాని చూడఁదగినది కాదు. తన కిష్టము లేనివానిని స్వరూపము లేకుండ చేయుట - ఆట్టివాని పేరుమాత్రము నిలుచునట్లుంచుట శిక్షలో నొక విధము.] మూలబలమున్ = మూలమైన సేనను; శుక, పికాదులను; మ్రోఁకునన్ = చెట్టుపైని; కట్టించెన్ = ఉండునట్లు చేసెను, కట్టివైచెను. [శుకపికాదులు చెట్టుపైనే నివసించును; అవియే మన్మథుని సేన; చెట్టునకు కట్టించుటయు నొక శిక్షాభేదము.] సేనానాథున్ = సేనాధిపతి యగు మలయానిలమును; కంచుకిపశము గావించెన్ = కుబుసము గల పామునకు స్వాధీనమగునట్లు చేసెను; [మన్మథుని సేనకు మలయానిల మధిపతి; అది పామున కాహారమగుట ప్రసిద్ధము; పాముచే కఱిపించుటయు నొక శిక్షాభేదము.] సహచరున్ = వసంతుని; కమరించెన్ = వాడునట్లు చేసెను; చెట్లు చిగిరించుట, పూవులు వికసించుట మున్నగు పనులు చేయు మృదుస్వభావుఁడు మన్మథునితో కలిసిమెలిసియున్న వసంతుఁడు; కటికియెండ (గ్రీష్మము)రాఁగా వసంతర్తువు వాడి వత్తియగును - నశించును. మండుటెండలో నిలువఁబెట్టి శోషింపఁజేయుటయు నొక శిక్ష.] హితున్ = మిత్రుఁడైన చంద్రుని; ప్రతిపక్షభావసంగతుఁడని = పక్షపక్షమునకును దాని స్వభావముతో - వృద్ధిక్షయరూపమున) కూడినవాఁడు - శత్రువులతో ఏకీభవించినవాఁడు అని; చూచెన్ = ఎఱిఁగెను. [చంద్రునికి శుక్ల, కృష్ణపక్షానుసారముగ వృద్ధిక్షయములు సహజములు; మేలుగోరువాఁడు ఉపకరింపనిచో వానిని శత్రుపక్షము వానినిగా ఎన్నుకొనుట స్వభావము.] వరకేతనము = యోగ్యమగు ధ్వజమైన మీనమును; కీర్తిభరమున్ = దట్టమైన బురదలో; డులిపెన్ = రాల్చెను. మన్మథునికి మీనము ధ్వజము; దానిని అడుసులో డుల్చుట స్వభావము. మఱియు అనిష్టుని గొప్పకీర్తిని నశింపఁజేయుట సహజము. కీర్తి = యశస్సు, బురద.] అలం. శ్లేష. అర్థాంతరన్యాసము.

క. ఆరాజర్షి పదంపడి, క్షీరోదన్యాయమున విచిత్రగతిన్ ల
క్ష్మీరమణుఁ గలసి యేకా, కారంబున నలరె ముజ్జగంబులు వొగడన్. 99

టీక. పదంపడి = పిదప; క్షీరోదన్యాయమునన్ = పాలలో నీరు కలిసిపోవునట్లు; - భేదము లేక; ఏకాకారంబునన్ = అభేదరీతిని.

క. వినుఁ డఖిలదురితకులభం, జనమజ్జన మమృతనిధివశం బగుటకుఁ గా
వున సర్వజనోపాస్యం, బనూన మత్తీర్థరాజ మనుపమ మనఘా! 100

టీక. అమృతనిధి = అమృతమయమగు నిధి; వశంబు, అగుటకున్ = స్వాధీనమగుటకు; అఖిల.....మజ్జనము = సమస్తపాపసమూహ నాశకమగు స్నానము; అగుచున్నదని శేషము. ఆ తీర్థరాజము = ఆ పద్మతీర్థము; అనూనము = తక్కువకానిది - గొప్పది; అనుపమము = సాటిలేనిది.

ఉ. భూరిసుఖానుషంగములు పూరుషుఁ బొందవు సోమపానకై
దారజలోపయోగములు తత్కలనం బసరెక్కనెత్తికిన్
బేరు శిలాకృతుల్ జఠరపేటిక కత్తెవు లేల? యెందు నె
వ్వారికిఁ బద్మ[1]తీర్థపతివారికిఁజేరినఁ గల్గు సౌఖ్యముల్. 101

టీక. భూరిసుఖానుషంగములు = ఎక్కువ సుఖముల ననుభవించుటలు; సోమపాన, కైదారజ లోపయోగములు=సుర త్రాగుట, పొలమునకు పెట్టిన నీరు తానుపయోగించుకొనుటయు; పూరుషున్ = పురుషుని; పొందవు - అట్టివానివలన; గల్గు సౌఖ్యములు పురుషునంటవు; తత్కలనన్ = ఆ పద్మతీర్థపు చేరికచే - అందు మునుగుటచే; నెత్తికిన్ = తలకు; పసరు ఎక్కున్ = జ్ఞానము కలుగును. పేరుశిలా కృతుల్ = పెద్దపెద్ద దేవవిగ్రహములు; ఉదరపేటికకున్ = పెట్టెవంటి పొట్టకొఱకు; అగుచున్న వనుట; [ఉదరనిమిత్తముగా అవి కల్పింపఁబడినవని భావము.] అత్తెవులు = ఆరోగము - ఆ చికాకు; ఎవ్వారికిన్ = ప్రతిజీవికిని; పద్మ.....వారికిన్ = ఉత్తమమగు పద్మతీర్థపు జలమునకు.

చ. కృతమున నేకదంష్ట్రుడయి క్రీడ యొనర్చుఁ ద్రేత దంష్ట్రికా
ద్వితయముచే వెలుంగుచు మదించి త్రిదంష్ట్రులతోడ ద్వాపరం
బుతఱిఁ జరించు నొక్క దితిపుత్రుఁడు; వృత్రుఁడు వానిఁ బోలఁ డ
ద్భుతజనకప్రతాపమున భూరిబలంబున మాయ పెంపునన్. 102

టీక. కృతమునన్ = కృతయుగమున; ఏకదంష్ట్రుఁడు = ఒక్క కోఱకలవాఁడు; త్రేతన్ = త్రేతాయుగమున; దంష్ట్రికాద్వితయముచేన్ = రెండు కోఱలచే; మదించి = గర్వి; ద్వాపరం బుతఱిన్ = ద్వాపరయుగకాలమున; ఒక్క, దితిపుత్రుఁడు = ఒక్కదైత్యుఁడు - రాక్షసుఁడు; వృత్రుఁడున్ = వృత్రుఁడను రాక్షసుఁడును; అద్భుతజనకప్రతాపమునన్ = ఆశ్చర్యమును కలిగించు పరాక్రమమునందును.

క. ఆహరిహయారి పార్ష్ణి, గ్రాహి యన హిరణ్యకశిపు గాదిలి సుతుఁడై
బాహాబలశిఖిఁ ద్రిజగ, ద్దాహం బొనరించె నేకదంష్ట్రయుఁ దానున్. 103

టీక. హరిహయారి = ఇంద్రుని శత్రువగు రాక్షసుఁడు; గాదిలిసుతుఁడై = ముద్దుకొడుకై; బాహాబలశిఖిన్ = భుజబల మను నగ్నిచే.

క. ఆ యొంటిపంటివేలుపు, దాయం బొలియించె నృహరి దంభోళికటు
చ్ఛాయల నూయలలూపున, ఖాయుధముల[2] వఱిడుఁజీఁటు వ్యాఘ్రిముఁబోలెన్.

టీక. ఒంటిపంటివేలుపుదాయన్ = ఏకదంష్ట్ర గల దేవశత్రుని - రాక్షసుని; నృహరి = నర సింహస్వామి; దంభోళి.....చ్ఛాయలన్ = వజ్రాయుధపు తీక్ష్ణకాంతులను; ఊయలలూపు=ఊఁగు లాడించు - అతిక్రమించు; నఖాయుధములన్ = గోళ్లు అను ఆయుధములతో; వఱిడున్ = పెద్దన క్కను; చీరు = చీల్చునట్టి; పొలియించెన్ =చంపెను. అలం. ఉపమ.

ఉ. వెండియు రావణాబ్ధిఁ బ్రభవించెఁ ద్రిలోకహలాహలాకృతిన్
మండుచు దంష్ట్రికాయుగమునం బెడఁగై యతికాయనామ మా
తండు ధరించి త్రేతఁ; దలఁ దర్వెఁ దదుగ్రనిశాటుఁ బట్టి వి
ష్ణుం డని రాముఁడై విలయసూర్యకరోగ్రశరాగ్రధారలన్. 105

---

1. చ. తీర్థవతి. 2. చ. హరుఁడు:

టీక. రావణాబ్ధిన్ = రావణుఁడను సముద్రమున; త్రిలోకహలాహలాకృతిన్ = ముల్లోకములకు హాలాహలవిషమగు రూపుతో; దంష్ట్రికాయుగమునన్ = రెండు కోఱలతో; బెడఁగై = ప్రకాశించి; అతికాయనామము = అతికాయుఁడను పేరు; త్రేతన్; ప్రభవించెన్ = పుట్టెను; తదుగ్రనిశాటున్ = ఆ భయంకరరాక్షసుని; పట్టి = పట్టుకొని; అనిన్ = యుద్ధమునందు; తలఁదర్వెన్ = తలను తఱిగెను - నఱికెను. విలయ.....ధారలన్ = ప్రళయకాలసూర్యుని కిరణములవలె వాఁడియైన బాణముల యంచులచే. [అతికాయుని లక్ష్మణుఁడు చంపినట్లు రామాయణమునఁగలదు.] అలం. రూపకము, ఉపమ.

ఉ. [1]వ్యాపృతబద్ధవైరమతి నంతటఁ బోవక వాఁడు వెండియున్
ద్వాపరవేళ నిద్ధరఁ ద్రిదంష్ట్రుఁడునా నుదయించి యాదిల
క్ష్మీపతిఁ బొండరీకవిభుఁ జేరి కనుంగొని పల్కు మిక్కిలిన్
గోపము పర్వుటన్ గొలిమిగూఁడులయాడునఁ గన్ను లుబ్బఁగన్. 106

టీక. అంతటన్, పోవక = దానితో విడువక; వాఁడు = ఆ రాక్షసుఁడు; వ్యాపృతబద్ధవైరమతిన్ = వ్యాపింపఁబడిన బద్ధవైరము (పూర్వవిరోధము) గల బుద్ధితో; ఇద్ధరన్ = ఈ భూమిపైని; కోపము, పర్వుటన్ = కోపము వ్యాపించుటచేత; కొలిమిగూడులయాడునన్ = కమ్మరీని నిప్పుగుంటయొక్క గూడులవలె; ఉబ్బఁగన్ = పెద్దవి కాఁగా-బూరటింపఁగా. అలం. ఉపమ.

ఉ. ఎక్కడి కేఁగుదెంచితి వహీనవిహార! చికిత్స నీకు నేఁ
జక్కఁ నొనర్చెదన్; బెలుచఁ జంపితి దొంగిలి ముక్త మదీయులన్
రక్కసులన్ నిసుం బొదివి ప్రాణముఁ గొందుఁ గడంగి సాధవై
[2]త్రుక్కిడియున్నఁ బోవిడువఁ; దొల్లిటి[3]త్రుళ్లిఁకఁ జెల్ల దిచ్చటన్. 107

టీక. ఏఁగుదెంచితివి?=వచ్చితివి? అహీనవిహార!=ఎక్కువగా తిరుగువాఁడా!, శేషశాయీ!చికిత్స=రోగముకుదుర్చుట - పనిపట్టించుట; పెలుచన్ = క్రూరముగా; బొదివి = ఆక్రమించి; సాధవై = సాధువవయి - మంచివాఁడవై; త్రుక్కిడి = గర్వము నణించి; తొల్లిటిత్రుళ్లు = వెనుకటి మిడిసిపాటు.

మ. అని సింహంబున కల్లు నక్క క్రియ నిట్లా క్షేపముల్ పల్క యం
ద్దనుజుం డంతకదండభీషణగదాదండంబునన్ వ్రేయ వం
చనఁ దూలించెఁ దదుగ్రసాధనముఁ గంసధ్వంసి తద్ఘోరతా
డనవేగంబున భగ్నమయ్యెఁ [4]గటివేల్లత్ త్రుళ్లకాశిక్యమున్. 108

టీక. అద్దనుజుఁడు = ఆ రాక్షసుఁడు: అంతక.....దండంబునన్ = యమదండమువలె భయంకరమైన గదతో; వ్రేయన్ = కొట్టఁగా; వంచనన్ = తప్పుకొనుటచే; కంసధ్వంసి = శ్రీకృష్ణుఁడు; తదుగ్రసాధనమున్ = ఆ భయంకరమైన ఆయుధమును; తద్.....గంబునన్ = దాని ఘోరమైన కొట్టుటయందలి వేగమువలన; కటి.....శిక్యమున్ = మొలనుండి వ్రేలాడుచున్న జాలెసంచి; భగ్నము, అయ్యెన్ = శిథిలమయ్యెను. అలం. ఉపమ.

శా అత్తార్క్ష్యధ్వజుఁ డప్పు డాగ్రహరసవ్యగ్రాత్తుఁడై దానవున్
మొత్తెన్ మెత్తనివీఁక దక్షిణకరాంభోజంబునన్; దాన న
మ్మత్తుండున్ గడతేఱె నెత్తురులు గ్రమ్మన్ ముక్కునన్ వాతఁ బెన్
మొత్తంబుల్ కొని; ప్రస్తుతించి రమరుల్ మోదించి దామోదరున్. 109

---

1. క. ఆపిత. చ. ట. వ్యాపృత. 2. చ. త్రుక్కిరి. 3. చ. ట. త్రుళ్లుట. 4. క. కటి.
5. క. సహ. చ. ట. రస.

టీక. అత్తార్క్ష్యధ్వజుఁడు = గరుడుఁడు ధ్వజముగాఁ గల ఆ శ్రీకృష్ణుఁడు; ఆగ్రహారసవ్యగ్రాత్ముఁడై = కౌద్రరసముచే తొందరింపఁబడిన మనస్సు కలవాఁడై; దానవున్ = ఆ రాక్షసుని; మెత్తనివీఁకన్ = మృదువైన విధమున; ['వీఁకన్ = భూనికతో' అని పూర్వటీక.] దక్షిణకరాంభోజంబునన్ = పద్మమువంటి కుడిచేతితో; దానన్ = ఆ దెబ్బవలన; వాతన్ = నోటినుండియు; పెన్ మొత్తంబుల్ గొని = అధికసంఖ్యాకములయి; క్రమ్మన్ = వ్యాపింపఁగా; కడలేఁజెక్కన్ = చచ్చెను; అమరుల్ = దేవతలు; మోదించి=సంతోషించి; దామోదరున్ = విష్ణుని; ప్రస్తుతించిరి = కొనియాడిరి.

క. ఆ యెడయుదికొక్కచిక్కం, బోయతివర! కానవచ్చి యున్నది భగ్నం
బై యిపుడు మంత్రవర్ణ, శ్రీయుతవక్షఃస్థలునకు జితదైత్యునకున్. 110

టీక. భగ్నంబై = శిథిలమై; మంత్ర.....స్థలునకున్ = మంత్రాక్షరములతోను, లక్ష్మీదేవితోను కూడిన ఱొమ్ముకల విష్ణువునకు; జితదైత్యునకున్ = జయింపఁబడినరాక్షసులు కలవానికి.

ఉ. ఆకమలేక్షణుండు తనయక్కునఁ దాల్చిన సిద్ధమంత్రమున్
నాకెఱిఁగించినాఁడు మును నాయెడఁగల్గినకూర్మిపేర్మి; నే
లోకమునందు నెవ్వరికి లోఁబడనేఱదు నాకె కాని త
ద్వ్యాకృతి; నావుడుం బలుకుఁ బ్రాంజలియై యతఁ డిందుశేఖరున్. 111

టీక. ఆ కమలేక్షణుండు = ఆ కృష్ణుఁడు; అక్కునన్ = ఱొమ్మున; కూర్మిపేర్మిన్ = ఎక్కువ మక్కువచే; తద్వ్యాకృతి = దాని వివరము; అతఁడు = నారదుఁడు; ప్రాంజలియై = చేతులు జోడించినవాఁడై; ఇందుశేఖరున్ = శివునిఁగూర్చి; పల్కున్.

చ. పశుపతి! మమ్ముఁబోలిన ప్రపన్నులపైఁ గృప చాలి యున్కి [1]త్వా
దృశులకు నైజమాట వసుదేవతనూభవదత్తమంత్రమున్
విశదముగాఁగ నా కొసఁగవే, నిను వేఁడెదఁ; దానఁజేసి దుఃఖ
ఖశరధి[2]ద్రివ్వ [3]నీదయ నఖండసుఖస్ఫురణంబు నొందెదన్. 112

టీక. పశుపతి! = శివుఁడా! ప్రపన్నులపైన్ = శరణాగతులపయి; కృప, చాలియున్కి = దయగలిగి యుండుట; త్వాదృశులకున్ = మీవంటివారికి; నైజము, ఱౌటన్ = స్వభావమగుటచే; వసు.....మంత్రమున్ = శ్రీకృష్ణునిచే ఈయఁబడిన మంత్రమును; దానఁజేసి = అందువలన; దుఃఖశరధి = సముద్రమువంటి దుఃఖము; ద్రివ్వన్ = అంతముకాఁగా - ఇంకగా - నశింపఁగా; నీదయన్ = నీ కరుణచే; అఖండసుఖస్ఫురణంబు = ఎడతెగని+సుఖానుభవమును.

ఉ. నావిని శూలి పల్కు మునినాయక! యీ మను వెందు గోప్యమై
తా విలసిల్లు; దీని దురితప్రవణాత్ములకున్ మురారిసే
వావిముఖప్రచారులకు వైష్ణవమార్గముగాని [4]హీనపుం
ద్రోవఁ జరించు సజ్జనవిరోధులకుం దగ [5]దింత దెల్పఁగన్. 113

టీక. నాన్ = అని పల్కగా; శూలి = శివుఁడు; మనువు = మంత్రము; గోప్యమై = రహస్యమైనదై; దురితప్రవణాత్ములకున్ = పాపములందు ఆసక్తమగు మనస్సు కలవారికిని; మురారి... ప్రచారులకున్ = విష్ణుని సేవింపనివారికిని; సజ్జనవిరోధులకున్ = ఉత్తములను ద్వేషించువారికిని.

క. నీవు హరిభక్తియుతుండవు, గావున నా కెపుడుఁ గూర్తుఁ గావున విజ్ఞా
నావాసపూర్ణబుద్ధివి, గావున [6]వివిపింతు వినుము కలుషవిదూరా! 114

---

1. చ. ట. దా. 2. చ. ద్రివ్వ. 3. చ. నీదెదయ. 4. చ. దానవుం. 5. చ. వింత. 6. చ. విను

టీక. కూర్తు = ఇష్టుఁడవగుదువు ['స్నేహింతువు' అని పూర్వటీక.] విజ్ఞాన.....బుద్ధివి = విశేషజ్ఞానమునకునివాసమైన గొప్పబుద్ధికలవాఁడవు.

శ్లో. స్పర్శాద్యం సత్యనామాద్యం షష్ఠషష్ఠం సదీర్ఘకం,
షష్ఠం షష్ఠాది నత్యంతం సమారం తం విదుర్బుధాః. 115

టీక. స్పర్శాద్యం = మొదటి స్పర్శాక్షరము - కకారము - గలదిగాను; సత్యనామాద్యం = 'సత్యము' యొక్కపేరిలోని మొదటి యక్కరము - 'బుతగ్ం సత్యం'-అని 'బు'కారము కలదిగాను; షష్ఠ షష్ఠం = ఆఱవవర్గము (అంతస్థాదికము)లోని ఆఱవ అక్షరము-షకారము; సదీర్ఘకం = ఆ 'ష' దీర్ఘముతోఁ గూడినది. - 'షా' కారము; కలదిగను [ఇట్లు నాల్గక్షరములు - 'కృషా' - అని కాఁగా.] షష్ఠం = ఆఱవ అక్షరము; షష్ఠాది = షష్ఠవర్గమొదటిదగు'య'కారము గలదిగాను; నత్యంతం = నమస్కృతి చివఱగలది-'నమః'-చివఱఁగలది. గాను; దీనినిబట్టి ఐదవ యక్షరము - ణకారము - ఊహ్యము. ఇట్లు 'కృష్ణాయ నమః' అని తేలినది; (ఇది) సమారం = సమానములగు దళములు కలది = [గరుడ వాహన విష్ణువు దేవతగాఁ గల] షడ్దళ - స్వాధిష్ఠాన చక్రముకలదిగాను; తం = ఆ మంత్రమును; బుధాః = విద్వాంసులు; విదుః = తెలిసికొందురు చెప్పుదురు.

క. కృష్ణుఁడు ఋషిగాఁగ మహో,విష్ణుఁడు దేవతగఁ బొల్చి వేమాఱులు త
న్నిష్ణాతబుద్ధిఁ బేర్కొను, వైష్ణవులకు నీ మనువు ధ్రువస్థితి యొసఁగున్. 116

టీక. పొల్చి = ప్రకాశించి; తన్నిష్ణాతబుద్ధిన్ = తదాసక్తమగు బుద్ధితో; ఈ, మనువు = ఈ మంత్రము; ధ్రువస్థితి = మోక్షము.

ఉ. ఎవ్వఁడు పొండరీకమున కేఁగి మహానదిఁ దీర్థమాడి తా
నవ్విధు లెల్లఁ దీర్చి కమలాప్తునకున్ ప్రణమిల్లి నూరుమా
ర్లివ్వరమంత్ర మర్థిఁ బఠియించు నతం డఖిలాఘపంకముల్
దవ్వు[1]సనం గనంగలఁడు తత్త్వమహత్త్వము సత్వరంబుగన్. 117

టీక. మహానదిన్ = గొప్ప నదియందు - భైమియందు; తీర్థమాడి = స్నానముచేసి; ఇవ్వర మంత్రము = ఈ గొప్పమంత్రమును; అర్థిన్ = ప్రీతితో; నిఖిలాఘపంకముల్ = సమస్తపాపములను ముఱికి; దవ్వుసనన్ = దూరముగ తొలఁగఁగా - నళింపఁగా; సత్వరంబుగన్ = వేగముగ; తత్త్వమహత్త్వమున్ = పరమాత్మ యొక్క గొప్పతనమును.

క. విధివంతం[2]బుగ [3]విధుస,న్నిధి నిచ్చలు నేఁ బఠింతు నిఖిలభవతమో
వధవిధి[4]విధు వగు దీనిన్, విధినందన! తత్ప్రసాదవిభవాపేక్షన్. 118

టీక. విధివంతంబుగన్ = నియమానుసారముగా; విధుసన్నిధిన్ = విష్ణుసాన్నిధ్యమున; నిఖిల... ...విధువు = జన్మములను చీఁకట్లను నళింపఁజేయు పద్ధతియందు చంద్రుఁడగునది; తత్ప్రసాదవిభవాపేక్షన్ =అతని యనుగ్రహసంపదను పొందు కోరికతో; విధినందన! = బ్రహ్మపుత్రుఁడవగు నారదమునీ!

అలం. రూపకము.

వ. సిద్ధేశ్వరాహ్వయంబున సిద్ధలింగంబవై యుండేని నీ వుండుదు వాదరణ
[5]ద్వారంబు నధిష్ఠించి యీ మంత్రంబు ననుష్ఠించు నిష్ఠాగరిష్ఠులకు నిష్టార్థసిద్ధికరత
స్ఫటికస్ఫుటిక యగుట నిగమార్థంబు. తొల్లి తీర్థయాత్రాచరణనిపుణుండగు
నీలాంబరుండు నిఖిలతీర్థంబులను[6] దర్శించుచు వచ్చివచ్చి పొండరీకంబు నొత్తించి

---

1. చ. ట. సనం 2. చ. బున 3. చ. విధి. 4. చ. వధు. 5. చ. భాగంబు. 6. కొ. లును.

GOVERNMENT MUSEUM LIBRARY ★ D. P. NAIDU ★ Acc. No.

యుత్తుంగతరంగడోలారూఢ కలహంసకులకలక[1]లరవఘుమఘుమిత బ్రహ్మాండకు
హరక్రోడంబగు భీకురథినీరంబునం గృతస్నానుండై యనూనమహిమాభిరామం
బగు నా క్షేత్రంబునం గల [2]విచిత్రంబులు నేత్రప్రీణనంబుగా, నాచరించుచు
నచ్చోట సాక్షిరుఁడగు పుండరీకాక్షు వీక్షించి వెఱఁగంది తదక్షరలక్షణంబు
నెఱుంగనేఱక యూరకుండె, నుండియు నయ్యేకకుండలుండు చలపకారితనంబున
నవ్వర్ణంబులు నిర్ణయింప నుద్యుక్తుండై. 119

టీక. నిష్ఠాగరిష్ఠులకున్ = నియమముచే మిక్కిలి గొప్పవా రగువారికి; కరతలస్ఫటికఘుటిక= అఱచేతిలోని పటికపుబూస - స్పష్టముగ గోచరించునది; నీలాంబరుండు = బలరాముఁడు; చొత్తెంచి= ప్రవేశించి; ఉత్తుంగ.....క్రోడంబు - ఉత్తుంగ = ఉన్నతమయిన; తరంగ = అలలు అను; డోలా= ఊయ్యెలలందు; ఆరూఢ = ఎక్కియున్న; కలహంసకుల = హంససమూహముయొక్క; కలకలరవ ఘుమఘుమిత = కలకలధ్వనిచే ఘుమఘుమని ప్రతిధ్వనించు; బ్రహ్మాండకుహరక్రోడంబు = బ్రహ్మాండ ముల గుహల లోపలిభాగముకలది; అనూనమహిమాభిరామంబు = గొప్పమహిమచే మనోహరమైనది; నేత్రప్రీణనంబుగాన్ = కన్నులపండువు అగునట్లు; ఆచరించుచున్ =చేయించు - అచటి విచిత్రములను కన్నులకఱవుదీఱఁజూచుచు; సాక్షిరుఁడు = సమంత్రాక్షిరుఁడు; వెఱఁగు, అంది = ఆశ్చర్యపడి; ఉండియున్ = అట్లూరకయుండినప్పటికిని; అయ్యేకకుండలుండు = ఆ బలరాముఁడు; చలపకారితనంబునన్ = పట్టుదలతో [చలపకారి = పట్టుదలకలవాఁడు;] ['చలపకారితనంబునన్ = మచ్చరముకలవానితనమున' అని పూర్వటీక.] ఉద్యుక్తుండై = సిద్ధపడినవాఁడై.

మ. కరముల్ మీఁదికిఁ [3]జాచి యూరుపులు బిగ్గం బట్టి యంతన్ రిపూ
త్కరముం బోవ నదల్చి యట్టితఱిఁ బద్మం బట్లు మో మొప్పఁగా
జరణాంగుష్ఠనఖావలంబనముతోఁ జండాంశుఁ గన్గొంచు భా
స్వరనిష్ఠం దప మాచరించె నొకమాసం బన్న [4]వర్జ్యంబుగన్. 120

టీక. ఊరుపులు = శ్వాసములు - ఊపిరి; బిగ్గంబట్టి = బంధించి; అంతన్ = పిదప; రిపూత్కరమున్ = శత్రుసమూహమును - కామాదులగు అరిషడ్వర్గమును; పోవన్, అదల్చి = తరిమి; మోము, ఒప్పఁగాన్ = ముఖము ప్రకాశింపఁగా; చరణాంగుష్ఠనఖావలంబనముతోన్ = కాలివ్రేలి గోరు ఆధారముగాఁ గల్గి-కాళ్లను ఎత్తి, వ్రేళ్లచివఱి నిలువఁబడి; చండాంశున్ = సూర్యుని; భాస్వర నిష్ఠన్ = ప్రకాశించు(గొప్ప) నియమముతో; అన్నవర్జ్యంబుగన్ = అన్నమును విడిచి.

తే. దానఁ బ్రియమంది దానవధ్వంసి యొసఁగెఁ
గూర్మ[6]యన్నకు ధర్మైకనిర్మలునకు
నమ్మహామంత్ర; మాతండు నంతనుండి
యదియ జపియింపఁదొణఁగె గాయత్రివోలె. 121

టీక. దానవధ్వంసి = రాక్షసులను నశింపఁజేసిన కృష్ణుఁడు; ధర్మైకనిర్మలునకున్ = తదేక (ధర్మ)దీక్షచే నిర్మలుఁడైనవానికి.

క. భూరిగుణరత్నరాశిఁ గుఁమూరుఁ గనుంగొనఁగఁ దివురు మమకారము లో
నారసి యొసంగె మున్నా, నీరజనాభుండు రుక్మిణికి[7]నాఁయనువుక్. 122

---

1. క. లారవ. చ. లరవ. ట. లనాద. 2. చ. విశేషంబు. 3. క. సాఁచి. చ. జాఁచి. క. 4. వర్జ్యంబు. చ. వర్జంబు. 5. చ. మొందిన. 6. ట. యున్న. 7. క. నీ. చ. నా.

టీక. భూరిగుణరత్నరాశిక = గొప్పవై, శ్రేష్ఠమైన గుణములప్రోవు అగువానిని; కనుఁగొనఁగక = చూచుటకు - పొందుటకు; తివురు = యత్నించునట్టి; మమకారము = కోరిక; లో,నారసి = మనస్సున గ్రహించి; నీరజనాభుండు = పద్మనాభుఁడు-కృష్ణుఁడు; ఈ,మనువుక = ఈ,మంత్రమును.

క. జపియించె నేసు దివసము, లుపవాసపురస్సరముగ నుగ్మలి నిష్ఠా
నిపుణమతిం బతిచే నిటు, లుపదిష్టంబైన మంత్ర ముత్సుక మొదవన్. 123

టీక. ఏను,దివసములు = అయిదు దినములు; ఉపవాసపురస్సరముగక = ఉపవాసముతో కూడ; ఉగ్మలి = ఆఁడుది - రుక్మిణి; ఉత్సుకము, ఒదవక = ఉత్సాహము, కలుగఁగా.

ఉ. విస్మ మదీయనేత్రశిఖి వేగమునక జముఁగూడఁ జన్నయ
న్మన్మథుఁ డిందుబింబసుకుమారుఁడు భోజతనూజయందుఁ బు
ట్టె న్మధువైరి దెల్పిన కడిందిజపంబు నెపంబునక బున
ర్జన్మమునొందె రాగరససంపద పెంపు యువద్వ్యాయామతిన్. 124

టీక. మదీయ - వేగమునక = నా మూఁడవకంటి యగ్ని వేగమున; ఇందు బింబ సుకుమారుఁడు = చంద్రబింబమువలె చక్కనివాఁడు; భోజతనూజయందుక = రుక్మిణియందు; కడిందిజపంబు నెపంబునక = గొప్పదైన జపము కారణమున; రాగరససంపద పెంపునక = గొప్పదైన అనురాగసంపద; యువద్వ్యాయామతిక = ఇద్దఱుయువకులరీతిని-ప్రద్యుమ్న, సాంబ రూపమున; పునర్జన్మము నొందెక = మరలఁ బుట్టెను.

సీ. బలభిదారామసంభవలతాంతశ్రేణిఁ బన్నము నాకొక్కచిన్న తేరు
కాళికెంగేలిచిల్కలరాజుఁ గొనితెచ్చి నావెంటఁ బడివాగె నడవఁబనుపు
గగనచరద్రాశిగణవర్తిమకరంబు బిరుదు లెక్కెముగ వేగిర మొనర్పు
మదనగోపాలుండు మాతండ్రిచే నాకుఁ జెఱుకుచే మలి[1]పింపుకఱకువిల్లు
తే. వనజహితు వేఁడి తమ్మి తూపునకుఁ దెమ్ము, దివ్యములఁగాని సాధింపఁ దీరదీశు
నంబ! నీవంచు రుక్మిణి నట్టు నిట్టుఁ, దిరుగు శైశవచాప[2]లార్దితుఁడు మరుఁడు.

టీక. బలభి.....శ్రేణిక = ఇంద్రుని యుద్యానవనములోని పూలమొత్తముచేత; చిన్ని తేరు = చిన్నరథమును; పన్నము = తయారుచేయుము; కాళి.....రాజుక = కాళికాదేవి చేతిపై నుండు గొప్పచిలుకను; నావెంటక = నావెనుక; పడివాగెక = స్వారికి తగిన ఏర్పాటుతో-జీనితో; నడువక = వచ్చుటకు: గగన.....మకరంబు = ఆకాశమున తిరుగు రాశులలోని మొసలిని; మదన గోపాలుండు = మదనగోపాలుఁడైన విష్ణువు; మలిపింపు = చెక్కింపుము; కఱకువిల్లు = కఠినమగు ధనుస్సు; వనజహితుక = సూర్యుని; వేఁడి = ప్రార్థించి; తమ్మి = కమలమును; తూపునకుక = బాణమునకు; తీరదు = సాధ్యపడదు; అంబ! = అమ్మా! శైశవచాపలార్దితుఁడు = బాల్యమందలి చాపల్యముచే పీడింపఁబడినవాఁడు; మరుఁడు = మన్మథుఁడు.

బిడ్డ లిట్టి యసాధ్యపుఁగోరికలను గోరుటయు, అందులకుఁ దల్లిచీరపట్టుకొని చుట్టును తిరుగుటయు స్వభావజములు.

చ. పలుచని లేతకెంజిగురుబత్తళికం బెకలించి తేనియం
గొలిపిన[4]తాసటంబుగల క్రొవ్వారితూపుల నిమ్ముచాపుఁడే
గెలు పొనఁగూర్చు; నాగెలుపు కృష్ణునిపట్టపుదేవి రుక్మిణీ
లలన జపించు మంత్రముబలంబున నైనదిగా నెఱుంగుమీ! 126

---

1. క. పించు. చ. టు. పింపు. 2. చ. మార్థితుడు. 3. చ. టు. బత్తిడిగె. 4. క. బాసటంబుఁ
సూర్య. తాసటంబు. చి. ని.

టీక. పలుచని.....బత్తళికక్ = మృదువై లేతవైన చిగురుటాకుల యమ్ములపొదిగుండి; వెక లించిలాగి; తేనియంగొలిపిన తాసటంబు = తేనెతోడగూర్చిన మెఱుగు; ['బాసటము = సహాయము-వాడి' అని పూర్వటీక.] ఇక్షుచాపుడు = మన్మథుడు.

క. సరసిజభవభవ! వాయు, స్ఫురితములై త్రిపురదహనములు త్రిజగములన్
బురికొని నీరసయవసాం, కురసఖముగ నేర్చె ము న్నకుంఠితశక్తిన్. 127

టీక. సరసిజభవభవ! = బ్రహ్మపుత్రుడవగు నారదుడా! వాయుస్ఫురితములై = వాయువు లచే విస్తరింపఁజేయఁబడినవై; త్రిపురదహనములు = త్రిపురములనెడి యగ్నులు; పురికొని = వ్యాపించి; అకుంఠితశక్తిన్ = మొక్కవోని బలముతో; నీరసయవసాంకురసఖముగన్ = ఎండిన గడ్డిపరకలవలె; ఏర్చెన్ = దహించెను. అలం. ఉపమ.

సీ. పెనుఁగంపతొడుగు లీడ్చినమొల్కసి యయ్యె గగనంబుతోరాయు కాననములు
కడులావుమానిసి [1]కాలరాచిన చీరు చాలయ్యెఁ బశ్వాదిజంతుపంక్తి
[2]బడెగండ్ల నొంటిపైఁబడిన విఘ్నేశవాహనములయ్యె హరిదంతహస్తిపతులు
వనపాలు రడుసులోఁ జనఁ[3]గ్రుక్క తాళీఫలాకృతులయ్యెఁ గులాచలములు

తే. మృదులగోమయపిండసమ్మిళితకార, వేల్లఫలబీజసమమైరి వీళ్లప్రజలు
కమలసంభవవరదానగర్వితాసు, రవరపట్టణనిర్భరాక్రమణవికృతి. 128

టీక. కమల.....వికృతిన్ - కమలసంభవ = బ్రహ్మచేతనైన; వరదాన = వరదానమున; గర్విత = గర్వించిన; అసుర = రాక్షసులయొక్క; పట్టణ = పురములచేనైన; నిర్భరాక్రమణవికృతిన్ = ఎక్కువైన యాక్రమణమను వికారమువలన; గగనంబుతో, రాయు = ఆకాశమును ఒలిసికొనునట్టి - అత్యున్నతము లయిన; కాననములు = అడవులు; పెనుఁగంపతొడుగు = పెద్దకంపలకట్ట - ఒకవిధమైన చీపురు; ఈడ్చిన = (మోఁద) లాగిన మొల్కసి = లేతవైరు; [పెద్దయడవులు నేలమట్టము లయ్యె ననుట.] కడులావుమానిసి = మిక్కిలిలావుగనున్న మనుష్యుఁడు; చీమచాలు = చీమలబారు; హరిదంత హస్తిపతులు = గొప్పదిగ్గజములు; బడెగండ్లన్ = పెద్దకలుఁగులందు; ఒంటిమైన్ = ఒక్కసారిగా; విఘ్నేశవాహనములు = ఎలుకలు; కులాచలములు = కులపర్వతములు - మహేంద్రాది సప్తకుల పర్వతములును; వనపాలురు = తోఁటకాపులు; అడుసులోన్ = బురదలో; చనన్ = చొచ్చునట్లు; తాళీఫలాకృతులు = తాఁటిపండ్లవంటివి; వీళ్లప్రజలు = పట్టణములలోని జనులు; మృదుల.....సమము = మెత్తని పేడముద్దకు అద్ద బడిన కాకరగింజలతో సమానముగా. అలం. ఉపమ, రూపకము. కావ్యలింగము.

క. ఈ రీతిఁ గొంతకాలము, క్రూరగతిన్ సోకుమూఁక కుడిదలయూళుల్
గారింపఁగ నే నంతట, వారింపఁగఁ గణఁగితిన్ భువనహితబుద్ధిన్. 129

టీక. సోకుమూఁకకుడిదలయూళుల్ = రాక్షసుల యునికిపట్టు లగు త్రిపురములు; కారింపఁగన్ = బాధింపఁగా; కణఁగితిన్ = సిద్ధపడితిని.

చ. అపుడు పినాకమున్ బవినిభాస్త్రములుం గొని యేయఁబూని త
త్త్రిపురము లొక్కటన్ నిటలదృష్టికి లక్ష్యముచేయుచోట మ
ద్వపురుదితంబులైన శ్రమవారిజలంబులు డిగ్గజాతి యు
ర్వీపయిఁ గడున్ వడిన్ దొఱఁగి వెల్లువచూపి నదీత్వ మొందుచున్. 130

---

1. క. కాళ్ల. చ. కాల. 2. క. బడెగండ్లనుంటిమై. చ. ట. బడిగండ్లమిట్టపై. 3. చ. జిక్క.

టీక. పినాకముక్ = పినాకమనెడి ధనుస్సును; పవినిభాస్త్రములక్ = వజ్రసమానములగు బాణములను; ఒక్కటక్ = ఒక్కసారిగా; నిటలదృష్టికిన్ = ఫాలలోచనమునకు; లక్ష్యముచేయం చోటక్ = గుఱిచేయంనప్పటికి; మద్వపురుదితంబులైన = నా శరీరమునుండి పుట్టిన; శ్రమవారిజలం బులు = చెరుటనీరు; తొఱఁగి = జాఱి-కాఱి; వెల్లువచూపి = ప్రవహించి.

క. ము న్నేను మేన నలఁదిన, ప్రస్ఫని భసితంబు నణఁచి [1]శ్రమవారి కడుక్
[2]జెన్నెసఁగె మంచుమల[3]మం, చున్నడిఁచికొని ప్రవహించు సురనదిపగిదిన్. 131

టీక. అలఁదిన = పూసిన; ప్రస్ఫని భసితంబు = మనోజ్ఞమగు (ఇంపైన) బూడిద; తనువారి = చెమట; మంచుమలమంచుక్ = హిమాలయపుమంచును; [పూర్వటీకలో 'సంచు'పాఠము గ్రహింపఁబడి 'సంచుక్ = విధమును - అందమును' అని అర్థము వ్రాయఁబడినది.] అడిచికొను = కొట్టుకొని; [ఇచట భసితముతో మంచు సరిపోల్పఁబడినది] అలం. ఉపమ.

క. భీమాహ్వాయమున వర్తిలు, నా మేనం బుట్టునంది నదియై వెలసెన్
భూమిన్ భైమి యనందగి, భీమరథి యనంగ మాఱుపే రెసఁగంగన్. 132

టీక. పుట్టువు, అంది = జన్మించి.

శా. ఆభైమీనది విశ్వమున్ నిజకృపీటార్ద్రింబు గావించుచున్
శ్రీభామావిభుక్షేత్రమండలము డాసెన్; డాసినన్ వీచిరే
ఖాభీలంబగు దానిపెంపు గని ము [4]న్నందుండు ప్రాణుల్ మహా
క్షోభోద్విగ్నమనస్కులై పెలుచ నార్తిన్ క్రోశించుచున్ బెంపఱిన్. 133

టీక. విశ్వమున్ = ప్రపంచమునంతను; నిజకృపీటార్ద్రింబున్ = తన నీటిచే తడిసినదానిని; శ్రీరామావిభుక్షేత్రమండలము = శ్రీలక్ష్మీదేవిభర్తయగు విష్ణుని క్షేత్రమగు పాండరీకమును; డాసెన్ = సమీపించెను; వీచిరేఖాభీలంబు = అలలసమూహముచే భయంకరమైనది; మహాక్షోభోద్విగ్నమనస్కులై = ఎక్కువైన కలఁతపాటుచేత భయపడిన మనస్సులు కలవారై; పెలుచన్ = గట్టిగా; ఆర్తిన్ క్రోశించుచున్ = మొఱపెట్టుచు; పెంపఱిన్ = దైన్యమునొందఁగా.

క. భూరి[5]భయార్దితులై చని, భైరవు మదరాగరుచికృపాపూరితదృ
క్కైరవుఁ బలుకుదు రమృతా, హారులుహారిఁబలుకు క్రియఁ గృతాంజలు లగుచున్.

టీక. భూరిభయార్దితులై = గొప్ప భయముచే పీడింపఁబడినవారై; మద..కైరవున్ = గర్వము, ప్రేమము తేజస్సు, దయ - అనువానితోనిండిన కలువలవంటి కన్నులు కలవానిని; అమృతాహారులు = దేవతలు. అలం. ఉపమ.

ఉ. మిక్కుటమైన [6]పొంకమున [7]మి న్నలగర్భముగాఁగఁ బొంగి నేఁ
డొక్కమహాస్రవంతి యిడె యుత్తరదిక్కున క్షేత్రసీమపై
నిక్కె లయాబ్ధిబోలె; [8]నిట నిల్వఁగనోపము నాగహార! మే
మెక్కడి కేఁగువార? మిఁక నెద్దియెఱుం గిటమీఁద? నావుడున్. 135

టీక. పొంకమునన్ = వేగముతో; మిన్ను = ఆకాశము; గర్భముగాఁగన్ = ఉత్పత్తిస్థానముకాఁగా; మహాస్రవంతి = గొప్పనది; లయాబ్ధిబోలెన్ = ప్రళయకాలపు సముద్రమువలె; నాగహార! = పాము హారముగాఁగల కాలభైరవుఁడా!

---

1. చ. క్రమ. 2. చ. జిన్నొ. 3. క. సంచున్నాచికొని. చ. నుంచు...ట...నడిచికొని. 4. చ. న్నెన్నుండు. 5. చ భయావృతు. 6. క. పంక. చ. ట. పొంక. 7. క. మిన్నుల. చ. మిన్నల. 8. చ. ట. యిటు.

సీ. కాళరాత్రిస్తనాగ్రకృతావకాశమై యురము వెల్లిడిపూఁత రొప్పు వెనుప
శిథిలత్వ మొందిన చెంగావిజడముడి చిలుకూడి నెలపువ్వు చెంప*నంటఁ
గంకాళ మను బుద్ధిఁ గరమున జందెంపుఁజిలువఁ బట్టిన నది జలదరింప
నెచ్చటఁ బ్రభవించె? [1]నే డెద్ది? యని పల్కు సరభసోక్తుల జగ[2]జ్జంతు లలుకఁ
తే. బాణిపుట[3]శీధుపాత్రంబుఁ బాఱవైచి, కుఱువుపై నున్న కిన్నర నుఱుక [4]ద్రోచి
యతిరహఃకేళినుండియు నరుగుదెంచి, భూరిజయగౌరవుఁడు కాలభైరవుండు.

టీక. కాళ.....వకాశము = కాళరాత్రి (కాళి)యొక్క స్తనముల అగ్రభాగములచే చేయఁబడిన తెరపి గలది - అనఁగా అతని భార్య యగు కాళి కాఁగిలించుకొనుటచే భైరవునిబొమ్ము మీఁద స్తనచూచుకము లంటిన చోట మాత్రము విడిచి, తక్కినయెడ బూడిద దట్టమై యున్నదనుట. [ఇట్టుండుట ఎక్కువ అందమును కలుగఁజేయుచున్నదని భావము] శిథిల్వము, ఒందిన=విడిపోయిన;చిలుకూడి = ముడిజాఱి; నెలపువ్వు=(జడలోని చంద్రుఁడను పుష్పము; చెంపఁ అంటన్=చెంపపైఁబడఁగా; కంకాళము = ఎముకలగూడు; కరమునఁ=చేతితో; జందెంపుఁజిలువఁ=ఉపవీతముగా నున్న పామును; జలదరింపఁ = జల్లుమనఁగా - భయపడఁగా; సరభసోక్తులఁ = తొందరతోఁగూడిన మాటలచే; జగజ్జంతులు = లోకములోని జీవులు; అలుకఁ = భయపడఁగా: పాణిపుటశీధుపాత్రంబుఁ = చేతిలోని మధుకలశమును; కురువుపైఁ = తొడపైని; కిన్నరఁ = వీణను; ఉఱుక = ఊరక; అతిరహఃకేళిఁ = (భార్యతో) ఏకాంతవిహారమున. ఆలం. భ్రాంతిమంతము, స్వభావోక్తి.

ఆ. అరుగుదెంచి యమ్మహానది వీక్షించి, చేతులెత్తి బిట్టు చిట్టుమిడిచి
ఘోరకోపవేగ ధీరోక్తు లులియంగఁ, బలుకు నిట్లు క్షేత్రపాలకుండు. 137

టీక. బిట్టు = గట్టిగా; చిట్టము, ఇడిచి = చిటికెవ్రేసి, ఘోరకోపవేగధీరోక్తులు = ఎక్కువ కోపముచే తడఁబడినమాటలు; ఉలియంగఁ = ధ్వనిచేయఁగా.

చ. 'నిలునిలు! తుంగభంగవగు నిన్ను గనుంగొని సాధ్వసాతి వి
హ్వలమతులైరి క్షేత్రతలవాసులు; దానికిఁ గోపగించె నీ
పలమురి[6]తాలు; పింక నిట వచ్చుట మానుము మచ్చికంటి!' నా
నిలిచి నుతించు నన్నది వినిశ్చితకార్యగతిఁ జగత్పతిన్. 133

టీక. తుంగభంగవు = ఎత్తయిన అలలు కలదానవు; సాధ్వసాతివిహ్వలమతులు = భయముచే మిక్కిలి ఆందోళపడు మనస్సు కలవారు; వలమురితాలుపు = దక్షిణావర్తశంఖమును దాల్చిన విష్ణువు; మచ్చికంటి! = చేపలవంటి కన్నులుకలదానా! (నది స్త్రీకావున యిట్టి సంబోధనము). వినిశ్చితకార్యగతిఁ = నిశ్చయింపఁబడిన కార్యముల పద్ధతిగలవానిని; జగత్పతిఁ = విష్ణుని; నుతించున్.

సీ. జగదుద్భవస్థితిక్షయహేతు వెవ్వఁ డా దేవాదిదేవుండు దిక్కు నాకు
గ్రాహనిగ్రహ [7]మొగిఁ గరిఁ గాచె నెవ్వఁ డా త్రిభువనాధీశుండు దిక్కు నాకుఁ
దుదిపదంబు నొసంగి ధ్రువుఁగాచెనెవ్వఁ డా దృష్టదయామయమూ ర్తిదిక్కు నాకు
[8]దోర్వడిబన్నంబుఁ [9]దొలఁగించె నెవ్వఁ డా దీనమందారుండు దిక్కు నాకు
తే. నెవ్వనిపదాబ్జమున జనియించు జలము,మజ్జనకుఁడైన శివుఁ డాత్మమౌళి [10]నిలిపె
నమ్మహావిష్ణుఁ డా కృష్ణుఁ డా గుణాబ్ధి, దేవకీనందనుఁడె యిందు దిక్కు నాకు.

---

* శ. ర. వట్ట. 1. చ. నెరరెడ్డి. 2. చ. జంతు. 3. చ. శీమ. 4. క. కఁద్రోచి. శ. ర. కత్రోచి. 5. క. గించినన్. 6. క. తాల్పుడిం. శ. ర. తాలుపిం. 7. చ. మొగల్గి. 8. క. ద్రో. చ. ద్రో. 9. క. దల. చ. దొల. 10. చ. నిలిపి.

టీక. జగదు.....హేతువు = లోకముల సృష్టి, స్థితి, లయములకు కారణమైనవాఁడు; గ్రహనిగ్రహము, ఈఁగి = మొసలితోడి యుద్ధమును తొలఁగించి; కరిన్ = ఏనుఁగును - గజేంద్రుని; తుది పదంబున్ = ఉత్తమస్థానమును-మోక్షమును; బన్నంబున్ = భంగపాటును; జనియించు జలమున్ = పుట్టిన నీటిని; గుణాబ్ధి = గుణములకు సముద్రుఁడు.

తే. శరణమవు గమ్ము; మద్భయజ్వరము నుడుపు,భగ్నమతి నైతిఁ [1]గుర్కురభర్తకతన
నింక నెయ్యదిదిక్కు? చక్రాంక! నన్ను,బ్రోవు మని పల్కఁ గృపఁ బల్కు దేవుఁ [2]డేటి.

టీక. మద్భయజ్వరమున్ = నా భయము అను రోగమును; ఉడుపు = పోఁగొట్టుము; కుర్కురభర్తకతనన్ = కుక్క వాహనముగాఁగల కాలభైరవునివలన; ['కుర్కురభర్త = కుక్కలరాజు' అని పూర్వటీక.] భగ్నమతిన్ = శిథిలమైన బుద్ధి కలదానను; చక్రాంక ! = చక్రము చిహ్నముగాఁగల దేవా !

ఉ. రమ్ము గరమ్ము ద్రోచి మధురప్రియభాషిణి! నన్ను గన్న మీఁ
దమ్మటియున్ భయమ్ము గలదా! వల దాతురవృత్తి; మున్ని యో
గమ్మున నీప్రదేశమునఁ [3]గ్రమ్మి నమజ్జనజన్మజాడ్యపా
శమ్ములఁ ద్రెంపు; నింపు మనిశమ్ము శుభమ్ములు భూతకోటికిన్. 141

టీక. గరమ్ము=బెదరుపాటు; ఆతురవృత్తి = తొందరపాటు-కలఁతపాటు; వలదు = అక్కఱలేదు; మున్నియోగమ్మున్ =నా యాజ్ఞవలన; క్రమ్మి = వ్యాపించి - ఉండి; నమజ్జనజన్మజాడ్యపాశమ్ములన్ = వంగియున్న (నమస్కరించిన జనుల పునర్జన్మజాడ్యముల పాశములను; అనిశమ్ము = ఎల్లపుడును; భూతకోటికిన్ = జీవరాశికి.

క. అస్మత్క్షేత్రస్థితి భవ, భస్తాంగజ! గంగకంటెఁ బావని వగుచున్
భస్మీకరింపు లోకా, పస్మార ప్రాయదురితబాధాశతమున్. 142

టీక. భవభస్తాంగజ ! = విభూతితోఁ గూడిన శివుని దేహమునుండి పుట్టిన నదీ! అస్మత్క్షేత్ర స్థితిన్ = నాక్షేత్రమున ఉండుకతనమున; పావనివి = పవిత్రమైనదానవు; లోకా.....శతమున్ = లోకములయొక్క మూర్ఛతో సమానమగు వందలకొలఁదియైన పాపములబాధలను; భస్మీకరింపు=బూడిద చేయుము - నశింపఁజేయుము.

చ. అని వనజాక్షుఁ డీకరణి నానతియిచ్చినఁ దత్కృపారసం
బనుపెనువాన నుబ్బినక్రియ్య రయ మారఁగ దత్ప్రదేశమున్
ధనువున నారియై నిగిడె; దానిశరంబు గరంబుఁ దాఁకినన్
దునుఁగుఁ జినుంగు వ్రీలుఁ గడుఁదూలు జగజ్జనజన్మలక్ష్యముల్. 143

టీక. వనజాక్షుడు = తామరలవంటి కన్నులు గల విష్ణువు; ఈకరణిన్ = ఈరీతిని; పెనువానన్ = పెద్దవర్షముచేత; తత్ప్రదేశమున్ ధనువునన్ = ఆక్షేత్రప్రదేశమనెడి వింట; శరంబున్ = (ధనుఃపక్షమున) బాణమును; (నదీపక్షమున) నీటిని; తునుఁగున్ = తెగును; వ్రీలున్ = చీలును; తూలున్ = ఎగిరిపోవును - నశించిపోవును; జగజ్జనజన్మలక్ష్యముల్ = లోకములోని జనుల జన్మముల గుఱులు; [ఇచట జలమునకుఁగల బాణరూపముచే లక్ష్యములను పడఁగొట్టునట్లు వర్ణన;] అలం. రూపకము.

క. ఎందుఁ బ్రభవించె నస్మ,న్నందన యత్తీర్థవిభువు నరసింహాఖ్యం
జెంది యదునందనాత్మా,నంద మగున్ బద్మగర్భనందన! వింటే. 144

---

1. క. కుర్కుర. 2. చ. డేడి. 3. చ. గ్రమున.

టీక. అస్మన్నందన = నాపుత్రిక - శ్రీమానది; అత్తీర్థవిభువు = ఆ గొప్ప తీర్థము.

క. అదిమొదలు[1]గా సరస్వతి,తుదగాఁ గల తీర్థములకు దొరయై నడుమన్
బొదలు ఋషివృషభసేవిత, పదుఁడగు హరి మెచ్చు తీర్థపతి మానిపతీ! 145

టీక. దొరయై = ప్రభువై; ఋషి.....పదుఁడు = గొప్పమునులచే సేవింపబడు పాదములు కలవాఁడు - విష్ణువు; మెచ్చు = కొనియాడునట్టి; తీర్థపతి = గొప్ప తీర్థము - శ్రీమానది; నడుమన్ = పాదలున్ = ప్రకాశించును.

క. సాక్షాత్కరించి పద్మద, శాక్షుఁడు వేంచేసియునికి న త్తీర్థకులా
ధ్యక్షము మసారతరళా, లక్షీత ముక్తావళీలలంతిం[2]బోలున్. 146

టీక. వేంచేసియునికిన్ = వేంచేసి యుండుటచేత; మసార.....లలంతిన్ = నాయకమణి యగు ఇంద్రనీలముతోఁ గూడిన ముత్యాలహారమును; పోలున్ ,['మసారతరళాలక్షీత = పచ్చలపతక ముచే గుఱుతిడఁబడిన' అని పూర్వటీక.] అలం. ఉపమ.

క. వెన్నుఁడు ప్రత్యక్షుంబై, యున్నయెడకు దక్షిణాశ నొక పులినతలం
బున్నది; మిన్నది కడగను, నున్నతిఁ గన్నది శుభంబు లొసఁగం బొసఁగన్. 147

టీక. వెన్నుఁడు = విష్ణువు; పులినతలంబు = ఇసుకతిన్నె; కడగమునున్నతిన్ = మిక్కిలి గొప్ప ఎత్తును; పొసఁగన్ = అనుకూలింపఁగా.

ఆ. ముందు నందగోపుమందయందుఁ జరించు, రూపధన్యయోర్తు గోపకన్య
విష్ణు[3]భక్త ముక్త కృష్ణుఁ డచ్చట నున్కి, యొతేఁగి †యేఁగుదెంచి [4]యొయ్యకమించి. 148

టీక. మందయందున్ = గొల్లపల్లెలో; రూపధన్య = అందకత్తె; గోపకన్య = గొల్లపడుచు; విష్ణుభక్త = విష్ణుభక్తురాలు; ముక్త = జీవన్ముక్తురాలు; ['భుక్తముక్త = అనుభవింపఁబడి విడువఁబడినది' అని పూర్వటీక. ఇందలి 'భుక్త' అను పాఠమును, దాని యర్థమును అననుగతములు.] ఎఱుకన్, మించి= జ్ఞానముచే గొప్పదయి.

క. విప్రకులోచితశుచివే, షప్రథితశరీర యయ్యెఁ జక్రస్తని సా
భిప్రాయస్థితవికసిత, దీప్రనిజకపోల యగుచు దేవునిమ్రోలన్. 149

టీక. విప్ర.....శరీర = బ్రాహ్మణకులమునకుఁ దగిన పరిశుద్ధాలంకారముచే చక్కని శరీరము కలది - చూచుటకు చక్కని బ్రాహ్మణవనితవలె నున్నది; చక్రస్తని = గుండ్రనిచన్నులు కలది; సాభిప్రాయ.....కపోల = అనురాగముతోఁగూడి, మెఱుఁగెక్కి ప్రకాశించు చెక్కిళులు కలది.

సీ. జలధరశ్యామకుంతలకలాపమునకుఁ బాటింపమియొ నవప్రసవకలన
దళితనీలోత్పలదళచంచదళుల కామిాలనంబె కాలాంజనంబు
కుంభికుంభస్థూలకుచమండ[6]లికి జ్ఞానముద్రాకర మె[7]ముత్తెములసరంబు
గగనసోదరవలగ్నప్రదేశమున [8]కోడ్యాణబంధంబె యొడ్డాణ మిడుట

తే. గాఁగఁ దప మాచరించు నక్కలువకంటి, యంగలతిక నిరాకల్ప యయ్యె [9]నలరె
శారదారంభవిమలాభ్రసరణికరణిఁ, బ్రకృతిమధురంబులకు వేషరచన లేల ? 150

---

1. క. గను. చ. ట. గా. 2. చ. ట. బొలుచున్. 3. క. భుక్త. చ. ట. భక్త. †చ. ట. యరుగుదెంచి. క. యఱుగుదెంచె. 4. క. నెఱుక. చ. ట. యెఱుక. 5. క. వరూ. చ. కులో. ట. మహిత. 6. చ. లిక. 7. క. ముత్యం. చ. ముత్తె. 8. చ. కొడ్డాణ. 9. క. నమరె. చ. నలరె.

టీక. జలధర.....కలాపమునకుఁ = నీలమేఘమువలె నల్లనైన శిరోజసమూహమునకు; పాటింపమియె = ఆదరింపకుండుటయే - బంధించుకొనకుండుటయే - విరియఁబోసికొనుటయే; నవప్రసవ కలన=క్రొత్తపువ్వులను ముడిచికొనుట - [ఆమె కొప్పు పెట్టుకొని పూవులను ముడిచికొనిన ఎంత అందముగ నుండునో, కొప్పుముడిచికొనక, తల విరియఁబోసికొనినను అట్లే అందముగ నుండును. ఇట్లే ప్రతిపాదమునను గమనించునది.] దళిత.....దక్షులకుఁ = వికసించిన నల్లకలువ జేకులవలె ఒప్పిదమైన కన్నులకు; ఆమీలనంబె = కొంచెము మూసికొనియుండుటయే; కాలాంజనంబు = కాటుక; [కాటుక లేకున్నను, కన్నులు కాటుక పెట్టుకొన్న ట్లుందముగ నున్నవనుట.] కుంభికుంభస్థూలకుచమండలికిఁ = ఏనుఁగు కుంభములవలె పెద్దవైన స్తనములకు; జ్ఞానముద్రాకరమె = జ్ఞానముద్రతోఁ గూడిన హస్తమే. ముత్తెములసరంబు = ముత్యాలహారము. [కుడిచేతి బొటనవ్రేలియొక్కయు, చూపుడువ్రేలియొక్కయు కొనలను చేర్చి మొమ్మువై నుంచుకొనుచు, ఎడమచేతిని ఎడమమోకాలిచిప్పపయి ఉంచుట తపోవిషయమున జ్ఞానముద్ర.] గగన.....ప్రదేశమునకుఁ = ఆకాశముతో సమానమైన - శూన్యమైన-నడుమునకు; ఓడ్యాణబంధంబె = ఓడ్యాణమను ఆసనమే; అక్కలువకంటియంగలతిక = కలువకన్నులుగల యీవనితయొక్క తీగవంటి దేహము; నిరాకల్ప, యయ్యుఁ = అలంకారములు లేనిదైనను; శారదా.....కరణిఁ = శరత్కాలపుటాకాశమువలె; అలరెఁ = ప్రకాశించెను; ప్రకృతిమధురంబులకుఁ = స్వభావముచే మనోహరమైనవానికి.

తపస్సుచేయునపుడు జుట్టు విరియఁబోసికొనుట, కన్నులు కొంచెము మూయుట, ముద్రాసనములు రచించుట, మాంజి(మొలనూలు) ధరింపకుండుటయు సహజము. అలం. ఉపమ, విభావన, అర్థాంతరన్యాసము.

శా. లోకేశస్థితలోకవాసకృతి సాలోక్యంబు నర్చింప, ల
క్ష్మీకాంతాంఘ్రియుగంబుఁ జేరుతమి సామీప్యంబు, స[2]ద్భక్తర
క్షాకారిం దనరూపుగా [3]నిలుపుటఁ సారూప్యముఁ, బుద్ధి సా
కాకశ్మేఖరుఁగూర్చి యున్కి సతి సాయుజ్యంబు నొందుం దుదిన్. 151

టీక. మోక్షము నాలుగు విధములు (1) సాలోక్యము (భగవంతుఁ డుండు లోకమున నివసించుట.) (2) సామీప్యము (పరమాత్మదగ్గరనుండుట) (3) సారూప్యము (భగవంతునితోఁ సమానమగు రూపమును పొందుట) (4) సాయుజ్యము (దేవునితోకలసిమెలసియుండుట) పయి చతుర్విధమోక్షములను ఆగొల్లపడుచు పొందినట్లు ఇందువర్ణితము. లోకేశ.....కృతిఁ = లోకములకు ప్రభువగు విష్ణుఁడు నివసించు భూలోకమున నివసించుటచే; అర్చింపఁ = పూజించుటకయి; లక్ష్మీ...యుగంబుఁ, చేరు, తమిఁ = విష్ణునిపాదపద్మములను పొంకు ఆసక్తిచే; సద్భక్తరక్షాకారిఁ = ఉత్తములగు భక్తులను రక్షించువానిని - దేవుని; బుద్ధిఁ = జ్ఞానమున; నాకాకశ్మేఖరుఁగూర్చి = దేవతాశ్రేష్ఠుఁడగు విష్ణువును గూర్చి; ఉన్కిఁ = ఉండుటచే; సతి = గోపకన్యక.

శా. స్నానానుక్రమవాసితాచలఝరీసాంద్రాంబువుల్ ధ్యానసం
ధానాధీనవపుర్విలోకన నితాంతప్రీతసారంగసం
తానంబుల్ మృదుపాదపల్లవతలోద్భక్తాంతి లాక్షారస
శ్రీనద్ధాచలతుంగశృంగములు మించెం దత్తపస్సంగముల్. 152

టీక. స్నానా.....బువుల్ = స్నానానుష్ఠానమున ప్రసిద్ధిపొందిన సెలయేళ్లనీటిప్రవాహములు కలవి; ధ్యాన.....సంతానంబుల్ - ధ్యానసంధానాధీన=ధ్యానము చేయుటలో ఆసక్తమైన; వపుర్విలోకన = (గోపికయొక్క) దేహమును చూచుటచే; నితాంతప్రీత = మిక్కిలి సంతోషించిన;

1. చ. స్థితి. 2. క. దభ్క్తి. చ. ట. దభ్క్త. 3. చ. నునుపుటఁ ట. నునుచుటన్.

సారంగసంతానంబుల్ = జింకగుంపులు ['సారంగ = తుమ్మెదలయొక్క' అని పూర్వటీక.] కలవి; మృదు.....శృంగములు - మృదు = మెత్తని; పాదపల్లవదళ = చిగుళ్లవంటి గోపికపాదములనుండి; ఉద్యత్ = బయలువెడలిన; కాంతి = ప్రకాశమను; లాక్షారసశ్రీ = లత్తుకద్రవపుసంపదచే; నద్ధ = కట్టఁబడిన; తుంగశృంగములు = ఎత్తయిన కొండకొనలుకలవి; అగు - తత్తపస్సంగముల్ = ఆగోపిక తపోవ్యాపనములు; మించెఁ = అతిశయించెను. అలం. ఉదాత్తము.

ఉ. ఆ భగవంతుఁ డంతఁ గరుణార్ద్రమతిఁ సతి మ్రోల నిల్పె [1]న
భ్రాభమదభ్రమభ్ర మనంతము శాంతము కాంతి[2]మంత మ
క్షోభమలోభమప్రతిమ [3]శోభనశోభియు నైన మేను నా
నాభరణంబులం గుసుమితామరభూజమునోజ రాజిలన్. 153

టీక. కరుణార్ద్రమతిఁ = దయారసముతోఁగూడిన మనస్సుతో; అభ్రాభము = మేఘకాంతి వంటి కాంతికలది - శ్యామవర్ణముకలది; అదభ్రము = అల్పముకానిది - గొప్పది; అభ్రమము = భ్రాంతిలేనిది. ['అబ్భ్రమము = నీటిసుడిగలది' అని పూర్వటీక.] అనంతము = అంతములేనిది; కాంతిమంతము = తేజస్సుకలది; అక్షోభము = కలఁతలేనిది; అలోభము = లోభము లేనిది; అప్రతిమశోభనశోభియుఁ = సాటిలేని చక్కఁదనముచే; ప్రకాశించునదియును; మేను = శరీరము; నానాభరణంబులఁ = పెక్కు అలంకారములచేత; కుసుమితామరభూజమునోజఁ = పుష్పించిన పారిజాతవృక్షము వలె; రాజిలఁ = ప్రకాశింపఁగా. అలం. పరికరము, ఉపమ.

ఉ. ఆ శరదిందుబింబసదృశానన సూనశరాసకోటిసం
కాశు రమేశు రాగరసకశ్మలగాత్రయు [4]స్రస్తనేత్రయుఁ
బేశలబంధకైశికయు భీతి ముదశ్రునిపాతముఖ్యచే
ష్టాశబలత్వసక్తతనుశంపయునై కనుమ్రంపుదాల్చుచున్. 154

టీక. ఆ శరదిందుబింబసదృశానన = శరత్కాలపు చంద్రబింబముతో సమానమగు ముఖము కల ఆ గోపిక; సూనశరాసకోటిసంకాశుఁ = కోటిమన్మథులతో సమానమైనవానిని; రమేశుఁ = లక్ష్మీవల్లభుని; రాగరసకశ్మలగాత్రయుఁ = అనురాగరసముచే మలినమైన దేహముకలదియు - ఎక్కువ ప్రేమ కలదియు; స్రస్తనేత్రయుఁ = జాఱిన వస్త్రము కలదియు; పేశలబంధకైశికయుఁ = మృదులమగు -వదులైన కొప్పుకలదియును; ['పేశల = అందమైన; కైశిక=కీలుగంటుకలది' అని పూర్వటీక.] భీతి...శంపయునై - భీతి = భయము; ముదశ్రుసంపాత = ఆనందాశ్రువులను రాల్చుట; ముఖ్య= మొదలైన; చేష్టా = చేష్టలయొక్క; శబలత్వ = కలయికచే; ['శబలత్వ = చిత్రవర్ణములతోడ' అని పూర్వటీక. ఇది అసంగతము.] సక్త=కూడిన; తనుశంపయునై = మెఱుపువంటి దేహముకలదియునయి; కనుమ్రంపు, దాల్పఁగఁ = చూపుల మాంద్యమును, పొందఁగా - పరవశముకాఁగా; అలం. పరికరము, ఉపమ.

తే. పృథులవిజ్ఞానరసపూర్ణభృగుశుకాది, భావనాదీర్ఘికలయందుఁ బరిణమించు
జలజదళనేత్రుపాదాంబుజములు గేల, భీతమృగపోతలోచన బిగియఁబట్టె. 155

టీక. పృథుల.....దీర్ఘికలయందుఁ = గొప్ప విజ్ఞానమను నీటితో నిండిన భృగువు, శుకుఁడు మొదలగువారి మనస్సులనెడి నడబావులందు; పరిణమించు=పరిపక్వము పొందునట్టి - వికసించునట్టి; ['పరిణమించు = సంతోషించు - వికసించు-'అని పూర్వటీక.] జలజ.....జములు = విష్ణుని పాదపద్మములను; భీత.....లోచన = భయపడిన జింకపిల్లయొక్క చూపులవంటి చూపులు కల గోపవనిత; కేలఁ = చేతితో; బిగియఁబట్టెఁ = గట్టిగా పట్టుకొనెను. అలం. రూపకము.

---

1. చ. సభ్రా. 2. క. వంత. చ. మంత. 3. చ. శోభన. 4. చ. స్రస్త.

క. కరకలితనిజపదాబ్జయు, విరళతరత్రపయునైన విధుబింబముఖిన్
వర[1]సంభావితఁజేసెన్, గరుణాగుణహారి శౌరి కన్నుల నగుచున్. 156

కటీ. కర...పదాబ్జయుఁ = చేతితో పట్టుకొనఁబడిన తన (విష్ణుని) పాదపద్మములుకలదియును; విరళతరత్రపయుఁ = మిక్కిలి దూరమైన - పోయిన సిగ్గు గలదియు; విధుబింబముఖిన్ = చంద్రునివంటి ముఖము కల వనితను; కరుణాగుణహారి = దయాగుణముచే మనోహరుఁడైనవాఁడు; శౌరి = విష్ణువు; వరసంభావితఁ = వరముచే గౌరవింపఁబడినదానిని - వరములు పొందినదానిని. చేసెన్.

సీ. తనుఁజూచి శిథిలబంధశిరోజ యగుట నయ్యతితకు ముక్తకేశాహ్వాయంబు
దయచేసి తత్ప్రార్థితములైన వరముల నొసఁగి యప్పసిగాఁపుటసదబుద్ధి
చిఱుగుబ్బలాని తత్తేత్ర రాజమునకు నీశానుదిక్కున నిరవుపఱిచె
వెన్నుఁడు తనునది వ్రేపల్లెలో రాక తర్కించుదౌష్ట్యంబుఁ దలఁచి నగుచు
తే. దానికరములచేఁ బీడితంబులైన, పాండురంగేశుశ్రీపాదపల్లవముల
సంగుళీమధ్యతనురేఖ లంటియుండు, గంగఁ బ్రవహించు నీటిడొంకలునుబోలె.

టీక. శిథిలబంధశిరోజ = వీడిన ముడిగల జుట్టుతో కూడినది; ముక్తకేశాహ్వాయంబు = ముక్తకేశయను పేరు; దయచేసి = ఇచ్చి; తత్ప్రార్థితములు=ఆమెచే అడుగఁబడినవి; ఒసఁగి = ఇచ్చి; అప్పసి.....గుబ్బలు = ఆ తక్కువబుద్ధికలదగు గొల్లపడుచుయొక్క (మూఢురాలైన యామెయొక్క;) ['పసిగాపుటసరబుద్ధి=ధూర్తురాలైన గొల్లపడుచుయొక్క' అని పూర్వటీక.] చిఱుగుబ్బలు = చిన్నిచన్నులను; ఆని = పట్టుకొని; వెన్నుండు = విష్ణువు; తనున్ = విష్ణువును; అది = ఆ గొల్లపడుచు; వ్రేపల్లెలో రాక = గొల్లపల్లెలో వచ్చుటను - గొల్లపల్లెలో నుండుటను; తర్కించు దౌష్ట్యంబున్ = ఊహించు మొరటుతనమును - కోరిన పట్టుదలను; తలఁచి = ఊహించి; నగుచున్ =నవ్వుచు; ఈశానుదిక్కునన్ = ఈశాన్యపుదిశను; ఇఱువుపఱిచెన్ = ఉండునట్లు చేసెను; పాండురంగేశు...పల్లవములన్ = శ్రీకృష్ణుని పాదపద్మములపైని; గంగన్ =గంగానదిపైని; నీటి డొంకలునుబోలెన్ = నీటియలలవలె. అంగుళీ..... రేఖలు = వ్రేళ్ల మధ్యభాగములందలి గుఱుతులు; అంటియుండున్. అలం. ఉపమ.

క. ఆ ముక్తకేశదర్శన, మో మునికులసార్వభౌమ! యొసఁగు ననేక
శ్రీమూర్తిదానఫల మా, భామిని శ్రీమూర్తిగాఁగఁ [2]బొటింపఁదగున్. 158

టీక. ఆ ముక్తకేశదర్శనము = ఆ ముక్తకేశను చూచుట; అనేక.....ఫలము = పెక్కులక్ష్మీనారాయణవిగ్రహముల దానఫలమును; ఆ భామిని = ఆ యువతి; శ్రీమూర్తిగాఁగన్ = లక్ష్మీదేవి యని.

తే. అనుడు వేలుపుఁదాపసి 'యా సుశీల
పుత్త్రు లేచందమున మోక్షమునకుఁ జనిరి
ప్రయుతనందనుఁ డెవ్వఁ? డేపగిది నతఁడు
నృహరికృపఁ గాంచెఁ?' ననఁబల్కు నీలగళుఁడు. 159

టీక. వేలుపుఁదాపసి = నారదముని; నీలగళుఁడు = నీలకంఠుఁడు - శివుఁడు.

క. మునివర!వినుమత్యద్భుత, జనకచరిత యైన జనని చనినపిదపఁ ద
త్తనయులు మురభిత్పద[3]ద, త్తనయులు గురువాక్యకరణతత్పరబుద్ధిన్. 160

---

1. చ. సంచారిత. క. సంచాదిత. 2. చ. బాలింప. 3. క. వత్త. చ. దత్త.

టీక. అత్యద్భుతజనకచరిత = మిక్కిలి యాశ్చర్యమును పుట్టించు స్వభావము (ప్రవర్తన) కలది - సుశీల; మురనయులు = విష్ణుని పాదములయందు ఉంచఁబడిన శ్రద్ధ కలవారు - విష్ణు పాదధ్యాతలు; [ఇచట వెనుకటి టీకాకారులు 'మురభిత్పదవర్తనయులు' అను పాఠమును గ్రహించి 'కృష్ణునిపాదములవలన రక్షింపఁబడుచున్న కొడుకులు గలవారు' అని అర్థమును వ్రాసిరి. ఆ పాఠ, టీకలు అననుకూలములు.] గురు.....బుద్ధిఁ తల్లిమాట నెఱవేర్చుబుద్ధితో.

శా. భైమీతీర్థనివాసు రాసకుశలుఁ బద్మేక్షణుఁ యాదవ
స్వామిఁ సామజవత్సలుం గొలిచి యైశ్వర్యంబునం బొల్చి వా
రామోదఁ సకళత్రపుత్రముగ దీప్యన్మూర్తులై తత్తనూ
గ్రామం(?) బెక్కిరి నావుడుఁ మఱియు నా బ్రహ్మర్షి పల్కుఁ శివున్. 161

టీక. రాసకుశలుఁ = రాసక్రీడయందు నేర్పుకలవానిని; సామజవత్సలుఁ = గజేంద్రుని యెడ దయకలవానిని; పొల్చి = ఒప్పి - గొప్పవారై; ఆమోదఁ = ఆ తరువాత; సకళత్రమిత్రముగఁ = భార్యాపుత్రులతోఁగూడ; దీప్యన్మూర్తులై = ప్రకాశించు దేహములు కలవారయి; తత్తనూగ్రామంబు, ఎక్కిరి (?)

ఉ. హోళి మనంబునం బెరుగ నాలయి బిడ్డయి బంటుఁబైదయై
మూలధనార్జనంబు నిలుముంగిలియై గళదఘ్నదర్పతఁ
వాలినవారి కెట్టు లపవర్గము భర్గ! ముకుందుఁ డిచ్చునే? నిం
కేల కలాస? మేల జడ? లేల కమండలు? వేల దండమున్? 162

టీక. హోళి = ఆసక్తి; పెరుగఁ = ఎక్కువకాఁగా; ఆలయి = భార్యను కూర్చుకొని; బిడ్డయి = బిడ్డలుపుట్టి; బంటుఁబైద = బాంబుగా నుండు పిల్లవాఁడు; మూలధనార్జనంబు = కూడఁబెట్టుటకు (వారిని పోషించుటకయి) ధనమును సంపాదించుట; ఇలుముంగిలియై = ఇల్లు, వాకిలి సంపాదించి; గళదఘ్నదర్పతఁ = గొంతుకబంటియైన గర్వముచే; వాలినవారికిఁ = అతిశయించినవారికి; అపవర్గము= మోక్షము; భర్గ ! = శివుఁడా ! ఏలకళాసము = కృష్ణాజినమేల?

క్రమక్రమముగా కుటుంబమును వృద్ధిపఱచుకొని, తత్పోషణార్థము తాపత్రయపడి యహంకార పూరితులగు సంసారులకు విష్ణువు అతిసులభముగా మోక్ష మిచ్చినయెడల మావంటివారికి ఈ మునివృత్తితో శ్రమపడ నావశ్యకమేమి? అని భావము.

క. వార లటుగాక కారణ, పూరుషులై యట్టి సతికిఁ బుట్టుటనొ తుదిఁ
జేరిరి గృహాస్థు లయ్యును, సారసదళనయను మేని సాయుజ్యంబున్. 163

టీక. వారలు = సుశీలపుత్రులు; అటుగాక = మీఁది సామాన్యరీతినిగాక; కారణపూరుషులై = కారణజన్ములై; పుట్టుటనొ = పుట్టుటచేతఁగాబోలును; సారస.....సాయుజ్యంబుఁ = విష్ణుదేహముతోఁ గలిసిమెలిసియుండుటను; చేరిరి = పొందిరి.

వ. అనిన [1]నగి జగదీశ్వరుండు [2]సురమునీశ్వరునితో వెండియు నిట్లనియె. 164

ఉ. హారివిచార! నీ వనినయట్ల పురాకృతపుణ్యసూపదఁ
వారల కావహిల్లె మునివల్లభదుర్లభమయ్యు నయ్యమ
ర్త్యారివిదారిమేనఁ గలయంగల పూనిక; వారయేల? యె
వ్వాఁడు గృహాస్థధర్మవశవర్తులు వారలసొమ్ము ముక్తియున్. 165

---

1. క. నా. చ. ట. నగి. 2. చ. సురమునితో.

టీక. హరివిచార! చక్కని యాలోచన కలవాఁడా! మునివల్లభదుర్లభము, అయ్యెఁ = గొప్పమునులకు అసాధ్యమయినదైనను; అయ్యమర్త్యారివిదారిమేనఁ = దేవశత్రువులగు రాక్షసులను సంహరించు విష్ణుని శరీరమున; కలయంగల పూనిక = చేరుటకుఁ గావలసిన పట్టుదల; వారలకుఁ = సుశీలపుత్రులకు; ఆవహిల్లెఁ = కలిగెను; వార యేల? = వారే కాదు; ఎవ్వారు = ఎవరు; గృహస్థ ధర్మవశవర్తులు = గృహస్థధర్మములకు లొంగియుందురో; ముక్తియుఁ = మోక్షముకూడ; వారల సొమ్ము; (అగుననుట.)

సీ. పరిణీత[1] యగునింతి ప్రతికూల గాదేని తనయుండు తనయాజ్ఞ దాఁటఁడేని
నిజసహోదరులు వినీతు[2]లై మనిరేని కోడ లోరుపుదక్కఁ గొణఁగదేని
కూఁతు రీలువునందుఁ గొదవ చూపదయేని ఋణ మనుపాతకం బెనయదేని
తేజోగరిమ పరాధీనతఁజెడదేని నిందాంధకారంబు నెఱియదేని

తే. న్యాయమున మొల్లముల పెల్లు డాయునేని
యతిథిసంతర్పణం బింట నమరునేని
సముచితాచారమును నింట [3]సాగునేని
కలదె గృహమేధి[4]ధర్మంబుకంటె మేలు? 166

టీక. పరిణీత = పెండ్లియాడినది; ['పరిణత=పెండ్లాడినది' అని పూర్వటీక.] ప్రతికూల=ఎదురు తిరుగునది; వినీతులై = అడఁకువ గలవారై; మనిరేని = ఉందురేని; ఓరుపుదక్కఁ = శాంతము విడిచి; ఈలువునందుఁ = సత్ప్రవర్తనమున; కొదవ = కొఱత - లోపము; పాతకంబు = పాపము; ఎనయదేని = పొందదేని; పరాధీనతఁ = ఇతరులకు లొంగియుండుటచే; నిందాంధకారంబు = నింద యను చీఁకటి; నెఱియదేని = వ్యాపింపకుండునేని; మొల్లముల పెల్లు = ఎక్కువ ధనము; గృహమేధి ధర్మంబు కంటెఁ = గృహస్థధర్మముకంటె; మేలు = మేలైనది - గొప్పది; కలదె? = లేదు.

అయుత నియుతు లను మునికుమారులచరిత్రము

క. ఏనోహర మొక్కయుపా,ఖ్యానము గల దేతదర్థ; మదియును వినినఁ
మానివర! నీ మనంబున, నూనిన జడనుడుగు ననుచు నుగ్రుఁడు పలుకున్. 167

టీక. ఏనోహరము = పాపములు పోఁగొట్టునది; ఉపాఖ్యానము = చిన్నకథ; ఏతదర్థము = దీనికొఱకై - గృహస్థధర్మము గొప్పదని నిరూపించుటకు; ఊనిన = నిలిపిన; జడను = సంశయము; ఉడుగుఁ = నశించును; ఉగ్రుఁడు = శివుఁడు.

తే. వింధ్య మమరాద్రిపోటికి వివిధతార
కములు మొలపూసలుగఁబెరుగ మదిఁ దలఁచె
నెన్నఁ డఁటమున్ను కాశిలో నన్ను గొలిచి
ఘటజ మగుతేజ మింపొందు నటజమునను. 168

టీక. అమరాద్రిపోటికిఁ = మేరుపర్వతముతోడి స్పర్ధకు - పందెమునకు; వివిధతారకములు= నక్షత్రము లన్నియును; మొలపూసలుగఁ = మొలత్రాటిలోని పూసలుగ ఉండునట్లు; పెరుగఁ; [వింధ్యము నక్షత్రమండలము తన కటిభాగమునకు వచ్చునట్లుగా పెరుఁగఁదలఁచెననుట.] అఁటమున్ను= అంతకుఁబూర్వమే; ఉటజమునను = పర్ణశాలలో, ఘటజము, అగు, తేజము = కుండనుండి పుట్టిన తేజస్సు - అగస్త్యమహాముని.

---

1. క. పరిణత. చ. పరిణీత. 2. క. లయి. 3. చ. సాగె. 4. చ. కర్మంబు.

వ. అస్తంభతపో[1]ఽనుభావవిజృంభితుండగు నకుంభసంభవునకు నజస్రశుశ్రూషా
వికస్వరహృదయంబగు శిష్యసహస్రంబు గల; దందుఁ బ్రయతుండను మునితనయు
లయుతనియుతు లనువార లప్పారికాంక్షికిం బ్రేమా[2]స్పదంబులయియుండి; రంత
నొక్కకాలంబున నమ్మునిలోకపాకశాసనుండు నిజాంతర్గతంబున నిట్లని వితర్కించు.

టీక. అస్తంభ.....విజృంభితుండు = అడ్డులేని తపశ్శక్తిచే గొప్పవాఁడైనవాఁడు; కుంభసంభవునకున్ = అగస్త్యమహాముని కి; అజస్ర...హృదయంబు = ఎల్లప్పుడును (తదోభ్ధనమును) వినుకోరికచే వికసించిన (జ్ఞానమొందిన) హృదయములు కలది; పారికాంక్షికిన్ = మునికి; ప్రేమాస్పదులు = మిక్కిలి యిష్టులు; ఒక్కకాలంబునన్ = ఒకప్పుడు; అమ్ముని.....శాసనుండు = ఆ మునీంద్రుఁడు-అగస్త్యుఁడు; నిజాంతర్గతంబునన్ = తనమనస్సులో; వితర్కించున్ = ఆలోచించును.

శా. ఈనాశిష్యులలోన వీరిరువురున్ హృద్యానవద్యోదయ
జ్ఞానానూనవిచారవాగ్విభవతేజఃక్షాంతిశాంతిప్రథా
సానాథ్యంబునఁ గానిపించెదరు; మత్సక్తాశయుల్; వీరి స
న్మానింపందగుఁ బాణిపీడనవిధానశ్రీల వాలాయమున్. 170

టీక. హృద్యా.....సానాథ్యంబునన్ - హృద్య=మనోహరమై; అనవద్య = లోపము లేనిదై; ఉదయ = పుట్టిన - కలిగిన; జ్ఞాన = జ్ఞానముచే; అనూనవిచార = గొప్ప ఆలోచన గల; వాగ్విభవ = మాటలపొందికయొక్కయు; తేజఃక్షాంతి శాంతిప్రథా = తేజస్సుయొక్కయు, ఓరిమియొక్కయు, శాంతముయొక్కయు, ప్రసిద్ధియొక్కయుఁ; సానాథ్యంబునన్ = కూడికతో; మత్సక్తాశయుల్ = నాయందే లగ్నమైన మనస్సుకలవారు; వాలాయమున్ =అవశ్యముగా; వీరిన్; పాణిపీడనవిధానశ్రీలన్ = వివాహముచేయుటవలని సంపదలచేత; సమ్మానింపందగున్ = గౌరవింపఁదగును.

శా. వాసోనిగ్రహ మెన్న; రాకలియు నీర్ష్వట్టున్ [3]గణింపర్; తలల్
మాసెంగా యన; రంగముల్ బడలినన్ బాటింప; రట్లుండనీ
యాసాయంబుగ నానిశాత్యయముగా నామ్నాయముల్ [4]క్రోల్చుచో
నాసీనప్రచలాయితం బయినలే దాహా! వితర్కింపఁగన్. 171

టీక. వాసోనిగ్రహము = వస్త్రముల లేమిని; ఎన్నరు = లెక్కింపరు; నీర్ష్వట్టున్ = దప్పిని; పాటింపరు = లెక్కింపరు; ఆసాయంబుగన్ = సాయంకాలమువఱకును; అనిశాత్యయముగాన్ = ఉదయమగువరకును - అనఁగా - అహోరాత్రము లెడలెఱిపి లేక; ఆమ్నాయముల్ = వేదములను; క్రోల్చుచోన్ = వల్లించునపుడు; అభ్యసించునపుడు; ఆసీనప్రచలాయితంబు = కదలక కూర్చుండుటచేనయిన కునుకుపాటు.

క. వీరులకుఁ దగిన మగువల, ధారుణిఁ బొరయంగ [5]లేరు; ధాతృతనయ లు
న్నారఁటు; సకరగ్రహణలు, కారఁటు; కొనివత్తు వారిఁ గమలజుచేతన్. 172

టీక. ధారుణిన్ = భూమిపైని; పొరయంగన్ = పొందఁగా; ధాతృతనయలు = బ్రహ్మపుత్రికలు; సకరగ్రహణలు = వరుని హస్తమును గ్రహించినవారు - పెండ్లియైనవారు; కమలజుచేతన్ = బ్రహ్మవలన; కొని = గ్రహించి.

వ. అని నిశ్చయించి యాసత్యవ్రతుండు సత్యలోకంబున కరిగి. 173

---

1. క. ధనభావ. చ. ట. నుభావ. 2. క. స్పదు. చ. ట. స్పదంబు. 3. శ. ర. గణింపన్. 4. క. గ్రోల్చుచో. ట. గొల్చుచున్. 5. చ. లేర.

టీక. సత్యవ్రతుండు = సత్యమైన నియమము కలవాఁడు - అగస్త్యుఁడు.

సీ. శశిరేఖఁ గైకొన్న సౌవర్ణగిరివోలె మినుకుఁజేడియఁగూడి మెఱయువాని
నసురేజ్యఁ బాటించు హాటకాద్రియుఁబోలె నంచ చెంగటనుండ నలరువాని
శారదాభ్రము లంటు భూరిశైలముఁబోలెఁ దెలుపుఁగై సేఁతల వెలయువాని
కకుబిభంబుల[1]మీఁది కాంచనాగముఁబోలె వెలిదమ్మిగద్దియ వెలయువానిఁ
తే. బొడవులన్నియుఁ దనయంద పొడమువాని
[2]మొదలు నడుమును గడయు నేర్పడనివాని
సచ్చిదానందకందమై హెచ్చువాని
నలువఁ జుళుకితపాథోధి తెలచె నుతుల. 174

174. శశిరేఖన్ = చంద్రరేఖను; కైకొన్న = గ్రహించిన - కలిగియున్న; సౌవర్ణగిరి వోలెన్ = మేరుపర్వతమువలె; మినుకుఁజేడియన్ = వాగ్దేవితో - సరస్వతితో; మెఱయువానిన్ = ప్రకాశించువానిని; అసురేజ్యున్ = రాక్షసగురుని - శుక్రాచార్యుని; పాటించు = పొందియుండు హాటకాద్రియుఁబోలెన్ = మేరువుపర్వతమువలె: అంచ = హంస - వాహనము; చెంగటన్ =సమీపమున; అలరువానిన్ = ఆనందించువానిని; శారదాభ్రములు = శరత్కాలములోని (తెల్లని) మేఘములు; అంటు = తాఁకుచున్న; భూరిశైలముఁబోలెన్ =బంగారుకొండ (మేరుపర్వతము)వలె; తెలుపుఁగైసేఁతలన్ = తెల్లని యాభరణములతో; వెలయువానిన్ = ఒప్పుచున్నవానిని; కకుబిభంబులమీఁది= దిగ్గజములపైనున్న; కాంచనాగముఁబోలెన్ = బంగారుకొండ - (మేరువు)వలె; వెలిదమ్మిగద్దియన్ = తెల్లతామరగద్దెపయి; పొడవులన్నియున్ = రూపములన్నియు - ప్రాణుల దేహములన్నియు; పొడమువానిన్ = పుట్టువానిని; మొదలు.....గడయున్ = ఆది, మధ్యాంతములు; సచ్చిదానందకందమై= సచ్చిదానందములకు మూలమై; నలువన్ = చతుర్ముఖుని - బ్రహ్మను; చుళుకితపాథోధి = ఆచమించిన సముద్రముకలవాఁడు - అగస్త్యుఁడు; నుతులన్ = స్తోత్రములచే; తెలచెన్ = తృప్తిపఱిచెను. అలం. ఉపమ, ఉదాత్తము.

క. తెలచిన మొలచిన కృపకుం, గలఁచిన మదితోడ నతనిఁ గమలుజుఁ డగ్ర
స్థలిని నిలిపి పలుకులఁస, ధళధళలు ముఖప్రభూతతలములఁ బొలయన్. 175

టీక. తెలచినన్ = సంతోషపెట్టఁగా; మొలచిన కృపకున్ = కలిగిన దయకు; కలఁచిన మదితోడన్ = చలించిన మనస్సుతో; కమలజుఁడు = బ్రహ్మ; అగ్రస్థలిన్ = సమీపమున; నిలిపి = ఉంచి;[ఎదుటి ప్రదేశమునందు'అని పూర్వటీక.] పలుకుల.....దళలు = పొందికగలమాటలయొక్క కాంతులు - తేటలు; ముఖప్రభూతములన్ = ముఖముతలవాకిటి ముందరిగదులయందు.

సీ. హుంకారములు లేవె యుపపురందరహతోత్పాటనంబునకుఁ బొల్పడవుగాక
భ్రూభంగములు లేవె యాభీల వింధ్యగర్వ స్తంభనమునకు రావుగాక
చులుకాకృతులు లేవె జలరాశి విశ్లేష[3]చూషణక్రీడకుఁ జొరవుగాక
జాతరాగ్నులు లేవె జటితాపివాతాపితనుబాహమున [4]నెదురొక్కనవుగాక
తే. నిష్ఠ నీమాడ్క లోకప్రతిష్ఠగుఱిచి, దుష్టనిగ్రహశిష్టసంతుష్టి హేతు
రోషభీషణరేఖానిరూఢగాఢ,లీలఁ గ్రీడించు ప్రౌఢలు లేరుగాక. 176

---

1. మీఁద. చ. మీఁది. 2. క. గడయునడుమురుమొదలు. 3. క. శోషణ. చ. ట. చూషణ.
4. చ. కెదురొక్కనవు.

టీక. ఉప.....త్పాటనంబునకుఁ = మాఱుట దేవేంద్రుఁడగు నహుషుని మాతాత్కార ముగ పదభ్రష్టునిఁ జేయుటకు; పాల్పడవుగాక! = సిద్ధపడవుగాని. [పూర్వము నహుషుఁడు శచీక్రతువు లొనరించి, యింద్రపదవి నొంది మునుల నవమానించి యగస్త్యునిచే సర్పమగునట్లు శపింపఁబడెనని భారత గాథ.] భ్రూభంగములు = బొమముడిపాట్లు; ఆభీల.....స్తంభనమునకుఁ = భయంకరమగు (ఎక్కు వైన) వింధ్యపర్వతగర్వము నడ్డగించుటకు; రావు = అనుకూలింపఁవు. [మేరువుతో పోటిచేయుచు, వింధ్యపర్వతము ఎక్కువగా పెరిగి, సూర్యచంద్రులగమనములను నిరోధింపఁగా అగస్త్యముని దాని విజృంభణము నణఁచెనని గాథ.] చులుకాకృతులు = పుఱిసిళులు; జల.....క్రీడకుఁ = సముద్రమును పూర్తిగా త్రాగివేయునట్టి విలాసమునకు (పనికి); చొరవు = సిద్ధపడవు. [పూర్వము అగస్త్యుఁడు సముద్రమున దాఁగిన కాలకేయాసులగు రాక్షసులను బయటఁబెట్టుటకు దేవతలకోరికపయి సముద్రము నాచమించెను.] జాఠరాగ్నులు=జఠరమునందున్న అగ్నులు; జటి...దాహమునకుఁ=ముసులను బాధించు వాతాపిరాక్షసునిశరీరమును కాల్చుటకు - జీర్ణించుకొనుటకు; ఎసరొక్కనవు = సిద్ధపడవు; నిష్ఠఁ = నియమముతో - పట్టుదలతో; లోకప్రతిష్ఠఁగుఱిచి = లోకముల మేలికొఱకు; దుష్ట.....లీలఁ - దుష్టనిగ్రహ=దురాత్ములను శిక్షించుటకును; శిష్టసంతుష్టి = ఉత్తముల సంతోషణము (రక్షణము) నకును; హేతు = కారణమైన; రోషభీషణ = కోపముచే భయంకరమైన; రేఖానిరూఢగాఢలీలఁ = తేజస్సుతో స్థిరమైన గొప్పవిలాసముతో; క్రీడించు = ఆటలాడు; ప్రోడలు = నేర్పరులు. అలం. ఉదాత్తము.

తే. భువనసంభవదుపసర్గనివహశాంతి, త్వన్ముఖంబునఁ జనఁ బెద్దతనముతోడ
నిందుధరుఁ డన హరి యన నే ననంగఁ, బ్రోపుగంటిమి మిత్రావరుణకుమార!

టీక. భువన.....శాంతి = లోకమునఁ బుట్టు ఉపద్రవములయొక్క అడఁగుట - నాశనము; త్వన్ముఖంబునఁ, చనఁ = నీమూలమున జరుగఁగా; పెద్దతనముతోడఁ = ప్రతిష్ఠతో; ఇందు ధరుఁడు = చంద్రశేఖరుఁడు - శివుఁడు; ప్రోపుగంటిమి = రక్షింపఁబడితిమి.

సీ. అని యాదరించి యమ్మునిఁ వచ్చుటకుఁ బ్రయోజనముఁ దద్విశదోక్తిసరణిఁ దెలిసి
యీవర్థి [1]వగుటకు నిది యెంత? యని శతానందుండు మున్నొక్కనాఁడు నిఖిల
యువతిసృష్టికి నెక్కుడవుఁగాక యని తనయాత్మ నిర్మించి గాయత్రి యనియు,
సావిత్రి యనియుఁ బ్రశస్తనామము లిడ్డ కూఁతుల నొసఁగఁ గైకొని యతండు

తే. వారి నటఁదెచ్చి తనకూర్చువారిఁగూర్చి
యయుతనియుతుల కెఱిఁగింప నందు నయుతుఁ
డొల్లఁడయ్యె నిజోద్యోగ; మొల్లకున్న
నియుతునకుఁ బెండ్లిసేసెఁ గన్నియలదోయి. 178

టీక. ప్రయోజనముఁ = కారణములు; తద్విశదోక్తిసరణిఁ = స్పష్టమైన యతని మాటల థోరణిబట్టి; ఈవు = నీవు; అర్థివి = యాచకుఁడవు-కోరినవాఁడవు; శతానందుండు = బ్రహ్మ; నిఖిల యువతిసృష్టికిఁ = సమస్తయువతీసృష్టికంటెను; ఎక్కుడు = అధికము - అందమైనది; తనయాత్మ = తనమనమున; కూర్చు వారిఁగూర్చి = ఇష్టులగు; కన్యలలుగురించి = నిజోద్యోగము = తన(అగస్త్యుని) ప్రయత్నమును; ఒల్లఁడయ్యెఁ = ఒప్పుకొనఁడయ్యెను - వివాహమున కంగీకరింపలేదు; కన్నియల దోయిఁ = ఇద్దఱు కన్యకలను.

క. తనయాజ్ఞఁగూడ శతధృతి,తనయామణిఁ గైకొనని హతనయాశయునిఁ
మును చట్టు వెడలనడిచెను, మునికనలి కఠోరవర్ణముగఁ బలుకొలయన్. 179

---

1. చ. గుదటయి. ట. వగునట.

టీక. తనయాజ్ఞ = యానతిచ్చొప్పున; శతధృతినయామణిక = బ్రహ్మపుత్రికను; కూడక = కూడుటకు - వివాహమగుటకు; కైకొనని = గ్రహింపని; హతనయాశయంబిక = నీతిసూర్గము తప్పిన వానిని; [బ్రహ్మచర్యానంతరము గార్హస్థ్యము ధర్మము; ఆ ధర్మమును అయుంతుండు మాఱెనునుట.] చట్టుక = శిష్యుని; మును = ముందుగా; ముని = అగస్త్యుఁడు; కనలి = కోపించి; పలుకు = మాట; కఠోరవర్ణముగక, ఒలయక = కఠినాక్షరములు కలదగునట్లుగా; పెడలనడిచెను = తఱిమివేసెను.

సీ. కుటిలాలకములు చీఁకటిప్రోగులగు ; నైనఁ జిచ్చంద్రికాధ్యములో [1]చిత్తగతులు
మధురోష్ఠములు రాగమహితంబులగు; నైన భావముల్ వైరాగ్య[2]బంధురములు
గురుకుచంబులు గర్వభరితంగు లగు; నైన హతదుర్వికారంబు లాశయంబు
లలవోకనడలు మాంద్యయుతంబు లగు; నైన నంతరంగములు బోధాస్పదములు
తే. పొగరుఁజూపులు [3]చపలంబు లగునయైన, నిండు[4]మనములు మిక్కిలి [5]నిశ్చలంబు
లవుర! వీకల కన, నొప్పు నతివలందు,నిలిపె సకుబుద్ధి ప్రియమూని నియుతమూని.

టీక. కుటిలాలకములు = వంకరలైన ముంగురులు; చీఁకటిప్రోగులు = చీఁకటిస్రోగులవలె నల్లనివి, అజ్ఞానమునకు దారిచూపునవి; ఐనక = ఆట్లయినను; చిత్తగతులు = (ఊనిదల) మనోగతులు; చిచ్చంద్రికాధ్యములో = చిదానందసంపద కలవి; మధురోష్ఠములు = మధురములైన పెదవులు; రాగమహితంబులు = ఎఱుపుతోఁగూడినవి, రజోగుణపూరితములు; వైరాగ్యబంధురములు = వైరాగ్యగుణముచే ఒప్పిదముగలవి; గర్వభరితంబులు = పొంకముగలవి, గర్వముగలవి; ఆశయములు = అభిప్రాయములు; హతదుర్వికారంబులు = చెడ్డతనములు కలవి; అలవోకనడలు = విలాసగమనములు; మాంద్యయుతంబులు = మెల్లనిని, మాంద్యగుణములతోఁగూడినవి; అంతరంగములు = మనస్సులు; బోధాస్పదములు = జ్ఞానమునకు నిలయములయినవి; నియుతమూని = నియుతుఁడను అగస్త్య శిష్యుఁడు; అతివలందుక = స్త్రీలయందు - భార్యలయెడ, సమబుద్ధి = న్యాయమైన ఆశయమును, నిలిపెన్. [అతనిభార్యలు ఉత్తమలగుటచే రూపములు రాగాదిజనకము లయ్యెను, మనస్సులు నిర్మలములయి యుండుట నాతనికి వారియెడ ప్రీతి కలిగెననుట.] అలం. విరోధాభాసము.

క. ఈతఁ డిటులుండ మునుపటి, యాతఁడు హృల్లగ్నగురుకృతాదరుఁడై
శీతనగసవిధవసుధకు, నేతెంచి మనోగతమున నిటు లూహించెన్. 181

టీక. మునుపటియాతఁడు = మొదటివాఁడు - అయుంతుఁడు; హృల్ల.....నాదరుఁడై = మనస్సునందు తగులాకునియున్న గురుతిరస్కారము కలవాఁడై; శీత.....వసుధకుక = హిమాలయ ప్రాంతభూమికి.

చ. చిలుకలు [6]కమ్మతెమ్మెరలు శీతమయూఖుఁడు దేఁటు లాదిగాఁ
గల ననవిల్తుసాధననికాయము వేలమువట్టు లంగనా
కుల; మటుగాన దాని విడఁగొట్టక [7]తృట్టెకదొట్ట వీతరా
గులమని విజ్ఞులీఁగెదరు కొందఱు బోడలు నానా[8]గండలై. 182

టీక. కమ్మతెమ్మెరలు = మలయానిలములు; శీతమయూఖుఁడు = చంద్రుడు; ననవిల్తు..... నికాయము = మన్మథుని సాధనములగు పరివారములు; అంగనాకులము = స్త్రీలసమూహము; వేలము

---

1. చ. చిత్తరతులు. ట. చిత్రగతులు. 2. క. బంభ. చ. ట. బంధు. 3. చ. చలపం. 4. చ. మయము. 5. చ. నిశ్చయంబు ట. నిష్కలంబు. 6. చ. గమ్మ. ట. గుమ్మ. 7. చ. ట. తుట్టెకవెక్కీగె. 8. చ. గేడ. ట. గెండ.

పట్టులు = శిబిరస్థానములు; [మద్మథున కని భావము.] దానిక్ = మోఁదివస్తుసముదాయమును; విడఁగొట్టక = త్రోసివేయక; బోడలు = సన్న్యాసులు; నానగండలై = సిగ్గుమాలినవారై; తృట్టు=దప్పి - ఆశ; ఎగదొట్టక్ = రేఁగఁగా; వీతరాగులము, అని = పోయిన రాగాదులు కలవాఁము, అని; విజ్ఞి వీగెదరు = మిగుల గర్వింతురు.

క. జడలఁట చుట్టం! గట్టం, గడవసమఁట! మేఁ గప్పఁ గాషాయముఁ జే!
యడవుల నవయు తపస్వికిఁ, గడు సౌఖ్యమెకోరు సతికిఁ గలయిక తగునే? 183

టీక. చుట్టక్ = చుట్టుకొనుటకు; జడలఁట- కట్టక్ = కట్టుకొనుటకు; కడవసము = కృష్ణాజినము; కషాయము = కావిగుడ్డ; అడవులక్ = అడవులందు; నవయు తపస్వికిక్ = శుష్కించు మునికిని; కడుక్ = మిక్కిలిగ; సౌఖ్యమె కోరు సతికిక్ = సుఖమునే అభిలషించు వనితకును; కలయిక = సంధానము; తగునే? అలం. విషమము.

సీ. ఊర్వీధరము లెక్కి యుఱుకనే కుచకుంభయుగ మెల్లఁ[1]గాక తా నుఱుకు మనిన
వాఁడికైదువులపై వ్రాలనే [2]నిడుఁజూపువా లొల్లఁగాక తా వ్రాలు మనిన
[3]మున్నీటిసుడి వడి మునుఁగనే నతనాభిఁ గననొల్లఁగాక తా మునుఁగు మనిన
బెడఁగారు కాలాహిఁ దొడుకనే నూఁగారుతొడుసొల్లఁగాక తాఁ దొడుకు మనినఁ
తే. జెప్పి గురుఁ డేమి పనిచినఁ జేయలేనె? కావె తనసొమ్ము మామకకాయకర్మ
గతులు; మొట్టో యనంగ లింగంబు గట్టు,జంగమన నంగనలఁగూర్ప జనదుగాక!

టీక. ఊర్వీధరములు = కొండలు; ఉఱుకనే = క్రిందికి దుముకలేనా? ఒల్లఁగాక ! = అంగీకరింపనుగాని; తాను = గురువు - అగస్త్యుఁడు; [ఇచట కుచములకును కొండలకును సామ్యము.] వాఁడి కైదువులపైక్ = తీక్ష్ణమైన ఆయుధములమీఁద; నిడుఁజూపువాలు = సోఁగయైన స్త్రీల వాలుచూపును; మున్నీటి = సముద్రముయొక్క; సుడిన్ = అలయందు; వేగముగా; నతనాభిక్ = లోఁతైన బొడ్డును; కనక్ = చూచుటకు; బెడఁగాఱు = ప్రకాశించు - అందమైన; కాలాహిక్ = నల్ల త్రాచును; తొడుకనే? పట్టుకొనునా? నూగారుతొడుసు = స్త్రీల రోమావళిసంబంధమును; [ఇచట చూపులకు, కత్తులకు - బొడ్డునకు, అలకు - నూఁగారునకు, నల్లత్రాఁచునకు పోలిక.] పనిచినక్ = ఆజ్ఞాపించినను; మామకకాయకర్మగతులు = నా శరీరమున నగు పనులరీతులు; తనసొమ్ముకావె = తనసొత్తు కావా? మొట్టో = (అక్కఱలేదనుటను సూచించు అనుకరణము;) అంగనలక్ = స్త్రీలను; కూర్పక్ = పొందించుటకు; చనదు = తగదు; అలం. లోకోక్తి, వ్యంగ్యోపమ.

తే. నెయ్యుఁ డట్టి పనికి నియుతుఁడు తగుఁగాక,గృహితకంటె వేఱె కీడుగలదె?
గురుహితంబు నూఁది యురిఁబడ నే నోప,ననుచు బ్రహ్మచర్య మయుతుఁ డొంది.

టీక. నెయ్యుఁడు = మిత్రుఁడు; గృహితకంటెక్ =గృహస్థుఁడగుటకంటె; ఊఁది=పూని; ఉరిఁబడక్ = ఊరిలో పడుటకు - కష్టములపా లగుటకు; నేను, ఓపక్ = నేను సహింపను.

మ. సుముఖాంతఃకరణంబు మత్సరము నౌత్సుక్యంబునుం బాసి ధా
తరుణీ దర్పణరీతిఁ జెన్నుగఁ దదంతర్లగ్నమై యాదిత
త్త్వము దీపింపఁ దపం బొనర్చు జటిలవ్యాఘ్రిం బనాఘ్రాత పు
ష్పముచందంబగు మేన నూను నియమభ్రాజిష్ణ్వగ్నిఁ [3]ద్రుంగించుచున్. 186

1. ట. నోరఁగా. 2. క. నిడుచూపు, చ. ట. నిడుఁజూపు. క. మున్నీటసుడి. 3. క. దగ్గించు. చ. ద్రుగ్గించు.

టీక. జటిలవ్యాఘ్రంబు = మునిశ్రేష్ఠుఁడు - అయఁతుఁడు; ['జటిలవ్యాఘ్రంబున్ = ఋషిశ్రేష్ఠుని' అని పూర్వటీక.] అనాఘ్రాతపుష్పము చందంబు, అగు = వాసనచూడని పూపురీతిదైన - అస్ఖలితబ్రహ్మచర్యముకలదైన; మేనన్ = శరీరమున; ఓను = వహించునట్టి; నియమభ్రాట్ప్రాగ్నిన్ = నియమము అను నుంగలపునిప్పచే; త్రుంగించుచున్ = నశింపఁజేయుచు; సుముఖాంతఃకరణంబున్ = అనుకూలమగు (నిర్మలమగు) మనస్సునందు; మత్సరమున్ = అసూయను; ఔత్సుక్యంబునున్ = ఉత్కంఠను - తీవ్రమగు ఇచ్ఛను; పాసి = విడిచి; ధౌతమణీదర్పణరీతిన్ = నిర్మలమగు మణులయద్దము రీతిని? చెన్నుగన్ = చక్కఁగ; తదంతర్లగ్నమై = ఆ మనస్సులో తగులొక్కని - ఉండి; ఆదితత్త్వము = పరమాత్మ? దీపింపన్ = ప్రకాశింపఁగాతపంబు, ఒనర్చెన్. అలం. ఉపమ, రూపకము.

క. సర్వాతిరిక్తధృతి యగు, నుర్వీసురసార్వభౌము నుగ్రతపమునం
బర్వె భయజ్వరదాహ ము, ఖర్వోద్ధతి నిఖిలభువనగర్భములందున్. 187

టీక. సర్వాతిరిక్తధృతి = అందఱికంటెను ఎక్కువగు ధైర్యము కలవాఁడు; ఉర్వీ..... తపమునన్ = బ్రాహ్మణోత్తముని (అయుతుని) ఘోరతపస్సువలన; నిఖిల..... లందున్ = సమస్త లోకములయొక్కయు లోపలిభాగములందు; అఖర్వోద్ధతిన్ = అడ్డులేని ఆధిక్యమున - ఆర్భాటముతో; భయజ్వరదాహము = భయము అను జ్వరముయొక్క మంట; పర్వెన్ = వ్యాపించెను.

క. మినుమినుకు మినుకు మనియెన్, బెనుమినుకులబరణి ధరణి బిట్టూటాడెన్
వననిధులు విరిసెఁ గురిసెన్, గనగనగన మనుచు నిప్పుకలు గుప్పలుగన్. 188

టీక. పెను.....బరణి = గొప్పకాంతులకు నిధి; మినుమినుకు = సూర్యుఁడు - మినుకు మనియెన్ = మినుకుమినుకులాడెను; ధరణి = భూమి; బిట్టు = వేగముగ; ఊటాడెన్ = గజగజలాడెను; వననిధులు = సముద్రములు; విరిసెన్ = పొంగెను; నిప్పుకలఁ = అగ్నికణములు; కుప్పలుగన్ = తిప్పలుగ; కురిసెన్. అలం. అనుప్రాసము.

ఉ. అత్తఱి నిప్పు డ్రొక్కినటు లౌదలఁ [1]దేల్గొనినట్టు లావ యు
వ్వెత్తుగఁ ద్రావినట్లు విబుధేశుఁడు మాణవకోగ్రనిష్ఠకున్
జిత్తమునం దపించి యతిశీఘ్రగతిన్ క్షితి [2]కేఁగుదెంచెఁ ద
ద్వృత్తము మానిపింతు నని వృద్ధమహీసురవేషధారియై. 189

టీక. అత్తఱిన్ = అయుతతపస్సమయమున; విబుధేశుఁడు = ఇంద్రుఁడు (కర్త) ఔదలన్ = తలపై; తేల్గొనినట్లు = తేలు కుట్టినట్లును; ఆవ = ఆవరసము; ఉవ్వెత్తుగన్ = నిరవశేషముగ - సమృద్ధిగా: మాణవకోగ్రనిష్ఠకున్ = బ్రహ్మచారియగు అయుతుని భయంకరమైన తపోనిష్ఠకు; తద్వృత్తమున్ = అతనిపనిని - తపస్సు నాచరించుటను; వృద్ధ.....ధారియై = ముసలిబ్రాహ్మణుని వేషమును ధరించినవాఁడై; క్షితికిన్, ఏఁగుదెంచెన్ = భూమికి దిగెను.

సీ. జీర్ణైణకృత్తివేష్టితశాస్త్రశబళికా [3]వారపేటిక లొక్క [4]వటువు పూనఁ
గంబళకటబ్రుసీకాషాయకరకంబు లొక్కయంతేవాసి యుద్వహింప
నాజ్మికాఫలసారయవసక్తుతండుల సూపాదు లొక్కశిష్యుండు మోవ
సమిదాజ్య[5]పూర్ణకీచక[6]కుశస్రుక్ స్రువచయ మొక్క[7]ఛాత్రుండు సంగ్రహింపఁ

---

1. చ. లెద్దిని. 2. చ. దెంచి. 3. చ. సార. 4. చ. చట్టు. 5. క. పూర. చ. పూర్ణ.
6. క. కుచ. చ. కుశ. 7. చ. శ్రోత్రుండు.

తే. [1]దలుగుదామెనఁ బెనఁచిన గళముతోడఁ, జంట వెన్నాడు క్రేపుతోఁ జాల నలసి
నడచు ధేనువు నొక[2]చిన్నవడుగురొప్ప,నయుతునాశ్రమవాట మయ్యతిథి డాసి.

టీక. జీర్ణిణ.....పేటికలు - జీర్ణిణకృత్తివేష్టిత = ప్రాత జింకచర్మముచే చుట్టఁబడిన; శాస్త్రశబకాళికావారపేటికలు = శాస్త్రముల వేర్వేఱు విభాగములున్న పెట్టెలను; వటువు = బ్రహ్మచారి; పూనఁ = పట్టుకొనఁగా ['శబలికా = నానావర్ణమైన' అని పూర్వటీక.] కంబళ.....కరకంబులు = కంబళి; చాప, ఆసనము, కావిగుడ్డలు, కమండలువులను; అంతేవాసి = శిష్యుఁడు; ఉద్వహింపఁ = పట్టుకొనఁగా; ఆమ్లికా.....సూపాదులు = చింతపండు, బియ్యపుపిండి, బియ్యము, పప్పు, మొదలగువానిని; మోవఁ = మోయఁగా; సమి.....చయము - సమిత్ = సమిధలు; ఆజ్యపూర్ణకీచక = నేతితోనిండిన వెదురుబొంగు (పాత్రము); కుశ = దర్భలు; స్రుక్ స్రువచయము = హోమపాత్రముల సమూహమును; ఛాత్రుఁడు = శిష్యుఁడు; సంగ్రహింపఁ = పట్టుకొనఁగా; [ఇచట పూర్వటీకలో 'కీచకకుచ' అను పాఠమునను సరించి 'వెదురుసోల' అను అర్థము వ్రాయఁబడినది. అది అసంగతము.] తలుగుదామెనఁ = పలుపుత్రాటిలో; పెనచిన = పెనవేసిన - కట్టిన; గళముతోడఁ = మెడతో; క్రేపుతోఁ = దూడతో; వడుగు = బ్రహ్మచారి; రొప్పఁ = లోలఁగా; ఆశ్రమవాటము = ఆశ్రమప్రదేశము; డాసి = సమీపించి. అలం. స్వభావోక్తి.

క. శిరసు వడంకఁగఁ దెల్లఁగ, నరసిన గృహమేధినియును నడచెఁ దదంగం
బిరవుకొని పట్టుచాలక, జర కొంత వినిర్గమించి చనుదెంచుక్రియన్. 191

టీక. నరసిన = పండిపోయిన; గృహమేధినియును = గృహిణియును; తదంగంబు = అతని దేహమును; ఇరవుకొని = ఆక్రమించి; పట్టుచాలక = అవకాశము సరిపోక; జర = ముసలితనము; వినిర్గమించి = బయలువెడలి; చనుదెంచుక్రియఁ = వచ్చుచున్నదో యన. అలం. ఉత్ప్రేక్ష.

వ. ఇట్లు కుహనాహితాగ్నియుఁ ద్రైర్థిక వేషాభినయ నిపుణుండు నగు నాఖండలుండు తపఃప్రభావతరంగితం బగు తదాశ్రమంబునఁ బటకుటికామండపమధ్యంబున నధ్యాసించి మాధ్యాహ్నికక్రియాచరణానంతరంబునం బ్రాణాగ్నిహోత్రప్రీణనంబు ననుసంధించి యతిస్నిగ్ధవర్ణముగ్ధాకృతియుఁ జతురపదవిన్యాసధన్యాసికయునై [3]సుకవికవితయుం[4]బోలె నున్న హోమధేనువునకుఁ బథశ్రమంబు నోసరించుచు నుచితగతి [5]నొక్కింతతడవు విశ్రమించి [6]సచ్ఛాత్రుండై మెత్తమెత్తన చనియెండ[7]కండ్రొవ్వ దటుఁగు నత్తఱి సరిత్తీరంబునకు సాయంసంధ్యోపాసనార్థంబు నిర్గమింప నుద్యుక్తుండై ముక్తసమాధి యగు నయుతునికడకుం జనుటయు నతం డతనికి నాతిథేయంబు ప్రియంబున నాచరించి సుఖాసీనుఁ గావించి యాగమనకారణం బడుగుటయుఁ గృత్రిమమునిత్రాత్రీసురపుత్త్రున కిట్లనియెం. 192

టీక. కుహనాహితాగ్ని = కపటపు గృహస్థు; త్రైర్థిక.....నిపుణుండును = తీర్థయాత్రకు పోవువాని వేషము ధరించుటలో [అట్లు నటించుటలో] నేర్పరియు; ఆఖండలుండు=ఇంద్రుఁడు; తపఃప్రభావతరంగితంబు = తపోమహత్త్వమున కలకలలాడునది; పటకుటికామధ్యంబునన్ = గుడారపుమధ్యమునందు; అధ్యాసించి = కూరుచుండి; ప్రాణాగ్నిహోత్రప్రీణనంబున్ = ప్రాణాహుతిని సీకరించుటను -

---

1. చ. దులుగు. 2. చ. చిన్ని. 3. క. కవి. చ. సుకవి. 4. చ. బోని. 5. క. నొక్కించుకత. చ. నొక్కించదవ. 6. క. సచ్ఛాత్రుం. 7. చ. కుండ.

భోజనమును; అనుసంధించి = కూర్చి - చేసి; అతి.....కృతియందు = (కవిత్వపక్షమున) మిక్కిలి సుకుమారములగు నక్షరములు కలదియు, (ధేనుపక్షమున) మిక్కిలి ఆకర్షణీయమగు రంగుతోడి చేవ కలదియు; చతుర.....ధన్యాసికయందు = (కవిత్వపక్షమున) చమత్కారములగు పదముల కూర్పుచే యోగ్యమైనదియు; (గోపక్షమున) చక్కని యడుగులుంచుటచే - చక్కని నడకలచే ధన్యమగునదియు; పథశ్రమంబుక్ = మార్గాయాసమును - దారిబడలికను; ఓసరించుచున్ = పోగొట్టుచు; సచ్ఛాత్రుండై = శిష్యులతోగూడుకొన్నవాడై; ఎండకండక్రొవ్వు తఱుగునత్తఱిక్ = ఎండయొక్క తీక్ష్ణత తగ్గినసమయమున - ప్రొద్దు వాలినపిదప; సరిత్తీరంబునకున్ = ఏటియొడ్డునకు; సాయం...నార్థంబు = సాయంకాల సంధ్యావందనము నిర్వర్తించుటకొఱకు; నిర్గమింపన్ = బయలుదేఱుటకు; ఉద్యుక్తుండై = సిద్ధపడినవాడై; ముక్తసమాధి = విడువఁబడిన యోగసమాధికలవాఁడు; అతిథేయంబున్ = అతిథి సత్కారమును; సుఖాసీనున్ = సుఖముగా కూర్చున్నవానిని, కృత్రిమమునిని = కపటవానప్రస్థుఁడు; ధాత్రీసురపుత్రునకున్ = బ్రాహ్మణకుమారుఁడైన అయంతునిగూర్చి.

చ. అమృతభుగాస్పదంబు విశదాప్సరముల్ నవపారిజాతము
ఖ్యమహిజరాజిరాజిత మనంతఫలాయతనంబు నిత్యర
మ్యము నగు నొక్కయాశ్రమము హైమనగోపరిసీమ నుల్లసి
ల్లు మదధివాసమై; మదము లోభము క్రోధము మొల్వదచ్చటన్. 193

టీక. ఈ పద్యమున ఇంద్రుఁడు తననివాసమునుగూర్చి, తెలుపుచు శ్లేషరూపమున తా నింద్రుఁడైన సంగతియు వివరించుచున్నాఁడు. అమృతభుగాస్పదంబు = (ఉభయపక్షమునను) దేవతలకు నివాసమైనది; విశదాప్సరముల్ = (ఆశ్రమ. ప.) స్వచ్ఛజలములతోఁ గూడిన సరస్సు కలది, (స్వర్గ. ప.) పరిశుద్ధలగు అప్సరసలతోఁ గూడినది; నవ.....రాజితము = (ఆశ్రమ. ప.) క్రొత్త (వింత) పారిజాతము మొదలగు వృక్షములగుంపుచే ప్రకాశించునది. (స్వర్గ. ప.) కొనియాడఁదగిన పారిజాతాది వృక్షసమూహములు కలది; అనంతఫలాయతనంబు=(ఆశ్రమ. ప.) అంతము లేని ఫలములకు స్థానమైనది (స్వర్గ. ప.) గొప్ప స్వర్గమైనదియు - (ఫలాయతనము=స్వర్గము;) హైమనగోపరిసీమన్ = [ఉభయ. ప) మేరుపర్వతశిఖరభాగమున మదధివాసమై = నాకు నివాసమై; ఉల్లసిల్లున్ = వెలయును; మొల్వదు = అంకురింపదు - పుట్టదు. అలం. శ్లేష.

క. శ్రీసఖులు సుగుణరత్నా,వాసులు సమవర్తన ప్రవర్తులు నయ్యున్
నాసరివారలు గని మనఁ,గా సుఖినై యే నొనర్తుఁ గాఁపుర మచటన్. 194

టీక. ఈ పద్యమున మిగిలిన మువ్వురు దిక్పతులు - కుబేర, వరుణ, యములు సూచింపఁబడుచున్నారు. శ్రీసఖులు = సంపద్యక్తులు, కుబేరపక్షమున (ధనపతులు.) సుగుణరత్నావాసులు = శ్రేష్ఠగుణములకు నిధులు, (వరుణపక్షమున - గుణసముద్రులు); సమవర్తనప్రవృత్తులు = సరిసమానముగ - నిష్పక్షపాతముగ నడచువారు, (యమునిపక్షమునని యమపద్ధకలవారు) అయ్యున్ = అయియుండి; నాసరివారలు = నాతో సమానమైనవారు; మనఁగాన్ = వర్తింపఁగా.

తే. అఖిలధర్మంబులందు గార్హస్థ్య మెన్న, మత్కుటుంబిని తన్నిష్ఠ నోర్పుగలిగి
జగతిఁ దీర్థాచరణబుద్ధి సంచరింతు, ధ్రువతపోగామి! యీమేను ధ్రువముగామి.

టీక. గార్హస్థ్యము = గృహస్థవృత్తి; ఉత్కుటంబు = గొప్పది; ధ్రువతపోగామి! = స్థిరతపోదీక్ష కల మునీ!

ఉ. కంచి భజించి శేషగిరిఁ గన్గొని యాదిమ రంగధామముఁ గీ
ర్తించి ప్రయాగమాధవు నుతించి గయాప్రియు శ్రీగదాధరున్

గాంచి కరిద్విషన్నగశిఖామణికిఁ బ్రణమిల్లి వార్ధి నే
తెంచిన కొయ్యవేల్పుఁ గని దిక్కుల తీర్థములెల్ల నాడుచున్. 196

టీక. శేషగిరిఁ = తిరుపతిని; ఆదిముఁ = మూలపురుషుని; రంగధాముఁ = శ్రీరంగవాసిని-రంగనాథుని; కరిద్విషన్నగశిఖామణికిఁ =గొప్పదైన సింహాచలమునకు; వార్ధిఁ, ఏతెంచిన=సముద్రమునుండి కొట్టుకొని వచ్చిన; కొయ్యవేల్పుఁ = జగన్నాథుని; తీర్థములు, ఎల్లఁ, ఆడుచుఁ = పుణ్యస్థలములందు తిరుగుచు.

ఉత్సాహ. వచ్చివచ్చి కల్పకంబువంటి యొంటివానిఁ గ
న్నిచ్చవచ్చు గ్రచ్చకాయ లెంచి యాడువాని [1]మే
విచ్చు [2]నచ్చగంటివాని వింటి వెన్న [3]మ్రుచ్చు న
ప్పచ్చవిల్తుఁ గన్నతండ్రిఁ బొండురంగవిట్ఠలున్. 197

టీక. కల్పకంబువంబువంటి = కల్పవృక్షంబువంటి, ఒంటివానిఁ =ఒంటరిగా లక్ష్మీవిరహితముగా; ఉన్నవానిఁ; కన్నిచ్చనచ్చు = కంటి కింపగు; మేవిచ్చు నచ్చగంటివానిఁ = పార్శ్వము (అఱి భాగము) వికసించియున్న - తెఱువఁబడిన చక్కని కన్నులు గలవానిని; వెన్నమ్రుచ్చుఁ = వెన్న దొంగను; పచ్చవిల్తుఁగన్నతండ్రిఁ = మన్మథుని జనకునివింటిన్. అలం. పరికరము.

వ. విని యద్దేవాదిదేవు సేవింపం జనువాఁడనై పైజాడ సపరిచ్ఛదంబుగా [4]నేఁగు దెంచితి [5]నీ వెవ్వాఁడ? వెద్ది యభిలషించి భువనభయానకంబగు తపం బాచరించెదు? వాచంయమివంశ[6]కరీరంబ! యీ శరీరసాదంబునకు నాదికారణంబగు నీహృదయం [7]బదయం బని యుచ్చరించుటన నోరు పొక్కుచున్నయది. [8]యున్నది యున్నయట్లు నొడువుమనుడు నవ్వాడు విట్లనియె. 193

టీక. పైజాడఁ = పయిరీతిని; సపరిచ్ఛదంబుగాఁ = సపరివారముగా; భువనభయానకంబు = లోకములకు మిగుల భయముఁ గల్గించునది; వాచంయమివంశకరీరంబ! = మునికులమున కంకురమగు వాఁడా! - మునికిశోరమా! శరీరసాదంబునకుఁ = శరీరముఁ జీణించుటకు; ['నాశమునకు' అని పూర్వటీక.] పొక్కుచున్నయది = బాధపడుచున్నది. వడువు = వటువు - బ్రహ్మచారి.

క. ప్రయుఁతుఁ డను మునికుమారుఁడ;నయుతుం డనువాఁడ; నియుతు నగ్రజుఁడ గత
స్మయ! విస్మయావహతపో,నియతి వెలుఁగు కలశజన్మునికి శిష్యుండన్. 199

టీక. గతస్మయ! = గర్వములేనివాఁడా! అగ్రజుఁడఁ = అన్నను; విస్మయావహతపోనియతిఁ = ఆశ్చర్యకరమగు తనోనిష్ఠచే; వెలుఁగు = ప్రకాశించునట్టి; కలశజన్మునికిఁ = అగస్త్యునికి.

క. కులశిఖరినిభులు తనకుం, గలశిష్యులలోన నెల్లగారవ మారం
గలశీసుతుండు కరుణా,కలశీతలదృష్టి బెరయఁగా మముఁ జూచున్. 200

టీక. కులశిఖరినిభులు = కులపర్వతములతో సమానులు; గారవము, ఆరఁ = వాత్సల్యము కలుగఁగా; కలశీసుతుండు = అగస్త్యుఁడు; కరుణా.....దృష్టి = దయతోఁ గూడిన చల్లనిచూపు; బెరయఁగాఁ = వ్యాపింపఁగా.

---

1. క. మో. 2. చ. వెచ్చ. 3. క. ముచ్చు. చ. మ్రుచ్చు. 4. చ. జను. 5. క. నీవ్వెఁడ. 6. క. కంఠీ రవంబ! చ. కరీరంబ! 7. క. లోలేదు. చ. లోకలదు. 8. క. లోలేదు.

ఉ. దాతయు దైవముం గురుఁడుఁ దల్లియుఁ దండ్రియునై యభేద్య వి
ద్యాతిశయంబు రాఁజొనిపి యమ్మని మున్నొకనాఁడు ధాత్రసం
జాతలసత్సితాస్య [1]జలజాతల జాతలతాంతసాయక
ద్యోతల నొక్కయిద్దఱు తలోదరులన్ మముఁ జూచి యిట్లనున్. 201

టీక. దాతయన్ = ఇచ్చువాఁడును; అభేద్యవిద్యాతిశయంబు = ఎఱుగలేని - గొప్పవిద్యను. రాఁజొనిపి = వచ్చునట్లు చేసి; ధాత్రసంజాతలన్ = బ్రహ్మపుత్రికలను; స.....జాతలన్ = చిఱు నవ్వుతోడి ముఖము అనుచంద్రుఁడు కలవారిని; జాత.....ద్యోతలన్ = మన్మథునిబాణములవలెఁ కానఁబడువారిని; తలోదరులన్ =యువతులను; మమున్ =సోదరులగుమమ్ము. అలం. ఉపమ, రూపకము.

క. మీకని కొనితెచ్చితి నా,ళీకాసను వేఁడి యిన్నళిననయనల మీ
కో కుట్టిలార! పాణి,స్వీకృతి జ్యేష్ఠానుపూర్వి జేకొనుఁ డనుడున్. 202

టీక. నాళీకాసనున్ = కమలాసనుఁడగు బ్రహ్మను; జ్యేష్ఠానుపూర్విన్ = జ్యేష్ఠానుక్రమమున; (పెద్దవాఁడు పెద్దదానిని - చిన్నవాఁడు చిన్నదానిని) పాణిస్వీకృతిన్ చేసొనుఁడు = పాణిగ్రహణము చేసికొనుఁడు - వివాహమాడుఁడు; అనుడున్ = అని పలుకగా.

క. అవగుణగణశేవధు లగు,ధవళాక్షుల కీడు దలఁచి దారాదరణ
వ్యవహృతికి మాఱుమొగ మిడి, యవుగా దని కొన్నిమాట లాడితి నతనిన్.

టీక. అవగుణగణశేవధులు = చెడ్డగుణములగుంపునకు నిధులు; ధవళాక్షుల కీడు = స్త్రీలవలని యాపద; దారాదరణవ్యవహృతికిన్ =భార్యను స్వీకరించు పనికి - వివాహమాడుటకు; మాఱుమొగము, ఇడి = ఇష్టపడక; అవుఁగాదని = విమర్శించి.

క. ఆడినఁ గూడిన కినుకన్, వీడిన జడముడియుఁ బొగలువెడ లెడి చూపుల్
పోఁడిమిగొనునిట్టూర్పులు, వాడినడెందమును మేన వడియుఁ [2]జెమరునై.

టీక. కూడిన, కినుకన్ = కలిగిన కోపముచే; పొగలువెడలెడి = మంటలుగ్రక్కుచున్న; పోఁడిమిఁగొను = ఒప్పిదమైన; వాడిన = కలఁతపడిన; మేనన్, వడియు = శరీరమున కారునట్టి; చెమరునై = చెమ్మటయుఁగలవాఁడై. అలం. స్వభావోక్తి.

క. శపియింపఁగఁ దలఁచియు న, త్తపసి యుడిగెఁ గఱువఁదలఁచి తానె యుడుగు పా
ముపగిది; [3]శిఖ విడినంతనె, విపులామరవిపులకోపవిషముం దిరుగున్.

టీక. తానె, యుడుగు = తానే యుపశమించునట్టి; శిఖ = పడగ, జుట్టుముడి; విపులా..... విషమున్ = బ్రాహ్మణులయొక్క గొప్ప కోపవిషమును; తిరుగున్ = మరలిపోవును - తగ్గిపోవును. అలం. ఉపమ, రూపకము.

క. నను వెడల నడిచి నాతన్,మునికిని వివాహం బొనర్చె ముని కనకవిభా
జనకతనుద్యుతివిభవల,వనరుహభవమానసోద్భవల నా కవలన్.

టీక. వెడలనడిచి = తటిమి వేసి; కనక.....విభవలన్ = బంగారుకాంతివంటి దేహ కాంతితో ప్రకాశించువారిని; వన.....ద్భవలన్ = బ్రహ్మమానసపుత్రికలను; కవలన్ =ఇద్దఱిని.

క. సలసలమను కలశుజువె,గ్గలపుంగినుక యను నెసటఁ గలవడి వడి నా
దల యంటి చూచుకొని యే,నిలువెడలితి నాఋణంబ యొత్తినభీతిన్.

---

1. చ. నితాంతలతాంత. 2. జమరు. 3. చ. సిగవిడు.

టీక. కలశజువెగ్గలపుగిసుక = అగస్త్యునివిపరీతకోపము; కలవడి = కలఁతపడి-క్రాఁగి; వడిన్ = వేగముగా; బొదలయంటి=తలతాఁకి - (కాలినదేమో యని తడివిచూచి; ఎత్తినభీతిన్ = హెచ్చయిన భయముతో; అలం. రూపకము.

ఆ. [1]విష నిభంబులైన విషయాభిలాషంబు, లెల్లఁ [2]జెల్లఁబెట్టి యేను బ్రహ్మ
చర్యధుర్యవృత్తి సవరించుచున్నాఁడ, నుగ్రతపము మోక్ష మొందు కోర్కి.

టీక. విషనిభంబులు = విషసమానములు; విషయాభిలాషంబులు = భోగేచ్ఛలు; చెల్లఁబెట్టి = విడిచి; బ్రహ్మ.....వృత్తిన్ = బ్రహ్మచర్యదీక్షయందు; ఉగ్రతపము = గొప్పతపస్సు.

క. అనుడు దరహాసరసమునఁ, దన వదనజరద్విధుండు [3]తారుణ్యము నై
కొన మందాందోళనమే, ళనమున శిర మమర మాయలాఁ డిట్లనియెన్. 209

టీక. దరహాసరసమునన్ = చిఱునవ్వుయొక్క సారము (రసముఁన; వదనజరద్విధుండు = ముఖము అను ముసలిచంద్రుఁడు; (ఆ గృహస్థు ముదుసలి యగుటచే నతనిముఖము ముసలిచంద్రునితో పోల్పఁబడినది;) తారుణ్యమున్, నైకొనన్ = యౌవనమును పొందఁగా - మిగుల ప్రకాశింపఁగా; మందాందోళనమేళనమునన్ = డోఁగించుటతోడి కలయికతో; శిరము, అమరన్ = తల ఒప్పఁగా - అనఁగా - తలను ఆడించుచు; మాయలాఁడు - కపటగృహస్థు - ఇంద్రుఁడు అలం. రూపకము.

చ. ప్రయుతుఁడు మత్సఖుం డతనిప్రాభవమున్ భవమున్ సుధీజన
ప్రియజనకంబు; లా గుణగరిష్ఠునిజ్యేష్ఠతనూజుఁ డౌట మ
న్నయనయుగంబు హర్షసుధ నానె నినుం గనుగొన్న,సాధు బో
ధయుత! భవద్విరుద్ధచరితంబు శ్రవఃపుటసూచి [4]యయ్యెడున్. 210

టీక. మత్సఖుండు = నామిత్రుఁడు; ప్రాభవమున్ = గొప్పతనమును; భవమున్ = సంసారమును - కుటుంబమును; సుధీ.....కంబులు = విద్వాంసులకు సంతోషదాయకములు; మన్నయనయుగంబు = నా తెండు కన్నులును; నినున్; కనుగొన్నన్ = చూడఁగా; హర్షసుధన్, ఆనెన్ = సంతోషామృతమును పొందెను; సాధుబోధయుత ! ఉత్తమజ్ఞానము కలవాఁడా ! భవద్విరుద్ధచరితంబు= నీ విపరీతస్వభావము - సంసారము నొల్లకుండుట; శ్రవఃపుటసూచి = (దొప్పలవంటి) చెవులకు సూది - విన రానిది. అయ్యెడున్=అగుచున్నది.

మ. కులధర్మం బెడలించి శ్రీగురునకున్ గోపంబు పుట్టించి మి
త్రులసౌభాత్రనివాసదేశముల నీతోఁబుట్టులం బాసి ని
శ్చలతన్ వ్రేలెద వుట్టిగట్టుకొని; దుస్సాధంబు సుమ్మీ స్మర
జ్వలనజ్వాలిక సోఁకనీక నిలుపన్ జ్ఞానామృతస్యందమున్. 211

టీక. ఎడలించి = త్రోసివేసి; మిత్రులన్ = హితులను; సౌభాత్రనివాసదేశములన్ = ఉత్తమసోదరభావ, నివాసభూములను; నిశ్చింతన్ = నిర్విచారముగ; ఉట్టికట్టుకొని వ్రేలెదవు = అడియాసలు పడియెదవు; జ్ఞానామృతస్యందమున్ = జ్ఞానము అనెడి ఆమృతధారను; (నేతిధారలు) స్మర జ్వలనజ్వాలిక, సోఁకనీక = మన్మథుఁడను నగ్నిజ్వాలను తాఁకనీక; నిలుపన్ = వేఱుగా ఉంచుటకు; దుస్సాధంబు, సుమ్మీ ! = అసాధ్యముకదా ! [నేయి అగ్నియందు పడి, దానిని జ్వలింపఁజేయుట స్వభావము; దానిని తప్పించుటయు అసాధ్యము. అట్లే ఎట్టిజ్ఞానియైనను, మన్మథునికి లొంగవలసినవాఁడే యనుట.) అలం. రూపకము.

---

1. క. తే. 2. చ. సల్ల. 3. శ. ర. దారుణ్య. 4. యయ్యెడన్. త.

చ. చలనవిహీనవృత్తి సడిసన్న పరాశరుఁ డాదియైన య
య్యల యల రాయివంటి హృదయంబులు నీరుగఁజేయు బోయ పూ
విలుతున కెంత దొడ్డపని వెన్నెల బిఱ్ఱని కాసినంతలో
[1]పలన కరంగి పొంగు పసిబాలురచిత్తము మెత్తచేయఁగన్. 212

టీక. చలనవిహీనవృత్తిక్ =నిశ్చలదీక్షయందు; సడిసన్న = పేరుపడిన; అయ్యల = ఉత్తముల యొక్క; బోయ = వేఁటకాఁడైన; బిఱ్ఱని = దట్టముగా; కాసినంతలోపలన = విరియులోపుగానే; ఎంతదొడ్డపని? = ఘనకార్యము కాదుగదా ! (మన్మథుని విరికోలలకు లొంగనివా రుండరనుట.) అలం. అర్థాపత్తి.

మ. లలితాగారవిహారులై మణిమయాలంకారులై శీలవ
ల్లలనాలాలితులై యమూల్యమృదుచేలద్యోతితాకారులై
కలమాన్నప్రియులై సుగంధధరులై కందర్పునిం[2]బోని భూ
తలనాథుల్ జనకాదు లొందిరికదా తత్తాదృగానందముల్. 213

టీక. లలితాగారవిహారులై = సౌధములందు విహరించువారై; మణిమయాలంకారులై = రత్న భూషణములు కలవారై; శీల.....లాలితులై = సత్ప్రవర్తన గల భార్యలచే సేవింపఁబడినవారై; అమూల్య.....తాకారులై = విలువైన మెత్తని (పట్టు) వస్త్రములచే అందమైన వేషముకలవారై; కలమాన్నప్రియులై = మేలి వరియన్నమును భుజించువారై; సుగంధధరులై = పరిమళద్రవ్యములను పూసికొన్నవారై; కందర్పునింబోని భూతలనాథుల్ =మన్మథులవంటి, రాజులు; తత్తాదృగానందముల్ = సాటిలేని యానందములను - సచ్చిదానందములను; ఒందిరికదా!=పొందలేదా? ['తత్తాదృక్ =దానికిఁ దగిన' అని పూర్వటీక.] అలం. పరికరము.

మ. కలలో వార్తలు విప్పి చెప్పెడు క్రియన్ గాథాపురాణార్థముల్
దెలుపన్నేర్తురుగాని నేరరుసుమీ తీవ్రవ్రతాచారశ
ష్కులులై యుండెడు ముండధారులు సముక్తుల్; డాయఁగాఁ జింతకా
యలకజ్జాయముతోయ మింత చదరంబా కత్పరిష్వంగమున్. 214

టీక. కలలోన్, వార్తలు = కలలో జరుగు సమాచారములను; విప్పి = వివరించి; తీవ్ర..... శష్కులులై = ఘోరములైన వ్రతములచేతను, నియమములచేతను చక్కిలములై - కృశించినవారై; ముండధారులు=సన్న్యాసులు; సముక్తుల్ =ఉత్తమములైన మోక్షములను ఆపద్ధతులను; డాయఁగాన్ = చేరుటకు; నేరరుసుమీ!=సమర్థులు కాఁజాలరుకదా! తత్పరిష్వంగమున్ = ఆ మోక్షాలింగనములు - ఆ మోక్షసంపాదన; ఇంత చదరంబా! = అంత సులభమనుకొంటివా? చింతకాయల కజ్జాయముతోయము= చింతకాయలకజ్జమువంటిది; [చింతకాయలకజ్జాయము ఒకానొక మధురభక్ష్యవిశేషము. దానిని తయారు చేయుట మిక్కిలి కష్టము. అట్లే మోక్షమును కష్టతమమనుట.] అలం. ఉపమ.

మ. వరసారస్వతపట్టభద్రులు కవుల్ వర్ణించి వర్ణించియున్
సర సావం[3]తయుఁ గానలేరు [4]తుది యోషావిభ్రమాంభోధికిన్;
విరసాంతఃకరణుండవై యెటులుగా నిందించెదో యయ్య ! త
త్సరసాకార ముదారమన్మథకళాసర్వస్వశృంగారమున్? 215

టీక. వర.....భద్రులు = వాఙ్మయమున ఆఱితేఱినవారు; తుది = చివఱను; యోషా విభ్రమాంభోధికిన్ = వనితలవిలాససముద్రమునకు; సరస = హద్దు; ఆవంతయున్ = కొంచెమైనను;

1. క. లలన. 2. చ. బోలి. 3. చ. తట. 4. చ. తుది. క. తుద.

[ఇచట 'సరసావంతయు' అని ఆకారసంధి చేయఁబడినది.] విరసాంతఃకరణుండవై = రసములేని (విరసమైన) మనస్సు కలవాఁడవై; సరసాకారము = చక్కని రూపుకలదానిని; ఉదార... ..శృంగారముఁ = గొప్ప మన్మథకళకు నిధియైన శృంగారరసమును; ఎటులుగాఁ = ఏరీతిని; నిందించెదో! = నిందించుచున్నావోకదా! అలం. రూపకము.

సీ. కీలారమున్నుండి పాలింటి కేతేర బహుధాన్యములు చేలఁ బండి యొరఁగ
నెడనెడఁ బెండ్లిండ్లు వడుగులు వొడమఁ గృతార్థులై యర్థించు నర్థు లలరఁ
బరిచారికాకోటి పనిపాటు పాటింపఁ జుట్టంపుసందడి నెట్టుకొనఁగ
గ్రామ మెంతయు నిజప్రాభవంబున మన సత్యనిష్ఠకుఁ దన్ను సాఁటి గోర
తే. నిత్యనైమిత్తికములు నిర్నిద్రబుద్ధి, నాచరించుచు హరిభుక్త మాత్మభార్య
భక్తి నిడ భుక్తిఁ గొనుచున్కి ముక్తికాని,నిదురవంటిది ఱాతివంటిదియుఁ గాదు.

టీక. కీలారమున్నుండి = పసులకొట్టమునుండి; ఒరఁగఁగ = (వెన్నలు) పంగియుండఁగా = పొడమఁగ = జరుగఁగా; కృతార్థులై = కోరిక నెఱవేఱినవారై; అర్థులు = ఇంటికి వచ్చిన యాచకులు; అలరఁగ =సంతోషింపఁగా; నెట్టుకొనఁగఁగ = అతిశయముగ ఉండఁగా; నిజప్రాభవంబునఁ = తన యధికారముచేత; సత్యనిష్ఠకుఁ = నిజము పలుకుటకు; నిర్నిద్రబుద్ధిఁ = మిక్కిలి శ్రద్ధతో; నిత్యనైమిత్తికములు = కర్మలు [ప్రతిదినము జరుపు దైవోపాసనము, అతిథిపూజ మున్నగునవి నిత్యములు; ఆ యా పర్వములందు చేయు వ్రతములు, శ్రాద్ధములు మున్నగునవి నైమిత్తికములు.] హరిభుక్తముఁ = విష్ణునికి నివేదింపఁబడిన అన్నాదికము; భుక్తిఁగొనుచున్కి = భుజించుచుండుట. అలం. స్వభావోక్తి.

క. అని తను నీక్రియ బోధిం,చిన జరఠతపస్విపలుకుఁ జిత్తాభోగం
బునఁ బెనఁగనీక ప్రయుతుని,తనయుఁడు తన యుండు బిగి వదల కిట్లనియెన్.217

టీక. జరఠతపస్విపలుకు = ముసలిమునిమాట; చిత్తాభోగంబునఁ = మనమునందు; పెనఁగనీక = చుట్టుకొననీయక; తన యుండు బిగి = తనకున్న పట్టుదల; వదలక = విడువక; [వదల కిట్లనియెన్' అనుచోట అకారసంధి చేయఁబడినది.]

ఉ. పుక్కిటియోవరిం జదువు పుత్తడి హత్తిన పెద్ద[1]నైన మీ
[2]రొక్కొక వేళ పాటవమునొందమిఁ జెందినఁ జక్కఁబెట్టువా;
రక్కట! యొక్కటన్ [3]బెడఁకి యాడినఁ గీడన నెవ్వఁ డోపుఁ? బే
రుక్కున నేఱు నిక్కి [4]చన నొక్కఁడు వంకలు నొక్కఁ జెక్కుఁడే? 218

టీక. పుక్కిటియోవరిఁ = పుక్కిలి యను సౌధమున; చదువుపుత్తడిఁ = విద్యాదేవత - సరస్వతి; హత్తిన = లగ్నమై యున్న - పెద్దనైనఁ = బ్రహ్మనుగూడ; పాటవమునొందమిఁ, జెందినఁ = నేర్పుపొందుటను తప్పఁగా - తప్పుదారిని పడఁగా; చక్కఁబెట్టువారు = దిద్దునట్టివారు; అక్కట! = అయ్యో! బెడఁకి యాడినఁ = తప్పి (న్యాయముతప్పి) మాటలాడినయెడల; కీడు = అన్యాయము; పేరుక్కునఁ = మిక్కిలి ధాటితో; ఏఱు = నది. అలం. దృష్టాంతము.

క. నిష్కారణముగఁ దన్ను బ,హిష్కరణము నొందఁజేయు నిల్వలవైరిఁ
శుష్కీభూతకరుణహృ,త్పుష్కరుఁ డితఁ [6]డనక నన్ను దూఱం దగునే? 219

---

1. చ. కైన. 2. చ. కొక్కొక. 3. చ. బెనఁగి. 4. చ. చను. 5. క. కరణ. 6. క. డనగ. చ. డనక.

టీక. తన్నున్ = నన్ను; నిష్కారణముగన్ = ఎట్టి తప్పు లేకయే; బహిష్కరణమును, ఒందఁజేయు = తఱిమివేసిన; ఇల్వలవైరిన్ = అగస్త్యమునిని; శుష్క.....పుష్కరుఁడు = దయ లేని హృదయపద్మముకలవాఁడు; ఇతఁడు = అగస్త్యుఁడు; అనక = అని పలుకక; దూఱందగునే? = నిందించుట న్యాయము కాదు. మీరగస్త్యమునినే నిందింపవలెనని భావము.

క. మమకారదూరునకు మి,త్రములు కళత్రములు నన్నదమ్ములు నను బం
ధముల [1]పరిష్వంగము ధ,ర్మ మె? [2]గైకొన మణుఁగు సగము మైలయు సగమే? 220

టీక. మమకారదూరునకున్ = మమకారము ['ఇది నాది' - అను భావము] లేనివానికి; కళత్రములు = భార్యలు; బంధముల పరిష్వంగము = త్రాళ్లబిగింపు; గైకొనన్ = గ్రహించుటకు; మణుఁగు= మడుఁగు - పారిశుద్ధ్యము; మైలయున్ = ముఱికియు - అపరిశుద్ధతయు.

తే. గాఢవిజ్ఞానమయమనో[3]రూఢమైన, నిర్మమునిధైర్య మతనుండు నేఱఁడు గొన;
దానధారాకరాళకాంతారదంతి, కుంభముక్తాహరణ మొనఁగూడు [4]నెట్లు? 221

టీక. గాఢ.....రూఢము = గొప్ప విజ్ఞానముతోఁగూడిన మనస్సున బాగుగ నాఁటుకొని నది; నిర్మమని ధైర్యము = మమకారము లేనివాని ధీరత్వమును; అతనుండు = మన్మథుఁడు; నేఱఁడు, కొనన్ = స్వాధీనము చేసికొనలేఁడు; దాన.....హరణము = మదజలప్రవాహమున భయంకరమైన అడవియేనుఁగుయొక్క కుంభమునందలి ముత్యాలను గ్రహించుట; ఒనఁగూడుట = సంభవించుట; ఎట్లు?= అసాధ్యము. అలం. అర్థాంతరన్యాసము.

క. అకుటిలగుణవాసన తో,న కలిగి మరువంపులేఁగొనయుఁబోలిన శ్రీ
శుకు నెన్న [5]రేమి? సారె జ, నకు నెంతురు పరముఖోపనతవిజ్ఞానున్. 222

టీక. అకుటిలగుణవాసన = చక్కని పరిమళము (పువ్వపఱుమున), వంకరలేని గుణానుభూతార్థ స్మృతి (శుకపక్షమున); తోన = పుట్టుకతోడనే; మరువంపులేఁగొన = లేత మరువపుతీగ; ఎన్నరేమి?= ఏల లెక్కింపరు? సారె = మాటిమాటికిని; పరముఖోపనతవిజ్ఞానున్ = ఇతరులవలన సంపాదించిన విజ్ఞానము కలవానిని; జనకున్ = రాజర్షియగు జనకుని; అలం. శ్లిష్టోపమ.

చ. మునిజనభాగధేయమగు మోక్షముపక్షము లేక పల్క నీ
వనఘవిచార! సారె గొనియాడెదు బూడిదబొట్టువోని యీ
చెనఁటిగృహస్థధర్మ మది; చిమ్మెటసింగమె? గాజు రత్నమే?
కనకశలాటుకాధమము కల్పఫలంబె? చలంబు లేటికిన్? 223

టీక. ముని.....భాగధేయము = మునులపాటి సంపద; మోక్షముపక్షము = మోక్షము వైపు - మోక్షమునందలి అభిమానము; అనఘవిచార! = నిర్మలమగు ఆలోచన కల మునీ! బూడిద బొట్టువోని = బూడిదబొట్టువలె ఱుణికమయిన; చెనఁటి = పాడయిన; కనక.....ధమము = ఉమ్మెత్త కాయ; కల్పఫలంబె! = కల్పవృక్షపుఫలమా? చలంబులు = మాత్సర్యములు; ఏటికిన్? = ఎందుకు? [నా తపోనియతిఁజూచి నీవు అసూయపడి, యిట్లు పల్కుచున్నావనుట! అలం. ఉపమ, నిదర్శన.

ఉ. సంపదచేతఁగాని కొనసాగవు సువ్వె గృహస్థధర్మముల్;
సంపద పూర్వజన్మవికసత్సుకృతంబునఁగాని చేర; దా
సంపద చేరియున్ [6]మదవశంవదుఁజేయు మహత్తునేనియున్;
జంపకు నన్ను [7]గన్నుసిమి, చంపుఁడు ముంపుఁడు బోధగాధలన్. 224

---

1. చ. పరిస్పంద. 2. క. వైకొను. చ. వైకొను. 3. క. గూఢ. చ. రూఢ. 4. క. నెట్లు. చ. టెట్లు. 5. చ. లేమి. 6. క. స్మర. చ. మద. 7. చ. న్నుమిసి.

టీక. పూర్వ.....సుకృతంబునఁగాని=వెనుకటి పుట్టుకలో చేసికొనిన పుణ్యములవలనఁగాని; చేరదు = కలుగదు; చేరియుఁ=వచ్చినను; మదవశంవదుఁ = గర్వమునకు లొంగినవానిని-అహంకార పూరితుని; చంపుడు, ముంపుడుబోధగాథలఁ=ముంచివేయునట్టి చచ్చుబోధనల కథలతో; కన్నుసిమి= కన్ను పులిమి - కన్నుగప్పి- మోసపుచ్చి; నన్ను, చంపకు=బాధపెట్టకుము. అలం. కారణమాల.

శా. కందర్పాస్త్రములంచు నంచితతటిత్కాండంబులంచుఁ సుధా
మందస్యందములంచుఁ [1]గాంచనలతామత్తల్లులంచుఁ నుధీ
బృందంబుల్ ధ్వనినిందలం దెగడు నీ బింబోష్ఠులందెల్ల నా
నందాభాసమె కాక భాసితచిదానందంబు పెంపొందునే? 225

టీక. కందర్పాస్త్రములు=మన్మథుని బాణములు; అంచితతటిత్కాండంబులు=ఒప్పిదమైన మెఱుపుల గుంపులు; సుధామందస్యందములు=ఎడతెగని అమృతప్రవాహములయినవి; కాంచనలతామత్తల్లులు= శ్రేష్ఠమైన సంపెంగతీగలు; [మత్తల్లికాశబ్దమును తెలుఁగుకవులు 'మత్తల్లి'గా వాడుట కలదు. ఈకవి = 'మత్తల్లి'గా కూడ వాడుచున్నాఁడు.] సుధీబృందంబుల్=విద్వాంసుల సమూహములు; ధ్వనినిందలఁ = వ్యంగ్యరూపమున నిందించు వ్యాజస్తుతులచే; తెగడు=నిందించునట్టి; ఈ బింబోష్ఠులందుఁ, ఎల్లఁ=దొండపండువంటి పెదవి గల యీ స్త్రీలయెడ; ఆనందాభాసమె=ఆనందమువలె కనఁబడునదే; భాసితచిదానందంబు = ప్రకాశించు చిద్రూపమగు బ్రహ్మానందము; పెంపొందునే? = అతిశయించునా? - కలుగునా? పండితుల వ్యాజస్తుతి నిట్లు గ్రహింపనగును - కందర్పాస్త్రములు సుకుమారమైనవని స్తుతి; కాని యవి అత్యల్పకాలమున వాఁడిపోవునని (పూవులుఁ బోవున) నింద గమ్యము; తటిత్కాండంబులు అందమైనవని స్తుతి; అవి క్షణికములని నింద; సుధాస్యందములు మధురములగునవని స్తుతి; చంద్రునివలె ననియు క్షీణించునవని నింద వ్యంగ్యము; కాంచనలత లింపైనవని స్తుతి; తీగలు తెగునని గాని, అచిరకాలమున ఎండునని గాని నింద ధ్వని, అలం. ఉపమ, రూపకము.

చ. కురులసిరుల్ మెఱుంగుఁజనుగుబ్బల నిబ్బరముల్ మొగంబువి
స్ఫురణము లింద్రనీలమణిభూధరశృంగకురంగలాంఛనా
దరవశదృష్టిఁ జూచెదవు తాపసవంశవతంస! తజ్జరా
భరమున వచ్చు తెల్వుఁ, బడుపాటు వళీవలనంబు నుండఁగన్. 226

టీక. కురుల సిరుల్ = కుంతలముల అందములు; నిబ్బరముల్ = బిగువులు; మొగంబు విస్ఫురణములు = ముఖప్రకాశములు; ఇంద్ర.....దృష్టిఁ = ఇంద్రనీలమాణిక్యములు, పర్వతశృంగములు, చంద్రులు అను మర్యాదకు లొంగిన చూపుతో; [ఇచట క్రమముగా - కురులు, కుచములు, ముఖములు మోదివానితో పోల్పఁబడినవి.] తాపసవంశవతంస !=మునివంశమున పుట్టిన ఉత్తముఁడా ! తజ్జరాభరమునఁ = వాని మసలితనమున; పడుపాటు = వ్రేలఁబడుట; వళీవలనంబుఁ = (ముఖము) ముడతలుపడుటయును; ['కడుపుమోది ముడతల చుట్టుకోలు' అని పూర్వటీక. ఇది అసంగతము]. అలం. క్రమము, ఉపమ.

క. కుల మొల్ల గోత్ర మొల్లఁ, గలకంఠుల నొల్ల నొల్లఁ గలుములు బాధా
నలహుతదుర్భవబాధా, నలమతినై కందు నొకధనముచే ననుచున్. 227

టీక. ఒల్లఁ = ఇష్టపడను; గోత్రము=వంశము; కలకంఠులఁ = స్త్రీలను; కలుములు = సంపదలు; బాధా.....మతినై - బాధానలహుత=నిషేధము అను అగ్నిచే దగ్ధముచేయఁబడిన; దుర్భవ బాధానలమతినై =చెడ్డదైన సంసారముయొక్క బాధలను జీర్ణింపఁజేయు బుద్ధికలవాఁడనయి. ధనముచేఁ = తపశ్శక్తిచే; కందుఁ =చూచెదను-పరతత్త్వమునను.

---

1. క. కాంచన.

క. [1]ఒకటికిఁ బదియుఁ బదింటికి, నొకనూఱునుగాఁగఁ దనదుయుక్తులకుఁ జలిం
పక [2]నొడువు వడువుదృఢని, ష్ఠకు నలరియుఁ బలుకుఁ గపటసంయమి కినుకన్.

టీక. నొడువు = జబాబిచ్చు; వడువుదృఢనిష్ఠకున్ = ఆబ్రహ్మచారియొక్క గొప్ప పట్టుదలకు; అలరియున్ = సంతోషించియున్నను; కపటసంయమి = మాయామునిపై; కినుకన్ = కోపముతో.

సీ. పందకుఁ బోటు లోభగ్రస్తునకు నీఁగి బోయకుఁ గరుణ నపుంసకునకు
నంగనాసుఖము నెఱింగించు లెఱుగయ్యె నాబుద్ధి నీయందు నాటకునికి;
నెటులైనఁగమ్ము నీ; విదివోలు నిది [3]వోల దనిదెల్ప దెలియునే యసదుఁ బొడువ?
నిమ్నాభిముఖమైన నీటి నెవ్వాఁడోపు త్రిప్పి [4]యొప్పగుచోటఁ దిరుగఁజేయ?
తే. నలమి గుడి మ్రింగువానికిఁ దలుపు లప్ప
డములు కాకుండునే? యగస్త్యమునిపనుపు
మీఱి యూర కిగుర్పున మిన్నుముట్టు
నింతమేటికి నామాట యెంతపాటి? 229

టీక, పోటు = యుద్ధము; ఈఁగి = త్యాగము; బోయకున్ = కిరాతునకు; అంగనాసుఖము = స్త్రీలపొందువలని సుఖము; అసదుఁబొడువ = నీచుఁడైన దుష్టుఁడు; నిమ్నాభిముఖము = పల్లమునకు ప్రవహించునది; అలమి = ఆక్రమించి; పనుపు=ఆజ్ఞ; ఇగుర్పునన్ = చిగురునందే - పసితనమునన్నే; ఇంత మేటికిన్ = ఇట్టి గొప్పవానికి. అలం. లోకోక్తి, నిదర్శన, వ్యాజస్తుతి.

ఉ. వ్యాససుతాదులం దలఁచి వాసికి మంగలకత్తి మ్రింగె దా
సాసల నట్లు చాచె దడె యందనిపంటికి; బొండెతోనె కై
లాసముఁజేరఁజూచెదు; చలం బదియేమి ఫలం? బటంచు నా
భూసురుఁ డీసు వెంచి మునిపుత్రకుఁ బాసి తొలంగి వెండియున్. 230

టీక. వ్యాససుతాదులన్ = శుకుఁడు మున్నగువారిని; వాసికిన్ = మెప్పునకు; ఆసాసలన్ = పేరాసలతో; అందనిపంటికిన్ = అందని పండునకు ('పండు'పై ఉపవిభక్తిముగా వాడఁబడినది); అట్లు చాచెదు = మెడ యెత్తెదవు; చలంబు=పట్టుదల; భూసురుఁడు = బ్రాహ్మణుఁడు; ఈసు, వెంచి = కోపము రెట్టించి.

తే. కామధేనుముఖంబునఁ గార్యసిద్ధిఁ
[6]బడయ నూహించి మాయలుపన్ని చనియె;
వినుమునిశ్రేష్ఠ! తపముఁ గావించువారిఁ
గనినఁ దలయేర్చుఁగాదె యాఖండలునకు. 231

టీక. కామధేనుముఖంబునన్ = కామధేనుమూలమున; ఆఖండలునకున్ = ఇంద్రునకు; తల, యేర్చుఁగాదె! = తల నొచ్చునుగదా!

సీ. ఉద్యద్దుస్థానసముద్యోగమాత్రావశిష్టచేతస్సార దష్టదర్భ
కృతికృదుగ్రథ్వాంక్షతతినివారణవిధాత్వరమాణవాలాగ్రదంశపిహిత
నాదృతాథశ్శయనారంభవిస్రంభగళగకంబళాభోగఁ గాతరాక్షీ
నేకపార్శ్వస్థితిస్వీకార నిర్భగ్న[7]చరమోరుకరశల్య సాంద్రబాష్ప

---

1. చ. ఒకటిం. 2. చ. నుడువు. 3. చ. వల. 4. చ. యొప్పటి. 5. క. పనుపు. చ. పలుకు.
6. శ. ర. లుండ. 7. చ. భరమోరుకరశల్యబాష్పసాంద్ర.

తే. దుగ్ధసేవాసమయబోధముగ్ధవత్స,పీడితాపీనపర్యంతఁ బృథులదామ
వేష్టితగ్రీవ నఁట చూచె విప్రుఁ డొక్క,యర్జుని నిజోటజప్రఘూణాంతరమున.

టీక. ఉద్య.....స్సారక్ - ఉద్యత్ = కలుగుచున్న; ఉత్థానసముద్యోగమాత్ర = లేచుట కైన ప్రయత్నమునకుమాత్రమునకుఁదగి అవశిష్ట = మిగిలిన; చేతస్సారక్ = మనోబలము కల దానిని - అనఁగా అది మనోబలముచేతనే లేవఁబ్రయత్నించుఁగాని, శరీరశక్తిలేదని భావము. దష్ట దర్భక్ = కొఱికఁబడిన దర్భగడ్డి కలదానిని - దానిని నమలుటకును దానికి శక్తి లేదనుట. క్షతి... వాలాగ్రక్ - క్షతికృత్ = గాయపఱచుచున్న; ఉగ్రధ్వాంక్షతతి = భయంకరములగు కాకుల గుంపును; నివారణవిధా = అడ్డుకొను పనియందు; త్వరమాణ = తొందరపడుచున్న; వాలాగ్రక్ = తోఁకచివఱిభాగము కలదానిని; దంశపిహితక్ = అడవియాఁగలచే కప్పఁబడినదానిని - అడవియాఁగలు దట్టముగా ముసురుకొన్నదానిని; ఆదృతా.....భోగక్ - ఆదృత = ఆదరింపఁబడి; అధశ్శయనారంభ= నేల పండుకొనుటకు ముందు; విస్రంభ = స్వేచ్ఛగా నున్న; గళకంబళాభోగక్ = గంగడోలుయొక్క ఒప్పగలది - ఆ గోవు పండుకొనుటకుఁ బ్రారంభించినపుడు దానిగంగడోలు ఒప్పిదము తేఁటపడుననుట. శాతరాక్షిక్ = బెదరుకన్నులు కలదానిని; ఏక.....శల్యక్ - ఏకపార్శ్వస్థితిస్వీకార = ఒక్క ప్రక్కనే పండుకొనుటచేత; నిర్భగ్నచరమోరుకరశల్యక్ = విరిగిన క్రీదొడ కల్గునట్లుచేయు ఎముకలు కలదానిని; సాంద్రబాష్పక్ = ఎక్కువగా కన్నీరు విడుచుదానిని; దుగ్ధ.....పర్యంతక్ - దుగ్ధ సేవాసమయబోధ = పాలు త్రాగెడి సమయమును తెలియఁజేయు; ముగ్ధవత్స = చిన్నదూడచే; పీడిత=బాధింపఁబడిన; ఆపీనపర్యంతక్ = పొదుగుమూలభాగము కలదానిని;; పృథుల.....గ్రీవక్ = పెద్దత్రాటితోఁ గట్టఁబడిన మెడ కలదానిని; అర్జునిక్ = ఆవును; నిజోట.....రమునక్ = తన పర్ణశాలయొక్క ముంగిటియందు; విప్రుఁడు; చూచెన్. అలం. స్వభావోక్తి.

క. చూచి యిది యల్ల మొన్నటి,వాచంయమువేల్మిగిడ్డివడు వొందెడు నీ
నైచికికి నెట్లొకో యీ,సీచత వాటిల్లె నిన్న నేఁటనె యనుచున్. 233

టీక. వాంచయమువేల్మిగిడ్డివడువు = మునియొక్క హోమధేనువురీతిని; నైచికికిక్ =ఆవునకు; నిన్ననేఁటనె = ఇంత తక్కువకాలమునందే.

చ. మతిఁ గృపక్రమ్మ బాడబకుమార[1]శిఖామణి యుద్ధరించె భూ
పతితఁ దపస్విరోహిణి నపాయపరంపరఁ బాచి సాఁకి యూ
ర్జితబలఁజేయఁగాఁ దలఁచి శిష్టహితక్ గలికాలజాత దుఃస్థితఁ బడు ధర్మదేవత శతచ్ఛలోచనుఁ డెత్తుకైవడిన్. 234

టీక. క్రమ్మక్ = వ్యాపింపఁగా - కలుగఁగా; బాడబ.....మణి = ఉత్తముఁడగు బ్రాహ్మణ పుత్రుఁడు - అయ్యతుఁడు; భూపతితక్ = భూమిపై పడిపోయినదానిని; తపస్విరోహిణిక్ = మునిధేనువును; పాఁచి = తప్పించి; సాకి = పెంచి; ఊర్జితబలక్ = సంపాదించిన బలముకలదానిని; శిష్టహితక్ = శిష్టులకు మేలగుదానిని; కలి.....దుఃస్థితక్, పడు = కలికాలమునందు కలిగిన హీనదశయందు పడియున్న; ధర్మదేవతక్; శతచ్ఛదలోచనుఁడు = పద్మాక్షుఁడు - విష్ణువు; ఎత్తుకైవడిక్ = ఉద్ధరించిన విధమున; ఉద్ధరించెక్ = లేవనెత్తెను. అలం. ఉపమ.

క. [2]పడఁబడఁబాఱుచు గడగడ, వడఁకుచు మొదవింత నిలిచె వనజాక్షుఁడు ముఁ
దెడలింపఁగ [3]జడనిధి వెలు,వడి యించుక దెలియు పుడమిపడఁతియుఁ బోలెన్.

---

1. క. శిరో. చ. శిఖా. 2. శ. ర. బడబడ. 3. క. జల. చ. జడ. 4. చ. వనిత.

టీక. పడఁబడక = పడఁబరమని - (అనుకరణము) పాఱుమక = పేడవేయుచు; మొనవు= ఆవు; ఇంత = కొంచెము; జడనిధి, వెలువడి = సముద్రములోనుండి బయటికి వచ్చి; ఇంచుక = కొంచెము; తెలియు = గోచరమగు; పుడమిపడఁతియుఁబోలెఁ = భూదేవివలె. అలం. ఉపమ.

చ. పదములకొంకువోఁ[1]బిసికి [2]ప్రక్కలస్రుక్కెడలించి దంశవం
శదమునవృత్తి నింపొసఁగి [3]సాస్నునఖంబుల దువ్వి నెత్తురుల్
చిదికెడు[4]గంట్ల భూరజముఁ చిల్క ముఖస్థతృణంబు ద్రోచి య
మ్మొదవు మృదుక్రియఁ నడపి ముంగిటఁ బందిటిరాటఁ గట్టుచున్. 236

టీక. పదములఁక = కాళ్లను; కొంకు = దడ; పోఁక = పోవునట్లుగా; విసికి = పట్టి-సరిచేసి; ప్రక్కలస్రుక్కు = పార్శ్వభాగములమడుతను; ఎడలించి = పోఁగొట్టి; దంశవంశదమనవృత్తిఁ = అడవియాఁగలగుంపును అణఁచు పనిచే; ఇంపొసఁగి = సంతోషమునుగూర్చి; నఖంబులఁ = గోళ్లచే; సాస్ను, దువ్వి=గంగడోలు, దువ్వి; చిదికెడు=రక్తముచిమ్మునట్టి; గంట్లఁ=గాయములందు; భూరజము= దుమ్ము; చిల్కఁ = చల్లి; ముఖస్థతృణంబుఁ = నోటిలోనున్న గడ్డిపఱకను; ద్రోచి = లోనికి చొప్పించి.

క. చేతోజహయచ్ఛాయా,పాతాసహమైన మంచి పచ్చికయు విని
ర్ధౌతకలధౌతదండవి,భాతులితజలంబులం దపసి ప్రియ [5]మెసఁగన్. 237

టీక. చేతోజ.....సహము = మన్మథుని వాహనమగు చిలుకయొక్క కాంతి సంభవించు టనుకూడ సహింపనిని - అనఁగా చిలుకవన్నెకన్నమిన్నయగు రంగుకలది; వినిర్ధౌత.....జలంబులఁ = కడుగఁబడిన వెండి కడ్డీవలె ప్రకాశించు స్వచ్ఛజలములచేతను; ప్రియము = ఇష్టము; ఎసఁగఁ = కలుగఁగా.

సీ. పడఁబడ నెత్తఁబాల్పడియున్కి నాసనా[6]భ్యాసనైపుణ[7]శక్తి పట్టుఁదలె
నులపాంకురము లేర్పి యులుపవట్టెడుపూన్కిఁ గుశపల్లవాహృతి కుంటువడియె
సడలంగ మెడరజ్జుఁ గడువడి నిడుతమి నక్షసూత్రావృత్తి యవలఁ జనియెఁ
బొల[8]యూడ్పితినుటకుఁ బొలయుపుల్లులఁబోవనదలించుహుంకృతిఁ బెదరె మంత్ర
తే. మాసలన్నియు మొదలంటఁ గోసియున్న,గోఁచికట్టున కటువంటి గొడవ గడవ
రాక మెడఁజుట్టుకొనియె; నూరక యకార్య్య,కరణశీలుర కెప్పాటఁ గలదె సుఖము?

టీక. పడఁబడక = పడిపోఁగా, పడిపోఁగా; ఎత్తక, పాల్పడియున్కిక = ఎత్తుటకు సిద్ధముగా నుండు కారణమున; ఉలపాంకురములు = గడ్డిపోఁచలు; ఉలపవట్టెడుపూన్కిక = కానుక ఇచ్చు - తినిపించు పట్టుదలతో; కుశపల్లవాహృతి = చిగురుదర్భలను (హోమార్థము) తెచ్చుట; కుంటువడియెక్ = కొఱవడెను; సడలంగక = జాఱిపోఁగా; రజ్జుక = త్రాటిని; తమిక = కూరిమితో; అక్షసూత్రావృత్తి = జపమాలను త్రిప్పుట; పొల=మాంసమును; పొలయు = తిరుగుచున్న; పుల్లులక = పక్షులను; పోవక =పోవుటకు; అదలించు హుంకృతిక = బెదరించు హుంకారమున; గోఁచికట్టునకుక = బ్రహ్మచారికి; గొడవ = లంపటము; అకార్య్యకరణశీలురకుక = చెడ్డపనిని చేయఁదలఁచినవారికి. అలం. అర్థాంతరన్యాసము.

---

1. క. బసికి. చ. బిసికి. 2. క. ప్రక్కు. చ. ప్రక్క. 3. శ. ర. సాస్ర. 4. క. గండ్ల. శ. ర. సూర్య. గంట్ల. 5. చ. మొసఁగన్. 6. క. భ్యాస. చ. భ్యాస. 7. చ. వృత్తి. 8. శ. ర. యాడ్పి.

చ. విబుధతపోధనేంద్ర! విను వేయి విధంబుల నాతఁ డేదనే
చి బలవిభేదినైచికి విశృంఖలమై ఖలమైత్రిఁ బోలె వే
గబలవిహీనతార్తి యుడుగం గడుఁగ్రొవ్వున నివ్వటిల్లి బీ
ద బలిసి బండికాఁడగు విధంబునఁ ద్రిమ్మరు నమ్మహాటవిన్. 239

టీక. విబుధతపోధనేంద్ర! = దేవమునీ! నారదా! ఏదన్ = పోషింపఁగా; ఏచి = బలిసి; బలవిభేదినైచికి = ఇంద్రునియావు - కామధేనువు; విశృంఖలమై = అడ్డులేనిదై; ఖలమైత్రిఁబోలెన్ = చెడ్డవానితోడి స్నేహమువలె; బలవిహీనతార్తి = బలము లేనందునఁ గల్గు బాధ; ఉడుగన్ = తొలఁగఁగా; నివ్వటిల్లి = విజృంభించి; త్రిమ్మఱున్ = తిరుగును. అలం. ఉపమ.

ఉ. గుండువలెన్ బలీయమగుఁ గోడియతోడఁ జరింప నారఁగాఁ
బండిన బల్సువంటి [1]పస భాసిలు మైసిరి చూడ్కి కెంతయున్
బండు వొనర్ప నల్పగతి పాల జనింప సమాంస[2]మీనకున్
వెండియు నిల్చెఁ జూ లుదధివీచి మణిఘృణి [3]చొచ్చుచాడ్పునన్. 240

టీక. బలీయము = బలముకలది; కోడియతోడన్ = కోడెతో - ఎద్దుతో; బల్సువంటిపస= బలుసుకాంతివంటి కాంతి; మైసిరి = శరీరశోభ; చూడ్కిన్ = చూపునకు పాలన్ = పాలవిషయమున; అల్పగతి = తక్కువఁదనము - తగ్గిపోవుట, జనింపన్ = కలుగఁగా; సమాంసమీనకున్ = ప్రతి వత్సరము ఈనునట్టి యీ ఆవునకు; ఉదధివీచిన్ = సముద్రపుటలను; మణీఘృణి = మణులకాంతి; చొచ్చుచాడ్పునన్ = ప్రవేశించురీతిని. వెండియున్; చూలు = గర్భము; నిల్చెన్. అలం. ఉపమ.

తే. వత్సయుతయు గర్భవతియునై మాహేయి, పతివ్రతంబు నణఁప వార్చియుండెఁ
[4]గంబుగర్భతర్ణకయు జరద్గర్భయు, నైనయసురఁ జెఱుపుటావుఁబోలె. 241

టీక. వత్సయుతయున్ = దూడతోఁగూడియున్నదియు; మాహేయి = ఆవు; పతివ్రతంబున్ = యజమానుని (అయంతుని తపోనియమమును; అణఁపన్ = నశింపఁజేయుటకు; వార్చి = ఎదురుచూచి; కంబుగర్భతర్ణకయున్ = శంఖమువంటి కడుపుగల దూడ గలదియు; జరద్గర్భయున్ = నిండుచూలాలును; అసురుఁ జెఱుపుటావుఁబోలెన్ = కామధేనువువలె.

క. లోచనవికృతి ముకురమున, గోచరమగు పగిదిఁ గపటగోచరితము దన్
మోచిన వాచంయమసుతుఁ, డేచిన నెవ్వగలఁ బొగిలి యి ట్లూహించెన్. 242

టీక. లోచనవికృతి = కన్నుల వికారము; ముకురమునన్ = అద్దమునందు; గోచరము, అగు పగిదిన్ = కనబడునట్లు; తన్, మోచినన్ = తనకు నాటగా; వాచంయమసుతుఁడు = మునికుమారుఁడు; ఏచిన = బాధించిన; నెవ్వగలన్ = ఎక్కువవిచారములచే; పొగిలి = దుఃఖించి; ఊహించెన్ = తలఁచెను.

సీ. వత్సనాభీ [6]గంధవహమయ్యె నీయావుపై గాలి నీవారపాకములకుఁ
గఠినకుద్దాలవక్త్రములయ్యె నీజన్నెమునుడెక్క లక్కందమూలములకుఁ
జటులదవానలచ్ఛట[7]లయ్యె నీగిడ్డికటుజిహ్వా బర్హ్మార్ని కాయములకు
నారణోచ్చారణోద్ధతులయ్యె నీతొట్టుకంఠహుంకృతు లేణగర్భిణులకు

---

1. క. పసి. చ. పస. 2. చ. నీనకున్. 3. చ. వొల్చు. 4. క. గంజ. చ. గంబు. 5. క. యసురు. చ. యసుర. 6. శ. ర. గంధవహుఁడయ్యె. 7. క. యయ్యె. చ. లయ్యె.

తే. నాకు మొగమోడి యాఁగా దనరు తపస్వి, లేల యీ మైల పూయక దూల? దీని
వత్సయుతముగ [1]నివ్వనీవాటమునకు, లాడిగావింతు నంతఁ దొలంగు దూఱు.

టీక. ఈ యావుపైగాలి = ఈ యావుపైనుండి వీచుగాలి; నీవారపాకములకుఁ = నెవ్వరి ధాన్యపు పంటలకు; వత్సనాభీగంధవహము = వసనాభి యను విషపు గాలి; అయ్యెఁ; విషపుగాలి వలె ఈ యావును ఆ పంటను నశింపఁజేయఁచున్నదని భావము. ఈ జన్నెమునుడెక్కలు = ఈ యావుముంగాళ్ల గిట్టలు; కఠినకుద్దాలవక్త్రములు = వాఁడియైన గునపముల చివఱిభాగములు - అగ్రభాగములు; ఈ గిడ్డికటుజిహ్వ = ఈ యావుయొక్క గఱుకునాలుక; బర్హ్మార్నికాయములకుఁ = కుశవనమునకు; చటులదవానలచ్ఛట = భయంకరమైన దావాగ్నిజ్వాల; ఈ తొట్టుకంతహుంకృతులు = ఈయావుయొక్క భయంకరములైన యఱుపులు; ఏణగర్భిణులకుఁ = గర్భముతోనున్న యాఁడులేళ్లకు; ఆరణోచ్చారణోద్ధతులు = గర్భస్రావమును గలిగించు మంత్రోచ్చారణముయొక్క పెద్దదెబ్బ; మొగమోడి = మోమోటమిపడి; ఔఁగాదు, అనరు = మాఱుమాటాడరు; మైల = ముఱికి; దూల, ఏల? = దురద యెందుకు? - ఈ పనికిమాలిన చిత్తక్షోభ నా కేల? యని భావము; ఈ వనీవాటమునకుఁ = ఈ యడవి గుంపునకు; లాడి, గావింతుఁ = బలిగా చేసెదను; అంతఁ = పిదప; దూఱు = నింద; తొలంగుఁ = పోవును. (ఇతరులవలన నిందింపఁబడ నక్కఱలేదు.) అలం. రూపకము.

ఉ. దండమె దీనివాలధి? సుధానిభవాఃకరకంబె దీని యా
కుండపొదుంగు? దీనిముకుఁ గ్రోళ్ళులు భూమిబిలాంతరంబులే?
[3]ఖండపటంబె దీనిమెడకంబళ? మంచుఁ దృజించె రోసి య
[4]కొండొక బ్రహ్మచారి మది గూకులుఁ బత్తులునై యసద్గతిన్. 244

టీక. దీనివాలధి = దీనితోఁక; దండమె = యోగుల చేతి దండమగునా? సుధా.....కరకంబె = అమృతసమానమగు నీటి కమండలువు అగునా? ముకుఁగ్రోళ్ళులు=నాసారంధ్రములు; భూమిబిలాంతరంబులే? = బొరియల లోపలి భాగములగునా? మెడకంబళము = గంగడోలు; ఖండపటంబె = గుడ్డముక్కయా? . గోఁచిపేలికయా? అంచుఁ =అని పలుకుచు - నా దండ, కమండలాదులను విడిచి, దీనింగాపాడ నాకేమిపని యని తలఁచుచు; రోసి=ఏవగించి; అకొండొకబ్రహ్మచారి=ఆ చిన్నవడువు; కూకులుపత్తులునై=మిక్కిలి కలఁతపడి; అసద్గతిఁ =చెడ్డతనమున; త్యజించెఁ =విడిచెను; అలం. వక్రోక్తి.

తే. క్రేపు వాపోవఁబట్టి లంకియకుఁ దార్చి, తోలవియఁగొట్టి మెడ నొక్కతుండుగట్టి
గిడ్డి వెడలించెఁ దలత్రాడు కేలఁదొట్టి, మారి వెడలించువడువున మాణవకుఁడు.

టీక. క్రేపు = దూడ; వాపోవఁ = అరవఁగా, లంకియకుఁ, తార్చి = (ఆవుతో) లంకె వేసి; తోలు, అవియఁ = పైచర్మము, ఊడునట్లుగా; ఒక్కతుండు = ఒక్క టొంపము (మెడలో కట్టు లావుపాటికట్ట); తలత్రాడు = తలకుఁగట్టిన త్రాటిని; కేలఁ, తొట్టి = చేతితో పట్టుకొని; మారి, వెడలించువడువునఁ = మళ్ళాచిని తరిమివేయురీతిని; మాణవకుఁడు = బ్రహ్మచారి; గిడ్డిఁ = గోవును; వెడలించెన్. అలం. ఉపమ, స్వభావోక్తి.

క. ఆధేనువు తత్కృతబహు, బాధల సక్రోధ యగుచుఁ బరతత్త్వసము
ద్బోధకబోధకలితుఁడగు, వాధూల[6]మునీంద్రుఁ డుండు వనమునఁ బడియెన్.246

టీక. తత్.....బాధలఁ = వానిచే పెట్టఁబడిన పెక్కు బాధలవలన; సక్రోధ = కోపముతోఁగూడినది; పర.....కలితుఁడు=పరమాత్మతత్త్వమును బోధించు జ్ఞానముచే ప్రకాశించువాఁడు.

---

1. క. నీవనీ. శ. ర. నివ్వనీ. 2. చ. గోళులు. 3. చ. ఖండ. 4. చ. కొండక. 5. చ. జుట్టి.
6. క. యతీం. చ. మునీం.

క. పులియున్నపొదరు మొసలికి, నెలవగు బలు[1]మడువు ద్రాఁచు నిల్చిన వల్మీ
బిల మున నమ్మునివన మె,వ్వ్వలనం జొరఁజనదు వాసవప్రభృతులకున్. 247

టీక. పొదరు = పొద; నెలవు = నివాసము; బలుమడువు = పెద్దకొలను; వల్మీబిలము=పుట్ట రంధ్రము; ఎవ్వలనక = ఏ విధమునైనను; వాసవప్రభృతులకుక = ఇంద్రాదులకును; చొరఁజనదు = ప్రవేశింపరాదు. అలం. రూపకము.

శా. ఆ మాయాగవి[2] మట్టె నట్టడవిలో నత్యుద్ధతిక రేపి మ
ధ్యేమార్గంబున నభ్రగర్భితసురాద్రింబోలి వల్మీకరే
ఖామగ్నాకృతి నున్న యున్నతతపఃకౌశల్య[4]కల్యక గత
వ్యామోహుక జిరజీవి దేవతులితుక వాధూలవాచంయమున్. 243

టీక. ఆ మాయాగవి = ఆ కపటగోవు; రేపి = విజృంభించి; మధ్యేమార్గంబుక = దారి నడుమ; అభ్రగర్భితసురాద్రింబోలి = మేఘములతో కూడిన మేరుపర్వతమువలె; వల్మీకరేఖామగ్నాకృతిక = పుట్టతోఁగూడి దట్టమైన చెట్లగుంపులో మునిఁగిన ఆకారముతో; [పుట్ట మేఘమువలెను, మునిమేరువువలెను ఉన్నట్లు పోల్పఁబడినది.] ఉన్నత.....కల్యక = గొప్పతపస్సు నేర్పున ఆఱితేఱిన వానిని; గతవ్యామోహానుక = నశించిన అజ్ఞానము కలవానిని; దేవతులితుక = దేవసమానుని, వాధూలయముక; మట్టెక. అలం. ఉపమ, పరికరవాచము.

ఉ. మట్టిన బిట్టు మిట్టిపడి మౌని సమఃస్థితుఁడయ్యె మేనిపైఁ
[5]బెట్టినపుట్ట నెట్టవిసి బీఁటలువాఱ శ్రవశ్శకుంతముల్
చట్టుపలెత్తి ముందఱికి సాఁగఁదలంప జటాచ్ఛటాచ్ఛవిక
ద్రుక్తెలుకట్టి నిద్రలు మరుద్భగధీశకులంబు మేల్కనన్. 249

టీక. బిట్టు, మిట్టిపడి = శీఘ్రముగా ఎగిరిపడి; పెట్టిన = ఏర్పడిన; పుట్టనెట్టు = పుట్టచోటు - అవిసి = పగిలి; శ్రవశ్శకుంతముల్ = చెవులపైనుండు పిట్టలు; చట్టుపలు = రెక్క-లు; జటాచ్ఛటాచ్ఛవిక = జడలగుంపులకాంతితో; త్రుక్తెలు, కట్టి = గుమికూడి; నిద్రలు = నిద్రించునట్టి; మరుద్భగధీశకులంబు = పాముల గుంపు.

మ. కసవుందీవలు దావపావకశిఖౌఘుంబుల్ ప్రకాశింప వె
క్కసమై తోఁచిన కొండచందమున దీర్ఘశ్మశ్రుచంచచ్ఛటా
విసరక్రోధరసోగ్రమూర్తి యగుచుక వృద్ధవ్రతిశ్రేష్ఠుఁ డా
త్మసమీపస్థితు హస్తముక్తసురభిక దద్వర్ణి[6] నీక్షించుచున్. 250

టీక. కసవుందీవలు = గడ్డితీగలును, దావ.....ఘుంబుల్ = కార్చిచ్చుయొక్క మండల గుంపులును; వెక్కసమై = అధికమయి; దీర్ఘ.....మూర్తి = నిడుపాటి గడ్డము, మీసములతో చలించు కాంతిసమూహము గల కోపముచే భయంకరస్వరూపుఁడు; వృద్ధవ్రతిశ్రేష్ఠుఁడు = గొప్ప ముసలిముని - వాధూలుఁడు; ఆత్మసమీపస్థితుక = తనకుదగ్గఱగా నున్నవానిని; హస్తముక్తసురభిక = చేతితో విడుచుచున్న గోవుకలవానిని; తద్వర్ణిక = ఆ బ్రహ్మచారిని - అయుంతుని; ఈక్షించుచుక = చూచుచు - మీఁదిపద్యముతో అన్వయము. అలం. ఉపమ.

---

1. చ. మగడు. 2. చ. మాయావిని. 3. చ. బొల్చు. 4. క. శల్యుక. చ కల్యుక. 5. క పెట్టిన. సూర్య. బెట్టిన. 6. క. వీక్షిం. చ. నీక్షిం.

ఉ. ఓరి దురాత్మ! యోరి వినయోజ్ఝిత! యోరి మదాంధ! [1]యెందు నే
వారికిఁ జేరరాదు మనువారికి నీవన; వీవు చొచ్చి జం
భారికృతోపఘాతశతహార్యము కాని మదీయఘోరదు
ర్వారసమాధిగౌరవము వమ్ముగఁ జేసితి వాసురక్రియన్. 251

టీక. వినయోజ్ఝిత!=వినయమునుండి విడువఁబడినవాఁడా! - దుర్వినీతుఁడా! మనువారికిన్ = బ్రదుకఁదలఁచినవారికి; నావనము; చేరరాదు=సమీపింపనసాధ్యము; జంభారి.....హార్యము=ఇంద్రుని యొక్క శతసంఖ్యాకములగు బాధలచేతను నశింపఁజేయఁదగినది; ఆసురక్రియన్ = రాక్షసపద్ధతిని వమ్ముగన్ = వ్యర్థమైనదానినిగా; చేసితివి.

తే. వృద్ధుఁ బ్రణిధాననిర్మగ్ను బుద్ధిబలవి, హీను నన్నిట్లు చేసితిగాన నీవు
నిట్టిప్రాయంబు నీరూపు నీవిధంబు, నదటు నుడివోయి భేకంబ వగుమనవుడు.

టీక. ప్రణిధాననిర్మగ్నున్ = ధ్యానయోగమున మునిఁగినవానిని; ఇట్టి ప్రాయంబు=యీవయసము; ఈరూపు = ఈస్వరూపము; అదటున్ = గర్వమును; ఉడివోయి = పోయి; భేకంబవు=కప్పవు.

శా. ఆ పృథ్వీసురసూతి తత్పదసరోజాతమ్రుఁడై యిట్లనున్
'గోపాటోప మడంపుఁ డీరలిగినన్ గొండల్ వడున్ వారిధుల్
రూపేదున్ ధర ప్రయ్యె మిన్నొరగు మద్రూపంబునా నెంత? ని
ష్ఠాపద్వాసన! లెస్సఁగాఁ దెలిసి నన్ శాపాగ్నిచేఁ గ్రాఁపవే! 253

టీక. ఆ, పృథ్వీసురసూతి = ఆ బ్రాహ్మణపుత్రుఁడు - ఆయుతుఁడు; తత్పదసరోజాతమ్రుఁడై = ఆమునిపాదపద్మములపై వ్రాలినవాఁడై; ఈరు = మీరు; అలిగినన్ = కోపించినచో; వారిధుల్ = సముద్రములు; రూపు,ఏదున్ =నశించును; ధర=భూమి; ప్రయ్యెన్ =బద్దలగును; మద్రూపంబునాన్ = నా రూపనఁగా; నిష్ఠాపద్వాసన! = నిష్ఠయందు బ్రహ్మయైనవాఁడా! లెస్సగాన్, తెలిసి = బాగుగా గ్రహించి. క్రాఁపవే = కాల్చుము.

క. తలుఁగని లయశిఖివని నిను, నెలుఁగుదు వాధూలమునికులేశ! నిజముగా
నెఱిఁగి యెఱిఁగి తనయాపల, కొఱవిం గొని గోకఁ దివురు కుమతియుఁ గలఁడే?

టీక. లయశిఖివి = ప్రళయాగ్నివి; ఔదలన్ = తలను; కొఱవిఁగొని = కాలుచున్న కట్టెను తీసికొని - (దానితో) గోఁకన్, తివురు = గోఁకుటకు యత్నించునట్టి; కుమతియున్ = చెడ్డబుద్ధికల వాఁడును; కలఁడే? = ఉండునా? అలం. లోకోక్తి.

ఉ. ఉద్ధతిదక్కి యొక్కయెడ నూరకయుండఁగనీని కంధరా
బద్ధమహామహిం నీ కపిలఁ బాపఁదలంచితి; నొండులేదు; దీ
నోద్ధరణాతిసాంద్రకరుణోదధివీచిసమృద్ధి యైన నీ
బుద్ధికిఁ జేర్పఁగాఁ దగునె భూరిదవానలకీలఖేలమున్?' 255

టీక. ఉద్ధతి దక్కి = గర్వమును విడిచి - శాంతివహించి; ఉండఁగనీని = (నన్ను) ఉండనీయ నట్టి; కంధరాబద్ధమహామహిన్ = మెడలోఁగట్టుకొన్న పాము అగుదానిని; ఈ కపిలన్ = ఈ యీవును; దీనో.....సమృద్ధి = దీనులను రక్షించుటయందు మిక్కిలిపెద్దఁదగు కరుణాసముద్రముయొక్క యల లతో నిండినది; భూరి.....ఖేలమున్ = పెద్దకారుచిచ్చుమంటల విలాసమును, చేర్పఁగాఁదగునె? అలం. రూపకము.

---

1. చ. యిందు.

వ. అని మునితనయుండు ధేన్వాగమనాది తదుచ్చాటనాంతంబుగాఁ గల తన వృత్తాంతంబు విన్నవించుటయు, నూహించి యత్తెఱంగు చిత్తంబున యథార్థం బుగాఁ గనుంగొని. 256

టీక. తదుచ్చాటనాంతంబుగాఁ = దానిని తఱుముట తుదగా; అత్తెఱంగు = ఆ పద్ధతి - అయుతుఁడు చెప్పిన విధము.

మ. భ్రుకుటీభీషణఫాలభాగుఁడు తనుప్రోద్భూతఘుర్ణాంబు బిం
దుకుఁడుఁ బ్రస్ఫుటదోష్ఠపల్లవుఁడు చేతోభీతిక్పల్లోలతా
రకఘూర్ణన్నయనుండు గాక శమసారస్థేరుఁడయ్యెం దప
స్వికులగ్రామణి చిచ్చు చంద్రపొడవై చెన్నొందుచందంబునన్. 257

టీక. భ్రుకుటీ.....భాగుఁడు = బొమముడిచే భయంకరమైన నొసలు కలవాఁడు; తను .....దుకుఁడుఁ = శరీరమునుండి పెచ్చుగా పుట్టిన చెమటబిందువులు కలవాఁడును; ప్రస్ఫుటదోష్ఠ పల్లవుఁడు = కదలుచున్న చిగురువంటి పెదవికలవాఁడు; చేతో.....నయనుండు = మనస్సునకు బెదరు కల్గించు చలించు కనుపాపలతో తిరుగు కన్నులకలవాఁడు; తపస్వికులగ్రామణి=మునిశ్రేష్ఠుఁడు-వాధూలుఁడు; శమసారస్థేరుఁడు = శాంతరసముతోడి చిఱునవ్వు కలవాఁడు; చిచ్చు = అగ్ని; చంద్ర పొడవై=చందురీతిని (చల్లని)వై; చెన్నొందుచందంబునన్ = ప్రకాశించురీతిని; అయ్యెన్. అలం. ఉపమ.

క. సప్రణయుఁడగుచు మునిలో, కప్రవరుం [1]డావరించెఁ గనికరమున న
వ్విప్రకుమారుఁ; దృణాంచల, విప్రుషములుగావె! యననివిబుధాగ్రహముల్.

టీక. సప్రణయుఁడు=ప్రీతితో కూడుకొన్నవాడు; అవనిసుధాగ్రహముల్ = బ్రాహ్మణుల కోపములు; తృణాంచలవిప్రుషములు = గడ్డిపోచలచివఱి నీటిబిందువులు.

ఉ. ఆ వసుధామరప్రభవు నమ్ముని యిట్లను 'వత్స! విన్ము నా
భావపథంబునన్ నిను [2]నపాపునిగాఁ గను[3]గొంటి; నాగ్రహా
[4]వ్యావృతచిత్తవృత్తి నిటు లాడితి మీఁ దరయంగలేక; నా
[5]యా వచనంబుదప్ప [6]దనయం బెద మూర్ఖత నన్ను మోచుటన్. 259

టీక. ఆ, వసుధామరప్రభవున్ = ఆ బ్రాహ్మణపుత్రునిఁగూర్చి; నాభావపథంబునన్ = నా మనోమార్గమున; ఆగ్రహ.....వృత్తిన్ = కోపమునకు లొంగిన మనోవ్యాపారమున; మీఁదు, అర యంగలేక = ముందు చూడక; ఇటులు, ఆడితిన్ = ఇట్లు పల్కితిని; అనయంబు = ఎల్లపుడును; ఎదన్ = మనస్సులో; నన్ను మూర్ఖతమోచుటన్ = నన్ను అజ్ఞానము పొందుటచేత; ఆ వచనంబు = ఆ శాప వాక్యము; తప్పదు.

చ. వగవకుమన్న! దైవగతి వచ్చిన కీడు దలంచి నెమ్మదిన్
బొగులకుమన్న! కర్మములపోకకు భోగమె హేతువన్న! వి
శ్వగురుఁ [7]గరీంద్రవత్సలు దివానిశమున్ దలపోయుమన్న! మే
లగు హరిభక్తియుక్తులకు నాపదరాదుగదన్న యొన్నఁడున్. 260

---

1. చ. డుదరించె. 2. చ. పాత్రుని. 3. చ. దొంటి. 4. చ. వ్యాపిల. 5. చ. యీ. 6 చ. దనియికెడ. 7. క. గిరీంద్ర.

టీక. వగవకుము = విచారింపకుము; దైవగతిన్ = దైవవశమున; పొగులకుము = తపింపకుము; పోకకున్ = పోవుటకు - నశించుటకు; భోగమె = అనుభవించుటయే; హేతువు = కారణము; విశ్వగురున్ = లోకగురువును; కరీంద్రవత్సలున్ = గజేంద్రునిపై వాత్సల్యము కలవానిని; దివానిశమున్ = రాత్రింబగల్లు; తలపోయుము = ధ్యానింపుము. మేలు, అగున్ = శుభము కలుగును.

సీ. జలధరంబన నెద్ది? [1]పొలపంబు పుట్టించు నిల్లాలి మెఱుఁగుల మొల్లములకు
మున్నీరనఁగ నెద్ది? మొలచుట కావాల మాణిపూసలువోని యాత్మజులకు
నీడమ్రాఁ కన నెద్ది? నిలువ నీడై తోఁచు నాకట[2]నుండు ద్విజావళులకు
†దాఁపన నెద్ది? యాధార*మౌ దివిఁ బ్రాకు పితృనర్ఘ్యులకుఁ గుంటు[3]పిచ్చుకలకు
తే. నట్టి గృహమేధిధర్మంబునందు నీవు,గుత్సనేయుట నీరీతి [4]గొదవయొదవె
[5]నొప్పునది యొప్ప దనిపల్క నుద్ధతులకుఁ, గసరి పై వచ్చు ఱాళ్లపై గాలియైన.

టీక. ఇల్లాలి.....ములకున్ = భార్యయొక్క తఱుకు లను మెఱుపుల మొత్తమునకు; జలధరంబు, అనన్ = మేఘుమనునది; ఎద్ది = ఏ గృహాస్థత; పొలపంబు, పుట్టించున్ = ప్రకాశమును కలుగఁజేయుంనో; [ఇట 'పొలపము = వ్యాపనము; మొల్లములకున్ = ధనములకు' అను పూర్వటీక అననుగతము.] ఆణిపూసలువోని యాత్మజులకున్ = ఆణిముత్తెములవంటి కొడుకులకు; మున్నీరు, అనఁగన్ = సముద్రమనునది; ఎద్ది = ఏ గార్హస్థ్యము; మొలచుటకున్ = పుట్టుటకు; ఆవాలము = పాదు; [అగుచున్నదో] ద్విజావళులకున్ = పక్షులగుంపునకు, బ్రాహ్మణబృందమునకు; నీడమ్రాను, అనన్, ఎద్ది, నిలువనీడై; తోఁచున్ = కనఁబడునో; దివిఁబ్రాకు = ఆకాశమున కెగురు, స్వర్గమున కెక్కు; పితృదేవతలకున్ = మరణించిన వంశజులకు; కుంటుపిచ్చుకలకున్ = కుంటుచున్నపిచ్చుకలకును, కుంటివారికి; దాఁపు, అనన్ = మెట్టనునది; ఎద్ది = ఏ గృహస్థధర్మము; ఆధారము, పౌన్ = అగుచున్నదో; అట్టి; గృహమేధిధర్మంబునందున్ = గృహస్థధర్మమునుగూర్చి; కుత్సనేయుటన్ = నిందించుటవలన; కొదవ = హీనత-అవమానము; ఒదవెన్ = కలిగెను; ఒప్పునది = ధర్మమగుదానిని; ఉద్ధతులకున్ = దురహంకారులకు; కసరి = విజృంభించి - హెచ్చి. ఱాళ్లపై గాలియైన (?) పైవచ్చున్.

క. ఏనింతవాఁడ[6] నేనయి, పూనుదునఁట[7] యెద్దిగాక పోయెడు? నని [8]సుం
తైనఫలమందఁదీరదు, మానవుల[9]కకాదు విను మమర్త్యులకైనన్. 262

టీక. ఏను, ఇంతవాఁడను = నేను ఇంతగొప్పవాఁడను; ఏనయి = నాయంతట నేనయి; ఎద్ది కాకపోయెడున్ = నా అనుకొనునది ఏది జరుగదు? అని = అనుకొని; సుంతైనన్ = కొంచెమైనను; అమర్త్యులకైనన్ = దేవతలకుఁగూడ; ఫలము, అందన్, తీరదు = ఫలమును పొందుటకు సాధ్యము కాదు.

సీ. మును లనుష్టుభమునఁ దనుఁగొల్వఁదగువానిఁ బ్రహ్లాదుఁబ్రోవఁ బొల్పడినవాని
ద్వాత్రింశదురుభుజాస్తంబాధ్యఁ డగువాని నశ్వత్థమూర్తియై యలరువానిఁ
[10]జక్రంబుచే క్షేత్రజనముఁబ్రోచెడువాని వివిధాయుధంబుల వెలయువాని
నలఘుదివ్యాకల్పములఁ జూడఁగలవాని భీమరథ్యాపగాసీమవాని
ఆ. వివిధకథలవాని వివిధరూపంబుల, వాని నిలిచి కొలుచు[11]వారివాని
శ్రీనృసింహదేవు సేవింపు భేకంబ, వై తదంఘ్రిమూల మధివసించి. 263

టీక. అనుష్టుభమునన్ = అనుష్టుభమను ఛందస్సుతో - (పాదమునకు 8 అక్షరములు గల ఛందస్సుతో); ద్వాత్రింశ...ధ్యుఁడు = స్తంభములవలె గొప్పవగు ముప్పదిరెండుబాహువులు (శాఖలు)

---

1. చ. యొలపం. 2. చ. నొందు. †శ. ర. దాపన * శ. ర మా. 3. చ. పిచ్చి. 4. క.గొడవ. చ. గొదవ. 5. క. నొప్పుగతి నొప్పుగనఁగల్గ. చ. నొప్పునదియొప్పదనిపల్క. 6. చ. యేనయి. 7. చ. యద్ది. 8. చ. పం. 9. చ. క. క. కు. 10. క. చక్రంబు. 11. క. వాని. చ. వారి.

కలవానిని; అశ్వత్థమూర్తియై = రావివృక్షపుటాకారము కలవాఁడై; అలఘు.....ముల్ = ఎక్కువైన దేవకల్పములగు కాలములను; భీమ.....వానిన్ = భీమరథీనదీస్థలమున ఉన్నవానిని; నిలిచి = శ్రద్ధపూని; కొలుచువారివానిన్ = సేవించువారి స్వాధీనమగువానిని; భేకంబవై = కప్పవై; తదంఘ్రి మూలము, అధివసించి = అతనిపాదములకడ నివసించి - సేవింపుము. అలం. పరికరము.

తే. దర్దురాంగనయందు సంతానసిద్ధి, నీకు నగుఁ గొంతకాలంబు నిర్గమింప
దాన నీదుపిత్ర్యాణంబు తలఁ[1]గి శాప,మోక్షసంప్రాప్తియును గల్గు నాక్షణంబ.'264

టీక. దర్దురాంగనయందున్ = ఆఁడుకప్పయందు; నిర్గమింప = గడవఁగా; పిత్ర్యాణంబు= పితృదేవతలబుణము; తలఁగి = తీరి; [సంతానముకలుగుటచే ననుట.] శాపమోక్షసంప్రాప్తియున్ = శాపమునొక్క విడుదలను పొందుటయుఁ.

వ. అని యివ్విధంబున వాధూలుండు శాపావధి నొడివి యవ్వాటువు నాశ్వాసించి విశ్వాద్భుతజనకంబుగ నంబురుహప్రియమండలంబు భేదించికొనుచుం జని యపవర్గసామ్రాజ్యసింహాసనాసీనుండయ్యె నిచ్చట వియచ్చరధేనువు నేలినవానిపని సఫలంబుచేసి ఫలోదయంబు నలంకరించె. ప్రయుతసుతుండును విఫలప్రయత్నుండై యయత్నసంప్రాప్తంబగు నిజవ్యసనంబున నుసురుసురయ్యెను సాయంసమయకుముదంబుచందంబునఁ గొంతకొంత తచ్ఛాంతివచనంబుల వడ[2]దేఱిన వాఁడై జగత్త్రయపవిత్రీకరణ[3]ప్రవణంబగు పాండురంగక్షేత్రంబునకుఁ జని. 265

టీక. శాపావధి = శాపాంతమును; నొడివి = తెలిపి; ఆశ్వాసించి = డోరడించి; విశ్వా... ...కంబుగన్ = లోకమున కాశ్చర్యము కలుగునట్లు; అంబురుహప్రియమండలంబు = సూర్యమండలమును; [మోక్షము పొందువారు సూర్యమండలమును భేదించుకొని, పోవుదురని శ్రుతి.] అపవర్గ... ...నాసీనుండు = మోక్షసామ్రాజ్యసింహాసనముపై కూర్చున్నవాఁడు - ముక్తుఁడు; వియచ్చరధేనువున్ = కామధేనువుకూడ; ఏలినవానిపని = ప్రభుకార్యమును; ఫలోదయంబును = ఫలప్రాప్తిని, స్వర్గమును; అలంకరించెను = పొందెను. అయత్నసంప్రాప్తంబు = ప్రయత్నములేక ప్రాప్తించినది - అనుకొనకుండ వచ్చినది; నిజవ్యసనంబునన్ = ఆపదవలన; అసురుసురయ్యెను = బడలియున్నను; సాయం.....చందంబునన్ = సాయంకాలమందలి కలువపూవువలె; వడదేఱినవాఁడై = తెప్పఱిలిన వాఁడై; జగత్త్రయ.....ప్రణవంబు = ముల్లోకములను పవిత్రములుగా చేయుటకు సమర్థమైనది.

క. భీమరథిఁ దొట్టి తీర్థ,స్తోమంబులనెల్లఁ దనువుఁ దోఁగించి ముని
గ్రామణి కుహనాభీరశి, ఖామణిమణి సౌధరాజగర్భగతుఁడై. 266

టీక. తొట్టి = మొదలుకొని; తనువున్ = దేహమును; తోఁగించి = ముంచి; మునిగ్రామణి = ఉత్తమమునియగు అయుతుఁడు; కుహనా.....గతుఁడై = కపట గోపకశ్రేష్ఠుఁడగు కృష్ణుని మణిమయదేవాలయము లోపలికి వచ్చినవాఁడయి.

సీ. సురతరుప్రసవరించోళి[4]మాళివినీల జలదంబులోని [5]క్రొందళుకు లెసఁగ[మెఱుపుఁ
మొగమువెన్నెలయేటి [6]మొగఁదేలుమగమిాలగతిఁ [7]బక్ష్మలాక్షీయుగ్మకము
గతియ నెమ్మేను చీఁకటిమ్రాఁకుఁ బ్రాఁకు బంగరుతీగక్రియఁ దూలఁగద్రుళాటి
యుఁడుపథంబున [8]జాఱు [9]నుడురత్నతతిభాతి మెఱహారములపెన పుడమిఁదాఁక

---

1. చ. గ. 2. చ. దీఱి. 3. క. లోలేదు. చ. లోఉన్నది. 4. చ. చూళి. 5. చ. క్రొత్తళు. 6. క.మొగలేటిమగమిాల చ. మొగిదేలుమొగజాల. 7. క. పక్ష్మ. 8. చ. మిాఱు. 9. క. నురు.చ. నుడు

తే. నచ్చరలు వీవనలు వీవ నంగరాగ
వాసనలు భూషణార్చు[1]లు నేసరేగఁ
బిఱిదిదెసనున్నరమమీఁదఁ [2]నొఱఁగి ధవళ
చలదళచ్ఛాయ నుండు విట్టలు నుతించు. 267

టీక. సుర.....దళుకులు - సురతరుప్రసవరించోళి = కల్పవృక్షపుపూవులసమూహముగల; (పూలచే అలంకరింపఁబడిన); మోళి = శిరస్సునెడు; వినీలజలదంబులోని = కాఱుమబ్బులోని; క్రొందళుకులు = క్రొత్తకాంతులు ఎసఁగఁ = వ్యాపింపఁగా; మొగము.....గతిఁ - మొగమువెన్నెలయేటి మొగ = ముఖమును వెన్నెలయేటిద్వారమున; తేలు = లేలునట్టి; మగమాలగతిఁ = మగచేపలవిధమున; పక్ష్మలాక్షియుగ్మకము = రెప్పలపాటు గల రెండు కన్నులును; మెఱవఁ = ప్రకాశింపఁగా: కటీయ.....ప్రాఁకుఁ = నల్లనిశరీరమను తమాలవృక్షముపయి; కద్రుశాటి = పీతాంబరము; తూలఁ = చలింపఁగా. ఉడుపథంబునఁ = ఆకాశమునుండి; ఉడురత్నతతిభాతిఁ = గొప్పచుక్కల గుంపువలె; మెడహారములపెన = మెడలోని హారములమెలిక; తాఁకఁ = అంటఁగా: అచ్చరలు = అప్సరసలు; వీవనలు = చామరములు; అంగరాగవాసనలు = మైపూఁతలపరిమళములు; భూషణార్చులుఁ = నగలతళుకులును; ఏసరేఁగఁ = విజృంభింపఁగా; పిఱిదిదెసఁ = వెనుకభాగమున; ధవళ.....చ్ఛాయఁ = తెల్లని రావిచెట్టునీడను. [పూర్వటీకలో 'వెన్నెలయేటిమొగరేటి'అను పారము ననుసరించి 'మొగరేటి=ముఖర యను నదియందలి'అను నర్థము వ్రాయఁబడినది.] అలం. ఉపను, రూపకము.

ఉ. ఫాలము [3]చుక్క వంకనెలపై వెలుగొందెడు లోహితాంగునిఁ
బోలఁగఁ గంబు[4]గర్భమునఁ బొల్పగునీలములీలఁ గంధరా
కాళిమ యుల్లసిల్ల విధుఖండము కెంజడకెంపుఁదమ్మిలో
బాలమరాళమట్లలర భాసిలు శూలి, లలాటపట్టికన్. 268

టీక. ఫాలముచుక్క = నొసటిబొట్టు; వంకనెలపైఁ = నెలవంకపయి; లోహితాంగునిఁ = అంగారకుని; పోలఁగఁ = సరిపోలఁగా; కంధరాకాళిమ = మెడపైనున్న నలుపు; కంబుగర్భమునఁ = శంఖములో; పొల్పగు = ప్రకాశించు; నీలములీలఁ = ఇంద్రనీలమువలె; ఉల్లసిల్లఁ = ప్రకాశింపఁగా; విధుఖండము = అర్ధచంద్రుఁడు; కెంజడకెంపుఁదమ్మిలోఁ = ఎఱ్ఱనిజడ యను నెఱ్ఱతామర పూవుపయి; బాలమరాళమట్లు = పిల్లహంసవలె; భాసిలు, శూలి = ప్రకాశించునట్టి శివుఁడు; లలాటపట్టికఁ = నొసటియందును. [ముందు సమన్వయము.] అలం. ఉపమ.

మ. నలినాస న్నలినాసనాననపురాణస్థానముల్ డాయ[5]కి
మ్ముల బల్[6]మాయలబోరుతల్పు లధరంబుల్ గెంపువాచూరులుఁ
గల విద్వద్వదనాంతరాళనవరంగక్షోణి రాణించు ను
జ్జ్వలవజ్రప్రజశంఖసంఘనిభ భాషాయోష జిహ్వాస్థలిన్. 269

టీక. నలిఁ = తగునట్లును; ఆసఁ = ఆశతోను; నళినాసనాననపురాణస్థానముల్ = కమలాసనుఁడగు బ్రహ్మయొక్క ముఖములను ప్రాఁతచోటులను; డాయక = సమీపింపక; ఇమ్ముల్ = ప్రీతితో; బోరుతల్పులు = పెద్దతల్పులు, నాలుకలు; అధరంబుల్ = క్రిందివి పెదవులు; కెంపువాచూరులుఁ = కెంపులుతాపిన ముంజూరులును (ఎఱ్ఱని మీఁదిపెదవులు); విద్వ.....క్షోణిఁ = విద్వాంసుల నోళ్ల లోపలిభాగములను సౌధభాగములందు; రాణించు = ప్రకాశించునట్టి; ఉజ్జ్వల...

---

1. క. లసేసలెసఁగ బఱిది చ. లుసేసరేగ పరిది 2. చ. సురిసి. 3. చ. ప్రక్కనిల. 4. చ. గర్భ. 5. చ. కి. 6. చ. ల్మాయ. క. ల్మాయ.

నిభ = ప్రకాశించు రవలవలెను, శంఖములసమూహమువలెను ఉండునది; భాషాయోష = సరస్వతి; జిహ్వాస్థలిక = నాలుకపైని; [విష్ణుజిహ్వాపై సరస్వతి యున్నదనుట] అలం. రూపకము.

సీ. లలితకుంతలశైవలము ముఖైందవబింబ మధరాధరప్రవాళాంకురంబు
చలనస్వభావలోచనమహామీనంబు కమనీయకంధరాకంబుకంబు
గర్విత స్తనకనత్పర్వతాభోగంబు విశదత్రివళిభంగవిలసనంబు
[1]మధ్యవృత్తావర్తమహితంబు కటితటీద్వీపంబు పృథులోరుదివిజకరటి
తే కరము పదకూర్మపృథుకంబు గ్రమ్మ నఖరమణికలాపంబు నగుచు నే మగువరూపు
భూరిసౌభాగ్యసంపదఁ బోలుఁ దండ్రి, నా సుధాంభోధిపుత్రి బాహాంతరమున.

టీక. ఇందు లక్ష్మీదేవి సౌభాగ్యసంపదచే తన తండ్రియగు సముద్రుని పోలుచున్నదని వివరింపఁబడినది. లలితకుంతలశైవలము = (లక్ష్మిరూపు) పాచివంటి చక్కని వెండ్రుకలుకలది, (స. రూపు) కుంతలములవంటి పాచికలది; ముఖైందవబింబము = (ల) చంద్రబింబమువంటి ముఖము కలది, (స) ముఖముగు చంద్రబింబము కలది; మధు.....రంబు = (ల) పగడపుమొలకవంటి తియ్యని పెదవికంది, (స) మధురాధరమువంటి పగడపుమొలక కలది; చపల.....మీవంబు = (ల) పెద్దచేఁపలవలటి చలించు కన్నులు కలది, (స) చలించులోచనములవంటి పెద్ద చేఁపలు కలది; కమ.....కంబు = (ల) శంఖమువంటి చక్కని మెడకలది, (స) చక్కనిమెడవంటి శంఖముకలది; గర్విత.....భోగంబు = (ల) పర్వములఁబోలు పొగరుచన్నులు కలది, (స) గబ్బిగుబ్బలవలె ప్రకాశించు పర్వతముల పరిపూర్ణత కలది; విశద.....విలసనంబు=(ల) అలలవంటి వళుల విలాసము కలది, (స)స్పష్టమైన త్రివళుల వలె నుండు అలలవిలాసము కలది; మధ్య.....మహితంబు = (ల) సుడివంటి నాభి కలది; (స) బొడ్డువంటి సుడిగలది; ['మధ్యవృంత = బొడ్డనెడి' అని పూర్వటీక. అది మధ్యవృత్తముకాని మధ్యవృంతముకాదు] కటితటీద్వీపంబు = (ల) ద్వీపములవంటి పిఱుదులు కలది; (స) పిరుదులవంటి ద్వీపములుకలది; పృథులోరు దివిజకరటికరము = (ల) ఐరావతముతొండమువంటి గొప్పతొడలు కలది; (స) పెద్దతొడవంటి ఐరావతము హస్తముకలది; పదకూర్మపృథుకంబు = (ల) తాఁబేటిపిల్లవంటి పాదములు కలది, (స) పాదములఁబోలు తాఁబేటిపిల్లలుకలది; నఖరమణికలాపంబున్ = (ల) మణులగుంపులవంటి గోళ్లు కలది, (స) నఖములవంటి మణులగుంపుకలదియు; ఏ మగువరూపు = ఏ లక్ష్మీదేవిస్వరూపము; తండ్రిన్; పోలున్=పోలియుండునో; ఆ సుధాంబోధిపుత్రి = పాలసముద్రపుపట్టి యగు నా లక్ష్మీదేవి; బాహాంతరమునన్ = ఱొమ్ముపైని; [ముందున కన్యయము. లక్ష్మి విష్ణునిరొమ్ముపైనున్న దనుట.] అలం. ఉపమ. ఉదాత్తము.

మ. సితకీరస్ఫటికాక్షమాలికలు గెంజేదోయి సంధించి భా
రతి వామాంకతలంబునన్ సతతమున్ రంజిల్లఁ గల్లోలసం
గతహంసోత్తమఫేనపంక్తి యగు గంగావాహినిం దాల్చు నై
వతశైలంబునఁ దేజరిల్లు నల విశ్వస్రష్ట నాభిం దగన్. 271

టీక. కెంజేదోయిన్ = ఎఱ్ఱనైన (అందమైన) రెండుచేతులందును; సితకీర, స్ఫటికాక్షమాలికల్ = తెల్లచిలుకను, జపమూలికను (క్రమముగా); సంధించి = కూర్చి; భారతి = సరస్వతీదేవి; వామాంకతలంబునన్ = ఎడమవైపున; రంజిల్లన్ = ప్రకాశింపఁగా; కల్లోల...పంక్తి = అలలయందు లగ్నమైన ఉత్తమహంసయు, నురుగును కలది; గంగావాహినిన్ = గంగానదిని; నైవతశైలంబు = కైలాసము; తేజరిల్లు = ప్రకాశించునట్టి; విశ్వస్రష్ట = బ్రహ్మ, [ఇచట బ్రహ్మ శైలముతోను, సరస్వతి

1. క. మధ్యవృంతావర్త. చ. మధ్యవృత్తావర్త.

గంగతోను, తెల్లచిలుక హంసతోను, జపమాల నురుగుగుంపుతోను పోల్పఁబడినవని ఎఱుఁగవలెను.]
అలం. ఉపమ.

తే. రత్నసందర్భగర్భ యీ రత్నగర్భ
చరణపీఠంబుగా నున్నసకలభువన
మయుని నినుఁ గంటి దేవ! నాభయము లుడిగె
నని తపసి ప్రీతిఁ గంసాభియాతిఁ బొగడి. 272

టీక. రత్నసందర్భగర్భ = రత్నముల సమూహము గర్భమున గలదైన; ఈ రత్నగర్భ = ఈ భూమి; చరణపీఠంబుగాన్ = పాదపీఠముగాను; ఉడిగెన్ = నశించెను; తపసి = ముని - అయుంతుఁడు; కంసాభియాతిన్ = కంసశత్రువగు శ్రీకృష్ణుని.

క. అఁటఁ జని వటువుత్తరది, క్కటమునఁ గనుఁగొనియెఁ దరళతరతరమూర్తిన్
బటునఖరశైత్యమున నా, రట ముడిపి సురారి నేలు రసికు నృసింహున్. 273

టీక. వటువు = బ్రహ్మచారి; ఉత్తరదిక్కటమునన్ = ఉత్తరదిగ్భాగమున; తరళతరతరమూర్తిన్ = ప్రకాశించు వృక్షస్వరూపముకలవానిని; ఖరనఖరశైత్యమునన్ = వాడిగోళ్లతీక్ష్ణతచేత ["నఖరశైత్యమునన్ = గోటిచల్లఁదనముచేత' అని పూర్వటీక.] ఆరటమున్ = కష్టమును; ఉడిపి = పోనడచి; సురారిన్ = రాక్షసుని - ప్రహ్లాదుని; రసికున్ = కరుణారసపూర్ణుని; నృసింహున్; [నృసింహుఁడచట రావిచెట్టు రూపమున నున్నాఁడని గ్రహింపనగును.]

క. శాశ్వతకరుణాంబుధి న, విశ్వవిభుం గనుటఁ గోలె విప్రుని మది మా
నీశ్వరశాపవికార మ, [1]నశ్వరదుశ్చేష్టితాభినయ మొనరింపన్. 274

టీక. శాశ్వతకరుణాంబుధిన్ = స్థిరముగ ఉండు దయాసముద్రుఁడగువానిని; కనుటగోలెన్ = చూచినది మొదలుకొని; విప్రునిమదిన్ = అయుంతుని మనస్సునందు; మానీశ్వర శాపవికారము = వాధూలమునిశాపమువలనఁగల్గు వికారము; అనశ్వరదుశ్చేష్టితాభినయము = స్థిరముగు చెడ్డచేష్టలను జరుపుటను; ఒనరింపన్ = చేయఁగా.

శా. నీరప్రాంగణకర్కటీబిలములన్ నిద్రింప మృత్తాన్నమయా
హారంబున్ గబళింపఁ బెల్లఱవ నిట్టట్టుం బ్లుతంబుల్ గొనన్
దూరాయాస్యదహీంద్రభీతిహతి గొందుల్ దూఱఁగోరున్ మదిన్
సారాపేతమనోబలం బగు భవిష్యద్భీక ముత్సేకమై. 275

టీక. సారాపేతమనోబలంబు = సారము తొలగిపోయిన మనోబలము కలది - ధైర్యము లేనిది; అగు; భవిష్యద్భీకము = కప్పగా మాఱఁబోవు నయుంతుఁడు; ఉత్సేకమై = అతిశయించినదై; నీర.....బిలములన్ = నీటియొడ్డుననుండు ఎండ్రికన్నములందు; నిద్రింపన్ = పండుకొనుటకును; మృత్తాన్నమయాహారంబున్ = మట్టిసంబంధమగు నాహారమును; పెల్లు, అఱవన్ = గట్టిగా అఱచుటకును; ప్లుతంబుల్, గొనన్ = దాట్లు వేయుటకును; దూరా.....హతిన్ = దూరమునుండి వచ్చుచున్న పాములభయము పాటున; గొందుల్ = సందులను; దూఱన్; మదిన్ = మనస్సులో; కోరున్.

క. ఈ వడువున శాపవ్యప, నావేశము గదిరియును మహాధైర్యముతో
నా విప్రుఁడు సుప్రతిభా, దేవేజ్యుఁడు ప్రస్తుతించు దితిసుతశత్రున్. 276

---

1. క. నీశ్వర. చ. నశ్వర.

టీక. ఈవడువునన్ = ఈరీతిని; శాప.....వేశము = శాపకష్టము పూనుట; కదిరియంను = కలిగినను; సుప్రతిభాదేవేజ్యుఁడు = గొప్పబుద్ధిచేత బృహస్పతి యగువాఁడు - అయుతుఁడు; దితిసుత శత్రున్ = రాక్షసులకు శత్రువగు విష్ణుదేవుని; ప్రస్తుతించున్.

ఉ. ఆ సభ నుక్కుఁగంబమున నాక్రియ నుద్భవమంది యాసురా
గ్రేసరహృద్విదారణము కించిదుదంచితహాసకృత్యముల్
గా సమకట్టియున్ బెనుపఁగాఁ గతమేమి పునర్భవస్పృహా
నీ సట లెవ్వరేఁ దెలియనేర్తురె? మత్స్యమృగాధినాయకా! 277

టీక. ఆక్రియన్ = ఆరీతిని; ఉద్భవమంది = పుట్టి; ఆ, సురా.....దారణము = ఆ రాక్షసరాజగు హిరణ్యకశిపుని గుండెలు చీల్చుట; ['హృద్విదారణము = గుండెలు పగుల్చుట' అని పూర్వటీక.] కించి.....కృత్యముంగాన్ = చిన్న చిఱునవ్వుతోఁ జేయు పనియగునట్లుగా; సమకట్టియున్ = ఏర్పఱచియు; పునర్భవస్పృహన్ = గోళ్లయందలి కోరికను [వానిని చంపుటకు గట్టిగోళ్లు గల మృగరాజురూపమును గ్రహించుటయందలికోరికననుట], సంసారమునందలి కోరికను [మరల కృష్ణ రూపమున జన్మించుకోరికననుట]; నీసటలు = నీజూలు, నీమాయలు; ఎవ్వరేన్ = ఎవ్వరయినను; మత్స్య మృగాధినాయకా; = నరసింహప్రభూ!

ఉ. మిమ్మటమైన వాఁడి[1]పవిమిత్రములై వెలుగొందు నీ నఖా
గ్రమ్ములకున్ మృదుప్రకృతిగల్గుట కొత్త రమాకుచాద్రిపా
ర్శ్వమ్ములయందు; నందుఁగలసారగతుల్ నఖరాభిపాతసా
ధ్వమ్ములు[3]గామిఁ గావలయు నట్లగుటల్ దితిపుత్రశాత్రవా! 278

టీక. మిమ్మటమైన = అధికమైన; వాడిపవిమిత్రములై = వాఁడియైన వజ్రాయుధమునకు సమానములై; నీ, నఖాగ్రమ్ములకున్ = నీగోనగోళ్లకు; రమా.....లయందున్ = లక్ష్మీదేవి గబ్బి గుబ్బలప్రక్కలందు; మృదుప్రకృతి = మెత్తఁదనము; కొత్త = వింత; దితిపుత్రశాత్రవా! = రాక్ష సులకు శత్రువవగు ప్రభూ! అట్లగుటల్ = ఆ నీ వాఁడిగోళ్లు మెత్తనివగుటలు; అందున్ = ఆ కుచ పార్శ్వప్రదేశమున; సారగతుల్ = బలపద్ధతులు; నఖరా.....ధ్వమ్ములు = గోళ్లనొక్కులకు సాధ్య మగునవి; కామిన్ = కాకపోవుటచే; కావలయున్ = అయి యుండును. ఇందు లక్ష్మీదేవిస్తనకాఠి న్యము తెల్పఁబడినది. అలం. ఆక్షేపము.

ఉ. కోపవికారమంచు నొకకొందఱు, కొందఱు భక్తలోకర
క్షాపరతంత్రతాజనితసాంద్రకృపాగుణమంచుఁ గొందఱు
ద్దీపితవీరసింహవిహృతి స్ఫుటఖేటవికారమంచు నీ
చూపుల[4]రక్తిమం బొగడుచున్ స్తుతియింపుదు రీశ్వరేశ్వరా! 279

టీక. ఈశ్వరేశ్వరా! = దేవతలకు దేవతయైనవాఁడా! నీచూపులరక్తిమన్ = నీ కన్నుల లోని ఎఱుపును; భక్త.....గుణము - భక్తలోకరక్షాపరతంత్రతా=భక్తులసమూహమును రక్షించుటయం దలి యాసక్తిచే; జనిత = పుట్టింపఁబడిన - కలిగిన; సాంద్రకృపాగుణము = ఎక్కువైన దయ; ఉద్దీ పిత.....వికారము - ఉద్దీపిత = మిక్కిలి ప్రకాశించు; వీరసింధువిహృతి = వీరుల సముద్రము (సమూహము) నందు విహరించుటచే; స్ఫుట = స్పష్టమైన; ఖేటవికారము = డాలువాఱుయొక్క (వాఱు = సన్ననితోలు) మాఱురూపుకలది; అలం. ఉల్లేఖము.

---

1. చ. బలి. 2. చ. నుండు. 3. శ. ర. గామ. 4. చ. రక్తినిం.

చ. హరికిరి దంష్ట్ర నాటువడి యైందవరేఖఁ[1]దలిర్చు పూర్వభూ
ధరశిఖరం బనంగ నుతిదాల్చు కుచంబునఁ బొల్చు భూసతిక్
బరిహసనం బొనర్చు రమభావము సిగ్గున [2]మ్రొగ్గఁజేయవే
నరమృగరాజ! నీ నఖము నాఁటినఁ [3]బొల్చు నురోజకుంభముల్. 270

టీక. హరికిరిదంష్ట్రక్ = వరాహావతారమూర్తి కోఱచే; నాటువడి = గంటువడి; ఐందవ రేఖక్ = చంద్రరేఖచే; తలిర్చు = ప్రకాశించునట్టి; పూర్వభూధరశిఖరంబు, అనంగక్ = తూర్పు కొండగొనయో అనునట్లు; నుతిక్, దాల్చు = పేరుపడిన; కుచంబునక్ = స్తనముచే, భూసతిక్ = భూదేవిని; పరిహసనంబు, ఒనర్చు = ఎగతాళిచేయునట్టి; రమభావముక్ = లక్ష్మీదేవియాశయమును; సిగ్గునక్ = సిగ్గుతో; మ్రొగ్గఁజేయవే? = ఎక్కువగునట్లు చేయవా? - లక్ష్మికి ఎక్కువ సిగ్గగల్గఁ జేయవా? [ఆమె రెండు స్తనములనుగూడ నఖక్షతముల నలంకరించి-ఆమె సిగ్గుపడునట్లు చేయుఁదువనుట.] నరమృగరాజ!=నరసింహ! పొల్చుక్ = ఒప్పును - ప్రకాశించును. అలం. ఉత్ప్రేక్ష.

సీ. పరిపూర్ణచంద్రబింబము [4]నడుచక్కిలోఁ గొనసాగు విద్రుమాంకుర మనంగఁ
[5]గన్నె గేదఁగిఱేకు కత్తుల[6]బోనిలోఁ జిక్కిన[7]యూర్వాగ్నిశిఖ యనంగ
వెండికంబములతో వియ్యంపుఁబొత్తు యమునాతరంగసంఘము లనంగఁ
బ్రాలేయగిరివెన్కభారంబువహియించు పవనపారణకులప్రభు వనంగ

తే. మొగమునకు బిగి గావించు మిగులుఁగన్ను
దంష్ట్రికాంతరజిహ్వాయుఁ దఱిచుఁ గేల
నలుఁగులుఁ [8]బిఱుందవాలమ్ము గలుగు నిన్ను
గొలుతు దితిపుత్రచేతఃకుకూలదహన! 281

టీక. పరి.....చక్కిలోక్ = నిండుచంద్రునినడిమిభాగమున; కొనసాగు = ప్రకాశించు; విద్రుమాంకురము, అనఁగక్ = పగడపుమొలకయో అనునట్లు; [మొగమునకు బిగి గావించు మిగులుఁగన్ను (ఎక్కువకన్ను) ప్రకాశించునని ఎత్తుగీతితో సమన్వయము.] కన్నె.....బోనిలోక్ = లేత మొగలిరేకుల బోనిలోపల; ఔర్వాగ్నిశిఖ = బాడబాగ్ని; [కోఱలనడుమనున్న నాలుక ప్రకాశించుచున్నదని భావము. [కోఱలు కత్తులబోనితోను, నాలుక బడబాగ్నితోను పోల్పఁబడినవి.] కంబముల తోక్ = స్తంభములతో; వియ్యంపుఁబొత్తు, ఎత్తు = వియ్యమును పొందు - సరిసమానమైన, [చేతులు వెండికంబములవలెను, వానిలోని కత్తులు యమునాప్రవాహములవలెను ఉన్నవని పోలిక.] ప్రాలేయగిరి వెన్కభాగంబు = హిమాచలపువెనుకప్రక్క; పవన.....ప్రభువు, అనంగక్ = పాములఱేడను నట్లుగా; [తెల్లనిదేహముపృష్ఠభాగమున తోఁకయున్నదనుటం హిమాలయ, దేహములకును, సర్పవాలము లకును పోలిక.] దితి.....దహన! = రాక్షసులమనస్సులకు కుమ్ము (ఉముక) నిప్పు అయినవాఁడా! అలం. ఉత్ప్రేక్ష, క్రమము.

తే. అని నృహర్యక్షవర్య నరక్షసహస్ర,దివ్యతేజఃప్రభావుఁ గీర్తించి యతఁడు
తత్పదద్వంద్వమునకు వందన మొనర్చి, తపసితిట్టునఁ బ్లవమయ్యెఁ దత్క్షణంబ.

టీక. నృహర్యక్షవర్యక్ = నరసింహామూర్తిని; అర్యమ.....ప్రభావక్ = వేయిమంది సూర్యుల తేజఃప్రభావము కలవానిని; కీర్తించి = కొనియాడి; అతఁడు(=అయుంతుఁడు); ప్లవము=కప్ప.

---

1. క. దలిర్ప. చ. దలిర్చు. 2. చ. మ్రొక్క. 3. చ. బొందడు. 4. క. నందు. చ. నడు. 5. గ. కన్నె. 6. క. బోను. చ. బోని. 7. చ. యూరా. 8. చ. బిఱిందిం.

క. ఆశమము నావివేకం, బాశుక్తియు నాతపంబు లాబహునిగమ
ప్రాశస్త్యము నటులయ్యె ము,నీశునకును; దైవఘటన లిట్టివి దలఁపన్. 283

టీక. శమముక్ = శాంతియును; బహునిగమప్రాశస్త్యము = వివిధాగమవిజ్ఞానమును.

ఆ. అస్మదాదిమానసావాలవలయప్ర,కాశభక్తియుక్తికల్పలతకు
మూల మనఁగ నొప్పు సా లోకవిభు నంఘ్రి,మూల మాశ్రయించి జాలిమాలి.

టీక. అస్మదాది.....లతకుక్ = మావంటివారిమనస్సులను పాదుయొక్క వలయమున ప్రకాశమగు భక్తితోడికూడిక యను కల్పవృక్షపుతీగకు; మూలము = వేరు; అంఘ్రిమూలము = పాద మూలమును; జాలిమాలి = దుఃఖమును విడిచి; (ముందున కన్వయము.) అలం. ఉత్ప్రేక్ష, రూపకము.

ఉ. ముత్తియముల్ ప్రవాళదళముల్ గమనాకృతిఁ గూడినట్టులై
క్రొత్తగునార! వీని యపురూపపురూ పిది యంచు విస్మయో
దాత్తమనస్కులై సకలతైర్థికులుక్ గొనియాడ భేకలో
కోత్తమ మొప్పుఁ జిత్రనపురుజ్జ్వలమై జలజాసనోద్భవా ! 285

టీక. ప్రవాళదళముల్ = పగడపు కమనాకృతి, గూడినట్టులై = అందమైన, రూపము దాల్చినట్లుండి; అపురూపపురూపు = ఎక్కడను లేని చక్కఁదనము; క్రొత్త, అగుక్ = వింతగొల్పును; విస్మయోదాత్తమనస్కులై = ఆశ్చర్యముతోఁగూడిన గొప్ప మనస్సులు కలవారై; తైర్థికులుక్ = యాత్రికులు; చిత్రవపురుజ్జ్వలమై = రంగురంగులదేహమున ప్రకాశించునై; ఒప్పుక్; జలజాసనోద్భవా! = నారదమునీ ! అలం. ఉపమ.

సీ. కమలాప్తుఁ డుదయింపకయమున్నఁ [1]బుటుకున మునుఁగు సంగమతీర్థమునకు నేఁగి
విను నైకతనిషణ్ణమునివేదనినదంబు తగుచోట నుండి లేఁబగటిదాఁక
మధ్యాహ్నవేళ [2]సంప్రాశించు బలిపీఠగతపులాకంబులు మితముగాఁగ
సంధెప్రొద్దుననుండి నవరేయి[3]గడసన సమ్ముఖమ్మునఁ గొల్చి సంవ[4]సించు
తే. శ్రీనృసింహుండు పెనుఁబాపసెజ్జమీను, చేర్పఁ దద్దివ్యచరణరాజీవమూల
భూబిలంబున నధ్యాత్మపూర్ణబుద్ధి, జాగరము[5]సేయు శాలూరచక్రవర్తి 236

టీక. కమలాప్తుఁడు = సూర్యుఁడు; నైకత.....నినదంబు = ఇసుకతిన్నెలపైఁగూర్చుండు మునుల వేదపారాయణస్వరమును; లేఁబగటిదాఁక = పండ్రెండుగంటలవఱకును; వినుక్; బలి..... పులాకంబులు = బలిపీఠమునైనుండు మెతుకులు; ప్రాశించుక్ = తినును; సంధెప్రొద్దుననుండి=సూర్యాస్తమయము మొదలుకొని; నవరేయిగడసనక్ = అర్ధరాత్రిగడచువఱకు; సమ్ముఖమ్మునక్ = సన్నిధిని; గొల్చి = సేవించి; పెనుఁబాపసెజ్జక్ = శేషశయ్యపై; తద్దివ్య.....బిలంబునక్ = అతని పాదపద్మ ములక్రింది భూమిలోని రంధ్రమున; జాగరముసేయుక్ = మేల్కొనియుండును; శాలూరచక్రవర్తి= కప్పలఱేఁడు.

ఆ. రత్నరంగవల్లిరచనకుఁ దనమేను, [6]పువ్వుగుత్తికరణి పొలుపు [7]నిలుప
నంబుచరము ప్రాతరారంభవేళల, నృహరి యగ్రవీథి నిలుచు ననఘ! 287

టీక. రత్న.....రచనకుక్ = రత్నముల ముగ్గుకూర్పునకు; పొలుపునిలుపక్ = శోభను కల్గింపఁగా; అంబుచరము=కప్ప; నృహరియగ్రవీథిక్ = నరసింహునెదుట; నిలుచును. అలం. ఉపమ.

---

1. చ. బటుకున. 2. చ. ప్రాపించు. 3. చ. గడచిన. 4. చ. శించు. 5. చ. సేసె 6. చ. పూవు. 7. చ. గిలుప.

క. హరిదాస మనుచుఁ దనునె,ల్లరు వేరిడి పిలువఁగలిగి ప్లవపతి గడపెఁ
జిరకాలము పూర్వజనన,చరితజ్ఞం బగుచు మోక్షసౌఖ్యాపేక్షన్. 283

టీక. ప్లవపతి = కప్పఱేఁడు; పూర్వ.....చరితజ్ఞంబు=పూర్వజన్మవృత్తాంతము నెఱిఁగినది; మోక్షసౌఖ్యాపేక్షన్ = మోక్షసుఖమునందలికోరికతో; చిరకాలము; కడపెన్.

ఆ. ఇటులు కొన్ని[1]యేఁడు లేఁగంగ నొకనాఁడు, పొండరీకనాథుపర్వమునకు
కన్యకుబ్జవిభుని కన్యాశిరోమణి, ప్రాణసఖులు గొల్వ నరుగుదెంచె. 289

టీక. పర్వమునకున్ = ఉత్సవమునకు.

తే. ఆత్మవాహనములనుండి [2]యవతరించి, నారసింహాఖ్యతీర్థంబునకుఁ గుఱిఁగట
భైమిచెంగట విడిసిరి పద్మముఖులు, విరహిహృద్ధామలగు మారుశరము లనఁగ.

టీం. ఆత్మవాహనములనుండి = తమతమ రథములనుండి; అవతరించి = దిగి; కుఱిఁగట్ = సమీపమున; విరహిహృద్ధాములు = విరహులగువారి మనస్సులందు నాటినవి; సూనశరములు = పుష్ప బాణములు; పద్మముఖులు = తామరపూలవంటి ముఖములు కల యువతులు; విడిసిరి = బసచేసిరి.
అలం. ఉపమ.

తే. మార్గఖేదశిథిలమతు లంగనలు చొచ్చి, భీకురథిఁ గలంచు టేమి కొత్త?
వారి గోరువెచ్చనశ్రోజములకాంతి, [3]లవమ ముజ్జగములఁ దవిలి కలఁప. 291

టీక. వారి...కాంతి = ఆ స్త్రీల సఖుపచస్తనముల కొలఁదితేటు.; తనిలి = వ్యాపించి; కలపన్ = కలఁతపెట్టఁగా; మార్గ.....మతులు = దారిబడలికచే చెదరినబుద్ధులకలవారైన; అంగనలు = స్త్రీలు; చొచ్చి = ప్రవేశించి; కలఁచుట = కలఁతపఱిచుట; ఏమికొత్త? = ఏమి వింత!

సీ. గంధవాహమున [4]కాగారంబు లివి యంచు వీజనంబులఁ జూచి వెగటు[5]గదిరి
మరుబాణముల సహోదరవర్గ [6]మిది యంచు నలరు మొగ్గలఁజూచి యలఁతనొంది
కమలారినామంబు గైకొన్న వివి యంచుఁ బుల్ల[7]తీగలఁజూచి పుల్లసిల్లి [దఱిగి
శుకయుగంబులుఁ దాము నొకచాయవివి యంచు నవశుకంబులఁజూచి [8]నయము

తే. కన్యకుబ్జేశకన్యపైఁ గలుగుచెలువు
భావములపెంపు నొఱపులు మోవఁజేయ
బలిమి నిజధైర్యములు చిక్కఁబట్టియున్న
మును లొనర్పుదు [9]రొకరీతి ముఖ్యవిధులు. 292

టీక. గంధవాహమునకున్ = వాయువునకు; అగారంబులు = నివాసములు; వీజనంబులన్ = విసనకఱ్ఱలను; కదిరి = పొంది; మరు.....వర్గము = మన్మథునిబాణములగు పూవుల సోదరసమూహము; అలరుమొగ్గలన్ = పూవుమొగ్గలను; అలఁతన్, ఒంది = శ్రమపడి; కమలారినామంబున్ = చంద్రునిపేరు; పుల్లఁతీగలన్ = సోమలతలను [చంద్రునకు సోముఁడనియును పేరు కలదు.] వుల్లసిల్లి = వెలవెలఁబోయి; శుకయుగంబులు = చిలుకదంపతులు; ఒకచాయవి = ఒక్క రంగు గలవి; నవశుకంబులన్ = లేమావిచిగుళ్లను; నవముగఱిగి=మెత్తఁబడిపోయి - ధైర్యముసడలి; కలుగు చెలువు = కలుగు చక్కఁదనము; భావములన్ = మనస్సులందు; పెంపునొఱపులు ఎక్కువ = తాపము (బాధ)లను; మోవఁజేయన్ = కలిగింపఁగా; బలిమిన్ = బలముతో-(మిక్కిలికష్టమున); మునులు; ముఖ్యవిధులు=

---

1. యేండ్లు. 2. చ. యరుగుదెంచి. 3. చ. లవము. 4. క. కగా. చ. కాగా. 5. చ. గదిరి. క. గదరి. 6. చ. మది. 7. చ. శ. ర. తీఁగలు. 8. క. నవముగదిరి. చ. నయము దఱిగి. 9. చ. రీక.

తమవిహితకృత్యములను; ఒనర్తురు = చేయుదురు. యోగులు వారివారి నిత్యకృత్యములకు గావలసిన నీజనాదులు వారిమనస్సులను తపింపఁజేయం బనులకు కారణములగుటచే మిక్కిలి కష్టముఁయి ఆ యా వికారములకు లొంగక మనస్సులను చిక్కఁబట్టి తపస్సునొనర్చుచున్నారని భావము.

తే. వనజనాభుని యభిషేకమున[1]కాని, కనకగర్భాదులకు [2]వాడుకొనఁగరాని
తీర్థకుండాంబునికరంబు తెఱిఁగపిండు, గబ్బిచనుజక్కవలచేతఁ [3]గలఁపఁబడియె. 293

టీక. వనజనాభుని = శ్రీవిష్ణువుయొక్క; అభిషేకమునకకాని = స్నానమునకు మాత్రమే తప్ప; కనకగర్భాదులకున్ = బ్రహ్మాదులకుఁగూడ; వాడుకొనఁగరాని = ఉపయోగించుకొన వీలుకానట్టి; తీర్థకుండాంబునికరంబు = పుణ్యస్థలమగు కుందములోని నీటిని; తెఱిఁగ...చేత = స్త్రీల గుంపుయొక్క నిక్కుఁజన్ను లను చక్రవాకములచేత; కలఁపఁబడియె = కలఁత పెట్టఁబడెను - మలినము చేయఁబడెను. [పూర్వటీకలో ఇచట "పాదుకొనక = స్థిరముగా నిలువ"....."గబ్బి = గంభీర మయిన" అని అర్థములు వ్రాయఁబడినవి. అవి అననుకూలములు.] అలం. ఉపమ.

తే. జాఱు నలరులతేనియగారయిచ్చి
గాడ్పుసంధించు నయకాని [4]యూడ్పు వెఱపు
నెందు నయ్యాఁకవిరితోఁట [5]నిందుముఖుల
నగవు ననుమించుసొనవోలె నయము దఱుగ. 294

టీక. అలరులతేనియగార = పూఁదేనెపూఁత; గాడ్పుసంధించు = గాలిని కూర్చు; నయకాని యూడ్పు = అందగానినిట్టూర్పు; ఎందున్ = ఏ తోఁటలో; వెఱిచున్ = భయపడునో - [వాయు దేవుఁడు నిట్టూర్పు విడుచుటకుఁగూడ ఆ తోఁటయందు భయపడుననుట.] ఆ ఆఁకవిరితోటన్ = భద్ర ముగా కాపాడఁబడుచున్న పాండురంగని యుద్యానమునందు; ననుమించుసొనవోలెన్ = కొంచెపు మంచుప్రవాహమువలె; నయముదఱుగన్ = నీతితప్పఁగా - వ్యాపింపఁగా. వా రాతోఁటలోఁ బ్రవే శించి కలఁచిరనుట. ['సొన = నూగు' అని పూర్వటీక.] అలం. ఉపమ.

ఆ. అవసరంబు గాచి యల్లంతదవ్వుల, నుండి సురులు [6]దనకు దండము లిడ
నొప్పు ముక్కునందు నూరుపుగలవేల్పుఁ,గొమ్మలంటి రాటబొమ్మవోలె. 295

టీక. అవసరంబుగాచి = సమయము నెదురుచూచి; అల్లంతదవ్వులన్ = మిక్కిలిదూరములో; సురులు = దేవతలు; ముక్కు.....వేల్పున్ = ముక్కుమీఁద కోపముఁగల కాలభైరవుని; ఆటబొమ్మ వోలెన్ = ఆటలాడుకొను బొమ్మనువలె; అంటిరి = తాఁకిరి. అలం. ఉపమ.

మత్తకోకిల. జాలిదక్కి మతాంతరాళవిశాలవేదులయందుఁ గో
[7]ణాలగొందిఁ దపంబుసల్పు జనంబు తాల్మలు దూలు వ
ద్బాలికాకుల నిస్తుల స్తనపాళికామృగనాభివా
తూలికాహరితిఁ బక్వశాల్మలితూలికాశకలాకృతిన్. 296

టీక. జాలి, దక్కి = శంకను విడిచి - శంకలేక; మతాంతరాళవిశాలవేదులయందున్ = మతములలోపలి తిన్నెలపయి; కోణాలగొందిన్ = కృష్ణునిఁగూర్చి; జనంబు = జనుల; తాల్మలు = ధైర్యములు; తదాబ్బలికా.....హరిన్ = ఆ బాలికలగుంపుయొక్క సాటిలేని కుచములయగ్ర భాగమునందలి కస్తూరితోడి గాలితాఁకుడుచేత; పక్వ.....కృతిన్ = బాగుగా పండిన బూరుగుదూది పింజెలవలె; తూలున్ = ఎగిరిపోవును - నశించును. అలం. ఉపమ.

---

1. క. గాని. చ. కాని. 2. క. బాఁదు. చ. వాడు. 3. క. గప్ప. చ. గలఁప. 4.చ యూర్ప
5. చ. విందు. 6. క. మునులు. చ. దనకు. 7. క. నాల. సూర్య. ణాల. 8. క. తిప. సూర్య. తిఁ బ

శా. డోలారోహణసాహసోద్యమముఁ జాటు[1] ప్రౌఢనర్మోక్తి వి
ద్యాలాలిత్యముఁ బుష్పసాయకసపర్యాచర్యయుఁ మున్నుగా
హాలాపానవిహారము న్నడపి రుద్యత్ప్రీతిఁ బద్మేక్షణల్
పోలుంబోలము లింత యెన్నక మహాబోధిద్రుమచ్ఛాయలన్. 297

టీక. పద్మేక్షణల్ = తామరలవంటి కన్నులుగల యా కన్నియలు; పోలుంబోలములు = కార్యాకార్యములు; ఇంత = కొంచెమైనను; ఎన్నక = లెక్కింపక; మహా.....చ్ఛాయలన్ = ఆ గొప్ప రావిచెట్టునీడలందు; డోలారోహణసాహసోద్యమమున్ = ఉయ్యాలలూఁగు సాహసప్రయత్నమును; చాటు.....లాలిత్యమున్ = ప్రియమైన నేర్పునూటల పాండిత్యపు ఒప్పు; పుష్ప...చర్యయున్ = మన్మథపూజయును; మున్నుగాన్ = మొదలుగా; హాలాపానవిహారమున్ = మధుపానము చేసి తిరుగుటయును; ఉద్యత్ప్రీతిన్ = ఎక్కువ సంతోషముతో; నడపిరి = జరిపిరి.

ఆ. జన్వ[2]నంపుమదము సౌందర్యమదమును, ధనమదంబు మనసుఁ బెనుఁగుదుల్లఁ
బొదల నంత [3]శీధుమదముఁ దోడ్తోఁ బ్రోది, యగుచు నిగిడె నమ్మృగాక్షులందు.

టీక. మనసుఁ బెనుగుదుల్లన్ = మనస్సులను పెద్దపాదులందు; పొదలన్ = కలుగఁగా - పుట్టఁగా; శీధుమదమున్ = మద్యపుమైకము; తోడ్తోన్ = వెంటనే; అమ్మృగాక్షులందున్ = జింక చూపులుగల ఆ స్త్రీలయందు; ప్రోదియగుచున్ = పెరుగుచు - వృద్ధిపొందుచు; నిగిడెన్ = వ్యాపించెను.

సీ. దామోదరుఁడు యశోదాస్తన్యమానెడు నని మ్రొక్కు విరిగుత్తి నళిభ్రమింపఁ
బ్రొద్దులు [4]సొచ్చెఁ గద్రూదేవి కిపు డని ప్రియమందు వేణుగర్భిణిగుఱింఛి
పావనిగద నొచ్చె ఫణికేతుతొడలని యడలు నేనుఁగుచేత నరటు[5]లొరుఁగ
బడబాగ్ని జడధివెల్వడియెడు నని చూపుఁ గానఁ బూఁచిన కింశుకము చెలులకు
తే. శేషవృత మేరుశిఖరమనీషఁబొగడు, నంచకాఁగిట నున్న హేమాంబుజంబు
పూర్వమగువిన్క మదివెడ[6]వొడము దేర,మధురుదక్షీబయగు నొక్కవిధునిభాస్య.

టీక. మధుమదక్షీబ = మద్యమువలని మత్తుచే ఒడలుతెలియనిది; విధునిభాస్య = చంద్రముఖియగు వనిత; మదివెడ = మనోవికారము; పొడముదేరన్ = పుట్టగా; పూర్వమగు విన్కన్ = పూర్వజ్ఞానవాసనచే; విరిగుత్తిన్ = పూలగుత్తిచుట్టును; అళి, భ్రమింపన్ = తుమ్మెద తిరుగఁగా; దామోదరుఁడు = కృష్ణుఁడు; ఆనెడునని = త్రాగుచున్నాఁడని; మ్రొక్కున్. వేణుగర్భిణిగుఱించి = (ముత్యములతోడి) వెదురుఁజూచి; కద్రూదేవికిన్ = పాములతల్లికి - (పాములవలె వెదురు ఉండుట వలన) ప్రియము, అందున్ = సంతోషించును. అరటులు = అరటిబోదెలు; ఒరుగన్ = పడిపోగా; పావనిగదన్ = భీమునిగదచే; ఫణికేతుతొడలు = పాము పతాకగాఁగల దుర్యోధనుని యూరువులు; నొచ్చెనని; అడలున్ = దుఃఖించును. బడబాగ్ని = సముద్రముననుండునగ్ని; జడధివెల్వడియెరున్ = సముద్రమునుండి బయలువెడలెనని; కానన్ = అడవిలో; కింశుకము = మోదుగుపువ్వును; చెలులకున్; చూపున్. హేమాంబుజంబు = బంగారుపద్మమును; శేష.....మనీషన్ = శేషునిచే చుట్టుకొనఁబడిన మేరుశిఖరమనుబుద్ధితో; పొగడున్ = కొనియాడును. అలం. భ్రాంతిమంతము, కావ్యలింగము.

---

1. క. పొఢి. చ. ప్రౌఢ. 2. క. నంబు. చ. నంపు. 3. చ. సింధు. 4. క. చొచ్చె. చ. సొచ్చె. 5. క. లొదుఁగ. చ. లొరుఁగ. 6. క. పొడము. చ. వొడము.

సీ. సుధయొల్కనెఱివేణి సోమార్ధమునుబోలి చెఱుకించె దుర్గ లే[1]ఁజెమరునొసలు
కుర్కురభర్తృదగ్గోళంబు శీధు సంసేవనం[2]బునఁబోలె జేవురించె
విష్ణు నన్యాసక్తు వీక్షించుటనుబోలె ముక్తకేశికి బొమముడి జనించెఁ
ద్వరితనిశ్శ్వాసవేదనఁబోలెఁ గంపించె విజయునివదనారవిందదళము

తే. పరమపావనమైన తత్పాండరీక,పుణ్యతీర్థావకాశ మపూర్వ[3]శుద్ధిఁ
[4]బెనుచు నృపకన్యకాసఖీజనుల వివిధ,విలసనంబున జనియించు నలుక ననఘు !

టీక. అనఘు! = గొప్పమునీ! పరమపావనము, ఐన = మిక్కిలిపవిత్రమైన; అపాండ..... వకాశము = ఆ పాండురంగక్షేత్రపుపుణ్యతీర్థప్రదేశమును; అపూర్వశుద్ధిక్, పెనుచు = కనివినియెఱుఁగని శుద్ధితో పెంపొందించు - కలఁతపెట్టు; వివిధవిలసనంబులక్ = వివిధములగు విలాసములచే; జనియించునలుకక్ = పుట్టిన కోపమున; సుధ యొల్కు = అమృతముకారునట్టి; నెఱివేణిసోమార్ధమును బోలి = కేశములందలి నెలవంకతో సరియగునట్లు; దుర్గ.....నొసలు = కాళియొక్క చెమరుతోఁ గూడిన నుదురు; శీధు .....బోలెక్ = మద్యసేవనమునకో యనునట్లు; కుర్కుర.....గోళంబు = కాలభైరవునికనుగ్రుడ్లు; జేవుఱించెక్ = ఎఱ్ఱబడెను. అన్యాసక్తుక్ = ఇతరవనితపై ఇష్టముకలవానిని; వీక్షించుటనుబోలెక్ = చూచుటచేతనో అనునట్లు; ముక్తకేశినిబొమముడి = ముక్తకేశినికి కనుబొమల ముడిపాటు; త్వరిత.....బోలెక్ = తొందరపాటుతోడి ఊపిరితీయుటవలని బాధచేతనో యనునట్లు; విజయుని.....దళము = అర్జునుని ముఖపద్మము. అలం. ఉపమ, ఉత్ప్రేక్ష, కావ్యలింగము.

క. పొడఁగనిరి పడఁతు లయ్యెడ, బొడలపొడలయెడలి తపసిపుట్టువుఁ గప్పన్
జడభరతనిభము నరహరి, యడుగుఁ బుడమి సరియ వెడలి యఁట చనుదేరన్.

టీక. పడఁతులు = స్త్రీలు; పొడల.....పుట్టువుక్ = మచ్చమచ్చల దేహముగలమునిని; జడభరతునిభముక్ = జడభరతునితో సమానమగుదానిని; నరహరి.....సరియక్ = విష్ణువుపాదపీఠ భూమియందలి రంధ్రమునుండి; చనుదేరక్ = రాగా; పొడదనిరి = చూచిరి. ఆలం. ఉపమ.

చ. కనకము[5]వేరొ రోహణనగంబొ సుధాంబునిధానగర్భమో
యనిమిషకార్ముకం బుదయ మయ్యెడు నొప్పగునొక్కొ దీనిపు
ట్టిన[6]కడ యంచు విస్మయము [7]డింపక చంపకపుష్పనాసికల్
చొనిపిరి వాలుఁజూపులల చుట్టును దర్దురపట్టి[8]భద్రునిన్. 302

టీక. కనకము.....నగంబొ = బంగారు వేరిటి రత్నపర్వతమో! సుధాంబు..... గర్భమో = పాలసముద్రపు నడిమిభాగమో! అనిమిషకార్ముకంబు = ఇంద్రధనుస్సు; దీనిపుట్టినకడ=దీని (ఈ కప్ప) జన్మస్థానము; విస్మయముక్ = ఆశ్చర్యమును; డింపక = దింపక - తగ్గింపక; చంపకపుష్ప నాసికల్ = సంపెగపూలవంటి ముక్కులు గల స్త్రీలు; దుర్దురపట్టభద్రునిక్, చుట్టును = కప్పలజేని చుట్టును; వాలుఁజూపుల = వాల్చూపులను వలను; చొనిపిరి = ప్రవేశపెట్టిరి - ఉంచిరి. అలం. సందేహము, రూపకము.

తే కందుకము గాదు కేళీశుకంబుగాదు, పల్కువీణియగాదు దర్పణముగాదు
వర్షపిశునంబుఁ బట్టఁ బల్వారుసఁ జనిరి, చంచలాక్షులు చపలప్రచార లెందు. 303

---

1. చ. జిలగు. 2. క. బును. చ. బున. 3. క. సిద్ధి. చ. శుద్ధి. 4. క. బెనచు. చ. బెనుచు. 5. క. వేరు. చ. వేరొ. 6. చ. కత. 7. చ. దింపక. 8. చ. బద్ధునిన్.

టీక. కందుకము = బంతి; కేళీశుకంబు = విలాసార్థమైన చిలుక; దర్పణము = అద్దము; వర్ష పిశునంబుల్ = వర్షమునకు కారణమగు కప్పను; చంచలాక్షులు = బెదరు కన్నులుగల స్త్రీలు; చపల ప్రచారలు = దుర్వినీతమగు నడత కలవారు. ఆలం. అర్థాంతరన్యాసము.

తే. యువజనంబులఁ దనయురిఁ దవులపఱిచు, కీలు గలిగిన యొక నీలనీలవేణి
తురుము విరిదండయురి వారిచరముఁజిక్కఁ, వఱుపనేఱిక మదిఁ జిక్కువడియెఁదాన.

టీక. యువజనంబుల్ = యువకులను; తనయురిఁ దవులుపఱిచు, కీలు = తనవలలోఁ దగు ల్కొనఁజేయు నేర్పు; నీలనీలవేణి = మిక్కిలి నల్లని కురులుగల వనిత; తురుమువిరిదండయురిన్ = కొప్పులోని పూలమాలయురిచే; వారిచరమున్ = కప్పను; చిక్కువఱుపనేఱిక = పట్టుకొనఁజాలక; తాన = తానే; మదిన్ = మనసులో; చిక్కువడియెన్ = కలఁతపొందెను. ఆలం. విషమము.

తే. చొచ్చి చనఁ బట్టుటకు నొక్కమచ్చెకంటి,మ్రోలఁ బరచిన[1]చేల దర్దురము దాఁకొఁ
దొంటిపుట్టునఁ దనయంటు సంటువారి,మీఁది మమకార నది [2]ద్రవ్వ నీఁదుకరణి.

టీక. మచ్చెకంటి = స్త్రీ; చేల = వస్త్రమును; ['చేల = మూఢము' అని పూర్వటీక.] దర్దు రము = కప్ప; తొంటిపుట్టునన్ = వెనుకటిజన్మమున; అంటుసంటువారిమీఁది మమకారనది=బంధువుల పయిగల ప్రేమ యను నదిని; ద్రవ్వన్ = ఈఁదుకరణిన్ = పూర్ణముగా ఈఁదురీతిని; దాఁటెన్. ఆలం. ఉపమ.

క. ఆ వర్షాభూవిభునకు, హావళి దఱిచయ్యె బిసరుహాక్షులచేత
రావణునకు వైకుంఠపు,రావాసస్త్రీలచేతియలజడివోలెన్. 306

టీక. ఆ వర్షాభూవిభునకున్ = ఆ కప్పలఱేనికి; బిసరుహాక్షులచేత = తామరలవంటి కన్నులు కల స్త్రీలచేత; హావళి = ఉపద్రవము; వైకుంఠ.....అలజడివోలెన్ = (శ్వేతద్వీపము నందలి) వైకుంఠనగరవనితలవలని శ్రమవలె; తఱిచు, అయ్యెన్ = ఎక్కువయ్యెను. [రావణుని అచటి స్త్రీలు పతివ్రతల పురుగుగా పరిగణించి యల్లరిచేయుట ప్రసిద్ధము.] ఆలం. ఉపమ.

ఆ. పూర్వజన్మకుంభభూశిష్యముఖ్యుండు, భేకరూపకూపబింబితుండు
ప్రయుతసుతుఁడు దవులుపడఁడయ్యె భూపాల, తనయసఖులచేత ధాతృతనయ!

టీక. పూర్వ.....శిష్యుఁడు = కడచినజన్మలో అగస్త్యుని శిష్యుఁడైనవాఁడు; భేక... బింబి తుండు = కప్పరూపమైనహీనజన్మకలవాఁడు; తవులుపడఁడయ్యెన్ = చిక్కకపోయెను. ధాతృ తనయ! = నారదా!

క. నరనాథపుత్రి యత్తఱి, నురుకుచకచజఘనభారయుతయయ్యె మదిన్
ధరియించెఁ గార్యభరమున్, గిరిగహనద్వీపసహితక్షితి ధృతిఁబోలెన్. 308

టీక. నరనాథపుత్రి = రాజకుమారిక; ఉరు.....యుత, యయ్యెన్ = గొప్పకుచములయు, కురులయు, పిఱుదులయు బరువుతో కూడుకొన్నది, అయినప్పటికిని; గిరి.....క్షితి = కొండలతోను, అడవులతోను, ద్వీపములతోను కూడిన భూమి; ధృతిఁబోలెన్ = ధైర్యమునువలె; కార్యభరమున్, ధరియించెన్ = కార్యమును నెఱవేర్చు భూనికను గ్రహించెను. ఆలం. క్రమము, ఉపమ.

ఉ. పన్నిద మెద్దియే నిడుఁడు పట్టెదఁ జూడుఁడు దీని నంచు నా
కన్నియ చిన్ననవ్వొలయఁగాఁ జెలికత్తియలం [3]దదుద్యమ
చ్ఛన్నమనస్కులం దెగడి చంచలకాంచికలాప[4]వాగురా
సన్నహనంబునన్ సలిలజంతులలామముఁ బట్టి నుబ్బుచున్. 309

---

1. క. బేల. 2. చ. ద్రవ్వ. 3. దద్యుద. 4. క. వాగురీ. చ. వాగురా.

టీక. పన్నిదము = పందెము; ఎద్దియేక్ = ఏది కావలసినను; చిన్ననవ్వు = చిఱునవ్వు; ఒలయఁగాక్ = ప్రకాశింపఁగా; తదు...మనస్కులక్ = దానిని పట్టుకొను ప్రయత్నముచే ఆక్రమింపఁబడిన మనస్సుకలవారిని; తెగడి = నిందించి; ["తనూద్యమచ్ఛన్నమనస్కులక్ = కొంచెపుఁబ్రయత్నము చేత కప్పఁబడిన మనసుకలవారిని - విశేషప్రయత్నము లేనివారిని."అని పూర్వటీక.] చంచల.....సన్న హానంబునక్ = కదలుచున్న మొలత్రాడను వలయొక్క ఏర్పాటున; ఉబ్బుచుక్ = పొంగుచు; సలిల జంతులలామమక్ = నీటిజంతువగు కప్పను; పట్టెన్.

తే. సర్వతీర్థప్రదేశప్రశస్తమతికిఁ, గాంచిఁ దవులుట దన కర్హ్యా మంచు నొక్కొక్క
తవులువడియుండె వరుణదంతావళంబు, పడఁతి యురిఁజేసె మెడ[1]చుట్టి పసిఁడి రశన.

టీక. సర్వ.....మతికిక్ = సమస్తములగు పుణ్యక్షేత్రములను కొనియాడు బుద్ధి కలవానికి; కాంచిక్ = కాంచీక్షేత్రమున, మొలనూలియందును; తగులుట = ఇష్టపడుట, తగులుకొనుటయు; అర్హ్యము = తగినది; వరుణదంతావళంబు = కప్ప; పడఁతి = రాజపుత్రి; పసిఁడిరశనక్ = బంగరుమొల నూలిచే; చుట్టి; ఉరిక్ = బంధమును; చేసెన్. అలం. ఉత్ప్రేక్ష.

సి. పులుఁగునాడించు[2]చొప్పున మించు నాడించుమించున సకిన నాడించినట్లు
లా రామ చిత్రశాలూరంబు మదహాసకౌముదీపరిష్కృతగండఫలక
యగుచు నించుకవడి యాడించి కప్పకు వెఱచిన యొకవృద్ధవిప్రిమోఁద
వైచి తచ్ఛాపంబువలన సఖీజనంబును దాను దద్భీకమునకు భార్య
ఆ. [3]లైరి; యిట్లు తనకు ననురూప తనురూప్యశీలములఁ దలిర్చు నాలిపిండు
గలుగుటయును నయఁతుఁ డలఘుసంసారాబ్ధి,నీఁదుఁ [4]దొంటియీఁతయినుమడింప.

టీక. పులుఁగును = పక్షిని; ఆడించుచొప్పునక్ = ఆడించురీతిని; మించుక్ = మెఱపును; మించునక్ = రీతిని; సకినక్ = బొమ్మను; ఆ రామ = ఆ యువతి; మద.....ఫలక, యగుచుక్ = గర్వసూచకమగు చిరునవ్వు అను వెన్నెలతోఁగూడిన చెక్కిలి కలదగుచు; చిత్రశాలూరంబుక్ = రంగులకప్పను; ఆడించి; వెఱచిన = భయపడిన; తద్భీకమునకుక్ = ఆ కప్పకు; అనురూప.....శీల ములక్ =తగిన (సమాన) రూపమునను, నడతను; తనర్చు = ప్రకాశించునట్టి; ఆలిపిండు=భార్యలసంపు; అలఘుసంసారాబ్ధిక్ = గొప్పదైన సంసారసముద్రమును; తొంటియీఁత = వెనుకటి యీఁదులాట; ఇనుమడింపక్ = రెండింతలు కాఁగా; ఈఁదుక్ = ఈఁదుచుండెను.

తే. అధిపతనయకు మును బహిఃప్రాణము లగు,చామ లెవ్వారు వారెల్ల [5]సతికి దాయ
లైరి మండూకసార్వభౌమార్థతనువు, లైనదినముల; సాపత్న్య[6]మెంత కీడు. 312

టీక. అధిపతనయకుక్ = రాజపుత్రికకు; బహిఃప్రాణములు = బయటి జీవములు - ప్రాణసమా నలు; చామలు = స్త్రీలు; మండూక.....తనువులు = కప్పఱేనిభార్యలు; ఐన, దినములక్ = ఐన రోజులందు; సతికిక్ = రాజపుత్రికకు; దాయలు = పగవారు; సాపత్న్యము = సవతిగా ఉండుట; కీడు = హాని అలం. అర్థాంతరన్యాసము.

ఉ. నున్ననిమోము మీసముల నూఁగును జెన్నటిగాకమున్న [7]మా
యన్నవుగా! గృహస్థులకు సగ్రణివై మను'మంచు మున్ను వే
గన్నులవేల్పుదెల్ప [8]నదిగా దని వాదముసేయు ధైర్యసం
పన్నుఁడు దేర్పఁగాఁ దొణఁగెఁ [9]బాదనతిం గుపితప్రియాతతిన్. 313

---

1. చ. చుట్టె. 2. చ. యొప్పున. 3. క. యయ్యెనిట్లు. చ. వైరియిట్లు. 4. తొంటి. 5. క. సత్రకి. చ. సతికి. 6. క. మెంతకీడు. చ. మంతగీడు. 7. యాసన్నము. క. చ. మాయన్నము. 8. చ. నిది. 9. క. పాద.

టీక. నున్ననిమోము = స్నిగ్ధమైన ముఖము; మీసములనూఁగును = నూనూఁగుమీసములును; చెన్నటిగాకమున్న = వ్యర్థమగుటకు మునుపే - నశింపకమున్నే; అగ్రణివై = ముఖ్యుఁడవై; మనుము= జీవింపుము; మున్ను = తొల్లి; వేగన్నులవేల్పు=సహస్రాక్షుఁడు - ఇంద్రుఁడు. వాదముసేయు=చర్చించు నట్టి; ధైర్యసంపన్నుఁడు = ధైర్యశాలి - అయుంతుఁడు; కుపితప్రియాతతికి = ప్రణయకోపము వహించిన భార్యలగుంపును; పాదనతికి = కాళ్లకు మ్రొక్కులుచే; తేర్పుఁగాఁ = శాంతింపఁజేయుంటకు; తొడఁగెఁ = సిద్ధపడెను.

తే. విషమశరుఁ డేయు తూపుల వేట్లు నెన్ను, వాఁడు వాధూలమునిశాపపర్ణతతుల
రాతికొడుకైన యిల్వలారాతిచట్టు, మనసు గరఁగించి మమతలఁ [1]బెనఁగెఁ గాన.

టీక. వాధూల.....తతులకి = వాధూలమునిశాపాక్షరములచే; రాతికొడుకు, ఐన = కప్పయైన; ఇల్వలారాతిచట్టు = అగస్త్యశిష్యుఁడు - అయుంతుఁడు; మమ.....గానఁ = కోరికలందుఁ దగుల్కొనెను కావున; విషమశరుఁడు = మన్మథుఁడు; ఏయు తూపులవేట్లఁ = ప్రయోగించు బాణములదెబ్బలను; ఎన్నువాఁడు = లెక్కించువాఁడయ్యెను.

తే. స్వాతిమేఘుంబుచినుకులు వనధిశుక్తి, వితతి ముయ్యాఁడునై మౌక్తికత వహించు
కరణి నయుతునిప్రేమ తత్కాంతలందు, నిలిచెఁ బర్యాయపాత్రతానియమసరణి.

టీక. స్వాతి.....చినుకులు = స్వాతికార్తెమేఘపు వానచినుకులు; వనధిశుక్తితతిఁ = సముద్రమందలి ముత్యపుచిప్పలందు; ముయ్యాఁడునై = పరిపూర్ణతనుపొంది-అందముకలదై; మౌక్తికతఁ = ముత్యము లగుటను; వహించుకరణిఁ = పొందురీతిని; పర్యాయ.....సరణిఁ = వరుసక్రమము ననుసరించిన పద్ధతిని; తత్కాంతలందుఁ = ఆ స్త్రీలయందు. నిలిచెఁ = స్థిరమై యుండెను. అలం. ఉపమ.

క. మునిపతికి రాజసుతకును, దనయుఁడు జన్మించె; నంతఁ దచ్ఛాపపుటి
ర్లును విరిసె; జ్ఞానచంద్రుఁడు, గనుపట్టెఁ; విష్ణుపదము గానఁగవచ్చెన్. 316

టీక. తచ్ఛాపపుటిర్లును = ఆ వాధూలమునిశాపమను చీఁకటియును; విరిసెఁ = తొలఁగెను; విష్ణుపదము = ఆకాశము, విష్ణువుండు స్థానమగు మోక్షము. అలం. రూపకము.

వ. సలపితుం డగుట మంద[2]పాలసమశీలుం డగు ప్రయుతనందనుచరిత్రం బద్భుతరసైకపాత్రంబయ్యె నిట్లు,

టీక. సలపితుండగుటఁ = మాటలు వచ్చినవాఁడగుటచే; కప్పరూపును పూర్వజ్ఞానముకలవాఁడగుటచే; మండపాలునిపక్షమున లపితోఁ గూడినవాఁడనుట.

క. గృహమేధిధర్మ[3]వర్మా, సహమతి యగు కుమతి యయుతుచందమున సుదు
స్సహదుఃఖగ్రాహోనన, గుహాఁ బడు నని వింటి మును ముకుందునిచేతన్ 318

టీక. గృహ...మతి = గృహస్థధర్మమను కవచము నోర్వనివాఁడు - గృహస్థధర్మము నోల్లనివాఁడు; కుమతి = చెడ్డబుద్ధి కలవాఁడు; సుదుస్సహ.....గుహఁ = మిగుల సహింపరాని దుఃఖమను మొసలియొక్క గుహవంటి నోటిలో; ముకుందునిచేతఁ = విష్ణువువలన; వింటిన్. అలం. రూపకము.

ఆ. విష్ణుభక్తులై వివేకులై తృష్ణావి, [4]దూరులై స్వకుటీపురాణాబ్ధి
సమయసంభృతార్థసంతృప్తిగాఁ గొని, నడచువారు భవమునఁ గడచువారు. 319

---

1. చ. బెనఁగు. 2. చ. పాట. 3. క. వర్మా. చ. మర్మా. 4. క. పూరులై. చ. దూరులై.

NEHRU MEMORIAL LIBRARY & N. BHAVAN D. P. I. Acc. No.

టీక. వివేకులై = జ్ఞానులై; తృష్ణావిదూరులై = ఆశకు దూరముగానున్నవారై - ఆశ లేని వారై; స్వకుక్షిపూరణంబు = తనపొట్టను పోసికొనుట: సమయ .....సంతృప్తిగాక్ = ఆ యా కాలమునకు దొఱికిన వస్తువులచే తృప్తికల్గునట్లు; కొని = గ్రహించి - ఉన్నదానితో తృప్తిపడి; భవముంగడచువారు = సంసారమునుండి తప్పించుకొనువారు - ముక్తులు; (అగుదురనుట.)

సీ. అని పార్వతీనాథుఁ డమరసంయమిఁ జూచి పరమభాగవతప్రపత్తిగలుగు
నీవిట్లు ప్రార్థింప నిఖిలోన్నతము లగు వైవతక్షేత్రతీర్థములమేళ
నం బెఱింగించితి నానాకథానిధానం బగుదాని; నెన్నఁడును దీని
వైష్ణవధర్మప్రవర్తనం బెడలిన యసదుల కెఱుకసేయకుము నీవు
తే. గుప్తముగఁజేయు మనుడు భర్గునకు మ్రొక్కి
మునిముని ధ్యేయ! నీకతంబున దురాప
రూపతక్షేత్రరాజస్వరూప మెఱుఁగఁ
గంటి గరిగంటిగాని సౌఖ్యములఁగంటి. 320

టీక. అమరసంయమిన్ = దేవమునిని - నారదుని; పరమ.....ప్రపత్తి = గొప్పవారగు భగవద్భక్తుల శరణు; మేళనంబు = కూడిక; నానా.....నిధానంబు = అనేకకథలకు నిధియైనది; వైష్ణవ.....నంబు = వైష్ణవాచారము ననుసరించిన నడత; ఎడలిన = చెడిన; అసదులకున్ = అల్పులకు; గుప్తముగన్ = రహస్యమైనదానిని; భర్గునకున్ = శివునకు; ముని = నారదుఁడు; మునిధ్యేయ! = మునులచే ధ్యానింపఁబడు శివుఁడా! దురాప .....రూపము = పొందరాని ఆ గొప్పక్షేత్రముయొక్క స్వరూపమును; ఎఱుఁగన్, కంటిన్ = తెలిసికొంటిని; గరిగంటిగాని = తఱుగని; కంటిన్ = పొందితిని.

చ. భయము నదల్చి దుఃఖములఁ బాచి సుఖంబులఁ బ్రోదిచేసి త
ద్దయుఁ దిల[1]కించు నీయడుగుఁదమ్ముల నిమ్ములఁ గొల్చి నిత్యసం
శ్రయ మొనరించు నాకిఁక నసాధ్యము[2] లే; దిది యట్ల[3]యౌను; †దు
ర్ణయభవసాగరోత్తరణనావికు లాదిమవైష్ణవోత్తముల్. 321

టీక. అదల్చి = బెదరఁగొట్టి; పాఁచి = పోఁగొట్టి; ప్రోదిచేసి = పెంచి; తద్దయున్ = మిక్కిలి; నీయడుగుఁదమ్ములన్ = నీ పాదపద్మములను; ఇమ్ములన్ = భక్తితో; ఆదిమవైష్ణవోత్తముల్ = ప్రధాన విష్ణుభక్తులు; దుర్ణయ.....నావికులు = చెడ్డదైన సంసారసాగరమును దాటుటకు నావికులును. (అగుదురనుట.) తామితరించుచు నితరులను దరింపఁజేయుదురనుట.

క. అని పౌనఃపున్యం[4]బుగ, వనజాసనసూతి మ్రొక్కి వలగొని హరు వీ
డ్కొని పొండరికమునకున్, జని భైమిం దీర్థమాడి చక్రి భజించెన్. 322

టీక. పౌనఃపున్యంబుగన్ = మాటిమాటికిని; వనజాసనసూతి = నారదముని; వలగాని = ప్రదక్షిణముచేసి.

క. భజియించి తత్ప్రసాద, వ్యజనానిలశమితతాపుఁడై యిప్పుడు న
బ్జజసూతి దక్షిణద్వా, రజగతి నున్నాఁడు సుస్థిరప్రమదమునన్. 323

---

1. క. కించి. చ. కించు. 2. చ. లేదని. 3. చ. యాన. † దుర్భయ. క. 4. చ. బున.

టీక. తత్ప్రసాద.....తాపుఁడై = ఆ దేవునియనుగ్రహ మను వీవనగాలివలన శాంతిపొందిన తాపముకలవాఁడై; అబ్జజసూతి = నారదుఁడు; సుస్థిరప్రమదమునన్ = నిత్యసంతోషమున; ఉన్నాఁడు.

క. అని కథకుఁడు శౌనకముఖ,మునులకు హరిదివ్యచరితములు దురితతమో
దినకరకిరణాయితములు,వినిపించెఁ గళావ[1]లీశ! వేదాద్రీశా! 324

టీక. కథకుఁడు = కథలను చెప్పు సూతుఁడు; దురిత.....యితములు = పాపములను చీఁకటులకు సూర్యుని కిరణములయినవానిని; కళావళీశ! కళలగుంపునకు ప్రభువా! సమస్తకళలను ఎఱింగినవాఁడా!

శా. దిగ్దంతావళకర్ణచాలన సముద్వ్యల్లన్మరుత్పల్లవ
ప్రగ్ధిప్తిప్రకటప్రతాపశిఖిసంఛన్నాఖిలాశాంత! స
మ్యగ్దానాధరితామరద్రుమ! రమాప్రాణేశభక్తప్రియా!
ప్రాగ్దిక్కాసరిపీఠికాధిపసభాపద్మాకరాహస్కరా! 325

టీక. దిగ్దంతావళ.....లాశాంత! - దిగ్దంతావళ = దిగ్గజములయొక్క; కర్ణచాలన = చెవుల కదలికచే; సముద్వ్యల్లత్ = ఎక్కువగా చలించుచున్న - బాగుగా వీఁచుచున్న; మరుత్పల్లవప్రగ్ధిప్తి = పిల్లగాలుల గుంపులయొక్క ప్రౌఢిమచే; ప్రకట = ప్రసిద్ధమైన - వృద్ధిపొందిన; ప్రతాపశిఖి = ప్రతాపమను అగ్నిచే; సంఛన్నాఖిలాశాంత! = కప్పఁబడిన (వ్యాపింపఁబడిన) సమస్తదిక్కుల చివటి భాగములు కలవాఁడా! [నీకీర్తి సర్వదిక్కులయు అంతములను చూచినదనుట.] సమ్యక్.....ద్రుమ! = లెస్సలైన దానములచే క్రిందుచేయఁబడిన కల్పవృక్షము కలవాఁడా! రమా.....ప్రియా! = విష్ణు భక్తులకు ఇష్టుఁడైనవాఁడా! ప్రాగ్దిక్.....హస్కరా! = తూర్పుదిక్కునందలి సింహాసనాధిపతుల (రాజుల) సభలనెడి తామరకొలఁకులకు సూర్యుఁడైనవాఁడా! అలం. రూపకము, ఉపమ.

క. విద్వత్కుముదనిశాకర!, విద్వేషివరూధినాథవేశంతమదాం
ధద్విరద! కీర్తిసంవృత, సద్వీప! దిలీపభూపసదృశాటోపా! 326

టీక. విద్వత్...కర! = పండితులను కలువలకు చంద్రుఁడగువాఁడా! విద్వేషి...ద్విరద! - విద్వేషివరూథనాథ = శత్రుసేనానాయకులను; వేశంత = బురదనేలలకు; మదాంధద్విరద! = మదించిన ఏనుఁగైనవాఁడా! కీర్తి.....ద్వీప! = కీర్తిచే వ్యాపింపఁబడిన - (ద్వీపయంతమైన) భూమండలము కలవాఁడా! దిలీప.....టోపా! = దిలీపమహారాజుతో సమానమగు ఆడంబరము కలవాఁడా! అలం. రూపకము. ఉపమ.

మాలిని. సరసకరణరతీశా! షట్సహస్రాన్వయేశా!
నిరవధికగుణాబ్ధీ! నిత్యసంతోష్యపలబ్ధీ!
హరిహయసమభోగా! యాచమానానురాగా!
కరగతనిగమాళీ! కావ్యకృత్పద్మహేళీ! 327

1. చ. కేశ!

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc.

టీక. సరస...రతీశా! = శృంగారగుణమునకు మన్మథుఁడా! షట్సహస్రాన్వయేశా ! = ఆఱువేలనియోగివంశమున శ్రేష్ఠుఁడా! నిరవధికగుణాబ్ధీ = అంతములేని గుణములకు సముద్రుఁడగువాఁడా! నిత్యసత్యోపలబ్ధీ! = సర్వదా సత్యమున ఆసక్తికలవాఁడా! హరి...భోగా! = ఇంద్రభోగములకుసమాన మైన భోగములు కలవాఁడా! యాచ.....రాగా!= యాచకులయెడ ప్రేమకలవాఁడా! కర... తాళీ! = అవగతములగు సమస్తవేదములు కలవాఁడా ! కావ్య...హేళీ ! = కవులను కమలములకు సూర్యుఁడగువాఁడా! (వారిని సంతోషపెట్టువాఁడా! అనుట.) అలం. రూపకము, అనుప్రాసము. గద్యము. ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథప్రణీతంబయిన పాండురంగమాహాత్మ్యం బను పరమభాగవత చరిత్రంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

టీక. ప్రథమాశ్వాసగద్యమునకువలెనే.

ఇది శ్రీగౌతమసగోత్రపవిత్రం బులుమూపనామక సీతారామస్వామ్యవధానిసుపుత్ర సకల విద్వజ్జనవిధేయ వేంకటరమణనామవిధేయ గ్రథితంబైన పాండురంగమాహాత్మ్య టీకయందు సర్వంబును పంచమాశ్వాసము.

సమాప్తము

పద్యసూచిక

* ఈ గుర్తుగలవి వచనములు.

పద్యము.	పుట.
అ	
అంజనపుంజ	225
అండజాధీశ	82
అంతఁగొంత	305
అంతఁబద్మతీర్థ	304
అంతర్వాణి	277
అంతర్మగ్న	170
అంత వసంత	200
అందునగ్రజు	12
అందునొకసర	271
అందు వసి	104
అంధకరిపు	22
అంబుజానన	189
అంబోధరము	149
అంభోరాశిగ	126
అంశేందూద్వహు	97
అఁటఁజనివటు	353
అఁటనొక	241
అఁట సుశీల	255
అకుటిలగుణ	339
అక్కయీరీతి	140
అఖిలకల్యాణ	274
*అఖిలతీర్థరా	106
అఖిలధర్మంబు	333
అగరుంగుంకుమ	199
*అజ్జగతీసుప	129
అటులేనియం	299
*అట్లు చను	35
అడవికిఁజేఁట	290
అడుగునడుగుల	180
*అతండు కళింగ	128
*అతఁడొక్కనాఁడు	140
అతఁడనూచాన	129
అతఁడధికభక్తి	308
అతఁడు కళింగో	132
అతఁడుసన్న్యసిం	308
అతనిఁదనసొమ్ము	255
అతనిసహోద	21
అతనిసోద	15
అతిదుర్లభంబు	231
అతిమానుష	251
అతిరహస్యంబు	114
అతివ! తీర్థాదర	243
అతివ! తొల్లింటి	252
అత్తఱి నిప్పు	331
అత్తార్క్ష్యధ్వజు	311
అత్తీర్థము	103
అత్తోలుకొల	274
అది తనదేహం	259
*అది భవదీయ	289
అదిమొదలుగ	320
అదియంటట్లు	101
అదియెమహా	302
అది యొకనాఁడు	257
అది సజ్జన్యం	48
అద్భుతమయ్యెడు	167
అద్రిగ్రావము	205
అద్రిభృదుత్త	302
అనవుడునట్లు	215
అని కృతనిశ్చ	46
అని కథకుఁడు	365
అని కొనియాడి	40
*అని తదీయ	138
అని తనయాలిని	156
అని తనునీక్రియ	338
అని దాక్షాయణీ	122
అని దేవకీకుమా	229
*అనిన నగి	324
*అనిననప్పద్మ	306
అనిన్ వడ్డింప	247
అని నారదుండు	289
*అని నిఖిలభువన	6
అని నిజ తనూజ	61
*అని నిశ్చయించి	326
అని నిశ్చలతర	115
అని నృహర్యక్ష	355
అని పరమాసన	214
అని పలికి	119
అని పలుకుసిద్ధ	118
అని పలుకు	45
అని పల్కునమ్మ	305
*అని పద్మతీ	307
*అని పార్వతీ	364
అని పౌండరీక	364
*అని మఱియు	285
*అని మఱియు	295
*అని మునితన	348
*అని మూర్త్యర్చన	93
*అని యంత	244
*అని యమ్మని	43
అని యాదరించి	328
*అని యట్లభి	6
*అని యివ్విధం	250
అని యాక్రియ	288
అని యాగతి	217
అని యుధిష్ఠిర	297

పద్యము.	పుట.
అని యొప్పుకేతు	306
అని లోకత్రయ	227
అని వనజాక్షు	319
అని వరమిచ్చి	255
అని వలగొని	286
*అని వెండియు	230
అని శివుఁడు	109
అని శ్రీపతి	273
అని సింహాంబు	311
అని సూతుఁడు	110
అనుకంప	83
అనుచుండ	280
అనుచితశత	244
*అనుచు సభా	40
అనుటయు సంభ్ర	246
అనుడు దరహాస	336
అనుడు నగ	45
అనుడు నట్ల	305
అనుడు నుడు	163
అనుడునెలనాగ	242
అనుడువేలుపు	323
అనునర్థంబులు	306
అనుభూతాఖిల	275
అన్నంబొండిక	247
అన్నయలక్ష్మ	10
అన్వహాముక్	67
*అపవిత్రఁబగు	154
అవుడు పినాక	316
అపునరావృత్త	125
*అప్పుడప్పటు	201
అబ్ధితోఁగూడ	33
అభినవాయాతు	180
అభిముఖతత్త్వ	295
అభిషేకమైన	70
*అభ్యుదయపరం	23
అమర్ద్రోహివిరో	160
అమరాధీశుఁడు	308
అమితపిశాచ	170
అమితభోగా	276
అమితమునై	250
అమృతభుగాస్య	333
అమృతమయ	162
*అమ్మవారోత్సవ	148
అరచంద్రులోని	207
అరుగుదెంచి	318
అరుణావిష్కృతి	214
అరుదెంచి జము	160
అర్కుండువెలుగుట	307
అర్ధమరేయి	146
అర్ధయోజన	85
అర్పించి నిలిచి	214
అలఁతిపిసాళి	236
అలకతిమిరంబు	75
అలఘుజగ	78
అల తీర్థస్థలి	234
అలమి త్రిలోక	260
అలరాధికా	209
అలరుఁదేనియ	192
అలరు నలరుచిర	269
అలవోక కన	59
అలసంబుల్	234
అలికులభాగ	82
అలికులవేణి	65
అవగుణగణ	335
అవచూడబర్హా	216
అవతారమందె	1
అవసరంబు	358
*అవ్విధంబున	254
అసిధారా	297
అస్తంభతపో	326
అస్మత్క్షేత్ర	319
అస్మదంకధారి	228
అస్మదాదిమాన	356
అహరారంభ	91
అహితగోత్ర	43
అహితాహిత	295
ఆ	
ఆబుషులప్రశ్న	24
ఆకంబులలిత	85
ఆకంసారి	299
ఆకమలేక్షణుం	312
*ఆకర్ణింపు	64
*ఆకర్ణింపు	128
*ఆకర్ణింపు	197
*ఆకర్ణింపు	288
ఆకాశతత్త్వ	203
ఆకుండలాఖ్య	303
ఆకుంభజు	45
ఆకుంభప్రభ	102
ఆకుమఱుంగు	151
ఆకుముదాప్త	300
ఆకొండనెత్తా	115
ఆక్రోశంబొన	159
ఆక్షేత్రంబున	163
ఆక్షేత్రంబున	167
ఆక్షేత్రమును	123
ఆక్షేత్రస్థలి	125
ఆగమసముద్ధ	224
ఆచమూరువు	290
ఆజానుదీర్ఘంబు	161
ఆటకుమెచ్చి	47
ఆడినఁగూడిన	335
ఆతరి నన్నగరీ	147
ఆతరి నొక	270
ఆతీర్థంబున	105
ఆతీర్థతనువు	303
ఆతీర్థమునకు	108
ఆతీవ్రాంశుని	240
ఆత్మనామవస	167
ఆత్మవాహనముల	357
ఆదంపతులకు	14
*ఆదికల్పంబు	64
ఆద్యశివాధిష్ఠిత	212
ఆద్యుఁబ్రణవ	180
ఆధవళకిర	262
ఆధేనువుతక్కృత	345
ఆనందకాన	2

పద్యము.	పుట.
ఆనతమూళిదై	230
ఆనరసింహు	303
ఆనలినాయతా	275
ఆనాదము	238
ఆనీచుం డొక	304
ఆన్యకేసరి	303
ఆనెలవుల	162
ఆపంచత్వముగా	308
ఆపద్మిని దిన	203
ఆపరమేశ్వరి	34
ఆపాదమస్తంబు	69
ఆపురవైరి	167
ఆపృథ్వీసుర	347
ఆపెనువెల్లి	78
ఆపైదలి ప్రాణే	135
ఆభగవంతుఁ	322
ఆభ్రమైనది	317
ఆమండోదృవ	271
ఆమధుమక్షిక	271
ఆమధువైరి	105
ఆమహనీయ	101
ఆమహీసురు	128
ఆమాయాగవి	346
ఆముక్తకేశ	323
ఆమువ్వురిలో	10
ఆయతీంద్రుఁడు	301
ఆయదుభర్త	85
ఆయాలుమగలు	256
ఆయెడమదిక్కు	312
ఆయొంటిపంటి	310
ఆరంగరాజు	10
ఆరవి వాలఖిల్య	52
ఆరాజర్షి పదం	309
ఆరాధామాధవు	195
ఆరామరాజు	11
ఆరామానుజ	16
ఆరురు వీగతిం	290
ఆలక్ష్మణమం	21
ఆలీలావతి	250

పద్యము	పుట.
ఆలో నొకనాఁడా	133
ఆవసుధామర	348
ఆవర్షాభూవిభు	361
ఆవాణీరమణుండు	235
ఆవింధ్యాచల	33
ఆవిదేహాధి	13
ఆవిర్భవించె	200
ఆవిర్భావము	10
ఆవిషము మేన	304
ఆవునదల్చి	76
ఆవు నవనీసు	280
ఆవృత్తోష్ణీలిత	193
ఆవృషలీపతి	304
ఆవెంగళ	12
ఆశమము నావివేక	356
ఆశరదిందుబింబ	322
ఆశరముఖనిభం	291
ఆశుకద్విజ	261
ఆశౌనకుండు	109
ఆసంకర్షణ	103
ఆసచివావతం	10
ఆసతిఁ బల్కు	251
ఆసభ నుక్కుఁగం	354
ఆసమయము	46
ఆహరిహయారి	310
ఇ	
ఇంటను నడ్డ	144
ఇంతకు నూర్ధ్వ	218
ఇంతలు నంతలు	136
ఇంతిం దిరుమల	21
ఇంద్రచాపంబు	206
ఇట నభమిట	73
*ఇట్లగణితగుణ	172
ఇటులనుచు	113
ఇటులు కొన్ని	357
ఇట్టు లత్యుగ్ర	203
*ఇట్లతర్కితోప	258
*ఇట్లతివృద్ధులు	70
*ఇట్లనవరత	207

పద్యము.	పుట.
*ఇట్లు ఋణగ్రహణ	248
ఇట్లునిజబల	51
ఇట్లునిజజల	211
*ఇట్లనుద్దిష్ట	157
*ఇట్లు కుహనా	332
*ఇట్లు పంచమ	133
*ఇట్లు ప్రతిదిన	35
*ఇట్లు లోకోత్త	9
*ఇట్లు సచ్చిదా	284
ఇతరక్షేత్రస్థిత	80
ఇతిహాసపురాణ	235
ఇదమిత్థమ్మని	164
*ఇది శ్రీమత్పరమ	63
,,	127
,,	196
,,	287
,,	366
ఇన్నాలుగు	294
ఇమ్మనవద్య	15
ఇమ్మహి	17
ఇరుగడలం	234
ఇలఁ జతికిల	155
ఇవి నాలుగు	91
ఇవె యాపవృత	37
*ఇవ్విధంబున	41
,,	241
,,	181
,,	185
,,	301
ఇష్టములైన	136
ఇసుమంత	248
ఈ	
ఈకడజాతి	156
ఈకలశోదృవ	61
ఈ గంగాదిక	45
ఈగతిఁ గృతాం	307
*ఈచందంబు	263
ఈచరితంబు	103
ఈచిగురాకు	9

పద్యము.	పుట.
ఈతఁడిటుండఁ	329
ఈతఁడు పద్మ	306
ఈధార్	195
ఈనాశిష్యుల	326
ఈపుంగ్రామణి	284
ఈపృథివీ	113
ఈరీతిఁ గొంత	316
ఈరీతి ప్రమద	56
ఈవడువున	283
"	353
ఈవిధమైన	159
ఈసముద్ర	123
ఉ	
ఉక్కుఁగంబము	102
ఉచితనేపథ్య	112
ఉడుగనిపస్తుల	159
ఉత్తాలఫణి	160
ఉత్పత్తిస్థితి	82
ఉదయంబస్త	8
ఉద్ధతి దక్కి	347
ఉద్యదుత్థాన	341
ఉపమింపఁగ	211
ఉమ పసుపాడి	117
ఉరసిజాదృత	166
ఉరుమతి	13
ఊర్వీధరము	330
ఊహ్యాని హో	130
ఊ	
ఊరకుండిన	100
ఊరుయుగళంబు	180
ఋ	
ఋతువుల నాఁటి	96
ఎ	
ఎంతభాండ	244
ఎందుండి రాక	242
ఎందుఁ బ్రభవిం	319
ఎక్కడికేఁగుదెం	311
ఎడరగుట	150

పద్యము.	పుట.
ఎడ్డెతనపు	148
ఎన్నఁగ నింత	174
ఎన్నిజన్మంబు	152
ఎన్నిద్వారంబు	288
ఎయ్యది దివ్య	234
ఎలయు సీత్కార	136
ఎల్లరుసెల్లచో	155
ఎవ్వఁడుపొండ	313
ఎవ్వఁడు వ్యాధి	294
ఎవ్వనికి వలచె	145
ఏ	
ఏఁగి మహానది	300
ఏటిగుటించి	101
ఏతత్త్రితయ	46
ఏధితయూవ	282
ఏ నమ్ముడుగడ	137
ఏ నింతవాఁడ	349
ఏనేల	97
ఏనోహర	325
ఏపట్టున	98
ఏ భీరువనై	296
ఏవంభూత	162
ఏవంవిధ	22
"	32
"	123
*ఏవంవిధా	15
ఐ	
ఐనంగానిమ్ము	114
ఒ	
ఒకఁడు నిరూఢ	273
ఒకఁడు సుశర్మా	304
ఒకకొన్ని వడి	249
ఒకటికిఁ బది	341
ఒకనాఁటిరాత్రి	141
ఒకనాఁడు	25
ఒకనెత్తురు	142
ఒకబుద్ధి	276
ఒకయింత	158

పద్యము.	పుట.
ఒక్కఁడక్కృత	252
ఒసఁగి యెడ	246
ఒసఁగి సవ్యం	246
ఒసఁగెద వేఁడు	215
ఓ	
ఓగజరాజ	71
ఓపుక్	40
ఓయంభోరుహ	182
ఓరాజవదన	98
ఓరి దురాత్మ!	347
ఓలలితాంగి!	38
క	
కంచి భజించి	333
కందర్పాస్త్రము	340
కందుకము	360
కంబుపాణి	191
కంబువు నరాళ	300
కక్కసపువంక	267
కటిఁ జేలార్థము	262
కఠినకంఠీర	151
(దం) కడిఁదియసురు	219
కతపత్ర మిడ	15
కద్రూజాంగదు	2
కనకమణి	260
కనకముపేరొ	360
కనదధర	117
కనదరుణ	218
కననీ గొడ్రాలు	165
కని యేకారణ	113
కనుగొండ	14
కనుకట్టి	184
కనుదెఱచి	222
కనువిచ్చి	282
కమలాప్తుఁడు	356
కమిచి యఁట	225
కరఁగిన డెంద	146
కరకలిత	323
కరముల్ మోఁచి	314
కరికరంబులు	190

పద్యము.	పుట.
కరివదన	217
కరుణాదూరులు	142
కరుణించి	18
కర్తవు గావు	298
కర్మము కర్తాం	297
కఱికురకక్కసు	294
కలఁకనీరెంత	208
కలఁడొకబోయ	290
కల దాభూద్ర	144
కలదులేదను	130
కలదోకంకణ	178
కలలో వార్తలు	337
కలహంస	258
కలహంసోప	261
కలహాశనముని	118
కలిగినవాని	82
కలిగె మధు	272
కలిహిమవేళ	86
కలుగకుండిన	210
కలుషఖగ	73
కలుషవన	125
కవులుం బాత	7
కవిశుకసహ	127
కసవుందీవ	346
కా	
కాంచి విరించి	116
కాఁగల మర్త్య	156
కాఁపుం గెంజి	153
కాఁపుఁగోడలు	151
కాఁపుకొడు	142
కాఁబోలు నివి	112
కాన దోషాత్మ	6
కాననగంధ	238
కామగవీసుర	16
కామధేనుముఖం	341
కామవికార మాత్మ	139
కాయంబున	142
కాయద్యుతి	270
కారుచిచ్చను	204

పద్యము.	పుట.
కాలీఁచవడ	119
"	256
కాలుఁగాల్చును	200
కాళరాత్రిస్తనా	318
కాళరాత్రీశ	118
కావునఁ గాంచ	119
కావునఁ దత్తీర్థం	291
కావుకావను	42
* కావున క్షేత్ర	97
కావున నరులకు	163
కావున శరణము	115
కాశి గుహాటవి	121
కి	
కించిద్వలగ్న	57
కీ	
కీరమది యొక్క	261
కీలారమున	338
కు	
కుంకుమపంక	116
కుటిలాలక	329
కుతుకంబింక	258
కుపితశమన	154
కురులసిరుల్	340
కుఱుచలై	88
కులధర్మం బెడ	336
కులమొల్ల గోత్ర	340
కులశిఖరి	334
కృ	
కృతమున నేక	310
కృష్ణవేణిప్ర	124
కృష్ణుఁడు ఋషి	313
కే	
కెంజిగురాకు	200
కెరలక క్రమ్మ	29
కే	
కేసరిశాబ	272
కొ	
కొనలఁజుట్టిన	35

పద్యము.	పుట.
కొన్ని గొణింగి	240
కొలిచి నుతిం	42
కో	
కోపంబునాఁగి	255
కోపనశాప	77
కోపవికార	354
కోమలతుల	280
కోలుమసంగి	283
కౌ	
కౌండిన్యసగో	8
క్రూ	
క్రూరాసిధారా	182
క్రే	
క్రేపు వాపోవ	345
క్ష	
క్షణము క్షణా	237
క్షీ	
క్షీతిఁగురు	165
క్షీ	
క్షీరకంఠంబు	192
క్షే	
క్షేత్రకులరాజ	84
క్షేత్రదైవత	122
క్షేత్రమాహాత్మ్య	288
క్షేత్రమున	102
క్షోణిఁ గృష్ణా	294
క్షోణీరేణు	49
ఖ	
ఖరకరవాత	53
ఖరనఖర	295
ఖరనఖరాగ్ర	125
గ	
గంగఁగాటుక	94
గంగాదితీర్థ	122
గంధవిరహిత	53
గంధవాహము	354
గతిమధ్యస్థన	152

పద్యము.	పుట.
గద సారించి	92
గర్వోద్రిక్త	294
గాఢవిజ్ఞాన	339
గానకళాతుం	13
గిరికానుషక్త	268
గుండువలెఁ	344
గురుజనభక్తి	212
గుఱుతుగల	21
గుహామాతృ	262
గృహమేధి	363
గోపికయోర్తు	99
గోమునఁ బెరు	273
గోమేధికోప	141
గోర్వెచ్చచము	147
చ	
చంద్రబింబా	198
చక్రస్తని !	105
చతురసమ్మా	240
చతురుదధి	22
చదువులపుట్టి	28
చనుమొలకలు	209
చరణపీతోప	117
చరణసరో	269
చలనవిహీన	337
చలిచీమనేని	65
చలిదిచిక్కపు	124
చాటుకవిత్వ	5
చాణక్యప్రతి	195
చామరధ్వజ	222
చింతాకంత	296
చిగురులు	55
చిత్తం బద్భుత	291
చిత్ర మాశ్చర్య	46
చిద్రసవేది	3
చిలుకలు కమ్మ	329
చూచి యిది	342
చూడు మీసారి	246
చూపు చాలమి	69
చెడుగుల విష్ణు	281
చేటికానీత	137
చేడియ!	90
,,	93
చేతులు ద్రిప్పు	18
చేతోజహారు	343
చే నాపోశన	246
చేరి చతుఃి	89
చేరిచి నేమ్ము	213
చేరువచేరువై	157
చొచ్చి చన	361
ఛ	
ఛత్రితశేష	83
జ	
జగత్పతి ! భవ	225
జగదధిష్ఠానం	235
జగరుద్భవ	318
జడధి జల్లిన	101
జడలఁట !	330
జఠరవసత్వ్	9
జనియించె	272
,,	261
,,	315
జమునిచెలియలు	164
జయవిజయ	226
జలజపరాగ	26
జలజాతాంఘ్రి	19
జలధరశ్యామ	320
జలధరం	349
జలధివీచీ	176
జళుకులువార	153
జాఱు నలరుల	358
జాలపాదము	111
జాలిదక్కి	358
జవ్వనంపు	359
జ్ఞేకకృతి	331
జ్ఞైవాతృక	51
జొటజొట	212
ఠ	
ఠవణింతు	6
డ	
డక్కఁగ వ్రాసి	305
డక్కిన విష్ణు	114
డాద్యము	217
డెందమున	169
డోలారోహణ	359
త	
తగ సంస్కృతము	7
తగు దక్షిణంపు	289
తటపుటబిల్వ	111
తత్తాదృగ్విభ	20
తత్తాదృజ్జ్ఞద	198
తనకటాక్ష	293
తనకులాచార	7
తనగృహమి ట్లి	155
తనచెలులిండ్ల	132
తనతండ్రి	60
తనమది వల్చు	122
తనమొగంబులు	213
తనయాజ్ఞ	328
తనుజాచి	323
తనువుతో	68
తనుశతకోటు	252
తప్పు గలిగిన	5
తమ్ములఁ దాను	296
తరణియు భైమి	293
తరణి లయా	206
తరణ్యయుత	108
తరిత్రాడు	120
తరుణప్రవాళ	171
తరుణి! ఱుధా	244
తఱుగని	347
తలఁచు మనం	249
తలగడిగించి	136
తలగడు గంగ	129
తలఁపించునే	299
తలముచ్చట్టులు	277

పద్యము.	పుట.
తలపుండ్లు	146
తలలూపల	144
తళుకుంజెక్కు	74
తళుకు మసార	74
తళుకుమొగ	74
తాతముత్తాత	131
తాతల్ తండ్రు	257
తానప్రసంగ	143
తామరసాక్షి	104
తాళి విభుండు	239
తిమ్మాంబ	14
తిరిగిచూచి	246
తిరువారాధన	70
తీర్థమున	236
తీర్థసార్థావ	163
తీర్థహారంబు	125
తులితోష	24
తృష్ణారహితు	255
తెలచిన	327
తెలతెల వార	32
తేజమున	14
తేలెడు కన్ను	145
త్రైర్థికులర్థి	164
త్రొడవులు	17
త్రొలుతనే	244
త్రిదశగురు	206
త్రైవిక్రమాం	175
త్రోవగమియిం	243
త్వన్నామచిహ్న	231
త్వాదృశులందు	215
ద	
దండనమస్త్రియా	117
దండమె దీని	345
దండిత్రబలి	78
దండితానంగ	119
దమనిఫి విట్ట	109
దర్దురాంగన	350
దళయుగమున	218
దశరథేశ్వర	11

పద్యము.	పుట.
దా	
దాంతుఁడు సత్య	227
దాఁపఁదగువాని	123
దాడిమీబీజ	192
దాతయు దైవ	333
దానంబునఁ బి	301
దానఁ బయస్సం	252
దానఁ బ్రియ	314
దాన సంభవిం	272
దానస్నాన	166
దానస్నానాది	289
దానికి దఱి	104
దామోదరుఁడు	359
దారుణబాణ	79
ది	
దిగ్దంతావళ	365
దిగ్వాసుండు	75
దినవెచ్చమున	131
దీప ముడుగఁ	203
దీపించువాని	179
దురితశత	305
దుర్లలితాతను	145
దృష్టిపాతంబు	145
దేవ! భవత్కృప	163
దేవ! యగస్త్యా	57
దేవాలయమున	260
*దేవీసహితుం	57
దేవునివామభాగ	126
దైవతభట	49
దైవము క్షేత్రము	163
దొరకు జన్మము	86
దోశమితారి	93
ధ	
ధనపతిమిత్రు	110
ధనవంతు	252
ధరణీధరము	4
ధర్మనిర్ణేత	21
ధళుధళుక్కున	203

పద్యము.	పుట.
ధాతఁ దలంచి	216
ధాత్రీధరాత్మ	92
ధారుణీవల్లభు	298
ధూతాఘమైన	105
ధూతాతంక	174
ధ్వేతగజాశ్వ	170
న	
నక్షత్రంబు	164
నఖరాగ్రలూనా	36
నగధన్వి	115
నగపుత్రి	103
నగవుమురువు	179
నడచి భగవం	124
నడతు నీక్షేత్ర	226
ననలగ్రొందొడి	197
నను రామకృష్ణు	7
నను వెడలనడి	335
నయనత్రిభాగ	49
నయవినయ	12
నరనాథపుత్రి	361
నరుఁ డరువది	86
నర్మగర్భోక్తుల	139
నలినాసన్న	351
నలువమొగం	84
నలునదితొమ్మిది	53
నవనీత	103
నవసుధాపరి	178
నవ్యకాలాగ	199
నాఁడు మఱునాఁడు	217
నాకనదీ	28
నాకవిధూప	56
నాగాకల్ప!	283
*నాతోడంగూడి	243
నాదుసహోద	138
నాయందు భక్తు	228
నారద! భృత	233
నావని ధౌమ్యాది	300
నావిని నగు	215
నావిని నాతి	247

పద్యము.	పుట.
నావిని శంక	122
నావిని శూలి	312
నావుడు సూతు	110
నిండుమనంబు	168
నిగనిగని	75
నిగమశర్మాభి	131
నిచ్చలు నిచ్చ	76
నిజధైర్యాదార్య	73
నిటలాక్షు	59
నిడుదచిగు	70
నిడువాలుగను	106
నిత్యస్ఫూర్తి	226
నియతిం బాతిక	87
నియమాంతం	68
నిరనిలసంచా	143
నిర్ధూతపాత	38
నిర్మదులకు	284
నిలిచి నిలింప	213
నిలునిలు తుంగ	318
నిలువున నొలి	308
నిష్కారణముగ	338
నిష్ఠురత్వంబు	254
నీచమగు మేను	157
నీటిలోఁ జివుకక	80
నీతిమై ధైర్య	224
నీపితృభక్తి	229
నీభావశుద్ధి	254
నీయాజ్ఞాక్షేత్రము	216
నీరజగర్భుండు	121
నీరజోదర	169
నీరప్రాంగణ	353
నీలంబు భక్తా	250
నీలగళ	51
నీలమో కాలాభ్ర	280
నీలాంజన	203
నీవలన	61
నీవు హరిభక్తు	312
నూత్నవీచులు	171
నెయ్యి ఁడట్టి	330

పద్యము.	పుట.
నొడువులు	75
ప	
పంకజపత్ర	303
పందకుఁ బోటు	341
పంపాతరంగ	35
పట్టెవట్రువ	18
పడఁతిముఖాం	194
పడఁబడఁబా	342
పడఁబడనె	343
పతి గొట్టిన	254
పదను దివిసిన	133
పదములకొంకు	343
పదియాఱు	218
పద్మరాగమణీ	51
పద్మినీపద్మా	39
పనిత్రప్రక్రియ	47
పన్నిదమెద్ది	361
పరదారపర	279
పరమపద	96
పరమేష్టినుండి	137
పరలోకావాస	71
పరిఖ నిజాంబు	27
పరిణీత యగు	325
పరిపూర్ణచంద్ర	355
పరిహరించుట	245
పరులకతంబు	298
పఱచిన దేవకీ	223
పలుకుందొయ్యలి	8
పలుచనలేఁత	315
పలువికారంబు	144
పలువేల్పుల	279
పశుపతి! మమ్ము	312
పసుపార్చుం	260
పాంచజన్యంబు	209
పాఁడియఁ బంట	210
పాతకంబుల	167
పాతకవ్రాత	165
పాథోధివిహృతి	95
పాపటతెఱవు	205

పద్యము.	పుట.
పాపదురాప	304
పాపోఽహం పాప	285
పారదంబున	199
పాళము మీఱు	256
పావనదృగ్వి	68
పితరు లుబ్బు	88
పితృపరిత్యాగ	143
పుండరీకతపో	179
పుండరీకాఖ్య	168
పుండరీకు	85
,,	162
,,	230
,,	183
,,	209
పుక్కిటియోవ	338
పుట్టకుఁ బుట్టెదు	4
పుట్టినవాఁటు	28
పుట్టినమోముతై	50
పుడమికి వితస్తి	123
పుడమిపైనడ	11
పుడిసిటఁబట్టె	33
పుణ్యగుణగణ్య	124
పుత్త్రులు లేక	156
పురిహోమరు	27
పురుషశ్రేష్ఠు	278
పులినోపరి	107
పులియఁన్న పొద	346
పువ్వులుతు	292
పువ్వును బూఁత	281
పుష్కరిణిఁ దీర్థ	301
పూనఁదటిత్ప్ర	217
పూర్వజన్మకుం	361
పూర్వదావ్యాప్తన్	108
పూర్వద్వారం	289
పూవుఁదేనియ	53
పృథులవిజ్ఞాన	322
పెట్టక పోనని	244
పెనుగంపతొడు	316
పెనుగృప	307

పద్యము.	పుట.
పెరిగిన త్రివిక్ర	27
పెరిగి సూచీ	205
పెలుచఁ గలు	150
పైఁగురియు	199
పొందుఁబట్టు	132
పొగడి రఖిల	232
పొడఁగనిరి	300
పొడమిన సండే	46
పొదలు నీపొక్క	77
పొదవు పరాగ	54
పొన్నాకుపై	147
పోర్మహీషుస్	293
*ప్రకటగుప్తా	84
ప్రణుతమతి	93
ప్రతిదినకేశ	80
ప్రబలు వడగండ్ల	204
ప్రయఃతుఁడను	334
ప్రయఃతుఁడుమ	336
ప్రస్తుతంబని	241
ప్రారంభించిన	137
ప్రాలేయాచల	24
ప్రావారాజిన	87
ప్రావృషేణ్య	54
ప్రాశస్త్యంబు	307
ప్రాసఁగువిత్తు	128
ప్రేయసివలన	71
ప్లావితభూ	107

ఫ

ఫాలముచుక్క	351

బ

బత్తులు నును	150
బలభిదారా	315
బలయు రత్నా	29
బలుపాపతల	48
బలభిదుప	75
బలువ్రేఁగు	187
బళిరా! తేరకు	145
బహుయోజన	178

పద్యము.	పుట.
బహువిధరచ	267
బారాదిసొమ్ము	292
బింకపువ్రేతల	74
బిసరుహరజము	193
బిసరుహానన	190
బొమలెక్కించి	55
బ్రహ్మతీర్థము	104
బ్రాహ్మణుని	300

భ

భక్తిగద్గద	235
భక్తిసంయుక్తి	168
భీమరథిఁదొట్టి	350
భజియించి	364
భయమున నది	364
భర మానుతఱి	99
భర్మస్తేయము	66
భవదంఘ్రి	226
భస్మోద్ధూలన	76
భాగ్యమనై	229
భాషావిభు	71
భార్యపాలింప్డు	130
భీమక్రోధాం	23
భీమాహ్వయ	317
భుజియించి	247
భువనసంభవ	328
భూమియు నాక	29
భూమిసురసూతి	70
భూరిగుణరత్న	314
భూరితరాభ్ర	39
భూరిభయా	317
భూరిసుఖాను	310
భూలేఖకులు	273
భైమీతీర్థనివా	324
భ్రాతృవధ	298
భ్రుకుటీభీషణ	348
భ్రూణహుండు	236

మ

మంత్రపూతము	93
మందిరోద్యాన	52
మట్టిన బిట్టు	346
మతిఁ గృపక్రమ్మ	342
మతిఁ బాపమనక	146
మత్సామీప్యము	60
*మత్కృతంబులు	183
మదఘూర్ణదురు	267
మదిరాక్షీజంఘు	189
మద్భక్తసేవ	227
మద్రేశవిభ	17
మధుమథను	286
మధురమదిరా	269
మనుహతరాజ	66
మన్ననచేసి	254
మమకారదూరు	339
మము నీయర్థ	61
మరువంపు	52
మఱిలగఁ బట్ట	90
*మఱియు నప్పు	176
మసనము	302
మస్తకిరీట	279
*మహాత్ములారా!	24
మహితపుణ్య	228
మహి నాలపాఁడి	95
మహినేవంవిధ	292
మాణిక్యంబులు	171
మాతృకఘోర	78
మాతృవధము	163
మాద్రికి మాఱు	2
మాద్రిమాఱు	18
మానని కోప	282
మానవతీ	190
మానితరాజి	15
మాయపుబిడ్డ	249
మాయయు జీవు	277
మాయావృతుఁ	73
మారుతాహాతి	31
మార్గ ఖేదశిథిల	357
మావంటివార	297
మిక్కుటమైన	317

పద్యము.	పుట.
మిగుల గన్నొద	9
మితి గడచిన	133
మినుమినుకు	331
మిన్నేటిపాటి	44
మిమ్మటమైన	354
మిసిమింతుఁడు	71
మీఁదం దార	3
మీకని కొని	335
మీయెడ మద్భక్తి	228
మీరును గృహి	280
ముందు నంద	320
ముఖ మంబురు	194
ముత్తియముల్	356
ముదమున	77
ముదితకరము	191
ముద్రితవైరి	17
మునిజనభాగ	339
మునిపతికి రాజ	363
మునివర! విను	323
మును మీనగుట	68
మును లనుష్టుభ	349
మును పుట్టెం బ్రకృ	114
మున్నేను మేన	317
మున్నొకరాఘు	14
మురళిగొని	48
మురవిభంజ	98
మువ్వంకమురువు	237
*ముహూర్తమాత్ర	46
మూఢుఁడ నను	285
మూర్తిత్రితయ	92
మూర్తిమదిచ్ఛు	238
మెడమన్ను నలచి	136
మెత్తగనూఱిన	72
మొదలఁ గామ	66
మొన రెండు	253
మొలకచీఁకటి	31
మోవఁ దరంబు	142
మోవిచెలువంబు	204
మ్రొక్కి వినిపించె	181

పద్యము.	పుట.
య	
యతిపతి!	126
యతిమనో	72
యదుకుల	285
యమదండ	268
యమరాద్భూత	257
యశము గలి	8
యంపజనంబు	361
యంపమనోజాం	193
ర	
రంగయవర	13
రక్షగట్టిరి	210
రత్నరంగవల్లి	356
రత్నసందర్భ	353
రమ్ము గరమ్ము	319
రవికిరణ	23
రవిధామంబు	225
రాజతాహార్య	113
రాజాలయము	140
రాధానాథ	16
రాధాసంగమ	208
రామానుజయ్య	23
రారయ్యా యని	245
రూపహీనుఁడు	239
ల	
లలనాజనోష్ఠ	159
లలితకళా	81
లలితకుంతల	352
లలితనిజ	73
లలితాగార	337
లలితలక్ష్మీ	179
లలితశిరీష	72
లవలీపల్లవ	57
లాలిత్యలీల	120
లేచి యతండు	284
లోకేశస్థిత	321
లోచనవికృతి	344
లోనాలుగు వెలి	295
లోలత్వంబున	139
లౌకికవైదికా	274
వ	
వంగడపు	296
వంచన యింత	126
వంట యగుదాఁక	245
వగవకుమన్న	348
*వచ్చిన నమ్మచ్చె	242
వచ్చిప యోజ	58
వచ్చివచ్చి కల్ప	334
వడవడఁబాఱు	138
వణఁకుగుబ్బలి	175
వత్సనాభీ	344
వత్సయుతము	344
*వత్సా! శ్రీవత్స	232
వదనారవింద	192
వదనైక	74
వనజనాభుని	358
వనితా! చూచితె	37
వనితానూతన	129
వరసారస్వత	337
వరసింహమధ్య	98
వర్షధారా	262
వఱలు లావణ్య	191
వలనా యేటికి	228
వలరాజుకేళి	194
వసుమతీభార	183
*వాఁడొక్కఁకందు	253
వాక్కాంతాశ్రయు	6
వాజ్మనఃకాయ	243
వాణీనఖ	22
వారలటుగాక	324
వార్ధినావర్త	171
వాలిన దప్పి	302
వాసుదేవనామా	193
వాసోనిగ్రహ	326
వాహనము	51
విందుఁ దన	302
విఁధ్య మమరాద్రి	325

పద్యము.	పుట.
వికటోత్తంభి	79
విచ్చిన కన్ను	212
విజ్ఞానమయ	56
విజ్ఞానవంద్యు	214
విడుమిఁకనైన	140
విడువని వైర	116
వితరణరణ	196
విద్వత్కుముద	365
విధివంతంబు	313
విధిశివసన	223
వినఁబడఁడు	234
వినయనయ	286
వినవె యజస్ర	87
వినిపించిన	109
విని ముగ్ధహాస	227
*విని యద్దొవారి	334
వినుఁడు మీకు	229
విను ధాతృనం	231
విను పతితు	302
విను మఖిల	309
విను మునినాథ	120
విను మున్శౌరికి	292
విను వేల్పునకు	135
విన్నమదీయ	315
విపులవీక్షణ	76
విప్రకులోచిత	320
విబుధతపో	344
విబుధమ	50
విభవేంద్రుం	21
విమలమయూ	54
ఁలిఖితమో	76
వివిధక్షేత్ర	45
వివిధ దివి	49
వివిధ యువతి	189
*విశేషించి	229
విషనిభంబు	336
విషమశరుఁ	363
విషయాంకుర	278

పద్యము.	పుట.
విష్ణుభక్తులై	363
విహితమతిం	69
వీడిపడిన	268
వీడియంబెడ	58
వీరలకుఁ దగిన	326
వీరావేశము	138
వృత్రవిరోధి	88
వృద్ధుఁబ్రణిధాన	347
వృషభేంద్ర	19
వృష్టిగా	94
వెండిఁబ్రెఁడి	254
*వెండియుం	20
"	60
"	310
వెడఁదకన్నుల	61
వెడవెడ దుర్వ్య	131
వెన్నుఁడు పత్య	320
వేటాఱుతును	30
వేదమార్గప్రతి	19
వేదవివాద	118
వైషమేషవ	100
వైష్ణవి యనంగ	123
వ్యాపించి తిమిర	270
వ్యాపృతబద్ధ	311
వ్యాళకరాళ	112
వ్యాసవాల్మీకి	5
వ్యాససుతాదు	341

శ

పద్యము.	పుట.
శతమఖన	127
శతమతికి	61
శతపత్రాక్ష	67
శపియింపఁగ	335
శరణమవు	319
శరవణభవ	114
శశిరేఖఁగైకొ	327
శాంబరీకచ్ఛ	181
శాణోత్తేజిత	273
శాశ్వతకరు	353

పద్యము	పుట
శిక్యావచూడు	281
శిఖిపించ	232
శితికంఠసుతు	48
శిరసు వడంక	332
శిశిరాగమ	96
శీతాహార్య	24
"	84
శుకమున కొద	268
శుకమొకటి	359
శైలజ! విను	64
శైవము ద్వాదశ	217
శోకించు వృద్ధ	141
శౌరి భజించు	90
శ్యామలకాలా	200
శ్రీకరోదయ	26
శ్రీకాంతామణి	1
శ్రీదనరన్	201
శ్రీదయిత	64
శ్రీద్యుతిసువ	197
శ్రీనరసింహు	12
శ్రీమదష్టాక్ష	10
శ్రీమహితము	289
శ్రీరంగంబున	237
శ్రీరమణీయ	89
శ్రీరామమంత్రి	14
శ్రీరమ్యచరణ	128
శ్రీలాలిత్యము	137
శ్రీషణ్ముఖ	288
శ్రీసఖులు	333

ష

పద్యము	పుట
షడ్దర్శన	286
షణ్ముఖు శిఖి	41

స

పద్యము	పుట
సంధారఘు	22
సంధ్యలు మూఁడు	292
సంపదచేత	339
సంహారాంహ	12
సకలక్షేత్ర	86
సకలసుజన	63

పద్యము.	పుట.
సకలాగమ	275
సకలాస్థాన	195
సకలోత్కృష్ట	96
సకిగనాభి	190
సతియాత్మ	244
సతియాగతి	249
సనకసనంద	67
సన్నపుసిబ్బె	155
సప్రణయుండ	348
సభవజ్జనకం	276
సమకూర్పఁగా	13
సమధిక	97
సమరసన్నద్ధ	91
సమ్మదాశ్రులు	59
సమ్మార్జనము	237
సరసగుణ	365
సరసిజభవ	316
సరసిజాకల్యా	269
సర్వతీర్థప్రదేశ	362
సర్వధర్మ	228
సర్వాతిరిక్త	331
*సర్వోత్కృష్టం	60
*సలపితుం	363
సలసలమను	335
సలిలంపు	204
సలిలఖగము	259
సాక్షాత్కరించి	320
సాధుజనుల	119
సామజరక్ష	13
సామిమలనుం	50
సారథి ఛాంద	30
సారసువర్ణ	175
సారాచార	62
సాహిత్యాపర	286
సితకర్శి	194
సితకీరస్ఫటి	352
*సిద్ధేశ్వరాహ్వా	313
సీకులును కాంది	160
సుఖమూలికా	289
సుచరిత్ర	251
సుధయొల్కు	360
సుముఖాంతఃి	330
సురకర్మంది	228
సురతరుప్రస	350
సురలీలావతు	238
సురసదనం	285
సురులు కళ	199
*సుశీలాభి	239
సూత్రవతీదేవి	3
సేచనముఖ్య	90
సేవకకల్ప	121
సోదరులు	22
సోమబింబాస్య	191
స్కందపురాణ	8
స్నానానుక్రమ	321
స్పర్శాద్యం	313
స్మరన్నాభి	223
స్మరశశి	49
స్వఘ్రాణానిల	152
స్వాతిమేఘుంబు	363

హ

హతలతాంత	305
హారమూళిహీర	29
హరికిరిదంష్ట్ర	355
హరిదాసమను	357
హరిపదపీఠ	268
హరిపశ్చాద్దిశ	97
హరిభక్తియు	67
హరిమునుసంగ	107
హరిమూళిపతిత	239
హరియుత్తర	237
హరిసోపహారు	235
హరివాయదేశి	66
హరివాయోపల	223
హరుఁడు శిరంబు	59
హరుకృపనిట్లు	119
హారపదాధి	90
హోరివిచార	324
హోళి మనంబు	324
హుంకారములు	327
హృన్మణిసూతు	219
హోమధూమా	38

సవరణలు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	26	ఇఁట	ఇట
4	7	ఛాయ	చాయ
5	20	జూచి	చూచి
6	11	రూడి	రూఢి
8	3	భూమి	భూమీ
9	24	ఎక్కువ	ఎక్కుడు
12	27	తెజము	తేజము
14	8	వాహనమైన	శయ్యయైన
22	19	గంధిత	గంధిల
25	20	క్లుప్త	క్లృప్త
29	1	పొదిలి	పొదివి
29	19	వాడ	నాడ
29	22	నామనతన్	వామనతన్
37	25	నెకతం	నైకతం
37	27	జింప	జంప
40	3	6	1
40	7	1	2
40	20	2	3 [చుండు
41	15	ముష్టింపచుఁడు	ముష్టింప
50	12	దలఁ	దలఁకి
58	5	వర్ణంబు	వర్ణంబు
59	31	బసూన	బ్రసూన
67	31	బ్రాహ్మ	బ్రాహ్మణ
72	12	దీపకాం	దీపికాం
73	34	కరములుఁ	కరములఁ
76	21	బ్రాక	బ్రాఁక
77	32	దెల్పవె	దేల్పవె
78	15	ఇచటఁ	ఇచట
79	30	గాఁ అతఁ...	అతఁ...
		వేషుండు	వేషుండుగా
83	26	యాజమాన్యత	యాజమాన్యము
86	9	కణితమై	కగుణితమై
89	13	పుండరీకుని	భైరవుని
99	6	ద్ధాంబులు	ద్ధాంబువులు
102	10	లోఁతున	నిడివిని
103	11	ప్రధానమైన	తర్వాతి
106	28	4నధికకృతా	4న ధికకృతా
112	9	యరఁగి	యరిగి
116	30	పిడిగా	పిడియైన
119	7	ఇఁట	ఇట
123	13	క్షేత్రము	క్షేత్రము
124	7	లోక	బోధ
127	13	వితరణ!	తుల్య!
128	18	కచ్చ	రచ్చ
129	22	సగల	సకల
,,	29	చంచన	చందన
130	26	లాగమ	నాగమ
132	14	యోశయ	యాశయ
136	21	నటులు	నంటులు
142	12	శ్రేణి	శ్రేణి
145	13	గొప్ప	గొప్ప
145	14	తొట్రి	తొట్రిలు
146	23	జలదంపు	జలదరింపు
46	29	ప్రాణచ్యు	ప్రాణచ్యుతి
147	5	(అగు)	—
149	31	కాఁత	కాంత
152	22	వ్యాఘ్రాధి	వ్యాఘ్రాది
154	10	తిభ్రమ	విభ్రమ
163	10	భాతృ	ధాతృ
163	16	క్షేత్ర	క్షేత్ర
169	30	శ్మకుము	శ్మశ్రువు
170	21	పగ	పట్టుదల
177	5	పుర	ఈ
177	27	దారూడో	దాగూఢో
182	9	మాయ	మాయా
189	30	గదబగు	గదలగు
195	13	విద్వ	సకలవిద్వ
198	13	సిస్త్రిం	నిస్త్రిం
199	25	అగరుం	అగలుం
200	13	ఉత్ప్రేక్ష	ఉపమ
201	14	మద్వంపు	మవ్వంపు
204	4	చెట	చెట్ల

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
209	23	శంఖ	కంత
210	22	నిర్మ్మల	నిర్మ్మల
212	5	పద్యము	పద్యము
219	30	తీఁగ	తీగ
222	8	పక్ష్మలాలా	పక్ష్మలా
235	32	పొంది	పొందిన
237	9	యక్షీణ	యక్షీణ
259	4	వేఁడి	వేఁడిఁ
„	26	ఉపవేప	ఉపలేప
265	39	పోవును	పోవుచు
269	18	చూచుచు	చూచు
„	24	(ఆ)	(ఆ)చక్కని
270	4	సొఖ్ఖ	సౌఖ్య
276	20	యడిగి	యుడిగి
282	3	త్రిమ్మి	త్రిమ్మర
286	14	ధైర్య	ధైర్య
287	4	ధవద	దవద
„	12	విద్వ	సకలవిద్వ
294	4	బువ్వల	బువ్వుల
306	8	ద్భూత	ద్భూత
311	15	విహీర!	విహార!
„	29	శిక్ర్మమున్	శిక్ష్యమున్
322	8	క్షోభ	క్షోభ
331	8	పరమాత్మ?	పరమాత్మ
333	32	మత్కుటుంబిని	ఉత్కటంబగు
334	14	జనకుని	జనకుని;
336	31	ధారలు)	ధారను)
338	27	పుత్తడిన్	పుత్తడి
342	27	శతచ్ఛ	శతచ్ఛద
344	12	మణిఘృణి	మణీఘృణి
345	10	చ్ఛారణో	చ్ఛారణో
346	14	వాధూల	వాధూల...
„	31	శమీప	సమీప
350	7	పిత్రూ	పిత్రూ
351	30	ప్రజ	వ్రజ
352	18	పర్వము	పర్వతము
„	35	కిలన్	కలన్
356	25	దాన్క	దాఁకన్
„	32	నవముగఱిగి	నయముదఱిగి

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1952

BC2 i

AOUA102B147

BL

I

VAVILLA'
PRESS
MADRAS

మనము ఫౌండేషన్ పుస్తకాల పంపీణావాహిక

పుస్తకం సంఖ్య	AOUA102B148
పుస్తకం పేరు	ఆంధ్రవాచస్పత్యము03
తారీఖు	31 December 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	411
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	anusha
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	

సీ. నిలువున నొలిపించె విలువంగడముల్లె శరములయాయంబుఁ బొరయు టుడిపెఁ
దగ శబ్దమాత్రపాత్రముఁజేసె గుణలత మ్రాఁకునఁగట్టించె మూలబలముఁ
గంచుకివశము గావించె సేనానాథుఁ గమరించె సహచరుఁ గటికియెండఁ
బ్రతిపక్షభావసంగతుఁడని హితుఁజూచె వరకేతనముకీర్తిభరము డులిపె
తే. ధర్మనిర్మలబుద్ధి సుశర్మఁగదిసి, గెలువఁగాలేక చని కోపగించి మదనుఁ
డుజిక; తనవార లతనికి నోడుమనిరె? పలికిఁగీడాట బంట్లపాపంబుకాదె! [పాండు. ఆ. శి-ద్వ.]

ఇట్టి వింక నెన్ని యేని కలవు. ఈ రీతినే రామకృష్ణకవికృతమగు ఘటికాచల మాహాత్మ్యమునకును, ఉద్భటారాధ్యచరిత్రమునకును చాల పోలికలు కలవు. మచ్చు నకు రెండు మాత్ర మిట నీయఁబడుచున్నవి.

సీ. మొకరితేటులు మూతి ముట్టవు తేనియల్ శ్రీమధుశాసి కర్పించికాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱుకవు శ్రీవనమాలి కర్పించికాని
లేఁబచ్చికల్ కబళింపవు హరిణముల్ శ్రీనీలమూర్తి కర్పించికాని
ఫలభుజిక్రియలకుఁ జిలుకలు దలఁపవు శ్రీమాధవునకు నర్పించికాని.
గీ. యితరజంతువులును హరిమతిఁ దలంచి, కాని యే వర్తనమునకుఁ బూన వనిన
నా తపోవనమాహాత్మ్య మభినుతింప, నలవియే వేమొగంబుల చిలువకైన. [ఘటికాచలమాహాత్మ్యము.]

సీ. అచలసుతాభర్త కర్పించిమఱి కాని మృగములు లేఁబూరి మేయ వచట
నసమలోచనునకు నర్పించిమఱి కాని యళులు క్రొవ్విరితేనె లూన వచట
అంధకధ్వంసికి నర్పించిమఱికాని కోయిల లిగురాకు కొఱుక వచట
నంగజారాతికి నర్పించిమఱికాని చిలుకలు పండ్లు భుజింప వచట.
గీ. తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని, యుచితవర్తనములఁ గోరి యుండవచట
వదనములు వేయుఁగలయంతవానికైన, నా యరణ్యంబుఁ గొనిమూడ నలవియగునె?
[ఉద్భటారాధ్యచరిత్ర]

మ. శుకముల్ ప్రామికుకుల్ గుణించు; గణియించుం ధర్మమర్మేతిహా
సకథల్ శారిక; లీరికల్ గొనుమనీషా శేషభాషావిశే
షకళాశాస్త్ర ముపన్యసించు; బకముల్ సాత్రాజితీప్రాణనా
యకనామాళి; నళుల్ పఠించు సతతోద్యద్గీతికాచాతురిన్. [ఘటికాచలమహాత్మ్యము.]

ఉ. సామగుణంబుఁ గోల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్;
ప్రేమ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్;
కోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్;
గామవిరోధి: బాడు నధికంబుగ నచ్చట భృంగపోతముల్. [ఉద్భటారాధ్యచరిత్రము.]

ఇంటిపేరు.—

రామకృష్ణకవియింటిపేరు 'తెనాలివా' రని పాండురంగమాహాత్మ్యమునందలి 'శ్రీతెనాల్యగ్రహారనిర్ణేతవు' అనుదానినిబట్టి తెలియుచున్నది. అంతకుఁ బూర్వమున ఆ వంశమువారియింటిపేరు 'గార్లపాటివా'రని ప్రసిద్ధము. శ్రీగురుజాడ శ్రీరామ